రాజనీతి శాస్త్రం

భారతదేశ రాష్ట్ర రాజకీయాలు

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

2004

రచయితల బృందం

సంపాదకుడు

ఆచార్య కె.వి. నారాయణరావు

సహసంపాదకులు

ఆచార్య ఎం. సత్యనారాయణరావు

రచయితలు

ఆచార్య వి. సత్యనారాయణ

డా. వి. కృష్ణారావు — భాష పరిశీలన

డా. రెడ్డప్పరెడ్డి — కె. హన్మంతరెడ్డి

డా. ఎన్. బుచ్చయ్య

డా. దక్షిణామూర్తి

డా. బి. ప్రేమానందం

డా. ఐ. రామబ్రహ్మం

డా. టి. ఎన్. మోహన — ముఖచిత్రం

శ్రీ కె. రంగారావు — యం. రమేష్

11 5068
27-4-05

Dr. B.R.A.O.U. LIBRARY
Acc No. 115068
Date 27-4-2005
Call No. 320

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,

ప్రథమ ప్రచురణ : 1994 to 2001 2002 -2004

ద్వితీయ ముద్రణ : 1996

కాపీరైటు C 1984 డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులూ విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగమైనా ఉపయోగించ దలచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం

పాఠ్య ప్రణాళికలో ఒక భాగం.

పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : ఎకడమిక్ డైరెక్టర్, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

Lr. No. 429/BRAOU/DMP/PTG/FNo. 76/JO.107/2003-2004 Dt. 07-01-2004 No. of Copies : 400

Printed at Shivani Web Offset Printers, Hyderabad. ☎ : 040-55643971

పరిచయం

భారత రాజ్యాంగం దేశాన్ని రాష్ట్రాల కలయికగా నిర్దేశిస్తున్నది. సమాఖ్య అనే పదం వాడక పోయినా రాజ్యాంగంలో అటు సమాఖ్యలక్షణాలు, ఇటు ఏకకేంద్ర లక్షణాలు చోటు చేసుకొన్నాయి. నాడూ, నేడూ దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఇది సమంజసమైన విషయంగా కనిపిస్తుంది. స్వాతంత్ర్య సంగ్రామంలోనూ దేశాభివృద్ధి కార్యక్రమాలలోను రాష్ట్రాలు చాల ప్రధానమైన పాత్రను నిర్వహించాయి. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా అనుబంధంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమం నడిచింది. ఈ శతాబ్దపు ప్రారంభంలోనే దీనికి ఊపిరిపోసినవారు ఆంధ్రులు. ఐనా స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం రూపొందే సమయానికి కూడా ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించలేదు. పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి మూలంగా 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడటం, కేంద్రప్రభుత్వం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘాన్ని ఏర్పరచటం, తత్ఫలితంగా దేశంలోని చాలా భాగాలను, పెక్కు రాష్ట్రాలను, భాషాప్రాతిపదికగా ఏర్పరచటం, ఆంధ్రరాష్ట్రం విశాలాంధ్రగా - ఆంధ్రప్రదేశ్‌గా రూపుదిద్దుకోవడం జరిగాయి.

రాష్ట్ర ప్రభుత్వాలకు పౌర జీవనానికి సంబంధించిన పెక్కు విషయాలపై అధికారాలున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణ, వ్యవసాయిక రంగానికి చెందిన భూస్వామ్య సంస్కరణలు, పశుపాలన, నీటి పారుదల పథకాలు, తక్కావిరుణాలు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు, ప్రాథమిక విద్యనుండి విశ్వవిద్యా లయస్థాయి దాకా విద్యారంగం, వైద్యం, సంక్షేమం మొదలగు బాధ్యతలను రాజ్యాంగం రాష్ట్రాలకు నిర్దేశించింది. ఇవేగాక నగరాల్లోను, గ్రామాల్లోను పౌరన్యపరిపాలనకు సంబంధించిన విషయాలు రాష్ట్రాల పరిధిలోనే ఉన్నాయి. ఈ విషయాలన్నింటిలోనూ ఒక్కొక్కరాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క విధానాన్ని అవలంభిస్తున్నవి. రాష్ట్రాలన్నింటికి ఒకే విధమైన రాజ్యాంగ నిర్మితులున్నప్పటికీ ఆచర ణలో మాత్రం వాటి మధ్య సారూప్యంలేదు. రాష్ట్రాలన్నింటిలోను రాజకీయ స్వరూప స్వభావాలు ఒకే విధంగాలేవు. రాష్ట్ర రాజకీయాలు, జాతీయ రాజకీయాలు పరస్పర పోషకాలయినప్పటికీ జాతీయ రాజకీయాలను రాష్ట్ర రాజకీయాలు అమితంగా ప్రభావపరుస్తున్నాయి.

రాష్ట్రరాజకీయాల అధ్యయనం విదేశీయులను ఆకర్షించినంతగా భారతీయ విద్వాంసులను ఆక ర్షించలేదు. మనదేశంలోని రాష్ట్ర రాజకీయాల శాస్త్రీయ అధ్యయనానికి నాంది పలికింది విదేశీ సామాజిక శాస్త్రజ్ఞులే. స్వదేశీరాజకీయ శాస్త్రజ్ఞులు రాష్ట్ర రాజకీయాలపై అధ్యయనం చేయటం ఇటీవలె ప్రారంభమైంది. రాష్ట్ర రాజకీయాల అధ్యయనం గుర్తింపు పొందిందే కాని అధ్యయనానికి అవసరమైన సమాచార సేకరణకు తగినంత కృషి జరుగలేదు.

మనదేశంలోని రాష్ట్ర రాజకీయాలను ఏ యేదృక్కోణాల నుండి పరిశీలించవచ్చునన్న ప్రస్తా వనతో ఈ పాఠ్యాంశం ప్రారంభమవుతుంది. ఇందులో 7 ఖండాలు 22 భాగాలు ఉన్నాయి. మొదటి ఖండంలో రాష్ట్రాల ఏర్పాటును ప్రస్తావించాం. రెండవ ఖండంలో రాష్ట్రాల ప్రధాన నిర్మితుల చర్చ ఉంది. తృతీయ ఖండంలో రాజకీయపార్టీలు ప్రభావవర్గాల గురించిన అంశాలున్నాయి. నాలుగవ ఖండంలో ఉద్యమాలు, అయిదవ ఖండంలో కేంద్ర రాష్ట్ర సంబంధాలను చర్చించాం. చివరి రెండు ఖండాలలో స్థానిక రాజకీయాలు, ఆధునాతన ధోరణులను పరిశీలించటం జరిగింది. మొత్తం పాఠ్యాంశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను ప్రధానంగా ప్రస్తావించాం.

BRAOU

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

రాజనీతి శాస్త్రంలో స్నాతకోత్తర అధ్యయన కార్యక్రమం

ఎం. ఎ. రెండవ సంవత్సరం

పాఠ్యాంశం 4 (a) భారతదేశ రాష్ట్ర రాజకీయాలు

విషయ సూచిక

ఖండం - I : రాష్ట్రాల ఏర్పాటు

భాగం - 1 : రాష్ట్రరాజకీయాల అధ్యయన దృక్పథాలు ... 1

భాగం - 2 : రాష్ట్రాల యూనియన్ ఏర్పాటు ... 16

భాగం - 3 : ఆంధ్రప్రదేశ్ అవతరణ ... 35

ఖండం - II : నిర్మితులు

భాగం - 4 : గవర్నరు ... 53

భాగం - 5 : కార్యనిర్వాహక వర్గం ... 80

భాగం - 6 : శాసనవర్గం ... 102

భాగం - 7 : న్యాయవర్గం ... 136

భాగం - 8 : రాష్ట్రపాలనా యంత్రాంగం ... 159

ఖండం - III : పార్టీలు

భాగం - 9 : రాష్ట్రంలో జాతీయ రాజకీయపార్టీలు ... 175

భాగం - 10 : ప్రాంతీయరాజకీయ పార్టీలు ... 212

భాగం - 11 : ప్రభావ వర్గాలు ... 234

BRAOU

BRAOU

ఖండం - I : రాష్ట్రాల ఏర్పాటు

BRAOU

భారతదేశంలోని రాష్ట్రాలు ప్రపంచంలోని చాలా స్వతంత్ర రాజ్యాలకన్నా జనాభాలోను, వైశాల్యంలోను పెద్దవి. దేశ స్వాతంత్ర్యానికి ముందు ఏర్పడిన రాష్ట్రాలకు హేతుబద్ధమైన ప్రాతిపదిక ఏదీ లేదు. స్వాతంత్ర్య ఉద్యమం సమయంలోనే రాష్ట్ర పునర్విభజనకు ఉద్యమాలు తలఎత్తాయి. 1956లో రాష్ట్రాల పునర్విభజన జరిగింది. దేశంలో రాష్ట్రాల రాజకీయాల అధ్యయన దృక్పథాలు, అవి ఎలా ఏర్పడ్డాయన్న చర్చ ఈ ఖండంలో ఉంది.

BRAOU

భాగం-1 : రాష్ట్రరాజకీయాల అధ్యయనం - స్వభావం - దృక్పథాలు

విషయక్రమం

1.1 లక్ష్యాలు

1.2 పరిచయం

1.3 రాష్ట్ర రాజకీయాల అధ్యయన ప్రాధాన్యం

1.4 అసంతులితస్థాయి

1.5 రాష్ట్ర ప్రభుత్వనిర్మాణం

1.6 సైద్ధాంతిక చట్రం

1.7 మైరన్ వీనర్ దృక్పథం

1.8 ఇక్బాల్ నరేన్ దృక్పథం

1.9 రాంరెడ్డి శర్మలదృక్పథం

1.10.0 రాష్ట్ర రాజకీయస్థితిగతుల నిర్ణయించే కారకాలు

- 1.10.1 రాజ్యాంగం
- 1.10.2 ఆర్థికాభివృద్ధి
- 1.10.3 సాంఘిక సాంస్కృతిక పరిస్థితులు
- 1.10.4 ఉద్యోగి స్వామ్యం
- 1.10.5 భౌతిక పరిస్థితులు
- 1.10.6 భౌగోళిక కారకం
- 1.10.7 రాజకీయాభివృద్ధి

1.11.0 రాష్ట్ర రాజకీయాల లక్షణాలు

- 1.11.1 సాంప్రదాయక ఆధునిక తరహాల సమ్మేళనం
- 1.11.2 కులం
- 1.11.3 రాజకీయ భాగస్వామ్యం
- 1.11.4 ముఠారాజకీయాలు
- 1.11.5 వృత్తిపరమైన ప్రయోజనాలు
- 1.11.6 పార్టీ ఫిరాయింపులు

1.12 సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాల పరిస్థితి

BRAOU

1.13 ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం

1.14 చదువదగిన పుస్తకాలు

1.15. నమూనా పరీక్షా ప్రశ్నలు

1.1 లక్ష్యాలు

మీరు ఈ భాగాన్ని చదివాక

- రాజకీయాల అధ్యయనం, వివిధ ధోరణులు,
- రాష్ట్రరాజకీయాల వివిధ కారకాలను, లక్షణాలను బాగా వివరించగలరు.

1.2 పరిచయం

భారతదేశంలోని వివిధ రాష్ట్రాల రాజకీయాలను "రాష్ట్ర రాజకీయాలు" అని పేర్కొంటూ అధ్యయనం చేస్తున్నారు. 1960 దశకంలో రాష్ట్ర రాజకీయాల అధ్యయనం ప్రాధాన్యం సంతరించుకుంది. అనేక రాష్ట్రాల్లో 1967 సాధారణ ఎన్నికలు నూతన రాజకీయ పరిణామాలను సృష్టించాయి. ముఖ్యంగా 8 రాష్ట్రాల్లో ఎన్నికల అనంతరం కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. ఆయారాష్ట్రాల్లో రాజకీయ షక్లాలే కాకుండా వాటి మద్దతు వ్యవస్థల విధానాలు, కేంద్ర రాష్ట్రాలమధ్య స్పర్ధలు, ఘర్షణలు ముందుకు రావడంతో "రాష్ట్రరాజకీయాల" అధ్యయనం రాజనీతి శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షించింది.

1.3 రాష్ట్ర రాజకీయాల అధ్యయన ప్రాధాన్యం

BRAOU

రాష్ట్రాల అధ్యయనం రెండు రకాలుగా చెయ్యవచ్చు. ఒకటి భారత సమాఖ్య వ్యవస్థలో అంతర్భాగంగా రాష్ట్రాలను అధ్యయనం చేయవచ్చు. అలాకాకుండా, రెండవ పద్ధతిలో ఏరాష్ట్రానికి ఆరాష్ట్రానికి ఒక ప్రభుత్వ ఖండంగా తీసుకుని పరిశీలించవచ్చు. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలు కేంద్రం ద్వారా ప్రభావితం అవుతాయి. తిరిగి కేంద్రప్రభుత్వాన్ని తమ కార్యకలాపాలు, నిర్వహణ, ప్రభుత్వ పరిస్థితుల ద్వారా ప్రభావితం చేస్తాయి. భారత రాజకీయ వ్యవస్థను అవగాహన చేసుకోవాలంటే అందులోని భాగాలైన రాష్ట్రాల అధ్యయనం చాలా అవసరం. ఎందుకంటే జాతీయ రాజకీయాలను నేడు రాష్ట్రాలు తప్పనిసరిగా ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నాయి.

"కాంగ్రెస్ వ్యవస్థ" (Congress System) అంతం కావడంతో భారత రాజకీయాల్లో ఒక కొత్త ధోరణి బయలు దేరింది. అదే ప్రాంతీయ తత్వం, ప్రాంతీయ పార్టీల అవతరణం. దానితో అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఏర్పడటమే కాకుండా వాటి ప్రభావం దేశ రాజకీయాలపై పడింది. వివిధ రాష్ట్రాల్లో కాంగ్రెసేతర రాజకీయ పార్టీలు ఒకవైపు, ప్రాంతీయ పార్టీలు మరోవైపు ప్రాబల్యం వహిస్తున్నాయి. ఈ కారణాల వల్ల కూడా రాష్ట్రాల అధ్యయనం నూతన ప్రాధాన్యతను సంతరించుకుంది.

భారత రాజకీయ వ్యవస్థను అవగాహన చేసుకోవడానికి రాష్ట్రాల అధ్యయనం చాలా అవసరం. సమాఖ్యలో భాగాలైన రాష్ట్రాల గురించి ఎటువంటి అవగాహన లేకుండా భారత రాజకీయ వ్యవస్థను అంచనా వెయ్యడం కష్టం. భారత రాజ్యాంగం కేంద్ర ప్రభుత్వానికి అనేక విశేషాధికారాలు ఇచ్చినప్పటికీ; వాటిని చెలాయించడానికి కేంద్రం అధికస్థితిలో ఉన్నప్పటికీ; రాష్ట్రాల ప్రాముఖ్యాన్ని

ఏమాత్రం కాదనలేం. ప్రజల దైనందిన అవసరాలను తీర్చేది రాష్ట్రస్థాయి పాలకులే. ఉదాహరణకు మనం ముందు హైదరాబాద్ గురించి ఆలోచిస్తాం, పట్టించుకుంటాం; తరువాతే ఢిల్లీజ్ఞాపకం వస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే కేంద్ర ప్రభుత్వం ఉనికి మనకు ఎప్పుడోగానీ కన్పించదు. అనునిత్యం రాష్ట్ర ప్రభుత్వం, పాలన మన జీవితంతో పెనవేసుకుపోయి ఉన్నాయి. ఆంతరంగిక శాంతి భద్రతల పరిరక్షణ, విద్యాసంస్థలు, సాంఘిక సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, రవాణా మొదలైనవి రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలోనే ఉంటాయి. గనుక ప్రజలు ముందుగా తమ తమ రాష్ట్రాల గురించే ఆలోచిస్తారు. వారి దైనందిన జీవితం రాష్ట్ర రాజకీయాల ద్వారానే ఎక్కువగా ప్రభావితం అవుతుంది. నిజానికి మైక్రోసెన్సర్ అన్నట్లుగా అభివృద్ధికి సంబంధించిన ఒడుదుడుకులు ముందుగా రాష్ట్రాల్లోనే సంభవిస్తాయి. జాతీయ ప్రణాళికల్లో కేంద్రప్రభుత్వ పథకాల అమలుకు తగిన యంత్రాంగాన్ని రాష్ట్రమే సమకూరుస్తుంది. అందువల్ల ఈ పథకాలవల్ల జరిగే అభివృద్ధి, పెరుగుదల ముందుగా రాష్ట్రాల్లో అటు తర్వాత జాతీయ స్థాయిలో కనిపిస్తాయి.

ఒక విధంగా చెప్పాలంటే మన దేశంలో రాష్ట్రాలు సంక్షేమ పథకాలు అమలు జరిపే నిజమైన ప్రభుత్వాలు. ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం పాత్ర కేవలం నాయకత్వానికే పరిమితం. అభివృద్ధికి సంబంధించిన అనేక అంశాలు - వ్యవసాయం, కార్మిక సంక్షేమం, విద్య, పశుగణాభివృద్ధి, సాంఘిక సంక్షేమం, భూ సంస్కరణలు, ఆరోగ్యం - రాష్ట్ర పాలనలో అతి ముఖ్యాంశాలు. అందువల్లనే రాష్ట్ర స్థాయిలో చురుగ్గా పాల్గొనడానికి పలువురు రాజకీయ వేత్తలు ఆసక్తి చూపిస్తారు. నిజమైన అధికారం, ప్రజా సంబంధాలు, మద్దత్తు వ్యవస్థ రాష్ట్రస్థాయిలోనే ఎక్కువగా ఉంటాయి.

1.4 అసంతులిత స్థాయి

భారతదేశంలో రాష్ట్రాలు - ప్రాదేశికంగా, జనాభారీత్యా, వనరుల దృష్ట్యా, అభివృద్ధి పరంగా ఒకే స్థాయిలోలేవు. రాష్ట్రాలమధ్య ఈ వైరుధ్యాలు ఎంత తీవ్రంగా ఉన్నాయంటే - జాతీయ రాజకీయాల్లో వాటి ప్రభావం తప్పనిసరిగా కన్పిస్తుంది. అందువల్ల రాష్ట్రాల రాజకీయాలను, ప్రభుత్వ వ్యవహార సరళిని ప్రత్యేకంగా అధ్యయనం చేస్తేగానీ, జాతీయ స్థాయిలో సమాఖ్య వ్యవస్థపై వాటి ప్రభావం ఎలాఉంటుంది అంచనా వెయ్యలేం.

1.5 రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణం

రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణం ఏ విధంగా ఉంటుందో ముందుగా తెలుసుకోవడం చాలా అవసరం. ఎందుకంటే రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పనితీరు తెన్నులను అధ్యయనం చేయకుండా జాతీయస్థాయి వ్యవహారాలను అవగాహన చేసుకోలేం. భారత సమాఖ్య వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తున్నదో, అందులో సంభవించే ఒడుదుడుకులు, వాటి ప్రభావం మొదలయిన అంశాలను అర్థం చేసుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం పనితీరు తెన్నులను, దాని నిర్మాణం, యంత్రాంగం, కార్య కలాపాలు మొదలైన వాటిపై సమగ్రమైన అవగాహన ఉండాలి. నిజానికి రాష్ట్రాల నిర్మితులు లేకుండా సమాఖ్యలో కేంద్రం పనిచేయలేదు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణం గురించి అధ్యయనం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

భారతదేశంలో రాజ్యాంగం అన్ని రాష్ట్రాలకు రాజకీయ నిర్మితులను ఒకే విధంగా నిర్దేశించింది. అన్ని రాష్ట్రాలకు ఒకే విధమైన రాజకీయ నిర్మితులు ఉన్నప్పటికీ అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వం ఒకే విధంగా పని చేయడం లేదు. రాష్ట్రాల రాజకీయాలను, ప్రభుత్వ వ్యవహార సరళిని ఆయా రాష్ట్రాల్లోని

BRAOU

సామాజిక రాజకీయ శక్తులు ప్రభావితం చేస్తున్నాయి. జాతీయ విధానాలు, రాజకీయాలు రాష్ట్రాలను ప్రభావితం చేసినప్పటికి అన్ని రాష్ట్రాలపై సదరు ప్రభావం ఒకేలా ఉండటంలేదు. ఈ కారణంవల్ల కూడా రాష్ట్ర రాజకీయాల అధ్యయనం ప్రాముఖ్యం గతంలో కంటే నేడే ఎక్కువగా ఉంది: ఎందువల్ల కేరళ, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో కమ్యూనిస్ట్ పక్షాలకు ప్రాబల్యం ఏర్పడింది? ఎందువల్ల తమిళనాడులో డి.యం.కె. అన్నా డి.యం.కె. రాజకీయ పక్షాలే ప్రధానంగా పనిచేస్తున్నాయి? ఎందుకు ఆ రాష్ట్రంలో జాతీయ పక్షాలు స్వయంగా మనుగడ సాగించలేక పోతున్నాయి? ఏ కారణాల వల్ల ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చి 1983 నుండి 89 వరకు అధికార పక్షంగా కొనసాగింది? రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగాన్ని, పరిపాలనను ఏఏ సామాజిక శక్తులు ప్రభావితం చేస్తున్నాయి? ఏ కారణాలవల్ల ఉత్తరాది రాష్ట్రాల్లో "రిజర్వేషన్" లపై దక్షిణాది రాష్ట్రాల కంటే ఎక్కువ అనుకూల, వ్యతిరేక ఆందోళనలు చెలరేగాయి. మొదలయిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాబట్టే పరిశోధనకు రాష్ట్ర రాజకీయాల అధ్యయనం అత్యవసరం.

1.6 సైద్ధాంతిక చట్రం

భారత సమాఖ్య వ్యవస్థ మౌలికంగా కేంద్రం ప్రాబల్యం కలిగిన రాజకీయ సంవిధానాన్ని కలిగి ఉంది. అందువల్లనే రాజ్యాంగ రచయితలు భారత సమాఖ్య స్వభావం గురించి విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేసారు. భారత సమాఖ్య మౌలికంగా ఏక కేంద్ర వ్యవస్థను కలిగి, కొన్ని సమాఖ్య లక్షణాలను సంతరించుకుందని కొందరు అభిప్రాయ పడ్డారు. కె. సి. వేర్ (K. C. Whear) భారత రాజ్యాంగాన్ని అర్ధ సమాఖ్య (Quasifedaral) అని అభివర్ణించారు.

ఇటీవల కాలం వరకు - అంటే 1960 దశకం వరకు రాష్ట్రాల అధ్యయనం ఎక్కువ ప్రాముఖ్యత పొందలేదు. పలువురు రచయితలు, పరిశోధకులు - జాతీయ రాజకీయాల వైపు జాతీయ రాజకీయ నిర్మితుల వైపే దృష్టి సారించారు. రాష్ట్రాలు కేవలం భారత వ్యవస్థలో అంతర్భాగాలుగా గుర్తింపు పొందాయేగానీ, ఎటువంటి ప్రత్యేకతా సంతరించుకో లేదు.

రాష్ట్రాల అధ్యయనం పట్ల ఆసక్తి కొరవడ డానికి మరోకారణం ఉంది. రాష్ట్ర రాజకీయాలపై మౌలికంగా ప్రాంతీయత, కులం, భాషవంటి శక్తుల ప్రభావం ఉంటుంది. కాబట్టి వాటిని అధ్యయనం చేయడం శమస్థాయికి తగదని ఇటీవలి కాలం వరకు భావించారు. అధ్యయనం చేయడానికి రాష్ట్ర రాజకీయాలలో ఏముంది? ఇక్కడ కుల ప్రయోజనాలు పార్టీల మార్పిడులు, పదవుల పంపకం, మురా కలాపాలు మినహా ఏమి లేదనే అపప్రథ ఉంటూ వచ్చింది. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అనేక వలస దేశాలు స్వాతంత్ర్యం సంపాదించుకున్నాయి. అలాంటి సాంప్రదాయిక సమాజాలు, ఆధునీకీకరణ దిశగా చేస్తున్న కృషిని అంచనా వేయడానికి రాష్ట్రాల రాజకీయాలను అధ్యయనం చేయడం చాలా అవసరమేనని ఇటీవలి కాలంలో భావిస్తున్నారు. ఈ కారణాలవల్లనే అనేక రాజనీతి శాస్త్రజ్ఞులు రాష్ట్ర రాజకీయాలవైపు దృష్టి మళ్ళించారు.

మన దేశంలోని వివిధ రాష్ట్రాల్లో రాజకీయాలను జాతీయ దృక్పథంలో అధ్యయనం చేయడానికి మొదట ప్రయత్నించింది పాశ్చాత్య శాస్త్రవేత్తలే. భారతదేశంలో రాష్ట్ర రాజకీయాల అధ్యయనం 1961లో అమెరికాలోని చికాగో విశ్వవిద్యాలయంలోను, 1964లో మెస్సాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలోను జరిగిన చర్చాగోష్ఠులలో ప్రారంభం అయిందనవచ్చు. ఆ కార్యక్రమాలు రాష్ట్ర రాజకీయాల అధ్యయనానికి పునాది వేసాయి. ఈ రెండు గోష్ఠి కార్య క్రమాలలో సమర్పించిన ప్రసంగ వ్యాసాలను మైరన్ వీనర్ 1967లో గ్రంథ రూపంలో ప్రచురించారు. ఈ గ్రంథాన్ని ప్రిన్స్‌టన్ విశ్వవిద్యాలయం "భారతదేశంలో రాష్ట్ర రాజకీయాలు" (State Politics in India) అనే

BRAOU

పేరుతో ప్రచురించింది. ఈ గ్రంథం మన దేశంలో రాష్ట్ర రాజకీయాల అధ్యయనంవైపు మేధావుల, పరిశోధకుల ఆసక్తిని మళ్ళించింది.

అటు తరువాత సెలిగ్‌హారిసన్" "ఇండియా, ద మోస్ట్ డేంజరస్ డికేడ్స్" (India, The most dangerous decades) అనే గ్రంథాన్ని ప్రచురించారు. ఇందులో ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిష్టు ఉద్యమం ప్రారంభం, కుల రాజకీయాలు, తమిళనాడులో ద్రవిడ కజగం ఉద్యమాలను ప్రత్యేకంగా చర్చించారు. అయితే భారతదేశంలో రాష్ట్ర రాజకీయాల అధ్యయానికి ఒక సైద్ధాంతిక చట్రాన్ని మొదట రూపొందించింది మైరన్ వీనర్. అటు తరువాత రాష్ట్ర రాజకీయాల అధ్యయనానికి పరిశోధకులను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో "ఇండియన్ పొలిటికల్ సైన్స్ అసోసియేషన్" వార్షిక సమావేశాలలో "రాష్ట్ర రాజకీయాల అధ్యయనం" పై ఒక ప్రత్యేక చర్చా వేదికను (Panel) ఏర్పాటు చేయడం ప్రారంభించారు. 1967లో తిరుపతిలో జరిగిన ఆల్ ఇండియా పొలిటికల్ సైన్స్ వార్షికోత్సవ సమావేశంలో "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - రాజకీయాల" పై ఒక అధ్యయన గోష్ఠి జరిగింది. అందులో చర్చించిన పరిశోధన - వ్యాసాలను ఆచార్య జి. రాంరెడ్డి గ్రంథంగా ప్రచురించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను సునిశితంగా అధ్యయనం చేసి సమగ్ర రూపంలో ప్రచురించిన మొదటి గ్రంథం అదే అని చెప్పవచ్చు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్య రషీదుద్దీన్ ఖాన్ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఓటర్ల ప్రవర్తనపై కొంత అధ్యయనం చేసారు. ఆ అధ్యయనం కూడా రాష్ట్ర రాజకీయాలపై అధ్యయన పరమైన ఆసక్తిని పరిశోధకుల్లో పెంచింది. రాష్ట్ర రాజకీయాల అధ్యయనం పట్ల ఆసక్తిని పెంచడంలో కృషిచేసిన మరొక అధ్యయనం ఆచార్య కె.వి. నారాయణరావు గారి "ఆంధ్రప్రదేశ్ అవతరణ" (Emergence of Andhra Pradesh) అనే గ్రంథం. తెలంగాణా ప్రాంతం దాని సమస్యలు అది ఏ విధంగా ఆంధ్ర రాష్ట్రంలో కలిసిపోయి సమగ్ర ఆంధ్రప్రదేశ్ అవతరించింది మొదలైన అంశాలను ఆచార్య రావుగారు సమగ్రంగా వివరించారు. ఒక ప్రాంతాన్ని అధ్యయనం చేసి అది రాష్ట్ర రాజకీయాలలో ఏవిధంగా ప్రాముఖ్యం వహిస్తుందో ఆయన పరిశీలించారు. ఇక్బాల్ నారాయన్, ఆచార్య జి. రాంరెడ్డి, శ్రీరాం మహేశ్వరి తదితరులు రాష్ట్ర రాజకీయాల అధ్యయనానికి శ్రీకారం చుట్టారు.

BRAOU

1.7 మైరన్ వీనర్ దృక్పథం

మైనర్ వీనర్ ప్రతి రాష్ట్రాన్ని మొత్తం యూనియన్‌లో ఒక అంతర్భాగంగా పరిగణించారు. ఆ విధంగానే రాష్ట్రాలను అధ్యయనం చేసారు. అయితే ఆయారాష్ట్రాల అధ్యయనంలో కొంత ప్రత్యేకతను కూడా వీనర్ చూపించారు. వీనర్ అభిప్రాయంలో రాష్ట్రాలను ఒక విధంగా అంతర్భాగాలు గాను, అదే సమయంలో ప్రతి రాష్ట్రాన్ని ఒక పెద్ద ఖండంగాను తీసుకొని అధ్యయనం చేయవచ్చు. నిజానికి వీనర్ ఒక్కో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ ప్రక్రియను వర్ణించడానికి, విశ్లేషించడానికి ప్రయత్నించారు. ఆయా రాష్ట్రాల సాంఘిక, ఆర్థిక అభివృద్ధి నేపధ్యం ఆధారంగా రాష్ట్రాల రాజకీయ ప్రక్రియను, ప్రభుత్వ వ్యవహార సరళిని వీనర్ అధ్యయనం చేసారు.

1.8 ఇక్బాల్ నరేన్ దృక్పథం

ఇక్బాల్ నరేన్ చేసిన రాష్ట్రాల అధ్యయనం ప్రధానంగా "వ్యవస్థీకృత దృక్పథాన్ని" (Systemic approach) అనుసరించింది. జాతీయ, రాష్ట్ర, స్థానిక రాజకీయాల సంగమంగా రాష్ట్ర రాజకీయ ప్రక్రియలను ఇక్బాల్ నరేన్ అధ్యయనం విశ్లేషిస్తుంది. శ్రీరాం మహేశ్వరి (State government in

India) అధ్యయనం ప్రధానంగా పరిపాలనా దృక్పథాన్ని అనుసరించింది. రాష్ట్ర రాజకీయ సంస్థలు, కేంద్రరాష్ట్ర సంబంధాలు, అంతరాష్ట్ర సంబంధాలు మొదలైన అంశాలను శ్రీరాం మహేశ్వరి విశ్లేషించారు.

1.9 రాంరెడ్డి, శర్మల దృక్పథం

రాష్ట్ర రాజకీయాలపై పరిశోధనాత్మక స్థాయిలో కూలంకషంగా విశ్లేషణాత్మకంగా విషయ విపులీకరణతో భారతదేశంలో జరిగిన మొదటి అధ్యయనంగా జి. రాంరెడ్డి, బి.ఎ.వి. శర్మల "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - రాజకీయాలు" (Government and Politics in Andhra Pradesh 1979) పేర్కొనవచ్చు. ఉస్మానియా విశ్వవిద్యాలయం రాజనీతి శాస్త్ర విభాగంలోని అధ్యాపకులు, పరిశోధకులు, అనుబంధకళాశాలల్లో అనుభవజ్ఞులైన అధ్యాపకుల బృందం ఆచార్య జి. రాంరెడ్డి, ఆచార్య శర్మల సంపాదకీయంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను విశ్లేషించారు.

ఈ గ్రంథాన్ని మూడు విభాగాలుగా విభజించారు. మొదటి భాగంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్మాణం గురించి చర్చించారు. రెండవ భాగంలో రాష్ట్రంలోని రాజకీయ శక్తులు, ఎన్నికల సరళి మొదలైన అంశాలను వివరంగా విశ్లేషించారు. మూడవ విభాగంలో రాష్ట్రంలో జరిగిన రాజకీయ ఆందోళనలను, ఉద్యమాలను వివరణాత్మకంగా విశ్లేషించారు.

1.10.0 రాష్ట్ర రాజకీయ స్థితిగతుల నిర్ణయించే కారకాలు

రాష్ట్ర రాజకీయాలను సక్రమంగా అవగాహన చేసుకోవాలంటే సమగ్రమైన అధ్యయనం తప్పనిసరి. దానికిగాను రాష్ట్ర రాజకీయ, భౌగోళిక, జనాభా, ఆర్థిక విషయాలను తెలుసుకోవాలి. ఆయా రాష్ట్రాలు భారత సమాఖ్యలో అంతర్భాగాలు అయినప్పటికీ అన్ని రాష్ట్రాలలోను రాజకీయ యంత్రాంగం ఒకే పద్ధతిలో ఏర్పాటై ఉన్నప్పటికీ, ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ప్రత్యేకత కలిగి ఉంటుంది. ఎందుకంటే ప్రతి రాష్ట్రం ఆ రాష్ట్రంలోని భౌగోళిక, జనాభా, ఆర్థిక, సామాజిక అంశాలవల్ల ప్రభావితం అవుతుంది.

సమాఖ్యలో అంతర్భాగంగా రాష్ట్రాలు పనిచేస్తున్నప్పటికీ వాటి ప్రభుత్వం రాజకీయాలు విభిన్న ధోరణులను వ్యక్తం చేస్తాయి. కొన్ని రాష్ట్రాల్లో వామ శక్తులు బలంగా ఉంటే, మరికొన్ని రాష్ట్రాలలో మధ్యేమార్గ రాజకీయ శక్తులు అధికారంలో ఉన్నాయి.

మరికొన్ని రాష్ట్రాల్లో ప్రాంతీయ, రాజకీయ పార్టీలు రాజకీయాలలో ప్రధాన పాత్రను నిర్వహిస్తున్నాయి. అందువల్ల రాష్ట్ర రాజకీయాల్ని అవగాహన చేసుకోవడం కోసం కొన్ని నిర్ణయాత్మక కారకాలను (Determinents) పరిగణనలోని తీసుకోవడం అవసరం. అవి:

1) రాజ్యాంగం
2) ఆర్థికాభివృద్ధి
3) సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులు
4) ఉద్యోగి స్వామ్యం
5) భౌతిక స్థితి
6) భౌగోళిక ఉనికి
7) రాజకీయ అభివృద్ధి

EBOU

1.10.1. రాజ్యాంగం

భారత దేశంలో రాష్ట్ర రాజకీయాలు, రాష్ట్రపాలన, రాజకీయ యంత్రాంగం, రాజ్యాంగం నిర్ణయించిన పరిధుల, కొలబద్దల పలయాలలో పరిభ్రమిస్తూ ఉంటాయి. రాష్ట్ర రాజకీయాలను నిర్ణయించే కారకంగా రాజ్యాంగాన్ని పేర్కొనవచ్చు. భారత రాజ్యాంగ నిర్మాతలు భారతదేశాన్ని ఒక అంగిక ఖండంగా తీసుకుని అందులో రాష్ట్రాలను వివిధ భాగాలుగా గుర్తించారు. అందువల్లనే రాజ్యాంగంలో "సమాఖ్య" అనే పదాన్ని ఉపయోగించలేదు. భారతదేశాన్ని "రాష్ట్రాల యూనియన్" (Union of States)గా భారత రాజ్యాంగం వర్ణించింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికారాలను విభజించినప్పటికి, రాష్ట్రాలు వాటి పరిధిలో పూర్తిగా అధికారాలు చలాయించి తమ తమ కర్తవ్యాలను నిర్వహించడానికి అవకాశం కల్పించినప్పటికీ మొత్తం మీద రాష్ట్రాలు రాష్ట్రపతి, కేంద్రప్రభుత్వం ప్రాబల్యాలకు లోబడి ప్రవర్తించవలసిందేనని రాజ్యాంగ నిబంధనలు సూచిస్తున్నాయి.

1.10.2. ఆర్థికాభివృద్ధి

రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే మరో ముఖ్యమైన నిర్ణయాత్మక కారకం ఆర్థికాభివృద్ధి స్థాయి, వనరుల లభ్యత, ఆర్థిక వెరుగుదల, పారిశ్రామికీకరణ, ఒకవైపు, ఇతర రాష్ట్రాలలో ఉండే సంబంధాలు మరోవైపు రాష్ట్ర రాజకీయాలను అభివృద్ధిని ప్రభావితం చేస్తాయి. పారిశ్రామికంగా, వ్యావసాయికంగా, ముందంజలో ఉన్న రాష్ట్రాలకు, ఇతర రాష్ట్రాలతో కేంద్ర ప్రభుత్వంలో కొన్ని సమస్యల పరిష్కారంలో బేరమాడే శక్తి ఎక్కువగా ఉంటుంది. ఉదాహరణకు: విదేశీ మారక ద్రవ్యం ఎక్కువగా ఆర్జిస్తున్న కేరళ రాష్ట్రం కేంద్రంతో వ్యవహరించడంలో ఇతర రాష్ట్రాల కంటే మెరుగైన పరిస్థితిలో ఉంది.

BRAOU

1.10.3. సాంఘిక, సాంస్కృతిక పరిస్థితులు

భారతదేశంలో కొన్ని రాష్ట్రాలే సాంఘికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి చెందాయి. మిగతావి చాలా వెనకబడి ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, కేరళ, గుజరాత్, తమిళనాడు మొదటి శ్రేణిలో ఉండగా, బీహార్, ఒరిస్సా, రాజస్థాన్ మొదలైన రాష్ట్రాలు రెండవ శ్రేణిలో ఉన్నాయి. సామాజిక పరిస్థితులు రాష్ట్ర రాజకీయాలను నిర్ణయించడంలో కొంత పాత్రను వహిస్తాయి. తమిళనాడు, మహారాష్ట్రలలో బ్రాహ్మణ, వ్యతిరేక ఉద్యమాలు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో వ్యవసాయిక, మాధ్యమిక ప్రక్రియలు ఆయా రాష్ట్రాల రాజకీయ పాలన సాధారణ స్థితిగతులను చాలా వరకు ప్రభావితం చేస్తాయి. దీనివల్ల రాష్ట్రాల్లో ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాలైన బీహార్, ఉత్తరప్రదేశ్‌లలో "కులం" ఆయా రాష్ట్రాల రాజకీయ ప్రక్రియలో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ఉదాహరణకు మండల్ కమిషన్ నివేదికను అనుసరించి వెనుకబడిన కులాల వారికి "రిజర్వేషన్"లు కల్పించాలన్న ఆందోళన వెనుక బడిన తరగతుల వారు సంఖ్యారీత్యా ప్రాబల్య స్థితిలో ఉండడంవల్ల బీహార్‌లో వీటి ప్రభావం ఎక్కువగా కన్పిస్తుంది.

అలాగే మౌళికంగా, వ్యావసాయికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో - ఉదాహరణకు; ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ కులాల (రెడ్డి, కమ్మ, వెలమ, వెనుకబడిన కులాలు) ప్రాబల్యం ఎక్కువగా కన్పిస్తుంది. అందువల్ల రాష్ట్ర రాజకీయాలను అధ్యయనం చేసేటప్పుడు ఆయా రాష్ట్రాలలోని వివిధ సామాజిక వర్గాల గురించి అవగాహన చాలా అవసరం.

1.10.4. ఉద్యోగి స్వామ్యం

రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసే మరొక అంశం ఉద్యోగి స్వామ్యం. ఉద్యోగి స్వామ్యం పటిష్ఠత, శక్తి, సామర్థ్యాలు రాష్ట్రం అభివృద్ధికి దోహదం చేస్తాయి. పూర్వపు బ్రిటిష్ పాలిత ప్రాంతాలలో పశ్చిమ బెంగాల్, తమిళనాడులలో మిగతా రాష్ట్రాల కంటే ఆంగ్లవిద్యావ్యాప్తి ఎక్కువగా జరగడంవల్ల సమర్థమైన ఉద్యోగి స్వామ్య శ్రేష్ఠ వర్గం ఏర్పడింది. ఆయా రాష్ట్రాల్లో ఉద్యోగి స్వామ్యం ప్రభుత్వ సామర్థ్యం పెంచడంలో కీలకపాత్ర వహిస్తుంది. మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్ మొదలైన రాష్ట్రాల్లో ఉద్యోగి స్వామ్యం నిర్దారిత ప్రమాణాలను సంతరించుకోక పోవడంవల్ల అవి చాలా వెనుకబడి ఉన్నాయి. దీనికి ఒక కారణం విద్యాపరమైన వెనుకబాటు తనమని చెప్పవచ్చు.

1.10.5. భౌతిక పరిస్థితులు

రాష్ట్ర రాజకీయాలు జాతీయ వ్యవస్థతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉంటాయి. జాతీయ వ్యవస్థలలో ఒక ఉప వ్యవస్థ (sub-System)గా ఏర్పడి నిర్దిష్ట భౌతిక సరిహద్దుల్లో కొనసాగుతుంది. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలకు నిర్ణీత హద్దులు, పరిధులు, అధికారాలు ఉంటాయి. వాటికి సంబంధించి రాజ్యాంగం రాష్ట్రాలకు పోమి ఇస్తుంది. ఇవి రాజకీయ ప్రక్రియలో ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా ఎంత వరకు కొనసాగుతాయో పరిశీలించడం అవసరం. రాష్ట్రం అభివృద్ధి చాలావరకు ఆ రాష్ట్ర భౌతిక పరిస్థితులు సహజ వనరులు పై ఆధారపడి ఉంటుంది.

1.10.6. భౌగోళిక కారకం

సమాఖ్య వ్యవస్థలో ఒక రాష్ట్రం బేరమాడే శక్తి ఆరాష్ట్ర భౌగోళిక స్థితిగతులపై కూడా ఆధారపడి ఉంటుంది. సారవంతమైన భూములు, సహజవనరులు, ఖనిజసంపద, అటవీప్రాంతాలు పారిశ్రామికీకరణకు ఆర్థికాభివృద్ధికి దోహదం చేయగా; ఎక్కువ జనాభా, భౌగోళిక ప్రాంతం ఉన్న రాష్ట్రాలు జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తాయి. భారత యూనియన్‌లో అతిపెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, హిందీ భాషా రాష్ట్రాలు - జాతీయ రాజకీయాలలో కీలకపాత్ర వహిస్తున్నాయి. నిజానికి కేంద్ర ప్రభుత్వ నిర్మాణంలో ప్రధానమంత్రి పదవికి పోటీ సాధారణ ఎన్నికలలో ప్రధానంగా ఈ హిందీ పాలిత ప్రాంతంలోని వారి మధ్యనే ఎక్కువగా జరుగుతుంది.

అలాగే కీలక ప్రదేశాలల్లో ఉన్న రాష్ట్రాలు పంజాబ్, నాగాలాండ్, అస్సాం, మిజోరం, మేఘాలయ, మణిపూర్, జమ్ము - కాశ్మీర్ కూడా జాతీయ రాజకీయాల్లో సాధారణంగా ప్రధానపాత్ర వహిస్తాయి. ఇటీవలి కాలంలో శ్రీలంకలో తమిళ తీవ్రవాదుల కార్యక్రమాలవల్ల సరిహద్దు రాష్ట్రాలైన తమిళనాడు కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

1.10.7. రాజకీయాభి వృద్ధి

జాతీయ రాజకీయ పరిస్థితులు చాలావరకు రాష్ట్ర రాజకీయాలను నిర్దేశిస్తాయి. జాతీయ నాయకత్వం, ప్రధానమంత్రి వ్యక్తిత్వం, అధికారం చెలాయించడంలో ఆయన సామర్థ్యం, రాష్ట్రముఖ్యమంత్రి శక్తియుక్తులు నిర్ణయాత్మక పాత్రను వహిస్తాయి. రాష్ట్రంలో రాజకీయ పక్షాల రాజకీయాలను అధ్యయనం చేసేటప్పుడు ఆ రాష్ట్ర చరిత్రను, సంస్కృతిని, సామాజిక, ఆర్థిక నేపథ్యాన్ని కూడా పరిగణలోనికి తీసుకోవలసి ఉంటుంది. ఎందుకంటే భారతదేశంలో రాష్ట్రాలకు ఒక ప్రత్యేకత ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మన దేశంలో వివిధ రాజ సంస్థానాలు సుమారు 600 ఉన్నాయి. అవి అన్నీ భారత యూనియన్‌లో విలీనం కావడానికి కొంతకాలం పట్టింది. అటు తరువాత భారత

BRAOU

రాజకీయ పటం పునఃచిత్రణ అనేది 1955లో ప్రారంభం అయింది. భాషాసంయుక్తరాష్ట్రాల నిర్మాణమనే ఆందోళనలో మొదటిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 1956లో రాష్ట్రాల పునర్నిర్మాణం ప్రారంభం అయింది.

నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలలో విలీనమైన పూర్వపు సంస్థానాలు, ప్రాంతాలు, కొంత స్వంత వ్యక్తిత్వం కల్గి ఉన్నాయి. వాటి ప్రభావం తరువాత కాలంలో నూతనంగా ఆవిర్భవించిన రాష్ట్రాల రాజకీయాలపై కనిపిస్తూ వచ్చింది. ఉదాహరణకు, హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో మొదట 1948లో విలీనం అయింది. అటు తరువాత 1956లో రాష్ట్రాల పునర్విభజన జరిగినపుడు దాన్ని విడగొట్టి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో కలిపివేసారు. హైద్రాబాద్ సంస్థానంలోని తెలంగాణా ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైంది. అయితే ఈ నాటికి తెలంగాణా ప్రాంతీయులు పూర్వ చారిత్రక ప్రత్యేకతను వదులుకోలేదు. ఫలితంగా రాష్ట్రంలో వేర్పాటువాదం, ఉద్యమాలు, ఉద్రిక్తతలు ఏర్పడ్డాయి. ప్రాంతీయ విభేదాలు, ప్రత్యేకతలు రాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకున్నాయి. చాలావరకు భాషకూడా రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తుంది. తమిళనాడులో హిందీ వ్యతిరేకోద్యమం, అస్సాంలో అస్సామీ భాషను అధికార భాషగా చేసినందుకు, బీహారు, బెంగాలీల నిరసన, ఉత్తరప్రదేశ్‌లో ఉర్దూను రెండవ అధికార భాషగా చెయ్యాలని ముస్లింల ఆందోళన మొదలైనవి. ఆయా రాష్ట్రాలలో రాజకీయాలపైన - అలాగే కేంద్ర, రాష్ట్రాల సంబంధాలపైనా ప్రభావితం చూపిస్తున్నాయి.

మద్దతు వ్యవస్థ మొదలైన వన్ని రాష్ట్ర రాజకీయాలను అమితంగా ప్రభావితం చేస్తాయి. ప్రధానమంత్రి పరిస్థితి బలహీనంగా ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రులు కొంత ఊపిరి పీల్చుకుంటారు. అలా ప్రధాన మంత్రి స్థిరమైన మెజారిటీతో తిరుగులేని నాయకుడుగా చెలామణి అవుతున్నప్పుడు ఆయన పదవీ హోదాల ప్రభావం రాష్ట్ర ముఖ్యమంత్రుల పనితీరుపై తప్పని సరిగా ఉంటుంది. ముఖ్యంగా కేంద్రంలోనూ రాష్ట్రాల్లోనూ ఒకే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశం మరింత ప్రస్ఫుటమవుతుంది.

BRAOU

అదే విధంగా సామాజిక బహుళత్వం ద్వారా వ్యక్తమయ్యే ప్రాతిపదిక వ్యవస్థ (Infrastructure) భాషా, ప్రాంతం, కులం, మతం మొదలైనవి రాష్ట్ర రాజకీయ ప్రక్రియను నిర్ధారించడంలో నిర్ణయాత్మకమైన పాత్రను నిర్వహిస్తాయి.

1.11.0 రాష్ట్ర రాజకీయాల లక్షణాలు

భారత దేశంలో రాష్ట్రాల రాజకీయాలు వివిధ కారకాల ద్వారా ప్రభావితం అయినప్పటికీ, అన్ని రాష్ట్రాల్లో ఒకే విధంగా ఉండక పోయినప్పటికీ వాటిలో కొన్ని సాధారణాంగాల్ని గుర్తించవచ్చు. అవి:

1.10.1. సాంప్రదాయిక ఆధునిక తరహాల సమ్మేళనం

మన దేశంలో రాజకీయ సంస్థలు, భావాలు, ఆధునిక పాశ్చాత్య ఉదారవాద ప్రజాస్వామ్య సిద్ధాంతాల పునాదిపై ఏర్పడ్డాయి. అయితే, సాంప్రదాయకంగా వెనుకబడిన భారత సమాజంలో ప్రవేశపెట్టడం వలన ఈ సంస్థలు, భావనలు ఆధునికమైనప్పటికీ అవి పనిచేసే పద్ధతిలో సాంప్రదాయిక అంశాలు, ధోరణులు చాలా కన్పిస్తాయి. రాజ్యాంగం, న్యాయశాఖ, పరిపాలనా వ్యవస్థ ఉపయోగించే భావనలూ పదజాలం సామాన్య ప్రజల అవగాహనకు అందుబాటులో లేవు. సిద్ధాంతాల గూర్చి తరచు తర్జన భర్జనలు చేసే రాజకీయ పక్షాలుకూడా ఎన్నికల సమయంలో ఓట్ల కోసం సామాన్య

ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు సదరు సైద్ధాంతిక భావ జాలాన్ని వదిలిపెట్టి వేరే అంశాల గురించే అంటే పూర్తిగా స్థానిక సమస్యలను ప్రస్తావించడము లేదా ఇతర పార్టీల నిర్వాకాన్ని విమర్శించడమో చేస్తుంటాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో పారిశ్రామికీకరణ, పట్టణాభివృద్ధి, ఎక్కువ స్థాయిలో ఉంటాయి. అక్షరాస్యత, రాజకీయ ప్రక్రియలో కొంత ఆధునికత కన్పిస్తాయి. అయితే అధిక సంఖ్యలో ఓటర్లు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు కాబట్టి ఎన్నికల ప్రచారంలో సాంప్రదాయిక అంశాలను కులం, మతం, ప్రాంతీయతలను - ఎక్కువగా ఉపయోగించుకోవడం వల్ల రాష్ట్రాల్లో ఆధునిక సాంప్రదాయిక అంశాలు తరచు కలగలసి పోతుంటాయి.

1.11.2. కులం

రాష్ట్ర రాజకీయాలలో కులం ఒక ప్రధానాంశం. నిజానికి రాజకీయ పక్షాలన్నీ నాయకత్వ విషయంలోగానీ, ఎన్నికల్లో వివిధ అభ్యర్థుల ఎంపికలోగాని చివరికి అధికారంలో వచ్చినప్పుడు మంత్రిమండలి నిర్మాణ విషయంలోగాని, కులానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారత దేశం సార్వజనీన ఓటు హక్కుతో పార్లమెంటరీ సంస్థలను ప్రవేశపెట్టినప్పటినుంచి "కులం" ఒక సమీకరణ శక్తిగా - ముఖ్యంగా రాష్ట్రాల్లో పనిచేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో కమ్మ, రెడ్డి, వెలమ, హరిజనులు, వెనుకబడిన కులాలు, కర్ణాటకలో లింగాయత్‌లు, వక్కలిగలు, బీహార్‌లో యాదవులు, బ్రాహ్మణులు, కుర్మీలు, తమిళనాడులో నాడార్లు, వన్నియర్లు, బ్రాహ్మణేతర కులాలు ఇలా అన్ని రాష్ట్రాలలోనూ ప్రాబల్య కులాలు ఆయా రాష్ట్రాల రాజకీయాలను పెచ్చు స్థాయిలో ప్రభావితం చేస్తున్నాయి. ఉదాహరణకు బ్రిటిషు కాలం నాటి మద్రాసు రాష్ట్రంలోని తెలుగు జిల్లాలలోని పరిస్థితిని పరిశీలిద్దాం.

1855లో అఖిల భారత కాంగ్రేసు ఆ విర్భవించి నప్పుడు ఆంధ్ర ప్రాంతంలో రాజకీయోద్యమం గానీ, సాంఘికోద్యమం గాని ప్రత్యేకంగా ఏదీలేదు. ఎక్కడో ఉద్యమాలు ప్రారంభమైతే ఆంధ్రప్రాంతం వాటికి స్పందించేది. అంతే ఆంధ్రప్రాంతంలో కాంగ్రెసుకూడా అదే విధంగా అవతరించింది.

ప్రారంభంలో రాజకీయ రంగంలో ప్రవేశించగలిగింది బ్రాహ్మణులు మాత్రమే. విద్యా, ఉద్యోగావకాశాలు బ్రాహ్మణులు ఉపయోగించుకో గలిగారు. అయితే బ్రాహ్మణుల్లో బక్కత ఉందని భారంతా ఒక కులం ప్రాబల్యం కోసం ప్రయత్నించారని చెప్పడానికి వీల్లేదు. ఎందుకంటే ఆంధ్రప్రాంతంలో నాటి కాంగ్రెస్‌లో టంగుటూరి ప్రకాశం, డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్య, కొండా వెంకటప్పయ్య, ఉన్నవ లక్ష్మీనారాయణ అందరూ బ్రాహ్మణులే అయినప్పటికీ సంస్థాసరంగా ఆధిపత్యం కోసం ఎదుటి పక్ష వారిని అణగద్రొక్కడానికి స్థానిక మున్సిపల్ - రాజకీయాల నుంచి రాష్ట్ర స్థాయి వరకు విభిన్న ముఠాలుగానే పనిచేసారు. బ్రాహ్మణుల అధిక్యతను అధిపత్యాన్ని ఇతర కులస్థులు నిరసించడం ప్రారంభించారు. బ్రిటిషు ప్రభుత్వం హయాంలో భారత ప్రభుత్వ చట్టం (1919) క్రింద ఎన్నికలను సహాయ నిరాకరణోద్యమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బహిష్కరించగా, జస్టిస్ పార్టీ ఆ ఎన్నికలలో పాల్గొని మద్రాసు ప్రెసిడెన్సీలో అధికారం చేపట్టింది. అప్పుడు కుల ప్రాతిపదికపై ఉద్యోగాలిచ్చే ఉత్తర్వులు జారీ చేయించుకున్నారు. బ్రాహ్మణేతర ఉద్యమం ఈ కాలంలోనే పుంజుకుంది. నాటి మద్రాసు రాష్ట్రంలో జస్టిస్ పార్టీ, ఆంధ్ర ప్రాంతంలోని కమ్మ, కాపు, రెడ్డి, కులస్థులకు తమ పార్టీలో ప్రాతినిధ్యం కల్పించింది. అయితే బ్రాహ్మణేతరుల్లో కొద్దిమంది మాత్రమే ముందు చూపుతో బ్రాహ్మణులలో కలిసి జాతీయ కాంగ్రెస్‌లో ప్రవేశించారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ముఖ్యంగా ఆంధ్రప్రాంతంలో ఈ శతాబ్దపు మొదటి రెండు దశాబ్దాలలో కృష్ణా, గోదావరి జిల్లాల్లో ప్రాబల్యం ఉన్న కమ్మవారికి బ్రాహ్మణులకు మధ్య వైరుధ్యాలు పెరిగాయి. సాంస్కృతిక, సాహిత్యరంగాల్లో కమ్మ, బ్రాహ్మణుల మధ్య పోటీ ఏర్పడింది. "సంస్కృతీకరణ" ద్వారా కమ్మవారు బ్రాహ్మణులను అనుసరించడానికి వారితో సమానంగా సాంఘిక హోదా సంపాదించడానికి ప్రయత్నించారు. ఈ సందర్భంగా "కమ్మపౌరోహిత వర్గాన్ని" ఏర్పాటు చేయడానికి వారు ప్రయత్నించారు. ఇలా కమ్మవారివల్లనే ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడే రెట్లు కూడా విద్యారంగంలో అడుగు పెట్టారు.

BRAOU

రాయలసీమ జిల్లాలలో ప్రాబల్యం కలిగిన రెడ్లు రాజకీయ రంగంలో ప్రాధాన్యత సంతరించుకున్నారు. స్వాతంత్ర్యానంతరం ఆంధ్రప్రాంతం కాంగ్రెస్ రాజకీయాలలో రెడ్డి, బ్రాహ్మణ సమైక్యత కన్పిస్తుంది. అయితే బ్రాహ్మణు లందరూ రెడ్డతో చేతులు కలిపారనికాదు. బ్రాహ్మణులు కమ్యూనిష్టు పార్టీతో సహా అన్ని పార్టీల్లో ఉన్నారు. అలాగే రెడ్లుకూడా. కాని కీలకస్థానాల్లో ఉన్నవారు పదవుల పోరాటంలో అనుసరించిన ఎత్తుగడల దృష్ట్యా బ్రాహ్మణ, రెడ్డి కలయిక ఏర్పడిందని చెప్పవచ్చాను. బ్రాహ్మణుల్లో పదవుల కోసం తగాదాలు ఏర్పడ్డప్పుడు ఒకవర్గం కమ్మవారిని కలుపుకుంటే మరో వర్గం రెడ్లను కలుపుకుంది. ఈ ముఠా కలహాల్లో ప్రకాశం, సంజీవరెడ్డి ఓవైపు ఉంటే ఆచార్య రంగా రాయలసీమ రెడ్లను, శ్రీకాకుళం, విశాఖప్రాంతాల్లోని వెనుకబడిన వర్గాలను చేర దీశారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ముఖ్యమంత్రి పదవి విషయంలో వ్యక్తి కులానికి ఇచ్చే ప్రాధాన్యం చాలా ఉంది. ఉద్యోగాల్లో కులానికి లభించిన అవకాశాలను కొలబద్దగా తీసుకుంటే కుల రాజకీయాల ప్రాబల్యం స్పష్టమవుతుంది. ముఠా రాజకీయాలు కుల ప్రాతిపదికపై కాకుండా అధికారం సంపాదించే లక్ష్యంతో కొనసాగుతాయి. అయితే అన్ని కులాలవారు ఇరుపక్షాల్లో కన్పిస్తారు. నీలం సంజీవరెడ్డి పక్షాన, కళా వెంకట్రావు, అల్లూరి సత్యనారాయణరాజు, ఆలపాటి వెంకట్రామయ్య మొదలైన భిన్న కులాలవారు ఉండగా, ఆచార్య రంగా ముఠాలో కందుల ఓబుల్ రెడ్డి, గొంతులచ్చన్న, గొర్రెపాటి వెంకటసుబ్బయ్య మొదలైన చిన్న కులాలవారు ఉండేవారు. మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను అన్యరాష్ట్రాలలాగే స్థూలంగానూ, సూక్ష్మంగానూ పరిశీలించినప్పుడు కులం, ముఠాల ప్రాబల్యం స్పష్టంగా కన్పిస్తుంది. స్థానిక సంస్థలు, సహకార సంఘాలు, ముఖ్యమంత్రులు నియమించే ఉద్యోగులు. సిఫార్సుల ద్వారా లభించే అవకాశాలు ఏ నిష్పత్తిలో ఏ కులానికి లభించాయో గణాంకాలు తీస్తే కులం ప్రాముఖ్యం, ప్రాబల్యం స్పష్టమవుతాయి.

//

ఆంధ్రప్రదేశ్ అవతరణానంతరం మూడు దశాబ్దాలు స్తబ్దంగా ఉన్న ఇతర కులాలవారు క్రమంగా సంఖ్యాపరంగా తమకు రాజకీయ ప్రాముఖ్యం కలదని గ్రహించారు. వెనుకబడిన కులాలవారు, హరిజనులు, గిరిజనులు అనేవారు ఉన్నారని, వారికి కొన్ని సమస్యలు ఉంటాయని రాజకీయంగా ప్రచారం చేసి శ్రీమతి ఇందిరాగాంధీ 1971 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ చిలిక నేపథ్యంగా తన ఉనికిని నిలబెట్టుకుని అఖండ విజయం సాధించింది. అంతవరకు కమ్యూనిష్టులు, సోషలిష్టులు ఇతర అభ్యదయ పక్షాల వారు ఎంత తంటాలు పడినా బడుగు వర్గాల్లో చైతన్యం తీసుకురాలేక పోయారు. ఇందిరాగాంధీ చూపించిన మార్గాన్ని అనుసరించగా ఆంధ్రప్రదేశ్‌లో 1972 అసెంబ్లీ ఎన్నికల్లో పి.వి. నరశింహారావు, హరిజనులు, వెనుకబడిన కులాల నుంచి బ్రాహ్మణ నాయకత్వానికి ఆదరణ సంపాదించారు. దీనికి ప్రధాన కారణం ఈ అట్టడుగు కులాల ఓటుకు విలువ ఏర్పడడమే. అదీకాకుండా మిగిలిన కులాలవలే బ్రాహ్మణులతో పోటీ పడడానికి, హరిజనులు ఇంకా ఆ స్థాయికి ఎదగలేదని బ్రాహ్మణులు గ్రహించారు. కాని బ్రాహ్మణేతర అగ్రకులాలు తమ ఆస్తిపాస్తులు కాపాడుకోవడానికి ఏకమై బ్రాహ్మణ నాయకత్వాన్ని దెబ్బ తీసాయి. ఆ తరువాత వెలమ, కమ్మ, కాపు, రాజకీయాలు రాష్ట్రాల్ని ప్రభావితం చేస్తున్నాయి. భూస్వామ్య వ్యవస్థలో వెలిగిన రెడ్లు హరిజన, గిరిజన, బడుగు వర్గాలపై ఆసక్తి చూపిస్తూ తమ రాజకీయ ప్రాబల్యాన్ని రాష్ట్రంలో సుస్థిరం చేసుకున్నారు. కీలక స్థానాల్లో తము మనిషిలేక పోతే, తమకు ఒరిగేది ఏమి ఉండదని వివిధ కులాల వర్గాలవారు క్రమంగా గ్రహించారు. అందువల్లనే గత శతాబ్దం నుంచి రాష్ట్ర రాజకీయాలలో కుల ఉద్యమాలు విస్తృత మవుతున్నాయి. దీనికి తాజా ఉదాహరణ కాపువాడు.

కులాన్ని గురించి పట్టించుకుంటే కనీసం కులమైనా బాగు పడుతుందని ఆలోచించే వారు లేక పోలేదు. కానీ రాజకీయాలలో కులాన్ని వాడుకోవడం ప్రారంభిస్తే కులమంతటికీ ప్రయోజనం కలుగకపోగా మిగిలిన కులాలనుంచి పోటీ స్పర్ధలను ఎదుర్కొవలసి వస్తుంది. "రిజర్వేషన్" పరిధి క్రిందికి రావాలని ఆందోళన చేసే కులాలవారు ఒకవైపు, రిజర్వేషన్ ఇంకా విస్తృతం చేస్తే దాన్ని వ్యతిరే

కించేవారు మరోవైపు సంఘటిత కావడాన్ని ఈనాడు మనం గమనించవచ్చు. మండల్ అనుకూలుర, మండల్ వ్యతిరేకుల పేరిట ఇటీవలి కాలంలో జాతీయస్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలోనూ చెలరేగిన ఆందోళనలు రాజకీయాల్లో కులం ప్రాధాన్యాన్ని స్పష్టం చేస్తున్నాయి.

1.11.3. రాజకీయ భాగస్వామ్యం

మొదట సాధారణ ఎన్నికలనుంచి నేటి వరకు రాజకీయాల్లో ఆసక్తి చూపించే ప్రజల సంఖ్య నానాటికి పెరిగిపోతున్నది. సంక్షేమ పథకాలు - విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు బలహీన వర్గాలకు లబ్ధి పథకాలు, స్త్రీ, శిశు సంక్షేమం, కార్మిక చట్టాలు, ఆర్థిక సంస్థలు ప్రభుత్వరంగ వ్యాపార, వాణిజ్య సంస్థలు - ఇలా పలురూపాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు విస్తరిస్తున్నాయి. అందువల్ల నేడు ప్రభుత్వవిధానాల పట్ల ఆసక్తి చూపనివారు ప్రభుత్వ చర్యల ద్వారా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో లాభమో లేక నష్టమో పొందని వారు చాలా తక్కువ. మండల్ కమిషన్ నివేదికను అమలు పరుస్తామని నేషనల్ ఫ్రంట్ అన్నప్పుడు సహజంగానే వెనుకబడిన కులాలవారు ఆ రాజకీయపార్టీ పట్ల ఆసక్తి చూపుతారు. అలాగే సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నప్పుడు రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, భూ యాజమాన్య పట్టాల పంపిణీ, మొదలైన వాటిపట్ల - ప్రజానికం - ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా అయినా రాజకీయాల్లో పాల్గొనడానికి వారివారి వ్యక్తిగత ఆసక్తులు, ప్రయోజనాలు పురిగొల్పుతాయని స్పష్టం చేశాయి.

1.11.4. ముఠా రాజకీయాలు

అన్ని రాష్ట్రాల్లో ఎటువంటి మినహాయింపు లేకుండా కొట్టొచ్చినట్లు కనిపించే మరోతత్వం ముఠాతత్వం. ఏ రాజకీయ పక్షం అధికారంలో ఉన్నప్పటికీ అనతి కాలంలో అందులో ముఠాలు తప్పనిసరిగా ఏర్పడతాయి. చాలా సందర్భాల్లో ముఠాలు అధికార పక్షాల్లో ప్రత్యేక ప్రయోజనాలు లేదా పదవులు పొందడానికి ఉపయోగ పడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇవి అధికార పక్షంలో ప్రత్యేక ప్రయోజనాలు లేదా పదవులు పొందడానికి ఉపయోగపడుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇవి అధికార పక్షంలో చీలికలు సృష్టించే స్థాయికి చేరుతున్నాయి. తమిళనాడులో డి. యం. కె. అన్నా డి. యం. కె. అస్సాంలో అస్సాం గణ పరిషత్, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం, కాంగ్రెస్ (ఐ) ఇలా దాదాపు అన్నిరాష్ట్రాల్లోనూ అధికార పక్షంలో ముఠాతత్వం ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. కాంగ్రెస్ పార్టీలో ముఠాతత్వం గురించి ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని తీసుకుని అధ్యయనం చేసిన పాల్ బ్రాస్ అధికార పక్షంలో ముఠాలు నిజానికి అధికార పక్షానికి (కాంగ్రెస్) ప్రతి పక్షాలుగా పనిచేస్తున్నాయని వ్యాఖ్యానించారు. నిజానికి మన రాష్ట్రంలో 1969 లో ప్రత్యేక తెలంగాణా, 1972 - 73లో ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాలకు సారధ్యం వహించింది ఆనాటి కాంగ్రెస్‌లోని ప్రధాన ముఠాలే. అలాగే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తూనే మంత్రిమండలి నిర్మాణంలో మిగతా అంశాలతోపాటు తన పార్టీలోని వివిధ ముఠాలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడానికి ప్రాధాన్యమిస్తారు. అలా కానప్పుడు ప్రాబల్య ముఠా పార్టీ హైకమాండ్‌కు ఫిర్యాదుచేసి, ముఖ్యమంత్రిని తొలగించి ఆ స్థానంలో అనమ్మతి నాయకుల్ని కూర్చోబెట్టడానికి ప్రయత్నిస్తుంది. 1989 ఎన్నికల అనంతరం కాంగ్రెస్ తిరిగి ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి స్థానంలో నేదురుమల్లి జనార్ధన రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడంలో ముఠా కార్యక్రమాలు విజయ పంతం అయ్యాయి.

1.11.5. వృత్తిపరమైన ప్రయోజనాలు

జాతీయ స్థాయిలో కంటే రాష్ట్ర స్థాయిలో వృత్తిపరమైన ప్రయోజనాలు అధిక పాత్ర వహిస్తాయి. నిజానికి కులం, వృత్తి పూర్తిగా వర్గీకరించడం - వ్యవసాయిక కులాలు వెనుకబడిన కులాలు -

సాధ్యం కానప్పటికీ వృత్తిపరమైన ప్రయోజనాలు కూడా రాష్ట్ర రాజకీయాల్లో తమ వంతు పాత్రను నిర్వహిస్తాయి. వ్యవసాయం, వర్తక వ్యాపారాలు పారిశ్రామికీకరణ మొదలైనవి రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తాయి. మహారాష్ట్రలో పంచదార పారిశ్రామికులు (Sugar lobby) ఒక ప్రధానమైన ఒత్తిడి వర్గంగా ఆ రాష్ట్ర రాజకీయాలలో పనిచేస్తున్నారు. అలాగే మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరప్రదేశ్, వంటి పారిశ్రామికంగా అభివృద్ధిచెందని రాష్ట్రాల్లో - భూస్వామ్యవర్గం తమ ప్రయోజనాలకు అనుగుణంగా ఆయా రాష్ట్రాల రాజకీయాలను ప్రభావితం చేస్తుంది. గ్రామీణాభివృద్ధి పథకాలు, సహకార పరపతి సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలు మొదలైనవన్నీ ఈ వర్గాల ప్రభావాలకు తరచు లోనవుతుంటాయి.

1.11.6. పార్టీ ఫిరాయింపులు

ఫిరాయింపు నిరోధక చట్టానికి ముందు రాష్ట్రాల్లో పార్టీ మార్పిడులు చాలా ఎక్కువగా జరుగుతుండేవి. జాతీయ స్థాయి కంటే రాష్ట్రాల్లోనే పార్టీ మార్పిడులు చాలా ఎక్కువగా సంభవిస్తాయి. ఫిరాయింపుల నిరోధక చట్టం అమలులోకి వచ్చిన తరువాత కూడా కొన్ని రాష్టాల్లో ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లో - నాగాలాండ్ , మిజోరం - పార్టి మార్పిడులు సర్వ సాధారణం అయిపోయాయి. ఇవి ఆయారాష్ట్రాల్లో తరచు రాజకీయ అస్థిరత్వాన్ని సృష్టించి కేంద్రం "రాష్ట్రపతి పాలన" విధించేలా చేస్తున్నాయి. మిశ్రమ ప్రభుత్వాల ఏర్పాటు, కేంద్రం జోక్యం, ముఖ్యమంత్రులను ఎన్నిక ద్వారా కాకుండా "హైకమాండ్" ఎంపికగా నియమించడం, మొదలైనవి తరచుగా జరుగుతున్నాయి.

వివిధ రాజకీయ శక్తుల మధ్య సిద్ధాంతపరంగా వైవిధ్యం లేక పోవడం భావసారూప్యత ఉన్న రాజకీయ శక్తులు, పునరేకీకరణ చెందక పోవడం, బహు పార్టీల ఆవిర్భావం మొదలైన వాటి ప్రభావం రాష్ట్ర రాజకీయాలపై ప్రస్ఫుటంగా కన్పిస్తుంది. ఈ కారణాల వల్లనే రాష్ట్ర రాజకీయాల అధ్యయనంలో ఒక సాధారణ సిద్ధాంతాన్ని ప్రాతిపదికగా తీసుకోవడం కష్టం. పైన చర్చించిన వివిధ నిర్ణయాత్మక కారకాలు, ప్రత్యేక అంశాలు అన్ని రాష్ట్రాల్లోనూ ఒకే విధంగా లేవు. అందువల్ల రాష్ట్ర రాజకీయాల అధ్యయనంలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ప్రత్యేకత సంతరించుకుంది.

BRAOU

1.12 సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాల పరిస్థితి

భారత రాజ్యాంగం సమాఖ్య వ్యవస్థను ఏర్పాటు చేసింది. దేశమంతటికి ఒకే కేంద్రం, రాష్ట్రాలకు కొంత స్వతంత్ర ప్రతిపత్తిగల ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల విభజన జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి రాజ్యాంగ పరంగా 97 పాలానాంశాలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా పేర్కొనదగ్గవి దేశ రక్షణ, విదేశీ వ్యవహారాలు, అణుశక్తి, రైల్వేలు, నౌకలు, తంతి తపాలా, ఆర్థిక వ్యవహారాలు మొదలైన అంశాలున్నాయి. ఉమ్మడి జాబితాలో 47 అంశాలు ఉన్నాయి. న్యాయపాలన, వివాహాలు, విడాకులు, శిక్షాస్మృతి, ధార్మిక సంస్థలు, విద్య మొదలైనవి ఉమ్మడి జాబితాలో ముఖ్యమైనవి. రాష్ట్రజాబితాలో 66 పాలనా అంశాలు ఉన్నాయి. శాంతి భద్రతలు, స్థానిక పరిపాలన, ప్రజారోగ్యం మొదలైనవి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తాయి.

శాంతి భద్రతల నిమిత్తం ఒక ప్రాంతంలోగాని దేశం మొత్తం మీదగాని రాష్ట్రపతి అత్యవసర పరిస్థితి ప్రకటించవచ్చు. అప్పుడు రాష్ట్ర అధికారాలు, స్వతంత్ర ప్రతిపత్తి తాత్కాలికంగా పరిమిత మవుతాయి. అత్యవసరాధికారాలు, ఇతర అంశాల రూపంలో రాజ్యాంగం రాష్ట్రాలపై ఆధిక్య స్థానాన్ని కల్పించింది. అయినప్పటికి రాష్ట్రాలు 1980 దశకం నుంచి భారత సమాఖ్యలో కొంతమేర స్వతంత్రంగా వ్యవహరించ గలుగుతున్నాయి. దీనికి ప్రధాన కారణం రాష్ట్రాల అధికారాలు హోదాకు సంబంధించి రాజ్యాంగ పరమైన మార్పులు రావడం కాదు. రాజకీయంగా కేంద్రంలోనూ, రాష్ట్రాల లోనూ ఏకపక్ష బలం తగ్గి పోవడంతో, వివిధ జాతీయ రాజకీయ శక్తులు - కాంగ్రెస్ (ఐ) భారతీయ

జనతాపార్టీ నేషనల్ ఫ్రంట్ ఇలా పోటీ రాజకీయాలు ఏర్పడడంతో రాష్ట్రాలు నిలదొక్కుకునే పరిస్థితి కొంతమేరకు ఏర్పడింది. ఈ అంశాన్ని 1991 లోక్‌సభ, విధానసభల మధ్యంతర ఎన్నికలు స్పష్టం చేసాయి. రాబోయే కాలంలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లభించి, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికార సక్షంగా కొనసాగే అవకాశాలు కల్పించక పోవడంవల్ల రాష్ట్రాల రాజకీయ అధ్యయనం ప్రస్తుత దశకంలో మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

1.13 ఆంధ్రప్రదేశ్ ముఖ చిత్రం

భారతదేశంలో భౌగోళికంగా, జనాభా పరంగా ఆంధ్రప్రదేశ్ అయిదో స్థానంలో ఉంది. మనరాష్ట్ర వైశాల్యం 2, 75, 909 చదరపు కిలోమీటర్లు. జనాభా దాదాపు ఆరుకోట్లు. వైశాల్యంలోనూ, జనాభాలోను ఆంధ్రప్రదేశ్ దక్షిణాదిలో పెద్ద రాష్ట్రం.

ఆంధ్రప్రదేశ్‌కు సరిహద్దు ప్రాంతంగా తూర్పున బంగాళాఖాతం, ఉత్తరాన ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు దక్షిణాన, తమిళనాడు, పడమట దిశన కర్ణాటక, మహారాష్ట్రలు ఉన్నాయి. 960 కిలోమీటర్లు సుదీర్ఘమైన తీరప్రాంతం ఆంధ్రప్రదేశ్‌కు ఉంది. భారతదేశంలోని అతిపెద్ద నౌకాకేంద్రం విశాఖపట్టణంలో ఉంది. భారత నౌకాదళం తూర్పు విభాగపు కేంద్రంగాను, దేశంలో జలాంతర్గాముల ఏకైక స్థావరంగా విశాఖపట్నం అభివృద్ధి చెందింది.

ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాంతాలు, 23 జిల్లాలు ఉన్నాయి. అవి రాయలసీమ, కోస్తా (సర్కారు) జిల్లాలు తెలంగాణా ప్రాంతాలు. సర్కారు, రాయలసీమ ప్రాంతాలు మొదట ఉమ్మడి రాష్ట్రంలో ఉండేవి. 1953లో (అక్టోబరు, 1) ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు అవి మద్రాసు రాష్ట్రం నుండి విడివడి ఏర్పడ్డాయి. తెలంగాణా ప్రాంతం 1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడక ముందు హైదరాబాద్ సంస్థానంలో భాగంగా నైజాం నవాబుల పాలనలో ఉండేది. 1956 నవంబర్ 1న ఏర్పడినపుడు పై మూడు ప్రాంతాలు ఆంధ్రప్రదేశ్‌లో భాగమయ్యాయి.

ఆంధ్రప్రదేశ్‌లో అధిక సంఖ్యాకుల మాతృభాష తెలుగు. రాష్ట్రంలో తెలుగు తరువాత ఉర్దూ రెండవ స్థానంలో ఉంది. 88 శాతం ప్రజలు హిందువులు. 7 శాతం ముస్లింలు, 4 శాతం క్రైస్తవులు ఉన్నారు. రాష్ట్రరాజకీయాలలో పారిశ్రామికంగాను అగ్రస్థానంలో కమ్మ, రెడ్డి, వెలమ, కాపు తదితర వ్యవసాయ కులాలు ఉన్నాయి. హరిజన గిరిజనుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది.

అపారమైన సహజ వనరులు, అవసరాలు ఉన్నప్పటికీ పారిశ్రామికంగా భారత రాష్ట్రాల్లో ఆంధ్ర ప్రదేశ్ పదవ స్థానంలోనే ఉంది. నిరుద్యోగుల సంఖ్య ముప్పై లక్షలు దాటి పోయింది. మొత్తం దేశంలోని నిరుద్యోగుల్లో పదకొండోవంతు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నారు.

ఆంధ్రదేశంలోని ముఖ్య జీవనదులు కృష్ణా, గోదావరి. ఇవి రాష్ట్రం మొత్తంలో ప్రవహిస్తున్నప్పటికీ 65 శాతం భూమి ఈ నాటికి సేద్యపు నీటి సరఫరాకు నోచుకోలేదు. వనరుల విషయంలో లోపంలేదు. తెలంగాణాలో బొగ్గు నిల్వలున్నాయి. రాయలసీమలో అపారమైన ఖనిజసంపద ఉంది. విదేశాలకు ఎగుమతి అయ్యే బైరటీస్ రాళ్ళ నిల్వలు అపారంగా ఉన్నాయి. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 42 శాతాన్ని సమకూర్చగల పారిశ్రామిక ప్రాతిపదిక ఉన్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికంగా తగినంత అభివృద్ధి సాధించలేదు.

- డా. వి. కృష్ణారావు

BRAOU

1.14 చదువదగిన పుస్తకాలు

1. BABULAL FADIA : State Politics in India. Vol I & II (Radium Publishers, 1984 New Delhi.)

2. IQBAL NARAIN (ED) : State Politics in India (Meenakshi, Prakasan 1976, Meerut)

3. MYRAN WEINER : State Politics in India (New Jercy, 1968)

4. NARAYAN RAO K. V. : Emergence of Andhra Pradesh (Popular Prakashan, Bombay, 1973)

5. G. RAM REDDY & V. KRISHNA RAO : "అశ్రయ రాజకీయాలు" (Telugu Akademy, 1992)

6. PRASANNA kUMAR & LINGA MURTY, RAVI : State Government and Politics in Andhra Pradesh (S. Chand, New Delhi, 1982)

7. RAM REDDY; SHARAMA : State Govt. and Politics in A.P. (Sterling, New Delhi, 1979)

8. SELIG, HARRISON INDIA : The most dangerous Decades (Oxford University Press, Madras, 1965)

9. M. SATYANARAYAN RAO : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు (Srinivasa Publications, Khammam, 1993)

BRAOU

1.15 నమూనా పరీక్షాప్రశ్నలు

1. రాష్ట్ర రాజకీయాల అధ్యయన ప్రాధాన్యతను చర్చించుము
2. రాష్ట్ర రాజకీయాల అధ్యయనంలో అనుసరిస్తున్న వివిన్న దృక్పథాలను విశ్లేషించుము.
3. ఒక రాష్ట్ర రాజకీయాలను ఏఏ అంశాలు ప్రభావితం చేస్తున్నాయి.
4. కేంద్రరాష్ట్ర సంబంధాలు ఏ విధంగా రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తాయి?

Dr. BRAOU LIBRARY
115068

భాగం-2 : రాష్ట్రాల యూనియన్ ఏర్పాటు

విషయక్రమం

2.1 లక్ష్యాలు

2.2 పరిచయం

2.3 మౌర్యపాలనలో రాష్ట్రాలు

2.4 మొగల్ పాలనలో రాష్ట్రాలు

2.5.0 ఈస్ట్ - ఇండియా కంపెనీ - బ్రిటిష్ పాలన

2.5.1. రెగ్యులేటింగ్ చట్టం

2.5.2. 1919 భారతప్రభుత్వచట్టం

2.5.3. గాంధీ - రాష్ట్రాల కాంగ్రెసు శాఖల విభజన

2.5.4. సైమన్ కమీషన్

2.5.5. నెహ్రూ నివేదిక

2.5.6 1935 భారతప్రభుత్వచట్టం

2.6.0 భారత స్వాతంత్ర్యం - రాష్ట్రాల పునర్విభజన

2.6.1. ధార్ సంఘం

2.6.2. జె.వి.పి. కమిటీ

2.7 భారతరాజ్యాంగం - రాష్ట్రాల పరిస్థితి

2.8 భారత రాజ్యాంగం - రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ

2.9 ఆంధ్రరాష్ట్ర అవతరణ

2.10 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం

2.11 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం

2.12 రాష్ట్రపాలనకు - కేంద్రపాలిత ప్రాంతాల పాలనకు గల తేడాలు

2.13.0 1956 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం అమలు తరువాత మార్పులు

2.13.1. బొంబాయి విభజన

2.13.2. పంజాబ్ విభజన

2.13.3. అస్సాం విభజన

2.13.4. అరుణాచల్‌ప్రదేశ్

2.13.5. మిజోరమ్

BRAOU

2.13.6. హిమాచలప్రదేశ్ అవతరణ

2.13.7. సిక్కిం అవతరణ

2.13.8. త్రిపుర

2.13.9. మణిపూర్

2.13.10. గోవాపూర్తిస్థాయి రాష్ట్రంగా అవతరణ

2.14 సారాంశం

2.15 చదువదగిన పుస్తకాలు

2.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

2.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- భారతదేశంలో రాష్ట్రాల ఏర్పాటు
- రాష్ట్రాలర పునర్విభజన

కొత్తరాష్ట్రాల ఏర్పాటును బాగా అవగాహన చేసుకొంటారు.

BRAOU

2.2 పరిచయం

స్వతంత్ర భారతదేశంలోని రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ గురించి తెలిసికొనే ముందు దేశ చరిత్రలో రాష్ట్రాల ఏర్పాటు పరిపాలనకు సంబంధించిన విషయాలను అవలోకించుదాం.

2.3 మౌర్యపాలనలో రాష్ట్రాలు

కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా పరిపాలించే రాజధాని నగరం మినహా మిగతా మౌర్య సామ్రాజ్యాన్ని నాలుగు రాష్ట్రాలుగా విభజించారు. సామాన్యంగా రాజకుటుంబానికి చెందిన వ్యక్తులు రాష్ట్రాలలో రాజప్రతినిధులుగా ఉండేవారు. రాష్ట్రపాలనకు అధిపతి రాజప్రతినిధి (Viceroy). అతడికి అన్ని విభాలుగా సమర్థులైన మంత్రులు తోడ్పడుతుండేవారు. రాష్ట్రాలను తిరిగి జిల్లాలుగా జనపదాలుగా విభజించారు. జనపదాలకు అధిపతులుగా ప్రజలలో పలుకుబడి కలిగి స్థానికస్థాయిలో పరిపాలన నిర్వహించగల సమర్థులను నియమించేవారు.

2.4 మొగల్ పాలనలో రాష్ట్రాలు

పాలనా సౌలభ్యం కోసం మొగల్ సామ్రాజ్యాన్నంతటిని వివిద "సుభా" లుగా (రాష్ట్రాలుగా) విభజించారు. అయితే ఒక సామ్రాజ్యంలో ఎన్ని సుభాలుండాలనే విషయంలో ఇదమిద్ధమైన పరిమితి లేదు. అక్బరు చక్రవర్తి పాలనలో సామ్రాజ్యాన్నంతా 15 రాష్ట్రాలుగా విభజించగా, జహంగీర్

పాలనలో అది 17కు పెరిగింది. అలాగే షాజహాన్ వాటి సంఖ్యను 22కు పెంచగా ఔరంగజేబు పాలనలో 21 రాష్ట్రాలుగా పునర్విభజించారు. ఈ సుబాలను సర్కారులు (జిల్లాలు)గా సర్కారులను పరగణాలు (గ్రామాల సమూహం)గా విభజించారు.

2.5.0. ఈస్ట్ - ఇండియా కంపెనీ, బ్రిటిష్ పాలన

1773 పూర్వం ఈస్ట్-ఇండియా కంపెనీ పాలనలో మద్రాసు, బొంబాయి, కలకత్తాలలో మూడు ప్రెసిడెన్సీలుండేవి. వీటిని ముగ్గురు సభ్యులతో కూడిన కార్య నిర్వహక మండలి సహాయంతో ప్రెసిడెంట్ పాలించే వాడు కాబట్టి వీటిని 'ప్రెసిడెన్సీ' లన్నారు. ప్రెసిడెంట్‌కు, సభ్యులకు సరిసమాన హోదా, అధికారాలు, బాధ్యతలుండేవి. వారిని ఈస్ట్-ఇండియా కంపెనీ నియమించేది. క్రమేణా ప్రెసిడెంట్లనే గవర్నర్లు అనడం మొదలెట్టారు.

2.5.1. రెగ్యులేటింగ్ చట్టం (1773)

1773 రెగ్యులేటింగ్ చట్టం ప్రకారం కలకత్తా కేంద్రప్రభుత్వానికి రాజధానిగా మారి, బెంగాల్ గవర్నరు మొట్టమొదటి గవర్నరు-జనరల్‌గా నియమితుడయ్యాడు. అతడు నలుగురు సభ్యులతో కూడిన కార్యనిర్వహక మండలి సహాయంతో పరిపాలన సాగించే వాడు. వీరి పదవీ కాలం అయిదు సంవత్సరాలు. మద్రాసు, బొంబాయి గవర్నర్లపై బెంగాల్ గవర్నర్ - జనరల్‌కు పర్యవేక్షణాధికారాన్ని ఇచ్చారు. కాని యుద్ధం, విదేశీ వ్యవహారాలు, శాంతి భద్రతలు తప్ప మిగతా వాటిలో గవర్నర్లకు పూర్తి అధికారాలు ఉండేవి.

1833 చార్టర్ చట్టం వల్ల బొంబాయి, మద్రాసు ప్రెసిడెన్సీలలో పెద్ద మార్పులు జరగలేదు. సభ్యుల సంఖ్యను మాత్రం మూడునుండి రెండింటికి తగ్గించారు. కొన్ని అధికారాలనూ తగ్గించారు. బెంగాల్ ప్రెసిడెన్సీని పాలనా సౌలభ్యం కోసం 1) ఫోర్టు విలియమ్ ప్రెసిడెన్సీ 2) ఆగ్రా ప్రెసిడెన్సీ అనిరెండుగా విభజించారు. బెంగాల్ గవర్నర్ భారత గవర్నర్ - జనరల్‌గా కొనసాగారు. ఫోర్టు విలియం ప్రెసిడెన్సీని అతని ఆధిపత్యం కిందనే ఉంచి, ఆగ్రా ప్రెసిడెన్సీకి కొత్త గవర్నరును నియమించారు. 1836లో ఆగ్రా ప్రెసిడెన్సీకి రాష్ట్రస్థాయి కలిగించి, లెఫ్టినెంట్ గవర్నరును నియమించారు. 1853 చార్టరు చట్టం ప్రకారం ఫోర్టు విలియం ప్రెసిడెన్సీకి ప్రత్యేక లెఫ్టినెంట్ గవర్నరును నియమించి దానిపై గవర్నరు-జనరల్ ఆజమాయిషీకి అంతం పలికారు.

పంజాబ్‌లోని సట్లెజ్ నదికివతలి భాగాలను బ్రిటిష్ పాలన కిందకి మారుస్తూ 1809లో బ్రిటిష్ - భారత ప్రభుత్వానికి రంజిత్ సింగ్‌తో ఒక ఒడంబడిక కుదిరింది. మొదటి సిక్కుల యుద్ధం ఫలితంగా మరికొన్ని భాగాలు బ్రిటిష్ - ఇండియా ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చాయి. ఈ పంజాబ్ ప్రాంతాల పాలనకు ముగ్గురు కమీషనర్లతో కూడిన ఒక బోర్డును నియమించారు. 1853లో బోర్డు పాలనను రద్దుచేసి ఛీఫ్ కమీషనర్ పాలన కిందికి తెచ్చి 1859 లెఫ్టినెంట్ గవర్నరును నియమించారు. ఢిల్లీని కూడా దీనితో కలిపారు.

1801లో అవధ్‌నవాబ్ తో ఒక ఒప్పందం కుదుర్చుకొని అవధ్ (Oudh) ను బ్రిటిష్ ఇండియా సామ్రాజ్యంలో కలుపుకొని ఛీఫ్ కమీషనర్‌ను నియమించారు. ఛీఫ్ కమీషనర్ గవర్నరు - జనరల్ ప్రతినిధిగా పనిచేసేవాడు. 1877లో అవధ్‌తోపాటు ఉత్తర - పడమర ప్రాంతాలను కలిపి అవధ్, వాయువ్య (Oudh & N.W. Provinces) రాష్ట్రంగా ఏర్పాటుచేసి అవధ్ ఛీఫ్ కమీషనర్‌నే లెఫ్టినెంట్ గవర్నరుగా నియమించారు. 1902లో దీనినే 'ఆగ్రా - అవధ్' సంయుక్త రాష్ట్రాలు గా (United provinces of Agra and Oudh) మార్చారు.

BRAOU

1901లో వాయువ్య రాష్ట్రం (North West Frontier Province) పెషావర్ రాజధానిగా చీఫ్ కమీషనర్ గవర్నరు-జనరల్ ప్రతినిధిగా ఏర్పడింది. 1935 భారత ప్రభుత్వ చట్టం దీనిని గవర్నరు పాలిత రాష్ట్రంగా మార్చింది.

1874కు ముందు అస్సాం, బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నరు ఆధీనంలో వుండేది. అస్సాంలో ఏర్పడ్డ క్లిష్ట పరిస్థితులను అదుపు చేయడంలో బెంగాల్ ప్రభుత్వం విఫలమైనందువలనను, అస్సాంను అభివృద్ధి చేయాలనే దీక్షతోను1874లో అస్సాంను బెంగాల్ నుండి వేరుచేసి ప్రత్యేక రాష్ట్రంగా చేసి చీఫ్ కమీషనరు పాలన కిందికి తీసుకొచ్చారు.

అస్సాం రాష్ట్రం చాలా చిన్నది. పైగా చీఫ్ కమీషనర్ పాలనలో వున్నందువలన అనుభవం కలిగిన ప్రభుత్వోద్యోగులు అస్సాం రాష్ట్రంలో పని చేయుటకు ఇష్టపడలేదు. కలకత్తా నాయకుల, జర్నలిస్టుల ఆధిపత్యం బెంగాల్ రాష్ట్రంలో అధికంగా ఉండేది. బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నరుకు పని ఒత్తిడి కూడా ఎక్కువగా వుండేది. అటువంటప్పుడు రాష్ట్రపరిధిని తగ్గించవచ్చునని తూర్పు బెంగాల్ జిల్లాలను అస్సాంకు మార్చాలని లార్డ్ కర్జన్ సూచించాడు. దరిమిలా కలకత్తాలోని బెంగాలీ నాయకుల ఆధిపత్యాన్ని తగ్గించుటకు, బెంగాల్ లెఫ్టినెంట్- గవర్నరు పనిభారం తగ్గించుటకు, ఉన్నత ఉద్యోగులకు అవకాశం కల్పించుటకు 1905లో అస్సాంలో తూర్పు బెంగాల్ జిల్లాలను కలిపి తూర్పు బెంగాల్-అస్సాం రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. లెఫ్టినెంట్ గవర్నరును నియమించారు. ఢాకాను రాజధానిగా చేశారు. ఈ ఏర్పాటు పాలనావరంగా బాగున్నా కొన్ని సమస్యలు, ప్రశ్నలు మొలకెత్తాయి. ఉమ్మడి బెంగాల్ రాష్ట్రంలో నున్న బెంగాలీ హిందువుల ప్రాబల్యం కొత్తగా ఏర్పడ్డ తూర్పు బెంగాల్-అస్సాం రాష్ట్రంలో లేనందువలన బెంగాలీ హిందువులు నిరాశపడ్డారు. బ్రిటిష్ ప్రభుత్వ ప్రోద్బలంతోనూ, సహకారంతోనూ, ముస్లిం రాజకీయాలు బలం పుంజుకొనటానికి అంకురార్పణం జరిగింది. బెంగాల్ రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా వందేమాతరం ఉద్యమం దేశమంతటా మొదలైంది.

ఆ ఉద్యమ ఉధృతి తగ్గిపోయినప్పటికీ ఆరుసంవత్సరాల తరువాత మరో ముఖ్యమైన మార్పు జరిగింది. బెంగాల్, తూర్పుబెంగాల్-అస్సాం రాష్ట్రాలలో బెంగాలీల ప్రాముఖ్యం తక్కువయి, బెంగాల్ రాష్ట్రంలో బీహారీలు-ఒరియాలు, తూర్పు బెంగాల్ రాష్ట్రంలో మహ్మదీయులు, అస్సామీలు ఆధిక్యం సంపాదించారని ఆయా రాష్ట్రాల ప్రజల వాదన. కాబట్టి కేంద్రాన్ని కలకత్తా నుండి ఢిల్లీకి మార్చుతూ బెంగాలీలను తిరిగి ఒక రాష్ట్రంగా చేర్చి గవర్నరును నియమించాలని, బీహారీలను, ఒరియాలను కలిపి మరొక రాష్ట్రంగా చేసి లెఫ్టినెంట్-గవర్నరు పాలన కిందికి తీసుకు రావాలని భారత ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వంలోని సెక్రటరీ ఆఫ్ స్టేట్ (Secretary of State)కు నివేదించింది. తదను గుణంగా 1912 ఏప్రిల్ 1వ తేదీన బీహార్-ఒరిస్సా రాష్ట్రం లెఫ్టినెంట్ గవర్నరు పాలన కింద ఏర్పడ్డది. 1905కు ముందున్న భూభాగాలతో అస్సాం ప్రాంతాన్ని చీఫ్ కమీషనరు పాలనలోకి తెచ్చారు. 1919 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం బెంగాల్, సంయుక్త రాష్ట్రాలు, పంజాబ్, బీహార్-ఒరిస్సా, మధ్య రాష్ట్రాలు, అస్సాంలను గవర్నరు పాలిత రాష్ట్రాలుగా మార్చారు. 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం ఒరిస్సాను బీహార్ నుండి వేరుచేసి గవర్నరు పాలిత రాష్ట్రంగా మార్చి ఒరిస్సా అభివృద్ధిని తలపెట్టారు.

1843లో ఆక్రమించుకున్న సింధ్‌ను ప్రత్యేక కమీషనర్ పాలన క్రిందికి తెచ్చి 1847లో బొంబాయి ప్రెసిడెన్సీతో కలిపారు. కాని సింధ్‌ను బొంబాయి ప్రెసిడెన్సీ నుంచి పంజాబ్‌కు మార్చాలనే ప్రతిపాదన చాలాకాలంగా వాద ప్రతివాదాల క్రింద నలిగిపోతూవున్నది. 1928లో అఖిల పార్టీ సమావేశం నియమించిన నెహ్రూ సంఘం మహమ్మదీయులను సంతృప్తి పరచుటకు సింధ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని సూచించింది. ఈ సూచనను బ్రిటిష్ ప్రభుత్వం అంగీకరించి 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం సింధ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పరచి గవర్నరు పాలిత రాష్ట్రంగా మార్చారు.

BRAOU

పైన పేర్కొన్న భారత రాష్ట్రాల వ్యవస్థీకరణ నుంచి కొన్ని ముఖ్యమైన నిర్ధారణలకు రావచ్చు- అవి :

1) అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఒకే మాదిరిగా ఉండవు. అవి ఏర్పడ్డ చారిత్రాత్మక పరిస్థితులపై ఆధారపడి వుంటాయనే సంగతి గమనార్హం.

2) గవర్నర్ పాలిత రాష్ట్రాలలో మద్రాసు, బొంబాయి ప్రెసిడెన్సీలు ఆధిక్యం సంతరించుకొన్నాయి. కలకత్తా ప్రెసిడెన్సీ గవర్నరు-జనరల్ పాలన క్రింద ఉన్నా, కేంద్ర ప్రభుత్వానికి రాజధానిగా కొంతకాలం వుండినా పోదాలోమా, ప్రాముఖ్యంలోను మద్రాసు, బొంబాయిల తర్వాతేనని చెప్పవచ్చును.

3) లెఫ్టినెంట్-గవర్నరు పాలిత రాష్ట్రాల తర్వాత చీఫ్ కమీషనర్ పాలిత రాష్ట్రాలు వస్తాయి.

4) గవర్నరు పాలిత రాష్ట్రాలు, లెఫ్టినెంట్-గవర్నరు రాష్ట్రాలు, చీఫ్ కమీషనర్ కిందవున్న మధ్య రాష్ట్రాలు, అస్సాం పెద్దరాష్ట్రాలని, మిగతావి చిన్న రాష్ట్రాలని అనేవారు.

2.5.2 1919 భారత ప్రభుత్వ చట్టం

మాంటేగ్ నివేదికను 1918 జూలై 8న ప్రకటించారు. ఈ సంస్కరణలను మాంటేగ్-చెమ్స్‌ఫర్డ్ లేక మాంట్-ఫర్డ్ సంస్కరణలు అని కూడా వ్యవహరిస్తారు. ఈ నివేదిక చిన్న రాష్ట్రాలను సిఫారసు చేసినా భాషా ప్రయుక్త రాష్ట్రాలను తిరస్కరించింది. ఈ నివేదిక ఆధారంగా 1919 డిసెంబరు 23న భారత ప్రభుత్వ చట్టాన్ని ప్రకటించారు. దీని ప్రకారం రాష్ట్రాలలో పరిమిత బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పరచాలి. మొదటి పాఠిగా రాష్ట్రాలు వ్యవహరించవల్సిన అంశాన్ని ప్రావిన్షియల్ లిస్టు (Provincial List)గా పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర పట్టికలుగా (Union Lists and State Lists)గా ప్రభుత్వ విషయాలను విభజించారు. ఈ చట్టం ప్రకారం ఐదు రాష్ట్రాలలో కౌన్సిళ్ళతో కూడిన గవర్నరులు ఉండాలి. గవర్నర్లను ప్రభుత్వోగుల నుంచి గాక ఇంగ్లండ్‌లో ఉన్నత కుటుంబాలకు చెందినవారినుంచి నియమించడం ప్రారంభమైంది.

2.5.3 గాంధీ - రాష్ట్రాల కాంగ్రెసు శాఖల విభజన

1918లో మహాత్మాగాంధీ భారతదేశ రాజకీయాలలో ప్రవేశించారు. కాంగ్రెసు పార్టీ రాష్ట్రాల శాఖలను భాషా ప్రాతిపదిక మీద ఏర్పాటు చేస్తే పార్టీ లక్ష్యాలను సులభంగా ప్రజలకు తెలియచెప్పవచ్చునని భావించారు. తదనుగుణంగానే 1921లో భాషాప్రాతిపదిక మీద రాష్ట్రాల విభజన జరగాలని తీర్మానించారు.

2.5.4 సైమన్ కమీషన్

భారత ప్రభుత్వ చట్టం (1919) కింద పదిసంవత్సరాలు దాటిన తర్వాత చట్టం పనిచేసిన తీరుతెన్నులను పరిశీలించడం జరగాలి. కాని అంతకుముందే, 1927 నవంబరు 8న భారత స్టాట్యూటరీ సంఘం (Indian Statutory Commission)ను సర్ జాన్ సైమన్ అధ్యక్షతన బ్రిటిష్ ప్రభుత్వం నియమించింది. భారతీయులెవరినీ ఇందులో సభ్యులుగా నియమించక పోవడంతో దీన్ని అన్ని భారతీయ పార్టీలు బహిష్కరించాయి. ఈ సంఘం 1930 మేలో తన నివేదిక సమర్పించింది.

BRAOU

ఈ సంఘం తన నివేదికలో రాష్ట్రాల ఏర్పాటు 'పూర్తి సంతృప్తికరంగా' లేదని, రాష్ట్రాలు సహజకలయికల (Natural Affinity)పై ఆధారపడి ఏర్పడలేదని సూచించింది. బెంగాల్ విభజన ఏన్నో సమస్యలకు దారితీసిందని సండేపాలకు, అసంతృప్తికి, విభేదాలకు నెలవుగా బెంగాల్ విభజన నిలిచిందని పేర్కొన్నది. భాషాప్రాతిపదిక తదితర ముఖ్య విషయాల్ని కూడా గమనించాలని భావించింది. జాతి, మతం, ఆర్థిక పరిస్థితి, భౌగోళిక స్వరూపం, గ్రామాలూ-పట్టణాల సంబంధాలు, సముద్రతీర ప్రాంతాలు మొదలైనవి దృష్టిలో ఉంచుకొని రాష్ట్రాల పునర్విభజన జరగాలని, ఒరిస్సా, సింధ్ రాష్ట్రాలను ఏర్పాటు చేయాలని సూచించింది.

2.5.5 నెహ్రూ నివేదిక

రాష్ట్రాల ఏర్పాటులో భారత రాజ్యాంగం అనుసరించవలసిన సూత్రాలను నిర్ణయించడానికి 1928 లో జాతీయ రాజకీయ పార్టీల అఖిల పక్ష సమావేశం మోతీలాల్ నెహ్రూ అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించింది. ఆ సంఘనివేదికే 'నెహ్రూ నివేదిక'గా ప్రసిద్ధమైంది.

భౌగోళిక, ఆర్థిక ప్రాతిపదికలు కాక ప్రజాభీష్టం, భాషా తత్వాలు కూడా ముఖ్యమైనవిగా భావించాలని నెహ్రూ నివేదిక పేర్కొన్నది. ఒక రాష్ట్రం విద్యను బోధించాలన్నా, సక్రమంగా తన బాధ్యతలు నెరవేర్చాలన్నా, ఒకే భాషను మాట్లాడేవారు ఒక రాష్ట్రంలో నివసిస్తే మంచిదని గ్రహించింది. ఒకే రాష్ట్రంలో రకరకాల భాషలు మాట్లాడే వారుంటే ఆ రా[illegible] అభివృద్ధి సరిగ్గా జరగదని అభిప్రాయపడింది. సంస్కృతికి, సాహిత్యానికి, ఆచారాలకు భాష వారధి కాబట్టి భాషా ప్రాతిపదిక మీద రాష్ట్రాల పునర్విభజన జరగాలని నివేదిక కోరింది. భాషతో పాటు ప్రజాభీష్టం పరిపాలనా సౌలభ్యం, ఆర్థిక సుస్థిరత్వం, భౌగోళిక స్వరూపం వంటి ఇతర ప్రాతిపదికలని నివేదిక అభిప్రాయపడింది. పరిపాలనా సౌలభ్యం కూడా కొన్ని సమయాలలో ప్రజాభిప్రాయానికి తలవొగ్గాలని నివేదిక భావించింది.

BRAOU

2.5.6 1935 భారత ప్రభుత్వ చట్టం

బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టిన రాజ్యాంగ చట్టాల్లో కెల్ల 1935 భారత ప్రభుత్వ చట్టం ముఖ్యమైనది. దీని ప్రకారం బ్రిటిష్ పాలిత గవర్నరు రాష్ట్రాల్ని, ఛీఫ్ కమిషనర్ రాష్ట్రాల్ని స్వదేశీ సంస్థానాల్ని కలిపి మొట్టమొదటిసారిగా ఒక ఫెడరల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ప్రకారం బ్రిటిష్ పాలిత ప్రాంతాలు , స్వదేశీ సంస్థానాలు ఒకే రాజకీయ ప్రతిపత్తి కిందికి వస్తాయి. ప్రజాస్వామ్య పద్ధతులు స్వదేశీ సంస్థానాల ప్రాంతాలలోనూ అమలు అవుతాయి. కొన్ని అధికారాలు రాష్ట్రాలకు అప్పగించి, బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పరచి రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలి. కాని ఈ చట్టంలో ఆశించిన ఫెడరల్ వ్యవస్థ అమలు కాలేదు. స్వదేశీ సంస్థానాలకు ఈ వ్యవస్థలో చేరడానికి లేక చేరకుండా వుండటానికి స్వేచ్ఛ ఇచ్చారు. దీనిలో చేరడానికి వారు ఇష్టపడలేదు. ఆనాటి పరిస్థితులవల్ల బ్రిటిష్ ప్రభుత్వం కూడా వారిపై ఒత్తిడి తేలేదు. ఈ చట్టం కాంగ్రెసు, ముస్లింలీగ్ పక్షాలతో పాటు ఆంగ్లేయుల అభిమానులను కూడా నిరుత్సాహ పరిచింది.

2.6.0 భారత స్వాతంత్ర్యం - రాష్ట్రాల పునర్విభజన

భారత దేశం స్వాతంత్ర్యం సముపార్జించుకున్న వెంటనే స్వదేశీ సంస్థానాలను దేశంలో విలీనం చేసికోవలసిన ఆవశ్యకత ఏర్పడింది. సంస్థానాధీశులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఆనాడు దాదాపు 562 సంస్థానాలు వుండేవి. వాటిలో కొన్ని సమీపంలో నున్న పెద్ద రాష్ట్రాలలో ఐక్యమయ్యాయి.

అయితే తిరువాన్కూర్, హైదరాబాద్, జునాఘడ్ మొదట స్వతంత్ర ధోరణులను కనబరిచాయి. అనాటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి ఫలితంగా తగిన చర్యల తదనంతరం ఈ సంస్థానాలు కూడా భారత దేశంలో విలీనమయ్యాయి. విలీనం తర్వాత కొన్ని సంస్థానాలు రాష్ట్రాలుగా మార్పు చెందాయి. మరికొన్ని సంస్థానాలు కూటమిగా ఏర్పడి రాష్ట్ర ప్రతిపత్తి పొందాయి.

2.6.1 ధార్ సంఘం

స్వాతంత్ర్యానంతరము భాషా ప్రాతిపదిక మీద రాష్ట్రాల పునర్విభజన జరగాలనే వాదన సహజంగానే భారత రాజ్యాంగ సంఘం ముందుకు వచ్చింది. పార్లమెంటులో ఈ విషయమై పదేపదే సభ్యులు ప్రస్తావించగా, రాజ్యాంగానికి తుది మెరుగులరు దిద్దుతున్న రాజ్యాంగ రచనా కమిటీ 1948 జూన్‌లో ఎస్. కె. ధార్ అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించింది. అదే సంవత్సరం డిశెంబర్‌లో ధార్ సంఘం నివేదిక సమర్పించింది. ధార్ నివేదికలోని ముఖ్యాంశాలు:

భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును రెండు కోణాల నుండి పరిశీలించవచ్చు. ఒకటి ప్రస్తుత రాష్ట్రాలు చాలా పెద్దవి. వీటిలో విభిన్న సంస్కృతులు, ఆచారాలు, భాషలు గోచరిస్తున్నవి. భాషా ప్రాతిపదిగా రాష్ట్రాలు ఏర్పడితే పరిపాలన సులభతరమవుతుంది. పైగా భాష ప్రజలను ఏకం చేస్తుంది. శాసన సభలు, ప్రభుత్వ యంత్రాంగం ప్రజాస్వామ్య సంస్థలు సులభంగా పనిచేయడానికి ఇది దోహద పడుతుంది.

మరొక కోణం నుండి ఆలోచిస్తే ఇతర భాషలు మాట్లాడే అల్ప సంఖ్యాకులపై ద్వేషం, ఈర్ష్యలు పెరిగి వైషమ్యాలకు దారి తీయవచ్చు. రాష్ట్రాల మధ్య అనైక్యత పెరగవచ్చు. దేశభక్తి, దేశాభిమానం కొరవడవచ్చు. మద్రాసు, బొంబాయి నగరాల్ని ఏ రాష్ట్రాలకు రాజధాని చేయాలనే చిక్కు ప్రశ్నలు తలెత్తవచ్చు.

BRAOU

భాషా ప్రయుక్త రాష్ట్రాలను వెంటనే ఏర్పాటు చేయాలన్న భావనకు కాంగ్రెసు పార్టీ అంకురిత దీక్ష ప్రజల ఆత్రుత ముఖ్యకారణాలయితే ఆపని ఆలస్యం కావడానికి విదేశీ దాడులు, ఆర్థిక స్థితిగతులు, ప్రభుత్వం వేరే ముఖ్యమైన విషయాలలో తలమునకలై వుండడం కారణాలుగా కనిపిస్తున్నాయని నివేదిక పేర్కొన్నది. ప్రస్తుతానికి రాష్ట్రాల పునర్విభజన నిలిపి వేయాలని నివేదిక కోరింది. భవిష్యత్తులో రాష్ట్రాల ఏర్పాటుకు భాష ఒకటే ముఖ్యమైన ప్రాతిపదిక కాకూడదని, పరిపాలనా సౌలభ్యం, భౌగోళిక స్వరూపం, ఆర్థిక స్థితిగతులు, సంస్కృతి మొదలైన వాటిని గమనించాలని నివేదిక అభిప్రాయ పడింది. పరిపాలనా సౌలభ్యానికి పెద్దపీట వేయాలని, భాషాతత్వం అనేది పరిపాలనా సౌలభ్యానికి అనువుగా వుండాలని ధార్ నివేదిక పేర్కొన్నది. దేశ సమైక్యత పటిష్టమయ్యేవరకు రాష్ట్రాల పునర్విభజనను వాయిదా వేయాలని, రాష్ట్రాల్ని ఏర్పాటు చేసేప్పుడు భౌగోళిక స్వరూపం, ఆర్థిక స్వావలంబన, పరిపాలనా సౌలభ్యం. భవిష్యత్తులో అభివృద్ధికి కావలసిన శక్తిని సమకూర్చుకోవడం, విభజితమవుతున్న రాష్ట్రాలలోని ప్రజల అభిప్రాయం ముఖ్యమని ధార్ నివేదిక భావించింది.

2.6.2 జె. వి. పి. కమిటీ

ధార్ నివేదికకు సహజంగానే దేశమంతటా ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో వ్యతిరేకత ఎదురైంది. దరిమిలా కాంగ్రెసు పార్టి ధార్ నివేదికను పరిశీలించడం కోసం 1948 డిశెంబర్‌లో జైపూర్‌లో జరిగిన సమావేశంలో ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్, కాంగ్రెసు అధ్యక్షుడు పట్టాభిసీతారామయ్య - ముగ్గురు సభ్యులతో భాషా రాష్ట్రాల సంఘాన్ని (The Linguistic Provinces Committee) నియమించింది. దీనినే జె.వి.పి. కమిటీ అని అంటారు. భారత ప్రభుత్వం

ఎన్నో ముఖ్యమైన పనులు అత్యవసరంగా చేపట్టవలసిన అగత్యముంది కాబట్టి ప్రస్తుతానికి రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణను వాయిదా వేయవచ్చునని అయితే ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలని ఈ సంఘం నివేదిక సూచించింది. ప్రజాభిప్రాయం అనుకూలంగానున్న ప్రాంతాలలో రాష్ట్రాల ఏర్పాటు చేయవచ్చునని, ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు అందులో మొట్టమొదటిగా చేపట్టవచ్చుననీ నివేదిక పేర్కొన్నది.

2.7 భారత రాజ్యాంగం - రాష్ట్రాల పరిస్థితి

1950లో అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం ప్రకారం మొత్తం రాష్ట్రాలను 'ఎ', 'బి', 'సి', 'డి' అనే నాలుగు తరగతులుగా విభజించారు.

అప్పటి తొమ్మిది గవర్నరు పాలిత రాష్ట్రాలను పార్ట్ 'ఎ' లో చేర్చారు. అవి అస్సాం, బీహార్, బొంబాయి, మధ్యప్రదేశ్, మద్రాసు, ఒరిస్సా, పంజాబ్, సంయుక్త రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు. వీటిలో ప్రజాస్వామ్య ప్రభుత్వాలు పని చేస్తుండేవి.

చిన్న, పెద్ద సంస్థానాలకు, సంస్థానాల కూటములకు ప్రత్యేక రాష్ట్ర హోదాయిచ్చి, వీటి పరిపాలకులుగా పూర్వపు సంస్థానాధిశులను నియమించారు. ప్రభుత్వాధి నేతను 'గవర్నరు' అని కాకుండా 'రాజప్రముఖ్' అని పిలిచేవారు. అటువంటి రాష్ట్రాల సంఖ్య 9. అవి: హైదరాబాద్, జమ్ము-కాశ్మీర్, మధ్యభారత్, మైసూరు, పాటియాల మరియు తూర్పు పంజాబ్ సంస్థానాల కూటమి, రాజస్థాన్, సౌరాష్ట్ర, తిరువనంతపురం, కొచ్చిన్, వింధ్య ప్రదేశ్. వీటి పరిపాలన భారత రాజ్యాంగంలోని 238 ప్రకరణాన్ని అనుసరించి, 371 ప్రకరణం మేరకు అప్పుడప్పుడు రాష్ట్రపతియిచ్చే ఆదేశాలకు లోబడి జరుగుతుంది.

కొన్ని చిన్న సంస్థానాలను చిన్న సంస్థానాల కూటములను పది పార్ట్ 'సి' రాష్ట్రాలుగా ఏర్పరచారు. వాటిని కమీషనర్ల పాలన క్రింద వుంచారు. అవి, అజ్మీర్, భోపాల్, బిలాస్‌పూర్, కూచ్ - బీహార్, కూర్గ్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, ఖచ్, మణిపూర్, త్రిపుర అనే సంస్థానాలు. వీటిని రాజ్యాంగం 239 ప్రకరణం క్రింద చీఫ్ కమీషనర్‌గాని, లెఫ్టెనెంట్ గవర్నరుగాని రాష్ట్రపతికి లోబడి పాలించేవారు. వీనిలో నామినేట్ చేయబడ్డ లేక ఎన్నుకోబడ్డ శాసనసభ సలహా సంఘంగాని మంత్రివర్గం కాని పార్లమెంటు చేసే చట్టాలకు లోబడి పనిచేసేది.

అండమాన్ - నికోబార్ ద్వీప భూభాగాలను పార్టు డి. రాష్ట్రాలుగా నిర్దేశించారు. భారత భూభాగంలో ఉండి రాజ్యాంగం మొదటి షెడ్యూలులో చేర్చని భాగాలను ఇందులో చేర్చారు. వాటిని దేశాధ్యక్షుడు చీఫ్ కమీషనర్ ద్వారా నేరుగా పాలించేవారు. దానికి శాసనసభగాని, సలహా సంఘం గాని, మంత్రివర్గంగాని వుండేదికాదు. శాంతి సౌభాగ్యాలకు, అభివృద్ధికి కావలసిన చర్యలు తీసుకునే అధికారంతో పాటు రాష్ట్రపతికి కేంద్ర పార్లమెంట్ చేసిన ఏశాసన-న్నైనా రద్దుచేసే అధికారమూ ఉంది.

కాబట్టి పరిపాలన దృష్ట్యా A, B, C రాష్ట్రాల మధ్య వ్యత్యాసం ఉందని చెప్పవచ్చు. A, B, C రాష్ట్రాలకు మాత్రమే రాజ్యసభలో ప్రాతినిధ్యం. Part 'A', Part 'B' రాష్ట్రాలు సమాఖ్య భావనపై ఆధారపడినా వాటి పాలనా విధానంలో భేదం ఉంది. Part 'A' రాష్ట్రాధిపతి 'గవర్నర్'. ఆయనను రాష్ట్రపతి 5 సంవత్సరాల పదవీకాలానికి నియమిస్తారు. Part 'B' అధిపతి 'రాజప్రముఖ్'. ఆయన వారసత్వం మీద పదవి చేపడతారు. 'B' రాష్ట్రాల పరిపాలనకు సంబంధించిన 238 ప్రకరణం జమ్మూ-కాశ్మీర్‌కు వర్తించదు. ఆరాష్ట్రానికి 370వ ప్రకరణం క్రింద తాత్కాలిక ఏర్పాట్లు జరిగాయి.

BRAOU

జమ్ము-కాశ్మీర్ రాష్ట్రాధిపతిని సదర్ - ఇ - రియాసత్ అనేవారు. అతన్ని 5 సంవత్సరాల పదవీకాలానికి శాసన సభ ఎన్నుకొనేది. Part 'C' రాష్ట్రాల పాలన 1951 ప్రభుత్వ పార్ట్ 'C' రాష్ట్రాల పాలన 1951 ప్రభుత్వ పార్ట్ 'సి' చట్టం (The Government of Part 'C' States Act, 1951) క్రింద జరిగేది. అది యూనిటరీ ప్రాతిపదికపై కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుండేది. పార్లమెంట్ వివిధ శాసనాల ద్వారా వాటిని సృష్టించి, వాటి విధులను నిర్ణయించేది. వాటికి మంత్రిపరిషత్తులను ఏర్పరచే అధికారం కూడా కేంద్ర పార్లమెంట్‌కు ఉండేది. Part 'D' రాష్ట్రాన్ని రాష్ట్రపతి నియమించే చీఫ్ కమీషనర్ గాని, అధికారిగాని పాలించే వాడు. ఈ విభిన్నమైన ఏ, బి. సి. డి. రాష్ట్రాల మధ్య వ్యత్యాసాలపై విమర్శలు కూడా చెలరేగాయి.

2.8 భారత రాజ్యాంగం - రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ

భారత రాజ్యాంగం రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణను సులభతరం చేసింది. భారత రాజ్యాంగంలోని మూడవ ప్రకరణ ప్రకారం పార్లమెంట్ కనీస మెజారిటీతో క్రొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవచ్చు. కాని ఆ చట్టాన్ని భారత రాష్ట్రపతి సలహాపై పార్లమెంటులో ప్రవేశపెట్టాలి. ఆ రాష్ట్ర శాసనసభకు తన అభిప్రాయం తెలియ జేయడానికి తగిన సమయం ఇవ్వాలి.

1951లో జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో ఈ విషయాన్ని జాగ్రత్తగా పేర్కొన్నది. భాషతోపాటు ఆర్థిక పరిస్థితి, పరిపాలనా సౌలభ్యాలకు కూడా రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణలో స్థానం ఇవ్వాలని, ప్రజాభిప్రాయం ముఖ్యమైనదిగా భావించాలని పేర్కొంటూ రాజ్యాంగ ప్రకారం రాష్ట్రాల ఏర్పాటుకు సరిహద్దు సంఘాన్ని (Boundary Commission) నియమించాలని కోరింది.

BRAOU

2.9 ఆంధ్రరాష్ట్ర అవతరణ

ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి తెలుగు భాష మాట్లాడే వారి ప్రాంతాల్ని వేరుచేసి, ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలనే విజ్ఞప్తి 1911 డిసెంబరు 12న 'ఆంధ్రకేసరి' పత్రికలో ఒక లేఖకుని ద్వారా రాత రూపం దాల్చగా గుంటూరులో ఆవిర్భవించిన 'యువజన సాహితీ సమితి' ఆంధ్రోద్యమ చరిత్రకు ఒక రూపాన్నిచ్చింది. 1913లో బాపట్లలో జరిగిన ఆంధ్ర మహాసభ మొదటి సమావేశం ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణంపై ప్రజాభిప్రాయం తెలుసుకోవాలని తీర్మానించింది. 1915లో విజయవాడలో జరిగిన రెండవ మహాసభ 'ఆంధ్రరాష్ట్రం వాంఛనీయమని' నిర్ణయించింది. తరువాత అనేక సమావేశాలు, మహాసభలు జరిగాయి. స్వాతంత్ర్యానంతరం జె.వి.పి. నివేదిక భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణ సమస్యను వాయిదావేయాలని ప్రకటించినా ఆంధ్రరాష్ట్రం ఏర్పాటును మాత్రం ప్రత్యేక దృష్టితో పరిశీలించాలని సిఫారసు చేసింది. కాని మద్రాసు నగరం ఎవరికి చెందాలనే విషయంపై వివాదం చెలరేగింది. ఆంధ్ర కాంగ్రెసు కమిటి మద్రాసును ప్రత్యేకంగా 'పార్ట్ సి' రాష్ట్రంగా చేయాలని కోరింది. కాని కేంద్రం ఏమీ తేల్చలేక ఆంధ్ర రాష్ట్రం నిర్మాణ సమస్యను పక్కన పెట్టింది.

ఈ పరిస్థితులలో ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకై స్వామి సీతారాం 1952లో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించగా ఉద్రిక్తతలు చెలరేగాయి. వినోభా భావే సలహామేరకు 30 రోజుల అనంతరం ఆయన దీక్ష విరమించారు.

గాంధీజీ అనుచరులలో ఒకరైన పొట్టి శ్రీరాములు 1952 అక్టోబరులో ఆంధ్రరాష్ట్ర సాధనకై ఆమరణ నిరసన వ్రతం చేపట్టారు. స్వతంత్ర ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం గావించి పొట్టి శ్రీరాములు ప్రాణాలు రక్షించాలని ఆంధ్రలో ఆందోళన మొదలైనది. నిరసనలు, హర్తాళ్‌లు, సమ్మెలు, పోరాటాలు, ఉద్రిక్తతలు చెలరేగాయి. 58 రోజుల నిరశన వ్రతం తర్వాత డిశంబరు 15న పొట్టిశ్రీరాములు అసువులు బాశారు. దానితో ఆంధ్రుల కోపాగ్ని కట్టలు తెంచుకుంది. అన్ని ప్రాంతాలలో సంపూర్ణ హర్తాళ్లు ప్రకటించారు. ఆంధ్ర ప్రాంతంలో పరిపాలన స్తంభించిపోయింది. ఆంధ్రులు ఆరంభశూరులు అనే సామెతను రూపు మాపారు. శ్రీరాములు మరణించిన నాలుగు రోజులు తర్వాత జవహర్‌లాల్ నెహ్రూ ఆంధ్రరాష్ట్ర స్థాపనకు కేంద్రప్రభుత్వ అంగీకారాన్ని ప్రకటించారు.

కేంద్రప్రభుత్వం న్యాయమూర్తి కె. యస్. వాంఛూ అధ్యక్షతన ఒక సంఘాన్ని రాష్ట్రస్థాయి సమస్యల పరిశీలన కోసం నియమించింది. విభిన్న రాజకీయ పక్షాలు, ప్రముఖ వ్యక్తులు వాంఛూను కలిసికుని తమ అభిప్రాయాలను వెల్లడించారు. 1953లో వాంఛూ నివేదిక సమర్పించారు. కర్నూలు రాజధానిగా సి. యమ్. త్రివేది గవర్నరుగా, ప్రకాశం పంతులు ముఖ్యమంత్రిగా 1953 అక్టోబరు 1న ఆంధ్రరాష్ట్రం అవతరించింది. తెలుగు ప్రజల చిరకాల వాంఛను 1953 సెప్టెంబరు 12న కేంద్రపార్లమెంటు చేసిన 'ఆంధ్రరాష్ట్ర చట్టం' నెరవేర్చింది. భారత దేశంలో భాషాప్రాతిపదికగా ఏర్పడిన రాష్ట్రాలలో మొదటిది ఆంధ్రరాష్ట్రం.

2.10 రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ సంఘం

ఆంధ్రరాష్ట్రం అవతరణ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పరచాలనే కోరికను ద్విగుణీకృతం చేసింది. కాబట్టి నిష్పక్షపాతంగా వివాదరహితంగా రాష్ట్రాల పునర్విభజన సమస్యను పరిశీలించడం కోసం సయ్యద్ ఫజల్ ఆలీ అధ్యక్షుడుగా, హెచ్. ఎన్. కుంజ్రూ, కె. ఎమ్. పణిక్కర్‌లు సభ్యులుగా 'రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ' సంఘాన్ని (States Reorganisation Commission) ఏర్పాటు చేస్తున్నట్లు జవహర్ లాల్ నెహ్రూ 1953 డిశంబర్ 22న లోక్ సభలో ప్రకటించారు. ఆ సంఘం భారత దేశమంతా పర్యటించి, 1,50,000 విన్నపాలను స్వీకరించి, 10,000 మంది విభిన్న వ్యక్తులతో సంభాషించి, 1955 సెప్టెంబరులో 252 పేజీల నివేదికను కేంద్రప్రభుత్వానికి సమర్పించింది. హిమాచల్ ప్రదేశ్ విషయంలో ఒక సభ్యుడు, ఉత్తర ప్రదేశ్ విషయంలో మరియొక సభ్యుడు ఆ నివేదికలో ఆక్షేపణ (dissent) వ్రాశారు. ఈ నివేదిక రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణపై పరిశోధించే విద్యార్థులకు, వ్యక్తులకు విపులమైన పరిజ్ఞానాన్ని అందించే ఖని అని చెప్పవచ్చు.

ఈ నివేదిక భారతదేశాన్ని 16 రాష్ట్రాలుగా, మూడు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.

రాష్ట్రాలు: 1) మద్రాసు, 2) కేరళ, 3) మైసూరు, 4) హైదరాబాదు, 5) ఆంధ్ర, 6) బొంబాయి, 7) విదర్భ, 8) మధ్యప్రదేశ్, 9) రాజస్థాన్, 10) పంజాబ్, 11) ఉత్తరప్రదేశ్, 12) బీహార్, 13) పశ్చిమ బెంగాల్, 14) అస్సాం, 15) ఒరిస్సా, 16) జమ్ము - కాశ్మీర్.

కేంద్రపాలిత ప్రాంతాలు: 1) ఢిల్లీ, 2) మణిపూర్, 3) అండమాన్ నికోబార్ ద్వీపాలు.

కమీషన్ నివేదికలోని సిఫారసులను క్రింది కారణాల వల్ల కొందరు విమర్శించారు.

1. భూభాగం చిన్నదనే కారణంగా సౌరాష్ట్రకు రాష్ట్రప్రతిపత్తి తిరస్కరించిన నివేదిక విదర్భకు, మరి కొన్ని చిన్న భూభాగాలుకూ రాష్ట్ర ప్రతిపత్తి కల్పించింది.

BRAOU

2. రాష్ట్రాలను ఏర్పాటు చేయడంలో భాషా ప్రాతిపదికను అంగీకరించి నప్పటికీ బొంబాయి, పంజాబ్‌ల విషయంలో ఆ ప్రాతిపదికకు స్పష్టి చెప్పింది.

3. మధ్యప్రదేశ్ లాంటి మరీ పెద్ద రాష్ట్రాలకు అంగీకారం తెలిపింది.

2.11 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956,

భారత ప్రభుత్వం రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ సంఘం నివేదికను పరిశీలించి 1956 జనవరి 16న ఈ కింది విధంగా నిర్ణయించింది.

1. కమీషన్ సభ్యులోకరు ఉత్తరప్రదేశ్ విభజనను సమర్థించినా అంగీకరించ కుండా యథాతథ పరిస్థితిని కొనసాగించింది.

2. సంఘం నివేదికకు అనుగుణంగా మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఒరిస్సా రాష్ట్రాల ఏర్పాటుకు అంగీకరించింది.

3. కొన్ని చిన్న చిన్న సరిహద్దు మార్పులతో మద్రాసు, కేరళ, మైసూరు, బీహార్, పశ్చిమ బెంగాల్ విషయాలలో సంఘం నివేదిక ప్రకారం నిర్ణయించింది.

4. త్రిపుర లేకుండా అస్సాంను నివేదిక పేర్కొన్నట్లుగానే అంగీకరించింది.

5. సంఘం నివేదిక పేర్కొన్న విధంగా బొంబాయి, విదర్భ రాష్ట్రాల ఏర్పాటు సరైనదైనప్పటికీ మరాఠీ ప్రజలు ద్విభాషా రాష్ట్రాన్ని వ్యతిరేకించడం వల్ల, బొంబాయికున్న ప్రత్యేక స్థానం వల్లా - భారత ప్రభుత్వం గుజరాతీ మాట్లాడే ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలను గుజరాత్ రాష్ట్రంగాను, మరాఠీ మాట్లాడే ప్రజలు నివసిస్తున్న ప్రాంతాలను మహారాష్ట్ర రాష్ట్రంగానూ ఏర్పాటు చేయాలని నిశ్చయించింది. మరాఠీ మాట్లాడే బొంబాయి, మధ్యప్రదేశ్, హైదరాబాద్ ప్రాంతాలను కలిపి మహారాష్ట్రగా సౌరాష్ట్ర, ఖచ్, గుజరాతీ మాట్లాడే బొంబాయి ప్రాంతాలను గుజరాత్‌గా ప్రకటించింది. బొంబాయిని కేంద్రపాలన క్రింద తీసికొని వచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామని ప్రకటించింది.

6. పార్ట్ 'ఎ', పార్ట్ 'బి' మధ్యవున్న వ్యత్యాసాలను రద్దుచేసి, పార్ట్ 'సి' రాష్ట్రాలను సరిహద్దు రాష్ట్రాలతో కలిపి మిగిలిన ప్రాంతాలను కేంద్రపాలిత ప్రాంతాలుగా నిర్ణయించింది.

7. త్రిపురను కేంద్రపాలిత ప్రాంతంగా, మద్రాసు రాష్ట్రంలో వుండిన లక్కదీవులు, మినీకాయ్, ఆమినీ దీవులను కేంద్రపాలిత ప్రాంతాలుగా చేశారు.

8. పంజాబ్, పెప్సు (PEPSU), హిమాచల్ ప్రదేశ్‌లను కలిపి పంజాబ్‌గా గుర్తించేదాన్ని, హైదరాబాద్‌ను ఆంధ్రలో కలిపే విషయాన్ని పరిశీలిస్తున్నామని కేంద్రప్రభుత్వం ప్రకటించింది. పంజాబ్‌లో హిమాచల్ ప్రదేశ్‌ను ఐక్యం చేయడాన్ని రాష్ట్రాల పునర్విభజన సంఘ అధ్యక్షుడైన సయ్యద్ ఫజల్ అలీ ఆక్షేపించారు. ఆయన హిమాచల్ ప్రదేశ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా చేయాలని కోరాడు.

ఈ ప్రకటనకు అనుగుణంగా రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ చట్టం ముసాయిదాను భారత ప్రభుత్వం తయారుచేసింది. దాని ప్రకారం 15 రాష్ట్రాలను, 7 కేంద్ర పాలిత ప్రాంతాలను ఏర్పాటు చేయాల్సి ఉండింది. ఆంధ్ర - తెలంగాణా, అస్సాం, బీహార్, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, మద్రాస్, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జమ్మూ-కా

BHARU

శ్మీర్‌లను రాష్ట్రాలుగా, బొంబాయి, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, అండమాన్ - నికోబార్ ద్వీపాలు, లక్షదీవులు, మినికాయ్, అమిని దీవులను కేంద్రప్రాంతాలుగా పేర్కొన్నారు.

ఈ ముసాయిదాను పార్లమెంటరీ సంయుక్త సెలక్ట్ కమిటీకి (Joint Select Committee of Parliament) నివేదించారు. ఈ కమిటీ ముసాయిదాలో పెద్దమార్పులేవి సూచించలేదు. ఆంధ్ర - తెలంగాణాను ఆంధ్రప్రదేశ్ అని పిలవాలని సూచించింది. కేంద్ర పాలిత ప్రాంతాలకు దేశాధ్యక్షుడు రెగ్యులేషన్స్ చేసే అధికారాన్ని అండమాన్ - నికోబార్, లక్షదీవులు - మికికాయ్ అమిని దీవులకు మాత్రమే పరిమితం చేయాలని సూచించింది.

కాని సంయుక్త సెలక్ట్ కమిటీ నివేదిక వెలువడడానికి పూర్వమే బొంబాయికి సంబంధించి ముఖ్యమైన మార్పులు జరిగాయి. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఏర్పాటుచేసి, బొంబాయిని కేంద్రపాలిత ప్రాంతంగా మార్చాలనే ప్రతిపాదనను తిరగదోడి బొంబాయిని ద్విభాషా రాష్ట్రంగా, మహారాష్ట్ర, గుజరాత్, బొంబాయి నగరం, సౌరాష్ట్ర, ఖచ్, విదర్భ, మరట్వాడాలతో ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటి కేంద్రర హోంమంత్రి గోవింద వల్లభ్ పంత్ 1956 ఆగష్టు 6న లోక్‌సభలో ప్రకటించారు. ఈ ప్రభుత్వ నిర్ణయం ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా, భాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రాతిపదికకు భిన్నంగా ప్రభుత్వం చేసిన 'దగా' అని విమర్శలు చెలరేగాయి.

పూర్వపు సంస్థానాధీశులు పాలించిన సంస్థానాలలో కేరళ (తిరువనంతపురం - కొచ్చిన్), మైసూర్, , రాజస్థాన్, జమ్ము-కాశ్మీర్‌లను రాష్ట్రాలుగా చేసి, హిమాచల్ ప్రదేశ్ , మణిపూర్, త్రిపురలను కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చి, మిగిలిన సంస్థానాలను దగ్గరలోని ఇతర రాష్ట్రాలలో విలీనం చేశారు.

27

BRAOU

1956 నవంబరు 1 నుండి అమలులోకి వచ్చిన రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం (States Reorganisation Act of 1956) ప్రకారం 14 రాష్ట్రాలు, ఆరు కేంద్రపాలిత ప్రాంతాలు ప్రకటితమ య్యాయి.

రాష్ట్రాలు: 1) ఆంధ్రప్రదేశ్, 2) అస్సాం, 3) బీహార్, 4) బొంబాయి, 5) కేరళ, 6) మధ్యప్రదేశ్, 7) మద్రాస్, 8) మైసూర్, 9) ఒరిస్సా, 10) పంజాబ్, 11) రాజస్థాన్, 12) ఉత్తరప్రదేశ్, 13) పశ్చిమ బెంగాల్, 14) జమ్మూ-కాశ్మీర్.

కేంద్రపాలిత ప్రాంతాలు: 1) ఢిల్లీ, 2) హిమాచల్ ప్రదేశ్, 3) మణిపూర్, 4) త్రిపుర, 5) అండమాన్ నికోబార్ దీవులు, 6) లక్కదీవులు - మినికామ్ - ఆమిని దీవులు.

2.12 రాష్ట్ర పాలనకు - కేంద్రపాలిత ప్రాంతాల పాలనకు గల తేడాలు

రాష్ట్రాల పాలనకు, కేంద్రపాలిత ప్రాంతాల పాలనకు తేడాలున్నాయి. కేంద్రప్రభుత్వానికి, కేంద్రపార్లమెంటుకు కేంద్ర పాలిత ప్రాంతాలపై అధికమైన అధికారాలు, బాధ్యతలూ ఉంటాయి. కేంద్రప్రభుత్వంలోని వివిధ శాఖలు కేంద్రపాలిత ప్రాంతాలలోని అన్ని శాఖలపై అజమాయిషీ కలిగి ఉంటాయి. కేంద్ర హోంశాఖకు ప్రత్యేకమైన బాధ్యతలుంటాయి. సమస్యలేమైనా వుంటే తీర్చే బాధ్యత కూడా కేంద్ర హోం శాఖదే. అందుకే హోంశాఖలో కేంద్రపాలిత ప్రాంతాల పాలనకు (Administration of union Territories) ప్రత్యేక విభాగం ఉంటుంది.

కేంద్రపాలిత ప్రాంతాలకు అధిపతిగా లెఫ్టినెంట్ గవర్నరుగాని, చీఫ్ కమీషనర్‌గాని, ఆడ్మినిస్ట్రేటర్ కాని ఉంటారు. వీరిని రాష్ట్రపతి ప్రధాన మంత్రి సలహాపై నియమిస్తారు. వీరికి ఇతర రాష్ట్రాల గవర్నర్ల కన్న ఎక్కువ అధికారాలుంటాయి.

కేంద్ర పాలిత ప్రాంతాల పాలన కోసం మూడు రకాల పాలనా విధానాలను ఉపయోగిస్తున్నారు. అండమాన్ - నికోబార్ ద్వీపాలు, లక్షదీవులు మొదలైన వాటికి రాష్ట్రపతి ప్రత్యేక శాసనాధికారాలు కలిగి వాటిలో శాంతి, అభివృద్ధి, మంచిపాలన కోసం రెగ్యులేషన్స్ చేస్తారు. వీటికి శాసనసభగాని, మంత్రివర్గం గాని వుండదు. ఢిల్లీ రెండో తరహా కిందికి వస్తుంది. ఢిల్లీ పరిపాలనా చట్టం, 1966 (Delhi Administration Act, 1966) కింద మెట్రోపాలిటిన్ కౌన్సిల్ ఏర్పడుతుంది. ఈ కౌన్సిల్ కార్యనిర్వాహక సభ్యులకు పరిపాలనా విషయంలో సలహాలిస్తుంది. మూడవ తరహా కేంద్రపాలిత ప్రాంతాలకు శాసనసభ, మంత్రివర్గం వుంటాయి. మొత్తం మీద కేంద్రపాలిత ప్రాంతాలు కేంద్రప్రభుత్వం అజమాయిషీలో పనిచేస్తాయి.

2.13 1956 రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం అమలు తరువాత వచ్చిన మార్పులు

భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కొన్ని సమస్యలను సృష్టించింది. దేశంలోని వివిధ ప్రాంతాలలో ప్రత్యేక రాజకీయ కేంద్రాలకై ఉద్యమాలు మొదలయ్యాయి.

2.13.1 బొంబాయి విభజన

గుజరాతీ మాట్లాడే సౌరాష్ట్ర, కచ్‌లను, మరాఠీ మాట్లాడే హైదరాబాద్‌లోని కొన్ని జిల్లాలను కలిపి బొంబాయి రాష్ట్రంగా, మరాఠీ మాట్లాడే మధ్యప్రదేశ్‌లోని జిల్లాలను విదర్భ రాష్ట్రంగా చేయాలని రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ సంఘం సూచించింది. కాని కేంద్ర ప్రభుత్వం విదర్భ రాష్ట్రం ఏర్పాటును నిలిపివేసి మరాఠీ మాట్లాడే మధ్యప్రదేశ్‌లోని జిల్లాలను బొంబాయిలో కలిపి బొంబాయి రాష్ట్రంగా నిర్ణయించింది. ఫలితంగా బొంబాయిలోను, అహ్మదాబాద్‌లోను 1955-56లో అల్లర్లు చెలరేగాయి. బొంబాయిలో సంయుక్త మహారాష్ట్ర సమితి ఏర్పడి ప్రత్యేక మహారాష్ట్ర కోసం గుజరాత్‌లో మహా గుజరాత్ జనపరిషత్ ఏర్పడి ప్రత్యేక గుజరాత్ కోసం ఉద్యమాలు మొదలుపెట్టాయి. పర్యవసానంగా రెండవ సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు పార్టి చాలా స్థానాలను పోగొట్టుకున్నది.

1959 ఆగష్టులో కాంగ్రెసు అధిష్ఠానవర్గం బొంబాయిని రెండుగా చీల్చుటకు ఒప్పుకున్నది. బొంబాయిని మహారాష్ట్రకు రాజధానిగాచేసి, మహారాష్ట్రలు గుజరాత్ రాజధాని నిర్మాణానికై ఆర్థిక సహాయం చేసేటట్లు ఒప్పందాలు జరిగాయి. 1960 ఏప్రిల్ 30 అర్ధరాత్రి బొంబాయి పునర్విభజన జరిగి మహారాష్ట్ర, గుజరాత్‌లు ఏర్పడ్డాయి.

2.13.2 పంజాబ్ విభజన (పంజాబ్ - హర్యానా అవతరణ)

పంజాబీ మాట్లాడే సిక్కులు ప్రత్యేక రాష్ట్రం కావాలని స్వాతంత్ర్యం రాక మునుపునుండి కోరుతున్నారు. బొంబాయిని మహారాష్ట్ర, గుజరాత్‌లుగా విభజించడంతో వారి కోరిక ద్విగుణీకృతమైంది. అదేవిధంగా పంజాబ్‌లోని హిందువులు జనసంఘ్, హిందూమహాసభ, ఆర్యసమాజ్ నాయకత్వంతో పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, పాటియాలా, తూర్పు పంజాబ్ రాష్ట్రాలను కలిపి 'మహాపంజాబ్'గా రూపొందించాలని కోరారు. జవహర్‌లాల్ నెహ్రూ బ్రతికి వున్నంతకాలం వారి కోరిక నెరవేరలేదు. సమ్మెలు, నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు మొదలు పెట్టారు. 1965 సెప్టెంబర్‌లో కేంద్రహోంమంత్రి పార్లమెంటరీ కమిటీని నియమించాల్సిందిగా స్పీకర్‌ను కోరడంతో హుకుం సింగ్ అధ్యక్షుడుగా 'పంజాబ్ సుభ' ఏర్పాటుపై పార్లమెంటరీ సంఘం ఏర్పాటయింది. హుకుం సింగ్ సంఘం 1966 మార్చిలో నివేదిక సమర్పించింది. పంజాబ్‌ను భాష ప్రాతిపదికగా విభజించాలని, పంజాబీ

BRAOU

ప్రాంతాలను పంజాబ్ గాను, హిందీ మాట్లాడే పర్వత ప్రాంతాలను హిమాచల్ ప్రదేశ్‌లో కలిపి మిగిలిన హిందీ ప్రాంతాలను హర్యానా రాష్ట్రంగాను ఏర్పరచాలని కోరింది. దాని ఆధారంగా 1966లో పంజాబీ పునర్‌వ్యవస్థీకరణ శాసనం చేసి పంజాబ్, హర్యానా రాష్ట్రాలను ఏర్పరచి చండీఘర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా నూర్చారు.

ఆవిధంగా 1857లో జరిగిన మొదటి భారత స్వాతంత్రపోరాటం (సిపాయిల తిరుగుబాటు) అనంతరం పంజాబ్‌లో కలిసిన ప్రాంతాలు విడిపోయి 1966 నవంబరు 1న భాషా సంయుక్త రాష్ట్రాల ప్రాతిపదికన హర్యానా రాష్ట్రం అవతరించింది.

2.13.3 అస్సాం విభజన

నాగాలాండ్: దాదాపు నాలుగు లక్షల జనాభా కలిగి విభిన్న ఆచారాలు కలిగి, వివిధ భాషలు మాట్లాడే ఇరవై నాగాజాతులు అస్సాంలో నివసించే వారు. వారు ప్రత్యేక రాష్ట్రం కావాలని ఫిజో నాయకత్వాన నాగా జాతీయ కౌన్సిల్ (Naga National Council) ను ఏర్పరచుకొని ఆందోళన మొదలెట్టారు. 1952 లో ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. 300 మంది నాగాలు చనిపోయారు. ఈ స్థితిలో ఆరుగురు నాగా నాయకులు ఫిజో హింసాత్మక చర్యలను నిరసించి ప్రత్యేకంగా జవహర్‌లాల్ నెహ్రూను కలిసి నాగా జాతులు నివసించే ప్రాంతాలకు ప్రత్యేక పరిపాలనను ప్రసాదించాలని కోరారు. నెహ్రూ అంగీకరించారు. 1958 లో వీరు కోహిమాలో మహాసభ ఏర్పరచి భారత ప్రభుత్వ విదేశీ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పరిపాలనా విధానాన్ని కోరారు. దీనికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించగా 1960లో కేంద్రప్రభుత్వం, నాగాప్రజల మహాసభ (Naga People's Conference) కు మధ్య ఒక ఒడంబడిక కుదిరింది. 1961 జనవరిలో అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ నాగాలాండ్ రెగ్యులేషన్స్ విడుదలచేసి నాగా ప్రాంతాలకు 45 సభ్యులు కల్గి నాగా ప్రజలు ఎన్నుకొనే తాత్కాలిక పాలనా సంఘాన్ని నియమించారు. వీరు గవర్నరుకు సలహాలు ఇచ్చేవారు. వీరి సలహాపై 5 గురు కార్యనిర్వాహక మండలిని గవర్నరు నియమించేవారు. 1957 లో ఈ విధంగా కేంద్రపాలిత ప్రాంతంగా మారి 1961 జనవరిలో ప్రత్యేక రాష్ట్రంగా గుర్తింపు పొంది 1963 డిసెంబరు 1 నుండి నాగాలాండ్ రాష్ట్రంగా అవతరించింది.

మేఘాలయ: అస్సాంలోని అస్సామేతర జాతి ప్రజలు "పర్వత నాయకుల అఖిలపక్ష సమావేశం" ఏర్పరచుకొని ప్రత్యేక పర్వత రాష్ట్రాన్ని కోరారు. ఫెడరల్ పద్ధతిలో ముఖ్యమైన శాఖలను ప్రాంతీయ ఫెడరేషన్ దైనందిన పాలనను పర్వతప్రాంత ప్రజలకే వదలి వేయడానికి కేంద్రప్రభుత్వం అంగీకరించింది. కాని దీన్ని అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ వ్యతిరేకించింది. పర్వత ప్రాంతాలు మామూలు ప్రాంతాలు కలగలసి వున్నాయని వాటిని విడదీస్తే భద్రత, రక్షణ లోపిస్తాయని వాదించింది. దీనితో తిరిగి పర్వత నాయకుల అఖిలపక్ష సమావేశం (All party Hill Leader's Conference, APHLC) ఉద్యమించింది. తొమ్మిది మంది శాసన సభ్యులు రాజీనామా చేశారు. షిల్లాంగ్‌లో పూర్తి హర్తాళ్ జరిగింది. ఉద్యమం తీవ్రం కాగా కేంద్రపార్లమెంట్ అస్సాం పునర్విభజనకు అంగీకరించింది. 1970 ఏప్రిల్ 2న అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధి అస్సాం రాష్ట్రంలో భాగంగా మేఘాలయను స్వయం ప్రతిపత్తిగల రాష్ట్రంగా ప్రారంభించారు. మేఘాలయ శాసనసభ కోరికపై జనవరి 1972 లో స్వయం ప్రతిపత్తి స్థాయి నుండి పూర్తిస్థాయి రాష్ట్రంగా మేఘాలయ అవతరించింది.

2.13.4 అరుణాచల ప్రదేశ్

షెడ్యూలు తెగలు, జాతులకు చెందిన ప్రజలు నివసిస్తున్న అరుణాచలప్రదేశ్‌ను నీఫా (NEFA) అని పిలిచేవారు. 1948 నుండి కేంద్ర పాలన క్రింద వున్న దీన్ని అరుణాచలప్రదేశ్ అనే పేరుతో 1972 జనవరిలో కేంద్రపాలిత ప్రాంతంగా మార్చారు. శాసనసభను, మంత్రివర్గాన్ని సమకూర్చారు. తదుపరి 1986 డిశంబరులో పూర్తిస్థాయి రాష్ట్రంగ అవతరించింది.

DRAOU

2.13.5 మిజోరామ్

మంగోల్ తెగలకు చెందిన మిజోలు మొదట బర్మాలో స్థిరపడి తర్వాత భారతదేశ ఉత్తర ప్రాంతంలో లుషాయి కొండల్లోకి మారారు. మిజోలు బ్రిటిష్ స్థావరాలపై తిరుగబడగా బ్రిటిష్ సైన్యం వారిని 1891 లో బ్రిటిష్-ఇండియాలో కలుపుకున్నది. మిజోల లుషాయి జిల్లాను అస్సాంలో భాగంగా మార్చారు. మిజోల నాయకుడే వారి ఆచారాలకు అనుగుణంగా పరిపాలన సాగించేవాడు.

స్వాతంత్ర్యం సాధించిన తర్వాత మిజోరమ్ అనే పేరుతో అస్సాంలో జిల్లాగా ఏర్పడింది. భారత ప్రభుత్వం తమను నిర్లక్ష్యంచేస్తున్నదని భారతదేశం నుండి వేరుపడాలని 1966 నుండి వారు ఆందోళన మొదలెట్టారు. భారతప్రభుత్వం దీన్ని కల్లోలిత ప్రాంతంగా కూడా ప్రకటించింది. చివరకు 1986 జూన్ 30న భారత ప్రభుత్వం మిజోనేషనల్ ఫ్రంట్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాక మిజోలు రెండు దశాబ్దాల పోరాటానికి చరమగీతం పాడారు. 1972 నుండి కేంద్రపాలిత ప్రాంతంగా ఉండిన మిజోరమ్ ఆ ఒప్పందం ఫలితంగా 1987 ఫిభ్రవరి 2న పూర్తిస్థాయి రాష్ట్రంగా అవతరించింది.

సైవిధంగా అస్సాం పునర్‌వ్యవస్థీకరణ జరిగి నాగాలాండ్, మేఘాలయ, అరుణాచల ప్రదేశ్, మిజోరమ్ రాష్ట్రాలు అవతరించాయి.

2.13.6 హిమాచల్ ప్రదేశ్ అవతరణ

కేంద్రపాలిత ప్రాంతంగా ఉండిన హిమాచల ప్రదేశ్‌ను పంజాబ్ రాష్ట్రంలో విలీనం చేయాలని రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ సంఘం సూచించింది. ఈ సూచనను రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ సంఘం అధ్యక్షులు ఫజల్ ఆలీ తిరస్కరించినట్లు డిస్సెంట్ వ్రాశారు. హిమాచల ప్రదేశ్ ప్రజలు కూడా పంజాబ్‌లో విలీనాన్ని వ్యతిరేకించారు. అది కేంద్రపాలిత ప్రాంతంగా కొనసాగి, 1971 జనవరి 25న సిమ్లా ముఖ్యపట్టణంగా పూర్తిస్థాయి రాష్ట్రంగా అవతరించింది.

2.13.7 సిక్కిం అవతరణ

17వ శతాబ్దంలో ఏర్పడ్డ సిక్కిం బౌద్ధరాజ్ గ్యాలపో ఆధీనంలో వుండేది. గ్యాలపోను నేపాల్‌లోని గోర్ఖాలీలు బెదిరించగా గ్యాలపో బ్రిటిష్ ప్రభుత్వాన్ని శరణు వేడుకొన్నాడు. బ్రిటిష్ ప్రభుత్వం తనను కాపాడినందుకు సిక్కిం రాజు డార్జిలింగ్‌ను బ్రిటిషర్లకు ఇచ్చాడు. ఆ ఒప్పందం ప్రకారం కొన్ని ప్రాంతాలను సిక్కింకు ఇవ్వవలసి ఉండింది గాని బ్రిటిష్ రాజు ఆ ప్రాంతాలను బదిలీ చేయలేదు. దానివల్ల బ్రిటిష్ - సిక్కిం సంబందాలు బెడిసి కొట్టాయి. తిరిగి 1861లో బ్రిటిష్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకొని గ్యాలపో బ్రిటిష్ సార్వభౌమాధికారాన్ని గుర్తించగా సిక్కింకు బ్రిటిష్ - ఇండియా ప్రభుత్వం రక్షణ కవచంగా మారింది. సిక్కిం రాజును మహారాజుగా గుర్తించబడ్డాడు. 1950 లో సిక్కిం భారతదేశ రక్షిత రాష్ట్రంగా మారింది. అంతర్గతంగా అల్లకల్లోలానికి గురైన సిక్కిం రాజుకు భారతసైన్యం 1973 లో అండగా నిలవగా, సిక్కింరాజు భారతప్రభుత్వంతో ఒక ఒడంబడిక కుదుర్చుకొని ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిపించి, ప్రజాప్రభుత్వాన్ని ఏర్పరచాడు. 1974 లో జరిగిన ఎన్నికలలో దోర్జీ నాయకత్వంలోని సిక్కిం కాంగ్రెస్ 32 స్థానాలలో 31 స్థానాలు గెలిచికొని విజయ దుందుభి మోగించింది. 1974లో అసోసియేట్ రాష్ట్రంగా మారింది. సిక్కిం రాజుకు శాసనసభకు సంబంధాలు చెడగా శాసనసభకోరికపై సిక్కిం 1975 ఏప్రిల్ 26న పూర్తిస్థాయి రాష్ట్రంగా అవతరించింది.

2.13.8 త్రిపుర

1300 సంవత్సరాలు హిందూ మహారాజుల పరిపాలనలోవుండిన త్రిపుర 1949 అక్టోబరు 15న భారతదేశంలో కలిసిపోయింది. 1956 - రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం కింద కేంద్రపాలిత ప్రాంతంగా మారిన త్రిపుర 1972 జనవరి 21న రాష్ట్రంగా రూపొందింది.

BRAOU

2.13.9 మణిపూర్

బ్రిటిష్ పాలన క్రింద 1891లో సంస్థానంగా చేరిన మణిపూర్ 1947 లో ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని ప్రజలు ఎన్నుకొన్న శాసనసభను నెలకొల్పుకుంది. మణిపూర్ మహారాజు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా మారాడు. స్వాతంత్ర్యానంతరం 'పార్ట్ సి' రాష్ట్రంగా మారింది. ఆ రాష్ట్రానికి 1950 నుండి 57 వరకు సలహామండలి ఉండగా 1957 నుండి 63 వరకు టెరిటోరియల్ కౌన్సిల్ (Territorial Council) పనిచేసింది. ఈ కౌన్సిల్‌కు 30 మంది సభ్యులు ఎన్నికయ్యేవారు. ఇద్దరు నామినేట్ అయ్యేవారు. 1963 నుండి శాసనసభ ఉండింది. 1969 వరకు చీఫ్ కమీషనర్, 1972 వరకు లెఫ్టినెంట్ గవర్నరు దీనికి అధిపతిగా వుండేవారు. 1972 జనవరి 21న మణిపూర్ పూర్తిస్థాయిగల రాష్ట్రంగా అవతరించింది.

2.13.10 గోవా పూర్తిస్థాయి రాష్ట్రంగా అవతరణ

గోవా, డామన్, డయ్యూలు ఒకదానితో ఒకటి సంబంధం లేని మూడు ప్రాంతాలు. పోర్చుగీసు ఆధిపత్యం నుండి విముక్తిని పొందిన తర్వాతే ఇదొక రాజకీయ యూనిట్‌గా ఏర్పడ్డాయి. గోవా సాంస్కృతికంగా ప్రసిద్ధికెక్కిన చారిత్రాత్మక ప్రదేశము. మహాభారతములోని భీష్మ పర్వములో గోపకా పట్టణముగా ఇది పిలువబడ్డది. 1961 డిశంబరు 19న పోర్టుగీసు పాలన నుండి విముక్తి చెంది గోవా, డయ్యూ, డామన్‌లు 1962 రాజ్యాంగ (12వ సవరణ) చట్టం ప్రకారం కేంద్రపాలిత ప్రాంతంగా మారాయి. మంత్రివర్గం, శాసనసభ కల్గిన గోవా, డయ్యూ, డామన్‌లకు స్వంత సంఘటిత నిధి (Consolidated Fund) అగంతకపు నిధి (Contingency Fund) లు కూడా ఉండేది.

సరిహద్దు మహారాష్ట్రలో లేక గుజరాత్‌లో కలపాలనే ప్రతిపాదన మీద భిన్నాభిప్రాయాలు చెలరేగి 1967లో ప్రజాభిప్రాయం సేకరించగా ప్రజలు కేంద్రపాలిత ప్రాంతంగానే కొనసాగాలని ఓటు చేశారు లెఫ్టినెంట్ గవర్నరు పాలనలో వుండిన గోవా, డయ్యూ, డామన్‌లలో గోవా మాత్రం 1987 మే 30 న పార్లమెంటు శాసనం ద్వారా 25వ రాష్ట్రంగా అవతరించింది. డయ్యూ, డామన్‌లు మాత్రం కేంద్రపాలిత ప్రాంతంగా కొనసాగుతున్నాయి. గోవా భారతదేశంలోని చిన్న రాష్ట్రం.

పైన చెప్పిన ప్రకారం 1956 లో 14 రాష్ట్రాలు ఉండిన భారతదేశంలో నేడు 25 రాష్ట్రాలు రూపొందాయి. 1956 నాటి ఆరు కేంద్రపాలిత ప్రాంతాలలో హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, త్రిపురలు పూర్తిస్థాయి రాష్ట్రాలుగా మారాయి. 1961 లో పోర్చుగీసు పరిపాలన నుండి స్వాతంత్ర్యం ప్రకటించుకొని భారత దేశంలో చేరిపోయినా దాద్రా, నగర్, హవేలి, 1962 లో పాండిచ్చేరి, 1966 లో చండీఘర్‌లు కేంద్రపాలిత ప్రాంతాలయ్యాయి. 1962లో కేంద్రపాలిత ప్రాంతంగా మారిన గోవా డయ్యూ డామన్‌లలో గోవా పూర్తిస్థాయి రాష్ట్రంగా మారగా డామన్, డయ్యూలు కేంద్ర పాలిత ప్రాంతంగా కొనసాగుతున్నాయి. ఇలా 1956 తర్వాత మార్పులు చేర్పులు జరిగి నేడు 25 రాష్ట్రాలుగా 7 కేంద్రపాలిత ప్రాంతాలుగా భారతదేశం వర్ధిల్లుతున్నది. 1993 నాటికి భారతదేశంలోని రాష్ట్రాలూ, కేంద్రపాలిత ప్రాంతాల వివరాలు.

రాష్ట్రం	విస్తీర్ణం చ.కి.మీ.	జనాభా (1981)	ముఖ్యపట్టణం
1	2	3	4
1. ఆంధ్రప్రదేశ్	276754	5,35,49,673	హైదరాబాదు
2. అరుణాచలప్రదేశ్	83578	631839	ఇతానగర్
3. అస్సాం	78523	19,896,843	దిస్‌పూర్

BRAOU

రాష్ట్రం	విస్తీర్ణం చ.కి.మీ.	జనాభా (1981)	ముఖ్యపట్టణం
1	2	3	4
4. బీహార్	173876	69,914,734	పాట్నా
5. గోవా	3814	10,086,730	పానాజీ
6. గుజరాత్	195984	34,085,799	గాంధీనగర్
7. హర్యానా	44222	12,922,618	చండీఘర్
8. హిమాచలప్రదేశ్	55673	4,280,818	సిమ్లా
9. జమ్మూ-కాశ్మీర్	222236	5,987,389	శ్రీనగర్ (వేసవి కాలం) జమ్మూ (చలికాలం)
10. కర్నాటక	191773	37,135,714	బెంగుళూరు
11. కేరళ	38864	25,453,680	తిరువనంతపురం
12. మధ్యప్రదేశ్	442841	52,78,844	భోపాల్
13. మహారాష్ట్ర	307726	62,784,171	బొంబాయి
14. మణిపూర్	22356	1,420,953	ఇంఫాల్
15. మేఘాలయ	22489	1,335,819	షిల్లాంగ్
16. మిజోరమ్	21090	493757	ఇజ్‌వాల్
17. నాగాలాండ్	16572	774,930	కోహిమా
18. ఒరిస్సా	155842	26,370,271	భువనేశ్వర్
19. పంజాబ్	50376	16,788,915	చండీఘర్
20. రాజస్థాన్	342214	34,261,862	జైపూర్
21. సిక్కిం	7096	316,385	గాంగ్‌టక్
22. తమిళనాడు	130609	48,408,677	మద్రాసు
23. త్రిపుర	10491	2,053,058	అగర్తలా
24. ఉత్తరప్రదేశ్	294413	110,862,01	లక్నో
25. పశ్చిమబెంగాల్	87853	54,580,647	కలకత్తా

కేంద్రపాలిత ప్రాంతాలు

రాష్ట్రం	విస్తీర్ణం చ.కి.మీ.	జనాభా (1981)	ముఖ్యపట్టణం
1	2	3	4
1. అండమాన్ నికోబార్ దీవులు	8293	188,741	పోర్ట్‌బ్లేర్
2. చండీఘర్	114	451,610	చండీఘర్
3. దాద్రానాగర్ హవేలి	4491	103,676	సిల్‌వస్సా
4. ఢిల్లీ	1485	6,220,406	ఢిల్లీ

BRAOU

రాష్ట్రం	విస్తీర్ణం చ.కి.మీ.	జనాభా (1981)	ముఖ్యపట్టణం
1	2	3	4
5. డామన్, డయ్యూ	112	78,981	డామన్
6. లక్షదీవులు	32	40,249	కవారతి
7. పాండిచ్చేరి	480	604,471	పాండిచ్చేరి

2.14 సారాంశం

స్వాతంత్ర్యం రాక మునుపు అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఒకే మాదిరిగా లేవు. అవి ఏర్పడ్డ చారిత్రక పరిస్థితులపై ఆధారపడి వుండేవి. మద్రాసు, బొంబాయి, కలకత్తాలలోని ప్రెసిడెన్సీలు, లెఫ్టినెంట్ - గవర్నరు పాలిత ప్రాంతాలు, చీఫ్ కమీషనర్ కిందవున్న మధ్యరాష్ట్రాలు, అస్సాం పెద్ద రాష్ట్రాలని, మిగతావి చిన్న రాష్ట్రాలని పరిగణించేవారు.

1950 లో అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం ప్రకారం భారత భూభాగాలు 'ఏ', 'బి', 'సి', 'డి' రాష్ట్రాలు అనే భాగాలుగా వేర్కొనబడ్డాయి. ఈ విధమైన విభజన పట్ల పలు విమర్శలు చెలరేగాయి. భాషా ప్రాతిపదిక మీద రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరం జరగాలనే వాదన బలీయంగా నాటుకున్నది. 1953 లో ఆంధ్రరాష్ట్ర అవతరణం ఈ వాదనకు బలం చేకూర్చింది. దరిమిలా, భారత ప్రభుత్వం రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ సంఘాన్ని నియమించింది. దాని నివేదికను పరిశీలించి అభిప్రాయాలు సేకరించి భారత ప్రభుత్వం 1956లో రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం చేసింది. దీనిప్రకారం దేశాన్ని 14 రాష్ట్రాలుగా 7 కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించారు.

భాషా ప్రాతిపదికగా జరిగిన పునర్ వ్యవస్థీకరణ తర్వాత వివిధ ప్రాంతాలలో ప్రత్యేక రాజకీయ కేంద్రాలపై ఉద్యమాలు మొదలయ్యాయి. చేర్పులు, మార్పులు జరిగినేడు 25 రాష్ట్రాలుగా 7 కేంద్రపాలిత ప్రాంతాలుగా భారతదేశం వర్ధిల్లుతున్నది.

25 రాష్ట్రాలలో కొన్ని పెద్ద రాష్ట్రాలున్నవి. కొన్ని చిన్న రాష్ట్రాలున్నవి. భాషా ప్రాతిపదిక మీదనే కాకుండా ఇతర పరిస్థితులలో ఏర్పడ్డ రాష్ట్రాలూ ఉన్నాయి. ఉదాహరణకు మేఘాలయ రాష్ట్ర మానవ తెగల ప్రాతిపదికగా ఏర్పడ్డది. హిమాచల ప్రదేశ్, మిజోరమ్, గోవా, అరుణాచల ప్రదేశ్ కేంద్రపాలిత ప్రాంతాల స్థాయినుండి పూర్తిస్థాయి రాష్ట్రాలుగా ఎదిగాయి. సిక్కిం భారతదేశంలో కలుపుకొనబడినది.

భాషా ప్రాతిపదిక మీద కొన్ని ప్రాంతాలలో, ప్రాంతాల అభివృద్ధి సక్రమంగా జరగలేదనే వాదనతో మరికొన్ని ప్రాంతాలలో కొత్తరాష్ట్రాల ఏర్పాటుకు వాదనలు, ఉద్యమాలు జరుగుతూనే వున్నాయి.–

– డా. రెడ్డప్పరెడ్డి.

2.15 చదువదగిన పుస్తకాలు

1. Harrison Selig, s, India : The Most Dangerous Decades, prnceton, 1960
2. Maheswari, S. R, : The Evolution of Indian Administration , Agra, Lakshmi Narain Agarwal, 1970
3. Maheswari : State Governments in India, Delhi, The Machmillan, 1979.

4. Manorama Year Book

5. Narayana Rao, K.V. : The Emergence of Andhra Pradesh, Bombay, 1973

6. Rao, P.R. : History of Modern Andhra, New Delhi, Sterling, 1988

7. **Report on Indian Constitutional Reforms,** Calcutta, Govt. of India Press, 1918.

8. **Report of the Indian Statutory** Commission, London, 1930

9. **Report of the Lignuistic Provinces Commission,** (Dar Commission), New Delhi, Constituent Assembly of India, 1948.

10. **Report of the States Reorganisation Commission),** New Delhi, Go I, 1955.

11. **Report of the Punjab Commission,** New Delhi, Go I, 1962

12. **Report of the Parliamentary Committee on the Demand for Punjabi Subha,** New Delhi, Loksabha Secretariat, 1966.

13. Santharmam, k. : **Union - State Relations in India,** Bombay, Asia publishing House, 1960.

14. Shiwachi, : Dynamics of Indian Government & Politics

15. Weiner Myren (ed); : State politics in India, Princeton, 1968

BRAOU

2.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

ఈ క్రింది వాటికి 30 పంక్తులలో జవాబు వ్రాయుండి.

1. భారతదేశంలో రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ ఎలా జరిగింది?
2. స్వాతంత్ర్యం రాక మునుపు రాష్ట్రాల వ్యవస్థీకరణ ఎలా ఉండేది?

ఈ క్రింది వాటికి 10 పంక్తులలో జవాబు వ్రాయుండి

1. రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ చట్టం (1956) గూర్చి చర్చించండి?
2. రాష్ట్ర పాలనకు, కేంద్రపాలిత ప్రాంతాల పాలనకు మధ్య తేడాలు వివరించండి?

ఈ క్రింది వాటికి 5 పంక్తులలో జవాబు వ్రాయుండి

1. ఆంధ్ర అవతరణ
2. భారత రాజ్యాంగం - రాష్ట్రాల పరిస్థితి

భాగం-3 : ఆంధ్రప్రదేశ్ అవతరణ

విషయక్రమం

3.1 లక్ష్యాలు

3.2 పరిచయం

3.3 తెలుగు భాష మాట్లాడేవారి పూర్వ చరిత్ర

3.4 రాజకీయ చైతన్యం

3.5 అంధ్రోద్యమం

3.6 ఆంధ్రమహాసభలు

3.7 రాయలసీమ మహాసభ

3.8 శ్రీబాగ్ ఒడంబడిక

3.9 1945 తరువాత రాష్ట్ర నిర్మాణ ప్రయత్నాలు

3.10 ఆంధ్రరాష్ట్రం

3.11 నిజాంరాష్ట్ర ఆంధ్రోద్యమం

3.12 విశాలాంధ్ర ఏర్పాటు ప్రయత్నాలు

3.13 పెద్ద మనుష్యుల ఒప్పందం

3.14 ముగింపు

3.15 చదువదగిన పుస్తకాలు

3.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

1.1 లక్ష్యాలు

మీరు ఈ భాగాన్ని చదివాక

- ఆంధ్రోద్యమం, నిజాం రాష్ట్ర ఆంధ్రోద్యమం,
- ఆంధ్రరాష్ట్ర అవతరణ,
- విశాలాంధ్ర ఉద్యమం ఆంధ్రప్రదేశ్ అవతరణను బాగా వివరిస్తారు.

3.2 పరిచయం

భారతదేశంలో గల రాష్ట్రాలు జనాభాలోను, వైశాల్యంలోను చాలా స్వతంత్ర రాజ్యాల కన్నా పెద్దవి. స్వాతంత్ర్య సాధనతో రాష్ట్రాలన్నింటిని కలిపి భారత యూనియన్‌గా రూపొందించుకొన్నాం. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలోను, దేశపునర్నిర్మాణంలోను రాష్ట్రాలు చాలా క్రియాశీలమైన పాత్రను నిర్వహించాయి. ఈ రాష్ట్రాలు ఏ విధంగా రూపొందాయన్న విషయాన్ని భాగం-2 లో మనం తెలు

సుకొన్నాం. భారతదేశ రాష్ట్రాలలో అక్షర క్రమంలో ఆంధ్రప్రదేశ్ మొదటిది. తెలుగు భాషమాట్లాడే వారికి సుదీర్ఘమైన చరిత్ర ఉంది. క్రీస్తుకు పూర్వ వేయి సంవత్సరాల నుండి వారి ప్రశస్తి మనకు లభిస్తున్నది. మనదేశంలో రాష్ట్రాల అవతరణం, కేంద్ర ప్రభుత్వ వ్యవస్థ మొగలు చక్రవర్తుల నుండి ప్రారంభమైంది. దేశ స్వాతంత్ర్యం నాటికి చారిత్రక కారణాల వల్ల తెలుగు భాష మాట్లాడే ప్రజలు ఒకే రాష్ట్రంగా వ్యవస్థీకృతం కాలేదు. స్వాతంత్ర్య ఉద్యమకాలంలోనే తెలుగు భాష మాట్లాడేవారు తమకు ప్రత్యేక రాష్ట్రంకావాలని వాదించి ఉద్యమించారు. దేశాన్ని భాషా ప్రయుక్త రాష్ట్రాలుగా విభజించాలన్న వాదాన్ని తొలుత ఆంధ్రులే ఆరంభించారు. చివరకు పొట్టి శ్రీరాములు ఆత్మాహుతితో 1953 లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. 1956 లో రాష్ట్రాల పునర్విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు దారి తీసిన పరిస్థితులను గత చరిత్రను పరిశీలిద్దాం.

3.3 తెలుగు భాషమాట్లాడేవారి పూర్వ చరిత్ర

ఆంధ్రులు ఎక్కడి వారన్న ప్రశ్నకు భిన్నాభిప్రాయాలు వెల్లడి అయ్యాయి. గోదావరి, కృష్ణా నదుల ముఖ ద్వార ప్రాంతాలు ఆంధ్రుల పూర్వ స్థలంగా అందరూ అంగీకరిస్తున్నారు. తెలుగు భాష మాట్లాడే ప్రాంతాన్ని మొదట శాతవాహనులు పిదప కాకతీయులు పాలించారు. కాకతీయ సామ్రాజ్యం పతనం అయ్యాక విజయనగర సామ్రాజ్యం వెలిసి శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఆంధ్రుల వైభవం అత్యున్నత శిఖరాలనందుకొంది. కృష్ణానదికి దక్షిణాన విజయనగర సామ్రాజ్యం, ఉత్తరాన ముస్లింల సామ్రాజ్యం సమాంతరంగా ప్రశస్తి పొందాయి. విజయనగర సామ్రాజ్య పతనంతో తెలుగువారు గోల్కొండ కుతుబ్ షాహీ రాజుల పాలన కిందికి వచ్చారు. గోల్కొండ కోటను ముట్టడించిన ఢిల్లీ మొగల్ చక్రవర్తి ఔరంగజేబు కుతుబ్‌షాహీలను ఓడించి తన సామ్రాజ్యాన్ని విస్తరించారు. ఔరంగజేబు మరణానంతరం ఆయన సుబేదారులు స్వతంత్రత ప్రకటించుకొన్న క్రమంలో దక్కన్‌లో మొగల్ సుబేదారుగా ఉన్న నిజాముల్ ముల్క్ స్వతంత్రం ప్రకటించి తెలుగు భాష మాట్లాడే ప్రాంతాలపై ఆసఫ్ జాహీ రాజుల పాలనకు నాంది పలికారు. మొగల్ సామ్రాజ్య పతనానంతరం స్థానికంగా ఉండి శిస్తులు వసూలు చేసేవారు ఢిల్లీ చక్రవర్తుల ఆధిపత్యాన్ని ధిక్కరించి స్వతంత్రులయ్యారు.

BRAOU

ఆంధ్రదేశపు తూర్పుతీర ప్రాంతంలో వర్తక స్థావరాల ఏర్పాటుకు కుతుబ్‌షాహీ పాలకులు యూరోపియనులను అనుమతించారు. దక్షిణ భారతదేశంలో ఆధిపత్యంకొరకు యూరోపియనుల మధ్య జరిగిన యుద్ధాలలో ఆంగ్లేయులు విజయం సాధించారు. పర్యవసానంలో ఉత్తరసర్కారు ప్రాంతాలపై బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీకి ఆధిపత్యం లభించింది. 18వ శతాబ్దం చివరలో బ్రిటిష్ వారు ప్రతిపాదించిన సైన్య సహకార పద్ధతిలో చేరిన నిజాం ప్రభువు, బ్రిటిష్ పటాలాల పోషణ ఖర్చుల నిమిత్తం కడప, బళ్ళారి, కర్నూలు, అనంతపురం జిల్లాలను ఈస్టిండియా కంపెనీకి దత్తం (CEDED) చేశారు. అప్పటి నుంచి ఆ జిల్లాలను దత్తమండలాలు (CEDED DISTRICTS) గా వ్యవహరిస్తున్నారు. 18వ శతాబ్దంలో ఇప్పటి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, గుంటూరు, కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలను "సర్కారు" ప్రాంతంగా వ్యవహరించేవారు. నాలగవ మైసూరు యుద్ధంలో టిప్పు సుల్తానుకు కర్నాటక నవాబు సహాయం చేశాడన్న నెపంతో ఈస్టిండియా కంపెనీ నెల్లూరు చిత్తూరు జిల్లాలను కంపెనీ పాలనలోకి తీసుకొన్నారు. ఈ ప్రాంతాలు మినహా మిగతా తెలుగు భాష మాట్లాడే ప్రాంతాలు హైద్రాబాదు నిజాం రాజు పాలనలో ఉండేవి. వీటిని తెలంగాణా జిల్లాలుగా వ్యవహరిస్తున్నారు. రాజకీయ కారణాలవల్ల, చారిత్రక సంఘటనల ధృష్ట్యా తెలుగు భాష మాట్లాడేవారు సర్కారు, దత్తమండలాలు, తెలంగాణా ప్రాంతంగా విడిపోయి భిన్న పాలనా

సంస్కృతులను సంతరించుకొన్నారు. ఈ ప్రాంతాలలో సర్కారు జిల్లాలు మొదటగా ఈస్టిండియా కంపెనీ పాలనలోకి వెళ్ళాయి. బ్రిటిష్ వారి "జమిందారీ" పద్ధతి ఆ జిల్లాలలో అమలు చేశారు. తరువాత కంపెనీ పాలన కిందికి వచ్చిన దత్త మండలాలలో కంపెనీ "రైత్వారీ" పద్ధతిని ప్రవేశ పెట్టారు. నిజాంరాజు పాలన కింద ఉండిపోయిన తెలంగాణా జిల్లాలలో జాగీర్దారీ, జమిందారీ, రైత్వారి పద్ధతులను అనుసరించారు. భూమ్యాదాయం అమలు పరచారు. సర్కారు జిల్లాలలో జమిందారీ పద్ధతిని ప్రవేశపెట్టినప్పటికి, కరువు కాటకాలను తట్టుకోవటానికి బ్రిటిష్‌వారు కృష్ణా, గోదావరి ఆనకట్టల నిర్మాణంచేసి ఆప్రాంత అభివృద్ధికి బాగా కృషి చేశారు. దత్త మండలాలలోను, తెలంగాణా జిల్లాలలోను నీటిపారుదల సౌకర్యాల వృద్ధికి ప్రభుత్వాలు తగినంత కృషి చేయలేదు.

రాజకీయ కారణాలవల్ల ఈ విధంగా విడిపోయిన తెలుగు ప్రజల స్థితిగతులు అన్ని ప్రాంతాల్లోను ఒకే విధంగా లేవు. నీటి పారుదల సౌకర్యాలు వృద్ధి చెందిన సర్కారు జిల్లాలు ఆర్థికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా బాగా అభివృద్ధి చెందాయి. బెంగాలులో జరిగిన సంస్కరణోద్యమాలు ప్రధానంగా బ్రహ్మసమాజం, విధవావునర్వివాహాలు సర్కారు జిల్లాలను బాగా ప్రభావ పరచాయి. నీటి పారుదల సౌకర్యాలుగాని, పారిశ్రామికాభివృద్ధి కానిలేని దత్తమండలాలు అన్ని రంగాలలోను సర్కారు జిల్లాల కంటె వెనుకబడి ఉన్నారు. నిజాంరాజు పరిపాలనలో తెలంగాణా ప్రజల పరిస్థితులు మధ్యయుగాల ఫ్యూడల్ జీవన విధానంగామారాయి. ఉర్దూరాజ భాషగా గుర్తింపు పొందినందున తెలుగు భాషా సంస్కృతులకు సరియైన ఆదరణ కరువైంది. ఇతర ప్రాంతాలతో పోల్చినప్పుడు తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాల స్థాయి చాలా తక్కువగా ఉండేది. పాలనా పరంగా సర్కారు దత్త మండల జిల్లాలు బ్రిటిష్ పాలనా వ్యవస్థలో అంతర్భాగాలు. తెలంగాణా ప్రాంతం హైద్రాబాదు సంస్థాన ప్రభుత్వ అంతర్భాగంగా ఉండేది. ఇలా తెలుగు భాష మాట్లాడేవారు మూడు విడివిడి ప్రాంతాలుగా ఉన్నందువల్ల ప్రత్యేక వ్యక్తిత్వాలను రూపొందించుకొన్నారు. ఇలాంటి ప్రత్యేక వ్యక్తిత్వాలవల్ల రాష్ట్రంలో చాలా రాజకీయ సమస్యలు తల ఎత్తాయి. సర్కారు దత్త మండల జిల్లాలలో బ్రిటిష్ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను ఈ శతాబ్దపు ఆరంభం నుండే వ్యవస్థీకరించ ప్రయత్నించింది. అలాంటి ప్రయత్నాలేవీ తెలంగాణా ప్రాంతంలో జరగలేదు. దేశ స్వాతంత్ర్యోద్యమంలో బ్రిటిష్ ఏలుబడి ప్రాంతాల తెలుగువారు ఆరంభం నుండి చాలా క్రియాశీలకంగా పాల్గొన్నారు. మొదటి ప్రపంచ యుద్ధం ముగిసేదాకా తెలంగాణాలో జాతీయోద్యమం ప్రారంభించడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడలేదు. 19వ శతాబ్దము నాల్గవ దశాబ్దంలో తెలుగు ప్రజలు ప్రధానంగా కోస్తా జిల్లాలు విపరీతమైన కరువు పరిస్థితులను ఎదుర్కొన్నారు. కృష్ణా గోదావరి ఆనకట్టలు 1854, 1849 వరకల్లా పూర్తిఅయ్యాయి. పర్యవసానంగా ఈ ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాలు మెరుగుపడి వ్యవసాయకంగా బాగా అభివృద్ధి చెందింది. 19 వ శతాబ్దపు మధ్యకాలం నాటికి కోస్తా జిల్లాలలో పాశ్చాత్య విద్యా పద్ధతి ప్రవేశించింది. 1850లో నర్సాపూర్‌లో ఆనాటి రాజమండ్రి సబ్ కలెక్టరు ప్రాథమిక పాఠశాలను స్థాపించారు. క్రైస్తవ మిషనరీలు, జమిందారులు కోస్తా ప్రాంతమందంతటా పాశ్చాత్య విద్యాసంస్థల స్థాపించ ఉద్యమించారు. చాలా పట్టణాలలో కళాశాలలు ఏర్పాటయ్యాయి. వీరేశలింగంగారి ప్రభావంతో కోస్తాప్రాంతంలో మత సంస్కరణోద్యమానికి మంచి బలం చేకూరింది. ఆధునిక తెలుగు సారస్వతంలో వీరేశలింగం అన్ని ప్రక్రియలను చేపట్టారు. సామాజిక సంస్కరణలు లేకుండా ప్రజలు రాజకీయస్వేచ్ఛ అనుభవించలేరన్నారు. సామాజిక సంస్కరణలకు ప్రజలు తమంతతామే చేపట్టవచ్చు. రాజకీయస్వేచ్ఛ ప్రభుత్వం వారి విధానం మీద ఆధారపడి ఉంటుందన్నారు. ఈ విషయాలలో ప్రస్తుతం రాయల సీమగా వ్యవహరిస్తున్న ప్రాంతం చాలావరకు వెనుకబడి ఉందనే చెప్పవచ్చు. నీటి పారుదల సౌకర్యాలకు అవకాశాలు లేనందున 19వ శతాబ్దంలో ఎలాంటి అభివృద్ధి జరుగలేదు. విద్యాసంస్థల వృద్ధి కూడా చెప్పకోదగ్గదిగా లేదు.

BRAOU

3.4 రాజకీయ చైతన్యం

విద్య, వ్యవసాయాభివృద్ధి వల్ల కోస్తాజిల్లాల ప్రజలలో చైతన్యం వచ్చింది. 1884లో మద్రాసులో స్థాపితమైన "మద్రాసు మహాజనసభ", 1885లో స్థాపితమైన భారత జాతీయ కాంగ్రెసులు కోస్తాజిల్లాలలో కొంత మందుని ఉత్సాహవంతులను చేసింది. ఈ సంస్థల సభలకు హాజరైన తెలుగు ప్రతినిధులు తమ తమ ప్రాంతాలలో ప్రజల సమీకరించ ప్రయత్నించారు. ఒక్క మద్రాసు రాష్ట్రంలోనేకాక యావద్భారతంలో మొదటిసారిగా తెలుగువారు జిల్లామహా సభను నిర్వహించారు. గుంటూరు టాక్స్‌పేయర్స్ అసోసియేషను అధ్వర్యంలో భారతజాతీయ కాంగ్రెసులో క్రియాశీల సభ్యుడు రామస్వామి గుప్త కృష్ణా మండల మహాసభను 1892 జూన్ 29, 30 జులై 1వ తేదీలలో గుంటూరులో ఏర్పరచారు. హావిలాల శివావధానులు దానికి అధ్యక్షత వహించారు. అన్ని తాలుకాలనుండి అన్ని మతాలకు చెందిన వారు ప్రతినిధులుగా హాజరయ్యారు. 1893లో రెండవ మహాసభ మచిలీపట్టణంలో జరిగింది. ఈ మహాసభలపట్ల ప్రభుత్వం చాలా ఉదారవైఖరిని ప్రదర్శించింది. మొదటి గోదావరి మండల మహాసభ 1895 జూన్ నెలలో కాకినాడలో జరిగింది. దానికి న్యాపతి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ప్రజల సమస్యలకు దర్పణం పట్టడానికి ఈ మహాసభలు బాగా ఉపయోగపడ్డాయి. ఆయా జిల్లాల సమస్యలు మహాసభలలో చర్చకు వచ్చాయి. ఇతర తెలుగు జిల్లాలలో కూడా మహాసభలు నిర్వహించటం ఆరంభమైంది. ఈ మహాసభలలో వక్తలు ప్రధానంగా తెలుగులోనే మాట్లాడేవారు. ఎవరైనా ఇంగ్లీషులో మాట్లాడితే తెలుగులోకి భాషాంతరీకరణం చేసేవారు. ప్రధానంగా ఈ మహాసభలలో భూయాజమాన్యం కల వారే పాల్గొంటుండేవారు. ఈ జిల్లా మహాసభలతోపాటుగా సంఘ సంస్కార సభలు, పాశ్చాత్య భావాలకు సంబంధించిన చర్చలు జరుగు తుండేవి. స్త్రీలు కూడా అధికంగా పాల్గొంటుండేవారు. స్త్రీ విద్య, వేశ్యావృత్తి నిషేధం, బాల్య వివాహాలు ప్రధాన సమస్యలుగా ఉండేవి. విదేశాలలో ఉన్న తెలుగు వారినికూడా ఆహ్వానించేవారు. ఈ శతాబ్దపు ఆరంభం నుండి ఇలాంటి మహాసభల నిర్వహణ బాగా ప్రాచుర్యం పొంది గ్రామాలకు కూడా పాకింది. కృష్ణా గోదావరి జిల్లాలు మహాసభలు భారతజాతీయ కాంగ్రెసు సందేశాలను బాగా ప్రచారం చేశాయి. ఈ విధమైన మహాసభల నిర్వహణలవల్ల ప్రజాసమస్యలు చర్చించే అవకాశం లభించింది. ఈ శతాబ్దపు ఆరంభంలో ప్రపంచ రంగంలో జరిగిన రష్యాపై జపాను విజయం, భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన బెంగాలు విభజనం, కోస్తాజిల్లాల తెలుగు ప్రజానీకాన్ని బాగా ప్రభావ పరచింది. బెంగాలు నాయకులు ఆంధ్రదేశం పర్యటించినప్పుడు వారి సమావేశాలకు మంచి పోత్సాహం లభించింది. అదే రోజుల్లో తెలుగు వారు నివసించే గంజాం, బరంపురం జిల్లాలను ఒరిస్సాకు బదిలీ చేయడాన్ని జిల్లా మహాసభల నాయకులు బాగా నిరసించారు. మద్రాసు ప్రభుత్వం కూడా బరంపురం, గంజాం జిల్లాలను విడదీయటాన్ని నిరసించింది. బెంగాలు విభజన తెలుగువారిలో స్వదేశీ ఉద్యమం పట్ల ఆకర్షితుల జేసింది. స్వదేశీ ఉద్యమంతో చాలా చోట్ల జాతీయ విద్యా సంస్థలు వెలిశాయి. "వందేమాతరం మందే రాజ్యం" నినాదాని బాగా ప్రాచుర్యం లభించింది. జాతీయోద్యమ భావాలకుబాగా ఆదరణ లభించింది. స్వదేశీ ఉద్యమ ప్రభావం తెలుగు సారస్వతం మీద బాగా పడింది. 1906లో కొమరాజు లక్ష్మణరావు, గాడిచర్ల హరి సర్వోత్తమరావు, అయ్యదేవర కాళేశ్వరరావులు కలసి విజ్ఞాన చంద్రికా మండలిని స్థాపించారు. చాలా గ్రంథాలను ప్రచురించారు. ఈ ప్రచురణలు తెలుగు వారిలో బాగా ప్రభావాన్ని కలుగజేశాయి. చాలా చోట్ల వివిధ సంస్థలు ప్రజల చైతన్య వంతులజేయుటకు వెలిశాయి.

3.5 ఆంధ్రోద్యమం

1910లో విజ్ఞాన చంద్రికా మండలి ప్రచురించిన "ఆంధ్రులచరిత్రం" తెలుగు వారివైభవం బాగా వివరించింది. గ్రంధ ప్రచురణం వల్ల ఆంధ్రుల పూర్వ వైభవం అందరికీ అర్థమైంది. 1895 నుండి

BRAOU

సైన్యంలోకి తెలుగువారిని భర్తీ చేయడం నిలుపుచేశారు. 1910 తరువాత జరిగిన మహాసభలలోను, ప్రచురితమైన సంచికలలోను సైన్యంలో తెలుగువారిని భర్తీచేయాలన్న కోరిక బాగా ప్రచారం పొందింది. తెలుగు వారిని సైన్యంలో లేకుండా చేయడాన్ని అవమానకరమైన విషయంగా వర్ణించారు. మొదటి ప్రపంచ యుద్ధ ఆరంభంతో సైన్యంభర్తీ నియమాలలో తెలుగు వారికి స్థానాన్ని కల్పించారు. ప్రాచీన వైభవపుజ్ఞాపకాలతో తెలుగు వారు తమ సమకాలీన పరిస్థితులగురించి ఆలోచించటం ప్రారంభించారు. తెలుగు వారు జనాభాలో ఎక్కువగా ఉన్నప్పటికి బెంగాలీలు, తమిళులవలె పురోభివృద్ధి చెందటం లేదన్న భావం ఎల్లెడలా ఏర్పడింది. "తెలుగు వారు బాగా వెనుక బడిన వర్గం. వారిలో మేధావులు లేరు. వారిలో భాష్యం అయ్యంగార్, ముత్తుస్వామి అయ్యర్" లాంటివారు ఎవ్వరూలేరన్న సాధారణ విమర్శ ప్రతివారు చేస్తుండేవారు. ప్రభుత్వోద్యోగాలలో తమకు సరిగా న్యాయం జరగటం లేదన్న భావం వ్యాప్తి చెందింది. 1910లో హిందూ పత్రిక రాసిన వ్యాసంలో మద్రాసు రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ ఉద్యోగాలో ఉన్న తెలుగువారి పట్టికను ప్రచురించారు. అందులో వివిధ పదవులలోగల తెలుగు వారి సంఖ్యాబలం చాలా తక్కువగా ఉంది. అదే పత్రికలో తెలుగు దేశపు ప్రధాన పట్టణాలలోగల హైస్కూళ్ళు, కళాశాలల అధిపతులందరు ఆంధ్రేతరులే. బ్రిటిష్‌వారి ఆధిపత్యంలోగల మద్రాసురాష్ట్రపు తమిళజిల్లాలలో పాశ్చాత్య విద్యా సంస్థలు కోస్తా జిల్లాలకంటె ఎక్కువగా అభివృద్ధి చెందాయి. పర్యవసానంలో తమిళ ప్రాంత విద్యా సంస్థలనుండి విజేతలైన తమిళులకు ప్రభుత్వ ఉద్యోగాలలో ఎక్కువ ప్రాతినిధ్యం లభించింది. ప్రభుత్వ ఉద్యోగుల భర్తీకి పోటీపరీక్షల పద్ధతి లేనందున ఉన్నత స్థానాల్లో ఉన్న వారుకింది తరగతుల ఉద్యోగుల నియమించేవారు. ఫలితంగా ప్రభుత్వ ఉద్యోగాలలో ఆంధ్రప్రాంతంలో కూడా తమిళుల సంఖ్య ఎక్కువైంది. ఈ సందర్భంలో 1903-1904 లో గుంటూరులో స్థాపితమైన యంగ్ మెన్స్ లిటరరీ అసోసియేషను ప్రభావం బాగా గుర్తించ దగింది. ఈ అసోసియేషనులో సభ్యుడైన జె. గుర్నాధం ఆంధ్రుల వెనుకబడిన తనాన్ని గురించి పత్రికలలో వ్యాసపరంపర రాశారు. 1911లో గుంటూరులో తమిళసబ్ జడ్జిగా ఉన్న ఆయన తన కోర్టులోగల డఫేదారు ఉద్యోగాన్ని తన స్నేహితులపు కుంభకోణం తమిళునికి ఇచ్చారు. దీంతో యంగ్‌మెన్స్ లిటరరీ అస్సోసియేషను సభ్యులు జాగ్రదులై జిల్లాలలో ఎక్కువ మంది తమిళ ఉద్యోగులు ఉన్నట్లు గ్రహించారు. అందు వల్లనే ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో తెలుగువారికి న్యాయం జరగటం లేదని గ్రహించారు. తమకు ప్రత్యేక రాష్ట్రం ఉంటేగాని న్యాయం లభించదన్న భావంవారిలో బలపడింది. సభ్యులు స్వతంత్ర భారతంలో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఆయా స్థానిక ప్రజల ఆశయాలను తీర్చగలరన్న ఆశాభావాన్ని వెలిబుచ్చారు. జె. గుర్నాధం, ఉన్నవలక్ష్మీనారాయణలు కలసి తెలుగు భాష మాట్లాడే ప్రాంతాలతో కూడిన ఆంధ్రదేశపు పటాన్ని తయారుచేశారు. 1911 ఢిల్లీ దర్బారు తరువాత కొన్ని రోజులకు గాని తెలుగు వారి ప్రత్యేక రాష్ట్ర వాంఛ ప్రకటితంకాలేదు. ఢిల్లీ దర్బారు సందర్భంలో "ఆంధ్రకేసరి" పత్రిక ప్రత్యేక రాష్ట్రాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఏర్పరస్తే బాగుంటుందని వ్యాఖ్యానించింది. 1911 ఏప్రిల్ లో "తెలుగు ప్రజల ప్రస్తుత పరిస్థితి" అన్న విషయం పై ఒక రచయిత "హిందూ" దిన పత్రికలో ఆరువ్యాసాలను ప్రచురించారు. గణాంకాల సహాయంతో తెలుగువారి వెనుక బాటు తనాన్ని ఆ వ్యాసాల్లోచర్చించారు. ఉద్యోగ నియమకాల్లో తెలుగు వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఆరచయిత అంకెలతో సహా నిరూపించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం కావాలని ప్రత్యక్షంగా వాదించలేదు. కాని పరోక్షంగా సమర్థించటం ధ్వనించింది. స్వరాష్ట్రంలోనే తెలుగు వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని వాదించారు. ఇదే సమయంలో గుంటూరు నుండి ప్రచురిత మవుతున్న దేశాభిమాని (తెలుగు-ఇంగ్లీషు ద్విభాషాపత్రిక) తెలుగు ప్రజల సమైక్యతకు, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక రాజకీయ సమావేశం ఏర్పాటు కావాలని సంపాదకీయంలో రాసింది. హిందూ పత్రిక వ్యాసాలు, దేశాభిమాని సంపాదకీయం రెండూ తెలుగు ప్రజలలో చైతన్యజ్యోతిని వెలిగించాయి. 1911 చివరి నాటికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంకావాలన్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

BRAOU

1912 మే నెలలో నిడదవోలులో సమావేశమైన కృష్ణా, గోదావరి, గుంటూరు మండల మహాసభలో మొదటిసారిగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణకోరిక బహిర్గతమైంది. తెలుగు వారందరికీ సంబంధించిన సమస్యను పరిమితమైన మండల మహాసభలో చర్చించరాదని అధ్యక్షుడు చర్చకు అనుమతి నీయలేదు. ఈ విషయాన్ని చర్చించటానికి తెలుగు జిల్లాల ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశం కావాలని సూచించారు. తరువాత కాలంలో అఖిల భారతజాతీయ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి అయిన కొండా వెంకటప్పయ్య ఈ సూచననానుసరించి గుంటూరులో ఇతర నాయకులతో చర్చించారు. కొండా వెంకటప్పయ్య కార్యదర్శిగా ఏర్పడిన స్థాయి సంఘం మొదటి ఆంధ్రమహాసభను బాపట్లలో జరపటానికి నిర్ణయించింది. ఇది ఆంధ్రరాష్ట్ర సాధన ఉద్యమంలో మొదటిమెట్టు.

3.6 ఆంధ్ర మహాసభలు

1913 మే నెలలో బాపట్లలో మొదటి ఆంధ్ర మహాసభ సమావేశాలు జరిగాయి. మహాసభ కొరకు ప్రచురించిన నోటీసులో ఆంధ్రరాష్ట్రనిర్మాణం విషయంలేదు. కొన్ని వివాదరహితమైన విషయాలనే నోటీసులో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఆనాటి మద్రాసు ప్రెసిడెన్సీ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు బయ్యా నృసింహశర్మ అధ్యక్షత వహించారు. అన్ని తెలుగు ప్రాంతాలనుండి ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు. అధ్యక్షోపన్యాసం చేస్తూ శర్మ దేశ ప్రగతికి పనిచేయాలని, మొదట భారతీయులుగాను తరువాతనే ఆంధ్రమాత బిడ్డలుగా భావించుకోవాలని ఉద్బోధించారు. మహాసభల ప్రధాన ఆశయం అయిన ఆంధ్రరాష్ట్ర నిర్మాణ తీర్మానంపై వాదోపవాదాలు బాగా చెలరేగాయి. అందరికీ ఆమోదయోగ్యమైతే తప్ప ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంపై మహాసభ తీర్మానం చేయరాదని అధ్యక్షులు అన్నారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం మంచిదేనని అభిప్రాయం వెలిబుచ్చారుగాని దాని కొరకు ప్రస్తుతం ఆందోళన చేయటం మంచిదిగాదన్నారు. సమావేశంలో కొందరు రాష్ట్ర నిర్మాణాన్ని సమర్థించారు. మరికొందరు వ్యతిరేకించారు. ఉత్తర ఆంధ్ర రాయలసీమ ప్రతినిధులలో కొంత మంది రాష్ట్రనిర్మాణానికి సుముఖంగా లేరన్న విషయం మహాసభలో బహిర్గతమైంది. బాపట్ల సమావేశం తరువాత ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సమస్యను వివిధ మండల మహా సభలలో విపులంగా చర్చించారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకత ఉన్న దన్న ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు నచ్చచెప్ప నాయకులు పర్యటనలు చేశారు. రాష్ట్ర నిర్మాణానికి ప్రజలు సుముఖులులేగాని, కొంతమంది న్యాయవాదులకు మాత్రం ఇష్టంలేదన్న విషయాన్ని నాయకులు గ్రహించారు. బాపట్ల సమావేశం ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికి మంచి ప్రోత్సాహాన్నిచ్చింది. ప్రజలలో వ్యక్తమౌతున్న సమైక్యతకు బాపట్ల సమావేశం ప్రతీక అయింది.

1914 ఏప్రిల్ నెలలో బెజవాడలో న్యాపతి సుబ్బారావు అధ్యక్షతన రెండవ ఆంధ్ర మహాసభ సమావేశాలు జరిగాయి. ఆంధ్ర రాష్ట్రనిర్మాణం విషయం చర్చించి తీర్మానాలు చేశారు. 1914 చివర నాటికి ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతకు సర్వత్రా ఆమోదం లభించింది. 1915లో మూడవ ఆంధ్ర మహాసభ సమావేశాలు విశాఖ పట్టణంలో జరిగాయి. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయాన్ని ఆమోదించటంతోపాటుగా సెకండరీ పాఠశాలల స్థాయివరకు మాతృభాషయే బోధనా మాధ్యమంగా ఉండాలని తీర్మానించారు. 1917లో కాకినాడలో జరిగిన నాల్గవ ఆంధ్ర మహాసభ సమావేశాలలో ఆంధ్ర, రాయలసీమ ప్రాంత నాయకుల మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. రాయలసీమ జిల్లాలలో నాయకత్వం వహిస్తున్న తమిళ న్యాయవాదులు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని వ్యతిరేకించసాగారు. ప్రత్యేక రాష్ట్ర నిర్మాణం తమ ప్రయోజనాలకు భంగకరమని వారు భావించారు. నెల్లూరులో జరిగిన అయిదవ ఆంధ్ర మహాసభలో కూడా ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని అంగీకరించారు. కాని రాయలసీమ నాయకుల అంగీకారం లేకుండా రాష్ట్ర నిర్మాణం సాధ్యం కాదన్న విషయాన్ని

BRAOU

నాయకులు గ్రహించారు. 1914లో మద్రాసులో జరిగిన భారతజాతీయ కాంగ్రెసు సమావేశాలలో తమిళ నాయకులు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సమస్యను చర్చించనియలేదు. దాదాపు 250 మంది ప్రతినిధులు హాజరైనా ఒక్కరికీ కార్యవర్గంలో సభ్యత్వం లభించలేదు. పర్యవసానంలో మద్రాసు రాష్ట్ర రాజకీయాలలో తమిళనాయకుల ప్రభావం తగ్గించాల్సిన ఆవశ్యకతను తెలుగువారు గుర్తించారు. తమిళనాయకుల చర్యలవల్ల జాతీయ కాంగ్రెసులో తెలుగు భాష మాట్లాడే జిల్లాల రాష్ట్ర సంఘం ఏర్పరచాలన్న కోరికకు బలం చేకూరింది. ఈ కోరికకు సమర్థనగా ఒకటి కంటె ఎక్కువ రాష్ట్ర కాంగ్రెసు సంఘాలు గల బీహారు ఒరిస్సా రాష్ట్రాలను ఉదాహరణగా వేర్కొన్నారు. దేశాన్ని భాషాప్రాతిపదికపై పునర్నిర్మించాలని కోరుతూ 1916లో ఆంధ్రమహాసభ సమావేశం జాతీయ కాంగ్రెసుకు ఒక విజ్ఞప్తిని సమర్పించింది. కొండా వెంకటప్పయ్య, డాక్టరు పట్టాభి సీతారామయ్యలు "భారతరాష్ట్రాల పునర్విభజన" అనే పేరుతో ఒక పత్రాన్ని తయారుచేసి దేశమందంతటా పంచిపెట్టారు. నాయకుల ప్రయత్నాల ఫలితంగా 1918లో న్యాపతి సుబ్బారావు అధ్యక్షులు, కొండావెంకటప్పయ్య కార్యదర్శిగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఏర్పాటైంది. భారత రాజ్యాంగ సంస్కరణల విషయంలో వెలువడిన మాంటేగు ప్రకటన తెలుగు ప్రజలలో కొత్త ఆశలను రేపింది. రాజ్యాంగ సంస్కరణల ప్రతిపాదనల విషయమై చర్చించటానికి విజయవాడలో ఆంధ్ర మహాసభ సమావేశం జరిగింది. సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులందరూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణం ఆవశ్యకతను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ విషయంలో భారత రాజ్య కార్యదర్శికి ఆంధ్ర మహాసభ సమర్పింప తలపెట్టిన విజ్ఞాన పత్రాన్ని మద్రాసు ప్రభుత్వం అనుమతించలేదు. 27 మంది సభ్యులు ఒక ప్రతినిధి వర్గం మాంటేగును కలిసి మద్రాసు రాష్ట్రంలోని తెలుగు జిల్లాలను వేరుచేసి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పరచాల్సిందిగా కోరింది. 1919 సంస్కరణల చట్టం అమలు తరువాత సైమను కమీషను పర్యటన సందర్భంలో తెలుగు నాయకులు జాతీయ కాంగ్రెసు ఆదేశాలను మన్నించటం వల్ల ప్రభుత్వ ప్రయత్నాలలో ప్రత్యేక రాష్ట్ర ప్రశంస తలఎత్తలేదు. ఈలోపున ఆంధ్ర విశ్వవిద్యాలయ కేంద్ర కార్యాలయం స్థాపన విషయం ఆంధ్ర రాయలసీమ విభేదాలను మరింతగా బహిర్గతం చేసింది. 1935 సంస్కరణల చట్టం ప్రాతి పదికగా జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు విజయం పొంది మద్రాసు రాష్ట్రంలో రాజగోపాలాచారి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పరచింది. ఈనేపధ్యంలో ఆంధ్ర మహాసభ రజతోత్సవాలు విజయవాడలో జరిగాయి. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి రాయలసీమ ప్రజల అంగీకారం అవసరమన్న విషయాన్ని సర్కారు జిల్లాల నాయకులు గుర్తించారు. విజయవాడ ఆంధ్రమహాసభ రజతోత్సవాలకు ప్రముఖ రాయలసీమ కాంగ్రెసు నాయకుడు కడపకోటిరెడ్డి అధ్యక్షత వహించారు. సభలను ప్రారంభించిన హలాహర్వి సీతారాంరెడ్డి కూడా రాయలసీమ వారే. కోస్తా ఆంధ్ర జిల్లాల నాయకుల గురించి రాయలసీమ ప్రాంతం ప్రజలలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయటానికి తీసుకోదగ్గ చర్యల గురించి వారిరువురూ ప్రసంగించారు. రాజధాని స్థలం, మంత్రివర్గంలో కోస్తా, రాయలసీమ జిల్లాల ప్రాతినిధ్యపు దామాషా, నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో రక్షణలు అవసరం అన్న భావాలు వెల్లడించారు. రాయలసీమ నాయకులు వెలిబుచ్చిన అనుమానాలను తీర్చి వారికి సంతృప్తి కలిగే విధంగా రక్షణలు కల్పించుటకు కోస్తా ఆంధ్ర జిల్లాల నాయకులు తమ సంసిద్ధతను వ్యక్తం చేశారు. తమలో తమకుగల విభేదాలను అనుమానాలను తొలగించుకొని స్వరాష్ట్ర సాధనకు ఉద్యుక్తులు కావాలన్న ప్రగాఢ వాంఛ ప్రకటితమైంది.

41

3.8 రాయలసీమ మహాసభ

సైన్య సహాకారపద్ధతి ఒడంబడిక ఫలితంగా నిజాం నవాబు తన అధీనంలోని కర్నూలు, కడప, బళ్ళారి, అనంతపురం జిల్లాలను ఈస్టిండియా కంపెనీ ధారాదత్తం చేశారు. అప్పటినుండి ఈ జిల్లాలను దత్తమండలాలు (CEDED DISTRICTS) వ్యవహరిస్తున్నారు. ఈ జిల్లా మొట్ట ప్రాంతాలు

నీటిపారుదల సౌకర్యాలు కూడా చాలా తక్కువ తరచు కరువు కాటకాలకు గురౌతూ ఉండేది. 1938లో మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫామిన్‌కోడ్ రివిజన్ కమిటీ దత్తమండలాల అభివృద్ధి కొరకు సీడెడ్ డిస్ట్రిక్ట్సు ఎకనమిక్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటుచేయాలని సిఫారసు చేసింది. పర్యవసానంలో 1949 లో సీడెడ్ డిస్ట్రిక్ట్సు ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఏర్పాటైంది. 1947 లో మద్రాసు ప్రభుత్వం ఆరు నెలలపాటు అభివృద్ధి కమీషనరుగా నియమించిన పి.వి. సుబ్బారావు సీడెడ్ డిస్ట్రిక్ట్సు అనే ఇంగ్లీషు మాటకు బదులు రాయలసీమ అన్న తెలుగు పదం వాడమని సిఫారసు చేశారు. అందువల్ల మొదట్లో ఈ ప్రాంతాన్ని దత్త మండలాలుగాను, ప్రస్తుతం రాయసీమగాను వ్యవహరిస్తున్నారు.

1934 లో రాయసీమ ప్రాంతాల ప్రజల ప్రయోజనాల రక్షణకు రాయలసీమ మహాసభ ఏర్పాటైంది. ఆరంభంనుంచి ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి రాయలసీమ నాయకులు వ్యతిరేకులు. ఆంధ్ర ప్రాంతంలో వలె రాయలసీమ ప్రాంతంలో కూడా జిల్లా మహాసభలు జరిగాయి. సీడెడ్ డిస్ట్రిక్ట్సు యంగ్ మెన్స్ సోషల్ గాదరింగ్ మొదటి సారిగా 1907 లో సమావేశమై వార్షిక సమావేశాలు జరుపుతుండేది. ఆ తరువాత నుండి సామాజిక రాజకీయ ప్రయోజనాల సాధనకు సమావేశాలు జరుగుతుండేవి. దీనికి సంబంధించిన ఏడవ సమావేశం 1913 ఏప్రిల్ మాసంలో కర్నూలు జిల్లా మహానందిలో జరిగింది. దాదాపు 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. పి. కేశవపిళ్ళై ఈ సభలకు అధ్యక్షత వహించారు. ఈయన రాయలసీమలో స్థిరపడ్డ తమిళుడు. ఆయన ఆంధ్రోద్యమాన్ని సమర్థించాడుకాని ఆంధ్రరాష్ట్ర ఏర్పాటు ఆచరణీయమైందికాదన్నారు. ఆ మహాసభకు హాజరైన కొండా వెంకటప్పయ్య ఆంధ్రోద్యమ లక్ష్యాలను వివరించారు. బాపట్లలో జరిగిన మొదటి ఆంధ్ర మహాసభ విజయంపట్ల రాయలసీమ నాయకుల్లో అందునా ప్రధానంగా రాయలసీమలో శాశ్వత నివాసమేర్పరచుకొన్న తమిళులతో అసూయనురేకెత్తించింది. కేశవపిళ్ళై ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని వ్యతిరేకించారు. ఈయన ఆంధ్రరాష్ట్ర నిర్మాణ ప్రయత్నాలను బ్రాహ్మణ ఉద్యమంగా భావించారు. బ్రాహ్మణేతర, ఆంధ్రేతర రాయలసీమ నాయకులు కోస్తా జిల్లాల బ్రాహ్మణ నాయకత్వంపట్ల అనుమానాలు పెంచుకొన్నారు. ఈ పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్ర వ్యతిరేకులైన రాయలసీమ జిల్లాల నాయకులు ఎవ్వరూ ఆంధ్రమహాసభలకు హాజరై తమవాదాన్ని వినిపించలేదు. కోస్తా జిల్లాల నాయకుల పర్యటనల ఫలితంగా 1915 కర్నూలు జిల్లా మహాసభ, 1916 కడప జిల్లా మహాసభలు ఆంధ్రోద్యమాన్ని బలపరచాయి. కోస్తా, రాయలసీమ ప్రాంతాల కాంగ్రెసు నాయకుల మధ్య విభేదాలు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఏర్పడ్డాక క్రమంగా వృద్ధి చెందనారంభించాయి. 1924లో బెజవాడలో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశాలలో ఈ విభేదాలు బాగా బహిర్గతమయ్యాయి. అప్పటిదాకా రాయలసీమ కాంగ్రెసువారు ఎవ్వరూ అధ్యక్షులుకాలేదు. రాయలసీమ జిల్లాలకు చెందిన గాడిచర్ల హరిసర్వోత్తమరావును అధ్యక్షులుగా ఎన్నుకోవాలన్న తీర్మానం వీగిపోయింది. అసంతృప్తులైన రాయలసీమ కాంగ్రెసు నాయకులు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘంలో సంబంధంలేదని బహిరంగంగా చెప్పారు. తమకు ప్రత్యేక కాంగ్రెసు సంఘం కావాలన్నారు. గాడిచర్ల హరిసర్వోత్తమరావును కార్యదర్శిగా ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం ఎన్నుకోవటమేగాకుండా రాయలసీమ జిల్లాలను ఒక సుబాగా గుర్తిస్తూ ఆయనను సుబేదారుగా ఎంపిక చేశారు. కొన్ని రోజులకు సుబా కార్యాలయం రద్దు అయింది. రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక కాంగ్రెసు సంఘం ఉండాలన్నది కొత్తగా వచ్చిన డిమాండుకాదు. భాషా ప్రయుక్తంగా కాంగ్రెసు రాష్ట్రసంఘాల వ్యవస్థీకరణను ఎదిరిస్తూ 1918 లో మద్రాసు రాష్ట్ర కాంగ్రెసు మూడు విభాగాలుగా వ్యవస్థీకరించ ప్రతిపాదనలు వచ్చాయి. ఇలాంటి వన్ని రాయలసీమ నాయకులకు కోస్తా జిల్లాల నాయకులపట్లగల వ్యతిరేకతను ప్రతిబింబించాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు సందర్భంలో కోస్తారాయలసీమ విభేదాలు మరింతగా బహిర్గతమయ్యాయి. చివరకు రాయలసీమ జిల్లాలను ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలోకి తేలేదు. ఈ విభేదాలు 1931లో మరింతగా బహిర్గతమయ్యాయి.

BRAOU

మొదటి రౌండ్‌టేబిల్ కాన్ఫరెన్సు సందర్భంలో జరిగిన ఆంధ్రమహాసభ ప్రత్యేక సమావేశాలలో ఈ విభేదాలు పరాకాష్టకు చేరి రెండు తెలుగు రాష్ట్రాలు కావాలన్నదాకా వెళ్ళాయి. రౌండ్‌టేబిల్ సమావేశాలను వ్యతిరేకిస్తూ కాంగ్రెసు సహాయనిరాకరణ ఉద్యమం ప్రారంభించటంతో ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్య వాయిదా పడింది. 1928లో దత్తమండలాలకు రాయలసీమ నామకరణం జరిగింది. 1934లో రాయలసీమ మహాసభ అవతరించింది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణ ప్రయత్నాలను, ఆంధ్ర విశ్వవిద్యాలయ ఏర్పాటును వ్యతిరేకించినవారంతా మద్రాసులో రాయలసీమ మహాసభగా సమావేశమయ్యారు. రాయలసీమ జిల్లాలను ఆంధ్ర విశ్వవిద్యాలయ పరిధిలో చేర్చరాదన్నది ఒక లక్ష్యం. రాయలసీమ జిల్లాల విద్యావసరాలనిమిత్తం తిరుపతిలో శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏర్పడాలన్న కోరిక వ్యక్తమయింది. ఆంధ్ర రాష్ట్ర విషయమై ఈ మహాసభలో ఎలాంటి తీర్మానం చేయలేదు. 1935లో కర్నూలులో రెండవ రాయలసీమ మహాసభ జరిగింది. కాంగ్రెసువాదులు ఈ మహాసభలకు దూరంగా ఉన్నారు. ఇది రాయలసీమ ప్రజల భావాలకు ప్రతినిధికాదని కూడా కొందరు రాయలసీమ కాంగ్రెసు నాయకులు బహిరంగంగా ప్రకటించారు. 1937 తరువాత మళ్ళీ ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సమస్య ఎదురైనప్పుడు నాయకులు ఇరుప్రాంతాలమధ్య అవగాహన పెంపొందింప ప్రయత్నించారు. ఈ ప్రయత్నాల ఫలితమే శ్రీబాగ్ ఒడంబడిక.

3.8 శ్రీబాగ్ ఒడంబడిక

1937 చివరలో బెజవాడలో ఆంధ్ర మహాసభ రజతోత్సవాలు జరిగాయి. రాయలసీమ ప్రజల అనుమానాలను నివృత్తి చేయకుండా ఉండటం కోస్తాజిల్లాల నాయకుల తప్పగా అధ్యక్షులు కోటిరెడ్డి సభాప్రారంభకులు పెచ్.సీతారాం రెడ్డి పేర్కొన్నారు. ఈ రజతోత్సవాల సందర్భంలోనైనా ఇరు ప్రాంతాలవారు అవగాహనకు రావాలని వారు కోరారు. రాయలసీమ ప్రాంత వాసుల కోరికల పట్టికను తయారు చేశారు. రాయలసీమ ప్రాంతాలకు రక్షణలు కావాలన్న కోరిక వ్యక్తమయింది. ఈ మహాసభలో రాయలసీమ రక్షణలను చర్చించి తరువాత సమావేశానికి నివేదించటానికి ఒక కమిటీని మహాసభ నియమించింది. కలకత్తా కాంగ్రెసు మహాసభ మొదటిసారిగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన తీర్మానాన్ని అంగీకరించింది. బెజవాడ రజతోత్సవాల మహాసభలో నియమించిన కమిటీ 16 నవంబరు 1937న మద్రాసు నగరంలో కాశీనాధుని నాగేశ్వరరావు గృహం 'శ్రీబాగ్'లో సమావేశమైంది. ఈ కమిటీలో కడప కోటిరెడ్డి, టి.ఎన్. రామకృష్ణారెడ్డి, కొండావెంకటప్పయ్య, మహబూబ్ అలీ బేగ్, దేశిరాజు హన్మంతరావు, ఎం. పల్లంరాజు, పెచ్. సీతారామరెడ్డి, కల్లూరి సుబ్బారావు, దేశపాండే సుబ్బారావు, ఎన్. వరదాచారి, పప్పూరి రామాచారి, గాడిచర్ల హరిసర్వోత్తమరావు, సుబ్బరామిరెడ్డి, పట్టాభి సీతారామయ్య సభ్యులు. రాష్ట్ర రాజధాని, హైకోర్టు రెండూ వేర్వేరుర ప్రాంతాలలో ఏర్పాటు కావాలని ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ సి.ఆర్. రెడ్డి సూచించిన ప్రతిపాదనకు శ్రీబాగ్ ఒడంబడికలో స్థానం లభించింది. ఈ శ్రీబాగ్ ఒడంబడికయే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి ప్రాతిపదిక అయింది. ఈ ఒడంబడిక కుదిరాక మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని ఆంధ్ర సభ్యులు ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయటానికి అనువైన తీర్మానాన్ని ప్రవేశ పెట్టమని అప్పటి ముఖ్యమంత్రిని కోరారు. ఆదినుంచి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి విముఖులుగా ఉన్న ముఖ్యమంత్రి రాజగోపాలచారి మద్రాసు రాష్ట్రాన్ని ఆంధ్ర తమిళ, కేరళ, కర్నాటక రాష్ట్రాలుగా విడగొట్టాలన్న తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలన్న సమరణను కౌన్సిల్ తిరస్కరించింది. 1938లో ఈ తీర్మానాన్ని భారత ప్రభుత్వానికి నివేదించగా దేశంలో కొత్త రాష్ట్రాలు ఏర్పరచే ప్రసక్తిలేదని బ్రిటిష్ ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించింది. ఆంధ్ర మహాసభలో కాంగ్రెసువారే ఎక్కువగా ఉండటంవల్ల ప్రత్యేకంగా ఏకార్యక్రమం చేపట్టలేక పోయింది. రెండవ ప్రపంచయుద్ధం జరుగుతుండగా ఆంధ్ర మహాసభ సమావేశాలు 1941లో విశాఖ పట్టణంలో జరిగాయి.

BRAOU

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు సర్ విజయా సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌ను కలుసుకొని ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని చేపట్టవలసిందిగా విజ్ఞప్తి చేశారు. యుద్ధం ముగిసాక దేశంలో ఎన్నికలు జరిగాయి. తిరిగి కాంగ్రెసువారు అధికారంలోకి వచ్చారు. తరువాతకాలంలో ఆంధ్ర మహాసభ ఒక సంస్థగా తెర మరుగైపోయింది.

3.9 1945 తరువాత రాష్ట్రనిర్మాణ ప్రయత్నాలు

దేశానికి స్వాతంత్ర్యం రావటంలో తమ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర స్థాపనా కోరిక సఫలమవు తుందని చాలమంది నాయకులు భావించారు. 1946 ఎన్నికలకు ముందు విడుదలైన కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో దేశంలోని రాష్ట్రాలు భాషా ప్రాతిపదికగా పునర్విభజింపబడాలన్న ప్రస్తావన ఉంది. ఆంధ్రనాయకులు కొత్త రాజ్యాంగం ఏర్పాటుకు ముందే ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరచాల్సిందని ప్రధాని నెహ్రూకు ఉపప్రధాని సర్దార్ పటేల్‌కు విజ్ఞప్తి చేశారు. 1948 మార్చిలో ప్రధాని నెహ్రూ విశాఖపట్టణం సందర్శించినప్పుడు దేశంలో భాషా రాష్ట్రాల ఏర్పాటును పరిశీలించటానికి ఒక కమిటీని ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. 1948 జూన్ 17న భారతరాజ్యాంగ సభ అధ్యక్షుడు భాషా రాష్ట్రాల కమిటీని ఏర్పరచారు. అలహాబాదు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ధార్ ఈ సంఘానికి అధ్యక్షులు. డా. పన్నాలాల్, రాజ్యాంగ సభ సభ్యుడు జగత్ నారాయణలాల్ సభ్యులు. దీనినే ధార్ కమిషనుగా వ్యవహరిస్తున్నారు. ఈ కమిషను మద్రాసుకు వచ్చినప్పుడు ఆంధ్ర మహాసభ ప్రతినిధి వర్గం "విశాలాంధ్ర"ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసింది. రాయలసీమకు చెందిన 20 మంది శాసన సభ సభ్యులతో కలసి నీలం సంజీవరెడ్డి భాషా రాష్ట్రాల ఏర్పాటును వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. ఒక వేళ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేటట్లయితే రాయలసీమకు ప్రాంతానికి రాజ్యాంగ రక్షణలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు. రాయలసీమకు మహాసభ ప్రతినిధులు ధార్ కమీషనుకు సమర్పించిన మహజరులో భాషారాష్ట్రాల సూత్రాన్ని వ్యతిరేకించారు. ఒకవేళ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేసేట్లయితే మద్రాసు రాజధానిగా ప్రత్యేక రాయలసీమ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కమీషను కోరారు. 1948 చివరలో సమర్పించిన ధార్ కమిషన్ నివేదిక భాషా రాష్ట్రాల ఏర్పాటును వాయిదా వేయాలని సిఫారసు చేసింది. ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసులోని వర్గాల పోటీల వల్ల రాష్ట్ర నిర్మాణం విషయంలో ఏకీభావాన్ని ప్రదర్శించలేక పోయారు. 1949లో జయపూర్‌లో జరిగిన భారతజాతీయ కాంగ్రెసు సమావేశం రాష్ట్రాల సమస్య పరిశీలనకు డా. పట్టాభి, నెహ్రూ, పటేల్‌తో ఒక సంఘాన్ని నియమించింది. దీనికే జె.వి.పి కమిటీ అనిపేరు. మద్రాసు నగరంపై హక్కు వదులుకొనే షరతుపై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సత్వరం ఏర్పాటు చేయవచ్చని జెవిపి కమిటి సిఫారసు చేసింది. మద్రాసు నగరంపై హక్కులు వదులుకోవటం రాయలసీమ నాయకులకు ఇష్టం లేదు. అఖిల భారత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ జె.వి.పి. నివేదికను అంగీకరిస్తూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు చర్యలు ప్రారంభించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరింది. మద్రాసు ప్రభుత్వం వెంటనే ఒక విభజన సంఘాన్ని నియమించింది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం విషయంలో భారత ప్రభుత్వం, కాంగ్రెసు అనుసరించిన విధానాలపట్ల తెలుగు ప్రజలకు విరక్తి కలిగింది. ప్రజల మనోభావాలను గ్రహించగల్గినప్పటికీ ఆంధ్ర నాయకులు తమ సంకుచిత రాజకీయ క్రీడలను వదులుకో లేక పోయారు. 1951 ఆగస్టు 15వ తేదీన ప్రముఖ కాంగ్రెసు వాది స్వామీ సీతారాంగాంధీజీ సత్యాగ్రహ సూత్రాన్ని అనుసరిస్తూ ఆమరణ నిరాహారదీక్ష వహించారు. 35 రోజులు దీక్ష కొనసాగింది. ప్రభుత్వాన్ని బలవంత పెట్టడానికి రాజ్యాంగేతర పద్ధతులు అవలంభించటంపట్ల ప్రధాని నెహ్రూ వ్యతిరేకతను ప్రకటించారు. సీతారాం దీక్ష ఫలితంగా కాంగ్రెసు పట్ల ప్రజల మనస్సు విరిగిపోయింది. 1952 సార్వత్రిక ఎన్నికల్లో 140 స్థానాల్లో కేవలం 43 స్థానాలను మాత్రమే కాంగ్రెసు గెలుసుకోగల్గింది. కాంగ్రెసుకు చెందిన మంత్రులందరినీ ప్రజలు ఓడించారు.

BRAOU

3.10 ఆంధ్రరాష్ట్రం

దేశంలో మొదటిసారిగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెసు విజయం పొంది చాలామంది నాయకులు కాంగ్రెసును వదలి వేరే పార్టీ పెట్టారు. ఆంధ్ర ప్రాంత నాయకుల్లో ప్రకాశం, రంగా ప్రత్యేకపార్టీలు పెట్టుకొన్నారు. మంత్రులందరూ ఓడిపోయారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో మంత్రివర్గం స్వంతంగా ఏర్పరచే మెజారిటీ కాంగ్రెసుకు రాలేదు. తమిళ ప్రాంతపు కొన్ని పార్టీల సహాయంతో కాంగ్రెసు మంత్రి వర్గాన్ని ఏర్పరచింది. కమ్యూనిస్టులు, కొత్తగా అవతరించిన కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ మరికొన్ని పార్టీలు కలిసి యునైటెడ్ డెమోక్రాటిక్ ఫ్రంట్‌గా ఏర్పడి ప్రకాశంను నాయకుడుగా ఎన్నుకొన్నారు. కొత్తగా రాజగోపాలాచారి మద్రాసు ముఖ్యమంత్రి అయ్యాక కృష్ణా జలాలను పెన్నానదికి తరలించి తమిళనాడుకు ప్రయోజనం చేకూర్చగల కృష్ణా - పెన్నారు నీటి పారుదల ప్రాజెక్టును ప్రతిపాదించటంతో తెలుగు ప్రజలు అసంతృప్తి ద్విగుణీకృతం అయి ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం వెలిసింది. ఈ ప్రాజెక్టు ప్రతిపాదనను పరిశీలించిన భోస్లాకమిటీ ఆరూపంలో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టరాదని సిఫారసు చేసింది. ఇందుకు ప్రత్యామ్నాయంగా కృష్ణా నదిపై నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని సూచించింది.

ఈనేపథ్యంలో గాంధీజీ అనుచరుడు పొట్టి శ్రీరాములు అక్టోబరు 19 1952 న మద్రాసు నగరంలో ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించారు. ఆయన దీక్ష 50 రోజులు కొనసాగిన పిదప అందరూ ఆమోదిస్తే మద్రాసు నగరం లేకుండా ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం సాధ్యమౌతుందని ప్రధాని నెహ్రూ ప్రకటించారు. అందుకు పొట్టి శ్రీరాములు అంగీకరించక తన నిరాహారదీక్షను కొనసాగించి డిశెంబరు 15న మరణించారు. ఆయన ఆత్మాహుతితో ఆంధ్ర ప్రజల ఉద్రేకాలకు అడ్డుకట్ట లేకుండా పోయింది. మద్రాసు నగరం మినహా నిర్వివాద ప్రాంతాలతో కలిపి ఆంధ్రరాష్ట్రం ఏర్పరచ భారత ప్రభుత్వం నిశ్చయించిందని ప్రధాని నెహ్రూ ప్రకటించారు. పాలన, ఆర్థిక వ్యవహారాలను పరిశీలించి విభజన చేసే విషయంలో తగు సిఫారసులు చేయటానికి న్యాయమూర్తి కైలాసనాథ్ వాంచూను ప్రత్యేకాధికారిగా భారత ప్రభుత్వం నియమించింది. వాంచూ సమర్పించిన నివేదిక ప్రాతిపదిక నెహ్రూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణ విషయాన్ని 1953 మార్చి 25వ తేదీన ప్రకటించారు. బళ్ళారి పట్టణం, బళ్ళారి భవితవ్యం తేల్చటానికి హైద్రాబాదు హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీ శంకర మిశ్రాను నియమించగా వాటిని మైసూరు రాష్ట్రంలో చేర్చాలని సిఫారసు చేశారు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణ ప్రకటనలతో రాయలసీమ శాసన సభ్యులు రాజధాని విషయమై శ్రీబాగ్ ఒడంబడిక షరతులను పాటించాలని పట్టుపట్టారు. మద్రాసు రాష్ట్ర శాసనసభలోని తెలుగు ప్రాంతాల శాసనసభ్యులు టంగుటూరి ప్రకాశం అధ్యక్షతన అధికారికంగా సమావేశమై కర్నూలును తాత్కాలిక రాష్ట్ర రాజధానిగా చేయనిర్ణయించారు. 1953 అక్టోబరు 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రాన్ని ప్రధాని నెహ్రూ ప్రారంభం చేశారు.

3.11 నిజాం రాష్ట్ర ఆంధ్రోద్యమం

చారిత్రక కారణాల వల్ల నైజాం నవాబు పాలనలో మిగిలిపోయిన తెలుగు ప్రజలు మొదటి ప్రపంచ యుద్ధ పరిసమాప్తి నాటికి తమ భాషను, సంస్కృతిని మరచిపోయిన స్థితిలో ఉన్నారు. ఆనాటి సంస్థాన రాజభాష ఉర్దూకు అన్ని రకాలైన ప్రోత్సాహకాలు ఉండేవి. తెలుగు భాష సంస్కృతులకు ఎలాంటి రాజాదరణ లేదు. ప్రజల రాజకీయ, సామాజిక, ఆర్థిక జీవనం నికృష్ట దశలో ఉండేది. ప్రజలకు ఎలాంటి హక్కులు ఉండేవికావు, చివరకు ప్రయివేటు పాఠశాలలు నిర్వహించుకోవాలన్నా

BRAOU

ప్రభుత్వానుమతి అవసరమయ్యేది. తక్కిన భారత దేశంలో సంభవిస్తున్న నూతన పరిణామాలు హైద్రాబాదు రాష్ట్ర ప్రజలను కూడా ప్రభావితం చేశాయి. మద్రాసు రాష్ట్రంలో తమిళుల ఆధిక్యతా ప్రభావాలకు ప్రతిస్పందనగా తెలుగు భాష మాట్లాడేవారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరారు. అందుకు ఆంధ్రోద్యమాన్ని తలపెట్టారు. తెలుగు భాష, సంస్కృతులను పునరుజ్జీవింపచేసే ప్రయత్నంలో భాగంగా తెలంగాణా ప్రాంతంలో ఆంధ్రోద్యమం ప్రారంభమైంది. రాష్ట్ర రాజధాని హైద్రాబాదు నగరంలోనే తెలుగు భాషకు సరియైన ఆదరణ లేకుండెడిది. 1921 నవంబరు నెలలో జరిగిన సాంఘిక సంస్కరణ సభలో తెలుగు వక్త పట్ల సభ్యులు చేసిన అవహేళనకు ప్రతిస్పందనగా ఆంధ్ర జనసంఘం ఏర్పాటైంది. అప్పటికీ మద్రాసు రాష్ట్ర ఆంధ్ర ప్రాంతంలో ఏర్పడ్డ ఆంధ్ర మహాసభతో దీనికి ఎలాంటి సంబంధం లేదన్న విషయాన్ని ప్రభుత్వ వర్గాలకు వివరించాల్సి వచ్చింది. సంఘం పేరును నిజాం రాష్ట్ర ఆంధ్ర జనసంఘంగా మార్చారు. నిజాం రాష్ట్ర తెలుగు ప్రజలలో సామాజిక ఆర్థిక సాంస్కృతిక పునరుజ్జీవనం దీని లక్ష్యమైంది. తెలంగాణా ప్రాంతంలో గల వివిధ సంఘాల కృషిని సమన్వయ పరచే లక్ష్యంతో దీనిని నిజాం రాష్ట్ర ఆంధ్రజన కేంద్ర సంఘంగా మార్చారు. 1930లో బోగిపేటలో జరిగిన సభలో ఇది ఆంధ్ర మహాసభగా రూపాంతరం చెందింది. ప్రభుత్వం ఆంధ్ర మహాసభ కార్యక్రమాలను ఆందోళనతో గమనించి సమావేశాలకు ప్రభుత్వానుమతిపొందాలని సమావేశపు చర్చనీయాంశాలు ముందుగానే ప్రభుత్వానికి తెలుపాలని హైద్రాబాదు నిజాం ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేసింది. ప్రభుత్వంతో ఘర్షణ పడకుండా నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభ తన కార్యకలాపాలను కొనసాగించింది. సత్వర ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ సాధన మద్రాసు రాష్ట్రపు ఆంధ్ర మహాసభ లక్ష్యంగా ఉండేది. అది రాజకీయ ఉద్యమంగా రూపం సంతరించుకొంది. తెలంగాణాలో ప్రారంభమైన నిజాం రాష్ట్ర ఆంధ్రమహాసభ గ్రంధాలయాలస్థాపన, సంఘసంస్కరణోద్యమం, సాంస్కృతిక పునరుజ్జీవంలాంటి కార్యక్రమాల ద్వారా తెలుగు భాషా సంస్కృతులను పెంపొందించి ప్రజలను చైతన్యవంతులుగా చేయటం లక్ష్యంగా పెట్టుకొంది. 1930 నుండి 1945 వరకు దాదాపు 14 ఆంధ్ర మహాసభ సమావేశాలు జరిగాయి. మొదటి అయిదు సమావేశాలలో రాజకీయ వ్యవహారాలు ప్రస్తావనకు రాలేదు. 1937లో నిజామాబాదులో జరిగిన ఆరవ ఆంధ్రమహాసభలో హైద్రాబాదు సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పరచాలన్న రాజకీయ తీర్మానాన్ని ఆమోదించారు. ఈ సమావేశం తరువాత సంస్థానంలోని ఇతర భాషా ప్రాంతాల వారితో కలసి హైద్రాబాదు రాష్ట్ర కాంగ్రెసును ఏర్పరచుకోవాలనుకొన్నారు. కాని ఏర్పడక ముందే ప్రభుత్వం దానిపై నిషేధం విధించింది. ఆంధ్రమహాసభ సమావేశాలలో ఏనాడూ మద్రాసురాష్ట్ర ఆంధ్రులతో కలసి విశాలాంధ్ర ఏర్పడాలన్న చర్చ జరగలేదు. సంస్థానంలో ప్రజాస్వామ్య వ్యవస్థల ఏర్పాటుకు మాత్రమే కృషి జరిగింది. నిజాంరాజు భారత యూనియన్‌లో చేరకుండా స్వతంత్రంగా మనుగడ సాగిస్తున్న నిర్ణయాన్ని తెలుగు వారు వ్యతిరేకించారు. కాంగ్రెసులోని ఒకవర్గం సత్యాగ్రహం ప్రారంభించగా మరొక వర్గం నిజాంరాష్ట్ర సరిహద్దులకు వెళ్ళి "సరిహద్దు శిబిరాలను" ఏర్పరచారు. ఎలాంటి జాతియోద్యమాన్ని అయినా సంస్థాన ప్రభుత్వం అణచివేస్తుందని తెలుసుకొన్న కాంగ్రెసు నాయకులు ఒకవైపు సత్యాగ్రహంచేసి అరెస్టు కావటం మరొకవైపు సంస్థానపు వెలుపల ప్రజల సహకారంతో సంస్థాన విమోచనోద్యమాన్ని చేపట్టారు. ఆంధ్రమహాసభలో వామపక్ష భావాలుగలవారు చిలిపోయి స్థానిక జాగీర్దారి, జమిందారీ, పెత్తందారీ, వర్గాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని చేపట్టారు. దీనినే కమ్యూనిస్టుల తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంగా వ్యవహరిస్తున్నారు. కమ్యూనిస్టులపై ప్రభుత్వం నిషేధం విధించగా పోరుగున గల మద్రాసు రాష్ట్ర ఆంధ్ర ప్రాంతపు కమ్యూనిస్టుల సహకారంతో రైతాంగ సాయుధ పోరాటం సాగింది. భారత స్వాతంత్ర్యంతో నిజాంరాజు భారతయూనియన్‌లో చేరక, భారత ప్రభుత్వంతో యధా తదపు ఒడంబడిక చేసుకొన్నాడు. చివరకు 1948 సెప్టెంబరులో నిజాం సంస్థానంపై యూనియన్ ప్రభుత్వం జరిపిన పోలీసు చర్య ఫలితంగా హైద్రాబాదు సంస్థానం భారత యూనియన్‌లో చేరింది. భారత రిపబ్లిక్‌లో "బి" తరగతి ప్రతిపత్తి లభించింది.

46

3.12 విశాలాంధ్ర ఏర్పాటు ప్రయత్నాలు

తెలుగు భాష మాట్లాడే వారందరూ ఒకే పాలన కిందకు రావాలన్న ఆకాంక్ష ఆంధ్ర ప్రాంతపు ఆంధ్రోద్యమంలో అంతర్లీనంగా ఉంది. తెలంగాణా వారు నిజాం సంస్థానంలో అంతర్భాగం అయినందున తెలుగు వారందరూ ఒకే పాలన కిందకి రావటం ఆనాడు అసాధ్యమైన విషయం. అందుకు అవసరమైన ఉద్యమం ఏదీ రూపుదాల్చలేదు. తెలుగు ప్రజలు అందరూ ఒకే రాష్ట్ర పాలనలోకి రావాలన్న విషయాన్ని ఆంధ్రప్రాంత నాయకులే బహిరంగంగా కాంక్షించారు. అలాంటి ఆలోచనలు భావాలు తెలంగాణా తెలుగు నాయకుల్లో ఏర్పడలేదు. హైద్రాబాదు సంస్థాన విమోచనం తరువాత తెలుగు వారంతా ఒకే పాలన కిందకు రావాలన్న వాదనకు కొంత బలం చేకూరింది. కమ్యూనిస్టులు ఈ వాదాన్ని బాగా ప్రచారం చేశారు. ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు పుచ్చల పల్లి సుందరయ్య "విశాలాంధ్రలో ప్రజా రాజ్యం" అన్న పేరుతో ఒక పుస్తకం ప్రకటించారు. 1949 చివరలో అయ్యదేవర కాశేశ్వరావు విజయవాడలో విశాలాంధ్ర మహాసభను ఏర్పరచారు. క్రమేపి విశాలాంధ్ర నినాదం తెలంగాణా ప్రాంతపు ప్రజల్లోకి పాకిపోయింది. అప్పట్లో భారత గవర్నరు జనరల్‌గా ఉన్న రాజగోపాలచారి హైద్రాబాదు రాష్ట్రం బహుళ భాషా రాష్ట్రంగా కొనసాగలన్న ఆకాంక్ష వెలిబుచ్చారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘం అనతి కాలంలోనే హైద్రాబాదు రాజధానిగా విశాలాంధ్ర ఏర్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేసింది. విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణానికి ఆంధ్ర ప్రాంతాల వారిలో ప్రకటితమైన ఉత్సాహం తెలంగాణా ప్రజల్లో ఎన్నడూ ప్రదర్శితం కాలేదు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఆందోళన జరుగుతున్ననప్పుడుకాని, పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి సందర్భంలోగాని తెలంగాణాలోని తెలుగు ప్రజలు ఏవిధంగాను స్పందించలేదు.

BRAOU

దేశంలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు కేంద్రప్రభుత్వం ఫజల్ ఆలీ కమీషన్‌ను నియమించాక విశాలాంధ్ర రాష్ట్ర ప్రతిపాదనకు మంచి ప్రోత్సాహం లభించింది. తెలంగాణా కాంగ్రెసు నాయకులలో ఒక వర్గం విశాలాంధ్రను సమర్థించగా మరొక వర్గం ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని కోరింది. ఆరంభంలో విశాలాంధ్ర వాదులైన కొంతమంది తెలంగాణా కాంగ్రెసు నాయకులు ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నిర్మాణాన్ని ప్రతిపాదించారు. హైద్రాబాదు రాష్ట్రాన్ని తెలుగు, కన్నడ, మరాఠీ ప్రాంతాలుగా విడగొట్టాలన్న విషయంలో ప్రజలలోను, నాయకులలోను ఏకాభిప్రాయం వ్యక్తమయిందికాని తెలంగాణా ప్రాంతం ఆంధ్రరాష్ట్రంతో కలిసి విశాలాంధ్ర ఏర్పడే విషయంలో భిన్నస్వరాలు వ్యక్తమయ్యాయి. ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల నాయకులు విశాలాంధ్ర ఏర్పాటుకు సుముఖులు. తెలంగాణా నాయకులలోనే భేదాభిప్రాయాలు పొడసూపాయి. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం హైద్రాబాదు రాష్ట్ర విచ్ఛిత్తిని సమర్థించింది. కన్నడ మరాఠీ ప్రాంతాలు పొరుగు రాష్ట్రాలలో చేర్చడాన్ని కూడా సిఫారసు చేసింది. కాని తెలంగాణా విషయంలో మంచి చెడ్డలను క్షుణ్ణంగా పరిశీలించి విశ్లేషించింది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల ప్రజల ప్రయోజనాల దృష్టిలో తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా కొంతకాలం సాగనివ్వాలని సిఫారసు చేసింది. 1962 సార్వత్రిక ఎన్నికల తరువాత తెలంగాణా శాసన సభ్యులలో మూడింట రెండు వంతుల మంది అంగీకరిస్తే తెలంగాణా ఆంధ్ర రాష్ట్రాలను విశాలాంధ్రగా సమైక్యం చేయవచ్చునని సూచించింది. పర్యవసానంలో విశాలాంధ్ర సమర్థించేవారు, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని సమర్థించేవారు తమ ఆందోళనలను తీవ్రతరం చేశారు. హైద్రాబాదు రాష్ట్ర శాసనసభలో చర్చలో పాల్గొన్న 147 మంది తెలంగాణా శాసనసభ్యులలో 103 మంది విశాలాంధ్రను సమర్థించారు. ఆంధ్రరాష్ట్ర శాసనసభలోని సభ్యులందరూ విశాలాంధ్ర కావాలన్నారు.

3.13 పెద్ద మనుష్యుల ఒప్పందం

రాష్ట్రాల పునర్వీభజన విషయంలో దేశమందంతటా విస్తృతంగా చర్చలు జరిగాయి. 1955 అక్టోబరు 22 న న్యూఢిల్లీలో జరిగిన ముఖ్య మంత్రుల సమావేశంలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి హైద్రాబాదు రాష్ట్ర ముఖ్యమంత్రి విశాలాంధ్ర ఏర్పాటును ప్రతిపాదించారు. రాష్ట్రాల పునర్వీభజన సంఘం సూచించినట్లుగా విశాలాంధ్ర ఏర్పాటుకు 1962 దాకా వేచి ఉండాల్సిన అవసరం లేదని కూడా వారు అన్నారు. అదే సంవత్సరం నవంబరు నెలలో కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నెహ్రూ, అజాద్, పంత్ ధేబరు కమిటీని ఏర్పరచి పునర్వీభజన సమస్యను నివేదించింది. కేంద్ర నాయకులు హైద్రాబాదు వచ్చి చర్చలు జరిపారు. కేంద్ర నాయకుల పర్యటనల ద్వారా ప్రజాభి ప్రాయాన్ని గమనించిన ప్రధాని నెహ్రూ రాష్ట్రవిచ్ఛిత్తిని అంగీకరించారు. విశాలాంధ్ర విషయంలో కేంద్రనాయకులు ఒక అంగీకారానికి రాలేక పోయారు. కేంద్ర హోంమంత్రి గోవింద వల్లభ్ పంత్ అభిప్రాయం మేరకు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల నాయకులు సమావేశమై సమైక్య తెలుగు రాష్ట్రం ఏర్పడటానికిగల అడ్డంకులను చర్చించారు. తెలంగాణా నాయకులు తమ ప్రాంత ప్రయోజనాల నిమిత్తం రక్షణలు కావాలన్నారు. ప్రాంతీయ సంఘం కూడా ఉండాలన్నారు. ఆనాటి హైద్రాబాదు రాష్ట్ర ముఖ్యమంత్రి బూరుగుల రామక్రిష్ణారావు విశాలాంధ్ర ఏర్పాటు నిర్ణయానికి కేంద్ర కాంగ్రెసు నాయకులను ప్రధానంగా ప్రధాన మంత్రి నెహ్రూను ప్రభావ పరచారు. నాయకులలో వ్యక్తమైన విభేదాలను అంతం చేయటానికి తెలంగాణా నాయకులను ఢిల్లీ పిలిపించి సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారంతా కాంగ్రెసువారే. కాంగ్రేసేతర నాయకులను ఎవ్వరినీ ఆహ్వానించలేదు. చర్చల ఫలితంగా తెలంగాణా ప్రాంతానికి కొన్ని రక్షణలు కల్పిస్తూ విశాలాంధ్ర ఏర్పాటును అంగీకరించారు. వీరు అంగీకరించి సంతకం చేసిన ఒప్పందాన్ని పెద్ద మనుష్యుల ఒప్పందంగా వ్యవహరిస్తున్నాం. ఈ ఒప్పందంపై సంతకాలు జరగగానే విశాలాంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. చట్టంలో రాష్ట్రంపేరును ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు.

BRAOU

పెద్ద మనుష్యుల ఒప్పందం ప్రకారం రాష్ట్ర పరిపాలనావ్యయాన్ని రెండు ప్రాంతాల నిష్పత్తిలో కేటాయించాలి. ప్రస్తుత తెలంగాణా ప్రాంతంలో విద్యార్థులకు గల విద్యాసౌకర్యాలను రక్షణలను కొన సాగించాలి. ఇకముందు ఉద్యోగాల భర్తీ ఆయాప్రాంతాలకి జనాభా నిష్పత్తిలో జరగాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఉర్దూభాషకు గల స్థాయిని అయిదు సంవత్సరాలపాటు కొనసాగించాలి. తెలంగాణా ప్రాంతం లోని సేద్యపు భూముల విక్రయం తెలంగాణా ప్రాంతీయ సంఘం అధీనంలోనే ఉండాలి. మంత్రి వర్గంలో 40 శాతం సంఖ్య తెలంగాణా వారికి ఇవ్వాలి. తెలంగాణా మంత్రులలో ఒకరు తప్పక ముస్లిం మతానికి చెందిన వాడై ఉండాలి. శాసనసభలోని తెలంగాణా సభ్యులు నిర్ణయించిన మేరకు తెలంగాణాలో మద్యనిషేధం అమలు జరగాలి. ముఖ్యమంత్రి ఆంధ్రప్రాంతంవాడైతే ఉప ముఖ్యమంత్రి తెలంగాణమునుండి ఉండాలి. అలాగే ముఖ్యమంత్రి తెలంగాణమునుండి అయితే ఉప ముఖ్యమంత్రి ఆంధ్రప్రాంతం నుండి ఉండాలి. దిగువ పేర్కొన్న ప్రభుత్వశాఖలలో రెంటిని తెలంగాణా మంత్రులకు కేటాయించాలి. (A) హోంశాఖ, (B) ఆర్థిక శాఖ (C) రెవిన్యూశాఖ, (D) ప్రణాళికలు, అభివృద్ధి వ్యవహారాలు. (E) వాణిజ్యం పరిశ్రమలశాఖ.

ఈ పెద్దమనుష్యుల ఒప్పందం రాష్ట్రంలో రాజకీయ వ్యవహారాల నిర్వహణకు ప్రాతిపదిక అయింది. కొత్త మంత్రివర్గ నిర్మాణం జరిగినప్పుడల్లా ప్రతి ముఖ్యమంత్రి పెద్ద మనుష్యుల ఒప్పందాన్ని పాటించాల్సిన రాజకీయ ఆవశ్యకత రూపొందింది. కొత్త మంత్రివర్గం ఏర్పడినప్పుడల్లా ముఖ్యమంత్రి ఒప్పందాన్ని పాటించాడా లేదా అన్న విషయం విమర్శకుల దృష్టిని ఆకర్షిస్తున్నది.

3.14 ముగింపు

చారిత్రక కారణాలవల్ల వేర్వేరు రాజకీయ వ్యవస్థలుగా వ్యవస్థీకృతమైన తెలుగు భాష మాట్లాడే వారు రాజకీయ ఉద్యమాలతోను పాటి శ్రీరాములు ఆత్మాహుతితోను, నాయకుల మధ్య అవగాహనల ఫలితంగా నవంబరు, 1956 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా సమైక్యమయ్యారు. సమైక్యతకు జరిగిన కృషి ఒడుదుడుకులతో అనుమానాలతో సాగింది. ఆరంభంలో భాషా రాష్ట్రాల ప్రాతిపదికను అంగీకరించిన కాంగ్రెసు స్వాతంత్ర్యం వచ్చాక పునఃపరిశీలనం చేసింది. ఊగిసలాటల మధ్య భారత ప్రభుత్వం భాషా ప్రాతిపదికగా కాకపోయినా రాష్ట్రాలను పునర్విభజించాల్సివచ్చింది. అందుకు చాలా దూరం ప్రయాణించాల్సి వచ్చింది. చివరకు దక్షిణ భారతాన రాష్ట్రాల పునర్విభజనకు భాషను ప్రాతిపదిక చేయ తప్పలేదు. ఆంధ్రరాష్ట్రం కావాలని కోరిన వారికి కోరినంత త్వరగా రాష్ట్రం ఏర్పడలేదు. విశాలాంధ్ర వద్దని వాదించిన కొంతమంది తెలంగాణా కాంగ్రెసు నాయకుల వాదం చివరకంటూ నిలవలేక పోయింది. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ జరిగి తీరింది. మూడు చెరగులైన తెలుగు వారిని ఒక్క ముడితో భారతప్రభుత్వం ఒక్కటిగా కట్టిపడవేసింది.

– డా. ఎన్. బుచ్చయ్య.

3.15 చదువదగిన పుస్తకాలు

1. Narayan Rao K.V. : Emergence of Andhra Pradesh
2. సత్యనారాయణరావు ఎం. : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు
3. విశాలాంధ్ర పబ్లికేషన్ : ఆంధ్రప్రదేశ్ దర్శిని
4. మాడపాటి హన్మంతరావు : తెలంగాణా ఆంధ్రోద్యమం
5. పుచ్చల పల్లి సుందరయ్య : విశాలాంధ్రలో ప్రజారాజ్యం

BRAOU

3.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

ఈ కింది వానికి వ్యాసరూపంలో సమాధానాలు వ్రాయండి.

1. ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి జరిగిన కృషిని వివరించండి.
2. ఆంధ్రప్రాంతపు ఆంధ్రోద్యమం తెలంగాణా ప్రాంతపు ఆంధ్రోద్యమాన్ని సరిపోల్చండి.
3. ఆంధ్రప్రదేశ్ అవతరణకు దారితీసిన పరిస్థితుల విశ్లేషించండి.
4. నాయకుల మధ్య విభేదాలే ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం ఆలస్యం కావడానికి ప్రధాన కారణం విశ్లేషించండి.

కింది వానికి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.

1. శ్రీబాగ్ ఒడంబడిక
2. పెద్దమనుష్యుల ఒప్పందం
3. నిజాంరాష్ట్ర ఆంధ్రజనకేంద్ర సంఘం.
4. హైద్రాబాదు రాష్ట్ర విచ్ఛిత్తి.

BRAOU

ఖండం - II : నిర్మితులు

BRAOU

భారత రాజ్యాంగం కేంద్రంలోను రాష్ట్రాలతోను ఒకే విధమైన వ్యవస్థలను నిర్దేశించటమేగాక రాష్ట్రాలన్నింటికి ఒకే విధమైన నిర్మితులను నిర్దేశించింది. నిర్మితులు రాష్ట్ర రాజకీయ ధోరణులను నిర్దేశిస్తాయి. ఈ ఖండంలో రాష్ట్రాలలోగల నిర్మితుల గురించిన చర్చ ప్రధానంగా ఉంది.

BRAOU

భాగం-4 : గవర్నరు

విషయక్రమం

4.1 లక్ష్యాలు

4.2 పరిచయం

4.3 నియామకం

4.4 పదవీకాలం

4.5 అర్హతలు

4.6.0 అధికారాలు

- 4.6.1. కార్యనిర్వహణాధికారాలు
- 4.6.2. ముఖ్యమంత్రి నియామకం
- 4.6.3. మంత్రిమండలి నియామకం
- 4.6.4. రాష్ట్ర ఉన్నతోద్యోగుల నియామకం
- 4.6.5. శాసన సంబంధ అధికారాలు
- 4.6.6. అర్ధికాధికారాలు
- 4.6.7. న్యాయసంబంధ అధికారాలు
- 4.6.8. విచక్షణాధికారాలు

4.7.0 గవర్నర్ల వ్యవస్థ - విశ్లేషణ

- 4.7.1. గవర్నర్ల నియామక విధానం
- 4.7.2. గవర్నర్ల తొలగింపు
- 4.7.3. గవర్నర్ల బదిలీ
- 4.7.4. గవర్నర్ల చర్యలు

4.8 గవర్నర్ల వ్యవస్థపై విమర్శలు

4.9.0 గవర్నర్ల వ్యవస్థ - వివిధ కమీషన్ల సిఫారసులు

- 4.9.1. భగవాన్ సహాయ కమిటీ సిఫారసులు
- 4.9.2. రాజమన్నార్ కమిటీ సిఫారసులు
- 4.9.3. పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసులు
- 4.9.4. జస్టిస్ సర్కారియా కమీషన్ సిఫారసులు

4.10 గవర్నర్ల వ్యవస్థ ప్రాముఖ్యత

4.11 సారాంశం

BRAOU

4.12 చదువదగిన పుస్తకాలు

4.13 నమూనా వీక్షా ప్రశ్నలు

4.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన మీరు

- రాష్ట్ర గవర్నర్ల నియామకాలు, బదిలీలు, తొలగింపులు,
- గవర్నర్ల అధికారాలు, విధులు,
- గవర్నర్ల వ్యవస్థ ఎందుకు వివాదాస్పదం అయింది,
- గవర్నర్ల వ్యవస్థ గురించి వివిధ కమీషన్ల సిఫారసులు,
- మొదలగు వాటికి సంబంధించిన అవగాహన ఏర్పరచుకొంటారు.

4.2 పరిచయం

భారత రాజ్యాంగం దేశంలో సమాఖ్య ప్రభుత్వాన్ని ఏర్పరచింది. దీనివల్ల భారతదేశంలో ఒక కేంద్రం లేదా జాతీయ లేదా సమాఖ్య ప్రభుత్వం మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. రాజ్యాంగం సమాఖ్య విధానాన్నేగాక పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని కూడా ఏర్పరచడం వల్ల కేంద్రంలో వలే రాష్ట్రాలలో కూడా ప్రభుత్వ వ్యవస్థ నిర్మాణం రూపొందించ బడింది. కేంద్రానికి రాష్ట్రపతి ఎట్టి రాజ్యాంగ అధిపతియో, రాష్ట్రానికి గవర్నరును అట్టి రాజ్యాంగ అధిపతిగా రాజ్యాంగం ఏర్పరచింది. రాజ్యాంగంలోని 153వ అధికరణం ప్రతి రాష్ట్రానిక ఒక గవర్నరు ఉండవచ్చని నిర్దేశిస్తున్నది. అయితే 1956లోని ఏడవ రాజ్యాంగ సవరణ ప్రకారం ఒకే వ్యక్తి రెండు లేదా అంతకు ఎక్కువ రాష్ట్రాలకు కూడా గవర్నరుగా నియమించే అవకాశం ఏర్పడింది. ఉదాః మణిపూర్ మరియు త్రిపుర, అస్సాం, మేఘాలయ మరియు నాగాలాండ్.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో గవర్నర్ కీలకమైన పాత్రను నిర్వహిస్తాడు. రాజ్యాంగం కేంద్రప్రభుత్వ కార్య నిర్వహణాధికారాలన్నింటినీ రాష్ట్రపతి ముందుంచినట్లే రాష్ట్ర ప్రభుత్వం కార్యనిర్వహణాధికారాలన్నింటిని 154(1) అధికరణం ప్రకారం రాష్ట్ర గవర్నర్ యందుంచింది. ఆ అధికారాలను స్వయంగా కానీ లేదా తనకు లోబడి ఉండే అధికారుల ద్వారాగానీ నిర్వహిస్తాడు.

4.3 నియామకం

గవర్నర్‌ను నియమించే విధానాన్ని గురించి రాజ్యాంగసభ సమగ్రంగా చర్చించింది. గవర్నర్ల నియామక అంశాన్ని చర్చించే సమయంలో రాజ్యాంగ సభ ముందున్న మూడు ప్రతిపాదనలు క్రింద నూచించబడ్డాయి.

1. వయోజన ఓటింగు ప్రాతిపదికగా రాష్ట్ర ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకోవడం
2. నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిలో ఏక ఓటు బదలాయింపు ద్వారా (Proportional representation by means of single transferable Vote) రాష్ట్ర శాసనసభ ఎన్నుకున్న నల్గురు అభ్యర్థుల ప్యానల్ నుంచి ఒకర్ని ఎంపిక చేసి రాష్ట్రపతిగా నియమించడం.
3. రాష్ట్రపతి నియమించడం

ఈ మూడింటిలో ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకునే పద్ధతిలో గవర్నర్లు, ముఖ్యమంత్రుల మధ్య ఘర్షణలు ఏర్పడే అవకాశము ఉందనే కారణంగా రాజ్యాంగసభ ఆపద్ధతిని తిరస్కరించింది. ఇక రెండవ పద్ధతిని అనుసరిస్తే ప్యానెల్‌లోని మొదటి అభ్యర్థిని నియమించక పోయినట్లయితే శాసనసభలో తీవ్రమైన ప్రతిఘటన ఏర్పడుతుందనే భావనతో ఆ పద్ధతిని కూడా రాజ్యాంగ సభ తిరస్కరించింది. చివరికి రాష్ట్రపతి గవర్నర్‌ను నియమించే ప్రస్తుత పద్ధతిని అనుసరించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

రాజ్యాంగ 155వ అధికరణంలో గవర్నరు నియామకం పద్ధతిని పొందుపరచింది. ఆ అధికరణం ప్రకారం "తన చేవ్రాలు (సంతకం.) అధికార ముద్రతో అధికార పత్రం జారీ చేయడం ద్వారా రాష్ట్రపతి గవర్నర్‌ను నియమిస్తాడు. (The Governor of State shall be appointed by President by warrent under his hand and Seal)". రాష్ట్రపతి రాజ్యాంగంలోని 74 (1) అధికరణం ప్రకారం కేంద్రమంత్రిమండలి సలహా ననుసరించి వ్యవహరిస్తాడు కాబట్టి గవర్నర్ నియామకం కేంద్ర మంత్రి మండలి సలహా ప్రకారమే జరుగుతుంది. అయితే వాస్తవంలో ప్రధానమంత్రి సలహా ప్రకారమే రాష్ట్రపతి గవర్నర్‌ను నియమించడం జరుగుతుంది.

గవర్నర్ల నియామక విషయంలో రెండు సాంప్రదాయాలు ఏర్పడ్డాయి. (1) రాష్ట్రముఖ్యమంత్రిని సంప్రదించడం (2) సంబంధిత రాష్ట్రానికి చెందని వ్యక్తిని నియమించడం. రాష్ట్ర ముఖ్యమంత్రులను సంప్రదించే సాంప్రదాయం 1950 నుంచి 1967 వరకు సజావుగానే కొనసాగింది. ఆ కాలంలో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే రాజకీయ పక్షం అధికారంలో ఉండడం వల్ల ఆ సంప్రదాయం కొనసాగిందనవచ్చు. 1967 తదుపరి అనేక రాష్ట్రాలలో కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఏర్పడడంతో ఆ సాంప్రదాయాన్ని వదిలేశారు. పశ్చిమ బెంగాల్‌లో ధర్మవీర, హర్యానాలో చక్రవర్తి, బీహార్‌లో నిత్యానంద కనుంగోలను ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రుల అభీష్టాలకు వ్యతిరేకంగా గవర్నర్లుగా నియమించడాన్ని ఇందుకు ఉదాహరణగా పేర్కొనవచ్చు. 1980లో ఉత్తరప్రదేశ్‌కు ఆరాష్ట్ర ముఖ్యమంత్రి బనార్సిదాస్ వ్యతిరేకించినప్పటికీ ఆ రాష్ట్ర గవర్నర్ బి.డి. తవసేను హర్యానాకు బదిలీచేసి సి.పి.ఎన్. సింగును ఆరాష్ట్ర గవర్నర్ గా నియమించారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావును సంప్రదించకుండానే రామ్‌లాల్‌ను గవర్నర్‌గా నియమించారు. అదే విధంగా జమ్ము- కాశ్మీర్ లో అప్పటి ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లాను సంప్రదించకుండానే జగ్‌మోహన్‌ను ఆరాష్ట్ర గవర్నర్‌గా నియమించారు. 1988 లో హర్యానా, కేరళ, కర్నాటక రాష్ట్రాల గవర్నర్లుగా పాచ్. ఎ. బరాయ్, రాందులారీ సిన్హా, పి. వెంకట సుబ్బయ్యలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రులను సంప్రదించకుండానే నియమించడం జరిగింది. 1988లో పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా ఉన్న నూరుల్ హసన్‌ను ఒరిస్సాకు మార్చి ఇంటిలిజెన్స్ మాజీ అధిపతి రాజేశ్వర్‌ను ఆరాష్ట్ర గవర్నర్‌గా నియమించి నప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలియజేయడం మాత్రమే జరిగింది. గవర్నర్లను నియమించే ముందు సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రదించాలనే సాంప్రదాయం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పడే గాక నేషనల్ ఫ్రంట్ అధికారంలో ఉన్నప్పుడు కూడా పాటించక పోవడం జరిగింది. తమ రాష్ట్రానికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం సూచించిన పేర్లలో కృష్ణకాంత్ పేరును రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు అంగీకరించడం జరిగింది.

గవర్నర్ల నియామకం విషయంలో ఏర్పడ్డ రెండో సాంప్రదాయం సంబంధిత రాష్ట్రాలకు చెందని వ్యక్తిని నియమించడం. ఈ సాంప్రదాయాన్ని దాదాపు పూర్తిగా అనుసరిస్తున్నారనే చెప్పవచ్చు. అయితే పాచ్. సి. ముఖర్జీ బెంగాల్ గవర్నర్‌గా నియామకం గావడం ఈ సాంప్రదాయానికి ఒక మినహాయింపు అవుతుంది. అదేవిధంగా మిస్ పద్మజానాయుడును బెంగాల్ గవర్నర్‌గా నియమించడంలో ఈ సాంప్రదాయాన్ని పూర్తిగా కాకపోయినా సగం ఉల్లంఘించడం జరిగింది. అయితే ముఖర్జీ బీహార్ నివాసి కావడం వల్ల, పద్మజానాయుడు తల్లి బెంగాలీ అయినప్పటికీ తండ్రి ఆంధ్రుడు కావడం వల్ల ఈ సాంప్రదాయాన్ని ఉల్లంఘించారని చెప్పడానికి అవకాశం లేదనవచ్చు. అప్పటి పశ్చిమ బెంగాల్

BRAOU

ముఖ్యమంత్రి బి.సి. రాయ్ తమ రాష్ట్ర గవర్నర్‌గా బెంగాలీని కాని వానిని నియమిస్తే తమ రాష్ట్ర ప్రజలు సంతోషంగా స్వీకరించరని ప్రధానమంత్రి నెహ్రూకు నచ్చచెప్పడం వల్లే ఈ విధంగా నియామకాలు జరిగాయి.

4.4 పదవీకాలం

సాధారణంగా గవర్నర్ పదవీకాలం 5 సంవత్సరాలు. రెండో పర్యాయం కూడా అతనినే పదవిలో కొనసాగించవచ్చు. పదవీకాలం ముగిసిన తరువాత కూడా తన వారసుడు పదవి చేపట్టేంత వరకు అతను పదవిలో కొనసాగవచ్చు. (156 (3) అధికరణం ప్రకారం) హర్యానా గవర్నర్‌గా పనిచేసిన బి. ఎన్. చక్రవర్తిని అతని పదవీకాలం ముగిసిన తర్వాత కూడా దాదాపు మూడు సంవత్సరాలు ఆయననే పదవిలో కొనసాగించడం జరిగింది. కర్నాటకలో ఎ.ఎన్. బెనర్జీని, తమిళనాడులో ఎస్. ఎల్. ఖురానా, హర్యానాలో ఎస్. ఎమ్. హెచ్. బర్నీలను కూడా పదవీకాలం పూర్తయిన తర్వాత కూడా పదవిలో కొనసాగించడం జరిగింది.

గవర్నర్ పదవీకాలం 5 సంవత్సరములు. అయినా రాష్ట్రపతి అభీష్టం ఉన్నంతకాలం పదవిలో కొనసాగుతాడు. భారత రాజ్యాంగ వ్యవస్థలో ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకొన్న ప్రతినిధులకు బాధ్యత వహించని వాడు గవర్నర్ ఒక్కడే అవుతాడు. భారత రాష్ట్రపతిని పార్లమెంట్ అభిశంసించవచ్చు. లోక్‌సభలో సాధారణ మెజారిటీతో అభిశంసించ వచ్చు. లోక్‌సభలో సాధారణ మెజారిటీని ఉపయోగించి ప్రధానమంత్రిని తొలగించవచ్చు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను పార్లమెంటు సిఫారసు ద్వారా రాష్ట్రపతి తొలగించవచ్చు. కాని గవర్నర్ శాసన నిర్మాణశాఖ, లేదా న్యాయశాఖల నుండి ఏర్పడే ముప్పులకు అతీతుడు. అంటే గవర్నరుపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించే అధికారం శాసన సభకులేదు. రాష్ట్రపతిని తొలగించడానికి రాజ్యాంగంలో కల్పించబడిన మహాభియోగ తీర్మానాన్ని పార్లమెంట్ ఆమోదించే విధానం రాష్ట్ర గవర్నర్‌కు వర్తించదు. 361 అధికరణం ప్రకారం అధికార హోదాలో తాను నిర్వర్తించిన విధులను గవర్నర్ ఏ న్యాయస్థానంలో సివిల్, క్రిమినల్ కేసులు నడపించడానికి వీల్లేదు. ఆయనకు వ్యతిరేకంగా అరెస్ట్ లేదా నిర్బంధంనకు సంబంధించిన ఉత్తర్వులు కూడా ఏ న్యాయస్థానం జారీ చేయరాదు. ఒక పర్యాయం నియమింప బడితే రాష్ట్రపతి అభీష్టాన్ని ఉపసంహరించినప్పుడే గవర్నర్ తొలగింప బడతాడు. అయితే ఎట్టి సందర్భాల్లో రాష్ట్రపతి తన అభీష్టాన్ని ఉపసంహరించుకోవచ్చు రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొనబడలేదు. 156 (1) అధికరణంలో "రాష్ట్రపతి అభీష్టమున్నంత వరకే గవర్నర్ పదవిలో కొనసాగుతాడు. (The Governor holds office during the pleasure of President)". అని మాత్రమే ఉంది. 1980 లో తమిళనాడు గవర్నర్ ప్రభుదాస్ పట్వారి, రాజస్థాన్ గవర్నర్ రఘుకుల తిలక్‌లు తమ పదవులనుండి తొలగించబడ్డారు. దీనితో గవర్నర్లను తొలగించే పద్ధతి ప్రారంభం అయిందని చెప్పవచ్చు. రాష్ట్రపతి తన అభీష్టాన్ని ఉపసంహరించుకోవడంవల్లే వారు తమ పదవులు కోల్పోవడం జరిగింది. 1982 లో పశ్చిమ బెంగాల్ గవర్నర్ టి. ఎన్. సింగ్‌ను తొలగించక పోయినప్పటికీ అతనికి రాజీనామా చేసేంత పరిస్థితి కల్పించ బడింది. నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే పదమూడు మంది గవర్నర్లను మూకుమ్మడిగా రాజీనామా చేయించి రికార్డు నెలకొల్పింది. హోంమంత్రి ఆ గవర్నర్లను రాజీనామా చేయమని కోరమని రాష్ట్రపతికి సలహా ఇవ్వడంతో రాష్ట్రపతి సలహా మేరకు ఆ పదమూడు మంది గవర్నర్లు తమ పదవులకు రాజీనామా చేసారు. ఈ విషయంలో గవర్నర్లను తొలగించడం జరుగక పోయినా పరోక్షంగా అటువంటి పరిస్థితే ఏర్పడిందనవచ్చు. 1991 లో బీహార్ గవర్నర్ మహమ్మద్ యూనస్ సలీం, 1994 లో గోవా గవర్నర్ భాను ప్రతాప్ సింగ్‌లు రాష్ట్రపతిచే తొలగించబడ్డారు.

గవర్నర్లను ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి బదిలీ చేసే విధానం రాజ్యాంగంలో ప్రత్యేకంగా పేర్కొనబడలేదు. అయినా ప్రభుత్వోద్యోగులను ఒకచోటినుండి మరో చోటుకు బదిలీ చేస్తున్నట్లుగా

BRAOU

గవర్నర్లను కూడా ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి బదిలీ చెయ్యడం జరుగుతుంది. ఒరిస్సా గవర్నర్ హరిచరణ్ సింగ్ బ్రార్‌ను, ఉత్తరప్రదేశ్ గవర్నర్ జి.డి. తపసేలను హర్యానాకు బదిలీచేసిన విషయాన్ని ఉదాహరణగా పేర్కొనవచ్చు. తర్వాతి కాలంలో ఒరిస్సా గవర్నర్ భగవత్ దయాల్ శర్మ మధ్యప్రదేశ్‌కు, హర్యానా గవర్నర్ జైశుక్‌లాల్ హాధీ పంజాబ్‌కు బదిలీ అయ్యారు. 1984లో జమ్ము-కాశ్మీరు గవర్నర్ బి.కె. నెహ్రూ గుజరాత్‌కు 1987లో పంజాబ్ గవర్నర్ ఎ.వి. శర్మ పశ్చిమ బెంగాల్‌ను బదిలీ అయ్యారు. గవర్నర్ నివేదిక లేకుండా తమిళనాడులో రాష్ట్రపతి పాలన ప్రవేశ పెట్టినందుకు తన నిరసనను తెలియజేయడంలో ఆ రాష్ట్ర గవర్నర్ సూర్జిత్ సింగ్ బర్నాలాను మరొక రాష్ట్రానికి బదిలీ చేయడంలో ఆ బదిలీని నిరసిస్తూ బర్నాలా రాజీనామా చేసాడు.

4.5 అర్హతలు

రాజ్యాంగంలోని 159 వ అధికరణంలో గవర్నర్‌గా నియమింప బడడానికి కావలసిన అర్హతలు పేర్కొన బడినాయి. దీని ప్రకారం గవర్నర్‌గా నియమింపబడే వ్యక్తి (1) భారత పౌరుడై ఉండాలి. (2) 35 సంవత్సరములు పైబడిన వయస్సు కలిగి ఉండాలి. (3) పార్లమెంటులో గాని లేదా రాష్ట్ర శాసన సభలలోగాని సభ్యుడై ఉండకూడదు. ఒకవేళ సభ్యుడై ఉంటే గవర్నర్‌గా పదవీప్రమాణం చెయ్యడంతోనే ఆ సభ్యత్వం రద్దవుతుంది. కె.కె. షా తమిళనాడు గవర్నర్‌గా, ఖండూబాయ్ దేశాయ్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌గా (114-1968) నియమించబడే నాటికి వారు పార్లమెంట్‌లో సభ్యులై ఉన్నారు. వారు గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టడంతో పార్లమెంటులోని వారి సభ్యత్వం రద్దయింది. (4) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములలో లాభదాయకమైన పదవిని నిర్వహిస్తూ ఉండరాదు.

గవర్నర్‌గా నియమింపబడే వ్యక్తి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో పదవీ స్వీకారం చేసి పదవిని చేపట్టవలసి ఉంటుంది.

BRAOU

గవర్నర్‌కు నెలకు రూ 11000 వేతనం లభిస్తుంది. దీనితో పాటుగా రాష్ట్ర రాజధానిలో ఉచిత అధికారనివాసం కూడా ఇవ్వబడుతుంది. అంతేకాక, 1987లో సవరించబడిన గవర్నర్స్ వేతనములు, అలవెన్సులు మరియు ప్రత్యేక సదుపాయ చట్టం, 1982 ప్రకారం ఇతర అలవెన్సులు మరియు ప్రత్యేక సదుపాయములు కూడా కల్పించబడుతాయి. పదవీకాలం మధ్యలో గవర్నర్ వేతనములను గాని, అలవెన్స్‌లనుగానీ తగ్గించుటకు వీలులేదు. (158 (3)-(4) అధికరణం).

4.6.0 అధికారాలు

రాష్ట్ర రాజ్యాంగ బద్ధ అధినేతగా గవర్నరు దాదాపు కేంద్రంలో రాష్ట్రపతి కలిగియుండు అధికారాలన్నింటినీ కల్గియుంటాడు. రాష్ట్ర గవర్నర్ అధికారాలను ప్రధానంగా ఐదు రకాలుగా విభజించవచ్చు. అవి (1) కార్యనిర్వహణాధికారాలు (2) శాసన సంబంధమైన అధికారాలు (3) ఆర్థికాధికారాలు (4) న్యాయసంబంధమైన అధికారాలు (5) ప్రత్యేక లేదా విచక్షణాధికారాలు.

4.6.1. కార్యనిర్వహణాధికారాలు

రాజ్యాంగ రీత్యా గవర్నర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యనిర్వహకుడు. రాజ్యాంగంలోని 166 అధికరణం ప్రకారం రాష్ట్ర కార్య నిర్వహణాధి కారమంతా గవర్నర్ ఆధీనంలోనే ఉంటుంది. ఈ అధికారాన్ని ఆయన స్వయంగా గానీ లేదా రాష్ట్ర ప్రభుత్వ అధికారుల ద్వారా గానీ వినియోగించవచ్చు. రాష్ట్ర కార్యనిర్వహణ అంతా గవర్నర్ పేరు మీదనే నిర్వహించబడుతుంది.

4.6.2. ముఖ్యమంత్రి నియామకం

గవర్నర్ కల్గియుండు రాజ్యాంగ బద్దమైన అధికారాలలో 164(1) అధికరణం ప్రకారం ముఖ్యమంత్రిని నియమించడం ప్రధానమైన దవుతుంది. శాసన సభకు సార్వత్రిక ఎన్నికలు జరిగిన వెంటనేగానీ లేదా ముఖ్యమంత్రి పదవికి మధ్యలో ఖాళీ ఏర్పడినప్పుడు గానీ గవర్నర్ ఈ అధికారాన్ని వినియోగిస్తాడు. సాధారణంగా శాసనసభలో అతిపెద్దదయిన రాజకీయ పార్టీ నాయకుడినే గవర్నర్ ముఖ్యమంత్రిగా నియమించడం జరుగుతుంది. ఒక్కొక్కప్పుడు పెద్దదైన రాజకీయ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేనప్పటికీ ఆరాజకీయ మరియు దానిని సమర్థిస్తున్న రాజకీయ పార్టీల కూటమి కలిసి ఎన్నుకున్న సమిష్టి నాయకుని ముఖ్యమంత్రిగా గవర్నర్ ఆహ్వానించవచ్చు. అయితే విధాన సభలో ఏ ఒక్క పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు గవర్నర్ విచక్షణాధికారాన్ని వినియోగించి ముఖ్యమంత్రిని నియమించే అధికారాన్ని కల్గి ఉంటాడు. ఈ విషయంలో రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి నేటివరకు వివిధ రాష్ట్రాల యందు ముఖ్యమంత్రుల నియామకం విషయంలో గవర్నర్లు అనుసరించిన విధానాలను విశ్లేషించినట్లయితే వారు అనుసరించిన పద్ధతులను రెండు రకాలుగా విభజింపవచ్చు. మొదటి పద్ధతిలో విధాన సభలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు సభలో అతిపెద్దదైన రాజకీయ పార్టీ నాయకుని మంత్రిమండలి ఏర్పరచమని గవర్నర్ ఆహ్వానించడం జరుగుతుంది. ఈ విధానం 1952లో మద్రాసు, పెప్సూ తిరువాన్కూర్-కొచ్చిన్ నందు, 1957 ఒరిస్సా నందు, 1967లో రాజస్థాన్ నందు అనుసరించ బడింది. 1967 లో బీహార్, పంజాబ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ సూత్రాన్ని అనుసరించే శాసన సభలో పెద్దదైన కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకుల్ని మంత్రిమండలి ఏర్పాటుకు ఆహ్వానించారు. కానీ ఆ నాయకులు ఆ గవర్నర్ల ఆహ్వానాన్ని తిరస్కరించడంతో ఇతర పార్టీల నాయకుల్ని మంత్రిమండలి ఏర్పాటుకు ఆహ్వానించడం జరిగింది. ఈ విధానం 1974లో పాండిచ్చేరి, 1982 లో హర్యానాల యందు కూడా అనుసరించబడింది.

రెండవ విధానంలో శాసనసభలో ఏపార్టికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ఎవరు దృఢమైన, స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచగలరో అనే విషయాన్ని గవర్నర్ మదింపు చేసుకోవల్సి ఉంటుంది. ఈ మదింపు చేయడంలో గవర్నర్ (ఎ) జాబితా పద్ధతినిగానీ లేదా (బి) పేరేడ్ లేదా రోల్ కాల్ పద్ధతిని కాని (సి) బుజువు చేసుకోవడంతో కూడిన జాబితా పద్ధతిని గాని ఉపయోగించడం జరుగుతుంది.

ముఖ్యమంత్రి పదవికి ఒక్కరి కంటే ఎక్కువమంది పోటీదారులున్నప్పుడు గవర్నర్ వారందర్ని తమ తమ మద్దతుదారుల జాబితాను సమర్పించ వలసిందని కోరే విధానం జాబితా లేదా పట్టిక పద్ధతి అనబడుతుంది. ఒక్కొక్కప్పుడు కొందరిపేర్లు ఒకటి కంటే ఎక్కువ జాబితాలలో ఉన్నప్పుడు సరియైనదో లేదో నిర్ధారించుకోవడానికి ఒకటి కంటే ఎక్కువ జాబితాలలో చేర్చబడిన సభ్యులను గవర్నర్ విచారించుతాడు. ఇట్లా నిర్ధారించుకొనే పద్ధతియే బుజువు చేసుకోవడంతో కూడిన జాబితా పద్ధతి అనబడుతుంది. 1967 లో ఉత్తర ప్రదేశ్ నందు విశ్వనాథ్‌దాస్, రాజస్థాన్‌లో హుకుంసింగ్, 1974లో నాగాలాండ్ నందు బి.కె. నెహ్రూ, 1978లో మహారాష్ట్ర నందు సాదిక్ అలీలు ఈ పద్ధతినే అనుసరించారు.

ఒక్కొక్కప్పుడు ముఖ్యమంత్రి పదవికి ఒకరికంటే ఎక్కువ మంది పోటీ దారులున్నప్పుడు తమ మద్దతుదారులను తన ఎదుట హాజరు పరచవలసిందని గవర్నర్ వారిని కోరవచ్చు. ఈ విధానంలో పోటీదారులు తమ మద్దతుదారులను బలపరీక్షకై గవర్నర్ ముందు వరసలో నిలుపడం ఉంటుంది. కనుక ఇది పేరేడ్ పద్ధతి అనబడుతుంది. తనకు సమర్పించిన జాబితాను బట్టి ఒక్కొక్క మద్దతుదారులను గవర్నర్ సరిచూసుకోవడం ఉంటుంది. కనుక ఇది రోల్ కాల్ పద్ధతి అని కూడా పిలువబడుతుంది. 1970 లో పంజాబ్ నందు గుర్నాంసింగ్‌ను అకాలీపార్టీ తొలగించినప్పుడు అకాలీదళ్ శాసనసభా పార్టీ నూతననేత ప్రకాశ్ సింగ్ బాదల్ తన మద్దతుదారులను గవర్నర్ డి. సి. పావటే ముందు హాజరు పరిచాడు. ఇదే విధానాన్ని మణిపూర్‌లో 1974 లో ధీరేంద్ర సింగ్ అనుసరించి తన

మద్దతు దారులను గవర్నర్ ఎల్. పి. సింగ్ ఎదుట హాజరు పరిచాడు. 1983 లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రామ్‌లాల్ ఎన్. టి. రామారావును ముఖ్యమంత్రి పదవినుంచి తొలగించినప్పుడు గవర్నర్ చర్యను నిరసిస్తూ ఆయన తన మద్దతుదారులను న్యూఢిల్లీకి తీసికొనివెళ్ళి రాష్ట్రపతి ఎదుట హాజరు పరిచాడు.

కొన్ని సందర్భాలలో ముఖ్యమంత్రిగా నియమించబడిన వ్యక్తిని ఒక నిర్దిష్టకాల వ్యవధిలో విధాన సభలో తన అధిక్యతను నిరూపించుకోవలసిందిగా గవర్నర్ కోరవచ్చు. 1979 లో అస్సాం గవర్నర్ ఎల్. పి. సింగ్ ముఖ్యమంత్రిగా జోగీందర్ సింగ్ హజారికాను నియమిస్తూ నిర్దిష్ట కాల పరిధిలో విధాన సభలో తన మెజారిటీని నిరూపించు కోవలసిందిగా కోరాడు. 1984లో కాశ్మీరు గవర్నర్ రాష్ట్రముఖ్యమంత్రిగా జి. యం. షాను నియమిస్తూ ఇదే విధానాన్ని అనుసరించాడు. 1984 లో నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇదే విధానాన్ని అనుసరించాడు.

4.6.3. మంత్రిమండలి నియామకం

మంత్రిమండలిలోని ఇతర సభ్యులను కూడా గవర్నరే నియమిస్తాడు. ఇతర మంత్రుల నియామకంలో గవర్నర్ ముఖ్యమంత్రి సలహాను పాటించడం జరుగుతుంది. ముఖ్యమంత్రి నియామకం విషయంలో కొన్ని సందర్భాలలో గవర్నర్ తన విచక్షణాధికారాన్ని వినియోగించవచ్చు. కానీ ఇతర మంత్రుల విషయంలో గవర్నర్ తప్పనిసరిగా ముఖ్యమంత్రి సలహాను పాటించవలసి ఉంటుంది. అదే విధంగా మంత్రిమండలిలోని ఏ మంత్రిని తొలగించాలన్నా గవర్నర్ ముఖ్యమంత్రి సలహానే పాటించాల్సి ఉంటుంది. మంత్రుల మధ్య శాఖల పంపిణీ గవర్నర్ పేరు మీదనే జరుగుతుంది. ఈ విషయంలో కూడా గవర్నర్ ముఖ్యమంత్రి సలహానే పాటించాల్సి ఉంటుంది.

4.6.4. రాష్ట్ర ఉన్నతోద్యోగుల నియామకం

ముఖ్యమంత్రి మరియు మంత్రిమండలిలోని ఇతర మంత్రులనేకాక రాష్ట్రానికి చెందిన కొందరు ఉన్నతోద్యోగులను కూడా రాష్ట్ర గవర్నరే నియమిస్తాడు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను, రాష్ట్ర అడ్వకేట్ జనరల్‌ను, ప్రభుత్వ వ్యాపార సంస్థల అధ్యక్షులను, విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్‌లను మొదలగు వారందరినీ గవర్నరే నియమిస్తాడు. ఈ నియామకాల విషయంలో గవర్నర్‌కు విచక్షణాధికారాలు ఉండవు. ముఖ్యమంత్రి సలహాప్రకారమే గవర్నర్ వ్యవహరించాల్సి ఉంటుంది. రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తుల నియామక విషయంలో గవర్నర్ రాష్ట్రపతికి కొన్ని పేర్లు సిఫారసు చేస్తాడు. రాష్ట్ర హైకోర్టును సంప్రదించి జిల్లా న్యాయమూర్తులను నియమిస్తాడు.

4.6.5. శాసన సంబంధ అధికారాలు

గవర్నరు రాష్ట్ర శాసనసభలో సభ్యుడు కాకపోయినా అంతర్భాగంగానే పరిగణించ బడతాడు. కనుకనే రాష్ట్ర గవర్నర్ శాసన నిర్మాణంలో ప్రత్యేక పాత్రను వహించగల్గుతున్నాడు. శాసన సంబంధమైన విషయాలలో గవర్నర్ అధికారాలు బహు విధంగా ఉంటాయి.

రాజ్యాంగంలోని 174 (1) అధికరణను అనుసరించి గవర్నర్ రాష్ట్ర శాసన సభను సమావేశ పరుస్తాడు. అయితే శాసన సభయొక్క ఒక సమావేశమునకు, మరొక సమావేశానికి మధ్య కాలవ్యవధి ఆరు నెలలకు మించి యుండరాదు. రాష్ట్ర శాసన సభను దీర్ఘకాలిక వాయిదా (ప్రోరోగ్ లేదా ఒక సమావేశం ముగిసిన పిమ్మట మరో సమావేశం ఏర్పాటు చేసేంత వరకు వాయిదా వెయ్యడం) వేయు మరియు రద్దు చేయు (దిగువ సభను మాత్రమే) అధికారం గవర్నర్‌కే ఉంటుంది. శాసనసభ రెండు

సభలలో కూడియుంటే అవసరమని భావించినప్పుడు గవర్నర్ ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు.

ప్రతి సార్వత్రిక ఎన్నికల తదుపరి నూతనంగా ఏర్పడు శాసనసభ ప్రథమ సమావేశంలో గవర్నర్ రాబోయే సంవత్సరాలలో తన ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్ని వివరిస్తూ ప్రారంభోపన్యాసాన్ని చేస్తాడు. అదే విధంగా అవసరమని భావించినప్పుడు గవర్నర్ శాసనసభకు సందేశాల్ని కూడా పంపవచ్చు. గవర్నర్ పంపిన సందేశాలను శాసన సభ వెంటనే చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది.

రాజ్యాంగంలోని 200 అధికరణం రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లులపై ఆమోదాన్ని తెలుపవలసిన అధికారాన్ని గవర్నర్‌కు కల్పిస్తుంది. గవర్నర్ అంగీకారం లేకుండా శాసనసభ ఆమోదించినప్పటికీ ఏ బిల్లు చట్టం కానేరదు. శాసనసభ ఆమోదించిన తదుపరి తనవద్దకు పంపిన బిల్లులపై గవర్నర్ తన అంగీకారాన్ని తెలుపవచ్చు. లేదా అంగీకారాన్ని తెలుపకుండా శాసనసభలే పునఃపరిశీలను పంపవచ్చు. (ఆర్థిక బిల్లులకు ఈ అంశం వర్తించదు) లేదా 201 అధికరణంను ఉపయోగించి రాష్ట్రపతి ఆమోదానికై రిజర్వుచేసుకోవచ్చు. కొన్ని సూచనలతో పునఃపరిశీలన నిమిత్తం శాసనసభకు తిప్పిపంపినప్పుడు శాసనసభ గవర్నర్ సూచనలను దృష్టిలో ఉంచుకొని ఆబిల్లును పునఃపరిశీలన చేయాల్సి వుంటుంది. పునఃపరిశీలనానంతరం శాసనసభ గవర్నర్ సూచనలను పరిగణనలోకి తీసుకుని బిల్లును సవరించిగాని లేదా మొదటి రూపంలోనేగాని పంపినప్పుడు గవర్నర్ తన ఆమోదాన్ని నిలిపివేయుటకు వీలులేదు. అయితే రాష్ట్రపతి ఆమోదానికై రిజర్వు చేయవచ్చు.

రాష్ట్ర శాసనసభ సమావేశంలో లేనప్పుడు అవసరమని భావిస్తే గవర్నర్ ఆర్డినెన్సులను (అత్యవసర శాసనాలు) జారీ చేయవచ్చు. వీటిని శాసనసభ ఆమోదించిన శాసనాలకున్న ప్రాధాన్యత ఉంటుంది. అయితే ఈ ఆర్డినెన్సులను శాసనసభ సమావేశమైన ఆరువారాల లోపల ఆమోదించాల్సి ఉంటుంది. లేనిచో అవి రద్దయి పోతాయి.

రెండు సభలున్న రాష్ట్రాలలో ఎగువసభ అయిన శాసన మండలి దాని మొత్తం సభ్యులలో 1/6 వంతుకు సరిపోను, విద్య, వైజ్ఞానిక, లలిత కళలు మరియు సాంఘిక సేవలలో నిష్ణాతులైన వారిని ఎంపిక చేసి నియమిస్తాడు. (171 అధికరణం) కొన్ని రాష్ట్రాలలో విధాన సభలో ఆంగ్లో ఇండియన్స్‌కు తగినంత ప్రాతినిధ్యం లేదని గవర్నర్ భావించినప్పుడు ఆ కమ్యూనిటీకి చెందిన ఒకర్ని ఆ సభకు నామినేట్ చేయవచ్చు. (172 అధికరణం)

4.6.6. ఆర్థికాధికారాలు

గవర్నర్ అనుమతి లేకుండా శాసన సభలో ఆర్థిక బిల్లును ప్రవేశపెట్టుటకు వీలులేదు. గవర్నర్ పేరునే ప్రతి సంవత్సరం వార్షిక బడ్జెట్ శాసన సభలో ప్రవేశపెట్టబడుతుంది. క్రొత్త పన్నులకు సంబంధించిన సిపారసులు కూడా గవర్నర్ అనుమతి లేకుండా శాసనసభలో ప్రవేశపెట్టబడ జాలవు. రాష్ట్ర అగంతుకనిధి గవర్నర్ ఆధీనంలోనే ఉంటుంది. ప్రతి సంవత్సరం అకౌంటెంట్ జనరల్ సమర్పించిన ఆర్థిక నివేదికను గవర్నర్ శాసనసభ ముందుంచుతాడు.

4.6.7. న్యాయ సంబంధమైన అధికారాలు

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తుల నియామకం విషయంలో రాష్ట్రపతి గవర్నర్‌ను కూడా సంప్రదిస్తాడు. జిల్లా న్యాయమూర్తుల నియామకం, పదోన్నతికి సంబంధించిన అన్ని అధికారాలు గవర్నర్‌వే అవుతాయి. రాష్ట్ర రాజ్యాంగనేతగా న్యాయస్థానాలు విధించిన శిక్షలను రద్దు చేయడానికి, తగ్గించడానికి, మార్చడానికి, తాత్కాలికంగా నిలుపుదల చేయడానికి గవర్నర్‌కు అధికారాలున్నాయి. కానీ అన్యాయాధి కారాలు రాష్ట్ర న్యాయశాఖ పరిధికి మాత్రమే పరిమితం అవుతాయి. అంతేగాక

SBRAOU

గవర్నర్ వినియోగించే న్యాయాధికారాలు రాష్ట్రపతి వినియోగించే న్యాయాధికారాలకు అనుగుణంగా వుండాల్సి ఉంటుంది.

4.6.8. విచక్షణాధి కారాలు

గవర్నర్‌కు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో వినియోగించుకోవడానికి కొన్ని విచక్షణాధికారాలు ఇవ్వబడినాయి. అవి: (ఎ) శాసనసభలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ముఖ్యమంత్రి ఎంపికకు గవర్నర్ విచక్షణాధికారాన్ని వినియోగించవచ్చు. అదే విధంగా శాసన సభలో మెజారిటీ కోల్పోయిన ముఖ్యమంత్రి రాష్ట్ర శాసనసభ రద్దుకు సిపారసు చేస్తే దానిని తిరస్కరించడంలో కూడా గవర్నర్ విచక్షణాధికారాన్ని కల్గిఉంటాడు.

(బి) రాష్ట్ర శాసన సభలు ఆమోదించిన బిల్లులు కేంద్ర ప్రభుత్వ చట్టాలతో గానీ, విధానాలతోగానీ ఘర్షణ పడే విధంగా ఉన్నప్పుడు గవర్నర్ ఆ బిల్లులకు ఆమోదం తెలుపకుండా రాష్ట్రపతి ఆమోదానికై రిజర్వు చేయడానికి ఆయనకు విచక్షణాధికారం ఇవ్వబడింది.

(సి) రాష్ట్రంలో రాజ్యాంగ ప్రతిష్ఠంబన ఏర్పడి రాష్ట్ర పరిపాలన సక్రమంగా కొనసాగలేని పరిస్థితి ఏర్పడినప్పుడు రాష్ట్రపతికి నివేదికను పంపడంలో గవర్నర్ తన విచక్షణను ఉపయోగించవచ్చు.

(డి) రాష్ట్రపతి ఒక రాష్ట్ర గవర్నర్‌ను పొరుగున ఉన్న కేంద్రపాలిత ప్రాంతానికి అడ్మినిస్ట్రేటర్‌గా నియమించినప్పుడు ఆకేంద్రపాలిత ప్రాంత విషయంలో ఆ గవర్నర్ తన విధులను స్వతంత్రంగా నిర్వహించవచ్చు.

(ఇ) కొన్ని రాష్ట్రాల గవర్నర్లకు రాజ్యాంగమే ప్రత్యేక అధికారాలను కల్పించింది. ఈ అధికారాలను నిర్వహించేటప్పుడు గవర్నర్ తన ప్రత్యేక బాధ్యత ననుసరించి వ్యవహరిస్తాడు. వీటి విషయంలో గవర్నర్ మంత్రిమండలిని సంప్రదించినా తుది నిర్ణయంను తన "వ్యక్తిగత నిర్ణయం" (Individual Judgement)" ప్రకారం తీసుకుంటాడు.

BRAOU

i) సవరించబడ్డ 371(2) అధికరణం ప్రకారం రాష్ట్రపతి మహారాష్ట్ర లేదా గుజరాత్ గవర్నర్‌ను రాష్ట్రంలోని కొన్ని నిర్దిష్ట ప్రాంతాలు (ఉదా: విదర్భ, సౌరాష్ట్ర) అభివృద్ధికి చర్యలను చేపట్టుటకు గాను ప్రత్యేక బాధ్యతలను ఆదేశించవచ్చు.

ii) 371 (1) (బి) అధికరణం ప్రకారం (1962 లో ప్రవేశపెట్టబడింది.) నాగాలాండ్ గవర్నర్‌కు నాగా తిరుగుబాటుదారుల హింసాత్మక చర్యలవల్ల ఏర్పడు శాంతి భద్రతలను ఎదుర్కొడానికి ప్రత్యేక భాధ్యతలు కల్పించబడ్డాయి.

iii) 371 (సి) (1) అధికరణం ప్రకారం (1971 లో చేర్చబడినది) రాష్ట్రపతి మణిపూర్ గవర్నర్‌కు ఆరాష్ట్రంలోని కొండప్రాంతాల నుండి ఎన్నికైన ప్రతినిధులతో కూడిన విధానసభ కమిటీ సక్రమ నిర్వహణకు గాను ప్రత్యేక బాధ్యతలను కల్పిస్తూ ఆదేశించవచ్చు.

iv) 371 ఎఫ్ (బి) అధికరణం ప్రకారం (36 వ రాజ్యాంగ సవరణ చట్టం - 1975 చేర్చబడినది) సిక్కిం గవర్నర్‌కు రాష్ట్ర జనాభాలోని వివిధ తరగతుల సాంఘిక ఆర్థికాభ్యున్నతి కొరకు అవకాశాలు సమానంగా వుండేట్లు చూచేందుకు ప్రత్యేక బాధ్యతలు కల్పించబడ్డాయి.

v) 371 అధికరణం ప్రకారం 1956 నుండి 1973 వరకు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి గవర్నర్ ప్రత్యేక పాత్రను కల్గి యుండెడివాడు.

4.7 గవర్నర్ల వ్యవస్థ - విశ్లేషణ

రాజ్యాంగ రీత్యా గవర్నర్లకు రాష్ట్రములలో కీలకమైన పాత్ర ఇవ్వబడింది. సాధారణ పరిస్థితులలో గవర్నర్ పాత్ర వ్యక్తంకాదు. సాధారణంగా గవర్నర్ మంత్రి మండలి సలహా ప్రకారం వ్యవహరించడమే దీనికి కారణమవుతుంది. అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే గవర్నర్ పాత్ర వ్యక్తమవుతుంది. రాజ్యాంగం గవర్నర్‌కు కల్పించిన విచక్షణాధికారాలు మరియు ప్రత్యేక అధికారాలు గవర్నర్ వ్యవస్థకు ప్రత్యేక ప్రాధాన్యత కల్గిస్తున్నాయి.

1967 వరకు గవర్నర్ వ్యవస్థ ఏవిధమైన విమర్శలకు గురికాలేదు. కానీ ఇటీవలి కాలంలో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరు తెన్నులపై అసలు గవర్నర్ వ్యవస్థపైనే ఇదివరకు ఎన్నడూ లేనంతగా వాదోపవాదాలు జరుగుతున్నాయి. రకరకాల విమర్శలు వినిపిస్తున్నాయి. రాజకీయాలకు అతీతంగా హుందాగా ఉండవలసిన గవర్నర్లు అధికార పక్షానికి ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారని, రాజ్‌భవన్లు రాజకీయ భవన్‌లు అవుతున్నాయని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఒకప్పుడు గవర్నర్ పదవి రాజకీయ పార్టీలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా కాక పోయినను కొంతవరకు రాజకీయాలను దూరంగానే ఉంచబడింది. కానీ రానురాను దాదాపు ప్రతి రాష్ట్రంలోనూ గవర్నర్ పదవిలో ఉన్నవారు వివాదాలలో ఇరుక్కుంటున్నారు.

1950 నుండి 1967 వరకు గవర్నర్ వ్యవస్థ వివాదాలు లేకుండా హుందాగా నడిచింది. కేంద్రంలోనూ ఇంచుమించు అన్ని రాష్ట్రాలలోనూ ఒకే రాజకీయ పార్టీ (కాంగ్రెసు) అధికారంలో ఉండడమే దీనికి కారణం అవుతుంది. అంతేకాక ముఖ్యమంత్రులు ఒక స్థాయికి చెందిన వ్యక్తులు కాగా గవర్నర్లు వేరొక స్థాయికి చెందిన వ్యక్తులు కావడం మరియు గవర్నర్లుగా నియమింప బడ్డవారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై అచంచల విశ్వాసం కల్గియున్నవారై ఉండడం కూడా గవర్నర్ల వ్యవస్థ ఆనాడు వివాదస్పదం కాకుండా ఉండడానికి కారణమవుతుంది. అయితే 1967 సార్వత్రిక ఎన్నికల తర్వాత అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ గుత్తాధిపత్యం నశించి ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడంతో గవర్నర్ పదవి వివాదస్పదం కావడం ప్రారంభమైంది. రాష్ట్రాలలో భిన్నమైన పరిస్థితుల్లో, రాజకీయ వాతావరణంలో గవర్నర్లు నిర్లిప్తంగా ఉండడం సాధ్యం కావడం లేదు. కేంద్రానికి, రాష్ట్రానికి క్రియాశీలక వారధిగా పనిచేయవలసిన గవర్నర్లు చాలా సందర్భాలలో కేంద్రానికి ఏజంట్లుగా ఉపయోగపడుతున్నారనే విమర్శలు వినవస్తున్నాయి. అనేక ఒత్తిడులకు లోనై గవర్నర్లు తీసుకుంటున్న నిర్ణయాలే వారిని వివాదగ్రస్తం చేస్తున్నాయి.

గవర్నర్లపై ఎందుకు తీవ్రంగా విమర్శలు వస్తున్నాయి? వారి చర్యలు ఎందుకు వివాదగ్రస్తం అవుతున్నాయి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే గవర్నర్ స్వతంత్ర ప్రతిపత్తికి భంగకరం కల్గించే విధంగా ఉండే గవర్నర్ల నియామకం, తొలగింపు, బదిలీ, ఉద్యోగ భద్రత మొదలైన విషయాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ముఖ్యమంత్రుల నియమకాలు తొలగింపు; ప్రధాన అధికారుల నియామకాలు శాసన సభలను సమావేశపరచటం, వాయిదా వెయ్యటం, దిగువ సభను రద్దు చెయ్యటం, ఆర్డినెన్సులు జారీ చెయ్యటం, శాసన సభ ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలుపడం, రాష్ట్రాలలో రాజ్యాంగ యంత్రాంగాల వైఫల్యాలపై రాష్ట్రపతికి నివేదికలు సమర్పించటం మొదలగు విషయాలలో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరును అధ్యయనం చెయ్యాల్సి ఉంటుంది.

4.7.1. గవర్నర్ల నియామక విధానం

1950 నుండి నేటి వరకు వివిధ రాష్ట్రాలకు వివిధ సందర్భాలలో గవర్నర్లుగా నియమించబడిన వ్యక్తులందర్ని విశ్లేషణ చేస్తే ఆ నియమకాలను, వ్యక్తుల్ని ఐదు విధాలుగా విభజింపవచ్చని జె. సి. జోహారి పేర్కొన్నారు.

(1) ఉన్నత రాజకీయవేత్తలు; పరిపాలనానుభవం, రాజకీయ సమస్యలపై చక్కని అవగాహన, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తులు, సి. రాజగోపాలాచార్యులు, డా.కె. యస్. కట్జూ.

(2) అనుభవజ్ఞులైన ఉద్యోగులు పదవీ విరమణ చేసిన సివిల్ ఉద్యోగులు, ధర్మవీర, బి.యన్. చక్రవ్, బి.కె. నెహ్రూ, ఎన్. కె. ఝూ, గోవింద నారాయణ మొదలగువారు.

(3) బుద్ధి కుశలురు: బుద్ధి కుశలతగల ఉన్నతులు, న్యాయ విద్యావిషయ, సైనిక సర్వీసులలో ఎక్కువకాలం అనుభవం ఉన్నవారు, ఫజలాలీ, ఎ.ఎన్. ఖోస్లా, డా. పి. సి. పావలే.

(4) పరాజిత నాయకులు: ఎన్నికలలో ప్రజలు తిరస్కరించిన నాయకులకు పదవుల్లో సర్దుబాటు చేయడం ద్వారా పునరావాసం కల్పించటం కోసం నియమితులైనవారు, హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం, భీమ్‌సేన్ సచార్, టి. ఎన్. సింగ్ మొదలగువారు.

(5) ఇతరులు: అల్పసంఖ్యాక వర్గాలను సంతృప్తి పరిచే విధానంలో భాగంగా ఉన్నత పదవులను పంపిణీ చేసి గవర్నర్లుగా నియమింపబడినవారు, ప్రధాన మంత్రితో సత్సంబంధాలు కల్గియున్న స్వదేశీ రాజులు (రాజ్యాంగం అమలులోకి వచ్చిన మొదటి రోజుల్లో), ప్రధానమంత్రికి తలనొప్పిగా తయారైన స్వపార్టీలోని శక్తివంతమైన నాయకులు (అట్టివారిని డిల్లీనుండి దూరంగా ఉంచడం కోసం), సర్దార్ హుకుంసింగ్, జి.డి. తపసే, మీర్ అక్బర్ అలీఖాన్, మైసూరు మహారాజు, కె.సి. రెడ్డి మొదలగువారు.

(6) ప్రస్తుతం రాజకీయ వాదులను, పరిపాలనా రంగానికి చెందిన వారిని, న్యాయమూర్తులను, మాజీ సైనికాధికారులను, విద్యావేత్తలను గవర్నర్లుగా నియమిస్తున్నారు. కొన్ని సందర్భాలలో న్యాయస్థానాల అభిశంసనలకు గురి అయిన వ్యక్తులను కూడా గవర్నర్లుగా నియమించడం వల్ల నియమాకాధికారం దుర్వినియోగం చెయ్యడం జరుగుతుంది. ఈ అభిప్రాయాన్నే పరిపాలనా సంస్కరణల సంఘం వెలిబుచ్చింది. ప్రజారంగములో సుదీర్ఘమైన అనుభవంతోపాటు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించగల వ్యక్తులను గవర్నర్లుగా నియమించినప్పుడే గవర్నర్ వ్యవస్థ వివాదస్పదం కాకుండా ఉంటుంది.

BRAOU

4.7.2. గవర్నర్ల తొలగింపు

గవర్నర్లను తొలగించడంలో కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న విధానం కూడా గవర్నర్ల వ్యవస్థను వివాదగ్రస్తం చేస్తున్నది. సరైన కారణం లేకుండా ఏ ఉద్యోగిని తొలగించే అధికారం ఏ ప్రభుత్వానికి ఉండదు. దురదృష్టవశాత్తు ఏ కారణాన్ని చూపించకుండానే గవర్నర్‌ను తొలగించే విధానం మన దేశంలో కొనసాగుతుంది. రాష్ట్రపతి తన అభీష్టాన్ని ఉపసంహరించుకోవడం ద్వారా గవర్నర్‌ను తొలగించవచ్చు. ప్రభుదాస్ పట్వారి, రఘుకుల తిలక్, మొహమ్మద్ యూనస్ సలీం, భాను ప్రకాష్ సింగ్‌లను తొలగించడాన్ని ఇక్కడ ఉదాహరణగా తీసుకొనవచ్చును. ఒక వ్యక్తి గవర్నర్ పదవీ నిర్వహణకు అనర్హుడని రుజువయ్యేంతవరకు రాష్ట్రపతి ఆయనను తొలగించకూడదు. నిరంకుశంగా, కారణం తెలుపకుండా గవర్నర్లను తొలగించడం కేంద్రానికి మూలమైన రాష్ట్రాల ప్రతిపత్తిని దెబ్బతీయుట అవుతుంది.

4.7.3. గవర్నర్ల బదిలీ

తరచుగా గవర్నర్లను ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి బదిలీ చేస్తుండటంవల్ల గవర్నర్ల వ్యవస్థ స్వతంత్రతను కోల్పోతున్నది. 1980-1987 మధ్య కాలంలో మహారాష్ట్ర ఏడుగురు గవర్నర్లను 1980-88 మధ్యకాలంలో పంజాబ్ ఆరుగురు గవర్నర్లను చూశాయి. గవర్నర్ల వ్యవస్థకు

సంబంధించి నియామకం తొలగింపు మొదలైన అంశాలు రాజ్యాంగంలో పేర్కొనబడినప్పటికి వారి బదిలీకి సంబంధించిన అంశం రాజ్యాంగంలో పేర్కొన బడలేదు. అయినా కేంద్రప్రభుత్వం గవర్నర్లను ప్రభుత్వోద్యోగుల మాదిరిగా ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి బదిలీ చెయ్యడం కొనసాగుతూనే ఉంది. 1984 లో జమ్ము-కాశ్మీరు గవర్నర్ బి.కె. నెహ్రూను గుజరాత్‌కు బదిలీ చేయడం జరిగింది. 1987లో పంజాబ్ గవర్నర్ ఎ.పి. శర్మ పంజాబ్‌కు బదిలీ చేయబడినాడు. ఇటీవలి కాలంలో డా. చెన్నారెడ్డి తమిళనాడుకు బదిలీ చేయబడినాడు.

4.7.4. గవర్నర్ల చర్యలు

సాధారణ పరిస్థితుల్లో అంటే శాసన సభలో ఏదో ఒక పార్టీకి స్పష్టమైన మెజారిటీ ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నియామకంలో గవర్నర్ పాత్ర వివాదాస్పదం కాదు. అయితే ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ముఖ్యమంత్రిని నియమించడంలో దృఢమైన, స్థిరమైన ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పరచ గలుగుతారో అనే విషయాన్ని గవర్నర్ మదింపు చేసుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా శాసనసభలో పెద్దదైన రాజకీయ పార్టీ లేదా ఆ పార్టీతోపాటు దానిని సమర్థిస్తున్న పార్టీల కూటమి ఎన్నుకున్న నాయకుని ముఖ్యమంత్రిగా గవర్నర్ ఆహ్వానించవలసి ఉంటుంది. 1952 నుండి 1982 మధ్యకాలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సంఖ్యాబలం ఉన్న ఏకైక పెద్ద రాజకీయపార్టీగా ఉన్న రాష్ట్రాల్లో ఈ విధానం అనుసరించబడింది. అయితే అదే సమయంలో ఈ సూత్రం కాంగ్రేసేతర పార్టీలకు అనుకూలంగా ఉన్నప్పుడు అనుసరించబడలేదు. 1957, 1965 సంవత్సరాలలో కేరళలో సి.పి.ఐ, 1971 లో పశ్చిమ బెంగాల్ లో సి.పి. ఎం. 1982లో ఉత్తరప్రదేశ్‌లో లోక్‌దళ్ బి.జె.పి. ఫ్రంట్ వరుసగా ఆ రాష్ట్రాల శాసన సభలో అత్యధిక సంఖ్యా బలాన్ని కల్గి యున్నాయి. కానీ స్పష్టమైన మెజారిటీని మాత్రం కల్గిలేవు. అయినప్పటికీ ఆ రాష్ట్రాల గవర్నర్లు ప్రభుత్వాలను ఏర్పరచే అవకాశం ఆ పార్టీ నాయకులకు ఇవ్వలేదు. ఇట్టి పరిస్థితులో సంఖ్యా పరంగా పెద్దదైన రాజకీయ పార్టీ లేదా పార్టీల కూటమి నాయకుని ముఖ్యమంత్రిగా నియమించి నిర్దిష్టకాలంలో విధాన సభలో తన మెజారిటీని నిరూపించుకొనే అవకాశం విమర్శలకు కల్పిస్తే గవర్నరు చర్చలపై తావుండదు. ఈ క్రింద మరికొన్ని ఉదాహరణలు ఇవ్వబడ్డాయి.

ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసన సభకు 1952 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల వెంటనే శాసన సభలోని కమ్యూనిష్టులు, సోషలిష్టులు, కిసాన్ మజ్దూర్ పార్టీవారు ప్రకాశం పంతులుగారి నాయకత్వాన ఒక ఫ్రంట్‌గా ఏర్పడినారు. ఆఫ్రంట్‌కు మెజారిటీ ఉన్నా గవర్నర్ మంత్రివర్గాన్ని ఏర్పరచమని ప్రకాశం గారిని ఆహ్వానించకుండా ఏకైక పెద్ద పార్టీ అనే సాకుతో కాంగ్రెస్ పార్టీకే ప్రభుత్వాన్ని ఏర్పరచే అవకాశం కల్పించాడు. 1954 లో ఆంధ్ర రాష్ట్రంలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన కారణంగా ప్రకాశం పంతులుగారి మంత్రి మండలి పడిపోయినప్పుడు ఆ సూత్రం అనుసరించబడలేదు. అసెంబ్లీలో ఏకైక పెద్ద పార్టీ అయిన కమ్యూనిష్టు పార్టీకి మంత్రిమండలి ఏర్పరచే అవకాశం ఇవ్వకుండా ఆనాటి గవర్నర్ రాష్ట్ర అసెంబ్లీ రద్దుకు సిపారసు చేశాడు. 1956 లో తిరువాన్కూర్ - కొచ్చిన్ రాష్ట్ర మందు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూలి పోయినప్పుడు కమ్యూనిష్టుల ఐక్యసంఘటనకు అత్యధిక స్థానాలున్నాయి. అయినా గవర్నర్ [illegible] 19 మంది సభ్యులు మాత్రమే ఉన్న పి.యస్. పి. కి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ప్రభ [illegible]చే అవకాశం కల్పించాడు. 1982 మే నెలలో హర్యానా విధానసభలో ఏకైక పెద్ద [illegible]ంచింది. అయితే బి.జె.పి. లోక్‌దళ్‌లు ఒక కూటమిగా ఏర్పడడం మరియు ఆ కూటమికి ఇండిపెండెంట్లు సమర్థన తెలుపడం వలన ఆ కూటమికే విధాన సభలో మెజారిటీ ఏర్పడింది. ఆ కూటమి నాయకుడైన దేవీలాల్‌ను ఆయనను సమర్థిస్తున్న శాసన సభ్యులను తనముందు హాజరు పరచవలసిందిగా కోరుతూ గవర్నర్ ఆయనకు గడువిచ్చాడు. అయితే ఆగడువు ముగిసేలోపలే 35 మంది శాసన సభ్యులున్న కాంగ్రెస్‌కే మంత్రి

మండలి ఏర్పాటు చేసే అవకాశం కల్పించి ఆ పార్టీ నాయకుడు భజన్‌లాల్‌చే హడావుడిగా ప్రమాణ స్వీకారం చేయించడమే కాకుండా బలనిరూపణకు ఆయనకు ఒక నెల రోజుల వ్యవధిని కూడా ఇచ్చాడు. అదే విధంగా అదే సంవత్సరం నాగాలాండ్ విధానసభకు జరిగిన ఎన్నికల్లో ఏపార్టీకి స్పష్టమైన మెజారిటీ రానప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పరచే అవకాశం గవర్నర్ కాంగ్రెస్ పార్టీకే ఇచ్చాడు. దీనివల్ల కాంగ్రెస్‌తో పాటు పోటీలో ఉన్న ఎన్. ఎన్. డి.పి. సంఖ్యాబలాన్ని పరీక్షించకుండానే ప్రభుత్వాన్ని ఏర్పరచే అవకాశాన్ని గవర్నర్ కాంగ్రెస్‌కు ఇచ్చినట్లయింది. అదే విధంగా ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి తనకు మెజారిటీ ఉందని చెపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోగోయ్‌కే ఇచ్చాడు. చివరకు గోగోయ్ ప్రభుత్వం అసెంబ్లీలో నిలువ లేక వైదొలగి పోవలసి వచ్చింది.

ఈ విధంగా ఏ పార్టీకి అసెంబ్లీలో స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు గవర్నర్లు తమ విచక్షణాధికారాలను వినియోగించి ముఖ్యమంత్రులను నియమించడంలో వారు అనుసరిస్తున్న విధానాలు వారిని వివాద గ్రస్తుల్ని చేస్తున్నాయని తెలుస్తున్నది.

సాధారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాల శాసన సభల (దిగువ సభలు మాత్రమే) విశ్వాసాన్ని చూర గొన్నంతకాలమే పదవిలో కొనసాగుతారు. శాసనసభ విశ్వాసాన్ని కోల్పోయిన వెంటనే లేదా శాసనసభలో మెజారిటీని కోల్పోయిన వెంటనే వారు రాజీనామా చెయ్యాల్సి ఉంటుంది. అధికార పార్టీకి చెందిన శాసన సభ్యులు అధిక సంఖ్యలో పార్టీని మార్చినప్పుడు ముఖ్యమంత్రి భవితవ్యం గురించి గవర్నర్ ఏమి చెయ్యాలనే సమస్య ఉత్పన్నం అవుతుంది. సాధారణంగా గవర్నర్ ముఖ్యమంత్రిని రాజీనామా చేయమనిగానీ లేదా శాసనసభలో తన మెజారిటీని నిరూపించుకొమ్మనిగానీ కోరవచ్చు. శాసనసభను ఎదుర్కోడానికి ముఖ్యమంత్రి నిరాకరించినట్లయితే గవర్నర్ ఆ ముఖ్యమంత్రిని తొలగించవచ్చు. ఈ విషయంలో గవర్నర్లు అనుసరిస్తున్న పద్ధతులు వారిని వివాదగ్రస్తం చేస్తున్నాయి. వివిధ సందర్భాలలో ఏరాష్ట్ర గవర్నర్ ఏవిధంగా వ్యవహరించారో తెలిపే వివరాలు ఈ క్రింది ఉదహరించబడ్డాయి.

BRAOU

కొందరు గవర్నర్లు శాసన సభ్యుల పార్టీ మార్పిడులను పరిగణనలోకి తీసుకొని వెంటనే సభలో తన మెజారిటీని నిరూపించుకోవల్సిందిగా ముఖ్యమంత్రుల్ని కోరడం జరిగింది. అట్లాంటి సందర్భాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

సంవత్సరం	రాష్ట్రం	అప్పటి గవర్నర్	తొలగింపబడ్డ ముఖ్యమంత్రి
1967	పశ్చిమబెంగాల్	ధర్మవీర	అజయ్‌ముఖర్జీ
1970-71	ఒరిస్సా	ఎ.ఎన్. అన్సారి	ఆర్. ఎన్. సింగ్ దేవ్
1979	బీహార్	కిద్వాయ్	కర్పూరీఠాకూర్
1979	మణిపూర్	ఎల్. పి. సింగ్	జోగీందర్ సింగ్ హజారికా

కొన్ని సందర్భాలలో శాసనసభలో మెజారిటీ ఉందని ముఖ్యమంత్రులు విజ్ఞప్తి చేసినప్పటికీ గవర్నర్లు వారి విజ్ఞప్తిని ఆమోదించకుండా వారిని తొలగించడం జరిగింది.

సంవత్సరం	రాష్ట్రం	అప్పటి గవర్నర్	తొలగింపబడ్డ ముఖ్యమంత్రి
1984	జమ్మ-కాశ్మీర్	జగ్‌మోహన్	ఫరూక్ అబ్దుల్లా
1984	సిక్కిం	తల్వార్ ఖాన్	నర్‌బహదూర్ భండారి
1984	ఆంధ్రప్రదేశ్	రాంలాల్	ఎన్. టి. రామారావు
1988	నాగాలాండ్	కె. వి. కృష్ణారావు	హోకిషె సీమా

కొన్నిసందర్భాలలో తమ మెజారిటీని శాసనసభలో నిరూపించుకొమ్మని ముఖ్యమంత్రులను గవర్నర్ అసలు కోరడమే జరగలేదు.

సంవత్సరం	రాష్ట్రం	అప్పటి గవర్నర్	తొలగింపబడ్డ ముఖ్యమంత్రి
1967	బీహార్	అనంతశయనం అయ్యంగార్	కర్పూరీ ఠాకూర్
1969	ఉత్తరప్రదేశ్	బెజవాడ గోపాలరెడ్డి	సి.బి. గుప్త
1970	బీహార్	నిత్యానంద కనుంగో	కర్పూరీ ఠాకూర్
1971	పంజాబ్	డి.సి. పావటే	ప్రకాశ్ సింగ్ బాదల్
1971	బీహార్	డి.కె. బారువా	భోలాపాశ్వాన్ శాస్త్రి
1973	ఒరిస్సా	బి.డి. జత్తి	నందినీ సత్పతి
1981	అస్సాం	ఎల్.పి.సింగ్	శ్రీమతి అన్వర్ తైమూర్
1982	అస్సాం	ప్రకాష్‌మెహరోత్రా	కేశవ చంద్ర గోగోయ్

BRAOU

కొన్ని సందర్భాలలో ముఖ్యమంత్రులకు అనుకూలంగా అసెంబ్లీ సమావేశాలు దీర్ఘకాలిక వాయిదా (ప్రోరోగ్)* వేసి వారికి అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కొనే పరిస్థితినుంచి తాత్కాలికంగా ఉపశమనం కల్గించిన గవర్నర్లు కూడా ఉన్నారు. అట్టి సందర్భాలు

సంవత్సరం	రాష్ట్రం	ముఖ్యమంత్రి
1968	మధ్యప్రదేశ్	డి.పి. మిశ్రా
1970	జమ్ము-కాశ్మీర్	గులాం మహమ్మద్ సాదిక్

1967 లో పశ్చిమ బెంగాల్‌లో వెంటనే అసెంబ్లీని ఎదుర్కొడానికి నిరాకరించిన ముఖ్యమంత్రిని ఆ రాష్ట్ర గవర్నర్ బర్తరఫ్ చేయగా, 1970 లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి చరణ్ సింగ్ ఇరవైనాలుగు గంటల్లోనే తన మెజారిటీని నిరూపించుకోవడానికి సంసిద్ధత వ్యక్తం చేసినా ఆరాష్ట్ర

*సమావేశాలు ముగిసిన తర్వాత మరో సమావేశం ఏర్పాటు చేసేంతవరకు శాసనసభ సమావేశాన్ని గవర్నర్ వాయిదా వేయడాన్ని దీర్ఘకాలిక వాయిదా అంటాం.

గవర్నర్ ఆయనకు అవకాశం ఇవ్వలేదు. 1977లో కర్ణాటకలోని దేవరాజ్ ఆర్స్‌కు, 1984లో జమ్ము-కాశ్మీర్ లో ఫరూక్ అబ్దుల్లాకు, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్. టి. రామారావుకు ఇదే పరిస్థితి ఎదురైంది. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పి.బి. గుప్త మెజారిటీ కోల్పోయినప్పటికీ రాష్ట్ర గవర్నర్ ఆయనను దాదాపు రెండు నెలలు పదవిలో కొనసాగనిచ్చాడు. కానీ చరణ్‌సింగ్‌కు మెజారిటీని నిరూపించుకోవడానికి మూడురోజులు అవకాశం కూడా ఇవ్వలేదు. అస్సాంలో ఉపాధికల్పన బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో శ్రీమతి అన్వర్ తైమూర్ ప్రభుత్వం పడిపోయినప్పటికీ రాష్ట్ర గవర్నర్ ఎల్. పి. సింగ్ ముఖ్యమంత్రి బర్తరఫ్ చేయలేదు. అదేవిధంగా జమ్ము-కాశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లాకు, ఆంధ్రప్రదేశ్‌లో ఎన్.టి. రామారావుకు ఆరాష్ట్ర గవర్నర్లు మెజారిటీని నిరూపించుకోవడానికి వారికి రెండు రోజులు అవకాశం కూడా ఇవ్వలేదు. కానీ వారివారసులకు మూడు వారాలకు పైగా అవకాశం ఇవ్వడం జరిగింది.

1994 ఏప్రిల్‌లో గోవా గవర్నర్ భానుప్రకాశ్ సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి డిసౌజాను ఆయనకు అసెంబ్లీలో మెజారిటీ ఉన్నప్పటికీ బర్తరఫ్ చేసి రవినాయక్‌ను ముఖ్య మంత్రిగా నియమించిన ఉదంతం గవర్నర్ వ్యవస్థ ఎందుకు వివాదగ్రస్తం అవుతున్నదో విశదపరుస్తుంది.

సాధారణంగా ముఖ్యమంత్రి సలహాపైననే గవర్నర్ మంత్రులను తొలగించడం జరుగుతుంది. అయితే ముఖ్యమంత్రి సలహాలను గవర్నర్లు తిరస్కరించిన సంఘటనలు కూడా కొన్ని ఉన్నాయి. 1970లో ఉత్తరప్రదేశ్ గవర్నర్‌కు తన మంత్రి మండలిలోని కొందరు మంత్రులను తొలగించాల్సిందని ముఖ్యమంత్రి ఇచ్చిన సలహాను తిరస్కరించాడు. ఏకపార్టీ ముఖ్యమంత్రికి, సంకీర్ణ మంత్రి మండలికి నాయకత్వం వహిస్తున్న ముఖ్యమంత్రికి తేడా ఉన్నదనే సాకుతో గవర్నర్ ఆ సలహాను తిరస్కరించడం జరిగింది. కానీ ఇట్లాంటి విభజనకు రాజ్యాంగంలో ఎటువంటి ఆధారం లేదనవచ్చు. అదే విధంగా ముఖ్యమంత్రి రామ్‌నరేష్ యాదవ్ ఆర్. ఎన్. ఎన్. కు విధేయులుగా ఉన్న మంత్రుల్ని తొలగించడానికి ఇచ్చిన సలహాను కూడా ఆరాష్ట్ర గవర్నర్ తిరస్కరించాడు. వాస్తవంగా మంత్రుల తొలగింపు విషయంలో ముఖ్యమంత్రికే పూర్తి అధికారముంటుంది. గవర్నర్ చర్య నామమాత్రమే అవుతుంది. మంత్రుల తొలగింపు విషయంలో గవర్నర్లు జోక్యం చేసుకుంటే వారి చర్య వివాద గ్రస్తం అవుతుంది.

రాష్ట్ర గవర్నర్ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా కూడా వ్యవహరిస్తాడు. ఈ హోదాలో గవర్నర్ విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్స్‌ను నియమిస్తాడు. ఛాన్సలర్ హోదాలో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరు తెన్నులుకూడా గవర్నర్లను వివాద గ్రస్తం చేస్తున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కాకతీయ, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం సూచించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ తిరస్కరించడం జరిగింది. కేరళలో గవర్నర్ రామ్‌దుల్లారీసిన్హా విశ్వవిద్యాలయ వైస్ చైన్సలర్స్‌పై చర్యకు ప్రతిపాదిస్తూ నాయనార్ ప్రభుత్వం తయారు చేసిన ముసాయిదా ఆర్డినెన్స్‌ను స్తంభింపజేసి విమర్శలకు గురైంది. అదే విధంగా కేరళ విశ్వవిద్యాలయం సిఫారసులను లక్ష్యపెట్టకుండా సెనెట్‌కు ఇద్దరు విద్యార్థులను నియమించడంలో సూత్రాలను ఉల్లంఘించడం జరిగింది. బీహార్ గవర్నర్ గోవింద నారాయణసింగ్ రాష్ట్రంలోని ఏడు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం మూకుమ్మడిగా తొలగించి వారి స్థానాల్లో జరిపిన నియమకాలను తిరస్కరించాడు. ఒరిస్సా గవర్నర్ జి. ఎస్. అన్సారీ రాష్ట్ర మంత్రి మండలి సలహాలను ప్రక్కకు పెట్టి పదవీ విరమణ చేసిన వైద్య ప్రొఫెసర్ చౌదరి నిశామనిని వైస్ చాన్సలర్‌గా నియమించాడు. ఉత్తరప్రదేశ్‌లో గవర్నర్ తపసే వైస్ ఛాన్సలర్స్ నియామకంతో రాష్ట్ర ప్రభుత్వ సిఫారసులను తిరస్కరించాడు. పంజాబ్‌లో చెన్నారెడ్డి, ఆంధ్రప్రదేశ్‌లో రాంలాల్, హర్యానాలో ఎన్. ఎమ్. హెచ్. బర్నీ మరియు బి. ఎ. బరాటీలు గవర్నర్లుగా వున్నప్పుడు

BRAOU

వైస్ ఛాన్సలర్స్ నియామకానికి ఆరాష్ట్రాల మంత్రిమండలులు చేసిన సిఫారసులను ఆమోదించలేదు. పశ్చిమ బెంగాల్‌లో ఎ.పి. శర్మ, ఉమాశంకర్ దీక్షిత్ గవర్నర్లుగా ఉన్నప్పుడు రాష్ట్ర మంత్రి మండలి సిఫారసులు లేకుండానే తామే స్వయంగా వైస్ ఛాన్సలర్స్‌ను నియమించారు.

ఆంధ్రప్రదేశ్‌లో లోకాయుక్తగా ఆపుల సాంబశివరావు స్థానంలో ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి రాజేంద్ర అగర్వాల్ పేరును నాటి ముఖ్యమంత్రి యన్. టి. రామారావు సూచించగా అప్పటి రాష్ట్ర గవర్నర్ కుముద్ బెన్‌జోషీ ఆ నియామకానికి తన ఆమోదం తెలుపలేదు. గవర్నర్ వైఖరిపై రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపతికి ఫిర్యాదు కూడా చేసింది. కర్నాటకలో గవర్నర్ వెంకట సుబ్బయ్య శాసన మండలికి రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసిన ఐదుగురు సభ్యుల నియామకాన్ని ఆమోదించడానికి మూడు నెలలకు పైగా సమయాన్ని తీసుకున్నాడు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సంబంధించి కూడా ఇదే విధానాన్ని కొన్ని సందర్భాలలో గవర్నర్లు అనుసరించడం జరిగింది. పంజాబ్ గవర్నర్‌గా చెన్నారెడ్డి ఉన్నప్పుడు ఆయన రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆరో సభ్యుని నియమించడానికి ముఖ్యమంత్రి చేసిన సిఫారసును ఆమోదించలేదు. అయితే చెన్నారెడ్డి తర్వాత ఆరాష్ట్ర గవర్నర్‌గా వచ్చిన ఎ.పి. శర్మ ఆ సిఫారసును ఆమోదించాడు.

అధికార పార్టీ శాసన సభ్యులు పార్టీ మారినప్పుడు ముఖ్యమంత్రులు మెజారిటీని కోల్పోయారా? లేదా? అని తెలుసుకోవడానికి వివిధ రాష్ట్రాలలో గవర్నర్లు భిన్న పద్ధతులను అనుసరించడం కూడా గవర్నర్లను వివాద గ్రస్తం చేస్తున్నది. కొందరు గవర్నర్లు వెంటనే రాష్ట్ర అసెంబ్లీని సమావేశపరచి సభలో తమ మెజారిటీ నిరూపించుకోమని ముఖ్యమంత్రులను కోరారు. ఆ సలహాను ముఖ్యమంత్రులు తిరస్కరించినప్పుడు గవర్నర్లు అట్టి ముఖ్యమంత్రులను బర్తరఫ్ చేయడం జరిగింది. మరికొందరు ముఖ్యమంత్రులకు అనుకూలం అయ్యే విధంగా రాష్ట్ర అసెంబ్లీలను ప్రోరోగ్ చేసి, వారిని విశ్వాస రాహిత్య తీర్మానం ఎదుర్కొవడం నుంచి గట్టెక్కించారు. ఇంకా కొందరు గవర్నర్లు ముఖ్యమంత్రుల సలహాపైనగాని, లేదా స్వయం నిర్ణయాధికారాన్ని వినియోగించిగాని అసెంబ్లీలను రద్దు చేశారు.

1970 లో కేరళయందు రాష్ట్ర ముఖ్యమంత్రి అచ్యుత్ మీనన్ సలహాపై రాష్ట్రగవర్నర్ అసెంబ్లీని రద్దు చేశాడు. 1971 లో పంజాబ్‌లో ముఖ్యమంత్రి ప్రకాష్‌సింగ్ బాదల్, బీహారులో ముఖ్యమంత్రి బోలా పాశ్వాన్ శాస్త్రిల సలహాలపై ఆ రాష్ట్రాల గవర్నర్లు అసెంబ్లీలను రద్దు చేశారు. 1982 లో కేరళసందు తనకు అసెంబ్లీతో ఓటమి తప్పదని భావించిన ముఖ్యమంత్రి కరుణాకరన్ రాష్ట్ర అసెంబ్లీ రద్దుకు గవర్నర్‌కు సిఫారసు చేయగా ఆయన ముఖ్యమంత్రి సలహాను పాటించి సభను రద్దు చేశాడు.

ప్రత్యామ్నాయ ఏర్పాటుకు అవకాశమున్నదనే కారణంగా మెజారిటీ కోల్పోయిన లేదా మెజారిటీ సందేహాస్పదంగా ఉన్న ముఖ్యమంత్రులు అసెంబ్లీ రద్దుకు ఇచ్చిన సలహాలను గవర్నర్లు తిరస్కరించిన సంఘటనలు కూడా ఉన్నాయి. పంజాబ్‌లో గుర్నాంసింగ్ (1967), హర్యానాలో రావు బీరేంద్ర సింగ్ (1967), గుజరాత్‌లో హితేంద్రదేశాయ్ (1970) లు అసెంబ్లీ రద్దుకు ఇచ్చిన సలహాలను ఆ రాష్ట్రాల గవర్నర్లు తిరస్కరించిన సంఘటనలు ఉదాహరణగా తీసుకోవచ్చు.

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీయే రాష్ట్రాలలో కూడా అధికారంలో ఉంటే ఒక విధానం, కేంద్రంలో ఒక పార్టీ, రాష్ట్రాలలో వేరొక పార్టీ లేదా పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఇంకొక విధానాన్ని గవర్నర్లు అనుసరించడం జరుగుతున్నది. దీనివల్ల కేంద్రానికి అనుకూలంగా ఉండే విధంగా గవర్నర్లు అనుసరిస్తున్నారనే విమర్శ నేడు సర్వత్ర వినవస్తున్నది.

సాధారణంగా మంత్రిమండలి సలహాపైనే గవర్నర్లు ఆర్డినెన్స్‌లను జారీ చేస్తారు. అయితే కొన్ని సమయాలలో ఆర్డినెన్సులను జారీ చేయడానికి మంత్రిమండలి ఇచ్చిన సలహాలను కొందరు గవర్నర్లు తిరస్కరించిన సంఘటనలు కూడా ఉన్నాయి.

BRAOU

కేరళలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్స్ పై చర్యకు ప్రతిపాదిస్తూ నాయనార్ ప్రభుత్వం తయారుచేసిన ముసాయిదా ఆర్డినెన్సును రాష్ట్ర గవర్నర్ రాందులారీ సిన్హా తిరస్కరించింది. పంజాబ్‌లో 1969 సంవత్సరంలో శాసన సభ్యులకు లాభదాయకమైన పదవుల్ని చేపట్టడానికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆర్డినెన్సును జారీ చేస్తే అది రాజకీయ అనిశ్చితికి దారితీస్తున్నదని గవర్నర్ దానిని తిరస్కరించడానికి కారణం చూపించాడు. అయితే అంతకుముందు హర్యానా గవర్నర్ ఇదే విధమైన ఆర్డినెన్సును జారీ చేశాడు. 1979 లో ఉత్తరప్రదేశ్‌లో ప్రయివేట్ హోమియోపతి కళాశాలను జాతీయ కరణ చేయడానికి రాష్ట్ర మంత్రిమండలి సిఫారసు చేసిన ఆర్డినెన్స్‌ను జారీ చేయడానికి గవర్నర్ తిరస్కరించాడు. కర్నాటక గవర్నర్ బెనర్జీ జనతా ప్రభుత్వం చేసిన రెండు ఆర్డినెన్సులపై సంతకం చేయ నిరాకరించాడు. 1955 లో ఆంధ్రప్రదేశ్‌లో ఎన్. టి. రామారావు మంత్రిమండలి సిఫారసు చేసిన మూడు ఆర్డినెన్సులను తిరిగి జారీ చేయడానికి గవర్నర్ శంకర్‌దయాళ్ శర్మ తిరస్కరించాడు. అవి (1) గ్రామాధికారుల పదవుల్ని రద్దు చేయడం (2) రాష్ట్రంలో రెవిన్యూ మండలాల నేర్పరచడం (3) వేతనాల చెల్లింపు అనర్హతల చట్టాన్ని సవరించడం.

కొన్ని రాష్ట్రాలలో గవర్నర్లు ఒకే ఆర్డినెన్స్‌ను పదేపదే జారీచేస్తూ తమ అధికారాన్ని దుర్వినియోగపరచిన సంఘటనలు కూడా ఉన్నాయి. బీహార్‌లో అనేక ఆర్డినెన్సులను మంత్రిమండలి సిఫారసుల ఆధారంగా సంవత్సరాల తరబడి కొనసాగించడం జరుగుతున్నది.

రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులు చట్టం కావడానికి రాష్ట్రగవర్నర్ ఆమోదం తెలుపాల్సి ఉంటుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్ర గవర్నర్ కుముద్‌బెన్ జోషి రాష్ట్ర కర్షక పరిషత్, సంబంధిత ఇతర సంస్థల బిల్లు (1988) కు తన ఆమోదం తెలుపడానికి దాదాపు రెండు నెలలకు పైగా సమయం తీసుకుంది. తనవద్దకు సెప్టెంబరు 2న వచ్చిన బిల్లుకు నవంబర్ 24వ తన ఆమోదాన్ని తెలిపింది. గవర్నర్లు తమ విచక్షణాధికారాలను ఉపయోగించి కేంద్రంలోని అధికార పార్టీకి భిన్నమైన పార్టీ రాష్ట్రాలలో అధికారంలో కొనసాగుతున్నప్పుడు ఆ రాష్ట్రాల శాసన సభలు ఆమోదించిన బిల్లులను తమ ఆమోదాన్ని తెలువడంలో జాప్యం చేయడం లేదా అవసరం లేక పోయినా రాష్ట్రపతి ఆమోదానికై పంపటం చేస్తున్నారు. దీనివల్ల కూడా గవర్నర్ల వ్యవస్థ వివాదగ్రస్తం అవుతున్నది.

రాష్ట్ర గవర్నర్లను వివాద గ్రస్తం చేస్తున్న మరో ప్రధాన కారకం రాష్ట్రాలలో రాష్ట్రపతికి నివేదికలు పంపడం. రాష్ట్రంలో రాజ్యాంగ బద్ద పాలన విఫలమైనప్పుడు గవర్నర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతికి సిఫారసు చేయవచ్చు. ఇప్పటి వరకు దాదాపు 100 పర్యాయములకు పైగా అన్ని రాష్ట్రాలలో కలిపి రాష్ట్రపతి పాలనలను ప్రవేశపెట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా గవర్నర్లు ఈ అధికారాన్ని దుర్వినియోగపరుస్తున్నారనే విమర్శ నేడు ఎక్కువగా వినిపిస్తుంది. కేంద్రం - రాష్ట్రాల సంబంధాలను పరిశీలించిన జస్టిస్ సర్కారియా కమిషన్ అప్పటి వరకు అనేక రాష్ట్రములలో ఈ అంశం క్రింద జారీ చేయబడ్డ మొత్తం రాష్ట్రపతి పాలన ప్రకటనలో 26 మాత్రమే సమర్థనీయమని పేర్కొన్నది. 356 అధికరణంను ఉపయోగించి రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనకు గవర్నర్లు ఈ అధికరణంను ఏ విధంగా వినియోగించారో తెలుస్తుంది. కొన్ని ఉదాహరణలు ఈ దిగువ పేర్కొన బడినాయి.

i) అసెంబ్లీలో మెజారిటీ ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడానికి రాష్ట్ర గవర్నర్లు రాష్ట్రపతికి సిఫారసు చేసిన సంఘటనలున్నాయి. అదే విధంగా ముఖ్యమంత్రులు అసెంబ్లీని వెంటనే ఎదుర్కోడానికి మరియు తమ మెజారిటీని నిరూపించుకోవడానికి సంసిద్ధతను వ్యక్తం చేసినప్పటికీ కొన్ని రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడానికి సిఫారసు చేసిన సంఘటనలు ఉన్నాయి. ఉదా. పెప్సూ (1953), కేరళ (1959), హర్యానా

1967, ఉత్తరప్రదేశ్ 1970, తమిళనాడు - 1976, పాండిచ్చేరి -1978 మణిపూర్ - 1979; పంజాబ్ - 1979, కర్నాటక - 1977 కేరళ 1979.

ii) ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రభుత్వాన్ని ఏర్పరచటంలో ప్రతి పక్షపార్టీలు లేదా పార్టీల కూటమికి అవకాశం లేకుండా చేయడానికి ఈ అధికారాన్ని ఉపయోగించడం జరిగింది. ఉదా: పెప్సు, ట్రావెన్‌కూర్ - కొచ్చిన్, మద్రాసు, ఒరిస్సా - 1954; మధ్యప్రదేశ్ - 1957; హర్యానా - 1982.

iii) అసెంబ్లీలో తమ మెజారిటీ పడిపోవడాన్ని ముందుగానే ఊహించి మంత్రిమండలి రాజీనామా చేసిన తదుపరి ప్రతిపక్షానికి ప్రభుత్వం ఏర్పరిచే అవకాశం ఇవ్వకుండా ఉండేందుకు రాష్ట్ర అసెంబ్లీ రద్దుకు రాష్ట్రపతి పాలనను సిఫారసు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఉదా: పాండిచ్చేరి - 1968, ఒరిస్సా - 1973; నాగాలాండ్ - 1975; మణిపూర్ - 1981; కేరళ - 1982; సిక్కిం - 1984.

iv) అసెంబ్లీలో, అధికారంలో ఉన్న ప్రభుత్వం మెజారిటీ కోల్పోయినప్పుడు ప్రభుత్వాన్ని ఏర్పరిచే అవకాశం ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు లేకుండా చేయడానికి రాష్ట్రపతి పాలనకు సంబంధించిన అధికరణాన్ని గవర్నర్లు ఉపయోగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఉదా: మణిపూర్ - 1981, అస్సాం - 1981.

ప్రతిపక్షాలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వాలను రద్దుచేసి రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టిన సందర్భాలలో గవర్నర్ పాత్ర విమర్శలకు గురవుతుంది. కొందరు గవర్నర్లు ఏక పక్షంగా రాష్ట్ర మంత్రి వర్గం అసెంబ్లీలో మెజారిటీ కోల్పోయిందనే అంశాన్ని "రాజ్‌భవన్" లోనే నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయడం జరుగుతుంది. అందువల్లనే గవర్నర్ వ్యవస్థ వివాద గ్రస్తం అవుతుందనవచ్చు.

i) 1957 లో కేరళ నందు నంబ్రూద్రి పాద్ నాద్ ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేయడానికి ఏర్పాట్లు జరుగుతుండగానే రాష్ట్ర గవర్నర్ హడావుడిగా రాష్ట్ర అసెంబ్లీకి ఆంగ్లో ఇండియన్ స్థానానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తిని నామినేట్ చేసాడు.

ii) 1967 లో పశ్చిమ బెంగాల్‌లో గవర్నర్ ధర్మవీర రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగ పాఠాన్ని అసెంబ్లీలో చదివి వినిపించేందుకు నిరాకరించాడు.

4.8 గవర్నర్ల వ్యవస్థపై విమర్శలు

ఇంతవరకు గవర్నర్లు ఎందుకు వివాదగ్రస్తం అవుతున్నారో అనే విషయాన్ని వివరించడం జరిగింది. ఇప్పుడు గవర్నర్లు మరియు గవర్నర్ల వ్యవస్థపై వస్తున్న విమర్శలను పరిశీలిద్దాం.

ఆచార్య కె.వి. రావు గవర్నర్ల పాత్రపై వ్యాఖ్యానిస్తూ "గవర్నర్ కేంద్రంచే నియమించబడి, కేంద్రం చేతనే తొలగించబడే వ్యక్తిగానూ, స్వతంత్రంగా ఏ నిర్ణయం తీసుకోకుండా ఏమి చెపితే అది చేసే కీలు బొమ్మగానూ తయారయ్యాడని" పేర్కొన్నాడు.

లోక్‌దళ్ నాయకుడు ఎస్. ఎన్. "మిశ్రా మొదట్లో గవర్నర్ అటు కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా, పరిశీలకుడిగా, ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి స్నేహితుడిగా, మార్గదర్శకుడిగా ఉండేవాడని, ఇప్పుడు మాత్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో పడగొట్టడంలో కీలకపాత్ర వహిస్తున్నాడని, కొన్ని సందర్భాలలో పార్టీ మేనేజర్‌గా వ్యవహరిస్తున్నాడని" వ్యాఖ్యానించాడు.

"కేంద్రంతో వారధిగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధినేతగా గవర్నర్ వ్యవహరించాలని రాజ్యాంగం స్పష్టం చేస్తున్నదని వివరిస్తూ నేడు గవర్నర్లు మొదటి పాత్రనేగానీ రెండవ పాత్రను సక్రమంగా నిర్వహించడం లేదని" ఐ.కె. గుజ్రాల్ పేర్కొన్నారు.

4.9 గవర్నర్ల వ్యవస్థ వివిధ కమిషన్లు సిఫారసులు

రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచి నేటివరకు వివిధ రాష్ట్రాలలో గవర్నర్లు అనుసరిస్తున్న విధానాలను పరిశీలిస్తే వారు కేంద్ర ప్రభుత్వానికి ఏజంట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలకు వారి చర్యలు అవకాశం కల్గిస్తున్నాయని తెలుస్తోంది. గవర్నర్లు రాజకీయాలకు నిలయమవుతున్నారనే కారణంగా అసలు గవర్నర్ వ్యవస్థనే రద్దు చేయాలనే డిమాండ్‌ను కొన్ని కాంగ్రెసేతర రాజకీయ పార్టీలు లేవదీసాయి. అయితే గవర్నర్ పదవి వివాదాస్పదంగా తయారైనప్పటికి ఆ పదవిని రద్దు చేయాలనడం సబబు కాదు. గవర్నర్ పదవిని రద్దు చేయడానికి బదులుగా ఆ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చి కొన్ని మార్గదర్శక సూత్రాలను ఏర్పరచడం సముంజసంగా ఉంటుంది. ముఖ్యమంత్రులనియామకం (163 అధికరణం). రాష్ట్రాలలో రాజ్యాంగ బద్ద పాలన వైఫల్యం (356వ అధికరణం) శాసనసభల రద్దు (174 అధికరణం) మొదలైన సందర్భాలలో గవర్నర్ల పాత్ర విమర్శలకు గురవుతున్న దృష్ట్యా ఇటువంటి విషయాలలో గవర్నర్లు తమ విచక్షణాధికారాన్ని వినియోగించడంలో అనుసరించడానికి కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించడంలో ఆవశ్యకత ఎంతోవుంది. కనుక వివిధ సందర్భాలలో వివిధ కమిషన్లు చేసిన సిఫారసులను పరిశీలించడం సమంజసంగా ఉంటుంది. కొన్ని ముఖ్యమైన కమిషన్లు సిఫారసులు ఈ క్రింద వివరించబడ్డాయి.

4.9.1 భగవాన్ సహాయ కమిటీ సిఫారసులు

వి.వి. గిరి భారత రాష్ట్రపతిగా ఉన్నప్పుడు 1970 నవంబర్ 20వ తేదీన రాజధాని ఢిల్లీలో గవర్నర్ల వార్షిక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గవర్నర్ వ్యవస్థకు సంబంధించి కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించాలని నిర్ణయించడం జరిగింది. ఈ నిర్ణయానికి అనుగుణంగా రాష్ట్రపతి కాశ్మీరు గవర్నర్ భగవాన్ సహాయ్ అధ్యక్షతన 5 గురు సభ్యులతో ఒక కమిటీని 26 నవంబర్ 1970న నియమించాడు. ఉత్తరప్రదేశ్ గవర్నర్ డా. బి. గోపాల్‌రెడ్డి, కేరళ గవర్నర్ ఎం. వి. విశ్వనాధన్, మహారాష్ట్ర గవర్నర్ అలియావార్ జంగ్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ ఎన్. ఎన్. ధావన్‌లు ఈ కమిటీలోని ఇతర సభ్యులు. ఈ కమిటీ అనేక మంది రాజకీయ వేత్తలను, పరిపాలనా వేత్తలను, పౌరులను సంప్రదించి 73 పేజీలతో కూడిన ఒక నివేదికను తయారుచేసి 1 అక్టోబరు 1971 న ప్రభుత్వానికి సమర్పించింది. ఈ కమిటీ చేసిన సిఫారసులలో ముఖ్యమైనవి ఈ దిగువ పేర్కొనబడినాయి.

i) గవర్నర్ పదవి రాజ్యాంగ రీత్యా ఏర్పాటైంది. ఆయనను కేంద్రప్రభుత్వ ప్రతినిధిగా భావించరాదు. రాజ్యాంగంలో ఎక్కడను గవర్నర్‌ను కేంద్రప్రభుత్వ ప్రతినిధిగా పేర్కొనడం జరగలేదు. కాబట్టి గవర్నర్లకు మార్గదర్శక సూత్రాలను రూపొందించడం సాధ్యం అయ్యేది కాదు.

(ii) శాసనసభలో ఏఒక పార్టీకి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు అత్యధిక సంఖ్యాబలం ఉన్న పార్టీ నాయకునికి మంత్రిమండలి ఏర్పాటు చేసే హక్కుంటుందన్న సూత్రాన్ని తప్పనిసరిగా పాటించవలసిన అవసరం లేదు. వివిధ రాజకీయ పక్షాలను సంప్రదించి మంత్రిమండలి ఏర్పాటును ఒక నిర్ణయాన్ని తీసుకోవలసి ఉంటుంది.

EBAOU

(iii) కొన్ని పరిస్థితులలో ముఖ్యమంత్రికి విధానసభలో స్పష్టమైన మెజారిటీలేదని గవర్నర్ భావిస్తే స్వల్పకాలంలో విధానసభను సమావేశపరచి మెజారిటీని నిరూపించుకోమని ముఖ్యమంత్రిని కోరాలి. ఆతర్వాతనే ప్రత్యామ్నాయ చర్యలను చేపట్టాల్సి ఉంటుంది.

(iv) శాసనసభను సమావేశపరచడం, రద్దు చేయడం (రెండు సభలున్నచోట దిగువ సభను మాత్రమే) వాయిదా వేయడం మొదలగు విషయాల్లో కూడా గవర్నర్ ముఖ్యమంత్రి సలహాను పాటించాలి. అయితే అవిశ్వాస తీర్మానాన్ని శాసనసభలో ప్రవేశ పెట్టిన సమయంలో విధానసభను రద్దు చేయమని లేదా వాయిదా వేయమని ముఖ్యమంత్రి కోరితే ఆ కోరికను మన్నించాల్సిన అవసరంలేదు.

4.9.2 రాజమన్నార్ కమిటీ సిఫారసులు

1967లో నాల్గవ సార్వత్రిక ఎన్నికల తదుపరి అనేక రాష్ట్రాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినాయి. తమిళనాడులో కరుణానిధి ముఖ్యమంత్రిగా డి.ఎం.కె. పార్టీ కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పచింది. కరుణానిధి ప్రభుత్వం 1969 సెప్టెంబరులో తేంద్ర-రాష్ట్ర సంబంధల విచారణ కమిటీఅ అనేపేరుతో పదవీ విరమణ చేసిన తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు నాల్గవ ఆర్థిక సంఘ ఛైర్మన్ అయిన పి.వి. రాజమన్నార్ అధ్యక్షునిగా ఒక కమిటీ నియమించింది. డా॥ వి. లక్ష్మణ స్వామి మొదలియార్, పి. చంద్రారెడ్డిలు ఈ కమిటీలోని ఇతర సభ్యులు. ఈ కమిటీ తన నివేదికలో గవర్నర్ల వ్యవస్థకు సంబంధించి కొన్ని సిఫారసులు చేసింది. దానిలో కొన్ని ముఖ్యమైన సిఫారసులు ఈ క్రింద పేర్కొనబడినాయి.

(i) రాష్ట్రపతి రాష్ట్రమంత్రి మండలిని సంప్రదించి గవర్నర్‌ను నియమించాలి. లేదా ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించి ఆ సంఘాన్ని సంప్రదించి ఆసంఘం సూచించిన మేరకే గవర్నర్‌ను నియమించాలి.

(ii) గవర్నర్ల పదవీకాలం ఒక పర్యాయానికే పరిమితం కావాలి. పదవీవిరమణ తర్వాత ప్రభుత్యోద్యోగం చేయరాదు.

(iii) 1935 ప్రభుత్వం చట్టం ద్వారా ఆచరణలో ఉన్న విధంగా గవర్నర్లను రాష్ట్రపతి ఆ సూచనల పత్రం (Instruments of Instructions)" ను జారీచేయడానికి తగురీతిగా రాజ్యాంగాన్ని సవరించాలి.

(iv) రాజ్యాంగంలోని 163(1) అధికరణం ప్రకారం 239(2), 371(2), 371-ఎ, 371-ఎ(2) అధికరణాలలో పేర్కొన్న విషయాలలో గవర్నర్ స్వవివేచనానుసారం వ్యవహరించాలని రాజ్యాంగంలో స్పష్టం చేయాలి.

4.9.3 పరిపాలనా సంస్కరణల సంఘం సిఫారసులు

కేంద్రప్రభుత్వం జనవరి 5, 1966నాడు మొరార్జీ దేశాయ్ ఛైర్మన్‌గా పరిపాలనా సంస్కరణల సంఘాన్ని నియమించింది. మార్చి 13న మొరార్జీ ఉపప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. అందువల్ల ఏర్పడిన ఖాళీలో మార్చి 17న కె. హనుమంతయ్య ఛైర్మన్‌గా నియమితులైనారు. ఆ కమిషన్ కేంద్ర-రాష్ట్ర సంబంధాలను పరిశీలించి తగు సిఫారసులు చేసేందుకు 1966లో ఎం.సి. సెతల్వాడ్ అధ్యక్షతన అధ్యయన బృందాన్ని ఒక దానిని నియమించింది. ఆ బృందం సిఫారసులను పరిగణనలోకి తీసుకొని పరిపాలనా సంస్కరణల సంఘం 1969లో తమ నివేదికను

BRAOU

ప్రభుత్వానికి సమర్పించింది. ఆ నివేదిక 1970లో ప్రచురించబడింది (సంస్కరణల సంఘం జూన్ 1970లో రద్దయింది). గవర్నర్ల వ్యవస్థకు సంబంధించి ఈ కమిషన్ చేసిన సిఫారసులు ఈ క్రింద వివరించబడ్డాయి.

(i) రాజకీయానుభవం, పాలనాపరిజ్ఞాన సంపద, రాజకీయ పక్షాలతో నిష్పక్షపాతంగా వ్యవహరించగల ఓర్పు గలవారినే గవర్నర్లుగా నియమించాలి.

(ii) గవర్నర్ పదవీకాలం ఒక పర్యాయానికే పరిమితం కావాలి. పదవీ విరమణ తర్వాత ప్రభుత్వోద్యోగం చేయరాదు. పదవీ విరమణ చేసిన న్యాయమూర్తులను గవర్నర్లుగా నియమించరాదు.

(iii) గవర్నర్ల నియామకం ముఖ్యమంత్రి సలహా, సంప్రదింపులపైననే జరగాలి.

(iv) అంతర్రాష్ట్ర సమితిని ఏర్పాటు చేసి గవర్నర్ తన స్వవివేచనానుసారం ప్రవర్తించడానికి మార్గదర్శక సూత్రాలను అసమితి రూపొందించే టట్లు చేయాలి.

(v) మంత్రి మండలికి విధానసభలో మెజారిటీ లేదని గవర్నర్ భావిస్తే సభను సమావేశపరచి బలపరీక్ష చేయించాలి. అట్లుగాక మంత్రివర్గం విధాన సభ విశ్వాసాన్ని కోల్పోయిందని భావిస్తే విధానసభను సమావేశపరచి సభ విశ్వాసాన్ని పొందమని ముఖ్యమంత్రిని కోరాలి. గవర్నర్ సలహాను ముఖ్యమంత్రి మన్నించినప్పుడు తనంతటతానే సభను సమావేశపరచి మంత్రివర్గంపై విధానసభకు విశ్వాసాన్ని నిర్ధారించుకోవాలి.

4.9.4 జస్టిస్ సర్కారియా కమిషన్ సిఫారసులు

1983 జనవరిలో కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విధానసభలకు జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయం పొందడంతో కాంగ్రెసేతర పార్టీల ప్రభుత్వాలు ఆ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చాయి. అంతకు మునుపే తమిళనాడు, పాండిచ్చేరి, పశ్చిమ బెంగాల్, త్రిపుర, జమ్ము- కాశ్మీర్‌లలో కాంగ్రెసేతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి. ఈ రాష్ట్రాల ముఖ్యమంత్రులంతా రాష్ట్రాలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలని, రాష్ట్రాల ఆర్థిక వనరుల కేటాయింపులను పెంచాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో కేంద్ర-రాష్ట్రాల సంబంధాలను సమీక్షించి తగు సిఫారసులు చేసేందుకు జస్టిస్ రంజిత్ సింగ్ సర్కారియా అధ్యక్షతన ఒక అధ్యయన సంఘాన్ని 1983 జూన్‌లో అప్పటి కేంద్ర ప్రభుత్వం నియమించింది. బి. శివరామన్ (క్యాబినెట్ సెక్రెటరీ) మరియు ఎస్. ఆర్. సేన్ (ఐ.బి.ఆర్.డి. పూర్వపు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్) ఆ కమిటీలోని ఇతర సభ్యులు. ఆ కమిషన్ అగష్టు, 1987లో తన నివేదికను కేంద్రప్రభుత్వానికి సమర్పించింది. గవర్నర్ల నియామకం, గవర్నర్ల స్వతంత్రప్రతిపత్తిని పరిరక్షించడానికి మార్గదర్శక సూత్రాలు, మంత్రి మండలి ఏర్పాటు తొలగింపు విషయంలో గవర్నర్లు అనుసరించవలసిన మార్గదర్శకాలు మొదలగు విషయాలపై ఆ కమిషన్ చేసిన సిఫారసులలో కొన్ని ఈ దిగువన పేర్కొనబడినాయి.

జస్టిస్ సర్కారియా కమిషన్ స్వతంత్రం వచ్చినప్పటి నుండి అక్టోబర్ 1984 వరకు గవర్నర్లు నియామక విధానాన్ని పరిశీలించింది. గవర్నర్లుగా నియమింపబడ్డవారిలో దాదాపు నూటికి అరవైవంతులు తమ నియామకానికి ముందు రాజకీయాలలో చురుకుగా పాల్గొన్న వారేనని అసర్వేలో వెల్లడయింది. దీనిని దృష్టిలో పెట్టుకొని సర్కారియా కమిషన్ గవర్నర్ల నియామకం విషయంలో కొన్ని సూచనలు చేసింది. అవి

BRAOU

(i) గవర్నర్‌గా నియమించబడే వ్యక్తి ప్రజా జీవనంలో ప్రముఖుడై ఉండాలి. కమిషన్ అభిప్రాయం ప్రకారం ఇంతవరకు నియమింపబడిన వారిలో ప్రజా జీవనంలో ప్రముఖులైనవారి సంఖ్య 50% కంటే తక్కువ. ఈ సంఖ్య 1980 తర్వాత మరింత పడిపోయిందని కూడా కమిషన్ అభిప్రాయపడింది.

(ii) రాష్ట్రానికి సంబంధించిన రాజకీయాలతో సంబంధం లేనివాడై ఉండాలి.

(iii) గవర్నర్‌గా నియమించబడే వ్యక్తి ఆ రాష్ట్రానికి చెందనివాడై ఉండాలి.

(iv) రాజకీయాలలో చురుకుగా పాల్గొనని వాడై ఉండాలి.

(v) మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలి.

(vi) కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీని చిన్నయైన పార్టీ లేదా పార్టీల కూటమి ఉన్న రాష్ట్రాలకు గవర్నర్లను నియమించేప్పుడు కేంద్రంలోని అధికార పార్టీకి చెందిన వ్యక్తిని నియమించరాదు.

(vii) సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రిని తప్పక సంప్రదించాలి.

(i) ఒకసారి నియామకం జరిగితే 5 సంవత్సరాల వరకు అదేవ్యక్తిని గవర్నర్‌గా పదవిలో కొనసాగనియ్యాలి.

(ii) ప్రత్యేక పరిస్థితులలో గవర్నరును పదవీకాలం ముగియక మునుపే తొలగించవలసి వస్తే ముందుగా ఆయనకు నోటీసు ఇచ్చి సంజాయిషీ తీసుకోవాలి. ఆ సంజాయిషీని ఉపరాష్ట్రపతి, భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ సభాపతి సభ్యులుగా ఉన్న ఉన్నత స్థాయి కమిటీ పరిశీలించి ఇచ్చిన సిఫారసులు ఆధారంగానే తొలగించాలి.

(iii) పదవీకాలం మధ్యలోనే గవర్నర్‌ను తొలగించినా లేదా బదలీచేసినా అందుకు సంబంధించిన కారణాలను పార్లమెంటుకు తెలియజేయాలి.

(i) అసెంబ్లీలో మెజారిటీ ఉన్న పార్టీ లేదా పార్టీల కూటమి ఎన్నుకున్న నాయకులనే ముఖ్యమంత్రిగా నియమించాలి.

(ii) మంత్రిమండలికి అసెంబ్లీలో మెజారిటీ ఉన్నంత కాలం ఆ మంత్రి వర్గాన్ని రద్దు చేయరాదు.

(iii) అపద్ధర్మం ప్రభుత్వం ప్రధాన నిర్ణయాలు తీసుకోకుండా ఉండే సంప్రదాయాన్ని నెలకొల్పాలి.

(iv) ఏకారణంగానైనా వైదొలుగుతున్న మంత్రివర్గాన్ని అపద్ధర్మ మంత్రివర్గంగా కొనసాగించడానికి వీలులేనప్పుడు గవర్నర్ రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయకుండా ఉంచి తాత్కాలికంగా రాష్ట్రపతి పాలనకు సిఫారసు చెయ్యాలి.

(i) గవర్నర్ తన పదవీకాలం ముగిసిన తర్వాత తిరిగి రాజకీయాలలోకి ప్రవేశించరాదు

(ii) లాభదాయకమైన ఏపదవినీ చేపట్టరాదు. అయితే రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి పదవులకు పోటీ చేయవచ్చు.

పైన తెల్పిన వివిధ కమిషన్లు చేసిన సిఫారసులు ఆధారంగా తీసుకుని గవర్నర్ నియామకం, తొలగింపు, బదిలీకి సంబంధించియేగాక విచక్షణాధికారాలను వినియోగించడంలో కూడా మార్గదర్శక

BRAOU

సూత్రాలను రూపొందించి వాటికి చట్టబద్ధతను కల్పిస్తే గవర్నర్లు వ్యవస్థపై నేడు విస్తృతంగా వస్తున్న విమర్శలు రాకుండా ఆవ్యవస్థ వివాదాస్పదం కాకుండా ఉండడానికి వీలుంటుంది.

4.10 గవర్నర్ల వ్యవస్థ ప్రాముఖ్యత

గవర్నర్ వ్యవస్థలో కొన్ని లోపాలున్నప్పటికీ ఆ పదవిని రద్దు చేయాలనడం సమంజసంకాదు. అయితే ఆ వ్యవస్థ వివాదాస్పదం కాకుండా ఉండాలంటే గవర్నర్ పదవిని, గవర్నర్‌కు ఉన్న అధికారాలను, విధులను కేంద్రం జోక్యానికి అతీతంగా ఉంచడానికి కొన్ని రాజ్యాంగ బద్ధమైన సంస్కరణలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉంది. భారత రాజ్యాంగంలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో గవర్నర్ కల్గియుండే పాత్రయే గవర్నర్ వ్యవస్థకు ఎంతో ప్రాముఖ్యతను కల్పిస్తుంది.

గవర్నర్ వ్యవస్థ ప్రాముఖ్యాన్ని నానీఫాల్కీవాలా ఈ విధంగా పేర్కొన్నాడు "రాష్ట్ర ప్రజల మౌలిక సమతుల్యాన్ని కనిపెట్టి కాపాడే సాధనంగానూ, రాష్ట్రంలో రాజ్యాంగ ఆదేశాలు అమలుజరిపేటట్లు చూసే అధికారంగాను రాజ్యాంగం గవర్నర్‌ను ఉద్దేశించింది".

రాజ్యాంగ పరిషత్‌లో సభ్యుడు, సుప్రసిద్ధ న్యాయవాది అయిన అల్లాడి కృష్ణ స్వామి అయ్యర్ గవర్నర్ వ్యవస్థను గురించి ఈ విధంగా అన్నాడు. "గవర్నర్ రాష్ట్రమునకు రాజ్యాంగబద్ధ అధిపతి. ముఖ్యమంత్రికి మరియు అతని మంత్రిమండలికి సునిశిత మంత్రాంగవేత్త మరియు సలహాదారుడు. ("A Governor should be a constitutional head of the state a sagacious counsellor, and advisor to the chief minister and his cabinet")

అదేవిధంగా "గవర్నర్ రాష్ట్రంలో ఒక విడదీయరాని భాగం అనీ, కార్యా నిర్వాహణ విభాగానికి రాజ్యాంగ అధినేతయని, శాసనసభలో రాజ్యాంగ బద్ధమైన భాగస్వామియని, రాష్ట్ర సర్వసత్తాక ప్రతిపత్తికి వెన్నెముక అని ఎం.ఏన్. బెక్ తెలిపారు".

రాజ్యాంగ సభ సభ్యులలో ఒకరైన కె.ఎం. మున్షి గవర్నర్‌ను గురించి ఈ విధంగా వ్యాఖ్యానించాడు. "గవర్నర్ రాజ్యాంగ రక్షకుడు మరియు రాష్ట్రాన్ని కేంద్రంలో అనుసంధానించు భారత రాజ్యాంగ ఏకతను కాపాడు వ్యక్తి". ("The Governor is the watch dog of the Constitutional Propriety and the link which binds the state to the centre, Thus securing the constitutional unity of India").

ఆంధ్రప్రదేశ్‌లో పనిచేసిన గవర్నర్ల పట్టిక

పేరు	కాలం	
	నుండి	వరకు
1. సి. ఎం. త్రివేది	1-11-1956	31-7-1957
2. భీమ్‌సేన్ సచార్	1-8-1957	6-9-1962
3. జనరల్ ఎన్. ఎం. నగేష్	7-9-1962	3-5-1964
4.వెట్టం ధాను పిళ్ళై	4-5-1962	10-4-1968
5. ఖందూభాయ్ దేశాయ్	11-4-1968	25-1-1975

Dr. BRAOU LIBRARY Acc. No. 115068 320 RAJ

పేరు	కాలం	
	నుండి	వరకు
6. ప్రధాన న్యాయమూర్తి ఓబుల్ రెడ్డి	26-1-1975 (తాత్కాలిక గవర్నర్)	10-1-1976
7. మోహన్‌లాల్ సుఖాడియా	10-1-1976	15-6-1976
8. ఆర్. డి. భండారె	16-6-1976	16-2-1977
9. ప్రధానన్యాయమూర్తి బి. జె. దివాన్	17-2-1977 (తాత్కాలిక గవర్నర్)	5-5-1977
10. శ్రీమతి శారద ముఖర్జీ	5-5-1977	12-8-1978
11. కె. సి. అబ్రహం	14-8-1978	13-8-1983
12. రామ్‌లాల్	14-8-1978	13-8-1983
13. శంకర్ దయాల్ శర్మ	29-8-1984	15-11-1985
14. శ్రీమతి కుముద్‌బెన్ జోషి	25-11-1985	7-2-1990
15. కృష్ణకాంత్	7-2-1990	ఇప్పటివరకు

1956లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి ఇంతవరకు రాష్ట్రంలో 15 మంది గవర్నర్లు పనిచేశారు. నాల్గయిదు సంవత్సరాలపాటున్నది ఐదుగురు. 1956 నుండి 1982 వరకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్లుగా పనిచేసిన వారెవ్వరు వివాదాస్పదం అయ్యేట్లుగా ప్రవర్తించలేదు. 1983 లో రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 1990 వరకు ముఖ్యమంత్రి, గవర్నర్‌లను మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. 1984 లో గవర్నర్ రామ్‌లాల్ శాసనసభలో మెజారిటీ మద్దతు ఉన్న ఎన్. టి రామారావు ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి తెలుగు దేశం నుండి చీలి బయటకు వచ్చిన ప్రజాస్వామ్య తెలుగు దేశం పార్టీని స్థాపించిన నాదెండ్ల భాస్కర రావును ముఖ్యమంత్రిగా నియమించడం తీవ్ర విమర్శకు గురి అయ్యింది. ఇది గవర్నర్ వ్యవస్థనే రద్దు చేయాలనే డిమాండ్‌కు దారితీసింది. ఆ తదుపరి రాష్ట్ర గవర్నర్‌గా వచ్చిన శంకర్ దయాల్‌శర్మ తెలుగు దేశం ప్రభుత్వాన్ని పునరుద్ధరించడంతో ముఖ్యమంత్రి గవర్నర్‌ల మధ్య మళ్ళీ సత్సంబంధాలు ఏర్పడ్డాయి. అయితే అయనకూడా ఎన్. టి. రామారావు మంత్రి మండలి సిఫారసు చేసిన మూడు ఆర్డినెన్స్‌లను తిరిగి జారీ చేయడానికి తిరస్కరించిన సంఘటన ఒకటి ఉంది. ఆ తర్వాత రాష్ట్ర గవర్నర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన కుముద్ బెన్‌జోషి వ్యవహరించిన తీరు తిరిగి గవర్నర్, ముఖ్యమంత్రి మధ్యనున్న సంబంధాలను భగ్నపరచింది. లోకాయుక్త నియామకం, కాకతీయ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు వైస్ ఛాన్సలర్లను నియమించడం, రాష్ట్ర కర్షక పరిషత్ సంబంధిత ఇతర సంస్థ బిల్లులకు ఆమోదం తెలపడం మొదలగు విషయాలలో గవర్నర్ వ్యవహరించిన తీరు మొత్తం గవర్నర్ల వ్యవస్థనే వివాదస్పదం చేసింది. ప్రస్తుత గవర్నర్ కృష్ణకాంత్ కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియమించబడ్డప్పటికీ, ముఖ్యమంత్రికీ, గవర్నర్‌కు మధ్య సంబంధాలు సజావుగానే కొనసాగుతున్నాయి. ఈయన మధ్యపాన నిషేధం లాంటి నిర్మాణాత్మక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనుచున్నాడు.

DRAOU

4.11 సారాంశం

గవర్నర్ రాష్ట్రమునకు రాజ్యాంగాధిపతి. భారత రాజ్యాంగం రాష్ట్రమునకు చెందిన కార్య నిర్వహణాధి కారములన్నింటినీ గవర్నర్ నందుంచింది.

గవర్నర్‌ను ఎన్నుకునే విధానం ప్రవేశపెట్టాలా లేదా నియమించే పద్ధతిని అనుసరించాలా అనే అంశాన్ని గూర్చి రాజ్యాంగ సభ సమగ్రంగా చర్చించి చివరకు రాష్ట్రపతిచే నియమించే పద్ధతిని ఆమోదించింది. రాజ్యాంగంలో ఆ పద్ధతిని పొందు పరచింది. గవర్నర్ నియామకం విషయంలో రెండు సంప్రదాయాలు ఏర్పడ్డాయి. (1) సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించడం (2) ఆ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని నియమించడం. గవర్నర్ పదవీకాలం సాధారణంగా ఐదు సంవత్సరాలు. అయితే పదవీకాల పరిమితి ముగియక మునుపే రాష్ట్రపతి తన అభీష్టాన్ని ఉపసంహరించటం ద్వారా గవర్నర్‌ను పదవినుండి తొలగించవచ్చు. లేదా ఒక రాష్ట్ర గవర్నర్‌ను మరో రాష్ట్రం బదిలీ చేయవచ్చు. గవర్నర్‌కు నెలకు వేతనం 1000 రూ.లు. దీనితోపాటు ఇతర అలవెన్సులు మరియు సౌకర్యాలు కూడా గవర్నర్‌కు కల్పించబడతాయి. గవర్నర్‌గా నియమింప బడ్డ వ్యక్తి రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో పదవీ ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టాలి.

రాష్ట్ర గవర్నర్ అంధికారాలను (1) కార్యనిర్వహక (2) శాసన సంబంధమైన (3) ఆర్థికపరమైన (4) న్యాయ సంబంధమైన (5) విచక్షణ మరియు ప్రత్యేక అని ఐదు విధాలుగా విభజించవచ్చు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని మరియు మంత్రిమండలి సభ్యులను, రాష్ట్రానికి ఉన్నతోద్యోగులను, రాష్ట్ర అధికారపరిధికి లోబడి ఉండే కమిషన్ల చైర్మన్లను మరియు సభ్యులను సమాపేశ పరుస్తాడు, దీర్ఘకాలిక వాయిదా వేస్తాడు మరియు రెండు సభలున్నచోట దిగువ సభను రద్దు చేస్తాడు. అవసరమని భావించినపుడు శాసనసభకు గవర్నర్ సందేశాలు పంపవచ్చు. నూతనంగా శాసనసభ ఏర్పడినప్పుడు గాని లేదా ప్రతి సంవత్సరం బడ్జెట్ సమావేశాలప్పుడుగానీ శాసనసభ నుద్దేశించి ప్రసంగిస్తాడు. రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదం కావాలి. గవర్నర్ తన ఆమోదాన్ని తెలుపవచ్చు లేదా తిరస్కరించనూ వచ్చు. లేదా పునఃపరిశీలనకు శాసనసభకే తిప్పి పంపవచ్చు లేదా రాష్ట్రపతి ఆమోదానికై రిజర్వు చేయవచ్చు.

రాష్ట్ర బడ్జెట్ గవర్నర్ పేరుననే రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టబడుతుంది. గవర్నర్ ఆమోదం లేకుండా ఆర్థిక బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టుటకు వీలులేదు. పన్నులను పెంచుటకుగాని, కొత్త పన్నులను విధించుటకుగానీ గవర్నర్ ఆమోదం కావాలి.

రాష్ట్ర న్యాయాధికార పరిధికి లోబడి గవర్నర్ వ్యక్తులకు న్యాయస్థానాలిచ్చిన శిక్షలను రద్దు చేయవచ్చు లేదా శిక్షలను తగ్గించవచ్చు లేదా ఒక శిక్షను మరో శిక్షగా మార్చవచ్చు లేదా శిక్ష అమలును తాత్కాలికంగా నిలుపుదల చేయవచ్చు.

అసాధారణ పరిస్థితుల్లో వ్యవహరించడానికి రాజ్యాంగం గవర్నర్‌కు కొన్ని విచక్షణ మరియు ప్రత్యేకాధికారాలను కల్పించింది. ఈ అధికారాలను మంత్రిమండలి సలహా ప్రకారం కాకుండా తన విచక్షణ నుపయోగించి గవర్నర్ చెలాయించవచ్చు. ఈ అధికారాలు గవర్నర్ వ్యవస్థకు ప్రత్యేక పాత్రను కల్పిస్తున్నాయి. అయితే వీటి వల్లే గవర్నర్ వ్యవస్థపై విమర్శలు వస్తున్నాయి. నేడు గవర్నర్ల వ్యవస్థ మరియు గవర్నర్లపై తీవ్రమైన విమర్శలు రావడానికి కారణాలను రెండు విధాలుగా విభజింపవచ్చు. అవి (1) గవర్నర్లను నియమించడం, తొలగించడం, మరియు బదిలీ విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానం (2) గవర్నర్లు అనేక సందర్భాలలో తీసుకుంటున్న చర్యలు అంటే

BRAOU

(ఎ) ముఖ్యమంత్రుల నియామకం (బి) ముఖ్యమంత్రుల తొలగింపు (సి) మంత్రుల తొలగింపు (డి) ప్రధాన అధికారుల నియామకం తొలగింపు (యి) శాసనసభను సమావేశపరచడం, వాయిదా (దీర్ఘకాలిక) వేయడం మరియు రద్దు చేయడం (ఎఫ్) ఆర్డినెన్సులను జారీచేయడం (జి) శాసన సభలు ఆమోదించిన బిల్లులకు అంగీకారం తెలుపడం (హెచ్) రాష్ట్రములో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడానికి నివేదికలు పంపడం (ఐ) ఇతర విషయములు.

గవర్నర్లు అనుసరిస్తున్న విధానంపై తీవ్రమైన విమర్శలు రావడమేకాక అసలు ఆవ్యవస్థనే రద్దు చేయాలనే ప్రతిపాదనను కూడా కొన్ని రాజకీయ పార్టీలు చేశాయి. గవర్నర్ వ్యవస్థను రద్దుచేయడానికి బదులు వివిధ కమిషన్ల సిఫారసుల ఆధారంగా కొన్ని మార్గదర్శక సూత్రాలను రూపొందించి వాటికి రాజ్యాంగ బద్ధతను కల్పిస్తే గవర్నర్ వ్యవస్థ వివాదాస్పదం కాకుండా ఉండగలుగుతుంది. గవర్నర్ వ్యవస్థను గురించి వివిధ పాలనా వేత్తలు, రాజ్యాంగ సభ సభ్యులు, న్యాయశాస్త్ర నిపుణులు ఇచ్చిన అభిప్రాయం ప్రకారం పరిశీలిస్తే ఆ వ్యవస్థను రద్దు చేయాలనడం సమంజసం కాదనిపిస్తుంది.

— కె. రంగారావు.

4.12 చదువదగిన పుస్తకాలు

1. J. R. Siwachi : Dynamics of Indian Government and Politics (Revised and second Edition)
2. J. R. Johari : Indian Government and Politics
3. Dr. K. R. Acharya & Others : Perspectives of Indian Government and Politics
4. D.D. Basu : Introduction to the Constitution of India
5. M.V. Pylee : India's Constitution
6. K.H. Shivaji Rao F.D. Vakil : Indian Government and Politics
7. S. R. Maheswari : President Rule in India
8. A. S. Narang : Indian Government and Politics
9. Iqbal Narayan : State Politics in India
10. నిమ్మగడ్డ వెంకటసుబ్బారావు : కేంద్ర, రాష్ట్ర సంబంధాలు (సంకలనం)
11. డా. యం. సత్యనారాయణరావు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు

BRAOU

4.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో జవాబు లివ్వండి.

1. రాష్ట్ర గవర్నర్ నియామకం మరియు అధికారాలు వివరించండి.
2. గవర్నర్ వ్యవస్థను వివాదాస్పదం చేస్తున్న వివిధ కారకాలను పరిశీలించండి.

3. గవర్నర్ల వ్యవస్థకు సంబంధించి వివిధ కమిషన్ల సిఫారసులను వివరించండి.

4. గవర్నర్ల వ్యవస్థకు సంబంధించి సర్కారియా కమిషన్ సిఫారసులను విశ్లేషించండి.

5. మారుతున్న పరిస్థితుల ఆధారంగా గవర్నర్ పాత్రను చర్చించండి.

కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయండి.

1. గవర్నర్ విచక్షణాధికారాలు

2. గవర్నర్ - ముఖ్యమంత్రి సంబంధాలు

3. భగవాన్ సహాయ కమిటీ

4. ఛాన్సలర్‌గా గవర్నర్ పాత్ర

BRAOU

భాగం-5 : కార్యనిర్వాహకవర్గం

విషయక్రమం

5.1 లక్ష్యాలు

5.2 పరిచయం

5.3 ముఖ్యమంత్రి నియామకం

5.4 ముఖ్యమంత్రి అధికారాలు, విధులు

5.5.0 ముఖ్యమంత్రి

5.5.1. మంత్రిమండలి - ముఖ్యమంత్రి

5.5.2. ముఖ్యమంత్రి - గవర్నరు సంబంధాలు

5.5.3. ముఖ్యమంత్రి - శాసనసభ సంబంధాలు

5.6 మంత్రిమండలి నియామకం, విధులు

5.7 మంత్రిమండలి - గవర్నర్ సంబంధాలు

5.8 మంత్రిమండలి శాసనసభ సంబంధాలు

5.9.0 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - ముఖ్య నిధానాలు

5.9.1. మద్యపాన నిషేధం

5.9.2. రిజర్వేషన్లు

5.9.3. వ్యవసాయ విధానాలు

5.9.4. అనుసూచిత కులాలసంక్షేమం

5.9.5. అనుసూచిత జాతుల సంక్షేమం

5.9.6. ఇతర విధానాలు

5.10 మంత్రులు-పౌర ఉద్యోగుల మధ్య సంబంధాలు

5.11 కార్యనిర్వాహకుని ప్రాధాన్యత

5.12 సారాంశం

5.13 చదువదగిన పుస్తకాలు

5.14 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

5.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన మీరు

- ముఖ్యమంత్రి నియామకం, అధికారాలు, విధులు
- ముఖ్యమంత్రి-మంత్రివర్గం - శాసనసభ సంబంధాలు
- ప్రభుత్వ విధానాల గురించి బాగా వివరించగలుగుతారు.

5.2 పరిచయం

రాష్ట్రస్థాయి పరిపాలనా వ్యవస్థలో రాష్ట్రముఖ్యమంత్రి యధార్థమైన అధిపతి. ఈ పదవి రాష్ట్రస్థాయిలో అత్యంత ముఖ్యమైనది. పాలనా వ్యవహారంలో తగిన విధాన రూపాలను రూపొందించడంలోను, వాటిని కార్యరూపంలో పెట్టడంలోనూ ముఖ్యమంత్రి మంత్రిమండలికి నాయకత్వం వహిస్తారు. అందుకే రాష్ట్ర రాజకీయాలలో ఆయన పాత్ర కీలకమైనది.

5.3 ముఖ్యమంత్రి నియామకం

సాధారణంగా రాష్ట్రశాసనసభ ఎన్నికల్లో మెజారిటీ సాధించిన పార్టీ నాయకుడినే ముఖ్యమంత్రిగా నియమిస్తారు. భారత రాజ్యాంగ చట్టంలోని 164 (1) నిబంధన ప్రకారం రాష్ట్ర గవర్నరు మూడు విధానాలను అనుసరిస్తారు. మొదటి విధానంలో గవర్నరు ప్రజాసంక్షేమం దృష్ట్యా స్థిరమైన ప్రభుత్వాన్ని స్థాపించడానికి వీలుగా శాసనసభలో అత్యధిక మెజారిటీ ఉన్న పార్టీ నాయకుడిని ముఖ్యమంత్రి పదవికి ఆహ్వానిస్తారు. కేంద్రంలో ఒకపార్టీ అధికారంలో ఉండి, రాష్ట్ర శాసనసభలో మరొక పార్టీకి మెజారిటీ లభించినప్పుడు ఆ రాష్ట్ర గవర్నరు ఆ మెజారిటీ పార్టీ నాయకుడినే ముఖ్యమంత్రిగా నియమిస్తారు. గవర్నరుకు పార్టీతో సంబంధం ఉండదు. ఉదాహరణకు 1967 లో తమిళనాడు రాష్ట్రంలో ప్రాంతీయపార్టీయైన డి. యం. కె. శాసనసభలో మెజారిటీ లభించింది. ఆ పార్టీ నాయకుడైన శ్రీ అన్నాదొరైని, ఆ రాష్ట్ర గవర్నరు నియమించారు. ఆ విధంగానే 1978 లో కేంద్రంలో నియమించారు. ఆ విధంగానే 1978 లో కేంద్రంలో జనతాపార్టీ అధికారంలో ఉండగా ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కాంగ్రెస్ (ఐ)కి మెజారిటీ లభించింది. అప్పటి గవర్నరు ఆ మెజారిటీ పార్టీ నాయకుడైన డాక్టర్ యం. చెన్నారెడ్డిని ముఖ్యమంత్రిగా నియమించారు. రెండవ విధానంలో - శాసనసభలో ఏ పార్టీకీ విస్పష్టమైన మెజారిటీ లేనప్పుడు గవర్నరు ఆ సభలో మెజారిటీ సభ్యుల మద్దతు సంపాదించగల నాయకుడిని గుర్తించవలసి ఉంటుంది. శాసనసభలో రెండు లేదా అంతకంటె ఎక్కువ శాసనసభాపక్షాలు, ఐక్యసంఘటనగా ఏర్పడి, సక్రమమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి, పరిపాలన నిర్వహించగలమని గవర్నరుని కోరినట్లయితే, గవర్నరు ఆ ఐక్య సంఘటన నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తారు. ఈ విధంగాకూడా కొన్ని రాష్ట్రాలలో జరిగింది. 1969 లో పశ్చిమ బెంగాల్‌లో ఐక్య సంఘటన నాయకుడిగా శ్రీ అజయ్‌ముఖర్జీని గవర్నరు నియమించడం జరిగింది. పంజాబ్‌లో శ్రీగురునాన్ సింగ్‌ను ఈ పద్ధతిలోనే ముఖ్యమంత్రిగా నియమించారు. మూడవ విధానంలో ఐక్య సంఘటనను ఏర్పరచి, ఉమ్మడి నాయకుడిని ఎన్నుకోవడంలో శాసన సభాపక్షాలు విఫలమైతే, అప్పుడు గవర్నరు తన విచక్షణాధికారాన్ని ఉపయోగించి ముఖ్యమంత్రిని నియమించవచ్చు. ఈ విషయంలో గవర్నరు స్వయంగా ఒక నిర్ణయానికి రాలేనట్లయితే, అప్పుడు అడ్వకేటు జనరల్‌ను సంప్రదిస్తారు. శాసనసభా పక్షాలు ఒక అంగీకారానికి వచ్చే అవకాశాలు లేవనిగాని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి

అవసరమైన సభ్యుల మద్దతును కూడగట్టగల స్థితిలో ఏ ఒక్క పార్టీ లేదనిగాని గవర్నరు భావిస్తే - భారత రాజ్యాంగం 356 వ అధికరణ ప్రకారం - రాష్ట్ర పరిస్థితిని తెలియజేస్తూ రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాల్సిందిగా ఆయన సిఫారసు చేయవచ్చు. ఈ విధానాన్ని బీహార్ రాష్ట్రంలో అనుసరించారు.

ముఖ్యమంత్రి నియామకంలో పలుమార్లు పలు సమస్యలు తలెత్తాయి. తమిళనాడు రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై స్వర్గస్థులైన తర్వాత అప్పటి డి. యం. కె. పార్టీ శ్రీ కరుణానిధిని పార్టీ నాయకునిగా ఎన్నుకొంది. అప్పటి గవర్నరు శ్రీకరుణానిధిని ముఖ్యమంత్రిగా నియమించారు. పలువురు నాయకులు ఆ నాయకత్వానికి పోటీపడినట్లయితే ముఖ్యమంత్రి నియామకంలో గవర్నరుకు కొంత క్లిష్ట పరిస్థితి ఏర్పడుతుంది. ఈ విధమైన సమస్య ఓ సారి గుజరాత్‌లో ఏర్పడింది. గుజరాత్ రాష్ట్రంలో శ్రీ చిమన్‌భాయ్ పటేల్, శ్రీకాంత్‌లాల్ ఘియాలర మధ్య నాయకత్వం కోసం పోటీ ఏర్పడినప్పుడు, ఢిల్లీలో నాయకత్వ సమస్యను పరిష్కరించుకున్న తర్వాతనే అరాష్ట్ర గవర్నరు శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌ను ముఖ్యమంత్రిగా నియమించారు. ఒకవేళ రెక్కు రాజకీయ పక్షాల నాయకులు ముఖ్యమంత్రి పదవికి పోటీ పడినప్పుడు గవర్నరు పరిస్థితిని అన్ని విధాలుగా పరిశీలించి, స్థిరమైన మంత్రివర్గాన్ని ఏర్పరచగల వ్యక్తినే రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమించాలి. ఇలాంటి సందర్భాలలో నియామకం విషయంలో గవర్నరు తనకున్న విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఈ సందర్భంలో ముఖ్యంగా రెండు విషయాలను గమనించాలి. మొదటిది కేంద్రనాయకులు ముఖ్యమంత్రి నియామకం విషయంలో జోక్యం చేసుకోవడం, రెండోవది ముఖ్యమంత్రిగా నియమితుడయ్యే వ్యక్తి ఆ శాసనసభలో సభ్యుడుగా ఉండాలనే నిబంధన రాజ్యాంగంలో లేకపోవడం. మొదటి విషయాన్ని పరిశీలిస్తే కేంద్రనాయకులు ముఖ్యమంత్రి నియామకంలో జోక్యం చేసుకొని కొంత అస్థిరత్వానికి దోహదం చేస్తారని తెలుస్తుంది. గుజరాత్‌లో శ్రీ చిమన్‌భాయ్‌పటేల్, శ్రీకాంత్‌లాల్ ఘియాల పోటీలోను, కార్ణాటక రాష్ట్రంలో శ్రీదేవరాజ్ ఆర్స్, శ్రీ సిద్ధ వీరప్పల పోటీలలోను కేంద్రనాయకులు జోక్యం చేసుకొని నాయకత్వ సమస్యను పరిష్కరించారు. రెండోది ముఖ్యమంత్రిగా నియమితుడయ్యే వ్యక్తి శాసనసభలోగాని, శాసనమండలిలోగాని సభ్యుడయి ఉండాలని రాజ్యాంగం పేర్కొనలేదు. కాని ఆ వ్యక్తి శాసన సభలోగాని, శాసన మండలిలోగాని సభ్యుడుకాని షక్షంలో మంత్రివర్గంలో చేరిన ఆరునెలల్లోగా ఈ రెండు సభలలో దేనిలోనైనా సభ్యత్వం పొందాలని రాజ్యాంగం పేర్కొన్నది. పాలనా-సంస్కరణల సంఘం ముఖ్యమంత్రిగా నియమితుడయ్యే వ్యక్తి తప్పనిసరిగా శాసన సభలో సభ్యుడై ఉండాలని సూచించింది. కాని, 1952 ఎన్నికల్లో బొంబాయి రాష్ట్రంలో శ్రీ మొరార్జీదేశాయ్ ఓడిపోయినా ఆయన్ని ఆ రాష్ట్రముఖ్యమంత్రిగా నియమించారు. తర్వాత ఆయన విధానమండలికి ఎన్నికయ్యారు. అదే సంవత్సరం మద్రాసు రాష్ట్రంలో విధానమండలి సభ్యుడైన శ్రీ రాజగోపాలాచారిని ముఖ్యమంత్రిగా నియమించారు. అలాగే బీహార్‌లో శ్రీ బి.పి. మండల్ విధానమండలికి ఎన్నికై రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో అంజయ్య ముఖ్యమంత్రి పదవి చేపట్టినాటికి, ఆయనకు రెండు సభల్లో దేనిలోనూ సభ్యత్వం లేదు. తర్వాత నిర్ణీత సమయంలోగా శాసనసభకు ఎన్నికయ్యారు. ఈ సందర్భంలో కోర్టు తీర్పు కూడ యిచ్చింది. శాసనసభ లేదా శాసనమండలి సభ్యుడు కాని వ్యక్తిని ముఖ్యమంత్రిగా నియమించడం భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉందని ఉత్తరప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషన్ వేయడం జరిగింది. భారత రాజ్యాంగంలోని 226 వ నిబంధన ప్రకారం హంశరన్ శర్మ వర్సెస్ సి. బి. గుప్తా కేసులో - మంత్రులుగా నియమితుడు కావడానికి ఒక వ్యక్తి శాసనమండలిలోగాని, శాసనసభలో గాని సభ్యుడయి ఉండాలని, సభ్యుడుకాని షక్షంలో ఆరునెలల్లోగా సభ్యత్వం తప్పక పొందాలని సి.బి. గుప్తాను ముఖ్యమంత్రిగా నియమించే సమయాన, ఆయన రాష్ట్రంలోని శాసనసభలలో సభ్యుడు కానందున రాజ్యాంగ రీత్యా ఆ నియామకం చెల్లనేరదని అభ్యంతరం వచ్చింది. రాష్ట్ర హైకోర్టు ఆ వాదనను పూర్తిగా తిరస్కరించింది. మంత్రులనగా

BRAOU

ముఖ్యమంత్రి కూడ భావించాలని, మంత్రి వర్గంలో ముఖ్యమంత్రి అని కూడ మంత్రులు భాగ మని, ముఖ్యమంత్రి నియామకం విషయంలో నిర్దిష్ట వ్యక్తికి శాసనసభలలో సభ్యత్వం లేకున్నా నియమించవచ్చని కోర్టు తీర్పు చెప్పింది.

శాసనసభ విశ్వాసమున్నంత వరకే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవిలో ఉంటాడు. శాసనసభలో విశ్వాసం కోల్పోయిన వెంటనే ఆయన తప్పక రాజీనామా చేయాలి. అధికార పార్టీనుంచి పెద్ద సంఖ్యలో ఫిరాయింపులు జరిగితే ఆయన రాజీనామా చేయక తప్పదు. ఇటువంటి సందర్భాలలో గవర్నర్లు మూడు పద్ధతులను అవలంబించారు. ఫిరాయింపులను నిర్లక్ష్యం చేయడం మొదటి పద్ధతి. ముఖ్యమంత్రి శాసనసభను సమావేశపరచి మెజారిటీ నిరూపించుకోవాలని కోరడం రెండో పద్ధతి. ముఖ్యమంత్రిని తక్షణమే రాజీనామా చేయాలని అడగడం లేదా ఆయన తన మెజారిటీని రుజువు చేసుకునే అవకాశం ఇవ్వకుండానే ఆయన్ని బర్తరఫ్ చేయడం మూడోపద్ధతి.

1968 లో బీహార్‌లో ఆరాష్ట్ర గవర్నరైన శ్రీ అనంతశయనం అయ్యంగార్, మధ్యప్రదేశ్‌లో గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి, 1969లో ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ బి. గోపాల్‌రెడ్డి, 1973లో ఒరిస్సాలో గవర్నర్ శ్రీ జెట్టి ఫిరాయింపులను నిర్లక్ష్యం చేయడం అనే మొదటి పద్ధతిని అనుసరించారు.

రెండవ పద్ధతిని 1968 లో పశ్చిమ బెంగాల్ గవర్నరైన శ్రీ ధర్మవీర్, 1970లో పంజాబ్‌లో గవర్నరు శ్రీ డి.సి. పావతే, 1970లో గవర్నరైన శ్రీ అన్సారీ ఒరిస్సాలోను, 1973లో మణిపూర్‌లో గవర్నరు శ్రీ బి. కె. నెహ్రూ అవలంభించారు. ఈ పద్ధతిలో ఒక విషయాన్ని గుర్తించాల్సి ఉంటుంది. నిర్ణీత కాలంలో తిరిగి తన మెజారిటీ రుజువు చేసుకోవలసిందిగా, అందుకు శాసన సభను సమావేశ పరచాల్సింది అని గవర్నర్ కోరినప్పుడు ముఖ్యమంత్రి అందుకు తిరస్కరిస్తే, ఆయనను బర్తరఫ్ చేయవచ్చు, అటువంటి సందర్భం 1967 లో పశ్చిమబెంగాల్‌లో ఏర్పడింది. దరిమిలా అప్పటి గవర్నర్ శ్రీ ధర్మవీర ముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీని బర్తరఫ్ చేశారు.

మూడవ పద్ధతిని 1984 లో జమ్ము - కాశ్మీర్ గవర్నరు శ్రీ జగమోహన్ ముఖ్యమంత్రి డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా విషయంలో 1984 లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీరామ్‌లాల్ ముఖ్యమంత్రి శ్రీ రామారావు విషయంలో అనుసరించారు. జమ్ము - కాశ్మీర్‌లో అధికారపార్టీకి చెందిన నేషనల్ కాన్ఫరన్స్‌కు చెందిన 12 మంది శాసనసభ సభ్యులు 1984 జూలై 2 న ముఖ్యమంత్రి అయిన డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా మంత్రి వర్గానికి మద్దతు ఉపసంహరించుకోవడంతో డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా తన మెజారిటి నిరూపించుకొనేందుకు శాసనసభను సమావేశపరచాలని గవర్నర్ శ్రీ జగ్‌మోహన్‌ను కోరారు. గవర్నర్ ఆ కోరికను తిరస్కరించి జూలై 2న డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా మంత్రి వర్గాన్ని బర్తరఫ్ చేసి, నూతన ముఖ్యమంత్రిగా శ్రీ జి. ఎం. షాను నియమించారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ రామారావు మంత్రివర్గంలో ఆర్థిక శాఖామంత్రి శ్రీ భాస్కరరావు రాజినామాచేసి తనతోపాటు కొందరు శాసనసభ్యులను తీసుకొని వెళ్ళాడు. గవర్నర్ శ్రీరాంలాల్ ఆగష్టు 16 న రామారావు మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి శ్రీ భాస్కరరావును నూతన ముఖ్యమంత్రిగా నియమించారు. తాను శాసనసభ విశ్వాసాన్ని పొందడం కోసం ఆగష్టు 18 న శాసనసభ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీరామారావు గవర్నర్‌కి సలహాయిచ్చారు. గవర్నర్ శ్రీ రామారావు మెజారిటీ విశ్వాసాన్ని కోల్పోయారని విశ్వసించి, ఆ సలహాను తిరస్కరించారు.

రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహింపబడటం లేదని రాజ్యాంగం 356 వ అధికరణం మేరకు గవర్నర్ రాష్ట్రపతికి నివేదిక పంపితే, రాష్ట్రపతి ఆ విషయమై తృప్తి చెందితే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయవచ్చు. 1984 నాటికి ఈ ప్రకరణం ప్రకారం

BRAOU

27 మంది ముఖ్యమంత్రులు బర్తరఫ్ అయ్యారు. వీరిలో 18 మంది గవర్నరు నివేదిక లేకుండానే భర్తరఫ్ కావటం విశేషం. శాసనసభ అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత కూడ ముఖ్యమంత్రి రాజీనామా చేయకపోతే గవర్నర్ ఆయనను బర్తరఫ్ చేయవచ్చు.

పదవీకాలం :

రాజ్యాంగ చట్టప్రకారం ముఖ్యమంత్రి పదవీ కాలం 5 సంవత్సరాలు. ఈ లోగా పదవినుండి ముఖ్యమంత్రిని మూడు విధాలుగా తొలగిపోవచ్చు. 1. చనిపోవుట, 2. రాజీనామా సమర్పించడం, 3. శాసనసభ విశ్వాసాన్ని కోల్పోవడం. గతంలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రుల పదవీ కాలాలను పరిశీలిస్తే గడువు పూర్తికాకుండానే తొలగి పోయారని తెలుస్తుంది. అతి తక్కువకాలం ముఖ్యమంత్రిగా కొనసాగినవారు శ్రీ నాదెండ్ల భాస్కరరావు. ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రులలో మొదటివారైన టంగుటూరి ప్రకాశం పంతులు ఒక సంవత్సరం. చివరవారైన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఒక సంవత్సరం పదవిలో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి 5 నెలల కాలం, నాదెండ్ల భాస్కరారావు 1నెల పదవిలో ఉన్నారు.

ఏ ముఖ్యమంత్రి కూడా రాజ్యాంగ బద్ధంగా లభించిన ఐదేళ్ల పూర్తికాలం పదవిలో కొనసాగలేదు. 5 సంవత్సరాల లోపుననే పదవినుండి తప్పుకొనడం జరిగింది. ఆ తరువాత మరోసారి ముఖ్య మంత్రి కావటం జరిగింది లేదా కేంద్ర ప్రభుత్వంలో చేరడమో, వేరే పదవి చేపట్టడమో జరిగింది. శ్రీ గోపాలరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ చెన్నారెడ్డి గవర్నర్లుగా పదవులు అలంకరించారు. శ్రీ పి.వి. నరసింహారావు ప్రస్తుతం ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నారు. శ్రీ జలగం వెంగళరావు, శ్రీ విజయభాస్కరరెడ్డి - కేంద్రమంత్రివర్గంలో పదవులు పొందారు. ముఖ్యమంత్రుల పదవీకాలం కింది పట్టికలో పొందుపరచాం.

BRAOU

ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రులు

ముఖ్యమంత్రి పేరు	పదవిస్వీకరించిన తేదీ	పదవినుండి తొలగించినతేదీ	మొత్తంపని చేసినకాలం సం-నె-ది.
1. శ్రీ టంగుటూరి ప్రకాశం	1-10-1953	15-11-1954	
2. రాష్ట్రపతి పాలన	16-11-1954	27-3-1955	
3. శ్రీ బెజవాడ గోపాలరెడ్డి	28-3-1955	31-10-1956	

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు

ముఖ్యమంత్రి పేరు	పదవిస్వీకరించిన తేదీ	పదవినుండి తొలగించినతేదీ	మొత్తంపని చేసినకాలం సం-నె-ది.
1. నీలం సంజీవరెడ్డి	1-11-1956	16-4-1957	0-5-5
2. శ్రీ నీలం సంజీవరెడ్డి	17-4-1957	10-1-1960	2-8-23
3. శ్రీ దామోదరం సంజీవయ్య	11-1-1960	12-3-1962	2-2-00

ముఖ్యమంత్రి పేరు	పదవిస్వీకరించిన తేదీ	పదవినుండి తొలగించినతేదీ	మొత్తంపని చేసినకాలం సం-నె-ది.
4. శ్రీ నీలం సంజీవరెడ్డి	12-3-1962	29-2-64	1-11-06
5. శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి	29-3-1964	6-3-1967	3-0-07
6. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి	6-3-1967	18-7-1969	2-4-12
7. శ్రీ కాసు బ్రాహ్మానందరెడ్డి	18-7-1969	30-9-1971	2-2-12
8. శ్రీ. పి. వి. నరసింహారావు	30-9-1971	20-3-1972	0-5-20
9. శ్రీ. పి. వి. నరసింహారావు	20-3-1972	18-1-1973	0-9-27
10. రాష్ట్రపతిపాలన	18-1-1973	10-12-1973	0-10-22
11. శ్రీ జలగం వెంగళరావు	10-12-1973	6-3-1978	4-2-25
12. డా. మర్రిచెన్నారెడ్డి	6-3-1978	11-10-1980	2-7-4
13. శ్రీ టంగుటూరి అంజయ్య	11-10-1980	24-2-1982	1-4-13
14. శ్రీ భవనం వెంకట్రాం	24-2-1982	20-9-1982	0-6-26
15. శ్రీ కోట్లవిజయభాస్కరరెడ్డి	20-9-1982	9-1-1983	0-3-19
16. శ్రీ ఎన్.టి రామారావు	9-1-1983	16-8-1984	1-7-7
17. శ్రీ నాదెండ్ల భాస్కరరావు	16-8-1984	16-9-1984	0-1-0
18. శ్రీ ఎన్.టి. రామారావు	16-9-1984	9-3-1985	0-5-23
19. శ్రీ ఎన్. టి. రామారావు	9-3-1985	3-12-1989	4-8-24
20. శ్రీ మర్రి చెన్నారెడ్డి	3-12-1989	7-12-1990	1-0-4
21. శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి	17-12-1990	9-10-1992	1-9-22
22. శ్రీ కోట్లవిజయ భాస్కరరెడ్డి	9-10-1992		

BRAOU

భారత రాజ్యాంగంలో ఉపముఖ్యమంత్రిపాత్ర గురించి ఎక్కడా పేర్కొనలేదు. అయినా పరిస్థితుల ప్రభావంవల్ల అప్పుడప్పుడు ఉపముఖ్యమంత్రి పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వంలో ఉపప్రధాన మంత్రి పదవిని నిర్ణయించినట్లుగ మన రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి పదవిని కూడ నిర్ణయించడం జరిగింది. కేంద్రంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్, శ్రీమురార్జిదేశాయ్, శ్రీ దేవీలాల్ లు ఉప ప్రధానమంత్రులుగా పదవులు చేపట్టారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొదటి ఉపముఖ్యమంత్రిగా శ్రీ. కె. వి. రంగారెడ్డి రెండేళ్ల రెండు నెలలకాలం, శ్రీ బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీ జె.వి. నరసింహారావు రెండేళ్ల రెండు నెలల 12 రోజులు, శ్రీ పి.వి. నరసింహారావు రెండుమార్లు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నప్పుడు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి మొదటి దఫా ముఖ్యమంత్రిగా 5 నెలల 20 రోజులు, రెండవదఫా 9 నెలల 9 రోజులు ఆ పదవిలో కొనసాగారు. శ్రీ వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీబి.వి. సుబ్బారెడ్డి 2 సంవత్సరాల 8 నెలల 3 రోజులు ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు.

5.4 ముఖ్యమంత్రి అధికారాలు - విధులు

రాష్ట్ర ముఖ్య మంత్రి రాష్ట్ర పరిపాలనకు సారధి. సక్రమమైన పద్ధతిలో రాష్ట్రాన్ని పాలించుటకు ఆయనకు కొన్ని అధికారాలు, విధులు కల్పించారు. అవి: 1. మంత్రులను నియమించడం, 2. మంత్రులకు వివిధ శాఖలను కేటాయించడం, 3. మంత్రులను పదవినుండి తొలగించడం, 4. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలను నిర్వహించడం, 6. శాసన మండలిలో విప్‌లను నియమించడం, 7. గవర్నర్ నియామకం విషయంలో అభిప్రాయాలు వెలిబుచ్చడం, 8. గవర్నర్‌కు నివేదిక పంపడం, 9. ఇతరాలు. వీటిని గురించి పరిశీలించుదాం.

ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధంగా తనకు సలహా ఇవ్వడానికి, రాష్ట్ర పాలన కార్యక్రమాలను నిర్వహించడానికి మంత్రి మండలిని నియమిస్తారు. మంత్రుల నియామకంలో ప్రాంతీయ కులప్రాతిపదికలను బట్టి నిర్ణయాలు జరుగుతున్నాయి. ఆయన సిఫారస్‌ను బట్టి గవర్నర్ మంత్రిమండలిని నియమిస్తారు. ఆ ఎంపికలో ఆయనకు ఎంతవరకు స్వేచ్ఛ ఉంటుందనేది రెండంశాల మీద ఆధారపడి ఉంటుంది. (1) పార్టీలో ముఖ్యమంత్రికి గల స్థానం 2) రాష్ట్ర శాసన సభలలో పార్టీ బలం. ముఖ్యమంత్రి మంచి వ్యక్తిత్వమున్న నాయకుడైతే, ఈ విధమైన మంత్రుల ఎంపికలో ఆయనకు చాలా స్వేచ్ఛ ఉంటుంది. ఆ విధమైన వ్యక్తిత్వం ఆయనకు లేకపోతే మంత్రులను నియమించడంలో స్వేచ్ఛ పరిమితమే. కేంద్రంలో కాంగ్రెస్ అధికారపార్టీగా వచ్చినప్పుడు మంత్రుల జాబితాలకు అధిష్ఠానవర్గం పేరిట ప్రధానమంత్రి ఆమోదం పొందడం జరుగుతోంది. కాబట్టి కాంగ్రెస్ ముఖ్యమంత్రులకు మంత్రుల నియామకంలో అంతస్వేచ్ఛ ఉండదు. రాష్ట్ర శాసనసభలో పార్టీ బలాన్నిబట్టి మంత్రులను నియమించాల్సి ఉంటుంది. అధికార పార్టీకి చాల తక్కువ మెజారిటీ ఉంటే ముఖ్యమంత్రి ఎక్కువ మందికి మంత్రి పదవులు ఇవ్వాల్సి వస్తోంది. అలాగే, సంకీర్ణ ప్రభుత్వంలో కూడ ముఖ్యమంత్రికి మంత్రుల నియామకంలో అంతగా స్వేచ్ఛ ఉండదు. కారణమేమిటంటే, ఆయా పార్టీలు తమ అభ్యర్థులను నామినేట్ చేస్తారు. వారు నామినేట్ చేసిన పేర్లనే ముఖ్యమంత్రి గవర్నర్‌కు సమర్పిస్తారు. మంత్రిమండలిలో క్యాబినేట్ మంత్రులు, స్టేట్ మంత్రులు, సహాయమంత్రులు అనే భాగాలుంటాయి.

ముఖ్యమంత్రి మంత్రులకు శాఖలను కేటాయిస్తారు. శాఖలను కేటాయించడంలో ఆయనకు పూర్తి స్వేచ్ఛగల వారినే తగిన శాఖలకు నియమిస్తారు. మంత్రి తనశాఖను తగు విధంగా నిర్వహించలేకపోతే, ఆయనను ఆ శాఖనుండి మరొకశాఖకు మార్చవచ్చు. కేటాయించడంలోను, బదిలీ చేయడంలోను తనకు స్వేచ్ఛ ఉంటుంది. కాని సంకీర్ణ ప్రభుత్వంలో శాఖలను కేటాయించడంలోను, బదిలీలలోను వాస్తవంగా పూర్తి స్వేచ్ఛ ఉండదు.

ముఖ్యమంత్రికి మంత్రులను తొలగించే అధికారం ఉంటుంది. గవర్నర్‌కు ఇష్టమున్నంత కాలమే మంత్రిగా కొనసాగగలడని రాజ్యాంగం పేర్కొన్నది. కాబట్టి ఫలానా మంత్రి రాజీనామా చేయాలని ముఖ్యమంత్రి గవర్నర్‌కు సలహా ఇస్తే ఆ మంత్రి తప్పకుండ రాజినామా చేయాలి. ఒకవేళ ఆ మంత్రి రాజినామా సమర్పించని పక్షంలో ముఖ్యమంత్రి మంత్రి మండలి నుండి అతనిని డిస్మిస్ చేయాల్సిందిగా గవర్నర్‌కు సిఫారస్ చేస్తారు. గవర్నర్ అతని సిఫారస్‌ను బట్టి తొలగిస్తారు. ముఖ్య మంత్రి అడిగిన పక్షంలో మంత్రులు తమ రాజినామాలను సమర్పిస్తారు, మన రాష్ట్రాల చరిత్రలో మంత్రిని డిస్మిస్ చేయమని ముఖ్యమంత్రి గవర్నర్‌ను కోరినా గవర్నర్ అలా చేయని సందర్భాలూ ఉన్నాయి. ఉదాహరణకు, 1970లో ఉత్తరప్రదేశ్‌లో ఇలాంటి సంఘటనే జరిగింది. మంత్రులను డిస్మిస్ చేయాలని అనాటి ముఖ్యమంత్రియైన చరణ్‌సింగ్ గవర్నర్ గోపాలరెడ్డికి సిఫారసు చేసినా మంత్రులను గవర్నర్ తొలగించలేదు.

BRAOU

రాష్ట్ర కార్యకలాపాలను సక్రమమైన పద్ధతిలో నిర్వహించే విధి ముఖ్యమంత్రికి గలదు. అందుకే రాష్ట్రరథసారథి, రాష్ట్రంలో కీలకమైన వ్యక్తి అని అంటారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలోనికి తీసికొనిరావ డానికి అవసరమైన విధానాలను ఆయన చేట్టాలి. ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలను విధానాలను చేపట్టి రాష్ట్ర పురోభివృద్ధికి తోడ్పడాల్సి ఉంటుంది.

రాష్ట్రమండలి సమావేశాలకు ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా ఉంటాడు. చేపట్టవలసిన కార్యక్రమ ములను మంత్రిమండలి ముందుంచుతారు. విధానాల్ని అమలుచేసే పద్ధతులను కూడ వివరిస్తారు. శాసనసభలలో మంత్రిమండలి ఏ విధంగా ఉండాలి, ఏ విధంగా సమాధానాలు అడిగిన సభ్యులకు తెలియజేయాలో వివరిస్తారు. శాసనసభలలో మంత్రిమండలి పాటించాల్సిన క్రమశిక్షణను, సభామర్యా దలను కూడ వివరిస్తారు. ఒక విధంగా మంత్రి మండలిని తగురీతిలో ఉంచగలడు. ప్రతిపక్షపార్టీలు అడిగిన ప్రశ్నలకు ఆ మంత్రి తగురీతిలో సమాధానం ఇవ్వలేక పోయినప్పుడు లేదా చర్చ సమయం తర్వాత ప్రభుత్వాన్ని ఓడించటానికి ఏ విధమైన సన్నాహాలనయినా చేపట్టినప్పుడు ముఖ్యమంత్రి తన మంత్రులకు బదులు తానే సరైన సమాధానమిచ్చి ప్రభుత్వాన్ని పతనం కాకుండా రక్షిస్తాడు.

శాసనసభలలోను, శాసనమండలిలోను విప్‌లను (Whips) ముఖ్యమంత్రి నియమిస్తాడు. శాసనసభ లలో క్రమశిక్షణ పాటించేందుకు విప్‌లు అవసరం. వారు శాసన సభలో సభ్యులను క్రమశిక్షణలో ఉంచుతారు. ముఖ్యమంత్రి అధికారపార్టీ నాయకుడు. సభ్యులను క్రమశిక్షణలో ఉంచాల్సిన బాధ్యత ఆయనపై ఉంటుంది. క్రమశిక్షణ పాటించడానికి, విప్ జారీచేసే ఆజ్ఞలను పాటించడానికి తగిన విధంగా ముఖ్యమంత్రి పనిచేస్తారు.

గవర్నర్ నియామకం విషయంలో ముఖ్యమంత్రిని సంప్రదించడం, ఆయన అభిప్రాయాన్ని తెలుసు కోవడం జరుగుతుంది. రాజ్యాంగ రచన సమయంలో రాజ్యాంగ నిపుణులు గవర్నర్ నియామకంలో ముఖ్యమంత్రిని సంప్రదించాలని పేర్కొన్నారు. గవర్నర్ నియామకంలో ముఖ్యమంత్రిని సంప్రదించడం 1967 వరకు జరిగింది. కేంద్రంలో, రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టీ అధికారం నెరపినంతకాలం ఈ సంప్రదాయం కొనసాగింది. 1967 తర్వాత కాంగ్రేసేతర ప్రభుత్వాలు కొన్ని రాష్ట్రాలలో ఏర్పడడంతో అలా సంప్రదించే పద్ధతికి స్వస్తి చెప్పారు. గవర్నర్లను నియమించడం జరిగింది సర్కారియా కమీషన్ గవర్నర్ నియామకాల విషయంలో ఆయారాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రదించాలని తన నివేదికలో పేర్కొంది. కేంద్రంలో మరల సంప్రదాయం పునరుద్ధరింపబడింది. రాజస్థాన్ గవర్నర్‌గా డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని నియమించినప్పుడు ముఖ్యమంత్రి తన అభిప్రాయాన్ని కూడ వెలిబుచ్చాడు.

ముఖ్యమంత్రి రాష్ట్ర పరిపాలన విషయంలో గవర్నర్‌కు నివేదిక పంపుతారు. మంత్రిమండలి రూపొందించిన శాసన విధానాలను, రాష్ట్ర వ్యవహారాలపై మంత్రిమండలి చేసిన తీర్మానాలను ముఖ్య మంత్రి గవర్నర్‌కు నివేదికగా పంపుతారు. అంతేకాకుండా రాష్ట్రవ్యవహారాలపై పాలనా విషయాలకు సంబంధించిన ఏ సమాచారమైనా గవర్నర్ కోరితే ఆ సమాచారాన్ని అందజేస్తారు. ఏదైనా మంత్రిత్వశాఖపై తీసుకొన్న నిర్ణయాలను గవర్నర్ కోరితే ముఖ్యమంత్రి, మంత్రిపర్గం పునఃపరిశీలన కొరకు సమర్పిస్తాడు.

ముఖ్యమంత్రి రాష్ట్రంలో అసాధారణ పరిస్థితులేర్పడినప్పుడు, గవర్నర్‌కు రాష్ట్ర వ్యవహారాలపై నివేదిక సమర్పిస్తారు. శాసనసభలలో పార్టీ ఫిరాయింపులు జరిగినప్పుడు, మంత్రిమండలిలో అసమ్మతి బయలుదేరినప్పుడు శాసనసభలను రద్దు చేయమని గవర్నర్‌ను కోరవచ్చు. ఆ కోరికను గవర్నర్ పాటించవచ్చు లేదా పాటించక పోవచ్చు కూడా.

అవేకాకుండ ముఖ్యమంత్రి కీలకమైన వ్యక్తి కాబట్టి రాష్ట్రాలలో కొన్ని ప్రత్యేక విధులను కలిగి ఉంటాడు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్‌ను, సభ్యులను ఆయన నియమిస్తాడు. అడ్వకేట్ జనరల్‌ను ఆయనే నియమిస్తారు. ముఖ్యమైన ఉద్యోగుల నియామకాలను కూడ నిర్వహిస్తాడు. చెప్పాలంటే ముఖ్య విధాన నిర్ణయాలను చేస్తారు. రాష్ట్రంలో అన్ని శాఖలపై సాధారణ పర్యవేక్షణ చేస్తారు. జాతీయాభివృద్ధి మండలిలో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తారు.

5.5.0 ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రికి - మంత్రిమండలితోను, గవర్నర్‌తోను, శాసనమండలితోను ఉండే సంబంధాల గూర్చి తెలుసుకుందాం.

5.5.1. మంత్రిమండలి - ముఖ్యమంత్రి

రాష్ట్ర మంత్రివర్గంలో [క్యాబినేట్]లో కీలకమైనవాడు ముఖ్యమంత్రి. ఆయన ప్రాంతీయంగాను, రిజర్వేషన్ పద్ధతుల ననుసరించి మంత్రివర్గ సంఖ్యను నిర్ణయిస్తుంటారు. వారికి తగిన శాఖలను కూడ పంచుతారు. వారిపై విశ్వాసం లేనిచో ఆ శాఖలనుండి తొలగిస్తారు. కాని తొలగించేటప్పుడు కొన్ని పరిమితులను పాటించవలసి ఉంటుంది. మంత్రిమండలి ముఖ్యమంత్రుల మధ్య బేధాభిప్రాయాలు లేనప్పుడు ఏ సమస్యా ఉండదు. ముఖ్యమంత్రి సిఫారసులను బట్టి గవర్నర్ ఇతర మంత్రులను నియమిస్తారు. మంత్రుల విషయమై నిర్ణయాలు తీసుకోవడంలో ముఖ్యమంత్రికి ఏ విధమైన స్వేచ్ఛ ఉంటుంది అనేది రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది. 1) పార్టీలో ముఖ్యమంత్రి స్థానం, 2) శాసనసభలో పార్టీబలం. మంత్రులకు శాఖలను కేటాయించే అధికారం పూర్తిగా ముఖ్యమంత్రిదే. ఆయన ఏ శాఖనయినా, ఏ మంత్రికైనా కేటాయించవచ్చు. ఆ శాఖను మంత్రి నిర్వహించలేకపోతే ముఖ్యమంత్రి దాన్ని మార్చవచ్చు. మంత్రులను తొలగించే అధికారం కూడ ఆయనకు ఉంటుంది. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా ఒక మంత్రి గవర్నర్‌కు ఇష్టమున్నంతకాలం అధికారంలో ఉంటాడు. అందువల్ల ఫలానా మంత్రి రాజినామా చేయాలని ముఖ్యమంత్రి అడిగితే చేయక తప్పదు. లేని పక్షంలో అతన్ని డిస్మిస్ చేయాలని ముఖ్యమంత్రి గవర్నర్‌కు సిఫారస్ చేస్తారు. అందుకే సాధారణంగా, ముఖ్యమంత్రి అడిగిన వెంటనే మంత్రులు రాజినామా చేస్తారు.

5.5.2. ముఖ్యమంత్రి - గవర్నర్ సంబంధాలు

గవర్నర్ రాష్ట్ర రాజ్యాంగాధిపతి. గవర్నర్‌ను నియమించేటప్పుడు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించాలని రాజ్యాంగ నిపుణులు చెప్పడం జరిగింది. గవర్నర్ ముఖ్యమంత్రిని నియమించడంలోనేగాక, ఆయన అధికారంలో కొనసాగడం, శాసనసభా సమావేశాలను ప్రచేశపెట్టడం, వాయిదా వేయడం, రద్దుచేయడం వంటి అన్ని విషయాల్లో ముఖ్యపాత్ర వహిస్తారు. ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులను గవర్నర్ నియమిస్తారు. రాష్ట్ర పరిపాలన సజావుగా సాగుతుంది. కొన్ని రాష్ట్రాలలో గవర్నర్ల ఏకపక్ష పాత్రవల్ల ఈ యిద్దరి మధ్య సంబంధాలు చెడిపోయిన సందర్భాలున్నాయి.

1967 వరకు - ఇంచుమించుగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నంతవరకు గవర్నర్ నియామకంలో రాష్ట్రాల ముఖ్యమంత్రిని సంప్రదించడం జరిగింది. ఆ తర్వాత అనేక రాష్ట్రాలలో కాంగ్రేసేతర ప్రభుత్వాలు అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రిని సంప్రదించడమనే సంప్రదాయానికి స్వస్తి చెప్పడమేకాకుండ, కొన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రి కోరికకు వ్యతిరేకంగా గవర్నర్లను నియమించడం జరిగిన ఉదాహరణలున్నాయి. హర్యానాలో ముఖ్యమంత్రి శ్రీ నిత్యానంద కనుంగో

BRAOU

ఇష్టానికి వ్యతిరేకంగా గవర్నర్‌గా శ్రీ బి. యన్. చక్రవర్తిని, 1983లో పశ్చిమబెంగాల్ గవర్నర్‌గా శ్రీశర్మను, ఆంధ్రప్రదేశ్‌లో గవర్నర్‌గా శ్రీరాంలాల్‌ను, జమ్ముకాశ్మీర్‌లో గవర్నర్‌గా జగమోహన్‌ను ఆయారాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రదించకుండానే నియమించారు.

గవర్నర్ ముఖ్యమంత్రుల మధ్య సత్సంబంధాలుంటే గవర్నర్ తన పదవీకాలం పూర్తయినా సరే కొన్ని సంవత్సరాలపాటు పదవిలో రోజువారి వేతనంపై పాగిన ఉదంతాలు కొన్ని రాష్ట్రాలలో గలవు. 1973 లో హర్యానా గవర్నరైన శ్రీబి.యన్. చక్రవర్తి తన పదవీకాలం పూర్తయ్యాక మూడు సంవత్సరాలపాటు పదవిలో కొనసాగారు. అలాగే మధ్యప్రదేశ్‌లో శ్రీ బి.డి. శర్మ సంవత్సరం పాటు రోజువారి వేతనంతో గడిపారు. అంతేగాకుండ కేంద్రంలో అధికారపార్టీకి చెందిన ముఖ్యమంత్రికి గవర్నర్‌కు సంబంధాలున్నాగాని, లేకున్నగాని కొన్ని సమస్యలు ఏర్పడును.

5.5.3. ముఖ్యమంత్రి - శాసనసభ సంబంధాలు

శాసనసభ, మంత్రిమండలికి మధ్య ముఖ్యమంత్రిని సంధానకర్తగా భావించవచ్చు. ఆయన అనుమతి లేకుండ దేన్నీ శాసనసభలలో ప్రవేశపెట్టడానికి వీలులేదు. శాసనసభలో ఆయన అనుమతి పొందిన తర్వాతనే బిల్లులను ప్రవేశపెట్టాలి. శాసనసభ సమావేశాలలో మంత్రులు ఏయే చర్చలలో పాల్గొనాలి ముఖ్యమంత్రి తెలియజేస్తాడు. శాసనసభలో మంత్రులు ఏ ప్రశ్నలకు ఏ విధమైన జవాబులు ఇవ్వాలి, మొదలైన విషయాలను ముఖ్యమంత్రియే నిర్ణయిస్తారు. ఒకవేళ ప్రతిపక్షపార్టీలు ప్రశ్నలతో మంత్రులను తికమక పెట్టినప్పుడు లేదా చర్చ సమయం తర్వాత ప్రభుత్వ ఓటమికి సన్నాహాలు చేస్తున్నప్పుడు ముఖ్యమంత్రి తన మంత్రులకు బదులు తానే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాడులేదా మంత్రివర్గం రూపొందించిన విధానాలను ముఖ్యమంత్రి సమర్థించి ప్రభుత్వం పతనం కాకుండ చూస్తారు.

5.6 మంత్రిమండలి - నియామకం - విధులు

BRAOU

భారత రాజ్యాంగ చట్టంలోని 163 వ ప్రకరణం, ప్రకారం గవర్నర్‌కు విధి నిర్వహణలో సాయ పడేందుకు, సలహాలిచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వాన ఒక మంత్రిమండలి ఏర్పడుతుంది. కేంద్రలోని మంత్రివర్గంవలె రాష్ట్ర మంత్రివర్గమూ విధులను నిర్వహిస్తుంది.

నియామకం : గవర్నర్ రాష్ట్ర ముఖ్యమంత్రిని భారత రాజ్యాంగ 164 (1) ప్రకరణం ప్రకారం నియమిస్తారు. ముఖ్యమంత్రి సలహాపై గవర్నర్ ఇతర మంత్రులను నియమిస్తారు. వీరు శాసనసభ మెజారిటి సభ్యుల విశ్వాసాన్ని చూరగొన్నంతవరకు అధికారంలో ఉంటారు. రాజ్యాంగ చట్టం ప్రకారం గవర్నర్ ఇష్టమున్నంత కాలం వారు అధికారంలో ఉంటారు. మంత్రుల నియామకం కులం, ప్రాంతీయ మొదలగు ప్రాతిపదికలపై జరుగుతుంటుంది. నియామక సమయంలో ఆ వ్యక్తి శాసన సభ్యుడై ఉండాల్సిన అవసరం లేదు. నియమితుడయిన మంత్రి ఆరునెలలలోపున ఎగువ, దిగువ సభలు దేనిలోనయినా సభ్యత్వం పొందాలి లేకుంటే పదవి నుండి తప్పుకోవాలి. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ముఖ్యమంత్రి అయ్యేనాటికి రాజ్యసభ సభ్యుడుగా నున్నారు. ముఖ్యమంత్రి అయ్యాక రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామాచేసి రామాయం పేట శాసనసభ నియోజకవర్గం నుండి శాసనసభకు ఎన్నికయ్యారు. ఎక్కువమంది ముఖ్యమంత్రులు సాధారణంగా శాసనసభలోని దిగువసభకు చెందిన వారై ఉంటారు. కాని ఆ విధంగా ఉండాలన్న నియమం ఏదీలేదు. ఒకప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి భవనం వెంకట్రాం ఎగువసభ సభ్యులుగా ఉండేవారు. అలాగే ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉండిన రాజగోపాలాచారి ఎగువసభ సభ్యులుగానే ఉండేవారు. గవర్నర్ ముఖ్యమంత్రి సలహాపై మంత్రిమండలి సభ్యులకు శాఖలు కేటాయిస్తారు. మంత్రి ఆ శాఖకు సంబంధించి పదవి స్వీకరిం

చేటప్పుడు ఆయనతో గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. మంత్రివర్గాన్ని మూడు విధాలుగ విభజించవచ్చు. 1. కాబినేట్ మంత్రులు 2. స్టేట్ మంత్రులు 3. సహాయ మంత్రులు. వీరికి సహాయంగా కార్యదర్శులు కూడ ఉంటారు.

రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు ఉద్యోగుల సహాయంతో రూపకల్పన చేయాలి. కాబినెట్ మంత్రులు ప్రభుత్వ బిల్లులను శాసనసభలో ప్రవేశపెడతారు. వాటి ఆవశ్యకతను సభకు తెలియజేసి ఎదురైన విమర్శలకు సరైన సమాధానాలిచ్చి సభ ఆమోదాన్ని సంపాదించాలి. ఆ శాఖలో పనిచేసే ఉద్యోగులు మంత్రి నియంత్రణలో ఉంటారు. ఆయన వారిపై తగిన క్రమశిక్షణ చర్యలు తీసికోవచ్చు. పౌర విధుల పట్ల శ్రద్ధ వహించే విధంగా ఉద్యోగులకు తగిన ఆదేశాలు జారీ చేస్తారు. మంత్రిమండలి రాష్ట్రానికి కావలసిన అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి, అమలుచేసి, ప్రజాసంక్షేమానికి కృషిచేయాలి. కార్యక్రమాలను రూపొందించాలి. వారిలో గల భయాందోళనలను పోగొట్టి, వారికి రక్షణ నదుపాయాలను కల్పించాలి. రాష్ట్రంలో ఏర్పడే వరదలు, క్షామాలు, అనావృష్టి మొదలయిన క్లిష్ట పరిస్థితులలో మంత్రులు ఆయా ప్రదేశాలను దర్శించి, ప్రజలకు కావలసిన సౌకర్యాలను అందేట్లు చేయాలి. శాసనసభ సమావేశాలలో మంత్రులు పాల్గొని సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానాలివ్వాలి. ప్రతిపక్ష పార్టీల విమర్శలను ఎదుర్కొని, లోపాలను సరిదిద్దుకొని తాము తీసికొంటున్న చర్యలను సమర్థించుకోవాలి. రాష్ట్రాల మధ్య సహకారాన్ని, మైత్రి భావాన్ని పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలి. ఒక జట్టుగా మంత్రిమండలి బాధ్యత వహించాల్సి ఉంటుంది. సమిష్టి బాధ్యత, సహకారం, సమన్వయం, రాజకీయ బాధ్యత అనేది మంత్రివర్గ విధుల్లో భాగమే.

5.7 మంత్రిమండలి - గవర్నర్ మధ్య సంబంధాలు

ముఖ్యమంత్రి సిఫారసుపైననే గవర్నర్ మంత్రులను నియమిస్తారు. మంత్రులకు శాఖలను కేటాయిస్తారు. మెజారిటీ పార్టీ శాసనసభలో ఉన్నప్పుడు గవర్నర్‌కు మంత్రుల ఎంపికలో స్వేచ్ఛ ఉండదు. మెజారిటీ లేకపోతే గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగించి స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచగల నాయకుని మంత్రివర్గం ఏర్పరచాల్సిందిగా కోరవచ్చు. రాష్ట్ర పరిపాలనకు సంబంధించిన మంత్రివర్గ నిర్ణయాలను, శాసన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి గవర్నర్‌కు తెలియజేయాలి. ఒక మంత్రి చేసిన నిర్ణయాలను మంత్రిమండలికి నివేదించాల్సిందిగా గవర్నర్ కోరిన పక్షంలో ఆ విషయాన్ని ముఖ్యమంత్రి మంత్రిమండలి ముందుంచాలి.

5.8 మంత్రిమండలి - శాసనసభల సంబంధాలు

సాధారణంగా మంత్రులు శాసనసభనుండే ఆ పదవులలోకి వస్తారు. శాసనసభలో మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నంతవరకు వారు అధికారంలో కొనసాగుతారు. వీరు శాసనసభలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలకు మద్దతు సంపాదిస్తారు. సభలో అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ బిల్లులను ప్రవేశ పెడతారు. కోత తీర్మానాలకు తగుపీతిలో సమాధానమిచ్చి ప్రభుత్వ రాష్ట్ర కార్యకలాపాలను సమర్థించుకుంటారు.

శాసనసభ విశ్వాసమున్నంతవరకే మంత్రులు పదవిలో ఉంటారు. శాసనసభలో అవిశ్వాస తీర్మానం ప్రకటిస్తే ఆ తీర్మానాన్ని ఆమోదిస్తే మెజారిటీ సభ్యులు మంత్రిమండలి తప్పక రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఈ కింది విధంగా శాసనసభ మంత్రులను అదుపుచేస్తుంది.

BRAOU

1. మంత్రిమండలిపై అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించడం ద్వారా శాసనసభ మంత్రివర్గాన్ని రాజీనామా చేయించగలదు.

2. ప్రభుత్వం వ్యతిరేకించినా ప్రతిపక్షం ప్రవేశపెట్టిన బిల్లు సభలో ఆమోదం పొందితే మంత్రివర్గం రాజీనామా చేయాల్సి ఉంటుంది.

3. రాష్ట్ర బడ్జెట్‌లో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన కోతతీర్మానాలు ఆమోదం పొందితే సభకు మంత్రివర్గంలో విశ్వాసంలేనట్లే అవుతుంది.

4. బడ్జెట్ చర్చ సందర్భంలో ఒక మంత్రి వేతనంలో నామమాత్రపు తగ్గింపును సభ ఆమోదిస్తే, సభకు మంత్రివర్గంలో విశ్వాసం లేనట్లే.

5. ప్రశ్నలు ఉపప్రశ్నలు అడగడం ద్వారా వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా శాసనసభ ప్రభుత్వ బలహీనతను విమర్శించి, సమస్యలను వెలుగులోనికి తెస్తుంది.

మరోప్రక్క మంత్రిమండలి శాసనసభను చాలవరకు తన అదుపులో ఉంచుకుంటుంది. శాసనసభలో మెజారిటీ ఉన్నంత వరకు వారి అధికారానికి లోటుండదు. అన్ని విధాలైన బిల్లులు ఆమోదింపబడతాయి. రాష్ట్రంలో మెజారిటీ పార్టీలో క్రమశిక్షణ ఉంటే ఏ విధమైన యిబ్బంది ఉండదు. అధికార పార్టీలోనే కలతలు తీవ్రమయితే మంత్రివర్గానికి పతనం తప్పదు.

5.9.0 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - ముఖ్యవిధానాలు

5.9.1 మద్యపాన నిషేధం

BRAOU

భారతదేశంలో మద్యపానం ఒక ముఖ్య సమస్య. దీన్ని రూపు మాపడం కోసం ప్రజలు, ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. భారత జాతీయ కాంగ్రెస్ 1921 సం. లో ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ "కాంగ్రెస్‌కు ఆమోదయోగ్యమైన ఏ రాజ్యాంగంలోనైన స్వరాజ్యం వచ్చిన తర్వాత వీర్పడే ప్రభుత్వం మత్తెక్కించే పానీయాలను, ఔషధాలను వైద్య నిమిత్తం తప్ప ఇతరత్రా ఏ విధంగాను ఉపయోగించకుండా చూడాలని" ప్రకటించింది. 1930 లో గాంధీ సహాయ నిరాకరణోద్యమంలో సాంఘిక సంస్కరణ కార్యక్రమంలో ఒక భాగంగా మద్యపాన నిషేధాన్ని చేపట్టారు. ఈ నిషేధం లేకపోతే ఎక్సైజ్ సుంకం రూపేణ కొన్ని కోట్ల రూపాయలు ఆదాయం లభిస్తుంది. నిషేధం వల్ల ఆదాయం లేకపోవుటయేగాక, నిషేధం అమలుకూ కొంత ఖర్చవుతుంది. ఈ సమస్య గాంధీ మహాత్ముని దృష్టికి వచ్చినప్పుడు ఆయన ఈ విధంగా అన్నారు. "నా మాట నమ్మండి. నిషేధాన్ని అమలు పరచడంలో ప్రభుత్వ ఆదాయం తగ్గినా అది అంత ప్రధానం కాదు. అన్నిటికంటె ఈ దురభ్యాసాన్ని తొలగించడం ముఖ్యం. దీన్ని దేశం భరించలేదు". గాంధీ ఈ నిషేధం కొరకు తీవ్రంగా కృషి చేశారు. ఈ మద్యపాన నిషేధం కొరకు తీవ్రంగా కృషి చేశారు. ఈ మద్యపాన నిషేధం సమస్య స్వాతంత్రోద్యమంలో ఒక భాగంగా చోటు చేసుకొంది. కాని గాంధీ మహాత్ముని మరణంతోనే ఈ సంస్కరణోద్యమం మరుగున పడిపోయింది.

భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో 47వ అధికరణ ప్రకారం - ప్రభుత్వం పోషకాహార స్థాయినీ, ప్రజల జీవన ప్రమాణాన్ని వారి ఆరోగ్యాన్ని అభివృద్ధి చేయడం. తన ప్రాథమిక విధిగా గుర్తించడంతో పాటు, ఆరోగ్యానికి హాని కలిగించే మత్తు మందులను, పానీయాలను వైద్య వినియోగానికి మినహా ఇతరత్రా వాడకాన్ని నిషేధించడానికి కృషి చేయాలి. దీనినిబట్టి భారత రాజ్యాంగ ఆక్షణాలలో

మద్యపాన నిషేధం కూడ ఒకటిని చెప్పవచ్చు. ఈ లక్ష్యంతోనే 1954 లో ప్రభుత్వం మద్యపాన నిషేధ విచారణ సంఘాన్ని రాష్ట్రాలలో నిషేధ విధానాలను అవలంబిస్తున్న తీరు తెన్నులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేయటానికి నియమించింది. ఆ సంఘం 1955 లో నివేదిక సమర్పించింది. ఆ నివేదికలో నిషేధం అమలులోనున్న ప్రాంతాల్లో కూడ తాగే అలవాటు మొత్తంమీద తొలగిపోలేదని సంఘం అభిప్రాయపడింది. లోక్‌సభ 1956 లో ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ మద్యపాన నిషేధం ద్వితీయ ప్రణాళికలో ఒక భాగంగా పరిగణించాలని కోరింది. 1958 లో మద్యపాన నిషేధానికి ఒక శాసనాన్ని రూపొందించాలని భావించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలుకొరకు 1993 సం. లో విధానాన్ని రూపొందించింది. తరువాత నెల్లూరుజిల్లా దూబగుంట తదితర ప్రాంతాల్లో స్త్రీల సారా వ్యతిరేక ఉద్యమం ఉధృతమయ్యాక, 1993 లో ప్రభుత్వం మద్యపాన నిషేధానికి కొన్ని విధానాలను రూపొందించింది. ఈ విధానాలు శాసన రూపంలో 1993 లో ప్రభుత్వం మధ్యపాన నిషేధానికి కొన్ని విధానాలను రూపొందించింది. ఈ విధానాలు శాసన రూపంలో 1993 అక్టోబర్ నుంచి అమలులోకి వచ్చాయి.

5.9.2. రిజర్వేషన్లు

రిజర్వేషన్ అమలు విధానాన్ని రెండు భాగాలుగా వివరించవచ్చు. 1) స్వాతంత్ర్యానికి ముందు 2) స్వాతంత్ర్యం తర్వాత. స్వాతంత్ర్యానికి ముందు ప్రభుత్వ పదవుల నియామకంలో మొదటిగా 1919 మాంటేగ్ - ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల ద్వారా ప్రత్యేక ప్రాతినిధ్యాలు కల్పించారు. 1925 లో భారతప్రభుత్వం ప్రభుత్వ పదవులలో కొంతశాతం అల్ప సంఖ్యాక వర్గాల వారికి కేటాయించాలని నిర్ణయం తీసుకొంది. 1934 లో అల్పసంఖ్యాక వర్గాలకుగాను 8.75%, ముస్లింలకు 25% ప్రభుత్వ రంగంలోని వివిధ సేవలలో నియామకాల్ని కేటాయిస్తూ ఒక ఉత్తర్వు జారీ చేశారు. జనాభా ప్రాతిపదికగా హరిజనులకు 1943 లో 8.5% మందికి, 1946 లో 12.5% మందికి ఉద్యోగాలు కేటాయింపు చెంచారు. స్వాతంత్ర్యానంతరం ఉద్యోగ నియామకాలలో భారతస్థాయిలో షెడ్యూల్డ్ కులాలవారికి 16.75%, ముస్లింలకు 13.33% ఇతర అల్పసంఖ్యాక వర్గాల వారికి 10 % కేటాయిస్తూ నిర్ణయించారు. భారత రాజ్యాంగం హరిజన, గిరిజన, వెనుకబడిన కులాలవారి సముద్ధరణపై పొందు పరచిన భద్రతలను పరిరక్షించే నిమిత్తం ఎన్నో కమీషన్లు కమిటీలు నియమించబడ్డాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వ సర్వీసులలో షెడ్యూల్డ్ కులాలవారికి 14%, షెడ్యూల్డ్ తెగలవారికి 4% వెనుకబడిన తరగతులవారికి 25% రిజర్వేషన్ కల్పించే ఉద్దేశంతో ఒక విధానాన్ని రూపొందించింది. వెనుకబడిన తరగతుల వారిని ABCD) అని తిరిగి నాలుగు గ్రూపులుగా విభజించి వారికి మొత్తంగా 25% రిజర్వేషన్లు ఉండేటట్లు నిర్ణయించారు. అందులో A గ్రూపునకు 7%, B గ్రూపునకు 10%, C గ్రూపునకు 1% , D గ్రూపునకు 7% మండలి కమీషన్ సిఫార్సులను అమలు చేయడం కోసం కూడ విధానాన్ని రూపొందించింది. ఉద్యోగాలలో స్త్రీలకు 30% రిజర్వేషన్ కల్పించాలని కూడ శాసనాన్ని రూపొందించింది.

5.9.3. వ్యవసాయ విధానాలు

మనదేశంలో వ్యవసాయదారులు, రైతులు ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటి పరిష్కారం కోసం భారతప్రభుత్వం అనేక విధానాలను రూపొందించింది. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం 1954 లో తీసుకువచ్చిన విధానాల సవరణ ప్రకారం - కౌలురేట్లు అనేవి భూమి శిస్తుకు ఎన్ని రెట్లు ఉండాలో నిర్ణయించారు. మెట్టభూములలో భూమిశిస్తుకు 4 రెట్లు, నల్లరేగడి భూములలోను, తోట భూములకు భూమిశిస్తుకు 5 రెట్లు, బావుల కింద భూమిశిస్తుకు 3 రెట్లు నీటిపారుదల

భూములలో భూమిశిస్తుకు 4 రెట్లు గరిష్టస్థాయిలో - కౌలురేట్లు ఉండాలని నిర్ణయించారు. కాని ఈ రేట్లు ఎక్కడ అమలు జరగలేదు. రక్షిత కౌలుదార్లకు వారసత్వపు హక్కుతో సహా శాశ్వత హక్కు కల్పించబడింది. సాధారణ కౌలుదార్లకు కౌలుకాలం 10 సం.లుగా ప్రారంభంలో నిర్దేశించబడింది. తర్వాత అది 6 సంవత్సరాలకు తగ్గించబడింది. 1955 సవరణ చట్టం ప్రకారం ఆ చట్టం ప్రారంభం నాటికి కుటుంబ కమతాలు కలిగిన భూస్వామి వద్ద కౌలుదారుగా ఉన్న వ్యక్తి కూడ రక్షిత కౌలుదారుగా గుర్తించబడతాడు. 1972 లో భూగరిష్ట పరిమితి చట్టం అసెంబ్లీ చర్చలో ఉండగా కమ్యూనిష్టు సభ్యులు దేవాదాయ, ధర్మాదాయ భూములకు కూడ గరిష్ట పరిమితి చట్టాన్ని వర్తింపజేయాలని కోరినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి ఆ మేరకు ప్రభుత్వం తరపున హామి ఇచ్చారు.

1954 సం. లో వ్యవసాయ భూములకు గరిష్ట పరిమితిని విధించడానికి గాను హైదరాబాదు కౌలుదారీ వ్యవసాయభూముల చట్టానికి సవరణ తీసుకువచ్చారు. దీని ప్రకారం కమతాలకు గరిష్ట పరిమితి $4\frac{1}{2}$ కుటుంబ కమతాలు, భవిష్యత్‌లో సంపాదించే కమతాలకు గరిష్ట పరిమితి 3 కుటుంబ కమతాలు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1958 లో వ్యవసాయ భూములకు గరిష్ట పరిమితి విధించడానికి ఒక బిల్లు ప్రవేశపెట్టింది. ఆ బిల్లు జాయింట్ సెలక్ట్ కమిటీ పరిశీలన తర్వాత 1961 లో చట్టం రూపం ధరించింది. ఆ చట్ట ప్రకారం మాగాణి భూమిని ABCD అనే ఐదు తరగతులుగాను, మెట్టభూములను యఫ్. జి. హెచ్ అనే 3 తరగతులుగాను విభజించి, ఒక్కొక్క తరగతి భూమిలో కుటుంబకమత విస్తీర్ణాన్ని ప్రకటించారు. గరిష్ట పరిమితి $4\frac{1}{2}$ కుటుంబ కమతాలుగా నిర్ణయించారు. గరిష్ట పరిమితి విధింపునకు కుటుంబాన్ని ప్రాతిపదికగా తీసికోలేదు. పరిమితి 5 గురు సభ్యులుగల కుటుంబానికి లేదా వ్యక్తికి అని పేర్కొనబడింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1973 లో మరల భూగరిష్ట పరిమితి చట్టాన్ని అమలు చేసింది. ఈ ప్రభుత్వం 10 ఎకరాల మాగాణి, 25 ఎకరాలు మెట్టకు పైబడిన వ్యవసాయ భూములను అన్యాక్రాంతాలుగా నిర్ధారిస్తూ 1972 మేన ఒక ఆర్డినెన్స్ జారీ చేసింది. ఈ సంస్కరణలకు సంబంధించిన కేంద్ర సంఘం సిఫార్సులకు అనుగుణంగా తీసుకొచ్చిన బిల్లును ఆంధ్రప్రదేశ్ శాసనమండలి 1973 సెప్టెంబర్‌లో ఆమోదించింది. 1973 జనవరి 1 వ తేదీన రాష్ట్రపతి ఆమోదం పొంది చట్టంగా మారింది. 1973 ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల చట్టంలో కుటుంబ ప్రాతిపదికపై గరిష్ట పరిమితి నిర్ణయించారు. ప్రామాణిక కుటుంబ కమతం - మాగాణి భూమి అయితే 16 ఎకరాలు, మెట్టభూమి అయితే 54 ఎకరాలు అని నిర్ణయం చేసారు. గరిష్ట పరిమితి నిర్ణయానికిగాను మాగాణి భూమిని 6 తరగతులుగాను మెట్టభూమిని 5 తరగతులుగా విభజించారు. అంతేకాకుండా ఈ చట్ట ప్రకారం దాఖలు చేసిన రూడి ప్రకటనలను విచారించి, మిగులు భూములను తేల్చడానికిగాను రెవెన్యూ డివిజను ప్రాతిపదికపై ట్రిబ్యునల్స్ ఏర్పాటయ్యాయి. అపీళ్లు విచారించడానికి జిల్లాస్థాయిలో ట్రిబ్యునల్స్ ఉంటాయి. హైకోర్టుకు రివిజన్ పిటీషన్ పెట్టుకోవడానికి అవకాశం కల్పించారు.

వ్యవసాయ కార్మికుల వేతనాల విషయాలలో లేదాలను పరీక్షించి తగిన సూచనల కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1971 లో ఒక కమీషన్‌ను నియమించింది. కనీసవేతనాల పరిశీలనా సంఘం సిఫారసులను దృష్టిలో ఉంచుకొని 1974 ఏప్రిల్ లో వ్యవసాయ కార్మికుల వేతనాలను ప్రకటించారు.

కౌలు వేతనాలను అమలు జరుపుటకు ప్రభుత్వం పంచాయితీ స్థాయిలో నిఘాసంఘాలను నియమించింది. కనీస వేతన చట్టాన్ని అమలు జరుపుటకు గ్రామీణ ప్రాంతాలలో BDO విస్తరణాధికారులను [Extension officers], గ్రామీణాభివృద్ధి అధికారులను తనిఖీ అధికారులుగా ప్రభుత్వం నియమించింది.

BRAOU

5.9.4. అనుసూచిత కులాల సంక్షేమం [Welfare of Scheduled Castes]

ఆంధ్రప్రదేశ్‌లో 1991 జనాభా లెక్కల ప్రకారం సుమారు 106 లక్షల అనుసూచిత కులాల ప్రజలు నివసిస్తున్నారు. వీరు తూర్పు గోదావరి జిల్లాలో అత్యధిక సంఖ్యలో ఉన్నారు.

ప్రభుత్వం ఈ కులాల సంక్షేమం గూర్చి ఎన్నో విధానాలను, పథకాలను రూపొందించింది. ఆర్థికంగాను, విద్యావరంగాను, సామాజిక పరంగాను అభివృద్ధి పరచి వారికి సాంఘిక న్యాయం కల్పించేదుకు ప్రభుత్వం 1993 - 94 లో రూ. 506 కోట్లు వెచ్చించటానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించింది. ఇందులో అనుసూచిత కులాల సంక్షేమానికి, ఇతర సాంఘిక భద్రత, సంక్షేమ కార్యక్రమాలకు రూ. 275 కోట్లు కేటాయించారు.

ఈ కులాల విద్యార్థుల విద్యాప్రమాణాలు మెరుగుపరచటానికి ప్రభుత్వం మూడు ప్రాంతాలలో మూడు ఆశ్రమ జూనియర్ కళాశాలలను - మెదక్ జిల్లాలోని హత్నూరు, తూర్పుగోదావరి జిల్లాలోని లక్ష్మీనరసాపురం (బాలికలు), అనంతపురం జిల్లాలోని కురుకుంట (బి.ఆర్. అంబేత్కర్ పేర) లలో మంజూరు చేసింది. ఇవి బాగా పనిచేయడంతో మరో మూడు జూనియర్ కళాశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థుల కోసం నాగార్జునసాగర్, మహబూబ్ నగర్, కడపలో మూడు పారిశ్రామిక శిక్షణా కేంద్రాలను నెలకొల్పారు. మరో మూడు ఆదర్శ ఆశ్రమ పాలిటెక్నిక్‌లను కూడా ప్రారంభించారు. అయిదో తరగతి వరకు బాలికలకు నిర్బంద ఉచిత విద్యా కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

సివిల్ సర్వీస్ పరీక్షలకు హాజరయ్యేందుకు తగిన శిక్షణ ఇవ్వడం కోసం ప్రభుత్వం ఎ.పి. స్టడీ సర్కిల్‌ను ప్రారంభించింది. ఐ.టి.ఐ విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఫీజులు స్టైపండ్ కింద ప్రభుత్వం రూ. 570 కోట్లు ఖర్చు చేసింది. న్యాయశాస్త్ర పట్టభద్రులు ఆ వృత్తిలో స్థిరపడటానికి సహాయం చేస్తున్నారు. వీరికి ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ అదే విధంగా ఐ.టి.ఐ, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలలో చదవడానికి ప్రత్యేక స్కాలర్‌షిప్స్, సాధారణ హాస్టల్స్‌లో ఉండేవారికి భోజన సదుపాయం తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుంది.

వీరిలో ఉపాధికల్పనావకాశాలను పెంపొందించేందుకు వీలుగా టైలరింగ్, ఫోటోగ్రఫీ, డ్రైవింగ్, టైప్ రైటింగ్ మొదలైన వాటిని మన రాష్ట్రంలో ప్రారంభించారు. వారి ఆర్థిక సహాయ కేంద్రాలను కూడా ప్రభుత్వం ప్రారంభించింది. వారికి సహాయాన్ని అందించేందుకు 1974 లో హైద్రాబాద్‌లలో కార్పొరేషన్ స్థాపించారు. 1993 - 94 సం. లో ఈ ఆర్థిక సంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. 9. కోట్లు, కేంద్రం మ్యాచింగ్ గ్రాంట్ కింద మరో 9 కోట్లు రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ సంస్థ రూ 132 కోట్ల మార్జిన్ డబ్బు విడుదల చేసింది. రూ. 859 కోట్ల నిధి సేకరించి షెడ్యూల్డ్ కులాల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసే బృహత్ ప్రణాళికను ప్రభుత్వం రూపొందించింది. పాకీ పనివారి విముక్తి - పునరావాస పథకం కోసం రూ 862 లక్షలు కేటాయించారు. అనుసూచిత కులాల కుటుంబాలకు చెందిన 5.28 లక్షల ఎకరాల భూమిని సేటి పారుదల సౌకర్యం కల్పించడానికి ఈ కులాల రైతులకు చెందిన 40,000 ఎకరాల భూమిలో పండ్లతోటల పెంపకానికి ప్రభుత్వం చర్యలు తలపెట్టింది.

5.9.5. అనుసూచిత జాతుల సంక్షేమం (Welfare of Scheduled Castes)

ఆంధ్రప్రదేశ్ 1991 జనాభా లెక్కల ప్రకారం 42 లక్షల మంది అనుసూచిత జాతులవారు నివసిస్తున్నారు. రాష్ట్ర జనాభాలో 6.3 శాతం ఉన్న వీరిలో సుమారు 33 తెగలున్నాయి. ఇందులో

26 లక్షల మంది శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, వరంగల్లు, అదిలాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలలోని 5936 గ్రామాల్లో నివసిస్తున్నారు. మిగిలిన 16 లక్షలమంది ఇతర మైదాన ప్రాంతాలలో ఉన్నారు. వీరి సంక్షేమం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొన్ని విధానాలను రూపొందించింది.

అంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసూచిత జాతుల విద్యార్థులకు ప్రత్యేక శ్రేష్టమైన విద్యాలోధన చేసేం దుకు నివాస వసతిగల పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్‌లు, పారిశ్రామిక శిక్షణా సంస్థలు, ఉపాధ్యాయ శిక్షణా సంస్థలు మొదలగువాటిని ఏర్పరుచటకు విధానాలను రూపొందించింది. వీరి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధనసహాయంతో దారిద్ర్య నిర్మూలన పథకం ఏర్పాటు చేయటం జరిగింది. చెంచుజాతి అభ్యున్నతికి 93-94 సం.లో రూ 65 లక్షలు ఖర్చుగాగల ప్రత్యేక పథకాన్ని అమలు జరపాలని ప్రభుత్వం సంకల్పించింది. ఈ జాతులు అధికంగా నివసించే ప్రాంతాలలో నిత్యావసర వస్తువులను సక్రమంగా సరఫరా చేయడానికి, చిన్న చిన్న అటవీ ఉత్పత్తులను కొనుగోలు చేయటానికి 801 విక్రయకేంద్రాలను, 155 గిడ్డంగులను ఏర్పాటు చేశారు. వీరి సంక్షేమానికి గిరిజన సహకార సంస్థ ద్వారా స్వల్పకాలిక వ్యవసాయరుణాలు వీరి సంక్షేమానికి గిరిజన సహకార సంస్థ ద్వారా స్వల్పకాలిక వ్యవసాయ రుణాలు మధ్యకాలిక దీర్ఘకాలిక రుణాలు కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది.

అనుసూచిత జాతుల ప్రయోజనార్థం, వారి భూములను ఇతరులు ఆక్రమించుకోకుండా రక్షణ కల్పించడానికి ప్రభుత్వం చట్టాలను అరికట్టడానికి ప్రభుత్వం చట్టాలను రూపొందించింది. ఈ ప్రాంతాలలో అధికవడ్డీ వ్యాపారాన్ని అరికట్టడానికి అనుసూచిత జాతుల రుణ విముక్తి కోసం చట్టా లను రూపొందించింది. ఈ చట్టాలను అమలు పరచేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించింది. వారికి ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థను ఏర్పాటు చేసింది.

BRAOU

మారుమూల ప్రాంతాలలో పాఠశాలలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం 1993-94 సంవత్సరానికి రూ. 20 లక్షలు కేటాయించింది. అంతర్జాతీయ వ్యవసాయాభివృద్ధి పథకం అమలు జరిగే ప్రాంతాలలో ఏర్పాటైన మహిళా పొదుపు సంఘాలను ప్రోత్సహించడానికి ఈ 93-94 సం. రానికి సుమారు 10 లక్షలు ప్రోత్సహించడానికి ఈ 93-94 సం. రానికి సుమారు 10 లక్షలు ప్రభుత్వం కేటాయించింది. చెట్లను పెంచడంలో శిక్షణ ఇవ్వడానికి, నిరుపయోగంగా ఉన్న భూములలో తోటలు వేయడానికి ఈ జాతుల వారికి ప్రభుత్వం 4 లక్షల రూపాయలు కేటాయించింది. యస్. సి. డి. సి. సహాయంతో సీకాయ, కుంకుడు, తేనె వంటి అటవీ ఉత్పత్తులను శుద్ధిచేసే విక్రయించే కేంద్రాల స్థాపనకు దాదాపు రూ. 7.5 లక్షలు కేటాయించడం జరిగింది.

ఈ జాతుల సంక్షేమానికి అభివృద్ధికి ఏర్పరచిన వివిధ అనుబంధశాఖలను ఒకే త్రాటిపై నడి పించడానికి సిబ్బందిని నిధులలో వినియోగించడంలో సమన్వయం సాధించడానికి ప్రభుత్వం ఓ ఉప ప్రణాళికను ఏర్పరచింది. ఒక్క మహబూబ్ నగర్ జిల్లాలో తప్ప మిగిలిన ఎనిమిది షెడ్యూల్డు జాతులు నివసించే ప్రాంతాల్లో శాశ్వత సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ఈ ఉప ప్రమాళిక ఎంతగానో ఉపయోగపడుతుంది. రాష్ట్ర విద్యుత్ సంస్థ, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి సంస్థ ఈ ప్రాంతాల్లో తమ కార్యక్రమాలు చేపట్టడం, అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికాభివృద్ధి నిధి సహాయంతో చేపట్టిన ప్రత్యేక పథకాలు, పోడు వ్యవసాయ పునరావాసపథకాలు, గిరిజన సంక్షేమ శాఖనుండి ప్రణాళికాపరంగాను ప్రణాళికేతరంగాను చేపట్టే పథకాలు ఉప ప్రణాళికతో భాగంగా అమలు జరిగేలా ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించింది. మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టుల కోసం 5.48 కోట్లు, చిన్నతరహా సౌకర్యపు

నీటి పథకాలకు రూ. 6.88 కోట్లు ఈ ప్రాంతంలో రహదారుల నిర్మాణానికి రూ. 1.32 కోట్లు కేటాయించడం జరిగింది. వరి, నూనెగింజల పైరులను పెంచుటకు, ఇళ్ళను నిర్మించుటకు, రక్షిత మంచినీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమం కొరకు, మరుగుదొడ్ల నిర్మాణానికి పథకాలను రూపొందించారు.

5.9.6. ఇతర విధానాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యుత్‌రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించే ధ్యేయంతో కొన్ని విధానాలను రూపొందించింది. ఆర్థిక సంవత్సరంలో విద్యుదుత్పాదనకు గరిష్ఠస్థాయిలో రూ. 917 కోట్లు కేటాయించటంతో రాష్ట్ర ప్రభుత్వ దృఢ నిశ్చయం వెల్లడి అయ్యింది.

మన రాష్ట్రంలో మెట్ట సేద్యాన్ని అభివృద్ధి చేసేందుకు రూ. 1902 కోట్లు ఖర్చుకాగల రెండో హరిత విప్లవం అనే బృహత్ పథకాన్ని రూపొందించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో వేదరిక నిర్మూలనకు గాను రూ. 1150 కోట్లు ఖర్చుగాగల ఒక బృహత్ పథకాన్ని రూపొందించింది. ఈ విధానం వలన గ్రామీణులకు ఉపాధి కల్పించి గ్రామాల రూపురేఖలుమార్చి గ్రామాల నుంచి పట్టణాలకు వలసను అరికట్టడం సాధ్యమవుతుంది.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సూచనల మేరకు ప్రత్తి, మిర్చి, వరి పండించే రైతులకు సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వం ఒక ప్రత్యేకర పర్యవేక్షణకార్యక్రమాన్ని రూపొందించింది.

బంజర్లలో అడవి నేపాళం (జాత్రోఫా) సాగును ప్రవేశపెట్టాలని ఆవిధంగా బంజర్లను వినియోగంలోనికి తేవడంతో బాటుగా సంప్రదాయయేతర ఇంధన వనరుల ఉత్పత్తికి దోహదం చేయాలని ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందించింది.

రాయలసీమ, తెలంగాణా జిల్లాలలో నూతన సాంకేతిక పద్ధతులను- ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ విధానాన్ని ప్రవేశపెట్టి, తోటల పెంపకంలో తక్కువ నీటి వినియోగంతో పెచ్చు ఫలసాయాన్ని సాధించేందుకు తగిన విధానాన్ని రూపొందించారు.

రాష్ట్రంలోని 43 ముఖ్య కేంద్రాలలో వ్యవసాయోత్పత్తుల మార్కెటింగ్‌కు సంబంధించి, రైతులకు తాజా సమాచారాన్ని అందించే కార్యక్రమాన్ని రూపొందించారు. ఏటా రాష్ట్రంలో లక్ష వ్యవసాయపంపుసెట్లకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు యివ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు వ్యవసాయ పనులకోసం రోజుకు 19 గం. లపాటు విద్యుచ్ఛక్తిని నిరవధికంగా సరఫరా చేయాలని కూడ ప్రభుత్వం సంకల్పించింది.

కొత్తగా పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వచ్చే పారిశ్రామిక వేత్తలకు రాయితీలు ఇవ్వదలచి ఆకార్యక్రమం అమలుకోసం రాష్ట్రాన్ని మూడు రకాలుగా వర్గీకరించి ఒక సమగ్ర విధానాన్ని రూపొందించారు. శ్రీకాకుళం, అనంతపురం, అదిలాబాద్ జిల్లాలు ఒకటవ గ్రూపుగాను, విజయనగరం, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, చిత్తూరు, నల్గొండ, మహబూబ్ నగర్, వరంగల్లు ఖమ్మం, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలు రెండవ గ్రూపుగాను, హైదరాబాదు, విజయవాడ, విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ పరిధులు మినహా మిగిలిన జిల్లాలన్నిటిని మూడవ గ్రూపుగాను విభజించారు.

BRAOU

రాష్ట్రంలోని చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు అందజేసేందుకు నాలుగు అభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకోసం కేంద్రం రూ. 6.50 కోట్లను విడుదలచేయగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన సంస్థ స్థలాన్ని, షెడ్లను సమకూర్చుటకు, సహకరించుటకు ఏర్పాట్లు చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను సార్వజనీనం చేసే లక్ష్యంతో బ్రిటన్‌కు చెందిన ఓవర్ సీస్ డెవలప్‌మెంట్ అథారిటీ సహాయంతో ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక విద్యా పథకం ద్వారా కార్యక్రమాన్ని సలుదశల్లో అమలుచేసే విధానాన్ని రూపొందించింది. బలహీన వర్గాలకు కుటుంబాల పిల్లలకొరకు, ప్రభుత్వం అనియత విద్యను ప్రారంభించింది. అంతేగాకుండ పాఠశాలల్లో వృత్తి విద్యకు ప్రాధాన్యమిస్తూ 8 నుంచి 10 వరకు తరగతులలో వృత్తి విద్యాబోధనను ప్రవేశపెట్టింది. ప్రాథమిక విద్యా ప్రమాణాల మెరుగుదలకు జాతీయ విద్యావిధానం క్రింత ఆపరేషన్ బ్లాక్ బోర్డు పథకాన్ని రూపొందించారు. పిల్లలకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక వర్తన జాతీయ సమైక్యతాభావం, సహజీవనం వంటి లక్షణాలను అలవరచటానికి ప్రయోగాత్మక్‌గా గ్రామాల్లోని పేదకుటుంబాలకు చెందిన పిల్లల్లో ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించటానికి గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. ఓపెన్ స్కూల్, వయోజన విద్య, వృత్తి విద్యలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.

పేద రైతులకు సీటివనరులు ఏర్పరచేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 300.84 కోట్లతో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించింది.

2010 వ సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్ జనాభా 9.59 కోట్లకు చేరుకొనగలదని నిపుణుల అంచనాలను బట్టి జనాభా అవసరాలకు తగ్గట్టుగా ఆహార ధాన్యాలు, చిరుధాన్యాలు తదితర వ్యవసాయ ఉత్పత్తులను పెంచడంకోసం ప్రభుత్వం రూ. 1902.25 కోట్ల అంచనా ఖర్చుతో కూడిన ఒక సమగ్ర వ్యవసాయ అభివృద్ధి పథకానికి రూపకల్పన చేసింది.

ప్రజల సహకారంతో అడవులను పెంచి, సంరక్షించి, ఫలితాల్లో వారికి కూడ భాగం కల్పించాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం "వన సంరక్షణ సమితులు" ఏర్పాటుచేయుటకు విధానాన్ని రూపొందించింది. ఆ విధానాల వలన అంతరించిపోతున్న అడవులను సంరక్షించి వాటిని అభివృద్ధి పరచే పనిలో పాల్గొని, అటవీ శాఖతో ఉమ్మడిగా పనులను చేపట్టడానికి స్థానిక ప్రజలతో సమితులు ఏర్పాటు చేయడానికి తగిన విధానాన్ని నిర్ణయించింది.

గిరిజనులకు, గ్రామీణ పేదలకు పని దొరకని రోజుల్లో పని కల్పించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం అటవీశాఖ ద్వారా తెలంగాణా ప్రాంతంలోని అడవులనుంచి బీడీ ఆకు సేకరణ కార్యక్రమాన్ని రూపొందించింది.

రాష్ట్రంలోని జలవనరులను వ్యవసాయంకోసం సద్వినియోగం చేయడానికి గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించటంతోపాటు పంటల ఉత్పత్తిని, ప్రోత్సహించటానికి, గ్రామీణ క్రాంతికి శ్రీకారం చుట్టడానికి తగిన విధానాన్ని రూపొందించింది.

పారిశ్రామికులకు సలహాలు ఇచ్చి సహాయం అందించేందుకు ప్రత్యేక సంస్థగా ఆంధ్రప్రదేశ్ సహాయక కేంద్రం జిల్లాలో విధానాలను రూపొందించారు. గ్రామీణ చేతివృత్తివారికి భవన సదుపాయాలు గ్రామీణ సర్వీస్ కూడా రూపొందించుటకు ప్రభుత్వం పూనుకుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కార్మిక సంక్షేమం కోసం కనీస వేతనాల చట్టాన్ని చేసింది. 1992 కార్మిక చట్టం ద్వారా అపరాధ రుసుములను వసూలు చేయడం, బాల కార్మికులకు పునరావాసం

కల్పించడం, బీడీ కార్మికులకు గృహాలను నిర్మించడం వంటి కార్యక్రమాలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ కార్మిక మండలి ఏర్పాటు ఉపాధి కేంద్రాల నిర్మాణం, ఫ్యాక్టరీల ఏర్పాటు కొరకు, బాయిలర్ల శాఖ మొదలైనవి ప్రభుత్వ విధానాల్లో భాగమే.

వెనుక బడిన తరగతుల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉపకార వేతనాలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, శిక్షణ కార్య క్రమాలు, కులాంతర వివాహాలకు ప్రోత్సాహం కల్పించుటకు తగిన విధానాన్ని రూపొందించింది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే అఖిల భారత సర్వీసు పరీక్షలతోపాటు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూపు - 1 తదితర రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ పథకాన్ని అమలు పరిచింది. వెనకబడిన తరగతులలో వృత్తి పనిచేసే వర్గాల వారికి ఆర్థిక సహాయం అందించే ఉద్దేశంతో వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సహాయసంస్థ ఏర్పాటు చేశారు.

మన ప్రభుత్వం అను సూచిత జాతుల అభ్యున్నతికి విద్యాబోధన, రుణ సౌకర్యం, భూములకు రక్షణ కల్పించేందుకు తగిన కార్యక్రమాల్ని ప్రభుత్వం చేపట్టింది. అవేగాకుండ కొత్త పథకాలు, ఉప ప్రణాళికలను కూడ రూపొందించారు.

స్త్రీ, శిశు సంక్షేమం విషయంలో ప్రభుత్వం బాల్య వివాహాలు, శిశు సదనాల ఏర్పాట్లు, కోర్టులు దోషులుగా తేల్చిన మహిళల కోసం సంరక్షణ సదనాలు, అనాధ మహిళలకు, విఠంతువులూ, భర్తలు విడిచిన మహిళలకు సేవాసదనాలు, బాలికల సదనాలు, వృత్తి శిక్షణ కేంద్రాలు, సమగ్రబాలల అభివృద్ధి పథకం మొదలగు వాటిని ప్రభుత్వం చేపట్టింది. ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక సంస్థను ఏర్పాటు చేసింది.

మన రాష్ట్రంలో పలు ప్రాంతాల్ని పట్టి పీడిస్తున్న అనావృష్టి కరువు పరిస్థితులను ఎదుర్కొనుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రౌండ్ క్లౌడ్‌సీడింగ్ ప్రయోగాల నిర్వహించి కర్వాభావ ప్రాంతాలలో కృత్రిమ వర్షాలు కురిపించే కార్యక్రమాన్ని ప్రభుత్వం స్వయంగా చేపట్టింది. 1993 జూలై నెల చివరి వారంలో హైదరాబాదు-సికింద్రాబాదు జంటనగర శివార్లలో ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్ ప్రాంతాల్లో చేవెళ్ల, మున్నెగూడెం తదితర పరిసర గ్రామాలలోను ఈ ప్రయోగాలు చేసిచూశారు.

వికలాంగుల సంక్షేమం కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ వికలాంగుల సహకార సంస్థను నెలకొల్పింది. వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేకించి ఒక సంచాలకుడినీ, ఒక ప్రత్యేక కార్యాలయాన్ని కూడ ఏర్పాటుచేశారు. వికలాంగులకు గృహనిర్మాణం, హాస్టల్ సదుపాయాలు, ఉపకారవేతనాలు, నిరుద్యోగ భృతి, ఆర్థికంగా అవసరమైన మద్దతు కొరకు గ్రాంట్లు మంజూరు చేయడంవంటి పలుకార్యక్రమాలు రూపొందించి ప్రభుత్వం చేపట్టింది.

వృద్ధులకు వృద్ధాప్యపెన్షన్ పథకాన్ని ప్రభుత్వం రూపొందించినది. ఆర్థికంగా వెనుకబడిన వారికి ఏ విధంగాను అండదండలు లేని వారికి యీ పథకం ఎంతగానో ఉపయోగపడుతుంది.

5.10 మంత్రులకు, పౌర ఉద్యోగులకు గల సంబంధాలు

మంత్రి ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ ప్రభుత్వ శాఖలలో విధాన రూపకల్పన చేస్తుంటారు. ఆ విధానాన్ని అమలు పరచేది పౌర ఉద్యోగులు. ఆ శాఖ లేక శాఖలు పటిష్టంగా పని చేయాలంటే మంత్రికి, పౌర ఉద్యోగికి సత్ సంబంధాలు ఉండాలి. సిద్ధాంతరీత్యా యీ విధమైన సంబంధం కల్గియుండుట సరైనదేకాని వీరు తమ పరిధులు దాటి పనిచేస్తేనే ఎంతో ప్రభావం పడుతోంది.

BRAOU

సాధారణ మంత్రులు చేసే విధాన రూపకల్పన ప్రక్రియలో పౌర ఉద్యోగులు తుదివరకు అన్ని విధాలుగ తోడ్పడుతూ ఉంటారు. విధాన రూపకల్పన ప్రక్రియకు కావలసిన సమాచారం సేకరించుటలోను, దాని విశ్లేషణ మొదలైన విషయాలలోను పౌర ఉద్యోగులకు నైపుణ్యం, అనుభవం ఉంటుంది. మంత్రి సాధారణంగా పౌర ఉద్యోగులపై ఆధారపడి ఉంటారు. కారణమేమంటే మంత్రులకు పాలనా నైపుణ్యం అంతగా ఉండదు. పౌర ఉద్యోగులు విధానాలను అమలు పరిచేటప్పుడు మంత్రులు తమ స్వప్రయోజనాలకు, వారి ప్రయోజనాలకు అనుగుణంగా తరచు జోక్యం కలుగచేసుకుంటుంటారు. పౌర ఉద్యోగులుకూడ విధానాలను అమలు చేయడంలో తమ స్వప్రయోజనాలకు కొంతవరకు అవకాశం ఇస్తారు. ఈ విధంగా పౌర ఉద్యోగుల పాల్గొనుటవలన చివరకు ఒక చెడు ప్రభావం ఏర్పడుతుంది. వీరిరువురు ఈ విధంగా స్వప్రయోజనాల కోసం విధానాలను వాడినప్పుడే సంబంధాలలో బేదాభిప్రాయాలు కల్గుతుంటాయి. 1950 వరకు వీరిరువురి మధ్య సత్సంబంధాలు బాగా ఉండేవని చెప్పొచ్చు. మంత్రులకు, పౌర ఉద్యోగులకు మధ్య సంబంధాలను మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కొన్ని సమావేశాలు జరిపాడు. 1950 తర్వాత భేదాభిప్రాయాలు తలెత్తిన సంఘటనలు కన్పిస్తున్నాయి. టి.టి. కృష్ణమాచారి, పెచ్. ఎం. పటేల్‌కు మధ్య జీవిత బీమా విషయంలో కొన్ని భేదాభిప్రాయాలు తలెత్తాయి. తర్వాత రైల్వే మంత్రైన హనుమంతయ్యకు, బోర్డు అధ్యక్షుడైన గంగోలీకి మధ్యకూడ అభిప్రాయ భేదాలు పొడసూపాయి.

మంత్రులకు, పౌర ఉద్యోగులకు మధ్య సత్సంబంధాలు పటిష్టంగా ఉంచడంలో యిరువురి పాత్ర గణనీయంగా ఉంటుంది. మంత్రులు విధానాల అమలులో, దైనందిన విధాన అమలు ప్రక్రియలో జోక్యం కల్గించుకోవాల్సిన అవసరం ఏ విధంగాను లేదు. కాని మంత్రిత్వ శాఖను నియంత్రించే బాధ్యత మంత్రిపైనే ఉంటుంది. దానికి ఆయనే జవాబుదారీ నిర్వహణ విషయాలపై అప్రమత్తత అవసరం. కానీ పాలనా చతురతను ప్రదర్శించాలి. విషయ పరిజ్ఞానానికి, సమస్యలను అర్థం చేసుకోడానికి కావల్సిన సలహా సహాయ సహకారాలకోసం మంత్రులు సాధారణంగా పౌర ఉద్యోగులపై సంబంధిత వ్యవస్థలపై ఆధారపడవచ్చు. మంత్రితన శాఖకు సంబంధించి ఎప్పటి కప్పుడు ముఖ్యమైన విషయాలను తెలుసుకొనడం, అధికారులను వివరాలు కోరడం జరగాలి.

పౌర ఉద్యోగులు కొన్ని రాజ్యాంగ రక్షణలను కల్గియున్నప్పుడే సత్ సంబంధాలు దెబ్బతినకుండా ఉంటాయి. పౌర ఉద్యోగులు విధానాలను అమలు పరచటంతో రాజ్యాంగం, చట్టం నియమనిబంధనలను వీమాత్రం ఉల్లంఘించరాదు. విధాన నిర్ణయంలోను, అమలు చేయటంలోను వీరు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను ఆశాఖ మంత్రికి వివరంగా, స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను చెప్పాలి. రాజ్యాంగ సూత్రాలు, చట్టాలలోగల విషయాలు, నియమనిబంధనలను మంత్రికి వివరంగా తెలియజేయాలి. విధాన రూపకల్పనకు, విధాన అమలుకు సంబంధించిన నోటు ఫైలులో నిర్భయంగా అన్ని రిమార్కులతో క్షుణ్ణంగా రాయాలి. ఉద్యోగుల నిష్పక్షపాత, నిష్కర్షవైఖరివి, ఆధారాలతో కూడిన సమాచార వివరణ మొదలైన విషయాలను మంత్రి గౌరవించాలి. వారిరువురి మధ్య పరస్పర అవగాహన వ్యక్తిగత భిన్న ధోరణుల సమన్వయం ఉండి విధి నిర్వహణలో తగిన విధంగా ప్రవర్తిస్తే ఘర్షణలకు తావుండదు. సత్ సంబంధాలున్నప్పుడే ప్రభుత్వంలో మంచి లక్ష్యాలను సాధించగలుగుతారు.

5.11 కార్యనిర్వాహకుని ప్రాధాన్యత

కార్యనిర్వాహకుడైన ముఖ్యమంత్రి రాష్ట్రపాలన వ్యవహారాలలో కీలకమైన వ్యక్తి. రాష్ట్రరథసారథి సాధారణంగా ఎలెక్షన్ తర్వాత అధిక సంఖ్య బలంగల పార్టీనుంచే ముఖ్యమంత్రి నియామకం

BRAOU

జరుగుతుంది. కొన్ని సందర్భాలలో సంకీర్ణ ప్రభుత్వపు పార్టీలనుండి నియామకం జరుగుతుంది. రాష్ట్రపాలన సామర్థ్యం ముఖ్యమంత్రిపై ఆధారపడి ఉంటుంది. రాష్ట్ర భద్రతల నిర్వహణకు సంబంధించిన విషయాలలో అంతిమ బాధ్యత ముఖ్యమంత్రిదే. రాష్ట్రంలో విధానాలను రూపొందించడంలో మంత్రులు కీలకపాత్ర వహిస్తారు. కార్యనిర్వాహకుడు లేకుండా విధాన రూపకల్పన జరగదు. అతడు ప్రజల నాయకుడు. మంత్రులలో ప్రథముడు. మంత్రి మండలి సమావేశాలను అధ్యక్షత వహిస్తాడు. మంత్రి మండలిని ఒక త్రాటిపై నడిపించే సమర్థతగలవ్యక్తి. ముఖ్య పదవుల నియామకంలో కీలకపాత్ర వహించే వ్యక్తి. ప్రజల అవసరాలను గుర్తించి తగు విధంగా విధానాలను రూపొందించే వ్యక్తి. మంత్రులు నిర్వహించే శాఖలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాడు. రాష్ట్రం తరపున జాతీయాభివృద్ధి మండలిలో ప్రాతినిధ్యం వహిస్తాడు. మంత్రి మండలి సంఖ్యను పెంచడం, తగ్గించడం అతనిపై ఆధారపడి ఉంటుంది. ఈ విషయంలో పార్టీ హైకమాండ్ సలహాను పాటించవలసి వస్తుంది. శాసనసభ సమావేశాలలో చర్చించవలసిన విషయాలను అయనే నిర్ణయిస్తాడు. మంత్రులు సరియైన సమాధానం చెప్పకపోతే శాసన సభలో అయనే సమాధానాలు ఇస్తుంటాడు. కాబినెట్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తాడు. ఆయన సలహాపై గవర్నరు ఇతర మంత్రులను నియమిస్తాడు. ఆయన ప్రమేయంతోనే గవర్నరు రాష్ట్రంలో అత్యవసర ప్రకటనకు దారితీస్తుంది. శాసన సభలో ఏకైక పార్టీ అత్యధిక సంఖ్య బలాన్ని సంపాదిస్తే ఆపార్టీనాయకుడైన ముఖ్యమంత్రి బలమైన నేత అవుతాడు. శాసనసభలో ఏకైకపార్టీ అత్యధిక సంఖ్యాక సభ్యుల విశ్వాసాన్ని చూరగొన్నంతకాలం వరకే ముఖ్యమంత్రి రాష్ట్రపాలనలో యదార్థ కార్యవర్గ అధిపతిగా ప్రభుత్వాధికారాలను చెలాయిస్తాడు. మిశ్రమ ప్రభుత్వంలో ముఖ్యమంత్రికి భాగస్వామ్య పక్షాలు అనేక పరిమితులను విధిస్తాయి. ఆ కూటమిలోని పార్టీలన్ని కలిసి ఉమ్మడి కార్యక్రమాన్ని రూపొందించి ఆకార్యక్రమపరిధిలోనే ముఖ్యమంత్రి తన విధులను నిర్వర్తించాలని ఆదేశిస్తాయి. కాబట్టి సంకీర్ణ ప్రభుత్వ విధానంలో ముఖ్యమంత్రి ఆపార్టీల మధ్య సామరస్యాన్ని కాపాడుకొంటూ ప్రభుత్వ పాలన సాగిస్తూ ఉంటాడు.

5.12 సారాంశం

BRAOU

రాష్ట్ర రథసారథి అయిన ముఖ్యమంత్రి యీమకం గవర్నర్ ద్వారా జరుగుతుంది. ముఖ్యమంత్రి సలహాపై ఇతర మంత్రులను గవర్నర్ నియమిస్తాడు. నియామకం తరువాత రాజీనామా ద్వారా, సభా విశ్వాసం కోల్పోవడం వలన ఆయన పదవి పదులుకోవచ్చు. ఆయనకు మంత్రుల నియామకంలోను, మంత్రులకు శాఖలు కేటాయించడంలోను, రాష్ట్ర కార్యకలాపాలను నిర్వహించడంలోను, గవర్నర్ నియాకం విషయంలో అభిప్రాయాలను వెలిబుచ్చడంలోను చెక్కు అధికారాలున్నాయి. కాబినెట్ సమావేశాలకు ఆయనే అధ్యక్షత వహిస్తాడు. మంత్రివర్గంలో కీలకమైనవాడు గనుక మంత్రి మండలితోను, గవర్నరుతోను, శాసనమండలితోను ఎక్కువ సంబంధాలు కల్గి తన పాత్రను సమర్థంగా పోషిస్తాడు. మంత్రిమండలి విధానాల విషయంలోను, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడంలోను గవర్నర్‌తో, శాసన సభ్యులతో సత్సంబంధాలు కలిగి ఉంటాడు. ముఖ్యమంత్రి, మంత్రి మండలి కలిసి ప్రజలకవసరమైన విధానాలను, ప్రభుత్వాని కవసరమైన విధానాలను అనగా మద్యపాన నిషేధం, రిజర్వేషన్లు, వ్యవసాయ విధానాలు, అనుసూచిత కులాలు, జాతులవారి సంక్షేమ విధానాలు మొదలైనవి రూపొందిస్తారు. ముఖ్యమంత్రి తన పదవిలో కొనసాగాలంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు పటిష్ఠత చేకూర్చాలి. ఆ విధమైన పరిపాలన ప్రజలు ప్రజాపాలనతో ఎల్లకాలం ఆశిస్తారు. ఆశలను నెరవేర్చిన కార్యనిర్వాహకుడైన ముఖ్యమంత్రి ప్రజల హృదయంలో శాశ్వత స్థానాన్ని సంపాదించగల్గుతారు.

--చి| ప్రేమానందం.

5.13 చదువదగిన పుస్తకాలు

1. G. Ram Reddi B.A.V. Sharma : State Government and Politics
2. A. Prasanna Kumar and Others : State Govt. and Politics in Andhra Pradesh
3. D. D. Dasu : Introduction to the Constitution of India
4. M. V. Pylee : India's Constitution
5. M. Satyanarayana Rao : Andhra Pradesh Rashtra Rajaveeyalu (Telugu)
6. Y. V. Krishna Rao and Y. Balaram Murthy : Andhra Pradesh Darshini (Telugu)
7. S. R. Maheswari : State Govts. in India
8. M. P. Jain : Indian Constitutional Law.

5.14 సమూనా పరీక్షా ప్రశ్నలు

ఈ క్రింది ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. రాష్ట్రముఖ్యమంత్రి అధికారాలు, విధులను తెలపండి.
2. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూపొందించిన విధానాలను గూర్చి రాయండి.

B. **ఈ క్రింది ప్రతి ప్రశ్నకు సుమారు 15 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. ముఖ్యమంత్రికి నియామకం, తొలగింపును గూర్చి వివరించండి.
2. ముఖ్యమంత్రికి మంత్రిమండలితో గల సంబంధాలను తెలపండి.
3. ముఖ్యమంత్రికి గవర్నరుతోగల సంబంధాలను వివరించండి.
4. ముఖ్యమంత్రికి శాసనసభతోగల సంబంధాలను తెలపండి.
5. మంత్రులకు, పౌర ఉద్యోగులకుగల సంబంధాలను వివరించండి.

BRAOU

భాగం-6 : శాసనవర్గం

విషయక్రమం

6.1 లక్ష్యాలు

6.2 పరిచయం

6.3 ద్విశాసనసభలు - గుణదోషాలు

6.4 శాసనసభ్యుల సామాజిక ఆర్థిక పరిస్థితులు

6.5.0 శాసనసభ -పనితీరు

6.5.1. శాసనసభల నిర్మాణం - విధులు

6.5.2. శాసనసభ సభాపతి

6.5.3. శాసనపరిషత్ - విధులు

6.5.4. శాసనసభ కార్యక్రమాలు

6.5.5. శాసనసభల విధులు

6.6 కమిటీల పద్ధతి

6.7 శాసనసభ కార్యనిర్వాహక వర్గాన్ని నియంత్రించే పద్ధతులు

6.8 బడ్జెట్

6.9 శాసనసభ - విజ్ఞప్తులు

6.10 శాసనసభలు - 356వ అధికరణం

6.11 సారాంశం

6.12 చదువదగిన పుస్తకాలు

6.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

6.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు ద్విశాసన సభల గుణదోషాలు శాసన సభ్యుల సామాజిక ఆర్థిక స్థితిగతులు, శాసనసభ పనితీరు, బడ్జెటు ఆమోదం, కమిటీల పద్ధతిని బాగా వివరించగలరు.

6.2 పరిచయం

రాజ్యానికి ప్రధానంగా నాలుగు లక్షణాలుంటాయి. అవి ప్రజలు, ప్రదేశం, ప్రభుత్వం, సార్వభౌమాధికారం. ఈ నాలుగు లక్షణాలలో ప్రభుత్వం చాలా ముఖ్యమైనది. మాంటెస్క్యూ ప్రతిపాదనను బట్టి ప్రభుత్వానికి మూడు వేర్వేరు అంగాలు ఉండాలి. అప్పుడే నిర్దిష్టమైన పరిపాలన సాధ్యం. ఒకటి శాసన నిర్మాణశాఖ, రెండోది కార్యనిర్వాహక శాఖ, మూడోది న్యాయశాఖ. ఈ మూడు

శాఖలలో శాసన నిర్మాణశాఖ అతి ముఖ్యమైనది. ఈ శాఖ ద్వారా రాజ్య సార్వభౌమాధికారమూ, అప్రతిహతమైన సంకల్పము వ్యక్తమవుతాయి. అదే కాకుండా ఈ శాఖ ఇతర ప్రభుత్వాంగాలైన కార్యనిర్వాహక శాఖ, న్యాయశాఖ, నిర్వర్తించవలసిన విధులకు ప్రాతిపదికను కూడా ఏర్పాటు చేస్తుంది. శాసన నిర్మాణ శాఖ శాసనాలను రూపొందించితే, వాటిని అమలు చేసేది కార్యనిర్వాహక శాఖే. అమలు పర్చేతీరుపై అర్థవివరణలో న్యాయశాఖ వ్యాఖ్యానిస్తుంది. ఈ విధంగా ప్రభుత్వంగాల్లో శాసన నిర్మాణశాఖకు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ అధ్యాయంలో శాసన నిర్మాణ శాఖ పనితీరు తెన్నులను వివరంగా తెలుసుకుందాం.

6.3 ద్వి శాసనసభలు - గుణదోషాలు

శాసన నిర్మాణ శాఖ మాంటెస్క్యూ ప్రతిపాదించిన అధికార పృథక్కరణ సిద్ధాంతంలో ఒక అంశం ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం తనవిధులను సక్రమంగా నెరవేర్చాలంటే శాసనసభలు ఎంతగానో ఉపయోగపడతాయి. ప్రపంచ రాజ్యాలలో శాసన నిర్మాణం ఒకటి లేదా రెండు సభలద్వారా జరుగుతున్నది. ఒకటి అంటే 'ఏక నిలయ శాసనసభ' అని అంటారు. రెండు శాసన సభలుంటే దానిని 'ద్వినిలయ శాసనసభ' అంటారు. 1970 సం॥ నాటికి ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో సమారుమి మూడింట రెండు వంతులకు ద్వినిలయ శాసనసభలుండేవి. న్యూజిలాండ్, డెన్మార్క్, స్వీడన్, గ్రీసు, టర్కీ, యుగోస్లావియా, బల్గేరియా, దేశాలలోనూ, కెనడాలో కొన్ని రాష్ట్రాలలోనూ స్విట్జర్లండ్‌లో కొన్ని కాంటన్లలోనూ ఏకనిలయ శాసనసభలుండేవి. ద్వినిలయ శాసనసభలు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియాల్లో ఉన్నాయి. ఇండియాలో కొన్ని రాష్ట్రాలలో ఏకనిలయ శాసనసభ, మరి కొన్ని రాష్ట్రాలలో ద్వినిలయ శాసనసభలు ఉన్నాయి.

'ద్వినిలయ శాసనసభలో 1. ఎగువసభ 2. దిగువసభ ఉంటాయి. ఎగువ సభలో నామినేటెడ్ అభ్యర్థులు, ప్రజలచే ఎన్నుకోబడిన వారు సభ్యులుగా ఉంటారు. దిగువసభలో ప్రజలచే ప్రత్యక్షంగా ఎన్నుకోబడినవారే సభ్యులుగా ఉంటారు. ద్వినిలయ శాసనసభలు మొదట ఇంగ్లండు దేశంలో ప్రవేశపెట్టబడినవి. ఇంగ్లండులో శాసనసభ మొదట సాంప్రదాయక పద్ధతిలో ఉండేది. 1. వివేక వంతుల మండలి లేక మహామండలి ఉండేది. మహా మండలినుండే బ్రిటిష్ పార్లమెంట్ పుట్టింది. ఇది ఒకే సభగా సమావేశమవుతూ ఉండేది. ఈ సమావేశం రానురాను మూడు వర్గాలు లేక ఎస్టేట్లకు ప్రాతినిధ్యం వహించే మూడు గ్రూపులుగా వేరు చేయబడింది. కులీన ప్రభువులు, మత గురువులు, సామాన్యులు క్రమేణా కలసి పనిచేయాలనే ఉద్దేశ్యంతో కులీన ప్రభువులు, మత గురువులు ప్రభువుల సభగా ఏర్పడ్డారు. దిగువస్థాయి మత గురువులు ఏవర్గంలోనూ కలవలేక పార్లమెంటుకి హాజరయ్యేవారుకాదు. నిమ్నస్థాయి ప్రభువులు, వీరయోధులు, పట్టణపౌరులు కలిసి సామాన్యుల సభగా ఏర్పడ్డారు. ఈ విధమైన రెండు శాసన సభలు బ్రిటన్‌లో ఎడ్వర్డు III పాలన వరకు కొనసాగాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ద్వినిలయ వ్యవస్థను అవలంబించింది. చెంచిలోనూ, వెన్సిల్వేనియా రాష్ట్రాలలో ఏకనిలయ శాసనసభ కొనసాగింది. నార్వే ఇజ్రాయిల్ దేశాలలో ఇప్పటికీ ఏకనిలయ శాసన సభలే ఉన్నాయి.

గుణదోషాలు : ఏక నిలయ శాసన సభలవల్ల ప్రయోజనాలు కొన్ని లోపాలు కొన్ని ఉన్నాయి. ఈ శాసన సభలవల్ల ప్రయోజనాలు. 1) తక్కువ ఖర్చు 2) సులువుగా శాసన చర్యలు తీసుకోగలగడం 3) శాసన నిర్మాణ క్రమంలో పని భారం తగ్గడం 4) ప్రజా ప్రతినిధుల అభీష్టానికి అడ్డంకులుండక పోవడం.

BRAOU

ఏక నిలయ శాసన సభలో లోపాలు (1) శాసన నిర్మాణంలో తొందరపాటు (2) నిరంకుశత్వానికి చోటు (3) వివాదాలకు అవకాశం

ద్విసిలయ శాసన సభలలో అనేక ప్రయోజనాలున్నాయు 1) ఏకనిలయ సభలోని నిరంకుశత్వానికి ఇక్కడ అవకాశం ఉండదు. 2) తొందరపాటు పనులకు కళ్ళెం వేసినట్లవుతుంది. ప్రజాభిప్రాయం బాగా వ్యక్తమవుతుంది. 3) అన్ని వేళల జనేచ్ఛను ప్రతిధ్వనించడం 4) పని విభజన జరిగి పని భారం తగ్గుతుంది. 5) శాసనాల రివిజన్‌కు అవకాశం 6) అన్ని రంగాలకు, గ్రూపులకు కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం 7) శాసన నిరంకుశత్వం నుంచి వ్యక్తి స్వేచ్ఛను రక్షించడం 8) తొందరపాటు శాసన నిర్మాణానికి అడ్డుకట్ట.

ద్విసిలయ శాసన సభలలో లోపాలు 1) బిల్లులను ఆమోదించడంలో జాప్యం 2) మొదటి సభ చేసే పనినే ఇది చేసేట్లయితే ఇది అవసరం. 3) మొదటి శాసనసభ కంటె తక్కువ అధికారాలను కల్గి ఉండడం 4) వివిధ కులాలకు ప్రాతినిధ్యం కల్పించుట అవసరంలేదు. 5) ఖర్చుతో కూడిన పని 6) బాధ్యత విభజితం కావడం 7) స్వార్థపర శక్తులకు అవకాశం 7) సమర్థనీయం కాని ఉనికిని కల్గి ఉండడం 8) అభివృద్ధి నిరోధక అంశాలుండడం 9) ప్రజలచేత ఎన్నుకోబడిన మొదటి సభ చేసిన చర్యలకు వ్యతిరేకంగా అభిప్రాయాలు వెలిబుచ్చితే అది ప్రజావ్యతిరేకత కాగల అవకాశం.

6.4 శాసన సభ్యుల సామాజిక ఆర్థిక పరిస్థితులు

మన రాష్ట్రం 9వ అసెంబ్లీ శాసన సభ్యుల సామాజిక ఆర్థిక పరిస్థితులను గూర్చి తెలుసుకుందాం. వీరి మొత్తం సంఖ్య 296. వారి పూర్వానుభవం, విద్యార్హతలు, అభిరుచులూ, వృత్తులు, పార్టీలు మొదలైన అంశాలను చర్చించుకుందాం.

BRAOU

1989 వ సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో గెలిచిన వారిలో పురుషులు అత్యధికులు (93.9%)

పట్టిక - 1

రాజకీయ పార్టీలు

వ.నెం.	పార్టీ వివరాలు	సంఖ్య	శాతం
1.	కాంగ్రెస్	182	61.5
2.	తెలుగుదేశం	74	25.0
3.	బి.జె.పి.	5	1.7
4.	సి.పి.ఐ.	8	2.7
5.	సి.పి.యమ్.	7	2.4
6.	జె.డి.	1	0.3
7.	ముస్లిమ్	4	1.4
8.	ఇతరులు	15	5.7
	మొత్తం	296	100.0

ఈ 9వ శాసనసభలో 61.5% సభ్యులు కాంగ్రెసు పార్టీకి చెందిన వారని ఈ మొదటి పట్టిక ద్వారా తెలియుచున్నది. తర్వాత 25% తెలుగుదేశంకి చెందినవారు. అతి తక్కువ పార్టీ ప్రాతినిధ్యం 0.3% జనతాదళ్ నుండి గలదు. సి.పి.ఐ., సి.పి.యం. పార్టీ వారు ఇంచుమించు దగ్గర స్థాయిలో ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలుస్తున్నది.

పట్టిక - 2

విద్య :

వ.నెం.	వివరాలు	సంఖ్య	శాతం
1.	పోస్టుగ్రాడ్యుయేట్లు	28	9.4
2.	గ్రాడ్యుయేట్లు	172	58.1
3.	ఇంటర్‌మీడియట్ స్థాయి	23	70
4.	హైస్కూల్ స్థాయి	70	23.7
5.	ఎలిమెంటరీ స్థాయి లోపువారు	3	1.0
	మొత్తం	296	100.0

పట్టిక-2 ప్రకారం శాసన సభలలో గ్రాడ్యుయేట్లు 58.1% మంది ఉన్నారు. విద్యార్హతలు ఎక్కువ నుండుటవలన ప్రజలు వారిని ఎన్నుకోవడం జరుగుతుందని ఊహించవచ్చు. శాసనసభలలో ఎలిమెంటరీ స్థాయి లోపు గలవారు 1.0%. అతి తక్కువగా ఉన్నారని పట్టిక ద్వారా తెలుస్తున్నది.

BRAOU

పట్టిక -3 105

వృత్తి :

వ.నెం.	వృత్తి వివరాలు	సంఖ్య	శాతం
1.	వ్యవసాయం	175	59.1
2.	న్యాయవాదం	20	6.8
3.	వ్యాపారం	29	9.8
4.	వైద్యం	21	7.1
5.	ఉపాధ్యాయవృత్తి	13	4.4
6.	గృహ నిర్మాణం	3	1.0
7.	సోషల్ వర్క్	15	5.1
8.	జర్నలిజం	1	0.3
9.	పొలిటీషియన్స్	–	–
10.	ఇంజనీరింగ్	4	1.4
11.	ఇతరములు	9	3.0
	మొత్తం	296	100.0

సభ్యుల వృత్తి వివరాలను పరిశీలిస్తే, వ్యవసాయమే ప్రధాన వృత్తిగా కలవారు ఎక్కువమందిని (59.1%) పట్టిక -3 ద్వారా తెలుస్తున్నది. రెండవ స్థానాన్ని వ్యాపారం ఆక్రమిస్తుంది. (9.8%) జర్నలిజం చిట్ట చివర స్థానంలో ఉంది. (0.3%).

పట్టిక - 4

వయస్సు :

వ.నెం.	వయస్సు - వివరాలు	సంఖ్య	శాతం
1.	25 - 29	0	0
2.	30 - 34	20	6.9
3.	35 - 39	25	8.4
4.	40 -44	56	18.9
5.	45 - 49	65	21.9
6.	50 - 54	53	17.9
7.	55 - 59	31	10.5
8.	60 - 65	27	9.1
9.	65 పైన	19	6.4
	మొత్తం	296	100.0

మన రాష్ట్ర శాసన సభ సభ్యులలో పట్టి-4 ప్రకారం 45-49 వయస్సుల వారెక్కువ మంది (21.9%), 65 సంవత్సరములు పైబడినవారు అతి తక్కువ అంటే (6.4%) 40-54 సంవత్సరాల మధ్య వయసువారు మొత్తంలో ఇంచుమించు నూటికి అరవైమంది ఉన్నారు. వారు అనుభవం కలిగిన వారు కనుకనే ఎక్కువమంది వారికి ఓటునివ్వడం జరుగుతుందని చెప్పవచ్చు.

BRAOU

పట్టిక - 5

కులము :

వ.నెం.	కులం - వివరాలు	సంఖ్య	శాతం
1.	షెడ్యూల్డ్ కులాలు	38	12.8
2.	షెడ్యూల్డ్ తరగతులు	13	4.4
3.	వెనుకబడిన తరగతులు	35	11.8
4.	అగ్రకులాలు	120	40.5
5.	తెలియదు	90	30.5
	మొత్తం	296	100.0

ఈ పట్టికలో చూపిన విధంగా అగ్రకులాలు (40.5%) శాసన సభలో ఎక్కువగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. షెడ్యూల్ తరగతులవారు అతితక్కువ మంది సభలలో ప్రాతినిధ్యం వహించారు.

శాసన సభలలో అగ్రకులాలవారు మొదటినుండి ఎక్కువగా ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలుస్తుంది. రిజర్వేషన్‌ల ప్రకారం ఆలోచించితే షెడ్యూల్డ్ కులాలవారు మొదటి స్థాయిలో, వెనుక బడిన తరగతుల వారు రెండవస్థాయిలో షెడ్యూల్డ్ తరగతుల వారు మూడవ స్థాయిలో శాసన సభలో ప్రాతినిధ్యం వహించారని పట్టిక - 5 ద్వారా తెలుస్తున్నది.

పట్టిక - 6

పూర్వానుభవం :

వ.నెం.	పూర్వానుభవం - వివరాలు	సంఖ్య	శాతం
1.	మొదటి దఫా	210	70.9
2.	రెండవ దఫా	29	9.8
3.	మూడవ దఫా	37	12.5
4.	నాల్గవ దఫా	10	3.4
5.	ఐదవ దఫా	10	34
	మొత్తం	296	100.0

పట్టిక - 6 ప్రకారం మొట్ట మొదటిసారిగా శాసన సభ్యులైనవారు మూడింట రెండు వంతుల కుపైగా ఉన్నారు. మొదటి దఫా రాజకీయంలో అడుగుపెట్టిన వారు ఎక్కువ సేవలు అందించగలరని ప్రజలు ఆశించారని ఊహించాల్సి ఉంటుంది. రాజకీయంలో అనుభవం గల్గిన వారెక్కువగా లేరని కూడా పట్టిక ద్వారా తెలుస్తుంది. శాసనసభలలో నాల్గవ దఫా, ఐదవదఫా అనుభవం గల్గినవారు ఒక రకంగా 3.4% ఉన్నారని ఈ పట్టిక ద్వారా తెలుస్తున్నది.

పట్టిక - 7

హాబిల దృష్ట్యా :

వ.నెం.	వివరములు	సంఖ్య	శాతం
1.	చదవడం, రాయడం	145	48.9
2.	స్టోర్స్, గేమ్స్	55	18.5
3.	సోషల్ సర్వీస్	50	16.9
4.	వ్యవసాయం, పశుపోషణ	7	2.4
5.	డ్రామా, డాన్స్	2	0.7
6.	గార్డెనర్స్	6	2.0
7.	సాంస్కృతిక కార్యక్రమాలు	7	2.4
8.	ఇతరవివరాలు	24	8.1
	మొత్తం	296	100.0

BRAOU

శాసన సభ్యుల హాబీలను పరిశీలిస్తే పట్టిక -7 ప్రకారం ఎక్కువమంది సభ్యులు (48.1%) కేవలం చదవడం, వ్రాయడం హాబీగా గలవారు, అతితక్కువ శాతానికి (0.7%) డ్రామా, డాన్సులలో పాల్గొను అభిరుచి ఉంది. 18.6% సభ్యులకు స్టోర్స్, గేమ్స్ హాబీకాగా 16.9% సభ్యులు సోషల్ సర్వీసు కార్యక్రమాన్ని తమ హాబీలుగా చూపించారని ఈ పట్టిక ద్వారా తెలియుచున్నది.

6.5.0 శాసనసభ పనితీరు

మన రాష్ట్ర శాసనసభల పనితీరును తెలుసుకునే ముందు వాటి పుట్టుపూర్వోత్తరాలను గూర్చి తెలుసుకుందాం.

ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్నప్పుడు 1668 వరకు మద్రాసు రాష్ట్రానికి సంబంధించిన శాసన, కార్యనిర్వాహక, న్యాయ విధులన్నిటిని అప్పటి రాష్ట్ర గవర్నర్ నిర్వహించేవారు. 1668లో ప్రవేశపెట్టిన చార్టర్ చట్టం ప్రకారం గవర్నర్లకు తన విధి నిర్వహణలో సలహాలిచ్చేందుకు ఒక కౌన్సిల్ ఏర్పాటైంది. ఆ కౌన్సిల్ శాసన, కార్యనిర్వాహక విధులను నిర్వహించేది. క్రమంగా శాసన, కార్యనిర్వాహక విధుల మధ్య బేధం ఏర్పడి రెండు వ్యవస్థలుగా కౌన్సిల్ విధులను నిర్వహించసాగింది. శాసన కార్యక్రమాల కొరకు కౌన్సిల్‌కు సభ్యులను నామినేట్ చేసే అధికారం గవర్నర్‌కు లభించింది. కౌన్సిల్‌లో సభ్యత్వానికి ఎన్నిక విధానాన్ని అంగీకరించలేదు. కౌన్సిల్ ఆమోదించిన శాసనాలనే గవర్నరు తన అంగీకారంతో రాష్ట్రంలో అమలు పరుస్తుండేవారు. 1909 మింటోమార్లే సంస్కరణల ద్వారా మొట్టమొదలుగా గవర్నరు కౌన్సిల్‌లో ప్రజా ప్రతినిధులు సభ్యులుగా ఉండే సూత్రాన్ని ప్రవేశపెట్టినారు. అయినప్పటికీ కౌన్సిల్‌లో నామినేటెడ్ సభ్యులే ఎక్కువగా ఉండేవారు. 1919 మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ చట్టం రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు కొన్ని అధికారాలు కల్పించింది. ద్వంద్వ ప్రభుత్వం రూపంలో రాష్ట్ర ప్రభుత్వపు కొన్ని అధికారాల విషయంలో మంత్రులు కార్యనిర్వాహక వర్గంగా శాసన వర్గానికి బాధ్యత వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. 1935 చట్టం రాష్ట్రాలలో ప్రజా ప్రాతినిధ్య సంస్థలను, బాధ్యతాయుత కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేసింది. స్వాతంత్ర్యం పొందిన తర్వాత 1950లో భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చింది. మద్రాసు రాష్ట్రానికి రెండు శాసనసభలు గల శాసనవర్గం కల్పించబడింది. 1952 సార్వత్రిక ఎన్నికలలో ఆంధ్రరాష్ట్ర శాసనసభకు ఆంధ్రాజిల్లాలనుండి ఎన్నికైన శాసన సభ్యులతో ఆంధ్రరాష్ట్రసభ ఏర్పాటైంది. 1953 లో మద్రాసు శాసనసభ్యులతో ఆంధ్రరాష్ట్రసభ ఏర్పాటైంది. 1953లో మద్రాసు రాష్ట్రం నుండి ఆంధ్ర జిల్లాలు విడిపోయి ఆంధ్రరాష్ట్రంగా అవతరించినప్పుడు ఒకే సభలో శాసన సభ ఏర్పాటైంది.

6.5.1. శాసన సభల నిర్మాణం - విధులు

భారత రాజ్యాంగ చట్టంలోని 170 (1) ప్రకరణం ప్రకారం రాష్ట్ర అసెంబ్లీలో 500 మంది సభ్యులు మించకుండా, 60 మంది సభ్యులకు తగ్గకుండా ఉంటారు. వీరందరూ ప్రత్యక్షంగా ప్రజలచే ఎన్నుకోబడతారు. ప్రాతినిధ్యం వహిస్తారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణం, అంటే 1956 నవంబరు 1 నుండి 1959 జూన్ 31 వరకు ఒకే శాసనసభ ఉండేది. 1959 జూలై 1 నుండి రెండు విధాలైన అసెంబ్లీ, కౌన్సిల్ శాసన సభలో ఏర్పడ్డాయి. 1985 జూన్ 1 న రాష్ట్ర కౌన్సిల్ రద్దు చేయబడింది. భారత రాజ్యాంగ చట్టంలో 172 (1) ప్రకరణం ప్రకారం రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు 333 చట్టం ప్రకారం ఎన్నుకోబడతారు. వారి నియోజక వర్గాల నుంచి ప్రజలచే ఎన్నుకోబడతారు. అసెంబ్లీలో ఆంగ్లో-ఇండియన్ల ప్రాతినిధ్యం లేకపోతే గవర్నరు ఒక ఆంగ్లో-ఇండియన్ సభ్యుని నామినేట్ చేస్తారు. అసెంబ్లీ సభ్యులకు ఈ క్రింది అర్హతలు ఉండాలి.

BRAOU

(1) భారతీయ పౌరుడై ఉండాలి. 2) నియోజక వర్గంలో సభ్యుడై ఉండాలి. 3) ఏ లాభదాయక ఉద్యోగిగా ఉండకూడదు. 4) శాసన మండలి, లోక్‌సభ, రాజ్యసభ దేనిలోనూ సభ్యుడుగా ఉండరాదు. ఒకవేళ సభ్యునిగా ఉంటే సభ్యత్వం పొందిన వెంటనే ఆసభ్యత్వానికి రాజీనామా చెయ్యాలి.

సభ్యుల కాల పరిమితి 5 సంవత్సరాలు. సభ్యులు తమ పదవినుండి మూడు విధాలుగా తొలగింప బడతారు. 1) చనిపోవడం వల్ల 2) రాజీనామా చేయడం వల్ల 3) అవిశ్వాస తీర్మానం వల్ల, సభ్యుల జీత భత్యాలు, ఇతర సౌకర్యాలు, శాసనసభచట్ట రూపేణా నిర్ణయిస్తుంది. శాసన సభకు, శాసనసభకు మధ్య 6 నెలల కాలం ఉండాలి.

రాష్ట్ర గవర్నర్ శాసనసభ సమావేశాల తేదీలను, స్థలాలను నిర్ణయించి సభ్యులకు తగురీతిలో ఆజ్ఞలను జారి చేస్తారు. సమావేశాలను జరుపుతారు. ఆయన సభను నిరవధికంగా వాయిదా వేయవచ్చు. రద్దు చేయవచ్చు. సభకు అధిపతి స్పీకరు. స్పీకరు సమావేశాన్ని వాయిదా వేయవచ్చు. భారతరాజ్యాంగ 188 వ నిబంధన ప్రకారం ముఖ్యమంత్రి, మంత్రివర్గం, ఇతర అధ్యక్షులు, శాసన సభ్యులలో గవర్నరు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. సభ్యులు అక్షర క్రమంలో ప్రమాణ స్వీకారం చేస్తారు.

176 వ నిబంధన ప్రకారం సాధారం ఎన్నికలు జరిగిన వెంటనే జరిగే శాసనసభ ప్రథమ సమావేశంలోను, ప్రతి సంవత్సరం జరిగే మొదటి సమావేశంలోనూ గవర్నరు ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. గవర్నరు తమ ప్రసంగంలో సమావేశానికి పిలిచిన ఉద్దేశాన్ని సభ్యులకు వివరిస్తారు. ప్రసంగమైన తర్వాత విధానసభ సమావేశం జరిగేటప్పుడు ఉపన్యాసాన్ని సభ్యులకు అందజేస్తారు. గవర్నరు ప్రసంగంపై చర్చ ప్రారంభమయే రోజున, గవర్నరు ప్రసంగానికి అభినందన తెల్పే తీర్మానాన్ని ప్రతిపాదిస్తారు. ప్రసంగంలో ప్రస్తావించబడిన అంశాలపై చర్చకు అవకాశం ఉంటుంది. ఆ ప్రసంగంలో సభ్యులు వాంచించిన అంశాల ప్రస్తావన లేకపోతే వారు సవరణలను కూడా ప్రతిపాదించవచ్చు.

178 వ నిబంధన ప్రకారం అసెంబ్లీ కార్యక్రమాలను నిర్వహించడానికి సభాపతి (Speaker), ఉపసభాపతులను అసెంబ్లీ సభ్యులు ఎన్నుకుంటారు. గవర్నరు సభాపతి ఎన్నికకు తేదిని నిర్ణయిస్తారు. ఆ తేదిలో అసెంబ్లీ సభ్యునికి శాసనసభ 7వ నిబంధన ప్రకారం నోటీసు అందజేస్తారు. ఆ నిర్ణయించిన తేదీకి ముందురోజు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఏ సభ్యుడైనా, మరొకరిని సభాపతి స్థానానికి అభ్యర్థిగా ప్రతిపాదించవచ్చు. ప్రతిపాదనా పత్రాలు సచివాలయంలో దొరుకుతాయి. పూర్తి చేసిన ప్రతిపాదన పత్రాలను, స్వయంగా ప్రతిపాదించే సభ్యుడుగాని, లేదా అభ్యర్థిగాని శాసనసభ కార్యదర్శికి అందజెయ్యాలి. ఆంధ్రప్రదేశ్ శాసనసభా కార్యకలాపాల నిర్వహణ నియమావళిలోని 7వ నిబంధన క్రిందగల 4 నుంచి 8 ఉప నిబంధనల ప్రకారం మొదటగా శాసనసభ సమావేశం జరిగినప్పుడు గవర్నర్‌చే తాత్కాలికంగా నియమింపబడిన అధ్యక్షుని ఆధ్వర్యంలో సభాపతి ఎన్నిక జరుగుతుంది. ఇదే పద్ధతిలో ఉపసభాపతి ఎన్నిక కూడా జరుగుతుంది. వీరద్దరు సమావేశాలకు హాజరు కానప్పుడు 180 వ నిబంధన ప్రకారం తాత్కాలికంగా సభాపతి, ఉపసభాపతులకు జీతభత్యాలు నిర్ణయించ బడతాయి. జీతభత్యాలు రాష్ట్రనిధి నుంచి చెల్లించబడతాయి. సభాపతి, ఉపసభాపతులు తమ పదవుల నుండి 1) రాజీనామా ద్వారాను 2) శాసనసభ తీర్మానం ద్వారాను వైదొలగవచ్చు. శాసన సభలో రాజీనామా సమర్పించి వైదొలగవచ్చు. శాసనసభలో 14 రోజులు ముందుగా ప్రవేశపెట్టిన తీర్మానం మెజారిటీ సభ్యుల ఆమోదం పొందితే ఆయన పదవినుండి వైదొలగాల్సి ఉంటుంది. తీర్మానం అమలులో ఉన్నప్పుడు సభాపతి, ఉపసభాపతులు సమావేశాలకు అధ్యక్షత వహించరాదు, కానీ సభలో పాల్గొనవచ్చు. ఓటు చేయవచ్చు.

BRAOU

6.5.2. శాసనసభ సభాపతి

187 వ నిబంధన ప్రకారం ప్రతి శాసనసభకు ఒక సచివాలయం ఉంటుంది. సచివాలయ సిబ్బంది భర్తీ - నియమాలు మొదలైన వాటి గూర్చి చట్టంలో వివరించబడింది.

సభాపతికి పెక్కు అధికారాలు, విధులు ఉంటాయి. ఆయన సభా కార్యక్రమాలకు అధ్యక్షునిగా ఉంటారు. సమావేశాన్ని శాంతియుతంగా, క్రమశిక్షణతో, సభా మర్యాద ప్రకారం నడిపిస్తారు. సభ్యులు సమావేశంలో పాల్గొనడానికి అనుమతి నిస్తారు. ఏ సభ్యుడైన సభా నియమావళిని అతిక్రమించినా లేక ఉత్తర్వులను ఉల్లంగించినా సభలో అగౌరవంగా ప్రవర్తించినా ఆ సభ్యుడిని సభనుండి నిష్క్రమించాల్సిందిగా కోరవచ్చు. ఆ సమావేశాన్నుండి బహిష్కరించవచ్చు లేక సభా సమావేశ కాలం అంతటికి బహిష్కరించవచ్చు. సభలో తీవ్రమైన గందరగోళం ఏర్పడినప్పుడు సభాపతి సభను వాయిదా వేయవచ్చు. అధ్యక్షవర్గ సభ్యుల జాబితాను, సభాస్థాయి కమిటీల అధ్యక్షులను, అలాగే ఇతర సభాకమిటీల అధ్యక్షులను ఆయన నియమిస్తాడు. సభలో వీటో అధికారం ఉంటుంది. శాసనసభ సచివాలయానికి అన్ని విధములుగా పనిభారంలో మార్గదర్శిగా ఉంటారు. అసెంబ్లీకి కార్యనిర్వాహకుడు.

హైదరాబాదు మొదటి శాసన సభకు మొదటి స్పీకర్‌గా శ్రీ వై. కాశినాధరావు 1952 నుండి 1956 వరకు ఆంధ్ర శాసన సభకు మొదటి స్పీకర్‌గా శ్రీ ఎం. వెంకట్రామయ్య 1953 నుండి 1955 వరకు పనిచేశారు. అలాగే మొదటిసారి హైదరాబాద్ శాసనసభకు శ్రీ గౌడా, ఆంధ్రశాసననసభకు శ్రీ పి. సూర్యచంద్రరావు డిప్యూటీ స్పీకర్లుగా పనిచేశారు. ప్రస్తుత స్పీకరు శ్రీపాదరావు, డిప్యూటీ స్పీకరు ఆలపాటి ధర్మారావు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్లు

పేర్లు	పదవీకాలం
1. అయ్యదేవర కాళేశ్వరరావు	నవంబరు 1956 నుంచి మార్చి 1962
2. బి.వి. సుబ్బారెడ్డి	మార్చి 1962 నుంచి జూలై 1970
3. బి.వి. సుబ్బారెడ్డి	డిసెంబర్ 1970 నుండి సెప్టెంబర్ 1971
4. కె. వి. వేమారెడ్డి	నవంబర్ 1971 నుంచి మార్చి 1972
5. పీడతల రంగారెడ్డి	మార్చి 1972 నుంచి సెప్టెంబర్ 1974
6. ఆర్. దశరధరామిరెడ్డి	జనవరి 1975 నుంచి మార్చి 1978
7. దివి కొండయ్య చౌదరి	మార్చి 1978 నుంచి 1981
8. కోన ప్రభాకరరావు	
9. ఎ. ఈశ్వర రెడ్డి	
10. తంగి సత్యనారాయణ	
11. యస్. వెంకటరత్నం	
12. జి. నారాయణరావు	
13. ఎ. రామచంద్రారెడ్డి	
14. డి. శ్రీపాదరావు.	

BRAOU

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్లు

పేర్లు	పదవీకాలం
1. కొండా లక్ష్మణ్ బాపూజీ	నవంబర్ 1956 నుంచి జనవరి 1960
2. శ్రీమతి టి.యస్. సదాలక్ష్మి	జనవరి 1960 నుంచి మార్చి 1962
3. వి.కె. నాయక్	మార్చి 1962 నుంచి మార్చి 1972
4. సి. జగన్నాధరావు	మార్చి 1972 నుంచి మార్చి 1974
5. రహమత్ ఆలీ	మార్చి 1974 నుంచి మార్చి 1978
6. కె. ప్రభాకరరెడ్డి	
7. ఎ. భీమారెడ్డి	
8. ఎ.వి. సూర్యనారాయణరాజు.	

శాసన సభను నియంత్రించడానికి రెండవసభ అవసరమని భావించారు. 1919 మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల ద్వారా భారత ప్రభుత్వ చట్టం కేంద్రంలో మొదటిసారి రెండు సభల సాంప్రదాయాన్ని స్వీకరించి వాటి ఏర్పాటుకు అంగీకరించింది. ఏదైనా ఒక రాష్ట్ర శాసనసభ మెజారిటీ సభ్యుల ఆమోదంతో రాష్ట్రంలో రెండో సభను ఏర్పాటు చేయాలనిగాని, రద్దు చేయాలనిగానీ తీర్మానిస్తే పార్లమెంట్ ఆ విధంగా చట్టం చేయడానికి భారత రాజ్యాంగం 169 వ నిబంధన అధికారం ఇచ్చింది. ఆ ప్రకారం రాష్ట్ర శాసనసభ రెండో సభను ఏర్పాటు చేయాలని తీర్మానించగా, అప్పటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జూలై 7, 1958 లో జూబ్లీహాలులో శాసన పరిషత్తుకు లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేసి శాసన మండలిని జూన్ 1, 1985 న రద్దు చేసింది. తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి (1989లో) శాసన పరిషత్తును పునరుద్ధరించాలని ప్రయత్నించి, చివరకు తీర్మానించినది కూడా గానీ ఇంతవరకు కేంద్రప్రభుత్వం ఆ తీర్మానంపై సరైన చర్య తీసుకోలేదు.

BRAOU

భారత రాజ్యాంగం 171 నిబంధన ప్రకారం శాసన పరిషత్తులో 40 మందికి తక్కువ కాకుండా శాసనసభ సంఖ్యలో $\frac{1}{3}$ వంతు సభ్యులుండాలి. అంటే 90 మంది సభ్యులుండాలి. అందులో ప్రాథమిక విద్యాసంస్థల ఉపాధ్యాయుల నుండి, $\frac{1}{3}$ ప్రాథమిక విద్యాసంస్థల ఉపాధ్యాయుల నుండి, $\frac{1}{3}$ వంతు రాష్ట్ర శాసన సభలనుండి ఎన్నుకోబడినవారు, $\frac{1}{12}$ వంతు రాష్ట్ర గవర్నర్‌చే నామినేటెడ్ చేయబడినవారు (అంటే కళలు) సారస్వతం, సైన్స్, కోఆపరేటివ్ ఉద్యమం, సోషల్ సర్వీస్ మొదలగు వాటిలో ప్రావీణ్యం కలవారు) సభ్యులుగా ఉంటారు. కౌన్సిల్ సభ్యుని పదవీకాలం ఆరు సంవత్సరాలు. ప్రతి రెండు సంవత్సరాలకు శాసన పరిషత్తు సంఖ్యలో $\frac{1}{3}$ వంతు మంది సభ్యులు పదవీ విరమణ చేస్తుంటారు. క్రొత్త సభ్యులు ఎన్నిక అవుతుంటారు. అందువల్లనే, శాసన పరిషత్తును శాశ్వతమైన సభగా పరిగణిస్తారు. శాసన పరిషత్తు సభ్యులకు కావలసిన అర్హతలు 1) భారతీయ పౌరులై ఉండాలి. 2) 30 సంవత్సరాల వయస్సు కల్గిఉండాలి. 3) ఏ ప్రభుత్వ సంస్థలోనూ ఆదాయం కల్గిన వారై ఉండకూడదు. 4) పార్లమెంటు నిర్ణయించిన అర్హతలను కల్గి ఉండాలి.

గవర్నర్ 171 వ నిబంధన ప్రకారంగా నామినేట్ చేసే శాసన సభ్యులలో రాజగోపాలచారి నామినేషన్‌పై రామమూర్తి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌పై రిట్ పిటిషన్ పెట్టగా, కోర్టు ఆ రిట్

చెల్లదని తీర్పునిచ్చింది. పిటీషనర్‌కు ఏవిధమైన వ్యక్తిగత హక్కు ఈ నామినేషన్ రిట్ పై లేదని ఖచ్చితంగా చెప్పింది. గవర్నర్ నామినేషన్ విషయంలో కొంతమంది హైకోర్టుకు వెళ్ళిన ఉదాహరణలు - ముఖర్జీ (కలకత్తా హైకోర్టు) హరీషరణ్ Vs చంద్రబన్ (అలహాబాద్ కోర్టు) మొదలైన కేసులు కన్పిస్తాయి. ఈ నామినేషన్ విషయంలో కోర్టులు తెలియజేసేదేమిటంటే, గవర్నర్ నామినేషన్ విషయంలో ఎవ్వరూ ఏవిధమైన కోర్టులకు వెళ్ళడానికి ఆస్కారం లేదు. గవర్నర్ సాధారణంగా నామినేటెడ్ సభ్యుల విషయంలో మంత్రివర్గంతో సంప్రదించడం జరుగుతుంది.

6.5.3. శాసన పరిషత్ - విధులు

ఆర్థిక బిల్లుల వ్యవహారం తప్ప శాసన అసెంబ్లీ అధికారాలు విధులే పరిషత్‌కు ఉంటాయి. సాధారణ బిల్లుల విషయమై మూడునెలల కాలంపాటు ఆలస్యం చేసే అధికారం ఉంటుంది. ఆర్థిక బిల్లును అసెంబ్లీ నుండి పరిషత్‌కు పంపినప్పుడు 198 వ నిబంధన ప్రకారం 14 రోజులలో వాటిని ఆమోదించవచ్చు లేదా ఏమైనా సిఫారసు చేయవచ్చు. రాష్ట్ర శాసనవర్గంలోని రెండు సభల మధ్య బిల్లులపై బిన్నభిప్రాయం ఏర్పడినప్పుడు కేంద్రంలో వలే రెండు సభల సంయుక్త సమావేశాలకు రాజ్యాంగం అవకాశం కల్పించలేదు. కాబట్టి లెజిస్లేటివ్ కౌన్సిల్ శాసనాల ఆమోదం విషయంలో లెజిస్లేటివ్ అసెంబ్లీకి లోబడి పనిచేస్తుంది.

శాసన పరిషత్తు సమావేశాలు గవర్నర్ అనుమతితో జరుగుతాయి. పరిషత్తు కార్యక్రమాలను నడపడానికి సభ్యుల నుండి ఒక ఛైర్మన్‌ను, ఒక డిప్యూటీ ఛైర్మన్‌ను ఎన్నుకుంటాయి. సమావేశాలు ప్రశ్నోత్తరాలు గంటతో ప్రారంభమవుతాయి. కౌన్సిల్ సభ్యులు రెండు రకాల ప్రశ్నలు వేసి, మంత్రివర్గం నుండి సమాచారం పొందుతూ ఉంటారు. ప్రశ్నలు నక్షత్రం గుర్తు కలవి నక్షత్రం గుర్తులేనివి అని రెండు రకాలు. నక్షత్రం గుర్తు కల ప్రశ్నలను మంత్రులు సభలోనే సమాధానాలు ఇస్తారు. నక్షత్రం గుర్తు లేని ప్రశ్నలకు మంత్రులు రాత పూర్వకమైన సమాధానాలను కౌన్సిల్‌కు సమర్పిస్తారు. ప్రశ్నలకు, నక్షత్రం గుర్తులను పరిషత్ ఛైర్మన్ నిర్ణయిస్తారు. సభ్యులు 'అర్ధగంట చర్చ'లో వాయిదా తీర్మానాలను, సావధాన తీర్మానాలను నోటీసు ద్వారా ప్రవేశపెట్టడానికి వీలున్నది. పరిషత్ కార్యక్రమాలను పరిశీలిస్తే ఈ విధమైన తీర్మానాలను పరిషత్ ప్రతిపాదించినా అధ్యక్షుడైన ఛైర్మన్ వాటిలో వేటికి అనుమతించలేదని తెలుస్తుంది. సావధాన తీర్మానాలకు నోటీసు ఇవ్వడం ఎక్కువగా జరిగింది. 15 సం.ల కాలంలో శాసనసభ చర్చించిన 257 బిల్లులలో కేవలం 11 మాత్రమే శాసన పరిషత్‌లో మొదటిసారిగా ప్రవేశపెట్టబడ్డాయి. ఆ పదకొండింటిలో 9 బిల్లులు వివిధ శాసనాల సవరణలకు సంబంధించినవి. మిగిలిన 2 బిల్లులు కొత్తగా రూపొందించిన బిల్లులు. ఆ 11 బిల్లుల్లో 6 విద్యకు సంబంధించినవి. 15 సం.ల కాలంలో శాసన సభనుండి శాసన పరిషత్‌కు చర్చకు వచ్చిన బిల్లును ఆమోదించకుండ త్రిప్పి పంపిన సందర్భాలు లేవు.

శాసన పరిషత్తు ప్రారంభం నుండి పరిశీలిస్తే కొందరు పరిషత్ సభ్యులు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహించడాన్ని గమనిస్తాం. 1958 నుండి 1967 వరకు మధ్యలో ఒకటి రెండు సంవత్సరాలు తప్ప రాష్ట్రమంత్రి వర్గంలో విధానపరిషత్ సభ్యుల సంఖ్య పెరుగుతూ వచ్చింది. 1969 నుండి మంత్రివర్గంలో పరిషత్ సభ్యుల సంఖ్య పెరిగింది.

శాసన పరిషత్ పని తీరు తెన్నులమీద కొంత విమర్శ ఉంది. కార్యక్రమాలలో హాజరైన సభ్యుల సంఖ్య ఏనాడు 50 మందికి దాటలేదు. హాజరైన సభ్యులలో ప్రశ్నోత్తరాలు గంట సమయం ముగియగానే సాధారణంగా సభనుండి బయటకు వెళ్ళిపోయేవారు శాసనసభ నుండి ఎన్నికైన సభ్యుల

BRAOU

కంటే ఇతర సభ్యులే సమావేశాలలో ఎక్కువ శ్రద్ధ కనబర్చేవారు. గవర్నరు నామినేట్ చేసిన సభ్యులు అంత శ్రద్ధగా కార్యక్రమాలలో పాల్గొనడం జరగలేదు. ప్రతిపక్షాలకు చెందిన సభ్యులే ఎక్కువగా కార్యక్రమాలలో పాల్గొనేవారు. ప్రభుత్వం కూడా ఈ పరిషత్ పై అంతగా శ్రద్ధ తీసుకోవడం లేదని సభ్యుల విమర్శలున్నాయి. పరిషత్ మొత్తం సభ్యులలో శాసనసభ నుండి ఎన్నుకోబడేవారి సంఖ్య ఎక్కువగా ఉండడం వలన పరిషత్‌లో శాసనసభ ప్రమేయం ఎక్కువగా ఉంటుంది. వృత్తుల రీత్యా చూస్తే సభ్యత్వం గ్రాడ్యుయేట్లకు, ఉపాధ్యాయులకే పరిమితమై పోయింది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుంటే పరిషత్‌ల ప్రభుత్వం శ్రద్ధ చూపించవలసిన ఆవశ్యకత ఎంతైనా చెప్పాల్సి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చైర్మన్లు

పేర్లు	పదవీకాలం
1. మాడపాటి హనుమంతరావు	7-7-1958 నుండి 20-7-1964
2. గొట్టిపాటి బ్రహ్మయ్య	25-7-1964 నుండి 30-6-1968
3. పిడతల రంగారెడ్డి	15-7-1968 నుండి 13-3-1972
4. తోట రామస్వామి	25-3-1972 నుండి 30-6-1974
5. నివర్తి వెంకటసుబ్బయ్య	2-7-1974 నుండి 28-3-1978
6. సయ్యద్ ముఖసిర్ షా	23-2-1981 నుండి 31-5-1985

BRAOU

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు డిప్యూటీ చైర్మన్లు

పేర్లు	పదవీకాలం
1. డి. సుబ్బారావు	8-7-1958 నుండి 30-6-1964
2. యమ్. ఆనందం	17-7-1964 నుండి 3-3-1969
3. ఎర్రం సత్యనారాయణ	11-9-1969 నుండి 30-6-1970
4. సయ్యద్ ముఖ్‌సిర్‌షా	17-12-1970
5. సాంచ జన్మం	
6. ఎ. చక్రపాణి	

6.5.4. శాసనసభ కార్యక్రమాలు - నిర్వహణ పద్ధతులు

శాసనసభల నియమనిబంధనల ప్రకారం శాసనసభ కార్యక్రమాలను నిర్వహించడానికి కొన్ని నిర్వహణ నిబంధనలను రూపొందించారు.

1. సభ్యులకు సమస్య: శాసనసభ కార్యదర్శి గవర్నర్ నిర్ణయించిన తేదీ, సమయం, స్థలం వేర్కొంటూ ప్రతి సభ్యునికి నోటీసు జారీ చెయ్యాలి.

2. శాసనసభ సమావేశాలు: శాసనసభ కార్యక్రమం ప్రకారం స్పీకర్ నిర్ణయించిన కాలవ్యవధిలో శాసనసభ సమావేశాలు జరుగుతాయి.

3. కోరం: శాసనసభ సమావేశాలు జరగడానికి కోరం అవసరం. సభ సభ్యుల సంఖ్యలో పదింటు ఒక వంతుమంది కనీసం హాజరైతే కోరం పూర్తయినట్లు పరిగణిస్తారు.

4. కోరం లేక సభ వాయిదా: శాసనసభలో కోరం లేకపోతే కోరం గంట మోగించాలి. ఆ మోగించిన 15 నిమిషాలలోగా సభ్యులు హాజరు కావాలి. ఆవిధంగా హాజరయ్యి కోరం సరిపోతే కార్యక్రమాన్ని చేపట్టవచ్చు. కోరం పూర్తి కాకపోతే సభాపతి సమావేశాన్ని మరునటి రోజుకు వాయిదా వేయవచ్చు లేక అదేరోజున ఇంకొక సమయానికి వాయిదా వేయవచ్చు.

శాసనసభ వాయిదా: సభాపతికి శాసనసభను వాయిదా వేసే అధికారం ఉంటుంది. సభను నిరవధికంగా వాయిదా వెయ్యడమా లేక మరొక రోజుకు వాయిదా వెయ్యడమా? లేక అదే రోజుకు మరొక సమయానికి వాయిదా వెయ్యడమా? అనేది సభాపతి నిర్ణయిస్తాడు.

శాసన సభ కార్యక్రమ నిర్ణయం: శాసనసభా కార్యక్రమాలను రెండు విధాలుగా విభజించవచ్చు. 1) సభ్యుల ప్రైవేటు కార్యక్రమాలు 2) ప్రభుత్వ కార్యక్రమాలు. తిరిగి ప్రభుత్వ కార్యక్రమాలను రెండు విధాలుగా విభజించవచ్చు. 1. ప్రభుత్వం చొరవతో జరిపే కార్యక్రమాలు. 2. ప్రభుత్వ కార్యక్రమాలపై సభ్యులు ప్రయివేటుగా ప్రతిపాదించే కార్యక్రమాలు.

BRAOU

(i) సభ్యుల ప్రైవేటు కార్యక్రమాలు

సభ్యుల ప్రైవేటు కార్యక్రమాల కాలవ్యవధి ఈ విధంగా ఉంటుంది. 1) ఒక బడ్జెట్ సమావేశం మినహాయించి మిగతా కాలంలో ప్రతి శుక్రవారాన్ని సభ్యుల ప్రైవేటు కార్యక్రమాలకు కేటాయిస్తారు. 2) సభ్యుల ప్రైవేటు కార్యక్రమాన్ని (ఎ) బిల్లు ప్రతిపాదనకు అనుమతి ఇచ్చే తీర్మానాన్ని ముందు ప్రతిపాదించినదిగా ఉండాలి. (బి) గవర్నర్ పరిశీలన అనంతరం ఆయన సందేహాలతోపాటు వచ్చే బిల్లుల ప్రతిపాదన. 3) శాసనసభ ఆమోదించిన శాసనమండలిచే సవరించబడిన బిల్లుల ప్రతిపాదన కర్గిఉండాలి. 4) శాసన మండలి ముందుగా ఆమోదించి, తర్వాత శాసనసభ ఆమోదానికి వచ్చే బిల్లుల ప్రతిపాదన 5) బిల్లుల పరిశీలనకు అంగీకరిస్తూ తీర్మానాలు ఆమోదించి ఉన్న బిల్లుల ప్రతిపాదన 6) జాయింట్ కమిటీ లేక సెలక్టు కమిటీ రిపోర్టులతో బాటు బిల్లుల ప్రతపాదన 7) ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం పంపి తిరిగి వచ్చిన బిల్లుల ప్రతిపాదన 8) ప్రతిపాదింపబడి ఏ విధంగానూ తీర్మానాలు చేయ్యకుండా మిగిలి ఉన్న బిల్లులు. ఈ బిల్లులన్నింటికిని కాలవ్యవధిని నిర్ణయిస్తారు.

సభ్యుల ప్రైవేటు కార్యక్రమాలలోని బిల్లులను, ఇతర తీర్మానాలను ఏవిధంగా చర్చకు తీసుకోవాలో దేనికి ముందుగా ప్రాధాన్యం ఇవ్వాలో స్పీకర్ ఓటింగ్ ద్వారా నిర్ణయిస్తారు.

ప్రభుత్వ కార్య క్రమాలు

ప్రభుత్వ కార్యక్రమాలు స్పీకర్ అనుమతితో, స్పీకర్ నిర్ణయించిన కాలవ్యవధిలో జరుగుతాయి. ఈ కార్యక్రమాన్ని అధికారిక సభ్యులు నడిపిస్తారు. స్పీకర్ సమాలోచనల ప్రకారం ప్రతిరోజు

కార్యక్రమాలు శాసనసభ ప్రాధాన్యతా ప్రాతిపదిక మీద తీసుకొనబడుతాయి. ప్రమాణ స్వీకారాలు, మరణించిన సభ్యులకు సంతాప ప్రకటనలు, ప్రశ్నోత్తరాలు, వాయిదా తీర్మానాలు, సభ్యుల ప్రత్యేక పాక్కులు, గవర్నర్ నుంచి వచ్చే సందేశాలు, సావధాన తీర్మానాలు మొదలైన అంశాలు శాసనసభా కార్యక్రమాల జాబితాలో ప్రాధాన్యం సంతరించుకుంటాయి.

సభా కార్యక్రమాలను స్పీకర్ నడిపిస్తారు. ఆయన ఆదేశాలకు లోబడి సాధారణంగా ఉదయం 8.30 నిముషములనుండి 1-30 వరకు సమావేశం జరుగుతుంది. సభ ఏకగ్రీవంగా వేరే విధంగా తీర్మానిస్తే తప్ప, మొదటి గంట ప్రశ్నలు సమాధానాలను కేటాయిస్తారు. సమావేశం జరగాలంటే మొత్తం సభాసభ్యులలో కనీసం $\frac{1}{10}$ వ వంతు సభ్యులుండాలి. అంటే కనీసంగా అధ్యక్షునితో సహా 29 మంది ఉండాలి. కోరం ఉంటేనే స్పీకర్ తన అధ్యక్షునితో సహా 29 మంది ఉండాలి. కోరం ఉంటేనే స్పీకర్ తన ఆసనంలో కూర్చుని కార్యక్రమాలు నడిపిస్తారు. కోరం లేకుంటే కోరం గంట మోగిస్తారు. లేకుంటే సమావేశాన్ని మరొక రోజుకు వాయిదా వేయవచ్చు లేక అదేరోజున ఇంకొక సమయానికి వాయిదా వేయవచ్చు.

బిల్లులను ఆమోదించడం:

శాసనాలను రూపొందించడం శాసన సభల ప్రధమ విధి. విధానాలను రూపొందించి బిల్లులను తయారు చేయడమే ఒక సుదీర్ఘ కార్యక్రమం. దీన్ని కార్య నిర్వాహక వర్గం చేపడుతుంది. చట్టాన్ని రూపొందించాలని ప్రతిపాదన చేసిన తర్వాత కార్యనిర్వాహక వర్గం, న్యాయ శాఖను సంప్రదించి రాజ్యాంగ పరంగా ఏ విధమైన అడ్డంకులు లేకుండా చూసుకుంటుంది. ఆ తర్వాత ఆ ప్రతిపాదనకు తుదిరూపం ఇచ్చి మంత్రివర్గం ముందుంచి ఆమోదం పొందుతుంది. ఆమోదాన్ని పొందిన తర్వాత ఆ ప్రతిపాదనకు న్యాయమంత్రిత్వ శాఖకు పంపుతారు. ఆ శాఖ దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి చివరకు బిల్లుగా ఉపయోగించడానికి అనుమతి నిస్తుంది. ఆ విధంగా కార్యనిర్వాహక వర్గంచే బిల్లు ముసాయిదా తయారై సంబంధిత మంత్రి సంతకం సంతరించుకున్నాక అవసరమైతే దానికి గవర్నర్ సిఫారసు జతపరచి శాసనసభలో ప్రవేశపెడతారు.

BRAOU

శాసనసభ శాసనాలను ఈ క్రింద వివరించిన అంచెలలో రూపొందిస్తుంది. 1) బిల్లులను విధాన సభలో ప్రతిపాదించడం 2) విధాన మండలిలో బిల్లుల ప్రతిపాదన 3) ఆమోదించిన బిల్లును ధ్రువీకరించడం - గవర్నర్ సమ్మతి పొందడం 4) గవర్నర్ బిల్లులను పునఃపరిశీలనకై శాసనసభకు తిప్పిపంపడం . వీటిని గూర్చి తెలుసుకుందాం.

I. బిల్లును విధానసభలో ప్రతిపాదించడం:

ఈ విధానంలో వివిధ దశలున్నాయి. 1) బిల్లులను సభలో ప్రవేశపెట్టడం 2) బిల్లులను ప్రవేశపెట్టిన తర్వాత చేసే తీర్మానాలు చర్చలు 3) సెలక్ట్ కమిటీ 4) బిల్లు ప్రకరణాలను సవరించడం 5) బిల్లును ఆమోదించడం 6) మండలికి పంపడం - చర్చ

II. బిల్లును సభలో ప్రవేశపెట్టడం:

ఏ సభ్యుడైనా అసెంబ్లీలో బిల్లును ప్రవేశ పెట్టడానికి అనుమతి కోరడం వీడు రోజులు ముందుగానే ఆ బిల్లు పూర్వాపరాలను, ఉద్దేశాలను వివరిస్తూ ఒక నోటీసును సెక్రటేరియట్‌కు పంపించాలి. మంత్రి ఆ విధమైన నోటీసును జారీ చేస్తే దానిని ప్రభుత్వ బిల్లు అనీ, సభ్యుడు జారీ చేస్తే దాన్ని ప్రైవేటు బిల్లు అనీ అంటారు. ప్రత్యేకంగా ప్రైవేటు బిల్లుల కొరకు శుక్రవారాన్ని ఉపయోగిస్తారు. సభ్యుడు బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతి కోరే క్షణంలో ఆ సభ్యుడు బిల్లుకు సంబంధించిన

నోటీసును, బిల్లు నకలును కూడా జతపరచాలి. ప్రవేశ పెట్టడానికి సంబంధించిన నోటీసులను ఆమోదించడానికి లేదా నిరాకరించడానికి స్పీకర్‌కు అధికారం ఉంటుంది. గవర్నర్ లేక రాష్ట్రపతి ఆమోదం పొంది ఉండినట్లయితే ఆమోద ప్రత్నాన్ని నోటీసుకు జత చెయ్యాలి. బిల్లు అనుమతి కోరే నోటీసు కాలం 10 రోజులు తీర్మానం ప్రతిపాదనకు గవర్నర్ ఆమోదం ఇచ్చింది లేనిదీ ఆయా శాఖల మంత్రులు కార్యదర్శి ద్వారా సభకు తెలియజెయ్యాలి. డబ్బుకు సంబంధించిన ప్రతి బిల్లుకు ఆర్థిక పరమైన అంచనాలను జపరచాలి. బిల్లు చట్టం అయ్యేట్లయితే ప్రభుత్వం భరించాల్సి రాగల ఖర్చుల అంచనాను దానిలో పేర్కొనాలి. ఏ సభ్యుడైనా బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించాలను కుంటే దానికి సంబంధించిన నోటీసును సభాకార్యదర్శికి ముందుగా పంపాలి. సభ ప్రారంభమైన తర్వాత స్పీకర్ ఆ సభ్యుడిని బిల్లును వ్యతిరేకించడానికి గల కారణాలు చెప్పాల్సిందిగా కోరతాడు. అవసరమైతే ఆయన అభిప్రాయాలపైన చర్చకు అనుమతినిస్తాడు. బిల్లు ప్రతిపాదనకు ఆమోదం లభించగానే ఆ బిల్లు లక్ష్యాలు, కారణాలతో సహా ఆ బిల్లు గెజిట్‌లో ముద్రిస్తారు.

(2). బిల్లును సభలో ప్రవేశపెట్టిన తర్వాత చేసే తీర్మానాలు, చర్చలు:

బిల్లును సభలో ప్రవేశపెట్టిన తర్వాత దాన్ని ప్రతిపాదించిన సభ్యుడు ఈ క్రింది చర్చలలో ఒక దానిని ప్రతిపాదిస్తాడు. 1. బిల్లును పరిశీలనకు తీసికోవడం 2. బిల్లును సభసెలక్ట్ కమిటీ సమర్పించడం 3. రెండోసభ అనుమతితో ఉభయసభల సంయుక్త కమిటీ పరిశీలనలు పంపడం. 4. ప్రజా ప్రతినిధుల అభిప్రాయాన్ని సేకరించడానికి ప్రసారం చేయడం. వై తీర్మానాలలో ఏదోఒకటి జరిగిన తర్వాత సభ బిల్లులోని అంశాలను చర్చకు తీసుకుంటుంది.

బిల్లుపై సభ్యుల అభిప్రాయాన్ని సేకరించడానికి సర్క్యులేట్ చేయడం పూర్తయిన తర్వాత సభ్యుడు స్పీకర్‌ను ఆ బిల్లును సెలక్ట్ కమిటీకిగాని ఉభయసభల సంయుక్త కమిటీగాని సమర్పించాలని ప్రతిపాదన చేస్తాడు. స్పీకర్ అనుమతిస్తే ఆ బిల్లును సెలెక్ట్ కమిటీకి గాని ఉభయ సభల సంయుక్త కమిటీకి గాని సమర్పించడం జరుగుతుంది.

BRAOU

3. సెలక్ట కమిటీ లేదా ఉభయ సభల సంయుక్త కమిటీ చేసే తీర్మానాలు, చర్చలు:

బిల్లుపై సెలక్ట్ కమిటీ లేదా ఉభయ సభల సంయుక్త కమిటీ సమర్పించిన నివేదికను సభకు సమర్పించిన తర్వాత బిల్లును ప్రతిపాదించిన సభ్యుడు ఈ క్రింది ప్రతిపాదనలలో ఏదొక దాన్ని ప్రతి పాదించవచ్చు. 1. సెలక్ట్ కమిటీ లేదా ఉభయ సభల సంయుక్త కమిటీ నివేదికను ప్రతిపాదించడం 2) బిల్లును మరోక్రొత్త కమిటీకి పంపడం 3) బిల్లుపై సభలో చర్చ పూర్తిగా సెలక్ట కమిటీ లేదా సంయుక్త కమిటీ నివేదిక ఆధారంగా జరుగుతుంది.

4. బిల్లును పూర్తిగా లేదా క్లాజులను సవరించడం, బిల్లును ప్రకరణాల వారిగా పరిశీలించడం:

ఏ సభ్యుడైనా సభలో బిల్లుపై సవరణలను ప్రతిపాదించవచ్చు. స్పీకర్ వాటిని అనుమతించాలి. బిల్లుల ప్రకారణాలలో ప్రతిపాదనకు వాటిని అనుమతించాలి. బిల్లుల ప్రకారణాలలో ప్రతిపాదనకు అనుమతి ఇవ్వడానికిగాని, నిరాకరించడానికి గాని స్పీకర్‌కు అధికారం ఉంటుంది. బిల్లుపై ఏఏ అంశాలపై సవరణలు చేసే అధికారం స్పీకర్‌కు కలదు. అంతే కాకుండా బిల్లులోని ఏ ప్రకరణం మీద సయినా పరిశీలనకు ఆయన వాయిదా వేయవచ్చు. అవసరం అనుకుంటే ఒక్కొక్క ప్రకరణంమీద ఓటింగ్ కూడా జరపవచ్చు.

5. బిల్లును ఆమోదించడం:

బిల్లును నడిపించే కార్యక్రమం పూర్తయిన తర్వాత బిల్లును ప్రతిపాదించిన సభ్యుడు ఆ బిల్లుకు ఆమోదం తెలియజెయ్యాల్సిందిగా కోరుతారు. స్పీకర్ ఓటింగ్ జరుపుతారు. మెజారిటీ సభ్యులు ఆమోదించిన తర్వాత, బిల్లులో ఏమైనా తప్పులుంటే సరిదిద్దే అధికారం స్పీకర్‌కు ఉంటుంది. చర్చ అనంతరం ఆమోదానికి ఉంచుతారు. ఆమోదం లభించగానే చిట్ట చివర స్పీకర్ సర్టిఫికెట్‌పై సంతకం చేస్తారు.

6. మండలికి పంపడం:

అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లును మండలికి పంపిస్తారు. అక్కడ ఆ బిల్లుపై చర్చ జరుగుతుంది. మెజారిటీ సభ్యులు ఆ బిల్లుపై అంగీకారం తెలియజేస్తే గవర్నరుకు పంపుతారు. మండలి సభ్యులు ఆ బిల్లుపై అంగీకారం తెలియజేస్తారు. కొన్ని సందర్భాలలో సవరణలు కోరుతారు. సభ్యులు అంగీకారాన్ని 3 నెలలలోగా తెలియజెయ్యాలి.

2. విధాన మండలిలో బిల్లుల ప్రతిపాదన:

మండలికి పంపబడిన బిల్లుపై చర్చలు జరుగుతాయి. మెజారిటీ సభ్యులు ఆ బిల్లుపై తమ అంగీకారాన్ని తెలియజేస్తేనే గవర్నర్‌కు పంపడం జరుగుతుంది. సభ్యుల అంగీకారాన్ని మూడు నెలలోగా తెలియజెయ్యాలి. ఆకాలంలో వారి నమ్మతిని తెలియజెయ్యకపోతే బిల్లును నేరుగా గవర్నర్‌కు పంపుతారు. మండలి సభ్యులు బిల్లులోకొన్ని సవరణలు కోరుతూ అసెంబ్లీకి త్రిప్పి పంపవచ్చు. అసెంబ్లీ పూర్తి చేసిన సవరణతో తిరిగి కౌన్సిల్‌కు పంపుతుంది. కౌన్సిల్‌లో మరల మెజారిటీ సభ్యులు ఆమోదించిన షక్షంలో బిల్లును గవర్నర్‌కు పంపుతారు.

అసెంబ్లీలో బిల్లు ఆమోదించబడి, కౌన్సిల్‌లో తిరస్కరించితే లేదా మూడు నెలల లోపున కౌన్సిల్ బిల్లును ఆమోదించకపోతే కౌన్సిల్ బిల్లును ఆమోదించి, దాన్ని అసెంబ్లీ నమ్మతి కోసం పంపితే ఆ బిల్లును తిరిగి అసెంబ్లీలో ఆమోదం పొంది కౌన్సిల్‌కు వెళుతుంది. కౌన్సిల్ మళ్ళీ బిల్లును నెలరోజులలో ఆమోదించని షక్షంలో, బిల్లు ఆమోదించబడి నట్లుగానే పరిగణించబడు తుంది. ద్రవ్యబిల్లయితే 14 రోజులలో కౌన్సిల్ ఆమోదించి పంపాలి. ఆ విధంగా పంపకపోతే, ఆమోదించబడినట్లే లెక్క.

3. ఆమోదించబడిన బిల్లులను ధృవీకరించడం, గవర్నర్ నమ్మతి పొందడం:

బిల్లు రెండు సభల నమ్మతి పొందిన తర్వాత గవర్నర్ ఆమోదానికి పంపబడుతుంది. గవర్నర్ ఆమోదిస్తేనే ఆ బిల్లు చట్టమవుతుంది. గవర్నర్‌కు సాధారణ బిల్లును నమ్మతించడానికి లేదా వెనుకకు పంపడానికి లేదా నమ్మతి తిరస్కరించడానికి అధికారం కలదు. ద్రవ్య బిల్లుపైన పునఃపరిశీలనకు పంపించడం జరగదు. ద్రవ్య బిల్లులపై నమ్మతి లేదా అనమ్మతి తెలియజేయవచ్చు.

4. గవర్నర్ బిల్లును పునఃపరిశీలనకై శాసనసభకు త్రిప్పి పంపడం:

ఆమోదం పొందిన బిల్లును గవర్నరుకు పంపుతారు. గవర్నర్‌కు ఆ బిల్లును ఆమోదించడానికి గానీ వెనక్కి పంపడానికి గానీ లేదా నమ్మతి నిరాకరించడానికి గానీ అధికారం ఉంటుంది. ఆమోద యోగ్యంగా లేనప్పుడు గవర్నర్ ఆ బిల్లును శాసన సభను పునఃపరిశీలనకు త్రిప్పి పంపుతారు. శాసనసభలో పునఃపరిశీలన తర్వాత తిరిగి దాన్ని గవర్నరుకు సమర్పిస్తారు. క్షుణ్ణంగా పరిశీలించి

BRAOU

పునఃపరిశీలన ఆమోదయోగ్యంగా ఉంటే ఆ బిల్లుపై ఆయన తిరిగి సంతకం చేస్తారు. అప్పుడు ఆ బిల్లు శాసన మవుతుంది.

6.5.5. శాసనసభల విధులు

1. రాజ్యాంగ చట్టం 194(1) సబంధన ప్రకారం రాష్ట్ర శాసన సభలలో సభ్యులకు మాట్లాడే హక్కు ఉంది. 194 (2) ప్రకారం సభ్యుడు కోర్టునుండి దేనికైనను (immunise) అవుతాడు. సభ్యుడు సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల కేసులలో ఏ విధంగా మాట్లాడేహక్కు లేదు.

2. 208 నిబంధన ప్రకారం శాసనసభ రూల్సు తయారవుతాయి. ఇక ఆ పద్ధతి ద్వారా వ్యవహారాలు నడుస్తాయి.

3. ప్రతి శాసన సభకు అంతర్గత స్వయంప్రతిపత్తి గలదు.

4. 194(3) వ నిబంధన ప్రకారం శాసనసభకు శాసనాలను తయారు చేయడంలో అధికారాలు, హోమీలు మొదలగు వాటిని నిర్దేశపుగా నిర్వచించును. సభ్యులకు, కమిటీలకు కూడా శాసనాలను తయారుచేసే అధికారం ఇవ్వబడుతుంది.

5. సభ్యులపై సభ క్రమశిక్షణ చర్యను తీసుకుంటుంది.

6. చర్చలలో పాల్గొనడానికి సభ్యులకు అవకాశం ఇవ్వబడుతుంది. అధికారం కల్గించబడుతుంది. చర్చకై సభ్యుడు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చే అధికారం కల్గించబడుతుంది.

7. సభలో తయారుచేసిన నియమనిబంధనలను ప్రచురిస్తారు.

8. సభ్యులు సభలో ఏవిధమైన పరపాటు చేసినాసభ తగిన శిక్ష విధించ గలుగుతుంది.

9. సభ్యులడిగిన ప్రశ్నలకు, ఎంక్వైరీ చేసి, తగిన సమాచారాన్ని రాబడుతుంది.

10. తీర్మానాలను లేవనెత్తుతుంది. తీర్మానాలలో (validity) లోటుపాట్లను గూర్చి సభ లేవనెత్తును.

11. ఏ సభ్యుడైనా శాసనసభల అధికార దత్తత క్రింద రిపోర్టు, పేపరు, ఓట్లు, ప్రోసీడింగ్స్ పై పబ్లికేషన్ చేసినా ఆ సభ్యుని ఏ కోర్టులో శిక్షించరాదు.

12. సభ్యుడు సివిల్ ప్రోసీడింగ్స్‌పై సభ ప్రారంభానికి ముందుగాని, ఆ తర్వాతగాని, అరెస్ట్ కాకుండా చూస్తుంది. క్రిమినల్ విషయాలలో అరెస్ట్ అయితే స్పీకర్ ఆ విషయాన్ని సభముందుంచుతారు.

13. సభ్యుడు సభా మర్యాదలకు భంగం కలిగిస్తే పిలిచి దీనికి జవాబును కోరును. ఇష్టపూర్వకంగా ఆర్డరును ధిక్కరిస్తే ఆ సభ్యుణ్ణి సభ అదుపులోకి తీసుకొని తగిన విధంగా శిక్షిస్తుంది.

14. సభ్యుడు ఏదైనా నేరం చేస్తే శిక్ష విధించడానికి, సభామర్యాదలు ఉల్లంఘిస్తే సభనుండి బహిష్కరించడానికి సభకు అధికారాలున్నాయి.

15. శాసనసభ సమావేశాల విషయమై కోర్టులో సాక్ష్యాలు చెప్పకుండా చేయును.

16. సభ్యులను ప్రోసీడింగ్స్‌లో పాల్గొనుటకవకాశం కల్పిస్తుంది.

BRAOU

6.6 కమిటీల పద్ధతి

పార్లమెంటరీ ప్రభుత్వంలో కార్యనిర్వాహక శాఖపై నియంత్రణ చేయుటకు శాసనసభకు చిన్న చిన్న వ్యవస్థలు ఉంటాయి. ఆ వ్యవస్థలనే కమిటీలని అంటారు. కమిటీల ద్వారా వివిధ నిర్ణయాలు తీసుకోవడం ద్వారా శాసనసభలో పని ఒత్తిడి తగ్గించడమే వీటి ముఖ్యోద్దేశ్యం.

పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో కార్యనిర్వాహక శాఖ పార్లమెంటుకు బాధ్యత వహిస్తుంది. కార్యనిర్వాహక శాఖ చేసే విధులలో పార్లమెంట్ చేయడం నిర్ణయం జరుగుతుంది. అంగీకారం కూడా జరుగుతుంది. అమలు విధానంలో చూస్తే, పార్లమెంట్ కొనసాగే కాలంలో ఎక్కువగా ఒత్తిడి ఉండడం వలన సభా నిర్వహణ ఎక్కువగా నుండుట, పనితీరు మొదలగు విధానాల వలన కార్యక్రమాలను నిర్వహించుట కష్టతరమైనవని. అందుకే అవి మాములుగా చర్చలు జరుపుతూ ఉంటాయి. అందుకునే ప్రజా శాసన సంస్థలు కొన్ని గ్రూపులుగా విభజించి, కార్యక్రమాలను చేపట్టి విధి నిర్వహించవచ్చును. ఆ గ్రూపులే క్షుణ్ణంగా పరిశీలించి కార్యరూపాన్ని చేపడతారు. కమిటీలు భిన్నంగా ఉండుటవల్ల ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయాన్ని చేకూర్చడానికి వీలుగా ఉండును. ఆ విధమైన పద్ధతి అవలంభించుటవలన సరైన నిర్ణయాలను తీసుకొనవచ్చును. శాసన సంస్థలు రూపొందించిన విధానాలను కార్య నిర్వాహక శాఖ సక్రమంగా అమలు జరిపేది లేనిది శాసన సభల కమిటీలకు చూచే అవకాశం కల్గును. ఇండియాలోగల కమిటీలనుండి బ్రిటిష్ పార్లమెంట్ కమిటీలు ఉద్భవించినవి. ప్రజాస్వామ్య దేశాలలో పార్లమెంటరీ కమిటీలు ఉద్భవించినవి. ప్రజాస్వామ్యదేశాలలో పార్లమెంటరీ కమిటీలు రెండువిధాలు 1) బ్రిటిష్ పార్లమెంట్ పద్ధతి 2) అమెరికన్ కాంగ్రెస్ పద్ధతి. ఏ పద్ధతిని ఆ ప్రత్యేకతలున్నాయి. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో శాసనసభలు ఏదో ఒక విధానాన్ని కొన్ని మార్పులతో అమలు జేస్తున్నారు. ఇండియాలో ఈ కమిటీలు పద్ధతి గూర్చి ప్రత్యేకంగా రాజ్యాంగ చట్టంలో పొందుపరచబడలేదు గాని 194వ ప్రకరణం క్రింద పరోక్షంగా సభ్యులకు శాసన సభలలో గల ప్రివిలైజెస్ గూర్చి వివరించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కమిటీలను రెండు విధాలుగా విభజింపవచ్చు. 1. స్థాయి సంస్థలు 2) తాత్కాలిక కమిటీలు. పనిని బట్టి స్థాయి కమిటీలు 2. పరిశీలన కమిటీలు 3. సభా వ్యవహారాల కమిటీ 4. సభ్యుల సౌకర్యాల వ్యవహారాల కమిటీ 5. ఆర్థిక కమిటీ.

విచారణ కమిటీలు రెండు విధాలుగా విభజింపవచ్చు. 1) పిటిషన్ల కమిటీ 2) హక్కుల కమిటీ పరిశీలన కమిటీలో రెండు రకాలు ఉంటాయి. అవి. 1) హోమీల కమిటీ 2) ఆప్రధాన కమిటీ. సభావ్యవహారాల కమిటీల్ని రెండు రకాలుగా విభజించవచ్చు. 1) నిబంధనల కమిటీ 2) కార్యక్రమ సలహా కమిటీ.

సభ్యుల సౌకర్య వ్యవహారాల కమిటీల్ని మూడురకాలుగా విభజించవచ్చు. 1) సాధారణ వ్యవహారాల కమిటీ 2) సభా కమిటీ 3) లైబ్రరీ కమిటీ. ఆర్థిక కమిటీలు మూడు రకాలు. 1. అంచనాల కమిటీ 2) పబ్లిక్ అకౌంట్స్ కమిటీ. 3) ప్రభుత్వ సంస్థల వ్యవహారాల పరిశీలన కమిటీ.

తాత్కాలిక కమిటీలు ప్రత్యేక అంశాలపై పరిశీలన కోసం నియమింపబడతాయి. ఈ కమిటీల ద్వారా బిల్లులను సంబందించిన వ్యవహారాలను క్షుణ్ణంగా పరిశీలించి శాసనసభల పని భారాన్ని తగ్గిస్తారు. సెలక్ట్ కమిటీ, జాయింట్ సెలెక్ట్ కమిటీలు తాత్కాలిక కమిటీలకు ఉదాహరణ. సభకు ప్రయోజనాలు చేకూర్చే సలహాలు, సాంకేతిక పరమైన వివరాలను ఈ కమిటీలు అందిస్తాయి.

BRAOU

చారిత్రకంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ కమిటీలు 1956 నుండి ప్రారంభమయ్యాయి. మద్రాసు, హైద్రాబాద్ రాష్ట్రాల నుండి నేటి మన శాసనసభ కమిటీల పని పద్ధతులను స్వీకరించారు.

శాసనసభ కమిటీలను (ఉభయ కమిటీలను) తొమ్మిది వర్గాలుగా విభజించవచ్చు. 1. అంచనాల కమిటీ 2. పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ 3. ప్రభుత్వ సంస్థల వ్యవహారాల కమిటీ 4. అప్రధాన చట్టాల కమిటీ 5. షెడ్యూల్డ్ కులాల సంక్షేమ కమిటీ 6. షెడ్యూల్డ్ తరగుతుల సంక్షేమ కమిటీ 7. వెనుకబడిన తరగతుల సంక్షేమ కమిటీ 8. గ్రంధాలయ కమిటీ 9. సదుపాయాల కమిటీ.

విధాన సభలో కమిటీలు 1) సభా వ్యవహారాల కమిటీ 2) సంప్రదింపుల కమిటీ 2) నిబంధనల కమిటీ 3) ప్రభుత్వ వ్యవహారాల కమిటీ 4) హక్కుల కమిటీ 5) పిటిషన్ల కమిటీ

విధాన రూపంలో కమిటీలు 1) సభా వ్యవహారాల సంప్రదింపు కమిటీ 2) నిబంధనల కమిటీ 3) హక్కుల కమిటీ 4) పిటీషన్ల కమిటీ 5) ప్రభుత్వ వ్యవహారాల కమిటీ.

పైకమిటీల నిర్మాణం విధులను గూర్చి తెలుసుకుందాం.

1. సభావ్యవహారాల సంప్రదింపుల కమిటీ:

సభ ముందుకు వచ్చిన బిల్లులపై చర్చలకు సంబంధించిన కాలవ్యవధిని నిర్ణయించడం కమిటీ ముఖ్యోద్దేశం. సభలో చర్చించాల్సిన బిల్లుల పై వ్యవధికి సంబంధించి ఒక పట్టికను రూపొందించే అధికారం ఈ కమిటీకి ఉంటుంది.

ఈ సభా వ్యవహారాల కమిటీలో 11 మంది సభ్యులుంటారు. స్పీకర్ ఈ కమిటీకి అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. సభానాయకుడు తప్పని సరిగా ఇందులో ఉంటాడు. దీని పదవీకాలం ఒక సంవత్సరం.

BRAOU

2. నిబంధనల కమిటీ:

ఈ కమిటీలో స్పీకర్‌చే నియమింపబడిన 15 మంది సభ్యులుంటారు. ఈ కమిటీకి స్పీకర్ ఎక్స్ అఫీషియో ఛైర్మన్‌గా ఉంటాడు. దీని పదవీకాలం ఒక సంవత్సరం. సభాకార్యక్రమాల నిర్వహణ, పద్ధతులు వాటి తీరుతెన్నులను పరిశీలించి, సభా వ్యవహారాల సక్రమ నిర్వహణకు సభా నియమ నిబంధనలలో అవసరమైన మార్పులు, చేర్పులను ఈ కమిటీ సిఫార్సు చేస్తుంది. ఈ కమిటీ సిఫారసులను సభ పరిశీలిస్తుంది.

3. అప్రధాన చట్టాల కమిటీ:

ఈ కమిటీలో 12 మంది సభ్యులుంటారు. సభ ప్రారంభంలో స్పీకర్ ఈ కమిటీని నిర్ణయిస్తారు. దీనికి డిప్యూటీ స్పీకర్ అధ్యక్షునిగా ఉంటారు. కాలపరిమితి ఒక సంవత్సరం. కార్య నిర్వాహక శాఖలు రూపొందించిన నియమనిబంధనలు రాజ్యాంగానికి శాసన సంస్థల అధికారానికి లోబడి ఉన్నాయో, లేవా అని ఈ కమిటీ పరిశీలిస్తుంది. నియమనిబంధనలను పరిశీలించిన తర్వాత కమిటీ తన నివేదికను శాసన సభకు అందజేస్తుంది. శాసనసభ సంస్థలు రూపొందించే విధానానికి, దాని లక్ష్యాలకి ఇవి విరుద్ధంగా ఉన్నట్లయితే ఆ నిబంధనలు ఉప నిబంధనలను, నియమావళిని సవరించాల్సిందిగా సిఫారసు చేస్తుంది.

4. షెడ్యూల్డ్ కులాల, తెగల వెనుకబడిన తరగతుల కమిటీలు:

ఈ కమిటీలు ఒక్కొదానిలో 9 మంది సభ్యులుంటారు. ఈ కమిటీలు షెడ్యూలు కులాలు, తెగలు వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం నియమింపబడినవి. పదవీకాలం ఒక సంవత్సరం. రాజ్యాంగ 16,335 ప్రకరణాల క్రింద జారీ చేసినట్లు సర్వీసులలో ఉద్యోగాలలో ఈ కులాల, తెగల, వెనుకబడిన తరగతుల ప్రాతినిధ్యం సరిగా ఉన్నదీ లేనిదీ ఈ కమిటీలు పరిశీలిస్తాయి. వారికోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుచున్న తీరును పరిశీలిస్తాడు. రాజ్యాంగ రక్షణ వసతులు ఎక్కువగా లభ్యం అయ్యేట్లు చూస్తాయి.

5. గ్రంథాలయ కమిటీ:

స్పీకర్ అప్పడప్పుడు చేసిన వాటి విషయంలో ఈ కమిటీ నిర్ణయాలు సలహాలు ఇస్తుంది. లైబ్రరీని అభివృద్ధి చేసే విషయంలో సలహా ఇస్తుంది. లైబ్రరీ కల్పించే సేవల విషయంలో శాసన సభ్యులకు సాయం చేస్తుంది.

6. విశేషాధికారాల కమిటీ:

ఈ కమిటీలో 15 మంది సభ్యులుంటారు. సభ్యుల హక్కులు సభలో భంగపడినప్పుడు సభ్యులు ఆ విషయాన్ని సభాధ్యక్షుని దృష్టికి తెస్తారు. ఆ విషయాన్ని సభలో అప్పటి కప్పుడే నిర్ణయించడం కష్టం కనుక సభ్యుని హక్కును భంగం కలిగిందా లేదా అనే విషయాన్ని పరిశీలించి నిర్ధారించే నిమిత్తం హక్కుల కమిటీని ఏర్పరుస్తారు. సభ్యుల హక్కులకు భంగం కలిగిందని సభాధ్యక్షుడు భావించినప్పుడు లేదా ఆ విషయాన్ని పరిశీలించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అనుకొన్నప్పుడు సభ్యుడు తెచ్చిన ప్రస్తావనను హక్కుల కమిటీకి నివేదిస్తారు. కమిటీ ఆ విషయాన్ని పరిశీలించి తగిన సిఫారసులు చేస్తుంది.

BRAOU

7. పిటిషన్లు కమిటీ:

ఈ కమిటీలో స్పీకర్ చేత నియమించబడిన 16 మంది సభ్యులుంటారు. పిటిషన్లు ఈ కమిటీ పరిశీలిస్తుంది. పిటిషన్లలో పేర్కొన్న శాసన సంస్థలకు సిఫారసులు చేస్తుంది. శాసన సభలో డిప్యూటీ స్పీకర్ ఈ కమిటీకి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

8. ప్రభుత్వ హామీల పరిశీలన కమిటీ:

ఈ కమిటీలో స్పీకర్‌చే నామినేట్ చేయబడిన 15 మంది సభ్యులుంటారు. సాధారణంగా ఉభయసభలలోనూ అనేక విషయాలలో సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానంగా మంత్రులు హామీలిస్తుంటారు. అంతేకాకుండా చర్చలు జరుగుతున్నప్పుడు కూడా మంత్రులు హామీలిస్తుంటారు. ఇటువంటి హామీలు ఎంతవరకు అమలు జరుగుతున్నాయో పరిశీలించి, సభకు నివేదించడం ఈ కమిటీ పని. దీని కాలపరిమితి ఒక సంవత్సరం.

9. పదుపాయాల కమిటీ:

ఈ కమిటీలో మొత్తం 20 మంది సభ్యులుంటారు. 15 మంది విధాన సభనుండి మిగతా 5 గురిని విధాన మండలి నుండి ఎన్నుకుంటారు. ఈ కమిటీ అధ్యక్షుడిని స్పీకర్ నామినేట్ చేస్తారు.

కమిటీ ఏర్పడిన తర్వాత సంవత్సరంలో తాము పరిశీలించవలసిన శాఖలను నిర్ణయిస్తారు. ఎందుకనగా అన్ని శాఖలను పూర్తిగా పరిశీలించడం కష్టతరమైంది. సమయం సరిపోదు. కమిటీ ఏ శాఖలను పరిశీలించదలచిందో శాఖాధికారులు ఆ శాఖ సమాచారాన్ని సంఘానికే అందజెయ్యాలి. ఏ విధమైన సమాచారాన్నైనా, కమిటీ అడిగి స్వీకరించవచ్చు. శాఖల అధికారాలను పిలిచి శాసనసంస్థలు ఆమోదించిన విధానికి లోబడి ఆర్థిక పరమైన అదుపును నెలకొల్పడం కమిటీ ప్రధాన లక్ష్యం. 1. వ్యయాన్ని తగ్గించడానికి ఆయా సంస్థల పని విధానంలోను నిర్మాణంలోనూ మార్పులను, పాలనా సంబంధమైన సంస్కరణలను సూచిస్తుంది. 2. పాలనా సామర్థ్యాన్ని పెంచడానికి తగు సూచనలను సిఫారసు చేస్తుంది. 3. అంచనాలకు అనుగుణంగా ఖర్చు జరిగిందా లేదా పరిశీలిస్తుంది. 4. శాసనసభకు సమర్పించే అంచనాలు ఏ రూపంలో ఉంటే బాగుంటుందో తగు సిఫారస్‌లు చేస్తుంది.

అంచనాల కమిటీ తన సిఫారసులలో సమర్పించే నివేదికను విధానసభగాని, విధానమండలి గాని చర్చించవు. నివేదికలో సూచించిన సిఫారసులకు విధిగా ఆమోదించాలనే నిబంధన ఏమీ లేదు. సాధారణంగా ప్రభుత్వం సిఫారసులను అమలు పర్చడానికి ప్రయత్నిస్తుంటుంది. ప్రభుత్వం సిఫారసులను అమలుపర్చడానికి ప్రయత్నిస్తుంటుంది. ప్రభుత్వ విధానాలలో ఏమైనా మార్పులు చేయవలసినప్పుడు మాత్రం అమలు విషయంలో కొన్ని ఆటంకాలు ఏర్పడవచ్చు.

II. పబ్లిక్ ఎకౌంట్స్ కమిటీ:

ఈ కమిటీలో 20 మంది సభ్యులుంటారు. అందులో 15 మంది విధాన సభనుండి మిగతావారు విధాన మండలినుండి ఎన్నుకోబడతారు. 1958 నుండి 1971 వరకు ఇందులో మొత్తం 24 మంది సభ్యులుండేవారు. సభ్యులు ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. 1958 వరకు ఈ కమిటీలో ఆర్థిక మంత్రి సభ్యుడుగా ఉండేవారు. అధికార పార్టీ సభ్యుడు కమిటీ ఛైర్మన్‌గా ఉండేవారు. శాసన సంస్థలు గ్రాంటు చేసిన మొత్తాలను ఆయా శాఖలు సక్రమంగా వినియోగిస్తున్నదీ లేనిదీ ఈ కమిటీ పరిశీలిస్తుంది. అనుమతి లేకుండా ఖర్చు చేసే దేనినైన నిరోధించడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యాలలో ఒకటి. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికను శాసనసభకు అందిస్తుంది. నివేదిక అందిన వెంటనే కమిటీ ఛైర్మన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటుచేసి వివిధ శాఖల ఖాతాల తణిఖీచేసే ఒక కార్యక్రమాన్ని తయారుచేస్తారు. కమిటీ పరిశీలన అవసరమని భావించిన ఆంశాలను పొందుపరుస్తూ అకౌంటెంట్ జనరల్ ఒక మెమోరాండమ్‌ను కూడా తయారుచేసి ఇస్తారు. అప్రాప్రియేషన్ పద్దులకు సంబంధించిన నివేదికను అక్కౌంటెంట్ జనరల్ అక్కౌంట్సు కమిటీకి అందజేస్తారు. అయన విజ్ఞప్తులు, నివేదికలు అకౌంట్స్ కమిటీ పనికి ప్రాతిపదికలుగా ఉంటాయి. అకౌంటెంట్ జనరల్ అకౌంట్స్ కమిటీకి సలహాలిస్తుంటారు.

అక్కౌంటెంట్ జనరల్ తయారుచేసి సమర్పించిన నివేదిక ఆధారంగా, మొదట అనుమతించిన మొత్తానికి మించి ఖర్చుచేసిన వాటిపై ఆయా శాఖల కార్యనిర్వాహక అధికారుల నుంచి, అకౌంట్స్ అధికారుల నుంచి ఈ కమిటీ సంజాయిషీలను కోరుకుంది. గ్రాంటు చేసిన మొత్తానికి మించి ఖర్చుచేసి తిరిగి అప్రాప్రియేషన్ బిల్లుల ద్వారా అధిక మొత్తాల గ్రాంట్లకు దోహదం చేసే ఖర్చులమీద నిఘా ఉంచుతుంది. అధికంగా ఖర్చు చేసిన పనులన్నింటిని శాసనసభ దృష్టికి తెస్తుంది. ఈ పని నిర్వహణలో అకౌంట్స్ కమిటీ అందుకు సంబంధించిన పత్రాలను ఆయాశాఖల నుంచి కోరవచ్చు. సమాచారం తెలుసుకోవడానికి ఏశాఖ అధికారినైనా పిలిపించి ప్రశ్నించవచ్చు. ఒక అంశంలో ఏర్పడ్డైనా లోపం జరిగితే తిరిగి అలాంటి లోపం జరగకుండా నిరోధించడానికి ఏ చర్య తీసుకున్నది తెలుపవలసిందిగా అడగవచ్చు. ఏ శాఖ అయినా నివేదికలపై తగిన చర్యలు తీసికోకపోతే కారణాలను తెలియజెయ్యాల్సిందని కోరవచ్చు.

BRAOU

ఎక్కౌంట్స్ కమిటీ సాధారణంగా ఈ క్రింది విషయాలను పరిశీలిస్తుంది. 1. అదనపు మొత్తాల ఖర్చు 4. వివిధ శాఖల పని సమీక్ష 5. ప్రభుత్వధనాపహరణ 6. ప్రభుత్వ పథకాల అమలు తీరు. 7. అదనంగా పెచ్చుమొత్తాల చెల్లింపు 8. అనవసరంగా ప్రభుత్వ పథకాల ప్రాజెక్ట్ కమిటీలు, విశ్వ విద్యాలయాలకు సంబంధించిన విషయాలన్ని కమిటీ పరిశీలిస్తుంది. అంతేకాకుండా నిల్వల తనిఖీ, ఖాతా పుస్తకాల నిర్వహణలో లోపాలు, ఏ విధమైన వోచర్లు లేకుండా డబ్బు చెల్లించడం ప్రభుత్వ వస్తువులను చౌకగా అమ్మివేయడం మొదలు, డబ్బు చెల్లించడం, ప్రభుత్వ వస్తువులను చౌకగా అమ్మి వేయడం మొదలైన అంశాల్ని కూడా కమిటీ పరిశీలిస్తుంది. కమిటీ నివేదించిన సిఫారసులను సాధారణంగా ప్రభుత్వం అమలు పరుస్తుంది. ఒకవేళ అమలు జరపనట్లయితే అందుకు కారణాలు తెలుపవలసిందిగా కమిటీ అడగవచ్చు.

మొట్ట మొదటి ఛైర్మన్ శ్రీ. టి. యన్. వి. రెడ్డి. ప్రతిపక్ష పార్టీకి చెందిన మొట్టమొదటి ఛైర్మన్ శ్రీ పి. సుందరయ్య.

(12.) ప్రభుత్వ సంస్థల పరిశీలన కమిటీ:

ఈ కమిటీలో 15 మంది సభ్యులుంటారు వీరు విధానసభ నుంచి ఎన్నుకోబడతారు. కమిటీ అధ్యక్షుణ్ణి స్పీకర్ నామినేట్ చేస్తారు. విధానసభ నిబంధనల ప్రకారం ఈ కమిటీ సంవత్సరంలో ఏఏ సంస్థలను పరిశీలించాలో ముందుగా నిర్ణయించుకుని తగిన సమాచారాన్ని తెప్పించుకుంటారు. దానినిబట్టి వేటిని తనిఖి చెయ్యాలి, దాని తీరు తెన్నులను కమిటీ ముందుగా నిర్ధారిస్తూ సమాచారం కొరకు ఆయా శాఖలకు, సంస్థలకు ప్రశ్నావళిని పంపిస్తారు. వచ్చిన సమాచారాన్ని పరిశీలిస్తారు. స్వచ్ఛంద సంస్థలనుంచి అనధికార సభ్యుల నుంచి కూడా విషయం సేకరణ జరుపుతారు. ప్రత్యక్షంగా వెళ్ళి సంస్థల పనితీరును పరిశీలిస్తారు. పరిశీలన విషయంలో అక్కౌంటెంట్ జనరల్ సమాచారాన్ని కూడా వీరు స్వీకరిస్తారు.

BRAOU

1. భారత రాజ్యాంగంలో రెండవ షెడ్యూల్‌లో వివరించిన ప్రకారం ప్రభుత్వ సంస్థల నిర్వహణ సరైన వ్యాపారపద్ధతిలో జరుగుతున్నదీ లేనిదీ ఈ కమిటి పరిశీలిస్తుంది. నివేదికలను ఎక్కౌంటులను తనిఖి చేస్తుంది.

2. ప్రభుత్వ సంస్థలపై అకౌంటెంట్ జనరల్ సమర్పించిన నివేదికను తనిఖీ చేస్తుంది.

3. ప్రభుత్వ సంస్థలపై నిబంధనలకు అనుగుణంగా అజమాయిషీ జరుగుతున్నదీ లేనిదీ తనిఖీ చేస్తుంది.

4. రెండవ షెడ్యూల్‌లో కవర్ కానటువంటి విషయాలపై ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన వాటిపై అకౌంట్స్ కమిటీలోను అంచనాల కమిటీ తనిఖీ విధిని నెరవేర్చును.

6.7 శాసనసభ కార్యనిర్వాహక వర్గాన్ని నియంత్రించే పద్ధతులు

శాసనసభా కార్యక్రమంలో కార్యనిర్వాహక వర్గాన్ని నియంత్రించే పద్ధతులు 5 విధాలుగా ఉంటాయి. 1. ప్రశ్నలు 2. తీర్మానాలు 3. అరగంట చర్చలు 4. జీరో అవర్ 5. విజ్ఞప్తులు వీటిని వివరంగా పరిశీలిద్దాం.

1. ప్రశ్నలు :

ఆంధ్రప్రదేశ్ విధానసభ నియమ నిబంధనల ప్రకారం 38వ రూలుప్రకారం శాసనసభలో స్పీకర్ ప్రతిరోజు సమావేశం మొదటి గంట ప్రశ్నలు, సమాధానలకు కేటాయిస్తారు. ఏ సభ్యుడైనా అడిగే ప్రశ్నకు 28 రోజులు ముందుగా నోటీసు ఇవ్వాలి. ఆ ప్రశ్నకు సంబంధించిన నోటీస్ వ్రాత మూలకంగా కార్యదర్శికి అందజెయ్యాలి. ఆప్రశ్న ఎమంత్రిని ఉద్దేశించి వేస్తున్నది విపులంగా పేర్కొనాలి. ప్రశ్నల సమాయానికి శాసనసభలో చాలా ప్రాముఖ్యం ఉంది. అధికార, అనధికార సభ్యులకు ప్రభుత్వం నుండి ప్రశ్నల ద్వారా సమాచారం తెలుసుకునే అవిభాజ్యమైన హక్కు ఉంది. ప్రతిసభ్యునికి ప్రజాప్రతినిధిగా ప్రభుత్వం ఏంచేస్తుందో తెలుసుకునే హక్కుఉంది. ప్రశ్నోత్తరాల సమయం ఉద్దేశమేమిటంటే ప్రజాప్రాముఖ్యంఉన్న అంశాలపై ప్రభుత్వం నుంచి సమాచారాన్ని వాస్తవాలను సంపాదించగలగడమే.

అధికార, అనధికార సభ్యులు సాధారణంగా మంత్రులనుద్దేశించి ప్రశ్నలనడుగుతారు. ప్రశ్నలు మూడురకాలుగా ఉంటాయి. (1) స్టార్డ్ ప్రశ్నలు (2) అన్‌స్టార్డ్ ప్రశ్నలు (3) స్వల్పకాల వ్యవధి ప్రశ్నలు స్టార్డ్ ప్రశ్నలు సాధారణంగా నోటి మాటలద్వారా సమాధానం ఇస్తారు. నోటిమాట సమాధానాలు కోరిన ప్రశ్నలనడగడానికి గుర్తుగా ప్రశ్నల చివరన నక్షత్రపు గుర్తు ఉండదు. ఈ ప్రశ్నలో ఉపప్రశ్నలకు ఏవిధమైన అవకాశం ఉండదు.

ఆయారోజులలో వచ్చే ప్రశ్నలకు వరుసగా మంత్రులు జవాబులిస్తారు. పత్రంలో ఉన్న వరుస ప్రకారం స్పీకరు ప్రశ్నలు పిలుస్తారు. ఆయా ప్రశ్నరాగానే సభ్యుడు లేచి 'నేను ఫలానా నెంబరు గలప్రశ్నను అడుగుతున్నాను' అని అధ్యక్షునికి నిన్నవిస్తారు. ఎజెండాలో ఉన్నప్పటికి, నోటీసు ఇచ్చిన సభ్యుడు లేవకుండా ప్రశ్న అడగకుండా ఊరుకోవచ్చు. సభ్యుడు ప్రశ్న వేయగానే స్పీకరుకు, సభను సంబోధించి మంత్రి జవాబు చెపుతారు. ఆజవాబుకు సభ్యుడు సంతృప్తి చెందకపోతే ఉపప్రశ్నలను వేయడం జరుగుతుంది. సభ్యుడు ఉపప్రశ్నలను వేయదల్చుకున్నప్పుడు ప్రధాన జవాబు రాగానే స్పీకర్ దృష్టిని ఆకర్షించాలి. లేకపోతే సభాపతి స్పీకర్ ముందుకు వెళ్ళిపోతారు. ప్రశ్నల ప్రాముఖ్యాన్ని బట్టి ఉపప్రశ్నల సంఖ్యను స్పీకర్ నిర్ణయిస్తారు.

అత్యవసర పరిస్థితిని బట్టి అతిస్వల్పకాల వ్యవధిలో అడిగే ప్రశ్నలను స్వల్ప వ్యవధి ప్రశ్నలని అంటారు. ఈ విధమైన ప్రశ్నలను నోటీసు లేకుండా అయిదు రోజుల వ్యవధిలో అడగవచ్చు. ఈ ప్రశ్నలకు నోటీసు ఇస్తే సభ్యుడు దానికి గల కారణాలు విపులంగా వివరించాలి. సభ్యుల అభిప్రాయంలో స్పీకరు ఏకీభవిస్తే మూడురోజులలోగా ఇతర పరిస్థితుల్లో ఐదు రోజులుగా జవాబు ఇవ్వవలసిందిగా స్పీకరు ఆయా మంత్రులకు ఆదేశం ఇస్తారు. ఈ విధమైన స్వల్ప వ్యవధి ప్రశ్నలు గత మంత్రివర్గంలో చర్చకు వచ్చినవి.

ప్రశ్నలకు ఏవిధమైన నోటీసు ఇవ్వాలి? ఏవిధంగా ప్రశ్నలకు అనుమతి లభిస్తుంది? సాధారణంగా ప్రజా సమస్యలపై సమాచారాన్ని రాబట్టే విధంగా ప్రశ్నలుంటాయి. ప్రశ్నలకు తగిన నిబంధనలు కూడా ఉంటాయి. ప్రశ్నలకు వ్రాతమూలకంగా నోటీసులుండాలి. ప్రశ్నలకు ఒక నిర్ణీత దరఖాస్తు పత్రం ఉంటుంది. ఆ ధరఖాస్తు పత్రాలు సచివాలయంలో లభిస్తాయి. ప్రశ్నలు ప్రజా సమస్యలకు సంబంధించినవై ఉండాలి. ఆప్రశ్న వేయదలచిన సభ్యుని పేరు వివరంగా వ్రాయాలి. పూర్తి చేసిన ప్రశ్నల దరఖాస్తు పత్రాన్ని సభ్యులు సాధారణంగా రోజులముందుగా శాసన సభ కార్యదర్శికి పంపుతారు.

BRAOU

పంపిన పత్రం శాసనసభ కార్యక్రమం నిర్వహణ నిబంధనలలోని 41వ రూలుగు అనుగుణంగా ఉందో లేదా అని పరిశీలిస్తారు. నిబంధనలను బట్టి ఆయాప్రశ్నలు అడగాలో, వద్దో స్పీకర్ అనుమతి ఇస్తాడు. స్పీకర్ అనుమతి పొందిన వెంటనే ఆప్రశ్న ఏ శాఖకు సంబంధించిందో ఆ శాఖకు పంపి కావలసిన జవాబు రాబడతారు. ఒక అంశంపై ఒక ప్రశ్నకు అనుమతి ఇచ్చినట్లయితే అదే అంశంమీద ఇతరులప్రశ్నలకు నోటీసు ఇచ్చినట్లవుతుంది. ఎవరైతే మొదటి నోటీసు ఇచ్చారో, ఆ సభ్యుని పేరు ప్రక్కన మిగతా సభ్యుల పేర్లు చేరుస్తారు. నక్షత్రం గుర్తుగల (స్టార్‌డ్) ప్రశ్నలకు జవాబులను ఒక రోజు ముందుగా శాసనసభకు అందజేయ్యాలి నక్షత్రం గుర్తులేని (అన్‌స్టార్‌డ్) ప్రశ్నలు, వాటికిచ్చే జవాబులు (ప్రాతపూర్వకమైన) సాధారణంగా సభ ప్రారంభం కాగానే సభ్యులకు అందజేస్తారు. ఏరోజు ఎన్ని నక్షత్రం గుర్తుగల ప్రశ్నలకనుమతి ఇవ్వాలన్నది స్పీకరు నిర్ణయిస్తారు. సాధారణంగా రోజుకు 20 స్టార్‌డ్ ప్రశ్నలకు స్పీకర్ అనుమతినిస్తారు.

పై విధంగా శాసనసభ కార్యక్రమాలలో ప్రశ్నల ద్వారా కార్యనిర్వాహక వర్గాన్ని నియంత్రించడం జరుగుతుంది.

2. అర్ధ గంట చర్చలు :

శాసనసభా కార్యక్రమాల నియంత్రణలో అర్ధగంట చర్చలక్కూడా ప్రాధాన్యం ఉంది. సభా కార్యక్రమాలలో సభ్యులు అడిగే స్టార్, అన్‌స్టార్ లేదా స్వల్ప వ్యవధి ప్రశ్నలకు మంత్రుల సమాధానాలు సంతృప్తికరంగా లేకపోయినా, వారు పూర్తి సమాధానాలు ఇవ్వకపోయినా లేదా ప్రాధాన్యం సరిగ్గా గుర్తించక సమాధానాలు ఇచ్చినా సభ్యులు ఇంకా పూర్తి సమాచారం కావాలని పట్టుబడతారు. అప్పుడు స్పీకరు సభ్యుని కోరికపై ఆ అంశంపై అర్ధగంట సమయాన్ని చర్చలకు కేటాయిస్తారు. అందువల్లనే దీన్ని అర్ధగంట చర్చ అని అంటారు.

3. జీరో అవర్ :

జీరో అవర్ ద్వారా కూడా సభ్యులు కార్యనిర్వాహక వర్గాన్ని నియంత్రణ చేస్తారు. శాసనసభలలో ప్రశ్నోత్తరాల సమయం అయిన తర్వాత కాలాన్ని జీరో అవర్ అని అంటారు. అసలు శాసన సభా కార్యక్రమాల జాబితాలో ఈ సమయం దు. కాబట్టి దీన్ని జీరో అవర్ అని కూడా అంటారు. సాధారణంగా ఇది మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుంది. అందుచేత కూడా ఆకాలాన్ని జీరో అవర్ అంటారు. ఈ కార్యక్రమంలో అత్యంత ప్రాముఖ్యం గల్గిన సమస్యలను నోటీసు లేకుండా ప్రస్తావించడం జరుగుతుంది. జీరో అవర్ చర్చలలో సాధారణంగా సభ్యులు ఉద్రేక పూరితంగా ప్రశ్నలు అడుగుతారు. సభ్యులకు కావలసిన సమాచారం లభించేవరకు అడుగుతారు. ఇది కాలాన్ని తినేస్తుందని వలువురి విమర్శ. ఈ సమయంలో స్పీకరు సభ్యులను కంట్రోల్ చేయడం కార్యక్రమాల నడిపించడం చాలా కష్టం.

4. విజ్ఞప్తులు :

శాసనసభ్యులు 341 వరూలు ప్రకారం విజ్ఞప్తులుచేసి సమాచారాన్ని తెలుసుకుంటారు. సభ్యులు విజ్ఞప్తుల ద్వారా కూడా నియంత్రణ చేయగలుగుతారు. సభ్యులు ప్రజా ప్రాముఖ్యాన్ని బట్టి ఎటు వంటి అంశాలనైనా విజ్ఞప్తులుగా సభలో ప్రవేశ పెట్టవచ్చు. పెండింగ్‌లో ఉన్న ఏ వ్యవహారమైన తెలుసుకోవడానికి విజ్ఞప్తులు చేయవచ్చు. ప్రశ్నల చర్చ అనంతరం విజ్ఞప్తులను సమర్పించవచ్చు.

BRAOU

5. తీర్మానాలు :

సభ్యులు శాసన సభా కార్యక్రమాలలో తీర్మానాలను ప్రతిపాదించడం ద్వారా కార్య నిర్వాహక వర్గాన్ని నియంత్రణ చేస్తారు. ఆంగ్లంలో 'మోషన్స్' 'రిజల్యూషన్స్' అనే పదాలకు తెలుగులో తీర్మానాలనేది సమానార్థకం. మోషన్ అనేది మంత్రివర్గ కార్యక్రమాలు నియంత్రించడానికి ఉద్దేశింప బడింది. రిజల్యూషన్ అనేది సభ సభ్యులు తమ తమ అభిప్రాయాలను, ప్రకటనలను, సభాముఖంగా ప్రతిపాదించడానికి ఏ అంశంపైనైనా సరే ముందుగా నోటీసు ఇవ్వడం ద్వారా తమ అభిప్రాయా లను లేదా సిఫారసులను సభలో ప్రతిపాదిస్తారు. ఆ విధంగా ప్రవేశపెట్టబడి, ఆమోదం పొందిన ప్రతిపాదనలకే తీర్మానాలని అంటారు. తీర్మానాలను అనుమతించే విషయంలో అంతిమ నిర్ణయం స్పీకర్‌దే. తీర్మానాలను ప్రతిపాదించిన తర్వాత సవరణలు ప్రతిపాదించవచ్చు. సవరణకు సంబంధించిన నోటీసును తీర్మానం ఆమోదానికి ముందే సభ్యులు ఇవ్వాల్సి ఉంటుంది. తీర్మానాలను అనుమతించేది లేనిదీ స్పీకర్‌దే నిర్ణయం. తీర్మానానికి 15 రోజులు నోటీసు ఇవ్వాలి. సభ్యుడు ఎన్ని తీర్మానాల కైనా నోటీసు ఇవ్వచ్చు. ఆ తీర్మానాల ప్రాముఖ్యాన్ని బట్టి ఓటింగ్ ద్వారా నిర్ణయిస్తారు.

తీర్మానాలు - రకాలు:

తీర్మానాలను ఆరురకాలుగా విభజించవచ్చు. 1) పరిమితి సమయ చర్చలు 2) సావధాన తీర్మానాలు 3) వాయిదా తీర్మానాలు 4) సభా హక్కుల తీర్మానం 5) అవిశ్వాస తీర్మానం 6) స్పీకర్‌ను తొలగించే తీర్మానం. వీటిని గురించి వివరంగా తెలుసుకుందాం.

1. పరిమితి సమయ చర్చ: సభ్యుడు ప్రజాస్వామ్య ప్రాముఖ్యం దృష్ట్యా సభలో ఏ అంశంపైన యినా చర్చ లేవనెత్తాలంటే సభాకార్యదర్శికి లిఖిత పూర్వకంగా నోటీసు అందజెయ్యాలి. ఆ నోటీసుపై తాను సంతకం చెయ్యాలి. స్పీకరు ఆ నోటీసుపై సంతృప్తి చెందితే మంత్రి నుంచి సమాచారం స్వీకరించిన తర్వాత నోటీసును అనుమతిస్తారు. స్పీకర్ కొంత పరిమితులలో ఆ విషయాన్ని చర్చకు తీసుకుంటారు. ఆ విషయమై నోటీసు ఇచ్చిన సభ్యుడే క్లుప్తంగా సభలో ఒక ప్రకటన చేస్తాడు. సంబంధిత మంత్రి ఆ ప్రకటనకు తగు విధంగా సమాధానం ఇస్తాడు. కొంత పరిమిత సమయంలో చర్చ జరుగుతుంది. కాబట్టి దాన్ని పరిమిత సమయచర్చ అంటారు.

2. సావధాన తీర్మానాలు: శాసనసభలో సభ్యుడు స్పీకర్ అనుమతితో మంత్రి దృష్టికి ఏదైనా తక్షణ ప్రాముఖ్యంగల అంశంపైకి మరల్చుతాడు. మంత్రి ఆ విషయం పై ఒక సంక్షిప్త ప్రకటన చేసి దానిపై మరల వివరణతో కూడిన ప్రకటన చేయడానికి వ్యవధి కోరుతాడు. అలా కోరే దానినే సావధాన తీర్మానం అని అంటారు.

3. వాయిదా తీర్మానం: ప్రమాదకరమైన పరిణామాలకు దారితీయగల తక్షణ ప్రజా ప్రాధాన్యంగల అంశంపై సభదృష్టిని మరల్చడమే వాయిదా తీర్మానం ముఖ్యోద్దేశం. ఈ తీర్మానంలో సాధారణంగా ప్రతిపాదనకు నోటీసు ఇవ్వడం జరగదు. ఈ వాయిదా తీర్మానాన్ని చర్చకు అనుమతించాలా లేదా అనేది స్పీకర్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.

4. సభాహక్కుల తీర్మానం: సభ్యుడు స్పీకర్ అనుమతితో సభ్యుల హక్కుల భంగానికి సంబంధించిన ప్రశ్నలను సభలో లేవదీయవచ్చు. అటువంటి సభా హక్కులను సంబంధించిన ప్రశ్న వేయాలంటే సభ ప్రధాన కార్యదర్శికి తక్కువ వ్యవధి నోటీసును అందజేయ్యాలి. స్పీకర్ ఈ నోటీసును

BRAOU

అనుమతిస్తే సభహక్కుల సంఘానికి ఈ విషయాన్ని నివేదిస్తారు. ఆ విషయంపై సంఘం తగిన చర్య తీసుకుంటుంది.

5. అవిశ్వాస తీర్మానం: ప్రభుత్వాన్ని నియంత్రించడానికి ఉపయోగించే మరో సాధనం అవిశ్వాస తీర్మానం. దీనిలో సభ మంత్రి మండలిపై అవిశ్వాసాన్ని ప్రకటించవచ్చు. స్పీకర్ అనుమతితో సభ్యుడు అవిశ్వాస తీర్మానాన్ని లేవనెత్తుతాడు. ముందుగా ప్రధాన కార్యదర్శికి నోటీసు అందజేస్తాడు. అలా అందజేసిన నోటీసు ప్రతిపాదనను సభ్యుడు సభలో లేవనెత్తుతాడు. స్పీకర్ ఆ ప్రతిపాదన సక్రమైనదని భావిస్తే సభలో చదివి ఆ తీర్మానానికి అనుకూలురు లేచి ఎలబడవలసిందిగా కోరతాడు. నిబంధనల ప్రకారం సరిపోతే తీర్మానాన్ని ప్రతిపాదించడానికి అనుమతిస్తారు. ఆ తర్వాత దాన్ని సభా కార్యక్రమాలలో భాగంగా పరిశీలించి ఒకరోజు చర్చను నిర్ణయిస్తారు. ఆ తీర్మానంపై సభలో ఓటింగ్ జరుగుతుంది. మెజారిటీ సభ్యులు ఆ తీర్మానాన్ని ఆమోదిస్తే వెంటనే మంత్రిమండలి రాజీనామా చెయ్యాల్సి ఉంటుంది.

ప్రతిపక్ష సభ్యులు శాసనసభలో ప్రభుత్వపు పనితీరును బహిర్గతం చేసే ఉద్దేశ్యంతోను, మంత్రివర్గపు పనితీరును విమర్శించడానికి అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చు. ఈ విధమైన తీర్మానం మొట్ట మొదటిసారిగా ఆంధ్ర రాష్ట్రంలోని శాసనసభలో ముఖ్యమంత్రి అయిన టంగుటూరి ప్రకాశం పంతులుపైన ప్రవేశపెట్టబడింది. జరిగిన ఓటింగ్‌లో ప్రతిపక్ష సభ్యులు ఒక ఓటు మెజారిటీతో అవిశ్వాస తీర్మానం గెలిచింది. దాని ఫలితంగా ప్రకాశం మంత్రివర్గం రాజీనామా చేసింది. రాష్ట్ర శాసనసభను రద్దు చేసి రాష్ట్రంతో రాష్ట్రపతి పాలనను విధించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత కూడా అవిశ్వాస తీర్మానాలు ప్రవేశపెట్టబడ్డాయి. పలు తీర్మానాలు ఓడిపోవడం జరిగింది. మొదటిసారిగా 1964 లో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిపైన ఆహారధాన్యాల సప్లయిల విషయంలో అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడం జరిగింది. నాలుగు రోజులపాటు చర్చ జరిగిన తర్వాత చివరకు తీర్మానం వీగిపోయింది. 1966 సం.లో మరల ప్రతిపక్షాలు విశాఖ పట్టణంలో ఉక్కు కర్మాగారం నెలకొల్పే విషయమై కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని పేర్కొంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. ఆనాడు పాలక సభ్యుల మెజారిటీ బలంతో అవిశ్వాస తీర్మానాన్ని ఓడించారు. బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంపై మరల 1970 లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందంటూ ప్రతిపక్ష పార్టీలు తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. ఆ తీర్మానం కూడా వీగిపోయింది. 1979 శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో శాంతి భద్రతల పరిరక్షించడంలో విఫలమైందంటూ చెన్నారెడ్డి మంత్రివర్గం మీద ప్రతి పక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అదీ వీగిపోయింది. మరల 1980 సం.లో మంత్రివర్గంలో ముఠా బేధాలు ఉండి ముఖ్యమంత్రిని మంత్రివర్గ సభ్యులే బాహాటంగా విమర్శిస్తున్నందువల్ల చెన్నారెడ్డి మంత్రివర్గంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పాలక సభ్యులు ఆ తీర్మానాన్ని కూడా ఓడించారు. తెలుగు దేశం ఎన్. టి. రామారావు ప్రభుత్వంపైన, ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాల సమయంలోను అవిశ్వాస తీర్మానాలు ప్రతిపాదించారు. అవి ఏవీ ఆమోదం పొందలేదు. శాసనసభలో పాలక పార్టీకి మెజారిటీ ఉన్నంత కాలం ఏ విధమైన అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టినా వీగి పోతుందని దీన్ని బట్టి గ్రహించవచ్చు. ఒక విధంగా ప్రతిపక్షపార్టీలకు ప్రభుత్వం లొసుగులు బహిర్గతం చేయడానికి దీనివల్ల అవకాశం కలుగుతుంది.

6. స్పీకర్‌ను తొలగించే తీర్మానం: 179 వ నిబంధన క్లాజు (L) ప్రకారం సభ్యుడు స్పీకర్‌ను లేదా డిప్యూటీ స్పీకర్‌ను తొలగించడానికి 14 రోజులు ముందుగా నోటీసులు ఇచ్చినట్లయితే దానిని

శాసనసభా కార్యక్రమాల జాబితాలో చేరుస్తారు. సభలో ఆ ప్రతిపాదనను అనుమతించిన తర్వాత స్పీకర్ లేదా డిప్యూటీ స్పీకర్ తేదీని నిర్ణయించి తీర్మానంపై అభిప్రాయాల్ని నేకరిస్తారు. తీర్మానంపై మెజారిటీ సభ్యులు అనుకూలంగా లేచి నిలబడితేదాన్ని అనుమతిస్తారు. తర్వాత నిర్ణయించిన రోజున చర్చ జరుగుతుంది. ఆ చర్చలో మెజారిటీ సభ్యులు ఓటు చేస్తే స్పీకరును తొలగించవచ్చు.

6.8 బడ్జెట్

ఆంధ్రప్రదేశ్ శాసన అసెంబ్లీ నియమ నిబంధనల XVIII అధ్యాయంలో బడ్జెట్ నిర్మాణం, ఆమోదం వివరింపబడింది.

నియమ నిబంధనల 129 వ రూల్స్ ప్రకారం గవర్నర్ ప్రతి ఆర్థిక సంవత్సరం చివర్లో రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వ్యయాల అంచనాలను రాష్ట్ర శాసనసభ ముందుంచాలి. సాధారణంగా దీనిని 'బడ్జెట్' అంటారు. వార్షిక ఆర్థిక పట్టిక అని కూడా అంటారు.

బడ్జట్ ప్రక్రియను నాలుగు దశలుగా వివరించవచ్చు. 1) బడ్జెట్ అంచనాల తయారీ 2) బడ్జెట్‌ను శాసనసభకు సమర్పించడం 3) బడ్జెట్‌ను అమలు చేయడం ర4) బడ్జెట్‌పై శాసననిర్మాణశాఖ నియంత్రణ వాటిని గూర్చి తెలుసుకుందాం.

1. బడ్జెట్ అంచనాల తయారీ:

సాధారణంగా బడ్జెట్ తయారీ ఆర్థిక సంవత్సరం ప్రారంభం కావడానికి కనీసం 8 నెలలు ముందుగానే అనగా జూలై లేదా ఆగస్టు నెలలో మొదలవుతుంది. దీన్ని తయారు చేయుటలో ఆర్థిక మంత్రిత్వశాఖ, పాలనా మంత్రిత్వశాఖ, పాలనాసంఘం, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ పాల్గొంటారు. రాబోయే ఆర్థిక సంవత్సరానికి అంచనాలను తయారు చేయడంలో ఆర్థిక మంత్రిత్వశాఖ అన్ని పాలనా మంత్రిత్వ శాఖలను ఖాళీగా ఉన్న అంచనాల నేకరణ నమూనాలను సరఫరా చేస్తుంది. ఈ మంత్రిత్వ శాఖలు తిరిగి వీటిని వివిధ పంపిణీ అధికార్లకు అందజేస్తాయి. పంపిణీ అధికార్లు తయారుచేసిన అంచనాలను రెండు భాగాలుగా ఆయా శాఖాధిపతులకు పంపిస్తారు. 1) రాబడి, ఖర్చులు 2) ప్రతి సంవత్సరం కొనసాగే అంశాలు, ప్రస్తుత సంవత్సరంలోని క్రొత్త అంశాలు శాఖాధిపతులు బాగా పరిశీలించిన తర్వాత అన్ని అంచనాలను సంఘటిత పరుస్తారు. అన్ని శాఖల అంచనాలను మంత్రిత్వ శాఖలకు పంపిస్తారు. మంత్రిత్వశాఖలు ఆ అంచనాలను పరిశీలించడం జరుగుతుంది. పరిశీలించిన అంచనాలను మంత్రిత్వ శాఖలు నవంబరు నెలలో ఆర్థిక మంత్రిత్వశాఖలోని బడ్జెట్ విభాగానికి పంపిస్తాయి. అన్ని అంచనాలను ఆర్థిక మంత్రిత్వ శాఖలోని బడ్జెట్ విభాగం పరిశీలిస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ బడ్జెట్ అంచనాలను ఎక్కువగా మిత వ్యయం ప్రాతిపదికగా పరిశీలిస్తుంది. అన్ని రంగాలలో పరిశీలన జరిపిన తర్వాత అంచనాలను తయారు చేస్తుంది. ఈ అంచనాల ఆధారంగా అవసరమైతే ఏవైనా క్రొత్త పన్నుల ప్రతిపాదనలను బడ్జెట్‌లో చేర్చడం జరుగుతుంది. ఈ పద్ధతిలో సుమారు డిసెంబర్ నెలలో సంఘటిత బడ్జెట్ తయారవుతుంది.

ప్రతి పాలనా మంత్రిత్వశాఖలో ఒక ఆర్థిక సలహాదారుడుంటాడు. ఆయన పాలనా మంత్రిత్వ శాఖకు ఆర్థిక మంత్రిత్వశాఖకు మధ్య మధ్య వర్తిగా పనిచేస్తాడు. బడ్జెట్ అంచనాల తయారీలో అకౌంటెంట్ జనరల్ ముఖ్యపాత్ర వహిస్తాడు. పాలనా మంత్రిత్వశాఖ అంచనాల ప్రతి ఒక దానిని

BRAOU

అకౌంటెంట్ జనరల్‌కు పంపుతుంది. ఆయన ఆ అంచనాల ప్రతిని పరిశీలించి దానిపై తన అభిప్రాయాలు తెలియజేసిన తర్వాతే ఆర్థిక మంత్రిత్వశాఖ బడ్జెట్ అంచనాలను రూపొందిస్తుంది. అకౌంటెంట్ జనరల్ చివరి అంచనాలను ఫిబ్రవరి నెలలో పంపిస్తారు. వీటిని ఆధారం చేసుకుని ఆర్థిక మంత్రిత్వశాఖ తిరిగి పరిశీలించి, బడ్జెట్ అంచనాలను రూపొందిస్తుంది. ఏవైనా క్రొత్త పన్నులు చేర్చడంలో ఆయాశాఖల అవసరాల విషయంలో సాధారణంగా ఆర్థిక మంత్రి ముఖ్యమంత్రిని సంప్రదిస్తారు.

2. శాసనసభకు బడ్జెట్ సమర్పించడం:

ఆర్థిక మంత్రి గవర్నరు వేరుమీద ఆఖరు పనిరోజున గవర్నరు నిర్ణయించిన తేదీన బడ్జెట్‌ను శాసనసభకు సమర్పిస్తారు. లెజిస్లేటివ్ అసెంబ్లీలో సమర్పించిన తర్వాత ఏ విధమైన చర్చ కొనసాగదు కానీ క్రింద పేర్కొన్న స్థాయిలో చర్చ నిర్వహింప బడుతుంది. 1) సాధారణ చర్చ 2) గ్రాంటుల కోసం డిమాండులపై ఓటు.

సాధారణంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజుకు, సాధారణ చర్చకు మధ్య 48 గంటలు వ్యవధి ఉండాలి. అసెంబ్లీ స్పీకరు తేదీలను నిర్ణయించి చర్చకు సుమారు 6 రోజులు కేటాయిస్తారు. సాధారణంగా చర్చ ఎక్కువగా బడ్జెట్ తయారు చేయడంలో అవలంబించిన నియమాలు లేదా విధానాలపై సమీక్షలు, విమర్శల రూపంలో సాగుతుంది. బడ్జెట్ మీద సాధారణపు చర్చ పూర్తిగా గాని లేక పాక్షికంగా గాని జరుగుతుంది. ఆర్థిక మంత్రి చర్చకు సమాధానాలు ఇస్తాడు.

సాధారణ చర్చ జరిగిన పిదప అసెంబ్లీలో గ్రాంటుల కోసం డిమాండులను చర్చిస్తారు. ఒక్క శాఖకోసం ప్రతిపాదించిన డిమాండులు చర్చకు వస్తాయి. ప్రతి డిమాండ్ అంచనా పట్టికను కలిగి ఉంటుంది. ఆ విధమైన అంచనా పట్టికతో కూడిన డిమాండును ఆర్థికమంత్రి అసెంబ్లీ ముందుంచుతారు. అసెంబ్లీ స్పీకరు, సభానాయకుల్ని సంప్రదించి, ప్రతి డిమాండుకు, అలాగే బడ్జెట్‌లోని మొత్తం వ్యయభాగానికి సమయం కేటాయిస్తారు. ప్రతి చర్చకు చివర ఓటింగ్ పెడతారు. ఈ విధంగా డిమాండులపై ఓటింగ్‌కు నిర్ణయించిన ఆఖరురోజున స్పీకరు మిగిలిపోయిన డిమాండు లన్నింటిపై చర్చ జరిగినా జరగక పోయినా వాటిపై ఓటింగ్ పెడతారు. శాసనసభ ఏదైనా డిమాండును తోసిపుచ్చవచ్చు లేదా తగ్గించవచ్చు గానీ పెంచించడానికి వీలులేదు. డిమాండులన్నింటిమీద చర్చలు జరపడానికి 18 రోజులు కేటాయిస్తారు. గ్రాంటుకోసం డిమాండుల ఓటింగ్‌కు ముందురోజున ఆర్థిక మంత్రిత్వ వివరణలతో కూడిన శాఖల పనితీరును శాసనసభ ముందుంచుతారు.

గ్రాంటుల కోసం డిమాండుల ఓటింగ్ సమయంలో ఏ సభ్యుడైనా డిమాండును తగ్గింపు విషయమై తీర్మానం ప్రవేశపెట్టవచ్చు. డిమాండ్ల మీద ఓటు చేసేటప్పుడు బడ్జెట్‌లోని శీర్షికల్లోని వివిధ అంశాలను చర్చించడమేగాక, ఆయాశాఖలలో లోటుపాట్లు, ఇతర సాధక బాధకాలగురించి అభిప్రాయం వ్యక్తం చేయవచ్చు.

ఒక్కొక్క శాఖ డిమాండ్ చర్చకు వచ్చినప్పుడు సభ్యులు కోత తీర్మానాలను ప్రతిపాదించి ఆశాఖ పరిపాలనను విమర్శించడం జరుగుతుంది. సభ్యుడు ఒక్కొక్క రూపాయి కోత తీర్మానాన్ని ప్రతిపాదిస్తే ఆ కోత తీర్మానాన్ని 'Disapproval of Policy Cut' అని అంటారు. శాఖ పరిపాలనను విమర్శించడం జరుగుతుంది. శాఖ డిమాండ్ చర్చకు వచ్చినప్పుడు సభ్యుడు ప్రత్యేకంగా ధనం కోత తీర్మానం ప్రతిపాదిస్తే దాన్ని 'Economy Cut' అని అంటారు. సభ్యుడు వందరూపాయిల కోత

BRAOU

తీర్మానం ప్రతిపాదిస్తేదాన్ని 'Token Cut' అని అంటారు. ఈ విధమైన కోత తీర్మానాలను సాధారణ చర్చ జరగకముందే సెక్రెటరీకి అందజెయ్యాలి. చర్చ అనంతరం ఆ శాఖకు సంబంధించిన మంత్రి ఆ విమర్శలకు తగిన సమాధాన మిచ్చి, దానిలోని లోపాలను సవరించగలవని హామి ఇస్తారు. తీర్మానం ప్రతిపాదించిన వారు సాధారణంగా ఉపసంహరించుకోవడం జరుగుతుంది. ప్రతికోత తీర్మానం నామమాత్రపు కోతనే ప్రతిపాదించవచ్చు. కోత తీర్మానం లక్ష్యం మిత వ్యయాన్ని సాధించడంకాదు, చర్చలేవదీయడమే.

ఉపకల్పన బిల్లు ఆమోదం:

అసెంబ్లీ అన్ని డిమాండ్లమీద ఓటు చేసిన తర్వాత, వీటన్నిటి విషయమై సంఘటిత నిధి మీద మోపిన ఖర్చులన్నిటిని ఒక బిల్లు అని అంటారు. ఈ బిల్లు ముఖ్య లక్షణం డిమాండ్లకు చట్టం ఆమోదాన్ని కల్పించి, సంఘటిత నిధినుంచి ధనం తీసుకోవడానికి అధికారం సంపాదించడమే. అన్ని బిల్లులవలెనే ద్రవ్యబిల్లును కూడా ఆమోదించడం జరుగుతుంది. వీటిపై ఏ విధమైన సవరణలు జరగవు. అసెంబ్లీ ఆమోదం పొందిన తర్వాత 'ద్రవ్యబిల్లు' అనే దాన్ని గవర్నరు సర్టిఫై చేస్తాడు. ఉపకల్పన బిల్లుపై పరిమితితో కూడిన చర్చ జరుగుతుంది. స్పీకర్ ముందుగానే సభ్యుల నుండి సమాచారం రాబట్టుటకు ప్రయత్నం చేస్తారు.

గవర్నరు ఆర్థిక సంవత్సరంలో అనుబంధఖర్చుల కొరకు అంచనాల పట్టిక కోసం ఒక రోజును నిర్ణయిస్తారు. గ్రాంటుల కోసం డిమాండ్‌లపై ఓటింగ్ చర్చలకు ఒకటి రెండు రోజుల ముందు స్పీకర్ నిర్ణయిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం బిల్లు గవర్నర్ ఆమోదానికి వెళుతుంది. ద్రవ్య బిల్లు కాబట్టి గవర్నరు ఏ విధంగా త్రిప్పి పంపకుండా ఆమోదిస్తారు.

BRAOU

ఉపకల్పన బిల్లును ఆమోదించడం:

బడ్జెట్ ఆమోదింపబడిన తర్వాత దానిని అమలుచేసే పనిని కార్యనిర్వాహక శాఖకు అప్పగించబడుతుంది. అమలు చేయడంలో నాలుగు దశలుంటాయి. 1. పన్నుల నిర్ధారణ వసూలు, 2) ప్రభుత్వ నిధుల రక్షణ 3) నిధుల పంపిణీ 4) అకౌంటింగ్ - ఆడిట్.

పన్నుల నిర్ధారణ జరిగిన తర్వాత వాటిని వసూలు చెయ్యాలి. పన్నులు వసూలు చేసేముందు వివిధ వ్యక్తులనుండి శాసనసభకు లోబడి ఎంతెంత వసూలు చెయ్యాలో నిర్ధారణ చెయ్యాలి. ప్రజలనుండి పన్నులు వసూలు చేసేపని కార్యనిర్వాహక శాఖకు అప్పగించబడుతుంది. ఈ శాఖ దానికి తగు విధమైన పద్ధతులను ప్రవేశపెడుతుంది. పన్నులు ఎగవేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది. పన్ను స్వభావాన్ని బట్టి పన్ను వసూలు విధానం ఆధారపడి ఉంటుంది. కొన్ని రకాల పన్నులకైతే తక్షణ క్షేత్రంలో పన్ను చెల్లింపు జరుగుతుంది. ఇతర పన్నుల విషయమైతే నిర్ధారితులకు బిల్లులను పంపించి, ట్రెజరీలో చెల్లించాల్సిందిగా అడగడం జరుగుతుంది. ఆదాయపు పన్నువంటి కొన్ని విషయాలలో వేతనం చెల్లించే చోటనే (సోర్స్) పన్నుగా చెల్లించవలసిన మొత్తాన్ని తగ్గించడం జరుగుతుంది. ప్రభుత్వ అధికారులకే పన్ను చెల్లింపు దారులను సంప్రదించి ప్రభుత్వ ఖజానాకు డబ్బు చెల్లించేలా ఏర్పాటు చేస్తారు. పన్ను నిర్ధారణ, వసూలు ఒకే సంస్థలోని రెండు విభాగాలు నిర్వహిస్తాయి. ఈ వసూళ్ళ కార్యక్రమానికి ఆర్థిక మంత్రిత్వశాఖ బాధ్యత వహిస్తుంది.

వసూలైన పన్నుల మొత్తాన్ని ఒక సురక్షిత స్థానంలో భద్రపరచాలి. పూర్వం ప్రభుత్వ ధనాన్ని ట్రెజరీలో ప్రత్యేకంగా భద్రపరచేవారు. బ్యాంకింగ్ వ్యవస్థ పద్ధతి అభివృద్ధి చెందడంతో నేడు ద్రవ్య వ్యవహారాలన్ని నగదు ద్వారానే జరగాల్సిన అవసరం లేదు. చెక్కులద్వారా నిర్వహించడం జరుగుతుంది. భారతీయ రిజర్వు బ్యాంకులు ప్రభుత్వ ట్రెజరీ వ్యవహారాలను నిర్వహిస్తాయి. ఈ బ్యాంకుల శాఖలు లేని ప్రదేశాలలో ప్రభుత్వం జిల్లా ట్రెజరీలను, ఉపట్రెజరీలను నిర్వహిస్తుంది.

ప్రభుత్వ ట్రెజరీ నుండి వివిధ పనులకోసం చెల్లింపులకు గాను డబ్బు తీయడాన్ని నిధుల బట్వాడా అని అంటారు. అక్రమంగా డబ్బును ఉపసంహరించడం ద్వారా లేదా చెల్లించడానికి వ్యతిరేకంగా చాలా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. అందుకు గాను ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రత్యేకంగా వ్యయనియంత్రణ చెలాయిస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతిపాలనా శాఖాధిపతిని, ఆశాఖలో జరిగే చర్యలపై నియంత్రణాధి కారిగా గుర్తిస్తుంది. బట్వాడా అధికారులు తమ శాఖల నియంత్రణాధికారులకు ప్రతినెల ఖాతాలు నివేదిస్తూ ఉండాలి. కాబట్టి ఆయనకు ఆశాఖ ఆర్థిక పరిస్థితి మొత్తంగా తెలుసుకునే అవకాశం కలుగుతుంది. ఆశాఖాధిపతి, ఖాతాల నకలును అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి, ఆర్థిక మంత్రిత్వశాఖకు పంపుతాడు. ప్రభుత్వ ట్రెజరీలనుండి 15 రోజులకొక మారు అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయానికి లెక్కల నివేదికలు వస్తాయి. అక్కౌంటెంట్ జనరల్ కార్యాలయం వారు తమకు 15 రోజుల కొకసారి ట్రెజరీల నుంచి వచ్చిన లెక్కల ఆధారంతో పున స్సంధానం చేసుకుంటారు. దీన్ని ఆధారం చేసుకుని నియంత్రణాధికారులు తమతమ శాఖల్లో వ్యయం బడ్జెట్ హద్దులు అధిగమించ కుండా నియంత్రించుకోవడం జరుగుతుంది.

ద్రవ్య వ్యవహారాలు ఖాతాలుగా వ్రాసి పెట్టడం అక్కౌంటింగ్ అని అంటారు. ఈ విధంగా బడ్జెట్ అమలు అక్కౌంటింగ్ దశలో ప్రవేశిస్తుంది. ఈ దశలో అక్కౌంటింగ్ పోచర్లు, రసీదులు, సహాయంతో ద్రవ్య వ్యవహారాలన్ని సరిగా ఉన్నాయో లేవో నిర్ణయించవచ్చు. శాసనసభ అనుమతించినట్లు బడ్జెట్‌ను మించి ఎంత ఖర్చు చేసింది కూడా తెలుసుకోవచ్చు. అంతేకాకుండా విధానాల్ని నిర్ణయించడానికి కార్యక్రమాల నిర్వహణకు అక్కౌంట్లు అందించే ఈ సమాచారం ఉపయోగపడుతుంది.

బడ్జెట్ అమలులో ఆఖరిదశ ఆడిట్. శాసనసభలు గ్రాంటులివ్వడమే కాకుండా, కార్య నిర్వాహక వర్గం ఆగ్రాంటులను సక్రమంగా ఖర్చు చేసింది లేనిదీ తెలుసుకోవాలి. శాసనసభ తరపున ఖర్చును అదుపుచేసే విధిని నిర్వహించడానికి ఆడిట్ శాఖాధిపతిగ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఉంటాడు. శాసనసభకు ఆయన ఏజెంటుగా వ్యవహరిస్తారు. ప్రభుత్వ ఖాతాల సంఘం, అంచనాల సంఘం, ఉప సంఘం ద్వారా లెజిస్లేటివ్ అసెంబ్లీ నియంత్రణ చేస్తుంది.

4. బడ్జెట్‌పై శాసన నిర్మాణశాఖ నియంత్రణ:

శాసన నిర్మాణశాఖ ప్రభుత్వ ద్రవ్య ఖర్చులపై నాలుగు విధాలుగా నియంత్రం చేస్తుంది. 1. పన్నులపైన, రసీదులపైన 2) ప్రభుత్వ జమా ఖర్చులపై నియంత్రణ 3) అప్పులమీద నియంత్రణ 4) ఖాతాలపైన నియంత్రణ. పైవాటిపై శాసనసభ తన అంచనాల సంఘం, ఖాతాల సంఘం, కమిటీలు, ఆడిట్ ద్వారా నియంత్రణ చేస్తుంది.

పై దశలలో బడ్జెట్ తయారు చేసే విధానం, అమలు చేసే విధానం జరుగుతుంది.

BRAOU

6.9 శాసనసభ - విజ్ఞప్తులు

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ నియమనిబంధనం 148 వ రూలులో సభ్యుల విజ్ఞప్తులను వివరించడం జరుగుతుంది.

శాసనసభ్యుడు స్పీకర్ అనుమతితో సభలో ప్రవేశపెట్టిన బిల్లుపైన, సభాకార్యక్రమాలకు సంబంధించి సభముందు పెండింగ్‌లో ఉన్న వ్యవహారం విషయంలోనైనా ఇంకా ఇతర ప్రజాప్రాముఖ్యాన్ని విషయాలను సభ్యులు విజ్ఞప్తులుగా ప్రవేశపెట్టవచ్చు. సభ్యుడు విజ్ఞప్తిని వివరించుటకు ఇష్టపడినప్పుడు విజ్ఞప్తులను సభ రోజుకు లేదా సభ ప్రధాన కార్యదర్శికి సమర్పించే సభ్యుడు సభకు ముందుగా ఆ విషయాన్ని తెలియజెయ్యాలి.

సమర్పించే విజ్ఞప్తులు సభలో ఒక విజ్ఞప్తుని మాత్రమే కల్గిఉండాలి. ప్రత్యేకపు నియంత్రణ కల్గిఉండాలి. ఆవిజ్ఞప్తి సభలో పాల్గొనేదిగా ఉండాలి.

స్పీకరు అనుమతిస్తే, సభ్యుడు తన విజ్ఞప్తులను సభకు తెలియజేస్తాడు. సభముందుంచిన విజ్ఞప్తులపై ఎలాంటి చర్చలు జరపకూడదు. చర్చలు ప్రారంభానికి ముందు సభ్యుడు తన విజ్ఞప్తిని సభనుద్దేశించి మాత్రమే చెయ్యాలి. ఆ విజ్ఞప్తి స్పష్టమైన లక్ష్యంతో అది ఏ వ్యవహారానికి సంబంధించినదో సభముందు ప్రార్థన పూర్వకంగా ఉంచాలి.

స్పీకరు సభ్యుడు చేసే విజ్ఞప్తి అనుకూలంగా లేనప్పుడు తిరస్కరించవచ్చు. తిరస్కరించడానికి తగిన కారణాలను సభముందు ప్రకటిస్తారు. స్పీకరు సభ్యుడు చేసే విజ్ఞప్తుల కనుకూలంగా ఉన్నదని సంతృప్తి చెందితే, సభముందు ప్రవేశపెట్టడానికి అనుమతినిస్తాడు. సభలో ఆ విజ్ఞప్తిని పరిశీలన కొరకు విజ్ఞప్తుల కమిటీకి, స్పీకర్ విజ్ఞప్తులను సమర్పించుటకు పద్ధతులను తయారుచేసి పంపును.

ఏ సభ్యుడైనా నేరం క్రిందగాని, నేరం చేసిగాని కోర్టు ద్వారా శిక్ష విధించబడినగానీ, అరెస్టు అయితే ఆ విషయాన్ని వెంటనే స్పీకరుకు తగు వివరణలతో తెలియజెయ్యాలి.

సభ్యుడు అరెస్టయి బెయిలుమీద విడుదలయితే, ఆ సమాచారాన్ని కూడా వివరణలతో స్పీకర్‌కు తెలియ జెయ్యాలి. స్పీకర్ వెంటనే వివరణలతో తెలుపబడిన సమాచారాన్ని సభముందుంచుతాయి. సభ జరిగిన రోజులలో, ఆవివరాలను ఒక బులిటన్‌లో ప్రచురిస్తారు.

సభా ప్రాంగణంలో స్పీకర్ అనుమతి లేకుండా ఏ సభ్యుడిని కూడా అరెస్ట్ చేయరాదు. స్పీకర్ అనుమతి లేకుండా ఏ సభ్యునికి సివిల్, క్రిమినల్ కేసుల ఉత్తర్వులను జారీ చేయకూడదు.

శాసన సభ - న్యాయస్థానం:

శాసన సభ శాసనాలను రూపొందిస్తే న్యాయస్థానాలు వాటిని వ్యాఖ్యానించి, వాటిని న్యాయ విచారణకు వినియోగిస్తాయి. ఈ రెండింటి మధ్య సంబంధం ఉంది. శాసనసభ న్యాయశాఖ నిర్వహణకు కావలసిన నిధులను సమకూరుస్తుంది. దాని ద్వారా శాసనసభ న్యాయశాఖమీద నియంత్రణ చేయవచ్చు. ఈ రెండింటి మధ్య సంబంధాలను తెలుసుకోవడానికి న్యాయమూర్తులు న్యాయసూత్రాలను వ్యాఖ్యానించడమే కాకుండా ఒక్కొక్కప్పుడు క్రొత్త వాటిని కూడా రూపొందిస్తారు. న్యాయస్థానానికి

BRAOU

వచ్చేకేసు అమలులో ఉన్న చట్టాల పరిధిలో లేకపోతే వాటిని పరిష్కరించడానికి శాసనసభ ఏ విధమైన శాసనాలను తయారుచేస్తుందనే విషయాన్ని న్యాయమూర్తులు ఊహించి, వాటికి కావలసిన శాసనాలను, న్యాయాన్ని, నైతిక సూత్రాలను దృష్టిలో ఉంచుకొని కొత్తవాటిని రూపొందించడం ద్వారా జరుగుతుంది. అంతేకాకుండా న్యాయానికి సరైన అర్థాన్ని నిర్ణయించడం ద్వారా కూడా న్యాయమూర్తులు కేసుకు కావలసిన చట్టాలను రూపొందిస్తారు. మన దేశంలో న్యాయ నిర్ణయాలన్ని న్యాయ ప్రమాణాలుగా స్వీకరించబడతాయి. ముందు ముందు వచ్చే కేసులను విచారించడానికి ఈ న్యాయప్రమాణాలను వినియోగిస్తారు. అందుకే న్యాయమూర్తులను రూపొందించేచట్టం న్యాయ శాస్త్రంలో అధిక భాగాన్ని ఆక్రమించిందని చెప్పొచ్చు. ఈ విధంగా ఈరెండు అంగాల మధ్య సన్నిహిత సంబంధం ఉంది.

6.10 శాసన సభలు - 356 వ అధికరణం

రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడినప్పుడు, రాష్ట్ర గవర్నర్ ఆమేరకు రాష్ట్రపతికి ఒక నివేదిక అందించినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించలేని పరిస్థితి ఏర్పడిందనే నిర్ణయానికి రాష్ట్రపతి వచ్చినప్పుడు భారతరాజ్యాంగంలోని 356 వ అధికరణం ప్రకారం రాష్ట్రపతి రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను విధించవచ్చు. రాష్ట్ర గవర్నర్ ఆ సందర్భంలో రాష్ట్రపతికి ఏజంటుగా పనిచేస్తారు. ఆ సందర్భంలో రాష్ట్రం రాష్ట్రపతి పాలన క్రిందికి వచ్చినప్పుడు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాధికారాలు రాష్ట్రపతి హస్తగతమవుతాయి. రాష్ట్రపతి రాష్ట్ర శాసనసభను సస్పెండ్ చేయవచ్చు లేదా రద్దు చేయవచ్చు. ఆకాలంలో రాష్ట్రశాసనసభ విధులను పార్లమెంటు నిర్వహించే విధంగా రాష్ట్రపతి ప్రకటన చేయడం రాజ్యాంగబద్ధం. రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టిన రెండు నెలలలోగా ఈ చర్యను పార్లమెంటు ఆమోదం కోసం సమర్పించాలి. ఈ రెండు నెలలలోగా ఈ చర్యకు పార్లమెంటు ఆమోదించకపోతే అది రద్దవుతుందియ. పార్లమెంట్ ఆమోదం పొందిన నాటినుండి ఆరునెలలవరకు రాష్ట్రపతి పాలన అమలులో ఉంటుంది. అవసరమైతే, తరువాత మరో ఆరు నెలలు పొడిగించవచ్చు.

BRAOU

రాష్ట్రపతి రాజ్యాంగాన్ని పరిరక్షించడంలోను, ప్రజాసంక్షేమాన్ని కాపాడడంలోను, ప్రధాన భూమిక నిర్వహించవలసి ఉంటుంది. ప్రభుత్వ కార్యకలాపాలు రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా నిర్వహించే టట్లు చూడవలసిన బాధ్యత రాజ్యాంగరీత్యా రాష్ట్రపతిదే. ఏ రాష్ట్రంలోనైనా రాజ్యాంగ విరుద్ధమైన పరిస్థితులు నెలకొన్నప్పుడుగానీ, సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడడంలో విఫలమైనప్పుడుగాని నిస్సహాయత వ్యక్తపరచినప్పుడుగానీ పరిస్థితి చక్కదిద్దేందుకు రాష్ట్రపతి పరిపాలన విధించవలసి వస్తుంది. రాష్ట్రపతి పాలనా కాలంలో రాష్ట్ర గవర్నరు నేరుగా సీనియర్ సివిల్ సర్వెంట్ల సహాయంతో రాష్ట్రప్రభుత్వ కార్య కలాపాలను నిర్వహిస్తారు. కొన్ని సందర్భాలలో రాష్ట్ర శాసన సభను తాత్కాలికంగా సస్పెండ్ చేయడం జరుగుతుంది. సాధారణ పరిస్థితులు నెలకొన్న తర్వాత ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా మంత్రివర్గాన్ని పునరుద్ధరించడమే ఈ సస్పెన్షన్ ఉద్దేశం. మరికొన్ని సందర్భాలలో రాష్ట్ర శాసన సభలను రద్దుచేసి ఎన్నికలద్వారా ప్రజాభిప్రాయాన్ని పొందటం జరుగుతుంది.

133

భారత రాజ్యాంగంలోని 356 వ అధికరణం ప్రకారం ఇటీవల అయోధ్య పరిణామాల దృష్ట్యా బి.జె. పి. మినహా జాతీయ ప్రతిపక్ష రాజకీయ పక్షాలన్ని ఒత్తిడి చేయడంతో ఈ అధికారణాన్ని ఉపయోగించి అయోధ్య సంఘటనలతో సంబంధమున్న బి.జె.పి నేతృత్వంలోని మధ్యప్రదేశ్, రాజస్థాన్,

హిమాచల్ ప్రదేశ్, రాష్ట్ర ప్రభుత్వాలను డిసెంబర్ 15, 1992 న బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించారు. ఈ సందర్భాలలో న్యాయాన్యాయాల సంగతేమైనా పలుమార్లు ఈ అధికరణాన్ని విపక్షంతో రాజకీయ లబ్ధికోసం ఉపయోగించడం అనేది నిర్వివాదాంశం.

భారతదేశంలో 356 ప్రకరణాన్ని అనుసరించి మొదట 1951 జూన్ 20న తూర్పు పంజాబ్‌లో, 1953 మార్చి 5న పెప్సులో, 1954 నవంబరు 15న ఆంధ్రలో, 1959 మార్చి 23న ట్రావెంకూర్ - కొచ్చిన్‌లో ఎన్నికైన రాష్ట్రప్రభుత్వాలు తొలగింపబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన 18-1-73 నుండి 19-12-73 వరకు విధింపబడింది. యన్. టి. రామారావు ముఖ్యమంత్రిగా ఉండగా నవంబర్ 22న, 1984 గవర్నర్ రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేశారు.

6.11 సారాంశం

ప్రభుత్వాంగాలలో శాసన నిర్మాణశాఖ ముఖ్యమైంది. ఈ శాఖలో వివిధ పార్టీలు సభ్యులుంటారు. వారు తమ తమ నియోజక వర్గాల అవసరాలను తీర్చడానికి కృషిచేస్తూ ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తారు. సభా కార్యక్రమాలను సభాపతి పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమాలను సమన్లు, సమావేశాలు, కోరం మొదలగు నిబంధనల ద్వారా జరుపుతారు. సాధారణంగా సభా కార్యక్రమాలు ప్రైవేటు కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు సభా కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ద్వారా జరుగుతాయి. శాసన సభలలో బిల్లుల ఆమోదం చాలా ముఖ్యమైంది. బిల్లు ఆమోదం అనేది సాధారణంగా విధానసభలో బిల్లు ప్రతిపాదన, చర్చ, తీర్మానాలు, సవరణలు, ఆమోదం - అనే పద్ధతి ద్వారా జరుగుతుంది. ప్రజల కనుకూలంగా సభలు తమ విధులను నెరవేర్చాలి. విధులను నెరవేర్చడంలో కొంత జాప్యం జరుగుతుంది. ఈ జాప్యాన్ని తగ్గించేందుకు శాసనసభలలో కమిటీను ఏర్పరుస్తారు. కమిటీల ద్వారా సభ్యులు కార్య నిర్వహక శాఖను నియంత్రణ చేస్తారు. ప్రశ్నలు, తీర్మానాలు, అర్ధగంట చర్చలు, జీరో అవర్, విజ్ఞప్తులు మొదలైన ప్రక్రియ - బడ్జెట్ అంచనాల తయారీ, బడ్జెట్‌పై శాసన నిర్మాణశాఖ నియంత్రణ మొదలగు దశలలో జరుగుతుంది. సభలో విజ్ఞప్తులు ద్వారా కూడా సభ్యులు చేపడతారు. ఈ విధంగా ప్రజాస్వామ్యంలో శాసన సభలు నిర్దిష్ట పద్ధతులలో పనిచేస్తాయి.

- బి. ప్రేమానందం.

6.12 చదువదగిన పుస్తకాలు

1. A. Prasanna Kumar & Others : Govt and Politics in Andhra Pradesh
2. G. Ram Reddy & BAV Sharma (Ed) : State Govt and Politics
3. M.V. Pylee : India's Constitution
4. D. D. Basu : Introdution to the Constitution & India
5. M. P. Jain : Indian Constitution Law
6. Y. V. Krishna Rao & Y. Balarama Murty (Ed) : ఆంధ్రప్రదేశ్ దర్శిని
7. M. Satyanarayana Rao : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు

BRAOU

6.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

A. ఈ క్రింది ప్రతిప్రశ్నకు సుమారు 30 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. శాసనసభ్యుల సాంఘిక, ఆర్థిక పరిస్థితులను గూర్చి వివరించండి.
2. శాసనసభల కమిటీల పద్ధతిని పేర్కొనండి.
3. బడ్జెట్ తయారుచేసే పద్ధతులను వివరించండి.

B. ఈ క్రింది ప్రతి ప్రశ్నకు సుమారు 15 పంక్తులలో సమాధానాలు వ్రాయండి.

1. ద్వినిలయ శాసనసభ గుణదోషాలను వివరించండి.
2. సభాపతి అధికారాలు విధులను వ్రాయండి.
3. బిల్లును ఆమోదించే పద్ధతిని వివరించండి.
4. అంచనాల కమిటీ నిర్మాణం విధులను వివరించండి.
5. పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ విధులను వివరించండి.
6. శాసనసభ విజ్ఞప్తులను పేర్కొనండి.
7. రాజ్యాంగం 356 వ అధికరణాన్ని వివరించండి.

BRAOU

భాగం-7 : న్యాయవర్గం

విషయక్రమం

1.1 లక్ష్యాలు

7.2 పరిచయం

7.3 రాజ్యాంగ చట్టం

7.4 హైకోర్టు

7.5 సబార్డినేటు కోర్టులు

7.6 న్యాయమూర్తుల నియామక విధానాలు, బదిలీలు

7.7 ప్రజాప్రయోజక వ్యాజ్యాలు

7.8 కార్యనిర్వాహశాఖ నుండి న్యాయశాఖ వేర్పాటు

7.9 ప్రజాన్యాయస్థానాలు - లోక్ అదాలత్, లోక్ ఆయుక్త

7.10 పాలనా ట్రిబ్యునల్స్

7.11 హైకోర్టు బెంచీల ఏర్పాటు

7.12 సారాంశం

7.13 చదువదగిన పుస్తకాలు

7.14 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

136

7.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- భారత రాజ్యాంగంలో న్యాయవర్గపు పాత్ర,
- రాష్ట్రస్థాయిలో హైకోర్టులు,
- జిల్లా కోర్టుల గురించిబాగా వివరించగలుగుతారు.

7.2 పరిచయం

ప్రభుత్వాంగాలలో మూడోది న్యాయశాఖ. మన రాష్ట్రంలో న్యాయశాఖ నిర్మాణం, ఏవిధంగా తన విధులను నెరవేరుస్తున్నదో పరిశీలిద్దాం. న్యాయమూర్తుల నియామకం, బదిలీల విషయాలు,

ఏవిధంగా ప్రజాప్రయోజక వ్యాఖ్యంగా కార్యాలను చేపట్టుతుంది, లోక్ అదాలత్, లోకాయుక్త విధులు, పాలనాట్రిబ్యూనల్స్ మొదలైనవాటిని గురించి వివరంగా పరిశీలించుదాం.

7.3 రాజ్యాంగ చట్టం

ప్రభుత్వాంగాలలో మూడోది న్యాయశాఖ. న్యాయపరిపాలనను సక్రమంగా నిర్వహించడం ఈ శాఖ ముఖ్యవిధి. రాజ్యాంగశాసన గౌరవాన్ని కాపాడి చట్టాల పరిధిలో ప్రభుత్వ సంస్థలు, పౌరులు నడుచుకోనేటట్లు న్యాయశాఖ చేస్తుంది. ప్రొఫెసర్ గార్నర్ న్యాయశాఖను ఇలా వివరించారు : "ఆధునిక రాజ్యాలు ఏర్పాటై సువ్యవస్థితమైన శాసన సభలు ఏర్పాటుకావడానికి పూర్వం రాజ్యంలో శాసనసభలు లేకపోవడాన్ని ఊహించగలంకానీ సభ్య సమాజం ఏర్పడింది మొదలు న్యాయవ్యవస్థ అభావాన్ని ఊహించజాలం. రాజ్యవ్యవస్థలో న్యాయశాఖ అంతర్భాగమే. రాజకీయ సంస్కృతి, సామాజిక విలువలు, ప్రభుత్వశాసనాలు మొదలైనవి న్యాయవ్యవస్థను ప్రభావితంచేస్తాయి." రాజ్యం భవిష్యత్తు న్యాయవ్యవస్థపై ఆధారపడి ఉంటుంది. అందువలననే లార్డ్ బ్రైస్ ఇలా అన్నారు : "ప్రజలకు చట్టంమీద విశ్వాసం కలిగేటట్లు రూపొందించాలిగాని బలహీనంగాను, చట్టశుద్ధితోను అమలు పరచరాదు. చట్టంమీద గల విశ్వాసం అందులోని కాఠిన్యత నేరస్థులను అణగద్రొక్కలేదు. లార్డ్ బ్రైస్ అధర్మమనే చీకటిని ధర్మజ్యోతిపారదోల లేకపోతే ఆచీకటి అతిభయంకరమైనది" అని అన్నారు.

చరిత్రచూస్తే ప్రాచీనకాలంలో రాజే సర్వాధికారి. శాసనంలోను, న్యాయాన్ని రక్షించడంలోను రాజే ముఖ్యుడు. కార్య నిర్వహణవిధులు, న్యాయవిధులు కలిపి ఉండేవి. రాజు ఈ రెండు విధాలైన విధులను కాపాడుతూవచ్చాడు. చక్రవర్తి ఈ విధులను అధీనంలో ఉంచుకోని చివరకు నియంతగా వ్యవహరించడం జరిగేది. లాస్కీ ఈ విధంగా అన్నారు : "చట్టం వివరించే అధికారం, దాన్ని అమలు పరిచే అధికారం ఒకేవ్యక్తి చేతుల్లో కేంద్రీకృతం కావడానికి, నియంతృత్వానికి సన్నిహిత సంబంధంఉంది అనే విషయాన్ని చరిత్ర రుజువుచేస్తుంది". ప్రాచీన గ్రీకుల కాలంనుంచి ఆధునిక కాలంవరకు మేధావులు ప్రజలకు న్యాయంచేకూర్చే పద్ధతులగురించి ఆలోచించారు. ప్రాచీన మేధావులైన ప్లేటో, అరిస్టాటిల్, బోడిన్, జానలాక్, రూసో మొదలగువారు, ఆధునికుల్లో మాడిసన్, అలెగ్జాండర్ మొదలగువారు ప్రభుత్వాంగాలను వేర్వేరుగా ఉంచాల్సిన అవశ్యకతను కాలానుగుణంగా ప్రతిపాదించగా మాంటెస్క్యూ ప్రభుత్వాంగాలను వేరుచేయడానికి ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. మాంటెస్క్యూ ఉద్దేశంలో పాలకుడు లేక పాలకుల యందే అన్ని ప్రభుత్వాధికారాలు కేంద్రీకృతమయినట్లయితే, నియంతృత్వం ఏర్పడి ప్రజలకు అన్యాయం జరుగుతుంది. కాబట్టి ఈ అన్యాయాన్ని పారద్రోలిసరైన న్యాయాన్ని చేకూర్చాలంటే ప్రభుత్వాంగాలు వేర్వేరుగా ఉండాలి. మాంటెస్క్యూ ప్రతిపాదించిన అధికార పృథక్కరణ సిద్ధాంతం ఆధునిక రాజ్యంలో ఆదరణ పొంది న్యాయశాఖకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించింది. మన దేశంలో కూడా న్యాయశాఖకు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించబడింది.

స్వతంత్ర ప్రతిపత్తి, నిష్పక్షపాత వైఖరిని న్యాయశాఖ కలిగి ఉంటుంది. న్యాయశాఖకు స్వతంత్ర ప్రతిపత్తి ఉన్నదంటే న్యాయమూర్తులు చట్టాలను వ్యాఖ్యానించడంలోను, న్యాయపరిపాలనలోను నిరాటంకమైన వివేచనాధికారాన్ని అనుభవిస్తున్నారని, వారు తమ విధి నిర్వహణలో ఎట్లాంటి వెత్తనానికి లోనుగారని అర్థం. న్యాయశాఖ స్వతంత్రప్రతిపత్తిని, నిష్పక్షపాతవైఖరిని సర్వవిధాల సంరక్షించడమే సమన్యాయపాలనకు ఆధారం. అవి మానవ పురోగతికి, ప్రజాస్వేచ్ఛను సుస్థిరం చేయడానికి ఉపయోగపడతాయి. స్వతంత్ర న్యాయశాఖ నిరంకుశ ప్రభుత్వాలకు, ప్రజాప్రభుత్వాలకు అవసరం. వివాదాలు ఏర్పడినప్పుడు న్యాయ మూర్తులు నిర్భయంగాను, నిష్పక్షపాతంగాను తీర్పు లివ్వగలగాలి.

BRAOU

న్యాయస్థానాలకు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించడానికి న్యాయమూర్తులు తమ పనిని నిర్భయంగా నిర్వహించడానికి కొన్ని పద్ధతులను అవలంబించారు. (1) న్యాయమూర్తుల నియామక విధానాలు, 2) న్యాయమూర్తుల పదవీకాలం, 3) న్యాయమూర్తులను పదవి నుంచి తొలగించడం, 4) న్యాయమూర్తులకు తగిన వేతనాలు, 5) హోదాకు తగిన ఉద్యోగ పరిస్థితులు, 6) అర్హతనుబట్టి న్యాయమూర్తుల ఎంపిక, 7) న్యాయవిధులు, కార్యనిర్వాహక విధులను ఒకదానితోనొకటి సంబంధం లేకుండా పృథక్కరించటం.

భారతదేశం సమాఖ్య రాజ్యమైనప్పటికీ ఇక్కడ ఏకీకృత సంఘటిత న్యాయవ్యవస్థ ఉంది. ఈ వ్యవస్థలో అత్యున్నతస్థానం సుప్రీంకోర్టు. భారతరాజ్యాంగ చట్టంలో అత్యున్నత న్యాయస్థానం కల్గిన రాజ్యాంగ చట్టంలోని 124-147 ల ప్రకరణాలలో సుప్రీంకోర్టు నిర్మాణం, అధికారాలు, 214 - 237ల మధ్యగల ప్రకరణాలలో హైకోర్టు, ఇతర కోర్టుల నిర్మాణాలు విధులు పొందు పరచబడ్డాయి. హైకోర్టులు రాష్ట్ర ప్రభుత్వాలలో మూడవ విభాగాలైనా నిజానికి అవి కేంద్రప్రభుత్వ మూడవ విభాగంలో ఉపభాగమే. హైకోర్టు నిర్మాణం, దాని అధికాపరిధి కేంద్రజాబితాలోని పాలనాంశమే. సుప్రీంకోర్టునకు ఒరిజినల్ అధికారాలు, అపీళ్ళ విచారణాధికారాలు, సలహాలిచ్చు అధికారాలు, కోర్టు ఆఫ్ రికార్డు, తదితర అధికాలు ఉన్నాయి. రాష్ట్రపతికి జడ్జీలను నియమించే అధికారాలు, బదిలీచేసే అధికారాలు ఉన్నాయి. హైకోర్టు న్యాయమూర్తులపై పార్లమెంట్ మహాభియోగ తీర్మానం ఆమోదించినచో అట్టివారిని రాష్ట్రపతి తొలగిస్తారు. సుప్రీంకోర్టు రూలింగ్స్ అను పూర్వికాలు నెలకొల్పగా వాటిని హైకోర్టు, ఇతర కోర్టులు పాటిస్తాయి. సుప్రీంకోర్టుకు సమీక్షాధికారం ఉంటుంది. కార్యనిర్వహకశాఖ, శాసన శాఖల చర్యలు రాజ్యాంగ విరుద్ధంగా ఉంటే తగిన విధంగా తీర్పునిచ్చే న్యాయసమీక్షాధికారం సుప్రీంకోర్టుకు ఉంది.

ప్రస్తుత మన రాష్ట్ర న్యాయవ్యవస్థ గురించి తెలిసికొనే ముందు పూర్వ న్యాయవ్యవస్థను తెలుసుకోవడం మంచిది. ఆంధ్రప్రదేశ్‌కు పూర్వం హైదరాబాద్ న్యాయవ్యవస్థ, ఆంధ్రప్రాంతపు న్యాయవ్యవస్థలు ఉండేవి. వాటిని గూర్చి తెలుసుకొందాం.

BRAOU

నాటి హైదరాబాద్ సంస్థానంలో 16 జిల్లాలు, తెలంగాణాలో 9 జిల్లాలు, కర్ణాటకలో 3 జిల్లాలు, మరట్వాడాలో 4 జిల్లాలు ఉండేవి. పరిపాలనా సౌలభ్యం కొరకు సంస్థానం 4 సుబాలుగా విభజింపబడింది. ఒక్కొక్క సుబాలో 4 జిల్లాలుండేవి. సుబాస్థాయిలో డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు ఉండేది. ఇది సివిల్, క్రిమినల్ కేసులను విచారించేది. అప్పీలుచేసికొనేందుకు సంస్థానంలో హైకోర్టు వంటి ప్రత్యేకమైన కోర్టు 1862 వరకు లేదు. అట్టడుగున జిల్లాస్థాయిలో నిజామత్ కోర్టు ఉండేది. క్రిమినల్ కేసులు విచారించేటప్పుడు దాన్ని 'అదాలత్ నిజామత్ పౌజుదారి జిల్లా' అని వ్యవహరించేవారు. దిగువ స్థాయిలో ప్రతి తాలుకాస్థాయిలో మున్సిఫ్ కోర్టు లుండేవి. 1862 వ సంవత్సరంలలో 3 క్రొత్త జిల్లాలైన రాయచూర్, పోల్‌పూర్, నల్‌దుర్గుల నుంచి అపీళ్ళను విచారించేందుకు ఒక డిపార్ట్‌మెంట్ ఏర్పరచబడింది. 1864 నుండి అన్ని జిల్లాలల కోర్టులను సదర్ అదాలత్ - ఇ - దివాని అనే క్రొత్తపేరుతో వ్యవహరించేవారు. 1866 లో జిల్లాలనుంచి వచ్చే అప్పీళ్ళను విచారించేందుకు మహాకుమా మురాఫా అజేల్లా అనే కోర్టును ఏర్పరచారు. ఆకాలంలోనే మజిలిస్ - ఇ - మురాఫా - సదర్ అనే కమిటీని ఏర్పరచారు. దానికి హైకోర్టు స్థాయి కల్పించారు. దానికి జిల్లాకోర్టులనుంచి వచ్చే సివిల్, క్రిమినల్ కేసుల అప్పీళ్ళను విచారించే అధికారం ఉంది. క్రింది కోర్టులపై పర్యవేక్షణ చేసే అధికారంలేదు. 1872 లో దివాన్-బుజ్ ఉల్ బిర్‌సాహి, అదాలత్-ఇ-పోజదారి కోర్టులు రెండును హైకోర్టులో విలీన మయ్యాయి. ఒరిజినల్ సివిల్ కేసులకు, ఒరిజినల్ క్రిమినల్ కేసులకు ఇద్దరు జడ్జీలను నియమించారు. ఈ విధంగ హైకోర్టు ఒరిజినల్ విచారణ అధికారం సంపాదించగలిగింది.

కమిటి వివిధ పేర్లతో మార్పుతో వచ్చింది. 1878లో యూ కమిటి మజ్లీస్ ఎలియూ అదాలత్ సర్కారీ - అలీగా మారింది. న్యాయశాఖ మంత్రి ఆఫీసును రద్దుచేసి ఆయన అధికారాలన్నిటినీ హైకోర్టుప్రధాన న్యాయమూర్తికి బదిలీ చేశారు. 1885 లో హైకోర్టు మార్పులతో పెక్కు రూల్స్‌ను ప్రవేశపెట్టారు. 1926 లో హైకోర్టుకు రాయల్ ఛార్టర్ అనుమతి లభించింది. ప్రధాన న్యాయమూర్తి మిర్జాయార్ బంగ్ కృషి ఫలితమే 1928లో హైకోర్టు చట్టం అమల్లోకి వచ్చింది. 1935లో శాసన సవరణతో కేసులను అతిసులువుగా విచారణ చేయుటజరిగింది.

హైకోర్టు తీర్పులపై అప్పీళ్ళు చేసుకునే అవకాశం ఉంది. ఈ అప్పీళ్ళను నిజాం ఆధ్వర్యంలో వున్న న్యాయవ్యవహారాల కమిటీకి చేయాలి. బ్రిటన్‌లోగల ప్రీవీకౌన్సిల్‌లాగ ఇది నిజాంసంస్థానంలో వున్న అత్యున్నత న్యాయస్థానం. ఈ న్యాయస్థానానికి వచ్చిన అప్పీళ్ళను విచారించి నిజాంకు సలహారూపంలో తీర్పులను తెలియజేస్తుంది. నిజాంయిచ్చే తీర్పు ఆఖరి తీర్పు. ఆ తీర్పుపై ఏ విధమైన అప్పీలుండదు. నిజాం న్యాయాధికారి. హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో విలీనమైనప్పుడు 1935 చట్టం ప్రకారం హైకోర్టు నడిపించబడింది. 1946 లో పోలీసు చర్య తర్వాత హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమవ్వడంతో నిజాం, నిజాం న్యాయ వ్యవహారాల కమిటీ రద్దుయినాయి. హైదరాబాద్ హైకోర్టు తీర్పులపై అప్పీళ్ళను సుప్రీంకోర్టు స్వీకరించింది.

ఇక ఆంధ్ర జిల్లాలలోని విషయం. ఉమ్మడి రాష్ట్రమైన మద్రాసులో 1861 హైకోర్టుల చట్టం ప్రకారంగా మద్రాసు హైకోర్టు 1862 లో ఏర్పడింది. ఇది రాష్ట్రంలో అత్యున్నత న్యాయస్థానం. 1953లో మద్రాసు నుండి తెలుగుబాష మాట్లాడే మూడు జిల్లాలు విడివడి ఆంధ్ర రాష్ట్రంగా ఏర్పడ్డాయి. ఏర్పడిన కొంతకాలానికి 1954 లో ప్రత్యేక హైకోర్టును గుంటూరులో ఏర్పరచారు. కొత్తగా ఏర్పాటైన ఆంధ్రరాష్ట్రం తెలంగాణాలోగల 9 జిల్లాలతో కలిసి 1956 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. 1956 రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారంగా హైదరాబాద్ హైకోర్టు రద్దయింది. దీని స్థానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆవిర్భవించింది. ఈ విధంగా ఏర్పడిన హైకోర్టు భారతదేశంలోని ఏక సంఘటిత (Single integrated) న్యాయవ్యవస్థ క్రమానుగత శ్రేణిలో ఒక భాగం. అయితే ఇండియాలో అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుపై ఏ విధమైన ప్రత్యక్ష పరిపాలనా నియంత్రణలేదు. ఆ విధంగా రాష్ట్ర శాసనసభలచేతగాని, కార్యనిర్వాహక సభచేతకాని హైకోర్టు నియంత్రించబడదు. ఈ ప్రకారంగా మన రాజ్యాంగం నిర్దేశించింది.

7.4 హైకోర్టు

భారతరాజ్యాంగ చట్టంలో 214 నిబంధన ప్రకారం ప్రతిరాష్ట్రానికి ఒక హైకోర్టు ఉంటుంది. 213 నిబంధన ప్రకారం పార్లమెంట్ శాసనం ద్వారా రెండుగాని అంతకంటె ఎక్కువ రాష్ట్రాలకు హైకోర్టును స్థాపించవచ్చు. ఈశాన్య భారతంలో 1971 చట్టంప్రకారం అస్సాం, నాగాలాండ్, మేఘాలయ, మణిపూర్, త్రిపుర రాష్ట్రాలకు కలిసి ఒకే హైకోర్టు గౌహతిలో ఉంది. 216 నిబంధన ప్రకారం ప్రతి హైకోర్టులో ఒక ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించేటప్పుడు ఆరాష్ట్ర గవర్నరును, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదిస్తారు. రాష్ట్రపతి అదనపు జడ్జీలను, యాక్టింగ్ జడ్జీలు 62 సంవత్సరాల వయస్సువరకు పదవిలో కొనసాగవచ్చు. ఆదేనిబంధన ప్రకారం న్యాయమూర్తుల నియామకానికి కావలసిన అర్హతలు 1) భారతీయ పౌరుడై ఉండాలి. 2) న్యాయవాదిగా హైకోర్టులో కనీసం 10

BRAOU

సం.ల అనుభవం కలిగిఉండాలి. లేదా 10 సం. లు పాటు న్యాయసంబంధమైన పదవి నిర్వహించి ఉండాలి. నియమించబడిన న్యాయమూర్తులు 62 సం. వరకు పదవిలో ఉంటారు. (1963 కు ముందు ఈ పరిమితి 60 సంవత్సరాలే). పదవినుండి విరమణ మూడు విధాలుగా చేయవచ్చు. 1) రాష్ట్రపతికి రాజీనామా లేఖను సమర్పించుట, 2) అక్రమ ప్రవర్తనకు, సమర్థతకు తొలగించబడటం, 3) సుప్రీంకోర్టు జడ్జీగా నియమించేటప్పుడు.

ఆంధ్ర ప్రదేశ్‌లో 20 జిల్లా కోర్టులు, 24 అదనపు కోర్టులు ఉన్నాయి. 60 సబార్డినేట్ కోర్టులున్నాయి. జ్యుడీషల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులు 238, జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులు 4, రైల్వేల స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులు 15, రెంట్‌కంట్రోలర్ కోర్టులు 4, క్రిమినల్ కోర్టులు 2, మొబైల్ కోర్టులు 5 ఉన్నాయి. చీఫ్ జడ్జ్, అడిషనల్ చీఫ్ జడ్జీలు 10, అడిషనల్ జడ్జీలు 6, అసిస్టెంట్ జడ్జీలు14, స్మాల్‌కాజ్ కోర్టులలో ఎడిషినల్ జడ్జీలు 1, స్మాల్‌కాజ్‌కోర్టులలో ఎడిషనల్ చీఫ్ జడ్జీలు 2. మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్లు 12, చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ చీఫ్ సెషన్స్ జడ్జి 2, స్పెషల్ జ్యుడిషియరీ మెజిస్ట్రేట్లు, అఫీషియల్ రిసీవర్లు 14, గవర్నమెంట్ ప్లీడర్లు 34, ఎడ్వకేట్ జనరల్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ 1, ఎడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు 2 ఉంటారు.

నగరాలలోను, జిల్లాలలోను, గ్రామాలలోను గల సివిల్, క్రిమినల్ కేసులను విచారించడానికి సబార్డినేట్ జ్యుడిషియల్ కోర్టు లేర్పడినవి. వీటితోపాటు స్మాల్‌కాజ్ కోర్టులు, ట్రిబ్యూనల్ కోర్టులను చేర్చారు. జిల్లా కేంద్రాలలోగల సెషన్స్ కోర్టులు క్రిమినల్ కేసులను విచారణకు స్వీకరిస్తారు. సబార్డినేట్ జడ్జ్‌కోర్టులు నేరాలను స్వీకరిస్తుంది. రాష్ట్ర రాజధానిలో రెండు వేల రూపాయల వరకుగల సివిల్ కేసులను స్మాల్‌కాజ్ కోర్టులు చిన్ని కేసులను విచారిస్తాయి. న్యాయపంచాయతీలు మూడునుంచి 5 గ్రామాల మధ్య ఏర్పడే వివాదాలను గ్రామస్థాయిలో పరిష్కరించుటకు జిల్లాకలెక్టర్ ఏర్పరుస్తారు. రాష్ట్ర గవర్నరర్ హైకోర్టులను సంప్రదించి జిల్లాజడ్జీలను నియమిస్తారు.

రాష్ట్రంలో న్యాయపాలనా వ్యవస్థకు ఒక మంత్రిత్వశాఖ ఉంటుంది. హోమ్‌శాఖ, న్యాయశాఖలు ఈ విషయాలను ఇటీవలి వరకు చూస్తుండేది. ప్రస్తుతం ప్రభుత్వ ప్లీడర్లను నియమించే అధికారం న్యాయశాఖదే. క్రింది కోర్టులలో అన్ని వ్యవహారాలు తెలుగులోనే నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేసులను త్వరగా పరిష్కరించడానికి రాష్ట్రంలో సుప్రీంకోర్టు బెంచీని ఏర్పాటుచేయాలని రాష్ట్రప్రభుత్వం కోరుతుంది. అలాగే హైకోర్టు బెంచీలను సర్కార్ జిల్లాలో, రాయలసీమలో ఏర్పాటుచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికారాలను స్థూలంగా ఆరు విధాలుగా విభజించవచ్చు. 1 ఒరిజినల్ జ్యూరిస్‌డిక్షన్, 2) అప్పిలేట్ అధికారాలు, 3) పర్యవేక్షణ అధికారాలు, 4) అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్స్. 5) రిట్‌లను జారీచేసే అధికారాలు, 6) క్రింది కోర్టులను నియంత్రించే అధికారాలు.

భారత రాజ్యాంగ చట్టంలోని 226 నిబంధన ప్రకారం పౌరుల హక్కులను రక్షించడానికి హైకోర్టు రిట్‌లను జారీచేయవచ్చు. వ్యక్తుల, సంస్థల, ప్రభుత్వహక్కులను కాపాడటానికి, నిలుపుదలకు, ఉత్తరువులను జారీచేయవచ్చు. ఆ విధమైన నిలుపుదల ఉత్తరువులను ప్రతిక్షిప్తవాదన విని జారీ చేయాలి. వివాహాలు, విడాకులు, వీలునామాలు, నౌక సంబంధమైన వివాదాలు, కోర్టు ధిక్కరణ నేరాలు మొదలైన వాటి విషయాలలో హైకోర్టుకు ఒరిజినల్ అధికారాలుంటాయి. హైకోర్టు ఏ జిల్లాలో

BRAOU

ఉంటుందో ఆ జిల్లా న్యాయస్థానంగాను, అది విధులు నిర్వహిస్తుంది. కలకత్తా, మద్రాసు, బొంబాయి హైకోర్టు సివిల్, క్రిమినల్ నేరాలపై ఒరిజనల్ అధికారాలు చెలాయిస్తాయి. కాని విచారించే కేసు విలువ సుమారు రు. 20,000 ఉండాలి. రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించి అర్థవివరణచేసే అధికారం కూడ హైకోర్టుకు ఉంది. రాజ్యాంగానికి భిన్నంగా శాసనాలుంటే అవి చెల్లవని ధ్రువీకరించే అధికారం కూడా ఉంది. హైకోర్టు ఇచ్చే తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకొనుటకు అనుమతి ఇస్తారు. రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం ఉంది కాబట్టి హైకోర్టుకు న్యాయసమీక్షాధికారం ఉందని భావించవచ్చు.

హైకోర్టు క్రింది కోర్టులనుంచి వచ్చే సివిల్ క్రిమినల్ అప్పీళ్ళను విచారిస్తుంది. హైకోర్టు ఇచ్చిన తీర్పులు దిగువ స్థాయి కోర్టులకు మార్గదర్శకంగా ఉంటాయి.

క్రింది కోర్టులు నిర్వహిస్తున్న కార్యక్రమాలపై, పనితీరుపై హైకోర్టు న్యాయమూర్తులు పర్యవేక్షణచేస్తారు. అప్పడప్పుడు వారి అధికార నిర్వహణను పరిశీలిస్తారు. అవసరమని తోస్తే దిగువ న్యాయస్థానాల పనుల నిర్వహణకు కొన్ని నియమ నిబంధనలు రూపొందిస్తారు. రాష్ట్రంలో నెలకొనివున్న ట్రిబ్యునల్స్‌కు కూడా కొన్ని వ్యవహారాలు అప్పగించి వాటి నిర్వహణను పర్యవేక్షిస్తారు. కోర్టులో సిబ్బందిని నియమిస్తారు. జీతాలుకూడా నిర్ణయిస్తారు. కోర్టుకేసులను ఒక కోర్టునుండి మరొక కోర్టుకు బదిలీ చేస్తారు. కేసులను పునఃపరిశీలించుటకు ఆదేశాలు జారీచేస్తారు. హైకోర్టు తీర్పులను ఏ విధంగాను వ్యక్తులుగాని, ప్రయివేట్ సంస్థలుగాని, ప్రభుత్వంగాని, శాసనసభ్యులుగాని విమర్శించకూడదు. హైకోర్టు విచారణ జరిపిన సమస్యపై శాసనసభగాని, ఇతర సంస్థలుగాని, వ్యక్తులుగాని, కార్యనిర్వాహక వర్గంకాని ఏ విధంగాను చర్చించరాదు.

రాజ్యాంగం 227 నిబంధన ప్రకారం హైకోర్టుకు క్రింది కోర్టులపైన, ట్రిబ్యునల్స్‌పైన నియంత్రణచేసే అధికారం ఉంది. క్రిందికోర్టుల పనివిధానానికి అవసరమైన నియమనిబంధనలను తయారుచేసే అధికారం హైకోర్టుకు ఉంది. క్రింది కోర్టులపై పటిష్ఠమైన నియంత్రణాధికారాలు కలిగియుండే నిమిత్తం ఒక్కొక్క న్యాయాధికారి జారీచేసిన పనిని మూడు నెలలకొకసారి హైకోర్టు సమీక్షించి అవసరమైనచోట వారికి అనువైన ఆదేశాలను జారీచేస్తుంది. హైకోర్టు సిబ్బందిపై ప్రధాన న్యాయమూర్తికి అధికారం ఉంది. అన్ని తరగతుల సిబ్బందిని నియమించడం, తొలగించడం వంటి అధికారాలు ప్రధానన్యాయమూర్తికి ఉంటాయి. మరి జిల్లా జడ్జీల నియామకంలోను, ప్రమోషన్ ఇవ్వడంలోను ప్రముఖపాత్ర వహించేది ప్రధాన న్యాయమూర్తే.

226 వ రాజ్యాంగ నిబంధన ప్రకారం హైకోర్టుకు పౌరుల ప్రాథమిక హక్కుల పరిరక్షణార్థంకాని, మరే ఇతర ప్రయోజనాల దృష్ట్యాకానీ రిట్‌లను (Writ) జారీచేసే అధికారం ఉంటుంది. హెబియస్ కార్పస్, మాండమస్, కోవారెంటో, ప్రొహిబిషన్, సెర్షియోరాలో రిట్‌లను జారీచేస్తుంది. తన పరిధిలోకివచ్చే అధికారులకు వ్యక్తులకు ఆదేశాలను, సూచనలను ఈ రిట్‌లలో జారీచేయవచ్చు. 42వ రాజ్యాంగ సవరణద్వారా "మరే ఇతర ప్రయోజనాలదృష్ట్యానైనా ఆజ్ఞలు" జారీచేసే అధికారం హైకోర్టుకు లేకుండా చేశారు. కాని 43 వ రాజ్యాంగ సవరణ ద్వారా తిరిగి హైకోర్టుకు ఆ అధికారాలు కల్పించారు. రిట్‌లను జారీ చేయటంలో సుప్రీంకోర్టు కంటె హైకోర్టుకు ఎక్కువ అధికారాలుంటాయి. 32 వ నిబంధన ప్రకారం సుప్రీంకోర్టుకు ఈ విధమైన రిట్‌ల ద్వారా పౌర హక్కులను రక్షించుటకు అధికారాలు కల్పించారు. కాని 226 వ నిబంధన ప్రకారం పౌరహక్కులను, శాసన సంబంధమైన హక్కులను రక్షించుటకు హైకోర్టుకు అధికారాలిచ్చారు. ఈ విధంగ సుప్రీంకోర్టుకంటె హైకోర్టుకు ఎక్కువ ప్రాముఖ్యం ఉంది. ఇక దావాలను గూర్చి తెలుసుకుందాం.

EBAOU

హెబియస్ కార్పస్ అనేది లాటిన్ పదం. దీని అర్థం "శారీరకంగా తీసుకురావాలి" (You may have the body) హెబియస్ కార్పస్ అంటే వ్యక్తిని హాజరుపరచడం. ఒక వ్యక్తిని ఎవరైనా నిర్బంధించి ఉంచితే, ఆనిర్బంధితుడిని హాజరు పరచాల్సిందిగా న్యాయస్థానం ఇచ్చే ఉత్తరువునే బందీ ప్రత్యక్ష అధి లేఖ' అంటారు. ఈ రిట్ (Writ) ముఖ్య లక్షణమేమిటంటే నిర్బంధం చట్టబద్ధంగా జరిగిందో లేదో నిర్ణయించడమే. నిర్బంధితుడిని కోర్టులో హాజరుపరచి తదుపరి ఉత్తరువులకు తలవంచాలని కోర్టు జారీచేసే ఆదేశం సారాంశం. నిర్బంధితుడు స్వయంగాకాని, అతని తరపున మిత్రులుగాని, బంధువులుగాని దరఖాస్తు పెట్టుకుంటే వెంటనే కోర్టు ఈ రిట్‌ను జారీచేస్తుంది. ఈ రిట్ వ్యక్తి స్వాతంత్ర్యానికి రక్షణ కల్పిస్తుంది. వ్యక్తిగత స్వేచ్ఛకు దీన్ని మూలస్తంభంగా పేర్కొనవచ్చు. న్యాయస్థానంతో నిమిత్తంలేక, పౌరుని హక్కుగా పొందడం జరుగుతుంది.

మాండమస్ అనగా ఆదేశం. ఒక ప్రభుత్వ అధికారి ఎవరైనా తన అధికార విధుల్లో భాగమైన ఒక చర్యను తీసుకోవడంలో విఫలుడై ఆ రీత్యా ఒక వ్యక్తికి నష్టం కలిగించినప్పుడు ఆ చర్యను అమలుపరచాలని అతడిని ఈ రిట్ ద్వారా ఆదేశిస్తారు. న్యాయస్థానం కార్పొరేషన్‌కుగాని, ఆఫీసర్‌కుగాని, క్రింది న్యాయస్థానానికిగాని, చట్టరీత్యాగాని, ఉద్యోగరీత్యాగాని చేయవలసిన పనిని వెంటనే చేయాలని ఆదేశం ఇస్తారు. ప్రభుత్వాధికార్లు తమ విధుల్ని న్యాయబద్ధంగా నిర్వించాలనేది ఈ రిట్ ముఖ్య లక్షణం. ఈ రిట్‌లను పౌరులు హక్కుగా పొందడం జరగదు. కోర్టునివేదిక ద్వారా దీనిని జారీచేస్తారు. ఒక ప్రత్యామ్నాయ పరిష్కారమార్గం లభ్యమైతే ఈ రిట్‌ను జారీచేయరు. పరిపాలనా పరమైన లోపాలపై న్యాయసంబంధమైన నియంత్రణ పద్ధతుల దృష్ట్యా ఇది చాలా ప్రభావం కల్గించే రిట్.

మాండమస్ చర్య తీసుకోవాలని ఆదేశించేదికాగా, అనిషేధంగా (ప్రోహిబిషన్) చర్య తీసుకోరాదని ఆదేశిస్తుంది. ఇది న్యాయపరమైన నిషేధపు ఉత్తరువు. ఒక ఉన్నత న్యాయస్థానం క్రింది న్యాయస్థానానికి తన అధికార పరిధిని దాటి వెళ్ళవద్దని ఇచ్చే ఉత్తర్వునే నిషేధం అంటారు. న్యాయ విచక్షణ పరిధిని అధిగమించి వ్యవహరించకుండా న్యాయనిర్ణయ వ్యవస్థలనూ, అటువంటి ఇతర సంస్థలను నివారించడానికి లేదా ఒక క్రిందిస్థాయికోర్టుతో సై స్థాయికి చెందిన న్యాయవిచక్షణ పరిధిలో ప్రమేయం కల్పించుకొనడాన్ని నిరోధించడానికి యూ రిట్‌ను జారీచేస్తారు. ఈ రిట్‌ను హక్కుగా పొందవచ్చు. ఈ రిట్‌ను న్యాయస్థాన అర్ధన్యాయస్థాన ట్రిబ్యునల్స్‌పైన జారీచేయవచ్చు.

న్యాయస్థానం ఒక పనిని చేయమని లేదా వద్దని ఒక వ్యక్తికి ఇచ్చే ఉత్తరువునే "నిషేధాజ్ఞ" అని అంటారు. దీన్ని రెండు తరగతులుగా విభజించవచ్చు. 1) కర్తవ్యాదేశ నిషేధాజ్ఞ (Mandatory), 2) నిరోధక నిషేదాజ్ఞ (Preventive) ఒక పనిని చేయమని నిషేదాజ్ఞ జారీచేస్తే, దానిని కర్తవ్య నిషేదాజ్ఞ అని అంటారు. ఈ రిట్ ముఖ్యలక్షణమేమంటే సరిదిద్దశక్యంగాని నష్టాన్ని Irreparable Damage) నిలిపివేయటమే. వ్యక్తుల ప్రయోజనాత్మక హక్కులకు తీరని నష్టం ఆపాదించే చర్యను అమలుపరచకుండా ఒక ప్రభుత్వాధికారిని నిరోధించడానికి ఈ రిట్ ఉపయోగపడుతుంది. నిరోధక నిషాదాజ్ఞకూ నిషేధానికి పోలికలున్నాయి. ఈ రెండు రిట్‌లలోను ఒక పనిని చేయమని ఉత్తర్వులను జారీచేస్తారు. అంతేకాకుండా అరెండింటికి తేడాలుకూడా ఉన్నాయి. పరమాదేశ అధిలేఖను ప్రయివేటు వ్యక్తులకు వ్యతిరేకంగా జారీ చేయరు. నిషేదాజ్ఞ ప్రయివేట్ శాసన ప్రక్రియే.

షెర్షియోరం అనగా నిశ్చయంచేసుకోవడం అని అర్థం. న్యాయసంస్థకాని అటువంటి మరో సంస్థ కానీ దాని న్యాయనిర్ణయాధికార పరిధిని అధిగమించినట్లయితే, ఆ సంస్థ ఆదేశాన్ని లేదా నిర్ణయాన్ని రద్దుచేసేందుకు యీ దావా వినియోగపడుతుంది. క్రింది న్యాయస్థానంలో లేదా ట్రిబ్యునల్‌లో అనుసరించే ప్రక్రియ చట్టబద్ధంగా లేకపోతే పై న్యాయస్థానం క్రింది న్యాయస్థాన ప్రోసీడింగ్స్‌ను ఆపుచేసి రికార్డులను పంపమని ఇచ్చే ఉత్తర్వునే ఉత్ప్రేషణ అధిలేఖ అని అంటారు. ఉత్ప్రేషణ అధిలేఖ, నిషేధం రెండును పోలికలను కలిగి ఉంటాయి. ఈ రెండింటి లక్ష్యం కూడా ఒకటే. న్యాయాధికారాన్ని పర్యవేక్షించడమే. ఆరెండింటికి కూడా తేడా ఉంది. నిషేధం క్రింది కోర్టు విచారణ ప్రోసీడింగ్స్‌ను ఆపుచేస్తుంది. ఉత్ప్రేషణ అధిలేఖ కింద ఉన్నత న్యాయస్థానం కిందికోర్టు ప్రోసీడింగ్స్‌ను తెప్పించుకొని దాని విచారణ చట్టబద్ధంగా లేకపోతే, ఆ నిర్ణయాన్ని కొట్టివేయవచ్చు. పరిపాలనా చర్యలపై న్యాయసంబంధ నియంత్రణ దృష్టితో పరిశీలిస్తే, యీ రిట్ అంతముఖ్యమైనదికాదని భావించవచ్చు.

కోవారంటో అనగా 'ఏ అధికారంతో' అని అర్థం. ఎవరైన ఒకరు తన విధ్యుక్తధర్మానికి చెందని ప్రభుత్వకార్యాలయంలో పనిచేస్తున్నప్పుడు, కోర్టువారు యీరిట్‌ను జారీచేసి, ఆకార్యాలయంలో ఆవ్యక్తి, పనిచేయడం న్యాయబద్ధమాకాదా అని విచారిస్తారు. ఆ విచారణలో ఆధారాలు సముచితంగా లేవని తేలినట్లయితే ఆ వ్యక్తి ఆకార్యాలయంనుండి తొలగించబడతాడు. ఇట్లాంటి వాటిలో సాధారణంగా ఒక వ్యక్తిని పదవినుంచి తొలగించడమే తీర్పుగా ఉంటుంది. కాని ఆ వ్యక్తి తనకు హక్కువున్నదని రుజువు చేసుకో గలిగితే అతనే తిరిగి పదవిలో ఉంటాడు. ఈ రిట్ మరిముఖ్యంగా ప్రభుత్వకార్యాలయాల్లో అక్రమచొరబాటును నిరోధించేందుకు శక్తిమంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది.

హైకోర్టుకు సబార్డినేట్ కోర్టులను, ట్రిబ్యునల్స్‌ను పర్యవేక్షణచేసే అధికారం ఉంది. సివిల్, క్రిమినల్ కేసుల విషయంలోను, సెబ్బంది విషయంలోను అన్ని విధాలుగా హైకోర్టు పర్యవేక్షణ చేస్తుంది. అంతేగాకుండా తగు విధంగా క్రిందికోర్టులకు సూచనలను కూడా ఇస్తుంది. ఫీజులను కూడా నిర్ణయిస్తుంది. పరిపాలనా విషయాలపైననేగాక న్యాయవిషయాలపై కూడ పర్యవేక్షణ చేస్తుంది. హైకోర్టు కోర్ట్ ఆఫ్‌రికార్డుకూడ.

BRAOU

7.5 సబార్డినేట్ కోర్టులు

జిల్లాల్లో సివిల్, క్రిమినల్ కేసులను విచారించడానికి వేరు వేరు న్యాయస్థానాలున్నాయి. సివిల్ కేసులను విచారించే న్యాయస్థానాల్ని జిల్లాకోర్టులని, క్రిమినల్ కేసులను విచారించే న్యాయస్థానాలను జిల్లా సెషన్స్‌కోర్టులని అంటారు. జిల్లాకోర్టు జిల్లాజడ్జి ఆధ్వర్యంలో ఉంటుంది. జిల్లాజడ్జి సివిల్, క్రిమినల్ కేసులను జిల్లాకోర్టులో విచారిస్తాడు. జిల్లా సివిల్ కేసులను విచారించేటప్పుడు జిల్లా జడ్జిగాను, క్రిమినల్ కేసులను విచారించేటప్పుడు జిల్లా సెషన్స్ జడ్జిగాను వ్యవహరిస్తారు. జిల్లా సెషన్స్ కోర్టులో సెషన్స్‌జడ్జికి మరణ శిక్షతో సహా అన్ని శిక్షలను విధించే అధికారం ఉంటుంది. క్రిందిస్థాయికోర్టుల నుంచివచ్చే అప్పీళ్ళను కూడా స్వీకరిస్తారు. సివిల్ విషయాలను పరిష్కరించుటకు జిల్లాలో దిగువ సబార్డినేట్ జడ్జీ కోర్టులుంటాయి. వీటికి దిగువస్థాయిలో మున్సిఫ్‌మేజస్ట్రేట్ కోర్టులు, ఒకటవ, రెండవ, మూడవ తరగతి మేజిస్ట్రేట్ కోర్టులు ఉంటాయి. వీటికి ప్రత్యేక అధికారాలు, విధులు గలవు.

కేసులను త్వరితంగా విచారించడానికి పైన పేర్కొన్న న్యాయస్థానాలేకాక మనరాష్ట్రంలో 18 సంచార న్యాయస్థానాలున్నాయి. అందులో 6 సంచార న్యాయస్థానాలు హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలో ఉన్నాయి. వాటిలో ఒకటి మునిసిపల్ కేసులను విచారించడానికి, రెండు సంచార న్యాయస్థానాలు మోటారు వాహనాల చట్టానికి సంబంధించిన కేసులు విచారించటానికి మూడు సంచార న్యాయస్థానాలు రాష్ట్రరోడ్డు రవాణాసంస్థ బస్సులలో టికెట్టు లేకుండా ప్రయాణించే వారి కేసులను విచారించడానికి ప్రవేశపెట్టబడ్డాయి.

భారతశిక్షాస్మృతి 1955 పౌరహక్కుల రక్షణ చట్టం క్రింద షెడ్యూలు కులాల, తెగలకు చెందిన వారికేసులను విచారించానికి 7 ప్రత్యేక సంచార న్యాయస్థానాలున్నాయి. ఆ విధమైన సంచార న్యాయస్థానాలు పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, చిత్తూరు, కడప, మహబూబ్‌నగర్, శ్రీకాకుళం, మెదక్ జిల్లాలలో ఉన్నాయి.

మోటారు వాహనాల చట్టం క్రింద కేసులను విచారించడానికి విజయవాడ, గుంటూరులలో రెండు సంచార న్యాయస్థానాలున్నాయి. రాష్ట్రరోడ్డురవాణా సంస్థల బస్సులలో టికెట్టులేకుండా ప్రయాణంచేసే వారిని విచారించటానికి రెండు సంచార న్యాయస్థానాలు విశాఖపట్నం, వరంగల్‌లలో ఉన్నాయి. విజయవాడలో మునిసిపల్ చట్టం క్రింద నేరాలను విచారించడానికి ఒక సంచార న్యాయస్థానం ఉంది.

ఫ్యాక్టరీల చట్టం, కార్మికులచట్టం క్రింద కేసులను విచారించడానికి మున్సిఫ్ మేజిస్ట్రేట్ తరగతి కోర్టులు హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ నగరాలలో ఉన్నాయి. ఇవి ఆయాచోట్ల దాఖలయ్యే కేసులను మాత్రమే విచారిస్తాయి.

BRAOU

హైదరాబాద్‌లో పారిశ్రామిక వివాదాలను విచారించడానికి రెండు ట్రిబ్యునల్స్‌ను, కార్మిక వివాదాలను విచారించడానికి ఒక లేబరుకోర్టు ఉన్నాయి. అమ్మకపు పన్ను చట్టానికి సంబంధించి వివాదాలను విచారించుటకు ఒక అప్పిలేట్ ట్రిబ్యూనల్ ఉంది. వీటితోపాటు రాష్ట్ర రవాణా అప్పిలేట్ ట్రిబ్యూనల్, ప్రిసైడింగ్ కార్యాలయాలు హైదరాబాద్‌లో ఉన్నాయి.

కార్మిక వివాదాలను విచారించడానికి గుంటూరులో ఒక లేబర్‌కోర్టుంది. ఆవిధంగానే కార్మిక వివాదాలను పరిష్కరించుటకు జిల్లాజడ్జీల అధ్యక్షతన మరో మూడు లేబర్ కోర్టులు, అనంతపురం, విశాఖపట్టణం, వరంగల్‌లో ఉన్నాయి. వీటితోపాటు హైదరాబాద్‌లో రెండు, సికింద్రాబాద్‌లో ఒకటి చొప్పున రెండు రెంట్‌కంట్రోలింగ్ బోర్డులను నెలకొల్పుటకు ప్రభుత్వం నిర్ణయించింది.

రాష్ట్ర ప్రభుత్వం తరపున న్యాయస్థానాలలో వాదప్రతివాదనలు జరిపే నిమిత్తం న్యాయసలహాదార్లున్నారు. వీరికయ్యే ఖర్చులు, జీతభత్యాలు మొదలైనవి రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుంది. హైకోర్టులో ప్రభుత్వం తరపున విచారించడానికి 1) అడ్వకేట్ జనరల్ 2) అదనపు అడ్వకేట్ జనరల్. 3) ప్రభుత్వప్లీడర్లు ఇద్దరు, 4) జూనియర్ గవర్నమెంట్ ప్లీడర్లు 28 మంది 5) పబ్లిక్ ప్రాసిక్యూటర్, 6) అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఇద్దరు ఉంటారు.

1980 సంవత్సరంలో వేదలకు, బలహీన వర్గ ప్రజలకు సరి అయిన న్యాయాన్ని అందించేందుకు రాష్ట్రంలో రాష్ట్రప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది. మొదటి తరగతి, రెండో తరగతి మేజిస్ట్రేట్ కోర్టులలో ప్రతిహాదన చేసుకోలేని అపరాధులకు ఉచితంగా న్యాయసహాయం ఈ పథకం

ద్వారా లభిస్తుంది. మొదట్లో నెలకు రూ. 300 లు మించిన నెలసరి ఆదాయం కల్గినవారు రూ. 6000 లకు మించని ఆస్తికల్గినవారు ఈ న్యాయసహాయపథకం ద్వారా సహాయం పొందేవారు. ఆ తర్వాత ఈ పరిమితులను రూ. 500 రూ 1000 కు పెంచారు.

ప్రతి జిల్లాలోను ఒక జిల్లా న్యాయసహాయ న్యాయసలహా సంఘం ఉంది. హైకోర్టులో హైకోర్టు న్యాయసహాయ సలహా సంఘం ఉంది. వీటితోపాటు పైస్థాయిలో ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ సహాయ, ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ సలహా సంఘం ఉంది. ఇవన్నీ తమ తమ పరిధులలో కేసులను విచారించి న్యాయం చేకూర్చుతాయి. ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వ పథకం క్రింద కొంతధనాన్ని మంజూరుచేస్తుంది.

మనరాష్ట్రంలో ఇప్పటికే సర్వీసులో ఉన్నవారికి క్రొత్తగా నియమించబడిన న్యాయశాఖ అధికారులకు క్రొత్త పద్ధతిలో శిక్షణ ఇచ్చే నిమిత్తం రాష్ట్రప్రభుత్వం "ఆంధ్రప్రదేశ్ న్యాయపరిషత్" ను 1986 ఆగష్టులో ఏర్పాటు చేసింది. దాని కార్యాలయం హైదరాబాద్‌లో ఉంది.

ఈ న్యాయపరిషత్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీసు ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలీసు ప్రాసిక్యూటింగ్ ఆఫీసర్లకు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తుంది. ఆరు మాసాల సర్వీసుగల వారందరికి ఈ శిక్షణ పదుపాయం లభిస్తుంది. ఆ విధంగానే హైకోర్టు, ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్స్, సచివాలయం, ప్రభుత్వ ఇతర శాఖలలోని పరిపాలనా విభాగాలకు చెందిన లైజాన్ ఆఫీసర్లకు కూడ శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది.

7.6 న్యాయమూర్తుల నియామక విధానాలు

DDE&OU

న్యాయ నిర్ణయాలు చేసే న్యాయమూర్తులు చట్టానికి సంబంధించిన ఆర్థిక, సాంఘిక స్థితిగతులు తెలిసినవారై ఉండాలి. వ్యక్తిగతంగా సత్ప్రవర్తన కలవారై, ఏ రాజకీయపార్టీని బలపరచక తటస్థంగా ఉండాలి. అటువంటి న్యాయమూర్తులను నియమించుటకు ప్రస్తుతం మూడురకాల పద్ధతులున్నాయి. 1) శాసనసభల ద్వారా ఎన్నుకునే పద్ధతి. 2) ప్రజలచే ఎన్నుకొనే పద్ధతి, 3) కార్యనిర్వాహకశాఖ నియమించేపద్ధతి:

శాసన సభల ద్వారా ఎన్నుకొనే పద్ధతి స్విట్జర్లాండ్ దేశంలో ఉంది. ఎగువసభ, దిగువసభలు కలిసి సమావేశమై న్యాయమూర్తులను ఎన్నుకొంటాయి. ఈ విధంగా శాసనసభద్వారా ఎన్నుకునేపద్ధతి కొంతవరకు మేలైనదని చెప్పవచ్చు. కారణమేమిటంటే ఓటర్లు ఎన్నుకొనే సమయంలో ఏర్పడే కోలాహలం, గందరగోళం కంటే ఈ శాసనసభ ఎన్నుకొనే పద్ధతి మంచిది. అంతేకాకుండా ఎన్నికల నిర్వహణ తక్కువ ఖర్చుతో కూడినదని, శాసనసభ్యులు యోగ్యతకలవారిని న్యాయమూర్తులుగా ఎన్నుకొంటారనే విశ్వసించవచ్చు. ఈ విధానంలో కొన్నిలోపాలుకూడా కనబడతాయి. న్యాయశాఖ శాసనసభ ఆధీనంలో పనిచేసే వ్యవస్థగా మారుతుంది. ఊస్కో చెప్పినట్లు విద్యావివేక గంధం గలవారై అన్ని అర్హతలు గలవారిని న్యాయమూర్తి పదవికి ఎన్నుకోగల్గుతారనేది ఒట్టి ఊహ మాత్రమే.

ప్రజలు న్యాయమూర్తులను ఎన్నుకొనే పద్ధతి రష్యాలో ఉంది. కొన్ని స్విట్జర్లాండ్ రాష్ట్రాలలోను, అమెరికారాష్ట్రాలలోను ఉంది. ఈ పద్ధతిలో సుగుణ మేమిటంటే న్యాయస్థానాలు కూడా ప్రజాసార్వభౌమత్వాన్ని ప్రతిబింబిస్తాయి. న్యాయమూర్తుల తీర్పుల్లో వ్యక్తి దృక్పథంకంటె సమిష్టిదృక్పథం చోటుచేసుకోంటుంది. లోపాలేమిటంటే న్యాయమూర్తులు ఎన్నికకావడానికి బదులు రాజకీయ నేత్తలు ఎన్నికవుతారు. న్యాయప్రమాణాలు దిగజారుతాయి. ఇది అంతగా బహుజనాదరణ పొందలేదు. ఓటర్లు

న్యాయమూర్తుల కుండవలసిన లక్షణాలను సరిగా అంచనా వేయలేరు. న్యాయమూర్తులు కార్యనిర్వాహక శాఖచే ఎన్నికయ్యే పద్ధతి ఆధునిక కాలంలో అన్ని రాజ్యాలు అవలంబిస్తున్నాయి. ఇదే శ్రేష్ఠమైన పద్ధతి అని చెప్పవచ్చు. ఈ పద్ధతిని రూపొందించినవారు లాస్కీ. లాస్కీ పద్ధతిలో కార్యనిర్వాకశాఖ నియమ ప్రమాణాలను పాటించి న్యాయమూర్తుల నియామకం చేస్తుంది. దాని మూలంగా న్యాయశాస్త్రంలో అనుభవమున్న వారు ఎన్నికవ్వడానికి అవకాశం దొరుకుతుంది. న్యాయాభివృద్ధికి అటువంటివారు తోడ్పడుతారు. కొందరు ఈ పద్ధతిని విమర్శిస్తారు. కార్యనిర్వాహకశాఖ రాజకీయ తంత్రాన్ని నడిపి తమకు అనుకూలమైన వారిని న్యాయమూర్తులుగా నియమిస్తుందని వీరి అభిప్రాయం. కార్యనిర్వాహక శాఖ న్యాయమూర్తులను ఎన్నుకొంటుందిగాని దానికి తొలగించే అధికారం లేదు. దానికి రాజ్యాంగ చట్టబద్ధమైన ప్రక్రియను ఆశ్రయించాల్సి ఉంటుంది. ఆకారణంవల్ల న్యాయశాఖ న్యాయవిలువలను కాపాడి ఉన్నత న్యాయప్రమాణాలను నిలబెట్టగల్గుతుంది.

భారతరాజ్యాంగములోని 222 అధికరణ న్యాయమూర్తులను ప్రధాన న్యాయమూర్తి అనుమతితో ఒక హైకోర్టునుండి మరొక హైకోర్టునకు రాష్ట్రపతి బదిలీ చేయవచ్చునని పేర్కొంది. ఎస్. పి. గుప్తాకేసు (1983) విషయంలో న్యాయమూర్తుల నియామకంలోగాని, వారిబదిలీల విషయంలోగాని ప్రధానన్యాయమూర్తి పాత్ర అంతగా ఉండదని అప్పటి కోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పునకు కట్టుబడి ఉంటారా అన్న విషయంపై కోర్టుఉద్దేశాన్ని తెలుసుకోగోరుతూ సుప్రీంకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ ఒక పిటిషన్‌ను దాఖలు చేసింది. అక్టోబరు 6, 1993 న సుప్రీంకోర్టు 7 -2 మెజారిటీతో రూలింగ్ ఈ విధంగా యిచ్చింది. సుప్రీంకోర్టుకు, హైకోర్టుకు న్యాయమూర్తుల నియామకాలు, బదిలీల విషయం భారత న్యాయమూర్తి అభిప్రాయానికి అనుగుణంగా వ్యవహరించాలని, కనీసంగా రాజ్యాంగంలోని 124(2), 217(1) అధికరణాల క్రింద సంప్రదింపుల రూపంలోనైనా అభిప్రాయాన్ని తీసుకోవడం అవసరమని కోర్టు స్పష్టం చేసింది.

BRAOU

న్యాయమూర్తులలో బంధుప్రీతి, అవినీతి, ఆశ్రిత పక్షపాతం పేరుకుపోయినందున బదిలీలు అవసరం. కావున వాటిని గూర్చి క్లుప్తంగా తెలుసుకుందాం.

1993 ఆగష్టు 28 న పంజాబ్, హర్యానా హైకోర్టు బార్ అసోసియేషన్ భారత ప్రధానన్యాయమూర్తి వెంకటచలయ్య గౌరవార్థం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేంద్రన్యాయశాఖ మంత్రి హెచ్. ఆర్. భరద్వాజ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జె. యస్. వర్మ, జస్టిస్ కుల్దీప్‌సింగ్, జస్టిస్ యం. యం. పూంచ్, జస్టిస్ ఎ. ఎస్ ఆనంద్, రాజస్థాన్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, పంజాబ్ - హరియానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ హరియానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ హరియానా హైకోర్టుబార్ అసోసియేషన్ నభ్యుడు అనుపమ గుప్త తన ప్రసంగంలో చండీఘర్ హైకోర్టులో ఉన్న మొత్తం 28 మంది న్యాయమూర్తుల్లో నగం మందికి అదే కోర్టులో న్యాయవాద వృత్తిలో ఉన్న బంధువులున్నారని, ఎనిమిది మంది న్యాయమూర్తులకు బహళ సంఖ్యలో ప్లీడర్లు బంధువులని పేర్కొన్నారు. న్యాయమూర్తుల అండదండలుగల అడ్వకేట్లు హైకోర్టు సిబ్బందిని బుట్టలో వేసుకొని తమకు అనుకూలంగా ఉత్తర్వులిచ్చే న్యాయమూర్తుల దగ్గర కేసులు పోస్టుచేయించుకుంటున్నారని కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు. అంతేగాకుండా తమ బంధువులైన న్యాయమూర్తి దగ్గర తాము వాదించకుండ ఎవరో ఒక ప్లీడరును నుంచోబెట్టి ఉత్తర్వులు పొందుతున్నారని, ప్రభుత్వన్యాయవాదుల పదవులు, ప్రభుత్వ సంస్థల

స్టాండింగ్ కౌన్సిల్ జడ్జీల బంధుజనానికి దక్కుతున్నాయని గుప్తా వాపోయారు. ఈ ప్రసంగాన్ని వినలేక ఆకార్యక్రమం నుంచి కేంద్రమంత్రి, ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులు, చివరకు వాకౌట్ చేశారు. పాట్నాలోకూడా ప్రధానన్యాయమూర్తికి ఈ పరిస్థితే ఎదురైంది. పాట్నాలోకూడా ప్రధానన్యాయమూర్తికి దరిమిలా బదిలీల విషయంలో ప్రధాన న్యాయమూర్తి నిర్దిష్ట చర్యలు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో, ఇతర కోర్టులలోవలె ఆరాష్ట్రానికి చెందిన 20 మంది న్యాయమూర్తులలో 11 మంది బంధువులు ప్లీడర్లుగా ప్రాక్టీసు చేస్తున్నారు. అలాగే బొంబాయి హైకోర్టులో ఆకోర్టుకు చెందిన 19 మంది న్యాయమూర్తుల బంధువులు అదే హైకోర్టులో లాయర్లుగా ఉన్నారని తెలియవచ్చింది.

ఈ బదిలలు అవసరమని భావించిన ప్రముఖ న్యాయమూర్తుల అభిప్రాయాలను కూడా పరిశీలించుదాం.

1. ఈ విధమైన బంధుప్రీతి, ఆశ్రిత పక్షపాతం జాఢ్యాల్ని అరికట్టి, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కల్గించాల్సిన ఆవశ్యకతను సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టీస్ వి. ఆర్. కృష్ణయ్యర్ పలు సందర్భాల్లో సూచించారు.

2. న్యాయవాదులు 'సన్' స్ట్రోక్‌కు గురికాకుండా చర్యలు తీసుకోవాలని, వారు బంధుప్రీతికిలోనుగాకుండా చూడం కోసం భారీ ఎత్తున బదిలీలు చేపట్టడమే శ్రేయస్కరమని హైదరాబాదులో బూర్గుల రామకృష్ణారావు స్మారకోపన్యాసంలో (1992) ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ రాజేంద్రసచార్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

3. బదిలీలు ఆవశ్యకమని బొంబాయి హైకోర్టు నుండి ప్రధాన న్యాయమూర్తి జస్టీస్ పి. డి. దేశాయ్ పేర్కొన్నారు.

4. హైకోర్టు న్యాయమూర్తుల నియమకాలు, బదిలీల విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్ణయమే శిరోధార్యమని తొమ్మిది మంది జడ్జీల సుప్రీంకోర్టు ధర్మాసనం (1993) పేర్కొంది. ఈ తీర్పు ప్రకారం బదిలీచేయబోయే ముందు సంబంధిత న్యాయమూర్తిని అడగవలసిన అవసరంలేదు. న్యాయమూర్తులు ఏఏ కోర్టులకు బదిలీ కోరుకుంటున్నారో ప్రాధాన్యతాక్రమాన్ని తెలియజేయమని ప్రధానన్యాయమూర్తి కోరగల అవకాశం ఉంది. అంటే శిక్ష అనే భావన కలుగనీయకుండ జాగ్రత్త వహించాలి.

5. వ్యక్తిగత ప్రలోభాలు, స్థానిక ప్రభావాలను అడ్డుకొనేందుకు ప్రతిహైకోర్టులోను మూడవ వంతు న్యాయమూర్తులను యితరరాష్ట్రాలవారిని నియమించాలని అభిప్రాయపడ్డారు. అంతేగాకుండా మూడవవంతు మందిలో సగాన్ని బదిలీ ద్వారా, మరో సగం మందిని నియామక సమయంలోనే వేరే రాష్ట్రాల వారిని నియమించాలని ఆయన సూచించారు.

బదిలీలు రుగ్మతను తగ్గిస్తాయేమోగాని పూర్తిగా మాన్పలేవన్నది నగ్నసత్యం. తాము చేపట్టిన అత్యున్నత పదవికి అనుకూలంగా తన నడవడి ఉందా లేదా అని న్యాయమూర్తులు ఆత్మ పరిశీలన చేసుకొని దోషవిముక్తులైతేనే 'న్యాయం' పదికాలాలపాటు నిలుస్తుంది. ప్రజల మన్ననల్ని గెలుస్తుంది.

BHADU

7.7 ప్రజాప్రయోజక వ్యాజ్యం (Public Interest Litigation)

ఈ రోజులలో పోస్టుకార్డుల ద్వారాను, వార్తాపత్రికలద్వారాను ప్రజలనుంచి అందిన విజ్ఞప్తులను, అభ్యర్థనలను కూడా సుప్రీంకోర్టు, హైకోర్టులు దావా దరఖాస్తులుగా పరిగణించి ఏళ్ళ తరబడి న్యాయవిచారణ ఒక కొలిక్కి రాకుండా జైళ్ళలో మగ్గుతున్న బాధితులకు సరైన న్యాయం చేకూర్చుస్తున్నాయి. ఆ విధంగా న్యాయంచేకూర్చడాన్ని ప్రజాప్రయోజకవ్యాజ్యం అని అంటారు. బాగా ప్రచారమయిన ఆసియాడ్ శ్రామికుల కేసు విషయంలో జస్టిస్ భగవతి యీ ప్రజాప్రయోజక వ్యాజ్యం ప్రాముఖ్యాన్ని గూర్చి యిలా అన్నారు. "న్యాయస్థానాలద్వారాలు ఇప్పుడు ప్రత్యేకమంగా నిరుపేద, నిమ్న వర్గాల వారి కోసం తెరచుకొంటున్నాయి. న్యాయస్థానాలు స్థిరీకృత వ్యవస్థకు, యథాపూర్వ స్థితికి కొమ్ముగాచే పద్ధతిని వదులుకోవాలి. కోర్టులు ఈ దేశంలో పేదరికంలో, క్లిష్ట స్థితిలో పెనుగులాడుతున్న ప్రజల న్యాయస్థానాలుగా మారవలసిన సమయం ఆసన్నమైంది."

న్యాయసంబంధ పరిష్కారం కోసం బాధిత వ్యక్తికి మాత్రమే దావా తెచ్చేందుకు అనుమతించే 'స్థాయీనియమం' పేద వారు కోర్టును ఆశ్రయించేందుకు ఎదురవుతున్న గడ్డు సమస్యలలో ఒకటి. ఆ విధమైన సమస్యను సడలించేందుకు సుప్రీంకోర్టు నూతన న్యాయవ్యవస్థ క్రింద కొన్ని ఏర్పాట్లు చేసింది. పేదవారితరపున ప్రజలనుండి వ్యక్తి అయినా ప్రాతినిధ్యపుదావాలు (Representative Suits), వర్గచర్యలు (Class Action), ప్రజాప్రయోజకవ్యాజ్యం (Public Interest Litigation) దాఖలు చేసేందుకు అనుమతించింది. ఈ కేసులలో క్రియ యొక్క యథార్థస్వభావంతోనే కోర్టుకు సంబంధం ఉంటుంది. న్యాయపరమైనలోటు వాటిల్లిందని గమనించినప్పుడు, అది ప్రక్రియాత్మక అవశ్యతలను సైతం పక్కకుపెట్టి న్యాయవివాదాన్ని రాబట్టుటకు, లేఖలను, పోస్టుకార్డులను, చివరికి వార్తా పత్రికల సంపాదకీయాలనుసైతం దావా పిటిషన్‌లుగా స్వీకరిస్తుంది. ఈ విధంగా స్వీకరించడంవలన నిరుపేద, నిరక్షరాస్య ప్రజలకు న్యాయస్థానాలు అందుబాటులోకి వచ్చి సామాజికన్యాయ వ్యవస్థ నెలకొనేందుకు వీలుపడుతుంది. దీనితోపాటు మనరాష్ట్రంలో నిరుపేదలకు, పేదలకున్యాయ సహాయంకూడ ఏర్పాటైంది. ఈ విధంగా నిరుపేదలకు అన్నివిధాంగా రాష్ట్రాలస్థాయిలోను, జిల్లాస్థాయిల్లోను న్యాయసహాయక కేంద్రాలను ఏర్పాటుచేసి సరైన న్యాయం చేకూర్చడానికి వీలుంది.

7.8 కార్యనిర్వాహక శాఖనుండి న్యాయశాఖ ఏర్పాటు

న్యాయవిధులను, కార్యనిర్వాహక విధులను వేరుచేయటం అన్ని విధాలుగా మంచిది. కార్యనిర్వాహకశాఖ న్యాయమూర్తులను ఎన్నుకోవటమేగాని తొలగించే అధికారం దానికిలేదు. నేరారోపణ, న్యాయనిర్ణయం ఒకేవ్యక్తి చేయటం తగదు. నేరారోపణ చేసేవ్యక్తి న్యాయమూర్తిగా వ్యవహరిస్తే న్యాయపరిపాలనలో న్యాయాధికారి దుర్వినియోగానికి, పక్షపాతవైఖరికి పాల్పడే అవకాశముంటుంది. ఇండియాలో డిప్యూటీ కమిషనరే జిల్లా మేజస్ట్రేటుగా వ్యవహరిస్తాడు. ఈ పద్ధతిలో కార్యనిర్వహణ విధులు, న్యాయవిధులు ఒకే వ్యక్తిచేతిలో నుండుటవలన జిల్లా కార్యనిర్వహణాధికారిగా వ్యవహరించే జిల్లా మేజస్ట్రేటుకు వ్యతిరేకంగా నిజ మేజస్ట్రేటు తొందరపడి నిర్ణయాలను తీసుకొనలేడు. సాధారణంగా వారు జిల్లా మేజస్ట్రేటును సంతృప్తిపరచే విధంగా తీర్పులిస్తారు. రాష్ట్రప్రభుత్వస్థాయిలో చాలవరకు న్యాయసంబంధమైన విషయాలను కార్యనిర్వాహక విధులనుండి పృథక్కరించారు. ఆదేశ సూత్రాలలో 50వ నిబంధన ప్రకారంకూడా న్యాయశాఖ కార్యనిర్వాహక శాఖనుండి విడిగా ఉండాలి.

BRAOU

7.9 ప్రజాన్యాయస్థానాలు - లోక్ అదాలత్ - లోకాయుక్త

త్వరితగతిని తక్కువ ఖర్చులో ప్రజలకు న్యాయాన్ని అందించేందుకు సామాన్య మానవునికి సకాలంలో న్యాయాన్ని అందించేందు, న్యాయాస్థానాలలో పేరుకొనిపోయిన కేసులను తొందరగా పరిష్కరించుటకు, న్యాయస్థానాల భారాన్ని తగ్గించేందుకు వీలుగా రాష్ట్రన్యాయవ్యవస్థలో మరోకొత్త వ్యవస్థను రూపొందించారు. దానినే లోక్ అదాలత్ లేక ప్రజాన్యాయస్థానాలు అని అంటారు. ప్రభుత్వ సంస్థలలోను, ప్రభుత్వాధికారంలోను పెరుగుతున్న అవినీతిని అధికారదుర్వినియోగాన్ని అరికట్టుటకు ప్రభుత్వం లోకాయుక్త, ఉప లోకాయుక్తలను నియమించింది.

లోక్‌అదాలత్ లేక ప్రజా న్యాయస్థానం మొదట విశాఖపట్టణంలో డిశంబర్ 15, 1985న ప్రారంభించబడింది. ప్రస్తుతానికి వివిధ ప్రాంతాలలో రాష్ట్రంలో 14 లోక్ అదాలత్‌లు నిర్వహించబడ్డాయి. ఈ ప్రజాన్యాయస్థానాలు ముఖ్యంగా వివాదాల పరిష్కారానికి మానవతా దృక్పథంతో లౌక్యంగా వ్యవహరించి రెండు పక్షాల మధ్య సంప్రదింపులు, మధ్యవర్తిత్వంద్వారా సమస్యలను పరిష్కరిస్తాయి. ఈ వివాదాలను పరిష్కరించుటకు పదవీ విరమణచేసిన న్యాయాధికారులు, సేవాదృక్పథం కలిగిన న్యాయవాదులు, సంఘసేవకులు విద్యావేత్తలతో కూడిన ఒక మధ్యవర్తుల కమిటీ ఉంటుంది. ఈ కమిటీకి సాంఘిక దృక్పథం కల్గియున్న ఒక స్థానిక న్యాయవాదిని కన్వీనర్‌గా నియమిస్తారు. ఆయనే ముఖ్యవ్యవహారాన్ని మొదటి నుండి చూస్తారు.

ప్రజాన్యాయస్థానాలు రెండు విధాలైన వివాదాలను పరిష్కరిస్తాయి. ఒకటి న్యాయస్థానాలకు వెళ్ళని వివాదాలు; రెండవది, న్యాయస్థానానికి వెళ్ళి పెండింగ్‌లో ఉన్న వివాదాలు. ఈ వివాదాలను సివిల్, క్రిమినల్, రెవెన్యూ, వైవాహిక విషయాలుగా వర్గీకరించి వేరువేరుగా పరిశీలించడం జరుగుతుంది. ఇందుకు ఈ న్యాయస్థానంలో వేరువేరుగా యూనిట్‌లను ఏర్పరుస్తారు.

BRAOU

ప్రజాన్యాయస్థానాలకు వెళ్ళదలిచినవారు మొదటిగా కన్వీనర్ అందించిన ఫారాలను పూర్తిగా తగిన వివరాలతో నింపి అందించాలి. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రజాన్యాయస్థానాలలో పెట్టాలనుకొంటె ఆవివాదాలను సంబంధించిన పత్రాల నకళ్ళను జతపరిచి అందించాలి.

ప్రజా న్యాయస్థానంలో మధ్యవర్తులు తమ ముందుకు వచ్చిన వివాదాలను ఇరు పక్షాలమధ్య రాజీ కుదర్చటం ద్వారా పరిష్కరించచూస్తారు. వీరు ఇరు పక్షాలను మనస్సులకు నచ్చే విధంగా మాత్రమే ఒక బప్పందాన్ని కుదుర్చుటకు ప్రయత్నంచేస్తారు. వీరికి తగు సూచనలు, సలహాలు ఇచ్చి వివాదాన్ని పరిష్కరిస్తారు. అంతేగాని ఏదోవిధంగా తొందరగా ముగించే ఉద్దేశం ఎంతమాత్రంకాదు. ఈ విధంగా ఒప్పందాన్ని తీర్చిదిద్దడంలో మధ్యవర్తుల ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది. వీరు వీపక్షాన్ని బలవంతపెట్టరు. ఎవరినీ ఒప్పించరు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న వివాదాలను పరిష్కరించేటప్పుడు, అవసరమైతే న్యాయస్థానాలనుండి రుజువు కోరకు పత్రాలను తీసికోని వివాదాన్ని పరిశీలించి చక్కబెడతారు.

వివాదాలను పరిష్కరించడంలో మధ్యవర్తులు ఒక ఒప్పందానికి రాగలిగితే దానిని రికార్డుచేసి ఇరుపక్షాల సంతకాలతో నమోదుచేస్తారు. కోర్టులో పెండింగ్ ఉన్న కేసులపై ప్రజా న్యాయస్థానం మధ్యవర్తులు ఇరు పక్షాలను ఒక ఒప్పందానికి తీసికోచ్చినట్లయితే దాన్ని నమోదుచేసి కోర్టుకు పంపుతారు. కోర్టు దానిననుసరించి వివాదాన్ని రద్దయినట్లుగ పరిగణిస్తుంది. దానికవసరమైన ఆజ్ఞలను కోర్టు జారీచేస్తుంది.

ప్రజాన్యాయస్థానం పైవిధంగా ఇరుపక్షాలమధ్య ఒప్పందాన్ని కుదర్చటంలో పరస్పర అవగాహన అనే క్రొత్తపద్ధతిని ప్రవేశపెట్టింది. దానివలను ఇరుపక్షాలవారికి సంతృప్తి కలిగించడమే కాకుండా, న్యాయ స్థానాలపై ఉన్నభారాన్ని తగ్గించుటకు కొంతమేరకు వీలు కల్గింది. దేశంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యావేగవంతమూ, వ్యయరహితమూ అయిన న్యాయవ్యవస్థను అందించటంలో ప్రజాన్యాయస్థానాలు ప్రముఖ పాత్రవహిస్తున్నాయి. 1987 జనవరిలో మరో 6 లోక్‌అదాలత్‌లను నిర్వహించారు. దానితో మన రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజాన్యాయస్థానాల సంఖ్య 20కి పెరిగింది.

ప్రభుత్వ ఉద్యోగుల అధికార దుర్వినియోగం, లంచగొండితనం మొదలయిన విషయాలపై ఫిర్యా దులను విచారించడానికి 1964 సం॥లో రాష్ట్రపతి కేంద్ర విజిలెన్స్ కమిషన్‌ను నియమించారు. అదేతరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక ఏకసభ్య విజిలెన్స్ కమీషన్‌ను నియమించింది. ఆ ఏకసభ్య విజిలెన్స్ స్థానంలో 1983 సం॥లో ఆనాటి "తెలుగుదేశం" ప్రభుత్వం 'ధర్మమహాపాత్ర' అనే కార్యాలయాన్ని ఏర్పరిచింది. మొదటి ధర్మమహాపాత్రగా శ్రీ.వి. రాంరెడ్డిని ఆనాటి ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని ప్రతిపక్షాలు విమర్శించాయి. నియామకం చేసిందిగాని, ఆ పదవికి సంబంధించిన నియమావళిని సుమారు ఒక సంవత్సరం వరకు ప్రభుత్వం రూపొందించలేకపోయింది. ఈ ధర్మమహా పాత్ర వ్యవస్థ లోక్‌అదాలత్ పద్ధతిలో నే సుమారు సంవత్సరకాలానికి ఎక్కువగా పనిచేసింది. ప్రభుత్వం కోరిన విషయంలో పరిశీలనలుచేసి తీసుకోవలసిన చర్యల గురించి ప్రభుత్వానికి సలహాలివ్వడం దీనిముఖ్యోద్దేశం. కొద్దిమంది ప్రభుత్వోద్యోగులకు దీనిపనితీరు నచ్చలేదు. దాని కార్యా లయ వ్యవహార నిబంధనావళి రూపొందించినప్పటికీ ప్రభుత్వ ఆమోదంపొందలేదు. 1984 సం॥లో రాష్ట్రలోకాయుక్త నియామకంకూడా జరిగింది. ఈ రెండంటి పాత్రలు, విచారణల విషయంచిపర్ అపోహాలకు దారితీసింది. చిట్టచివరకు ధర్మమహాపాత్ర పదవి అంతర్ధానమైంది. సుమారు 7311 కేసులను యిది విచారించింది.

BRAOU

ప్రభుత్వ సంస్థలలోను, ప్రభుత్వాధికారులలోను నానాటికి పెరిగిపోతున్న అనీతిని అధికార దుర్వినియోగాన్ని తగ్గించుటకు, రూపుమాపుటకు లోకాయుక్త అవసరం ఏర్పడింది. న్యాయవ్యవస్థ, అవినీతినిరోధక శాఖ, ఇంటలిజెన్స్ విభాగం (ట్రిబ్యూనల్స్)కు తోడుగా ఒక ప్రత్యేక వ్యవస్థను నెలకొల్పవలసిన అవసరం కల్గింది. పరిపాలనా సంస్కరణల సంఘం కూడా దాని అవసరాన్ని సిఫారసుచేసింది. శ్రీసంతానం అధ్వర్యంలో ఏర్పడిన కేంద్ర పరిపాలనా సంఘం అవినీతిని నిర్మూలించడానికి "లోకాయుక్త" - లోక్‌పాల్ అనే వ్యవస్థలను నెలకోల్పాలని సిఫారసుచేసింది. దీనిని దృష్టిలో పెట్టుకోని ఆంధ్రప్రదేశ్ శాసనసభ లోకాయుక్త బిల్లును 1982 లో ఆమోదించింది. దానిమీద 25-8-1988న రాష్ట్రపతి ఆమోద ముద్రపడింది. 1-11-89 నుండి లోకాయుక్త వ్యవస్థ మనరాష్ట్రంలో అమలుచేయబడింది.

1. ప్రభుత్వ సంస్థలలోను అధికారులలోను పెరుగుతున్న అవినీతిని నిర్మూలించడం, 2. పరిపాలనలో జరుగుతున్న అధికార దుర్వినియోగాన్ని అరికట్టడం.

లోకాయుక్త చట్టపరిధిలోకి రాష్ట్రమంత్రులు, లెజిస్లేటర్లు, మేయర్లు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరె క్టర్లు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, కార్యదర్శులు, విశ్వవిద్యాలయాల వైస్ చాన్స్‌లర్లు, రిజిస్ట్రార్లు వస్తారు. వీరితోపాటు రాష్ట్రంలో నెలకు రూ. 1500లకు మించి కనీస వేతనం పొందే అధికారులుకూడా ఈ పరిధిలోకి వస్తారు.

ఈ వ్యవస్థలో ఒక లోకాయుక్త, ఒక ఉపలోకాయుక్త ఉంటారు. పదవీ విరమణచేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తినిగాని, పదవిలో వున్న హైకోర్టు న్యాయమూర్తినిగాని లోకాయుక్తగా నియమించవచ్చు. నియమించబడినవారు 5 సం॥లు పదవిలో ఉంటారు. మొదటి ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త శ్రీ అవుల సాంబశివరావు. వీరు 15-11-83న పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఉపలోకాయుక్తగా గ్రేడ్ 1 వర్గానికి చెందిన జిల్లాన్యాయమూర్తిని నియమించవచ్చు. న్యాయమూర్తులకు వర్తించే జీతభత్యాలు, పెన్షన్ సౌకర్యాలు లోకాయుక్తకు, ఉపలోకాయుక్తకు వర్తిస్తాయి. వీరికి బాధ్యతానిర్వహణలో తోడ్పడేందుకు న్యాయవిభాగం, పరిశోధనా విభాగం అనే రెండు భాగాలుంటాయి.

న్యాయవిభాగంలో ఒక డైరెక్టరు, ఒక ఉపడైరెక్టర్ వుంటారు. డైరెక్టరుగా గ్రేడ్ 1 వర్గానికి చెందిన పదవీ విరమణచేసిన జిల్లాన్యాయమూర్తిని నియమిస్తారు. ఉపడైరెక్టరుగా గ్రేడ్ 2 వర్గానికి చెందిన పదవీ విరమణ చేసిన జిల్లాన్యాయమూర్తిని నియమిస్తారు. పరిశోధన విభాగంలో 11 మంది అధికారులుంటారు. అందులో ఒకరు డైరెక్టరు (డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హోదా కలిగినవారు) ఇద్దరు డిప్యూటీ డైరెక్టర్లు (డిప్యూటీ సూపరింటెండ్ హోదాకల్గిన వారు) నలుగురు పరిశోధనాధికారులు (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హోదాకలిగిన వారు) నలుగురు గ్రేడ్ 2 కి చెందిన పరిశోధనాధికారులు (సబ్ ఇన్స్పెక్టర్ హోదాకలిగినవారు). వీటితోపాటు 11 మంది కానిస్టేబల్ హోదా కలిగినవారుకూడా వుంటారు. న్యాయవిభాగం, పరిశోధనా విభాగాలు లోకాయుక్త విధినిర్వహణలో తోడ్పడతాయి.

లోకాయుక్త స్వీకరించే ఫిర్యాదులు మూడు రకాలుగా వుంటాయి. 1) ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులు, 2) లోకాయుక్త తనంతటతానే విచారించేవి. 3) గవర్నర్ అభ్యర్థనపై విచారించే కేసులు.

BRAOU

లోకాయుక్తకు ప్రజలు ఫిర్యాదుచేసినప్పుడు, ఫిర్యాదు పూర్తి వివరాలను రూ. 25 డ్రాఫ్టును కూడా జతపరచి పంపాలి. టెలిగ్రాములద్వారా, ఉత్తరాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరిస్తారు. పత్రికలలో వచ్చే వార్తలను కూడా కొన్ని సందర్భాలలో లోకాయుక్త ఫిర్యాదులుగా స్వీకరిస్తుంది. ఈ విధంగా స్వీకరించబడే వాటికి తగిన బలం వుండాలి. మరికొన్ని సందర్భాలలో సంతకం, చిరునామాలేని ఫిర్యాదులను కూడా స్వీకరిస్తుంది. ఈ విధమైన వాటితో జతపర్చవలసిన రూ. 25 డ్రాఫ్టు ప్రశ్నరానేరాదు.

లోకాయుక్త కార్యాలయానికి ఫిర్యాదు చేరిన వెంటనే సిబ్బంది దానిని పరీక్షించి మరునాటి రోజుననే 'లోకాయుక్తకు' తగిన చర్య కోసం పంపడం జరుగుతుంది.

1. ఫిర్యాదు నమ్మకంలోనికి తీసికోలేని విధంగా ఉన్నప్పుడు, అభియోగం చేయబడిన అధికారి లోకాయుక్త పరిధిలోకి రానప్పుడు అభియోగం చేసిన విషయంపై అప్పటికే మరో న్యాయవ్యవస్థగాని, అర్ధన్యాయవ్యవస్థగానీ తీర్పు చెప్పడంగానీ, ఆజ్ఞలు జారీచేయడంగాని జరిగినప్పుడు ఆ ఫిర్యాదును పూర్తిగా మూసివేస్తున్నట్లు లోకాయుక్త ప్రకటిస్తుంది.

2. ఫిర్యాదులో ఉన్న విషయంపై మరే ఇతర అధికారికాని, శాఖకాని తగిన న్యాయం చేకూర్చగలదని లోకాయుక్త అభిప్రాయపడితే ఆ ఫిర్యాదుతోపాటు తగిన న్యాయంచేకూర్చాలని తమ ఆజ్ఞను జతపర్చి ఆ అధికారికి ఫిర్యాదును పంపుతారు.

3. ఫిర్యాదులో ఉన్న విషయం విచారించదగ్గదే అని ధ్రువపడి, తగిన విధమైన పూర్తి వివరాలు లేనప్పుడు కావలసిన వివరాలన్ని జతపరచమని కోరుతూ ఫిర్యాదుచేసిన వ్యక్తికి పంపుతారు. ఒకవేళ సంతకం, చిరునామాలేని ఫిర్యాదు అయినట్లయితే ఇతర మార్గాల ద్వారా వివరాలను సేకరిస్తారు.

4. ఫిర్యాదులు విచారణ చేయడానికి తగిన ఆధారాలుండి, అది విచారణచేయతగిన విషయం అయినట్లయితే ఆ ఫిర్యాదుపై రహస్యంగా విచారణ జరిపి పరిపూర్ణమైన నివేదికను పంపమని సంబంధితశాఖ అధికారినిగాని, మరొక పరిశోధనశాఖకుగాని పంపుతారు.

వారివద్దనుండి నివేదిక అందిన వెంటనే దానిని న్యాయవిభాగం, పరిశోధనావిభాగాలకు పంపి వారి నుండి తగిన అభిప్రాయాలను స్వీకరించి దానిని విచారించుటకు లోకాయుక్త ముందుంచుతారు. లోకాయుక్త వాటిని పరిశీలించిన తర్వాత, ఫిర్యాదును పరిశోధించాలని నిర్ణయానికి వస్తే, అభియోగం మోపబడ్డ వ్యక్తి అభిప్రాయాలను కూడా తీసుకొని బహిరంగంగా విచారణ ప్రారంభిస్తారు. ఈ బహిరంగ విచారణలో అభియోగం మోపబడ్డ వ్యక్తి అవసరమయితే తన తరపున వాదించుటకు న్యాయవాదులను ఏర్పాటుచేసుకోవచ్చు. విచారణ స్థలాన్ని ఆవ్యక్తులుండే ప్రాంతంలోనే ఏర్పాటు చేస్తారు. అభియోగం మోపబడిన వ్యక్తి కావాలనుకొంటే లోకాయుక్తలోని న్యాయవిభాగం అతనికి న్యాయసహాయాన్ని అందిస్తుంది.

లోకాయుక్త వ్యవస్థలో ప్రత్యేకమైన విషయమేమంటే ఫిర్యాదును తెలుగు భాషలో రాసినట్లయితే సంబంధిత ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులోనే జరుపుతారు. విచారణ, తీర్పులు కూడా తెలుగులోనే జరుపుతారు. దానిని బట్టి ప్రజలకు వివరంగా తెలుస్తుంది. లోకాయుక్త విచారించే ఫిర్యాదులలో సాంకేతిక పరమైన విషయాలు ఇమిడి ఉంటే వాటిని సాంకేతిక నిపుణులవద్దకు పంపి అభిప్రాయాలను సేకరిస్తారు. ఆ పిదప విచారణ ప్రారంభిస్తారు.

ప్రభుత్వ ఉద్యోగిపై ఫిర్యాదువస్తే, ప్రాథమిక నిర్ధారణ జరిగిన తర్వాత దానిని గూర్చి సంబంధిత ప్రభుత్వోద్యోగికి వివరణలు పంపమని కోరడం జరుగుతుంది. ఆరు నెలలో సాధారణంగా విచారణ పూర్తికావాలి.

లోకాయుక్త పరిధిలోని కేసులను విచారించేటప్పుడు కొట్టువలె సాక్షులను పిలుచుడానికి, విచారణ చేయడానికి అధికారం ఉంటుంది. ఆరోపణలో యధార్థం ఉందని లోకాయుక్త, ఉపలోకాయుక్త భావిస్తే దానికి సంబంధించి సమర్థుడైన అధికారికి లిఖిత పూర్వకంగా వివేదికను పంపుతారు. లోకాయుక్తకుగాని, ఉపలోకాయుక్తకుగాని తెలియజేస్తాడు. లోకాయుక్త దానితో సంతృప్తి చెందితే సాధారణంగా ఆకేసు ముగినట్లు భావిస్తారు. అట్లుకాని పక్షంలో లోకాయుక్త ఆ విషయంపై గవర్నరుకు ప్రత్యేక నివేదికను సమర్పించవచ్చు.

లోకాయుక్త గవర్నర్‌కు వార్షిక నివేదిక సమర్పించవలె. దానిని గవర్నర్ శాసనసభ ముందుంచుతారు.

1. కేసు జరిగిన ఆరు సంవత్సరాల అనంతరం ఫిర్యాదుచేస్తే, లోకాయుక్త విచారణ చేయవలసిన అవసరం లేదు.

BRAOU

2. ఫిర్యాదులు అసత్యమైనవని నిర్ధారణ జరిగితే వారికి శిక్ష విధించవచ్చు.

3. ముఖ్యమంత్రిపై వచ్చే ఆరోపణలపై విచారణజరిపే అధికారం లేదు.

7.10 పాలనా ట్రిబ్యూనల్స్

ఆధునిక ప్రభుత్వాలు న్యాయాన్ని త్వరితగతిలో చేకూర్చుటకు పాలనా ట్రిబ్యూనల్స్ అవసరాన్ని గుర్తించాయి. ఒక విషయానికి సంబంధించిన శాసన ప్రకరణాలను అమలు చేయడంలో ఉత్పన్నమయ్యే వివాదాలపై పాలన నిర్ణయం చేయడానికి చట్టం ద్వారా ఏర్పాటైన వ్యవస్థనే పాలనా ట్రిబ్యూనల్స్ అని అంటారు. పాలన ట్రిబ్యూనల్స్ పరిధి కేవలం ప్రత్యేకంగా సూచించిన విషయానికే పరిమితం. సాధారణకేసు అయిన అప్పు వసూలు చేయడం నుంచి శాసనాలు రాజ్యాంగబద్ధంగా ఉన్నవా లేవా అని నిర్ణయించే వరకు సాధారణ కోర్టుల పరిధిలో ఉంటాయి. సాధారణంగా శాసనాల అమల్లో ఉత్పన్నమైన కేసులనే పాలనా ట్రిబ్యూనల్స్ చేపడతాయి. పాలనా ట్రిబ్యూనల్స్‌కు, కోర్టులకు తేడా ఉంది. పాలనా ట్రిబ్యూనల్స్‌లో పాలనాధికారులు, ప్రత్యేక విషయ నిపుణులు ఉంటారు. కోర్టులలో జడ్జీలుంటారు. పాలనా ట్రిబ్యూనల్స్‌లో కోర్టులోలాగ కాకుండా పనిచాలా సూక్ష్మంగా, లాంఛన ప్రాయంకానిదిగా ఉంటుంది. ఇందులో కోర్టులలో కనబడే సాక్ష్యాల నియమాలు ఉండవు. వివాదం త్వరగా పరిష్కరించబడుతుంది. పాలనా ట్రిబ్యూనల్స్ వలన ఈ క్రింది ప్రయోజనాలుంటాయి. 1) పాలనాన్యాయ విధానాలలో న్యాయవాదుల పకాల్తా ఉండవచ్చు లేకపోవచ్చు. 2) కోర్టు ఫీజు ఉండదు. 3) తొందరగా న్యాయం చేకూర్చ బడుతుంది 4) పాలనా ట్రిబ్యూనల్ ప్రక్రియలు మామూలుగా సూక్ష్మంగా, లాంఛన ప్రాయంకానివిగా ఉంటాయి. 5) పాలనా ట్రిబ్యూనల్‌లో నిర్వహణ వ్యాపారం, పరిశ్రమలు, ఆరోగ్యం, రవాణా మొదలైన క్షేత్రాల్లో ప్రత్యేక అనుభవం ఉన్న వ్యక్తులు ఉంటారు.

వీటిపల్ల ప్రయోజనాలున్నప్పటికి కొన్ని నష్టాలుకూడా ఉన్నాయి. అవి ఏమనగా 1) పాలనా ట్రిబ్యూనల్ ప్రొసీజరల్ నియమనిబంధనలను సరిగ్గా పేర్కొనవు. 2) సహజ న్యాయసూత్రాలను త్రోసిరాజనవచ్చు. 3) న్యాయపరమైన పక్షపాత రహితమైన నిర్ణయాలను పాలనా ట్రిబ్యూనల్‌లు ప్రకటించవు. 4) నిర్ణయాలు చేయటానికి ఒకవిధమైన పద్ధతిని పాటించక నిరంకుశమైన, విరుద్ధమైన నిర్ణయాలు చేస్తాయి.

జె.సి. షా కమిటీ (1969) భారతపాలనా సంఘసిఫార్సులను (1960) స్వర్ణసింగ్ కమిటీ, సుప్రీంకోర్టులు ప్రభుత్వ ఉద్యోగుల సాధక బాధకాలకు సంబంధించిన సమస్యలను పాలనా ట్రిబ్యూనల్స్ ద్వారా పరిష్కరించవచ్చునని సూచించడం జరిగింది. ఆ సూచనల మేరకు 1985 నవంబర్‌లో కేంద్రంలో పాలనా ట్రిబ్యూనల్స్ ప్రారంభించ బడినవి. భారతదేశంలో పరిపాలనా ట్రిబ్యూనల్స్ మూడు వేలకు పైగా ఏర్పడినాయి. ఇన్‌కమ్‌టాక్స్ అప్పలేట్ ట్రిబ్యూనల్స్, లేబర్ కోర్టులు, పారిశ్రామిక ట్రిబ్యూనల్స్, నష్టపరిహార ట్రిబ్యూనల్స్, ఎలక్షన్ ట్రిబ్యూనల్స్ మొదలయినది. కేంద్రపాలనా ట్రిబ్యూనల్స్ ఆయారాష్ట్రాల్లోను, ఢిల్లీలోను ఉన్నాయి. ఢిల్లీలోగల ట్రిబ్యూనల్ అతిప్రధానమైనది. రాష్ట్రాల్లో ఏర్పడ్డ మిగిలిన పాలనా ట్రిబ్యూనల్స్ అదనంగా ఏర్పడినవి. ప్రధాన బెంచి, అదనపు బెంచీలు వాటి రాష్ట్ర పరిధులు ఈ క్రింద సూచించిన విధంగా ఉన్నాయి.

బెంచి	నగరం	బెంచి పరిధి
1. ప్రధానబెంచి	న్యూఢిల్లీ	ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం
2. అదనపు బెంచి	అహమ్మదాబాద్	గుజరాత్
3. అదనపు బెంచి	అలహాబాద్	గుజరాత్
4. అదనపు బెంచి	బెంగుళూరు	కర్ణాటక
5. అదనపు బెంచి	కలకత్తా	సిక్కిం, పశ్చిమబెంగాల్, కేంద్రపాలిత ప్రాంతాలైన అండమాన్, నికోబార్.
6. అదనపు బెంచి	చండీఘడ్	జమ్మూ కాశ్మీర్, హర్యానా, హిమాచలప్రదేశ్, పంజాబ్, కేంద్రపాలిత ప్రాంతమైన చండీఘడ్
7. అదనపుబెంచి	కటక్	ఒరిస్సా
8. అదనపు బెంచి	హైదరాబాద్	ఆంధ్రప్రదేశ్
9. అదనపు బెంచి	గౌహతి	అస్సాం, మణిపూర్, మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, అరుణాచల ప్రదేశ్, మిజోరాం
10. అదనపు బెంచి	జబల్‌పూర్	మధ్యప్రదేశ్
11. అదనపుబెంచి	మద్రాస్	కేరళ, తమిళనాడు, కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్, పాండుచ్చేరి
12. అదనపు బెంచి	న్యూబాంబే	మహారాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతమైన దాద్రా, నాగరహవేళి, గోవా, దామన్, డయ్యూ
13. అదనపు బెంచి	జోధ్‌పూర్	రాజస్థాన్
14. అదనపుబెంచి	పాట్నా	బీహార్
15. అదనపుబెంచి	ఎర్నాకులం	కేరళ

BRAOU

తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం తర్వాత పాలనా ట్రిబ్యూనల్ ఏర్పాటు జరిగింది. ఈ ఉద్యమ పరిష్కారానికి ఆరు సూత్రాల పథకాన్ని కేంద్రప్రభుత్వం అమలుచేసింది. దీనికై 1973 32వ రాజ్యాంగ సవరణ ద్వారా భారతరాజ్యాంగంలో 371 - D అధికరణ ప్రకరణం చేర్చడం జరిగింది. ఈ నిబంధన ప్రకారం తెలంగాణా ఉద్యోగుల సర్వీసు విషయాలను ఉన్నత పాలనా ట్రిబ్యూనల్ పరిశీలించి నిర్ణయాలు చేస్తుంది. దీనిప్రకారం చిన్న కోర్టుల పరిధులనుంచి, సుప్రీంకోర్టు పరిధినుంటి తప్పించి - తెలంగాణా ఉద్యాగుల సర్వీస్ విషయాలను తొలగించి - కేవలం పాలనా ట్రిబ్యూనల్‌కే యివ్వడం జరిగింది. స్వర్ణసింగ్ కమిటీచేసిన సూచనలకు మేరకు ఆంధ్రప్రదేశ్‌లో 1975 సం॥ లో పాలనా ట్రిబ్యూనల్స్ ప్రారంభమయ్యాయి. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 3-1-1977 రాష్ట్ర పాలనా ట్రిబ్యూనల్స్‌లోకి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్ర కార్పొరేషన్‌లు, స్థానిక ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ పరిస్థితులన్ని పరిధిలోకివస్తాయి.

రాష్ట్ర పాలనా ట్రిబ్యునల్స్ ప్రధాన కార్యనిర్వాహకుడు చైర్మన్, ఉప చైర్మన్. జుడీషియల్ పాలన సభ్యుల సంఖ్య నిర్ధారణ కాలేదు. రాష్ట్ర ప్రభుత్వ అవసరాన్ని బట్టి సంఖ్యను నిర్ధారించుకోవచ్చు. అయితే ఒక జ్యుడీషియల్ సభ్యుడు, ఒక పాలనా సభ్యుడు మాత్రం తప్పని సరిగా ఉండాలి. చైర్మన్‌కు కావలసిన అర్హతలు: 1) హైకోర్టు జడ్జి అయి ఉండాలి లేదా 2) కనీసం రెండు సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వంలో కార్యదర్శి హోదాలో పనిచేయాలి. 3) రాష్ట్ర ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి వేతనం స్కేలు కన్న తక్కువ కాకుండా పనిచేసి ఉండాలి.

ఉప చైర్మన్ నియమకానికిగల అర్హతలు ఏవనగా : ఆయన 1) హైకోర్టు జడ్జీగా పనిచేసినవారై ఉండాలి 2) కనీసం రెండు సంవత్సరాలు రాష్ట్ర ప్రభుత్వంలో కార్యదర్శిగా పనిచేసి ఉండాలి. 3) రాష్ట్రప్రభుత్వంలో కేంద్రప్రభుత్వ కార్యదర్శి వేతన స్కేలుకన్న తక్కువగాకుండా పనిచేసి ఉండాలి. 4) కేంద్రలేదా రాష్ట్ర ప్రభుత్వంలో అదనపు కార్యదర్శిగాకాని మరోపదవిలో పనిచేసి అదనపు కార్యదర్శి వేతన స్కేలును పొందిగానీ, 5) జ్యుడీషియల్ సభ్యుడిగా మూడు సంవత్సరాలు పనిచేసి ఉండాలి.

జ్యుడీషియల్ సభ్యుడిగా నియమించడానికి గల అర్హతలు ఏవనగా – 1) హైకోర్టు జడ్జీగా ఉండటానికిగల అర్హతలను కల్గిఉండాలి. 2) భారత న్యాయవాది సర్వీస్ గ్రేడ్ 1 సభ్యుడిగా కనీసం మూడు సంవత్సరాలు పనిచేసి ఉండాలి.

పాలనా సభ్యుడుగా ఉండుటకు కావలసిన అర్హతలు ఏవనగా - 1) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో అదనపు కార్యదర్శి హోదాలోగాని, ఆహోదావేతనస్కేలు పొందే పదవిలో కనీసం రెండు సంవత్సరాలు పనిచేసిగాని ఉండాలి. 2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో సంయుక్త కార్యదర్శిగా కనీసం రెండు సంవత్సరాలు పనిచేసినవారుగాని లేదా సమాన వేతనస్కేలులో పనిచేసిన వారుగాని అయిఉండాలి.

రాష్ట్రపతి వీరిని నియమిస్తారు. నియమించేటప్పుడు చీఫ్‌జస్టీస్ ఆఫ్ ఇండియా సలహాను కూడా తీసుకోవడం జరుగుతుంది. వారి పదవీకాలం 5 సంవత్సరాలు. పదవీవిరమణ 1) కాలపరిమితి పూర్తి అయ్యాక, 2) రాజీనామా లేదా 3) అభియోగతీర్మానాల ద్వారా పదవినుండి తొలగించ బడటం.

విధులు :

1. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, రాష్ట్ర కార్పొరేషన్‌లు, స్థానిక ప్రభుత్వ వ్యవస్థల్లోని ఉద్యోగుల సర్వీస్ పరిస్థితులన్ని దాని పరిధిలోకివస్తాయి.

2. రాష్ట్ర కార్పొరేషన్‌లు, స్థానిక ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల సర్వీస్ విషయాలలో త్వరితగతిని న్యాయం చేకూర్చుతుంది.

ఈమేల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం - పాలనా ట్రిబ్యూనళ్ళు యిచ్చిన తీర్పులను ఆయా ప్రభుత్వాలు కోర్టు తీర్పులలాగే గౌరవించి అమలు చేయాల్సి ఉంటుంది.

7.11 హైకోర్టు బెంచీల ఏర్పాటు

హైకోర్టు తన ప్రధాన కేంద్రంలో కాకుండ ఇతర ప్రదేశాలలో హైకోర్టు బెంచీలను ఏర్పాటుచేయాలని వలు కమిటీలు పరిశీలించాయి. ఈ విషయంలో వాద ప్రతివాదనలు జరుగుతూనే ఉన్నాయి.

న్యాయవాదులు ఉద్యమాలకు కూడా దిగారు. ఈ ఉద్యమ ప్రతిధ్వనులు రాయలసీమ, ఉత్తరకోస్తాజిల్లాలలో వినిపిస్తున్నాయి. రాయలసీమ, ఉత్తరకోస్తా న్యాయవాదులు కర్నూలు, విశాఖపట్టణాల్లో హైకోర్టు బెంచీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

హైకోర్టు బెంచీలు ఏర్పాటు చేయాలావద్దా అనే విషయంలో కమిటీల అభిప్రాయాలను పరిశీలిద్దాం. బెంచీలు వద్దని సెతల్వాడ్ కమిటీ సూచించింది. ఈ కమిటీలో న్యాయశాస్త్ర నిపుణులు ఎం. సి. సెతల్వాడ్ ఛైర్మన్‌గా, న్యాయమూర్తులు ఛాగ్లా, వాంఛూ, దాస్, సత్యనారాయణరావు, దువ్వూరి నరసరాజు, జి. యస్. పాథక్ మొదలగువారు సభ్యులుగా పనిచేశారు. 1956 జూలై 1వ తేదీన ఏర్పాటైన భారత ప్రభుత్వ లాకమీషన్ ఆ కమిటీలో పేర్కొన్న కారణాలు 1) రాష్ట్రంలో అప్పీలు చేసుకోవడానికి హైకోర్టు అత్యున్నత స్థానం కనక అది అత్యంత ప్రతిభావంతులైన న్యాయశాస్త్ర నిపుణుల సహాయాన్ని పొందాలి. 2) అత్యుత్తమ న్యాయశాస్త్ర గ్రంథాలయం అందుబాటులో ఉండాలి. 3) సంఘటిత, సమైక్య భావంతో వ్యవహరించడానికి గతంలో ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులు ఒకే స్థలంలో కూర్చొని తీర్పులు ఇవ్వాలి.

హైకోర్టు బెంచీలను ఏర్పాటు చేయాలని జస్వంత్ కమిటీ సూచించింది. ఈ కమిటీ ఛైర్మన్‌గా న్యాయమూర్తి జస్వంత్ న్యాయమూర్తులు శ్రీరాములు, కరణ్ సింగులు సభ్యులుగా పనిచేశారు. 1981 సెప్టెంబర్‌ల ఈ కమిటీ ఏర్పాటైంది. తన సిఫారుసుకు కమిటీ చెప్పిన కారణాలు 1) సామాన్య ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు సహేతుక అవసరాలు నెరవేరుతాయి. 2) ఇబ్బందులు చాలవరకు తగ్గుతాయి. 3) త్వరితంగా కేసులు పరిష్కారమవుతాయి. 5) సమయం వృధాకాకుండా ఉంటుంది. అంతేగాకుండ ఇవి సామాన్య ప్రజల సంక్షేమానికి దోహదపడతాయి.

సిద్ధాంతరీత్యాగాని, ఆచరణలోగాని హైకోర్టు బెంచీల ఏర్పాటు ప్రభుత్వానికి పెద్ద సమస్యకానేకాదు. రాష్ట్రంలోని ఇతర ప్రదేశాలలో బెంచీలను ఏర్పాటు చేయడానికి ఆ ప్రాంతంలోని కేసుల సంఖ్య, న్యాయస్థానాలుకువచ్చే ప్రజల సదుపాయం, స్థలం, అర్హత, సౌకర్యం, ప్రధాన కేంద్రంనుంచి దాని దూరం, న్యాయవాదుల సంఖ్య, విద్యా సదుపాయాలు, శాంతిభద్రతల పరిస్థితి మొదలగు అంశాలన్ని దృష్టిలో ఉంచుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టులుతోపాటు అన్ని అంశాలను జాగ్రత్తగా పరిశీలించి సముచితమైన నిర్ణయాలు చేయగల్గిన మరోవ్యవస్థ రాష్ట్ర శాసనసభ. రాష్ట్ర శాసనసభ పార్టీల బలాబలాలను అతీతంగా అర్థం చేసుకోవాలి. ఏ నిర్ణయం చేసినా దాని ప్రభావం రాష్ట్ర సమైక్యతపై ఏ విధంగా ప్రవర్తిస్తుందో రాష్ట్రశాసనసభ ఆలోచించాలి.

హైకోర్టుబెంచీల ఏర్పాటు విషయంలో మరికొన్ని సూచనలు వినిపిస్తున్నవి.

1. న్యాయస్థానం నిర్వహణ వ్యయాన్ని వాదులు, ప్రతివాదులే భరించాలి.

2. న్యాయస్థానాలతో పనిలేని సామాన్యులు, పేదలపై ఈ భారం మోపడం న్యాయంకాదు.

3. బెంచీకి భవనం, న్యాయ మూర్తుల వసతిగృహాలు ఉత్తమ గ్రంథాలయం మొదలగునవి అత్యంత అవసరం. కాబట్టి ఆ వ్యయాన్ని భరించటానికి మొదటి 10 సం॥ ల కాలంలో స్టాంప్ డ్యూటీ, కోర్టు ఫీజులతోపాటు ఇతరసుంకాలు విధించాలి.

4. హైకోర్టుకు, వాటి బెంచీలకు మధ్య ప్రాంతాల విభజన జరగగాదు.

BRAOU

5. వివాదాలు, సమస్యలతీరును బట్టి సమర్థులైన న్యాయవాదుల అందుబాటునుబట్టి వాదులు, ప్రతివాదులు, కక్షదారులు వారి ఇష్టప్రకారం హైకోర్టుకుగాని, బెంచికి గాని వెళ్ళగలగాలి.

క్వాలిఫైడ్ టీచర్లు, విలేజీ అసిస్టెంట్లు, తదితరులు రాష్ట్ర పాలనా ట్రిబ్యూనళ్ళ రాజ్యాంగ బద్ధతనే సవాలుచేస్తూ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ అవసరమని హైకోర్టు డివిజన్ బెంచి జూన్ 26, 1993 తేదీన రిట్ పిటిషన్‌లను ఫుల్ బెంచ్‌కి నివేదించింది. రిట్ పిటిషన్ లేవనెత్తిన విషయాలకు సంబంధించి అటార్నీజనరల్ సహాయాన్ని తీసుకోవాలనికూడా డివిజన్ బెంచి నిర్ణయించింది. అధికారంగానే నోటీసులు అటార్నీ జనరల్‌కు జారీచేసింది. ఆ కేసులలో ఫుల్ బెంచ్ 130 పేజీల తీర్పును వెలువరించింది. తీర్పు నిర్ణయాలు ఈ విధంగా ఉన్నాయి. 1) 323 (ఎ) 2 (డి) నిబంధన రాజ్యాంగ విరుద్ధమని, రాజ్యాంగ మౌలికరూపానికి స్ఫూర్తికి భిన్నమని తీర్పు చెప్పింది. 2) న్యాయసమీక్షాధికారం అనేది రాజ్యాంగం హైకోర్టు, సుప్రీంకోర్టులకు ప్రసాదించినదని, అందుకు భిన్నంగా రాజ్యాంగానికి సవరణలు చేయడం చెల్లదు. 3) చట్టాలు సక్రమమైనవా కావా నిర్ణయించే అధికారం సుప్రీంకోర్టు, హైకోర్టులకు రాజ్యాంగం కల్పించినదే. 4) సర్వీసు నిబంధనల కేసులను ఉద్యోగులు పరిపాలనా ట్రిబ్యూనల్‌లో మాత్రమే దాఖలు చేయాలి. 5) తీర్పులో స్పష్టంగా వేర్కొనక పోయినప్పటికీ ఉద్యోగుల సర్వీస్ నిబంధనలపై ఉత్పన్నమయ్యే కేసులను విచారించే అధికారం హైకోర్టుకుంది.

7.12 సారాంశం

BRAOU

ప్రభుత్వాంగంలో న్యాయశాఖ అతిముఖ్యమైనది. రాజ్యవ్యవస్థలో న్యాయశాఖ అంతర్భాగం. న్యాయ వ్యవస్థను రాజకీయ సంస్కృతి, సామాజిక విలువలు, ప్రభుత్వ శాసనాలు ప్రభావితం చేస్తాయి. ఆ విధంగా ప్రభావితం చేయబడిన న్యాయశాఖకు ఆధునికరాజ్యాలలో ఒక ప్రత్యేకమైన ప్రతిపత్తి కల్పించ బడింది. ఆ ప్రతిపత్తి ఉన్నప్పుడే న్యాయమూర్తులు వివాదాలను పరిష్కరించడంలో నిర్భయంగాను, నిష్పక్షపాతంగాను తీర్పు ఇవ్వగలుగుతారు. మన రాష్ట్రంలో అతిపెద్దదైన హైకోర్టుకు ఒరిజినల్ జ్యూరిస్‌డిక్షన్, అప్పిలేట్, పర్యవేక్షణ, అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యూనల్ రిట్‌లను జారీచేయుట, క్రింది కోర్టులపై నియంత్రణచేసే అధికారాలున్నాయి. జిల్లాలోని సివిల్, క్రిమినల్ కేసులను విచారించడానికి సబార్డినేట్ కోర్టులు ఏర్పాటయ్యాయి. కేసులను త్వరితంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో సంచార న్యాయస్థానాలను కూడా ఏర్పాటు చేశారు ఫ్యాక్టరీల చట్టం, కార్మికుల చట్టం క్రింద ఏమైన కేసులుంటే వాటిని పరిష్కరించే నిమిత్తం మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టు లేర్పడ్డాయి. పేద ప్రజలకు, బలహీన వర్గాల వారికి తగిన న్యాయాన్ని అందించే ఉద్దేశంతో పేదల న్యాయసహాయపథకం, ఏర్పాటయింది. ప్రజల అభ్యర్థనలను, విజ్ఞప్తులను హైకోర్టు దరఖాస్తులుగా పరిగణించి వారికి తగిన న్యాయాన్ని అందించేందుకు ప్రజాప్రయోజక వ్యాజ్యర్ ఏర్పాటైంది. సామాజిక న్యాయవ్యవస్థ, పేదలకు న్యాయసహాయం దృష్ట్యా కూడా ఏర్పాట్లు జరిగాయి. తక్కువ ఖర్చుతో కేసులను విచారించి న్యాయాన్ని అందించేందుకు లోక్ అదాలత్, లోకాయుక్త, ఉపలోకాయుక్తలు ఏర్పాటయ్యాయి. ఈ విధంగా న్యాయవ్యవస్థ కేసు లను విచారించి, మరింతగా ప్రజలకు న్యాయవ్యవస్థపై విశ్వాసం కలిగేదిగా ఉండాలని ఆశించుదాం.

— డా. వి. ప్రేమావందం.

7.13 చదవదగిన పుస్తకాలు

1. G. Ram Reddy and BAV Sharma : State Govt. and Politics
2. A. Prasannakumar and Others : State Govt. and Politics in Andhra Pradesh
3. M. V. Pylee : India's Constitution
4. D. D. Basu : Introduction to the Constitution of India
5. Y. V. Krishna Rao and A. Balarama Murthy : Andhra Pradesh Darshini
6. M. Satyanarayana Rao : Andhra Pradesh Rashtra Rajakeeyalu (Telugu)

7.14 నమూనా పరీక్షా ప్రశ్నలు

A. **ఈ క్రింది ప్రతిప్రశ్నకు సుమారు 30 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నిర్మాణం, విధులను వేర్కొనండి.
2. లోకాయుక్త నియామకం, విధులను వివరించండి.
3. పాలనాట్రిబ్యూనల్స్ గురించి వివరించండి.

B. **ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. పూర్వపు హైదరాబాద్ న్యాయవ్యవస్థను వివరించండి.
2. హైకోర్టు జారీచేసే రిట్‌లను వివరించండి.
3. సబార్డినేట్ కోర్టులను గూర్చి వివరించండి.
4. సంచార న్యాయస్థానాలను గూర్చి వివరించండి.
5. న్యాయపరిషత్ గూర్చి వివరించండి.
6. న్యాయమూర్తుల నియామక విధానాలను, బదిలీలను వివరించండి.
7. ప్రజా ప్రయోజక న్యాజ్యం గూర్చి వివరించండి.
8. కార్య నిర్వాహక శాఖనుండి న్యాయశాఖ వేర్పాటును గూర్చి వివరించండి.
9. లోక్ అదాలత్ విధులను వివరించండి.
10. హైకోర్టు బెంచీల ఏర్పాటు అవసరమా, అనవసరమా చర్చించడండి.

BRAOU

భాగం-8 : రాష్ట్ర పాలనా యంత్రాంగం

విషయక్రమం

8.1 లక్ష్యాలు

8.2 పరిచయం

8.3 రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం

8.4 రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగ వృద్ధి

8.5 రాష్ట్రపాలన

8.6 రాష్ట్రమంత్రి మండలి

8.7 రాష్ట్రప్రభుత్వ సచివాలయం

8.8 రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

8.9 రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు

8.10 ముఖ్యమంత్రి కార్యాలయం

8.11 ప్రభుత్వ సంచాలకుల కార్యాలయాలు

8.12 జిల్లాస్థాయిపాలన

8.13 స్థానిక పాలనా సంస్థలు

8.14 ముగింపు

8.15 చదువదగిన పుస్తకాలు

8.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

8.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఏ విధంగా రూపొందింది;
- రాష్ట్రప్రభుత్వపాలన, పాలన యంత్రాంగం;
- సచివాలయం,
- జిల్లా పాలన, స్థానిక పాలన గురించి బాగా వివరించగలగుతారు.

8.2 పరిచయం

భారతదేశంలో కేంద్రానికో లేదా ఏదో ఒక రాష్ట్రానికి చెందని ప్రాంతం ఉండదనటంలో అతిశయోక్తిలేదు. ప్రతి భారతపౌరుడు రెండు స్థాయిలలోని ప్రభుత్వాల పరిధికి లోబడి జీవిస్తాడు. భారత సమాఖ్య వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వానికి వాస్తవమైన నిధులు, విధులు కేటాయింపులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతను తక్కువగా అంచనావేయు వీలులేదు. పౌరుల దైనందిన అవసరాలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వాలే తీరుస్తున్నందున సామాన్య పౌరుని దృష్టిలో కేంద్రప్రభుత్వ ప్రాధాన్యతకు స్థానం లేదన్న విషయాన్ని గమనించాల్సిఉంది. జాతీయ ప్రభుత్వ విధానాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవస్థలు వునాదులు. ప్రజలకు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసు యంత్రాంగాన్ని నెలకొల్పి శాంతిభద్రతలను ఏర్పాటు చేస్తాయి. పౌరులు పుట్టినది మొదలు గిట్టేవరకు బహుముఖమైన సేవలను అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వయంత్రాంగం వ్యక్తుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్నది. భారతజనజీవనానికి మూలకారణమైన వ్యవసాయ రంగానికి అవసరమైన అన్ని పనులు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనే ఉన్నాయి. అవి ప్రజల అవసరాలను తీర్చే ప్రక్రియలో భాగంగాను, అభివృద్ధి ఫలితాలను ప్రజల కందించటంలో ప్రముఖపాత్ర వహించేవిగాను, సంక్షేమరాజ్య భావనను సాఫల్యం చేయటంలో అవిరళకృషి జరుపుతున్నాయి. అందుచేత రాష్ట్ర ప్రభుత్వాలను పటిష్టంగా ఉంచి, సమర్థవంతంగా పనిచేయించడానికి అవసరమైన చేయూత నివ్వడాన్ని ప్రతి పౌరుడు తన పవిత్ర కర్తవ్యంగా భావించాలి. కేంద్రప్రభుత్వ విధానాలలో, శాసనాలలో చోటుచేసుకొంటున్న మార్పుల కనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలలో కూడా మార్పులు వస్తుంటాయి. ప్రపంచ రాజ్య భావన రూపు దిద్దు కుంటున్న నేపథ్యంలో దేశసమైక్యత, సమగ్రతలను కాపాడటంలో పటిష్టమైన కేంద్ర ప్రభుత్వ అవసరం ఎంతైనా ఉంటున్నది.

BRAOU

8.3 రాష్ట్రప్రభుత్వ యంత్రాంగం

భారత చరిత్రలో రాజ్య వ్యవస్థ భావన, రాజు కర్తవ్యాలు, పాలనా వ్యవస్థ నిర్మాణం, ప్రముఖంగా వ్యక్తీకృతమయ్యాయి. ప్రాచీన కాలంలోని వివిధ అధికారులు, వారి విధులు బాధ్యతలకు సంబంధించిన ఎంతో విలువైన సమాచారాన్ని చరిత్ర మన కందించింది. రాష్ట్ర పాలనకు సంబంధించిన వివిధ అంగాలను గురించిన సమాచారం కౌటిల్యుని అర్థశాస్త్రగ్రంథంలో ఉంది. రాజులు మంత్రులు మంత్రి పరిషత్తుల సహాయంతో పాలించే వారని కౌటిల్యుడు పేర్కొన్నారు. రాష్ట్ర పాలనను ఆరోజుల్లో 'సన్నిధార' 'సమహర్త' అనే వివిధ శాఖాధిపతులు నిర్వహించేవారు. మౌర్యులు గుప్తుల కాలంలో రాజ్యపాలన వ్యవస్థలో రాష్ట్రపాలన విషయాలను నిర్వహించటానికి ప్రత్యేక ప్రభుత్వ శాఖలు ఉండేవి. హిందూ రాజులు వ్యవస్థీకరించిన పాలన వ్యవస్థను ముస్లింరాజులు కూడా కొనసాగించారు. మొఘల్ రాజుల కాలంలో భూమిశిస్తు మదింపు వసూళ్ళు రాష్ట్ర పాలన యంత్రాంగంపు ప్రధాన బాధ్యతగా గుర్తింపును పొందింది. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చెల్లించే పన్నులే మొఘల్ సామ్రాజ్యపు ప్రధాన ఆదాయ వనరుగా ఉండేది.

దేశంలో వర్తకం పేరుతో ప్రవేశించిన యూరోపియనులలో బ్రిటిష్‌వారు మొదటగా 1757 ప్లాసీ యుద్ధ ఫలితంగా పాలనా బాధ్యతలను చేపట్టారు. వారికి లభించిన భూభాగాలను మద్రాసు, బొంబాయి, కలకత్తా ప్రెసిడెన్సీలుగా వర్గీకరించి పాలనా వ్యవస్థను నెలకొల్పారు. దేశంలోనేడు నెలకొని ఉన్న పాలనా యంత్రాంగపు స్వరూప స్వభావాలకు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ 18వ శతాబ్దంలోచేసిన

ప్రయత్నాలే ప్రధానమైన పునాదులు. మద్రాసు, బొంబాయి కలకత్తా రేవు పట్టణాలకు చుట్టూ వ్యాప్తిచెందిన ప్రాంతాల పాలన కంపెనీ నియమించిన ప్రెసిడెంట్‌ల ఆధ్వర్యంలో జరిగేది. కనక వీటిని ప్రెసిడెన్సీలని వ్యవహరించారు. ప్రెసిడెంట్‌ల ఆధ్వర్యంలో జరిగేది కనుక వీటిని ప్రెసిడెన్సీలని వ్యవహరించారు. బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ అమలు పరచిన రెగ్యులేటింగ్ చట్టం బ్రిటిష్ వారి పాలనా కాలపు పరిపాలనా వ్యవస్థ రూపానికి పునాది వంటిది. బ్రిటిష్ పాలన తొలిదశలో ప్రాంతీయ స్థాయికంటే కేంద్రీయ వ్యవస్థకు ప్రాధాన్యత లభించటం విశిష్టమైన లక్షణం. 1833 చార్టరు చట్టం ఈ విధమైన కేంద్రీకరణకు అద్దం పట్టింది. ఆ తరువాత చట్టాలలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగపు వృద్ధి ప్రస్తావన ఉంది. బ్రిటిష్ ప్రభుత్వం 1919 మాంటేగ్ - చెమ్స్‌ఫోర్డ్ సంస్కరణల చట్టం ద్వారా దేశంలో అధికార వికేంద్రీకరణ విధానాన్ని ప్రారంభించారు. ఈ చట్టం పాలనా బాధ్యతలను కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించింది. ఈ వికేంద్రీకరణ ప్రక్రియలో 1935 భారత ప్రభుత్వ చట్టం మైలురాయి వంటిది. ఈ చట్టం దేశంలో సమాఖ్య భావనను ప్రవేశపెట్టడమేగాక దానికి శాసన బద్ధ స్వరూపాన్ని కల్పించింది. ఆదాయ వ్యయ వనరులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమధ్య స్పష్టంగా విభజించారు. రాష్ట్ర పాలనా యంత్రాంగం రాష్ట్ర గవర్నరు నేతృత్వంతో ఏర్పాటైంది. ఇంతేగాక రాష్ట్రస్థాయిలో పాలనా నిర్వహణకుగాను కొన్ని ప్రత్యేక ఏర్పాట్లను ఈ చట్టంలో ప్రవేశపెట్టారు. ప్రభుత్వపు సేవలను అఖిల భారత సర్వీసులుగాను, కేంద్ర, ప్రాంతీయ సర్వీసులుగాను వర్గీకరించారు. ప్రాంతీయ సర్వీసు కమిషన్ల సిఫారసుల ప్రాతిపదికపై రాష్ట్ర గవర్నరు ప్రాంతీయ సర్వీసుల నిర్వహణకు అధికారాలను నిర్వహించేవారు. రాష్ట్రంలో ఏర్పాటైన ప్రభుత్వ యంత్రాంగానికి సచివాలయాన్ని (Secretariat) కేంద్రంగా నిర్దేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు సూచనలు, ఆదేశాలు సచివాలయం నుండే వెలువడుతాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇతర మంత్రుల ప్రభుత్వ కార్యదర్శుల అధికార కార్యాలయ సముదాయాన్ని సచివాలయ మని వ్యవహరిస్తున్నారు.

8.4 రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగ వృద్ధి

బ్రిటిష్ వారిపాలన కాలంలో రాష్ట్రపరిపాలనకు సంబంధించిన వ్యవహారాలన్నింటిని గవర్నరు, ఆయన కౌన్సిల్ సభ్యులు కలసి నిర్వహిస్తుండేవారు. రాష్ట్రరాజధానిలో సచివాలయం, వివిధ పాలనా నిర్వహణ శాఖలు రాష్ట్రంలోని వివిధ క్షేత్ర పాలనలకు (Field Administration) బాధ్యత వహిస్తుండేవి. 1911-12 లో మద్రాసు రాష్ట్ర సచివాలయంలో ప్రధాన కార్యదర్శితో కలిసి ఐదుగురు ప్రభుత్వ కార్యదర్శులుండేవారు. జిల్లాల కలెక్టరులు, ప్రభుత్వ భూమ్యాదాయ విషయాల పర్యవేక్షణకు ప్రత్యేకంగా రెవిన్యూ బోర్డు ఒకటి ఉండేది. 1911 నుండి 1920 మధ్య కాలంలో ప్రభుత్వశాఖల సంఖ్యలోను, ప్రభుత్వ కార్యదర్శుల సంఖ్యలోను వృద్ధి కన్పిస్తుంది. అప్పటికిగల ఐదుగురు కార్యదర్శులకు తోడు మరో ముగ్గురు కార్యదర్శులను పెంచారు. మొదటి ప్రపంచయుద్ధం, ప్రభుత్వ వ్యవహారాల విస్తృతి ప్రజాస్వామ్య భావనల అమలు ప్రభుత్వ యంత్రాంగం విస్తృతికి దోహదం చేశాయని చెప్పవచ్చు. ఈ పరిపాలన యంత్రాంగమే కొద్ది మార్పు చేర్పులతో 1953 లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడే దాక కొనసాగింది. ఆంధ్ర రాష్ట్రరాజధాని కర్నూలులో సచివాలయం ఒకటి ఏర్పాటైంది.

హైదరాబాదు సంస్థానంలో రాజధానిలో దఫ్తర్-ఇ-మాల్, దఫ్తర్-ఇ-దివాను అను రెండు కార్యాలయాలు ఉండేవి. ఈ కార్యాలయాలను పర్యవేక్షించే వారిని దఫ్తర్‌దార్‌లని పిలిచేవారు. ప్రభుత్వ ఆదాయ వ్యయ వివరాలు, ప్రభుత్వం ఇచ్చే జాగీరుల సనదులు మొదలగు రికార్డులను దఫ్తర్ దారులు భద్రపరచేవారు. హైద్రాబాదు నగరంలో మాత్రమే కొన్ని న్యాయస్థానాలు ఉండేవి. జిల్లా తాలూకా

BRAOU

కేంద్రాలలో ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణకు ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు ఉండేవికావు. ప్రభుత్వం అధాయం పట్లనే శ్రద్ధ వహించేదిగాని ప్రజా సంక్షేమం ఆలోచించేదికాదు. మొదటి సాలార్ జంగ్ సంస్థాన ప్రధాన మంత్రిగా ఉన్న రోజుల్లో ప్రభుత్వ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరిగాయి. సంస్థానంలో భూమ్యాదాయ వసూళ్ళ నిమిత్తం తాలుకు దారులు నియమితులయ్యారు. మంత్రులకు తాలుకుదార్లకు మధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాల రికార్డులను భద్రపరిచే నిమిత్తం ఒక మున్షీఖానా ఏర్పాటైంది. అప్పటినుండి క్రమంగా వివిధ ప్రభుత్వ శాఖలు రూపొందాయి. 1863లో ఒక సెక్రటేరియట్‌ను కౌన్సిల్ ఏర్పాటైంది. మధ్యలో అవాంతరం కలిగినా 1948 దాకా ఇలాంటి పాలనా యంత్రాంగమే ప్రభుత్వ వ్యవహారాలు నిర్వహించింది. 1948లో సంస్థాన విమోచనం తరువాత రాష్ట్ర సచివాలయాన్ని, ప్రభుత్వ కార్యదర్శులను వ్యవస్థీకరించారు. పూర్వపు హైద్రాబాదురాష్ట్ర సచివాలయాన్ని, కర్నూలులో రూపొందిన ఆంధ్ర రాష్ట్ర సచివాలయాన్ని కలిపి 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయాన్ని ఏర్పాటుచేశారు. రెండు భిన్న ప్రాంతాలలో వృద్ధిచెందిన ప్రభుత్వ యంత్రాంగాల సిబ్బందిని ఒకటిగా చేర్చి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయాన్ని వ్యవస్థీకరించింది.

8.5 రాష్ట్ర పాలన

భారతరాజ్యాంగంలోని రాష్ట్రాల బాధితాలోగల అధికారాలనిర్వహణ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాటైంది. రాష్ట్ర పాలన వ్యవస్థను రాజ్యాంగంలోనే పొందుపరచారు. దేశంలో గల రాష్ట్రాలన్నింటికి ఒకే విధమైన ప్రభుత్వ వ్యవస్థలను నిర్దేశించారు. ప్రతి రాష్ట్రానికి రాష్ట్రపతి నియమించిన గవర్నరు అధిపతి. ఆయన ముఖ్యమంత్రిని మంత్రులను నియమిస్తారు. శాసనసభ సమావేశాలను గవర్నరు ఏర్పాటు చేస్తారు. రాష్ట్రపాలన గవర్నరు పేరు మీదుగా జరుగుతుంది. గవర్నరు విధి నిర్వహణలో రాష్ట్రముఖ్యమంత్రి మంత్రిమండలి సలహాలు ఉంటాయి. ఈ సలహాలుగాక గవర్నరు తన వివేచనలో నిర్వహించే విధులు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రి మంత్రిమండలిని రాజకీయకార్య నిర్వాహక వర్గంగాను వ్యవహరిస్తున్నారు. వీరికి సహాయ పడేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం ఉంది. ఈ యంత్రాంగంలోని వివిధ స్థాయిల సభ్యుల ఉద్యోగ కాలం, భర్తీ, సర్వీసు నిబంధనల బట్టి ఉంటుంది. దీనిని శాశ్వత కార్య నిర్వాహకవర్గమనీ వ్యవహరిస్తున్నారు. ఈ రెండు విభాగాలు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంలో భాగస్వాములే. ఈ రెండు విభాగాల మధ్య వర్ధిల్లే సంబంధాలు భిన్న భూస్వరూపాల సమస్యలకు ప్రధాన కారణాలవుతున్నాయి. వీరి మధ్య వర్ధిల్లే సత్సంబంధాలు ప్రభుత్వ కార్యక్రమాల విజయాలకు సోపానాలు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాలను మూడు విభిన్న భాగాలుగా వర్గీకరించవచ్చు. విధాన నిర్ణయాలు చేసే అత్యున్నత కార్య నిర్వాహకవర్గం మొదటిది. ఇందులో రాజకీయ కార్యనిర్వాహక వర్గంగా మంత్రిమండలి, శాశ్వత కార్యనిర్వాహక వర్గంగా వివిధ స్థాయిలుగల ప్రభుత్వ ఉద్యోగబృందం మొదటి విభాగం. క్షేత్ర పాలనలో ప్రభుత్వ నిర్ణయాలను విధానాలను అమలు పరచటకు నిర్దేశితమైన ప్రభుత్వ శాఖాధిపతుల విభాగం (Departmental Heads) రెండు. జిల్లాలలోగల పాలన యంత్రాంగం మొదటి విభాగం రాజధాని నగరంలో సచివాలయంగా వ్యవస్థీకృతమైఉంది. రెండవది రాజధానిలోనే ఉన్నప్పటికి నిర్వహించే కార్యక్రమ స్వభావాన్నిబట్టి వారికి కార్యక్రమం అమలు పరచటం పర్యవేక్షించే బాధ్యతలే ఉంటాయికాని విధాన నిర్ణయాలు చేయరు. జిల్లాపాలన యంత్రాంగం పై రెండు విభాగాలు ఆదేశాలను అమలు పరుస్తుంది. విధాన నిర్ణయ విభాగం, విధానాల అమలు పర్యవేక్షణ విభాగం, విధానాల అమలు చేయటం ఈ వ్యవస్థల ప్రత్యేక విధులు.

BRAOU

పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ కార్యనిర్వాహకవర్గమైన మంత్రిమండలి వివిధ వర్గాల ప్రయోజనాల ప్రభావాలకు ఆలవాలంగా ఉంటుంది. మంత్రివర్గ భాద్యతలు, క్రమశిక్షణాయుతమైన ప్రభుత్వోద్యోగుల వ్యవస్థకు భిన్నంగా ఉంటాయి. శాసన వర్గంలో మెజారిటీ సభ్యుల మద్దతు ఉన్నంత కాలం మంత్రివర్గం స్థిరంగా ఉంటుంది. ప్రభుత్వోద్యోగుల భద్రత విషయంలో చట్టబద్ధమైన నియమావళి ఉంది. వారి ఉద్యోగాలు శాశ్వతం. వారు సివిల్ సర్వీసు కాండక్టు నియమాలకు బద్ధులు. వీరికి సాంప్రదాయ బద్ధమైన సామర్థ్యం, విధేయత, నిష్పక్షపాతవైఖరి, తాటస్థ్యం లక్షణాలు ఉంటాయి. అనేక సంవత్సరాల అనుభవంతోపాటుగా అధికార సాంప్రదాయాలపట్ల విధేయత కలవారై ఉంటారు. రాష్ట్ర పాలనలో మంత్రులు ప్రభుత్వోద్యోగులు కార్య నిర్వహణలో పరస్పరం తోడ్పడటంలో కొన్ని ప్రవర్తనా సాంప్రదాయాలను ఏర్పరచు కొంటారు. ప్రభుత్వ పాలన విధుల నిర్వహణలో మంత్రులకు అనుభవం తక్కువగా ఉంటుంది. అందువల్ల మంత్రులు సర్వసామాన్యంగా ప్రభుత్వ విధానాలను విశాల దృక్పథంతో నిర్వహిస్తుంటారు. సూక్ష్మమైన వివరాల జోలికిపోకుండా స్థూలమైన మార్గదర్శక సూత్రాలను ఏర్పరచినప్పుడు క్రింది అధికారులు విధానాలు అమలు పరచటంలో స్వేచ్ఛగా వ్యవహరించగలుగుతారు.

8.6 రాష్ట్ర మంత్రి మండలి

రాష్ట్రపాలన సామర్థ్యం, నిష్పక్షపాత వైఖరి, చిత్తశుద్ధి మంత్రివర్గ నాయకత్వపు వైశిష్ట్యాన్ని చాటుతాయి. మంత్రివర్గం పదంతోపాటుగా రాజ్యాంగం ఉల్లేఖించని కేబినెట్ (Cabinet) అనే మరో ఆంగ్ల పదంకూడా వాడుకలోఉంది. సాధారణంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కేబినెట్ ప్రభుత్వంగా వ్యవహరిస్తుంటారు. ఇది బ్రిటీష్ సాంప్రదాయం. మంత్రివర్గం పదాన్ని విస్తృత అర్థంలో వివిధ మంత్రులుగల దానికి అన్వయించుకొంటాం. మంత్రిమండలిలోని మంత్రులందరూ కాబినెట్ సమావేశాలకు హాజరై ప్రభుత్వ విధాన నిర్ణయాలలో భాగస్వాములుకారు. మంత్రివర్గంలో ఎంతమంది ఉండాలి, వారికి ఏ శాఖలు ఒప్పచెప్పాలి అన్న విషయాలలో రాజ్యాంగ నిర్దేశాలు లేవు. ముఖ్యమంత్రి నిర్దేశించి ఆహ్వానించినవారే మంత్రివర్గ అధికారిక సమావేశాల్లో పాల్గొంటారు. వివిధ ముఖ్యమంత్రులు వారివారి ఆలోచనలు ఆవశ్యకతలను బట్టి మంత్రి వర్గపు మంత్రులు ఉండే అవకాశాలున్నాయి. కేబినెట్ మంత్రులు స్వతంత్రంగా శాఖలు నిర్వహిస్తూ తమ పరిధిలో నిర్ణయాలు చేస్తుంటారు. స్టేట్ మంత్రులుకుడా స్వతంత్రంగా శాఖలు నిర్వహిస్తారు. కాని ముఖ్యమంత్రి పిలిస్తే తప్ప కాబినెట్ సమావేశాలకు వెళ్ళరు. కాబినెట్ మంత్రుల శాఖలలో పనిచేయటానికి ఉప మంత్రులు నియమితులవుతుంటారు. ముఖ్యమంత్రి తన సహచరులలో ఒకరిని ఉప ముఖ్యమంత్రిగా నిర్దేశించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో వివిధ సందర్భాలలో ఉప మంత్రులు తప్ప అన్నిరకాలైన మంత్రులు నియమితులయ్యారు. స్టేట్ మంత్రులుగా నియమితులైన వారుకూడా ముఖ్యమంత్రి శాశ్వత ఆహ్వానంతో కాబినెట్ సమావేసాశాలకు హాజరవుతుండటం వల్ల ఎక్కువ వ్యత్యాసాలను పాటించటం లేదు. ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణలో ముఖ్యమంత్రి సహచర మంత్రుల కార్య నిర్వహణను పర్యవేక్షిస్తుంటాడు. ప్రభుత్వ కార్య నిర్వహణ కంతకూ ముఖ్యమంత్రి మంత్రులు కార్య నిర్వాహణను పర్యవేక్షిస్తుంటాడు. ప్రభుత్వ కార్య నిర్వహణ కంతకూ ముఖ్యమంత్రి నాయకత్వంలోని మంత్రివర్గం బాధ్యత వహిస్తుంది. గనుక నిర్ణీత వ్యవధులలో మంత్రి వర్గం సమావేశం అవుతూ ప్రభుత్వ వ్యవహారాలను సమీక్షించి, చర్చించి, అవసర నిర్ణయాలు గైకోవాల్సి ఉంటుంది. ప్రతినెలా కనీసం రెండుసార్లు అయినా మంత్రివర్గం సమావేశ మవుతుండాలని కేంద్రప్రభుత్వం నియమించిన సాలనా సంస్కరణల సంఘం సిఫారసు చేసింది.

BRAOU

ముఖ్యమంత్రి నిర్దేశించిన స్థలంలో సమయంలో మంత్రివర్గం సమావేశమవుతుంది. సమావేశాల ఎజెండాను ముందుగానే సిద్ధం చేస్తారు. మంత్రివర్గ సమావేశానికి ముఖ్యమంత్రియే అధ్యక్షత వహిస్తారు. సమావేశాల ఏర్పాటుకు సచివాలయంలోని సాధారణ పరిపాలనా శాఖ బాధ్యత వహిస్తుంది. సమావేశాలలో ముఖ్యమంత్రి, మంత్రులు ప్రధాన కార్యదర్శితప్ప మరెవ్వరూ పాల్గొన వీలులేదు. మంత్రివర్గ సమావేశపు నిర్ణయాలను ప్రధాన కార్యదర్శి అధికారికంగా తక్కిన ప్రభుత్వశాఖలకు తెలియజేస్తారు. వెంటనే నిర్ణయాలను అమలు పరచేటందుకు పాలనా చర్యలను ప్రారంభిస్తారు. మంత్రివర్గ నిర్ణయాలను అమలు పరచటంలో మంత్రులు మార్గదర్శక సూత్రాలను మాత్రమే ఏర్పరచి మిగతా విషయాలన్నింటిని కార్యదర్శి నిర్ణయానికి వదిలివేస్తారు. ప్రభుత్వ విధానాలు ఎలా అమలు జరుగుతున్నాయో పరిశీలించే అవకాశం, అధికారం మంత్రులకు ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయాల అమలుకు జారీచేసిన ఆదేశాలన్నింటిని ముఖ్యమంత్రి నివేదిస్తారు.

8.7 రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం

రాష్ట్ర సచివాలయం వివిధ పరిపాలనా విభాగాలుగా వ్యవస్థీకృతమై ఉంటుంది. వీటినే ప్రభుత్వ శాఖలుగా వ్యవహరిస్తుంటారు. ప్రతి ప్రభుత్వ శాఖకు ఒక కార్యదర్శి అధిపతిగా ఉంటారు. శాఖ నిర్వహణలో కార్యదర్శికి అదనపు కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, ఉపకార్యదర్శులు, సహాయ కార్యదర్శులు తమ సహాయ సహకారాలందిస్తుంటారు. గవర్నరుచే జారీ కాబడిన ప్రభుత్వ వ్యవహారాల నియమావళి (Government Business Rules) ద్వారా ఎవరెవరికి ఎలాంటి నిర్ణయాలు చేయు అధికారాలున్నాయో నిర్దేశితం అవుతుంది. ప్రభుత్వశాఖ నిర్వహించే వివిధ కార్యక్రమాలను, ఆశాఖాకార్యదర్శి తన కింద సహచర ఉద్యోగి బృందానికి కేటాయిస్తారు. మొత్తం శాఖ నిర్వహణకు కార్యదర్శి బాధ్యుడు. వివిధ శాఖల కార్యదర్శులందరూ సాధారణంగా అఖిల భారత సర్వీసులకు చెందిన ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌కు చెందినవారై ఉంటారు. వీరిని ప్రభుత్వకార్యదర్శులంటారు. ఒక విధంగా రాష్ట్ర సచివాలయాన్ని మంత్రివర్గపు విస్తృత వ్యక్తిత్వంగా (Extended Personality) గా వర్ణించ వీలున్నది. ప్రభుత్వ విధానాల రూపకల్పనలో సచివాలయం మంత్రివర్గానికి అన్నివిధాలైన సలహాలను, సహాయ సహకారాలను అందిస్తుంటుంది. విధానాల రూపకల్పనకు నిర్దిష్ట సమాచారం అవసరం. సచివాలయం విధాన రూప కల్పనకు అవసరమగు సమాచారాన్ని సేకరించి విశ్లేషించి, ప్రత్యామ్నాయాలను చర్చించి అవసరమైన చర్యలను మంత్రులకు, మంత్రివర్గానికి సిఫారసు చేస్తుంది. వివిధ క్షేత్రకార్యాలయాలకు ప్రభుత్వ విధానాలను అమలు పరచటంలో నిర్దిష్టమైన మార్గదర్శక సూత్రాలను రూపొందించి ఆదేశాలను జారీ చేస్తుంది. ప్రభుత్వ విధానాల అమలు ప్రగతిని పరిశీక్షణ చేస్తూ మూల్యాంకనం చేయటం ద్వారా తగు సూర్పుచేర్పుల అవసరాలను గుర్తిస్తుంది. సచివాలయం రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరిస్తుంటుంది. కేంద్రప్రభుత్వం ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు ఏ విషయంలోనైనా సచివాలయం ద్వారానే వ్యవహరించాల్సి ఉంటుంది. ప్రభుత్వ యంత్రాంగంలో భాగస్వామిగా ప్రభుత్వ కార్యదర్శి తన పూర్తి కాలాన్ని వినియోగిస్తూ, ప్రభుత్వ విధాన నిర్ణయాల అమలుకు దీర్ఘకాలిక, స్వల్పకాలిక, సత్వర వ్యూహాలను రూపొందించాల్సి ఉంటుంది. ప్రభుత్వ బాధ్యతల విషయంలో మంత్రి ప్రభుత్వ కార్యదర్శి ఏకోన్ముఖులై ఉంటారు. వారుభయులూ రాజ్యంగానికి విధేయులై చట్టబద్ధంగా శాసనాలను అమలుపరచటంలో పరస్పరం సహాయపడుతుంటారు. వారిద్దరి మధ్య ఉండే సత్సంబంధాలు పరస్పర అవగాహనకు సహాయకారిగా ఉంటాయి. అందువల్ల ఇరువురూ తమ తమ స్థాయిలలో సామర్థ్యతను ప్రదర్శించాల్సి ఉంటుంది. వివిధ ప్రభుత్వ విధానాల

అమలుకు అవసరమైన నియమావళిని సచివాలయంలో ప్రభుత్వ కార్యదర్శి రూపొందిస్తారు. ఆయన ప్రభుత్వ ఫైళ్ళమీద తగు వ్యాఖ్యలు రాస్తూ పనుల నిర్వహణలో అలసత్వానికిగాని, జాప్యానికిగాని తావులేకుండా చూస్తారు. దిన దినాభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ కార్య కలాపాలవల్ల భవిష్యత్ కార్య క్రమాలను గురించి ఆలోచించటానికి ప్రభుత్వ కార్యదర్శులకు తగిన సమయం లభించటం లేదు. ప్రభుత్వ విధానాల అమలులో ప్రభుత్వ కార్యదర్శులు తరచు మంత్రులతో సమావేశమై మంత్రి, ఆశాఖ కార్యదర్శిని సంప్రదించి నిర్ణయాలు తీసికొంటారు. సాధారణ విషయాలలో మంత్రి, ప్రభుత్వ కార్యదర్శి చర్చించుకొని నిర్ణయిస్తారు. ఏదైనా ఒక సమస్య రెండు లేక అంతకంటే ఎక్కువ శాఖలకు సంబంధించినదై ఉంటే ఆయా ప్రభుత్వ శాఖల కార్యదర్శులు మంత్రులు చర్చించి, పరిష్కరించినిర్ణయిస్తారు. నిధులకు సంబంధించిన ప్రభుత్వ విషయాలలో ఆర్థిక మంత్రిని సంప్రదించ కుండా, ఆయన అంగీకారం లేకుండా ఏ పనులు చేయవీలులేదు. కొత్త శాసనలు చేయటం, లేక శాసనాలకు సవరణలు ప్రతిపాదించటం ఆయా ప్రభుత్వ శాఖలనుండి ప్రారంభమవుతాయి. అలాంటి ప్రతిపాదనలన్నింటికి నిర్దిష్ట రూపం కల్పించటానికి ప్రభుత్వ న్యాయశాఖకు నివేదిస్తారు. న్యాయశాఖ ఆమోదంతో ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి నివేదిస్తారు. ముఖ్యమంత్రి, రాష్ట్రపాలన అనసరాన్ని, రాజకీయ ఆవశ్యకతలను దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదనల ప్రాధాన్య క్రమాన్ని నిర్ణయిస్తారు.

8.8 రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి

రాష్ట్ర సచివాలయానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (Chief Secretary) అధిపతి. ఆయనకు సచివాలయంలో అన్ని ప్రభుత్వ శాఖలపైనా పర్యవేక్షణాధికారం ఉంది. సచివాలయంలోని సాధారణ పరిపాలన శాఖ (General Administration)కు కూడా ఆయనయే అధిపతి. ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తూ మంత్రివర్గ సమావేశాలకు హాజరవుతుంటారు. ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆయన ప్రధాన సలహాదారుడుగా ఉంటారు. రాష్ట్రపాలన విషయాలలో నిర్దేశితమైన విధానాలు, పద్ధతులు సక్రమంగా అనుసరించేటట్లు ఆయన పర్యవేక్షిస్తారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్థులలో సీనియర్ అయిన వారిని ప్రధాన కార్యదర్శిగా నియమించటం సాంప్రదాయకతను సంతరించుకొంది.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పదవికి సుదీర్ఘచరిత్ర ఉంది. 1799లో లార్డ్ వెల్లస్లీ ఇండియా గవర్నర్ జనరల్‌గా ఉన్న రోజుల్లో ఆయన బెంగాలుకు ప్రధాన కార్యదర్శిని నియమించటానికి చొరవచేశారు. సచివాలయంలోని వివిధ శాఖల మధ్య అధికారాలను విభాగించి పర్యవేక్షించే అధికారం ప్రధాన కార్యదర్శికి అప్పగించారు. మొట్టమొదటగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా G.H. బార్లీ అనే ఆయనను నియమించారు. రాష్ట్ర ఉద్యోగుల్లో సీనియర్‌నే ప్రభుత్వ ప్రధానకార్యదర్శిగా నియమిం చాలన్న నియమం ఏదీలేదు. కేవలం సాంప్రదాయం మాత్రమే. 1973 లో అన్ని రాష్ట్రాలలోను సీనియర్ అధికారినే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమించాలన్న నిబంధనను భారత ప్రభుత్వం నిర్దేశించింది.

రాష్ట్ర మంత్రి మండలికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శియే కార్యదర్శిగా వ్యవహరిస్తారు. మంత్రి మండలి సమావేశాలకు హాజరై నిర్ణయాలను రికార్డు చేస్తారు. మంత్రి మండలి సమావేశ చర్చల రికార్డుకు ఆయనయే బాధ్యుడు. మంత్రి మండలి ఉప సంఘాలకు కూడా ఆయనయే సహాయ సహకార రాలందిస్తుంటారు. మంత్రి మండలి నిర్ణయాలను వివిధ శాఖలకు మంత్రులకు తెలియజేసి వాటి అమలు

BRCU

చర్యలను పర్యవేక్షిస్తుంటారు. రాష్ట్రంలో వరదలు, కరువు కాటకాలు, లేదా ప్రకృతి వైపరీత్యాల ఫలితంగా ఏర్పడిన సందర్భాలలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నిర్వర్తించాల్సిన విధులు చాలా విస్తృతంగా ఉంటాయి. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమలునందున్నప్పుడు తప్ప ఆయన పాత్ర విషయంలో ఎలాంటి మార్పు చేర్పులు ఉండవు. రాష్ట్ర ముఖ్యమంత్రితో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏర్పరచుకొన్న వ్యక్తిగత సాన్నిహిత్యం, అవగాహనలపై ఆయన కార్యదక్షత ఆధారపడి ఉంటుంది. ఇటీవలి రోజుల్లో ఈ సాన్నిహిత్యం, అవగాహనలు కొంత ప్రాధాన్యతను సంతరించుకొన్న మాట వాస్తవమే. రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమకు ఇష్టమైన వారినే ప్రధాన కార్యదర్శులుగా నియమిస్తున్నారు. సర్వసాధారణంలో ముఖ్యమంత్రి విశ్వాసం పొందలేని సీనియర్ ఉద్యోగులను ప్రధానకార్యదర్శులుగా నియమించక తమకు ఇష్టం ఉన్నవారినే నియమిస్తున్నారు. అలాంటి సందర్భాలలో నియమించిన వారికంటే సీనియర్లు అయిన వారిని, ప్రధాన కార్యదర్శి హోదా కల్పించి వివిధ శాసనబద్ధ బోర్డులకు కార్పొరేషన్లకు ఛైర్మన్లు గా నియమిస్తున్నారు. రాష్ట్రంలోని ఉద్యోగుల ఉద్యోగ సంబంధాల వ్యవహారాలను, ట్రాన్స్ఫర్లను, ప్రమోషనుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రధానమైన బాధ్యతను నిర్వహిస్తున్నారు. ఈ విషయాలలో ప్రధాన కార్యదర్శికి ముఖ్యమంత్రితోగల అవగాహన ప్రముఖమైన విషయంగా ఉంటున్నది. వివిధ శాఖల వ్యవహారాలలో సమన్వయం ఏర్పరచటానికి ప్రధానకార్యి చొరవతీసుకొంటారు. ఇందుకుగాను వివిధ ప్రభుత్వ శాఖల కార్యదర్శుల సమావేశాలను ఏర్పాటుచేసి చర్చించి నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుంది.

8.9 రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శులు

BRAOU

ప్రభుత్వ శాఖల్లోని ప్రధానమైన వ్యవహారాల్లో సంబంధిత మంత్రి ఆశాఖ కార్యదర్శిని సంప్రదించి నిర్ణయాలు చేస్తుంటారు. ప్రభుత్వ కార్యదర్శి సచివాలయంలోని ఉద్యోగులు మంత్రికి క్రియాశీలకంగా సహాయ సహకారాలందిస్తుంటారు. సాధారణ విషయాలలో మంత్రి, కార్యదర్శి పరస్పరం చర్చించుకొని నిర్ణయాలు చేస్తుంటారు. ఏదైనా ఒక సమస్య రెండు మూడు శాఖలకు సంబంధించినదై ఉంటే ఆయాశాఖల కార్యదర్శులు మంత్రులు చర్చించుకొని పరిష్కరించి నిర్ణయాలు చేస్తారు. కేంద్రప్రభుత్వంలో శాఖల కార్యదర్శుల నియామకాలు, మార్పులు, వారివారి సామర్థ్యాలను నిష్పక్షపాతంగా అంచనావేసే "మంత్రివర్గపు నియామకాల సంఘం" నిర్ణయిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో కాని ఇతర రాష్ట్రాలలో అలాంటి ఏర్పాట్లు ఉన్నట్లుగాలులేవు. అందువల్ల ప్రభుత్వ కార్యదర్శులు తమ తమ స్థానాల భద్రత గురించి రాజకీయనాయకుల ఆశ్రయం పొందుతున్నారన్న విమర్శలు విశేషంగా ప్రచారం పొందాయి. స్వంత ప్రయోజనాల కొరకు మంత్రులను సంతృప్తి పరచే పద్ధతులను కార్యదర్శులు అవలంబిస్తున్నారన్న అపవాదుకూడా ప్రచారంలో ఉంది. ప్రభుత్వ కార్యక్రమాల అమలుకు సామర్థ్యం ప్రాతిపదికగా ప్రభుత్వ కార్యదర్శుల మధ్య విధులను విభాగించాలి. కాని రాజకీయ కారణాల ప్రాతిపదిక మీద మంత్రుల మధ్య ప్రభుత్వ కార్యదర్శి పర్యవేక్షణలో నున్న వ్యవహారాలను ఇద్దరు లేక ముగ్గురు మంత్రులకు కేటాయించటం సర్వత్రా అంగీకారం పొందింది. రాజకీయ అవసరాల దృష్ట్యా మంత్రివర్గ పరిమాణం పెరుగుతున్నప్పటికీ ప్రభుత్వ శాఖల సంఖ్య పెరగక స్థిరంగా ఉంటున్నది. అందువల్ల ఒక కార్యదర్శి ఇద్దరు లేక ముగ్గురు మంత్రులకు ఏకకాలంలో విధేయుడుగా పనిచేయవలసి వస్తున్నది. కొన్ని సందర్భాలలో ఒకే ప్రభుత్వ శాఖలో ఉన్న విధులను నిర్వహిస్తున్న మంత్రుల మధ్య అభిప్రాయ బేధాలు వచ్చినప్పుడు ప్రభుత్వ కార్యదర్శి ఇరకాటాన పడాల్సి వస్తున్నది.

8.10 ముఖ్యమంత్రి కార్యాలయం

ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి కార్యాలయం రూపొందటం ఒక గణనీయమైన అంశం. జాతీయ స్థాయిలో 60దశకం మధ్యలో ప్రధాన మంత్రి కార్యాలయం రూపొంది క్రమంగా ప్రాధాన్యతను సంతరించుకొంది. అదే తీరులో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి కార్యాలయం రూపొందింది. ముఖ్యమంత్రి చూడవలసిన వైళ్ళను క్రమ పద్ధతిలో ఏర్పరచటమన్న విషయమే క్రమంగా ముఖ్యమంత్రి కార్యాలయ ప్రాధాన్యత పెరగటానికి దోహదం చేసింది. పర్యవసానంగా ముఖ్యమంత్రి నిర్ణయ కల్పన ప్రక్రియను అయన కార్యాలయం ప్రభావపరుస్తున్నదని విమర్శకులు భావిస్తున్నారు. ఇది ప్రభుత్వ ఉత్తరువుతో కేటాయించిన ఉద్యోగులతో ఏర్పడిన వ్యవస్థయేగాని దీని శాసనబద్ధత లేదు. పెరుగుతున్న పాలనా సమస్యల ప్రాతిపదికపై ముఖ్యమంత్రికి ప్రత్యేక కార్యాలయం ఏర్పడింది.

8.11 ప్రభుత్వ సంచాలకుల కార్యాలయాలు

సచివాలయం ప్రభుత్వ విధానాలను రూపొందిస్తుంది. సచివాలయం నుండి వెలువడే ఉత్తరువులను ప్రభుత్వ ఉత్తరువులుగా భావిస్తున్నారు. ఈ ఉత్తరువుల అమలుకు మార్గదర్శకత్వం వహించి పర్యవేక్షించుటకు సంచాలకుల కార్యాలయాలు రూపొందాయి. వీటినే ఆంగ్లంలో (Directorates)గా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఆజ్ఞలను అమలు పరచటానికి సంచాలకుల కార్యాలయాలు రూపొందాయి. ఇవి అమలు పరచటమేగాక కింది కార్యాలయాలకు మార్గదర్శక సూత్రాలను నిర్దేశిస్తాయి. ప్రభుత్వ సచివాలయానికి, క్షేత్ర పాలనలో ఉండే అధికారులకు మధ్య సంచాలక కార్యాలయాలు విధులను నిర్వర్తిస్తుంటాయి. ఇలాంటివి అవసరంలేదు సచివాలయ మే విధానాల అమలుకు మార్గదర్శకత్వం వహిస్తుందని వాదించేవారున్నారు. కాని ప్రభుత్వ విధానాల అమలు సక్రమంగా జరిగేటట్లు చూచే బాధ్యత సంచాలకులది.

BRAOU

8.12 జిల్లాస్థాయి పాలన

రాష్ట్రపాలన యంత్రాంగానికి దిగువన జిల్లాలు, తాలుకాలు, మండలాలు, గ్రామాలు వ్యవస్థీకృతమై ఉన్నాయి. ప్రత్యేక పాలనా అవసరాల నిమిత్తం ఏర్పాటైన భూభాగమే జిల్లాగా నిఘంటువు అర్థం. భారతదేశ పాలనలో జిల్లాపాలన ప్రాతిపదిక యూనిట్. భారతరాజ్యాంగంలో జిల్లా జడ్జీల నియామకం గురించి తప్ప జిల్లా పాలన యంత్రాంగం ప్రస్తావన ఎక్కడా లేదు. జిల్లా పాలన వ్యవస్థ మన దేశంలో చాలా ప్రాచీన కాలంనుండి కొనసాగుతున్నది. మొఘలు చక్రవర్తులు చక్రవర్తుల కాలంలో జిల్లాను "సర్కారు" గా వ్యవహరించేవారు. మార్పు చేర్పులతో దానినే జిల్లాగా బ్రిటిష్ ప్రభుత్వం కొనసాగించింది. బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తొలిరోజుల్లో కంపెనీ ప్రతినిధికి కేటాయించే భూభాగాన్ని జిల్లాగా వ్యవహరించేవారు. అలాంటి భూభాగానికి కంపెనీ వాణిజ్య ప్రయోజనాలకొరకు వ్యాపార "ప్రతినిధి" (Agent) ప్రభుత్వం గుర్తిస్తున్నది. కంపెనీల పాలన రోజుల్లో తన పలుకుబడి ప్రాంతాల్లో శాంతిభద్రతల రక్షణకు సైన్యాన్ని వినియోగించేది. కాని ప్రతిచోటా కంపెనీ సైన్యం ఉండేదికాదు. అందువల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ బాధ్యతను కలెక్టరుకు అప్పగించేవారు. జిల్లా కలెక్టరు భూమ్యాదాయపు శిస్తును విధించి వసూలు చేసేవారు. ఆయన యేజిల్లాలో మాజిస్ట్రేట్‌గా శాంతి భద్రతలను పర్యవేక్షించేవారు. అందుకు స్థానికంగా ఉన్న సైన్యం కలెక్టరు ఆజ్ఞలకు లోబడి

ఉండేది. దాని నుండే జిల్లా పోలీసు యంత్రాంగం రూపొందింది. ఆదిలో పోలీసు అధికారు లందరూ సైన్యం నుండి వచ్చినవారే. అందువల్లనే సైనిక వ్యవస్థవలెనే పోలీసు వ్యవస్థకూడా వ్యవస్థీ కృతం చెందింది. తరచుగా సైన్యం నుండే జిల్లా సివిల్ సర్జను నియమితులవుతుండేవారు. ఈ శతాబ్దపు ఆరంభంనుండి స్థానిక స్వపరిపాలనా సంస్థల ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది. పర్యవసానంలో జిల్లా పాలన యంత్రాంగం క్రొత్తక్రొత్త విధులు నిర్వర్తించటం మొదలైంది. స్వాతంత్ర్యం రావటంతో జిల్లా పాలన యంత్రాంగంలో కలెక్టరు పాత్ర కీలకమైందిగా మారింది. జిల్లాలో వివిధ ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణకు కలెక్టరు సమన్వయ కర్త అయ్యారు. దేశంలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంస్థలు నెలకొన్నాక కూడా జిల్లా కలెక్టరు తన సమన్వయ పాత్రను కొనసాగిస్తూనే ఉన్నాడు. మనదేశంలో ప్రతిరాష్ట్రమూ జిల్లాలుగా వ్యవస్థీకృతమయింది. జిల్లా వైశాల్యం జనసంఖ్య వనరులు మొదలైన విషయాలలో జిల్లాల మధ్యసారూప్యం లేదు. 150 సంవత్సరాల క్రితం బ్రిటిష్ ఇండియా పాలన వ్యవస్థలో అంతర్భాగంగా 'రెవిన్యూ' పాలన నిమిత్తం రూపొందిన "జిల్లా" సాంప్రదాయిక పాలన ప్రమాణంగా (Unit) కొనసాగుతున్నది. బ్రిటిష్‌వారు పన్ను విధించటానికి, వసూలు చేయటానికి జిల్లా కలెక్టరు బాధ్యుడయ్యారు. భూమ్యాదాయ పన్ను విధించటానికి, భూయాజమాన్యపు రికార్డులు ఏర్పరచటం, సర్వే సెటిల్‌మెంటు అవసరమయ్యాయి. పర్యవసానంగా జిల్లా అధికారిగా కలెక్టరు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ప్రధాన సంధాన కర్త అయ్యారు. ప్రభుత్వం నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల అమలుకు జిల్లా ప్రధాన ఎజెన్సీ. ప్రభుత్వ చర్యలతోపాటుగా ప్రజాసంక్షేమ కార్యక్రమాలుచే పట్టే బాధ్యతకూడా జిల్లా పాలన యంత్రాంగానిదే. ప్రకృతి వైపరీత్యాలైన వరదలు, భూకంపాలు, తుఫానులు, అంటు వ్యాధులవ్యాప్తి, అగ్ని ప్రమాదాల లాంటి విషయాలలో జిల్లా కలెక్టరీ నివారణ సేవా కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంది. దేశంలో జరిగే ఎన్నికలు నిర్వహణ బాధ్యతకూడా జిల్లా కలెక్టరుదే. జిల్లాలో కలెక్టరు ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు.

మన దేశంలో ప్రజా వ్యవహారాల నిర్వహణకు సంబంధించిన ఎన్నో విషయాలలో జిల్లా పాలనకు అధికార పరిధి ఉంది. జిల్లా స్థాయిలో ప్రజలకు "జిల్లాపాలన" చిన్న ప్రభుత్వం (Mini- Government) లాంటిది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పని సామర్థ్యం జిల్లాలోనే ప్రదర్శితమవుతుంది.

8.13 స్థానిక పాలనా సంస్థలు

జిల్లా పాలనకు దిగువస్థాయిన స్థానిక స్వపరిపాలన సంస్థలు, గ్రామపాలన వ్యవస్థలు ఉన్నవి. 19వ శతాబ్దం మధ్య కాలంనుండి బ్రిటిష్ వలస పాలకులు, విద్య, ప్రజారోగ్యం మొదలైన విషయాలలో కొంత శ్రద్ధ కనబరచనారంభించారు. అలాంటి విధుల నిర్వహణకు అవసరమయ్యే ఆర్థిక స్తోమత ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వానికి లేక పోయింది. ఆరోగ్యం, రహదారులు మొదలైన సౌకర్యాలు స్థానికమైనవి. వాటివల్ల స్థానికమైన వారికే ప్రయోజనం చేకూరుతందికనుక వాటి ఖర్చులను స్థానిక ప్రజలే భరించాలన్న ప్రాతిపదికను బ్రిటిష్ పాలకులు ఏర్పరచారు. ఈ విధంగా రాష్ట్ర వ్యాపిత ప్రయోజనాలకు, స్థానిక ప్రయోజనాలకు మధ్య విభేదం కల్పించారు. స్థానిక ప్రయోజనాల నిమిత్తం స్థానికులమీద ప్రశ్నలు విధించట మన్న సిద్ధాంతం దేశంలో బలపడింది. స్థానిక సంస్థలంటే, స్థానిక ప్రజలకు జవాబుదారీ వహించి, వారి ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించి, స్థానిక ప్రజలు పాల్గొనటానికి అవకాశమున్న సంస్థలు. వీటి స్థానిక మన్న విషయంలో వాద వివాదాలు కూడా జరిగాయి. 1884 లో ప్రభుత్వం తాలూకా బోర్డులను ఏర్పరచింది. ఆదే సంవత్సరం నుండి జిల్లా ఒక స్థానిక ప్రాంతమని నిర్ణయించారు. కొన్ని గ్రామాలను కలిపి యూనియన్‌గా ఏర్పరచటంకూడా 1884

BRAOU

లోనే ఆరంభమైంది. స్థానిక పన్నులుగా కలిపి యూనియన్‌గా ఏర్పరచటం కూడా 1884లోనే ఆరంభమైంది. స్థానిక పన్నులుగరా విద్యాసెస్సు, రోడ్డు సెస్సు, ఇంటిపన్ను, వృత్తిపన్ను మొదలగు వాటిని విధించసాగారు. ఇన్ని విధించినా స్థానిక సంస్థలకు అవసరమైన ఆదాయం లభించటం కష్టసాధ్యమైంది. అందువల్ల 1900 తరువాత ప్రభుత్వం స్థానిక స్వపరిపాలనా సంస్థలకు గ్రాంట్లు ఇవ్వడం తప్పలేదు. క్రమంగా పన్నుల వల్ల లభించే ఆదాయం కన్నా ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులకి ప్రాధాన్యత పెరిగింది. ఆరోజుల్లో స్థానిక సంస్థలకు అధికారాలు గూడా చాలా పరిమితంగా ఉండేవి. 1947 కు పూర్వం వాటికి స్వేచ్ఛ చాలా తక్కువగా ఉండేది. స్వాతంత్ర్యానంతరం స్థానిక పాలనా సంస్థల పట్ల ప్రభుత్వ దృక్పథం మారింది. మనరాష్ట్రంలో స్థానిక సంస్థలకు సుదీర్ఘమైన చరిత్ర ఉంది. కోస్తా, రాయలసీమ ప్రాంతాలలో చాలా దశాబ్దాలక్రితమే స్థానిక స్వపరిపాలనా సంస్థలు రూపం దాల్చాయి. ఫ్యూడల్ వ్యవస్థ కారణంగా తెలంగాణాలో స్థానిక పాలనా సంస్థలకు గట్టి పునాదులు ఏర్పడలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ తరువాత రాష్ట్ర మందంతటా స్థానిక పాలనా సంస్థలు ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవస్థీకృతమయ్యాయి. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గ్రామ పంచాయతీలు, పట్టణ మునిసిపాలిటీలు రూపొందాయి. భారత రాజ్యాంగ సభ చర్చలలో గ్రామ పాలనా స్వాతంత్ర్యం ప్రాధాన్యతను పొందింది. గ్రామ పంచాయతీల ఏర్పాటును ఆదేశసూత్రాలలో చేర్చారు. పట్టణ నగర ప్రాంతాలలో స్థానిక సేవలందించే నిమిత్తం మునిసిపాలిటీలు, మునిసివల్ కార్పొరేషన్లు రూపొందాయి. రాష్ట్రంలో నేడు హైద్రాబాద్, విజయవాడ, విశాఖపట్టణాలలో నగర పాలక సంస్థలు ఉన్నాయి. వీటిలో హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషను మొట్టమొదటిది. పట్టణాల పాలనకు రాష్ట్రంలో పట్టణ మునిసిపాలిటీలు వ్యవస్థీకృతమై ఉన్నాయి. గ్రామ పాలన వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అనేక మార్పు చేర్పులను చేసింది. అనాదిగా వస్తున్న వంశపారంపర్యపు గ్రామాధికార్ల వ్యవస్థను రద్దు చేసింది. దాని స్థానంలో కొత్త వ్యవస్థ ఇంకా పరిపూర్ణంగా పటిష్టంగా నెలకొనలేదు.

BRAOU

8.14 ముగింపు

దేశ స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటిష్ ప్రభుత్వం తమ పాలనా సౌలభ్యం కోసం దేశంలో పాలన వ్యవస్థను రూపొందించింది. ఈ వ్యవస్థ ఒక్క రోజులో రూపందాల్చిందికాదు. వాణిజ్య వ్యాపారాల నిమిత్తం దేశంలోకి అడుగిడిన బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ వ్యవస్థకు లాభార్జన లక్ష్యంగా ఉండేది. అనుకోని విధంగా కంపెనీకి రాజకీయ అధికార లబ్ధి చేకూరటంతో అవసరానికి తగినట్లుగా కంపెనీ పాలన వ్యవస్థను ప్రభుత్వం యంత్రాంగ వ్యవస్థగా తీర్చి దిద్దారు. అందువల్ల ఒక ప్రణాళిక అంటూ లేక దేశంలో పాలనా యంత్రాంగం రూపొందింది. స్వదేశీ సంస్థానాధీశ్వరులు తమ సంస్థాన ప్రజల పాలనలో అవసరం కొద్ది బ్రిటిష్ ప్రభుత్వ యంత్రాంగ వ్యవస్థను రూపొందించుకొన్నారు. అందువల్ల స్వాతంత్ర్యం వచ్చేనాటికి దేశంలో రెండు భిన్న పాలన యంత్రాంగాలు రూపు సంతరించుకొన్నాయి. స్వాతంత్ర్యానంతర పరిస్థితులలో ఈ రెండు విభిన్న పాలన యంత్రాంగాలు ఒక్కటిగా సమైక్య పరచబడ్డాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావంతో రెండు భిన్న పాలన యంత్రాంగాల సమైక్యత ఒక సమస్యగా అయింది. దేశ స్వాతంత్ర్యంతో ప్రభుత్వం లక్ష్యాలలో మార్పువచ్చింది. దేశాభివృద్ధి ఉద్దేశిత మైన ప్రభుత్వపాలన యంత్రాంగం అభివృద్ధి లక్ష్యంగా తన విధులను నెరవేర్చాల్సివచ్చింది. ప్రభుత్వ బాధ్యతల పెరుగుదలతో పాటుగా ప్రభుత్వ పాలనా యంత్రాంగపు బాధ్యతల పెరుగుదలతోపాటుగా ప్రభుత్వ పాలనా యంత్రాంగపు బాధ్యతలు పెరిగాయి. అందుకు అనుగుణం పాలనా యంత్రాంగం బాగా విస్తృతమైంది. ఈ శతాబ్దపు ఆరంభంలో ఐదుగురు ప్రభుత్వ కార్యదర్శులతోగల మద్రాసు

రాష్ట్ర పాలనా యంత్రాంగం బాగా అభివృద్ధి చెందింది. ఆంధ్రరాష్ట్ర అవతరణనాడు 11 గురు ప్రభుత్వ కార్యదర్శులతో గల రాష్ట్ర సచివాలయం నేడు సంఖ్యాపరంగా బాగా పృద్ధి చెందింది. అదనపు బాధ్యతలతోపాటుగా అదనపు సిబ్బంది కావలసివచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణతో అనేక పాలనా సంబంధమైన సమస్యలు ప్రారంభం అయ్యాయి. రెండు భిన్న పాలనా సంస్కృతులను సమైక్యం చేయటంతో అనేక సమస్యలు ఎదురయ్యాయి. రెండింటిని సమన్వయంచేసి సమైక్య పరచాల్సిన ఆవశ్యకతను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మొట్టమొదటి చర్యగా చేపట్టింది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణం కూడా పాలనా వ్యవస్థ బాధ్యతలను పెంటి కొత్త దృక్కోణాన్ని ప్రవేశపెట్టింది. క్రమబద్ధీకరణ ధ్యేయంగాగల పాలనా యంత్రాంగం ఒక్క సారిగా అభివృద్ధి పనులకు మార్గదర్శకత్వం చేపట్టాల్సి వచ్చింది. పంచాయతీరాజ్ సంస్థల ఆవిర్భానంతో రాష్ట్ర పాలనా యంత్రాంగం అనేకములైన మార్పుచేర్పులకు గురైంది. లక్ష్యం అభివృద్ధి దృక్కోణంగా మారింది. నానాటికి పెరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల అమలుకు పాలనా యంత్రాంగం బాధ్యత వహించాల్సి వస్తున్నది. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా పాలనా యంత్రాంగం తన రూపాన్ని దిద్దుకొని కొత్త బాధ్యతలను నిర్వహిస్తున్నది.

— డా॥ ఎన్. బుచ్చయ్య
— డా॥ దక్షిణామూర్తి

8.15 చదువదగిన పుస్తకాలు

1. Srinivasan, K. V. (Ed) : State Administration in Andhra Pradesh, Creative Education Society, Hyderabad, 1986.
2. Maheshwari Shriram : State Governments in India, The Machilan Co. 1979
3. Khera ss : District Administration in India. Asia Publishing House Bombay, 1964
4. Shukla J. D. : State and District Administration in India Indian Institute public Administration, New Delhi, 1970
5. ఎం. సత్యనారాయణరావు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు, శ్రీనివాసా పబ్లిషర్స్ ఖమ్మం, 1993

BRAOU

8.16 నమూనా పరీక్షా ప్రశ్నలు

A. ఈ కింది ప్రశ్నలకు 30 పంక్తులలో వ్యాసరూప సమాధానాలు వ్రాయండి.

1. భారత రాజకీయ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగపు స్థానాన్ని వివరించండి.
2. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపాలన యంత్రాంగపు వృద్ధి క్రమాన్ని పరిశీలించండి?
3. జిల్లాస్థాయి పాలనను సవిర్శకంగా వివరించండి?

B. ఈ కింది ప్రశ్నలకు 15 పంక్తులలో సంక్షిప్త సమాధానాలు రాయండి

1. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

2. సచివాలయం

3. ముఖ్యమంత్రి కార్యాలయం

BRAOU

BRAOU

ఖండం - III : పార్టీలు

రాజకీయ పార్టీలు ఉండటం పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు ప్రధాన లక్షణం. మరో విధంగా చెప్పాలంటే ఆధునిక పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు పర్యవసానమే రాజకీయ పార్టీలు. ఒక విధంగా రాజకీయపార్టీలు రాజ్యాంగేతర వృద్ధి. రాష్ట్రాలలో రాజకీయ పార్టీలు ప్రభావ వర్గాల ప్రస్తావన ఇందులో ఉంది.

BRAOU

BRAOU

భాగం-9 : రాష్ట్రాలలో జాతీయ రాజకీయపార్టీలు

విషయక్రమం

9.1 లక్ష్యాలు

9.2 పరిచయం

9.3 భారత రాజకీయ పార్టీల ప్రత్యేక లక్షణాలు

9.4.0 రాజకీయ పార్టీల వర్గీకరణ

9.4.1. కాంగ్రెసు పార్టీ

9.4.2. కాంగ్రెస్ (ఐ)

9.4.3. భారతీయ జనతాపార్టీ

9.4.4. నేషనల్ ఫ్రంట్

9.4.5. జనతాదళ్

9.4.6. భారతకమ్యూనిస్టుపార్టీ

9.4.7. భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ)

9.4.8. నేషనల్ ఫ్రంట్ ప్రయోగం

9.5 రాజకీయపార్టీలు - పీఠికలు

9.6.0 ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు - రాజకీయ పార్టీలు

9.6.1. 1952 ఎన్నికలు

9.6.2. 1955 మధ్యంతర ఎన్నికలు

9.6.3. 1957 ఎన్నికలు

9.6.4. 1962 ఎన్నికలు

9.6.5. 1967 ఎన్నికలు

9.6.6. 1972 ఎన్నికలు

9.6.7. 1978 ఎన్నికలు

9.6.8. 1983 ఎన్నికలు

9.6.9. 1985 ఎన్నికలు

9.6.10. 1989 ఎన్నికలు

BRAOU

9.7 పార్టీ ఫిరాయింపులు - రాజకీయపార్టీలు

9.8 ఎన్నికల సంస్కరణ ఆవశ్యకత

9.9 ఎన్నికల్లో అక్రమాలు

9.10 రాజకీయాల్లో నేరప్రవృత్తి

9.11 ముగింపు

9.12 చదువదగిన పుస్తకాలు

9.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

9.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదినాక మీరు

- భారతదేశంలో రాజకీయపార్టీల వ్యవస్థ, లక్షణాలు
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలలో పార్టీలు, పార్టీఫిరాయింపుల గురించి బాగా వివరించ గలుగుతారు.

9.1 పరిచయం

RRAOU

ఆధునిక రాజ్యాల్లో అవి ప్రజాస్వామ్యాలైనా వైనిక నియంతృత్వాలైనా రాజకీయ పార్టీలు తప్పనిసరి అయినాయి. రాజకీయ పార్టీలు లేని రాజకీయ ప్రక్రియను ఊహించడం సాధ్యంకాదు.

ఒక సూత్రంపై సంఘటితమై రాజకీయ ప్రయోజనాలను సాధించటానికి సమైక్యంగా కృషిచేసే వ్యక్తుల సమూహాన్ని రాజకీయ పార్టీయని ఎడ్మండ్ బర్క్ నిర్వచించారు. సమైక్యమై తమ లక్ష్యాలను సాధించుకోటానికి, రాజకీయ వ్యవస్థలో మనుగడ సాగించటం రాజకీయ పార్టీల ప్రధాన కర్తవ్యం. తమ దృష్టిలో ప్రజలందరికీ కావలసిన అత్యున్నత లక్ష్యాన్ని రాజకీయ పార్టీలు నిర్దేశించుకుంటాయి. వివిధ వర్గాల ప్రయోజనాలను సమీకరించి, భౌగోళిక విభేధాలను అధిగమించి, ఏకీకృతమైన లక్ష్యాలను ఎంపిక చేసుకుంటాయి.

ప్రజల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించటం, ప్రజలకు రక్షణ కల్పించే ఒక సాధనంగా, తద్వారా వివిధ ప్రయోజనాలను రాజకీయ ప్రక్రియలోకి తీసుకరావటం రాజకీయ పక్షాలు నిర్వహించే కర్తవ్యాల్లో అతి ముఖ్యమైనది. ఈ సందర్భంలో రాజకీయ పక్షాలు తమకు మద్దతులభించే ప్రాతిపదికను విస్తృత పరచుకొనేందుకు ప్రయత్నాలు చేస్తుంటాయి.

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య రాజకీయ పక్షాలు సంబంధాలను ఏర్పరుస్తాయి. అవి ప్రజలకు వివిధ విషయాలను వివరించటం ద్వారా వారిని చైతన్యవంతులను చేసి కార్యోన్ముఖంగా నడిపిస్తాయి. అచేతనంగా ఉన్న అశేష ప్రజానీకాన్ని ఉద్యమాల ద్వారా, స్థానిక పార్టీ నిర్మితుల ద్వారా జాగృతం చేసి తమ రాజకీయ విధానాలను వారిచే అంగీకరింపచేయటానికి ప్రయత్నిస్తాయి. ప్రతి రాజకీయ పక్షం

తనదైన జండాను, విధానాలను, నినాదాలను రూపొందించుకుంటుంది. సమావేశాలు, ప్రచారం, ఆందోళనలు, ఉద్యమాల ద్వారా ప్రజలను సమీకరించి తన మద్దతు వ్యవస్థను (Support Structure) పెంచుకోటానికి ప్రయత్నిస్తుంది.

రాజకీయ చర్యల పరిధి విస్తరణ ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచటానికి రాజకీయ పార్టీలు కృషిచేస్తాయి. దినితోపాటు రాజకీయ నాయకులు రూపొందించే కర్తవ్యాన్ని కూడా రాజకీయ పార్టీలు నిర్వహిస్తాయి. రాజకీయ వ్యవస్థల్లో నాయకుల భర్తీ సర్వసాధారణంగా సాంప్రదాయిక శ్రేష్ఠ వర్గాల నుంచి జరుగుతున్నది. ప్రజాబలం లేని నాయకులున్నా రాజకీయ పార్టీలు నిర్ణయాత్మక పాత్ర నిర్వహించలేవు.

రాజకీయ పార్టీలు సమస్యలను గుర్తించి సమాజపు లక్ష్యాలకు విలువలను నిర్దేశిస్తాయి. అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు సైద్ధాంతిక ప్రాతిపదికలను కలిగి ఉంటాయి. ఆ ప్రాతిపదికలకు అవి ఎంతవరకు కట్టుబడి ఉంటాయన్నది వేరే విషయం. మన దేశంలో సైద్ధాంతిక ప్రాతిపదికలు గల రాజకీయ పార్టీలు అనేకం ఉన్నప్పటికీ వాటిలో ముఖ్యమైనవిగా కాంగ్రెస్, భారతీయ జనతాపార్టీ, లోక్‌దళ్, జనతాదళ్, కమ్యూనిష్టు పార్టీలను పేర్కొనవచ్చు. అందరికీ ప్రయోజనాలను కల్పించే లక్ష్యాల సాధనలో సంప్రదాయ విలువలను ప్రక్కకు నెట్టిన కమ్యూనిష్టు పార్టీలు పెద్దగా విజయాన్ని సాధించటంలేదు. మధ్యేమార్గంగా సాంప్రదాయిక విలువలకు, ఆధునికీకరణ లక్ష్యాలకు మధ్య వారధిగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ పట్ల ప్రజల్లో అధిక సంఖ్యాకులు మొగ్గు చూపిస్తున్నారు.

9.3 భారత రాజకీయ పార్టీల ప్రత్యేక లక్షణాలు

అన్ని దేశాల్లో రాజకీయ పార్టీలు పనిచేస్తున్నప్పటికీ ఒక్కొక్క దేశంలో అక్కడి సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక నేపథ్యాన్ని అనుసరించి రాజకీయ పార్టీలు కొన్ని ప్రత్యేక లక్షణాలను సంతరించుకుంటాయి. అలా చూసినపుడు భారత రాజకీయ పార్టీలు కొన్ని ప్రత్యేక లక్షణాలను కలిగి ఉన్నాయి. వాటిని కొంత వివరంగా చర్చిద్దాం.

ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు తప్పనిసరి. అనివార్యం రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటివి. ప్రజలను చైతన్యవంతులుగా చేయటానికి, ప్రజాప్రతినిధులను ఎంపికచేసుకోవటానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రత్యామ్నాయాలను చర్చించటానికి ప్రజల ఇబ్బందులను, వారికి జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావటానికి రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు వంటివి.

మన దేశంలో రాజకీయ పార్టీలు పైన పేర్కొన్న విద్యుక్త ధర్మాలను నిర్వర్తించటానికి ఒక ఖచ్చితమైన లక్ష్యంతో ఏర్పడటం లేదు. అలా ఏర్పడవలసిన వాతావరణం మనదేశంలో 1952 తరువాతనే ఏర్పడింది. స్వాతంత్ర్యానికి ముందు ప్రబలశక్తిగా ఉన్న భారత జాతీయ కాంగ్రెస్‌ను ఒక రాజకీయ పార్టీగా గుర్తించలేము. ఎందుకంటే అది స్వాతంత్ర్యానికి పూర్వం జాతీయోద్యమాన్ని నడిపే ప్రధాన సంస్థగానే పనిచేసింది. జాతీయోద్యమంలో చురుగ్గా పాల్గొనాలనుకున్న వాళ్ళంతా సిద్ధాంత భేదాలు లేకుండా అఖిల భారత కాంగ్రెస్‌లో ఆనాడు చేరారు. స్వాతంత్ర్యానంతరం ముఖ్యంగా పథకాల ఓటు హక్కు ప్రాతిపదికపై లోక్‌సభకు జరిగిన మొదటి సాధారణ ఎన్నికల సందర్భంలోనే కాంగ్రెస్ ఒక రాజకీయ పార్టీగా రూపు దిద్దుకుంది. తరువాత కాలంలో అనేక

రాజకీయ పార్టీలు అవతరించాయి. భారత రాజకీయ పార్టీల తీరు తెన్నులను క్షుణ్ణంగా అధ్యయనం చేసినట్లయితే వాటికి మిగతా ఉదారవాద ప్రజాస్వామ్య దేశాలలోని రాజకీయ పార్టీలతో పోలికలేని కొన్ని ప్రత్యేక లక్షణాలు కనిపిస్తాయి.

రాజకీయ పార్టీల ఆవిర్భావం స్వాతంత్ర్యానంతరం ప్రారంభమైంది. జాతీయోద్యమ కాలంలో భారత జాతీయ కాంగ్రెస్ ఒక దేశ వ్యాప్త ఉద్యమంగా వ్యవహరించిందేగాని రాజకీయపార్టీ లక్షణాలను అలవర్చుకోలేదు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడేవాళ్ళు కాంగ్రెస్ సంస్థలో చేరారు. అందులో మితవాదులు, అతివాదులు, మతవాదులు, సామ్యవాదులు, భూస్వాములు, జమీందారులు అందరూ ఉండేవారు. అందువల్ల స్వాతంత్ర్యానంతరం గాంధీజీ కాంగ్రెస్‌ను రద్దుచేయాలన్నారు. అయితే కాంగ్రెస్ నాయకులు నాటి చారిత్రక పరిస్థితుల దృష్ట్యా కాంగ్రెసును రద్దుచేయకుండా దాన్ని ఒక రాజకీయ పార్టీగా మార్చారు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం నుంచి స్ఫూర్తి పొందినవారు భారత కమ్యూనిస్టు పార్టీలో సభ్యులైనారు. ముస్లింలీగ్ వేర్పాటు రాజకీయాలకు - పాకిస్థాన్ స్థాపనకు పరిమితం అయింది. 1952 మొదటి సాధారణ ఎన్నికల నాటికి జాతీయస్థాయిలో వివిధ రాజకీయ పార్టీలు అవతరించాయి. వాటిలో రాష్ట్ర శాఖలు, మద్రాస్ ప్రెసిడెన్సీలో ఏర్పడి ఎన్నికల్లో పోటీ చేశాయి. కాంగ్రెస్, సి.పి.ఐ. కృషికార్ లోక్‌పార్టీ, ప్రజాపార్టీ, సోషలిస్టుపార్టీ మొదలైనవి 1952 ఎన్నికల బరిలో ఉన్నాయి.

భారతదేశంలో రాజకీయ పార్టీలకు వర్తించే ఒక ప్రత్యేక లక్షణం సిద్ధాంత పరమైన వ్యత్యాసాలు వాటి మధ్య ఎక్కువగా లేకపోవటం. 1955 వరకూ శాస్త్రీయ సామ్యవాదం మాధ్యేయమని "దున్నే వాడికే భూమి" అన్న నినాదాన్ని సి.పి.ఐ. ఇచ్చింది. కాంగ్రెస్ జమీందారీ వ్యవస్థను రద్దుచేసింది. 1955లో మద్రాసు నగరంలో జరిగిన ఆవడి సమావేశంలో సామ్యవాద సమసమాజాన్ని స్థాపించటమే మాధ్యేయమని అఖిల భారత కాంగ్రెస్ తీర్మానం చేసింది. అంతటితో ఆగకుండా భూసంస్కరణలు, జమీందారీల రద్దు, కీలకపరిశ్రమలను, బ్యాంకులను జాతీయం చేయటం మొదలైన సామ్యవాద నిధానాలను ఆపార్టీ అమలు చేయటంతో సిద్ధాంత పరంగా రాజకీయ పార్టీల మధ్య క్రమంగా వ్యత్యాసాలు తగ్గిపోవటం మొదలైంది. ప్రత్యామ్నాయ సిద్ధాంతాలతో రాజకీయ పార్టీలేవీ బలం పుంజుకోలేక పోయాయి.

1960 లో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగాను, సామ్యవాద సిద్ధాంతాలకు ప్రత్యామ్నాయంగాను, స్వతంత్రపార్టీ ఉండేది. వ్యక్తి స్వేచ్ఛ, న్యాయవ్యవస్థ స్వాతంత్ర్య పరిరక్షణ, వ్యక్తి చొరవపై ఆధార పడిన ప్రైవేటు వ్యాపారం మొదలైన వాటికి స్వతంత్రపార్టీ ప్రతీక నిలిచింది. అయితే ఈ స్వతంత్ర పార్టీ భూస్వాముల, మాజీ సంస్థానాధీశుల, బడా పెట్టుబడిదారుల ప్రతినిధిగా పేరు పొందింది. కాల క్రమంలో అదృశ్యమైంది.

1959 లో కాంగ్రెస్ నుంచి రాజగోపాలచారి, ఆచార్య ఎన్. జి. రంగా బయటికి వచ్చి జాతీయస్థాయిలో స్వతంత్రపార్టీని స్థాపించారు. "ప్రైవేటు ఎంటర్‌ప్రైజ్" వ్యక్తి స్వేచ్ఛలు ప్రాతిపదికలుగా స్వతంత్రపార్టీ అవతరించింది. కాంగ్రెస్ సామ్యవాదానికి ప్రత్యామ్నాయంగా స్వతంత్ర పార్టీ రూపొందటానికి ప్రయత్నించింది.

నేడు కాంగ్రెస్ (ఐ), సి.పి.ఐ, సి.పి.ఎమ్, బి.జె.పి, జనతాదళ్ మొదలైన అన్ని పార్టీలు సామ్యవాదమే మా లక్ష్యమని చెప్పుకుంటున్నాయి. బి.జె.పి. గాంధేయ సామ్యవాదం మా గమ్యం

BRAOU

అంటుంటే, వామపక్షవాదులందరిలోకీ నేనే మేటి అని తెలుగుదేశం అధినేత ప్రకటించుకుంటున్నారు. ఈ విధంగా సిద్ధాంత పరమైన నిబద్ధతకాని, ప్రత్యామ్నాయంపై ఆసక్తిగాని మన రాజకీయ పక్షాలలో భూతద్దం వేసి చూసినా ఎక్కడా కనబడదు. నూటికి యాభైమంది లెక్కన దారిద్ర్యరేఖకు దిగువన నివసించే వోటర్లను ఆకర్షించటానికి, వారి ఓట్ల బలంతో అధికారంలోకి రావటానికి సామ్యవాదం ఒక్కటే తారకమంత్రంగా రాజకీయ పక్షాలన్నీ గుర్తించాయి. మన రాజకీయ పక్షాలలో కనిపించే మరో అంశం ఏమిటంటే ఓటర్లను ఆకర్షించటానికి నినాదాలు విధానాలను ప్రకటించడంలోనూ ఒకరితో ఒకరు పోటీ పడతుంటారు. 1971లో ఇందిరాగాంధీ "గరీబీ హఠావో" నినాదాన్ని ఇచ్చారు. అటు తరువాత 1975 లో ఆంతరంగిక అత్యవసర పరిస్థితిని ప్రకటించి తన అధికారాన్ని పదిలం చేసుకోవటానికి ప్రజల అభ్యుదయమే తామూ తన ప్రభుత్వం సదా కాంక్షిస్తున్నట్లు చెప్పుకోవటానికి ప్రధానమంత్రి ఇరవైసూత్రాల ఆర్థిక పథకాన్ని ప్రవేశ పెట్టారు. ఈ విధంగా సిద్ధాంత ప్రాముఖ్యం తగ్గిపోయి భారత రాజకీయాలలో ముఖ్యంగా ఎన్నికల సమయంలో జనాకర్షణ విధానాల ప్రాచుర్యం పెరిగింది.

సి.పి.ఐ., సి.పి.ఎం, బి.జె.పిలను మినహాయించినట్లయితే ఏ పార్టీకి క్రమబద్ధమైన సంస్థాగత నిర్మాణంలేదు. అనేక రాజకీయ పక్షాలు జాతరలలో దుకాణాలవలె ఎన్నికలముందు అవతరించి ఎన్నికల తరువాత అంతరించి పోతుంటాయి. కాగా మరికొన్ని పార్టీలు ఏదో ఒక విధంగా కొనసాగుతూ ఎన్నికల ముందు మాత్రమే హఠాత్తుగా చురుకుదనం పెంచుకొని పనిచేస్తున్నాయి. అనేక నియమిత అధ్యక్షులు, ఉపాధ్యాక్షులు, జనరల్ సెక్రటరీలతో రాజకీయ పక్షాలు పనిచేస్తున్నాయి. తమ సభ్యత్వం ఎంత, ఆదాయ వ్యయాలు, ఆస్తిపాస్తులు ఏమిటి? అన్నది ఏ రాజకీయ పార్టీ ఇంతవరకూ ప్రభుత్వానికి దాఖలు చేసినట్లు కనబడదు.

మన రాజకీయ పక్షాలలో విస్పష్టంగా కనిపించే మరొక లక్షణం - అంతర్గత ప్రజాస్వామ్యం లేకపోవటం. కేంద్రీకృత ప్రజాస్వామ్యం వేరే ఉభయ కమ్యూనిస్టు పార్టీల్లో కేవలం కేంద్రీకృత నాయకత్వం కొనసాగుతూ ఉంటే ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజాస్వామ్య విలువల కోసం నిరంతరం పాటుపడుతున్నాం అని చెప్పుకొనే మిగతా రాజకీయ పక్షాలలో కూడా అంతర్గత ప్రజాస్వామ్యం మచ్చుకుకూడా కనపడదు. పై స్థాయి నుండి క్రిందిస్థాయి వరకు అన్నిచోట్ల వివిధ పదవులలో ఎన్నికలకు బదులు పార్టీ అధిష్ఠానవర్గం సూచించిన నియమకాలే జరుగుతున్నాయి. పార్టీ అధ్యక్షుల మాటే వేదవాక్కు. సమైక్యతను కాపాడాలి అనేపేరుతో ఎన్నికలకు బదులు సర్వసమ్మతి పద్ధతిని ప్రవేశపెట్టి తద్వారా అగ్రనాయకులు తమకు కావలసిన వ్యక్తులను తమ పట్ల పూర్తి విధేయతను చూపించేవారిని పదవులలో నియమించటం జరుగుతున్నది. పార్టీకి వివిధ అనుబంధ సంస్థలు ఉన్నప్పటికీ సర్వసభ్య సమావేశాలు అనేకం జరుగుతున్నప్పటికీ వాటిని బలసమీకరణకు ఉపయోగించుకోవటం మినహా తీవ్ర స్థాయిలో సమస్యలు చర్చించటానికి పార్టీ వైఖరిని అధ్యయనం చేయటానికి గాని ఉపయోగించడం లేదు. అధికార పీఠం నుండి తప్పుకున్న తరువాతే అంతర్గత ప్రజాస్వామ్యం గురించి చాలా పార్టీలకు జ్ఞాపకం వస్తుంది. ముఖ్యమంత్రులను మూకుమ్మడిగా తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించాకనే తెలుగుదేశం పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం కోసం ఉద్యమం తలెత్తింది.

మన రాజకీయ పక్షాల విజయం, వైఫల్యం చాలవరకు వాటి నాయకత్వం చుట్టూ పరిభ్రమిస్తూ ఉంటాయి. గాంధీ, నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధీలు కాంగ్రెస్ పార్టీకి మంచి నాయకత్వాన్ని ఇవ్వగలిగారు. అదే విధంగా డి. ఎం. కె.కి కరుణానిధి, అన్నా డి. ఎం. కె. కి ఎం. జి. రామ్‌చంద్రన్, తెలుగుదేశం పార్టీకి ఎన్. టి. రామారావు, లోక్‌దళ్‌కు చరణ్ సింగ్, తమ

BRAOU

వ్యక్తిగత ప్రాబల్యం, ఆకర్షణద్వారా తమ తమ రాజకీయ పక్షాలు భారత రాజకీయాలలో ప్రముఖ పాత్ర వహించేటట్లు చేయగలిగారు. సమ్మోహక నాయకత్వ ప్రభావం భారత రాజకీయాలో ఉందని చెప్పటానికి 1980 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన "ఇందిరాకో బులావ్ దేశ్‌కో బచావ్" అన్న నినాదాన్ని ఉదాహరణగా చెప్పవచ్చు. ఇటువంటి నాయకత్వం లేని రాజకీయ పార్టీలు ప్రజలలో ఆదరణ పొందలేకుండా ఉన్నాయి. భారత రాజకీయ పక్షాలలో స్పష్టంగా కనిపించే మరొక అంశం - నిరంతర చీలికలు, విలీనాలు. 1969లో కాంగ్రెస్ పార్టీ కొత్త కాంగ్రెస్‌లలో చీలికవచ్చి ఇందిరాకాంగ్రెస్ ఏర్పడింది. అదే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీలో 1964 లో చీలిక వచ్చి సి.పి. ఐ. సి.పి.ఐ. ఎం. లు అవతరించాయి. 1969 లో సి.పి.యం. నుంచి విడిపోయి సి.పి.ఐ. (ఎం. ఎల్) గ్రూపులు ఏర్పడ్డాయి.

చీలికలతో పాటు కలయికలు, విలీనాలు భారత రాజకీయ పక్షాలలో అంతూపొంతూ లేకుండా సాగుతున్నాయి. సంస్థా కాంగ్రెస్, సోషలిస్ట్ పార్టీ, జనసంఘ్, భారతీయ లోక్‌దళ్ మొదలైనవన్ని కలసి 1977లో జనతాపార్టీగా అవతరించాయి. అటు తరువాత 1979-80 మధ్యకాలంలో అవి తిరిగి విడిపోయాయి. అలాగే జనతా లోక్‌దళ్ మొదలైన కొన్ని పక్షాలు కలిసి జనతాదళ్‌గా అవతరించాయి. జనతాదళ్ చీలి అదే సంవత్సరంలో జనతాదళ్ (ఎస్) ఏర్పడింది. చంద్రశేఖర్ ప్రధాని అయ్యారు.

మన దేశంలో అనుచరుల కంటె నాయకులే ఎక్కువగా కన్పిస్తారు. ప్రతిపార్టీలో ముఠాలు కట్టే నాయకులు కన్పిస్తారు. ఈ ముఠాలు అన్ని స్థాయిలలోనూ ఏర్పడతాయి. అయితే ముఠాలన్నీ పార్టీ అగ్రనాయకుని పట్ల మాత్రం విధేయతను చూపిస్తాయి. అధికారంలో ఉండటం కాంగ్రెస్ ముఠా కలహాలకు నిలయం కావటానికి కారణం కావచ్చు. ఈ ముఠా కలహాల వల్లనే తరచు ముఖ్యమంత్రులను మార్చటం, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను మార్చటం జరుగుతున్నది. కేంద్రస్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోనూ ముఠా రాజకీయాలు అనేక నాయకులను తయారు చేశాయి. అధికారంలో వాటా లభించనివారు పార్టీని వదిలి కొత్త పార్టీని స్థాపించుకోవటం జరుగుతున్నది. 1979లో ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకొన్నాక డా. చెన్నారెడ్డి 'డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా' ను స్థాపించి కరీమ్ నగర్ లోక్ సభకు ఆ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయాడు. 1984లో నాదెండ్ల భాస్కరరావు తెలుగుదేశం నుంచి బయటకు వచ్చి ఒక మాసం ముఖ్యమంత్రి పదవిని నిర్వహించి 'ప్రజాస్వామ్య తెలుగుదేశాన్ని' స్థాపించారు.

అలాగే జనతాదళ్ నుంచి చంద్రశేఖర్ చీలిపోయి 1990లో సమాజ్‌వాది జనతాదళను స్థాపించి కాంగ్రెస్ (ఐ) మద్దతుతో ప్రధాని అయ్యారు.

9.4.0 రాజకీయ పార్టీల వర్గీకరణ

భారత రాజకీయ పక్షాలను స్థూలంగా జాతీయ పక్షాలు, ప్రాంతీయ పక్షాలుగా వర్గీకరించవచ్చు. కాంగ్రెస్, సి.పి.ఐ, సి.పి.ఎం. బి.జె.పి, జనతాదళ్, నేషనల్ ఫ్రంట్‌లను జాతీయ పక్షాలకు ఉదాహరణలుగా తీసుకోవచ్చు. డి. ఎం. కె, తెలుగుదేశం, అకాలీదళ్, నేషనల్ కాన్ఫరెన్స్, అస్సాం గణపరిషత్‌లు ప్రాంతీయ పార్టీలలో ముఖ్యమైనవి.

BRAOU

పార్టీ నాయకత్వ విధానాలు, కార్యక్రమాలు సంస్థాగత నిర్మాణం, అనుచర వర్గం ఏదో ఒక ప్రాంతానికి లేదా రాష్ట్రానికి పరిమితం కాకుండా ఎక్కువ రాష్ట్రాలకు వ్యాప్తి చెందినట్లయితే దాన్ని జాతీయ పక్షంగా పేర్కొనవచ్చు. నాయకత్వ విధానాలు, సంస్థానిర్మాణం, అనుచర వర్గ, ప్రాచుర్యం ఒక రాష్ట్రానికి లేదా ప్రాంతానికి పరిమితమైతే అది ప్రాంతీయపార్టీ అవుతుంది.

9.4.1. కాంగ్రెస్ పార్టీ

ఒక శతాబ్దానికి మించిన చరిత్ర కలిగిన కాంగ్రెస్‌పార్టీ భారతదేశ రాజకీయ పక్షాలలో మొట్ట మొదటిది. ప్రజాభిప్రాయానికి ప్రాతినిధ్యం వహించి వారి ఇబ్బందులను బ్రిటీషు ప్రభుత్వం దృష్టికి తీసుకురావటానికి ఒక సాధనంగా అఖిల భారత కాంగ్రెస్ సంస్థ 1855 లో ఏర్పడింది. ఈ సంస్థ ఆధ్వర్యంలో జాతీయోద్యమం ప్రబల స్థాయికి చేరుకొని దేశ విభజన ద్వారా భారతదేశం చివరకు 1947లో స్వాతంత్ర్యం సంపాదించుకోగల్గింది. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్‌ను రద్దు పరచమని గాంధీజీ ఇచ్చిన సలహాను పాటించలేదు. 1952 ఎన్నికల నుండి భారతరాజకీయాల్లో కీలకపాత్ర నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ప్రస్తుతకాలం వరకూ 1977-80 మధ్యకాలం మినహాయిస్తే కేంద్రంలో అదే అధికారంలో ఉంది.

కాంగ్రెస్‌పార్టీ నిర్మాణం ఈ క్రింది అంగాలుగా కనిపిస్తుంది.

1. అఖిల భారత కాంగ్రెస్ సంఘం (All India Congress Committee)
2. కార్యాచరణ సంఘం (Working Committee)
3. పార్లమెంటరీ బోర్డు (Parliamentary Board)
4. కేంద్ర ఎన్నికల సంఘం (Central Election Committee)
5. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ Pradesh Congress Committee)
6. ప్రదేశ్ ఎన్నికల కమిటీ (Pradesh Election Committee)
7. జిల్లా కాంగ్రెస్ కమిటీ (District Congress Committee)

BRAOU

అఖిల భారత కాంగ్రెస్ సంఘం సంవత్సరానికో లేదా రెండు సంవత్సరాలకో ఒకసారి సమావేశం కావాలి. ఇది పార్టీలో అత్యున్నత స్థాయీ సంఘం. పార్టీ విధానాలను ఈ సంఘం ఆమోదిస్తుంది. దేశ పరిస్థితులను గమనించి పార్టీ కార్యక్రమాలను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ చర్చించి వాటికి తగిన తీర్మానాలను ఆమోదిస్తుంది.

ఈ కార్యాచరణ సంఘాన్ని అధిష్టాన వర్గం (Party High Command) అని కూడా పిలుస్తారు. ఇప్పుడు ఇందులో సగం సభ్యులను పార్టీ అధ్యక్షుడు నియమిస్తాడు. మిగతా సభ్యులను అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఎన్నుకుంటారు. ఇందులో పార్టీ అధ్యక్షునితో కలిపి మొత్తం 21 మంది సభ్యులు ఉంటారు.

ఈ కార్యాచరణ సంఘం - అధిష్టాన వర్గం కాంగ్రెస్ పార్టీకి పునాది, మూలస్తంభం లాంటిది. ఇది పార్టీ విధానాలను రూపొందిస్తుంది. తరచూ సమావేశమై దేశ, పార్టీ పరిస్థితులను రూపొందిస్తుంది. తరచూ సమావేశమై ఇది పార్టీకి క్యాబినెట్ వంటిది. ఈ సంఘం స్థాయిని బట్టి ఇందులో

అతిముఖ్యమైన నాయకులు సభ్యులుగా ఉంటారు. ఇది పార్టీలో అత్యంత ప్రతిష్టాకరమైన, ప్రాముఖ్యం, ప్రాచుర్యం ఉన్న విభాగం పార్లమెంటరీ బోర్డు. కాంగ్రెస్ పార్టీలో మరొక ముఖ్యమైన విభాగం. దీనిలో అధ్యక్షుడితోపాటు మరో ఏడుగురు సభ్యులు ఉంటారు. రాష్ట్రాలలో శాసనసభ కార్యక్రమాలను, తమ పార్టీ ప్రభుత్వాలున్నచోట ముఖ్యమంత్రుల నియామకం, తొలగింపు, ముఖ్య పదవులకు పార్టీ అభ్యర్థుల ఎంపిక మొదలైన ముఖ్య కార్యక్రమాలను పార్టీ పార్లమెంటరీ బోర్డు నిర్వహిస్తుంది.

పార్టీసంఘాలలో దీనికి చాలా ప్రాముఖ్యం ఉంది సాధారణంగా ఎన్నికల సమయంలో ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు శాసనసభ ఎన్నికలకు పార్టీ టికెట్లను కేటాయిస్తారు. కొన్ని సమయాలలో పార్టీ టిక్కెట్లను పంచటంలో అభిప్రాయ భేదాలు ఏర్పడితే వాటిని పరిష్కరించి ఈ ఎన్నికల సంఘం అభ్యర్థుల ఎంపికలో తుది నిర్ణయం తీసుకుంటుంది.

ప్రతి రాష్ట్రానికీ ఒక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉంటుంది. దీనిలో ఒక అధ్యక్షుడు, కార్య నిర్వాహక వర్గం తదితర శాఖాధ్యక్షులు కొందరుంటారు. రాష్ట్ర స్థాయిలో పార్టీ వ్యవహారాలను ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చూస్తుంది. సాధారణ సమయాల్లో పి.సి.సి. నామమాత్రంగా కనిపించినప్పటికీ ఎన్నికల సయంలో కీలక పాత్ర నిర్వహిస్తుంది. ఎందుకంటే రాష్ట్రంలోని అసెంబ్లీకి, రాష్ట్రం నుంచి ఎన్నికయ్యే లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను పి.సి.సియే ఖరారు చేస్తుంది.

1967 గ్రాండ్ అలయన్సు పేరిట, 1973 లో జనతాపార్టీ పేరిట, 1989 లో నేషనల్ ఫ్రంట్ పేరిట, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా అధికార షక్షాలు ఏర్పడటానికి ప్రయత్నాలు జరిగాయి. 1967లో ఆ ప్రయత్నం కేంద్రంలో విఫలమైంది. 1977, 1989 సంవత్సరాల్లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. మొదటిసారి కాంగ్రెస్ ప్రతిషక్షం స్థానంలో ఈ రెండు సందర్భాల్లో కూర్చుంది. అయితే కేవలం కాంగ్రెస్ వ్యతిరేకతతోనే (Anti-Congress) ఏర్పడిన ప్రతిషక్ష కూటములు అనతి కాలంలోనే అంతరించాయి. 1978 లో జనతాప్రయోగం అంతర్గత సంక్షోభం, నాయకుల అధికార దాహం వల్ల పతనం అయితే, వి.పి. సింగ్ నేతృత్వంలోని నేషనల్ ఫ్రంట్ కొంత మేరకు ఆంతరంగిక కారణాలవల్ల, మరికొంత మేరకు మైనారిటీ స్వభావంగల ప్రభుత్వం నిర్వహణవల్ల కుప్పకూలి పోయింది. తిరిగి 1991లో జరగిన పదవ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ మిత్రషక్షాల సహాయంతో అధికారంలోకి వచ్చింది.

9.4.2. కాంగ్రెస్ (ఐ)

1978లో శ్రీమతి ఇందిరా గాంధీ తన విధేయులతో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి తన అధ్యక్షతన ఇందిరా కాంగ్రెస్‌ను స్థాపించారు. 1977లో ఏర్పడ్డ జనతా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ రాజకీయంగా కేంద్రంలో జనతా ప్రభుత్వాన్ని కూలద్రోయటంలోను, జనతాపార్టీలో చీలికలు తీసుకు రావటంలో కీలకపాత్ర వహించి, చరణ్‌సింగ్ ప్రభుత్వ పతనానంతరం 1980 జనవరి మొదటి వారంలో జరిగిన లోక్‌సభ మధ్యంతర ఎన్నికల్లో "ఇందిరాకో బులావ్ దేశ్‌కో బచావ్" (ఇందిరను పిలవండి దేశాన్ని సంరక్షించండి) అనే నినాదంతో ఘన విజయాన్ని సాధించి తిరిగి అధికార పీఠాన్ని అధిష్టించి కాంగ్రెస్ పార్టీకి అధికారపార్టీ హోదాను కల్పించిన మహోన్నత నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీ.

శ్రీమతి ఇందిరాగాంధీ 1984 అక్టోబర్ 30 వ తేదీన దారుణ హత్యకు గురయ్యారు. తదనంతరం అధికారంలోకి వచ్చిన ఆమె కొడుకు రాజీవ్‌గాంధీ 1984 డిసెంబర్‌లో జనవరి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండమైన విజయాన్ని సాధించారు. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ తమ ప్రాబల్యాన్ని,

BRAOU

ప్రతిష్ఠను కోల్పోయినప్పటికీ ప్రతి పక్షాల హ్రాస్వదృష్టి, అనైక్యత, అధికారం పట్ల అంతులేని వ్యక్తిగత ఆకాంక్షలవల్ల కేంద్రంలో ఇందిరా కాంగ్రెస్ తిరుగులేని రాజకీయ పక్షంగా కొనసాగుతున్నది.

వ్యక్తి ఆరాధన, ముఠాతత్వం, నిరంతర చీలికలు అనునిత్యం మంత్రుల, ముఖ్యమంత్రుల మార్పులు అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారం కోల్పోవటానికి ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలలో పదవీచ్యుతి పొందటానికి దోహదం చేశాయి.

1947 నుంచి 1954 వరకూ ప్రభుత్వాన్ని పార్టీ నియంత్రించ గలిగింది. 1950 లో పటేల్ మరణించిన తర్వాత నెహ్రూ ఆధిక్యత కాంగ్రెస్ పార్టీలో సుస్థిరమయింది. పార్టీకి, ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసం తగ్గిపోయి చివరికి ప్రభుత్వమే పార్టీ, ప్రధానే ప్రభుత్వం, ప్రధానే పార్టీ అనే స్థితికి కాంగ్రెస్ పార్టీ చేరుకుంది. నెహ్రూ మరణించిన తర్వాత 1964-69 మధ్య కాలంలో పార్టీ అధిష్టాన వర్గం ప్రభుత్వంపై కొంత నియంత్రణ చేయగలిగింది. అయితే 1969 లో శ్రీమతి ఇందిరాగాంధీ కాంగ్రెస్‌పార్టీని చీల్చి తన ప్రాబల్యంతో కాంగ్రెస్ స్థాపించి పార్టీ యంత్రాంగంపై తన తిరుగులేని ఆధిపత్యాన్ని స్థాపించుకున్నారు. అలాగే 1978 లో తిరిగి కాంగ్రెస్ చీలి ఇందిరాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ (ఐ) అవతరించింది. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ చరిత్రలో అనేక అపూర్వ ఘట్టాలు, ఉదంతాలు, చీలికలు కనిపిస్తాయి. రెండు పర్యాయాలు చీలికకు గురయినప్పటికీ కేంద్రంలోనూ అనేక రాష్ట్రాలలోనూ ముఖ్యంగా ఉత్తరాదిన గంగానది పరివాహక రాష్ట్రాలలో కాంగ్రెస్ నేటికి ఒక ప్రబల రాజకీయ పక్షంగా కొనసాగుతుంది.

9.4.3. భారతీయ జనతాపార్టీ

BRAOU

భారతీయ జనతాపార్టీ పూర్వపు భారతీయ జనసంఘ్. 1980 లోక్‌సభ ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెస్ జనతాపార్టీని ఓడించి తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత అంతవరకు జనతాపార్టీలో భాగస్వాములుగా కొనసాగిన భారతీయ జనసంఘ్ జనతా నుంచి చీలిపోయి తిరిగి తన ప్రత్యేక ఉనికిని భారతీయ జనతాపార్టీగా కాపాడుకోవాలని నిశ్చయించుకొనింది. 1984 లోక్‌సభ ఎన్నికల్లో కేవలం రెండు స్థానాలను మాత్రమే గెల్చుకొన్నది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో బలంగా కొనసాగుతుంది.

బి.జె.పి. జాతీయవాదం, జాతీయ సమైక్యత ప్రజాస్వామ్యం, వాస్తవిక లౌకికవాదం, గాంధేయ సామ్యవాదాలను తన సిద్ధాంత మూల స్తంభాలుగా రూపొందించుకుంది. అవినీతిని, రాజకీయాల్లో సిద్ధాంత వ్యతిరేక వత్తిళ్ళను వ్యతిరేకిస్తూ నైతిక విలువలతో వ్యతిరేక వత్తిళ్ళను వ్యతిరేకిస్తూ నైతిక విలువలతో కూడుకున్న జాతీయ విధానాలను, కార్యకలాపాలను బి.జె.పి. కోరుతుంది. అధిక సంఖ్యాక వర్గం వారి ఆస్తులకు భంగం కలిగే విధంగా అల్పసంఖ్యాక వర్గాలకు, ముఖ్యంగా ముస్లింలకు ప్రత్యేక సదుపాయాలను ఇవ్వటాన్ని బి.జె.పి వ్యతిరేకిస్తుంది. ఈ కారణం వల్లనే జమ్ము కాశ్మీర్‌కు 370 నిబంధన క్రింద కల్పించిన ప్రత్యేక రాజ్యాంగ ప్రతిపత్తిని బి.జె.పి వ్యతిరేకిస్తుంది.

9.4.4. నేషనల్ ఫ్రంట్

కాంగ్రెస్ (ఐ) కి ప్రత్యామ్నాయం ఏర్పరచాలన్న తాపత్రయంతో జనతా, లోక్‌దళ్, కాంగ్రెస్ (ఎస్), జనమోర్చా, తెలుగుదేశం, అస్సాం గణపరిషత్, ద్రవిడ మున్నేట్ర కజగమ్ ఒకే వేదికపైకి వచ్చి నేషనల్ ఫ్రంట్‌గా రూపుదిద్దుకున్నాయి. వీటిలోమూడు ప్రాంతీయ పక్షాలైన తెలుగుదేశం

(ఆంధ్రప్రదేశ్‌లో), అస్సాం గణపరిషత్ (అస్సాంలో), ద్రవిడ మున్నేట్ర కజగమ్ (తమిళనాడులో) అప్పుడు అధికారంలో ఉన్నాయి. దీనికి వి.పి.సింగ్ కన్వీనర్‌గా, ఎన్.టి. రామారావు చైర్మన్‌గా పనిచేశారు.

సిద్ధాంత ప్రాతిపదికపై ఏర్పడాల్సిన ఐక్యప్రతిపక్షం సర్దుబాట్లుతో సతమతం అవుతోంది. నేషనల్ ఫ్రంట్‌లో జనతాదళ్ అతి పెద్దపార్టీ. సిద్ధాంత పరంగా నేషనల్ ఫ్రంట్ మధ్యేమార్గాన్ని అనుసరిస్తుంది. ఈ అంశం ఫ్రంట్ ప్రతిపాదించిన కార్యక్రమం సూచిస్తుంది.

అధికార కాంగ్రెస్ (ఐ) నుంచి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ రాజీనామాచేసి జనమోర్చాను ఏర్పాటుచేసి అలహాబాద్ లోక్‌సభ ఉప ఎన్నికలో సమైక్య ప్రతిపక్షాల మద్దతుతో కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిపై ఘన విజయం సాధించిన తరువాత ప్రతిపక్షాలు సమైక్యంగా కలసికట్టుగా పనిచేసినట్లయితే 1977 లో వలె కాంగ్రెస్ ఓడించి జాతీయ స్థాయిలో అధికారంలోకి రావటం సాధ్యమన్న ఆశాభావం నేషనల్ ఫ్రంట్ అవతరణకు దారితీసింది. ఇందులోని భాగస్వామ్య పక్షాలు 9వ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) ని ఓడించి అధికారం చేపట్టాలని ఆకాంక్షించాయి. వీరిలో కొందరు వి.పి.సింగ్ భారతదేశ భవిష్యత్ ప్రధాని అని చెప్పకోగా, తెలుగుదేశం కార్యకర్తలు, సానుభూతిపరులు ఎన్. టి. రామారావు (ఫ్రంట్ చైర్మన్) ను భావి ప్రధానిగా భావించారు. కమ్యూనిస్టు పార్టీలు సి.పి.ఐ. లేదా సి.పి.యం తో పొత్తు పెట్టుకొన్నట్లయితే బి.జె.పి. జాతీయ ఫ్రంట్‌లో కలవక పోగా 1984 లో వలె జాతీయ సమైక్యతను పరిరక్షించాలన్న ఆకాంక్షతో బి.జె.పి. తిరిగి రాజీవ్‌గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్‌ను పరోక్షంగా బలపరచవచ్చుననేది నేషనల్ ఫ్రంటుకు ఎదురైన అతిముఖ్య సమస్య. అలాగని జి.జె.పిని కలుపుకొన్నట్లయితే నేషనల్ ఫ్రంట్ కమ్యూనిస్టు పక్షాలను దూరం చేసుకోవాల్సి వస్తుంది. ఎందుకంటె అవి బి. జె.పి. తో పొత్తుకు ఏనేమిరా అంగీకరించవు. పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలలో కమ్యూనిస్టు పక్షాల సహకారం నేషనల్ ఫ్రంటుకు లభించదు.

BRAOU

9.4.5. జనతాదళ్

1988 అక్టోబర్ 11న బెంగుళూరులో జనతాదళ్ ఉద్భవించింది. కాంగ్రెస్ (ఐ)కి ప్రత్యామ్నాయంగా జనమోర్చా, లోక్‌దళ్, జనతాపార్టీలు విలీనం అయి జనతాదళ్‌గా అవతరించాయి. వి.పి.సింగ్ అధ్యక్షుడు, రామకృష్ణ హెగ్‌డే, ఉపాధ్యక్షుడు, అజిత్ సింగ్ కార్యదర్శులుగా వ్యవహరించారు. జనతాదళ్ ఒక రాజకీయ పక్షంగా ఉద్భవించినప్పటినుంచి అనునిత్యం అంతర్గత సమస్యలతో సతమతమవుతూ రాజకీయంగా అనేక ఒడుదుడుకులను ఎదుర్కొంటున్నది. ఇలాంటి జనతాదళ్‌ను వి.పి.సింగ్ ఎంతవరకూ ఒకే తాటిపైనడిపిస్తారో చూడాల్సి ఉంటుంది. ఒకవైపు సుబ్రమణ్యస్వామి, దేవే గౌడా వర్గాలు జనతాలో కొంత భాగాన్ని జనతాదళ్‌లో కలపకుండా జనతాకు స్వతంత్ర ప్రతిపత్తి, ఉనికిని కాపాడాలని భావించాయి.

9.4.6. భారత కమ్యూనిస్టు పార్టీ

నేటి భారతదేశ ప్రధాన రాజకీయ పక్షాలలో చారిత్రకంగా కాంగ్రెస్ తరవాత ఎన్నదగినది "కమ్యూనిస్టుపార్టీ ఆఫ్ ఇండియా". అది 1925 అవతరించింది. కొన్ని ప్రభావాలకు లోనై కొన్ని ప్రత్యేకతలను సంతరించుకొన్నది. మొదటినుంచి అంతర్జాతీయ కమ్యూనిస్టుఉద్యమంలో ఒక భాగంగా పనిచేసి ఆ ఉద్యమ దృక్కోణం నుంచే భారత దేశంలోని జాతీయ ఉద్యమాన్ని, కాంగ్రెస్ రాజ

కీయాలను పరిశీలించి విమర్శించింది. స్వాతంత్ర్యానంతరం నైజాం వ్యతిరేక పోరాటంలో సాయుధ గెరిల్లా పద్ధతిని అనుసరించింది. 1951 లో కేంద్రప్రభుత్వపు అణచివేతచర్యలకు గురి అయి చివరికి సాయుధ పోరాటం పంథాకు స్వస్తి చెప్పి పార్లమెంటరీ రాజకీయ పక్షంగా కొనసాగుతున్నది.

1952 తొలి ఎన్నికల కాలంలో సి.పి.ఐ రూపొందించిన పార్టీ ప్రణాళికలో భూసంస్కరణలు అత్యంత అవసరమని, వెట్టుబడిదారీ విధానాన్ని రద్దు చేయాలని, సన్నకారురైతుల, కార్మికుల యోగక్షేమాలు కనిపెట్టాలని, ఉద్యోగి స్వామ్యంలో మార్పులు చెయ్యాలని సూచించింది. లోక్‌సభ, రాష్ట్ర శాసన సభలకు పోటీచేసి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలోను, హైదరాబాదు రాష్ట్రంలోను, శాసన సభలలోను గణనీయమైన స్థానాలు గెలుచుకొంది. 70 లోక్‌సభ స్థానాలకు పోటీచేసి 20 స్థానాలను గెలుచుకొంది. 1957 - 1962 ఎన్నికలలో పోటీచేసి దేశ రాజకీయాలలో చెప్పుకోదగ్గ స్థాయికి చేరుకొంది. 1957 లో సి.పి.ఐ. కేరళ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో మెజారిటీ సంపాదించి ప్రపంచంలో మొదటిసారిగా బాలెట్ పట్టె ద్వారా అధికారం రావటం ఒక కమ్యూనిస్టు పార్టీకి సాధ్యమని నిరూపించింది.

1962 లో భారత - చైనా యుద్ధానంతరం భారత కమ్యూనిస్టు పార్టీలో చీలిక లేర్పడ్డాయి. భారత జాతీయ కాంగ్రెస్‌కు అనుకూల, వ్యతిరేక చర్చలు సి.పి.ఐ లో జరిగాయి. పరస్పరం ఆరోపణలతో చివరికి 1964 లో భారత కమ్యూనిస్టుపార్టీ రెండుగా చీలి సి.పి.ఐ. సి.పి.ఎం లు ఏర్పడ్డాయి. ఈ చీలికలు అంతటితో ఆగక 1969 తో సి.పి.ఎం నుంచి చీలిన కొన్ని అతివాదవర్గాలు సి.పి.ఐ. (ఎం. ఎల్.) పార్టీని స్థాపించుకొని నక్సల్‌బరీ వర్గాలుగా ప్రసిద్ధికెక్కి నేటికీ తీవ్రవాద కార్యకలాపాలను ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఒరిస్సా రాష్ట్రాలలో కొనసాగిస్తున్నాయి.

BRAOU

భారత కమ్యూనిస్టు పార్టీ చిరకాలం కాంగ్రెస్ అనుకూల వైఖరిని అనుసరించింది. 1975లో శ్రీమతి ఇందిరాగాంధీ విధించిన జాతీయ ఆంతరంగిక అత్యవసర పరిస్థితిని సమర్థించింది. అయితే 1978లో జరిగిన "భటిండాసమావేశంలో" ఈ వైఖరిని కొంతవరకు మార్చుకుంది. ప్రస్తుత మది కాంగ్రెస్ వ్యతిరేకతత్వాన్ని, మతవాద వ్యతిరేక వైఖరిని అనుసరిస్తున్నది.

9.4.7. భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ

1964 లో ఏర్పడిన సి.పి.ఐ. (ఎం) పశ్చిమ బెంగాల్, కేరళ, త్రిపుర రాష్ట్రాలలో ప్రాబల్యం కలిగి పనిచేస్తున్నది. మునుపు కేరళలలోను, పశ్చిమబెంగాల్‌లోను రాష్ట్ర ప్రభుత్వాలను ఏర్పరచగలిగింది. బెంగాల్‌లో సి.పి.ఎం. నేతృత్వంలోని ఐక్య సంఘటనే నేడు అధికారంలో ఉంది.

దేశంలో వామపక్ష ప్రజాతంత్ర శక్తులను సమీకరించి కాంగ్రెస్ వ్యతిరేక ప్రత్యామ్నాయంగా రూపొందించాలని సి.పి.ఎం. భావిస్తుంది. జాతీయ ఆంతరంగిక అత్యవసర పరిస్థితిని వ్యతిరేకించింది. 42 వ రాజ్యాంగ సవరణ చట్టం, మీసా చట్టాలను ప్రజాస్వామ్య హక్కుల వ్యతిరేక నియంతృత్వ విధానాలను సి.పి.ఎం. వ్యతిరేకిస్తుంది. బడా వ్యాపార సంస్థలను జాతీయం చేయాలని, బహుళ జాతి సంస్థలను నియంత్రించాలని, విదేశీ రుణాల చెల్లింపును కొంత కాలం నిలిపివేయాలని, గుత్త వాణిజ్య వ్యాపార సంస్థలను స్వాధీనం చేసుకోవాలని, చక్కెర, జౌళి, సిమెంట్ పరిశ్రమలను జాతీయం చేయాలని సి.పి.ఎం. భావిస్తుంది.

భారతదేశ విదేశాంగ విధానానికి సంబంధించి సామ్యవాద దేశాలతో వలస విధానాన్ని వ్యతిరేకించే దేశాలతో భారతదేశం సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోవాలని సి.పి.ఎం. సిద్ధాంతం.

9.4.8. నేషనల్ ఫ్రంట్ ప్రయోగం

1983 లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కైవసం చేసుకొన్నప్పటినుంచి అధికార ఇందిరాకాంగ్రెసుకు ప్రత్యామ్నాయ రాజకీయశక్తిని ఏర్పాటుచేయటంలో ఫెడరల్ తరహా విధానం మేలని కోరుకుంటూ అందుకై అవిరళకృషి జరుపుతూ వచ్చిన ఎన్. టి. రామారావు ఆశయం నేషనల్ ఫ్రంట్ ఆవిర్భావంతో కొంతవరకు సఫలీకృతమైందని పేర్కొనవచ్చు. 1977లో జనతాపార్టీలో 5 పార్టీలు (కాంగ్రెస్ (ఐ), జనసంఘ్, సోషలిస్ట్, బి.జె.పి. జనతాదళ్ విలీనమై భారత దేశ రాజకీయాలలో ఎలాంటి పాత్రను నిర్వహించాయో మనందరికీ విదితమే. అదే తరహాలో 1988 లో 7 రాజకీయ పార్టీలు - జనత, జనమోర్చ, లోక్‌దళ్ (బి), కాంగ్రెస్ (ఎస్), తెలుగు దేశం, డి. ఎం. కె, అస్సాం గణపరిషత్‌లు కలిసి ఆగస్టు 6,7 1988 డిశంబర్‌లో నేషనల్ ఫ్రంట్‌ను ఏర్పరచుకొన్నారు. నేషనల్ ఫ్రంట్ తన అధికారిక సమావేశాన్ని 1988 సెప్టెంబర్ 17 వ తేదీన మద్రాసులో లాంఛనంగా జరుపుకొంది. అధికార ఇందిరా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ముందుకొచ్చిన నేషనల్ ఫ్రంట్‌కు అధ్యక్షునిగా నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎన్. టి. రామారావు, కన్వీనర్‌గా వి.పి.సింగ్‌లు ఎన్నికయ్యారు.

నేషనల్ ఫ్రంట్ ఆవతరించిన తరవాత ఆఫ్రంట్ భాగస్వామి అయిన డి. ఎం. క్. రాజకీయ భవిష్యత్తుకు 1989 జనవరి తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సవాలుగా పరిణమించాయి. నేషనల్ ఫ్రంట్ అధ్యక్షుని హోదాలో ఎన్. టి. రామారావు తమిళనాడులో కరుణానిధి (డి. ఎం. కె. విజయం కోసం ముమ్మరంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి 13 సంవత్సరాల తరవాత డి. ఎం. కె. తిరిగి అధికారం కైవసం చేసుకోవడానికి కొంతవరకు తోడ్పడ్డారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో అధికార ఇందిరా కాంగ్రెస్‌ను ఓడించి అధికారాన్ని హస్తగతం చేసుకొనే ప్రయత్నాలకు నేషనల్ ఫ్రంట్ తుది మెరుగుదిద్దటంలో తలమునకలైంది. ఎన్నికల ప్రణాళికలో భాగంగా అప్పుడే 71 అంశాలతోకూడిన కార్యక్రమాన్ని నేషనల్ ఫ్రంట్ రూపొందించింది. అధికార కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిని ఏర్పాటు చేయటంలో స్వాతంత్ర్యానంతరం నుంచి అవిరళ కృషి జరుపుతూవున్న ప్రతి పక్షాల ఐక్యతా ప్రయత్నాలు నాలుగు పర్యాయాలు ఫలించినట్టే ఫలించి చివరికి విఫలమయినాయి. ప్రతిపక్ష పార్టీలు నేషనల్ ఫ్రంట్ ఆవిర్భావానికి చేసిన ప్రయత్నాలను 5వ ఐక్యతా యత్నంగా పేర్కొనవచ్చు.

1989 నవంబర్ 22 నుంచి 24 వరకు జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో నేషనల్ ఫ్రంట్ మెజారిటీ సాధించలేక పోయినప్పటికీ బి.జె.పి. వామపక్షపార్టీల సహకారంతో నేషనల్ ఫ్రంట్ మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పరిచింది. అయితే సంవత్సరం తిరగకుండానే నేషనల్ ఫ్రంట్ అధికారం నుంచి తప్పుకొంది.

1991లో లోక్ సభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో పి.వి. నరసింహారావు నాయకత్వాన కాంగ్రెస్ కేంద్రంలో ప్రభుత్వం స్థాపించింది. కాంగ్రెస్ పూర్తి మెజారిటీ పొందలేనప్పటికీ అన్నా డి.ఎం.కె. చిన్న చిన్న పక్షాల సహకారంతో కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేయగలిగింది. తదనంతరం జనతాదళ్ నుంచి అజిత్ సింగ్ వర్గీయులు చీలిపోయి కాంగ్రెస్‌లో చేరడంతో పి.వి. నరసింహారావు ప్రభుత్వానికి మెజారిటీ చేకూరింది.

BRAOU

9.5 రాజకీయ పార్టీలు - చీలికలు

మనదేశంలో రాజకీయ పార్టీలు చీలిపోవడానికైనా, విలీనమవడానికైనా అనేక రాజకీయ పరిణామాలతోపాటు, ఇతర కారణాలు కూడా ఉన్నాయి. ముఖ్యంగా బ్రిటన్ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానాన్ని అవలంభిస్తున్నా, బ్రిటన్‌లోని రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న రాజకీయ, సాంఘిక సిద్ధాంతాలను మన దేశంలోని రాజకీయ పార్టీలు ఆచరించక పోవటమే కాకుండా రాజకీయ వ్యవస్థ అనేది మొత్తం సమాజం కోసం అని ఆలోచించకుండా, తక్షణం తమ తమ పార్టీలకు అనుకూలమైన విధానాలకే మన దేశంలోని రాజకీయ పార్టీలు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వటం వలన భారతదేశంలోని రాజకీయ వ్యవస్థ స్వరూప స్వభావాలకే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉత్పన్నమవుతున్నది. ఎప్పుడైతే రాజకీయ వ్యవస్థ స్వరూప స్వభావాలకే ప్రమాదం కలుగుతుందో, ఇక ఆ దేశంలోని రాజకీయ వ్యవస్థ సక్రమమైన మార్గంలో కొనసాగుతుందన్న నమ్మకం ఉండదు. మన దేశంలోని రాజకీయ వ్యవస్థను ఈ కోవకు చెందినదిగా పేర్కొనవచ్చు.

రాజకీయ వ్యవస్థను పెంచి పోషించవలసిన రాజకీయ పార్టీలే తప్పతోవలో నడుస్తున్నప్పుడు దేశంలోని రాజకీయ వ్యవస్థ సజావుగా మనజాలడం కష్టం. దీనికితోడు రాజకీయ పార్టీలలో అనివార్యమవుతున్న చీలికల వంటి పరిణామాలు రాజకీయ వ్యవస్థకు గోరుచుట్టుపై రోకలి పోటులా పరిణమిస్తున్నాయి. అసలు రాజకీయ పార్టీలు విడిపోవడానికి పార్టీలోని వ్యక్తులతోపాటు మనదేశ సామాజిక వ్యవస్థ కూడా కారణమవుతున్నది. ముఖ్యంగా దేశ స్వాతంత్ర్యానంతరం ఈనాటి వరకు రాజకీయ పార్టీలలో అనివార్యమైన చీలికలు ప్రధానంగా వ్యక్తులపల్ల సంభవిస్తున్నవేగాని, రాజకీయ సిద్ధాంత విభేదాల వల్లగాని, మరే ఇతర కారణాల వల్లగాని కాదని గత అనుభవాల దృష్ట్యా నిర్ధారించవచ్చు. ఉదాహరణకు ప్రజాసోషలిస్టు పార్టీలో సంభవించిన చీలికలు ప్రధానంగా లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, డాక్టర్ రామ్‌మనోహర్ లోహియాల వ్యక్తిగత ప్రాబల్యాల వల్లనే సంభవించాయన్న నిజాన్ని ఎవరూ కాదన లేరు. అలాగే స్వతంత్రపార్టీలోనూ, భారత క్రాంతిదళ్‌లోనూ, జనతాపార్టీలోనూ, భారత రిపబ్లికన్ పార్టీలోనూ, జనతాపార్టీలోనూ సంభవించిన చీలికలు పార్టీ సిద్ధాంతాల కంటే వ్యక్తుల కలహాలవల్లనే జరిగాయనటం అతిశయోక్తికాదు. అయితే మనదేశంలోని కమ్యూనిస్టుపార్టీలో సంభవించిన చీలికలు ప్రధానంగా పార్టీ సైద్ధాంతిక విభేదాల వల్లనేగాని, వ్యక్తుల విభేదాల వల్లకాదన్న విషయం మనం ఇక్కడ గమనించాల్సిన విషయం. చైనా విషయంలో సైద్ధాంతిక విభేదాల వల్ల రెండుగా చీలిపోయిన కమ్యూనిస్టుపార్టీ ఈ నాటికి తమ తమ రాజకీయ సిద్ధాంతాలతోనే పనిచేస్తూ ఉన్నాయంటే వ్యక్తిగత అభిప్రాయాల కంటే సిద్ధాంతపరమైన అంశాలకే ఆ పార్టీలు విలువను, ప్రాముఖ్యం ఇస్తున్నాయని భావించవచ్చు. ఇదే తరహాలో రాజకీయ సిద్ధాంతాల పట్ల తన రాజీలేని విధానాన్ని అవలంబిస్తున్న భారతీయ జనతాపార్టీని కూడా ఈ కోవలో చేర్చవచ్చు. భారతదేశంలోని అత్యధిక రాజకీయ పార్టీలు తమతమ రాజకీయ సిద్ధాంతాలకంటే వ్యక్తిగత అభిప్రాయాల మీదే అధికంగా ఆధారపడి పనిచేయడం పార్టీలు విడిపోవటానికి ప్రధాన కారణం అవుతున్నది.

భారత దేశంలోని ఓటర్లలో అత్యధికులు నిరక్షరాస్యులు. అందువల్ల రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న పద్ధతులను సంపూర్ణంగా అవగాహన చేసుకోలేకపోతున్నారు. ఇందువల్ల రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న విధానాలను అర్థంచేసుకొని, మనదేశ రాజకీయ వ్యవస్థలకు సరిపడే విధంగా రాజకీయ పార్టీల కార్యకలాపాలను మలచడంలోనూ, కళ్ళెం వేయటంలోనూ మనదేశ ఓటర్లు విఫలం కావటం

BRAOU

వల్లనే రాజకీయ పార్టీల కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగటం లేదు. అదే అమెరికా, బ్రిటన్ వంటి ప్రజాస్వామ్య దేశాలలోని ఓటర్లు రాజకీయంగా చైతన్యవంతులు కావటం వల్ల ఆ దేశాలలోని రాజకీయ వ్యవస్థ సజావుగా మనగలుగుతున్నది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే ప్రధాన భాగస్వాములు. భారతదేశంలోని ప్రజలు ప్రతిసారి జరిగే ఎన్నికల్లో తమ ఓటు హక్కు ఉప యోగించుకోగలుగుతున్నారు. కాని రాజకీయ వ్యవస్థను ప్రక్షాళనం చేయటంలో తమవంతు పాత్ర నిర్వహించలేక పోతున్నారని చెప్పాలి. ప్రజల రాజకీయ పరిణితి మీదనే ఆ దేశరాజకీయ వ్యవస్థ, రాజకీయ పార్టీల మనుగడ ఆధారపడి ఉంటుంది.

మన దేశంలోని రాజకీయ పార్టీలు విడిపోకుండా చూడాలంటే రాజకీయ పార్టీలు తమ తమ వ్యక్తిగత ప్రయోజనాలను విడనాడటంతో పాటు ఓటర్లు రాజకీయ పరిణతిని పెంపొందించుకోవడం అవసరం. ఇంకా, రాజకీయ పార్టీల ఆవిర్భావాన్ని అరికట్టాలి, దేశసమస్యల పట్ల అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం కలిగియుండాలి, ప్రాంతీయతత్వాన్ని విడనాడాలి, వ్యక్తిగత స్వార్థం విడనాడాలి. పార్ల మెంటరీ అనుసరించాల్సిన విధానాన్ని రూపొందించడంలో తాను ఎంతవరకు కృతకృత్యుడవుతున్నాడో ప్రతి రాజకీయపార్టీ నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాలి.

9.6 ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు - రాజకీయ పార్టీలు

ప్రజానీకంపై రాజకీయ పక్షాల పట్టు తెలుసుకోవటానికి ఎన్నికల అధ్యయనం ఒక సాధనం. ఆంధ్రప్రదేశ్‌లో 1983 లో తెలుగుదేశం అవతరించేవరకు కాంగ్రెస్ తిరుగులేని రాజకీయ పక్షంగా కొనసాగింది. రాజకీయ పక్షాలలో ముఖ్యంగా కాంగ్రేసేతర పార్టీలో అనేక చీలికలు, కలయికలు ఏర్పడ్డాయి.

1955 లో కమ్యూనిస్టులకు అధికారం దక్కనీయకూడదనే ధ్యేయంతో వివిధ పార్టీలతో కాంగ్రెస్ నేతలు పొత్తుకట్టారు. ఆ తరువాత సుమారు 1978 వరకు రాష్ట్ర రాజకీయాలు ప్రధాన పక్షమైన కాంగ్రెస్‌పై కేంద్రీకృతమయినాయి. భిన్న సమయాలలో ఆ పార్టీలోని ప్రముఖులు, వారి ముఠాలు కలుసుకోవటం, విడిపోవటం, అధికారాన్ని చేజిక్కించుకోవటం కోసం జరిగే ప్రయత్నాలు కాంగ్రెస్‌లో ఆంతరంగికంగానే జరిగిపోయేవి. 1978 తర్వాత కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఏకమయ్యే క్రమం ప్రారంభమైంది. 1983లో తెలుగుదేశం పార్టీ రంగప్రవేశం చేసే నాటికి ప్రతిపక్షం నానాటికి క్షీణించే దశలోనే ఉంది. అధికార సముపార్జన సంగతి ప్రక్కన పెట్టి ప్రతిపక్షంగా నిలవటం కోసమే గట్టిగా పోటీ పడాల్సి ఉండింది. 1983 తర్వాతే కాంగ్రెస్ వ్యతిరేక పక్షాలు అధికారం సంపాదించే ధ్యేయంతో ఏకమవుతున్నాయి. ఏది ఏమైనా ఇన్నాళ్ళ శాసనసభ చరిత్రలో ఎన్నికల పొత్తులు, సర్దుబాట్లు తదితర రూపాల్లో వ్యక్తమయిన రాజకీయ ఏకీకరణలు, పునరేకీకరణలను పరిశీలించటం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. అవి ఆయా ఎన్నికల మీద చూపించిన ప్రభావాలనూ గమనించవచ్చు.

9.6.1. 1952 ఎన్నికలు

1950కి ముందే భారత జాతీయ కాంగ్రెస్ రాష్ట్ర శాఖ నుంచి సోషలిస్టులు వేరుపడ్డారు. పలు కారణాలవల్ల కాంగ్రెస్‌తో విభేదించిన ఆనాటి ప్రముఖ నాయకులు ఆచార్య ఎన్.జి. రంగా కృషికార్ లోక్‌పార్టీని, టంగుటూరి ప్రకాశం పంతులు కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీని ప్రారంభించారు. నిజాం

BRAOU

ప్రభుత్వ నిరంకుశత్వానికి, ప్యూడల్ పెత్తందార్ల దౌర్జన్యాలకు రజాకార్ ముష్కరుల దుష్కృత్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ నిర్వహించిన తెలంగాణా సైతాంగ పోరాటం ప్రజలను ఎంతగానో ప్రభావితం చేసింది. ఆ త్యాగాల ఫలితంగా కమ్యూనిస్టులను వీరు బలపరిచిన అభ్యర్థులను ప్రజలు ఆదరించారు. దరిమిలా 1952లో కాంగ్రెస్‌కు చేదు అనుభవం ఎదురయింది. నాటి మద్రాస్ రాష్ట్రంలో భాగంగా ఉన్న ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెస్‌కు 40 శాసనసభ నియోజక వర్గాలలో ఆధిక్యం లభిస్తే భారత కమ్యూనిస్టు పార్టీకి 41 స్థానాలు దక్కాయి. కృషికార్ లోక్‌పార్టీ 15 చోట్ల కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ 20 చోట్ల, సోసలిస్టులు 6 స్థానాల్లో, ఇండిపెండెంట్లు 17 నియోజకవర్గాలలో విజయం సాధించారు. హైద్రాబాద్ రాష్ట్రంలోని తెలంగాణాలో 98 నియోజక వర్గాలలో పోటీచేసిన కాంగ్రెస్‌కు 44 సీట్లు దక్కితే, 45 సీట్లకు మాత్రమే పోటీ చేసిన కమ్యూనిస్టులు 36 సీట్లు కైవసం చేసుకున్నారు.

నాటి మద్రాసు రాష్ట్రంలోని తెలుగువారు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావాలని 1913 నుండి ఆందోళన నడిపారు. కమ్యూనిస్టులు తొలినుండి ప్రత్యేక విశాలాంధ్ర కోసం డిమాండ్ చేస్తూనే ఉన్నారు. వారి నినాదానికి ప్రజల మద్దతు లభిస్తుందని గ్రహించిన కాంగ్రెస్ తదితర పక్షాల నాయకులు కూడా వారితో గళం కలిపారు. చివరికి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో కర్నూలు రాజధానిగా 1953 అక్టోబర్ 1 న ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. అధికారం కోసం కాంగ్రెస్, కమ్యూనిస్టేతర పక్షాల కూటమి ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీకి అసోసియేట్ సభ్యులుగా ఉండటానికి కృషికార్ లోక్‌పార్టీ అంగీకరించింది. కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ, సోషలిస్టు పార్టీలు కలిసి ప్రజాసోషనిస్టుపార్టి అగ్రనాయకత్వం ఆదేశించినపుడు ఆంధ్రాలో తెన్నేటి విశ్వనాథ్ ప్రభృతులు పి. ఎస్. పి. నుండి విడివడి ప్రజాపార్టీగా ఏర్పడి కాంగ్రెస్‌కు సహకరించారు. అప్పటికి కాంగ్రెస్ అగ్రనాయకత్వం కోర్కెమేరకు కె. ఎం. పి.పి నాయకుడైన టంగుటూరి ప్రకాశం పంతులు కాంగ్రెస్ యునైటెడ్ ఫ్రంట్ మంత్రివర్గానికి నేతృత్వం వహించడానికి తన పార్టీ నుండి వైదొలగి వచ్చారు. ఈ రకంగా కమ్యూనిస్టేతర శక్తులన్ని ఒక కూటమిగా రూపుదాల్చి అధికారాన్ని కైవసం చేసుకొన్నాయి. అయితే వారి మధ్య పొత్తు ఎక్కువకాలం పొసగలేదు. మధ్యపాన నిషేధం వ్యవహారంపై వచ్చిన తీర్మానంలో ప్రభుత్వం ఒక్క ఓటు తేడాలో ఓడిపోయి రాజీనామా చేయాల్సి వచ్చింది. 1954లో రాష్ట్రపతి పాలన కిందికి చేరిన ఆంధ్రరాష్ట్రానికి 1955 లో శాసనసభ మధ్యంతర ఎన్నికలు జరిగాయి. ప్రకాశం మంత్రివర్గం అసెంబ్లీలో అవిశ్వాస తీర్మానం వల్ల పడిపోవటంతో కాంగ్రెస్‌లో కుమ్ములాటలు 1955 మధ్యంతర ఎన్నికలను అనివార్యం చేశాయి.

9.6.2. 1955 మధ్యంతర ఎన్నికలు

ఆంధ్రలో 1955 లో జరిగిన మధ్యంతర ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ నుంచి కాంగ్రెస్‌కు అతిపెద్ద సవాలు ఎదురైంది. 1952 అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని జవహర్‌లాల్ నెహ్రూ కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ఆంధ్రలో కాంగ్రెస్ కూటమిని ఏర్పరచ గలిగారు. కాంగ్రెస్‌పార్టీ, కృషి కార్‌లోక్‌పార్టీ, ప్రజాపార్టీలు కలిసి ఫ్రంట్‌గా ఏర్పడ్డాయి. స్వాతంత్ర్య ఉద్యమకాలంలో బ్రిటిష్ అనుకూల పార్టీగా ముద్రపడిన జస్టిస్‌పార్టీకి చెందిన చల్లపల్లిరాజా, విజయనగరం రాజా, చెంకటగిరి రాజావంటి నాయకులు కూడా కమ్యూనిస్టులను ఓడించడంలో కాంగ్రెస్‌పార్టీకి సహకరించారు. ఆనాడు కమ్యూనిజం ప్రజాస్వామ్యానికి ప్రమాదమని ఫ్రంట్ పెద్ద ఎత్తున ప్రచారం జరిపింది. గ్రామీణ ప్రాంతంలో

BRAOU

కమ్యూనిస్టులను ఒక బూచిగా చూపి భయపెట్టడానికి ప్రయత్నించి కొంతమేర సఫలమయ్యారు. ఈ ఎన్నికలలో కమ్యూనిస్టులు ఓట్ల శాతాన్ని అధికంగానే పొందినా అత్యధిక స్థానాల్లో పరాజయం పాలుకాక తప్పలేదు. బసవపున్నయ్య, చంద్రరాజేశ్వరరావు వంటి అగ్రశేణి నాయకులు ఓటమి పొందారు. కాంగ్రెస్‌పార్టీ 142 చోట్ల పోటీచేసి 39.5 శాతం ఓట్లతో 119 స్థానాల్లో గెలుపొందగా కమ్యూనిస్టుపార్టీ 31.31 శాతం ఓట్లు సంపాదించుకున్నా 168 సీట్లకు గానూ 15 సీట్లలోనే విజయం సాధించింది. కె. ఎల్. పి. 22, ప్రజాపార్టీ 5, పి. ఎస్. పి. 13, ఇండిపెండెంట్లు 22 స్థానాలు సాధించారు. బెజవాడ గోపాలరెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధికారం చేపట్టింది. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో భాగంగా 195 6 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆంధ్రా తెలంగాణాలతో కలిపి కాంగ్రెస్‌కు 163 మంది శాసన సభ్యులయ్యారు. కమ్యూనిస్టు పార్టీకి 51 మంది, కె.ఎల్.పి 22, పి.ఎస్.పి 24, ప్రజాపార్టీ ఐదు, ఎన్.పి.ఎఫ్. మూడు, ఇండిపెండెంట్లు 29 మంది ఉన్నారు. నీలం సంజీవరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలిముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత 1983 వరకు అవిచ్ఛిన్నంగా కాంగ్రెస్ (ఐ) అధికారంలో కొనసాగింది.

9.6.3. 1957 ఎన్నికలు

1957 లో ఒక్క తెలంగాణాలోనే శాసనసభ ఎన్నికలు జరిగాయి. 1955లో ఆంధ్ర మధ్యంతర ఎన్నికలలో శాసనసభ్యుల పదవీకాలాన్ని 1962 వరకు పొడిగించారు. కాంగ్రెస్ తెలంగాణాలో 105 స్థానాలకు పోటీచేసి 47.3 శాతం ఓట్లతోనే 68 స్థానాలను గెల్చుకుంది. కమ్యూనిస్టుపార్టీ 44 చోట్ల పోటీపడి 21.10 శాతం ఓట్లతో 22 సీట్లకు తగ్గిపోయింది. పి. ఎస్.పి. ప్రజాపార్టీలు తలా ఒక్క సీటు సంపాదించగా 12 మంది ఇండిపెండెంట్లు ఈ ఎన్నికల్లో గెల్చారు. 1952 లో సి.పి.ఐ.కి 36 సీట్లు రాగా ఈసారి బలం 22కు పడిపోయింది. 1957 ఎన్నికల తర్వాత కృషికార్ లోక్‌పార్టీ, ప్రజాపార్టీ కాంగ్రెస్‌లో విలీనం అయిపోయాయి. మరో ఇద్దరు ఇండిపెండెంట్లు కూడా కాంగ్రెస్‌లో చేరడంతో శాసనసభలో పార్టీ బలం 216కు చేరింది. సి.పి.ఐ నుండి 37 మంది, పి. ఎస్. పి. నుండి 14 మంది, ఇండిపెండెంట్లు 34 మంది మొట్టమొదటి శాసనసభను అలంకరించారు. 1958 నాటికి తిరిగి కాంగ్రెస్‌లో ముఠాతగాదాలు ముసురుకున్నాయి. 1959 లో డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, గౌతులచ్చన్న కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారు. కొందరు సోషలిస్టులు కొంతమంది ప్రజాసోషలిస్టు సభ్యులతో కలిసి సోషలిస్టు డెమోక్రటిక్ ఫ్రంట్ పార్టీని తెలంగాణాలో ప్రారంభించారు. ఈ ఫ్రంట్‌లో 45 మంది శాసనసభ్యులు ఉన్నారు. వీరిలో ఎక్కువమంది సంజీవరెడ్డి వ్యతిరేకులనే చెప్పాలి. ఈ ఫ్రంట్‌కూడా తాత్కాలికంగానే నిలిచింది. 1959 లో ఆచార్య రంగా నేతృత్వంలో స్వతంత్రపార్టీ ఆవిర్భవించడంతో ఈ ఫ్రంట్ చీలిపోయింది. గౌతులచ్చన్న నాయకత్వంలోని ఒకప్పటి కె. ఎల్. పి. సభ్యులు స్వతంత్ర పార్టీలో చేరగా చెన్నారెడ్డి, పి.వి.జి. రాజువంటివారు తిరిగి కాంగ్రెస్‌లో ప్రవేశించారు. 1960 లో నీలం సంజీవరెడ్డి కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక కావటంతో ముఖ్యమంత్రి పదవి దామోదరం సంజీవయ్యను వరించింది. 1960 - 62 వరకు సాగిన ఈయన హయాంలో ముఠా తగాదాలు బాగా పెచ్చరిల్లాయి. ఎ.సి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఒక వర్గం ఆయనను తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ ముఠా తగాదాలు ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పై పెద్ద ప్రభావం చూపలేదు. దానికి తోడు అప్పటికే పంచాయితీరాజ్ ఎన్నికలు జరగటంతో కాంగ్రెస్ పార్టీకి గ్రామీణ ప్రాంతంలో పట్టు దొరికింది. అంతేగాక కమ్యూనిస్టుపార్టీ కాని, మరే పార్టీకాని కాంగ్రెస్‌కు తాము ప్రత్యామ్నాయమని ప్రజలకు విశ్వాసం కల్పించలేక పోయాయి.

BRAOU

9.6.4. 1962 ఎన్నికలు

1962 శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తిరుగుబాట్ల తలనొప్పి అధికంగానే ఎదురైంది. అందువల్ల 294 నియోజికవర్గాలలో పోటీ చేసిన కాంగ్రెస్ 47.25 శాతం ఓట్లతో 177 సీట్లనే సాధించింది. ఓట్ల శాతం అధికంగానే ఉన్నా సీట్లు తగ్గటానికి ప్రధాన కారణం అంతర్గత కలహాలే. 136 సీట్లలో పోటీచేసిన కమ్యూనిస్టుపార్టీ 19.53 శాతం ఓట్లతో 51 స్థానాలను గెలుచుకొని ప్రతిపక్షంగా రూపొందింది. 141 చోట్ల రంగంలో ఉన్న స్వతంత్రపార్టీ 10.40 శాతం ఓట్లతో 19 సీట్లను దక్కించుకుంది. 301 మంది ఇండిపెండెంట్లలో 50 మంది శాసన సభ్యులయ్యారు. కాంగ్రెస్ టికెట్లురాక తిరుగుబాటు దార్లుగా పోటీ చేసిన వారిలో 20 మంది విజయం సాధించారు. జన సంఘ్ తరపున పోటీచేసిన 70 మందికి ధరావతులు కూడా దక్కలేదు. 1955లో 29.5% ఓట్లనే పొందగలిగింది. ఈ ఎన్నిక తదనంతర పరిణామాలలో 27 మంది శాసనసభ్యులు కె.ఎ. నారాయణరెడ్డి నాయకత్వంలో "నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్"లగా ఏర్పడ్డారు. మొట్టమొదటిసారిగా ఇదే సంవత్సరం మల్టీస్టేట్‌పార్టీ శాసనసభలో అడుగు పెట్టింది.

1962లో సంజీవరెడ్డి తిరిగి ముఖ్యమంత్రి పదవి చేపట్టగలిగారు 1964 లో బస్సుల జాతీయీకరణ అంశంపై కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా పదవికి రాజానామాచేసి కాను బ్రహ్మానందరెడ్డికి ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించారు. అప్పటినుంచి కాంగ్రెస్‌లో సంజీవరెడ్డి వ్యతిరేకులకు బ్రహ్మానందరెడ్డి రాజకీయ పునరావాసం కల్పించసాగారు. 1966లో సంజీవరెడ్డి వ్యతిరేక వర్గానికి చెందిన కాకాని వెంకటరత్నంను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ప్రతిష్ఠించడంలో బ్రహ్మానందరెడ్డి కృత కృత్యులయ్యారు. సంజీవరెడ్డి ఒకప్పుడు కాంగ్రెస్‌లో ఏమీనాటికి ఇష్టపడని నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్‌ను కలిసి వేసుకున్నారు. అప్పటి నుంచి అస్మదీయులుగా, తస్మదీయులుగా కాంగ్రెస్‌లో రెండు వర్గాలు ఏర్పడ్డాయి.

BRAOU

9.6.5. 1967 ఎన్నికలు

ఇదే తరుణంలో ప్రతిపక్ష రాజకీయాలోనూ కొన్ని పెద్దమార్పులు సంభవించాయి. జాతీయస్థాయిలో కమ్యూనిస్టుపార్టీ రెండు ముక్కలైంది. తదనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా పార్టీ చీలిపోయింది. 1967 ఎన్నికల నాటికి కాంగ్రెస్ శాసన సభ్యుల బలం 215కి చేరింది. 1967 లో పార్టీ తరపున ఎన్నికైనవారి సంఖ్య 177 మాత్రమే, స్వతంత్రపార్టీ సభ్యుల సంఖ్య 1967 నాటికి 19 నుండి అయిదుకు, ఎస్. డి. ఎఫ్ సంఖ్య 33 నుండి ఆరుకు తగ్గిపోగా, 16 మంది ఇండిపెండెంట్లుగా మిగిలారు. ఆ విధంగా కమ్యూనిస్టుల చీలికనల్ల మిగిలిన ప్రతిపక్షాల సభ్యులు కాంగ్రెస్‌లో కలవటం వల్ల ప్రతిపక్షాలు మరింత బలహీనమయ్యాయి. అయితే భిన్న శక్తులు కాంగ్రెస్‌లో కలవటంవల్ల కాంగ్రెస్‌కు పెద్దగా కలిసివచ్చింది. ఏమీ లేదు. పైగా ముఠా కుమ్ములాటలు పెచ్చు పెరిగాయి. 1967 లో 285 నియోజిత వర్గాలలో పోటీచేసిన కాంగ్రెస్ 1962 కన్నా 2 శాతం తక్కువ ఓట్లతో 16 సీట్లనోనే గెలవగలిగింది. ఈ ఎన్నికల్లో ఇండిపెండెంట్లు గతం కన్నా ఎక్కువగా మొత్తం 65 మంది గెలిచారు. వారిలో అధికులు కాంగ్రెస్‌కు చెందినవారే. 33 మంది ఇండిపెండెంట్లు పీపుల్ డెమొక్రటిక్ ఫ్రంట్‌గాను, 14 మంది జన కాంగ్రెస్‌గాను ఏర్పడ్డారు. స్వతంత్రపార్టీ 89 స్థానాలకు పోటీచేసి 9.84 శాతం ఓట్లతో 29 సీట్లను సాధించగా, జనసంఘ్ మొదటిసారిగా మూడుచోట్ల నెగ్గింది. అయితే ఈ విజయాల వెనుక కాంగ్రెస్ ముఠాల హస్తం ఉంది. చీలిక ఫలితంగా రెండు కమ్యూనిస్టు

పార్టీలు పరస్పరం పోటీపడ్డాయి. సి.పి.ఐ. 103 స్థానాల్లో పోటీచేసి పదింటిని, సి.పి.ఎం 82 చోట్ల పోటీచేసి తొమ్మిదింటిని గెల్చుకున్నాయి. ఈ రెండు పార్టీలకు కలిపి 15 శాతం ఓట్లు వచ్చాయి. విడివిడిగా సి.పి.ఐ కి 7.78 శాతం, సి.పి.ఎం కు 7.61 శాతం ఓట్లు లభించాయి. 1962 నాటికన్నా కమ్యూనిస్టులకు మరో నాలుగు శాతం ఓట్లు తగ్గటంతోపాటు 32 సీట్లు పోయాయి. మత పరంగా ఓటర్లతో ఏకీకరణకు మజ్లిస్, జనసంఘ్‌లు ఒక క్రమపద్ధతిలో కృషిచేస్తూ వస్తున్నాయి. ఇండిపెండెంట్లలోని జన కాంగ్రెస్ గ్రూపు స్వతంత్రపార్టీ బలం 43 కు చేరి. ఆ పార్టీకి ప్రతిపక్షం హోదా దక్కింది. గౌతులచ్చన్న నాయకుడిగా వ్యవహరించారు. కాసు బ్రహ్మానందరెడ్డి తిరిగి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. తదనంతరం ముందుకొచ్చిన వేర్పాటు ఉద్యమాలవల్ల అయితేనేమి, కాంగ్రెస్ లోపలి ముఠాతగాదాలు తీవ్రరూపం ధరించడంవల్లనైతేనేమి రాష్ట్రంలో ప్రభుత్వాలకు స్థిరత్వ గగనకుసుమమే అయింది. ఆ అస్థిరత్వమే చివరికి వరుసగా నలుగురు ముఖ్యమంత్రులు మారే దుస్థితికి, దరిమిలా నూతన రాజకీయ శక్తులు ఆవిర్భావానికీ దారితీసింది.

9.6.6. 1972 ఎన్నికలు

రెండోసారి ముఖ్యమంత్రి పదవి స్వీకరించాక కాసు బ్రహ్మానందరెడ్డి తన రాజకీయ చతురతతో వేరుకుంపట్లు పెట్టుకున్న పి.డి. ఎఫ్ సభ్యులను జనకాంగ్రెస్ వారిని తిరిగి కాంగ్రెస్ గూడుగు కిందికి తీసుకరాగలిగారు. సరిగ్గా ఆ తరుణంలోనే ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి బీజాలు పడ్డాయి. కాంగ్రెస్‌లో బ్రహ్మానందరెడ్డిని వ్యతిరేకించే ఒక వర్గం దీనికి బీజం నాటింది. 1971 నాటికి "తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్"గా ఏర్పడి శాసనసభలో ప్రధాన ప్రతిపక్షంగా రూపొందారు. తెలంగాణా ఉద్యమ ఫలితంగా బ్రహ్మానందరెడ్డి పదవిచ్యుతులయ్యారు. తెలంగాణా ఉద్యమాన్ని నడిపిన తెలంగాణా ప్రజా సమితి 1971 లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్‌లో విలీనమైంది. 1967 లో 165 మంది శాసనసభ్యులున్న కాంగ్రెస్ బలం 1972 నాటికి 230 కి చేరింది. స్వతంత్రపార్టీ బలగం 10 కి పడిపోయింది. 65 మంది ఇండిపెండెంట్లకుగానూ 19 మంది మాత్రమే మిగిలారు. బ్రహ్మానందరెడ్డి తరువాత పి.వి. నరసింహారావు ముఖ్యమంత్రి పదవిని అధిష్టించారు. ఈయన హయాంలోనూ కాంగ్రెస్ వ్యవహారం సజావుగా ఏమీలేదు. పి. వి. ముఖ్యమంత్రిగా ఉండగానే 1972 లో శాసనసభ ఎన్నికలు జరిగాయి. అయితే అప్పటికే జాతీయ రాజకీయాలలో పలుమార్పులు సంభవించాయి. కాంగ్రెసుపార్టీ అధికార కాంగ్రెస్‌గా, వ్యవస్థా కాంగ్రెస్‌గా చీలింది. శ్రీమతి ఇందిరాగాంధీకి రాష్ట్ర కాంగ్రెస్ మద్దతు లభించింది. 'గరీబీహటావో' నినాదం దేశమంతటా మారుమోగింది. ఆ దేశంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ 270 సీట్లకు పోటీచేసి 219 స్థానాలలో విజయ దుందుభి మోగించింది. వీటిలో 17 స్థానాలను పోటీలేకుండా గెలవడం విశేషం. ఇందిరా ప్రభంజనంలో స్వతంత్ర, జనసంఘ్, పాత కాంగ్రెస్, సోషలిస్టుపార్టీలకు ఒక్క సీటుకూడా దక్కలేదు. 59 చోట్ల పోటీచేసిన సి.పి.ఐ కి 7 స్థానాలు, 32 సీట్లకు పోటీచేసిన సి.పి. ఎంకు ఒక స్థానం దక్కాయి. కమ్యూనిస్టు ఓట్లు 9% నికి పడిపోయాయి. 482 మంది ఇండిపెండెంట్లలో 53 మంది గెలిచారు. వీరిలోను ఎక్కువమంది కాంగ్రెస్ వాదులే. 1972 లో కాంగ్రెస్‌లో అగ్ర వర్గాల ప్రాధాన్యం తగ్గించడానికి కొంత కృషి జరిగింది. పి.వి. ముఖ్యమంత్రిగా తిరిగి బాధ్యతలు స్వీకరించిన కొద్ది కాలానికే ప్రత్యేక ఆంధ్ర ఉద్యమం తలెత్తింది. తెలంగాణా ఉద్యమాన్ని వ్యతిరేకించిన కాంగ్రెస్ వాదులు కూడా ఈ ఉద్యమాన్ని సమర్థించారు. కాంగ్రెస్ మంత్రులు తమపదవులకు రాజీనామాచేసి ఉద్యమంలో పాలుపంచుకొన్నారు. దరిమలా పి.వి. నరసింహారావు ముఖ్యమంత్రి పదవినుండి వైదొలగక తప్పలేదు.

BRAOU

నాయకత్వం మారాక ప్రత్యేకాంధ్ర డిమాండ్ కూడా సన్నగిల్లింది. కొంతకాలం రాష్ట్రపతిపాలన తరవాత జలగం వెంగళరావు రాష్ట్ర ముఖ్యమంత్రి బాధ్యతలను స్వీకరించారు.

9.6.7. 1978 ఎన్నికలు

1977 ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలను మినహా యించి దేశ వ్యాప్తంగా జనతాపార్టీ పవనాలు వీచాయి. కేంద్రంలో శ్రీమతి ఇందిరాగాంధీ గద్దె దిగాల్సి వచ్చింది. కాంగ్రెస్‌పార్టీలో మళ్ళీ చీలికలు పోటుచేసుకొన్నాయి. ఇందిరాగాంధీ కాంగ్రెస్ (ఐ) పేరిట సొంత పార్టీని ఏర్పాటుచేసుకొన్నారు. అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఇందిరాగాంధీని వ్యతిరేకించి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షుడుగా ఉన్న కాంగ్రెస్‌వైపు మొగ్గుచూపారు. ఈ దశలో 1978 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లోనే మొదటి సారిగా వివిధ పార్టీల మధ్య సీట్ల సర్దుబాట్లకు గణనీయమైన ప్రయత్నం ఆరంభమైంది. జనతాపార్టీ సి.పి.ఎంతోను, కాంగ్రెస్ (ఆర్) సి.పి.ఐ తోను సర్దుబాట్లు చేసుకోగా కాంగ్రెస్ (ఐ) ఒంటరిగానే రంగంలో దిగింది. జనతా, కాంగ్రెస్ (ఆర్) లు పరాజయం పాలుకాగా, ఇందిరాకాంగ్రెస్‌ను విజయం వరించింది. 289 సీట్లకు పోటీచేసిన కాంగ్రెస్ (ఐ) 38.33% ఓట్లతో 175 స్థానాలు, 258 చోట్ల పోటీలో ఉన్న కాంగ్రెస్ (ఆర్) 16.63% ఓట్లతో 30 సీట్లను, 269 స్థానాలో నిలబడిన జనతాపార్టీ 27.27% ఓట్లతో 60 స్థానాలను సాధించాయి. సి.పి.ఐ 30 చోట్ల బరిలో నిలిచి 2.44% ఓట్లతో 8 స్థానాలు దక్కించుకొన్నాయి. 1972 నాటికన్న ఉభయకమ్యూనిస్టులకు లభించిన ఓట్ల శాతం మరింత తగ్గటం గమనార్హం. 635 మంది ఇండిపెండెంట్లలో 12 మంది నెగ్గటం ఈసారి ప్రత్యేకత. వారిలో 593 మంది డిపాజిట్లు గల్లంతు కావడం మరో ప్రత్యేకత.

కేంద్రంలో అధికారంలో ఉన్న జనతాపార్టీ రాష్ట్రంలో ఎలాగైనా అధికారం పగ్గాలను చేపట్టాలనే ఆకాంక్షతో ఫిరాయింపు దారులకు తలుపులు తెరిచి ఘోరంగా దెబ్బతిన్నది. జనతాపార్టీ 269 సీట్లకు పోటీచేస్తే వారిలో 189 మంది మాజీ కాంగ్రెస్ వాదులే కావటం విశేషం. వీరిలో 36 మందికి డిపాజిట్లు కూడా రాలేదు. జనతాపార్టీలో కాంగ్రెస్ వాదులు అధికంగా చొరబడటంతో తొలినుంచి ఉన్న కార్యకర్తలు నిరాశకు లోనయ్యారు. పార్టీ తిరుగుబాట్ల తలనొప్పి కూడా తప్పలేదు. 1978 ఎన్నికల నాటికి కొత్తగా ఎర్పడ్డ జనతాలో 62 మంది శాసనసభ్యులు చేరారు. వీరిలో అత్యధికులు కాంగ్రెస్‌వారే నన్న విషయం చెప్పనవసరం లేదు. తిరిగి 1978 ఎన్నికలలో గెలిచిన 60 మంది జనతా సభ్యుల్లో పెచ్చుమంది కాంగ్రెస్‌లో చేరిపోయారు 1980 లో జనతా ప్రభుత్వం కూలిపోయి, జనతాపార్టీ చీలికలు పేలికలు కావడంతో జనతా, లోక్‌దళ్, భారతీయ జనతాపార్టీల తరపున శాసన సభ్యులు చాలా మంది కొద్దిమంది మాత్రమే 1983 శాసనసభ ఎన్నికల వరకు ఈ పార్టీలకు ప్రాతినిధ్యం వహించారు. ఇక కాంగ్రెస్ (ఆర్) తరపున పోటీచేసి గెలిచిన 30 మంది సభ్యులు అనతికాలంలోనే కాంగ్రెస్ (ఐ)లో చేరారు. దీనివల్ల కాంగ్రెస్ (ఐ) బలపడినట్లు కనిపించినా అతి ఉత్తి వాపేనని త్వరలో తేలిపోయింది. ఈ సారి కాంగ్రెస్ (ఐ) ముఠా తగాదాలతో పండిపోయింది. చెన్నారెడ్డి తర్వాత టంగుటూరి అంజయ్య, భవనం వెంకట్రామ్, విజయభాస్కర్‌రెడ్డి వరుసగా ముఖ్యమంత్రులు కావటం, పడిపోవటం జరిగింది. ఈ అస్థిరత్వం రాష్ట్రం ఆర్థిక సమస్యలతో అట్టుడికి పోవటం, సి.పి.ఐ, సి.పి.ఎం, జనతా లోక్‌దళ్ వంటి పార్టీలు జన సమీకరణం కోసం చేసిన కృషి 1978 నుంచి 1983 వరకు సాగిన ఈ పరిణామాలే ఆ తర్వాత పెనుమార్పులకు నేపథ్యమయ్యాయి. ఇదికాక ఇంకొక ముఖ్యమైన ప్రశ్న ప్రజలు కోరుతున్నది, ముఖ్యమంత్రుల మార్పు లేక ప్రత్యామ్నాయ రాజకీయ శక్తమా? 1983 లో జరిగిన ఎన్నికల ఫలితాలు ఈ ప్రశ్నకు సమాధానంగా ఉంది.

BRAOU

1956 నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చెలాయిస్తూ వచ్చి, 1983 నాటికి అధికారాన్ని కోల్పోవటంతో రాష్ట్ర రాజకీయాల్లో అనేక నూతన పరిణామాలు సంభవించాయి. ముందుగా 1978లో రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన తరువాత ఇందిరాకాంగ్రెస్ ఐదు సంవత్సరాల కాలంలోనే అధికారాన్ని ఎందుకు కోల్పోయిందో పరిశీలిద్దాం. 1977 మార్చిలో జరిగిన ఆరవ లోక్‌సభ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ ఓడిపోవటంతో కేంద్రంలో ప్రధమంగా జనతాపార్టీ ఆధ్వర్యాన మొదటి నాన్-కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. 1977 ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయానికి శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె కుమారుడు శ్రీ సంజయ్‌గాంధీ బాధ్యులని 1977 ఏప్రిల్ 12-15ల మధ్య ఎన్నికల ఫలితాలపై ఏర్పాటైన కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో అనేక మంది కాంగ్రెస్ నాయకులు మాట్లాడటంతో కాంగ్రెస్ పార్టీలో అభిప్రాయ భేదాలు పొడచూపాయి. ఈ అభిప్రాయ భేదాలు మరింత అధికమై 1978 జనవరి నాటికి కాంగ్రెస్ రెండవ పర్యాయం రెండు వర్గాలుగా చీలింది. ఒక వర్గానికి శ్రీమతి ఇందిరాగాంధీ ఆధ్వర్యం వహించి అఖిల భారత కాంగ్రెస్ (ఐ) కి రూపుదిద్దగా, మరొక వర్గానికి కాసు బ్రహ్మానందరెడ్డి నాయకత్వం నహించారు.

ఈ విధంగా అఖిల భారత స్థాయిలో 1969 తరువాత రెండోసారి చీలిన కాంగ్రెస్ పార్టీలో శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వంలోని ఇందిరా కాంగ్రెస్‌పార్టీ బలీయమైన రాజకీయశక్తిగా రూపు దిద్దుకోవటమేగాక, 1978 ఫిబ్రవరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో ఘనవిజయం సాధించి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ (ఆర్) ఏర్పడింది.

1978 ఫిబ్రవరి 25న జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలు అనేక విధాలుగా విలక్షణమైనవని. ఎందుకంటే ఎన్నికలకు ముందు కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఆవిర్భవించిన ఇందిరాకాంగ్రెస్‌పార్టీ అప్పటివరకూ రాష్ట్రంలో అధికారాన్ని చెలాయిస్తున్న కాంగ్రెస్ (ఆర్)పైన, ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న జనతాపార్టీపైనా ఘనవిజయాన్ని సాధించి రాజకీయ పరిశీలకుల అంచనాలను తారుమారు చేసింది. 1977లో కేంద్రంలో ప్రప్రథమ కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన జనతాపార్టీలో 1979 నాటికి చీలికలు రావటం వల్లనూ, కాంగ్రెస్ (ఆర్) తన ఉనికిని కోల్పోవటం వల్లనూ ఆపార్టీల అభ్యర్థులుగా ఎన్నికైన అనేక మంది శాసనసభ్యులు క్రమక్రమంగా ఇందిరా కాంగ్రెస్‌లో చేరటంతో రాష్ట్రంలో జనతాపార్టీ నామమాత్రమైంది.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రాధికారాన్ని చేపట్టిన డాక్టర్ చెన్నారెడ్డికి స్వంత పార్టీలోనే అసమ్మతి ఎదురు కావటంతోనే కాంగ్రెస్ (ఐ) అధిష్టాన వర్గం రాష్ట్ర నాయకత్వాన్ని మార్చే ప్రయత్నాలను ప్రారంభించింది. డాక్టర్ చెన్నారెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని ఇందిరాకాంగ్రెస్ అధిష్టానవర్గం నాయకత్వం నిశ్చయించేనాటికి రాష్ట్ర శాసనసభలో ఆ పార్టీ బలం 255 కి పెరిగింది. 1980 అక్టోబర్ 10న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన డాక్టర్ చెన్నారెడ్డి వారసునిగా ఆనాటి కేంద్ర మంత్రివర్గంలో కార్మికశాఖ సహాయమంత్రిగా ఉన్న టంగుటూరి అంజయ్యను ఎంపిక చేసింది. అప్పటికి 11 ఏళ్ళ నుంచి వాయిదా పడుతూ వచ్చిన పంచాయితీరాజ్ సంస్థలకు అంజయ్య తన హయాంలో ఎన్నికలు జరిపించి ప్రశంసలు అందుకున్నా, దేశంలోనే అతిపెద్దదైన (61 మంది మంత్రులు) "ఎయిర్‌బస్" మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయటంతో రాష్ట్ర వ్యాప్తంగా విమర్శలు చెలరేగటంవల్ల తిరిగి పార్టీలో అసమ్మతి కార్యక్రమాలు తీవ్ర తరమయి అంజయ్యను కూడా అధిష్టానవర్గం మార్చ తప్పలేదు.

BRAOU

1982 ఫిబ్రవరి 20 న రాజీనామా చేసిన అంజయ్య స్థానంలో అప్పట్లో శాసనసభ మండలిలో సభ్యుడిగా ఉన్న భవనం వెంకట్రామ్‌కు రాష్ట్ర నాయకత్వం లభించింది. భవనం వెంకట్రామ్ నాయకత్వాన్ని ఇందిరా కాంగ్రెస్‌లో అనేక మంది మనస్ఫూర్తిగా అంగీకరించలేదనటానికి, ఆయన హయాంలో రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో శ్రీమతి ఇందిరాగాంధీ స్వయంగా ఎంపిక చేసిన మాజీ హోంమంత్రి ఎం. ఎం. హషీమ్‌పై జనతాపార్టీ అభ్యర్థి బాబుల్ రెడ్డి గెలుపొందటమే నిదర్శనం. దీనికి తోడు 1982 మార్చిలో ఎన్. టి. రామారావు "తెలుగుదేశం" అనే ప్రాంతీయపార్టీని ప్రారంభించటంతో ఆయనకు సమఉజ్జీకాగల నాయకుడు ఇందిరాకాంగ్రెస్‌కు ఎంతైనా అవసరమని కాంగ్రెస్ (ఐ) హైకమాండ్ భావించి, శ్రీభవనం వెంకట్రాం స్థానంలో ఏడవ లోక్‌సభలో సభ్యునిగా ఉన్న ఇందిరాకాంగ్రెస్ నాయకుడు రాష్ట్రమాజీ ఆర్థిక మంత్రి అయిన శ్రీ కోట్ల విజయభాస్కర్‌రెడ్డిని ఎంపిక చేసింది. 1978 ఎన్నికల తరువాత ఇందిరాకాంగ్రెస్ నియమించిన నాలుగవ ముఖ్యమంత్రి ఆయన. 1982 సెప్టెంబర్ 20న రాష్ట్ర ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలను చేపట్టిన శ్రీ కోట్ల విజయభాస్కర్‌రెడ్డి తన పరిపాలనా సామర్థ్యం నిరూపించుకోవటానికి సమయం చాలలేదు. 1983 జనవరి 5న ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయభేరి మ్రోగించటంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ఆధిపత్యానికి తెరపడింది.

9.6.8. 1983 ఎన్నికలు

1978 లో రాష్ట్రంలో అధికారాన్ని చేపట్టిన అధికార కాంగ్రెస్ అయిదు సంవత్సరాల శాసనసభ పదవీ కాలంలో నలుగురు ముఖ్యమంత్రులను, నలుగురు పి.సి.సి. (ఐ) అధ్యక్షులను వేకముక్కల్లా మార్చటం, పార్టీలో అవినీతి పెచ్చరిల్లటం, అసమ్మతి వర్గాలు చీటికి మాటికి న్యూఢిల్లీకి ప్రయాణాలు చేయటం వల్ల, రాష్ట్రంలో నాయకత్వంపై విధేయం లోపించటం వల్ల, ప్రతి చిన్న విషయానికి ఢిల్లీ దర్బారుపై ఆధారపడటం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఇందిరా కాంగ్రెస్‌పై ఏవగింపు కలిగింది. ఇదే 1983 ఎన్నికలలో ఇందిరాకాంగ్రెస్ ఘోర పరాజయానికి కారణమైంది. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవటంలో ఒక భాగంగా "తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని" పరిరక్షించాలని అవినీతి పాలనను అంత మొందించాలని తెలుగుదేశం పార్టీ, దాని నాయకుడు ఎన్. టి. రామారావు ఇచ్చిన పిలుపునకు ప్రజలు బ్రహ్మాండంగా ప్రతిస్పందించారు.

1982 మార్చి 29న సినిమా నటుడు ఎన్. టి. రామారావు నాయకత్వంలో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ తన మొట్టమొదటి మహానాడును - పార్టీ సభ్యులకు, ప్రజలను ఉద్దేశించిన సమావేశాలను హైదరాబాద్ నిజాం కళాశాల ఆవరణలో 1982 ఎప్రిల్ 11న జరిపింది. తరువాత విజయవాడ, తిరుపతి నగరాలలో మహానాడు నిర్వహించి 1982 చివరికి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని బలీయమైన రాజకీయ శక్తిగా రూపొందించింది.

1983 జనవరి రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ఫలితాలు ఒక విధంగా విలక్షణమైనవి. 1978లో ఇందిరా కాంగ్రెస్ ఆవిర్భవించిన తొలిరోజులలో దాక్షిణాత్యులైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్ర ప్రజలు ఆ పార్టీని ఆదరించి అధికారాన్ని అప్పగించారు. 1983 ఎన్నికల్లో శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీరాజీవ్ గాంధీలు ఎంత తీవ్రంగా ఎన్నికల ప్రచారం కొనసాగించినా ఈ రెండు రాష్ట్రాలలో పరాజయం పాలుకాక తప్పలేదు. తెలుగుదేశం పార్టీ బలాన్ని తక్కువగా అంచనావేసిన ఇందిరా కాంగ్రెస్ వారు ఇతర ముఖ్యులు ప్రముఖులు దాదాపు 30 మంది ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల చేతిలో ఓడిపోయారు.

EFLU

ఆంధ్రప్రదేశ్‌లో 1983 ఎన్నికలలో చెప్పుకోదగ్గ విశేషమేమంటే ఇందిరాకాంగ్రెస్‌ను గద్దె దించటానికి తెలుగుదేశం, సంజయ్ విచార్ మంచ్‌లు ఒక పక్షంలోనూ, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, లోక్‌దళ్, జనతా, రిపబ్లికన్ పార్టీలు ఒక కూటమిగాను, భారతీయ జనతాపార్టీ విడిగాను ఎన్నికల్లో పోటీ చేశాయి. 294 స్థానాలకు పోటీ చేసిన ఇందిరా కాంగ్రెస్ 60 స్థానాలను మాత్రమే గెల్చుకొని ప్రప్రథమంగా ప్రధాన ప్రతిపక్ష స్థానానికి దిగజారింది. 289 స్థానాలకు పోటీచేసిన తెలుగుదేశం 197 స్థానాలను గెల్చుకొని ఆంధ్రప్రదేశ్‌లో ప్రప్రథమంగా కాంగ్రేసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. తెలుగు దేశం మద్దతులో స్థానాలకు పోటీచేసిన రాష్ట్రీయ సంజయ్ విచారమంచ్ నాలుగు స్థానాలను గెల్చుకుంది. 81 స్థానాలకు పోటీచేసిన భారతీయ జనతాపార్టీ కేవలం మూడు స్థానాలను మాత్రమే గెల్చుకుంది. దాదాపు 175 స్థానాలకు పోటీచేసిన ఐదు పార్టీల కూటమి పదిస్థానాలను మాత్రమే గెల్చుకుంది. వీటిలో సి.పి.ఐ. కి నాలుగు సి.పి.ఐ. ఎమ్ కి ఐదు, జనతాపార్టీకి ఒక స్థానం లభించగా, లోక్‌దళ్ రిపబ్లికన్ పార్టీలకు ఒక్క స్థానం కూడా లభించలేదు. 1964 లో భారతీయ కమ్యూనిస్టు పార్టీలో చీలికలు ఏర్పడినప్పటినుంచి విడివిడిగా ఎన్నికల్లో పోటీ చేస్తూ ఉండిన ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఈ 1963 ఎన్నికలలో కలిసి పోటీ చేసినా ఫలితం నామ మాత్రమే.

9.6.9. 1985 రాష్ట్ర ఎన్నికలు

1984 ఆగస్టు, సెప్టెంబర్ రాజకీయ సంక్షోభంలో అధికారం కోల్పోయిన యన్. టి. రామారావు సెప్టెంబర్ 16న తిరిగి ముఖ్యమంత్రి పదవిని స్వీకరించటంతో రాష్ట్రంలో నెలరోజుల పాటు జరిగిన పిరాయింపు రాజకీయాలను పక్షాళనం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు మధ్యంతర ఎన్నికలు జరిపించాలని నిశ్చయించారు. అప్పుడే తమిళనాడు రాష్ట్ర శాసనసభకు నవంబర్ 16, 1984 న మధ్యంతర ఎన్నికలు జరిపించాలని తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని అప్పటి గవర్నర్ శంకర్ దయాళ్ శర్మ ఆమోదించటంతో 23 మాసాల కాలం పనిచేసిన ఏడవశాసనసభను 1984 నవంబర్ 22న రద్దు చేశారు. 1985 మార్చి 5న శాసనసభ ఎన్నికల తేదీగా కమీషన్ నిర్ణయించింది.

1984 సంక్షోభం సమయంలో తన వెన్నంటి ఉండి తాను తిరిగి ముఖ్యమంత్రి పదవిని సంపాదించటంలో సంపూర్ణ మద్దతు ఇచ్చిన కాంగ్రేసేతర పక్షాలతో శ్రీ రామారావు 1985 ఎన్నికలలో పొత్తు పెట్టుబాటు చేసుకొని విజ్ఞత ప్రదర్శించారు. తెలుగుదేశం పార్టీకి 202 స్థానాలు రాగా దానితో ఎన్నికల పొత్తు కుదుర్చుకొని 45 స్థానాలకు పోటీచేసిన కాంగ్రేసేతర పక్షాలు 34 స్థానాలను చేజిక్కించుకున్నాయి.

వీటిలో సి.పి.ఐ. 11 స్థానాలను, సి.పి. ఎమ్ 11, బి.జె.పి 8, జనతా రెండు స్థానాలను గెల్చుకోగా తెలుగుదేశం మద్దతు ఇచ్చిన స్వతంత్ర అభ్యర్థులు 2 స్థానాలను గెల్చుకున్నారు. అధికార తెలుగుదేశం పార్టీని ఏర్పరచి 222 స్థానాలకు పోటీచేసిన నాదెండ్ల భాస్కర్‌రావు పార్టీ అన్ని స్థానాల్లోనూ ఓడిపోయింది. అంతేగాక హైద్రాబాద్ నగరంలోని మలక్‌పేట నియోజక వర్గం నుంచి పోటీచేసిన శ్రీనాదెండ్ల భాస్కర్‌రావు కూడా 18 వేల పై చిలుకు ఓట్ల వ్యత్యాసంతో బి.జె.పి. అభ్యర్థి చేతిలో పరాజయం పాలు కావడంతో ఆ పార్టీ రాష్ట్రంలో నామరూపాలు లేకుండా పోయింది.

1985 శాసనసభ మధ్యంతర ఎన్నికల్లో చెప్పుకోదగ్గ విశేషమేమిటంటే రద్దయిన శాసనసభలో 60 స్థానాలకు కలిగిన కాంగ్రెస్ (ఐ) ఈ ఎన్నికల్లో కేవలం 49 స్థానాలను మాత్రమే గెల్చుకోవటం

BRAOU

మరొక విశేషమేమిటంటే ఇందిరా కాంగ్రెస్ 1983 ఎన్నికల్లో తెలంగాణా ప్రాంతంలో 43 స్థానాలన్ గెల్చుకోగా 1985 ఎన్నికల్లో ఈ ప్రాంతంలో కేవలం 14 స్థానాలను మాత్రమే దక్కించుకొని మాజీ ముఖ్యమంత్రి అయిన టి. అంజయ్య, శ్రీ జలగం వెంగళరావులు గతంలో ప్రాతినిధ్యం వహించిన రామాయంపేట, సత్తుపల్లి అసెంబ్లీ స్థానాలను సైతం కోల్పోవటం.

తెలుగుదేశం పార్టీనుంచి బహిష్కరించబడటంలో రాయలసీమ విమోచన సమితి పేరుతో పార్టీని ఏర్పరచిన డాక్టర్ యం. వి. రమణారెడ్డి రాయలసీమకు జరుగుతున్న అన్యాయాలను పరిష్కరించడమే ధ్యేయమని ప్రకటించి సమితి తరుపున శాసనసభకు నిలబెట్టిన 22 మంది పరాజయం పాలు కావటంతో "ప్రాంతీయతావాదం" ఈ ఎన్నికలలో పనిచేయలేదని రూఢి అయింది.

ఆగస్టు సంక్షోభంలో శ్రీ రామారావుకు అన్ని విధాల మద్దతు ఇచ్చిన కాంగ్రేతర మిత్రపక్షాలు, 1985 ఎన్నికల తరువాత భూ సంస్కరణలు, కార్మిక వేతనాలు, పరిపాలన పరమాన నిర్ణయాలు, ఉద్యోగ సంఘాల సమస్యలపై తెలుగుదేశం ప్రభుత్వం అనుసరించిన లోపభూయిష్టమైన పద్ధతులతో ఏకీభవించలేక క్రమ క్రమంగా అధికార తెలుగుదేశం పార్టీతో సన్నిహిత సంబంధాలను వదులుకొని 1987 మార్చిలో జరిగిన మండల, జిల్లా ప్రజాపరిషత్తు, పురపాలక సంఘాల ఎన్నికలలో విడివిడిగా పోటీ చేయటమే కాక తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన ఆర్డినెన్సుల ప్రవాసనాల పట్ల ప్రజా ప్రతిరేక విదానాల పట్ల విమర్శనలను గుప్పించాయి. అయితే సి.పి.ఎం మాత్రమే తెలుగుదేశం పార్టీతో సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తూ వచ్చింది.

9.6.10. 1989 ఎన్నికలు

1989 లో తిరిగి రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. 294 నియోజక వర్గాలలో మొత్తం ఓటర్ల సంఖ్య 4, 25,42,450. వారిలో 70.25 శాతం ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం పోలయిన ఓట్లలో (298.25 లక్షలు) 135.09 లక్షలు (45.33 శాతం) కాంగ్రెస్ (ఐ)కి రాగా తెలుగుదేశం, దాని మిత్ర పక్షాలు (సి.పి.ఐ, సి.పి.ఎం, జనతాదళ్) 125.61 లక్షలు (42.25 శాతం) ఓట్లు సంపాదించాయి. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ (ఐ) 182 స్థానాలను గెల్చుకుంది. తెలుగుదేశం బలం 202 (1983) నుంచి 74 కు తగ్గిపోయింది. మిత్ర పక్షాలు అన్నింటిలో కలిపి తెలుగుదేశం మొత్తం 94 స్థానాలు గెల్చుకోగలిగింది.

లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ (ఐ) గణనీయమైన విజయాన్ని సాధించింది. కాంగ్రెస్ (ఐ) 33 స్థానాల్లో గెలుపొందగా తెలుగుదేశం అంతకుముందు గెలిచిన స్థానాల్లో 28 పోగొట్టుకుంది. తెలుగుదేశం మిత్ర పక్షాలు సహితం పరాజయం చవిచూశారు. 1984 లో పోలిస్తే (42.02 శాతం) మొత్తం పోలయిన ఓట్లలలో కాంగ్రెస్ (ఐ) ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో 50.95 శాతం సంపాదించి గతం కంటే లాభం పొందింది. తెలుగుదేశానికి 2, మజ్లీస్‌కు ఒకటి పోగా మిగిలిన 39 లోక్‌సభ స్థానాలు కాంగ్రెస్ (ఐ) కైవసం అయినాయి. తెలుగుదేశం మిత్ర పక్షాలైన భారతీయ జనతాపార్టీ, సి.పి.ఐ., సి.పి.ఎం, జనతాదళ్ ఒక్కొక్క స్థానాన్ని కూడా పొందలేకపోయాయి.

1983 నుంచి 1989 వరకు అధికారంలో ఉండి రాష్ట్రంలో కేంద్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన తెలుగుదేశం 1989 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూచింది. 7 సంవత్సరాల అనంతరం తిరిగి కాంగ్రెస్ పీఠమెక్కింది. తెలుగుదేశం ఓటమికి ఈ క్రింది అంశాలు ప్రధాన కారణాలు అయ్యాయి.

BRAOU

1. యన్. టి. రామారావు అనుసరించిన ప్రజావ్యతిరేక విధానాలు (ప్రభుత్వ ఉద్యోగులు పట్ల ప్రదర్శించిన ఉదాసీనత విద్యార్థులు, యువతలో ఏర్పడిన అసంతృప్తి ప్రభుత్వోద్యోగాల నియామకంలో గరిష్ఠ వయస్సు 34 నుంచి 29 తగ్గింపు. (ఆందోళన అనంతరం పెంచారనుకోండి) మొదలైనవి తెలుగుదేశంను ప్రజల నుంచి దూరం చేశాయి.

2. 31 మంది మంత్రులను మూకుమ్మడిగా మంత్రిమండలి నుంచి తొలగించడం. వారిస్థానంలో 21 మందిని కొత్తవారిని నియమించటం, పార్టీలో అసంతృప్తిని రేకెత్తించాయి.

3. అధికార కేంద్రీకరణ పార్టీపై ప్రభుత్వంపై ముఖ్యమంత్రి అల్లుళ్ల పెత్తనం సాధారణజనంలో ఇది కుటుంబ ప్రభుత్వం అనే అపప్రధ సృష్టించాయి.

4. నానాటికీ పెరుగుతూ తీవ్రస్థాయి చేరుకున్న నక్సలైట్ ఉద్యమం కూడా పరోక్షంగా తెలుగుదేశం అపజయానికి దోహదం చేసింది.

5. నిరుద్యోగ యువతను అధికార పక్షం నుంచి దూరం చేసింది.

6. ఓటు హక్కు వయస్సు 21 నుంచి 18 కి తగ్గించటం కొత్తతరం వారు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనట్ కొంత తెలుగుదేం అదృష్టాన్ని ప్రభావితం చేసింది.

ఏది ఏమైనప్పటికీ ఒకటి మాత్రం స్పష్టం. అదేమిటంటే 1983 కాంగ్రెస్ అపజయానికి 1989 లో తెలుగుదేశం అపజయానికి ప్రధానంగా తోడ్పడ్డది వ్యతిరేక ఓటు (Nagative Vote). పాలక పక్షం పట్ల అసంతృప్తి చెందిన ప్రజలు ఏమాత్రం సందేహించకుండా ప్రత్యామ్నాయాన్ని ఎంపిక చేసుకుంటారని ప్రజల మద్దతు గుడ్డిగా అధికార పక్షానికి ఎల్లప్పుడు లభించదని ఆంధ్రప్రదేశ్ ప్రజలు 1983 లోనూ, 1989 లోనూ రుజువుచేశారు. పాలక వర్గం పట్ల ఏర్పడిన వ్యతిరేకత వారిచేత ప్రతిపక్షాలకు ఓటు వేయిస్తుంది. అందువల్ల వ్యతిరేక ఓటు ప్రభావంతోనే కాంగ్రెస్ (ఐ) తిరిగి రాష్ట్రంలో అధికార పక్షంర అయింది.

BRAOU

ఆంధ్రప్రదేశ్ అవతరించి నప్పటి నుండి ఒక్క 1983-89 సంవత్సరాలు మినహాయిస్తే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పక్షంగా కొనసాగుతూ వచ్చింది. ప్రారంభంలో సి.పి.ఐ. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా కొంతమేరకు ప్రజల్లో ఆశలను కల్పించింది. 1955లో ఆంధ్రరాష్ట్ర శాసనసభకు జరిగిన మధ్యంతర ఎన్నికల్లో సి.పి.ఐ. ఒంటరిగా కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా పోటీచేసి సి.పి.ఐ. రాష్ట్ర రాజకీయ రంగంలో అప్రధానపాత్రను నిర్వహిస్తూ వచ్చింది. సి.పి.ఐ. లో ఏర్పడిన చీలిక (1964) అటు తర్వాత సి.పి.ఎం. లో ఏర్పడిన చీలిక (1969) నక్సల్ వర్గాలలో ఏర్పడిన చీలికలు రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలహీన పరిచాయి.

కాంగ్రేసేతర రాజకీయ పార్టీలన్నీ స్వతంత్ర సోషలిస్ట్, జనసంఘ్ మొదలైనవి ప్రతిపక్ష పార్టీలుగా కాకుండా ప్రతి పక్ష ముఠాలుగా మాత్రమే వ్యవహరించాయి. నిజానికి కాంగ్రెస్‌కు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రేసే అన్న వ్యాఖ్యానం చాలా వరకు వాస్తవరూపం ధరించింది. కాంగ్రెస్‌లోని ముఠాలు ప్రతిపక్షాల పాత్రను నిర్వహిస్తూ వచ్చాయి. ముఠా తత్వం ఆ పార్టీని బలహీన పరచక పోగా కొత్త వారిరాక, పాతవారి పోక ఆపార్టీని నిత్యచైతన్యం చేశాయి. ముఖ్యంగా ముఠాలు ఎన్నికల సమయంలో ఎక్కువ ఉత్సాహంతో పనిచేసేవి. అసమ్మతి వర్గాలకు తగినంత ప్రాతినిధ్యం టికెట్ల రూపంలో లభ్యం కానప్పుడు వారు ఇతర రాజకీయ పక్షాల పేరిట ఎన్నికల్లో పోటీచేసి గెలిచిన అనంతరం తిరిగి మాతృ సంస్థలో చేరేవారు. 1962- 67 ఎన్నికలు ఈ అంశాన్ని స్పష్టం చేశాయి.

1967-78 మధ్య కాల కాంగ్రెస్‌కు సంకట పరిస్థితులను సృష్టించింది. తరచూ ముఖ్యమంత్రుల మార్పు, ముఠాతగాదాలు పరిపాలనకై అదుపు లేకపోవటం మొదలైనవి. కాంగ్రెస్‌పట్ల ప్రజల నిరాదరణకు కారణమయ్యాయి. అయితే ఇంతవరకూ సదరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే స్థితిలో ఏకాంగ్రేసేతరపార్టీ లేనందున కాంగ్రెస్‌కు పెద్దగా పోటీ సమస్యలు ఏర్పడలేదు. కాని 1982 లో ప్రముఖ చలన చిత్ర నటుడు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి, రాష్ట్ర మంతటా పర్యటించి 1983 ఎన్నికల్లో 270 స్థానాల వరకూ పోటీ చేయటంతో కాంగ్రెస్ తీవ్ర పోటీని ఎదుర్కోవలసి వచ్చింది. ఒక రాజకీయ పక్షం ఒక నాయకుని ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా ఎన్నికల బరిలో దిగడం అదే మొదటి పర్యాయం. రోజుకు లక్ష రూపాయల ఆదాయం వదులుకొని తెలుగు వారికి ఒకింత సేవ చేయాలన్న సంకల్పంతో తాను రాజకీయ రంగం ప్రవేశం చేశానని యన్. టి. ఆర్ ప్రజలకు చెప్పడం వల్ల అప్పుడు ఏర్పడిన ప్రత్యామ్నాయ అవకాశాన్ని ఓటర్లు వినియోగించుకొని తెలుగుదేశానికి పట్టం కట్టారు. దానితో ఒకనాడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ప్రసిద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది.

1983-84 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రధాన ప్రతి పక్షంగా రూపొందింది. 1983 నుంచి 1989 వరకూ రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ క్రియాశీల పాత్రను నిర్వహించింది. 'తెలుగుదేశం' ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు పరిపాలన తీరు తెన్నులు అనతి కాలంలో ప్రజలను తెలుగు దేశానికి దూరం చేశాయి. ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసు తగ్గింపు, నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రవేశానికి గరిష్ఠవయస్సు తగ్గింపు, మొదలైనవి ప్రజలను పునరాలోచనలో పెట్టాయి. అందువల్ల 1989 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో ప్రజల వ్యతిరేక ఓటు Nagative Vote) చాలా వరకు దోహదం చేసింది. కాంగ్రెస్ పట్ల ఏర్పడిన వ్యతిరేకతలో ఏ పార్టీనైతే అధికారంలోకి తీసుకువచ్చారో ఆ ప్రజలే తిరిగి తెలుగుదేశం పట్ల ఏర్పడిన వ్యతిరేకతతో కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారు. అందువల్ల ఏ రాజకీయ పక్షాలు ప్రజల మద్దతు తనకే ఎప్పుడూ తమకే ఉంటుందని నిశ్చిత ధోరణిలో వ్యవహరించజాలవు. చైతన్య వంతులైన ఓటర్లు నిరంతరం ప్రభుత్వ వ్యవహార సరళిని గమనిస్తూ ఉంటారు. ప్రజల చైతన్యమే రాజకీయాల్లో స్పష్టంగా కనిపిస్తుంది.

9.7 పార్టీ ఫిరాయింపులు - రాజకీయపార్టీలు

ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం మనుగడ రాజకీయ పక్షాల ప్రతిష్ఠత, కార్య నిర్వహణ దక్షతలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా పార్లమెంటరీ ప్రభుత్వం మనుగడ స్థిరమైన పార్టీ, అధికారపార్టీకి ప్రజల మద్దతుపై ఆధారపడి ఉంటుంది.

భారతదేశంలో రాజకీయంగా పార్టీ ఫిరాయింపులకు రాజకీయ చీలికకు స్పష్టమైన రేఖ ఒకటి ఉంది. 1985 పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం వ్యక్తిగతంగా ఒక శాసన సభ్యుడుగాని, ఒక పార్లమెంటరీ సభ్యుడుకానీ పార్టీ మారితే ఆ సభలో ఆయన సభ్యత్వం రద్దయి పోతుంది. కాని పార్టీ సభ్యుల్లో $\frac{1}{3}$ వ వంతు మంది వారున్న పార్టీనుంచి బయటకు వస్తే అది ఆపార్టీలో వచ్చిన చీలికగా గుర్తింపు పొందుతుంది.

శ్రీమతి ఇందిరాగాంధీ హత్యానంతరం జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అఖండ విజయాన్ని సాధించిన రాజీవ్‌గాంధీ తన స్థానాన్ని పదిలం చేసుకోవటానికి తీసుకొచ్చిన చట్టం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం.

BRAOU

1966లో లాల్ బహదూర్ శాస్త్రి మరణానంతరం అధికారంలోకి వచ్చిన శ్రీమతి ఇందిరాగాంధీ 1967 లో ఎన్నికలను ఎదుర్కొవలసి వచ్చింది. ఈ ఎన్నికల్లో లోక్‌సభలో కాంగ్రెస్ చాలా కొద్ది మెజారిటీని సంపాదించింది. కాగా అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షంగా మిగిలిపోయింది. కాంగ్రెస్ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోవటం వల్ల 1967 నుంచి భారత రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపులు చోటు చేసుకున్నాయి. ధన బలంతోనూ, అధికార బలంతోనూ 'ఆయారాం గయారాం' లను ప్రోత్సహిస్తున్న కాలమది. ఉదాహరణకు హర్యానాలో ప్రభుత్వాన్ని పడగొట్టి తాను ముఖ్యమంత్రి కావటానికి స్వయంగా ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్ ఫిరాయింపులను ప్రోత్సహించటం జరిగింది. ఉత్తరప్రదేశ్‌లో అప్పటి వరకూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న చౌదరి చరణ్‌సింగ్ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టి తన నాయకత్వంలో సంయుక్త విధాయక్ దళ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి కాంగ్రెస్ పార్టీ నుంచి ఫిరాయింపులను పోత్సహించారు. పోతే, హర్యానాలో ఒక శాసనసభ్యుడు ఒక రోజులో మూడుసార్లు పార్టీ మార్చి చరిత్ర సృష్టించాడు.

1965 నుంచి 1983 వరకు శాసన సభ్యులవిగాని, పార్లమెంటరీ సభ్యులవిగాని 2,700 పార్టీ ఫిరాయింపులు జరగగా వాటిలో 1900 కాంగ్రెస్ పార్టికి, మిగిలినవి ఇతర పక్షాలకు చెందినవి. ఇదే సమయంలో అధికారంలో కొనసాగటానికిగాను 16 మంది ముఖ్యమంత్రులు పార్టీ ఫిరాయింపుకు పాల్పడగా వారిలో 10 మంది కాంగ్రెస్ పార్టికి చెందినవారు ఉన్నారు. 1973 ప్రాంతంలో పార్టీ ఫిరాయింపులోల నిరోధక చట్టం గురించి తీవ్రంగా చర్చ మొదలయింది. ఆ తరువాత జాతీయ ఆంతరంగిక పరిస్థితి విధింపుతో ఆ చర్చకు తెరపడింది. అటు తర్వాత 12 సంవత్సరాలకు గాని ఆ ప్రతిపాదన శాసన రూపం ధరించలేదు.

BRAOU

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని 1985 లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం అమలులోకి తెచ్చింది. వాస్తవానికి ప్రజా జీవితంలో విలువలను నిలబెట్టడంకన్న పాలకులు తమను తాము రక్షించుకోటానికే అమలులోకి తెచ్చిన చట్టం అది.

1. ఒక పార్టీ తరపున ఎన్నికైన ప్రజా ప్రతినిధులలో మూడింట ఒకవంతు ఆ పార్టీ నుంచి బయటకు వస్తే దాన్ని చీలిక క్రింద పరిగణించాలని ఫిరాయింపుల నిరోధక చట్టం నిర్దేశిస్తుంది. అలా కాకుండా, అంతకన్న తక్కువమంది సభ్యులు పార్టీ ఫిరాయిస్తే వారు చట్ట సభల్లో తమ సభ్యత్వాన్ని కోల్పోతారు.

2. అదే విధంగా పార్టీ విప్‌ను ఉల్లంఘించిన సమయంలో శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు, చట్ట సభ సభ్యత్వాన్ని కోల్పోయే విషయానికి సంబంధించిన వివరణ కూడా సదరు చట్టంలో ఉంది.

ఏది ఏమైనా రాజకీయ స్రవంతిలో కొంత మేరకు సుస్థిరత్వం, నిజాయితీలను ఆ చట్టం సాధించిందనిటాన్ని కాదనలేము. అయితే అదే సమయంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో లొసుగులు, దొడ్డిదార్లు కూడా బాగానే ఉన్నట్లు తరువాత బహిర్గతమైంది. వాటిని ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో సరిదిద్దుకోవలసిన అవసరం చాలా ఉంది. అలా జరగపోతే పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రయోజనం శూన్యం. దానిని అమలు పరచి అభాసుపాలు కావడం కంటే రద్దు చేయటం ఉత్తమం.

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి వాటి పార్లమెంట్ సభ్యులు వివిధ రాజకీయ పక్షాలు అత్యుత్సాహంతో ఆహ్వానం పలకటం జరిగింది. అందుకు కారణం - 1967 నుంచి ముఖ్యంగా 1977 లో జనతా హయాంలో - ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో రాజకీయాలకు సోకిన "ఆయారాం గయారాం" సంస్కృతికి విరుగుడు సాధ్యమవుతుందనే భావనే.

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం రాజకీయాల్లో సుస్థిరత్వం, నిజాయితీలను నెలకొల్పగలుగుతుం దని భావించటం జరిగింది. అయితే సదరు చట్టం ఆశించిన ఫలితాలను సాధించలేదు. గత ఏడు సంవత్సరాలుగా ఈ చట్టంలోని బలహీనతలు అనేక సందర్భాల్లో వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో పరిశీలిస్తే అన్ని రాజకీయ పక్షాలు సమైక్యంగా ఆలోచించి మరింత హేతుబద్ధమైన చట్టానికి రూపకల్పన చేయవలసిన అవసరం ఉంది.

ఈ సందర్భంలో తలెత్తే తొలిప్రశ్న చట్ట సభ సభ్యుడొకరు తాను ఎన్నికైన పార్టీనుంచి మరొక పార్టీకి ఫిరాయించటం ఆ సభ్యుడి ప్రాథమిక హక్కు అవుతుందా కాదా అనేది. ఈ సందేహంతోనే 1977 లో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకరాకుండా మొరార్జి దేశాయ్‌ని నాడు మధూ లియాయ్ అడ్డుకొన్నారు. కాగా ఒక సభ్యుడు రాజకీయ సిద్ధాంతాల కారణంగా పార్టీ ఫిరాయించాడా? అధికారం, ధనలోభాలకు లోబడి పార్టీ మార్చాడా? అనే విషయాన్ని తేల్చి చెప్పడం వాస్తవంలో చాలా కష్టం. దాని స్పష్టంగా నిర్ణయించటానికి తగిన సవరణ ప్రస్తుత పార్టీ ఫిరాయింపుల చట్టంలో చాలా అవసరం.

ఇక మూడింట ఒక వంతు సభ్యులు పార్టీ ఫిరాయిస్తే అది చట్టబద్ధమవుతుంది, అన్న వినహాయిం పుకూడా సరైనది కాదని గత, ప్రస్తుత పరిణామాలు తెల్పుతున్నాయి. ఇటీవల జరిగిన జనతాదళ్ చీలికను తీసుకుందాం. మూడింట ఒకవంతు సభ్యులు ఒకసారి పార్టీని వదలాలా? అంచల వారిగా పార్టీనుంచి వైదొలగవచ్చా? అలా విడిపోయినవారు ఒకచోట జమకూడి పార్టీని చీలినట్లు ప్రకటిస్తే సరిపోతుందా? జనతాదళ్ చీలిక ఈ అంశాన్ని వివాదాస్పదం చేసింది.

గతంలో స్పీకర్‌గా పనిచేసిన రబీరే చీలిక (Split) అనేది ఒకసారి ఏర్పడినదై ఉండాలని ఇచ్చిన రూలింగ్ ఉంది. దానిపట్ల ఇప్పుడు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కారణం మూడుసార్లుగా జనతాదళ్ నుంచి విడిపోయిన సభ్యులను ఒక వర్గంగా గుర్తించి సీట్లను కేటాయిస్తూ శివరాజ్ పాటిల్ చేసిన తాత్కాలిక నిర్ణయం అనేక వివాదాలకు దారితీసింది. వారిని మరో జనతాదళ్ వర్గంగా పరిగణించాలా లేక ఏ పార్టీకి చెందని (Unattached) సభ్యులుగా గుర్తించాలా అనేది తేల్చవలసి ఉంటుంది.

ఈ సందర్భంలో శివరాజ్ పాటిల్ అధికార పక్షం వత్తిడికి లొంగిపోయారని జనతాదళ్ వి.పి.సింగ్ వర్గం విమర్శించింది. ఫిరాయింపులు ఒకసారి జరిగితేనే పార్టీ చీలిక చట్ట బద్ధం అవుతుందన్న అభిప్రాయం ఈ విమర్శకు కారణం. అయితే ఇక్కడ రూపొందుకున్న మరో క్రొత్త విధానాన్ని కూడా మనం పరిశీలించాల్సి ఉంటుంది. చీలిన వర్గానికి మూడింట ఒకవంతు మద్దతు ఒకసారి లభించకుండా చేయటానికి ప్రతిసారి కొద్దిమంది సభ్యులను పార్టీనుంచి బహిష్కరించే పద్ధతికి వి. పి.సింగ్ వర్గం శ్రీకారం చుట్టింది. జనవరి, 1992 లో నలుగురు సభ్యులను, జులైలో మరో నలుగురు సభ్యులను జనతాదళ్ నాయకత్వం బహిష్కరించింది.

BRAOU

కాగా పార్టీనుంచి బహిష్కృతులైన సభ్యులతో క్రొత్తగా మరో పన్నెండు మంది జనతాదళ్ నుంచి బయటపడి చేతులు కలపడంతో ఆ వర్గం బలం మొత్తం జనతాదళ్‌లో $\frac{1}{3}$ వంతుకు చేరింది. అయితే చట్టపరమైన అంశంపై స్పీకర్ నిర్ణయం తుది నిర్ణయం కాదని దాన్ని న్యాయస్థానాలు పరిశీలించవచ్చని సుప్రీంకోర్టు తీర్పునిచ్చి ఉంది గనుక తమకు అన్యాయం జరుగుతుందని జనతాదళ్ వి.పి. సింగ్ భావిస్తే న్యాయస్థానంలో సవాలు చేయవచ్చు.

ఏది ఏమైనా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయడం చాలా అవసరం. పార్టీ నుంచి సభ్యుల ఫిరాయింపులను చీలికగా పరిగణించాలంటే సగం మంది లేదా $\frac{2}{3}$ వంతు సభ్యులు పార్టీ మారాలని ఫిరాయింపుల నిరోధక చట్టానికి సవరణ చేయాలి. ప్రస్తుతం ఏ పార్టీలోనైన తిరుగుబాటు తత్వం తలెత్తితే అది తీవ్రస్థాయిలో ఉంటే సగం మంది సభ్యులు పార్టీని వదలటానికి సిద్ధపడితే దానిని చీలికగా పరిగణించాలి. ఆ తరువాత సదరు ఫిరాయింపులు ఒకేసారి జరగాలని నిబంధన కూడా విధించాలి.

అయితే పార్టీ నాయకత్వం ఎవరినైనా బహిష్కరిస్తే వారికి సదరు నిబంధనను వర్తింపచేయరాదు. సభలో పార్టీ విప్‌ను ఉల్లంఘించిన సభ్యులు నిబంధనల మేరకు అనర్హులవుతారు. ఈ అంశాన్ని నిర్ణయించటానికి ఒక పార్లమెంటరీ కమిటీ స్పీకర్‌కు సలహా ఇవ్వాలి. ఎందుకంటే ఒక సభ్యుడి తర్వాత అనర్హతలను నిర్ణయించటం చాలా జటిలమైన విషయం. అందుకుగాను అన్ని రాజకీయ పక్షాల వారు కలిసి అన్ని కోణాల నుంచి పరిశీలించి నిర్ణయం తీసుకోవటం చాలా అవసరం.

పార్టీ ఫిరాయింపులు రాజకీయ వ్యవస్థను పట్టి పీడిస్తున్న విషజ్వరం వంటిది. ఈ రోగాన్ని అరికట్టటానికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించారు. కాని దొడ్డిదారులను వెతికి చట్టం పరిధినుంచి తెలివిగా తప్పించుకుంటున్నారు రాజకీయ నాయకులు. అందువల్ల ఇప్పుడు సదరు చట్టాన్ని మొత్తంగా పునఃపరిశీలించ వలసిన అవసరం ఎంతైనా ఉంది. అవసరమైతే అమలులో ఉన్న చట్టం స్థానంలో మరో చట్టాన్ని రూపొందించటానికి వెనుకాడకూడదు. మరింత కఠినమైన నిబంధనలను రూపొందించటానికి సంకల్పిస్తే తప్ప ఫిరాయింపుల వ్యతిరేక చట్టం సార్థకంకాదు.

పార్టీ ఫిరాయింపుల వ్యతిరేక చట్టం కొంతమేరకు రాజకీయ సుస్థిరత్వం నెలకొల్పిందనటంలో సందేహం లేదు. ఒక సిద్ధాంతం, ఒక కట్టుబాటు, ఒక క్రమశిక్షణ లేకుండా కేవలం పదవుల కోసమే ఒక రాజకీయ పార్టీలో చేరి పదవుల పంపిణీలో తేడా వచ్చినప్పుడు పార్టీల ఫిరాయింపు ద్వారా పదవులను పంచుకోవాలన్న దురాశ ఉన్న రాజకీయ వేత్తలకు ఈ చట్టం గొంతులో పచ్చి వెలక్కాయలా తయారైంది.

ఒక పార్టీ టికెట్టుపై ఆ పార్టీకి చెందిన ఓట్లతో ఆ పార్టీ కార్యకర్తల సహాయంతో ఎన్నికై పదవి కోసం ప్లేటు ఫిరాయించటం అన్యాయం. మొదటి పార్టీ ద్వారా లభించిన సభ్యత్వానికి రాజీనామా చేయకుండా ఇంకో పార్టీలోకి పోవటం అనుచితం. పాత పార్టీవల్ల లభించిన సభ్యత్వంతో క్రొత్త పార్టీలో చేరి పదవులను సంపాదించటం అక్రమం. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రద్దుచేస్తే రాజకీయ వ్యవస్థ కప్పల తక్కెడ అవుతుంది. ఏ కప్ప ఏ తక్కెడలో ఎప్పుడు దూకుతుందో, ఏ తక్కెడలలో ఎన్ని కప్పలు ఉన్నాయో తెలుసుకోవటానికి అవకాశం లేక మెజారిటీ పార్టీ మైనారిటీ పార్టీగా, మైనారిటీపార్టీ మెజారిటీ పార్టీగా మారటానికి "లాభసాటి బేరాలు" జోరుగా సాగటానికి అవకాశం ఉంటుంది. అందువల్ల చట్టాన్ని రూపొందించటమే కాక దానిని అక్షరాలా అమలు పరచటానికి చిత్త శుద్ధి ఉండాలి.

BRAOU

9.8 ఎన్నికల సంస్కరణల ఆవశ్యకత

ప్రజాస్వామ్య దేశాలలో ప్రజలు తమ ప్రతినిధులను ఎన్నుకోవటానికి ఎన్నికలు అవకాశం కల్పిస్తాయి. వివిధ పార్టీల విధానాలను అభ్యర్థుల మంచిని, యోగ్యతలను చూసి ప్రజలు స్వేచ్ఛగా ఓటింగ్‌లో పాల్గొని తమకు నచ్చిన పార్టీని గెలిపించటానికి ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగాల్సి ఉంటుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు అతి పవిత్రమైనవిగా పరిగణింపబడుతున్నాయి. ఎన్నికలలో ఏ మాత్రం అక్రమాలు చోటుచేసుకున్నా ప్రజాస్వామ్యం మనుగడకు ప్రమాదం ఏర్పడుతుంది. ప్రజాస్వామ్య దేశాలలో అతిపెద్దదైన మన దేశంలో విభిన్న జాతులు, సంస్కృతులు, వివిధ కులాలు, మతాలు, ప్రాంతాలు భాషలు, నిరక్షరాస్యులైన ఓటర్లు ఉండటంవల్ల ఎన్నికలు స్వేచ్ఛగా , నిష్పక్షపాతంగా జరుగుతాయని ధైర్యంగా చెప్పలేము. అయితే 1952, 1957 లో జరిగిన ఎన్నికలు కొంతమేరకు శాంతియుతంగా అక్రమాలకు తావులేకుండా జరిగాయని చెప్పవచ్చు. ఆ తర్వాత జరిగిన ఎన్నికలలో డబ్బు ప్రాబల్యం, రిగ్గింగ్, పోలింగ్ బూత్‌ల ఆక్రమణ వంటి అక్రమాలు చోటు చేసుకున్నాయి.

అలహాబాద్, ఉద్దంపూర్ పార్లమెంటరీ స్థానాల ఉప ఎన్నికలలో ఎక్కడ చూసినా అక్రమాలు జరిగాయని ఎన్నికల కమీషన్‌కు ఎన్నో ఫిర్యాదులు అందాయి. అందువల్ల కొన్ని చోట్ల రీపోలింగ్ కూడా జరిగింది. ఈ ఉప ఎన్నికలలో జరిగిన అక్రమాలు చూసిన తర్వాత సత్వరమే ఎన్నికల సంస్కరణలు చేపట్ట వలసిన ఆవశ్యకతను అన్ని రాజకీయ పార్టీలు గుర్తించాయి. ప్రస్తుతం ఎన్నికల విధానంలో తీవ్రమైన మార్పులు రానిదే, డబ్బు ప్రాబల్యం అరికట్టి సామాన్య ప్రజానీకానికి శాసనసభల లోనూ, పార్లమెంట్‌లోనూ ప్రాతినిధ్యం పొందే అవకాశం కలుగ చేయనిదే దేశంలో సర్వతోముఖమైన అభ్యుదయం సాధ్యంకాదని నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్ యన్. టి. రామారావు కూడా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

BRAOU

ఓటింగ్ వయస్సును 21 సంవత్సరాలనుండి 18 కి తగ్గించటం అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల కమీషన్‌లో నమోదు కావాలన్న నియమం ఏర్పరచడం ఈ సంస్కరణల్లో ప్రధానమైనవి. అయితే అవి ఎన్నికలలో ప్రస్తుతం జరుగుతున్న అక్రమాలను, అవినీతిని రూపుమాపుతాయని గాని, ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరగటానికి తోడ్పడతాయని గాని నమ్మకంగా చెప్పలేము.

ఎన్నికలలో డబ్బు ప్రాబల్యం, దౌర్జన్యకాండ, పోలింగ్ బూత్‌ల ఆక్రమణ, రిగ్గింగ్, అధికారుల పక్షపాత ధోరణుల వంటి అక్రమాలు ప్రజాస్వామ్య వ్యవస్థకు చీడపురుగుల వంటిది. వాటి నిర్మూలనే ఎన్నికల సంస్కరణల ప్రధాన ఉద్దేశంగా ఉండాలి. డబ్బు ప్రాబల్యం వల్ల ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగటానికి వీలుండదు. డబ్బుతో ఓట్లు కొనడం, ఓటర్ల స్వంత అవసరాలను డబ్బుతో తీర్చి ఓట్లు వేయించుకోవడం వంటి అవినీతి చర్యల వల్ల ఎన్నికలు కలుషితమై పోయాయి. ప్రస్తుతం రాజకీయ రంగం వ్యాపారమై పోయింది. డబ్బు ఉన్నవారే రాజకీయ రంగంలో కీలకపాత్ర వహిస్తున్నారు. విపరీతంగా డబ్బు ఖర్చుపెట్టి ఎన్నికలలో గెలిచిన తర్వాత ఆ డబ్బును తిరిగి బదేళ్ళలో రాబట్టుకోవడానికి ఎన్నో అవినీతికరమైన పద్ధతులకు పాల్పడుతున్నారు.

డబ్బు ప్రాబల్యాన్ని పూర్తిగా అరికట్టడానికి సాధ్యం కాకపోయినా కొంత వరకైనా తగ్గించడానికి అభ్యర్థుల వ్యయాన్ని ప్రభుత్వమే భరించడం మేలని ఎన్. టి. రామారావు కేంద్రానికి సూచించారు. ఎన్నికలలో డబ్బు ప్రాబల్యాన్ని తగ్గించడానికి ఆయన మౌలికమైన మార్పులు సూచించారు. ఎన్నికలలో

ఖర్చు తగ్గించడానికి ప్రజలు ప్రభుత్వంలో పాలు పంచుకునే అవకాశం కల్పించడానికి ప్రముఖ మేధావి ఎం. ఎన్. రాయ్ గతంలో కొన్ని సూచనలు చేశారు. అయితే అప్పట్లో కేంద్రం వాటిని తిరస్కరించింది. అభ్యర్థుల ఎన్నికలలో ఖర్చుపెట్టే వ్యయంపై ప్రభుత్వం పరిమితి విధించింది. అయితే అభ్యర్థుల ఎన్నికలలో విపరీతంగా డబ్బు వెదజల్లి ఫలితాలు ప్రకటించిన తర్వాత పరిమితికి లోబడి ఎన్నికల వ్యయం తాలుకు జమా ఖర్చులు చూపెట్టడం జరుగుతున్నది. అభ్యర్థుల బంధువులు; స్నేహితులు, అభిమానులు వారి పార్టీలు అభ్యర్థుల పక్షం పెట్టే ఖర్చు కూడా వారి ఎన్నికల జమాఖర్చులకు కలపాలని 1974 లో సుప్రీంకోర్టు ఒక తీర్పులో పేర్కొన్నది. అయితే అప్పట్లో ఆ తీర్పు అమలులోకి రాకుండా వెంటనే కేంద్రం ఒక ఆర్డినెన్స్ జారీ చేసింది. ఇప్పుడు రాజకీయ పార్టీలు ఎన్నికల కోసం తమ అభ్యర్థుల పక్షాన ఎంత డబ్బైనా ఖర్చు పెట్టడానికి సిద్ధమవుతున్నాయి. అంత డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో వారికి తప్ప ఇతరులకు తెలియదు. విరాళాల ద్వారా వస్తున్నట్లు చెపుతారు. విరాళాలు ఇచ్చేవారు భయంవల్లనో, ఏదో ఆశించో ఇస్తారుగాని ఊరికే ఇస్తారనటంలో అర్థంలేదు. అందువల్ల రాజకీయ పార్టీలు తమ ఆదాయ వ్యయాలను ఆడిట్ చేయించి ప్రచురించాలనే నియమం విధించడం ఎంతైనా అవసరం. అందుకు కేంద్రం సుముఖంగా లేదు. అందువల్ల ఎక్కువగా నష్టపోయేది కాంగ్రెస్ (ఐ) కావడమే దానికి కారణం.

ప్రస్తుత ఎన్నికల్లో రిగ్గింగ్, దౌర్జన్యాలు, గెలుపు, ఓటములమధ్య తేడా స్వల్పంగా ఉంటుంది. కనుక గెలుపునకు రిగ్గింగే శరణ్యంగా భావిస్తున్నారు. అందువల్ల కొన్నిచోట్ల పోలింగ్ సిబ్బందిని, ఏజంట్లను మంచి చేసుకొని డబ్బు ఇచ్చి, మరికొన్ని చోట్ల వారిపై దౌర్జన్యాలు జరిపి రిగ్గింగ్ చేసుకోవటం సర్వసాధారణం అయిపోయింది.

ప్రభుత్వ ఉద్యోగులను ఎన్నికల సిబ్బందిగా నియమిస్తారు. వారిలో రాజకీయాలు చోటు చేసుకోవడం వల్ల బ్రిటన్‌లో లాగా వారు నిష్పక్షపాతంగా వ్యవహరించలేక పోతున్నారు. వారి ప్రోద్బలం, సహకారాలతోనే ఎన్నికలలో రిగ్గింగ్, పోలింగ్ బూతుల ఆక్రమణ, బోగస్ ఓట్ల వంటి అక్రమాలు జరుగుతున్నాయి. ఇప్పుడు చేపట్టిన ఎన్నికల సంస్కరణల ప్రకారం పోలింగ్ బూతుల స్వాధీనాన్ని శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తారు. ఎన్నికల సభలను భగ్నం చేయటం వంటి నేరాలకు జైలు శిక్షకూడా విధిస్తారు.

అలాగే రిగ్గింగ్‌ను అరికట్టడానికి వీలుగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రవేశపెట్టబోతున్నారు. అయితే వాటివల్ల రిగ్గింగ్‌ను సంపూర్ణంగా అరికట్టడం సాధ్యంకాకపోవచ్చు. నిరక్షరాస్యులైన ఓటర్లు తమ ఓటు హక్కును సులభంగా వినియోగించుకోవటానికి ఓట్ల లెక్కింపు త్వరగా జరగటానికి మాత్రం వీలు కలుగుతుంది. బోగస్ ఓటింగ్‌ను అరికట్టకుండా పూర్తి సత్ఫలితాలు ఉండకపోవచ్చు.

అభ్యర్థుల డబ్బుతో ఓటర్ల నుంచి గుర్తింపు కార్డులను కొని వారు ఓటింగ్‌లో పాల్గొనకుండా చేయటానికి ఆస్కారం ఉంది.

ఇక ఎన్నికల సమయంలో అంగ బలం ప్రభావాన్ని పూర్తిగా నిర్మూలించకపోతే ఎన్నికలు స్వేచ్ఛగా జరగవు. ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులకు అర్హత లేకుండా చేసే నేరాల సంఖ్యను పెంచారు. వాటివల్ల ఆశించినంత ప్రయోజనం చేకూరక పోవచ్చు. రాజకీయ రంగంలో ప్రవేశిస్తున్న సంఘ విద్రోహక శక్తులను, అరాచక శక్తులను నేర ప్రవృత్తి కలవారిని అడ్డుకోవటానికి ఈ సంస్కరణలు సరిపోవు.

BRAOU

ఎన్నికల కమీషన్ స్వతంత్రంగా వ్యవహరించడంపై దేశంలో ఎన్నికలు స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరగటం ఆధారపడి ఉంటుంది. ఎన్నికల కమీషన్ విధులలో ప్రభుత్వం జోక్యం లేకుండా ఉండాలంటే ప్రధాన ఎన్నికల కమీషనర్ నియామకం పద్ధతిని మార్చవలసి ఉంటుంది. ప్రధాన ఎన్నికల కమీషనర్‌ను ప్రస్తుత పద్ధతి ప్రకారం రాష్ట్రపతి నియమిస్తారు. ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిపక్ష రాజకీయ పార్టీల నుంచి ఒక ప్రతినిధులతో కూడిన కమిటీకి ప్రధాన ఎన్నికల కమీషనర్‌ను నియమించే బాధ్యత అప్పజెప్పాలని 1975 లో తార్కుండే కమిటీ సూచించింది. అంతేగాక ఎన్నికల కమీషన్ సమర్థంగా, స్వతంత్రంగా పనిచేయటానికి వీలుగా కమీషనర్ నియమకానికి సంబంధించిన పద్ధతులు మొదలైన వాటిని నిర్దేశిస్తూ ఒక ప్రత్యేక చట్టం చేయాలని మాజీ ప్రధాన ఎన్నికల కమీషనర్ శ్రీ ఆర్.కె. త్రివేది సూచించారు. ఎన్నికల కమీషన్‌లో ఒకరికి మించి సభ్యుల ఏర్పాటుకు అవకాశం ఉన్నప్పటికీ సాధారణంగా ప్రధాన ఎన్నికల కమీషనర్ ఒకరిని మాత్రమే నియమిస్తున్నారు. ఎన్నికల కమీషన్‌ను బహుసభ్య సంఘంగా చేయాలన్న ప్రతిపాదన ఇటీవల ఊపు అందుకుంటున్నది.

ఎన్నికల సమయంలో దూరదర్శన్, రేడియో వంటి ప్రసార సాధనాలు నిష్పాక్షిక పాత్ర నిర్వహించటం ఎంతైనా అవసరం. అన్ని రాజకీయ పార్టీలకు సముచిత స్థానం కల్పించటం రాజకీయ పార్టీల ప్రసంగాలు తదితర వార్తల ప్రసారంలో నిష్పక్షపాత వైఖరిని అనుసరించటం జరగాలి. అయితే అవి కేంద్రం ఆధీనంలో ఉండటం వలన నిష్పక్షపాతంగా, నిర్భయంగా తమ పాత్రను నిర్వహించలేక పోతున్నాయి. బ్రిటీష్ బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్ మాదిరిగానే వాటిని స్వతంత్ర ప్రతిపత్తిగల కార్పొరేషన్‌లుగా మార్చాల్సి ఉంది. అయితే అందుకు కేంద్రం సుముఖంగా లేదు.

నిజానికి ఎన్నికల విధానంలో మౌలికమైన మార్పులు తేవటానికి ఎన్నో సంస్కరణలు చేపట్టవలసి ఉంది. ఒకసారి ఎన్నికల తేది ప్రకటించిన తర్వాత ఎన్నికలు ముగిసే వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపద్ధర్మ ప్రభుత్వాలుగా కొనసాగటం ఎటువంటి తాజా నిర్ణయాలుగాని, ఆర్థిక కేటాయింపులుగాని చేయకుండా ండటం జరగాలి. బ్రిటన్‌లో ఈ ఆచారం అమలులో ఉంది, మన దేశంలో ఎంతవరకూ అమలు జరుగుతుంది. అంటే అన్నీ అనుమానాలే. పోతే ఎన్నికల సమయంలో జరుగుతున్న అక్రమాలను అవినీతికర పద్ధతులను నిర్మూలించటం ఎన్నికల చేపట్టకపోయినా ఒక్కటే, సరైన సంస్కరణలు అమలు చేయలేక పోయినప్పుడు కాలక్రమేణ మన పార్లమెంటరీ వ్యవస్థకు ప్రమాదం ఏర్పడుతుంది. అందువల్ల ఆ విషయాన్ని గమనించి ప్రవర్తించటం అవసరం.

9.9. ఎన్నికల్లో అక్రమాలు

ఎన్నికల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం కొంత వ్యయం భరించక తప్పదు. ఓటర్లందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవటానికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయక తప్పదు. ఈ ఎడాది ఎన్నికలకు రు. 200 కోట్లు మేరకు ప్రభుత్వ బొక్కసం ఖాళీ అవుతుందని అంచనా. ఇండియావంటి పేదదేశం ఇంత వ్యయం భరించాలా అనే సందేహం లేకపోలేదు. సందేహం సమంజసమేగాని ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్ఠంగా కొనసాగించటం కోసం ఈ ఖర్చు అనివార్యం. నిజానికి రాజకీయ పార్టీలు ప్రచార పటాటోపం కోసం ఇతరత్రా తగలేసే డబ్బు గురించి ఆందోళన పడాలి. ఇంత డబ్బు ఎక్కడినుండి వస్తుందనేది మరింత ఆందోళనకరమైన ప్రశ్న. ఎన్నికలరంలో పోటీ చేయటానికి భారీ మొత్తాలు అవసరం అవుతున్నాయి. రాజకీయ పక్షాలు భారీ మొత్తాలు అవసరం అవుతున్నాయి. రాజకీయ పక్షాలు భారీ నిధుల సేకరణ కోసం విచక్షణా రహితంగా పలు వనరుల మీద ఆధారప

BRAOU

డుతున్నాయి. అక్రమ మార్గాలలో కూడా నిధులను సేకరిస్తున్నారు. సామాజిక రాజకీయ వ్యవస్థ అవినీతి కూపం కావటానికి ఈ విధంగా రాజకీయ పక్షాలే కారణం అవుతున్నాయి. చాలా రాజకీయ పార్టీలకు ప్రజలముందు చెప్పకోవటానికి రాజకీయ ఆర్థిక సిద్ధాంతాలు, కార్యక్రమాలు లేవు. ప్రజలకు చూపించటానికి అవి చేసే సత్కార్యాలు లేవు. అందువల్ల డబ్బువెదజల్లి ఓట్లు సంపాదించటానికి రాజకీయ పక్షాలు ప్రయత్నిస్తున్నాయి.

ప్రజలలో ఉన్న తమ పలుకుబడి, ప్రజాపునాదులతోనే రాజకీయ పక్షాలు ఈ రోజుల్లో ఎన్నికలలో గెలువలేవు. పలుకుబడి, ప్రజాపునాదులతోపాటు రాజకీయ పార్టీకి ఎన్నికలలో గెలవగలిగే "యంత్రాంగం" సైతం ఉండాలి. ఇటువంటి యంత్రాంగం రూపొందించి ఎన్నికల కోసం దాన్ని పెంచి పోషించాలంటే ఎంతో డబ్బు కావాలి. అభ్యర్థులను ఓటర్లలోకి తీసుకెళ్ళి అన్ని హంగులు సమకూర్చి గెలిపించగలిగేది ఈ యంత్రాంగమే. ఈ యంత్రాంగంలో నైపుణ్యం, సామర్థ్యం ఉండాలి. 10 సంవత్సరాల క్రిందట రాజకీయ పక్షాలు తమ ప్రచారంలో "అడ్వర్టైజ్‌మెంట్స్"ను ఉపయోగించలేదు. గత ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) పార్టీ పత్రికల అడ్వర్టైజ్ మెంట్స్ కోసం రూ. 40 కోట్లు వెచ్చించిందని తెలిసింది. అడ్వర్టైజ్ మెంట్లు మీద ఇతర రాజకీయ పక్షాలు ఖర్చుచేసే డబ్బు కాంగ్రెస్ (ఐ) స్థాయిలో ఉండకపోవచ్చు. పోస్టర్లు, బ్యానర్లు, కరపత్రాలు క్యాసెట్లు, కటౌట్లు మొదలైన వాటి కోసం కూడా రాజకీయ పక్షాలు భారీ నిధులను ఖర్చు చేస్తున్నాయి. ప్రజలు తమ విచక్షణను ఉపయోగించి ఓటు ఇవ్వకుండా చేయటానికి ఓటర్లను తమవైపే ఆకర్షించడానికి రాజకీయ పక్షాలన్నీ ప్రయత్నిస్తున్నాయి. మోటారు వాహనాలు, పెట్రోలు, "రధాలు" లౌడ్ స్పీకర్లు మొదలైన వాటికి ఖర్చు అవుతున్నది. వాలంటీర్లు, గూండాల మీద చేసే ఖర్చు గణనీయంగా ఉంటున్నది. ఓటర్లను తీసుకురావటానికైనా, ఓటర్లు రాకుండా చేయటానికైనా గూండాల మీదనే ఆధారపడుతున్నారు. రాజకీయ పక్షాలు. ఇక రిగ్గింగ్ వ్యయప్రయాసలతో కూడిన కార్యం, శాసనసభకు పోటీ చేయటానికి రు. 5 లక్షలు ఖర్చు అవుతాయని ఒక అంచనా, కాదు, లోక్‌సభకు పోటీ చేయటానికి కనీసం ఇరవైలక్షలు ఖర్చు అవుతాయని ఈ మధ్య కొందరు అంచనా వేశారు. అభ్యర్థుల ఆర్థికశక్తి మీద, వారి వనరుల మీద ఈ వ్యయం ఆధారపడి ఉంటుంది. పార్టీలకు అభ్యర్థులకు ఇంత డబ్బు వాణిజ్య, పారిశ్రామిక సంస్థల నుంచి లభిస్తుంది. లోక్‌సభకు, రాష్ట్ర శాసన సభలకు జరుగుతున్న ఎన్నికలలో రాష్ట్ర వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు మొదటినుంచి రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు ఆర్థికంగా తోడ్పడుతున్నాయి. ఎన్నికైనవారు ఈ సహాయాన్ని మర్చిపోవటం లేదు, మర్చిపోరు. వాణిజ్య, పారిశ్రామిక అధిపతులకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలను మలచడంలో వారికి అవసరమైన ఇతర పనులు చేయటంలో ఈ ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందిస్తున్నారు. పార్టీలు, అభ్యర్థులు ఏ విధంగానైనా భారీ నిధులను పోగుచేసి తెచ్చి ఎన్నికలలో ఖర్చు చేయాల్సి రావటం వల్ల ఈ దుష్ట పరిణామాలు సంభవిస్తున్నాయి. వీటి ప్రభావం రాజకీయక రంగం మీద ప్రసరిస్తుంది. దాతలు తమ విరాళాలకు తగిన ఫలితాన్ని ఆశించటం సమంజసమే. తన విరాళం భవిష్యత్తులో లాభాలను సంపాదించే పెట్టుబడి అని దాత అనుకుంటాడు. దాత తన వర్తక, వ్యక్తిగత ప్రయోజనాలను పరిరక్షించుకోవటానికి ఈ పెట్టుబడులను ఉపయోగించుకుంటాడు. రాజకీయ వాదుల, ధనవంతుల విషవలయం ఏర్పడుతుంది. ఇటీవల రిలయన్స్ వర్తక పారిశ్రామిక సామ్రాజ్యం విస్తరించిన తీరును గమనిస్తే ఇది స్పష్టం అవుతుంది.

జవహర్‌లాల్ నెహ్రూ రోజుల్లో కంపెనీలు నేరుగానే ప్రధాన రాజకీయ పక్షాలకు విరాళాలు ఇస్తుండేవి. చాటుమాటు ముడుపులు, ఉండకపోయేవి. పాలక పక్షానికి పెద్ద మొత్తం విరాళాలు ఇవ్వటం

BRAOU

ద్వారా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు రాజకీయ పక్షాలను లోబరుచుకున్నాయనే చెప్పాలి. స్వేచ్ఛా వాణిజ్య విధానాన్ని సమర్థిస్తున్న స్వతంత్ర పార్టీకి వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు పెద్ద మొత్తాలను ఇవ్వటం ఇందిరాగాంధీకి నచ్చలేదు. రాజకీయ పార్టీలకు కంపెనీల విరాళాలను ఇందిరాగాంధీ ప్రభుత్వం నిషేధించింది. చాటు మాటున పాలక పక్షం మాత్రమే భారీ నిధులను పొందే అవకాశం లభించింది. దీనితో అవినీతికి కవాటాలు తెరుచుకున్నాయి. దొడ్డిదారిన భారీ మొత్తాలను పొందటానికి అక్రమ మార్గాలు వెతికారు. నిధులను రాబట్టడంలో, పోగు చేయటంలో ఎల్. ఎన్. మిశ్రా వంటి వారు ఇందిరా గాంధీకి మార్గదర్శకులయ్యారు. ముడుపులు పుచ్చుకొని, లైసెన్సులు, పర్మిట్లు ఇచ్చే పద్ధతి మొదలైంది. కొన్ని వర్తక నైతిక సూత్రాలను పాటిస్తున్న పెద్ద సంస్థలు సైతం తమ ఆస్తిత్వం కోసం పాలకులకు ముడుపులు చెల్లించక తప్పని పరిస్థితి ఏర్పడింది. "ఇది లైసెన్సులు, పర్మిట్ల రాజ్యం" అని శ్రీ రాజగోపాలచారి తీవ్రంగా విమర్శించారు. చాటుమాటు నిధుల సేకరణలో మంత్రులు తదితరులు చాలా మంది లాభపడ్డారు. 1971 నుంచి ధనరాసులు ఎన్నికలలో విపరీత ప్రాధాన్యం పొందసాగాయి. 1972 ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ (ఒక సావనీర్‌లో ముద్రించటానికి) అడ్వర్టైజ్‌మెంట్స్ సేకరించి ఆ రూపంలో కనీసం 10 కోట్లను సేకరించింది. ఈ సావనీరు బయటకు రానేలేదు. డబ్బు మాత్రమ ఎన్నికల్లో ప్రవహించింది. పాలక పక్షానికి లభిస్తున్నదంతా నల్ల డబ్బే. ఎన్నికలలో పార్టీలు, అభ్యర్థులు ఒక పరిమితి దాటి ఖర్చు చేయరాదన్న నియమాలు ఉన్నాయి. ఈ నిబంధనలను ఎవరు ఖాతరు చేయటం లేదు. వాస్తవానికి ఎన్నికల వ్యయానికి ఈ రోజు పరిమితే లేదు. ఎన్నికల వ్యయం మీది పరిమితిని పెంచినా కంపెనీ విరాళాల మీది నిషేధాన్ని ఎత్తివేసినా ఫలితము కనిపించటం లేదు, పరిస్థితి మారటం లేదు. 1980 వ దశకం తొలి భాగంలో ప్రభుత్వం పలు ఆర్థిక ఆంక్షలను సడలించింది. రక్షణవ్యయం, ఎంతో పెచ్చింది. రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఉదార పూర్వక పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ చర్యలు పాలక పక్షం భారీ ఎత్తున నిధులు సేకరించటానికి ఉపకరించాయి. రక్షణశాఖ కాంట్రాక్టర్ల నుంచి భారతదేశానికి రక్షణ సామాగ్రిని సరఫరా చేస్తున్న విదేశీ కంపెనీల నుంచి పాలక పక్షానికి లెక్కలేనన్ని నిధులు రహస్యంగా అందాయి. దీనికి బోఫర్స్ కుంభకోణం ఒక నిదర్శనం. పాలక పక్ష నేతల ప్రయోజనాల కోసం దేశ భద్రతకు ముప్పు కలిగిస్తున్నారు.

ఎన్నికల సమయాన స్మగ్లర్లు, తదితర నేరస్థులు కూడా రాజకీయ పార్టీలకు ఆర్థికంగా తోడ్పడుతున్నారు. ప్రత్యర్థులను బెదిరించటానికి పోలింగ్ కేంద్రాలను వశం చేసుకోవటానికి నేరస్థులను ఉపయోగించే దుష్ట సంప్రదాయం 1960 దశకం చివరి భాగంలో ప్రారంభమైంది. నేరస్థులను పోలీసుల బారి నుంచి కాపాడటానికి రాజకీయ నాయకులు తమ పలుకుబడిని వినియోగించసాగారు. రాజకీయ నాయకులు తమకు తోడ్పడుతున్న కొందరు నేరస్థులకు లాభప్రదమైన కాంట్రాక్టులు ఇచ్చారు. ఎన్నికల సందర్భాన అభ్యర్థులకు ధనబలాన్ని, భుజబలాన్ని సరఫరా చేసే ఒక నూతన "వర్తక వర్గం" 1970 సంవత్సరాలలో రంగం మీదకు వచ్చింది. ఈ వర్గానికి సంజయ్ గాంధీ ప్రోత్సాహం లభించింది. ధన బలం రాజకీయ నాయకులతో సంబంధాలు ఉన్న నేరస్థులు రాజకీయ రంగంలో ప్రాబల్యం వహించసాగారు. ఈ విధంగా ఎన్నికలు మన యువతీ, యువకులను, పేద వర్గాలను అవినీతి పరులుగా చేస్తున్నారు. ఎన్నికల్లో అక్రమాలు చేయటానికి వీరు ఉపయోగపడుతున్న సందర్భాలు ఉన్నాయి. ఇవాళ ఒక పార్టీకి, ఒక అభ్యర్థికి పనిచేసినవారు రేపు మరో పార్టీకి, మరో అభ్యర్థికి తోడ్పడుతున్నారు. ఇది ఒక వర్తకంగా మారింది. రాజకీయ పరిజ్ఞానం చైతన్యంలేని యువతీ యువకులు కేవలం లాభార్జన కోసం రాజకీయవాదులకు యువతీ యువకులు కేవలం లాభార్జన కోసం రాజకీయ వాదులకు ఉపయోగపడుతున్నారు. పేదల ఓట్లను డబ్బులిచ్చి కొంటున్న సంఘటనలు

BRAOU

సహితం ఉన్నాయి. ఇవ్వాల్టి ఎన్నికల విధానంలోని లోపాల కారణంగా రాజకీయాలలో డబ్బు సంచులు ప్రాధాన్యం వహిస్తున్నాయి. తత్ఫలితంగా ప్రజా ప్రతినిధుల నాణ్యత తగ్గిపోతున్నది. డబ్బు సంచులు ప్రాబల్యం వహించినంత కాలం మన రాజకీయ వ్యవస్థలో ఉన్నత ప్రమాణాలు, నైతిక విలువలు, పాధ్యంకావు. డబ్బు సంచుల ప్రాబల్యం వల్లనే రాజకీయ వాదులు, స్మగ్లర్లు, తదితర నేరస్థుల మీద ఆధారపడుతున్నారు. చాటుమాటున పారిశ్రామిక సంస్థల నుంచి భారీ నిధులు సేకరిస్తున్న పాలక పక్షం ప్రభుత్వ విధానాలలో, దేశరక్షణ చర్యలలో రాజీపడుతున్నది. డబ్బు ప్రభావం ఇదే విధంగా కొనసాగితే ప్రజాస్వామ్య వ్యవస్థ విలువ నీశిస్తుంది. ఎన్నికలలో డబ్బు సంచుల ప్రాబల్యాన్ని తద్వారా రాజకీయం ఒక వ్యాపారంగా పరిణమించే దుస్థితిని తొలగించటం కోసం చర్యలు చేపట్టాలి. ఈ పని పాలకులు తమకు తామే చేపట్టారు. ప్రజలు, మేధావులు ఉద్యమించి ఒత్తిడి తీసుకరావటం ఒక్కటే మార్గం.

9.10 రాజకీయాల్లో నేర ప్రవృత్తి

హింస, దౌర్జన్యం, నేర ప్రవర్తన నేటి సామాజిక వ్యవస్థను పట్టి పీడిస్తున్న జాడ్యాలు. రాజకీయాల్లో కూడా అవి ప్రధాన పాత్ర వహిస్తున్నాయి. రాజకీయ రంగంలో వచ్చిన మార్పుల దృష్ట్యా సమకాలీన రాజకీయ రంగంలో వచ్చిన మార్పుల దృష్ట్యా సమకాలీన రాజకీయ జీవితంపై హింసా ప్రభావాన్ని విశ్లేషించాల్సిన అవసరం నేడు ఎంతైన ఉంది.

రాజకీయ వ్యవస్థను హింస చిన్నాభిన్నం చేస్తుంది కాబట్టి అది వ్యవస్థీకృత రాజకీయ జీవితానికి శత్రువువంటిది. అది రాజకీయ వ్యవస్థ స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుంది. వ్యక్తి గౌరవాన్ని కించపరుస్తుంది. అరాచకానికి దారితీస్తుంది.

హింస అనేక రూపాల్లో వ్యక్తమవుతున్నది. మత విషయాల్లో, విద్యార్థుల విషయాల్లో, కార్మికుల తగాదాల్లో, రాజకీయ ముఠాతగాదాల్లో, గుండాయిజంలో దౌర్జన్యం చెలరేగుతున్నది.

ఘర్షణలు, పరిష్కారాలు ప్రజాస్వామ్య విధానంలో అంతర్గతంగా ఉంటాయి. తీరని సమస్యలపై పరస్పరం చర్చలు జరిపి నిర్ణయాలకు రావటం ఆధునిక ప్రజాస్వామ్య ప్రక్రియకు మూలసూత్రం. క్రమక్రమంగా రాజకీయ రంగంలోనూ, ప్రజాజీవితంలోనూ అప్రజాస్వామిక హింసా పూరిత ధోరణులు చొరబడ్డాయి. రాజకీయాధికారాన్ని చేజిక్కించుకోవటానికి చేజిక్కిన అధికారాన్ని చేజారిపోకుండా చూసుకోవడం కోసం హింస, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఈ పరిస్థితి దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఎటువంటి మినహాయింపు లేకుండా కొనసాగుతుంది.

నగటు ఓటరుపై మతం, కులం, పార్టీ ఆదర్శం, స్నేహం, గూండాయిజమ్ దౌర్జన్యం వంటి అనేక రకాల వత్తిళ్ళు పనిచేస్తున్నాయని అనేక పరిశోధనలవల్ల తేలింది. 1970 వరకూ ఓటరుపై హింసా చర్యల ప్రభావం అయిదుశాతం మాత్రమే ఉంది. 1980 నుంచి పోలింగ్ బూత్‌ల ముట్టడి, రిగ్గింగ్, దొంగఓట్లు, బాంబుదాడులు, దౌర్జన్యాలు పెరిగిపోవటంతో రాజకీయాల్లో గుండాయిజం, నేర ప్రవృత్తి తొలగింపులేని చోటును సంపాదించుకున్నాయి. చివరికి గూండాలు రాజకీయాల్లో జొరవడి నాయకత్వం స్థాయికి ఎదిగిపోయారు. ఫలితంగా రాజకీయాల్లో నేర ప్రవృత్తి పెరిగి పోయింది. నేరవరమైన రాజకీయాలు (Criminal Association of Politics) ప్రస్తుతం చూస్తున్నాం.

BRAOU

నేర ప్రవృత్తి రాజకీయాలు రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి రౌడీలను, గూండాలను, రాజకీయ నాయకులు ఉపయోగించుకోవటం, రెండు నేరస్థులు రాజకీయాల్లో జొరవడి నాయకత్వానికి ఎగబడటం ఈ రెండు నేటి భారత రాజకీయాల్లో విపరీత స్థాయికి పెరిగిపోవడంతో ఈ తరహాను ఆచార్య రజనీ కొఠారి "నేరప్రవృత్తి అను రాజకీయాలు" గా వ్యాఖ్యానించారు.

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో గూండాయిజమ్ బాహాటంగానే కనబడుతుంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతం ఎన్నికల్లో ఘనమైన నేర నిరోధక చట్టాలున్నా దాదాపు రెండు డజన్ల మంది నేరస్థులు హింసా దౌర్జన్యాలకు పాల్పడ్డారు. ఉత్తర ప్రదేశ్ గ్రామీణ ప్రాంతంలో బందిపోట్లు 1970 వరకు ఏ రాజకీయ శక్తిని ప్రత్యక్షంగా బలపరిచేవారు కారు. ఆ తర్వాత పంచాయితీ ఎన్నికల్లో అరడజను మంది బందిపోట్లు దేశసేవ చేయాలన్న ఉబలాటంతో రాజకీయ శక్తుల్ని బలపరిచే పనికి సిద్ధమైనారు. కండబలం ఉన్న వారికి ఎన్నికల్లో గెలవటం ఓక లెక్కా? ఇహ ఉత్తరప్రదేశ్ ప్రస్తుత శాసనసభలో 45 మంది శాసనసభ్యులకు ఘనమైన పోలీసురికార్డు ఉంది. వారిలో 6 గురు జాతీయ భద్రతా చట్టం క్రింద జైలుకి వెళ్ళి వచ్చినవారే.

మధ్యప్రదేశ్‌లో నేర చరిత్ర కలిగిన నాయకులకు కొరతలేదు. మంత్రులు ఎమ్. ఎల్. ఏ లపై నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీచేసిన కీర్తి ఈ రాష్ట్రానికి ఉంది. ఇక్కడ ఇళ్ళస్థలాలు, ట్రాన్‌పోర్టు, గొట్టం బావుల తవ్వకం, సారాయి, లాటరీ మొదలైన వాటిలో జులుం చెలాయించే గుండా ప్రముఖులకు రాజకీయ నాయకుల అండదండలు చాలా ఉన్నాయి. అలాంటి ప్రసిద్ధుల్లో మాజీ మంత్రులు కూడా అనేక మంది ఉన్నారు. చంబల్ లోయ బందిపోట్లు కూడా రాష్ట్ర రాజకీయాల్లో చురగ్గా పాల్గొంటున్నారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ తరపున మాజీ దోపిడీ రాణి ఫూలన్‌దేవి పోటీ చేయడం జరిగింది.

క్రిమినల్ రాజకీయ నాయకుల విషయంలో బీహార్‌కు ప్రసిద్ధమైన చరిత్ర ఉంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కృష్ణ సింహా హయాం నుంచే నేరస్థులు, గూండాలు రాజకీయ రంగంలో చురుగ్గా పాల్గొనటం ప్రారంభించారు. 1977 ఎన్నికల నుంచి రాజకీయ నాయకుల సహాయంతో గూండాలు రాజకీయ ప్రత్యక్షంగా జొరబడటం మొదలు పెట్టారు. ఆ ఎన్నికల్లో నాడక్ పార్టీ గూండాలలో ప్రసిద్ధి చెందిన వారిని అనేక నియోజక వర్గాల్లో అభ్యర్థులుగా నిలబెట్టింది. మొత్తం కాంగ్రెస్ అభ్యర్థుల్లో 5 శాతం మాఫియా నాయకులే! 1980, 1984 ఎన్నికల్లో వారి ప్రభావం, ప్రమేయం మరింత పెరిగాయి. అయితే ప్రతిషక్షాలు మడిగట్టుకు కూర్చోలేదు. వాటిలో కూడా గూండా నాయకులు అనేకమంది ఉన్నారు. 1984 లోక్‌సభ ఎన్నికల్లో బీహార్ నుంచి నీతి, నిజాయితీగల వ్యక్తులెవరూ ఎన్నిక కాలేదని ఒక సర్వే వెల్లడించింది. 1991 లోక్ సభ ఎన్నికల్లో కూడా హింస విచ్చవిడిగా రాజ్యమేలింది. బూత్ ముట్టడులే కాకుండా 84 హత్యలు జరిగాయి.

పంజాబ్ విషయానికి వస్తే అక్కడ ఉగ్రవాదం ప్రబలి ఉంది. ఆ రాష్ట్రంలో జార్ (ధనం), జొక్స్ (స్త్రీ), జమీన్ (భూమి) కలసిన గౌరవప్రధమైన దౌర్జన్యం సాగుతుంది. ఖలస్థాన్ విమోచన సంస్థ బబ్బర్ ఖల్సా, బింద్రన్‌వాలా టైగర్ ఫోర్స్ మొదలైన ఉగ్రవాద సంస్థలు హింసాకాండకు పాల్పడటంతో సామాజిక రాజకీయ రంగాల్లో దౌర్జన్యం పెరిగిపోయింది.

ఆంధ్రప్రదేశ్‌లో 1983 వరకూ రాజకీయాల్లో నేరస్థులు, గూండాలు ఎక్కువగా పాల్గొనలేదని చెప్పాలి. అంత వరకూ చెదురుమదురుగా పంచాయతీ ఎన్నికల్లో లేదా స్థానిక ఎన్నికల్లో దౌర్జన్యాలు

BRAOU

జరుగుతూ ఉండేవి. నక్సలైట్ల కార్యకలాపాలు కొనసాగిడుతూనే ఉన్నాయి. అయితే గూండాయిజమ్ రాజకీయాలలో తొరపడి క్రిమినల్ కార్యకలాపాలు గత పది సంవత్సరాల నుంచి పెరుగుతున్నాయి. ఇంతకు ముందు రాజకీయ నాయకులకు మద్దతు ఇవ్వటం వరకే పరిమితమైన్న సారా రాజులు ఇప్పుడు ప్రత్యక్షంగా తామే రాజకీయ రంగంలోకి వచ్చారు. రాజకీయ హత్యలకు, దౌర్జన్యాలకు కడప, కర్నూలు జిల్లాలు రాష్ట్రంలో ప్రసిద్ధి చెందాయి. అన్ని స్థాయిల్లో జరిగే ఎన్నికల్లో బూత్‌ల ముట్టడి, దొంగఓట్లు, ఓటర్లను బెదిరించటం, బాంబులు వేయటం మొదలైనవి. ఆంధ్రప్రదేశ్‌లో సర్వసాధారణమై పోయాయి. ఇటీవల జరిగిన మూడు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల్లో జంట నగరాల్లో, నంద్యాలలో చెలరేగిన హింసాకాండ జాతీయ స్థాయిలో ప్రజానికం దృష్టిని ఆకర్షించింది.

రాజకీయ పక్షాలు కేవలం గెలుపు కోసమే, ఓట్ల కోసం స్థానికంగా అంగ బలం ఉన్న వారిని పార్టీలో చేర్చుకొని ప్రోత్సహించి ఎన్నికల్లో పోటీ పెట్టడంతో రాజకీయాల్లో నేర ప్రవృత్తి గుండా యిజం పెరిగిపోతున్నాయి. ధర్నాలు, రాస్తరోకోలు, బంద్‌లు బలవంతపు వసూళ్ళు అనవాయితీగా మారిన భారత సమాజంలో సహజంగా అటువంటి వాటిలో ప్రసిద్ధిచెందిన వారే రాజకీయ రంగంలో ప్రవేశిస్తున్నారు.

అన్ని వ్యాపారాల్లో రాజకీయ పరిశ్రమ లాభసాటి అయింది. 1950 దశకం నుంచి జమిందారీ వ్యవస్థను రద్దుచేసి భూ సంస్కరణలు ప్రవేశపెట్టడం వల్ల అవశేష భూస్వామ్య వర్గంవారు రాజకీయాల్లోకి దొరపడ్డారు. అలా ఒక దశాబ్దం గడిచాక వెనుకబడిన వర్గాలకు రాజకీయంగా ప్రాధాన్యం లభించటం ప్రారంభించటంతో అధికారం కోసం అన్ని వర్గాల మధ్య వెనుగులాట తప్పనిసరి అయింది. పలుకుబడి కలిగిన వర్గాలు అధికారం కోసం అన్ని పద్ధతులను అవలంభించటం మొదలు పెట్టాయి.

ఈ క్రమ పరివర్తనలో రాజకీయ నాయకుల ఉనికిని, అధికారాన్ని, పట్టును నిలబెట్టటానికీ, విస్తరింపచేయటానికి గూండాలు రంగప్రవేశం చేశారు. నాయకులకు గూండాలు సహాయపడితే గూండాలకు రాజకీయ నాయకులు సహాయం చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండలతో గూండాలు దొంగసారా, దొంగరవాణా, వ్యభిచార గృహాలు, జూద గృహాలు, మాఫియా కార్యక్రమాలు తిరుగులేని విధంగా కొనసాగిస్తున్నారు. తరచు నాయకులు జోక్యంతో శాంతి భద్రతలను కల్పించవలసిన పోలీస్ యంత్రాంగం కూడా నిర్వీర్యమైంది. ఫలితంగా ఇంగిత జ్ఞానం కలిగిన పౌరుడు రాజకీయాల్ని అసహ్యించుకునే పరిస్థితి మన దేశంలో ఈనాడు ఏర్పడింది.

ప్రస్తుత గూండాలే స్వయంగా రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనటం ప్రారంభమైంది. రాజకీయ రంగంలో ప్రజా స్వామ్యం నశించి గూండా స్వామ్యం పెరిగిపోతుంది.

9.11 ముగింపు

రాజకీయ రంగాన్ని కలుషితం చేస్తున్న గూండాయిజాన్ని అరికట్టాలంటే

1. ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సమూలంగా మార్చాలి.
2. రాజకీయాల్లో ఎన్నికల్లో హింసకు, గుండాయిజానికి పాల్పడ్డవారిని గుర్తించి వారిని ప్రాతినిధ్య ఎన్నికల్లో పోటీకి ఆరు సంవత్సరాలు అనర్హులుగా ప్రకటించాలి.
3. రాజకీయ పక్షాలు అసాంఘిక శక్తులకు, పార్టీలకు ప్రవేశం ఇవ్వరాదు.

BRAOU

4. స్వతంత్ర అభ్యర్థుల సంఖ్య తగ్గిపోవాలి. గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థుల మధ్య పోటీ జరగాలి.

5. అయిదు శాతం కంటే తక్కువ ఓట్లు వచ్చిన వారికి గుర్తింపు ఇవ్వరాదు.

6. బూత్‌ల ముట్టడి, అక్రమ ఓటింగ్, దౌర్జన్యం మొదలైన చర్యలకు పాల్పడ్డ అభ్యర్థిని శిక్షించాలి. అటువంటి వారిని తదుపరి జరిగే ఎన్నికల్లో పోటీ చేయటానికి అనర్హులుగా ప్రకటించాలి.

7. వారసత్వ నాయకత్వాన్ని నిరసించాలి

8. ఓటర్లలో రాజకీయ చైతన్యం పెంచటానికి స్వచ్ఛంద సంస్థలు ప్రయత్నించాలి.

ఎన్నికల సంస్కరణల సత్వరంగా అమలు జరిపితేనే రాజకీయ రంగాన్ని పట్టిపీడిస్తున్న గుండాయిజంను అరికట్టడం సాధ్యమవుతుంది.

-- డా. వి. కృష్ణారావు.

9. 12 చదువదగిన పుస్తకాలు

1. Acharya K.R. : "The Critical Election" A Study of Andhra Pradesh Assembly Election 1978 (Ramesh Publication, 1979

2. George Mathew (Ed) : Shift in Indian Politics 1983 Elections in A.P. and Karnataka (Publication, Co. New Delhi 1984)

3. Krishna Rao V. : Communism in Andhra Pradesh (Cauvery Publications, Hyd, 1990

4. ఆచార్య కె. ఆర్. : సమకాలీన రాజకీయాలు

5. వెంకట రామారావు జి. : ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రధాన ఘట్టాలు

6. నారాయణరావు కె.వి. : Political Developments in Andhra Pradesh (Indian Journal of Political Science Voli No. 4 Oct - Dec 1990)

BRAOU

9.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

ఈ కింది ప్రశ్నలకు వ్యాసరూప సమాధానాలు రాయండి.

1. భారత రాజకీయ పక్షాల ప్రత్యేక లక్షణాలను చర్చించుము.
2. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ సుస్థిరత్వానికి దోహదం చేసిన కారణాలను వివరించుము.
3. 1983 రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ - ఐ అపజయానికి దోహదం చేసిన అంశాలను విశ్లేషించుము.
4. ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్ట్ పక్షాలు ఎందుకు కాంగ్రెస్ ప్రత్యామ్నాయం చూపలేక పోయాయి?
5. 1989 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ - ఐ తిరిగి విజయం సాధించటానికి దోహదం చేసిన అంశాలను చర్చించుము.
6. ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను పరిశీలించుము.

భాగం-10 : ప్రాంతీయ రాజకీయపార్టీలు

విషయక్రమం

10.1 లక్ష్యాలు

10.2 పరిచయం

10.3 ప్రాంతీయ పార్టీలు

10.4.0 ప్రాంతీయ పార్టీల అవతరణకు కారణాలు

10.4.1. సామాజిక, సాంస్కృతిక కారణాలు

10.4.2. ఏకపార్టీ ప్రాధాన్యత - కేంద్రీకృత దోషాలు

10.4.3. జాతీయ స్థాయి ప్రతిపక్షపార్టీల వైఫల్యం

10.4.4. ప్రజల సమస్యల పరిష్కారంలో వైఫల్యతలు

10.5 ప్రాంతీయ పార్టీల అవతరణం

10.6 ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీలు

10.7 తెలుగుదేశం పార్టీ

10.8 తెలుగుదేశం పార్టీ ఆశయాలు, లక్ష్యాలు

10.9 పార్టీ నిర్మాణం

10.10 రాష్ట్ర శాసనసభ ఎన్నికలు - 1983

10.11.0 తెలుగుదేశం పార్టీ విజయానికి కారణాలు

10.11.1. సమ్మోహక నాయకత్వం

10.11.2. కులం ప్రభావం

10.11.3. పత్రికలు

10.11.4. అవినీతి

10.11.5. ముఖ్యమంత్రుల మార్పులు

10.11.6. కాంగ్రెసులో ముఠా తదాదాలు

10.11.7. కాంగ్రెసను అధిష్టాన వర్గం జోక్యం

10.11.8. కార్యక్రమాల అమలులో వైఫల్యాలు

BRAOU

10.11.9. స్త్రీ ఓటర్లు

10.11.10. ఎన్నికల ప్రణాళిక

10.12 తెలుగుదేశం పార్టీ ఓటమి కారణాలు

10.13 మజ్లిస్ ఇత్తెహాదుత్ ముస్లిమీన్

10.14 తెలంగాణా ప్రజాసమితి

10.15 ముగింపు

10.16 చదువదగిన పుస్తకాలు

10.17 నమూనా పరీక్షా ప్రశ్నలు

10.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన మీరు

- ప్రాంతీయ రాజకీయపార్టీల ఆవిర్భావం
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీలు ఏర్పడటానికి కారణాలను బాగా వివరించగలుగుతారు.

10.2 పరిచయం

BRAOU

ప్రజాస్వామ్యం, ఎన్నికలు, రాజకీయపార్టీలు పరస్పర అవినాభావ సంబంధాలు కలిగి ఉన్నాయి. రాజకీయ స్వేచ్ఛ, రాజకీయ హక్కులు అంతర్లీనమై ఉండే ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, రాజకీయ పార్టీలు పాల్గొనటం సాంప్రదాయకతను సంతరించుకున్నాయి. ప్రపంచంలో గల వివిధ రాజకీయ వ్యవస్థల రాజ్యాంగాలలో రాజకీయ పార్టీల ఉనికి ప్రస్తావన లేక పోయినప్పటికీ, రాజకీయ పార్టీలు శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకొన్నాయి. ఎన్నికలలో పాల్గొనటం, మెజారిటీ పొందిన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పరచటం, మెజారిటీ సంపాదించుకోలేని పార్టీ ప్రతిపక్షంగా కొనసాగటం సహజసిద్ధమైన ప్రక్రియగా స్థానం పొందింది. ప్రధానంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలలో రాజకీయ పార్టీల ప్రాధాన్యత మరింత అధికం.

ఆధునిక రాజ్యాల అనుభవంతో పార్టీల వ్యవస్థలను ప్రధానంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు. చైనా లాంటి కమ్యూనిస్టుదేశాల్లో ఒకే రాజకీయ పార్టీ వ్యవస్థ నెలకొన్నది. బ్రిటన్, అమెరికా లాంటి పార్లమెంటరీ ప్రజాస్వామ్య దేశాల్లో రెండు పార్టీల వ్యవస్థ ఉంది. ఫ్రాన్సు, భారతదేశం లాంటి దేశాల్లో బహుళ రాజకీయ పార్టీల వ్యవస్థ ఏర్పడింది. 1885 లో భారతదేశంలో "భారత జాతీయ కాంగ్రెసు" స్థాపనతో పార్టీల వ్యవస్థకు అంకురార్పణ జరిగింది. కాంగ్రెసు, ముస్లింలీగు, కమ్యూనిస్టు పార్టీలు భారత జాతీయోద్యమంలో క్రియ శీలకంగా పాల్గొన్నాయి. నాటి నుండి నేటి వరకు వివిధ సందర్భాలలో, వివిధ స్థాయిలలో ఎన్నో పార్టీలు అవతరించటం కొంతకాలం కొనసాగి అంతరించిపోవటం జరుగుతున్నది. భారతదేశంలో రాజకీయ పార్టీల వ్యవస్థ వివిధ మార్పుచేర్పులకు గురౌతూ కొనసాగుతున్నది.

దేశ స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో భారతదేశంలోని రాజకీయ పార్టీల వ్యవస్థను, బహుళ పార్టీల వ్యవస్థగా వర్ణించటం జరిగింది. వివిధ రాజకీయ పార్టీలుగల ప్రాధాన్య బహుళపార్టీల వ్యవస్థగా పేర్కొన్నారు. 1977 లోక్‌సభ ఎన్నికలలో జనతాపార్టీ విజయం పొంది ప్రభుత్వాన్ని ఏర్పరచటంతో దేశంలో రెండు పార్టీల వ్యవస్థ నెలకొనగలదన్న ఆశాభావాన్ని పరిశీలకులు అప్పట్లో వ్యక్తం చేశారు. కాని అంతర్గత కారణాలవల్ల జనతాపార్టీ వైఫల్యం చెంది, తిరిగి కాంగ్రెసు ఆధిపత్యం పునరావృతం అయింది. 1989, 1991 లోక్‌సభ ఎన్నికలలో ఏ ఒక్కపార్టీకి మెజారిటీ లేని పరిస్థితి ఏర్పడటం వల్ల తిరిగి దేశంలో బహుళ పార్టీ వ్యవస్థ రూపొందింది. స్వతంత్ర భారతదేశంలో మొదటి మూడు దశాబ్దాలలో జాతీయ రాజకీయ పార్టీలు ప్రాధాన్యం వహించగా, 1980 దశకం నుండి దేశ రాజకీయ రంగంలో కొత్తగా "ప్రాంతీయపార్టీల" సంఖ్య పెరుగుతూ దేశరాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. దేశంలో అవతరించిన వివిధ ప్రాంతీయ పార్టీల ప్రణాళికలను, సిద్ధాంతాలను, ప్రభావాలను అధ్యయనం చేద్దాం.

10.3 ప్రాంతీయ పార్టీలు

భారతదేశంలో ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం, మనుగడలు దేశంలోగల పార్టీల వ్యవస్థ ప్రధాన లక్షణంగా విమర్శకులు భావిస్తున్నారు. వివిధ రాష్ట్రాలలో భిన్న భిన్న ప్రాంతాలలో ఆవిర్భవించి మనుగడ కొనసాగిస్తున్న ప్రాంతీయమైన రాజకీయ పార్టీలు స్థానిక, రాష్ట్ర రాజకీయాలతో పాటుగా జాతీయ స్థాయి రాజకీయాలను కూడా ప్రభావ పరుస్తున్నాయి. దేశంలో గల రాజకీయ పార్టీల, వ్యవస్థను పరిపూర్ణంగా అర్థం చేసుకొనేందుకు ప్రాంతీయ పార్టీలను గురించి అధ్యయనం చేయటం చాలా ప్రధానమైన విషయం.

BRAOU

'ప్రాంతీయపార్టీలు' అనే పదాన్ని చాలా మంది రచయితలు చాలా రకాలుగా నిర్వచిస్తున్నారు. ఒక పార్టీ రాజకీయ పలుకుబడి, ఎన్నికలలో దాని భాగస్వామ్యం ఒక ప్రాంతానికే పరిమితమైనప్పుడు దానిని ప్రాంతీయ పార్టీ అని అంటున్నారు. ఒక రాజకీయ పార్టీ తన ఎన్నికల పలుకుబడి ఒక ప్రాంతానికిగాని లేదా కొన్ని ప్రాంతాలకుగాని పరిమితమై ఉండి, దాని విధానాలు, కార్యక్రమాలు ప్రధానంగా ఆయా ప్రాంతాల ప్రజల వికాసానికి ఉద్దేశిత మైనప్పుడు దానిని ప్రాంతీయ పార్టీగా వ్యవహరిస్తున్నారు. ప్రాంతీయ స్వభావం వివిధ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, కుల మత, జాతిపరమైన అంశాల సమ్మిళితమైనదై ఉంటుంది. ఎన్నికలు పలుకుబడి పార్టీ కార్యక్రమాల స్వభావాలను ప్రాంతీయ పార్టీ ప్రధాన అంశాలుగా మనం గుర్తించవచ్చు.

వివిధ సమయాలలో, సందర్భాలలో, వివిధ ప్రాంతాలలో రకరకాల ప్రాంతీయపార్టీలు అవతరించాయి. వాటిలో ద్రవిడ మున్నేట్ర కజగమ్ (DMK) అఖిల భారత అన్నా ద్రవిడ మున్నేట్ర కజగమ్ (A I ADMk) అకాలీదళ్, నేషనల్ కాన్ఫరెన్సు, తెలుగుదేశం, అస్సాం గణపరిషత్, మిజో నేషనల్ ఫ్రంట్, నాగా నేషనల్ కౌన్సిల్, సిక్కిం సంగ్రామ పరిషత్, జార్ఖండ్ పార్టీ, తెలంగాణా ప్రజాసమితి మజ్లిస్ ఇత్తె హాదుల్ ముసల్మీన్, కర్నాటక క్రాంతిరంగ, మహారాష్ట్ర గోమంతక్ పార్టీ ప్రధానమైనవి. వీటిలో కాలక్రమంలో కొన్ని అంతరించి పోగా, మిగతావి కొనసాగుతూ కొత్త ప్రాంతీయ పార్టీల అవతరణకు ప్రోత్సాహకరంగా ఉంటున్నాయి.

10.4.0 ప్రాంతీయపార్టీల అవతరణకు కారణాలు

ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క సమయంలో ప్రాంతీయపార్టీల ఆవిర్భావానికి భిన్నమైన అంశాలు కారణాలుగా ఉంటున్నాయి. ప్రాంతీయ పార్టీల అవతరణకు ప్రతిసారి కారణం ఒకటిగా ఉండటంలేదు. అందువల్ల దేశంలో ప్రాంతీయ పార్టీల అవతరణ సాధారణంగా ఉండటం లేదు. అందువల్ల దేశంలో ప్రాంతీయ పార్టీల అవతరణ సాధారణ కారణాలను పేర్కొనలేం.

10.4.1. సామాజిక సాంస్కృతిక కారణాలు

భారతదేశం భిన్నత్వాలకు చక్కటి ఉదాహరణ. కుల, మత, జాతి, బాషా, సాంస్కృతిక, ప్రాంతీయ వైవిధ్యాలు భారతదేశపు విశిష్ట లక్షణం. సామాజికంగా వివిధ వైవిధ్యవర్గాలకు చెందిన వారు తమ సాంస్కృతిక, సామాజిక ఉనికికి, గుర్తింపుకు, ఇతర ప్రయోజనాల పరిరక్షణ సదా పెంపొందించుకొనే ప్రయత్నాలు చేస్తుంటాయి. ఆయా వర్గాల ప్రయోజనాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించినా, ప్రభుత్వ చర్యలు విధానాల వల్ల వారి ప్రయోజనాలకు నష్టం వాటిల్లినా లేదా నష్టం వాటిల్లగలదన్న భయం వ్యాపించినా, ప్రతిస్పందనగా సమీకరణమవుతుంటాయి. దేశంలో భిన్నత్వాల మధ్య ఏకత్వం ఉన్నా అప్పుడప్పుడు భిన్నత్వాలు పరస్పరం నిరుద్ధ భావాలు ప్రదర్శించే మానసిక బలహీనతలకు కూడా స్థానం ఉంది. ఆయా వర్గాలలో అవగాహన లోపించినప్పుడు, అసూయాద్వేషాలు చెలరేగి విస్తృతస్థాయిలో ఘర్షణలు చోటు చేసుకుంటాయి. ఉదారహరణకు సాంస్కృతిక వేదికగా ప్రారంభమైన ద్రవిడ మున్నేట్రకజగమ్ ఉత్తర భారత ఆర్య సంస్కృతి ప్రభావాన్ని నిరసించింది. హిందీని అధికార భాషగా అమలుచేసే కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలను నిర్వహించింది. దక్షిణాదివారిపై ఉత్తరాదివారు పెత్తనం చేస్తున్నారని అలాంటి పెత్తనం కొనసాగరాదన్న భావాలను ప్రదర్శించింది. సిక్కు మత పరంగా రూపొందిన అకాలీదళ్ సిక్కు మతస్థుల ప్రయోజనాల కొరకు ఉద్యమాలను చేపట్టింది. పర్యవసానంలో సిక్కులు హిందువుల మధ్య ఘర్షణలు తలఎత్తి ఎన్నో అవాంఛనీయ సంఘటనలకు దారితీస్తాయి. ఇదే విధంగా అక్రమంగా అస్సాంరాష్ట్రంలోకి విదేశీయులు ప్రవేశించి భారత పౌరులవలె సకల సదుపాయాలు అనుభవిస్తున్నారని, ఫలితంగా, అస్సామియులు ఎన్నో అవకాశాలను కోల్పోతున్నారని, అస్సామి సంస్కృతికి ఉనికికి భంగం వాటిల్లు తున్నదని స్థానిక విద్యార్థి సంఘాలు విదేశీయుల గుర్తించి రాష్ట్రంనుండి పంపివేయాలని కోరాయి. పర్యవసానంలో అస్సాంగణ పరిషత్ అనేరాజకీయ పార్టీ ఏర్పడి ఎన్నికలలో పోటీచేసి 1985 లో అధికారాన్ని చేపట్టింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో జాతి, మత, సాంస్కృతిక, భాష మొదలైన సామాజిక కారకాల ఆధారంగా ఉద్యమాలు తలఎత్తి ప్రాంతీయపార్టీల ఆవిర్భావానికి నాంది పలికాయి.

10.4.2. ఏకపార్టీ ప్రాధాన్యత - కేంద్రీకృత ధోరణులు

స్వాతంత్ర్యం సిద్ధించిన పిదప చాలా సంవత్సరాల వరకు కేంద్రంలోను, రాష్ట్రాలలోను కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండటం వల్ల దేశంలో ఏకపార్టీ ప్రాధాన్య వ్యవస్థ (One Party Dominant System)రూపొందింది. అంతేగాక 1970ల నుండి కాంగ్రెసు పార్టీ వ్యవహారసరళి వల్ల కేంద్రీకృత ధోరణులు బాగా వృద్ధి చెందాయి. పర్యవసానంలో కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ముఖ్యమంత్రుల తొలగింపులు, నియామకాలు పాలనా సంబంధమైన ప్రధాన నిర్ణయాలు పార్టీ సంస్థాగత

BRAOU

వ్యవహారాలలో కాంగ్రెసు పార్టీ నాయకత్వపు అధిష్ఠాన వర్గం జోక్యం చేసుకోవటం ప్రారంభమైంది. దీనివల్ల కాంగ్రెసు, కాంగ్రేసేతర నాయకులలో అసంతృప్తి స్థానం పొంది, అది ప్రజలలోకి కూడా వ్యాపించింది. ప్రజలు కాంగ్రెసుకు ప్రత్యామ్నాయాల పట్ల మొగ్గు చూపటం ప్రారంభం అయింది. ఈ క్రమంలో స్థానిక పార్టీలు ప్రజల మద్దతు పొందటంలో సఫలీకృతమయ్యాయి.

10.4.3. జాతీయస్థాయి ప్రతిపక్షపార్టీల వైఫల్యం

దేశంలో గత నాలుగు దశాబ్దాలలో జరిగిన ఎన్నికలలో ఓటింగ్ సరళిని పరిశీలించినట్లయితే, అనేక సందర్భాలలో అధిక సంఖ్యాక ప్రజలు కాంగ్రేసేతర జాతీయ పార్టీలకు అనుకూలంగా ఓటుచేసినట్లు వ్యక్తమవుతున్నది. అయినప్పటికీ ప్రతిపక్ష రాజకీయపార్టీలలోని అనైక్యతలు, లోపభూయిష్టమైన ఎన్నికల పద్ధతి, వల్ల కాంగ్రేసేతర పార్టీలు కాంగ్రెసు పార్టీని అధికారంనుండి తొలగించలేక పోయాయి. ప్రతి ఎన్నికలోను ప్రతిపక్షాలు ప్రజల మనోగతాలను అర్థం చేసుకోలేక, నాయకుల మధ్య అనైక్యతల వల్ల కాంగ్రెసుకు ప్రత్యామ్నాయాన్ని అందించలేక పోయాయి. కాంగ్రేసేతర ప్రతిపక్షాలు సైద్ధాంతిక, జాతీయస్థాయి సమస్యలకే ప్రాధాన్యతనిస్తుండటం వల్ల స్థానిక సమస్యల పట్ల శ్రద్ధ చూపలేక పోయాయి. ప్రజలకు కాంగ్రేసేతర జాతీయపార్టీలపట్ల విరక్తి కలిగిందనుకోవచ్చు. ఈ విరక్తి పర్యవసానమే ప్రాంతీయ పార్టీల అవిర్భావం.

10.4.4. ప్రజల సమస్యల పరిష్కారంలో వైఫల్యతలు

1965 సంవత్సరం నుండి భారతదేశ ఆర్థిక స్థితి తీవ్ర సంక్షోభాలకు గురౌతూ వస్తున్నది. ఫలితంగా ఆర్థిక వ్యత్యాసాలు, నిరుద్యోగ సమస్య, పెరిగే ధరలు, అతివృష్టి, అనావృష్టి మొదలైన సమస్యల వల్ల ప్రాంతీయ అసమానతలు వృద్ధి చెందటం మొదలైంది. అధికారంలో ఉన్న రాజకీయపార్టీల లోపభూయిష్టమైన ప్రణాళికలు, విధానాలు, ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి లంచగొండితనం వృద్ధి చెందటం వల్ల ప్రజా సమస్యల పరిష్కారం కొంతవరకు స్తంభించిందని చెప్పవచ్చు. పర్యవసానంలో ప్రజలు ప్రధానంగా యువత తీవ్రమైన సంతృప్తి ఆశాంతికి గురై ప్రత్యామ్నాయ మార్గాలన్వేషించసాగాయి. ఈ క్రమంలో కొందరు వామ పక్ష తీవ్ర వాద ఉద్యమాల పట్ల ఆకర్షితులయ్యారు. మరికొందరు ప్రాంతీయ ఉద్యమాల పట్ల ఆసక్తి కనబరిచారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో హింసాయుత ఉద్యమాలు తలఎత్తి ప్రాంతీయ పార్టీల అవతరణకు దోహదం చేశాయి.

పైన వివరించిన వాదం ప్రకారం భారతదేశంలో ప్రాంతీయపార్టీలు అవతరించటంలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ కారణాలు, ప్రధాన పాత్ర నిర్వహించాయని చెప్పవచ్చు. భారతదేశంలాంటి వైవిధ్యాలు గల దేశాలలో ప్రాంతీయపార్టీల అవతరణ సహజ క్రమంలోనివే అయినప్పటికీ మన దేశంలో ప్రాంతీయ పార్టీలు అవతరించటానికి కారణం ఒక ప్రత్యేక పరిస్థితికి ప్రతిస్పందన, లేక సమస్యాపరిష్కారం ఆధారం అని మనం గ్రహించవచ్చు. ఇందులో దేశ కాల పరిస్థితులతోపాటు ప్రజల జాతి, మత, కుల, భాషా, ప్రాంతీయ విధేయతల బలహీనతలను రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా మలచుకోవడంలో సఫలీకృతులయ్యారు.

10.5 ప్రాంతీయ పార్టీల అవతరణం

గత నాలుగున్నర దశాబ్దాలుగా దేశంలో పలుప్రాంతాలలో అనేకములైన ప్రాంతీయపార్టీలు రూపొందాయి. ఈ నాడు దేశంలోని అన్ని రాష్ట్రాలలోను ప్రాంతీయపార్టీల ఉనికిని మనం గుర్తించవచ్చు.

వీటిలో కొన్ని బలమైన రాజకీయ పార్టీల ఉనికిని మనం గుర్తించవచ్చు వీటిలో కొన్ని బలమైన రాజకీయ పార్టీలు కాగా మరికొన్ని ప్రభావ, ప్రయోజన వర్గాల మాదిరిగా ఉన్నవి. ప్రాంతీయ పార్టీల లాభనష్టాల విషయంలో విమర్శకులలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ప్రజలలో ప్రాంతీయ తత్వాన్ని వేర్పాటు వాద ధోరణులను, జాతి, మత, కుల, భాష, సంస్కృతి సంబంధమైన సంకుచిత భావాలను ప్రాంతీయపార్టీలు ప్రోత్సహిస్తున్నాయని కొందరు అంటున్నారు. పర్యవసానంలో సామాజిక ఐక్యతకు, దేశ సమైక్యతకు భంగం వాటిల్లగలదనే అభిప్రాయం బాగా ప్రాచుర్యం పొందింది. వివిధములైన ప్రాంతీయపార్టీలు ఉండటం వల్ల జాతీయ స్థాయిలో ఏ పార్టీ మెజారిటీ పొందలేక సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడటమవుతున్నది. దీనివల్ల రాజకీయ అస్థిరత్వం ప్రబలే అవకాశాలున్నాయంటున్నారు. మరికొందరు అయితే ఈ అభిప్రాయంలో ప్రాంతీయ పార్టీలు మంచివి కావనటానికి వీలులేదు. ప్రాంతీయ పార్టీల ఉనికి అవి విశ్వసించే అశయాలు, ఆచరించే సాధనాలు ప్రధానమైనవి. ఇదివరకే చెప్పనట్లు బహుత్వ స్వభావపు సమాజాలలో ప్రాంతీయ పార్టీలు అవతరించటంలో ఆశ్చర్యంలేదు. సమాఖ్య స్వభావపు సమాజాలలో సమాఖ్య రాజ్యాంగ వ్యవస్థ, తత్సంబంధమైన అధికుల సిద్ధికి ప్రాంతీయపార్టీలు ఏర్పడటం సహజమైన పరిణామమే. అందువల్ల జాతీయ పార్టీలతో పోల్చినప్పుడు, ప్రాంతీయ పార్టీలు ప్రజలకు దగ్గరగా ఉండి, వారి సమస్యలను, అధికులను, ప్రయోజనాలను, సరియైన విధంగా అవగాహన చేసుకొని పరిష్కరించే ప్రయత్నాలు చేస్తాయి. కాబట్టి వాటివల్ల ప్రజలకు మేలే జరుగుతుందికాని కీడు జరగదు. ప్రాంతీయ పార్టీల ఉనికి ప్రధానాంశంకాదు. అవి ఏ విధమైన భావాలను, పద్ధతులను, విధానాలను ప్రతిపాదిస్తాయో, సమర్థిస్తాయో అన్న అంశాల ఆధారంగా మాత్రమే ప్రాంతీయపార్టీ పార్టీల గుణదోషాలను నిర్ణయించవచ్చును. బ్రిటిష్‌వారు మనదేశంలో ప్రవేశించి ఆధిపత్యం స్థాపించుకొనే ఆరంభదినాల్లో, దేశంలోని వివిధ సంస్థానాధీశ్వరుల మధ్య అంతఃకలహాలను రేపెపట్టడం, ఒకరికి వ్యతిరేకంగా మరొకరిని పురికొల్పటం, వాడుకోవటం మొదలైన చేదు అనుభవాలవల్ల ప్రాంతీయపార్టీల పెరుగుదల జాతి సమైక్యతను భంగకర మన్న వాదనకు బలం చేకూరుతున్నది. నాటి పరిస్థితుల దృష్టిలో నేటి పరిస్థితులను అంచనా వేయటం సబబైన విషయం కాదు. ప్రాంతీయపార్టీ అవతరణకు నిశ్చయాత్మకదృష్టితో చూడాలేగాని వ్యతిరేకాత్మక దృష్టితోకాదు. అవి ప్రాంతీయ ప్రయోజనాలను జాతి ఆశయాలు ప్రయోజనాలతో సమన్వయంచేసి సాధించేందుకు కృషిచేసినప్పుడు, వాటివల్ల ప్రాంతీయ ప్రగతితోపాటు జాతీయ సౌభాగ్యం, సమైక్యతలు చేకూరగలరని ఆశించవచ్చును. ఇందుకు భిన్నంగా అధికారం కైవసం చేసుకోవడానికి అధికారంలో కొనసాగటానికి ప్రాంతీయ పార్టీలు ప్రజలలో జాతి ప్రయోజనాలకు భిన్నమైన సంకుచిత భావాలను ప్రేరేపించి బలపరచినట్లయితే వాటివల్ల దేశానికి ప్రమాదం వాటిల్లగలదు.

10.6 ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ పార్టీలు

1956 నుండి 1983 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని పార్టీ వ్యవస్థ దాదాపు జాతీయ స్థాయి బహుళ పార్టీ వ్యవస్థను ప్రతిబింబించింది. ఆంధ్రప్రదేశ్‌ను కాంగ్రెసుకు కంచుకోటగా భావించారు. ప్రతిసారి ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ అఖండవిజయం సాధిస్తూ అధికారంలో కొనసాగుతూ వచ్చింది. రాష్ట్రంలో స్వతంత్రపార్టీ, జనసంఘ్, జనతా, భారతీయ జనతాపార్టీ, భారత కమ్యూనిస్టుపార్టీ, భారత కమ్యూనిస్టు మార్క్సిస్టుపార్టీ మొదలైన పార్టీలు ప్రతిపక్ష పాత్రను నిర్వహించాయి. దాదాపు 27 సంవత్సరాల పాటు రాష్ట్రంలో కాంగ్రెసు గుత్తాధిపత్యం కొనసాగింది. 1982లో ఎన్. టి

BRAOU

రామారావు అధ్యక్షతన "తెలుగుదేశం" పార్టీ అవతరించి 1983 ఆరంభంలో రాష్ట్ర శాసన సభకు జరిగిన ఎన్నికలలో అనూహ్యమైన రీతిలో కాంగ్రెసును ఓడించి అధికార స్థానం పొందటం రాష్ట్ర రాజకీయ పార్టీల వ్యవస్థలో ఒక నూతన అధ్యాయం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ ప్రారంభ దశలో అధికారంలో ఉన్న కాంగ్రెసు పార్టీతో పాటుగా, ప్రతిపక్షస్థానంలో ఉన్న భారత కమ్యూనిస్టుపార్టీ గణనీయమైన రాజకీయ శక్తిగా ఉండేది. కాని కాలక్రమంలో అది రకరకాల చీలికలకు గురై, పరస్పర దూషణలకు పోటీలు పడటంవల్ల దానిశక్తి 1964 తరువాత క్షీణించింది. వీటికి తోడు భారతీయ జనసంఘ్, స్వతంత్ర పార్టీలు కొన్ని ప్రాంతాలలో ఎన్నికలలో గెలిచినా రాష్ట్ర రాజకీయాలను పెద్దగా ప్రభావితం చేయలేక పోయాయి. జాతీయ స్థాయిలో వచ్చిన రాజకీయ మార్పుల పర్యవసానంగా 1977 లోక్‌సభ, 1978 రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో జనతాపార్టీ పెద్ద ఎత్తున బరిలోకి దిగినప్పటికీ ప్రజల మద్దతును పొందలేక పోయింది. 1969, 1978 లలో కాంగ్రెసుపార్టీలో చీలికలు వచ్చినప్పటికీ రాష్ట్రంలో తన అధికార స్థానాన్ని కోల్పోలేదు. కాంగ్రెసు పార్టీలోని ముఠాతగాదాల ఫలితంగా అసంతృప్తి చెందిన నాయకులు పార్టీని విడిచి బయటికి వచ్చినా రాజకీయ ప్రభావాన్ని కలుగ చేయలేక పోయారు. తిరిగి ఏదో ఒకమార్గం ద్వారా కాంగ్రెసు పార్టీలోకి "స్వగృహ" ప్రవేశం చేశారు. కాంగ్రెసు పార్టీ కార్యనిర్వహణా శైలిపట్ల, వివిధ రంగాలలో దాని వైఫల్యాలపట్ల విరక్తి చెందిన ప్రజలు వివిధ ఎన్నికలలో దానికి వ్యతిరేకంగా ఓటుచేసినప్పటికీ, ప్రతిపక్షాల ఐక్యతా లోపంవల్ల కాంగ్రెసు అధికార స్థానానికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదు. కాంగ్రెసుకు ప్రత్యామ్నాయాన్ని ఇవ్వటంలో ప్రతిపక్షాలు ఘోరంగా విఫలమయ్యాయి.

BRAOU

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన మొదటి 10 ఏండ్లలో రాష్ట్రంలో దాదాపు శాంతియుత పరిస్థితులే నెలకొని ఉన్నా, ఆ తరువాత వివిధ కారణాలవల్ల ప్రజా ఉద్యమాలు తలఎత్తి అవాంఛనీయ ధోరణులకు దారి తీసాయి. 1966లో ఉస్మానియా విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తి సమస్యపై విద్యార్థులు ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని నిర్వహించారు. 1967 లో విశాఖ పట్టణంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన విషయంలో రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చెలరేగింది. దాదాపు అదే కాలంలో శ్రీకాకుళం రైతాంగ పోరాటంతో రాష్ట్రంలో నక్సలైట్ ఉద్యమం ప్రారంభమైంది. 1969-70 లలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకు తెలంగాణా ప్రాంతంలో తీవ్రమైన ప్రజా ఉద్యమం చెలరేగింది. ఆపిదప 1972-73 లలో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకు ఉద్యమం జరిగింది. ఉద్యమాలలో విద్యార్థులు, యువకులు, ఉద్యోగులతోపాటుగా సాధారణ ప్రజలు కూడా విస్తృతంగా పాల్గొన్నారు. ఈ ఉద్యమాలలో కాంగ్రెసులోని ముఠా రాజకీయాలు ప్రముఖ పాత్రను నిర్వహించాయనటలంలో ఎలాంటి సందేహం లేదు. 1971 నుండి ఇందిరాగాంధీ "సమ్మోహక నాయకత్వం" (Charishmatic Leadership) రాష్ట్ర రాజకీయాలను బహుళంగా ప్రభావ పరచింది. రాష్ట్ర కాంగ్రెసు రాజకీయాలలో కేంద్ర అధిష్టాన వర్గపు పెత్తనం జోక్యం అధికమయింది. అధికారంలోగల కాంగ్రెసుపార్టీ నాయకులలో అసంతృప్తి, అనిశ్చిత పరిస్థితులు స్థానం పొందాయి. ఈ రకమైన కేంద్రీకృత ధోరణులవల్ల ప్రజాస్వామ్య విలువలు సన్నగిల్లటమేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రజలు సమాఖ్య వ్యవస్థ ఫలాలను సరిగా అనుభవించలేని స్థితి ఏర్పడింది. సామాజిక, ఆర్థిక, రాజకీయ కారకాలతో ముడిపడి ఉన్నపై కారకాలను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు మాత్రమే ఆంధ్రప్రదేశ్‌లో "తెలుగుదేశం" ప్రాంతీయపార్టీగా ఆవిర్భవించివృద్ధి చెందిన తీరును సరిగా అవగాహన చేసుకోగలం.

10.7 తెలుగుదేశం పార్టీ

గతరెండు మూడు దశాబ్దాలుగా వ్యక్తిత్వం కారకాలు భారత రాజకీయాలను బహుళంగా ప్రభావితం చేస్తున్నాయి. ఈ క్రమంలో సినిమారంగ ప్రముఖులు రాజకీయాలలో పాల్గొనడాన్ని మనం గమనింపవచ్చు. 1967 నుండి తమిళనాడు రాష్ట్ర రాజకీయాలను నిర్దేశిస్తున్న డి. యం. కె. అన్నా డి. యం. కె. పార్టీల ప్రముఖ నాయకులైన అన్నాదురై, కరుణానిధి, యం.జి. రామచంద్రన్, జయలలిత మొదలైన వారంతా సినిమా జీవితం నుండి రాజకీయ రంగంలో ప్రవేశించనవారే. ఇతర రాజకీయ పార్టీలతో పాటుగా కాంగ్రెసు పార్టీ కూడా సినిమా రంగ ప్రముఖుల సేవలను అందుకొంది. ఇదే క్రమంలో తెలుగు సినిమా రంగంలో ధృవతారగా గుర్తింపు పొందిన నటుడు ఎన్. టి. రామారావు నాయకత్వంలో "తెలుగుదేశం" ఒక ప్రాంతీయ పార్టీగా 1982లో అవతరించింది. దాదాపు 300 కు పైగా చిత్రాలలో నటించి రాష్ట్రం నలుమూలలా విశేష ప్రజాదరణ పొందిన ఎన్. టి. రామారావుకు రాజకీయాలలో ప్రవేశించాలన్న ఆసక్తి 1980 లోనే కలిగింది. రాష్ట్ర కాంగ్రెసు ప్రముఖులు నాదెండ్ల భాస్కరరావు, నారాచంద్రబాబు నాయుడు, ప్రముఖ పత్రికా సంపాదకులు రామోజీరావు రామారావు రాజకీయ ఆసక్తిని ప్రోత్సహించారు. చంద్రబాబునాయుడుతో రామారావు కూతురు వివాహం జరిగాక ఈ ఆలోచనకు మరింత ప్రోత్సాహం లభించింది. 1978 రాష్ట్రశాసనసభ ఎన్నికల తరువాత రాష్ట్ర కాంగ్రెసు వర్గాలలో అసమ్మతి రాజకీయాలు తారాస్థాయికి చేరుకోవడం, వరుసగా ముగ్గురు ముఖ్యమంత్రులు మారటం, పర్యవసానంగా ప్రజలలో అసంతృప్తి వృద్ధి చెందిన నేపథ్యంలో రామారావు తన షష్ఠి పూర్తి ఉత్సవాలు పూర్తి చేసుకొన్న తరుణంలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటును ప్రకటించారు. రామారావు నిర్ణయాన్ని రాష్ట్రం నలు మూలలా వ్యాపించి ఉన్న వేలాది అభిమాన సంఘాలతోపాటు, వివిధ వర్గాల ప్రజలు హర్షించి ఆమోదం తెలిపారు. 1982 ఏప్రిల్ నెల 11 వ తేదీన హైద్రాబాదు నగరంలోని నిజాంకళాశాలమైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో రామారావు "తెలుగుదేశం" పార్టీ ఏర్పాటును, దాని ప్రణాళికను లాంఛనంగా తాను ఏర్పరచిన తెలుగుదేశం పార్టీకి జనామోదాన్ని పొందారు. రాజకీయపార్టీలు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చుపెట్టి సమావేశాలకు ప్రజలను సమీకరిస్తున్న తరుణంలో, అశేషప్రజానీకం ఎవరికివారే తమ తమ ఖర్చులను భరించి స్వయంగా స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన తొలి సమావేశాలకు హాజరుకావటం రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖమైన అంశంగా పరిగణనను పొందింది.

పార్టీ అధ్యక్షుడుగా తన్ను తాను ప్రకటించుకొన్న రామారావు జిల్లా, తాలుకా స్థాయిలోని పార్టీ శాఖలకు కోఆర్డినేటర్‌లను నియమించారు. పార్టీ నియమావళి ప్రకటనతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో వివిధ వర్గాలకు చెందిన వారందరూ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగానే స్వీకరించారు. ప్రముఖ కాంగ్రెసు నాయకులు, మాజీ మంత్రులు నాదెండ్ల భాస్కరరావు, నల్లపురెడ్డి, శ్రీనివాసులురెడ్డి రాష్ట్రశాసనసభా సభ్యత్వానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ స్థాపన పిదప ఎన్. టి. రామారావు "చైతన్య రథంగా" పిలువబడే తన మోటారు వాహనంలో రాష్ట్రమంతటా ప్రయాణంచేసి ప్రచారంచేశారు. అనతికాలంలోనే రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాలన్నింటిలో పర్యటించి ప్రచారం కావించారు. లైటు, మైకు వాహనానికే అమర్చి ఉండటంవల్ల రామారావు బహిరంగ సభలకు ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేకపోయింది. మార్గ మధ్యంలో జనం

BRAOU

ఎక్కడ గుమిగూడి కనిపించినా ఆగి పలకరించి తన సందేశాన్ని వినిపించేవారు. ఈ విధంగా ఎన్. టి. రామారావు మొదటి పార్టీ స్థాపనలోనూ, పిదప ఎన్నికల ప్రచారాలలోనూ ఒక వినూత్న పద్ధతికి శ్రీకారం చుట్టి రాజకీయాలలో కొత్త ప్రచార సరళికి స్థానం కల్పించారు.

10.8 తెలుగుదేశం పార్టీ ఆశయాలు, లక్ష్యాలు

తెలుగు దేశం పార్టీ స్థాపించిన సందర్భంలో ఎన్. టి. రామారావు మాట్లాడుతూ వివిధ సమస్యలతో సతమతమౌతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో తాను రాజకీయాలలో ప్రవేశిస్తున్నానని అన్నారు. ఆరుకోట్ల తెలుగు ప్రజలలో ఐకమత్యాన్ని, అనుబంధాన్ని పెంపొందింపజేసి, ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని పరిరక్షించేందుకు పార్టీ కృషి చేస్తుందన్నారు. తెలుగు భాషా సంస్కృతుల ఔన్నత్యాన్ని వివరిస్తూ తెలుగుదేశం పార్టీ వాటి వికాసానికి కృషి చేయగలదని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ముఖ్య లక్ష్యాలు: అవినీతిని నిరోధించటం, స్త్రీల గౌరవాన్ని కాపాడటం, పునర్నిర్మాణ కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రజాజీవనాభివృద్ధి, ప్రతి గ్రామానికి మంచినీటి సదుపాయం, పార్టీ ఫిరాయింపుల నిషేధం, పత్రికా స్వేచ్ఛ, సమతౌల్యమైన పారిశ్రామికీకరణం, భూసంస్కరణల ద్వారా రైతాంగానికి సేవచేయటం, భూములు లేని నిరుపేదకార్మికులకు జీవనోపాధికి సరిపడే కేతనాలు, ప్రకృతి వైపరీత్యాలైన కరువులు, వరదల నుండి తగిన రక్షణ, పంచాయతీరాజ్ వ్యవస్థలకు తగినన్ని అధికారాల దత్తత, సంఘ విద్రోహశక్తుల నియంత్రణం, శాంతి భద్రతల పరిరక్షణ, ఎన్నికల సంస్కరణలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సర్వతో ముఖాభివృద్ధి మొదలైనవి ఉన్నాయి. జాతీయ స్థాయిలోని పార్టీలు ప్రజాసమస్యలను సరియైన విధంగా అర్థం చేసుకొని పరిష్కరించలేవని, అందువల్లనే తెలుగు దేశం ప్రాంతీయ పార్టీగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని రామారావు అన్నారు.

BRAOU

10.9 పార్టీ నిర్మాణం

ఆరంభంలో తెలుగుదేశం పార్టీకి పటిష్టమైన వ్యవస్థాపర నిర్మితిలేనప్పటికీ, క్రమంగా పార్టీ నిర్మాణపు రూపకల్పనను చేపట్టారు. పార్టీ నియమావళి ప్రకారం 18 సంవత్సరాలు నిండిన, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాసులు తెలుగుదేశం పార్టీ లక్ష్యాలు, ఆశయాలు, ప్రణాళికలతో ఏకీభవించే వారంతా సభ్యత్వం స్వీకరించ అర్హులు. పార్టీ సభ్యత్వం రెండు రకాలు. మొదటిది ప్రాథమిక సభ్యత్వం రెండవది క్రియాశీల సభ్యత్వం. ప్రాథమికంగా గ్రామ స్థాయిలో పార్టీ గ్రామ విభాగం ఉంటుంది. దీనికి జనరల్ బాడీ, కార్య నిర్వాహక వర్గం ఉంటుంది. గ్రామస్థాయిపైన మండల కమిటీలు వ్యవస్థీకృత మయ్యాయి. ఆపైన ప్రతి జిల్లాకు పార్టీ శాఖ ఏర్పాటు ఉంది. జిల్లాశాఖలో అధ్యక్షుడు, కార్యదర్శి, ఇద్దరు సంయుక్త కార్యదర్శులు, కోశాధికారి, తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులుంటారు. జిల్లాశాఖల కార్యవర్గ సభ్యులు, పార్లమెంటు, శాసనసభ సభ్యులు రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశ సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర స్థాయిలో ఒక సర్వ సభ్య సమావేశం, పార్టీ కార్యనిర్వాహక వర్గం, పోలిట్ బ్యూరో ఉంటాయి. వార్షిక సమావేశాలను మహా నాడులను నిర్వహించటం రాష్ట్ర పార్టీ ప్రధమ కర్తవ్యం. పార్టీకి సంబంధించిన అన్ని ప్రధాన విషయాలపై రాష్ట్ర పార్టీ యే నిర్ణయాలు చేస్తుంది. పార్టీ అధ్యక్షుడ్ని కూడా ఎన్నుకొంటుంది. పార్టీ అధ్యక్షునికి విస్తృతమైన అధికారాలున్నాయి. అధ్యక్షుడే రాష్ట్ర పార్టీ కార్య నిర్వాహక వర్గాన్ని నియమిస్తారు. పార్టీలోని ఇతర అధికారులైన

ఉపాధ్యక్షుడు, కోశాధికారి, ప్రధానకార్యదర్శిని పార్టీ అధ్యక్షుడే నియమిస్తారు. పార్టీ సమావేశాలను ప్రధాన కార్యదర్శి ఏర్పాటు చేస్తారు. పార్టీ తీర్మానాల అమలు పరచే భాధ్యత కూడా ఆయనదే. పాలిట్ బ్యూరోలో పార్టీ అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శితో సహా మరొక అయిదుగురు సభ్యులుంటారు. పాలిట్ బ్యూరో యే పార్టీ విషయాలను విధానాలను చర్చించి నిర్ణయిస్తుంది. వీటితోబాటుగా పార్టీ అనుబంధ సంస్థలుగా తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి, తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఉన్నాయి. తెలుగు దేశం పార్టీ ఒక వినూత్న పంథాలో రాష్ట్రంలో పార్టీ నిర్మాణాన్ని సంతరించుకొంది.

10.10 రాష్ట్ర శాసనసభ ఎన్నికలు - 1983

1983 ఆరంభంలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు ప్రకటించటానికి పూర్వమే తెలుగుదేశం పార్టీ ఎన్నికల ఏర్పాట్లు చేసుకోవటం మొదలుపెట్టింది. కాంగ్రేసేతర ప్రతిపక్షాలన్నింటిని కూడగట్టి సమైక్యంగా ఎన్నికలబరిలో నిలవాలని రామారావు ఆశించారు. అయితే మొదటినుంచి కాంగ్రెసుకు, ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైనన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ పోటి చేస్తుందని ప్రకటిస్తూ వచ్చారు. మొదట్లో జనతా, లోక్‌దళ్, భారతీయ జనతాపార్టీ, కాంగ్రెసు (ఎస్) రిపబ్లికన్ పార్టీలు కలిసి ప్రోగ్రెవ్ డెమోక్రాటివ్ ఫ్రంట్‌ను ఏర్పరచుకొన్నారు. రాష్ట్రంలోని ఉభయ కమ్యూనిస్టుపార్టీలు కూడా అవగాహనకు వచ్చి తెలుగుదేశం పార్టీతో సీట్ల సరుదుబాటుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. సీట్ల పంపిణీ విషయంలో తెలుగుదేశం పార్టీ, ఇతర పార్టీలు పరస్పరం అత్యధికస్థానాలును కోరాయి. తెలుగుదేశం పార్టీ సామర్థ్యాన్ని ఇతర కాంగ్రేసేతర పార్టీలు సరిగ్గా అంచనా వేయలేక పోయాయి. పర్యవసానంలో అభిప్రాయబేధాలు అధికమై సీట్ల సరుదుబాటు ప్రయత్నాలు ఫలించలేదు. మేనకాగాంధి నాయకత్వంలోని సంజయ విచార్ మంచ్ మాత్రమే సీట్ల సరుదుబాటు చేసుకొని ఐదు స్థానాల్లో పోటీకి అభ్యర్థులను నిలిపింది. తెలుగుదేశం, సంజయవిచార్ మంచ్‌లు కలిసి మొత్తం 293 స్థానాల్లో పోటీ చేశాయి. 1983 ఫిబ్రవరిలో జరగాల్సిన ఎన్నికలను కాంగ్రెసు ప్రభుత్వం 1983 జనవరి ఆరంభంలోనే జరిపించింది. ఎంతో ఆసక్తికరంగా జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కాంగ్రెసును ఓడించి అత్యధిక స్థానాలు పొంది రాష్ట్రంలో ప్రభుత్వ భాధ్యతలను స్వీకరించింది. కాంగ్రెసు ఓటమి, తెలుగుదేశం విజయం రాజకీయ పరిశీలకులను ఆశ్చర్యపరచింది. మిత్ర పక్షంగా పోటీచేసిన సంజయవిచార్ మంచ్ నాలుగు స్థానాలను గెలుచుకోగా తెలుగుదేశం పార్టీ 199 స్థానాలను గెలుచుకొంది. శాసనసభలో మూడింట రెండు వంతుల మెజారిటీని సంపాదించింది. ఇందిరా కాంగ్రెసుకు 60, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి 5, భారత కమ్యూనిస్టు పార్టీకి 4, భారతీయ జనతాపార్టీకి 3, జనతాపార్టీకి 1, స్వతంత్రులు ఇతరులు 18 స్థానాల్లో విజయం సాధించారు. కాంగ్రెసు పార్టీలోని ఎందరో అతిరధ మహారధులు ఓడిపోయారు. కాంగ్రెసుకు కంచుకోటగా భావించిన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం ఒక చరిత్రాత్మక సంఘటన. ఈ పరిణామం జాతీయ అంతర్జాతీయ పరిశీలకులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తింది.

10.11.0 తెలుగుదేశం పార్టీ విజయానికి కారణాలు

రాష్ట్ర శాసనసభకు 1983 ఆరంభంలో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి కారణాలు చాలా ఉన్నవి. తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నిశ్చయాత్మక కారకాలతోబాటు, ఇందిరా కాంగ్రెసు వ్యతిరేకాత్మక కారకాలు కూడా వాటివాటి స్థాయిలో దోహదం చేశాయి.

BRAOU

10.11.1. సమ్మోహక నాయకత్వం

1971 నుండి భారతదేశ రాజకీయాలను ఇందిరాగాంధీ సమ్మోహక నాయకత్వం నిర్దేశిస్తూ వచ్చింది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల ఎన్నికలలో ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెసు పార్టీ విజయాలను సాధిస్తూ ప్రభుత్వాలను ఏర్పాటుచేసింది. 1977 లోక్‌సభ ఎన్నికలలో ఉత్తర భారతంలో కాంగ్రెసు పార్టీ పరాజయం పొందినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇందిరాగాంధీ ప్రభావం తగ్గలేదు. వివిధములైన సంక్షేమ పథకాలద్వారా బలహీన వర్గాలలో ఆమెపట్ల ఆరాధ్యభావం బాగా పెరిగింది. ప్రసారసాధనాలన్నింటిలోనూ చలనచిత్ర రంగం చాలా శక్తవంతమైన మాధ్యమం (Media). దాదాపు 300 పైగా చలన చిత్రాలలో విభిన్నమైన పాత్రలు పోషించిన ఎన్. టి. రామారావు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చిరపరిచితుడేగాక, అతనిపట్ల విభిన్న వర్గాల ప్రజలు ఎంతో అభిమానాన్ని పెంచుకొన్నారు. పౌరాణిక పాత్రలైన రాముడు, కృష్ణుడు పాత్రలలో అతని నటనా కౌశల్యంవల్ల, అతడు నిజంగా దివ్యపురుషుడే నన్నభావం కొంత మంది హృదయాల్లో నెలకొంది. సాంఘిక చిత్రాలలో అతడు పోషించిన నాయకపాత్రలవల్ల, అతడు నిజంగా దీనజనుల పాలిటి ఆశాదీపమని, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే మహానుభావుడన్న భావం ప్రజల్లో నాటుకొనిపోయింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపు నలుమూలలనుండి తిరుపతి శ్రీవెంకటేశ్వరస్వామి సన్నిధికి మరి ఇతర ప్రాంతాలకు తీర్థయాత్రలకని బయలుదేరిన వారందరూ పర్యటనలో అంతర్భాగంగా మద్రాసునగరం దర్శించి తమ అభిమాన సినిమా నటుల ఇండ్లకువెళ్ళి కలవటం సాంప్రదాయమైంది. అలాంటి సందర్భాలలో ఎవరు విప్పుడు వెళ్ళినా రామారావు చిరునవ్వుతో పలకరించి కుశల ప్రశ్నడగటం ద్వారా ప్రజలకు చాలా సన్నిహితుడయ్యారు. రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించేనాటికి ప్రజల్లో అతని పట్ల గౌరవాభిమానాలు పెరగటమేకాక వివిధ ప్రాంతాలలో లెక్కకు మిక్కిలి అభిమాన సంఘాలు వ్యవస్థీకృతమయ్యాయి. ఈ అభిమాన సంఘాలు పనికట్టుకొని రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీకి ప్రచారం చేసి పెట్టాయి. అప్పటిదాకా ఇందిరాగాంధీ సమ్మోహక నాయకత్వం పట్ల ఆకర్షితులైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు 1983 రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో రామారావు సమ్మోహక నాయకత్వ ప్రభావాన్ని తిరస్కరించలేని స్థితికి చేరుకొన్నారు. రెండు సమ్మోహక నాయకత్వాల మధ్య పోటీలో, క్షీణదశయందున్న ఇందిరాగాంధీ నాయకత్వం రామారావు సమ్మోహక నాయకత్వపు ధాటికి తట్టుకోలేక పోయింది. పర్యవసానంలో తెలుగుదేశం పార్టీ అనూహ్యమైనరీతిలో విజయం పొందింది.

10.11.2. కులం ప్రభావం

ఆంధ్రప్రదేశ్‌లో గల ప్రాబల్య కులాలలో కమ్మకులం ప్రధానమైంది. రాష్ట్ర జనాభాలో వీరిది 8 శాతం. వీరిలో ఎక్కువ మంది కోస్తాజిల్లాలలో ఉన్నప్పటికీ గత కొన్ని దశాబ్దాలుగా రాష్ట్రంలో నీటి పారుదల సౌకర్యాలు మెరుగైన ప్రాంతాలకు వలసవెళ్ళి స్థిర నివాసాలేర్పచుకొన్నారు. రాష్ట్ర వ్యవసాయ, వర్తక, వాణిజ్య రంగాలలో గణనీయమైన అభివృద్ధిని సాధించిన వీరు రాష్ట్ర రాజకీయాలలో కూడా ప్రభావపంతమైన పాత్రను పోషిస్తున్నారు. ఈ కులానికి చెందినవారు కేంద్ర, రాష్ట్ర స్థాయిలలో మంత్రి పదవులు, కీలక రాజకీయ పదవులు నిర్వహించినా వారికి ముఖ్యమంత్రి పదవి లభించలేదు. వీరితో పోల్చినప్పుడు జనాభాలో 12 శాతంగల రెడ్లు, వెలమలు, ఒక సందర్భంలో హరిజనుడు ముఖ్యమంత్రులయ్యారు. పదవిలో కొనసాగారు. ఇందుకు పోటీగా తమ కులంవాడు ఎందుకు ముఖ్యమంత్రి కారాదన్న ఆశ కమ్మకులస్థులలో అంతర్లీనంగా ఉండేది. 1978 రాష్ట్ర శాసనసభ ఎన్నికల తరువాత రాష్ట్ర రాజకీయాలలో కమ్మ కులస్థుడైన నాదెండ్ల భాస్కరరావు ముఖ్యనాయకుడుగా

BRAOU

ఎదుగుతున్న దశలో అప్పటి ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, టంగుటూరి అంజయ్యతమ మంత్రి వర్గాల నుండి వారిని తొలగించారు. ఇందువల్ల కమ్మ కులస్థులలో ఒక విధమైన నిరాశా నిస్పృహలు స్థానం పొందాయి. పర్యవసానంలో సంభవించిన మార్పులలో తెలుగుదేశం పార్టీ స్థాపన ఒకటి. కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీని రూపొందించటంలో రామారావు ప్రయత్నాలకు నాదెండ్ల భాస్కరరావు తోడయ్యారు. పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమికను నిర్వహించారు. కాంగ్రెసు పార్టీ కేంద్రీకృత విధానాల వల్ల వ్యాపార రంగంలో జాతీయ స్థాయి పెట్టుబడి దారీ వర్గం తెలుగుదేశం వంటి ప్రాంతీయ పార్టీల వల్ల తమకు లాభం చేకూరుతుందని భావించారు. ప్రాంతీయ పార్టీ గెలవటంవల్ల ఎక్కువ రాయితీలు పొందగలమని ఊహించుకొన్నారు. ప్రాంతీయ పెట్టుబడి దారీ వర్గాలలో కమ్మ కులస్థులు ప్రధానమైన వర్గం. అందువల్ల తెలుగుదేశం ఆవిర్భావంవల్ల లాభం చేకూరగలదన్న ఆశతో ప్రాంతీయ వ్యాపార వర్గాలు ప్రధానంగా కమ్మకులస్థులు తమ అర్థ బలాన్ని అంగ బలాన్ని సమకూర్చ చొరవ తీసుకొన్నారు. ఈ విధంగా నాదెండ్ల భాస్కరరావు నైపుణ్యం, రామారావు ఆకర్షణ, రామోజీరావు పత్రికాబలం, వ్యవసాయ వ్యాపార రంగాలలో బలమైన శక్తి సామర్థ్యాలుగల కమ్మకులస్థుల సహాయ సహకారాలు తెలుగుదేశం పార్టీకి అందివచ్చాయి.

10.11.3. పత్రికలు

ప్రజాస్వామ్య వ్యవస్థలలో ప్రజాభిప్రాయాన్ని రూపొందించటంలో పత్రికలు ప్రముఖమైన పాత్రను నిర్వహిస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అవతరణ నాటినుండి 1983 రాష్ట్రశాసనసభ ఎన్నికలు ముగిసే దాకా వివిధ వార్తా పత్రికలు గణనీయమైన పాత్రను నిర్వహించాయి. వీటిలో బాగా ప్రాచుర్యంగల "ఈనాడు" దిన పత్రిక తెలుగుదేశం పార్టీని ప్రజల ముందుకు తీసుకెళ్ళటంలో కొత్త పుంతలు తొక్కి పత్రికా ప్రపంచంలో నూతనాధ్యాయాన్ని సృష్టించింది. రాష్ట్రపు నలుమూలలా విస్తరించి ఉన్న విలేఖరుల ద్వారా ఈనాడు పత్రిక తెలుగుదేశం పార్టీ అభ్యర్థిత్వాన్ని కోరుతున్న వారి పూర్వరంగ విశేషాలను సేకరించి అభ్యర్థుల ఖరారులో ప్రముఖ పాత్రను నిర్వహించింది. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వాల వల్ల వివిధ రంగాలలో జరిగిన వైఫల్యాలను పేర్కొంటూ వార్తలు, వ్యాఖ్యలు, సంపాదకీయాల ద్వారా ఈనాడు పత్రిక బాగా సహాయపడింది. ఎన్. టి. రామారావు ఎన్నికల ప్రచార విశేషాలను ప్రజల మనస్సులలో హత్తుకునే లాగా పత్రిక ప్రచురించింది. పర్యవసానంలో ప్రజలలో కాంగ్రెసు పట్ల విముఖత తెలుగుదేశం పట్ల అనుకూలత వృద్ధి చెందింది. ఈ విధంగా తెలుగు దిన పత్రిక ఈనాడు తెలుగుదేశం పార్టీ విజయానికి ఒక బలమైన శక్తిగా సహకార మందిచ్చింది.

10.11.4. అవినీతి

1978 నుండి కాంగ్రెసు ప్రభుత్వాలపై అవినీతి ఆరోపణలు అధికమయ్యాయి. జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో కేంద్రంలో కాంగ్రెసు అధికారంలో లేకపోవటంవల్ల ఆపార్టీ సంస్థాగత వ్యవహారాలకు 1980 లోక్‌సభ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్‌లో గల కాంగ్రెసు ప్రభుత్వం సర్వ విధాలుగా సహాయపడింది. కాంగ్రెసు పార్టీకి నిధులు సమకూర్చటంలో రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీల పాత్రను నిర్వహించింది. ఈ సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి వివిధ మార్గాల ద్వారా నిధులు సేకరించి ఢిల్లీలోని కాంగ్రెసు పార్టీకి పంపిస్తున్నాడనే వదంతులకు బాగా ప్రచారం లభిం

BRAOU

చింది. ఇందుకు తోడు ముఖ్యమంత్రి షష్ఠిపూర్తి ఉత్సవాలు ఆర్భాటంగా చేయటంతో నిధుల సేకరణ పదంతులకు మరింత బలం చేకూరింది. చెన్నారెడ్డి పాలనలో ప్రతి ప్రభుత్వ నిర్ణయానికి, నియామకానికి, పదోన్నతికి, బదిలీకి, నిర్దిష్టమైన రేట్లు ఉండేవన్న ప్రచారం బాగా జరిగింది. ఈ సందర్భంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రతిపక్షనాయకుడు బాజ్‌పాయ్ చెన్నారెడ్డిని చందారెడ్డిగా సంభోదించారు. ముఖ్యమంత్రి స్థాయిలోనేగాక వివిధ మంత్రుల స్థాయిలలో కూడా అవినీతి ఆరోపణలు విచ్చలవిడిగా ప్రచారం పొందాయి. కాంగ్రెసు ప్రభుత్వంలో డబ్బుతో కాని పని ఏదీ లేదన్నది ప్రజల్లో వ్యాపించిపోయింది. కాంగ్రెసు నాయకులు, మంత్రులు లంచగొండి వారన్న ప్రచారం కాంగ్రెసుకు వ్యతిరేకంగానూ, తెలుగుదేశం పార్టీకి అనుకూలంగాను పనిచేసింది.

10.11.5. ముఖ్యమంత్రుల మార్పులు

1970 దశకం ఆరంభం నుండి కాంగ్రెసుపార్టీ కేంద్ర అధిష్ఠాన వర్గం రాష్ట్రాల ముఖ్యమంత్రుల నియామకాలు, తొలగింపులలో కొత్త ఒరవడిని సంతరించు కొంది. 1978 పిదప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాలలో అధిష్ఠాన వర్గం పాత్ర పరాకాష్ఠకు చేరుకొంది. 1978-83 మధ్య కాలంలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం నలుగురు నాయకులను ముఖ్యమంత్రులుగా చేసింది. ఒక ముఖ్యమంత్రిని తొలగించి మరొకరిని నియమించటం కాంగ్రెసు సాంప్రదాయమైంది. ఈ విధమైన కేంద్ర అధిష్ఠాన వర్గ ధోరణి వల్ల రాష్ట్ర కాంగ్రెసు నాయకుల్లోను, ప్రజల్లోను అసంతృప్తి ప్రబలి అనిశ్చిత రాజకీయ వాతావరణం నెలకొంది. ఫలితంగా తెలుగుదేశం పార్టీ నినాదమైన తెలుగు వారి ఆత్మ గౌరవానికి బలం చేకూరి ఆపార్టీ ఎన్నికల విజయానికి తోడ్పడింది.

10.11.6. కాంగ్రెసులో ముఠా తగాదాలు

ముఠా తత్వం, ముఠాలు ఏర్పడటం కాంగ్రెసు పార్టీ ప్రధాన లక్షణాలలో ఒకటి అయింది. సంస్థాగత పదవుల పంపకం, పార్టీ టిక్కెట్ల పంపకం, ముఖ్యమంత్రి మంత్రివర్గ సభ్యుల ఎంపిక, మంత్రి వర్గ నిర్మాణం మొదలైన విషయాలలో పార్టీలోని వారు వివిధ ముఠాల సభ్యులుగా వ్యవహరించటం సాంప్రదాయకతను సంతరించుకొంది. వివిధ నాయకులు తమ తమ ముఠా ప్రయోజనాల కొరకు అవసరమైతే పార్టీకి నష్టం చేకూర్చటానికి కూడా వెనుకాడరు. రాష్ట్ర అవతరణనుండి వివిధ నాయకుల పేర్లతో ముఠాలు స్థానం పొందాయి. వివిధ నాయకులు ముఖ్య మంత్రులు ఈ ముఠా సంస్కృతిని పోషిస్తూ వచ్చారు. చెన్నారెడ్డి మంత్రివర్గంలో వివిధ వర్గాలు వారివారి కారణాలవల్ల ముఖ్యమంత్రితో సహకరించలేదు. కొన్ని సందర్భాలలో నెలల తరబడి మంత్రివర్గ సమావేశాలు జరుగలేదు. అంజయ్య ముఖ్య మంత్రిగా ఉన్న కాలంలో ఆయన అనుసరించిన 'సంతృప్తి పరచువిధానం' వల్ల అత్యాశలుగల వారు అసంతృప్తి వర్గాలుగా కొనసాగి ప్రభుత్వ వ్యవహారసరళిని ఇబ్బందులు పాలు చేశారు. ఆ తరువాత ముఖ్యమంత్రుల కాలంలో కూడా అసంతృప్తి వర్గాలు ముఠా పోటీలను పెంపొందించాయి. 1983 రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల ఖరారు విషయంలో అసంతృప్తి చెందినవారు పార్టీని విడిచి వెళ్ళారు. కొంత మంది కాంగ్రెసు పార్టీలోనే ఉంటూ కాంగ్రెసు అభ్యర్థుల ఓటమికి పరోక్షంగా సహాయ పడ్డారు. కాంగ్రెసులోని ముఠా తగాదాలు ఆ పార్టీ ఓడిపోవటానికి పరోక్షంలో తెలుగుదేశం పార్టీ విజయానికి దోహదం చేశాయి.

BRAOU

10.11.7. కాంగ్రెసు అధిష్ఠాన వర్గం జోక్యం

ప్రజాస్వామ్య వ్యవస్థలలో ప్రత్యేకంగా సమాఖ్యలలో విధాన నిర్ణయాల వికేంద్రీకరణంవల్ల స్థానికుల భాగస్వామ్యం పెరిగి సమస్యలు సత్వరం పరిష్కారం అవుతాయి. భారత రాజ్యాంగం దేశంలో సమాఖ్య వ్యవస్థనే నిర్దేశించినప్పటికీ కేంద్రం, రాష్ట్రాలలో ఒకేపార్టీ అధికారంలో కొనసాగింది. రాష్ట్రాలకు సంబంధించిన నిర్ణయాలన్నీ కేంద్రీకృతమై పార్టీ అధిష్ఠాన వర్గం ఎక్కువగా జోక్యం చేసుకొంటున్నది. పర్యవసానంలో విధాన నిర్ణయ కేంద్రాలు రాష్ట్రాల నుండి కేంద్రానికి మారాయి. రాష్ట్ర పాలనా వ్యవస్థ విధాన నిర్ణయాలు ఢిల్లీలో చేయసాగారు. ముఖ్యమంత్రుల నియామకం, మంత్రివర్గ నిర్మాణం, ప్రభుత్వశాఖల కేటాయింపులు, పార్టీ, సంస్థాగత పదవుల నియామకాలు మొదలైన కీలకవిషయాలలో పార్టీ అధిష్ఠానవర్గం జోక్యం పెరగటంవల్ల, ప్రతి విషయంలోను నిర్ణయాలలో పార్టీ అధిష్ఠానవర్గం జోక్యం పెరగటంవల్ల, ప్రతి విషయంలోను నిర్ణయాలకు ఢిల్లీ పరిగెత్తటం అనవాయితీ అయింది. ఢిల్లీ ప్రయాణాలు కేంద్రనాయకులతో సంప్రదింపులవల్ల ప్రతి చిన్న విషయంలోను నిర్ణయాలు కేంద్రనాయకులకే వదలి వేయ సాగారు. స్థానిక పరిస్థితులకు భిన్నంగా కేంద్రనాయకులు నిర్ణయాలు చేయసాగారు. ఫలితంగా కాంగ్రెసు వ్యవహార సరళిపట్ల ప్రజలలో ఏహ్య భావం పెరిగింది.

10.11.8. కార్యక్రమాల అమలులో వైఫల్యాలు

కేంద్ర రాష్ట్రస్థాయిలలో కాంగ్రెసుపార్టీ ఎన్నో ముఖ్యమైన కార్యక్రమాలను ప్రకటించినప్పటికీ వాటిని ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలుపరచలేక పోయింది. అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న సమయంలో అమలు జరిపిన ఇరవై సూత్రాల పథకం మినహా ఇతర కార్య క్రమాలను అమలు పర చటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. 1978 తరువాత ముఖ్యమంత్రులైన వారెవ్వరూ బలహీన వర్గాల సంక్షేమానికి ఉద్దేశించిన కార్యక్రమాల అమలులో తగినంత శ్రద్ధ చూపలేదు. 1980 లోక్‌సభ ఎన్నికల తరువాత మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రధానమంత్రి ఇందిరాగాంధీని ఆరాధించటంలోనే పోటీలు పడ్డారుకాని ప్రజోపయోగ కార్యక్రమాలు అమలును అంతగా పట్టించుకో లేక పోయారు. వీటితోబాటు దేశంలో ద్రవ్యోల్బణం పెరగటంవల్ల మధ్య తరగతి వర్గాల కొనుగోలు శక్తి క్షీణించింది. కాంగ్రెసు నాయకుల ప్రకటనలు కేవలం ఎన్నికల ప్రచార వాగ్దానాలే అన్న భావం ప్రజల్లో నాటుకు పోయింది. ఇది కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఓటు చేయటంలో దోహదం చేసింది.

10.11.9. స్త్రీ ఓటర్లు

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు రాష్ట్రంలో స్త్రీ ఓటర్లలో చాలా భాగం ఇందిరా గాంధీ సమ్మోహక నాయకత్వపు ప్రభావంతో కాంగ్రెసుకే ఓటు వేసేవారు. కాని మహిళల వికాసానికిగాని, వారి ప్రయోజనాల సాధనకుగాని రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలను చేపట్టలేదు.

తెలుగుదేశం పార్టీ తన ప్రణాళికలలో స్త్రీలకు తగిన రక్షణలు కల్పిస్తాయని పురుషులతో సమానంగా ఆస్తి హక్కు కల్పిస్తామని, మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వటంవల్ల స్త్రీ ఓటర్లు దానివైపుకు మొగ్గుచూపారు.

BRAOU

10.11.10. ఎన్నికల ప్రణాళిక

తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో చాలా ఆకర్షణీయమైన కార్యక్రమాలను ప్రకటించింది. తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కాపాడతామనటం చాలా ప్రధానమైంది. ఆంధ్రుల సంస్కృతీ వికాసానికి చర్యలు చేపట్టటం, వ్యవసాయాభివృద్ధికి అవసరమైననీటి పారుదల సౌకర్యాలు, రైతులకు గిట్టుబాటు ధరలు, రెండు రూపాయలకు కిలోబియ్యం, బడిపిల్లలకు మధ్యాహ్నం భోజన పథకం, ఉద్యోగుల సంక్షేమం, బలహీన వర్గాల సంక్షేమం, మహిళా వికాసం, మహిళలకు ఆస్తిహక్కులు, నిరుద్యోగులకు ఉపాధి సౌకర్యాల కల్పన, అవినీతిని నిర్మూలించి స్వచ్ఛమైన పాలనను అందించటం మొదలైన అంశాలకు ప్రాధాన్యమిచ్చారు. ఎన్నికల ప్రణాళిక వరంగా కూడా తెలుగుదేశం పార్టీ విధానాలు కాంగ్రెసు విధానాల కంటే వినూత్నంగాను, ఆకర్షణీయంగాను ఉండటం ఓటర్లను బాగా ఆకర్షించింది.

1970 దశకంలో వివిధ కాంగ్రెసు ప్రభుత్వాలు హరిజన గిరిజన వర్గాల కొరకు వివిధ జనాకర్షణ పథకాలను చేపట్టాయి. ఇండ్ల స్థలాలను కేటాయించటం, గృహ నిర్మాణానికి సహాయం, నీటిపారుదల, పాడి పరిశ్రమ విషయాలలో సబ్సిడీలు రాయితీలు కల్పించటం వల్ల కాంగ్రెసు ప్రభుత్వాలు కేవలం హరిజన గిరిజనులకే సహాయం చేస్తున్నాయని ఇతర వెనుకబడిన వర్గాలకు తగిన సహాయం చేయడం లేదనే భావంవల్ల వెనుకబడిన వర్గాలలో అపోహలు ఏర్పడ్డాయి. వీరిలో కాంగ్రెసు పట్ల పరాయీకరణ భావం వృద్ధి చెందింది. వెనుకబడిన ఓటర్లు కాంగ్రెసును వదలి తెలుగుదేశం పార్టీకే ఓటు వేశారు. రాష్ట్ర జనాభాలో దాదాపు 45 శాతం కల వీరు ఎన్నికల ఫలితాలను బాగా ప్రభావితం చేశారు. 1982 సంవత్సరం ఎన్నికల సంవత్సరమైనందున రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ తమ కోర్కెలను సాధించు కొనేందుకు ప్రభుత్వంతో జరిపిన సంప్రదింపులు విఫలమైనందున సమ్మెకు పూనుకున్నారు. సమ్మె ఉధృతంగా కొనసాగుతున్న సమయంలో ఎన్. టి. రామారావు వారి కోర్కెల పట్ల సానుభూతి తెలిపి, తాము అధికారంలోకివస్తే ప్రభుత్వం - ఉద్యోగుల మధ్య సామరస్య వాతావరణం కల్పిస్తామన్నారు. ఈ విధంగా ఎన్నికల నిర్వహణలో ప్రధానపాత్ర నిర్వహించే ప్రభుత్వోద్యోగుల మద్దతును పొందారు. 1978 నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణా ప్రాంతంలో నక్సలైట్ ఉద్యమం బాగా తీవ్రతరమైంది. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాదు జిల్లాలలో నక్సలైట్లు దాదాపు సమాంతర ప్రభుత్వాన్ని నిర్వహించసాగారు. భూస్వాములను దోపిడీదారులను హింసించడం, హత్యలు చేయటం, ప్రభుత్వోద్యోగులను రాజకీయ నాయకులను కిడ్నాప్ చేయటం మొదలైన కార్యక్రమాలను చేపట్టారు. ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా వారి ఉద్యమాన్ని అణచివేసే కార్యక్రమంలో భాగంగా కఠినమైన శాసనాలను ఉపయోగించింది. ఫలితంగా "ఎదురుకాల్పుల"లో ఎంతో మంది నక్సలైట్లు మరణించారు. అయినా ఉద్యమ తీవ్రత తగ్గలేదు వారికి పలుకుబడి గల ప్రాంతాలలో వారి మాటలకు అడ్డు ఆపులేకుండా పోయింది. ఈ సమయంలో తెలంగాణా ప్రాంతాన్ని పర్యటిస్తున్న ఎన్. టి. రామారావు నక్సలైట్లు దేశభక్తులని పొగిడి వారి సహకారాన్ని అర్థించటం తెలుగుదేశం పార్టీ విజయానికి పరోక్షంగా దోహదమైంది. దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా నిరుద్యోగ సమస్య క్రమంగా వృద్ధిచెందుతూ వచ్చింది. ప్రతి సంవత్సరం వేలాది మంది యువకులు వివిధ స్థాయిలలో విద్యాభ్యాసం పూర్తిచేసి ఉద్యోగాలు లభించక నిరుద్యోగంతో తీవ్రమైన అసంతృప్తికి గురై బాధలు పడసాగారు. చాలా కాలం తరువాత అంజయ్య ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో జరిగిన పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికలలో యువకులు గణనీయమైన స్థాయిలో పాల్గొనటం ఫలితంగా మార్పులను వాంఛించసాగారు. నిరాశా నిస్పృహలతో ఉన్న యువకులు, పాతకాలపు వృద్ధ నాయకులకు వెరచే యువకులు తెలుగు దేశాన్ని

BRAOU

ఆశాకిరణంగా భావించి దాని విజయానికి స్వచ్ఛందంగా కృషిచేశారు. రాష్ట్రంలో ప్రజాభిప్రాయాన్ని రూపొందించటంలో మార్చటంలో మేధావులు ప్రధానమైన పాత్రను నిర్వహిస్తారు. అత్యవసర పరిస్థితి కాలంనుండి కేంద్రం, రాష్ట్రాలలో కాంగ్రెసు పార్టీ వ్యవహార సరళిని గమనించిన మేధావులు ఆపార్టీ పట్ల విమర్శనాత్మక భావాలను వెలిబుచ్చటం, మార్పును ఆహ్వానించటం ప్రజల ఆలోచనాధోరణిని ప్రభావపరచింది. దాదాపు మూడూ శతాబ్దాల పాలనానుభవం కల కాంగ్రెసు పార్టీ ఓడిపోయి, శైశవదశలో గల తెలుగుదేశం పార్టీ విజయం పొందటానికి ఎన్నోకారకాలు, కారణాలు తోడ్పడ్డాయి.

10.12 తెలుగుదేశం పార్టీ ఓటమి - కారణాలు

1983 ఆరంభంలో అధికారం స్వీకరించిన తెలుగుదేశం పార్టీ ఒక్క సంవత్సర కాలంలోనే చీలికకు గురైంది. రెండుగా చీలిన తరువాత జరిగిన మార్పుల పరంపరలో తిరిగి ఎన్. టి. రామారావు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల బరిలో పరీక్షకుల నిలవాల్సి వచ్చింది. ఎన్నికలలో మెజారిటీ పొంది తిరిగి ప్రభుత్వాధికారాన్ని చేపట్టారు. అప్పటి నుండి తిరిగి 1989 సంవత్సరంలో ఎన్నికల వరకు తెలుగుదేశం పార్టీ అవిచ్ఛిన్నంగా ప్రభుత్వాన్ని నడిపింది. 1989 రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో పార్టీ ఘోర పరాజయాన్ని చవి చూసింది. 1983 ఎన్నికలలో వివిధ వర్గాల మద్దతు పొందిన తెలుగుదేశంపార్టీ క్రమంగా ప్రజలకు దూరమై అధికార పీఠాన్ని కోల్పోవాల్సి వచ్చింది. 1982 సంవత్సరంలో ప్రభుత్వోద్యోగుల పట్ల సానుభూతి చూపిన ఎన్. టి. రామారావు పదవి స్వీకరించాక వారి పట్ల కఠినమైన వైఖరిని ప్రదర్శించసాగారు. ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరాల నుండి 55 సంవత్సరాలకు తగ్గించారు. వారి LTC సౌకర్యం, స్వంత మండలాలు జిల్లాలలో పనిచేసే సౌకర్యాన్ని తొలగించటం, ప్రైవేటు ట్యూషన్లు నిషేధించటం, డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసును రద్దు చేయటం వంటి విధానాలవల్ల ప్రభుత్వోద్యోగులలో అసంతృప్తి బాగా ప్రబలిపోయింది. అంతకు ముందెన్నడూ ఐకమత్యంతో చేయని ప్రభుత్వ నాన్‌గెజిటెడ్ సంఘాలు మొదటి సారిగా సమైక్యమై ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా దాదాపు రెండు నెలల పాటు సమ్మెచేసారు. సమ్మె కాలంలో ఎన్నో అవాంఛనీయ సంఘటనలు జరిగాయి. ఫలితంగా తెలుగుదేశం పార్టీ దాదాపు ఆరు లక్షల సభ్యుల సంఖ్యాబలంగల ప్రభుత్వోద్యోగుల మద్దతును కోల్పోయింది. 1989 ఎన్నికలలో ఓటర్ల వయోపరిమితిని 21 సంవత్సరాలనుండి 18 సంవత్సరాలకు తగ్గించడంతో కొత్తగా లక్షలాది యువతీయువకులకు ఓటింగ్ హక్కు లభించింది. గతంలో తెలుగుదేశం పార్టీ విజయంలో ప్రధానపాత్ర నిర్వహించిన యువతీ యువకులకు ఆపార్టీ నిరాశా నిస్పృహాలను కలుగచేసింది. నిరుద్యోగ సమస్య తగ్గటానికి బదులు నానాటికి పెరుగుతూ వచ్చింది. ప్రభుత్వ రంగంలో ఖాళీలను భర్తీ చేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం ఆసక్తి కనబరచనందున యువకులు తెలుగుదేశం పట్ల విశ్వాసాన్ని కోల్పోయి మార్పును వాంఛించసాగారు. ప్రజారంజకమైన సబ్సిడీ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతీఏటా దాదాపు 300 కోట్ల రూపాయు వెచ్చించాల్సి వచ్చింది. దీనివల్ల తెలుగుదేశం పార్టీ పాలనా కాలంలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందనే విమర్శలు బాగా ప్రచారం పొందాయి. కాల క్రమంలో కిలో బియ్యం రెండు రూపాయిల పథకం పూర్వపు ఆకర్షణను కోల్పోయింది. లబ్ధి దారులు కొత్త పథకాలకై ఎదురు చూడసాగారు. పర్యవసానంలో బలహీన వర్గాలు తలస్తవైఖరి నవలంభించటంవల్ల తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రయోజనాలకు అమితమైన నష్టం కలిగింది.

గతంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల విజయానికి తోడ్పడిన "కమ్మకులం", 1989 ఎన్నికలలో ఆ పార్టీ ఓడి పోవడానికి ఒక ప్రధాన కారకమైందని పరిశీలకుల అభిప్రాయం. పార్టీ వ్యవస్థ పనిచేసే

DRAGU

విధానంలో, ప్రభుత్వ వ్యవహారాలలో కమ్మ కులాధిక్యత స్పష్టంగా గోచరించేదని విమర్శలు అనేవారు. ఎన్నికల సందర్భంలో ఆంధ్ర ప్రాంతంతోపాటు కమ్మ కులస్థులు చాలా తక్కువగా ఉన్న తెలంగాణా జిల్లాలలో కూడా కమ్మవారికి పార్టీ అభ్యర్థిత్వం లభించింది. ప్రభుత్వశాఖలలో కీలకమైన పదవులను అధిష్టించటంతోపాటు ప్రభుత్వకార్యాలయాల్లో పనిచేసే కమ్మ కులానికి చెందిన ఉద్యోగులు ప్రభుత్వం తమదేనన్న ధోరణిలో సహచరులతో ప్రవర్తించటం వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతింది. ఈనేపథ్యంలో కాంగ్రెసు పార్టీ శాసనసభ్యుడు వంగవీటి మోహనరంగాను విజయవాడ నగరం మధ్యలో హత్య చేయటంతో పెద్ద ఎత్తున విధ్వంసకాండ చెలరేగింది. ఈ విధ్వంసంలో కమ్మ కులస్థుల ఆస్తులకు బాగా నష్టం వాటిల్లింది. తదనంతరం పరిణామాల్లో కాపు కులంవారు తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా ధ్వజమెత్తారు. రాష్ట్రం మొత్తంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వాన్ని కమ్మ కులంతో జతచేసి ప్రచారం చేయటంవల్ల ఆపార్టీ ఎన్నికలలో అపారనష్టం కలిగింది. గతంలో తెలుగుదేశం పార్టీ విజయానికి చేయూత నిచ్చిన "ఈనాడు" దిన పత్రిక క్రమంగా తటస్థ వైఖరిని ప్రదర్శించింది. కాంగ్రెసుకు అనుకూలంగా ఉండే పత్రికలు తెలుగుదేశం ప్రభుత్వలోపాలను వైఫల్యాలను విమర్శనాత్మక విశ్లేషణలతో ప్రజల ముందుంచాయి. కాంగ్రెసు ప్రభుత్వం కాలంలో అవినీతి కేంద్రీకృతమై ఉండగా, తెలుగుదేశం పార్టీ హయాంలో పార్టీ, ప్రభుత్వంలోని కీలక వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతమైందని పరిశీలకుల అభిప్రాయం. పార్టీ నాయకుడు రామారావు నాచారం, గండిపేటలో నిర్మించిన కుటీరాల నిర్మాణంలోనూ, గండిపేటలో నిర్మించిన కట్టడాల విషయంలోనూ, రామక్రిష్ణ సినీస్టూడియో సంబంధ వ్యవహారాల్లోనూ కుంభకోణాలు జరిగాయన్న ఆరోపణల వల్ల కూడా తెలుగుదేశం పార్టీ అప్రతిష్టపాలైంది. సినిమా చాలా శక్తివంతమైన ప్రసార సాధనమైనందున తెలుగుదేశం పార్టీ ప్రతికూల వర్గాలు ఎన్. టి. రామారావు పాలనా శైలిని, లోపాలను, అవినీతిని ఎత్తిచూపుతూ సినిమాలను తయారుచేసి విడుదలచేయటంవల్ల ప్రజలలో తెలుగుదేశం పట్ల అయిష్టతాభావం బాగా వృద్ధి చెందింది.

1989 ఎన్నికలలో తెలుగుదేశం ఓటమికి కారణాలలో రాజకీయ కారకాలు కూడా ప్రధాన పాత్రను నిర్వహించాయి. కాంగ్రెసు పార్టీలోని కేంద్రీకృత ధోరణులను విమర్శించిన తెలుగుదేశం పార్టీ ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరించలేదు. కీలకమైన పదవులన్ని రామారావు బంధు వర్గానికే పరిమితమయ్యాయి. పార్టీ సంస్థాగత వ్యవహారాలలో ఎన్నికలకు బదులు నియామకాల పద్ధతిని అవలంభించటంవల్ల ఇష్టానిష్టాలు స్థానం పొంది నిజాయితీ పరులు దూరమయ్యారు. ప్రభుత్వ పదవుల పంపకంలో బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతం, బాగా స్థానం పొందాయన్న వార్తకు ప్రచారం లభించింది. ప్రభుత్వ వైఖ్యను రామారావు అల్లుడు పార్టీ కార్యదర్శి చంద్రబాబు నాయుడు పరిశీలించి తగిన సూచన లిచ్చాకనే నిర్ణయాలు తీసుకొంటున్నారన్న వార్త బాగా ప్రచారం అయింది. వాస్తవ అధికారాలు, రాజ్యాంగేతర శక్తుల చేతుల్లో ఉన్నాయన్న భావన ప్రబలమైపోయింది. పార్టీ శాసనసభ్యులు ప్రభుత్వాధికారులను ఒత్తిడిచేయరాదని, అధికారులు వారి సిఫారసులను అంగీకరించాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రియే స్వయంగా ప్రకటిస్తుండటంవల్ల శాసనసభ్యులు ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రభావితం చేసే శక్తిని కోల్పోయి నియోజక వర్గ నభ్యులకు దూరమయ్యారు. 1989 ఆరంభంలో బడ్జెటు రహస్యాలు ముందే బహిర్గతమయ్యాయన్న నెపంతో ముఖ్యమంత్రి మంత్రులందరి చేత రాజీనామా చేయించారు. రెండు పర్యాయాలు శాసన సభ్యులుగా ఎన్నికైన వారిలో చాలా మందికి పార్టీ టిక్కెట్లు ఇవ్వక కొత్త వారిని ఎంపిక చేశారు. వివిధ కారణాలవల్ల తెలుగుదేశం నాయకుల్లో ఎప్పటికీ ఏదో ఒక అభద్రతా భావంకొనసాగింది. కాంగ్రెసు పార్టీలో పలె తెలుగుదేశం పార్టీలో కూడా దాదాపు అల్లుళ్ళ మధ్య విభేదాలు వృద్ధి చెంది ముఠాలు ఏర్పడ్డాయి. వివిధ సందర్భాలలో పార్టీలోని సీనియర్ నాయకులు అవమానితులయ్యారు. పార్టీలో కొనసాగలేక నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, జూనారెడ్డి,

కె. ఇ. కృష్ణమూర్తి మొదలైనవారు పార్టీని విడిచివెళ్ళారు. అందులో కొందరు కాంగ్రెసుపార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ రామారావు కుటుంబ సంస్థగా పనిచేస్తున్నదన్న విమర్శకూడా లేకపోలేదు. అధికారంలో ఉన్న పార్టీవల్ల అసంతృప్తి, వ్యతిరేకతా భావం రామారావు వ్యక్తిగత ఆకర్షణ క్షీణత, శిష్ట వర్గాలలో పాలనా పద్ధతివల్ల అయిష్టత పెంపొందటం మొదలైన కారకాలు 1989 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఓడిపోవడానికి దోహదపడ్డాయి.

10.13 మజ్లిస్ - ఇత్తెహాదుల్ ముస్లిమీన్

పూర్వపు హైద్రాబాదు సంస్థానాన్ని మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలిస్తుండేవారు. స్వాతంత్ర్యోద్యమకాలంలో జాతీయస్థాయి రాజకీయాలు, స్థానిక పరిస్థితులచే ప్రభావితులైన ముస్లిం నాయకులు సంస్థానంలోని ముస్లింలను సమైక్య పరచి ఉద్యమించటానికి 1927లో మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థను స్థాపించారు. ఇస్లాం మత సిద్ధాంతాల ప్రాతిపదికగా ముస్లింలలోని వివిధ శాఖలను సంఘటిత పరచి వాటి అభ్యుదయానికి సమిష్టిగా కృషిచేయడం, ముస్లింల రాజకీయ ఆర్థిక సాంఘిక హక్కులను అవకాశాలను సంరక్షించటం హైద్రాబాదు సంస్థాన ప్రజలను పాలకుల పట్ల విధేయులుగా ఉండేటట్లు చేయటం సంస్థ ఉద్దేశ్యాలుగా ఉండేవి. సంస్థాన పాలకుడు ముస్లింల మతస్థుడు గనుక ప్రభుత్వ పదవులు కూడా ముస్లింలకే చెందాలని మజ్లిస్ నాయకులు వాదించేవారు. అంతేగాక ముస్లిం పాలకుడు తన బాధ్యతల నిర్వహణలో తన మతస్థులపైననే ఆధారపడాలని భావించారు. హైద్రాబాదు సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకై జరిగిన హిందూ ముస్లింల అల్లర్లు మజ్లిస్ ప్రజాదరణను పెంపొందించాయి. మజ్లిస్ సంస్థ శాఖలను జిల్లాలకు కూడా విస్తరించారు. వీరు సంస్థాన ప్రభువు నిజాంరాజును ముస్లింసార్వభౌమత్వానికి ప్రతీకగా ప్రకటించారు. హైద్రాబాదు సంస్థానం స్వతంత్ర రాజ్యంగా కొనసాగాలని, అందులో ఇస్లాం మతం అధికార మతంగా కొనసాగాలని మజ్లిస్ నాయకత్వం వాదించేది. 1940లో కాశింరజ్వీ మజ్లిస్ నాయకత్వాన్ని చేపట్టి మత వర్గ తత్వాన్ని పెంచి దానినొక సంకుచిత సంస్థగా మలచాడు. ఇస్లాం మత ఉద్ధరణకు ముస్లింల స్థితిగతులను మెరుగుపరచేటందుకు మజ్లిస్ మినహా మరొక మార్గంలేదన్న భావనను ప్రచారం చేశాడు. పై ఆశయాల సాధనకై రజ్వీ రజాకారులు అనే ఫాసిస్టు సంస్థను తీర్చి దిద్దాడు. హైద్రాబాదు సంస్థానాన్ని పాలించే హక్కు ముస్లింలకు దేవుడే ఇచ్చాడని, దానిని కాదనటం పాపాన్ని చేజేతులా కొనుక్కోవడమేనని రజ్వీ ప్రచారం చేశారు. సంస్థానంలోని వివిధ ప్రాంతాలలో రజాకారులు ఎన్నో అఘాయిత్యాలకు, అత్యాచారాలకు అమానుష కార్యక్రమాలకు పూనుకొన్నారు. ఈ పరిణామాల క్రమంలో నిజాం ప్రభువు సంస్థానం విలీనం విషయంలో రాజకీయపు ఎత్తుగడలు వేయటం, సమస్యను అంతర్జాతీయం చేసే ప్రయత్నాలు చేయడం చివరకు 1948 సెప్టెంబరులో భారత ప్రభుత్వ పోలీసు చర్యతో సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. అప్పటి మజ్లిస్ నాయకులు వారి సంస్థచేసిన పాపాల్లను అంగీకరిస్తూ సంస్థను రద్దుచేసినట్లు ప్రకటించారు. తిరిగి 1957 లో అబ్దుల్ వహీద్ ఓవైసీ నాయకత్వంలో మజ్లిస్ పునరుద్ధరించారు. దానిని అఖిల భారత మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్‌గా ప్రకటించుకొన్నారు. మజ్లిస్‌కు నిర్దిష్టమైన సైద్ధాంతిక ప్రాతిపదిక అంటూ ఏదీ లేదు. ముస్లింల జీవన పరిస్థితులలో అభివృద్ధి సాధించటం దాని ఆశయం. జాతీయ స్థాయిలో ముస్లిం మైనారిటీల జీవన పరిస్థితుల విచారణకు జాతీయ కమీషన్ను నియమించాలని మజ్లిస్ కోరింది. ఇస్లాం మతం, ఉర్దూభాష రెండూ మజ్లిస్‌కు ప్రాతిపదికలయ్యాయి. ఆర్థిక పునరావాసం, ముస్లింల ఆర్థిక పరిస్థితుల మెరుగుదలకు ప్రత్యేక నిధి ఏర్పాటును మజ్లిస్ కోరింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో ముస్లింలకు రిజర్వేషన్లు వర్తింపచేయాలని కోరుతున్నది. రాజకీయాలే ముస్లింల జీవన పరిస్థితులకు కారణమని, రాజకీయ ఆయుధం ద్వారానే

వారి జీవన పరిస్థితులను మెరుగుపరచుకోవచ్చని మజ్లిస్ భావన. ప్రతి రాష్ట్రంలోను ముస్లింల సంక్షేమం కొరకు ప్రత్యేక ప్రభుత్వశాఖలు ఏర్పాటు కావలన్నదాని కోరిక. ముస్లింల వ్యక్తిగత శాసనాల్లో ప్రభుత్వ జోక్యాన్ని వ్యతిరేకిస్తున్నది. ముస్లింలకు వారి వాక్ఫ్ ఆస్తులను నిర్వహించుకునే అధికారం కావాలంటున్నది.

ఆదినుండి మజ్లిస్ కాంగ్రెసు పార్టీని వ్యతిరేకిస్తున్నది. దేశం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలకు వైఫల్యాలకు కాంగ్రెసు యే కారణమని బహిరంగంగా ప్రకటించిం.ది. కాంగ్రెసు ఓడిపోవటం దాని లక్ష్యమైంది. హైద్రాబాద్ నగరంలో మున్సిపల్ కార్పొరేషను ఎన్నికలలో పాల్గొనటం ప్రారంభించి క్రమేణా శాసనసభ, లోక్‌సభ ఎన్నికలలో పాల్గొంటూ వస్తున్నది. హైద్రాబాదు నగరంతోబాటు, తెలంగాణా లోని కొన్ని జిల్లాలలో మజ్లిస్ పోటీ చేస్తున్నప్పటికీ, దానికి ప్రధానమైన మద్దతు నగరం నుండి మాత్రమే లభిస్తున్నది. 1962 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఒకస్థానం, 1967 ఎన్నికలలో మూడు స్థానాలు, గెలుచుకొని క్రమంగా తన ఎన్నికల బలాన్ని పెంపొందించకుంటూవస్తున్నది. మొదట భారతీయ జనసంఘ్, పిదప, భారతీయ జనతాపార్టీల పట్ల పెరుగుతున్న ప్రజాదరణ, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం, కాంగ్రెసుపార్టీ పరిస్థితి, తరచుగా జంటనగరాలలో సంభవిస్తున్న మతపరమైన అల్లర్లు, సలాఉద్దీన్ ఒవైసీ నాయకత్వం మొదలైన కారణాలవల్ల మజ్లిస్ శాసనసభలో తన బలాన్ని పెంచుకోవడమేగాక హైద్రాబాద్ లోక్‌సభ స్థానాన్ని కూడా గెలుచుకొంటున్నది. వీటితోపాటు 1987 లో హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో విజయం సాధించి మేయరు పదవిని సంపాదించుకొంది. ఇటీవలి కాలంలో మజ్లిస్ పార్టీలో చాలా మార్పులు సంభవించాయి. పార్టీలో ఎదురు లేని నాయకుడుగా చలామణి అయిన సుల్తాన్ సలాఉద్దీన్ ఒవైసీ వ్యవహార సరళి తీవ్ర విమర్శలకు గురైంది. ఫలితంగా పార్టీ చీలి మరొక వర్గం ఏర్పడింది. ఏది ఏమైనా రాష్ట్రంలో మజ్లిస్ ఒక రాజకీయ పార్టీగాకంటే, సమర్థవంతమైన ప్రభావవర్గంగా పనిచేస్తున్నది. ప్రభుత్వం ద్వారా నగరంలో ముస్లింలకు కొన్ని రాయితీలు పొందటంలో సఫలీకృత మవుతున్నది.

BRAOU

10.14 తెలంగాణా ప్రజాసమితి

రాష్ట్రంలో ప్రాంతీయ ఉద్యమం ఫలితంగా ఏర్పడి అనతి కాలంలోనే అదృశ్యమై పోయిన వివిధ ప్రాంతీయ పార్టీలలో తెలంగాణా ప్రజాసమితి ఒకటి. 1969లో తెలంగాణా ప్రాంతంలో జరిగిన ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమ పర్యవసానంగా పార్టీ ఏర్పడి ఎన్నికల రంగంలో కాంగ్రెసుతోపాటీకి నిలిచింది. రాష్ట్రాల జిల్లాలను ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేసే విషయంలో అనుకూల ప్రతికూల వాదాలు తల ఎత్తాయి. వివిధ అంశాలను పరిశీలించిన రాష్ట్రాల పునర్విభజన సంఘం ఆంధ్రరాష్ట్రంతో తెలంగాణా ప్రాంత విలీనాన్ని వాయిదా వేయాలని సిఫారసు చేసింది. ఇందుకు భిన్నంగా తెలుగుభాష మాట్లాడే వారందరికీ ఒకే రాష్ట్రాన్ని ఏర్పాటుచేయాలని వివిధ స్థాయిలలో ఒత్తిడితేవటంవల్ల, కేంద్రప్రభుత్వ నాయకుల చొరవతో ఢిల్లీలో ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల నాయకులతో సమావేశం ఏర్పాటు అయింది. ఇందులో తెలంగాణా నాయకుల కోరికమేరకు తెలంగాణా ప్రాంత ప్రజలకు రక్షణలతో కూడిన పెద్ద మనుష్యుల ఒప్పందం జరిగింది. పర్యవసానంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణ జరిగింది.

1956 నుండి 1968 మధ్య కాలం వరకు జరిగిన పరిణామాల అనుభవం ఆధారంగా తెలంగాణా ప్రాంత ప్రజలలో క్రమంగా అసంతృప్తి పెరిగింది. ఆంధ్రప్రాంత నాయకులు ఉద్దేశ్య పూర్వకంగా పెద్దమనుష్యుల ఒప్పందంలోని నిబంధనలను ఉల్లంఘించటం, నిర్లక్ష్యం చేయటం వల్ల తెలంగాణా ప్రాంతం ఆంధ్ర ప్రాంత వాసుల దోపిడీకి గురౌతున్నదని బహిరంగ ఆరోపణలు చేయసాగారు. తెలంగాణా ఉద్యోగులలో ప్రారంభమైన ఉద్యమం అనతి కాలంలో ఉద్యమం ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమంగా రూపొందింది. ఊరేగింపులు, సమావేశాలు, సదస్సులు, బంద్‌లతో ప్రారంభమైన ఆందోళన, క్రమంగా హింసాయుతమై ప్రభుత్వ ప్రయివేటు ఆస్తులను ధ్వంసం చేసేస్థాయికి చేరుకొంది. ఆరంభంలో సరియైన నాయకత్వం లేనందున వివిధ వర్గాలు విభిన్న మార్గాలను అనుసరించాయి. ఈ క్రమంలో 1969 ఫిబ్రవరి నెలలో తెలంగాణా ప్రాంతపు మధ్యతరగతి మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, జర్నలిస్టులు, న్యాయవాద వర్గాలు కలిసి తెలంగాణా పీపుల్స్ కన్వెన్షనును ఏర్పాటు చేశారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంలోనే తెలంగాణా ప్రజలకు న్యాయంచేకూరగలదని కన్వెన్షను ప్రకటించింది. ఈ కన్వెన్షనును ఏర్పాటుచేసినవారే తరువాత తెలంగాణా ప్రజాసమితి పార్టీ స్థాపనకు ముందంజవేశారు. తెలంగాణా పీపుల్స్ కన్వెన్షను విద్యార్థి ఉద్యోగసంస్థల ఆందోళనా కార్యక్రమాన్ని గట్టిగా బలపరిచింది. ఉద్యమంలో భాగంగా తెలంగాణా బంద్ విజయ వంతం కావటం, తెలంగాణా విద్యార్థుల కాన్వరెన్సు, తెలంగాణా ఉద్యోగి సంఘాల ఆందోళనా కార్యక్రమాలు మొదలైనవన్నీ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం కొరకు అనుకూల వాతావరణాన్ని ఏర్పరచగల్గాయి. ఈనేపథ్యంలో తెలంగాణా పీపుల్స్ కన్వెన్షన్ నాయకులు దానిని తెలంగాణా ప్రజాసమితిగా రూపొందించారు. ఈ విధంగా వివిధ వర్గాలు పాల్గొనేందుకు వీలైన విశాల వేదికగా కమిటీ ఏర్పడింది. దీనికి మదన్ మోహన్ అధ్యక్షులు ఎన్. వెంకట్రామరెడ్డి ప్రధాన కార్యదర్శి. ఆదిలో తెలంగాణా ప్రజాసమితి ఒక రాజకీయయేతర సంస్థగా ఉండేది. ప్రత్యేక తెలంగాణారాష్ట్రం సాధించటం దాని ఆశయం. కాని కాలక్రమేణా కాంగ్రెసు పార్టీతో అసంతృప్తి చెందిన నాయకులు, ఇతర పార్టీలవారు ప్రవేశించారు. 1969 ఏప్రిల్‌లో రాష్ట్ర శాసనమండలికి జరిగిన ఎన్నికలలో కార్యదర్శి వెంకట్రామారెడ్డి సభ్యులుగా ఎన్నికయ్యారు. ఇది తెలంగాణా ప్రజాసమితికి ఎంతో ఉత్సాహాన్ని కలుగజేసింది. ఆ పిదప తెలంగాణా ప్రజాసమితిని విస్తృత పరచి పటిష్టం చేసేందుకు తగిన చర్యలు తీసుకొన్నారు. రాజకీయ వనవాసం చేస్తున్న మర్రి చెన్నా రెడ్డిని ఆహ్వానించి తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులుగా ఎంచుకొన్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధన ఉద్యమకాలంలో రాష్ట్ర కాంగ్రెసు పార్టీలో పెద్ద అలజడి చెలరేగింది. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర వాదనను అంగీకరించే రాష్ట్ర మంత్రులు కాంగ్రెసు శాసన సభ్యులు కాంగ్రెసు నుండి బయటికివచ్చి తెలంగాణా కాంగ్రెసు పార్టీ, తెలంగాణా యునైటెడ్ ఫ్రంట్ మొదలైన వేదికలను ఏర్పరచుకొన్నారు. కాంగ్రెసును విడిచివచ్చి ప్రత్యేక వేదికలను ఏర్పరచిన వారిలో కొండాలక్ష్మణ్ బాపూజీ, నూకలరామ చంద్రారెడ్డి కె. రాంచంద్రారెడ్డి, వల్లూరి బసవరాజు మున్నగు వారున్నారు. వీరంతా, ప్రత్యక్షంగా పరోక్షంగా తెలంగాణా ఉద్యమ వ్యాప్తికి దోహదం చేశారు. మర్రి చెన్నా రెడ్డి నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమం మరింత తీవ్ర రూపం దాల్చింది. ఉద్యమ నిర్వహణలో భాగంగా తెలంగాణా ప్రజాసమితి వివిధ కార్యక్రమాలను ప్రకటించింది. భారీ ఎత్తున సత్యాగ్రహాలు చేసి జైళ్ళకు వెళ్ళటం, ప్రజా ప్రతినిధులను ప్రత్యేక రాష్ట్రవాదానికి అనుకూలంగా మార్చేటందుకు వారి ఇండ్ల ముందు ధర్నాలు చేయటం, పన్నులు చెల్లించకుండా ప్రభుత్వానికి సహాయ నిరాకరణ చేయటం, ఎన్నికైన వారంతా రాజీనామాచేసి ఆ ఖాళీలలో జరిగే ఉపఎన్నికల ద్వారా, ప్రజాభిప్రాయాన్ని వెల్లడించటం కార్యక్రమాల్లో ప్రధానమైనవి.

BRAOU

ఉద్యమం పట్టణపల్లె ప్రాంతాలలో బాగా వ్యాప్తి చెందింది. అన్ని వర్గాలు తెలంగాణా ప్రజాసమితి నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఊరేగింపులు, సభలు, సదస్సులు, సమ్మెలు, హర్తాళ్ళు, బంద్‌లు దైనందిన కార్యక్రమాలయ్యాయి. ప్రభుత్వం ఉద్యమాన్ని అణిచివేసేందుకు తీవ్ర చర్యలకు పూనుకుంది. పోలీసు కాల్పుల్లో దాదాపు 350 మంది చనిపోయారని అంచనా. ప్రభుత్వం అంచనాలను బట్టి మొత్తం 96 సార్లు కాల్పులు జరగగా, అందులో 53 సార్లు హైద్రాబాదు నగరంలోనే జరిగాయి. 1969 లో కాంగ్రెసు పార్టీలో ఏర్పడిన చీలిక తరువాత ఇందిరాగాంధీ సమసమాజ స్థాపనలో భాగంగా తీసుకొన్న బ్యాంకుల జాతీయకరణం, రాజ భరణాలల రద్దు, బడుగు వర్గాల సంక్షేమ పథకాలు, బంగ్లాదేశ్ విమోచనలు భారతదేశ పాత్ర ద్వారా ఆమె నాయకత్వంపట్ల అమితమైన ప్రజాదరణ దేశమందంతటా పెరగటం ప్రారంభించింది. ఈ అవకాశానికి వినియోగించుకోవటానికి కేంద్ర ప్రభుత్వం 1971 లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు నిర్వహించ నిశ్చయించింది. ప్రజల అభిమతాల ప్రకటనను తెలంగాణా ప్రజాసమితి 1971 లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో స్వతంత్రంగా పోటీ చేయనిశ్చయించింది. పర్యవసానంలో తెలంగాణా ప్రజాసమితి రాజకీయ పార్టీగా మారి స్వంత ఎన్నికల గుర్తుతో పోటీ చేసింది. మొత్తం తెలంగాణాలోని 14 స్థానాలకు పోటీ చేసింది. సుదీర్ఘ ఉద్యమ నిర్వహణ వల్ల ప్రతిచోట యువకులు ప్రధానంగా విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకువచ్చి ప్రచార బాధ్యతలను చేపట్టారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనమే తెలంగాణా ప్రజాసమితి లక్ష్యమన్న ఏకవాక్య ఎన్నికల ప్రణాళికను పార్టీ ప్రకటించింది. దేశమంతటా చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు తెలంగాణా ప్రజాసమితి తన మద్దతును ప్రకటించింది. ఎన్నికల విజయానికి నాయకులు అన్ని రకాల వ్యూహాలను ఎత్తుగడలను అనుసరించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంపై ప్రజానిర్ణయ సేకరణ అన్న అంశాన్ని బాగా నొక్కి వక్కాణించారు. ఎంతో ఆసక్తి కరంగా జరిగిన ఎన్నికలలో తెలంగాణా ప్రజాసమితిపోటీ చేసిన 14 స్థానాల్లో 10 స్థానాలలో విజయం సంపాదించింది. ఇందిరా గాంధీ, ప్రభంజన ప్రభావంలో దేశమందంతటా కాంగ్రెసు పార్టీ విజయం సంపాదించగా తెలంగాణా ప్రాంతంలో ప్రజాసమితి విజయం అత్యంతకీలకమైన విషయంగా తెలంగాణా ప్రాంతంలో ప్రజాసమితి విజయం అత్యంత కీలకమైన విషయంగా భావించారు.

BRAOU

ఎన్నికల తరువాత నాయకుల నిర్లిప్త వైఖరి ఫలితంగా ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమం బలహీనమైంది. భారత ప్రధాని ఇందిరాగాంధీ, మర్రి చెన్నారెడ్డి తదితర తెలంగాణా ప్రజాసమితి నాయకులను ఢిల్లీ పిలిపించుకొని చర్చలు జరిపారు. చర్యల పర్యవసానంగా తెలంగాణా ప్రజాసమితి రద్దు అయిదాని సభ్యులందరూ కాంగ్రెసులో చేరిపోయారు. ఈ పరిణామాలవల్ల సామాన్య ప్రజానీకం అసంతృప్తి చెందినప్పటికీ బహిరంగంగా స్పందించలేక పోయారు. కాంగ్రెసుతో తెలంగాణా ప్రజాసమితి విలీనాన్ని అంగీకరించిన నాయకులు కొందరు సంపూర్ణ తెలంగాణా ప్రజాసమితి పేరుతో కొత్త పార్టీని వ్యవస్థీ కరించారు. ఇది 1072లో రాష్ట్ర శాసన సభకు జరిగిన ఎన్నికలలో 41 స్థానాలకు అభ్యర్థులను పోటీకి నిలుపగా కేవలం రెండు స్థానాల్లోనే విజయం పొందగల్గింది. క్రమంగా ఈ పార్టీ కూడా రాజకీయ రంగం నుండి కను మరుగైంది.

10.15 ముగింపు

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ సందర్భాలలో తెలుగుదేశం, మజ్లిస్ ఇత్తెహదుల్ ముస్లిమీన్ తెలంగాణా ప్రజాసమితి పార్టీలు ఆవిరభవించి వాటి వాటి స్థాయల్లో రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేశాయి. వీటిలో తెలంగాణా ప్రజాసమితి కాంగ్రెసు రాజకీయాలను ప్రభావితం చేశాయి. వీటిలో తెలంగాణా

ప్రజాసమితి కాంగ్రెసులో విలీనం కాగా తెలుగుదేశం, మజ్లిస్ పార్టీలుగా కొనసాగుతున్నాయి. సమకాలీన రాష్ట్ర రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ అవతరణవల్ల రాష్ట్ర రాజకీయాలు పోటీ స్వభావాన్ని సంతరించుకొన్నాయి. ఈ పరిణామంవల్ల రాష్ట్ర స్థాయి పార్టీ వ్యవస్థలో గణనీయమైన మార్పులు సంభవించాయి. జాతీయ స్థాయి రాజకీయ పార్టీలు జాగరూకత వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది.

— ఆచార్య వి. సత్యనారాయణ.

10.16 చదువతగిన పుస్తకాలు

Bhatnagar & Pradeepkumar (Ed) : Regional Political Parties in India

Ram Reddy G. & Sharma B.A.V. : State Government and Politics In Andhra Pradesh

సత్యనారాయణ రావు ఎం : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గాలు

సత్యనారాయణరావు ఎం. : ఎన్నికలు రాజకీయాలు

సత్యనారాయణరావు ఎం. : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు

F.D. Vakil : The New Voter

10.17 నమూనా పరీక్షా ప్రశ్నలు

A. ఈ క్రింది వానికి వ్యాసరూపంలో సమాధానాలు రాయండి.

1. భారతదేశంలో ప్రాంతీయపార్టీల అవతరణకు దారితీసిన కారణాలు ఏవి?
2. తెలుగుదేశం పార్టీ అవతరణను, వృద్ధిని పరిశీలింపుము?
3. తెలుగుదేశం పార్టీ విజయానికి దోహదం చేసిన కారణాలను చర్చింపుము?

B క్రింది వాటికి సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.

1. మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమాన్
2. తెలంగాణా ప్రజాసమితి
3. రాష్ట్ర రాజకీయాలలో సమ్మోహక నాయకత్వం

BRAOU

భాగం-11 : ప్రభావ వర్గాలు

విషయక్రమం

11.1 లక్ష్యాలు

11.2 పరిచయం

11.3 ప్రభావవర్గాలు అంటే ఏమిటి

11.4 ప్రభావ వర్గాల లక్షణాలు

11.5 ప్రభావ వర్గాలు ఏలాపనిచేస్తాయి

11.6.0 వివిధ ప్రభావవర్గాలు

11.6.1. వర్తక వ్యాపార సంఘాలు

11.6.2. కార్మిక సంఘాలు

11.6.3. రైతు సంఘాలు

11.6.4. విద్యార్థి సంఘాలు

11.6.5. ప్రభుత్వోద్యోగుల సంఘాలు

11.6.6. ఉపాధ్యాయ సంఘాలు

11.6.7. కుల సంఘాలు

11.7 ప్రభావ వర్గాల ప్రాధాన్యత

11.8 సారాంశం

11.9 చదువదగిన పుస్తకాలు

11.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

11.1 లక్ష్యాలు

మీరు ఈ భాగాన్ని చదివాక

- ప్రభావవర్గాలు అంటే ఏమిటి,
- వాటి లక్షణాలు, ఎలా పనిచేస్తాయి,
- వాటి ప్రాధాన్యత గురించి బాగా వివరించగలుగుతారు.

11.2 పరిచయం

ఆధునిక ప్రజాస్వామ్య రాజ్యాల్లో ప్రభుత్వ విధానం, రూపకల్పన, అమల్లో ప్రభావవర్గాలు ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నాయి. వివిధ సమూహాల ఆసక్తులను వ్యక్తీకరించి వాటి ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయాలను, విధానమును రూపొందించటంలో ప్రభావవర్గాలు కృషిచేస్తున్నాయి.

ప్రభావవర్గాల అధ్యయనం ఇటీవలననే పారంభం అయింది. ఆర్థర్ బెంట్లీ (Arthur Bentley) "ది ప్రాసిస్ ఆఫ్ గవర్నమెంట్" (The Process of Government) అనే గ్రంథంలో (1908) ప్రభావ వర్గాల అధ్యయనానికి శ్రీకారం చుట్టారు. ఆయన అనంతరం చార్లెస్ హసన్, ఎరల్ లాధమ్, గాబ్రియల్ ఆల్‌మండ్ మొదలైన వారు పశ్చిమ దేశాల్లో ప్రభావవర్గాలు ఏ విధంగా అవతరించాయి, ఎటువంటి కర్తవ్యాలను అవి నిర్వహిస్తున్నాయి మొదలైన అంశాలపై కూలంకషంగా అధ్యయనం చేసిన వారిలో ముఖ్యులు.

11.3 ప్రభావ వర్గాలు అంటే ఏమిటి

ప్రభావ వర్గం అంటే ప్రభుత్వం ద్వారా గానీ ఇతరత్రాగానీ రాజకీయ మార్పు తీసుకురావటానికి ప్రయత్నించే రాజకీయ పార్టీయేతర సంస్థ. ప్రభావవర్గాలు రాజకీయేతర సంస్థలు, లేదా వర్గాలు అయినప్పటికీ అవి రాజకీయాలతో సంబంధం కలిగి ప్రభుత్వ విధానాలనూ, పద్ధతులనూ మార్చటానికి ప్రయత్నిస్తాయి. చట్టాలను, పాలనా వ్యవస్థను తమ ప్రయోజనాల కనుగుణంగా ప్రభావితం చేస్తాయి. ఇది సమాజంలోని వివిధ ప్రత్యేక ఆసక్తులు కలిగిఉన్న సమూహాలకు, ఉదాహరణకు, వ్యవసాయదారులు, వ్యాపారస్థులు కార్మికులు, ప్రభుత్వోద్యోగులు, మహిళలు ప్రాతినిధ్యం వహిస్తాయి. వీటి ఏకైక ధ్యేయం తాము ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రత్యేక ఆసక్తి సమూహాల ఆసక్తులను వ్యక్తీకరించి వాటి ప్రయోజనాల సాధనకోసం ప్రభుత్వచట్టసభ, ప్రభుత్వోద్యోగుల బృందాలపై తగిన సమయంలో వత్తిడి తీసుకొచ్చి, తమ తమ సమూహాల ప్రయోజనాల సాఫల్యతకై ప్రయత్నించటం, అందులో విజయాన్ని సాధించటం.

11.4 ప్రభావవర్గాల లక్షణాలు

ప్రభావ వర్గాలు సాధారణంగా ఈ క్రింది లక్షణాలు కలిగి ఉంటాయి. అవి.

1. ప్రతి ప్రభావవర్గానికీ ఒక నిర్దిష్ట ప్రయోజనం ఉంటుంది. దానిని సాధించటానికే అది ఏర్పడుతుంది.

2. ప్రభావ వర్గం రాజకీయేతర సంస్థగా సర్వసాధారణంగా రూపొందుతుంది. అంటే అది ఏ ఒక్క రాజకీయ పక్షంతో ప్రత్యక్షంగా సంబంధం పెట్టుకోకుండా, దానికి అనుబంధ సంస్థగా పనిచేయకుండా తన సభ్యుల ప్రత్యేక ఆసక్తి సాధనకై ఉద్యమిస్తుంది.

3. ప్రభావ వర్గానికి ఒక నిర్దిష్టమైన రాజకీయ కార్యక్రమం అంటూ ఏదీ ఉండదు. మరోమాటలో చెప్పాలంటే రాజకీయం కాని రాజకీయ పలుకార్యక్రమాల్లో పాల్గొనే సంస్థగా ప్రభావవర్గాన్ని మనం అభివర్ణించవచ్చు.

4. తన సభ్యుల ఆసక్తుల సాఫల్యత కనుగుణంగా ప్రభుత్వ విధానాలనూ, నిర్ణయాలనూ ప్రభావితం చేయటానికి ప్రభావవర్గం నిరంతరం కృషిచేస్తుంది.

5. ప్రభావ వర్గం రాజకీయ ప్రక్రియలో ప్రత్యక్షంగా పాల్గొనదు. తన అభ్యర్థులను ఎన్నికల్లో నిలబెట్టదు. అయితే తన ప్రయోజనాలను పరిరక్షిస్తారనుకొన్న అభ్యర్థులకు కొన్ని సందర్భాల్లో పరోక్షంగా పరిరక్షిస్తారనుకొన్న అభ్యర్థులకు కొన్ని సందర్భాల్లో పరోక్షంగా ఎన్నికల్లో సహాయ సహకారాలను అందిస్తుంది.

6. ఒక రాజకీయ వ్యవస్థలో ఆసక్తి వ్యక్తీకరణ (Interest Articulation) ప్రభావ వర్గం ద్వారా సాధ్యమవుతుంది.

ప్రభావ వర్గం అధికారం కోసం రాజకీయాల్లో ప్రత్యక్షంగా పాల్గొనకుండా రాజకీయాలకు అతీతంగ ఉన్నట్లు కనిపిస్తూ అధికారం చెలాయింపు తన వర్గం ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభావితం చేయటానికి ప్రయత్నిస్తుంది. ఇదే ప్రభావవర్గం స్పష్టమైన కార్యక్రమం.

11.5 ప్రభావవర్గాలు ఎలా పనిచేస్తాయి?

తమ లక్ష్యసాధనలో ప్రభావ వర్గాలు అనేక పద్ధతులను అనుసరిస్తాయి. వాటిలో ముఖ్యమైనవి.

1. తమ ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరించే వారిని ఎన్నికల్లో నిలబెట్టి మద్దతు ఇవ్వటం.

2. శాసన సభ్యులకు తగిన వ్యవధి, పరిజ్ఞానం లేనందున తమ ప్రయోజనాల నిమిత్తం వారికి సరైన సమాచారాన్ని ప్రభావ వర్గాలు అందిస్తాయి.

3. అంతేగాకుండా వారికి తమవర్గ ప్రయోజనాల గురించి నిరంతరం వివరిస్తూ తరచూ శాసనసభ సభ్యులను కలుసుకుంటూ వారి మద్దతును పొందటానికి ప్రయత్నిస్తాయి. దీనినే అమెరికాలో "లాబీయింగ్" అంటారు. లాబీయింగ్ అంటే శాసన సభ్యులకు, ప్రభుత్వానికి ప్రభుత్వంలోని ఉన్నతోద్యోగులకు తమకోర్కెలను ప్రయోజనాలను తెలియజేసి వారిని తమ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభావితం చేయటం. శాసనసభ్యులకు టెలిగ్రాంలు పంపించుట ద్వారా, ఉత్తరాలు వ్రాయటం ద్వారా తరచు కలుసుకోవటం ద్వారా వారిపై వివిధ ప్రభావ వర్గాలు వత్తిడి తీసుకు రావటానికి ప్రయత్నిస్తాయి.

4. తమ ప్రయోజనాలకు విస్తృత ప్రచారం కల్పించటానికి ప్రభావ వర్గాలు ఉపన్యాసాలు, గోష్ఠి సదస్సులు, గ్రంథాలు, పత్రికా ప్రకటనలు మొదలైన వాటిని సాధనాలుగా ఉపయోగిస్తాయి.

5. కొన్ని సందర్భాలలో ప్రభుత్వం తమ ఆసక్తులను విస్మరించినపుడు ప్రభావ వర్గాలు వ్యతిరేక ప్రదర్శనలతోపాటు ఘర్షణలు, కొట్లాటలు మొదలైన రాజ్యాంగేతర పద్ధతులను అనుసరించి ప్రభుత్వాన్ని ప్రభావితం చేయటానికి ప్రయత్నిస్తాయి.

BRAOU

11.6.0 వివిధ ప్రభావ వర్గాలు

ప్రభావ వర్గాలు ఈ కింది విధంగా ఉంటాయి.

1. ఆర్థిక ప్రయోజనంగల వర్గాలు
2. ప్రజాసేవకు సంబంధించిన వర్గాలు
3. సాధారణ వృత్తి లేదా ప్రయోజనం వర్గాలు
4. జీవనస్థాయి మెరుగుదలకు సంబంధించిన ప్రభావవర్గాలు
5. సంస్థాపరమై ప్రయోజన వర్గాలు.

మనదేశంలో మౌలికంగా ప్రభావ వర్గాలను నాలుగు రకాలుగా వర్గీకరించవచ్చు.

1. ప్రత్యేక ప్రయోజన వర్గాలు
2. మత వర్గాలు
3. కుల, భాష, ప్రాంతీయ వర్గాలు
4. సాధారణ ప్రయోజన ప్రభావ వర్గాలు

ఒక రాష్ట్ర అధ్యయనం నేపథ్యంలో ప్రభావవర్గాలను వ్యాపార, కార్మిక, వ్యవసాయ స్వచ్ఛంద సేవా వర్గాలుగా చెప్పవచ్చు. ఉదాహరణకు రాష్ట్ర వ్యాపార వాణిజ్య సమాఖ్య, రాష్ట్ర ఉత్పత్తిదారుల సంఘం మొదలైనవి. వ్యాపార వర్గాలుకాక కార్మిక రంగంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (AITUC) ఇండియన్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (INTUC) హిందూ మజ్దూర్‌సభ మొదలయినవి ఉన్నాయి. వ్యవసాయ రంగంలో ఆల్ ఇండియా కిసాన్‌సభ, హింద్‌కిసాన్ పంచాయిత్, యునైటెడ్ కిసాన్‌సభ, భారత కిసాన్ యూనియన్, ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, వివిధ నక్సలైట్ వర్గాల రైతుకూలీ సంఘాలు కన్పిస్తాయి. అలాగే సమాజసేవకు సంబంధించినటువంటి సంస్థల్లో రోటరీక్లబ్, లయన్స్‌క్లబ్, రెడ్‌క్రాస్ అసోసియేషన్ మొదలగునవి ఉన్నాయి.

పైన పేర్కొన్న ప్రభావవర్గాలు కాకుండా కులపరంగా, మతపరంగా, తెగల పరంగా, విద్యార్థులు తదితర సెక్షన్ల పరంగా అనేక ప్రభావవర్గాలు మనకు కనిపిస్తాయి.

11.6.1. వర్తక వ్యాపార సంఘాలు

రాష్ట్ర స్థాయిలో ఉన్న వర్తక వ్యాపార సంఘాలు, అఖిల భారతస్థాయిలో ఉన్న కర్షక వ్యాపార సంఘాలకు అనుబంధ సంస్థలే. రాష్ట్ర స్థాయి ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, ఉత్పత్తిదారుల సంఘం మొదలయినవి. రాష్ట్ర ప్రభుత్వవాణిజ్యపరమైన, ఆర్థిక పరమైన విధానాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తాయి. రాష్ట్ర మంత్రిమండలి, శాసనసభ్యులు, ఉన్నత ప్రభుత్వోద్యోగులు తరచు కలుసుకొంటూ వ్యాపార వర్గాల సాధక బాధకాలను వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు తమ కనుగుణంగా ఉండేటట్లు చూడటానికి ప్రయత్నిస్తాయి.

BRAOU

వ్యాపార, వాణిజ్య సంఘాలు తరచూ వివిధ రాజకీయ పక్షాలను - ముఖ్యంగా అధికార పక్షానికి ఎన్నికల నిధులను విధాన ప్రకటనల ద్వారా పొందటానికి ప్రయత్నిస్తాయి. రాయితీల ప్రకటన, వాణిజ్య అమ్మకంపన్ను తగ్గింపు, ముడిపదార్థాలపై పన్ను విధింపును రద్దుచేయడం రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక సంస్థలద్వారా రుణసహాయాన్ని పొందటం మొదలైన ప్రయోజనాలను పరిరక్షించటమే వాణిజ్య పారిశ్రామిక, వర్తక ప్రభావవర్గాల ప్రధానమైన ఆసక్తి.

11.6.2. కార్మిక సంఘాలు

మనదేశంలో కార్మికోద్యమానికి స్వాతంత్ర్యం పూర్వంనుంచే విస్తృత చరిత్ర ఉంది. (INTUC) అఖిల భారత జాతీయ కాంగ్రెస్, (AITUC) భారత కమ్యూనిస్టు పార్టీకి అనుబంధ సంస్థలుగా పనిచేస్తూ వచ్చాయి. అలాగే నేడు ప్రతిరాజకీయ పక్షానికి ఒక అనుబంధకార్మిక విభాగం ఉన్నది. రాజకీయ పక్షాలకు అనుబంధంగా ఉండే కార్మిక వర్గాలే కాకుండా వివిధ పారిశ్రామిక సంస్థల్లో పనిచేసే కార్మికులు ప్రయివేటురంగంలో పనిచేసే కార్మికులు వారివారి వృత్తిపరమైన ప్రయోజనాలను పరిరక్షించుకోవటానికి అనేకశక్తివంతమైన కార్మిక ప్రభావ వర్గాలుగా రూపొందాయి.

కార్మిక రంగంలోని ప్రభావవర్గాలు చాలా వరకు జాతీయస్థాయిలోనే తత్సంబంధిత సంస్థలకు అనుబంధమైనవిగా ఉన్నప్పటికీ రాష్ట్రస్థాయిలో కొన్ని కార్మిక వర్గాలు మనకు ప్రత్యేకంగా కనిపిస్తాయి. వీటిలో ముఖ్యమైనవి రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఉద్యోగుల సంఘం, రాష్ట్ర విద్యుత్ శాఖ ఉద్యోగుల సంఘం, నైజామ్ షుగర్‌ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం, మునిసిపల్ ఉద్యోగుల సంఘం, రాష్ట్రహమాలీల సంఘం మొదలైనవి కనిపిస్తాయి.

BRAOU

కార్మికులకు వేతనాలు పెంచటం, అదనపు కరువుభత్యం, పనిగంటలు తగ్గించటం, కనీస బోనస్ చెల్లింపు నిర్బంధ ఉద్యోగ విరమణ, సాంఘిక సంక్షేమ భద్రత, ఇండ్ల నిర్మాణం, వైద్య, విద్యా సౌకర్యాలు మొదలైన కార్మిక ప్రయోజనాలకోసం వై సంఘాలన్నీ ప్రయత్నిస్తూంటాయి. అయితే కార్మిక సంఘాలలో చీలికలు వాటిలో అనేక సంస్థలకు రాజకీయ నాయకులు అధ్యక్షత వహించటం, శ్రామిక ఐక్యతకు ప్రధాన అవరోధాలుగా ఉన్నాయి. అయినప్పటికీ అనేక కేంద్ర, రాష్ట్ర చట్టాల ద్వారా కార్మికుల స్థితిగతులను మెరుగుపరచడానికి కనీసవేతనాలు లభింపజేయటానికి ఉపాధి భద్రతను కల్పించటానికి బీమా, బోనస్ పథకాలను అమలుపరచటానికి కార్మిక సంఘాలు విశేషమైన కృషిని చేశాయి.

నూతన ప్రజాస్వామిక విప్లవ ఆశయ సాధనలో సమరశీల, సమైక్య విప్లవకార్మిక ఉద్యమాన్ని నిర్మించే లక్ష్యంతో 1978 లో భారతకార్మిక సంఘాల సమాఖ్య ఆవిర్భవించింది. అస్సాం రాష్ట్రంలో ఏర్పడిన ఈ సంస్థ కార్మికులను సంఘటితపరుస్తూ అనేక పోరాటాలు, ఉద్యమాలు నిర్వహిస్తూ ఎనిమిది రాష్ట్రాలకు విస్తరించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఇది ప్రధానకేంద్రకార్మిక సంఘాల్లో మొదటగా రూపొందింది. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సమాఖ్య సభ్యత్వం మూడు లక్షలకు పైగా ఉండగా అందులో దాదాపు లక్షన్నర సభ్యులు ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే ఉన్నారు. దేశ వ్యాప్తంగా బొగ్గుగనుల్లో, స్టీలు, సిమెంట్, ఎరువులు తదితర కర్మాగారాల్లో, అల్యూమినియమ్, జింకు, జూట్ మొదలైన పరిశ్రమల్లో, ధాన్యం, నూనె వగైరా మిల్లుల్లో, బీడి కార్మికులు, ఉద్యమంలో కార్మిక సమాఖ్య గణనీయమైనపాత్ర నిర్వహిస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గు గనుల్లో సమైక్య పోరాటాలు జరిపి బలమైన శక్తిగా రూపొందింది. ఐఎఫ్‌టియు బీడీ తదితర నాయకత్వం వహించింది. ముఖ్యంగా బీడీ కార్మికోద్యమంలో ప్రముఖ శక్తిగ రూపొందింది. జూట్ కార్మిక రంగంలో కూడా చారిత్రాత్మక పోరాటాలు జరుపుతున్నది. నెల్లిమర్ల, ఏలూరు జూట్ మిల్లులలో లాకౌట్లకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించింది.

ఐ.ఎఫ్.టి.యు జరిపిన బీడీ కార్మికుల పోరాటం మిగిలిన రంగం కార్మికులకు ఉదాహరణగా నిలిచింది. రాష్ట్రంలో నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం వరంగల్, గుంటూరు, ఉభయగోదావరి తదితర జిల్లాల్లో ఐ.ఎఫ్.టి.యు ఒకబలమైన శక్తిగా తయారయింది.

11.6.3. రైతు సంఘాలు

ఆంధ్రప్రదేశ్‌లో రైతు సంఘాల నిర్మాణం స్వాతంత్ర్యోద్యమకాలంలోనే జరిగింది. ఒకవైపు కమ్యూనిస్టులు దున్నే వానిదే భూమి నినాదంతో భూస్వామ్య, జాగీర్‌దారీ, జమిందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా నిరుపేద రైతాంగాన్ని సంఘటితం చేయగా మరోవైపు అఖిల భారత జాతీయ కాంగ్రెస్ కూడా ఆచార్య ఎన్. జి. రంగ నేతృత్వంలో కిసాన్ సంఘాలను ఏర్పాటుచేసింది. స్వాతంత్ర్యోద్యమకాలంలో జాతీయ స్థాయిలో సర్దార్ వల్లభాయిపటేల్ నేతృత్వంలో అఖిల భారత కిసాన్ కాంగ్రెస్ అవతరించింది. 1928లో బర్‌డోలీలో (గుజరాత్) సత్యాగ్రహం కైలాస్ సత్యాగ్రహం మహాత్మా గాంధీ నాయకత్వంలో బీహార్‌లో చంపారన్ ఉద్యమం ద్వారా రైతాంగంలో సంఘటిత తత్వాన్ని పెంపొందించటానికి అనేక ప్రయత్నాలు జరిగాయి.

స్వాతంత్ర్యానంతరం అనేక కర్షక సంఘాలు ఏర్పడ్డాయి. అయితే ఇటీవల చాలావరకు - ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమం నేపథ్యం నుంచి ఉద్భవించి బలపడినది. 1948- 1951 తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం భారతదేశంలో స్వాతంత్ర్యనంతరం రైతాంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చింది. ఫలితంగా జమిందారీ, జగిర్‌దారీ వ్యవస్థ రద్దు, భూ సంస్కరణల అమలునకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. అయితే వివిధ రాజకీయ పక్షాలకు అనుబంధ సంస్థలుగా కర్షక సంస్థలు జాతీయ, రాష్ట్ర స్థాయిలో చెప్పుకోదగ్గరీతిలో ఏర్పడలేదు. 75% భారతీయులు వ్యవసాయ రంగంపై జీవిస్తున్నవారు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారని గణాంకాలు చెబుతున్నప్పటికీ నిజానికి కర్షక వర్గం ఒక శక్తివంతమైన ప్రభావ వర్గంగా ఉత్తరాదిరాష్ట్రాలలో వలె ఆంధ్రప్రదేశ్‌లోహ ఇంకా ఏర్పడలేదు. అనేక రైతుకూలీ సంఘాలు, కర్షక సంఘాలు ఇంకా మాధ్యమిక స్థాయిలోనే పనిచేస్తున్నాయి.

నీటి తీరువా రేట్లు తగ్గించాలని, మద్దతు ధరలను పెంచాలని, ఎరువులు, మేలురకం విత్తనాల సేకరణ, పంపిణీ ప్రభుత్వ పరంగా జరగాలని, పండించిన ధాన్యం మార్కెటింగ్ సంస్థలద్వారా అమ్మకంచేయించి దళారుల దోపిడీని అరికట్టాలని సన్నకారురైతులకు బ్యాంక్ రుణాలు కల్పించాలని, ఇతర రైతాంగ సమస్యలను పరిష్కరించాలని ఇవి డిమాండ్ చేస్తున్నాయి.

అయితే ఉత్తరప్రదేశ్‌లో మహేంద్రసింగ్ తికాయత్, మహారాష్ట్రలో శరద్‌జోషి, తమిళనాడులో నారాయణ స్వామి స్థాయిలో రైతురక్షణ ఉద్యమం మన రాష్ట్రంలో ఈనాటికి ఏర్పడలేదు.

ఆంధ్రప్రదేశ్‌లో రైతాంగ ఉద్యమంపైన పేర్కొన్న రాష్ట్రాలలో వలె బలపడకపోవటానికి, అది శక్తి వంతమైన ప్రభావవర్గంగా అవతరించకపోవటానికి కారణం స్వాతంత్ర్యానంతరం కమ్యూనిస్టుపా

EPGOU

ర్టీకి రైతాంగంపై కూడా కొంతకాలం వరకు ప్రాబల్యం ఉండటమేనని చెప్పవచ్చు. అంతేగాకుండా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీకి అధిక శాతం మద్దతు గ్రామీణ రైతాంగ రంగాల నుంచే లభించటం జరిగింది. పంచాయితీ సంస్థల నిర్మాణం, రైతులకు పరిమిత సౌకర్యాలు, క్రయ విక్రయ విపణులు, సహకార బ్యాంకులు, గ్రామీణ బ్యాంకుల ఏర్పాటు మొదలైనవి చాలా చెప్పవచ్చు.

11.6.4. విద్యార్థి సంఘాలు

విద్యార్థి సంఘాలను ప్రభావవర్గాలుగా కాకుండా అనామిక వర్గాలుగా భావిస్తున్నారు. వ్యక్తులు నిర్దిష్టంగా సంఘాలుగా ఏర్పడకుండా మామూలుగా రూపొంది తమ అసంతృప్తిని వెల్లడించే సమూహాలను అనామిక వర్గాలని చెప్పవచ్చు. ఈ సమూహాల ధ్యేయాలు, ఆశయాలు మొదలైనవి నిర్మాణాత్మకంగా ఉండవు. కొన్ని సందర్భాలలో ఈ వర్గాలు హింస దౌర్జన్యపద్ధతులను అవలంబించటానికి వెనుకాడవు. అందువల్లనే వాటిని అనామిక వర్గాలుగా భావించటం జరుగుతుంది. 1920 లో లాలాలజపత్‌రాయ్ నాయకత్వంలో భారతదేశంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ యూనియన్ అవతరించింది. స్వాతంత్ర్యోద్యమంలోనూ, స్వాతంత్ర్యానంతరమూ విద్యార్థులు రాజకీయరంగంలలో చురుకుగా పాల్గొన్నారు. 1936 లో భారత కమ్యూనిస్టుపార్టీ ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్‌ను ఏర్పాటుచేసింది.

స్వాతంత్ర్యానంతరం వివిధ రాజకీయ పక్షాలు విద్యార్థులను తమకనుగుణంగా సంఘటితం చేయటానికి తమ తమ పార్టీ అనుబంధ విద్యార్థి సంస్థలను ఏర్పరుచుకొన్నాయి. ఈ విధంగా అతివాద కమ్యునిస్టులు ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ యూనియన్, పి.డి.యస్,యు, ఆర్.ఎస్. యు మొదలైన విద్యార్థి సంస్థలు అవతరించాయి. స్కాలర్ షిప్పులు, ఉచిత విద్య, హాస్టల్స్‌సంఖ్యను పెంచటం, చౌకధరలతోపాటు పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ సరఫరా మొదలైన విద్యార్థుల కోర్కెల సాధనకు ప్రయత్నిస్తున్నాయి. అయితే కొన్ని సందర్భాలలో విద్యార్థి సంఘాలు రాజకీయాలలో ప్రత్యక్షంగా పాల్గొని విద్యార్థి రంగాన్ని రాజకీయ మయం చేశాయి. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లో 1969 ప్రత్యేక తెలంగాణా ఆందోళనలో విద్యార్థులు ప్రముఖపాత్ర వహించారు. అలాగే అస్సాంలోకూడా విజాతీయుల ఏరివేత ఆందోళనలో సారధ్యం వహించింది. అఖిల అస్సాం విద్యార్థి పరిషత్. ఇటీవల కాలంలో విద్యార్థి సంఘాలు రిజర్వేషన్ అనుకూల, వ్యతిరేక ఉద్యమాలను ఆంధ్రప్రదేశ్, గుజరాత్, బీహార్ రాష్ట్రాలలో పెద్ద స్థాయిలో నిర్వహించాయి. తెలుగుదేశం అధికారంలో ఉన్న కాలంలో మన రాష్ట్రంలో ఏర్పడ్డ రిజర్వేషన్ అనుకూల, వ్యతిరేక ఉద్యమాలు సుమారు రెండు నెలలు మన రాష్ట్రాన్ని కుదిపి వేశాయి. అయితే గతనాలుగైదు సంవత్సరాలుగా రాష్ట్రంలో విద్యా సంస్థలలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలను నిర్వహించక పోవటంవల్ల విద్యార్థి సంఘాలు ప్రభుత్వంపై, ప్రజలపై తమ ప్రభావాన్ని రాజ్యేంగేతర పద్ధతుల ద్వారా చూపుతున్నాయి.

11.6.5. ప్రభుత్వోద్యోగుల సంఘాలు

రాష్ట్రంలో సుమారు ఎనభైలక్షల మంది ప్రభుత్వోద్యోగులున్నారు. ప్రభుత్వ కార్యకలాపాలు విస్తరిస్తున్న కొద్ది ప్రభుత్వోద్యోగుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతున్నది. వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ సచివాలయం తదితర కార్యాలయాలలో ఉద్యోగుల సంఖ్యను లెక్కవేసినట్లయితే రాష్ట్రప్రభుత్వోద్యోగులు అతిశక్తివంతమైన ఒక వర్గంగా గుర్తింపు పొందుతున్నారు. రాష్ట్ర వార్షిక ఆదాయంలో సుమారు ఎనభై అయిదు శాతం ప్రభుత్వోద్యోగుల వేతనాలు, ఇతర సదుపాయాల చెల్లింపులకే సరిపోతున్నది.

BRAOU

రాష్ట్రప్రభుత్వోద్యోగులు వివిధ సంఘాలుగా వ్యవస్థీకృతమైనారు. గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం, నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం, ఐ.ఎ.ఎస్. అధికారుల సంఘం, క్లాస్ IV ఉద్యోగుల సంఘం మొదలైన వర్గాలుగా రూపొందారు. రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘాలు తమ తమ సభ్యుల ప్రయోజనాలను పరిరక్షించడానికి నిరంతరం కృషిచేస్తాయి. వేతనాల సవరింపు, అదనపు భత్యం చెల్లింపు, పదోన్నతి అవకాశాల పెరుగుదల, పదవీ విరమణ భత్యం పెరుగుదల, గృహవసతి, విద్యా, వైద్య సౌకర్యాలు, తక్కువ వడ్డీపై వ్యక్తిగత రుణసౌకర్యం మొదలైన సదుపాయాల కోసం రాష్ట్ర ప్రభుత్వంపై తరచూ వత్తిడి తెస్తుంటాయి.

పైన వివరించిన ఉద్యోగ సంఘాలే కాకుండా పంచాయతీరాజ్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, మునిసిపల్ ఉద్యోగులు, గ్రామీణ అధికారులు తదితర వివిధ స్థాయిలలో పనిచేసే ఉద్యోగులు వారి వారి ప్రయోజనాల సాఫల్యం కోసం ఉద్యోగుల సంఘాలను ఏర్పాటుచేసుకున్నారు. ఇతర ప్రభావ వర్గాల లాగే ప్రభుత్వోద్యోగుల సంఘాలుకూడా తమ కోర్కెల సాధనకోసం తరచూ ప్రభుత్వంపై వత్తిడితెస్తూ ఉంటాయి. ప్రభుత్వాన్ని ప్రభావితం చేయటానికి అవి సామాన్యంగా శాంతియుత పద్ధతులలోనే వత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తాయి. అయితే తమ కనుగుణంగా ప్రభుత్వం స్పందించనపుడు ధర్నాల ద్వారా, పికెటింగ్‌ల ద్వారా ఘెరావుల ద్వారా, చివరికి నిరవధిక సమ్మె ద్వారా ప్రభుత్వాన్ని ప్రభావితం చెయ్యడానికి ప్రయత్నం చేస్తాయి. కొన్ని సందర్భాలలో అరెస్టులు, సస్పెన్షన్‌లు మొదలైన అవాంఛనీయ సంఘటనలు జరుగుతూ వుంటాయి. అయినప్పటికీ ప్రభుత్వోద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం పని చేయలేదు కాబట్టి వారి కోర్కెలను తీర్చటానికే ప్రభుత్వం తరచూ ప్రయత్నిస్తుంటుంది.

11.6.6. ఉపాధ్యాయ సంఘాలు

BRAOU

ప్రభావ వర్గాలలో పేర్కొనవలసిన స్థాయిలో ఉన్నవారు ఉపాధ్యాయులు. సమాజ ఆలోచనకు, మేధాశక్తికి, అంతరాత్మకు అద్దం పట్టే ఉపాధ్యాయులు కూడా తమ తమ వృత్తి సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవటానికి కార్మిక సంఘాలుగా రూపొందారు. అయితే ఉపాధ్యాయులందరూ ఒకేస్థాయిలోగాని ఒకే హోదాలోగాని లేరు. చేసే వృత్తి ఒకటే అయినప్పటికీ వేతనాల పరంగా, హోదా పరంగా వీరి మధ్య ప్రభుత్వం వ్యత్యాసాలను పాటిస్తున్నది. గవర్నమెంట్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్, ప్రవేట్ కాలేజి టీచర్స్ అసోసియేషన్, గవర్నమెంట్ కాలేజి జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్, గవర్నమెంట్ కాలేజి ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ మొదలైన స్థాయిలలో హోదాల ప్రకారం వివిధ ఉన్నత విద్య ఉపాధ్యాయ సంఘాలు ఏర్పడ్డాయి.

ఇక ప్రాథమిక ఉన్నత స్కూల్ విద్యకు సంబంధించి పంచాయితీరాజ్ టీచర్స్ అసోసియేషన్, గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ మొదలైన ఉపాధ్యాయ సంఘాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా తమ తమ సభ్యుల వేతనాలు, ఉద్యోగ భద్రత, పదోన్నతి అవకాశాలు, అదనపు భత్యం, తదితర సౌకర్యాల కోసం తరచూ ప్రభుత్వంపై వత్తిడి తీసుకువస్తూ ఉంటాయి. రాష్ట్రంలో విధాన పరిషత్ (లెజిస్లేటివ్ కౌన్సిల్) ఉన్నంతకాలం ఉపాధ్యాయ వర్గాలకు వారి ప్రతినిధులను ఎన్నుకొనే అవకాశం ఉండేది. ఉపాధ్యాయ నియోజక వర్గాల నుంచి ఎన్నికైనవారు ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావటానికి, శాసనసభ్యుల హోదాలో ఉన్నత ప్రభుత్వోద్యోగులను, మంత్రులను కలుసుకోవటానికి వారికి అధ్యాపకుల సమస్యలను వివరించటానికి, వారిని ప్రభావితం చేయటానికి అవకాశాలు ఎక్కువగా ఉండేవి. రాష్ట్రంలో ఎగువసభ రద్దుతో సదరు అవకాశాన్ని ఉపాధ్యాయవర్గం కోల్పోయింది.

అందువల్ల తరచూ ఉపాధ్యాయులు చదువు చెప్పడం మాని తమ సమస్యల పరిష్కారం కోసం వీధుల పడవలసివస్తుంది. సమ్మెలు, ధర్నాలు, పికెటింగ్‌లు, అరెస్ట్‌లు, లాఠీ చార్జీలు ఉపాధ్యాయవర్గాలవారు తరచూ అనుభవిస్తున్నారు. అయినప్పటికీ వారి సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోయ్యాయి. ప్రత్యక్ష చర్యలు కూడా ప్రభుత్వాన్ని స్పందింప చెయ్యనపుడు ఉపాధ్యాయ వర్గాల ప్రభావం ఇటు ప్రభుత్వంపై అటు ప్రజలపై నామ మాత్రంగా మిగిలి పోతున్నది. ప్రతిసంవత్సరం సెప్టెంబర్ 5 ను టీచర్స్‌డేగా ప్రకటించి ఆచార్యదేవోభవ అనే ప్రభుత్వం ఉపాధ్యాయ వర్గాలను వీధులలోకి తెచ్చి, వారు తమ కోర్కెల సాఫల్యం కొరకు ప్రత్యక్ష చర్యలకు పూనుకునేలా చేయడం ప్రసాస్వామ్య వ్యవస్థలో ఒక దురదృష్టకరమైన పరిణామం.

11.6.7. కుల సంఘాలు

రాష్ట్ర రాజకీయాలను ప్రస్ఫుటంగా ప్రభావితం చేసే అంశం కులం. స్వాతంత్ర్యోద్యమ కాలం నుంచి కుల రాజకీయాలు మనదేశంలో వేరూనుకున్నాయి. ఒక ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా కులాల ప్రాబల్యం మనకు అన్ని రాష్ట్రాలలోను కన్పిస్తుంది. కర్నాటకలో లింగాయతులు ఒక్కళిగులు, బీహార్‌లో కూర్మీలు, యాదవులు, క్షత్రియులు, భూమిహారులు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ మొదలైన రాష్ట్రాలలో బ్రాహ్మణులు, క్షత్రియులు, హరిజనులు, జాట్లు ఆయా రాష్ట్రాల రాజకీయాలను శాసిస్తున్నారు.

మన రాష్ట్రంలో రాజకీయ ప్రాబల్య క్రమంలో రెడ్డి, కమ్మ, వెలమ, క్షత్రియ, కాపు, వైశ్య, బ్రాహ్మణ, హరిజన, గిరిజన కులాలు తెగలు అనేకం ఉన్నాయి. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రాహ్మణ, బ్రాహ్మణేతర వర్గాల మధ్య ప్రాబల్యపోటీ ఉండగా స్వాతంత్ర్యానంతరం బ్రాహ్మణులు రాజకీయాల నుంచి ఉద్యోగ వృత్తులలోకి ఎక్కువగా తరలిపోవటంతో, బ్రాహ్మణేతర కులాల మధ్య ప్రాబల్యం కోసం, అధికారంలో వాటా కోసం పోటీ జరుగుతున్నది. వయోజన ఓటు హక్కు కుల రాజకీయాలను ఎన్నికలలో మరింత ప్రస్ఫుటం చేసింది. అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి మంత్రిమండలిలో స్థానం వరకు చివరికి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల నియామకాలలో కూడా కులానికి నేడు పెద్దపీట వేయటం జరుగుతున్నది. ప్రతిరాజకీయ పక్షం కులరహిత, వర్గరహిత, మతాతీత లౌకిక రాజ్యస్థాపన మా ఏకైక లక్ష్యం అని పార్టీ ప్రణాళికలో చెప్పుకున్నప్పటికి అందరూ కుల ప్రాబల్య రాజకీయాలను నడిపిస్తున్నారు. ముఖ్యంగా, అధికారాన్ని కైవసం చేసుకోవడానికి ఉపయోగపడుతుందని భావించినపుడు కులాల మధ్య ఘర్షణలను తీవ్రతరం చేస్తున్నారు. విద్య, ఉద్యోగం, ఆర్థిక అభివృద్ధి అభివృద్ధి అవుతున్న కొద్ది కుల ప్రాబల్యం తగ్గిపోతుందని సమాజశాస్త్రజ్ఞులు తరచూ వాదిస్తారు. అయితే వాస్తవం దీనికి పూర్తిగా విరుద్ధంగా ఉంది. ప్రాణిగ్రహ ప్రకటనల్లో పందలో తొంభైతొమ్మిది మంది విద్య, ఆస్తి, ఉద్యోగం అన్నీఉన్న వధూవరులు ఒకే కులం నుంచి వివాహసంబంధం కోసం ప్రయత్నించటాన్ని చూస్తే కుల ప్రాబల్యాన్ని మనం సులభంగా అర్థం చేసుకోవచ్చు.

మన రాష్ట్రంలో కులాల వారిగా అనేక సంఘాలు ఉన్నాయి. కమ్మ, రెడ్డి, వెలమ, వైశ్య, కాపు, క్షత్రియ సంఘాలతోపాటు ఇటీవల కాలంలో పద్మశాలి, ముదిరాజ్, గంగపుత్ర, విశ్వకర్మ, నాయీ బ్రాహ్మణ, రజకుల సంఘాలు ఏర్పడ్డాయి. హరిజనులు దళిత సంఘాలుగా అవతరించి రాజకీయ రంగంలో తమ ప్రాబల్యాన్ని చూపించటానికి ప్రయత్నిస్తున్నారు. అలాగే కొన్ని కులాలవారు తమను వెనుకబడిన కులాల్లో చేర్చాలని, రిజర్వేషన్ సౌకర్యాలను వర్తింపచేయాలని ఆందోళన చేస్తుండగా అగ్రకులాలకు చెందిన వారమని అనుకునేవారు రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమాన్ని లేవదీస్తున్నారు.

BRAOU

తరచూ కులాల సంఘాలు ఎన్నికల సమయంలో వివిధ రాజకీయ పక్షాలనుంచి తమతమ కులా లవారికి టికెట్లు కోరుతూ విజ్ఞప్తులు చేస్తూఉంటాయి. ఏ నియోజకవర్గంలో తమకు ఎంత సంఖ్యా బలం ఉంది తెలుపుతూ తమ కులస్తుడికి స్థానాన్ని కేటాయించమని ఒత్తిడి తెస్తూ ఉంటాయి. అలాగే ఎన్నికల అనంతరం మంత్రిమండలిలో తమ తమ కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ముఖ్యమంత్రిపై తరచూ ఒత్తిడి తెస్తూ ఉంటాయి. కాపునాడు, కమ్మనాడు, వెలమనాడు, రాష్ట్ర వెనుకబడిన కులాల సంఘం, దళితుల సంఘం మొదలైనవి తరచూ వార్షిక సమావేశాలను నిర్వహించి తమ తమ కులస్తుల ప్రయోజనాల సాఫల్యం కోసం తీర్మానాలను ఆమోదించి ప్రభుత్వ విధానాలను తమకు అనుకూలంగా మలుచుకోటానికి తరచూ వత్తిడి తెస్తూ ఉంటాయి.

ఇవే కాకుండా రాష్ట్రంలో బాషా పరంగా, మతపరంగా ఉన్న అల్ప సంఖ్యాకులు వివిధ సంఘాలను ఏర్పరచుకొని ప్రభుత్వాన్ని ప్రభావితం చేస్తున్నారు. ఉదాహరణకు మన రాష్ట్రంలో కన్నడ, మరాఠీ, ఒరియా, బెంగాలీయుల సంఘాలు వారి ప్రయోజనాలు కాపాడుకొనే ప్రయత్నాలు చేస్తూ ఉన్నాయి. తమ సంస్కృతిని, భాషను రక్షించుకోవడం, సాంఘికంగా అభివృద్ధి సాధించటం, ఆర్థిక ప్రగతికి ప్రయత్నించటం, రాజకీయాలలో పాల్గొనటం ఈ ప్రభావ వర్గాల లక్ష్యాలు.

ఇటీవల కాలంలో స్త్రీల అభ్యున్నతి కోసం, వారి హక్కులను కాపాడుకోటానికి, హింసకు, లైంగిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడటానికి మహిళలు కూడా వివిధ సంఘాలను ఏర్పరచుకొని రాష్ట్ర ప్రభు త్వంపై ప్రభావాన్ని చూపిస్తున్నారు. స్త్రీ విముక్తి, స్త్రీ శక్తి, మొదలైన మహిళా సంఘాలు వరకట్న పిశాచానికి బలైన స్త్రీల రక్షణకోసం అత్యాచారాలకు గురైన అబలలకు న్యాయం చేకూర్చటానికి, పురుషాధిక్య సమాజంలో సమానత్వం కోసం తరచూ ఉద్యమిస్తున్నారు. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కుదిపివేసిన సారా వ్యతిరేక ఉద్యమాన్ని కూడా నెల్లూరు జిల్లా దూబగుంట గ్రామంలో స్త్రీలే ప్రారంభించారు. ఈ విధంగా రాష్ట్రంలో వివిధ సమూహాలు తమ తమ ప్రయోజనాల సాఫల్యం కోసం వివిధ ప్రభావ వర్గాలుగా ఏర్పడి రాష్ట్ర విధానాలను, రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి.

11.7 ప్రభావ వర్గాల ప్రాధాన్యం

భారతీయ బహుళ సమాజంలో ప్రభావ వర్గాల ప్రాధాన్యం నానాటికీ పెరుగుతున్నది. భాష, మత, ప్రాంత, సామాజిక, సాంస్కృతిక వైవిధ్యాలతోపాటు ఆర్థిక, సామాజిక రంగాలలో ప్రభుత్వం జోక్యం అవుతున్న కొద్ది ప్రభావ వర్గాల ప్రాధాన్యం పెరుగుతూ ఉంటుంది.

ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజ్య ప్రయోజనాలకు, వర్గ ప్రయోజనాలకు మధ్య సమతౌల్యం సాధిం చటానికి ప్రభావ వర్గాలు కొంతమేరకు ఉపయోగపడతాయి. వివిధ ప్రయోజనాల వ్యక్తీకరణకు అవకాశం కల్పించే ప్రజాస్వామిక వ్యవస్థలో ఏదో ఒక ప్రయోజనానికి ప్రాతినిధ్యం వహించే ఒక వర్గం బలపడకుండా దాని ప్రాబల్యాన్ని తటస్థీకరించటానికి ఇతర ప్రభావవర్గాలు పనిచేస్తాయి. వ్యాపా రులు, పారిశ్రామిక వేత్తలు, వ్యవసాయదారులు, మతసంస్థలు, మహిళలు, కార్మికులు తమతమ వర్గ ప్రయోజనాల సాఫల్యంకై అనునిత్యం కృషిచేయటం వల్ల ఏ ఒక్క వర్గ ప్రయోజనానికీ ఆధిక్యం ఏర్పడదు.

ప్రభావ వర్గాలు వివిధ నిర్ణేతలకు అవసరమైన సమాచారాన్ని అందిస్తాయి. తద్వారా విధాన నిర్ణేతలు ఒక నిర్ణయం తీసుకోవటం సాధ్యమైతుంది. పార్టీ ప్రణాళికలో పేర్కొనని ప్రయోజనాలను వ్యక్తీకరించటం ద్వారా ప్రభావ వర్గాలు ఆయా రాజకీయ శక్తుల సహకారాన్ని కూడా తమ ప్రయోజన సాధనలో సంపాదించుకోగల్గుతాయి.

ముఖ్యంగా ఎన్నికలకు ఎన్నికలకు మధ్య ప్రభావ వర్గాలు ప్రజాస్వామ్యాన్ని చైతన్యవంతం చేస్తాయి. ప్రభావ వర్గాలు నానాటికీ విస్తృతమవుతున్న ప్రభుత్వ కార్యకలాపాలవల్ల ఏర్పడే ప్రమాదాల నుంచి పౌరులను వారి హక్కులను పరిరక్షించటానికి ఉపకరిస్తాయి. ఈ విధంగా బహుళ సమాజమైన మన దేశంలో ముఖ్యంగా మన రాష్ట్రంలో ప్రభావ వర్గాలు రాజకీయ ప్రక్రియలో ప్రత్యక్షంగా, పరోక్షంగా చురుకుగా పాల్గొంటూ ఒకవైపు ప్రభుత్వానికి తమ తమ ప్రయోజనాలను తెలియజేస్తూ మరొకవైపు ప్రజలను కూడా చైతన్యవంతుల్ని చేస్తున్నాయి..

11.8 సారాంశం

ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థలలో రాజకీయ పార్టీల వృద్ధితోపాటుగా ప్రభావ వర్గాలు కూడా రాజ్యాంగేతర శక్తులుగా రూపొందుతున్నాయి. ఇవి వివిధ సమూహాల ఆసక్తులను వ్యక్తీకరిస్తాయి. చట్టాలను, ప్రభుత్వ ఉత్తరువులను తమ వర్గానికి అనుకూలంగా ఉండేలట్లు చూడటం వీరి లక్ష్యమవుతున్నది. వీటిలో వివిధ రకాలైన ఆసక్తులను వ్యక్తీకరించే వర్గాలు ఉంటాయి. ఇవి ప్రజాస్వామ్యాన్ని చైతన్యవంతం చేయటంలో తమవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తుంటాయి.

-- డా॥ వి. కృష్ణారావు.

BRAOU

11.9 చదువదగిన పుస్తకాలు

1. Jean Blondel, : An Introduction to Comparitive Government,
2. F . G. Castles : Pressure Groups and Political Culture.
3. Gabriel A. Almond : The Politics of the Developing Areas
4. Myron Weiner, : The Politics of Scarcity, - 1963

11.10 సమూనా పరీక్షా ప్రశ్నలు

1. ప్రభావ వర్గాలు ఎందుకు ఏర్పడతాయి?
2. ప్రభావ వర్గాలు ఏ విధంగా పనిచేస్తాయి?
3. రాష్ట్రంలో కార్మిక సంఘాలు తమ తమ లక్ష్యాలను సాధించుకోటానికి ఎలా పనిచేస్తున్నాయి.
4. ప్రభావ వర్గాల ప్రాధాన్యతను వివరించండి.

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

రాజనీతి శాస్త్రంలో స్నాతకోత్తర అధ్యయన కార్యక్రమం

రెండవ సంవత్సరం

పాఠ్యాంశం 4 (a) భారతదేశ రాష్ట్ర రాజకీయాలు

ఖండం - I : రాష్ట్రాల ఏర్పాటు

భాగం - 1 : రాష్ట్రరాజకీయాల అధ్యయన దృక్పథాలు

భాగం - 2 : రాష్ట్రాల యూనియన్ ఏర్పాటు

భాగం - 3 : ఆంధ్రప్రదేశ్ అవతరణ

ఖండం - II : నిర్మితులు

భాగం - 4 : గవర్నరు

భాగం - 5 : కార్యనిర్వాహక వర్గం

భాగం - 6 : శాసనవర్గం

భాగం - 7 : న్యాయవర్గం

భాగం - 8 : రాష్ట్రపాలనా యంత్రాంగం

ఖండం - III : పార్టీలు

భాగం - 9 : రాష్ట్రంలో జాతీయ రాజకీయపార్టీలు

భాగం - 10 : ప్రాంతీయరాజకీయ పార్టీలు

భాగం - 11 : ప్రభావ వర్గాలు

ఖండం - IV : ఉద్యమాలు

భాగం - 12 : నిరసనోద్యమాలు

భాగం - 13 : రైతుల ఉద్యమాలు గిరిజనుల ఉద్యమాలు

ఖండం - V : సంబంధాలు

భాగం - 14 : కేంద్ర రాష్ట్ర సంబంధాలు

BRAOU

భాగం - 15 : రాష్ట్రాల్లో రాష్ట్రపతిపాలన

భాగం - 16 : ప్రణాళిక - అభివృద్ధి సమస్యలు

భాగం - 17 : రాష్ట్రాల మధ్య సంబంధాలు

ఖండం - VI : స్థానిక రాజకీయాలు

భాగం - 18 : జిల్లా రాజకీయాలు

భాగం - 19 : పట్టణ స్థానిక రాజకీయాలు

భాగం - 20 : గ్రామీణ స్థానిక సంస్థలు

ఖండం - VII: ధోరణులు

భాగం - 21 : ఉప ప్రాంతీయ వాదం

భాగం - 22 : జాతీయ సమైక్యత-భాషావాదం, మత పరమైన అల్పసంఖ్యాకవర్గాలు

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

రాజనీతి శాస్త్రంలో స్నాతకోత్తర అధ్యయన కార్యక్రమం

రెండవ సంవత్సరం

పాఠ్యాంశం 4 (a) భారతదేశ రాష్ట్ర రాజకీయాలు

నమూనా ప్రశ్నా పత్రం

కాలం : 3 గంటలు మార్కులు 100

భాగం - "A"

4 x 15= 60

కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో జవాబులు రాయుము.

1. రాష్ట్ర రాజకీయాల అధ్యయన దృక్పథాలను చర్చించండి.

   లేదా

   భారతదేశంలో రాష్ట్రాలు రూపొందిన క్రమాన్ని చర్చించండి.

2. "భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమం దేశంలో రాష్ట్రాల పునర్విభజనకు కారణమైంది" చర్చింపుము?

   లేదా

   గవర్నర్ వ్యవస్థను వివాదాస్పదం చేస్తున్న వివిధ కారకాలను పరిశీలించండి.

3. బడ్జెటు తయారుచేసే పద్ధతిని వివరించండి.

   లేదా

   శాసన సభ కమిటీల పద్ధతిని పేర్కొనండి

4. భారత దేశంలో రాజకీయపార్టీల ప్రత్యేక లక్షణాలను పేర్కొనుము.

   లేదా

   రాష్ట్రాలలో ప్రభావ వర్గాల లక్షణాలను వివరింపుము.

భాగం - "B"

5 x 8= 40

కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయుము.

5. ప్రభావ వర్గాల ప్రాధాన్యత

   లేదా

   ప్రాంతీయ పార్టీల వృద్ధి

BRAOU

6. ఎన్నికల సంస్కరణలు

లేదా

పార్టీ ఫిరాయింపులు

7. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

లేదా

హైకోర్టు బెంచీల ఏర్పాటు అవసరమా?

లేదా

8. శాసన సభలో కమిటీల పద్ధతి

లేదా

రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారాలు

9. రాష్ట్ర గవర్నరు నియామకం

లేదా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణం

BRAOU

రాజనీతి శాస్త్రం

భారతదేశ రాష్ట్ర రాజకీయాలు

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

హైదరాబాద్

2004

రచయితల బృందం

సంపాదకుడు

ఆచార్య కె.వి. నారాయణరావు

సహసంపాదకులు

ఆచార్య ఎం. సత్యనారాయణరావు

రచయితలు

ఆచార్య వి. సత్యనారాయణ

డా. వి. కృష్ణారావు — భాష పరిశీలన

డా. రెడ్డప్పరెడ్డి — కె. హన్మంతరెడ్డి

డా. ఎన్. బుచ్చయ్య

డా. దక్షిణామూర్తి

డా. బి. ప్రేమానందం

డా. ఐ. రామబ్రహ్మం

డా. టి. ఎన్. మోహన — ముఖచిత్రం

శ్రీ కె. రంగారావు — యం. రమేష్

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,

ప్రథమ ప్రచురణ : 1995 , పరిష్కృత ముద్రణ - 1996, 2001 2002 2004

కాపీరైటు C 1995 డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

అన్ని హక్కులూ విశ్వవిద్యాలయానివి. ఈ పుస్తకంలోని ఏ భాగమైనా ఉపయోగించ దలచుకుంటే విశ్వవిద్యాలయం అనుమతి పొందాలి.

ఈ పాఠాలు సార్వత్రిక విశ్వవిద్యాలయం

పాఠ్య ప్రణాళికలో ఒక భాగం.

పాఠ్య ప్రణాళిక మొత్తం వివరాలు ఈ పుస్తకం చివరలో ఉన్నాయి.

ఇతర వివరాలకు : ఎకడమిక్ డైరెక్టర్, డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైద్రాబాద్.

Lr. No. 983 / Dr. . BRAOU / DMP/PTG/F.No. 07/J.O. No. 118/2004-2005 Dt. 7/9/04, Copies 300

Sai Krupa Offset Printers, Hyderabad.

పరిచయం

భారత రాజ్యాంగం దేశాన్ని రాష్ట్రాల కలయికగా నిర్దేశిస్తున్నది. సమాఖ్య అనే పదం వాడక పోయినా రాజ్యాంగంలో అటు సమాఖ్యలక్షణాలు, ఇటు ఏకకేంద్ర లక్షణాలు చోటు చేసుకొన్నాయి. నాడూ, నేడూ దేశంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఇది సమంజసమైన విషయంగా కనిపిస్తుంది. స్వాతంత్ర్య సంగ్రామంలోనూ దేశాభివృద్ధి కార్యక్రమాలలోను రాష్ట్రాలు చాల ప్రధానమైన పాత్రను నిర్వహించాయి. స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా అనుబంధంగా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమం నడిచింది. ఈ శతాబ్దపు ప్రారంభంలోనే దీనికి ఊపిరిపోసినవారు ఆంధ్రులు. ఐనా స్వాతంత్ర్యం వచ్చి రాజ్యాంగం రూపొందే సమయానికి కూడా ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించలేదు. పొట్టి శ్రీరాములు ఆత్మాహుతి మూలంగా 1953లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడటం, కేంద్రప్రభుత్వం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘాన్ని ఏర్పరచటం, తత్ఫలితంగా దేశంలోని చాలా భాగాలను, పెక్కు రాష్ట్రాలను, భాషాప్రాతిపదికగా ఏర్పరచటం, ఆంధ్రరాష్ట్రం విశాలాంధ్రగా - ఆంధ్రప్రదేశ్‌గా రూపుదిద్దుకోవడం జరిగాయి.

రాష్ట్ర ప్రభుత్వాలకు పౌర జీవనానికి సంబంధించిన పెక్కు విషయాలపై అధికారాలున్నాయి. శాంతి భద్రతల పరిరక్షణ, వ్యవసాయిక రంగానికి చెందిన భూస్వామ్య సంస్కరణలు, పశుపాలన, నీటి పారుదల పథకాలు, తక్కావిరుణాలు, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు, ప్రాథమిక విద్యనుండి విశ్వవిద్యా లయస్థాయి దాకా విద్యారంగం, వైద్యం, సంక్షేమం మొదలగు బాధ్యతలను రాజ్యాంగం రాష్ట్రాలకు నిర్దేశించింది. ఇవేగాక నగరాల్లోను, గ్రామాల్లోను పౌరస్వపరిపాలనకు సంబంధించిన విషయాలు రాష్ట్రాల పరిధిలోనే ఉన్నాయి. ఈ విషయాలన్నింటిలోనూ ఒక్కొక్క రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క విధానాన్ని అవలంబిస్తున్నవి. రాష్ట్రాలన్నింటికి ఒకే విధమైన రాజ్యాంగ నిర్మితులున్నప్పటికీ ఆచరణలో మాత్రం వాటి మధ్య సారూప్యంలేదు. రాష్ట్రాలన్నింటిలోను రాజకీయ స్వరూప స్వభావాలు ఒకే విధంగాలేవు. రాష్ట్ర రాజకీయాలు, జాతీయ రాజకీయాలు పరస్పర పోషకాలయినప్పటికీ జాతీయ రాజకీయాలను రాష్ట్ర రాజకీయాలు అమితంగా ప్రభావపరుస్తున్నాయి.

రాష్ట్రరాజకీయాల అధ్యయనం విదేశీయులను ఆకర్షించినంతగా భారతీయ విద్వాంసులను ఆక ర్షించలేదు. మనదేశంలోని రాష్ట్ర రాజకీయాల శాస్త్రీయ అధ్యయనానికి నాంది పలికింది విదేశీ సామాజిక శాస్త్రజ్ఞులే. స్వదేశీరాజకీయ శాస్త్రజ్ఞులు రాష్ట్ర రాజకీయాలపై అధ్యయనం చేయటం ఇటీవలె ప్రారంభమైంది. రాష్ట్ర రాజకీయాల అధ్యయనం గుర్తింపు పొందిందే కాని అధ్యయనానికి అవసరమైన సమాచార సేకరణకు తగినంత కృషి జరుగలేదు.

మనదేశంలోని రాష్ట్ర రాజకీయాలను ఏ యేదృక్కోణాల నుండి పరిశీలించవచ్చునన్న ప్రస్తా వనతో ఈ పాఠ్యాంశం ప్రారంభమవుతుంది. ఇందులో 7 ఖండాలు 22 భాగాలు ఉన్నాయి. మొదటి ఖండంలో రాష్ట్రాల ఏర్పాటును ప్రస్తావించాం. రెండవ ఖండంలో రాష్ట్రాల ప్రధాన నిర్మితుల చర్చ ఉంది. తృతీయ ఖండంలో రాజకీయపార్టీలు ప్రభావవర్గాల గురించిన అంశాలున్నాయి. నాలుగవ ఖండంలో ఉద్యమాలు, అయిదవ ఖండంలో కేంద్ర రాష్ట్ర సంబంధాలను చర్చించాం. చివరి రెండు ఖండాలలో స్థానిక రాజకీయాలు, ఆధునాతన ధోరణులను పరిశీలించటం జరిగింది. మొత్తం పాఠ్యాంశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలను ప్రధానంగా ప్రస్తావించాం.

BRAOU

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

రాజనీతి శాస్త్రంలో స్నాతకోత్తర అధ్యయన కార్యక్రమం

ఎం. ఎ. రెండవ సంవత్సరం

పాఠ్యాంశం 4 (a) భారతదేశ రాష్ట్ర రాజకీయాలు

విషయ సూచిక

ఖండం - IV : ఉద్యమాలు

భాగం - 12 : నిరసనోద్యమాలు ... 1

భాగం - 13 : రైతుల ఉద్యమాలు - గిరిజనుల ఉద్యమాలు ... 37

ఖండం - V : సంబంధాలు

భాగం - 14 : కేంద్ర రాష్ట్రసంబంధాలు ... 59

భాగం - 15 : రాష్ట్రాల్లో రాష్ట్రపతిపాలన ... 88

భాగం - 16 : ప్రణాళిక అభివృద్ధి సమస్యలు ... 112

భాగం - 17 : రాష్ట్రాలమధ్య సంబంధాలు ... 132

ఖండం - VI : స్థానిక రాజకీయాలు

భాగం - 18 : జిల్లా రాజకీయాలు ... 153

భాగం - 19 : పట్టణ స్థానిక రాజకీయాలు ... 167

భాగం - 20 : గ్రామీణ స్థానిక సంస్థలు ... 192

ఖండం - VII: ధోరణులు

భాగం - 21 : ఉపప్రాంతీయ వాదం ... 229

భాగం - 22 : జాతీయ సమైక్యత-భాషావాదం మతపరమైన అల్ప సంఖ్యాక వర్గాలు 251

BRAOU

BRAOU

ఖండం - IV : ఉద్యమాలు

ప్రజలు ఆశించిన ఆశయాలు అమలు జరగని సందర్భంలో ఆశయాల సాధనకు ప్రజలు ఉద్యమిస్తారు. నిరసనల వెల్లువలు ఆవిర్భవిస్తాయి. ఆశయాల సాధనకు ఉద్యమించేవారి కోర్కెలను అవగాహన పరచుకోవటం చాలా ఆవశ్యక విషయం. ఈ ఖండంలో నిరసన ఉద్యమాలతోపాటుగా వివిధ ఉద్యమాలను అధ్యయనం చేస్తాం.

BRAOU

BRAOU

భాగం-12 : నిరసనోద్యమాలు

విషయక్రమం

12.1 లక్ష్యాలు

12.2 పరిచయం

12.3 చారిత్రక నేపథ్యం

12.4 జాతీయోద్యమం సూచించిన పంథాలు

12.5 సమకాలీన నిరసన ఉద్యమాలు - పద్ధతులు

12.6.0 వైతాంగ ఉద్యమాలు

12.6.1 తెలంగాణా సాయుధపోరాటం

12.6.2 నక్సల్‌బరీ ఉద్యమం

12.6.3 శ్రీకాకుళం సాయుధ పోరాటం

12.7.0 వైతాంగ నిరసనోద్యమాల సమీక్ష

12.7.1 వామపక్ష ప్రేరిత ఉద్యమాలు

12.7.2 వామపక్షేతర ఉద్యమాలు

12.7.3 స్వతంత్ర వైతాంగ ఉద్యమాలు

12.8 విశాఖ స్టీలు ప్లాంట్ ఆందోళన

12.9.0 వెనుకబడిన తరగతుల ఉద్యమం

12.9.1 అనంతరామన్ కమీషన్ నివేదిక

12.9.2 మురళీధరరావు కమీషన్

12.9.3 రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం

12.9.4 మండల్ కమీషన్

12.10 దళితుల ఉద్యమాలు

12.11 విద్యార్థి-యువత ఉద్యమాలు

12.12 మహిళా ఉద్యమాలు

BRAOU

12.13 మహిళల సారా వ్యతిరేక ఉద్యమం

12.14 నాగార్జునసాగర్ అణువిద్యుత్కేంద్ర వ్యతిరేక ఉద్యమం

12.15 ముగింపు

12.16 చదువదగిన పుస్తకాలు

12.17 నమూనా పరీక్షా ప్రశ్నలు

12.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- నిరసన ఉద్యమాలు
- వాటి చారిత్రక నేపథ్యం
- వివిధ నిరసన ఉద్యమాలుగురించి బాగా వివరించగలుగుతారు.

12.2 పరిచయం

BRAOU

నేడు భారతదేశం చాల క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గత నాలుగు దశాబ్దాలుగా అనేక సమస్యలు ఉత్పన్నమైనాయి. పాలకవర్గం ప్రజల న్యాయమైన కోర్కెలను తీర్చటంలో కూడా బాగా విఫలమైంది. ఫలితంగా రైతాంగ పోరాటాలు, పట్టణాల్లో ఉద్రిక్తతలు, మత సంబంధిత ఉద్యమాలు, ఉగ్రవాద కార్యకలాపాలు, వేర్పాటు ఉద్యమాలు. నానాటికి తీవ్రమవుతున్నాయి. హింస, అవినీతి, నిర్లిప్తత రాజకీయ, సామాజిక రంగాలను కలుషితం చేస్తున్నాయి. అన్ని స్థాయిల్లోనూ ప్రజలు తాము ఉద్యమించనిదే తమ కోర్కెలను ప్రభుత్వం తీర్చదు అనే నిర్ణయానికి వచ్చినట్లు కనబడుతున్నది. అందువలన నిరసన ఉద్యమాలను అన్ని రంగాల్లో మనం ఈనాడు చూస్తున్నాం.

నిరసనోద్యమాలు రాజకీయ వ్యవస్థకు లేదా సమాజంలోని ఒక వర్గానికి వ్యతిరేకంగా నిర్వహించటం జరుగుతున్నది. తమ న్యాయబద్ధమైన కోర్కెలను వ్యవస్థ తీర్చటం లేదని భావించినపుడు లేదా ఒక వర్గం తమ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నదని లేదా తమను అణచి వేస్తున్నదని భావించినపుడు దానికి వ్యతిరేకంగా నిరసనోద్యమాలను నిర్వహించడం జరుగుతున్నది.

నిరసనోద్యమం కొందరు ప్రజలు లేదా ఒక వర్గం సమైక్య చర్యగా నిర్వహించడాన్ని గమనించవచ్చు. ఒక వర్గానికి చెందినవారు లాంఛన ప్రాయంగా ఒక సంస్థను ఏర్పాటు చేసుకొని తమ కోర్కెల సాధనకు సమైక్యంగా ఉద్యమించటం ప్రస్తుత నిరసనోద్యమాల విశిష్ట లక్షణం. ఉదాహరణకు వెనుకబడిన కులాలవారు ఒక వెనుకబడిన కులాల సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, వారి ప్రయోజనాల పరిరక్షణకు ఉద్యమిస్తున్నారు. నిరసనోద్యమ లక్ష్యం ఒక ప్రత్యేక ప్రయోజనాన్ని లేదా ఒక వర్గం ప్రయోజనాన్ని పరిరక్షించటం లేదా ఆవర్గం కోర్కెలను సాధించటం.

నిరసనోద్యమాలు శాంతియుతంగా అహింసా పద్ధతుల్లో కొనసాగవచ్చు. లేదా ఆందోళన పథంలో ప్రత్యక్ష చర్యల ద్వారా - ధర్నా, పికెటింగ్, రాస్తారోకో, జైల్ భరో, ప్రభుత్వ, ప్రజా ఆస్తుల విధ్వంసకాండ ద్వారా హింసాయుత రూపాన్ని కూడా ధరించవచ్చు. వ్యక్తుల సమూహాలు ప్రయోజనం రీత్యా నిరసనోద్యమాలను ఈ క్రింది విధంగా వర్గీకరించవచ్చు.

1) భాషా ఉద్యమాలు

2) వర్గసంబంధిత ఉద్యమాలు

3) వైతాంగ ఉద్యమాలు

4) కులపరమైన ఉద్యమాలు

5) కార్మికోద్యమాలు

6) తెగల ఉద్యమాలు

7) మహిళా ఉద్యమాలు

8) విద్యార్థి, యువత ఉద్యమాలు

నిరసనోద్యమాలను, వాటి స్థాయిలను అనుసరించి జాతీయ, ప్రాంతీయ, స్థానిక ఉద్యమాలుగా కూడా కొందరు వర్గీకరించారు. అనేక ఉద్యమాల్లో సర్వసాధారణంగా కొట్టవచ్చేటట్లు కనిపించే అంశం ఆర్థిక విషయానికి సంబంధించినది. ఆర్థికంగా తాము దోపిడీకి గురవుతున్నామని కొందరు భావించినపుడు దానికి రాజకీయ, సామాజిక అంశాలను కూడా జతపరిచి నిరసనోద్యమాన్ని నిర్వహించటానికి సంసిద్ధులవుతారు. అలాగే ముఖ్యంగా వెనుకబడిన సమాజాల్లో తెగ, కుల, వర్ణం మొదలైన ప్రాథమిక విధేయతలతో (Primordial Loyalties) తమ తమ ప్రయోజనాలకు వివిధ ప్రజలు తరచు నిరసనోద్యమాలను నిర్వహించటం సర్వసాధారణంగా కనిపిస్తుంది.

DRAOU

12.3 చారిత్రక నేపథ్యం

భారతదేశంలో నిరసనోద్యమాల చరిత్ర స్వాతంత్ర్య పూర్వకాలం నుంచే ఉంది. స్వాతంత్ర్యోద్యమ కాలపు ఉద్యమాల ప్రభావం ఆనాటి నిరసనోద్యమాలపై చాలా ఉంది. 19వ శతాబ్దపు ఉత్తర భాగంలో, 20వ శతాబ్దపు పూర్వభాగంలో ఏర్పడిన సాంఘిక మత పునరుద్ధరణ ఉద్యమాలు - నిర్వహణ, కార్యాచరణ సరళి, పద్ధతుల్లో నిరసన, అసమ్మతి ఉద్యమాలను చాలామేరకు ప్రభావితం చేశాయి.

1855లో ఆవిర్భవించిన అఖిలభారత జాతీయ కాంగ్రెస్ భారతదేశాన్ని వలస పాలన నుండి విముక్తి చేయటానికి నిర్వహించిన ఉద్యమంలో భాగంగా చారిత్రకంగా భారతదేశంలో నిరసనోద్యమాలకు జాతీయ స్థాయిలో నాంది పలికింది. బ్రహ్మ సమాజం (1825), ఆర్య సమాజం (1875), థియోసాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, దివ్యజ్ఞాన సమాజం (1875) దీర్ఘ కాలికంగా మత సంస్కరణోద్యమాలను నిర్వహించాయి. అదే సమయంలో భారతదేశంలోని ముస్లిం మత సంస్కరణోద్యమాలు - వహాబి ఉద్యమం, అహమ్మదీయ ఉద్యమం ఇస్లాం మతంలో సంస్కరణలు తీసుకురావటానికి, ఛాందస భావాలకు నిరసనగా ఉద్యమించాయి.

12.4 జాతీయోద్యమం సూచించిన పంథాలు

రాజకీయ రంగంలో స్వాతంత్ర్యోద్యమం మూడు తరహాల రాజకీయ నిరసనను సూచిస్తుంది. అవి: మొదటి దశలో (1885-1905) అది ఉదారవాద ఉద్యమం లేదా మితవాద (MODERATES) ఉద్యమం. బ్రిటీష్ రాజరికం పట్ల అచంచల విశ్వాసాన్ని చూపిస్తూ విద్య, ఉద్యోగ రంగాల్లో భారతీయులకు ఎక్కువ అవకాశం కల్పించాలని రాజ్యాంగబద్ధమైన పద్ధతులలో కోరింది. రెండవ దశలో (1905-1919) స్వాతంత్ర్యోద్యమంలో అతివాదం (EXTREMIST) ప్రవేశించింది. మితవాదుల వలె వీరు బ్రిటీష్ సామ్రాజ్యం పట్ల విశ్వాసాన్ని ప్రకటించలేదు. రాజ్యాంగబద్ధ పద్ధతులనూ అనుసరించలేదు. మితవాదుల హయాంలో కొద్దిమంది శిష్ట వర్గాలకే పరిమితమైంది. అఖిల భారత కాంగ్రెస్‌లోని అతివాదులు బ్రిటీష్ వారిని భారతదేశం నుండి ఏదో విధంగా పంపివేయటానికి ప్రయత్నించారు. వీరు అవలంబించిన విధానాల ఆధారంగా వీరిని ఉగ్రవాదులు (TERRORISTS), విప్లవవాదులు (REVOLUTIONARIES), అహింసా వాదులు (NON-VIOLENCE)గా వర్గీకరించవచ్చు. ఉగ్రవాదులు వ్యక్తిగత హింస, విద్రోహచర్యల ద్వారా బ్రిటీష్ అధికారులను హత్య చేయటం ద్వారా బ్రిటీష్ ప్రభుత్వాన్ని కూలద్రోయటానికి ప్రయత్నించారు. బ్రిటీష్ అధికారులను హత్య చేయటం ద్వారా బ్రిటీష్ ప్రభుత్వంలో భయభ్రాంతులను సృష్టించాలని సంకల్పించారు. విప్లవవాదులు వ్యక్తిగత హింసాకాండను సమర్థించలేదు. జనసామాన్యంలోకి చొచ్చుకపోయి వారిని జాగృతం చేసి హార్తాళ్ళు, బంద్‌లు, సమ్మెలు, గెరిల్లా యుద్ధతంత్రం ద్వారా స్వాతంత్ర్యసిద్ధికి ప్రయత్నాలు చేశారు. విదేశాల నుంచి ఆయుధాలను సేకరించి, సాయుధపోరాటాలను నిర్వహించటానికి ప్రయత్నించారు. అదే సమయంలో తీవ్రవాద విప్లవవాదులు నిష్క్రియ ప్రతిఘటన, చట్టాల ఉల్లంఘన, సహాయ నిరాకరణ మొదలైన చర్యలను కూడా అనుసరించటానికి సిద్ధపడ్డారు.

BRAOU

మూడవ దశలో స్వాతంత్ర్యోద్యమం మహాత్మగాంధీ నాయకత్వంలో నూతన పోకడలను అనుసరించింది. సత్యాగ్రహం, అహింసా పద్ధతులను అనుసరించి ప్రత్యక్ష చర్యల ద్వారా నిరసన తెలియజేసి భారతదేశానికి బ్రిటీష్ వారి నుంచి స్వాతంత్ర్యం సాధించటానికి ప్రయత్నించారు. 1921లో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమం, 1930-33 మధ్య కాలంలో జరిగిన చట్టాల ఉల్లంఘన ఉద్యమం, 1942-45 మధ్య కాలంలో జరిగిన "క్విట్ ఇండియా" ఉద్యమాలను ఈ సందర్భంలో పేర్కొనవచ్చు.

జాతీయోద్యమంలో గాంధీజీ అనుసరించిన నిరసన ప్రదర్శనను నేటికీ అనేకమంది అనుసరిస్తున్నారు. ప్రజా ఉద్యమాల్లో అహింస సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టడం గాంధీజీ ప్రత్యేకత. వ్యక్తి స్థాయిలోను, వ్యవస్థ పరంగాను నానాటికి హింస, అసహనం పెరిపోతున్న ఆధునిక సమాజాల్లో ఆయన ప్రతిపాదించి అమలు జరిపిన అహింసాయుత సత్యాగ్రహ పద్ధతులకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. అది సాంఘిక, ఆర్థిక, రాజకీయ అన్యాయాలకు వ్యతిరేకంగా ఆత్మ శక్తితో నడిపిన ఆందోళన. సత్యంపట్ల అచంచల విశ్వాసం కలవాడు, దాని రక్షణ కోసం బాధలను అనుభవించేవాడు నిజమైన సత్యాగ్రహి. వీరు తమ సమకాలీన సమాజిక జీవనంలో సత్యస్థాపన కోసం, న్యాయ పరిరక్షణ కోసం అనేక బాధలను అనుభవించినవారే. గాంధీ దక్షిణాఫ్రికాలో నైతిక బలంతో వర్ణచిచక్షణను అమలు పరచే అమానుష చట్టాలను ఎదిరించి అనేక ఇబ్బందులకు లోనై అదే పథంలో మనదేశంలో బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా భారతీయోద్యమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఉపవాసం,

హిజ్రాత్ (ఆత్మగౌరవం లభించని ప్రదేశాన్ని వదిలిపోవటం), సమ్మెలు లేదా బంద్‌లు, పికెటింగ్, సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన మొదలైనవన్నీ గాంధీజీ ప్రత్యేక పరిస్థితుల్లో అనుసరించిన మార్గాలు. సత్యాగ్రహాన్ని వ్యక్తిగత ప్రయోజనం కోసం ఉపయోగించరాదని గాంధీ భావించారు.

అయితే స్వాతంత్ర్యానంతరం గాంధీజీ పద్ధతులు భావపరంగా బలహీనమైనాయి. సత్యాగ్రహం, సమ్మెలు, తమతమ కోర్కెల సాధనకు ఒక ఆయుధంగా వినియోగించుకోవటమే జరుగుతున్నదికాని సంఘర్షించవలసిన కారణం ఉదాత్తమైందా కాదా అనే ఆలోచనకు ప్రాముఖ్యం తగ్గింది. అంతేకాకుండా సత్యాగ్రహం, సమ్మెలు వగైరా అహింసాయుత పద్ధతులను అనుసరించేవారు కూడా వ్యక్తిగతంగా "యోగ్యులు" కాకపోవటం వల్ల కూడా మాటిమాటికి సదరు పద్ధతులను విరివిగా ఉపయోగించటంవల్ల వాటి ప్రాముఖ్యం తగ్గిపోతున్నది. వాటి స్థానంలో నేడు హింసాయుత పద్ధతులు, దౌర్జన్యకాండ చోటు చేసుకున్నాయి. స్వాతంత్ర్యానంతరం సత్యాగ్రహం పద్ధతులను వ్యక్తిగత, పాక్షిక ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయటాన్ని తరచు మనం గుర్తించవచ్చు. అయితే చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వం, శాసనసభలు, ప్రజాప్రతినిధులు, ప్రజాసమస్యలను పట్టించుకోనప్పుడు ప్రత్యక్ష చర్యలు తప్పనిసరి అవుతాయి. జనసమూహాన్ని, బలాన్ని ప్రదర్శించక పోతే ప్రభుత్వాలు దిగి రావటం లేదు.

12.5 సమకాలీన నిరసన ఉద్యమాలు: పద్ధతులు

స్వాతంత్ర్యానంతరం నిరసనోద్యమాలు తరచూ అనుసరిస్తున్న పద్ధతులు ఆరు రకాలుగా ఉన్నాయి. అవి: (1) ఊరేగింపులు (2) సమ్మెలు లేదా బంద్‌లు (మహాబంద్‌లు) (3) నిరాహార దీక్షలు (4) ప్రభుత్వ యంత్రాంగాన్ని స్తంభింపచేయటం (రాస్తారోకో) (5) జైల్ శిక్షకు ముందుకు రావటం (జైల్ భరో) (6) ప్రత్యక్ష హింసాయుత చర్యలు.

BMCL

వీటికి కారణం నేడు మనదేశంలో తలెత్తుతున్న ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమస్యలేనని సామాజిక శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అవి:

(1) ఆర్థిక దుస్థితి

(2) సాంఘిక అసమానతలు

(3) కలుషితమైన రాజకీయాలు

(4) నిరుద్యోగ సమస్య

నిరసనోద్యమాల అధ్యయనంలో పరిశీలించ వలసిన అంశాలు ఇంకా కొన్ని కూడా ఉన్నాయి. అవి:

1. నిరసనోద్యమాలు ఎట్లా ప్రారంభమైనాయి?
2. ఉద్యమాలు ఏర్పడటానికి దోహదం చేసిన పరిస్థితులు ఏమిటి?
3. ఆశయ సాధనలో ఎన్నుకొన్న పద్ధతులు ఎటువంటివి?

నేటి యువతలో అశాంతి, కార్మికుల్లో ఆవేదన, రైతుల అసంతృప్తి, వెనుకబడిన వర్గాల్లో ఆందోళన, మతపరమైన వర్గాల్లో ఏర్పడుతున్న సంఘర్షణ లేదా పునరుద్ధరణ వాదం తత్ సంబంధిత కార్యక్రమాలు సర్వత్రా మనకు కనిపిస్తాయి.

ఈ నేపథ్యంలో స్వతంత్ర భారతదేశంలో నిరసనోద్యమాలను ఈ క్రింది విధంగా చర్చించవచ్చు.

1. రైతు ఉద్యమాలు
2. వెనుకబడిన ఉద్యమాలు
3. కొండ తెగల ఉద్యమాలు
4. మహిళా ఉద్యమాలు
5. విద్యార్థి లేదా యువత ఉద్యమాలు

పై ఉద్యమాల పూర్వాపరాలను పరిశీలించిన అనంతరం మనముందు ఉన్న సమస్యలేమిటో అవగాహన చేసుకోవటానికి అవకాశం ఉంటుంది. వాటిని పరిక్షించటంలో ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు, ఆప్రయత్నాల్లోని తప్పటడుగుల వల్ల మనం చెల్లిస్తున్న మూల్యం ఏమిటి? మొదలైన అంశాలను తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

12.6.0 రైతాంగ ఉద్యమాలు

BRAOU

రైతాంగ ఉద్యమాలలో మొట్టమొదటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అందరినీ ఆకర్షించింది తెలంగాణా సాయుధ పోరాటం.

12.6.1 తెలంగాణా సాయుధ పోరాటం

తెలంగాణాలో కమ్యూనిష్ట్ పార్టి ఆధ్వర్యంలో జరిగిన సాయుధ పోరాటం హైద్రాబాద్ రాష్ట్ర స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ముఖ్యఘట్టం. నిజాం నవాబు పరిపాలనను తుద ముట్టించటమేగాక, జాగీర్దార్లు ఇతర భూస్వామ్య వర్గాల బాధల నుండి ప్రజలకు విముక్తి కలిగించటం ఈ పోరాటం ధ్యేయం.

ఈ ఉద్యమం కాలంలో జాగీర్దార్లు, జమీందార్లు, దేశ్‌ముఖ్‌లు నిజాంకు తొత్తులుగా నిలిచి పోరాడారు. పెత్తందార్లు బాగా దెబ్బతిన్నారు. అతిక్రూరంగా ప్రవర్తించిన జమీందార్లను కమ్యూనిష్ట్‌లు నిర్దాక్షిణ్యంగా హత్య చేశారు. కొందరిని తరిమి కొట్టారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలో విస్తారంగాను ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాలలో కొన్ని ప్రాంతాలు, కమ్యూనిస్ట్‌ల ఆక్రమణ కిందికొచ్చాయి. దాదాపు 4000 గ్రామాలకు, ఫ్యూడల్ దోపిడి వర్గాల నుంచి విముక్తి కలిగించారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టారు. పోలీస్ చర్య జరిగే వరకు కమ్యూనిస్ట్‌ల పోరాటం ఒక అద్భుత జైత్రయాత్రగానే సాగింది. నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధ్వజమెత్తిన కమ్యూనిస్ట్‌లకు మద్దతు ఇవ్వటం ప్రజలు తమ కర్తవ్యంగా ఆ రోజుల్లో భావించారు. పోలీస్ చర్య

తర్వాత కూడా సాగిన వారి పోరాటం చరిత్రలో పెద్ద వివాదానికి కారణమైంది. 1948 ఫిబ్రవరిలో కలకత్తాలో ఆగ్నేయాసియా యువజన మహాసభ ప్రపంచ కమ్యూనిస్ట్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగింది. చైనా, బర్మా, మలయా, ఇండొనేషియా దేశాల కమ్యూనిస్ట్ పార్టీలు ఈ సభలో ఒక ఉమ్మడి కార్యక్రమం నిర్ణయించుకున్నాయి. తత్కారణంగా భారత కమ్యూనిస్ట్ విధానంలో మార్పు వచ్చి పి.సి. జోషిని విప్లవ వ్యతిరేకిగా పేర్కొని అతని స్థానంలో బి.టి. రణదివేను పార్టీ కార్యదర్శిగా నియమించుకున్నారు.

అంతవరకు నిజాం దుశ్చర్యలను ప్రతిఘటించటానికి స్టేట్ కాంగ్రెస్‌తో కలసి పనిచేసిన కమ్యూనిస్ట్‌లకు స్టేట్ కాంగ్రెస్, నెహ్రూ ప్రభుత్వం ప్రజావ్యతిరేకంగా కనిపించాయి. యధాతధ ఒడంబడికను నిజాం, సర్దార్ పటేల్ పన్నిన కుట్రగా చిత్రీకరించారు. ఈ సందర్భంలో నెహ్రూ ప్రభుత్వం రజాకార్లకు కమ్యూనిస్ట్‌లకు ఉమ్మడి శత్రువుగా గోచరించింది. 1946 ఆగస్ట్ 15 మొదలుకొని 1949 సెప్టెంబర్ 13 వరకు కమ్యూనిస్ట్‌లు 2000 మందిని ఖూని చేసినట్లు, 22 పోలీస్ స్టేషన్‌ల మీద దాడి నల్పినట్లు కేంద్ర ప్రభుత్వానికి రిపోర్టులందాయి. 1948 మే 4న నిజాం ప్రభుత్వం కమ్యూనిస్ట్ పార్టీపై నిషేధాజ్ఞలను తొలగించింది.

పోలీస్ చర్య తర్వాత భారత ప్రభుత్వం కమ్యూనిస్ట్‌లపై తీవ్రమైన గాలింపు చర్యలు ప్రారంభించింది. తద్వారా తెలంగాణా సాయుధ పోరాటంపై కమ్యూనిస్ట్ పార్టీలో భిన్నాభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఈ సందర్భంలో సోవియట్ నియంత స్టాలిన్ భారత కమ్యూనిస్ట్ నాయకులైన ఎస్. ఎ. డాంగే, అజయ్ ఘోష్, రాజేశ్వరరావు, బసవ పున్నయ్యలను మాస్కో రప్పించి తెలంగాణా పటం ఎదుట పెట్టుకొని కమ్యూనిస్ట్‌లకు హైద్రాబాద్ సంస్థానం బయట ప్రాబల్యం లేనప్పుడు, తెలంగాణాలో వీరి పోరాటం జయప్రదమెలా అవుతుందని ప్రశ్నించాడు. కమ్యూనిస్ట్ దౌర్జన్య పద్ధతులను అరికట్టడానికి పోలీస్, సైనిక ప్రత్యేక దళాలను కేంద్ర ప్రభుత్వం పంపింది. అవి కమ్యూనిస్ట్‌లు చేసే దౌర్జన్యానికి ప్రతి దౌర్జన్యం చేశాయి. కమ్యూనిస్ట్‌లు ఆక్రమించిన తావులన్నింటిని పోలీస్ బలగం ఆక్రమించుకుంది. కమ్యూనిస్ట్‌ల ఆచూకి తెలియజేయవలసిందని మిలటరీ, పోలీస్ దళాలు ప్రజలను నానాహింసలు పెట్టాయి. పగలంతా మిలటరీ వాళ్ళు రాజ్యం చేస్తే అడవుల్లో తల దాచుకున్న కమ్యూనిస్ట్‌లు అర్ధరాత్రి హఠాత్తుగా వచ్చి పడి మెరుపు దాడులు జరిపేవారు. ఈ విధంగా దాదాపు ఏణ్ణర్ధం తెలంగాణాలో పగలు పోలీస్ రాజ్యం, రాత్రులు కమ్యూనిస్ట్‌ల రాజ్యంతో ప్రజలు అరచేతుల్లో ప్రాణాలు పెట్టుకొని జీవించారు. దిన్‌కి సర్కారు, రాత్‌కి సర్కారు అంటే అధికార, అనధికార దౌర్జన్యాలతో ప్రజలు బాధపడేవారు.

సర్దార్ పటేల్ 1950 అక్టోబర్‌లో రెండవసారి హైద్రాబాద్ పర్యటన కొచ్చినపుడు ఫతే మైదానంలో బ్రహ్మాండమైన సభలో తెలంగాణా గడ్డమీద ఒక్క కమ్యూనిస్ట్‌ను కూడా మిగలనివ్వనని శపథం చేశాడు. అన్నంతపని చేసి చూపించాడాయన. కనీసం రెండు దశాబ్దాల వరకైనా కమ్యూనిస్ట్‌లు హింసా చర్యలకు పూనుకోవటానికి సాహసించనంతగా తీవ్రంగా అణచివేత విధానం కొనసాగింది. తెలంగాణా సాయుధ పోరాటానికి, నక్సలైటు ఉద్యమానికి మధ్య 20 సంవత్సరాలు విరామం ఉండటం యాదృచ్ఛికమైన విషయం కాదు. దాదాపు 50,000 మంది కమ్యూనిస్ట్ వారి అభిమానులు జైళ్ళపాలైనారు. 4000 మంది అశువులు బాశారు. 1951 ఆఖరి వరకు ఈ సాయుధ పోరాటం కొనసాగింది. ఎన్నికల తరుణంలో ఉపసంహరించుకున్నారు.

RACU

తెలంగాణా సాయుధ పోరాటం కొన్ని సత్ఫలితాలనిచ్చింది. రాష్ట్రంలో 1949లోనే భూసంస్కరణలు ప్రారంభించారు. భూకమతాల గరిష్ఠ శాసనం వచ్చింది. స్వంత సేద్యం చేసుకునే భూస్వాములు 250 ఎకరాల మెట్ట లేదా 50 ఎకరాల మాగాణి మాత్రమే స్వాధీనంలో ఉంచుకొనవచ్చని ఈ గరిష్ఠ శాసనం పరిమితి విధించింది. ఆ రోజుల్లో అదే విప్లవాత్మకమైన శాసనం.

పోరాటం ముగిసిన తర్వాత వేలాది ఎకరాలున్న భూస్వాములు, తమ పొలాలను అతి తక్కువ ధరలకే రైతులకు అమ్ముకొన్నారు. దేశంలో భూదానోద్యమాన్ని ఆచార్య వినోబాభావే తెలంగాణాలోనే 1951 సంవత్సరంలో ప్రారంభించారు.

12.6.2 నక్సల్‌బరీ ఉద్యమం

నక్సల్‌బరీ ఉద్యమం 1967లో బెంగాల్‌లోని డార్జిలింగ్ ప్రాంతంలో నక్సల్‌బరీ అనే కుగ్రామంలో ప్రారంభమైంది. దానికి ప్రధాన కారణం జమీందారీ విధానాన్ని పోలిన జోతేదారీ విధానం ఈ ప్రాంతంలో ఉండడం. 1962 నుంచి బెంగాల్ కిసాన్ సభ ఆధ్వర్యంలో బినామి భూముల యాజమాన్యానికి వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు నిర్వహించబడ్డాయి. 1967 లో సి.పి.ఎం. పార్టీ అధ్వర్యంలో నక్సల్‌బరీలో ఏర్పాటు చేసిన సమావేశంలో అయిదువేల మంది రైతులు పాల్గొని కొన్ని తీర్మానాలు చేశారు. అవి: జోతేదార్ల భూములను ఆక్రమించుకోవటం, తేయాకు తోటల్లో పనిచేసే కార్మికుల, పేదరైతుల నుంచి కొనుగోలు చేసిన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవటం, జోతేదార్లు స్వయంగా సాగుచేసుకునే భూములను వారికే వదలివేయటం వంటివి. ఈ లక్ష్యసాధన కోసమై మావో రూపొందించిన గెరిల్లా పద్ధతుల్లో ఉద్యమాన్ని నిర్వహించటానికి నిర్ణయించారు. ఈ ఉద్యమానికి చారుమజుందార్, కానూసన్యాల్, అషీష్ చటర్జీ, ప్రమోద్‌సేన్ గుప్త నాయకత్వం వహించారు. 1969-71 మధ్య కాలంలో సుమారు 20 వేల మంది రైతు కూలీలు ఉద్యమాల్లో పాల్గొన్నట్లు ఒక అంచనా. వర్గ శత్రు నిర్మూలన పద్ధతులు ఈ ఉద్యమం పట్ల రైతులను నిరాసక్తులుగా మార్చాయి. 120 మంది జోతేదార్లు ఉద్యమకాలంలో సంహరించబడ్డారు. ప్రభుత్వ పక్షాన తీసుకున్న కఠిన చర్యలు రైతులను క్రమంగా ఉద్యమానికి దూరం చేశాయి. ఆ తర్వాత శ్రీకాకుళం ఆంధ్రప్రదేశ్, గోపివల్లభాపూర్ (పశ్చిమబెంగాల్) బీర్భూమ్ వంటి ఇతర ప్రాంతాలలో వచ్చిన రైతు ఉద్యమాలకు నక్సబల్‌బరీ ఉద్యమం స్ఫూర్తినిచ్చింది. ఈ ఉద్యమం నాయకులు అనుకున్న రీతిలో ఆందోళన ముందుకు పోనప్పటికీ మన గ్రామీణ జీవనంలో చాలా కాలంగా వస్తున్న భూపరమైన అన్యాయాలను చట్టపరంగా నిర్మూలించి సత్వర ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలను అమలు పరచవలసిన అగత్యాన్ని ఇది మరోసారి గుర్తుచేసింది.

12.6.3 శ్రీకాకుళం సాయుధ పోరాటం

ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత వెనుకబడిన ప్రాంతాలలో శ్రీకాకుళం ఒకటి. ఒకప్పుడు ఈ ప్రాంతం మద్రాస్ రాష్ట్రంలోని గంజాం జిల్లాలో ఉండేది. 1936 లో ఒరిస్సా రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతం విశాఖపట్నం జిల్లాలో భాగమైంది. 1950లో ప్రత్యేక శ్రీకాకుళం జిల్లా ఏర్పాటయింది. 7000 చదరపు కిలోమీటర్ల వైశాల్యంగల ఈ జిల్లాకు ఉత్తరాన ఒరిస్సాలోని గంజాం జిల్లా, పశ్చిమాన ఒరిస్సాలోని కొరాపూట్ జిల్లా, దక్షిణాన విశాఖపట్నం జిల్లా, తూర్పున బంగాళాఖాతం సరిహద్దు

BRAOU

ప్రాంతాలుగా ఉన్నాయి. బంగాళాఖాతాన్ని అనుసరించి ఉన్న తీర ప్రాంతాన్ని మైదాన ప్రాంతమని తూర్పు కనుమల చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఏజన్సీ ప్రాంతమని వ్యవహరిస్తారు. ఈ ప్రాంత పరిపాలనకు కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉండేవి. ఈ ప్రాంతాలకు సంబంధించి నంతవరకు జిల్లా కలెక్టర్ ప్రభుత్వపు ఏజెంట్‌గా వ్యవహరించారు. అందువలన ఈ ప్రాంతం, ఏజన్సీ అని పిలువబడింది. ఏజన్సీ ప్రాంతంలో జాతవులు, సవరులు, గదబులు, గోండులు మొదలైన అనేక కొండజాతి తెగవారు నివాసమేర్పరుచుకున్నారు. వీరినే గిరిజనులుగా వ్యవహరిస్తారు. పార్వతీపురం, పాలకొండ, సాలూరు తాలుకాలు ఏజన్సీ ప్రాంతంలో ఉన్నాయి.

ఈ ఏజన్సీ ప్రాంతంలో చింతపండు, తేనె, బీడి ఆకులు రకరకాలు కలప మొదలైనవి సమృద్ధిగా దొరుకుతాయి. మైదాన ప్రాంతంలోని విజయనగరం, బొబ్బిలి, శ్రీకాకుళం వంటి వివిధ పట్టణాలలో నివసిస్తున్న వ్యాపారులు ఏజన్సీ అడవుల్లో దొరికే వస్తువుల్ని అతిచౌకగా గిరిజనుల అధీనంలో ఉన్న భూముల్ని కూడా ఈ వ్యాపారులు కొనేవారు. ఈ గిరిజనుల్ని మైదాన ప్రాంతంలోని వ్యాపారస్థులు, వడ్డీ వ్యాపారులు అధికంగా కొల్లగొట్టేవారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గిరిజనుల భూముల్ని ఇతరులు కొనకూడదని ఎన్ని చట్టాలు చేసినా వాటిని సమర్థవంతంగా అమలుపరచలేదు. ఒక దశాబ్దంలోనే చాలా మంది గిరిజనులు తమ భూములన్నీ పోగొట్టుకొని నిరుపేదలుగా మిగిలారు.

భారత కమ్యూనిస్ట్ పార్టీ తప్ప మిగిలిన ఏపార్టీకూడా శ్రీకాకుళం జిల్లా గిరిజన సమస్యల్ని చేపట్టలేదు. 1959లోనే భారత కమ్యూనిస్ట్ పార్టీ గిరిజన సంఘాన్ని ఏర్పాటు చేసింది. ఈ సంఘం కార్యకలాపాల్లో ముఖ్యమైంది వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం. ధనవంతులైన వ్యాపారులు, వడ్డీ వ్యాపారుల ఇండ్లలో అమాయకులైన గిరిజనులు వెట్టి చాకిరికి కుదిరి జీవితాంతం సేవ చేసేవారు. ఈ వెట్టిచాకిరిని రూపుమాపాలని కమ్యూనిస్ట్ పార్టీ నడుం కట్టింది.

BRAOU

గిరిజన సంఘం ఏర్పాటయిన తర్వాత కూడా గిరిజన బ్రతుకులపై వెలుగు ప్రసరించలేదు. 1962 లో కమ్యూనిస్ట్ పార్టీ చీలిన తర్వాత ఆ ప్రాంతంలోని కార్యకర్తలు నైతిక బలం కోల్పో యారు. గిరిజనులపై నిరాటంకంగా సాగుతున్న దోపిడీని చూచిన ఏజన్సీ ప్రాంతంలోని కొంతమంది ఉపాధ్యాయులకు అసహ్యం కలిగింది. ఇటువంటి వారిలో "సత్యం"గా ప్రసిద్ధి చెందిన వేంపటపు సత్యనారాయణ ఒకరు. 1962 నుండి ఎటువంటి కార్యక్రమం చేపట్టక నిర్జీవంగా ఉన్న గిరిజన సంఘం, మార్క్సిస్ట్‌పార్టీ ఏర్పడిన తర్వాత 1965 లో చురుకుగా పనిచేయటం ప్రారంభించింది. శ్రీకాకుళం జిల్లా మార్క్సిస్ట్ పార్టీ కార్యదర్శి వి. రామలింగచారి 1965లో గిరిజన కూలీల సమావేశాన్ని ఏర్పాటు చేశాడు. 1967లో జరిగిన సాధారణ ఎన్నికల్లో గిరిజన సంఘం రాష్ట్ర అసెంబ్లీ స్థానానికి ఒక అభ్యర్థిని పోటీలోకి దింపింది. అయితే ఈ అభ్యర్థి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి చేతిలో ఓడిపోయాడు.

1967లో తలెత్తిన నక్సల్‌బరీ ఉద్యమం వెంపటపు సత్యం వంటి వ్యక్తులపై విశేష ప్రభావాన్ని చూపింది. తాను చదువుకునే రోజుల్లో కమ్యూనిస్ట్ పార్టీ సంస్థ అయిన భారత విద్యార్థి సమాఖ్యలో సభ్యుడు కాకపోయినా, గిరిజనుల సమస్యకు పరిష్కారం సాయుధ తిరుగుబాటు ఒక్కటేనని వెంపటపు సత్యం భావించాడు. తాను పార్వతీపురం ఏజన్సీ ప్రాంతంలో ఉపాధ్యాయుడుగా పనిచేసేటప్పుడు జాతవులు, సవరులు వంటి గిరిజన తెగల మధ్య తీవ్రమైన విభేదాలున్నాయని కష్టపడి పనిచేయటం

వల్ల గిరిజనుల హృదయంలో స్థానాన్ని సంపాదించుకున్నాడు. జాతపులు, నవరులు మధ్యగల విభేదాల్ని వివాహంలో కన్యల్ని ఇచ్చిపుచ్చుకోవటం ద్వారా పరిష్కరించాలని సత్యం ప్రయత్నించాడు.

1967 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలో గిరిజనులకై ప్రత్యేకంగా కేటాయించిన ఒక అసెంబ్లీ స్థానాన్ని కూడా మార్క్సిస్ట్ చేజిక్కించుకోలేక పోయింది. అయితే ఈ పరాజయంలో వారి ఉత్సాహం సడలిపోలేదు. మరింత ఉత్సాహంతో కార్యరంగంలోకి దిగారు. ఎన్నికలయిన తర్వాత గిరిజనులకు బంజరు భూముల్ని పంపిణీ చేయాలనే ఉద్యమాన్ని సత్యం తీవ్రం చేశాడు. ఇదేకాక ఏజన్సీ ప్రాంతం మొత్తాన్ని స్వతంత్ర ప్రతిపత్తిగల పాలన విభాగంగా చేయాలని కోరారు. గిరిజనుల నుండి భూమిని స్వాహా చేసిన స్థానిక భూస్వాములు, వడ్డీ వ్యాపారుల్ని శిక్షించాలని కూడా కోరారు. 1967 అక్టోబర్ 31న మొండెంఖల్ అనేచోట ఒక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో గిరిజనులు హాజరయ్యారు. సమావేశం ముగించుకుని తమ తమ ఇండ్లకి వెళ్తున్న గిరిజనుల్ని లేవిడి గ్రామం దగ్గర స్థానిక భూస్వామి గూండాలు అటకాయించటమే కాక వారిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు అమాయిక గిరిజనులు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటనతో గిరిజనులు కోపోద్రిక్తులై కరుపం, సీతంపేట వంటిచోట్ల హింసాయుత చర్యలకు పాల్పడ్డారు. గిరిజనులు తమ ఆందోళనను నెలల తరబడి కొనసాగించటంతో 1968 మార్చి 4న పెదకరాజ అనుచోట పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో కూడా ఇద్దరు గిరిజనులు మరణించారు. ఈ సంఘటనతో మార్క్సిస్ట్ పార్టీ గిరిజనుల్ని రెచ్చగొట్టడానికి ప్రయత్నించింది. స్థానిక భూస్వాములు గాని, ప్రభుత్వంగాని గిరిజనులకు న్యాయం చేకూర్చరని బోధించింది. గిరిజనులకు ప్రేలుడు ఆయుధాలను ఉపయోగించటంలోనూ గెరిల్లా యుద్ధ పద్ధతులలోను శిక్షణ ఇచ్చారు. వెంపటాపు సత్యనారాయణ గిరిజనుల్లో తిరుగులేని నాయకుడుగా చెలామణి కావటమేగాక తిరుగుబాటు వ్యూహాన్ని రచించటంలో సైతం నాయకత్వం వహించారు.

పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లా మార్క్సిస్ట్ పార్టీ కార్యదర్శిగానేకాగ నక్సల్‌బరీ తిరుగుబాటుకు మూలకారకుడుగా ప్రసిద్ధి చెందిన చారుమజుందార్‌తో చొదరి తేజేశ్వరరావు, పంచాది కృష్ణమూర్తి వంటి శ్రీకాకుళం ఉద్యమకారులకు ప్రత్యక్ష సంబంధాలు ఏర్పడ్డాయి. శ్రీకాకుళం ఉద్యమాన్ని ప్రారంభించింది మార్క్సిస్ట్ పార్టీయే అయినా తర్వాతి కాలంలో ఉద్యమాన్ని తీవ్రం చేసేందుకు ఈ పార్టీ సుముఖంగా లేదు. అయినా మావో సిద్ధాంతాన్ని నమ్మిన వారు మాత్రం ఉద్యమాన్ని తీవ్రం చేయాలనటంతో వీరిని 1968 జూన్‌లో పార్టీ నుండి బహిష్కరించారు. తరిమెల నాగిరెడ్డి తనకు తాను మావో సిద్ధాంత వాదిగా చెప్పకున్నా సాయుధ తిరుగుబాటుకు సుముఖత వ్యక్తం చేయలేదు. చారుమజుందార్ అభిప్రాయంతో ఏకీభవించలేదు. సాయుధ తిరుగుబాటును చేపట్టేముందు పార్టీ కార్యకర్తలకు విశేషమైన సైనిక శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని నాగిరెడ్డి భావించారు. అయితే చారుమజుందార్ ఉద్యమాన్ని తీవ్రం చేసి వర్గ శత్రువులైన భూస్వాముల్ని, వడ్డీవ్యాపారుల్ని తుద ముట్టించాలని భావించారు. శ్రీకాకుళం ఉద్యమ నాయకులు చారుమజుందార్ సలహావైపే మొగ్గు చూపారు. అందువల్ల వీరు 1968 అక్టోబర్ 23-25 తేదిల్లో బొడ్డపాడు వద్ద సమావేశమై సాయుధ పద్ధతిలో ఉద్యమాన్ని తీవ్రం చేయాలని నిర్ణయించారు. 1968 అక్టోబర్ చివరి నుండి 1969 సంవత్సరం మధ్య కాలం వరకు శ్రీకాకుళం ఉద్యమం సాయుధ తిరుగుబాటుగా పరిణమించింది.

DRAOU

1969 ఫిబ్రవరి చివరిలో చారుమజుందార్ ఆంధ్రలో పర్యటించి ఉద్యమాన్ని ఏయే పద్ధతుల్లో నడపాలో వివరించాడు. 1969 ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు చారుమజుందార్‌తోపాటు తేజేశ్వరరావు, పంచాది కృష్ణమూర్తి, మామిడి అప్పలసూరి వంటి శ్రీకాకుళం ఉద్యమ నాయకులు గుంటూరు జిల్లాలోని గుత్తికొండవద్ద సమావేశమై ఉద్యమాన్ని సమర్థవంతంగా నడిపేందుకు ఒక కొత్త సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే చారుమజుందార్ ప్రతిపాదించిన 'వర్గశత్రు నిర్మూలనం' సత్యంకు ఇష్టం లేకపోవటంతో ఆయన ఈ సమన్వయ సంఘంలో చేరలేదు.

1969 మే నెలలో శ్రీకాకుళం ఉద్యమ కారులు సమావేశమైనారు. తాము ప్రస్తుతం అనుసరిస్తున్న పద్ధతుల్లో మార్పు చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంలో భాగంగా వర్గ శత్రువుల్ని బహిరంగంగా నిర్మూలించేందుకు సుమారు 500 నుండి 1000 మంది గిరిజనుల్ని తమ ఉద్యమంలో పాల్గొనేటట్లు చేయాలని నిర్ణయించారు.

ఒక వైపు ఉద్యమాన్ని తీవ్రం చేయటానికి శ్రీకాకుళం ఉద్యమ కారులు ప్రయత్నిస్తుండగా భారత ప్రభుత్వ ఆదేశానుసారం ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటితంగా నక్సలైట్ ఉద్యమాన్ని అణిచివేయాలని నిర్ణయించాయి. 1969 మే 27 న జలాంత్రకోట అనే గిరిజన గ్రామం వద్ద జరిగిన పోలీస్ ఎదురు కాల్పుల్లో ప్రముఖ ఉద్యమ నాయకుడు పంచాది కృష్ణమూర్తి మరణించడంతో ఆంధ్ర, ఒరిస్సా పోలీసుల సంయుక్త చర్య తక్షణ ఫలితాన్ని సాధించింది. పంచాది కృష్ణమూర్తి మరణం మరింత విధ్వంస కాండకు దారితీయటంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీకాకుళం జిల్లాలోని మొత్తం ఏజన్సీ ప్రాంతాల్ని 'కల్లోలిత ప్రాంతంగా' ప్రకటించింది.

1969 జులైలో ఏజన్సీ ప్రాంతంలోని మార్క్సిస్ట్ పార్టీ అనుబంధ సంస్థ అయిన రైతాంగ సంఘర్షణ సమితి మొత్తం 518 గ్రామాల్లో దాదాపు 300పై చిలుకు గ్రామాలపై అదుపు సాధించడంతో ఉద్యమం పతాకస్థాయికి చేరుకుంది. వడ్డీ వ్యాపారస్తుల్ని, భూస్వాముల్ని, ఇతర ప్రజాస్వామ్య వ్యతిరేకుల్ని శిక్షించేందుకు సంఘర్షణ సమితి న్యాయస్థానాల్ని నెలకొల్పింది. 1969 ఆగస్ట్ 4న దాదాపు 1000 మంది గిరిజనులు పాలకొండ తాలూకాలోని మల్లివీడు గ్రామంపై దాడిచేసి భూస్వాముల్ని చంపేశారు. 1969 నవంబర్ 2న ఇటువంటి దాడినే పెదబుడిద గ్రామంలో నిర్వహించారు. ఈ దాడులు ఏజన్సీ ప్రాంతంలోని భూస్వాములు, వ్యాపారులు, వడ్డీ వ్యాపారుల గుండెల్లో భయోత్పాతాన్ని సృష్టించాయి. దీంతో వీరందరు ఏజన్సీ ప్రాంతాన్ని వదలి విజయనగరం, శ్రీకాకుళం వంటి పట్టణాల్లో తలదాచుకున్నారు.

నిరాటంకంగా సాగుతున్న ఈ హింసాత్మక ఉద్యమాన్ని నిర్దాక్షిణ్యంగా అణిచివేయాలని పోలీసులు నిర్ణయించారు. కమ్యూనిస్ట్‌ల, వారి సానుభూతి పరుల కదలికల్ని పోలీసులు గమనిస్తూ వచ్చారు. 1969 డిసెంబర్‌లో పోలీసులు తేజేశ్వరరావును అరెస్ట్ చేయగలిగారు. ఇదే నెలలోనే నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు తదితర ఆంధ్ర కమ్యూనిస్ట్ విప్లవకారుల కమిటి నాయకుల్ని అరెస్ట్ చేశారు.

1970 జూలై 10న బొరికొండల వద్ద జరిగిన పోలీసు ఎదురుకాల్పుల్లో ఉద్యమ వ్యవస్థాపకులైన సత్యం, కైలాసం మరణించటంతో శ్రీకాకుళం సాయుధ తిరుగుబాటు కుప్పకూలిపోయింది.

BRAOU

మామిడి అప్పలసూరి, డి. నాగభూషణం పట్నాయక్ మొదలగు ఉద్యమ నాయకుల్ని 1970 జులై 2 4న కలకత్తాలో అరెస్ట్ చేశారు.

1967 నుండి 1970 వరకు దాదాపు మూడు సంవత్సరాలపాటు సాగిన శ్రీకాకుళం సాయుధ తిరుగుబాటు ప్రపంచంలోని కమ్యూనిస్ట్ దేశాల దృష్టిని ఆకర్షించింది. 1969 డిసెంబర్ 29న నవ చైనా వార్తా సంస్థ భారతదేశపు అత్యాధునిక 'కోటబురుజు' అన్న వ్యాసాన్ని కూడా ప్రచురించింది. ఈ వ్యాసంలో శ్రీకాకుళం ఉద్యమాన్ని ప్రస్తుతిస్తూ చారుమజుందార్ శ్రీకాకుళం తిరుగుబాటుకు వ్యక్తిగతంగా ఆజ్యం పోశారని వర్ణించింది. చైనా రేడియో 1967 మార్చి 4, మే 19 న చేసిన ప్రసారాల్లో శ్రీకాకుళం ఉద్యమానికి ప్రాముఖ్య మిచ్చింది. ఈ ఉద్యమాన్ని తెలంగాణా సైతాంగ ఉద్యమ పరంపరగా అభివర్ణించింది.

శ్రీకాకుళం ఉద్యమంలో పాల్గొన్న 120 మందిపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ 120 మందిలో ప్రముఖ ఉద్యమ నాయకులైన నాగభూషణం పట్నాయక్, తేజేశ్వర రావు వంటివారు గాక నలుగురు న్యాయవాదులు, ఇద్దరు ఎం.బి.బి.ఎస్ డాక్టర్లు, అయిదు మంది ఉపాధ్యాయులు, 15 మంది విద్యార్థులు ఉన్నారు. చారు మజుందార్, కానుసన్యాల్, సౌరేన్ బోస్ కూడా కలకత్తాలో చారు మజుందార్ అరెస్ట్ అయ్యారు. తర్వాత 12 రోజులకు పోలీస్ కస్టడీలోనే మజుందార్ మరణించారు.

చారు మజుందార్ మరణానంతరం ఏర్పడిన సందిగ్ధ పరిస్థితుల్లో కొండపల్లి సీతారామయ్య సెంట్రల్ ఆర్గనైజింగ్ కమిటీకి దగ్గరై స్వతంత్ర పోరాటానికి సిద్ధాంతపరంగా రంగాన్ని సంసిద్ధం చేసుకున్నారు. వర్గ శత్రు నిర్మూలన, ప్రజా ఉద్యమాల విషయంలో నిర్దిష్టమైన సైద్ధాంతిక భావనలను రూపొందించుకున్నారు. ఇది చంద్ర పుల్లారెడ్డి సాయుధ పోరాటం ఒక పద్ధతి అని భావిస్తే సీతారామయ్య వర్గం దానినే ప్రధాన అంశంగా భావించింది.

సుమారు రెండు దశాబ్దాలు పీపుల్స్ వార్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌ను, ప్రభుత్వాన్ని గడగడలా డించింది. అనేక ప్రభుత్వాలు కాంగ్రెస్, తెలుగుదేశం పి. డబ్ల్యూ. జి. పట్ల అనుసరించవలసిన వైఖరి ఎప్పటి కప్పుడు రూపొందుతూ వచ్చిందేకాని దానికొక స్థిర రూపం, దృక్పథం అంటూ ఏమీ ఏర్పడలేదు. జనార్దనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నకాలం పీపుల్స్‌వార్ గ్రూప్‌ను నిషేధించటం జరిగింది. వార్ గ్రూప్ కిడ్నాపులు, హత్యలు, దహనాలు, దోపిడీలను నక్సలైటు ఉద్యమం పేరిట నిరాటంకంగా కొనసాగించింది.

కాల క్రమంలో పీపుల్స్‌వార్ గ్రూప్‌లో కూడా చీలిక వచ్చింది. ముప్పాళ వర్గం సీతారామయ్యను బహిష్కరించింది. చివరికి ఆయనను మార్చి 19, 1993 న కృష్ణాజిల్లా గ్రామంలో ప్రభుత్వం నిర్బంధంలోకి తీసుకుంది. సీతారామయ్య, పార్టీ నుండి బహిష్కరించిన తర్వాత గుణపతి నాయకత్వంలోని తుపాకీ పేల్చటానికి అలవాటుపడ్డ కొన్ని దళాలకు మాత్రమే ఆపార్టీ పరిమితమైందని పరిశీలకులు భావిస్తున్నారు. "ఆయుధం పార్టీకిలోబడాలి, పార్టీ ఆయుధానికి లోబడకూడదు" అని సీతారామయ్య పీపుల్స్‌వార్ గ్రూప్‌లోని చీలిక సిద్ధాంతపరమైందని వర్ణించారు.

BRAOU

ఏది ఏమైనప్పటికీ నక్సలైట్ ఉద్యమం నేడు రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా అనేక చీలికలకు గురైంది. విభేదాలు సిద్ధాంతపరమైనవో, ఊహాజనితమైనవో వారే నిర్ణయించాలి. అంతర్జాతీయంగా కమ్యూనిజానికే ఆ దోషం పట్టింది. సోవియట్ సామ్రాజ్యం కుప్ప కూలింది. మార్క్స్, లెనిన్ మహోపాధ్యాయులు అంటరాని వారైనారు. చైనాలో కమ్యూనిజం పేరుకు మాత్రమే. అక్కడ అంతా పెట్టుబడిదారీ వ్యవస్థ పూర్తిగా నెలకొంది. ఈ నేపథ్యంలో ఇక్కడి నక్సలైట్ల గమ్యం ఏమిటో వారే నిర్ణయించుకోవాలి.

12.7.0 రైతాంగ నిరసనోద్యమాల సమీక్ష

స్వతంత్ర భారతదేశంలోని ప్రభుత్వ విధానాల్లో చాలా మార్పులు వచ్చాయి. గతంలో పరిపాలించిన వలస పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం గ్రామీణ రైతాంగాన్ని పీడించారు. స్వరాజ్యంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. అధిక ఉత్పత్తులను సాధించటం, నూతన సాగు పద్ధతులను రూపొందించటం, భారీ నీటిపారుదల సౌకర్యాలను వృద్ధి చేయటం గ్రామీణ ప్రాంతాల్లో విద్యావకాశాలను విస్తరింపచేయటం, వైద్య సదుపాయాలు కల్పించటం, స్థానిక సంస్థల పరిపాలనను ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించటం, సాగుకు యోగ్యమైన భూమి విస్తీర్ణం పెంపొందించటం, మార్కెట్లు విస్తరింపచేయటం, అధిక దిగుబడినిచ్చే వంగడాలను ప్రయోగాల ద్వారా తయారు చేయటం ద్వారా, తద్వారా ఉత్పత్తులను పెంపొందించటం లాంటి అనేక గ్రామీణ పునర్నిర్మాణ కార్యక్రమాలను వివిధ పంచవర్ష ప్రణాళికలలో లక్ష్యాలుగా పెట్టుకొని పనిచేయటం జరిగింది.

అయితే వాస్తవానికి ఇవన్నీ అమలులో ఉన్నవా? అనుకున్న ఫలితాలు వస్తున్నవా? అనేది ప్రధానమైన ప్రశ్న. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భూసంస్కరణలు అమలు జరపాలనేది పాలకుల లక్ష్యం అయినప్పటికీ చిత్తశుద్ధితో అమలు జరపలేక పోతున్నారు. భూమి కేవలం కొందరి చేతిలోనే కేంద్రీకృతమయింది. దీనివల్ల అధిక శాతం ప్రజానీకం వ్యవసాయం చేయటానికి తగినంత భూమిలేక కౌలుదారులుగా, వ్యవసాయ కూలీలుగా మారాల్సి వచ్చింది. దీనితోపాటు కొన్ని కులాలకు చెందిన ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా బలంగా ఉన్నవారి దోపిడికి గురవుతున్నారు. వీరు చేసే పనికి సరైన వేతనాలు పొందలేక పోతున్నారు.

మార్కెట్టు విషయాన్ని చూసినపుడు జిల్లా కేంద్రంలో మార్కెట్లు కేంద్రీకరించబడి ఉన్నవి. తగిన రవాణా సౌకర్యాలు అందుబాటులో లేనందువల్ల గ్రామీణ రైతాంగం తాము పండించిన పంటను మార్కెట్టుకు చేరవేయలేక గ్రామాలలోని షావుకారులకు తక్కువ ధరలకు అమ్ముకుంటున్నారు. ఒకవేళ అనేక వ్యయప్రయాసలకోర్చి మార్కెటుకు తెచ్చినప్పటికీ దళారీల దోపిడి మాత్రం తప్పడం లేదు. విద్యుత్ సరఫరా, నీటి పారుదల సౌకర్యాలు చాలినంతగా అభివృద్ధి చెందక పోవటంతో రైతులు వర్షాలమీద ఆధారపడి బ్రతకాల్సి వస్తున్నది. ఈ విధంగా గ్రామీణ రైతాంగం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నది. మరొకవైపు ఈనాడు ప్రజానీకంలో రాజకీయ చైతన్యం కూడా పెరిగింది. తమ జీవితాలను మెరుగు పరుచుకోవటానికి రైతాంగం ముందుకొస్తున్నది. అసంతృప్తి ఆధారంగా దేశంలోని వివిధ సంస్థలు రైతాంగాన్ని సంఘటిత పరచి ఉద్యమాలు నడుపుతున్నాయి. వీటిని మూడు రకాలుగా విభజించవచ్చు.

BRAOU

(1) వామపక్ష ప్రేరిత ఉద్యమాలు

(2) వామపక్షేతర రాజకీయ పార్టీల రైతాంగ ఉద్యమాలు

(3) స్వతంత్ర రైతాంగ ఉద్యమాలు

12.7.1 వామపక్ష ప్రేరిత ఉద్యమాలు

ప్రధానంగా వామపక్ష ప్రేరిత ఉద్యమాల్లో 1969 లో జరిగిన శ్రీకాకుళం, నక్సల్‌బరీ ఉద్యమాలను పేర్కొనవచ్చును. ఈ ఉద్యమాలు హింసాయుత పద్ధతులతో సుమారు మూడు సంవత్సరాలపాటు సాగాయి. హింస ప్రజ్వరిల్లడానికి నాడు ఉన్న సామాజిక పీడన తీవ్రస్థాయిలో ఉండటమే ప్రధాన కారణమని భావించవచ్చు. ఈ రైతాంగ ఉద్యమాలు చాలా ముఖ్యమైన సమస్యల్ని పరిష్కరించ టానికి తోడ్పడినవి. అపరిష్కృతమైన భూమి సమస్య, జోతేదారుల, షావుకారుల, వడ్డీవ్యాపారం దోపిడి, అటవీ, ఎక్సైజ్ అధికారుల లంచగొండి తనం, స్థానిక భూస్వాముల నిరంకుశత్వం లాంటి అనేక సమస్యలను ఈ ఉద్యమాలు వెలుగులోకి తెచ్చాయి. ఈ ఉద్యమాలు తాత్కాలికంగా అణచివేయబడినప్పటికీ ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించే విధంగా చేశాయి.

సి.పి.ఐ., సి.పి.ఎం లాంటి వామపక్ష రాజకీయ పార్టీలకు అనుబంధంగా రైతుకూలీ సంఘాలు ఏర్పడి రైతాంగ సమస్యల్ని వెలుగులోకి తెచ్చాయి. రైతుల, వ్యవసాయ కూలీల సమస్యల మీద స్థానికంగా, అఖిలభారత స్థాయిలోనూ అనేక ఉద్యమాలు నడుస్తున్నాయి. వామపక్ష రైతాంగ సంఘాలు చేపట్టిన ప్రధాన సమస్యలు : (1) భూ సంస్కరణల అమలు, (2) పండించే పంటలకు గిట్టుబాటు ధరలు, (3) చిన్నకారు, సన్నకారు రైతుల అప్పులు రద్దు చేయటం, (4) వ్యవసాయ కూలీలకు సరియైన వేతనం, (5) ఇరిగేషన్, వరద నిరోధక చర్యలు తీసుకోవటం, (6) విద్యుత్ సరఫరా మొదలైనవి. వీటితోపాటు ప్రజలను సామాజిక ఆర్థిక దోపిడీ నుండి కాపాడటం వంటి లక్ష్యాలు ఉద్యమాలకు బలం చేకూర్చాయి. ఈ ఉద్యమాలలో రైతాంగ సమస్యలను ప్రస్ఫుటం చేయటం కోసం ప్రదర్శనలు, ఊరేగింపులు, హర్తాళ్, బహిరంగ సభలు ఉద్యమ ఆందోళన రూపాలుగా ముందుకు వచ్చాయి.

12.7.2 వామ పక్షేతర ఉద్యమాలు

ఈనాడు భారతదేశంలో ఉన్న దాదాపు అన్ని రాజకీయ పార్టీలకు అనుబంధంగా రైతు సంఘాలున్నాయి. బి.జె.పి.కి 'భారతీయ కిసాన్ సంఘం', టి.డి.పి.కి 'తెలుగు రైతు', ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలకు రైతు సంఘాలు ఉన్నాయి. ఈ రైతు సంఘాలు ఎక్కువగా మధ్య తరగతి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల మీద దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు, నీటి పారుదల, విద్యుచ్ఛక్తి, మార్కెట్ల విస్తరణ, అప్పుల మాఫీ లాంటి అంశాలమీద ఉద్యమాలు నడుపుతున్నవి. ఈ సంఘాలు నిర్వహించే ఉద్యమాలలో ఆయా పార్టీల కార్యకర్తలే ఎక్కువగా పాల్గొంటున్నట్లుగా తెలుస్తుంది. 'భారతీయ కిసాన్ సంఘ్' రైతాంగ సమస్యలపై ఎక్కువగా దృష్టిని కేంద్రీకరిస్తుంది. అయితే ఈ రైతు సంఘాలు చాలా వరకు వ్యవసాయ రంగంలో పనిచేసే కూలీల వేతనాల విషయంలో శ్రద్ధ తీసుకోవటం లేదేమో అనిపిస్తుంది.

BRAOU

12.7.3 స్వతంత్ర రైతాంగ ఉద్యమాలు

వ్యవసాయంలో పెట్టుబడిదారీ ధోరణులు పెరుగుతున్న కొద్దీ రైతుల కోసం పోరాడే స్వతంత్ర రైతాంగ సంఘాలు ఆవిర్భవించాయి. ఈ సంఘాలు ఏర్పడటానికి ప్రధానమైన కారణాలు కొన్ని ఇక్కడ పేర్కొంటున్నాము. వ్యవసాయంలో పెట్టుబడులు అధికంగా పెట్టవలసి రావటం, వ్యవసాయ దారుడు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవటం, ప్రకృతి బీభత్సాలు ఏర్పడినపుడు రైతును ఆదుకునేందుకు భీమా తదితర పథకాలు లేకపోవటం, విద్యుచ్ఛక్తి కొరతవల్ల రైతులు సకాలంలో వ్యవసాయ పనులు చేసుకోలేక పోవడం వంటి వాటితోపాటు వాణిజ్య పంటలకు అధిక పెట్టుబడులు పెట్టవలసి రావడం, చివరికి ఆ పంటల ధరలు స్థిరంగా ఉండక రైతాంగం చాలా నష్టాలకు గురికావడం వంటి వన్నీ ఈ సంఘాల ఆవిర్భావానికి కారణమయ్యాయి. ఈ సంఘాలలో ఒకటి తమిళనాడులో నారాయణస్వామి నాయుడు నాయకత్వంలో "తమిళనాడు వ్యవసాయ దారుల సంఘం". ఈ సంఘం 1974 నుంచి 1982 వరకు విద్యుత్ బకాయిల రద్దు, అప్పుల రద్దులాంటి సమస్యలపై పోరాటం నడిపింది. ఈ ఉద్యమాన్ని అణచివేయటానికి లాఠీ ఛార్జీలు, కాల్పులు జరిగాయి. ఉద్యమంలో సుమారు 35 మంది మరణించారు. కర్నాటకలో, రుద్రప్ప నాయకత్వంలో కర్నాటక రాజ్య రైతు సంఘం, మహారాష్ట్రంలో శరద్‌జోషి నాయకత్వంలో షేత్‌కారి సంఘటన, గుజరాత్‌లో ఖేదర్ సమాజ్, పంజాబ్‌లో ఖేత్‌కారీ జమిందారీ యూనియన్ మొదలైన రైతు సంఘాలు 1980-81 లలో ఏర్పడినవి. పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లో మహేందర్ సింగ్ తికాయత్ నాయకత్వంలో భారతీయ కిసాన్ యూనియన్ ఏర్పడింది.

పైన పేర్కొన్న స్వతంత్ర రైతు సంఘాలన్నీ కూడా విద్యుత్ సరఫరా పెంచాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అప్పుల బారినుంచి రైతాంగాన్ని విముక్తి చేయాలని డిమాండ్ చేశాయి. పార్టీలనుంచి ప్రేరణ పొందిన రైతు సంఘాలు భూసంస్కరణలు అమలు జరగాలని గట్టిగా కోరుతున్నవి. వ్యవసాయ కార్మికులకు న్యాయమైన వేతనాలు ఇవ్వాలని కోరుతున్నారు. షెడ్యూల్డ్ కులాలు, జాతుల మీద జరుగుతున్న భూస్వామ్య ధనిక రైతుల దాడులను ఎదిరిస్తున్నారు. పల్లెప్రాంతాలలోని సన్నకారు, చిన్నకారు రైతులను, కూలీలను సంఘటిత పరచటానికి కృషి చేస్తున్నారు.

స్వతంత్ర రైతాంగ సంఘాలు భూసంస్కరణలను గురించి మాట్లాడటం లేదు. ఈ సంఘాలు అటు పంటలకు గిట్టుబాటు ధరలు, మార్కెట్ల విస్తరణ గురించే ఎక్కువగా అడుగుతున్నాయి. వ్యవసాయ కూలీల వేతనాలను గురించి ఈ ఉద్యమకారులు పట్టించుకోవటం లేదు. పట్టణాలూ పల్లెల మధ్య పెరుగుతున్న వ్యత్యాసానికి వ్యతిరేకంగా వీరు ఆందోళన చేస్తున్నారు. సన్నకారు, చిన్న రైతులను సంఘటిత పరచి తమ సంఘాల బలాన్ని పెంచుకొని రాజకీయ ప్రయోజనాలు పొందటానికి కూడా వీరు కృషి చేస్తున్నట్లు ఈ మధ్యకాలంలో జరిగిన సంఘటనలు విశదపరుస్తున్నాయి.

ఈ వైవిధ్యాలు ఎట్లా ఉన్నప్పటికీ ఆధునిక కాలంలో రైతాంగ ఉద్యమాలు ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తున్నది. కొంతవరకు ఈ ఉద్యమాల ఫలితంగా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషిచేయవలసి వస్తున్నది. దానితోపాటు గ్రామీణాభ్యున్నతి కార్యకలాపాలుకూడా ఉధృతమయ్యాయి. అందువల్ల భారత రైతాంగ సమాజంలో ప్రస్ఫుటం అయ్యే ఈ ఉద్యమాల వెనుక ఆయా రైతాంగ వర్గాల

BRAOU

సమస్యలు ఉన్నాయని వాటిని వ్యక్తీకరించటానికి వివిధ పార్టీలు, సంఘాలు ఉద్యమిస్తున్నాయని గ్రామీణ విషయాల విధాన రచయితలు గమనించాలి.

12.8 విశాఖ స్టీల్ ప్లాంట్ ఆందోళన

ప్రజలలో రగులుకుంటున్న అసంతృప్తి ఉద్యమ రూపం దాలిస్తే కేంద్రప్రభుత్వం దిగిరాక తప్పదని విశాఖ ఉక్కు ఆందోళన నిరూపించింది. ఆంధ్రుల చైతన్యస్థాయికి ప్రతికగా నిలిచే ఉక్కు ఆందోళన భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.

ఉక్కు ఆందోళనని ప్రారంభంలో ప్రజలే నడిపారు. ప్రజలలో వచ్చిన చైతన్యం ఆందోళన రూపం దాల్చిన తరువాతనే రాజకీయ నాయకులు రంగప్రవేశం చేశారని ఆనాటి ఉక్కు ఉద్యమ చరిత్రను పరిశీలిస్తే స్పష్టపడుతుంది. 1966 వ సంవత్సరంలో ఉక్కు ఆందోళన ఊపందుకుంది. ఆ ఏడాది అక్టోబర్, నవంబర్ నెలల్లో సాగిన ఆందోళన యావత్ ఆంధ్రప్రాంతాన్ని ప్రభావితం చేసింది. ఆందోళనలో ప్రతిచోటా విద్యార్థుల పాత్ర ఎక్కువగా ఉంది. ఉక్కు ఆందోళన ఊపందుకున్న 1966 సంవత్సరంతో నేటి పరిస్థితులను పరిశీలిస్తే ఆనాటి ప్రజల చైతన్యస్థాయి అర్థమవుతుంది.

భారీ పరిశ్రమల కేటాయింపులతో ఆంధ్రప్రాంతం నిర్లక్ష్యానికి గురవుతుండడంతో అప్పటికే ఆంధ్రులలో అసంతృప్తి రగులుకున్నది. ఈ నేపథ్యంలో రేపు వసతి అవసరమైన ఉక్కు కర్మాగారాన్ని విశాఖ పట్నంలో నిర్మించాలని ఆంగ్లో అమెరికన్ కన్సార్టియం వారు చేసిన సిఫారసులు ప్రజలలో ఆశలను చిగురింప చేసాయి.

BRAOU

రాజకీయ కారణాలపై విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని నెలకొల్పడం లేదని తెలియ రావడంతో అప్పటివరకు ఆంధ్రులలో పెరుగుతూ వస్తున్న అసంతృప్తి ఒకసారిగా రగులుకొంది. ప్రజలంతా చైతన్యపంతులై ముందుకు కదిలి ఆందోళనలు జరపసాగారు. "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అన్న నినాదంతో ప్రారంభమైన ఆందోళన యావత్ రాష్ట్రాన్ని ప్రభావితం చేసింది. విశాఖ ఉక్కు కర్మాగారం కోసం యావత్ రాష్ట్రం ప్రతిస్పందిస్తుండడంతో 1966 సంవత్సరం అక్టోబరు నెలలో గుంటూరు గాంధీ మిషన్‌కు చెందిన టి. అమృతరావు విశాఖపట్నం వచ్చి జిల్లా కలెక్టరు కార్యాలయం వద్ద నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. విద్యార్థులు సైతం ముందుకు రావడంతో అప్పటి వరకు అంటీ ముట్టనట్టుగా వ్యవహరిస్తున్న రాజకీయ పార్టీలు కూడా కదిలాయి. ఆందోళన తీవ్రరూపం దాల్చింది. ఎగిసిపడుతున్న ఆందోళన జ్వాలలను అదుపు చేయడం అప్పటి రాజకీయ నాయకులకు సైతం కష్ట సాధ్యమయింది. రాజకీయ పార్టీలన్నీ కలిసి అఖిలపక్ష కమిటీగా ఏర్పడ్డాయి. ప్రముఖ నాయకులు తెన్నేటి విశ్వనాధం, ఎం. వి. భద్రం, పైడితల్లి నాయుడు, వెంకటప్పయ్యనాయుడు, టి. ఎన్. ఎన్. రాజు తదితరులతో కమిటీ ఏర్పడింది. స్థానిక టర్నర్ చౌల్ట్రీలో కమిటీ కార్యాలయం ఏర్పాటు అయింది. 1966 నవంబరు 1వ తేదీన అఖిలపక్ష కమిటి సంపూర్ణ బంద్‌కు పిలుపు నివ్వడంతో చరిత్రలో నిలిచిపోయేలా చేసిన సంఘటన బంద్‌రోజున జరిగింది. ఆగ్రహంతో ఎగిసిపడుతున్న ప్రజలను చూసి అప్పటి జిల్లా కలెక్టరు ఆబిద్‌హుస్సేన్ నగరంలో 144 సెక్షన్ విధించారు. అయినా ప్రజలు చలించకుండా ముందుకు కదిలారు. బంద్ నిర్వహిస్తున్న ప్రజాసమూహం వేలంపేటలోని పోస్టాఫీసుకు చేరినపుడు అక్కడ ఉన్న సాయుధ రిజర్వు పోలీసులతో గొడవ జరగడంతో పోలీసులు తుపాకులు

ఎక్కు పెట్టి కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది సంఘటనాస్థలంలోనే మృతి చెందగా పలువురు గాయపడ్డారు. ఈ విషయం క్షణాలమీద నగరమంతా వ్యాపించింది. ఆవేశంతో కదం తొక్కుతున్న ప్రజలను అదుపు చేయడానికి బహిరంగ సభ జరపాలని, తెన్నేటి విశ్వనాధం నిర్ణయించి అదేరోజు సాయంత్రం మున్సిపల్ స్టేడియంలో సభ జరిపారు. నగరంలో సభకు అనుమతించారు. ఆనాటి బహిరంగ సభకు అశేష ప్రజానీకం హాజరయ్యారు. సభలోనే అఖిలపక్ష కమిటీ నిరవధిక సంపూర్ణ బందెకు పిలుపు ఇచ్చింది. విశాఖ కాల్పుల సంఘటన తెలిసి హైద్రాబాద్, విజయవాడ పట్టణాల్లో కూడా ఆందోళన ఊపందుకుంది. అయిదవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బంద్ జరిగింది, రైళ్ళు, బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పరిశ్రమలు పనిచేయలేదు.

పోలీసు కాల్పుల్లో మరణించినవారి మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పగించడానికి సైతం ప్రభుత్వం జంకింది. అప్పటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ఒక పథకం ప్రకారం వ్యవహరించారు. అయిదవ తేదీన మృతదేహాలను బంధువులకు అప్పగించి అంత్యక్రియలకు హాజరవడానికి నాయకులంతా శ్మశానానికి వెళ్ళిన సమయంలో బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక విమానంలో విశాఖ వచ్చారు. నిరాహారదీక్ష చేస్తున్న అమృతరావు దీక్ష విరమింపజేశారు. ఈ విషయం తెలిసి ప్రజలు మరింత చైతన్య వంతులై "విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు" అన్న తమ నినాదాన్ని యావత్ భారతదేశానికి చాటి చెప్పడంతో ప్రభుత్వానికి దిగిరాక తప్పలేదు.

12.9.0 వెనుకబడిన తరగతుల ఉద్యమం

DRAOU

ఆంధ్రరాష్ట్రం, ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో కలిసి ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వం వెనుకబడిన తరగతుల వారికి కొన్ని ప్రత్యేక సదుపాయాలు కల్పించింది. ఆంధ్రరాష్ట్రం కొంత భాగం ఉమ్మడి రాష్ట్రంలో 1953 సెప్టెంబర్ 30 వరకు కలిసి ఉంది. మద్రాస్ ప్రభుత్వం 1724 నుంచి స్వాతంత్ర్యం వచ్చేవరకు సీట్లను కులమతాల పరంగా కేటాయించే విధానాన్ని అమలు చేసింది. తరువాత వెనుకబడిన తరగతుల వారి డిమాండు మేరకు ఆ విధానాన్ని సవరించి కొనసాగించింది.

1953 లో ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. మద్రాస్ రాష్ట్ర విధానాన్నే కొద్ది మార్పులతో ఆంధ్ర ప్రభుత్వం కొద్దికాలం కొనసాగించింది. హైద్రాబాదు రాష్ట్ర ప్రభుత్వంలో కూడా వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్‌లు కల్పించబడ్డాయి. రెండు ప్రత్యేక విధానాలు ఆంధ్రప్రదేశ్ ఏర్పడే వరకు కొనసాగాయి. 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులవారి కోసం రెండు ప్రత్యేక జాబితాలను తయారు చేసింది. 86 కులాలతో ఒక జాబితాను ఆంధ్రప్రాంతానికి మరొక జాబితాను తెలంగాణా ప్రాంతానికి వర్తింపజేసింది.

రిజర్వేషన్‌లకు సంబంధించి కేంద్రప్రభుత్వం 1953లో కాకాసాహెబ్ కలేల్‌కర్ కమీషన్‌ను నియమించింది. కమీషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి విధానాన్నీ వెంటనే ప్రకటించక పోయినప్పటికి స్థానిక స్థితిగతులనుబట్టి వెనుకబడిన తరగతుల జాబితాను తయారు చేసుకోవాలని 1961లో రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 139 కులాలను వెనుకబడిన తరగతులుగా గుర్తిస్తూ వారికి 25 శాతం రిజర్వేషన్ ముఖ్యంగా మెడికల్ కాలేజీలలో కల్పిస్తున్నట్టుగా 1963 సెప్టెంబర్ 21న ఉత్తర్వు జారీ చేసింది. ప్రభుత్వం ప్రకటించిన కులం ప్రాతిపదిక రిజర్వేషన్ ప్రభుత్వ ఉత్తర్వును కొందరు హైకోర్టులో సవాల్ చేశారు. ఈ ఉత్తర్వు చెల్లదని సుఖదేవ్ Vs. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో హైకోర్టు తీర్పునిచ్చింది. ఉత్తర్వు కులప్రాతిపదికగా ఉందని ప్రభుత్వం వెనుకబడిన తరగతులను నిర్ధారించడానికి నిర్దిష్టమైన పద్ధతిని పాటించలేదని కోర్టు అభిప్రాయ పడింది. వెనుకబడిన తరగతులను ఆర్థిక ప్రాతిపదికపైనే నిర్ధారించాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం 1964 ఫిబ్రవరి 3న [జి. ఓ. నంబర్ 30 ఎడ్యుకేషన్] మరో ఉత్తర్వు జారీ చేసింది.

1964లో రాజ్యాంగ విధానానికి అనుగుణంగా వెనుకబడిన తరగతుల జాబితా తయారు చేయాలని ప్రభుత్వం నిర్ణయించి ఇందుకోసం కేబినెట్ సబ్ కమిటీని నియమించింది. ఈ కమిటీ (1) దారిద్ర్యం (2) విద్యలో వెనుకబాటు (3) అల్పస్థాయి జీవన ప్రమాణం (4) నివాసస్థలం (5) వృత్తి అల్పత్వం ప్రాతిపదికగా 112 వర్గాల ప్రజలను వెనుకబడిన తరగతులకు చెందినవారుగా గుర్తించిన తరువాత ప్రభుత్వం వారికి విద్య, ఉద్యోగాలలో కొన్ని మినహాయింపులు కల్పించింది. ఈ ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమని రాష్ట్ర హైకోర్టు కొట్టివేసింది. ఆ తీర్పులలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతులవారి స్థితిగతుల గురించి పరిశీలించలేదని సమగ్ర సమాచారాన్ని సేకరించలేదని కోర్టు భావించింది. ప్రభుత్వం ఈ రెండు తీర్పులను దృష్టిలో ఉంచుకొని వెనుకబడిన తరగతుల స్థితిగతులను పరిశీలించి సూచనలు చేయడానికి తొమ్మిది మంది సభ్యులతో ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘానికి అనంత రామన్ అధ్యక్షత వహించారు.

BRAOU

12.9.1 అనంతరామన్ కమీషన్ నివేదిక

ప్రభుత్వం ఈ కమీషన్‌కు కొన్ని పరిశీలనాంశాలను సూచించింది. అవి:-

i) వెనుకబడిన తరగతుల నిర్ధారణ ప్రాతిపదిక

ii) వారి జీవన పరిస్థితులు; సాంఘికంగాను, విద్యాపరంగాను వారిస్థాయి

iii) అమలులో ఉన్న రిజర్వేషన్ విధానాన్ని సమీక్షించటం

iv) స్కాలర్‌షిప్ సౌకర్యాలను పరిశీలించి వారికి సరియైన ప్రాతినిధ్యం లేకపోతే తగిన సూచనలతో అలాంటి వారి జాబితాను తయారు చేయాలని ప్రభుత్వం సూచించింది

ఈ పరిశీలనాంశాల ఆధారంగా కమీషన్ తన పనిని ప్రారంభించింది. వివిధ ప్రభుత్వ శాఖాధికారులను వివిధ కళాశాలల ప్రధానోపాధ్యాయులను వెనుకబడిన తరగతుల విద్యార్థుల గురించి సమాచారం అందజేయాల్సిందిగా కోరింది. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళ అధికారులతో సమావేశమైంది. కమీషన్ అవసరమైన ప్రతిపాదనలను క్రోడీకరించి ఈ క్రింది ప్రతిపాదనలపై వెనుకబడిన తరగతులను నిర్ధారించింది.

A) ఒక వర్గానికి, తరగతివారికిగాని చెందిన ప్రజల పేదరికం

B) ఆయా తరగతులవారి వృత్తులు [తక్కువస్థాయి, అశుభమైన, అగౌరవమైన, గిట్టుబాటు లేని వృత్తులు]

C) కుల ప్రాతిపదిక [హిందువులైతే]

D) విద్యలో వెనుకబాటు

అనంతరామన్ కమీషన్ 1970 జూన్ 20న ప్రభుత్వానికి నివేదికను సమర్పించింది. అప్పటి ముఖ్యమంత్రి నివేదికను పరిశీలించిన తరువాత అమలుచేస్తామని ప్రకటన చేశారు. నివేదికలోని వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. రాష్ట్ర జనాభాలో 33.5% మంది వెనుకబడిన తరగతుల ప్రజలున్నారు.

2. వెనుకబడిన కులాల 92 ఉన్నాయి.

3. విద్యా ఉద్యోగాలలో వారికి 30% రిజర్వేషన్ కల్పించాలి. వివిధ వర్గాల వారికి కేటాయించిన రిజర్వేషన్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

కేటగిరి	కులం / తరగతి	కులం/తరగతుల సంఖ్య	కులం రిజర్వేషన్ శాతం
గ్రూప్ (ఎ)	ఆదిమజాతి తెగలు, విముక్త జాతులు, సంచార అర్ధసంచార మొదలయిన జాతులు	37	7
గ్రూప్ (బి)	వృత్తిపరమైన సమూహాలు (Vocational Groups)	21	13
గ్రూప్ (సి)	మతం మార్చుకున్న హరిజనులు	1	1
గ్రూప్ (డి)	ఇతర తరగతులు	33	9
మొత్తం	ఎ+బి+సి+ డి =	92	30

BRAOU

4. ప్రతిపాదించిన రిజర్వేషన్లు మొదట విడతగా పది సంవత్సరాలు అమలు చేయాలని తర్వాత వాటిని పొడిగించాల్సిన అవసరం ఉందోలేదో సమీక్షించి నిర్ణయించాలని కమీషన్ సూచించింది.

5. షెడ్యూల్డ్ కులాల, తెగలవారికి ఇస్తున్న ఉద్యోగ వయఃపరిమితి సడలింపును వెనుకబడిన తరగతుల వారికీ వర్తింపజేయాలి.

6. స్కాలర్ షిప్‌లు, హాస్టల్ వసతి సౌకర్యాలు మెరుగుపరచాలి. వారికోసం మరిన్ని వసతి గృహాల్ని నిర్మించి ప్రారంభించాలి.

7. భవిష్యత్తులో జనాభా లెక్కింపు కులాలవారిగా జరగాలి. ప్రభుత్వం నివేదికను కమీషన్ సూచించిన నాలుగు ప్రాతిపదికలను ఆమోదించింది. కమీషన్ సూచించిన 30% ను 25% కు తగ్గించింది.

అందుకోసం, గ్రూపుల వారిగా విభజన కమీషన్ సూచించిన దానికి కింది విధంగా కొద్ది మార్పులు చేసింది.

గ్రూప్ 'ఎ'	-	7%
గ్రూప్ 'బి'	-	10%
గ్రూప్ 'సి'	-	1%
గ్రూప్ 'డి'	-	7%

ఈ రిజర్వేషన్‌లను మొదట విడతగా పది సంవత్సరాలు అమలు చేయాలని; సెప్టెంబర్ 27,1970 నుంచి సెప్టెంబర్ 23, 1980 వరకు అమలు చేసి; ఆ తర్వాత సమీక్షించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీనిని కూడా హైకోర్టులో కొంతమంది సవాలు చేశారు. ఉత్తర్వు చెల్లదని హైకోర్టు తీర్పు చెప్పింది. ప్రభుత్వం హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు దాఖలు చేయగా హైకోర్టు తీర్పును తిరస్కరించింది. ప్రభుత్వ ఉత్తర్వు రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ప్రభుత్వం నేటికీ ఆ ఉత్తర్వునే అమలు చేస్తున్నది.

రిజర్వేషన్ల కాలపరిమితి 1980 సెప్టెంబర్ 23 తో పూర్తవుతుందనగా వెనుకబడిన తరగతులవారు ఏప్రిల్ 28, 29, 1979 న హైద్రాబాద్‌లో రాష్ట్ర సమావేశాన్ని ఏర్పాటుచేసి అప్పటి ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. సమావేశంలో నాయకులు రిజర్వేషన్ మరో ఇరవై సంవత్సరాలు పొడిగించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరారు. రిజర్వేషన్లు మరో పది సంవత్సరాలు పొడిగిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వును సెప్టెంబర్ 21న జారీ చేసింది. విద్య ఉద్యోగ విషయంలో ప్రస్తుతం కల్పిస్తున్న సౌకర్యాలను మరో ఏడు సంవత్సరాలు పొడిగించారు. వార్షిక ఆదాయం పద్దెనిమిది వేల రూపాయలుగా గుర్తించాలన్న డిమాండ్ పెరిగింది. అప్పటి ముఖ్యమంత్రి ఈ విషయంలో పరిశీలించడానికి మంత్రి మండలి ఉపసంఘాన్ని నియమించారు. ఆ సంఘం సూచన మేరకు పై విషయాలను పరిశీలించటానికి ఏకసభ్య సంఘాన్ని ఏర్పాటు చేయాలని మంత్రిమండలి సిఫార్సు చేసింది

12.9.2 మురళీధరరావు కమీషన్

మైనారిటీలను వెనుకబడిన తరగతుల జాబితాలో చేర్చాలో లేదో పరిశీలించడానికి, వెనుకబడిన తరగతుల వారి అభివృద్ధిని సమీక్షించడానికి ప్రభుత్వం ఏకసభ్య సంఘాన్ని నియమించింది. దీనికి మురళీధరరావును అధ్యక్షునిగా నియమిస్తూ జనవరి 12, 1982న ఉత్తర్వు జారీ చేసింది. ఈ సంఘం 1982 జనవరి 27 న బాధ్యతలు చేపట్టింది. సమాచారాన్ని సేకరించటానికి ప్రశ్నావళిని రూపొందించింది. సామాజిక విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక విషయాలకు సంబంధించిన సమాచారాన్ని అందించాలని ప్రజలను, ప్రభుత్వ శాఖలను కోరింది. 622 మంది ప్రత్యేక సాక్షుల నుంచి ప్రశ్నావళి ద్వారా సమాచారాన్ని రాబట్టింది. సుమారు 40 ప్రభుత్వ శాఖలను పరిశీలించింది. ప్రభుత్వ ఆధిపత్యంలోని పదకొండు ముఖ్యసంస్థలలో అమలు చేస్తున్న రిజర్వేషన్ విధానాన్ని పరిశీలించింది. తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్ని కూడా పరిశీలించి 1982 సెప్టెంబర్ 25న ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.

BRAOU

షెడ్యూల్డ్ కులాలు, తెగలవారికి జనాభా నిష్పత్తి ఆధారంగా రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తున్నారు. దీనిని సుప్రీంకోర్టు కూడా బలపరిచింది. వెనుకబడిన తరగతులవారికి కూడా జనాభా నిష్పత్తి నిర్ధారణ చర్యలు చేపట్టింది. ఆ విషయంలో మండల్ కమీషన్ సూత్రాన్ని ఆదర్శంగా తీసుకుంది. జనాభా లెక్కలను కులాల ప్రాతిపదిక సేకరించకపోవడంవల్ల వెనుకబడిన తరగతుల జనాభా కులాల, తెగల జనాభాను తీసుకొని దానికి మత వర్గాలను కలిపి జనాభాలోవారు 29.09% అని నిర్ణయించింది. ఉన్నత కులాలవారు, బ్రాహ్మణులు, మరాఠీలు, రాజపుత్రులు, జాట్‌లు, వైశ్యులు, కలిపి 17.58% ఉన్నారు. వీరిని జనాభాలో 18% గా గుర్తించి మొత్తం కలుపగా (18+29.09) 47.09% వీరిని 48% గా కమీషన్ పరిగణనలోకి తీసుకుంది. ఈ మొత్తం 100% నుంచి తీసివేయగా మిగిలినవారు (100-48%) 52% వెనుకబడిన తరగతులుగా తేల్చింది. అదే నిష్పత్తిలో రిజర్వేషన్ కల్పించడంలో చట్టపరమైన ప్రతిబంధకాల దృష్ట్యా, ఉద్యోగ నియామకాలలో కొన్ని శాఖలలో అనుభవాల దృష్ట్యా సుమారు 8% ఓపెన్ లిస్టులో వీరు నియమితులు అవుతున్నట్లు కమీషన్ భావించి, అదిపోగా మొత్తం 44% రిజర్వేషన్ కల్పించాలని సూచించింది.

వెనుకబడిన తరగతుల నాయకులు ఏకసభ్య సంఘం నివేదిక అమలు విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నంలో భాగంగా అన్ని కులాలను సంఘటిత పరచి ఒక వేదికపైకి తీసుకురావాలన్న ఉద్దేశంతో తిరుపతిలో 1986 జులైలో ఒక మహాసభను ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంలో అప్పటి ముఖ్యమంత్రి మంత్రి వర్గ సభ్యులతో చర్చించి మరళీధరరావు కమిటీ నివేదికను కొద్ది మార్పులతో అమలు చేయాలని నిర్ణయించారు.

BRAOU

1986 జులై 5న పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన పెద్ద బహిరంగ సభలో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి. రామారావు 44% ప్రభుత్వ ఉద్యోగాలను, విద్యాసంస్థలలోని సీట్లను వెనుకబడిన తరగతుల వారికి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ విధానం రూ. 12000 లోపు వార్షిక ఆదాయం ఉన్న కుటుంబాలకే వర్తిస్తుందనే కొత్త నిబంధనను విధించారు. రాబోయే గ్రామ పంచాయితీలలో, జిల్లా పరిషత్‌లలో, మున్సిపాలిటీలలో ఎన్నిక చేయబడే పోస్ట్‌లలో కూడా 20% సీట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

రాష్ట్రంలో రిజర్వేషన్ పెంపుదల వలన మొత్తం రిజర్వేషన్ కోటా 7% పెరిగింది. వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

కులాలు / తరగతులు / ఇతరులు	రిజర్వేషన్ శాతం పెంపుదలకు ముందు	రిజర్వేషన్ శాతం పెంపుదలకు ముందు
వెనుకబడిన తరగతులు	25	44
షెడ్యూలు కులాలు	14	15
షెడ్యూలు తెగలు	3	6
వికలాంగులు	3	3

కులాలు / తరగతులు / ఇతరులు	రిజర్వేషన్ శాతం వెంపుదలకు ముందు	రిజర్వేషన్ శాతం వెంపుదలకు ముందు
మాజీ సైనికులు	1	1
క్రీడలు, ఎన్. ఎస్. ఎస్.	1	1
మొత్తం	47%	71%

12.9.3 రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం

పెంచిన రిజర్వేషన్ల అమలు ఉత్తర్వును ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే ఆందోళన తప్పదని 'అగ్రకులాల' విద్యార్థులు హెచ్చరించారు. ప్రభుత్వం కొత్త రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయటం తోపాటు రిజర్వేషన్ అమలు కాని వర్గాల సమస్యను పరిశీలిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ ప్రకటన విద్యార్థి వర్గాలను ప్రభావితం చేయలేకపోయింది. విద్యార్థులు ఉద్యమం ఒకటే మార్గం అని నిర్ణయించుకొని వివిధ విశ్వవిద్యాలయాలలో, వివిధ పేర్లతో ఉద్యమ సంఘాలను ఏర్పరచుకున్నారు. వీటన్నిటిని విలీనం చేస్తూ 1986 జులై 26న అనంతపురంలో నిర్ణయం తీసుకున్నారు. ఉద్యమం రాష్ట్రం నలుమూలలకు వ్యాప్తి చెందింది. ఈ సమయంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రభుత్వ ఉత్తర్వును సవాలు చేస్తూ హైకోర్టులలో పిటీషన్‌ను దాఖలు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వును తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ, హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

ఉద్యమం అనుకోని విధంగా మలుపు తిరగటంతో ప్రభుత్వం ప్రతిష్టకు పోయి విధానాన్ని వెనుకకు తీసుకోలేని పరిస్థితులలో రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ ఉత్తర్వు చెల్లదని తుది తీర్పును వెల్లడించింది. వెనుకబడిన తరగతుల విద్యార్థులు ప్రభుత్వ విధానానికి మద్దతుగా సంఘాలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ ఆ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని 1986, సెప్టెంబర్ 5న కోర్టు తీర్పు చెప్పింది. ఈ తీర్పులోని ముఖ్యాంశాలు:

1. మురళీధరరావు కమీషన్ తన పరిధికి మించి సూచనలు చేసింది. ఇది విచారణ కమీషన్ చట్టం 1952 కు విరుద్ధం.

2. వెనుకబడిన తరగతుల జనాభా నిర్ధారణ (52%) ఏక పక్ష నిర్ణయంగాను, అసత్యంగాను ఉన్నట్లు కోర్టు భావించింది. కోర్టు ముందున్న లెక్కల ప్రకారం వెనుకబడిన తరగతుల జనాభా 35.5% మాత్రమే.

3. బాలాజీ Vs. మైసూర్ రాష్ట్ర ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా రిజర్వేషన్ మొత్తం 50% నికి మించరాదు. ప్రభుత్వ ఉత్తర్వు ఈ సూత్రానికి విరుద్ధంగా ఉంది.

4. ఆదాయ పరిమితి కోరదగినదే అయినప్పటికీ చట్టరీత్యా ఆమోదయోగ్యం కాదు.

5. కులం ఒక్కటే రిజర్వేషన్ విధానానికి ప్రాతిపదిక కాకూడదు. ఈ చర్య రాజ్యాంగంలోని 15 (1), 16 (2) ప్రకరణాలకు విరుద్ధం.

BRAOU

పై తీర్పువల్ల అప్పటికే అమలు జరుగుతున్న ఆగస్ట్ 21, 1929 ఉత్తర్వు రద్దు కాదని హైకోర్టు పేర్కొంది.

ఈ తీర్పు మీద విద్యార్థి వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేశాయి. ఒక వర్గం ప్రభుత్వం ఓటమి అంగీకరించి రాజీనామా చేయాలని కోరగా మరొక వర్గం సుప్రీంకోర్టుకు అప్పీలు చేయాలని కోరింది. ఇరు వర్గాల వారికి ప్రభుత్వం కొన్ని సదుపాయాలు కల్పించి వారిని శాంతింప చేసింది. ప్రస్తుతం 1990 సెప్టెంబర్ 23 వరకు ఇప్పుడు ఇస్తున్న సదుపాయాలు వెనుకబడిన తరగతులవారికి అమలులో ఉంటాయి.

12.9.4 మండల్ కమీషన్

వెనుకబడిన తరగతుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన మండల కమీషన్ సిఫార్సులను కూడా ఇక్కడ ప్రస్తావించడం అవసరం. కేంద్రంలో జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 1978, డిసెంబర్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ఒక కమీషన్ నియమించాలని భావించింది. తత్ఫలితంగా 1979, జనవరి 1న ఒక నోటీసును జారీచేస్తూ బి.పి మండల్ అధ్యక్షతన ఒక కమీషన్‌ను ఏర్పాటు చేసింది. కమీషన్ తన నివేదికను 1980 డిసెంబర్‌లో ప్రభుత్వానికి సమర్పించింది. కమీషన్ తన నివేదికలో ఈ క్రింది సిఫార్సులు చేసింది.

1. ప్రభుత్వ శాఖలలో ఏర్పడే ఖాళీలను 27% వెనుకబడిన తరగతులవారికి కేటాయించాలని (ఎన్.సి.కి, ఎన్. టి.లకు ఇప్పుడు ఇస్తున్న రిజర్వేషన్ 22.5%. ఈ పరిధి నుంచి మినహాయించింది) వెనుకబడిన వారి జనాభా 52% ఉన్నప్పటికీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను దృష్టిలో ఉంచుకొని ఇలా (ఈ రిజర్వేషన్‌ల మొత్తం 50% మించకూడదు. అనే నిబంధన) ఈ సిఫార్సు చేసింది.
2. ఓపెన్ మెరిట్ ప్రాతిపదికపై ఎంపికయ్యే వెనుకబడిన తరగతుల వారికి ఈ రిజర్వేషన్ విధానం క్రిందకు తీసుకొని రాకూడదు.
3. ప్రమోషన్ విషయంలో కూడా ఈ రిజర్వేషన్ అమలు చేయాలి.
4. భర్తీకాని ఖాళీల విషయంలో "క్యారీ ఫార్వర్" పద్ధతిని పాటించాలి.
5. ఎన్. సి., ఎన్.టి. లకు ఖాళీల భర్తీ విషయంలో అమలు చేస్తున్న "రోస్టర్" పద్ధతిని ప్రతికేటగిరి పోస్టులలో అమలు చేయాలి.
6. ఈ రిజర్వేషన్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోను, కార్పొరేషన్‌లలోను ఏర్పడే ఖాళీలన్నిటికి వర్తింపచేయాలి.
7. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం పొందుతున్న ప్రైవేట్ శాఖలలో ఏర్పడే ఖాళీల భర్తీ విషయంలో కూడా ఈ విషయాన్ని పాటించాలి.
8. అన్ని విశ్వ విద్యాలయాలలోను, అనుబంధ కళాశాలల్లోను ఈ విధానాన్ని అమలు చేయాలి.
9. పై సూచనలను తగిన విధంగా అమలు చేయటానికి ప్రభుత్వం ఒక సమగ్ర చట్టాన్ని తీరుకరావాలి.

BRAOU

12.10 దళితుల ఉద్యమాలు

భారతదేశంలో నెలకొన్న వర్ణ వ్యవస్థ ఈ నాటిదికాదు. ఆరంభంలో అది కేవలం సామాజిక అవసరాల పరిపూర్తికోసం వృత్తి నైపుణ్యాన్ని పెంచటానికి ఏర్పడినప్పటికీ కాలక్రమంలో సంకుచితత్వం పెరిగి కొందరిని అంటరాని వారుగా వెలివేసి మరికొందరిని శూద్రులంటూ చులకన భావంతో చూసి వారి సామాజిక హక్కులను హరించింది. చిట్టచివరికి దేశమే అన్యాక్రాంతం కావటానికి సంకుచిత కులతత్వం కారణమని కొందరు భావిస్తున్నారు.

స్వాతంత్ర్యానంతరం దళిత వర్గాల్లో సత్వర పురోభివృద్ధిని సాధించటానికి రాజ్యాంగ నిర్మాతలు సమానత్వంతోపాటు, ప్రత్యేక సౌకర్యాలు (రిజర్వేషన్లు) కల్పించారు. హరిజన, గిరిజన వర్గాల్లో అవి ఆశలు చిగురింపచేశాయి. వారిలో సాంస్కృతిక చైతన్యం, రాజకీయ జాగృతి, ఆర్థిక మెరుగుదల పట్ల ఆసక్తి కలిగించాయి. ఈ పరిస్థితి కొన్ని ఉద్యమాలకు దారితీయటమే కాకుండా భారతీయ సమాజంలో ఇంతవరకు తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన వర్గాల ఉన్నత కులాల ఈర్ష్యకు దారితీసి కొన్ని ప్రాంతాల్లో సంఘర్షణలను సృష్టించింది. ఆంధ్రప్రదేశ్‌లో కంచికచెర్ల (కృష్ణాజిల్లా), పదిరికుప్పం (చిత్తూరుజిల్లా) కారంచేడు (కృష్ణాజిల్లా) నీరుకొండ (గుంటూరుజిల్లా) చుండూరు, గుంటూరు జిల్లా సంఘటనలు ఈ కోవకు చెందినవే.

సవర్ణ హిందూ భూస్వాముల దౌర్జన్యకాండలో బలి అవుతున్న దళిత వర్గాలు తమ తమ హక్కులను, కాపాడుకోవటానికి సంఘటితం అవుతున్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించి నాలుగు దశాబ్దాలు దాటినప్పటికీ పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం చేకూర్చటానికి అంతస్థులు అవకాశంతో సమానత్వం కల్పించటానికి రాజ్యాంగం రూపొంది అమలు అవుతున్నప్పటికీ ఆసేతు హిమాచలం అంతటా హరిజనులు, ఆదివాసులు, దోపిడీకి, హింసాకాండకూ అత్యాచారాలకు గురి అవుతూ ఉన్నారు. భారత భూస్వామ్య వ్యవస్థ స్పందించటంలేదు. వారిలోంచే ఏర్పడుతున్న ప్రభుత్వాలు కార్యాచరణకు అంకితం కావటంలేదు. నేటికీ గ్రామీణ ప్రాంతాల్లో హరిజనులు, ఆదివాసులు సాంఘికంగా, ఆర్థికంగా, బలహీనంగా ఉన్నారు. పల్లెల్లో అగ్రకులాలు పెత్తందార్లు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిఉన్న దళిత జనాన్ని అణచిపెట్టే ప్రయత్నాలను నిరోధించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చిత్త శుద్ధితో ప్రయత్నం చేయటం లేదు. ఫలితంగా వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసుల నిరసనోద్యమాలు అన్ని రాష్ట్రాల్లో ముమ్మరం అవుతున్నాయి.

రాష్ట్రమేదైనా, పాలక పక్షం ఏదైనా దళితులపై దారుణం జరిగినపుడు యావన్మంది స్పందించటం కేవలం ఒక రాజకీయ సాంప్రదాయంగా మారిపోయింది. అటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవటం అత్యవసరం. కాని రాక్షసకృత్యాలనుంచి కూడా రాజకీయ లబ్ధి గురించి ఆరాటపడే అమానుష ప్రవృత్తి గత శతాబ్దం నుంచి ప్రబలమైంది. 1977 లో బీహార్‌లోని బెల్చీలో తొమ్మిదిమంది హరిజనులను కూర్మీ భూస్వాములు క్రూరంగా హత్య చేసిన సంఘటనకు హృదయమున్న ప్రతివ్యక్తీ విచలితుడయ్యాడు. శ్రీమతి ఇందిరాగాంధీ హుటాహుటిన బీహారుకు పయనమై వెళ్లి ఏనుగుమీద ఆమారుమూల గ్రామం చేరుకొని బాధితుల్ని పరామర్శించి వచ్చారు. ఆ సంవత్సరమే జనతా పార్టీ కొత్తగా కేంద్రంలో అధికారంలోకి వచ్చింది.

BRAOU

జనతా హయాంలో జరిగిన దుర్ఘటన కాబట్టి కొత్త పాలకుల్ని ప్రజల దృష్టిలో అప్రదిష్టపాలు చేయటానికి దాన్ని అవకాశంగా ఆమె చక్కగా ఉపయోగించుకున్నారు. బీహార్‌లో భూస్వామ్య సమాజ కర్కశత్వం దళితుల్ని పొట్టన పెట్టుకోవటం అది మొదటిసారీ కాదు. ఆఖరి సారీ కాదు.

అలాగే కారంచేడులోనూ దళితుల పై మారణహోమం జరిగినపుడు నాటి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీమతి రాందులారి సిన్హా ఆంధ్రప్రదేశ్ పర్యటించి నాటి తెలుగుదేశం ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. ప్రధాన ప్రతి పక్షమైన కాంగ్రెస్ (ఐ) నాయకులందరూ కారంచేడు క్యూకట్టి తరలివెళ్ళి వచ్చారు. బాధితుల్ని ఓదార్చటానికీ, చేతనైనంత సహాయం చేయటానికీ అయితే పరవాలేదు. కానీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సదరు సంఘటనలను ఉపయోగించుకోవటం అమానుషం. అందువల్లనే కారంచేడు బాధితులు రాష్ట్ర ప్రభుత్వం ఓదార్పు, ఉపశమన చర్యలు చిత్త శుద్ధితో కూడుకొన్నవి కాదని తిరస్కరించారు.

కారంచేడు దురంతం మానవతకే కళంకం. దాన్ని ఖండించటంలో రాజకీయ విభేదాలకు తావు లేదు. కారంచేడు దుర్ఘటన జరిగిన కొద్ది రోజులకే ఉత్తరప్రదేశ్ రస్సాల్ గ్రామంలో అగ్ర వర్ణాలకు చెందిన కొందరు దుర్మార్గులు ఒక నిండు చూలాలితో సహా ఆరుగురు హరిజనులను అమానుషంగా ఊచకోతకోశారు. నేలమీదపడి గిలగిల కొట్టుకొంటున్న నిర్భాగ్యులపై కిరోసిన్ పోసి నిప్పంటించారు. అది కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో జరిగింది. కాబట్టి కాంగ్రెస్ నాయకులు పెద్దగా స్పందించలేదు. అదే సీరుకొండలో వేద హరిజనులపై ఒక అగ్రకుల భూస్వాములు కత్తులు, గొడ్డళ్లతో దాడిచేయటాన్ని ఖండించటం మాత్రం సర్వత్రా జరిగింది. ఇటీవల చుండూరులో జరిగిన దురంతం అన్ని రాజకీయ పక్షాలతోపాటు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం తీవ్రంగా స్పందించింది. ఎందుకంటే 1983-89 మధ్యకాలంలో అధికారంలో ఉండి నేడు ప్రధాన ప్రతిపక్షం అయింది కాబట్టి.

BRAOU

దళితులపై జరుగుతున్న అత్యాచారాలను అందరూ ఖండించాలి. నేరస్థులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి. ఏవోకొన్ని ఉపశమన చర్యలను అప్పటి కప్పుడు చేపట్టడం, విచారణ సంఘాన్ని నియమించటం, బాధితులకు పరిహారం చెల్లించటంతో సరిపోదు. కారంచేడు, చుండూరు దురంతాల గురించి ఇప్పటికీ న్యాయస్థానాల్లో విచారణ జరుగుతూనే ఉంది. అది ఇంకా ఒక దశాబ్దం కొనసాగినప్పటికీ ఆశ్చర్యపడనవసరం లేదు. ఈ కారణాలవల్లనే దళిత వర్గాల్లో చైతన్యం ఏర్పడి, వారు సంఘటితం అవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఆధ్వర్యంలో దళితులు ఉద్యమిస్తున్నారు.

ఈ నాడు సామ్యవాద రీతి సమసమాజం వర్ధిల్లుతున్నట్లుగాను, భూస్వామ్యం నశించినట్లుగాను అభిప్రాయ పటటానికి దళితులు సిద్ధంగా లేరు. భూస్వామ్య వ్యవస్థ అవశేషాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా కొనసాగుతుండటంవల్ల సామాజికంగా, ఆర్థికంగా దీనస్థితిలో ఉన్న దళితులు సంఘటితం అవుతున్నారు. రాజకీయ పక్షాలు తమ సంకుచిత ధృక్పథం వదులుకోనంతకాలం దళితుల సమస్యపై సంఘటితమైన పోరాటం సాధ్యంకాదు. ఓటు బ్యాంకు రాజకీయ అసలు సమస్యను వెనుకకు నెడుతున్నాయి.

ఏ దేశంలోనైనా మానవహక్కుల ఉల్లంఘన జరుగుతున్నప్పుడు ఎవరైనా ఆ అంశాన్ని ఐక్యరాజ్యసమితి దృష్టికిగాని, మానవ హక్కుల సంఘం దృష్టికిగాని తీసుకురావచ్చు. 1982 అక్టోబర్‌లో బొంబాయిలోని మూడు దళిత సంస్థలకు ప్రతినిధి అయిన డా. లక్ష్మణబారువా భారత దేశంలో హరిజనుల హక్కుల నిరాకృతి గురించి మానవ హక్కుల ఉపసంఘం ముందు వాదించారు. ఇది మాదేశం అంతరంగిక విషయమని భారత ప్రభుత్వ ప్రతినిధి జవాబిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చి నాలుగు దశాబ్దాలు దాటినప్పటికీ రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో భూస్వామ్య వ్యవస్థ పట్టును సడలించి దళితుల ప్రజాస్వామ్య హక్కులను కాపాడటంలో ప్రభుత్వం విఫలం అయిందని చెప్పవచ్చు.

దళితులపై అత్యాచారాలు యావత్ భారతసమస్య. మౌలిక, సామాజిక మార్పులతో ముడిపడిన ఈ సమస్యను కేవలం అంబేద్కర్‌కు "భారతరత్న" బిరుదు అలంకరించాలని పట్టు బట్టడం ద్వారా పరిష్కరించటం సాధ్యంకాదు. అలాగే డా. అంబేద్కర్ శత జయంతి ఉత్సవాలను మొక్కుబడిగా నిర్వహించడంవల్ల ప్రచార ప్రయోజనం కలుగుతుందేమోగానీ నిమ్నవర్గాల సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనాన్ని తొలగించలేదు.

12.11 విద్యార్థి - యువత ఉద్యమాలు

విద్యార్థులు లేవదీసిన ఉద్యమాలకు అనేక దేశాలలో ప్రభుత్వాలే తలక్రిందులైన దాఖలాలున్నాయి. అందుకే ఎక్కడైనా విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారంటే ప్రభుత్వం గుండెలలో రైళ్ళ పరుగెట్టడం ప్రారంభిస్తాయి. కొన్ని సందర్భాలలో అత్యల్ప విషయాలు కూడ పెద్ద పెద్ద ఉద్యమాలకు ఆజ్యం పోస్తాయి.

BRAOU

మన దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం విద్యార్థులు చిత్త శుద్ధితో బానిస విద్యాభ్యాసానికి స్వస్తిచెప్పి దేశ వ్యాప్తంగా పాఠశాలలను, కళాశాలలను బహిష్కరించి జాతీయోద్యమంలో పాల్గొన్నారు. ఈ స్వాతంత్ర్య సంగ్రామ మహాగ్ని గుండంలో ఎందరో విద్యార్థులు సమిధలై చివరకు స్వాతంత్ర్యాన్ని సంపాదించుకున్నారు.

ఈనాటి విద్యార్థులు విద్యావిధానం, పరీక్షలు, బోధనా పద్ధతులు, స్కూళ్లు, కాలేజీలలో వసతి కొరత, క్యాంపస్ హాస్టళ్ల వ్యవహారాలు, బస్సు సౌకర్యాలు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేయటం రివాజైపోయింది. దాంతో పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు రంగప్రవేశం చేయటం లాఠీ చార్జీ, బాష్ప వాయువుల ప్రయోగం, కాల్పులు, అరెస్టులు, స్కూళ్లు, కాలేజీల మూసివేత రాజకీయ నాయకుల జోక్యం వెంట వెంటనే జరిగి పోతాయి.

లభించిన లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలనుంచి పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య 80,04,549. వారిలో విద్యార్థినులు 34,20,590 విద్యార్థులు 53,83,999. వారుకాక ప్రీ-ప్రైమరీ తరగతులలో 34,910 మంది పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం మనరాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన విద్యార్థి సంఘాలు అనేకం ఉన్నాయి. వేర్వేరు విద్యార్థి సంఘాలలోని విద్యార్థుల మధ్య ఘర్షణలు కూడా స్కూళ్ళు, కాలేజీల బహిష్కరణకు దారి తీస్తున్నాయి.

ఆంధ్ర ప్రదేశ్ అవతరించిన తరువాత 1967-72 లో విశాఖ పట్టణంలో ఉక్కు కర్మాగారం స్థాపించాలని ఆందోళన చేశారు. 1968లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో స్వతంత్ర ప్రతిపత్తి కోసం - సమ్మె చేశారు. 1969 లో ప్రత్యేక తెలంగాణా సాధనకు, 1972 లో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆందోళనలు జరిగాయి. వీటిలో ఉక్కు కర్మాగారం, విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తి విషయంలో ప్రభుత్వ ఉదాసీనతకు నిరసనగా విద్యార్థులు ఆందోళన చేశారు. మిగిలినవి తెలంగాణా, ఆంధ్ర విభేదాలు, నాయకులు వేసిన ఎత్తుగడలు, అప్పట్లో ప్రజలకు కలిగిన అనుమానాలు కలిసి ఉద్యమాలకు దారి తీశాయి. ఇటువంటి ఉద్యమాల వల్లనే ఉక్కు కర్మాగారం దక్కినా మిగిలిన వాటివల్ల విద్యార్థులు ఒక విద్యా సంవత్సరం నష్టపోయారు. కొన్ని సందర్భాలలో రాజకీయ నాయకులు తమ పదవులను పదిలపరచుకునేందుకు అధికారంలో ఉండేందుకు తమను పావులుగా వాడుకున్నారని విద్యార్థులకు బోధపడింది.

విద్యార్థి సంఘాలు

విద్యార్థి వర్గం	రాజకీయ పార్టీ
1. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎ.ఐ.ఎస్.ఎఫ్)	సి.పి.ఐ
2. తెలుగు విద్యార్థి	తెలుగు దేశం పార్టీ
3. అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఎ.బి.వి.పి)	బి.జె.పి
4. రాడికల్ విద్యార్థి సంఘం (ఆర్. ఎస్. యు)	సి.పి.ఐ. (యం. యల్.)
5. ప్రగతిశీల ప్రజాతంత్ర విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు)	సి.పి.ఐ. (యం. యల్.)
6. భారతీయ విద్యార్థి సమాఖ్య (యస్. ఎఫ్. ఐ.)	సి.పి.యం.
7. యూత్ కాంగ్రెస్ (ఎన్. యస్. యు. ఐ.)	కాంగ్రెస్ (ఐ)

BRAOU

ఇటీవల కాలంలో ప్రభుత్వం రిజర్వేషన్ల శాతం పెంచినందుకు నిరసనగా విద్యార్థులు చేసిన ఆందోళన చెప్పుకోదగ్గది. ఈ రిజర్వేషన్ల వ్యవహారం కులభేదం లేకుండా ఒకటిగా ఉన్న విద్యార్థిలో కొన్ని రెండు వర్గాలుగా విభజించేంతగా తయారయ్యింది. పెద్దలతోపాటు విద్యార్థులలో కూడా కుల భేదాలను, ఈర్ష్యాద్వేషాలను సృష్టించింది. ఒక వర్గం రిజర్వేషన్ల శాతాన్ని పెంచటాన్ని ప్రతిభకు ఉరివేయటంగా చిత్రించి, ఆందోళనలు చేయగా; మరొక వర్గం బడుగు వర్గాల అభ్యున్నతికి పెంచిన రిజర్వేషన్లను అమలు పరచాలని ఆందోళనలను రేపింది. తమ తమ కోర్కెల సాధనకోసం రెండు వర్గాలు విద్యార్థులు, బంద్‌లు, ఘెరావ్, రాస్తారోకో, జైల్ భరోలు నిర్వహించారు.

విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం తొలుత తరగతులు బహిష్కరిస్తారు. విద్యార్థి నాయకుల ఆధ్వర్యంలో ఊరేగింపుగా వెళ్లి ముఖ్యమంత్రికో, గవర్నర్‌కో, కలెక్టర్‌కో, విద్యాధికారులకో తమ వినతి పత్రాలు సమర్పిస్తారు. ఈ వినతి పత్రాలు పుచ్చుకొన్న అధికారులు సమస్యలను పరిష్కరిస్తామని మొదట హామీ ఇస్తారు. తరువాత సమస్యలు పరిష్కరించే మార్గాలను అన్వేషించే ఆలోచనైనా చేయకుండా దాట్యం చేస్తారు. ఎన్ని వినతి పత్రాలు సమర్పించినా ఫలితం కనపడదు. చివరకు విద్యార్థులు సహనాన్ని కోల్పోయి రకరకాలుగా చేతనైనట్లు బీభత్సం సృష్టిస్తారు. ఇలాంటి ఆందోళనలు, ఉద్యమాలు రావటానికి మనం ఆర్థికంగా ఇంకా అభివృద్ధి చెందక పోవటం ఒక కారణంగా చెప్పవచ్చు. విద్యార్థుల సమస్యల నుంచేకాక, రాజకీయ నాయకుల స్వార్థ, సంకుచిత, భావాలనుంచి కూడా మూడోశక్తిగా ఉద్భవించిన విద్యార్థి సంఘాలున్నాయి. ఇవి ఎక్కువగా కొన్ని రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉంటున్నాయి. అన్ని రాజకీయ పార్టీలు 'విద్యార్థి సంఘం' అనే ఎరవేసి విద్యార్థిలోకాన్ని కూడగట్టుకునేందుకు విశ్వ ప్రయత్నం చేస్తాయి. ఆ కోవకు చెందిన విద్యార్థి సంఘాలు అంధ్రప్రదేశ్‌లో కనీసం ఎనిమిది ఉన్నాయి.

విద్యాలయాలలో వసతులు, టీచర్లు, లెక్చరర్లు కరువుగావటం, రాజకీయ నాయకుల జోక్యం, విద్యా విధానం, పరీక్షలు, నిర్వహణలో లోపాలు, మిన్ను విరిగి మీద పడినట్లు అధికారంలో ఉన్నవారు తీసుకునే అస్తవ్యస్త విధానాల వలన ఈనాటి విద్యార్థులలోనే కాక మొత్తంగా విద్యా సంస్థలలోనే విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్నాయి. టీచర్లు, లెక్చరర్లలో చిత్తశుద్ధి, సేవా దృక్పథం లోపిస్తున్నది. విద్యను వ్యాపారంగా చేసుకోవడం అధ్యాపకులకు ఒక జాడ్యమై మహమ్మారిగా మారిపోయింది. మరోకోణం నుంచి చూస్తే క్లాసులలో విద్యార్థుల సంఖ్యకు, వారి అభిలాషకు తగ్గట్టు టీచర్లు విద్యను బోధించలేక పోవటం, ఆర్థిక ఇబ్బందులు, విద్యార్థులలోని దురలవాట్లు కూడా విద్యావిధానాన్ని పరోక్షంగా దెబ్బతీస్తున్నాయనటంలో సందేహంలేదు.

విద్యార్థులకు సమస్యలు విద్యావకాశాలు, ఉపకార వేతనాలు, ఏదైన భౌతిక వసతులు, గ్రంథాలయం, సరిపడే ప్రయోగశాలలు, పరికరాలు అన్ని ఇతరత్రా ఏర్పడేవికావు. వాటిలో కొన్ని మౌలికమైనవి. పాలన యంత్రాంగం నత్తనడక, అధికారుల నిర్లక్ష్యవైఖరి, సమాజం అన్ని రంగాల్లో కనిపిస్తున్న అవినీతి, నిరుద్యోగం, వారిని భవిష్యత్తు పట్ల నిరాశ నిస్పృహలకు గురిచేస్తున్నాయి.

విద్యార్థుల సంఖ్య మేరకు వివిధ కోర్సుల్లో తగిన సీట్లు లేకపోవటంవల్ల అనేకమంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించలేక పోతున్నారు. దానికి తోడు "డొనేషన్లు" బెడద మధ్య తరగతి విద్యార్థులను క్రుంగ దీస్తుంది. ఈ కారణం కూడ విద్యార్థి సంఘాలు అనేక సందర్భాలలో తమ కోర్కెల సాధన కోసం ఆందోళనలు చేపట్టటానికి దోహదం చేస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వం జూలై 1992 లో ప్రైవేట్ యాజమాన్యం నిర్వహణలో 12 వైద్యకళాశాలలు 8 దంత వైద్యశాలల స్థాపనకు అనుమతించటాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థిలోకం నిరసనోద్యమాన్ని చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థ పట్ల అనుసరిస్తున్న వైఖరిపట్ల విద్యార్థుల్లో సర్వత్రా విరసన వ్యక్తమయింది.

BRAOU

క్యాపిటేషన్ ఫీజును పెంచి యాజమాన్యం కోటాను అమలుచేసి విద్యను విపణిలో విక్రయించటాన్ని వివిధ విద్యార్థి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ప్రభుత్వం యాజమాన్యం కోటాను పెంచటం, క్యాపిటేషన్ ఫీజును వసూలు చేయటం ద్వారా దళిత, బలహీన వర్గాలు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను ఎండమావిగా చేసిందని సదరు ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని వివిధ విద్యార్థి సంఘాలు ఆరోపించాయి.

ఇంజనీరింగ్ చదివి ఉన్నత పదవులు పొందాలన్న తమ ఆశను ప్రభుత్వ నిర్ణయం అడియాస చేసిందని పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రభుత్వ నిర్ణయంపట్ల నిరసన ప్రదర్శించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల నిరుపేదలు నిరుపేదలుగా ఉండిపోయి ధనవంతులు సమాజంలో వివిధ రంగాలపై తమ ప్రాబల్యాన్ని సుసంఘటితం చేసుకోవటానికి సాధ్యమవుతుందని భావించటం జరిగింది. గ్రామాల్లో భూస్వాములుగా పెత్తనం చెలాయించి దళిత, బలహీన వర్గాలను అణగదొక్కేవారే తిరిగి ఇప్పుడు పెట్టుబడి దారులుగా మారి విద్యారంగాన్ని తమ ఇనుపగుప్పెట్లో పెట్టుకోవటానికి రాష్ట్రప్రభుత్వం సర్వ విధాలుగా సహకరిస్తుందని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానం వల్ల నిరుపేద విద్యార్థులు ఉన్నత, సాంకేతిక విద్యను అభ్యసించలేక పోతున్నారని కేవలం సమాజంలోని సంపన్న వర్గానికే ఉన్నత విద్య అందుబాటులో ఉందని అనేక విద్యార్థి సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టాయి.

ప్రభుత్వ రిజర్వేషన్ విధానంవల్ల చాలామంది ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు తీవ్రనష్టానికి గురి అవుతుండగా ఇప్పుడే కాపిటేషన్ ఫీజు వసూలు అనుమతి బడుగు వర్గాలకు విపరీతమైన నష్టాన్ని కలిగిస్తుందని భావించటం జరిగింది.

మెడికల్, ఇంజనీరింగ్ కళాశాలల్లో 50% పైగా సీట్లు ప్రైవేట్ యాజమాన్యానికి కేటాయించటం ద్వారా ప్రభుత్వం విద్యా వ్యాపారానికి లైసెన్స్ ఇచ్చిందని పలు విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. వామ పక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన రాజకీయ పక్షాల అనుబంధ సంస్థలైన తెలుగు యువత, ఎ.బి.వి.పి, ఎన్. యస్, యు. ఐ నాయకులు ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

BRAOU

12.12 మహిళా ఉద్యమాలు

ప్రాచీన భారతదేశంలో కుటుంబ జీవనంలోనూ, సాంఘిక జీవనంలోను స్త్రీలకు సమానత్వం ఉండేది. ఆనాడు స్త్రీ, పురుషులు సమానంగా చదువుకునేవారు. దంపతులు అంటే జీవితాన్ని స్త్రీ, పురుషులు సమానంగా పంచుకోవటం అనే అర్థంలో వాడారు. "అర్ధనారీశ్వర" అనే శబ్దం కూడా ఇదే అర్థాన్ని స్ఫురింప చేస్తుంది. వివాహ సందర్భంలో తల్లిదండ్రులిచ్చు కానుకులపై పూర్తి అధికారం స్త్రీలకే ఉండేది. దానిని స్త్రీ ధనంగా వ్యవహరించేవారు. కారణాలు ఏమైనప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా స్త్రీల పరిస్థితి క్రమంగా దిగజారిపోయింది. సమాజంలో పురుషాధిక్యత ప్రబలడం, స్త్రీలలో విద్యావ్యాప్తి అంతగా లేకపోవడం అందుకు ప్రధాన కారణాలు. స్త్రీల హక్కులు హరించబడటం జరిగింది. చివరకు భర్త చనిపోతే ఆయన ఆస్తిలో ఆమెకు హక్కు లేనటువంటి పరిస్థితి కూడా ఒకానొక దశలో మనదేశంలో ఏర్పడింది. బాల్య వివాహాలు, సతీసహగమనం లాంటి దురాచారాలు స్త్రీల పరిస్థితిని మరింత దిగజార్చాయి. ఆధునిక చరిత్రలో స్త్రీ విముక్తి ఉద్యమాలు ప్రపంచ వ్యాప్తంగా వెలుగులోకి వచ్చాయి. మనదేశంలో రాజారామమోహన్‌రాయ్ నిర్వహించిన ఉద్యమ

ఫలితంగా 1819లో సతీసహగమన నిషేధ చట్టం చేయబడింది. స్త్రీల బానిసత్వాన్ని నిరసించి బహుభార్యత్వాన్ని ఖండించి వారికి ఆస్తిహక్కు ఇవ్వాలని ఆయన ఉద్యమించాడు. రామ్ తర్వాత ఈశ్వరచంద్ర విద్యాసాగరుడు స్త్రీ విద్యా వ్యాప్తికి కృషి చేయటమేకాక, వితంతు వివాహాలను సమర్థిస్తూ ఉద్యమాలు నిర్వహించాడు. ఫలితంగా 1856 లో వితంతు పునర్వివాహ చట్టం చేయబడింది. మహారాష్ట్రలో మహాదేవ్ గోవిందరానడే ప్రార్థన సమాజం ఆధ్వర్యంలోనూ, జోతిబా గోవింద్ పూలె (1829-90) సత్యశోధక్ సమాజ్ ద్వారా పండితరమాబాయి స్త్రీజనోద్ధరణకై కృషి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ వీరేశలింగం పంతులుగారు స్త్రీల ఔన్నత్యానికై చేసిన కృషి మనమెరిగినదే. మద్రాస్, బొంబాయి, కలకత్తా నగరాలలో విశ్వవిద్యాలయాలు నెలకొల్పిన తర్వాత స్త్రీలు ఉన్నత విద్య నభ్యసించుటకు అవకాశమేర్పడింది. 1920 వరకు సంఘసేవ పరాయణులైన పురుషులు స్త్రీ విముక్తి ఉద్యమాలను నిర్వహించగా ఆ తర్వాత మహిళాలోకమే తమపై జరుగు అత్యాచారాల పట్ల ఆందోళనలు నిర్వహిస్తున్నారు. వై ఉద్యమాలవల్ల వచ్చిన స్ఫూర్తి ఫలితంగా నేటి మహిళలు అనేకులు జాతియోద్యమంలో పాల్గొన్నారు. శ్రీమతి సరోజినీ నాయుడు నాయకత్వంలో భారత స్త్రీలు తమకు ఓటింగ్ హక్కు కల్పించే విషయమై బ్రిటీష్ పార్లమెంట్‌కు విజ్ఞాపన పత్రం సమర్పించారు. ఈ విషయం పరిశీలించటం కోసం బ్రిటీష్ ప్రభుత్వం సౌమచిరో కమిటీని నియమించారు. 1919వ సంవత్సరపు భారత చట్టం క్రింద మొదటిసారిగా 1920లో స్త్రీ జనాభాలో ఒకటి శాతం కంటే తక్కువ మందికి ఓటు హక్కు కల్పించబడింది. 1935 ఇండియా చట్టం విద్య, ఆస్తి, అర్హతల ఆధారంగా 21 సంవత్సరములు నిండిన భారత స్త్రీలకు ఓటుహక్కు కలిగించింది. భారత రాజ్యాంగం స్త్రీల విషయంలో గల అన్ని రకాలైన వివక్షతలను రద్దుచేసి సమానత్వాన్ని ప్రసాదించింది.

భారత స్త్రీ జనోద్ధరణకై 1927 నుంచి అఖిల భారత మహిళా సంస్థ కృషిచేయటం ప్రారంభించింది. స్వాతంత్ర్యానంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్త్రీజన సంక్షేమ కార్యక్రమాల్ని ప్రత్యేకంగా ప్రారంభించాయి. బాల్య వివాహ నిషేధ చట్టాలు విడాకుల చట్టాలు వారసత్వ చట్టాలు వంటివి అనేకం చేయటం జరిగింది. వీటివల్ల ఆశించినంతగా ప్రయోజనాలు నెరవేరక పోయినా అన్ని జీవన రంగాలలోను నేటి భారతస్త్రీలు కొద్దోగొప్పో పాలు పంచుకుంటున్నారు. వారి జీవన పరిస్థితులు కొంతవరకు మెరుగుపడినట్లు అనిపించినా అనుదినం పత్రికలలో చదివే అత్తింటి వేధింపులు, వరకట్నపు చావులు తదితర అత్యాచారాలు మొదలైనవి చూస్తున్నప్పుడు ఇటీవల (1986 లో) రాజస్థాన్‌లో రూప్ కన్వర్ అనే యువతిని బలవంతంగా సతికై ప్రేరేపించిన సంఘటనలు గమనించినపుడు నేటి మన సమాజంలో స్త్రీలకై చేయవలసింది, వారి విషయమై ఆలోచించవలసింది ఎంతో ఉన్నదనే విషయం ఎవరికైన అర్థంకాక మానదు. అశ్లీల సాహిత్యం, సినిమాలు స్త్రీలను ఆటవస్తువుల స్థితికి దిగజార్చాయి. అవి వారికి తల వంపులు తెచ్చేవిగా ఉన్నాయి. కనుకనే ఈ నాటి నగరాలలో అశ్లీల పోస్టర్లకు వ్యతిరేకంగా ఆధునిక మహిళలు ఉద్యమిస్తున్నారంటే నేటి కళారంగాల వారిని చిన్నచూపు చూస్తున్నారని చెప్పకోవలసి వస్తుంది. నేటికి చెమడోడ్చి శ్రమించే స్త్రీలకు సరియైన వేతనాలు లేవు. అనుదినం స్త్రీలపై అత్యాచారాలు పెరిగిపోవటానికి ప్రధాన కారణం ఆమెను సెక్సీవస్తువుగా చిత్రికరిస్తున్న ప్రసార సాధనాలేనని వాటివల్లనే పురుషులు తేలికగా వీరిపై నేరాలకు పాల్పడుతున్నారని మహిళా సంక్షేమం కోసం పనిచేస్తున్న "కార్మిక" అనే స్వచ్ఛంద సంస్థకు చెందిన శ్రీమతి సుభద్ర భుటాలియం అభిప్రాయపడుతున్నారు.

స్త్రీ ఉద్యమాలు ప్రధానంగా నేటి సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అక్రమాలు, వారిపై రకరకాల అన్యాయాలను తొలగించటానికి ఉద్దేశించబడ్డాయి. వరకట్న చావులు, అత్యాచారాలు, లైంగిక

BRAOU

పీడన (Sexval Harassment) మొదలైన వాటిని ఎదుర్కోటానికి స్త్రీలు అనేక విధాలుగా సంఘటితం అవుతున్నారు. ఇటీవల మనరాష్ట్రంలో జరిగిన సారా వ్యతిరేకోద్యమం కూడా ఒక రకంగా మహిళా సమస్యే. తప్పత్రాగి ఇంటికి వచ్చే భర్త ఏ విధంగా భార్యను హింసిస్తాడు, సంసారానికి కనీస సౌకర్యాలు కలిగించక, ఆర్థికంగా, సాంఘికంగా పతనమవుతాడు. అందుకే సారా వ్యతిరేక పోరాటాన్ని చే పట్టారు మహిళలు. అంధ్రప్రదేశ్‌లో స్త్రీలు ముందంజ వేసి విజయ వంతంగా ప్రభుత్వం చేత సారా నిషేధాన్ని అక్టోబర్ 1, 1993 నుంచి అమలు చేయించ గలిగారు.

12.13 మహిళల సారా వ్యతిరేక ఉద్యమం

మధ్యపాన నిషేధం గురించి ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో స్త్రీలు ఉద్యమం లేవ దీశారు. సారా విక్రయాన్ని, వేలం పాటలను ప్రభుత్వం నిషేధించాలని వారు ఆందోళన చేశారు. "అక్షరజ్యోతి" పేరిట రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వయోజన విద్యా కార్యక్రమం, సారా వ్యతిరేక ఉద్యమానికి నాంది పలకడం గణనీయ పరిణామం. విద్యాగంధంతో ప్రజలలో చైతన్యం పరిమళించగలదని నిరూపణ అయింది. "అక్షర జ్యోతి" కార్యక్రమం క్రింద ఓ పాఠ్య గ్రంధంలో, కూలీచేసి సంపాదించిన నాలుగు రాళ్లను సారాపై తగలేస్తున్న తన భర్తను చూపి స్థానిక మహిళల నందరినీ కూడ గట్టి, గ్రామంలోని సారాదుకాణాన్ని మూతవేయించిన ఓ సీతమ్మ కథ పాఠ్యాంశంగా ఉంది. ఈ పాఠం నుంచి ఉత్తేజం పొందిన నెల్లూరు జిల్లా దూబగుంట గ్రామ మహిళలు సారా దుకాణాన్ని మూసివేయించారు. అనతి కాలంలోనే రాష్ట్రం నలుమూలలా ఎందరో సీతమ్మలు ఆవిర్భవించారు. ఫలితంగా రాష్ట్రంలో మద్యనిషేధం కోరుతూ ప్రదర్శనలు, సభలు, పికెటింగ్‌లు, సెమినార్‌లు, ధర్నాలు, పాదయాత్రలు, జనజాగరణలు-ఇలా ఉద్యమం బహు ముఖాలుగా దిన దిన ప్రవర్ధమానమవుతూ రాష్ట్రం, దేశం సరిహద్దులను దాటి ప్రపంచానికే మార్గదర్శకమైంది. సారా వ్యతిరేక ఉద్యమం విస్తరించిన కొద్ది రాజకీయ పార్టీలు ఉద్యమానికి మద్దతు ఇచ్చాయి.

BRAOU

సారా వ్యతిరేక పోరాటాన్ని బాధ్యతగా తీసుకొన్నానని నిర్వహించిన "మధ్యపాన వ్యతిరేకోద్యమ ఐక్య నివేదిక" మధ్య రహిత సమాజ స్థాపన కోసం కృషి చేయాలని రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చింది. ఈ ఐక్య వేదికపై రాష్ట్ర గవర్నర్ కృష్ణకాంత్, ముఖ్యమంత్రి విజయభాస్కరరెడ్డి, ప్రతి పక్షాల నాయకులు, ఉద్యమ నిర్వహకులు సమావేశం అయ్యారు. స్వాతంత్ర్య సమర యోధులు వావిలాల గోపాలకృష్ణయ్య, కోదాటి నారాయణరావు మద్యపాన వ్యతిరేకోద్యమ సంఘాల మహిళా ప్రతినిధులు-ప్రగతిశీల మహిళా సంఘంకు చెందిన వి. సంధ్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యకు చెందిన ఎన్. సుగుణ శేషమ్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘానికి చెందిన మల్లు స్వరాజ్యం, మోటూరి ఉదయం, మహిళా సాంస్కృతిక సంఘానికి చెందిన ప్రమీల ఆంధ్రప్రదేశ్ మద్యపాన నిషేధ సమితి అధ్యక్షుడు బి.సి. హెచ్ రంగారెడ్డి మొదలగువారు ఉద్యమాన్ని నడిపించారు.

రాష్ట్రంలో ప్రధాన ప్రతి పక్షమైన తెలుగుదేశం బి.జె.పి., సి.పి.ఐ, సి.పి.యం. మజ్లీస్ మొదలగు రాజకీయ పక్షాలు సారాను నిషేధించాలని శాసన సభలో డిమాండ్ చేశాయి. సారాను నిషేధించాలన్న డిమాండ్ రాజకీయ సమస్యగా కూడా రూపాంతరం చెందింది. ప్రభుత్వం సారా నిషేధం పై విధాన ప్రకటన చేయాలని ప్రధాన ప్రతి పక్షాలు శాసనసభలోనూ, బయట పత్తిడి చేశాయి.

మహిళల సారావ్యతిరేకోద్యమాన్ని ఒక క్రమంలో నడిపించటంలో, దీనికి ఒక జెండాను, ప్రజాభిప్రాయాన్నిగైకొని ఏర్పాటు చేయటంలో ఒకే జెండా క్రింద ఈ ఉద్యమాన్ని శక్తి మంతంగా నడిపించటంతో విశేష ప్రచారం అందించటంలో "ఈనాడు" దిన పత్రిక సంపాదకులు ప్రధాన పాత్ర నిర్వహించారు. ఇదో సామాజికోద్యమం. మద్దతు నివ్వటం అందరి కర్తవ్యం. సారా వ్యతిరేకోద్యమాన్ని సామాజిక సర్వతో ముఖాభివృద్ధి కోసం జరుగుతున్న పోరాటంగా భావించి వావిలాల జిల్లాల వారీగా రాష్ట్రాన్ని సుడిగాలిలా చుట్టివచ్చి ఒక ఊపుతెచ్చారు.

"మా గ్రామానికి మత్తు పానీయాలు వద్దు" అంటూ రాష్ట్రంలో అనేక పంచాయితీలు పరంపరగా ప్రభుత్వానికి తీర్మానాలు పంపాయి. వందల గ్రామాలు సారాను స్వచ్ఛందంగా బహిష్కరించాయి.

ఈ సమస్యను పరిష్కరించడంలో సలహాలు, సూచనలు అందచేసేందుకు ఆర్థికమంత్రి కె. రోశయ్య అధ్యక్షతన అప్పటి ఎక్సైజ్ మంత్రి కె. బాపిరాజు, యం. నరసింహారెడ్డి, కె. ప్రభాకర రావులతో రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని అక్టోబర్ 12న నియమించింది. ఈ కమిటీ తమిళనాడు, ఢిల్లీ, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీని అధ్యయనం చేసింది. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అభిప్రాయాలను తీసుకుంది. నవంబర్ 20న మంత్రివర్గ ఉపసంఘం ముఖ్యమంత్రికి నివేదిక అందిచేసింది.

దీనికి నేపథ్యంగా రాజ్యాంగంలో మద్యం గూర్చి వివరించిన అంశాలు గాంధీజీ అవలంబించిన విషయాలు, రాష్ట్ర ఆదాయంలో ఎక్సైజ్ వాటా ఏ మేరకు ఉందో చూద్దాం. నిషేధం సఫలీకృతం కాగలదా? చరిత్ర ఏం చేస్తున్నది?

BRAOU

స్వాతంత్ర్య పోరాటం ముమ్మరంగా సాగుతున్న రోజుల్లో కూడా మహాత్మాగాంధి మద్యపాన నిషేదాన్ని ప్రబోధించారు. కల్లు, సారాయి, అంగళ్ల వద్ద పికెటింగ్‌లు నిర్వహించారు. ఆస్ఫూర్తితోనే రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో, 47 వ అధికరణంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర చడానికిగాను ఆరోగ్య, వైద్య సదుపాయాలను విస్తృతం చేయటాన్ని ప్రభుత్వం ప్రప్రథమ భాద్యతగా స్వీకరించాలని, కేవలం వైద్యరీత్యా అవసరమైన సందర్భాలలో తప్ప ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగించే మత్తు పానీయాలను అనుమతించ కూడదని స్పష్టంగా పేర్కొన్నారు. నిషేధం అమలులో ఉన్న ప్రాంతాలకు దొంగసారా సరఫరా ఎత్తివేస్తే ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో ఆదాయమన్నావస్తుందని చెప్పి అనేక రాష్ట్ర ప్రభుత్వాలు నిషేధాస్త్రాన్ని ఉపసంహరించాయి.

పేద ప్రజల జీవితాలు మరింత దుర్భరం కావటానికి నిరుపేద కుటుంబాలు కోలుకోలేక పోవటానికి ప్రబల కారణం మద్యపానమే. దక్షిణాది రాష్ట్రాలతో పోలిస్తే ఉత్తరాదిన ఈ జాడ్యం తక్కువేనని చెప్పాలి. ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజల ఆదాయంలో సుమారు 42 శాతం మద్యపానం మీదే ఖర్చు అవుతుందని ఒక సర్వేలో తేలింది. సారా, కల్లు, బ్రాందీ, బీరు తదితర మత్తు పానీయాల విక్రయం ద్వారా ప్రభుత్వ ఖజానాకు వచ్చే ఎక్సైజ్ ఆదాయంలో దేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్‌దే అగ్రస్థానం. 1991-92 లో మహారాష్ట్రలో ఎక్సైజ్ రాబడి 622 కోట్లు, ఉత్తరప్రదేశ్‌లో 620 కోట్లు, కర్నాటకలో 435 కోట్లు, పంజాబ్‌లో 406 కోట్లు, తమిళనాడులో 312 కోట్లు, హర్యానాలో 289 కోట్లు, మధ్యప్రదేశ్‌లో 266 కోట్లు, కేరళలో 226 కోట్లు రాజస్థాన్‌లో 187 కోట్లు, పశ్చిమ బెంగాల్‌లో 153 కోట్లు, బీహార్‌లో 95 కోట్లు, ఒరిస్సాలో 46 కోట్లు, గుజరాత్‌లో 31 కోట్లు కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్సైజ్ రాబడి 815 కోట్ల రూపాయలు. ఇది సంతోషకర విషయం

కాదు. రాష్ట్రంలో సారా మహమ్మారి ఎంతగా ప్రబలి పోయిందో అర్థం చేసుకోవడానికి పనికి వచ్చే అంశమది. సారా రాక్షసి పద ఘట్టనాల్లో పచ్చని కాపురాలు కుప్పకూలి పోతుంటే కడుపు రగిలి పోయిన స్త్రీల ఆక్రోశం నుంచి ఈ ఉద్యమం ఉద్భవించింది.

మద్యనిషేధంపై కేంద్ర ప్రభుత్వం 1963 లోనే టేక్‌చంద్ కమిటీని నియమించింది. పాలన యంత్రాంగాన్ని పటిష్ఠంచేసి, నిషేధాన్ని, సక్రమంగా అమలు పరచటం, దొంగసారాను అరికట్టడం, ప్రత్యామ్నాయ వనరులను ఏర్పాటు చేసుకోవటం, తదితర విషయాలను కమిటి కూలంకషంగా పరిశీలించి ఎన్నో విలువైన సిఫార్సులు చేసింది. మద్యనిషేధంలో అధికారులు నిర్వహించగల పాత్రపై సుస్పష్టమైన సూచనలు చేసింది. పాలన యంత్రాంగం దృఢ చిత్తంతో వ్యవహరిస్తే మద్య నిషేధాన్ని అమలు పరచటం అసాధ్యం కాదని తేటతెల్లం చేసింది. చట్టాన్ని ఉల్లంఘించిన వారిని ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విన్నవించుకుంది. సదరు వ్యక్తి అప్పటికే పదవిలో ఉంటే, దాన్ని వదులుకోవాలని ప్రజలకు విశదపర్చాలని, అందుకొక జాతీయ విధానం చేపట్టాలని కూడా సభ్యులు సలహాఇచ్చారు. నివేదికను ప్రభుత్వం అనవాయితీ తప్పకుండా అటకెక్కించింది.

స్వాతంత్ర్యానికి ముందు 1939 లో మద్రాస్‌లో రాజాజీ ప్రభుత్వం ఏర్పడినపుడు చిత్తూరు, సేలం జిల్లాల్లో మద్యనిషేధం విధించారు. స్వాతంత్ర్యం వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం మద్యనిషేధం విధించి 1969 దాకా అమలు చేసింది. అయితే దొంగసారా వ్యాపారం ప్రబలడం ఇత్యాది కారణాల వల్ల అనివార్య పరిస్థితుల్లో 1969లో నిషేధాన్ని ఎత్తివేశారు. ఇప్పటికీ గుజరాత్‌లో పూర్తి నిషేధం, తమిళనాడులో పాక్షిక నిషేధం ఉంది.

ఏప్రిల్ 15, 1993 న రాష్ట్ర ముఖ్యమంత్రి కోట్ల విజయ భాస్కరరెడ్డి ఆ ఏడాది అక్టోబర్ 1వ తేదీ నుంచి సారాను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. నెల్లూరు జిల్లాలో తక్షణమే సారాను నిషేధిస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వ అంతిమ లక్ష్యం సంపూర్ణ మద్యపాన నిషేధమేనని స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా దేశంలో తయారయ్యే విదేశీ మద్యం (I.M.F.L.) పంపిణీ టోకు వ్యాపారాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

BRAOU

12.14 నాగార్జునసాగర్ అణువిద్యుత్ కేంద్ర వ్యతిరేక ఉద్యమం

ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి వంటి నాగార్జున సాగర్ ఎడమకాలువ సమీపంలో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటు అన్ని రకాలుగా ఆమోదయోగ్యమని ఇటీవల భారత అణుశక్తి సంఘం చైర్మన్ ఆర్. చిదంబరం ప్రకటించారు. దానికి పక్కవాద్యంగా ముఖ్యమంత్రి విద్యుత్ ఆర్థిక శాఖల మంత్రులు హైద్రాబాదులో ప్రకటన చేయటంవల్ల, సాగర్‌వద్ద అణు విద్యుత్ కేంద్ర స్థాపన అనివార్యమనిపించింది. సదరు విద్యుత్ కేంద్రం నిర్మాణంవల్ల పర్యావరణం ప్రజాఆరోగ్య కాలుష్యం వ్యవసాయ భూములు బీడు వారడం, త్రాగునీటి కాలుష్యం మొదలైన సమస్యలు ఏర్పడుతాయని రాష్ట్ర ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురి అవుతున్నారు.

ఆధునిక దేవాలయమైన నాగార్జున సాగర్ సమీపంలో అణు విద్యుత్ కేంద్రం నిర్మాణం జరిగితే దీని నుంచి వెలువడే విషపూరిత రేడియో ధార్మిక పదార్థాలను విసర్జింపజేసేటందుకు నిరుపయోగమైన ప్రదేశం చుట్టు పక్కల ఎక్కడాలేదు. సదరు పదార్థాలను కాంక్రీటు స్లాబ్‌లో బంధించి సముద్ర గర్భంలోకి విడుదల చేయాలి. సముద్రం ఈ ప్రాంతానికి దగ్గరలో లేదు. అంతేకాకుండ నాగార్జున

సాగర్ ఉత్తర, దక్షిణ నివాస ప్రదేశాల్లో 60 వేల జనాభా, కోట్లాది రూపాయల సరస్వతీ నిలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాలు, ప్రజల స్థిరాస్తులు ప్రమాదానికి చేరువ అవుతాయి. సాగర్ పరిసర ప్రాంతంలోని సాగు భూములు, పండ్లతోటలు ఆహార, వాణిజ్య పంటల ఉత్పత్తి గణనీయంగా దెబ్బ తింటాయి. సంవత్సరాలుగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద అణుకేంద్ర నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తూనే ఉంది. అయితే ఈ అణుకేంద్ర స్థాపనవల్ల ఏర్పడే పరిణామాలను దృష్టిలో ఉంచుకొని సదరు నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభమైంది. 1983 లో ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ సాగర్‌వద్ద అణుకేంద్ర స్థాపనకు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అయితే ఈ నిర్మాణం వల్ల ఏర్పడే తీవ్ర పరిణామాల గురించి జనచైతన్యం 1987 నుంచే ఒక రూపం ధరించింది. సాగర్ ఎడమ కాలువ పైపున అణుకేంద్ర స్థాపనకు స్థలాన్ని నిర్ణయించడం జరిగింది.

ఈ అణుకేంద్ర రియాక్టర్ పని చేయటం ప్రారంభించినపుడు దానిని శీతలీకరించడంవల్ల వచ్చే కాలుష్య జలాలను వదిలివేయటానికి దగ్గరలో నిరుపయోగ ప్రదేశం అంటూ ఏదీలేదు. అందువల్ల ఈ కలుషిత జలాలను సాగర్ కెనాల్ లోనికి పంపించడం జరుగుతుంది. ఈజల కాలుష్యం వల్ల వ్యవసాయ పరంగానే కాకుండ త్రాగేనీరు కూడ కరువవుతుంది.

ప్రపంచ మొత్తంలో పై విధంగా ఒక ఇరిగేషన్ కెనాల్‌లోనికి కాలుష్య జలాలను వాడటం బహుశ ఇదే మొదటిసారి అవుతుందేమో. అసలే నల్లగొండ జిల్లాలో భూగర్భ జలమట్టం చాలా తక్కువ స్థాయిలో ఉన్నది. పైగా ఈ నీటిలో ఫ్లోరోసిస్ పదార్థం కూడ ఎక్కువగానే ఉన్నది. అందువల్ల ఈ కాలుష్య జలాలు నీటి సమస్యను మరించ తీవ్రతరం చేయటమే కాకుండా అసలు మంచినీటిని ప్రజలకు, పశువులకు, వ్యవసాయ క్షేత్రాలకు అందకుండ చేస్తాయి.

1000 మెగావాట్ల అణుకేంద్రాన్ని నిర్మించటానికి బ్రిటీష్ నిపుణులు అంచనా ప్రకారం నాల్గు వందల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి. ఈ అణుకేంద్రం సక్రమంగా పనిచేసినట్లయితే దీని జీవితం 30 సంవత్సరాలు ఉంటుంది. అటు తర్వాత ఈ కేంద్రాన్ని పూర్తిగా మూసివేయటానికి అది విడుదల చేసే రేడియో ధార్మికశక్తి నిరపాయంగా ధ్వంసం చేయటానికి నాల్గువేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని ప్రస్తుత అంచనాలు చెపుతున్నాయి.

అణుకేంద్ర నిర్మాణం, అది పనిచేయటం ఎంత ముఖ్యమో దాని తర్వాత కాలంలో మూసివేయ టానికి చేయవలసిన ప్రయత్నం కూడ అంతకంటే ముఖ్యమైంది. ఎంతో సాంకేతికంగా, వైజ్ఞానికంగా అభివృద్ధి చెందిన దేశాలలో కూడ అణుకేంద్ర ప్రాంతాలలో అవి వదిలివేసే కాలుష్య వ్యర్థ పదార్థాల వల్ల తీవ్ర ప్రాణహాని జరుగుతున్నది. 3 సంవత్సరాల క్రితం నాటి సోవియట్ యూనియన్‌లోని చెర్నోబిల్ అణు కేంద్రంలో ప్రమాదం సంభవించటం వల్ల వేల సంఖ్యలో ప్రాణ నష్టం జరిగింది. అణుకేంద్రానికి 30 కి.మీ. పరిధిలో ఉన్న జనాన్ని అటువంటి ప్రమాదం జరిగినపుడు 24 గంటుల లోగా తరలించాలి. అంతేకాకుండా 10 సంవత్సరాల వరకు ఆప్రాంతంలో జననివాసం, వ్యవసాయం సాధ్యంకాదు. అంటే అణుధార్మిక శక్తి ఆమొత్తం ప్రాంతాన్ని శాశ్వతంగా కలుషితం చేస్తుంది.

ఈ రియాక్టర్ నిర్మాణంవల్ల ప్రస్తుతం సాగర్ వద్ద వ్యవసాయ, నీటి సరఫరా యంత్రాంగం పూర్తిగా నిరుపయోగమయ్యే ప్రమాదం ఏర్పడవచ్చు. ఒకవేళ కర్మం చాలక ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే చుట్టు ప్రక్కల ప్రజానికంతోపాటు సాగర్ నీటిని వదిలే సిబ్బంది కూడా ఆ ప్రాంతానికి పూర్తిగా దూరం కావలసి వస్తుంది. బ్రహ్మంగారు చెప్పినట్లు కనకదుర్గ ముక్కుపోగును తాకుతూ మొత్తం కాలుష్యం నీరు అన్ని ప్రాంతాలను ముంచివేస్తుంది.

BRAOU

ప్రపంచ వ్యాప్తంగా అణుధార్మిక శక్తివల్ల ఏర్పడే ప్రమాదాల వల్ల ముఖ్యంగా పశ్చిమ దేశాలలో ఇప్పటికే ఒక నిర్మాణాత్మక ఆలోచన క్రియారూపం ధరించింది. పశ్చి దేశాలు కాలుష్యాన్ని వ్యర్థ పదార్థాలను ఎలా తమ ప్రాంతం నుంచి సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లి వదిలి పెట్టాలి, తమ ప్రదేశాలను ప్రజలను ఏ విధంగా వాటి నుంచి ఎలా కాపాడుకోవాలి అని ఆలోచిస్తుంటే మూడవ ప్రపంచ దేశాలు ముఖ్యంగా భారతదేశం అణు రియాక్టర్ల నిర్మాణాన్ని ఒక ప్రతిష్టాకరమైన అంశంగా భావించి, వాటి నిర్మాణానికి తలమునకలుగా విదేశీ రుణాలను సేకరించి కష్టపడుతున్నది. దీనివల్ల మనకు జరిగేవి ఉండదు. కాకపోతే కొంత మంది రాజకీయ వేత్తలకు ఉన్నత ప్రభుత్వోద్యోగులకు "కిక్‌బ్యాక్స్" లభిస్తాయేమో.

12.15 ముగింపు

అధికారాన్ని సుస్థాపిత వ్యవస్థలను బలహీన పరచి పూర్తిగా స్వాధీనం చేసుకోవటానికి శ్రీమతి ఇందిరాగాంధీ హయాంలో జరిగిన ప్రయత్నాలు నిరసనోద్యమాలను మరింత తీవ్రం చేశాయి. గరీబ్ హఠావో, బ్యాంకుల జాతీయకరణ, 20 సూత్రాల ఆర్థిక పథకం మొదలైన కార్య క్రమాలు అట్టడుగు, దళిత వర్గాలను రాజకీయంగా జాగృతం చేసి తమ తమ ప్రయోజనాల సాధనకు ఆందోళన పథంవైపు పయనించేటట్లు చేశాయి. ఫలితంగా రజనీ కొఠారి మాటల్లో చెప్పాలంటే రాజ్య యంత్రాంగం కొద్ది మంది చేతుల్లో బందీ అయిపోయి వారి ప్రయోజనాలకు, వైభోగాలకు సాధనంగా మారిపోయింది.

మైనారిటీ ప్రభుత్వానికి అధిపతి అయిన విశ్వనాథ ప్రతాప్‌సింగ్ తన పార్టీలోని దేవీలాల్‌ను రాజకీయంగా దెబ్బ తీయటానికి వదిలిన మండల్ అస్త్రం చివరికి దేశాన్ని కులాల కురుక్షేత్రంగా మార్చివేసింది. మండల్ అనుకూల, మండల్ వ్యతిరేక ఉద్యమాలు దేశం మొత్తంలో ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో దావానలంగా వ్యాపించి పలువురు అమాయకుల ప్రాణాలను, పోలీస్ కాల్పుల ద్వారా 'ఆత్మాహుతి' ద్వారా బలితీసుకున్నాయి. అగ్ర కులాలు, నిమ్న కులాల మధ్య పూర్వంలేని అగాధాన్ని విశ్వనాథ ప్రతాప్ సింగ్ సృష్టించి నిరసన ఉద్యమాలు మరింత ఆజ్యం పోశాయి.

స్వతంత్ర భారతదేశంలో ఎన్నో నిరసనోద్యమాలు జరిగాయి. జరుగుతున్నాయి. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం తాత్కాలిక ఉపశమనాన్ని కల్పించగా అనేక సందర్భాల్లో పరిష్కారాలు సాధ్యం కాలేదు. ప్రభుత్వం ప్రజా సంస్థల బాధ్యతను పరిష్టంగా అమలు పరచటానికి అవసరమైన జాగృతి ప్రజల్లో ఉన్నంతకాలం ఈ నిరసనోద్యమాలు జరుగుతూనే ఉంటాయి. పాలక వర్గం స్పందనను బట్టి అవి సామాన్యంగా, తీవ్రంగా రూపాంతరం చెందుతాయి. ప్రభుత్వపు అనాలోచిత, పాక్షిక ప్రయోజనా, హ్రస్వదృష్టితో కూడిన చర్యలు ఉద్యమాలకు నాంది పలుకుతాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రైవేట్ యాజమాన్యం నిర్వహణలో 20 వైద్య కళాశాలలకు అనుమతి ఇచ్చి విద్యను వినిమయవస్తువుగా మార్చి ఉద్యమాలకు మూలకారణం అయింది. అసలే నిరుద్యోగ సమస్య ప్రబలుతున్నది. నిరుద్యోగ డాక్టర్లు, ఇంజనీర్లు అనేకమంది ఉన్నారనే ప్రభుత్వం కొత్త విద్యాసంస్థలకు అనుమతి ఇవ్వటం ఎందుకు? పాక్షిక, రాజకీయ ప్రయోజనాల సాఫల్యం కోసం తీసుకునే నిర్ణయాలు అనవసరమైన ఉద్రిక్తతలకు ఎలాదారి తీస్తాయో పై ఉదాహరణ తేట తెల్లం చేస్తుంది.

డా. టి. ఎస్. మోహన

BRAOU

12.16 చదువదగిన పుస్తకాలు

1. Lescie J. : Calman Protest in Democratic India: Authority's Response to challenge

12.17 నమూనా పరీక్ష ప్రశ్నలు

1. నిరసనోద్యమాల వ్యాప్తికి కారణాలను పరిశీలించుము.
2. రైతాంగ ఉద్యమాలను విశ్లేషించుము.
3. రాష్ట్రంలో నక్సలైట్ ఉద్యమం వ్యాప్తికి గల కారణాలను వివరించండి.
4. వెనుకబడిన తరగతుల ఉద్యమాల వ్యాప్తికి దోహదం చేసిన అంశాలను విశ్లేషించుము.
5. ఇటీవలి కాలంలో దళిత ఉద్యమం ఏకారణాల వల్ల వ్యాప్తి చెందుతున్నది.

BRAOU

భాగం-13 : రైతుల ఉద్యమాలు, గిరిజనుల ఉద్యమాలు

విషయక్రమం

13.1 లక్ష్యాలు

13.2 పరిచయం

13.3 జమీందారీల ఆవిర్భావం

13.4.0 రైతు ఉద్యమాలు

13.4.1 సర్కారు జిల్లాలు

13.4.2 రాయలసీమలో

13.4.3 తెలంగాణాలో

13.5 భూదానోద్యమం

13.6.0 గిరిజనుల తిరుగుబాటు

13.6.1 విశాఖపట్నంలో

13.6.2 గోదావరి జిల్లాలో 'రంప తిరుగుబాటు'

13.6.3 అల్లూరి సీతారామరాజు తిరుగుబాటు

13.6.4 1940 గోండ్ల పోరాటం

13.6.5 నక్సలైట్ ఉద్యమం

13.7 సారాంశం

13.8 చదవదగిన పుస్తకాలు

13.9 సమూనా ప్రశ్నలు

BRAOU

13.1 లక్ష్యాలు

ఈ భాగం చదివిన తరవాత మీరు

- రైతు సమస్యలు ఏ విధంగా మొదలైంది వివరించగలరు.

- స్వాతంత్ర్యానికి పూర్వం, స్వాతంత్ర్యం తరువాత రాష్ట్రంలో జరిగిన రైతు పోరాటాల గురించి మీకు మంచి అవగాహన ఏర్పడుతుంది.
- వివిధ జిల్లాలలో జరిగిన రైతు పోరాటాలను మీరు విశదీకరించగలరు.
- గిరిజన సమస్యలను తెలిసి, బ్రిటీష్ వారి హయాం నుండి ఇప్పటివరకు జరిగిన గిరిజన పోరాటాలను విశదీకరించగలరు.
- నక్సలైట్లకు, గిరిజనులకు గల సంబంధాన్ని క్షుణ్ణంగా వివరించగలుగుతారు.

13.2 పరిచయం

భారత ఉపఖండంలో భూములు రైతులకే చెందాలన్నది అనాదిగా అమలులో ఉన్న ఆచారమే. రాచరికాలున్న కాలంలో కూడా పండిన పంటలో కొంత భాగం మాత్రమే రాజులకు చెందేది. ఒకప్పుడు గ్రామ పంచాయితీలు రాజుకు రావలసిన భాగాన్ని వసూలుచేసి సమితికి పంపితే, సమితి అందులోనుండి తన ఖర్చులకు మినహాయించుకొని తక్కిన దాన్ని కేంద్ర పరిషత్తుకు పంపేవి. కాని కాలక్రమంలో రాజులు, నవాబులు ఈ పద్ధతిని మార్చి వేశారు. శిస్తులు రైతులకు భారంగా తయారయ్యే పరిస్థితి ఏర్పడింది. అక్బరు పాదుషాకాలంలో పరిస్థితి కొంత మెరుగుపడినా ఆ తరువాత రాజులు శిస్తులు పెంచి మధ్య దళారీలకు అధికారాన్ని అంటగట్టడంతో వారు విశాలమైన పంట భూములను కబళించడం మొదలు పెట్టారు. ఈ దళారి అధికారులనే దేశ్‌ముఖ్‌లు దేశపాండేలని అన్నారు. గోల్కొండ నవాబు శిస్తులు వసూలు చేసేందుకు దేశ్‌ముఖ్‌లను నియమించారు. పొలాలు, పంటల వివరాలను రాసి ఉంచేందుకు దేశ పాండేలను నియమించారు. వీరికి నవాబుల నుండి కొంత ప్రతిఫలం ఉండేది. ఈ విధంగా మొగల్ చక్రవర్తుల కాలంలో వ్యవసాయ సంబంధాలలో కొన్ని మార్పులు జరిగాయి. ప్రభుత్వానికి రావలసిన శిస్తులను డబ్బు రూపంలో చెల్లించుకొనే కొత్త సౌకర్యాన్ని వీరు కలిగించారు. రెవిన్యూ వసూలుకు గ్రామాన్ని ప్రాథమిక అంగంగా పరిగణించారు.

13.3 జమీందారీ ఆవిర్భావం

బ్రిటీష్ వారు వ్యవసాయ సంబంధాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారు. 1764 బక్సార్ వద్ద జరిగిన యుద్ధంలో ఓడిపోయిన ఢిల్లీ పాదుషాను లార్డ్ క్లైవ్ బెదిరించి సర్కారు జిల్లాలలో శిస్తులు, పన్నులు వసూలు చేసే దివానీ హక్కులు బ్రిటీష్ కంపెనికి సంక్రమించేలా సంధి పత్రం మీద సంతకం చేయించాడు. 1766లో బ్రిటీష్ సైన్యాధిపతి కల్నల్ ఫోర్ట్ ఫ్రెంచివారిని ఓడించి బందరు పై అధికారాన్ని చెలాయిస్తూ, హైదరాబాదు నవాబును తనవైపు తిప్పుకొన్నాడు. సర్కారు జిల్లాలమీద ఆంగ్లేయుల అధికారం 1770 లో ఆరంభమైంది. బ్రిటీష్‌వారు పన్నులు వసూలుచేసే హక్కులను ఏయేటికాయేడు వేలం వేసేవారు. దినినే ఇజారా మొత్తాలనేవారు. ఇజారా మొత్తాలు పెరిగిన కొద్ది రైతుల శిస్తు భారం పెరిగింది.

BRAOU

బ్రిటీష్‌వారు ప్రవేశపెట్టిన రెవిన్యూ పద్ధతి వల్ల పంటభూములపై గ్రామ సంఘాలకు పూర్వం నుంచి వున్న హక్కులన్నీ తొలిగిపోయాయి. వ్యక్తిగతమైన భూస్వామ్యాన్ని ప్రవేశపెట్టారు. గ్రామ సంఘాలనుంచి పూర్వపు రాజులకు రెవెన్యూలను వసూలు చేసి పెట్టేవారనే కమీషన్ పద్ధతుల మీద ఒక రకం భూస్వాములుగా బ్రిటీష్‌వారు తయారు చేశారు. ఈ భూస్వాములు సాలీనా కొంత మొత్తం బ్రిటీష్ అధికారులకు చెల్లించేవారు. కాని ఈ భూస్వాములనుంచి రెవిన్యూ కింద ఒకే మొత్తాన్ని వసూలు చేయడం నష్టమని గుర్తించడంతో కొంత కాలానికి బ్రిటీష్ పాలకులు కొత్త పద్ధతులను ప్రవేశ పెట్టారు. వీనినే రైత్వారీ సెటిల్ మెంట్ పద్ధతులన్నారు. అంతకు ముందు రెవిన్యూ అనేది గ్రామం మొత్తం మీద వసూలు జరిగేది. కాని ఈ రైత్వారీ పద్ధతివల్ల వ్యక్తిగతమైన రెవిన్యూ వసూలు మొదలయింది. దీనితో ప్రజా సంస్థలయిన గ్రామ పంచాయితీల పలుకుబడి తగ్గింది. పంటలు పండినా, పండకపోయినా, భూమిని సాగుచేసినా, చెయ్యకపోయినా సాలీనా రొక్కంగా కొంత మొత్తం చెల్లించి తీరాలనే పద్ధతి అమలులోకి వచ్చింది. దీనివల్ల భూముల అమ్మకాలు, తనఖాలు, వేలం పాటలు పెరిగిపోయాయి. తగాదాల పరిష్కారానికి గ్రామ పంచాయితీలకు బదులు కోర్టులనేవి అమలులోకి వచ్చేసరికి గ్రామ సమష్టి జీవనం దెబ్బతిన్నది. వ్యక్తి జీవితంలో కొత్త అవసరాలు, కొత్త విలువలు వీర్పడ్డాయి. "అమ్మకం" అనేది లక్ష్యంగా "మార్కెట్"లో వస్తువుల తయారీకి ఉపయోగపడే పంటలు పండించే పద్ధతి ప్రారంభమైంది. వ్యావసాయక, పారిశ్రామిక సంబంధాలలో మార్పులు వచ్చాయి. రాకపోకల సౌకర్యాలు, వార్తా సౌకర్యాలు పెరిగాయి. ఒక విధంగా చెప్పాలంటే వ్యవసాయంలో వాణిజ్య విప్లవం మొదలయింది.

13.4 రైతు ఉద్యమాలు

BRAOU

వ్యక్తుల యాజమాన్యం కింద ఉండే కమతాల విస్తీర్ణాలలో తేడాలు చిన్న రైతులను, పెద్ద రైతులను సృష్టించాయి. క్రమేణా చిన్న రైతులు కౌలుదారులుగా మారడం జరిగింది. విదేశాలలో యంత్రాల నుపయోగించిచేసిన సరుకుల ప్రాబల్యంవల్ల గ్రామీణ పరిశ్రమలు దెబ్బతిని వృత్తి వర్గాలు చితికిపోయాయి. ఆవృత్తులవారు కూడ వ్యవసాయంపై ఆధారపటంతో వ్యవసాయ కూలీ సమస్యలు, కౌలుదారీ సమస్యలు జన జీవనాన్ని చుట్టు ముట్టాయి. వ్యవసాయానికి చాలని పొలం, అదీ అక్కడొక చెక్క, ఇక్కడొక ముక్కగా ఉన్నా వ్యయప్రయాసాలను లెక్కచెయ్యకుండా రైతులు వ్యవసాయం చేస్తున్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను అనుసరించడం శక్తికి మించిన పని అవడంతో వ్యవసాయ పద్ధతిలో ఆధునీకరణ లేక పోవడంతో రైతు బీదగానే మిగిలిపోతున్నాడు. జమీందార్లు భూస్వాములు, ఇజారా దార్లు, వడ్డీ వ్యాపార్ల కింద మధ్య రైతులు నలిగి పోయారు. ఉత్తర సర్కారుల్లోను, నెల్లూరు, చిత్తూరు, జిల్లాలలోను గల జమీందార్లు ప్రభువులయ్యారు. అడవులు, చెరువులు, బంజర్లు వారి స్వాధీనంలోకి వచ్చాయి. శిస్తులకోసం రైతుల నిర్బంధాలు ఎక్కువయ్యాయి.

1811-41 మధ్య కాలంలో కరువులవల్ల లక్షలాది ప్రజలు మరణించారు. కృష్ణా, గోదావరిజిల్లాల్లో రైతులు పొలాలను పాడుపెట్టడంతో వ్యవసాయ ఆదాయం లేకుండా పోయింది. ప్రజలు రామ దండులుగా ఏర్పడి ప్రచారం చేశారు. ప్రజలు ఆకులు, దుంపలు, కాయలు, తింటూ మజ్జిగ, తాగుతూ

బ్రతికారు. దీనితో జమీందార్లు ఆదాయం పూర్తిగా తగ్గడం- తద్వారా కంపెనీ ప్రభుత్వ ఆదాయం కూడా తగ్గింది. దీనిని మనం ఒక అపూర్వమైన మార్పుగా చెప్పుకోవచ్చు. కంపెనీ, ప్రభుత్వ వైఖరిలోను, జమీందారీ వైఖరిలోను మార్పులు తీసుకొని వచ్చింది. భూముల పారాన్ని బట్టి శిస్తులు వసూలు చేయడానికి అంగీకరించడమే కాకుండా కృష్ణ, గోదావరి నదులపై ఆనకట్టలు నిర్మించడానికి కూడా ప్రభుత్వం నారు పూనుకొన్నారు.

గాజులలక్ష్మీ నరుసుశెట్టి అధ్యక్షతన రైతులు ఆందోళన లేవదీసి కంపెనీ పాలనను బ్రిటీష్ పార్లమెంట్ దుయ్యబట్టేట్టు చేశారు. జమీందార్లు పీక్కుతింటున్న రైతులను కంపెనీ ప్రభుత్వం కాపాడలేక పోయిందని ఒక బ్రిటీష్ పార్లమెంట్ సభ్యుడు విమర్శించాడు. "విలియంపిట్" కారన్‌వాలిస్ కలిసి బెంగాల్ ప్రెసిడెన్సీలోని గ్రామీణ ప్రజల హక్కులను కృత్రిమ పద్ధతి ద్వారా హరించివేశారు అని కార్ల్ మార్క్స్ వాఖ్యానించారు. అయితే జమీందార్ల కోరిక మేరకు 1865 లో మద్రాసు ప్రభుత్వం రెంటు రికవరీ చట్టం చేయడంతో జమీందార్లకు పంట పొలాలను వేలం వేయించే అవకాశం కలిగింది.

ఇవేకాక జమీందార్లు రైతులపై దావాలకు పూనుకొన్నారు. రైతులు, గిరిజనులు తిరగబడ్డారు. 1870 లో చల్లపల్లి ఎస్టేట్‌లో రైతులు జమీందారుపై దావాను గెలిచారు. దీంతో రైతులు చెట్లపన్ను, అమ్మవారి రుసుం, బాజాభజంత్రీల పన్ను మొదలైన అక్రమ శిస్తులను కట్టాల్సిన అవసరం లేక పోయింది. ఈ దావాలు 1882 లో మద్రాసు ప్రభుత్వం ఆ మేరకు జీ. వో జారీ చేసేట్టు చేశాయి. దెబ్బతిన్న జమీందార్లు కూరగాయ మడులు, తోటలపైన వివిధంగా పన్నులు వేశారు. చెరువులున్న భూముల మీద శిస్తులు ఎక్కువయ్యాయి. దీంతో రైతులు ఆందోళన మొదలు పెట్టారు. వెంకటగిరి, బొబ్బిలి, పర్లాకిమిడి మొదలైన ఎస్టేట్లలో రైతులపరిస్థితి దయనీయంగా మారింది. జమీందార్లు అడవి పుల్లరిని పెంచి వెట్టిచాకిని చేయించుకొనేవారు. రైతులు శిస్తులు చెల్లించినా రసీదు లిచ్చేవారుకాదు. మద్రాసు రాష్ట్రంలో స్వదేశీ ఉద్యమానికి, వందేమాతరం నినాదానికి కదిలిన బ్రిటీష్ ప్రభుత్వం 1908 లో రైతులను తమవైపు తిప్పుకోడానికి "ఎస్టేటు ల్యాండిచార్టు" పాస్ చేసింది. ఆయాక్టు అర్థంకాకపోవడంతో తెలుగు రైతులకు పెద్దగా ఉపయోగపడలేదు.

మొదటి ప్రపంచ యుద్ధం తరవాత మద్రాసు రాష్ట్రమంతా బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమాలు బయలుదేరాయి. కుల సంస్థలు ఏర్పడ్డాయి. బ్రాహ్మణేతరులకు రిజర్వేషన్‌లు కావాలని కోరారు. ఈ ప్రతిపాదనను జమీందార్లు బలపరచడంతో ప్రభుత్వం వారిని ప్రోత్సహించింది. దీనితో జమీందారీ వ్యతిరేక పోరాటాలుతగ్గాయి. ఇదే అదునుగా జమీందార్లు వేలాది ఎకరాలు సొంతం చేసుకొన్నారు. 1919లో గాంధీజీ ఆంధ్రలో ప్రయాణించాడు. రైతుల్లో రాజకీయచైతన్యం రగిలింది. దేశభక్తి పెరిగింది. రైతులందరు సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు.

13.3.1 సర్కారు జిల్లాలు

మనం పైన చెప్పుకొన్నట్లు స్వాతంత్ర్యానికి ముందునుంచి ఆంధ్రప్రదేశ్‌లో రైతు పోరాటాలు జరుగుతూనే వున్నాయి. ఆంధ్ర దేశంలో 40% భూ భాగానికి పైగా జమీందార్లు, జాగీర్దార్లు,

BRAOU

దేశముఖ్‌ల కింద వుండేది. వీరు రైతులపై అధిక శిస్తులు విధించి, వెట్టిచాకిరీ చేయించుకొని, రైతులను, కూలీలను ఆర్థికంగా, సాంఘికంగా అణచివేశారు. దీనికి ప్రతిచర్యగా పలు ప్రాంతాలలో రైతులు తిరుగుబాటు చేశారు. అయితే రైతు సంఘాలు ఏర్పడడంతో అంతకు పూర్వం కన్న నిర్మాణాత్మకమైన పద్ధతిలో రైతుపోరాటాలు జరిగాయని చెప్పవచ్చు.

జమీందారుకు వివిధ తాలూకాలలోని 60 గ్రామాల వరకు శిస్తు వసూళ్ళ అధికారం ఇవ్వడం జరిగింది. 1864లో తుఫాను సంభవించడంతో చాలా కుటుంబాలు చనిపోవడంతో వారి ఆస్తులను జమీందార్లు అక్రమంగా కబళించడం జరిగింది. 1882 కృష్ణా వరదల్లో నష్టపోయి శిస్తులు కట్టలేని రైతుల భూములను జమీందార్లు స్వాధీనం చేసుకొన్నారు. అలాగే బందరు ఉప్పెన, కృష్ణావరదలు కూడా జమీందార్ల ఆస్తులను పెంచాయి. రైతులు శిస్తులు కట్టనప్పుడు వారికి బండ కొయ్య వేసి చిత్రహింసలు పెట్టేవారు. ఈ బాధలు తట్టుకోలేక భూములను వదులుకొన్న రైతులు ఎంతో మంది ఉన్నారు. చెన్నా పురం రైతుల భూమిని కాజేయాలని జమీందారు ప్రయత్నిస్తే వారు ప్రతిఘటిం చారు. జమీందారు లంచగొండి ఉద్యోగులను లోబర్చుకొని వారిపై దావానడిపిస్తే చివరకు రైతులే గెలిచారు. ఇదేకాక ప్రతిఘటించిన రైతులపై జమీందార్లు దొంగకేసులు నడపడం సర్వసాధారణమైంది. విజయవంతమైన రైతుల ప్రతిఘటనలో చెప్పుకో దగ్గది ఘంటసాల రైతుల పోరాటం ఒకటి. ఇది గొట్టిపాటి వీరరాఘవయ్యగారి అధ్యక్షతన జరిగింది.

1920 సంవత్సరంలో కృష్ణా మండల మహాసభలలో మేధావులైనపట్టాభి సీతారామయ్య, చెరుకువాడ నరసింహం వంటి వారు పాల్గొని మొదటి సారిగా జమీందారీలను రద్దు చేయాలని తీర్మానించారు. 1931 లో దివి దివితాలుకా రీసెటిల్ మెంట్ మహాసభ మోపిదేవిలో జరిగినపుడు ప్రభుత్వం అన్యాయంగా విధించిన శిస్తులను కట్టవద్దన్న తీర్మానం రూపొందింది. రీసెటిల్ మెంట్ ఆందోళనతో ఈ జిల్లా నుంచి పాల్గొన్న వారిలో ముఖ్యులు గొట్టిపాటి బ్రహ్మయ్య. 1935లో దివి తాలూకా పోతర్లంకలో రైతు మహాసభ శ్రీ బద్దెపూడి వెంకట నారాయణ గారి అధ్యక్షతన జరిగింది. ఈ సభను భగ్నం చేయవచ్చిన జమీందారుగారి ప్రయత్నం ఫలించలేదు. 1930లో రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన వచ్చింది. జమీందారు 5 వేల ఎకరాల అడవి భూమిని అమ్మకానికి పెట్టినపుడు ఇతర రైతు సంఘం నాయకులతోపాటు కాంగ్రెస్ వాదులు కూడా వ్యతిరేకించి, గొప్ప ప్రచారం చేశారు. కాని ప్రయోజనం లేక పోయింది. 1937 లోనే ఈ జిల్లాలోని రైతు సంఘనాయకత్వం చరిత్రాత్మకమైన రైతు యాత్రా దళంలో పాల్గొన్నారు. 1938లో అనాటి మద్రాసు ప్రభుత్వం రెవిన్యూ మంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతన జమీందారీ ఎంక్వయిరీ కమిటీ ఏర్పరిచింది. అసెంబ్లీలో 26-1-1903న చేసిన ఉపన్యాసం విన్న రైతులు చల్లపల్లి జమీందారు సాముదాయక భూములు, అడవులు అమ్మడం అన్యాయమని వాటిని చెల్లకుండా చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వానికి జమీందారీ ఎంక్వయిరీ కమిటీకి మెమొరాండాలు పంపారు. దీనితో జమీందారు వణికి పోయారు. కాని ఇంతలో రెండో ప్రపంచ యుద్ధం మొదలుకావటం, మంత్రులు రాజీనామా చేయటము జరగడంతో రైతుల పరిస్థితి యథాతథంగా ఉండిపోయింది.

BRAOU

1942 లో ప్రభుత్వం కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగించింది. రైతు నాయకులపై అరెస్టు వారెంట్‌లు తొలగించింది. ఆనాటి ప్రపంచ పరిస్థితులనుబట్టి కమ్యూనిస్టులు, ఫాసిస్టు వ్యతిరేక యుద్ధానికి అనుకూలంగా తీసుకొన్న నిర్ణయాలవల్ల దానిని కాంగ్రెస్ నాయకులు ఆవిధంగా అర్థం చేసుకోనందున సామ్రాజ్య వాద వ్యతిరేక శక్తులలో పెద్ద చీలిక ఏర్పడింది. దీని ప్రభావం రైతు సంఘాలపై పడింది. మితవాత కాంగ్రెస్ వాదులందరూ రైతు సంఘాలను నుండి వైదొలిగారు. జమీందారీ వర్గం ఇదే అదునుగా విడిపోయిన కాంగ్రెస్ వాదులను బలపరచి రైతు సంఘాలను దెబ్బకొట్టడానికి పూనుకొన్నారు. రైతు సంఘాల కార్యక్రమాలు సామాన్య రైతులను, ఇతరులను ఆకర్షించాయి. మధ్య తరగతి రైతాంగం మద్దతు రైతు సంఘానికి శక్తి నిచ్చింది.

1942 లో కృష్ణా జిల్లాలోని మంగళాపురం బంజరు భూములను రైతుకూలీల పరం చేయడానికి చండ్ర రాజేశ్వరరావు పూనుకొన్నారు. ఈ రైతు సంఘాలు ఒకవైపు జమీందారీ వ్యతిరేక ఉద్యమాలు నడుపుతూనే మరొక వైపు లంచగొండి తనానికి, బ్లాక్ మార్కెట్ వర్తకులకు వ్యతిరేకంగా పోరాటాన్ని సాగించారు. 1945 లో జమీందార్లు పోరం బోకు భూములను అమ్మకుండ రైతులు ఎదురు తిరిగారు.

కృష్ణా జిల్లాలోని లంక భూములను జమీందారు అమ్మబోయినప్పుడు రైతులు ప్రతిఘటించారు. అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మోమోరాండం సమర్పించారు. అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం రైతులకు మద్దతు నిచ్చారు. జమీందారులు పోలీసుల అండతోను, మితవాద కాంగ్రెస్ నాయకుల మద్దతుతోను భూములను ఆక్రమించుకోవచ్చుననుకొన్నారు. కాని పూర్వీకులనుండి వారు కాజేసిన భూములను రైతులు ఆక్రమించుకొని సాగుచేసుకొంటూ జమీందార్లను ఖంగుతినిపించారు.

ఈ రైతు ఉద్యమాన్ని కమ్యూనిస్టు ఉద్యమంగా చిత్రించి అణచివేయాలని జమీందార్లు మద్రాసు ప్రభుత్వ రెవిన్యూ మంత్రి కళా వెంకట్రావుని వత్తిడి చేయగా ఆయన అందుకు అంగీకరించలేదు. అంతేగాక రాష్ట్ర రైతుసంఘం కోరిక ప్రకారం జమీందారీ భూములను అన్యాక్రాంతం చేయటాన్ని నిషేధిస్తూ ఆర్డినెన్స్ తెచ్చారు. త్వరలోనే జమిందారీ రద్దు ఆర్డినెన్స్ తెస్తామని దానికి ఈ ఆర్డినెన్స్ ప్రాతిపదిక అని కళావెంకట్రావు హామి ఇవ్వడంతో ఆయన ఆదేశం ప్రకారం రైతు సంఘ నాయకులు ఉద్యమాన్ని ఆపివేశారు.

ఆ తరువాతి కాలంలో జమీందారుల మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని రైతు సంఘాలు వివిధ రూపాల్లో పోరాటాలు నడిపాయి. 1970-75, 1978 లో వ్యవసాయకార్మిక సంఘాల నాయకత్వాన వేలమంది రైతు కూలీలు జమీందారు మిగులు భూములను ఆక్రమించి జైళ్ళకు వెళ్ళడం జరిగింది. 1979 నుంచి చల్లపల్లి మిగులు భూముల పంపిణీ కోసం కమ్యూనిస్టు పార్టీ పోరాటం సాగించింది. 1985 నాటికి ఆ భూములను పేద ప్రజలకు పంచడంతో పోరాటం విరమించడం జరిగింది. ఈ పోరాటంలో దాసరి నాగభూషణరావు ముఖ్య నాయకులు. ఈ విధంగా చల్లపల్లి జమీందారు వ్యతిరేక పోరాటం విజయవంతమైంది.

కృష్ణా జిల్లాలోని ముక్త్యాల ఎస్టేట్ జమీందారులు నిరంకుశ పాలన సాగించారు. గ్రామ ప్రజలను అన్ని విధాల హింసించి దోపిడీ చేసే ఈ జమీందార్లు దిక్కులేని ప్రజల ఆస్తిని సునాయాసంగా కాజేసేవారు. ఈ ఎస్టేట్‌లో వెట్టిచాకిరీ కూడా అధికంగా ఉండేది. గ్రామంలో స్త్రీలకు కన్యరికపు

ఆచారాన్ని రుద్ది హింసించేవారి జమీందార్లు. 1878 లో ఇక్కడ తిరుగుబాటు మొదలైంది. గుణ్ణ కృష్ణారెడ్డి నాయకత్వాన రైతులు ఐక్యమై జమీందారకు వ్యతిరేకంగా పోరాటం జరిపారు. అక్రమం దస్తావేజులను సృష్టించి భూములను కాజేసే సందర్భాలలో ఎన్నో సార్లు రైతులు ప్రతిఘటించారు. దేవాలయ భూములను స్వాధీనం చేసుకున్న ముక్త్యాల జమీందారు చేసే అక్రమాలను రైతు సంఘాలు అడుగడుగునా ఎదిరించాయి.

కృష్ణా జిల్లాలో తిరువూరు తాలూకా 1938 లో క్రీ. శే. పొన్నలూరు రాధాకృష్ణ మూర్తి "తిరువూరు తాలూకాలో జమీందారీ దురంతాలు" అనే 22 పేజీల కరపత్రం ప్రచురించి అక్కడి ప్రజల బాధలను వెలుగులోకి తీసుకువచ్చారు.

భూమి సమస్యలపై తాలూకాలో ప్రజాపోరాటాలకు కృష్ణాజిల్లా రైతు సంఘం, కమ్యూనిస్టుపార్టీలు నాయకత్వం వహించాయి. 1923 లో పశ్చిమ గోదావరి జిల్లా రైతుసంఘం కాంగ్రెస్ నాయకుడు క్రీ.శే. దండునారాయణరాజుచే స్థాపించ బడింది. ఈ జిల్లాలో ముఖ్యంగా 1930 లో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం వల్ల రైతులు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేసింది ఈ సంఘం. 1931 లో రిసెటిల్ మెంట్‌కు వ్యతిరేకంగా ఉద్యమం సాగించారు. 1935 లో కొమ్మారెడ్డి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో అనేక గ్రామాలలో రైతు సంఘాలు ఏర్పడినాయి. ఈ జిల్లాలలో రైతు ఉద్యమం కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకుల కృషితో ఏర్పడి అనేక జమీందారీ వ్యతిరేక పోరాటాలను నడిపింది. 1939 లో కాళీపట్నం జమీందారు దుశ్చర్యలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం జరిపారు. 1943-44 మధ్య కాలంలో కలవలపల్లి పోరాటం, పెండ్యాల రైతుల పోరాటం జమీందార్లకు వ్యతిరేకంగా జరిగాయి. రైతులు భూములు పొంద గలిగారు. 1947 లో గోపాలపురం జమీందారీ వ్యతిరేక పోరాటంలో రైతులకు, పోలీసులకు ఘర్షణ జరిగి చాలా మంది రైతులు రహస్యంగా ఉండవలసి వచ్చింది. బుచ్చుం పేట పోలీసు కాల్పుల మీద విచారణ జరపాలని కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఆందోళన చేశాయి. ఆ తర్వాత కాలంలో పోతునూరు రైతుల పోరాటం గురజ జమీందారుకు వ్యతిరేకంగా పోరాటం, జీడిగుంటలంక పోరాటం మొదలైనవి రైతు సంఘ నిర్వీరామ కృషికి తార్కాణాలు. ఇవేగాక అనేక గిరిజన పోరాటాలకు కూడ రైతు సంఘ నాయకులు అధ్యక్షత వహించారు. 1958 లో బూటకపు భూ సంస్కరణల విషయంలో తిరిగి 1960లో భూ సంస్కరణల విషయంలో జిల్లా అంతటా ఉద్యమాలు జరిగినాయి.

నాటి గుంటూరు జిల్లాలో ఒంగోలు తాలూకాలో మాత్రమే జమీందారీ ప్రాంతం ఉంది. మిగతా ప్రాంతం అంతా రైత్వారీ పద్ధతి కింద ఉండేది. ఈ రైత్వారీ పద్ధతి వల్ల రైతులకు ప్రభుత్వంతో నూటికి భూమి సంబంధాలు ఉండేవి. దానితో రైతు పోరాటాన్ని బ్రిటీష్ పాలకులపైనే జరిగాయి. ఈ కారణం వల్ల రైతులు స్వాతంత్ర్యోద్యమంలో పాలు పంచుకోవడం జరిగింది. మరోమాటలో చెప్పాలంటే రైతు పోరాటాలు స్వాతంత్ర్యోద్యమంతో కలిసిపోయాయి. ముఖ్యంగా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమానికి పిలుపు ఇచ్చినప్పుడు- ఆంధ్రనాయకులు పన్నుల నిరాకరణను కూడ ఒక అంశంగా తీసుకోవాలని పట్టుబట్టారు. పర్వతనేని వీరయ్యచౌదరి, కన్నెగంటి హనుమంతు మొదలైన నాయకుల ఆధ్వర్యాన పల్నాడు తాలూకాలో పెదనందిపాడు పన్నుల నిరాకరణకు నాంది పలికింది. పెదనంది పాడులో రైతాంగం ప్రతిఘటనవారు ప్రభుత్వాధికారులకు ఆహారం అందించకుండా ఉండిపోయారు. బాపట్లలో వి. సుబ్బారావుగారు స్థానిక రైతు సమస్యలపై సభలు నిర్వహించారు.

BRAOU

ఆంధ్ర సాహిత్యంలో కూడ గ్రామీణ సమస్యలు బీదరైతుల సమస్యలు చోటు చేసుకొన్నాయి. ఉన్నవ లక్ష్మీనారాయణగారు రచించిన 'మాలపల్లి' దానికి ప్రబల ఉదాహరణ. 1924 నుండి శ్రీవావిలాల గోపాల కృష్ణయ్య మొదలగు నాయకులు రైతుల సమస్యలను గురించి ఆందోళనలు సాగిస్తూనే ఉన్నారు. ఈ పరిస్థితులలో సహకార ఉద్యమం కొంత ముందంజ వేసింది.

1935లో గుంటూరులో రీసెటిల్ మెంట్‌కు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైంది. ఎన్. జి. రంగా 300 మందితో రైతు రక్షణ యాత్రచేపట్టారు. వావిలాల గోపాలకృష్ణయ్య, వాసిరెడ్డి బుచ్చినాయుడు మొదలైన వారి నాయకత్వంలో 5000 మంది రైతాంగంతో రైతుయాత్ర సత్తెనపల్లిలో జరిగింది.

1930లో సోషలిస్టు భావాలుగల కొందరు కాంగ్రెస్ నాయకులు రైతు సంఘం ఉండటం మంచిదనే భావంతో ఉన్నారు. ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘం ఏర్పడినప్పుడు రంగా ప్రముఖ పాత్ర వహించారు. గుంటూరు జిల్లాలో రైతు రక్షణ సంఘం అని, కూలీ రక్షణ సంఘం అని ఏర్పడ్డాయి. ఈ సంఘాల వల్ల యువత బాగా ప్రభావితమైంది. తరువాత కేంద్ర, రాష్ట్రాల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా జమీందారీ రద్దు, రీసెటిల్‌మెంట్ రద్దు సమస్యలు అత్యంత ప్రాధాన్యం వహించాయి. ఈ ప్రచారంతో రైతు ఉద్యమం బలపడింది. జిల్లాల వారీగా సంఘాలు ఏర్పడ్డాయి. శ్రీ రంగా రాయలసీమ జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి రైతు ఉద్యమానికి ప్రచారం కలిగించారు. సత్తెనపల్లి తాలూకా రైతు ఉద్యమానికి ప్రచారం కలిగించారు. సత్తెనపల్లి తాలూకాలోని అడవి ప్రాంతంలో తిరిగి అక్కడి రైతుల సమస్యలను తెలుసుకొని శ్రీమాదాల వీరభద్రరావుగారు "సత్తెనపల్లి తాలూకా ఫారెస్టు రైతుల కష్టాలు" అనే పుస్తకం ప్రచురించారు. రైతు రక్షణదళం గ్రామ గ్రామాల్లో తిరుగుతూ ఒక క్రమ పద్ధతిలో ప్రచారం సాగించింది.

1922 లో బొబ్బిలి ఎస్టేటుకు వ్యతిరేకంగా రైతులు తిరగబడి జమీందారు పెంచిన పన్నులను ఎగ్గొట్టారు. 1929 లో రైతు మహాసభ విశాఖ పట్టణంలో మొదటి సారి జరిగింది. పర్లాకిమిడి ఎస్టేటు వారికి వ్యతిరేకంగా ఉద్యమం జరిపారు. గరిమెళ్ళ కృష్ణమూర్తి సంపాదకత్వంలో ప్రజావాణి వారపత్రిక వెలువడి ఉద్యమానికి ఎంతగానో తోడ్పడింది. ఈ జిల్లాలో రైతు ఉద్యమ వ్యాప్తికి ఆచార్య రంగా ఎంతో కృషి చేశారు. 1937-38లలో ఈ జిల్లాలోని "మాడుగల" లో గిరిజనోద్యమం జరిగింది. 1940 లో మందసా ఎస్టేటులో రైతుల పోరాటం జరిపారు. అక్కడ జరిగిన పోలీసు కాల్పులు రాష్ట్రమంతటా ప్రభావం చూపాయి. 1942 లో రైతునాయకులపై నిర్బంధ నిషేధాజ్ఞలవల్ల ఉద్యమం స్తంభించింది. 1946 లో శృంగ వరపు కోట తాలూకా ఆలమంద గ్రామంలో భూస్వాములు కాల్పులు జరిపి ముగ్గురు రైతులను చంపేశారు. కొన్ని వేలమంది రైతులు, ప్రజలు గుమిగూడి ఆందోళన జరిపి ఆభూస్వాములను అరెస్టు చేయించారు. శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి తాలూకాలో వందలాది గ్రామాలు సర్వే సెటిల్ మెంట్‌లేక రైతులు నానా బాధలకు గురయ్యేవారు. ఈ "అమానీ" గ్రామాల్లో జమీందార్ల అరాచకం ఎక్కువగా ఉండేది. ఈ పరిస్థితికి వ్యతిరేకంగా శ్రీకాకుళం జిల్లా రైతు సంఘం ఆందోళన చేసింది. 1959 లో ప్రభుత్వం శిస్తు తగ్గింపు ఉత్తర్వులను జారీచేయడంతో అక్కడి రైతుల సమస్యలు కొంతవరకు ఉపశమించాయి.

నెల్లూరులో సగానికి పైగా జమీందారీ పాలన ఉండేది. నెల్లూరులో కనిగిరిలో రైతుదండు ప్రారంభమై ప్రతి గ్రామంలో పర్యటించి జమీందార్ల వెట్టిచాకిరీ, నజరానాలకు వ్యతిరేకంగా ఉద్యమం

BRAOU

లేవదీసింది. కనిగిరి తాలుకాలో రైతు మహాసభలు జరిపి శిస్తులు తగ్గించ బడినాయి. వెట్టి విధానం రద్దు చేయబడింది. నెల్లూరు జిల్లా రైతు సంఘం 1929 లో స్థాపించబడింది. 1931 లో వెంకటగిరిలో జరిగిన రైతు సంఘ మహాసభను భగ్నం చేయడానికి అక్కడి జమీందారు రైతులను కొట్టించి కాల్పులు జరిపాడు. 1931 లో రాష్ట్రరైతు సంఘం రంగా అధ్యక్షతన విచారణ సంఘాన్ని ఏర్పరచింది. అదే సంవత్సరంలో వెంకటగిరి అడవి సత్యాగ్రహం నిర్వహించారు. ఈ సత్యాగ్రహం వల్ల రైతులు సౌకర్యాలను, హక్కులను పొందగలిగారు.

13.4.2 రాయల సీమలో

చిత్తూరు జిల్లా రైతులు ఈనాందారీ సమస్యలో నలిగిపోయారు. ఆరోజుల్లో కాంగ్రెస్‌లో ఈనాందార్ల పలుకుబడి ఎక్కువగా ఉండేది. ఆచార్య రంగా జమీందారీ, ఈనాందారీ పోరాటాన్ని ప్రారంభించేసరికి, రైతులు ధైర్యంగా జమిందార్లను ఎదుర్కొన్నారు. దేవళంపేట జమిందారు రైతుల దాడికి తట్టుకోలేక పారిపోయాడు. జమిందారీలు రద్దయిన తరువాత కూడ ఈనాం సమస్యతో రైతులు బాధపడసాగారు. రైతులు ఉద్యమాన్ని ఉధృతం చేసి ఈనాందారీ రద్దయే దాకా ఆపలేదు.

13.4.3 తెలంగాణాలో

1952 నుండి రైతు సంఘ కార్యకలాపాలు సిద్ధిపేట కేంద్రంగా జరిగేది. కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఉండటం వల్ల P.D.F. లో ఒక భాగంగా రైతు సంఘం పనిచేసింది. మెదక్ జిల్లాలో అన్ని తాలూకాల్లో రైతుసంఘం పనిచేయడం మొదలయింది. కౌలుదార్ల సమస్యలు పై రైతు పోరాటం సాగింది. ఈ జిల్లాలో ముఖ్యంగా దొంతి గ్రామంలో దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా పోరాటాలు జరిగాయి.

1955 లో నల్గొండ జిల్లా దేవరకొండ తాలూకాలో తక్కావి బకాయిల మాఫీ కొరకు రైతాంగం పోరాటం జరిపారు. 1953 లో సాగులేకుండా పడివున్న అడవీ భూములను (వేలాది ఎకరాలలో) రైతు సంఘం ఆధ్వర్యాన రైతులు ఆంక్రమించారు. ఈ బంజరు భూముల ఆక్రమణ ఉద్యమం సభలు, సమావేశాలతో తీవ్రంగా సాగింది. ప్రభుత్వం 90 శాతం భూములను సాగుదార్లకు పట్టాగా ఇచ్చింది. 1970 లో పోలెపల్లె గ్రామంలో రైతులు పెద్ద ఎత్తున భూ ఆక్రమణ పోరాటం జరిపారు. ఈ పోరాటంవల్ల 20వేల ఎకరాల భూమి ప్రజల సొంతమైంది. ఈ విధంగా నల్గొండ జిల్లాలో రైతు సంఘం కమ్యూనిస్టు పార్టీ సహకారంతో రైతు ఉద్యమాలను విజయవంతంగా జరిపింది.

హైదరాబాదు నిజాం సంస్థానంలో ఆర్థిక వ్యవస్థను కమ్యూనిస్టులు "ఫ్యూడల్ దోపిడి" గా నిర్వచిస్తారు. జాగీర్దారీ విధానంలో ఒకటిన్నర కోటి ఎకరాల భూమి ఉండేది. వెట్టి విధానం సమాజమంతటా ఉండేది. పట్వారి, దేశ్‌ముఖ్‌ల యిండ్లలో హరిజనులు తదితరులు వెట్టిచాకిరి చేసేవారు. భూస్వాముల యిండ్లలో పెళ్లిళ్లయినప్పుడు ఈ బానిసల ఇళ్లలోని ఆడపిల్లలను కూడ కానుకలుగా పంపేవారు. ఈ బానిస యువతులను భూస్వాములు ఉంపుడు కత్తెలుగా ఉపయోగించుకునేవారు. ఈ వెట్టి విధానం రద్దుకోసం ఉద్యమం విస్తృతంగా వ్యాపించింది. 1928 లో మాడపాటి హనుమంతరావు ఆధ్వర్యాన ఏర్పడ్డ ఆంధ్రమహాసభ ప్రజలలో పెంపొందుతున్న ప్రజాతంత్ర భావాలకు వేదికగా రూపొందింది. కమ్యూనిస్టుల నాయకత్వాన ఆంధ్రమహాసభలోని వామపక్షీయులు

BRAOU

ప్రజా సమస్యలను చేపట్టి, వెట్టి విధానం రద్దు కావాలని దున్నే వారికే భూమి దక్కాలని, జాగిర్దారీ విధానాన్ని రద్దు చేయాలని, పన్నులను తగ్గించాలని సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలనీ కోరుతూ ప్రజలను సమీకరించారు. 1945 లోనే కమ్యూనిస్టుపార్టీ భూసంస్కరణలను అమలు జరపాలని పిలుపు నిచ్చింది. 1944 లో రెండో ప్రపంచ యుద్ధంలో ఫాసిస్టులు ఓటమి పాలయ్యారు. రాజులకు, సామ్రాజ్య వాదులకూ వ్యతిరేకంగా ప్రజా స్వామిక భావాలు ప్రపంచ ప్రజల్లో ప్రబలుతున్న ఆరోజుల్లో తెలంగాణా ప్రజలు కూడ ఆ ప్రభావానికి లోనయ్యారు.

నల్లగొండ జిల్లాలోని జనగామ తాలూకాలో ఫ్యూడలిజానికి వ్యతిరేకంగా, జమిందార్లకు వ్యతిరేకంగా అక్రమ పన్నుల వసూళ్లకు వ్యతిరేకంగా ప్రజల సమీకరణ ఆరంభమైంది. దాదాపు వెయ్యి మంది రైతులను కేసులలో యిరికించారు. జమిందార్లు, భూస్వాములు గూండాల ద్వారా కార్యకర్తలను, ప్రజలను కొట్టి, హింసించి ఉద్యమాన్ని అణచడానికి ప్రయత్నించారు. ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీలు సాయుధ పోరాటాన్ని సాగించాలని నిర్ణయించుకున్నాయి. వాలంటీరు దళాలను స్థాపించు కున్నాయి. జమిందార్ల తుపాకీలను వందలాది ప్రజలు ఎదిరించారు. ప్రజా ఉద్యమపు విజృంభణ ముందు జమిందార్లు ఏమీ చేయలేక పోయారు. ప్రభుత్వం పోలీసు, సైన్యం రంగంలోకి వచ్చారు. చాలామంది వీరి తుపాకీ కాల్పులకు గురయ్యారు. ఈ పోరాటం 1946 డిసెంబరు వరకు సాగింది.

1947, ఆగస్టు 15న భారత స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మౌంట్‌బాటన్ అవార్డును అనరాగా తీసుకొని నిజాం స్వాతంత్ర్యాన్ని ప్రకటించడానికి ప్రయత్నించాడు. ప్రజలు, ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుపార్టీ, స్టేట్ కాంగ్రెస్ నిజాం ఆలోచనను వ్యతిరేకించారు. స్టేట్ కాంగ్రెస్ సత్యాగ్రహం ప్రకటించగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీలు పోరాటానికి పిలుపునిచ్చాయి. గ్రామగ్రామాల్లో బహిరంగ సభలు నిర్వహించి నైజాం పతాకాన్ని పీకి వేశాయి. దీనికి ప్రతి చర్యగా నిజాం వేల కొలది ముస్లిం వాలంటీర్లను సమీకరించి పంపాడు. ఈ రజాకార్లు ప్రజలపై దౌర్జన్యాలను ఆరంభించారు. కమ్యూనిస్టుపార్టీ గెరిల్లా దళాలను నిర్మించింది. ప్రజల సహకారంతో సాయుధ పోరాటాన్ని సాగించి రజాకార్లను అణచడం ఆరంభించింది. కాంగ్రెస్ కూడ సాయుధ దళాలను సరిహద్దులలో నియమించింది.

జాగీర్దార్లు, దేశ్‌ముఖ్‌ల పీడక పాలనను రూపుమాపడానికి ప్రజలకు ఇదొక అవకాశమయింది. సాయుధ ప్రతిఘటనతో గెరిల్లా దళాలు రజాకార్ల క్యాంపులను తుడిచిపెట్టాయి. గ్రామ పరిపాలన సామాన్య ప్రజల కనుగుణంగా సాగేది. గ్రామస్థాయిలో నైజాం పరిపాలన పూర్తిగా స్తంభించి పోయింది. ప్రభుత్వోద్యోగులు భూస్వాములు అందరు గ్రామాలను వదిలిపెట్టి పట్టణాలకు పారిపోయారు. వెట్టిచాకిరి రద్దు, పన్నుల రద్దు, భూస్వాముల ధాన్యాన్ని పంచడంతో ప్రారంభమైన ఉద్యమంలో రైతులు వేలకు వేల ఎకరాల్ని ఆక్రమించుకున్నారు. వ్యవసాయ కార్మికులకు పేద రైతులకు ప్రభుత్వ భూములు పంచడం జరిగింది. అధిక వడ్డీరేట్లు, రుణాలు రద్దు చేయబడ్డాయి. కరీంనగర్, అదిలాబాదు, మెదక్, ఖమ్మం, నల్గొండ, వరంగల్ మొదలైన ప్రాంతాలలో నిజాం ప్రభుత్వం మాయమైంది. వేలకు వేల ఎకరాల బంజరు, పోరంబోకు భూములను ప్రజలు పంచుకొని దున్నుకోనారంభించారు. వ్యవసాయ కూలీలు కూలీరేట్లను పెంచారు. స్త్రీల విషయంలో సాంఘిక సంస్కరణలను కూడ అమలు జరిపారు.

BRAOU

1948 సెప్టెంబర్‌లో భారత సైన్యాలు సంస్థానంలో ప్రవేశించడంతో రజాకార్లు పూర్తిగా పలాయనం చిత్తగించారు. నిజాం లొంగిపోయాడు. నిజాం పాలనకు పునాదియైన ఫ్యూడల్ సాంఘిక, ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినింది. నష్టపరిహారం చెల్లించి జాగీర్దారీ వ్యవస్థను రద్దు చేశారు. జాగీర్లలోని రైతులందరు తాము సాగుచేసుకుంటున్న భూములకు యజమానులయ్యారు. భూమి శిస్తు తగ్గించ బడింది. 1950లో ప్రభుత్వ ఆర్డినెన్స్ ప్రకారం దేశ్‌ముఖ్‌ల భూములను సాగుచేసుకుంటున్న రైతులకు స్వాధీనపు హక్కులు యివ్వబడ్డాయి.

తెలంగాణాలో కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన జరుగుతున్న ప్రజా ఉద్యమాన్ని అణచివేసేందుకు భారత ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంది. గెరిల్లా పోరాటం జరుగుతున్న ప్రాంతాలలో సైనిక శిబిరాలేర్పడ్డాయి. ఆధునికమైన ఆయుధాలతో గెరిల్లాలను అణచివేశారు. ఈ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణాలు కోల్పోయినారు. 1951 సంవత్సరం ఆఖరు వరకు ఈ పోరాటం సాగింది. ఫ్యూడల్ ఆర్థిక వ్యవస్థను అంతం చేయడానికి జరిగిన విప్లవ రైతాంగ పోరాటమే తెలంగాణా సాయుధ పోరాటం.

13.5 భూదానోద్యమము

1951 ఏప్రిల్ 15న వినోబాజీ శివరాంపల్లి అనే గ్రామం నుండి శాంతియాత్ర మొదలు పెట్టినారు. ఆయన నల్గొండలోని మారుమూల గ్రామమైన పోచంపల్లి చేరినప్పుడు గాంధీజీ శిష్యుడుగా ఆయనకు ఘనస్వాగతం లభించింది. అక్కడి హరిజనులను పరామర్శిస్తూ వినోబాజీ "కుటుంబానికి ఎకరం" భూమైనా కావాలన్న వారి కోరికను అక్కడి జమిందార్లకు తెల్పి అసమానమైన ఆర్థిక సమాజాన్ని గుర్తు చేస్తూ మందలించినారు. వై. రామచంద్రారెడ్డి అనే భూస్వామి వెంటనే 100 ఎకరాలను విరాళంగా ప్రకటించి అక్కడికక్కడే పట్టరాసి యిచ్చాడు. భూదానోద్యమానికి ఇదే నాంది పలికింది. తన కార్యక్రమాన్ని వినోబాజీ "భూదాన యజ్ఞంగా పేర్కొన్నారు. అలా ఆయన అహింసాయుత ఆర్థిక విప్లవాన్ని మొదలుపెట్టి 200 గ్రామాలలో పాదయాత్రచేసి 12,201 ఎకరాల భూమిని దానంగా తీసుకొని కోదండరామిరెడ్డి నాయకత్వాన ఒక కమిటి ఏర్పరచి, భూమిలేని పేదలకు పంచారు. ఆయన అభిప్రాయంలో నీరు, భూమి అందరికి చెందిన ఆస్తి కాబట్టి భూమిని అందరూ సమంగా పంచుకోవాలి.

సర్వోదయ సమాజ స్థాపనలో భూదానోద్యమం ఒక భాగం మాత్రమే. వినోబాజీ సర్వోదయ తత్వాన్ని తెలియచెప్పేందుకు శాంతి సేనగా బయలుదేరారు. వర్గరహిత ప్రాతిపదికలుగా నిర్మించాలన్నదే ఆయన లక్ష్యం. దోపిడిలేని సమాజంలో వ్యక్తి వికాసానికి సమానావకాశాలు ఉంటాయి. భూదానం, ధర్మకర్తృత్వం, రాజకీయ ఆర్థిక శక్తుల వికేంద్రీకరణ - ఇవీ సర్వోదయ సూత్రాలు.

వారి అభిప్రాయంలో దానమనేది ఆర్థిక పంపిణీకి సాధనం. దున్నేవాడిదే భూమి అన్నది ధర్మం అని వినోబాజీ భావించారు. ఆయన మాటల్లో చెప్పాలంటే "నేను భిక్షువునుకాను. మీకో కొత్త ఆలోచనా విధానాన్ని అందిస్తున్నాను. నాకు దానం ఇవ్వడం అంటే సర్వోదయ సిద్ధాంతాన్ని ఆచరించినట్టే. ఎందుకంటే తద్వారా మీరు ఆస్తిని సమానంగా పంచుకోవడానికి ఒప్పుకుంటున్నారు.

BRAOU

ఈ భూదానం న్యాయబద్ధంగా, ధర్మ బద్ధంగా ఆర్థిక సమానత్వం ఏర్పాటుకు దారి తీస్తుంది. ప్రతి వ్యక్తికి సమాజం పట్ల తన కర్తవ్యాన్ని ప్రభోదిస్తోంది. సమాజంలో ప్రేమ, శాంతి వాతావరణాన్ని నెలకొల్పుతుంది.

ప్రకృతి ప్రసాదితమైన భూమి అందరిది. సాంఘిక విలువవున్న భూమి వ్యక్తిగతమైన ఆస్తి కాజాలదు. కాబట్టి ఎక్కువ ఆస్తి కల్గి ఉండడం అధర్మం. దానం అడగడమనేది యాచించడం కాదు. దానమడగడం హక్కుదారుగా తన వాటాను కోరడమే అవుతుంది. నమ్రతతో భూస్వాములను తమ వాటాను తమకివ్వమని, శాంతియుత ఉద్యమానికి తోడ్పడమని అగడగమే దానమని వినోభాజీ అభి ప్రాయం. తన బోధనలను లెక్కచేయని షక్షంలో కమ్యూనిస్టుల రక్త విప్లవానికి గురికాగలరని వినోబాజీ భూస్వాములను హెచ్చరించారు. భూదానోద్యమం మానవ హృదయంలో ప్రేమ, అభిమానాలను నెలకొల్పింది. సమాజంలో వ్యక్తిగత ఆస్తి ఉనికిని ప్రశ్నించింది. భూదానోద్యమంలో దాతను శ్లాఘించారు. సమాజంలోని ఆలోచనా సరళిలో మార్పు తీసుకు వచ్చింది భూదానోద్యమం.

కమ్యూనిస్టు విప్లవోద్యమాలకు, కాంగ్రెస్ వారి భూ సంస్కరణలకు ప్రత్యామ్నాయంగా భూదా నోద్యమం మొదలయింది. రాజ్యశక్తికన్నా, లోకశక్తి లేదా ప్రజాశక్తి గొప్పదని వినోభా అన్నారు. గాంధిగారి సిద్ధాంతమైన వర్ణధర్మం, సత్యాగ్రహం, వికేంద్రీకరణ, వ్యక్తి స్వేచ్ఛ మొదలైన వాటిని వినోబాజీ ప్రచారం చేశారు. భూదానోద్యమానికి వ్యతిరేకంగా ఇటు కమ్యూనిస్టులు అటు ప్రొఫెసర్ రంగా నాయకత్వాన కాంగ్రెస్ వారు ప్రచారాలు చేశారు.

1951లో మొదలైన భూదాన భావన తరువాత గ్రామదానం (అనగా గ్రామాన్నే దానంగా ఇవ్వడం) గాకూడా విస్తరిల్లింది. 1971 వరకు, 1,68,058 గ్రామాలు గ్రామదానం కింద ఇవ్వబడినాయి. మాజీ జమిందార్లు, రాజులు భూస్వాములు పనికిరాని బీడు భూములను దానంచేసి భూదానోద్యమాన్ని నీరు కార్చారు. మానవుని ఉన్నత స్వభావం పై ఆధారపడిన సూత్రాలను మోసుకుని సాధించిన భూదానోద్యమం అందుకోలేని ఆదర్శంగా మిగిలిపోయింది.

13.6.0 గిరిజనుల తిరుగుబాట్లు

గిరిజనులకు అతి ముఖ్యమైనవి భూమి, అడవులు. గిరిజనుల మనుగడకు వ్యవసాయం, అడవులే ఆధారం. వీటిమీద గిరిజనులకు మక్కువ కూడ ఎక్కువే. ఆంధ్రప్రదేశ్‌లో 33 రకాల గిరిజనులు ఉన్నారు. వీరు శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, ఖమ్మం, అదిలాబాదు, మహబూబ్ నగర్, కర్నూలు జిల్లాల కొండల్లో నివసిస్తున్నారు. ఇక్కడి గిరిజనులు చాలపరకు శాంత స్వభావులు. అయినా వారి అమాయకత్వాన్ని అదునుగా తీసుకొని ఇతరులు వారిని దోపిడి చేయడంతో అనేక తిరుగుబాట్లు జరిగాయి. వాటిలో కొన్నింటిని గురించి తెలుసుకుందాం.

13.6.1 విశాఖ పట్నంలో తిరుగుబాటు

బ్రిటీష్ వారు అవలంబించిన పరోక్ష పాలనవల్ల గిరిజన ప్రాంతాలలో తిరుగుబాట్లు మొద లయ్యాయి. 1932 లో శ్రీకాకుళం జమిందారీలో పాయకరావుపేట, పాలకొండ జమిందారిలో తిరుగుబాట్లు తీవ్రరూపం దాల్చడంతో జార్జ్‌రసెల్‌ను స్పెషల్ కమీషనర్‌గా ఈ ప్రాంతాలకు

BRAOU

ప్రభుత్వం పంపింది. ఇతని రిపోర్టు ఫలితంగా 1839 లో చట్టాన్ని తీసుకొచ్చి ఆప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిపాలన కిందికి తీసుకువచ్చారు. ఈ చట్టం అమలు జరిగిన తరువాత కూడా 1848 వరకు గోల్కొండ కొండల్లో జైపూర్ జమీందారీ 1849 నుండి గనుపురం నవరలలో 1874 వరకు పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. మద్రాసు ప్రభుత్వం, ఏజెన్సీ భూమి బదిలీయాక్ట్ 1917లో క్రమక్రమంగా గిరిజనుల వ్యవసాయ భూములు గిరిజనే తరులకు పోవడమే గిరిజన తిరుగుబాట్లకు కారణమని వేర్కొంది.

1937-38 సంవత్సరంలో రైతు సంఘానాయకుడు మండేశ్వర శర్మ నాయకత్వంలో దక్షిణ విశాఖలో గిరిజనోద్యమం ప్రారంభమైంది. 1938 సంవత్సరం నవంబరు 15,16 తేదీలలో కొండజాతుల ప్రథమ మహాసభ మాడుగులలో జరిగింది. ఈ మహాసభ చర్చించిన ముఖ్యాంశాలు:

(1) ఖద్దరు వడకడం

(2) ముఠాదారుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడటం

(3) వెట్టిచాకిరీని నిరసించడం

(4) గొత్తిరద్దు (గొత్తి) అంటే రుణదాతకు గిరిజనుడు బాకీ చెల్లించలేక వంశపారంపర్యంగా ఊడిగం చేసే విధానం.)

ఈ ఆందోళనను గుర్తిస్తూ 1940 లో ప్రభుత్వం గొత్తిరద్దును రెగ్యులేషన్ ద్వారా ప్రకటించింది.

రెండో ప్రపంచ యుద్ధం నెపంతో గిరిజన నాయకులను ప్రభుత్వం నిర్బంధించింది. దానితో ముఠా దారులు తిరిగి విజృంభించి గొత్తిచాకిరీ, వెట్టిచాకిరీ మళ్ళీ ప్రవేశపెట్టారు.

మందసా ఎస్టేట్‌లోని కొండ ప్రాంతాల్లోని నవరలు చాలా బాధలు పడేవారు. వారిని పోడు వ్యవసాయం చేసుకోనీకుండ అనేక ఆటంకాలు కల్పించేవారు. లంచాల బాధలు విపరీతంగా ఉండేవి. వెట్టి అనేక రకాలుగా సాగేది. 1946 లో ఈ మందసా ఎస్టేట్‌లో ఉద్యమం సాగింది.

13.6.2 గోదావరి జిల్లాలోని 'రంప' తిరుగుబాటు

19వ శతాబ్దం మొదట్లో బ్రిటీష్ ప్రభుత్వం మనసబుదారు రామభూపతికి కొన్ని గ్రామాలు మొఖాసాలుగా ఇచ్చింది. అతని తరవాతి తరంవారు గిరిజనులను ఆబ్కారీ నిబంధనలతో దోపిడీ చేయడం మొదలుపెట్టారు. దీనితో గిరిజనులకు ప్రాణ ప్రదమైన కల్లు కరువై పోయింది. గిరిజనులు తమ్మన్నకోయదొర నాయకత్వంలో 1879 లో తిరుగుబాటు చేశారు. పోలీసు కానిస్టేబుళ్ళను చంపి, పోలీసుస్టేషన్లను ధ్వంసం చేశారు. ఈ ఆందోళన వల్ల బ్రిటీష్ ప్రభుత్వం రంప మనసబుదారీ రద్దు చేసింది.

13.6.3 అల్లూరి సీతారామ రాజు పోరాటం

1922 లో క్షత్రియ యువకుడు అల్లూరి సీతారామరాజు పశ్చిమ గోదావరిజిల్లాలోని అడవుల్లోకి తపస్సుకువెళ్ళి అక్కడి గిరిజన పల్లెల్లో గిరిజన సమస్యలను చూసి తన తపోజీవితం వదలి వాళ్ళలో

BRAOU

కలిసి పోయాడు. బ్రిటీష్ వారు గిరిజనులను రోడ్ల నిర్మాణాలకు ఉచితంగా వాడుకొనేవారు. కోయ లతో, కొండరెడ్లతో నిర్బంధంగా పనులు చేయించేవారు. గిరిజనులు దానికి వ్యతిరేకంగా పోరాటాలు సాగించారు. భారత జాతీయోద్యమం అల్లూరి సీతారారాజును ఉత్సాహపరిచింది. గిరిజనులను బ్రిటీష్ ప్రభుత్వానికి సహకరించవద్దని ఆయన ఆదేశించాడు. గిరిజనులను, గిరిజనేతరులు దోపిడీచేయడాన్ని ఒక పక్క ఆపుతూనే బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా గిరిజనుల సహాయంతో పోరాడి జాతీయోద్య మానికి అండగా నిలిచాడు. సీతారామరాజు గెరిల్లా యుద్ధ తంత్రాన్ని అనుసరించాడు. పోలీసులకు, ఇతని అనుచరులకు మధ్య కాల్పులు జరిగాయి. కొన్ని పోలీసుస్టేషన్లను కూడా ఆక్రమించుకొన్నారు. పర్యవసానంగా ఏజెన్సీ కున్న దారులన్నిటిని బ్రిటీష్ ప్రభుత్వం మూసివేసింది. వారికి ఆహారపదార్థాలు అవసరమైన వస్తువులు అందకుండా చేసింది. ఎజెన్సీ ప్రాంతాన్ని పోలీసులు సిపాయిలు చుట్టు ముట్టారు. బ్రిటీష్ అధికారులు గిరిజన గూడాలపై దండెత్తి వారి స్త్రీలను పాడు చేశారు. వారి పంటలను నాశనం చేశారు. సీతారామరాజును పట్టి ఇవ్వాలని అనేక రకాలుగా వత్తిడి చేశారు. గిరిజనులు పడే బాధలు చూడలేక రామరాజు కొయ్యూరులో పోలీసులకు లొంగిపోయాడు. అక్కడ అతన్ని కాల్చి చంపారు. 1924 సంవత్సరం చివరికి రామరాజు అనుచరులందరినీ కాల్చి చంపడం జరిగింది.

13.6.4 1940 లో గోండ్ల పోరాటం

1940 లో అదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ తాలూకాలోని బాబిజారీ గ్రామంలో గోండ్లను బడే గిరిజనులు తిరుగుబాటు చేశారు. ఈ తిరుగుబాటుకు కుమరంభీమునాయకుడు. గోండ్లకు ఇతని మాట వేదవాక్కు. గిరిజనేతరులు గిరిజన ప్రాంతాలలో స్థిరపడి గిరిజన భూములను అక్రమంగా ఆక్రమించుకొనడం ఈ తిరుగుబాటుకు ముఖ్యకారణం. రెవెన్యూ పుస్తకంలో మార్పులు చేసి గోండ్లకు వారి భూముల పట్టాలను నిరాకరించడంతో అక్కడి భూములను భూస్వాములు, ఇతర వ్యవసాయదారులు ఆక్రమించుకొని పండించుకోసాగారు. అడవులను సరిహద్దులుగా విస్తరింపచేయడం, పోడు వ్యవసాయాన్ని రద్దుచేయడం, అడవి పంటలను వేలం వేయించి ఇతర వ్యాపారులకు ఇవ్వడం మొదలైనవి చేయడంవల్ల గిరిజనుల ఆర్థికస్థితి బాగా దెబ్బతిన్నది. చెట్లు నాటేటప్పుడు గిరిజనులచేత వెట్టిచాకిరీ చేయించేవారు.

గిరిజనేతరుల దౌర్జన్యాన్ని ఎదిరించేందుకు పోలీసు రక్షణ చాలా తక్కువగా ఉండేది. గోండ్లకు వారిమద్దతు చాలా తక్కువగా ఉండేది. ఇవన్నీ గోండ్లలో అలజడి కలగజేశాయి. వారికి అడపాదడపా అటవీశాఖ ఉద్యోగులతోను, పోలీసులతోను గొడవలు జరిగేవి. ఉద్యోగులు, పోలీసులు కలిసి గిరిజన గూడేలను తగల బెట్టేవారు. గిరిజనులు పోలీసులపై తిరుగుబాటు చేశారు. 1940 లో జరిగిన తిరుగుబాటులో గోండ్ల నాయకుడు కోమరం భీమును పోలీసులు కాల్చి చంపారు. బాబిజారీ తిరుగుబాటు తరవాత గోండ్ల ఆర్థిక పరిస్థితి అట్టడుగుకు దిరజారి పోయింది. ఆర్థిక బాధలతోను, రాజకీయ సమస్యలతోను గోండ్లు సతమతమయ్యారు. వీరిని శాంత పరచడానికి హైదరాబాద్ సంస్థానాధీశులు గిరిజనుల రక్షణకు, అభివృద్ధికి అవసరమైన చట్టాలను తీసుకువచ్చి వాటి అమలుకు ఉత్తరువులు జారీ చేసింది. వీటిలో గిరిజనులకు భూమి, విద్య మొదలైన అంశాలు కూడా ఉన్నాయి.

BRAOU

13.6.5 నక్సలైట్ ఉద్యమం

ఆంధ్రప్రదేశ్‌కు ఉత్తరాన, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సాలమధ్య సరిహద్దులలో ఉన్న శ్రీకాకుళం జిల్లాలో 1968-70 మధ్య నక్సలైట్ ఉద్యమం ప్రారంభమైంది. భద్రగిరి సమితి ప్రాంతంలో జాతపు దొరలు, సవర దొరలు, కోండు దొరలు నివసించేవారు. వీరుకాక మైనారిటీలైన పైడి దొరలుకూడా ఉండే వారు. వారినే వాల్మీకులని కూడా అంటారు. ఆ ప్రాంతంలోని గిరిజనేతరుల్లో వైశ్యులు, తెలగలు, కరణాలు, సుండ్డీ లేక గీతకారు ఉండేవారు. వీరందరిని షావుకారులుగాను అంటే అప్పలిచ్చేవారుగాను వ్యవహరించేవారు. వీరు గిరిజనుల భూములను స్వాధీనం చేసుకొని అక్కడ భూస్వాములయ్యారు. గిరిజనుల అమాయకత్వాన్ని అదునుగా తీసుకొని, వారిని పావులుగా వాడుకొని తమ వ్యాపారాన్ని చక్కబెట్టుకునేవారు. ఈ గిరిజనేతరులు గిరిజనులను దోపిడీ చేయడాన్ని, వారికి అప్పలివ్వడంతో మొదలుపెట్టారీ వ్యాపారస్తులు. గిరిజన ప్రాంతాల్లో అలజడికీ, వారి ఆర్థిక పద్ధతికీ, వారి కష్టాలకూ, అన్నింటికి మూలం ఈ అప్ప. వివాహాది శుభకార్యాలకు, కర్మకాండలకు గిరిజనులు అత్యంత ప్రాధాన్య మివ్వడంవల్ల వారు రుణ గ్రస్తులు కాక తప్పలేదు. కల్లు సేవించడం గిరిజనులకో వ్రతం. పంటలేని తరుణంలో అప్పలిస్తే పంటలొచ్చిన తరవాత పంటలను తీసుకోవచ్చు కాబట్టి షావుకార్లు గిరిజనులకు అప్పలిచ్చేందుకు ఎప్పుడూ తయారుగా ఉండేవారు. అత్యవసరాల వల్ల గిరిజనులు, షావుకార్లు పెట్టే షరతులన్నిటికి ఒప్పుకొని అప్పలు తీసుకొనేవారు.

ఆధునిక వ్యవసాయ విధానాలు తెలియని గిరిజనులు తమ భూములలో ఎక్కువ పంటలను పండించలేక రుణ దాతల ఖాతాలో తమ అప్ప వడ్డీలకు చెల్లుగా పంటలో చాలా భాగాన్ని అప్ప గించివస్తారు. అప్పలు తీర్చలేని గిరిజనుల భూములను రుణదాతలు స్వాధీనం చేసుకునేవారు. ఆకొద్ది ఆధారంలేక గిరిజనులు ఆర్థికంగా దిగజారేవారు. నీతి, నిజాయితీ ఉండి అక్షరం ముక్కరాని అమాయక గిరిజనులను ఈ విధంగా మోసగించి షావుకార్లు వారి భూములను కాజేసి గిరిజన ప్రాంతాలకే కంటకంగా తయారయ్యారు.

ఈ విధంగా ధనం తక్కువ మంది గిరిజనేతరుల చేతుల్లోనే కేంద్రీకరించి ఉండటం గిరిజనులను వారు అన్యాయమైన పద్ధతులతో దోపిడీ చేయడం మార్క్స్ సిద్ధాంతాల్లోని విషయాలకు ఉదాహరణలని కొందరి అభిప్రాయం. వెంపటాపు సత్యం అనే తెలగజాతికి చెందిన యువకుడు గిరిజనులకు నాయకుడుగా బయలు దేరాడు. ఈ ప్రాంతాలలో ఇతను గిరిజనులు తమ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాలని, ప్రభుత్వం ద్వారా రుణ విముక్తి పొందే మార్గాలను ఆలోచించాలని ప్రభుత్వం నుండి వ్యవసాయ రుణాలు పొందాలని వారికి బోధించాడు.

గిరిజనుల వ్యవసాయోత్పత్తిని సరైన ధరలకు కొనాలని వెట్టిచాకిరిని రద్దుచేయాలని, అటవీశాఖవారు గిరిజనులు ఇళ్ళుకట్టు కొనేందుకు, వంటచెరకును దుంగలను వాడుకొనేందుకు అడ్డు రాకూడదని సమావేశాల్లో చెప్పడం జరిగింది. సత్యం కమ్యూనిస్టులతో కలిసి ప్రతి గ్రామంలో యువజన సంఘాలను నెలకొల్పాడు. కమ్యూనిస్టులు గిరిజన ప్రాంతీయ సమస్యలను ఆధారం చేసుకొని మార్క్సిస్టు సిద్ధాంతాన్ని ప్రచారం చేయ నారంభించారు. దీనితో గిరిజనులలో ఒక అవగాహన వీర్పడి షావుకార్లను ఎదిరించడం మొదలు పెట్టారు. పంచాయతీరాజ్ సంస్థలను ప్రవేశ పెట్టడంతో గిరిజనులకు, గిరిజనేతరులకు మధ్య గొడవలు పెరిగాయి. పంచాయతి సంస్థల ఎన్నికల్లో ఇటు కమ్యూనిస్టులు గిరిజనులు ఒక వైపున, షావుకార్లు మరోవైపున పోటీచేసి పోట్లాటలకు దిగేవారు.

EMRC

సత్యం కమ్యూనిస్టుల ప్రాబల్యం పెంచడంకోసం శ్రమ సహకార సంఘాలను మొదలు పెట్టాడు. ఈ సంఘటనలు భూస్వాములను భయపెట్టాయి. సత్యం దళానికి వ్యతిరేకంగా షావుకార్లు ఏకమైనారు. 1963 లో మొండంకల్లు అనే గ్రామప్రాంతంలో కొంతమంది యువజన సంఘం నాయకులు కొంతమంది షావుకార్లను నరికివేశారు. పర్యవసానంగా సత్యం మరికొంత మంది కమ్యూనిస్టులు అరెస్టు అయ్యారు. 1964 లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉత్తర్వు ప్రకారం గిరిజన ప్రాంతాల్లో గిరిజనేతరులు ఎన్నికల్లో పోటీ చేయడానికి వీల్లేదు. దాంతో గిరిజనులు పాల్గొనక తప్పలేదు. 1964లో జరిగిన ఎన్నికల్లో గిరిజనేతరులు నిలబెట్టిన వ్యక్తి గెలవడంతో గిరిజనులు నిస్పృహతో తీవ్రవాదానికి పూనుకొన్నారు. కొంబ బరిడి జంక్షన్‌లో బియ్యం లారీని దోచుకోవడంతో మొదలైంది తీవ్రవాదం. ఈ తీవ్రవాదాన్ని కొంతమంది గిరిజనులు హర్షించగా మరికొందరు వ్యతిరేకించారు. వ్యతిరేకించిన గిరిజనులను యువజన సంఘాలు బెదిరించాయి. దాంతో వారు గూడేలు విడిచి పారిపోయారు. కొంత కాలానికి పోరాటం భూస్వాములకు, నిరుపేదలకు మధ్య జరిగే పోరాటంగా పేర్కొనబడింది.

సోంపేటలో 1969 లో మొట్టమొదటిసారిగా నక్సలైట్ ఉద్యమం మొదలైంది. అక్కడ భూస్వామి పంటలను ఉద్యమకారులు దోచుకొన్నారు. ఈ ఉద్యమానికి నాయకుడైన పంచాది కృష్ణ మూర్తి నక్సల్ బరీ చారు మజుందారును (బెంగాల్) కలిసి ఉద్యమానికి అతని ఆదేశాలను తీసుకొన్నాడు. అప్పటినుండి ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దుల్లో ఎన్నో సంఘటనలు జరిగాయి. విద్యావంతులైన యువకుల ఆధ్వర్యాన నడుస్తున్న ఈ ఉద్యమం మిగతా జిల్లాలకు కూడా పాకింది. ప్రభుత్వం సెంట్రల్ రిజర్వ్ పోలీసులను పంపి తీవ్ర చర్యలను తీసుకునేంతవరకు గ్రామాల్లోని పేట ప్రజలు ఈ నక్సలైట్లకు అండగానే నిలిచారు. ఈళ్ళలో మొదలైన నక్సలైట్ ఉద్యమం కొండప్రాంతాలకు చేరుకొని గిరిజనులను ఆసరాచేసుకుంది. ఆ ప్రాంతాల్లో అంతకు ముందే సత్యం వేసిన విప్లవ పునాదులు వీరి ఉద్యమానికి ఎంతో తోడ్పడ్డాయి. పోలీసులకు అందకుండా తప్పించుకునేందుకు దట్టమైన అడవులున్న కొండ ప్రాంతాలు బాగా తోడ్పడ్డాయి. సత్యం అతని అనుచరులనుండి నాయకత్వాన్ని నక్సలైట్లు తీసుకున్నారు. 1970 లో సత్యాన్ని, ఇతని అనుచరుణ్ణి పోలీసులు కాల్చి చంపారు. వీరి నిష్క్రమణతో గిరిజనోద్యమం వెనకబడింది. నక్సలైట్ల యువజన సంఘాల సహాయం తగ్గింది. గిరిజనులతో కలవడంవల్ల నక్సలైట్లు చాలా లాభాన్ని పొందారనే చెప్పవచ్చు. మార్క్స్ సిద్ధాంతాలను వెలుగులోకి తెచ్చేందుకు గిరిజనులను ఉపయోగించుకున్నారు. వారి కార్యక్రమాలకు గిరిజన ప్రాంతాలు స్థావరాలుగా ఉపయోగపడ్డాయి.

ఈ నక్సలైట్ ఉద్యమాన్ని అణచేందుకు పోలీసు చర్యలు ఎక్కువయ్యాయి. ఈ ప్రక్రియలో నక్సలైట్ల ఆచూకీ కోసం గిరిజనులను పీడించడం ఎక్కువయింది. పోలీసు ఎన్‌కౌంటర్‌లలో వందలాది మంది గిరిజనులు చనిపోవడం గాని, అరెస్టు అవడంగాని జరిగింది. గిరిజన గూడేలు కాలిపోయాయి. పోలీసుచర్యలు తీవ్రమయి రక్షణ దొరకడంతో షావుకార్లు తిరిగి గిరిజన ప్రాంతాలకు వచ్చారు. వారి వ్యాపారాన్ని పురాతన రీతిలో తిరిగి మొదలు పెట్టారు. నక్సలైట్లు షావుకార్లనుండి తమకిప్పించిన తమ భూమిని తిరిగి వారికే కుదువ పెట్ట నారంభించారు. గిరిజనులు మరోసారి వ్యవసాయ కూలీలుగా, కౌలుదార్లుగా మారిపోయి ఇటు పోలీసులు అటు నక్సలైట్ల మధ్య రాజకీయంగాను, ఇటు షావుకార్లు, అటు అటవీశాఖ వారి క్రింద ఆర్థికంగాను నలిగిపోతున్నారు.

BRAOU

13.7 సారాంశం

రైతు పోరాటాలు ఆంధ్రప్రదేశ్‌లో 18వ శతాబ్దంలోనే మొదలయ్యాయి. కాని ఆంధ్ర రైతాంగం 1920 -21 లో జరిగిన మహాత్మాగాంధీ సహాయనిరాకరణోద్యమంలో చేరడంతో జాతీయోద్యమంలో భాగంగా పరిగణన పొందింది. ఈమలుపుతో రైతాంగంలో రాజకీయ చైతన్యం కలిగిందని చెప్పుకోవచ్చు. 1923 నాటికల్లా గుంటూరు, కృష్ణ, ఉభయ గోదావరుల్లో రైతు సంఘాలు ఏర్పడ్డాయి. అయితే 1928 లో రాష్ట్రరైతు సంఘానికి పునాది వేయబడింది. రైతు సంఘం సభ్యులు జమీందారీ దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించారు.

1937 లో మద్రాసు అసెంబ్లీ ఎన్నికల కాలంలో జమీందార్లు జస్టిస్ పార్టీతో చేతులు కలపగా రైతులు కాంగ్రెస్‌ను బలపరచి గెలిపించి రాజాజీ మంత్రివర్గం ఏర్పాటయ్యేటట్టు చేశారు. ప్రకాశం రెవిన్యూ మంత్రిగా ఉన్న కాలంలో రైతాంగం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గొప్ప రైతు రక్షణ యాత్రను ఇచ్ఛాపురం నుండి మద్రాసు దాకా 25వ గ్రామాల గుండా పడిచి సాగించారు. ఈ యాత్ర రైతులకు తమ హక్కులను గురించి అవగాహన ఏర్పడేటట్టు చేసింది. ఈ యాత్ర ముగించిన సంఘం సభ్యులు ప్రభుత్వానికి తమ సమస్యలను, డిమాండ్లను తెలుపుతూ ఒక మెమోరాండం సమర్పించారు. ఈ మెమోరాండం గురించి అసెంబ్లీలో చర్చించారు. తదనుగుణంగా ప్రకాశం అధ్యక్షుడుగా ఒక దర్యాప్తు సంఘం ఏర్పడింది. 1938లో ఈ కమిటి తన రిపోర్టును సమర్పించింది. ఈ రిపోర్టు సారాంశం భూమి యజమాని దున్నేవాడేకాని జమీందారుకాడు.

1802లో పర్మనెంట్ సెటిల్‌మెంట్ ప్రకారం, శిస్తులు వసూలు చేయాలి. జమీందారు $\frac{2}{3}$ వంతు ఆదాయాన్ని ప్రభుత్వానికి కట్టాలి. ఇన్ని విషయాలున్నా ఈ కమిటీ రిపోర్టులో జమీందారీ రద్దు గురించి రాయలేదు. అయితే 1939 లో మంత్రులు రాజీనామా చేయడంలో ఈ రిపోర్టు బిల్లురూపం దాల్చలేదు.

1946లో కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రభుత్వానికి, రైతులకు మధ్యనున్న దళారీలను రద్దు చేస్తామని ప్రకటించింది. కాంగ్రెస్ వారు ప్రభుత్వాన్ని ఏర్పరచిన తరవాత రైతు సంఘాలూ, కమ్యూనిస్టుపార్టీ జమీందారీ రద్దుకు ప్రభుత్వంపై వత్తిడి చేయనారంభించాయి. దీని ఫలితంగా 1948లో మద్రాసు రాష్ట్రంలో జమీందారీలను రద్దుచేసి రైత్వారీ భూములుగా మార్చడానికి చట్టం తీసుకొచ్చారు. ఈ యాక్టు ప్రకారం జమీందారీలు, ఇనాందారీలు రద్దయ్యాయి. అడవిభూములు, బంజరుభూములు ప్రభుత్వ అధీనంలోకి వచ్చాయి. రైతులకు పట్టాలు ఇవ్వబడ్డాయి. ఎస్టేట్‌లో ఉన్న ఖాతా పుస్తకాలు పరిపాలన ఉన్న భూములు ప్రభుత్వ పరమయ్యాయి. సర్వే సెటిల్‌మెంట్లు, రైత్వారి శిస్తురేట్లు తిరిగి రాయాలని నిర్ణయించారు. జమీందార్లకు నష్టపరిహారం చెల్లించారు. జమీందార్ల స్వంత వ్యవసాయ భూములకు వారికి పట్టాలు ఇచ్చారు.

కమ్యూనిస్టులు జమీందార్లకు నష్టపరిహారం చెల్లించడాన్ని నిరసించారు. జమీందార్లు నష్టపరిహారం పెద్ద మొత్తాల్లో తీసుకోవడమేగాక స్వంత కమతాల క్రింద వందలాది ఎకరాలు మిగుల్చుకున్నారు. 1946-51 వరకు తెలంగాణా పోరాటం కమ్యూనిస్టులు మునగాల కేంద్రంగా సాగించారు. ఈ పోరాటంలో నాయకులు చాలా వరకు ఆంధ్ర ప్రాంతానికి చెందినవారు. 1952లో కమ్యూనిస్టులు

BRAOU

తమ ఎన్నికల ప్రణాళికలో వ్యవసాయ కూలీల సమస్యలకు పరిష్కారాన్ని సూచించారు. పార్టీకి పెచ్చు ఓట్లు హరిజనులనుండి, రైతులనుండి వచ్చినవే. ప్రజల్లో కమ్యూనిస్టుల ప్రాచుర్యానికి ప్రతిచర్యగా 1955లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ "సామ్యవాద సమాజాన్ని" ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఫలితంగా కమ్యూనిస్టులు 15 సీట్లు మాత్రమే గెలుచుకోగలిగారు.

జాతీయోద్యమ సమయంలో కాంగ్రెస్ రైతాంగాన్ని ఉద్యమంలో కలుపడానికి పూనుకొంది. కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించేవరకు రైతుల సమస్యలు కాంగ్రెస్ ద్వారానే వెలుగులోకి వచ్చేవి. రైతాంగాన్ని కమ్యూనిస్టుపార్టీలు ఆకర్షించకుండా చూసేందుకు ప్రొఫెసర్ ఎన్.జి. రంగా శతవిధాల ప్రయత్నించారు. అందువల్ల ఆంధ్రలో రైతాంగం ఉద్యమాలు సమాంతరంగా అంటే ఒక్క పక్క ఆచార్య రంగా ఆధ్వర్యంలో, మరో పక్క కమ్యూనిస్టుల ఆధ్వర్యంలోను జరిగాయి. ఏదైతేనేమి రైతు ఉద్యమాలు ఎదో ఒక రాజకీయ పార్టీ ఆధ్వర్యంలోనే జరిగాయి. రైతు సంఘాలు ఏదో ఒక పార్టీలో భాగంగా మిగిలిపోయ్యాయి. జనతాపార్టీ కూడా గౌతులచ్చన్న అధ్యక్షతన "కిసాన్ సమ్మేళన" అనే రైతు సంఘాన్ని ప్రారంభించింది. అన్ని పార్టీల రైతుల యూక్షన్ కమిటీని వై.వి. కృష్ణారావు మొదలు పెట్టారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడమే ఈ కమిటీ లక్ష్యం. రైతు ఉద్యమాలు కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో ఎక్కువగా జరిగాయి. కానీ రైతు సమస్యలు ఇంకా పూర్తిగా గట్టెక్కలేదు.

ఇలా పార్టీలతో ముడివడి ఉండటంవల్ల రైతు సంఘాలు రైతుల శ్రేయస్సుకన్న పార్టీ సేవలకు, ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్య మివ్వవలసి వచ్చింది. రాజకీయపార్టీలు గ్రామీణ ప్రాంతాల్లో వారి పరపతి పెంచుకోడానికి, వారి పార్టీ పునాది గట్టి పరుచుకోడానికి రైతు సంఘాలను సాధనంగా వాడుకొంటున్నాయి.

BRAOU

తెలంగాణా సాయుధ పోరాటం తరవాత 1953 నుండి 1964 వరకు రైతు ఉద్యమాలు మందకొడిగా సాగాయి. 1954 కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం నెహ్రూశాంతి విధానాన్ని బలపర్చాలని నిర్ణయించింది. 1958లో అమృతసర్ సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ శాంతియుత పంథాలో ప్రజాస్వామ్యాన్ని సోషలిజాన్ని సాధించాలని, పార్లమెంటు విధానం ద్వారానే తమ పార్టీ లక్ష్యాన్ని సాధించాలని నిర్ణయించారు.

1964లో అంతర్జాతీయ కమ్యూనిజంలో చీలికల ప్రభావం భారత కమ్యూనిస్టులపై పడనూపింది. పార్టీ రెండుగా అంటే CPI, CPI(M) గా చీలిపోయింది. ఫలితంగా రైతు సంఘం కూడా రెండుగా చీలిపోయింది. CPI అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కూలీ సంఘం వీర్వడి రైతు పోరాటాలను సాగించింది. 1967 లో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల్లో మార్పుతేవడానికి "కూలి దండు యాత్ర" జరిగింది. 20 జిల్లాల నుంచి 5 వేల కూలీలతో సాగిందీ యాత్ర. 1969 బంజరు భూముల పంపిణికై భూస్వాములు అక్రమంగా తమ అధీనంలో మిగుల్చుకున్న భూముల పంపిణికై పోరాటం జరిగింది. అన్ని జిల్లాల్లోను బహిరగంగ సమావేశాలు వీర్వరచి ఉద్యమాన్ని సాగించారు. ఉద్యమంలో ఒక లక్ష ఎకరాల భూమిని ఉద్యమ కారులు ఆక్రమించడం జరిగింది. 6000 కూలీలు పాల్గొన్న ఈ ఉద్యమంలో 2000 మందికి పైగా జైళ్ళ పాలయ్యారు. ఇది ఒక పోరాటంగా చెప్పుకోబడింది. ఉద్యమం తీవ్రరూపం దాల్చగానే ప్రభుత్వం 8 లక్షల ఎకరాల బంజరు భూములను పంచుతామని, 6

నెలల్లోగా పట్టాలు ఇస్తామని ప్రకటించింది. బంజరు భూములను ఆక్రమించుకొని సాగుచేసుకొంటున్న రైతు కూలీలను రక్షిస్తామని ప్రమాణం చేసింది. తదనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసింది కూడా. ఇవన్నీ ఈ ఉద్యమం సాధించిన విజయాలే.

1970లో వామ పక్షాలు అన్నీ కలిసి (CPI, SSP, PSP) భూ ఆక్రమణ ఉద్యమాన్ని మొదలు పెట్టాయి. భూస్వాముల భూములను బలప్రయోగంతో ఆక్రమించి భూమిలేని పేద ప్రజలకు పంచాలన్నది ఉద్దేశం. పోలీసులు జోక్యం చేసుకోక తప్పలేదు. కొంతమంది నాయకులు అరెస్టు అయినా ఈ ఉద్యమం ద్వారా భూసంస్కరణల చట్టం ప్రచారంలోకి రావడమేకాక వాటి అమలుకు ప్రభుత్వంపై వత్తిడి తీసుకురాబడింది.

1972 లో 'మాండేట్' అమలు పోరాటాన్ని రైతుకూలీ సంఘం చేపట్టింది. ఎన్నికల ప్రణాళికలో (కాంగ్రెస్) చేసిన వాగ్దానాలను అమలు చేయాల్సిందని, భూసంస్కరణలను ప్రవేశపెట్టాలని ఆందోళన మొదలుపెట్టారు. 1972 జూన్ 1వ తేదీని భూసంస్కరణల దినంగా పాటించి, తాలూకాఫీసుల ముందు ప్రదర్శనలు జరిపారు.

1973 లోనూ, 1979 లోనూ జరిగిన భారత రైతు సంఘాల ఆందోళనలో రాష్ట్ర రైతు సంఘాలుకూడా పాల్గొన్నాయి. 1979 లో రెండు పార్టీలు - అంటే సి.పి.ఐ., సి.పి.(ఎం)ల రైతుకూలీ సంఘాలు భూ ఆక్రమణ ఉద్యమాన్ని నల్లగొండ, ఖమ్మమ్, కరీంనగర్, నెల్లూరు, తూర్పు పశ్చిమ గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో మొదలుపెట్టారు. ప్రభుత్వ బంజరు భూములలో భూస్వాములు అక్రమంగా దోచుకొన్న భూములను తిరిగి ఆక్రమించుకోవడమే ఈ ఉద్యమ ముఖ్యోద్దేశం. ఈ భూములను తిరిగి భూమిలేని రైతు కూలీలకు పంచాలనన కార్యక్రమంతో ఉభయ రైతు సంఘాలు ముఖ్యమంత్రికి ఒక మెమోరాండం సమర్పించారు.

పైన పేర్కొన్న రైతు సంఘాలే కాక సి.పి.ఐ. (ఎం.ఎల్) అనుబంధ రైతుకూలీసంఘం, కాంగ్రెస్ అనుబంధ ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెస్ మొదలైనవి కూడా రైతు ఉద్యమాలను నడిపాయి.

- డా. వి. కృష్ణారావు.

13.8 చదువ దగిన పుస్తకాలు

1. Choudhary, S. : Peasant's and Workers Movement in India (1905- 1929)

2. Das, Arvind N. : Agrarian unrest and Socio-economic Change (1900- 1980)

3. Desai, A.R. : Peasant Struggle in India

4. Desai, A.R. : Rural India in Transition

5. Dhangare D.N. : Agrarian Movements and Gandhian Politics.

6. Dhangare D.N. : Peasant Movements in India (1920-1950)

BRAOU

7. Malviya H.D. : Land Reforms in India

8. Ayyangar, M.A. : Tribal and Rural leadership

9. Vidhyarthi L.P. : The Dynanics of Tribal leadership in Bihar

10. Vyas & MANN : Indian Tribes in Transition

13.9 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.

1. భూస్వామ్య వ్యవస్థ వృద్ధిని వర్ణింపుము.

2. రాష్ట్రంలో రైతు ఉద్యమాలను విశ్లేషింపుము.

3. భూదాన ఉద్యమాన్ని విశ్లేషింపుము.

4. వివిధ గిరిజన ఉద్యమాలను వివరింపుము.

BRAOU

ఖండం - V : సంబంధాలు

మనది సమాఖ్య వ్యవస్థ. సమాఖ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ప్రభుత్వాధికారాలు పంపిణీ అయి ఉంటాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలమధ్య సహకారం చాలా ఆవశ్యక విషయం. రాష్ట్రాల మధ్య విభేదాలు, తగాదాలు ఉత్పన్నమవు తుంటాయి. వాటికి పరిష్కార మార్గాలు కావాలి. ఈ ఖండంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్యగల సంబంధాలను పరిశీలిస్తాం.

BRAOU

BRAOU

భాగం-14 : కేంద్ర - రాష్ట్ర సంబంధాలు

విషయక్రమం

14.1 లక్ష్యాలు

14.2 పరిచయం

14.3.0 శాసన పర సంబంధాలు

14.3.1 కేంద్ర జాబితా

14.3.2 రాష్ట్ర జాబితా

14.3.3 ఉమ్మడి జాబితా

14.4 రాష్ట్ర శాసన నిర్మాణాధికారం - కేంద్ర నియంత్రణ

14.5 పరిపాలనా సంబంధాలు

14.6 ఆర్థిక సంబంధాలు

14.7 కేంద్ర రాష్ట్ర సంబంధాలలో నూతనధోరణులు

14.8 కేంద్ర రాష్ట్ర సంబంధాలు: సంస్కరణల ప్రతిపాదనలు

14.9 సారాంశం

14.10 చదువదగిన పుస్తకాలు

14.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

14.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- కేంద్ర రాష్ట్ర సంబంధాలలో
- రాజ్యాంగ పరమైన, పాలనా సంబంధ,
- ఆర్థిక సంబంధాల విషయాలను
- ఇటీవలి ధోరణులను, సంస్కరణల ప్రతపాదనలను బాగా వివరించగలుగుతారు.

14.2 పరిచయం

ఒక దేశపు కేంద్ర - రాష్ట్ర సంబంధాలు ఆ దేశంలోని సమాఖ్య లేదా యూనిటరీ ప్రభుత్వ వ్యవస్థపై ఆధారపడి వుంటాయి. రాజ్యాంగ నిర్మాతలు భారతదేశంలో సమాఖ్య విధానాన్ని నిర్దేశించారు. బాగా కేంద్రీకృతమై ఉన్న ఒకానొక రాజకీయ వ్యవస్థ వికేంద్రీకరణ చెందిన ఒకానొక పరిణామ క్రమ ఫలితమే భారతసమాఖ్య వ్యవస్థ. ఈ సమాఖ్య అవయవ భాగాలైన రాష్ట్రాలు రాజ్యాంగం గ్యారంటీ చేసే ఒక నిశ్చిత పరిధిలో స్వయం ప్రతిపత్తిని కలిగి ఉంటాయి. బలమైన కేంద్రం ఆధారంగా ఉండే ఒకానొక సమాఖ్య వ్యవస్థతో కూడిన ప్రభుత్వ వ్యవస్థను రాజ్యాంగ నిర్మాతలు భారతదేశంలో ఏర్పరచటం జరిగింది. ఐవర్ జెన్నింగ్స్ భారత దేశంలో సమాఖ్య వ్యవస్థ గురించి తెలుపుతూ "భారత రాజ్యాంగం సమాఖ్య ప్రభుత్వాన్ని ఏర్పరిచిందే కాని దానిలో ఏకీకృత లక్షణాలే ఎక్కువగా ఉన్నాయని" వ్యాఖ్యానించాడు. భారత రాజ్యాంగాన్ని కేంద్రీకృత లక్షణాలు అనుబంధంగా ఉన్న సమాఖ్య అనటానికి బదులు సమాఖ్య లక్షణాలే అనుబంధంగా ఉన్న కేంద్రీకృత వ్యవస్థ అనాలి" అని కె.సి.వేర్ (K.C. Wheare) పేర్కొన్నాడు. భారతదేశంలోని కేంద్ర-రాష్ట్ర సంబంధాలను ఈ నేపథ్యంలో పరిశీలించాల్సి ఉంటుంది.

రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర-రాష్ట్రాల మధ్యగల శాసనపరమైన, పరిపాలనాపరమైన సంబంధాలను రాజ్యాంగంలోని XI వ భాగంలోను (245 నుండి 263 వరకు గల నిబంధనలలో) ఆర్థిక సంబంధాలను XII వ భాగంలోను (264 నుండి 300 వరకు గల నిబంధనలలో) పొందుపరిచారు.

14.3.0 శాసనపర సంబంధాలు

BRAOU

సమాఖ్య విధానంలో రెండు రకాల ప్రభుత్వాలు ఉంటాయి. (1) జాతీయ లేదా సమాఖ్య లేదా కేంద్ర ప్రభుత్వం, (2) రాష్ట్ర ప్రభుత్వాలు. ఈ రెండు ప్రభుత్వాల మధ్య ఘర్షణలు రాకుండా నివారించటానికి రాజ్యం అధికారాలను తప్పనిసరిగా విభజించాల్సి ఉంటుంది. సాధారణంగా జాతీయ ప్రాముఖ్యం కల్గిన అంశాలపై అధికారాలు కేంద్ర ప్రభుత్వానికి, స్థానికమైన అంశాలపై అధికారాలు, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందుతాయి. ప్రపంచంలో సమాఖ్య విధానాన్ని కల్గిన రాజ్యాలలోని అధికారాల పంపిణీ విధానాన్ని పరిశీలించినపుడు అందులో మూడు విధాలైన నమూనాలు కొనసాగుతున్నాయని తెలుస్తోంది.

A) అమెరికన్ నమూనా: ఈ నమూనాలో కేంద్రం అధికారాలు స్పష్ట పరిచి, మిగిలిన అన్ని అధికారాలను రాష్ట్రాలకు ఇచ్చారు.

B) కెనేడియన్ నమునా: ఈ నమూనాలో రాష్ట్రాల అధికాగాలు పేర్కొనబడుతాయి. మిగిలిన అన్ని అధికారములు కేంద్రానికి ఇవ్వడం జరుగుతుంది.

C) ఆస్ట్రేలియన్ నమూనా: ఈ నమూనాలో రెండు ప్రభుత్వాల అధికారాలూ స్పష్టపరుచ బడుతాయి. భారత రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియాలోవలె రెండు ప్రభుత్వాల అధికారాలను స్పష్టపరిచారు. తదుపరి రెండింటికీ అధికారం ఉండే విధంగా ఉమ్మడి జాబితాను కూడా ఏర్పరిచారు.

అవశిష్ట అధికారాలన్నింటినీ కెనడాలో వలె కేంద్రానికి అప్పగించారు. భారతదేశంలో కేంద్ర-రాష్ట్రాల మధ్య ఈ శాసన అధికారాల పంపిణీ ఎలా జరిగిందో ఈ క్రింద చర్చించాం.

14.3.1 కేంద్రజాబితా

జాతీయ ప్రాముఖ్యం కల్గిన విదేశ వ్యవహారాలు, తంతితపాలా, కమ్యూనికేషన్లు, కరెన్సీ, రక్షణ, అంతర్-రాష్ట్ర వాణిజ్యం వ్యాపారం మొదలగు 97 అంశాల్ని కేంద్ర జాబితాలో చేర్చారు. 42 వ రాజ్యాంగ సవరణ చట్టం 2-ఎను (1976) 6వ రాజ్యాంగ సవరణ చట్టం (1954) 92-ఏను, 46వ రాజ్యాంగ సవరణ చట్టం (1982) 92 -బిని కేంద్రజాబితాకు అదనంగా చేర్చగా 33వ ఎంట్రీని 7వ రాజ్యాంగ సవరణ చట్టం (1956) జాబితా నుండి తొలగించారు. ప్రస్తుతం కేంద్ర జాబితాలో 99 అంశాలున్నాయి. ఈ జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం పూర్తిగా కేంద్రానిదే అవుతుంది. ఈ అంశాలపై రూపొందిన శాసనాలు అన్ని రాష్ట్రాలకు, అందరు పౌరులకు సమానంగా వర్తిస్తాయి.

14.3.2 రాష్ట్ర జాబితా

స్థానిక ప్రాముఖ్యం కల్గిన శాంతి భద్రతలు, పోలీస్, జైళ్ళు, స్థానిక స్వపరిపాలన, ప్రజారోగ్యం, భూమిశిస్తు మొదలగు 66 అంశాలు రాష్ట్ర జాబితాలో చేర్చారు. 42 వ రాజ్యాంగ సవరణ చట్టం (1976) విద్య, అడవులు, వన్యమృగాలు, పక్షుల రక్షణ, తూనికలు కొలతలు అనే ఐదు అంశాలను రాష్ట్ర జాబితా నుండి తొలగించి ఉమ్మడి జాబితాలో చేర్చింది. ప్రస్తుతం ఈ జాబితాలో 61 అంశాలున్నాయి. ఈ జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం రాష్ట్ర శాసనసభలకే ఇవ్వబడింది. ఈ అంశాలపై రాష్ట్ర శాసనసభ రూపొందించే చట్టాలు ఆ రాష్ట్రం వరకే వర్తిస్తాయి.

BRAOU

14.3.3 ఉమ్మడి జాబితా

క్రిమినల్ లా, వివాహం, విడాకులు, జనాభా నియంత్రణ, కార్మిక సంఘాలు, ప్రెస్ మరియు వార్తాపత్రికలు, అడల్టరేషన్ మొదలగు 47 అంశాల్ని ఉమ్మడి జాబితాలో చేర్చారు. 42 వ రాజ్యాంగ సవరణ చట్టం (1976) ఈ జాబితాకు 11-ఎ, 17-ఎ, 17-బి, 20-ఎ, 33-ఎలను అదనంగా చేర్చింది. దీనితో ప్రస్తుతం ఈ జాబితా 52 అంశాలకు పెరిగింది. కేంద్రం, రాష్ట్రాలు రెండూ ఈ జాబితాలోని అంశాలపై శాసనాలను రూపొందించవచ్చు. అయితే ఒకే అంశంపై రెండు ప్రభుత్వాలు శాసనాలను చేసినట్లయితే రాష్ట్ర శాసనాలపై కేంద్రం చేసిన శాసనమే ఆధిక్యం కలిగి ఉంటుంది. అంటే రాష్ట్రాల శాసనసభలు చట్టంలో ఎంతవరకు విభేదిస్తాయో అంతవరకు రాష్ట్రాల శాసనసభలు చేసిన చట్టాలు చెల్లకుండా పోతాయి. (254) నిబంధన) అయితే 254 (2) నిబంధన ప్రకారం ఉమ్మడి జాబితాలోని అంశంపై రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లు గవర్నర్‌చే రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేయబడి రాష్ట్రపతి ఆమోదంతో శాసనం అయితే అప్పుడు రాష్ట్ర శాసనసభ ఆమోదించిన శాసనమే చెల్లుబడి అవుతుంది. పార్లమెంట్ ఆ తదుపరి మరొక శాసనాన్ని ఆమోదించడం ద్వారా (By Passing Subsequent Legistation) రాష్ట్ర శాసనసభ చేసిన శాసనానికి చేర్పులు (Additions), సవరణలు (Amendments) చేయవచ్చు లేదా విభేదించటంగాని, రద్దు చేయటంగాని చేయవచ్చు.

14.4 రాష్ట్రాల శాసన నిర్మాణాధికారం - కేంద్రనియంత్రణ:

246(3) నిబంధన ప్రకారం రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం పూర్తిగా రాష్ట్ర శాసనసభదే అవుతుంది. కాని వాస్తవంలో రాష్ట్ర జాబితాలోని అంశాలపై కూడ కేంద్రం నియంత్రణ కొనసాగుతుంది. ఆ నియంత్రణ ఏ విధంగా కొనసాగుతుందో ఈ కింద వివరించబడింది.

1. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను, గవర్నర్ రాష్ట్రపతి ఆమోదానికై రిజర్వు చేయడం

కొన్ని విధములైన బిల్లులను రాష్ట్రశాసనసభ ఆమోదించిన తదుపరి రాష్ట్రపతి ఆమోదానికై రాష్ట్ర గవర్నర్ రిజర్వ్ చేయవచ్చు. ఉదా: రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం (High Court) హోదాకు భంగం కల్పించేవి (200 నిబంధన); ఆస్తుల సంపాదన, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఆస్తి నిర్వహణను చేపట్టడం, సక్రమంగా నిర్వహించడానికి రెండు లేదా అంతకు ఎక్కువ కార్పొరేషన్‌లను కలిపివేయడం (31-ఎ); అంతర్ రాష్ట్ర నదుల నుండి నిలువ చేయబడు లేదా ఉత్పత్తి చేయబడే విద్యుత్తుపైనా, నీటిపారుదల పైనా, పన్ను విధించటం (228 నిబంధన); వీటికి సంబంధించిన బిల్లులను రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తర్వాత రాష్ట్రపతి ఆమోదానికై రిజర్వు చేయడం రాజ్యాంగ రీత్యా తప్పని సరి అవుతుంది. ఉమ్మడి జాబితాలోని కొన్ని అంశాలకు సంబంధించిన బిల్లులను కూడా గవర్నర్ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తర్వాత రాష్ట్రపతి ఆమోదానికై పంపవలసి ఉంటుంది. [254(2) నిబంధన].

360 నిబంధన ప్రకారం ఆర్థిక అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న కాలంలో ద్రవ్యబిల్లులు, ఇతర బిల్లులను రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తదుపరి తన ఆమోదానికై రిజర్వు చేయవలసిందిగా రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేయవచ్చు.

BRAOU

ఏదైనా ఒక బిల్లు రాష్ట్ర గవర్నర్‌చే రాష్ట్రపతి ఆమోదానికై రిజర్వు చేయబడినపుడు రాష్ట్రపతి ఆ బిల్లుకు తన ఆమోదాన్ని తెలుపవచ్చు లేదా కొన్ని సూచనలతో పునఃపరిశీలించవల్సిందిగా కోరుతూ రాష్ట్ర గవర్నర్ ద్వారా ఆ బిల్లును ఆరాష్ట్ర శాసనసభకే తిప్పి పంపవచ్చు. రాష్ట్రపతి సందేశం అందిన తేది నుండి ఆరునెలలలోపల రాష్ట్ర శాసనసభ ఆ బిల్లును రాష్ట్రపతి సూచనల మేరకు సవరించిగాని లేదా సవరించకుండా యధాతథంగా కాని ఆమెదిస్తే ఆ బిల్లు తిరిగి రాష్ట్రపతి ఆమోదానికై పంపబడుతుంది. రెండవ పర్యాయం శాసనసభ ఆమోదంతో తన వద్దకు వచ్చిన బిల్లుకు తప్పనిసరిగా రాష్ట్రపతి ఆమోదం తలుపవలసిన అవసరం లేదు. ఆమోదం తెలుపకుండా తిరస్కరించే అధికారం రాష్ట్రపతికి ఉన్నది. ఉదా: కేరళ విద్యాబిల్లు (1959); మధ్యప్రదేశ్ పంచాయత్ బిల్లు (1960); పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక వివాదాల బిల్లు (1960); హర్యానా శాసనసభ్యుల వైద్య సౌకర్యాలబిల్లు (1975); హిందూ వారసత్వ చట్టం సవరణబిల్లు (1979); కేరళ భూసంస్కరణల బిల్లు (1980) మొదలైనవి.

గవర్నర్ రిజర్వుచేసిన బిల్లులపై రాష్ట్రపతి ఏ చర్య తీసికోకుండా ఉన్న సంఘటనలు కూడా కొన్ని ఉన్నాయి. ఉదా: 1981 లో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఆమోదించిన 16 బిల్లులు రాష్ట్రపతి వద్దనే ఏ చర్య లేకుండా చాలా సంవత్సరాలు పెండింగ్‌లో ఉండిపోయాయి. జస్టిస్ సర్కారియా కమీషన్

నివేదిక ప్రకారం 1975-1985 మధ్య కాలంలో రాష్ట్రాల శాసన సభలు ఆమోదించిన మొత్తం 1130 బిల్లులను ఆ రాష్ట్రాల గవర్నర్లు రాష్ట్రపతి ఆమోదానికి రిజర్వు చేశారు. వాటిలో 31 బిల్లులకు రాష్ట్రపతి తన ఆమోదాన్ని తిరస్కరించాడని కూడా కమీషన్ పేర్కొంది. పశ్చిమ బెంగాల్‌కు చెందిన ట్రేడ్ యూనియన్ బిల్లు (1969) కు రాష్ట్రపతి తన ఆమోదాన్ని నిరాకరించడానికి 12 సంవత్సరాలు తీసుకున్నారు. అదే విధంగా కర్నాటక నిత్యావసరాల బిల్లు (1976) తిరస్కరించడానికి 8 సంవత్సరాలు.

2. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనాలు చేయుటం:

249 వ నిబంధనను అనుసరించి జాతీయ ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రజాబితాలోని ఏ అంశం పైనైనా పార్లమెంట్ చట్టం చేయవచ్చు. ఆ మేరకు రాజ్యసభ $\frac{2}{3}$ వంతుల మెజారిటీతో ఒక తీర్మానం చేస్తే, రాష్ట్ర జాబితాలోని ఆ అంశంపైన శాసన నిర్మాణాధికారం పార్లమెంట్‌కు లభిస్తుంది. ఆ అధికారం పార్లమెంట్‌కు ఒక సంవత్సరం కాలమే ఉంటుంది. ఆ విధంగా రాజ్యసభ ఎన్ని పర్యాయాలైనా మళ్ళీ మళ్ళీ తీర్మానం చేస్తూ పోవచ్చు. ఆ తీర్మానం అమలులో ఉన్న కాలంలో రాజ్యాంగ సవరణ లేకుండానే పార్లమెంట్ రాష్ట్రజాబితాలోని అంశం దేన్నయినా ఉమ్మడి జాబితాలోకి మార్చవచ్చు. అయితే ఈ బదిలీ ఒక సంవత్సర కాలం వరకు మాత్రమే అమలులో ఉంటుంది. మళ్ళీ ఈ కాలపరిమితి తిరిగి పొడగిస్తూ పోవచ్చు.

3. రాష్ట్రాల అనుమతితో రాష్ట్ర జాబితాలోని అంశం పై శాసనాలు చేయుటం:

BRAOU

252 నిబంధన ప్రకారం దేశంలోని రెండు లేదా అంతకు ఎక్కువ రాష్ట్రాల శాసనసభలు ఒక తీర్మానం ద్వారా తమ రాష్ట్రాలకు కావలసిన శాసనాలను రూపొందించవలసిందని పార్లమెంట్‌ను కోరితే అప్పుడు రాష్ట్ర జాబితా లోని అంశాలపై ఆ రాష్ట్రాల కోసం పార్లమెంట్ శాసనాలు చేయవచ్చు. అయితే ఆ శాసనం ఆ రాష్ట్రాలకే వర్తిస్తుంది. ఇతర రాష్ట్రాలు ఒక తీర్మానాన్ని తమ శాసనసభలచే ఆమోదింపజేసి ఆ శాసనాన్ని వర్తింపచేసుకోవచ్చు. రాష్ట్రంలో రెండు సభలున్నట్లయితే రెండు సభలు ఆ తీర్మానాన్ని ఆమోదించవలసి ఉంటుంది.

ఉదా: 1953 లో "ఎ" గ్రూపునకు చెందిన 9 రాష్ట్రాల కోరికపై పార్లమెంట్ ఎస్టేట్ డ్యూటీ శాసనాన్ని ఆమోదించింది. అదే విధంగా 1955 లో 8 రాష్ట్రాల కోరికపై ఆమోదించింది. అదే విధంగా 1955లో 8 రాష్ట్రాల కోరికపై పార్లమెంట్ ప్రైజ్ కాంపిటీషన్ (Prize Competition) శాసనాన్ని రూపొందించింది.

4. అంతర్జాతీయ ఒప్పందాల అమలుకు శాసనాలు చేయుటం:

253 నిబంధన ప్రకారం భారతదేశం విదేశాలతో కుదుర్చుకొనే సంధులు, ఒడంబడికలు మొదలగు వాటి అమలుకై మొత్తం దేశం అంతటికిగాని లేదా దేశంలో ఏ భాగానికైనాగాని వర్తించే విధంగా అవసరమయిన శాసనాలను పార్లమెంట్ రూపొందించవచ్చు.

5. రాష్ట్ర బిల్లులు కొన్నింటికి ముందుగా రాష్ట్రపతి ఆమోదం పొందవలసిన ఆవశ్యకత:

రాష్ట్ర జాబితాలోని కొన్ని అంశాలపై బిల్లులను రాష్ట్ర శాసన సభలలో ప్రవేశ పెట్టడానికి ముందుగానే రాష్ట్రపతి ఆమోదాన్ని పొందవలసి ఉంటుంది. ఉదా: రాష్ట్ర జాబితాలోని వ్యాపారం - వాణిజ్యం (Trade and Commerce) ఈ పరిధిలోకి వస్తుంది. [304 (6) నిబంధన]. అయితే రాష్ట్రపతి ఆమోదం ముందుగా తీసుకోవడం పద్ధతికి సంబంధించిన విషయం మాత్రమే అవుతుంది. ఒకవేళ రాష్ట్రపతి ఆమోదం ముందుగా పొందకుండా బిల్లును రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టి శాసనసభ ఆమోదించిన తర్వాత రాష్ట్రపతి ఆమోదం పొందితే రాష్ట్రపతి ఆమోదాన్ని ముందుగా పొందలేదనే కారణంగా ఆ శాసనాన్ని రద్దు చేయటానికి వీలులేదు. (255 వ నిబంధన).

6. అత్యవసర పరిస్థితి అమలులో ఉన్న కాలంలో శాసనాలను రూపొందించటం:

352 నిబంధన ప్రకారం దేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పుడు రాజ్యాంగంలోని రాష్ట్ర జాబితాలో ఉన్న అంశాలు అన్నింటిపై శాసనాలు చేసే అధికారం పార్లమెంట్‌కు లభిస్తుంది. [250 (1) నిబంధన] అత్యవసర పరిస్థితి తొలగించబడ్డ తదుపరి ఆరునెలల వరకు ఈ అధికారం పార్లమెంట్‌కు ఉంటుంది.

7. రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన అమలులో ఉన్నప్పుడు శాసనాలను చేయటం:

ఒక రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ యంత్రాంగం వైఫల్యం చెందటంవల్ల 356 నిబంధనను అనుసరించి రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టినపుడు ఆరాష్ట్ర శాసనసభకు చెందిన శాసనాధికారం పార్లమెంట్‌కు సంక్రమిస్తుంది. రాష్ట్ర శాసనసభ అధికారాలు పార్లమెంట్‌చేగాని లేదా పార్లమెంట్ అధికార నియంత్రణలోగాని నిర్వర్తించబడుతాయని రాష్ట్రపతి ప్రకటించవచ్చు.

పై విషయాలన్నింటిని పరిశీలిస్తే రాజ్యాంగంలో తెలిసిన అనేక నిబంధనల ప్రాతిపదికగా పార్లమెంట్ రాష్ట్ర జాబితాలో జోక్యం చేసుకొని శాసనాలను చేయవచ్చునని తెలుస్తోంది. దీనివల్ల కేంద్రం శక్తి మంతం అవుతోంది. రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు ఆనాడు దేశంలో నెలకొని యున్న ప్రత్యేక సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు, అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల కేంద్ర ప్రభుత్వాన్ని దృఢంగా ఉంచవలసిన ఆవశ్యకత ఏర్పడింది. కనుకనే రాజ్యాంగ నిర్మాతలు శాసనాధి కారాల పంపిణీలో కేంద్రానికే రాష్ట్రాలకంటె ఎక్కువ అధికారాలను కల్పించారు.

14.5 పరిపాలనా సంబంధాలు

భారత సమాఖ్య విధానంలో కార్యనిర్వహణాధికారం శాసనాధికారంతో పాటే విస్తరిస్తుంది. 73 వ నిబంధనను అనుసరించి కేంద్ర కార్య నిర్వహణాధికారం పార్లమెంట్ శాసనం చేయగల అన్ని అంశాలకు విస్తరిస్తుంది. అదే విధంగా 173 వ నిబంధన ప్రకారం రాష్ట్ర శాసనసభ శాసనాలు చేయగల అన్ని అంశాలపై రాష్ట్ర కార్య నిర్వాహణాధికారం విస్తరిస్తుంది. రాజ్యాంగంలోని 256 నుండి 262 వరకు గల నిబంధనలలో కేంద్ర-రాష్ట్రాలమధ్య ఉండే పరిపాలనా సంబంధాలు పొందుపరచబడ్డాయి. వీటిని రాజ్యాంగంలోని ఇతర భాగాలలోని మరికొన్ని నిబంధనలతో కలిపి పరిశీలించాల్సి ఉంటుంది.

BRAOU

సాధారణ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలోని పరిపాలనాంశాలపై రాజ్యాంగ బద్ధమైన అధికారాలను అనుభవించవచ్చు. అయితే కొన్ని నిర్దిష్ట పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పరిపాలనా వ్యవహారాలపై నియంత్రణ కల్గి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపై అధికారం చెలాయించడానికి సంబంధించిన వివరాల్ని ఈ కింద పేర్కొంటున్నాం.

1. కేంద్రశాసనాల అమలు:

సాధారణంగా సమాఖ్య ప్రభుత్వ వ్యవస్థ ఉన్న రాజ్యాలన్నింటిలో తాము రూపొందించిన శాసనాలను అమలు పరుచుటలోను తమకు కేటాయించిన అంశాల్లో పాలన విషయంలోను కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ తమ తమ స్వంత ఏర్పాట్లను కల్గి ఉంటాయి. కాని భారతదేశంలో కేంద్ర శాసనాల అమలుకు రాష్ట్రాలలో ప్రత్యేకమైన కేంద్ర యంత్రాంగం ఏదీ లేదు. 256 నిబంధన ప్రకారం కేంద్రర శాసనాలను రాష్ట్రంలో అమలు పరచటానికి రాష్ట్ర ప్రభుత్వం తన సహకారాన్ని అందించాలి.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఒకే రాజకీయ పార్టీ (కాంగ్రెస్) అధికారంలో ఉన్నంతవరకు కేంద్ర చట్టాలను రాష్ట్రాలలో అమలు పరచటంలో ఎటువంటి సమస్యా ఉత్పన్నం కాలేదు. 1967 నాటి నాల్గవ సార్వత్రిక ఎన్నికలలో కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్‌పార్టీ మెజారిటీ పడిపోయి కాంగ్రేసేతర పార్టీలతో కూడిన ప్రభుత్వాలు అధికారంలోకి రావటంతో కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో అనేక సమస్యలు ప్రారంభమయ్యాయి. 1968 లో కేరళ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మె చేసినపుడు ఆ సమ్మెను ఎదుర్కోడానికి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అత్యవసర సర్వీసుల ఆర్డినెన్సును అమలు పరచడానికి ఆరాష్ట్రంలో అధికారంలో ఉన్న కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోని ప్రభుత్వం తిరస్కరించింది. అదే సంవత్సరం పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులపై కేంద్ర ప్రభుత్వం నమోదుచేసిన కేసులను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించింది. 1979లో హోర్డింగ్ & ప్రాఫిటీరింగ్ (Hoarding and Profiteering) ను అరికట్టటానికి కేంద్రంలో అధికారంలో ఉన్న చరణ్‌సింగ్ ప్రభుత్వం ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్స్‌ను జారీచేయగా మధ్యప్రదేశ్, బీహార్, గుజరాత్, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, (వీటన్నింటిలో జనతాపార్టీ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయి.) తమిళనాడు (అన్నా డి. ఎం. కె. ప్రభుత్వం), త్రిపుర (కమ్యూనిస్టుల ప్రభుత్వం), మహా రాష్ట్ర (కాంగ్రెస్ ప్రభుత్వం), పశ్చిమ బెంగాల్ (కమ్యూనిస్టు ప్రభుత్వం) రాష్ట్రాలు ఆ ఆర్డినెన్సును తమ తమ రాష్ట్రాలలో అమలుచేయటానికి నిరాకరించాయి. 1980 లో కేంద్రంలో ఇందిరాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సమ్మెలను నిషేధిస్తూ ప్రివెంటివ్ డిటెన్షన్ ఆర్డినెన్సును జారీచేయగా దాన్ని అమలు పరచటానికి పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరించాయి.

2. రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసే అధికారం:

కేంద్ర ప్రభుత్వం తన కార్య నిర్వహణాధికారం నిర్వర్తించడానికి అవరోధం లేని విధంగా రాష్ట్రాలు తమ కార్యనిర్వహణాధికారాన్ని ఉపయోగించాల్సి ఉంటుంది. 257 (1) నిబంధన ప్రకారం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరం అని భావించిన ఆదేశాలను జారీ చేయవచ్చు. ఈ కింది విషయాల్లో రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసే అధికారం కేంద్రానికి ఉంది.

BRAOU

i) సైనిక లేదా జాతీయ ప్రాముఖ్యంగల కమ్యూనికేషన్ సాధనాల నిర్మాణం మరియు నిర్వహణ. [275 (2) నిబంధన]

ii) ఒక రాష్ట్రంలోని కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోని రైలు మార్గాలు, ఆస్తులు మరియు కార్యాలయాలకు భద్రత కల్పించటం [257 (3) నిబంధన]. ఈ విషయంలో రాష్ట్రాలకు అయ్యే అదనపు వ్యయాన్ని కేంద్రమే భరిస్తుంది.

iii) షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల సంక్షేమానికి, వారి ప్రయోజనాల నిమిత్తం రూపొందే పథకాల అమలు. [339 (2) నిబంధన]

రాష్ట్రాలలో రైల్వేల నిర్వహణకు రాష్ట్రాలు బాధ్యత వహించటం రాజ్యాంగబద్ధమైన అంశమైనప్పటికే తిరస్కరించిన ఘట్టాలున్నాయి. 1981లో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సు, జాతీయ భద్రత చట్టానికి వ్యతిరేకంగా యునైటెడ్ ఫ్రంట్ బంద్ నిర్వహించినపుడు రాష్ట్రంలో రైళ్ళను నడిపేందుకు ఎస్కార్ట్‌ను కల్పించటానికి తిరస్కరించింది.

రాజ్యాంగంలోని ఏ అంశాన్నైనా అనుసరించి కేంద్రం జారీచేసిన ఆదేశాలను రాష్ట్రాలు అనుసరించకపోయినట్లయితే రాజ్యాంగ బద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం కొనసాగజాలని పరిస్థితి ఏర్పడిందని రాష్ట్రపతి భావించవచ్చు. [365 నిబంధన] అప్పుడు రాష్ట్రపతి 356 వ నిబంధనను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వాన్ని తొలగించి శాసనసభను తాత్కాలికం గాని లేదా ఎన్నికలు జరిగి నూతన శాసనసభ ఏర్పడేంత వరకు గాని రద్దు చేయవచ్చు. అయితే కేంద్రం ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరచని సంఘటనలు ఉన్నప్పటికి 365వ నిబంధనను పరిగణనలోకి తీసికొని ఏ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇంత వరకు తొలగించిన సంఘటనలు లేవు.

BRAOU

3. రాష్ట్రాలకు అధికారాలను, విధులను కల్పించటంలో కేంద్రం అధికారాలు:

రాజ్యాంగ నిబంధన 258 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సమ్మతితో కొన్ని షరతులకు లోబడిగాని లేదా ఎటువంటి షరతులు లేకుండాగాని రాష్ట్ర ప్రభుత్వానికి లేదా రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కొన్ని ప్రత్యేకమైన బాధ్యతలను అప్పగించవచ్చు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండానే పార్లమెంట్ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కొన్ని విధులను అప్పగించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. ఈ రెండు సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వానికి అయ్యే ఖర్చును కేంద్రమే భరిస్తుంది.

4. రాష్ట్రాలు కేంద్రానికి కొన్ని బాధ్యతలను అప్పగించడం:

రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు కొన్ని విధులను అప్పగించే అధికారాన్ని రాష్ట్రాలకు ఇవ్వలేదు. 1956 లో 7వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 258-ఎ అనే నిబంధనను రాజ్యాంగానికు అదనంగా చేర్చి అట్టి అధికారాన్ని రాష్ట్రాలకు కల్పించటం జరిగింది. దీని ననుసరించి రాష్ట్ర గవర్నరు కేంద్ర ప్రభుత్వం అనుమతితో కొన్ని షరతులతోగాని లేదా ఎటువంటి షరతులు లేకుండాగాని రాష్ట్ర కార్యనిర్వాహక అధికార పరిధిలోని ఏ పాలనాంశాలకు సంబంధించిన విధులనైనా కేంద్ర ప్రభుత్వ అధికారులకు అప్పగించవచ్చు.

5. రాష్ట్ర గవర్నర్ల నియామకం, తొలగింపు - కేంద్ర అధికారం:

గవర్నర్ రాష్ట్రానికి రాజ్యాంగబద్ధ అధిపతి, వాస్తవంలో గవర్నర్ కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో ఒక ఏజెంట్‌గా వ్యవహరిస్తాడు. అతడు కేంద్ర ప్రభుత్వం అదుగు జాడల్లోనే నడుస్తాడు. గవర్నర్ ద్వారా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వంపై కొంత ఆధిపత్యాన్ని చెలాయిస్తుంది. రాష్ట్ర గవర్నర్‌ను రాష్ట్రపతియే నియమిస్తాడు. రాష్ట్రపతి అభీష్టం ఉన్నంతవరకే గవర్నర్ పదవిలో కొనసాగుతాడు. తన అభీష్టాన్ని ఉపసంహరించటం ద్వారా రాష్ట్రపతి రాష్ట్ర గవర్నర్‌ను పదవినుండి తొలగించవచ్చు. గవర్నర్లను ఒకరాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చే అధికారం రాష్ట్రపతికి ఉన్నది.

కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ మారి కొత్తగా మరొక పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఆ పార్టీ ప్రభుత్వం అంతకు ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం నియమించిన రాష్ట్ర గవర్నర్లను మార్చివేసే సంప్రదాయం మనదేశంలో ఏర్పడింది. జనతా పార్టీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు నియమించిన తమిళనాడు గవర్నర్ రఘుకుల తిలక్, రాజస్థాన్ గవర్నర్ ప్రభుదాస్ పట్వారీ లను ఇందిరాగాంధీ తిరిగి అధికారంలోకి వచ్చాక రాష్ట్రపతి గవర్నర్ పదవులనుండి తొలగింపజేశారు. అదే విధంగా పశ్చిమ బెంగాల్ గవర్నర్ టి. ఎన్. సింగ్ తప్పనిసరిగా రాజీనామా చేసే పరిస్థితిని కల్పించారామె. నేషనల్ ఫ్రంట్ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరచి తదుపరి అంతవరకు పదవిలో కొనసాగుతున్న గవర్నర్ల నందరినీ రాజీనామా చేయవలసిందిగా రాష్ట్రపతిచే సలహా ఇప్పించింది. దీన్ని బట్టి రాష్ట్ర గవర్నర్ల పదవీకాలం కేంద్రం ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చు. అందువల్లనే ముఖ్యమంత్రి నియామకం, తొలగింపు, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనకై సిఫారసు, రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయటం, రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి ఆమోదానికై రిజర్వు చేయటం మొదలగు విషయాల్లో గవర్నర్లు కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి లోనై వ్యవహరించడం జరుగుతుంది.

BRAOU

6. రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయటం:

రాజ్యాంగ నిబంధన 356 ప్రకారం రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడంలో కేంద్రప్రభుత్వానికి విశిష్ట అధికారాలున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీకి అనుకూలంగా ఉండే విధంగా ఈ రాజ్యాంగ నిబంధన ఉపయోగించ బడుతున్నది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా లేని రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించటానికే ఈ నిబంధన తోడ్పడుతుంది. ఇప్పటికి దాదాపు 100కు పైగా పర్యాయాలు ఈ నిబంధనను అనుసరించి రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టబడింది. ఉదా: పెప్సు (1953), కేరళ (1959), హర్యానా (1967), ఉత్తరప్రదేశ్ (1970), తమిళనాడు (1976) పాండిచ్చేరి (1978), మణిపూర్ (1979), పంజాబ్ (1986) కర్నాటక (1977) మొదలైనవి.

7. అఖిల భారత సర్వీసులపై నియంత్రణ:

రాష్ట్రాల కార్య నిర్వాహక విధానంలో కేంద్రం తన నియంత్రణను కల్గియుండటానికి అఖిల భారత ఉద్యోగుల బృందం (ఐ.ఎ.ఎస్. & ఐ.పి.ఎస్) ఒక సాధనంగా ఉపయోగపడుతుంది. ఈ సర్వీసులకు చెందిన ఉద్యోగులను కేంద్రమే నియమిస్తుంది. వారి వేతనాలు, అలవెన్సులు, సర్వీస్ నిబంధనలు, శిక్షలకు సంబంధించిన విషయాలన్నింటినీ కేంద్రమే చూస్తుంది. అయితే వీరు

రాష్ట్రాలలో పనిచేసేటప్పుడు వాటికి చెందిన కార్యనిర్వహణ విధులను నిర్వర్తిస్తారు. వీరి ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రం అధికారాలను చెలాయిస్తుంది.

8.ముఖ్యమంత్రులకు వ్యతిరేకంగా విచారణ కమిటీలను నియమించడం:

ముఖ్య మంత్రులపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించటానికి విచారణ కమీషన్లను నియమించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది. దీని ద్వారా మొత్తం రాష్ట్ర పాలనా విధానం అంతటిపైన నియంత్రణాధికారాన్ని కేంద్రం చెలాయించే అవకాశం కల్గుతున్నది. 1963 లో పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్ పై వచ్చిన ఆరోపణలను విచారించటానికి దాస్ కమీషన్‌ను నియమించి ముఖ్యమంత్రులకు వ్యతిరేకంగా వచ్చే ఫిర్యాదులను పరిశీలించటానికి కమీషన్‌ను నియమించే పద్ధతికి కేంద్రం నాంది పలికింది. 1972 లో ప్రకాశ్ సింగ్ బాదల్ (పంజాబ్), 1976 లో కరుణానిధి (తమిళనాడు), 1978లో వెంగళరావు (ఆంధ్రప్రదేశ్), దేవరాజ్ అర్స్ (కర్నాటక), బన్సీలాల్ (హర్యానా), 1979లో సేన్‌గుప్త (త్రిపుర) లకు వ్యతిరేకంగా వచ్చిన ఫిర్యాదులను విచారించటానికి కేంద్రం విచారణ కమీషన్లను నియమించింది. ఈ అధికారాన్ని కాంగ్రెస్ పార్టీయేగాక కొద్దికాలం కేంద్రంలో అధికారంలో ఉన్న జనతాపార్టీ కుడా వినియోగించుకొంది. ఈ విధానం ద్వారా కేంద్రానికి రాష్ట్రాలపై తన అధికారం చెలాయించే అవకాశం కల్గుతున్నది. కేంద్రంలో రాష్ట్రంలో రెండు వేర్వేరు పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఈ అధికారం కేంద్రానికి బలమైన ఆయుధంగా ఉపయోగపడుతుంది.

ఇతర అంశాలు:

i) అంతర్ రాష్ట్ర నదులు, నదీ లోయల గురించి 262 వ నిబంధన వివరిస్తుంది. వివిధ రాష్ట్రాల గుండా ప్రవహించే నదీ జలాలు లేదా నదీలోయల వినిమయం, పంపకం, అదుపులకు సంబంధించిన ఏ వివాదం లేక ఫిర్యాదునైనా న్యాయసమ్మతంగా పరిష్కరించేందుకని పార్లమెంట్ చట్టాలు చేయవచ్చు. అంతేగాక ఇలాంటి ఏ వివాదం లేదా ఫిర్యాదు విషయంలో నైనా సుప్రీంకోర్ట్‌గాని మరి ఏ ఇతర కోర్టుగానీ ఎలాంటి న్యాయాధికారాలను చెలాయించరాదని కూడా పార్లమెంట్ చట్టాలు చేయవచ్చు.

ii) రాష్ట్రాల మధ్య ఏర్పడు వివాదాలను పరిష్కరించడానికి 262 నిబంధనను అనుసరించి అంతర్ రాష్ట్ర మండలిని ఏర్పరచే అధికారం రాష్ట్రపతికి ఉంది.

iii) అంతర్‌రాష్ట్ర వాణిజ్య, వ్యాపారాలపై కూడ పార్లమెంట్ కొంత అధికారాన్ని కల్గిఉంటుంది.

iv) దేశంలో ఐదు సంవత్సరాల కొకసారి నిర్వహించే సార్వత్రిక ఎన్నికల మధ్య కాలంలో నిర్వహించే ఉప ఎన్నికలూ, మధ్యంతర ఎన్నికలు నిర్వహించే ఎన్నికల కమీషన్ సభ్యులను, ప్రధాన ఎన్నికల కమీషనర్‌ను రాష్ట్రపతియే నియమిస్తాడు. రాష్ట్రాల శాసనసభలకు జరిగే ఎన్నికలను కూడా ఎన్నికల కమీషనే నిర్వహిస్తుంది.

పైన పేర్కొనిన అంశాలన్నింటిని పరిశీలించినపుడు రాష్ట్రాలు పాలనాపరంగా అనేక సందర్భాలలో కేంద్రానికి లోబడి ఉంటాయని తెలుస్తోంది.

BRAOU

14.6 ఆర్థికపరమైన సంబంధాలు

సమాఖ్య విధానంలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో క్లిష్టమైన సమస్య ఆర్థిక సంబంధాలే అవుతాయి. భారతదేశంలో సమాఖ్య విధానం ఉన్నప్పటికీ కేంద్రీకృత ధోరణులు ఏర్పడటానికి కేంద్ర- రాష్ట్రాల మధ్యనున్న ఆర్థిక సంబంధాలు కూడా కారణం అవుతున్నాయి. రాజ్యాంగంలోని 12వ భాగంలో 264 నుండి 300 నిబంధనల మధ్య కేంద్ర-రాష్ట్రాల ఆర్థిక సంబంధాలు పొందుపరచబడ్డాయి. ఈ అంశాలను పరిశీలిస్తే రాష్ట్రాల కంటే కేంద్రానికే ఎక్కువ ఆర్థిక వనరులు ఉన్నాయని స్పష్టమవుతుంది. అందువల్లే రాష్ట్ర ప్రభుత్వాలు చాలావరకు కేంద్ర ప్రభుత్వ సహాయక నిధులు, రుణాలపై ఆధారపడి ఉన్నాయి. కేంద్ర-రాష్ట్రాల మధ్య రాజ్యాంగ నిర్మాతలు పొందుపరచిన ఆర్థిక వనరుల పంపిణీ ఈ కింది విధంగా ఉంది.

1. పూర్తిగా కేంద్రానికే చెందిన పన్నులు:

(1)కష్టమ్స్ (2) కార్పోరేషన్ పన్ను (3) వ్యక్తులు, కంపెనీలు, కంపెనీల మూలధనం విలువ పైనున్న పన్ను(4) ఆదాయం పన్ను సర్‌ఛార్జ్ (5) కేంద్ర జాబితాలోని అంశాలకు సంబంధించిన ఫీజు.

2. పూర్తిగా రాష్ట్రానికే చెందిన పన్నులు:

(1) భూమిశిస్తు (2) స్టాంప్ డ్యూటీ [కేంద్రజాబితాలో చేర్చిన డాక్యుమెంట్స్‌కు సంబంధించి తప్ప] (3) సక్సెసన్ డ్యూటీ, ఎస్టేట్ డ్యూటీ, వ్యవసాయ భూమిపై ఆదాయం పన్ను (4) సముద్రేతర జలమార్గాల (ఇన్‌లాండ్ వాటర్‌వేస్) ద్వారా ప్రయాణీకుల వస్తువుల రవాణాపై పన్నులు (5) భూములు, భవనాలు, ఖనిజాల హక్కులపై పన్నులు (6) జంతువులు, పడవలు (Boats), రోడ్డుపై పయనించే వాహనాలు, ప్రకటనలు [Advertisements], విద్యుత్ వాడకం, విలాసాలు మరియు వినోదాలపై పన్నులు, (7) స్థానిక ప్రదేశాలలోకి ప్రవేశించే వస్తువులపై పన్నులు (8) సేల్స్ టాక్స్ (9) సుంకాలు (10) రాష్ట్రజాబితాలోని అంశాలకు సంబంధించిన ఫీజు (11) సంవత్సరానికి రూ. 2500లకు మించని వృత్తులు వ్యాపారాలపై పన్నులు.

3. కేంద్రంచే విధించబడి రాష్ట్రాలచే వసూలు చేయబడి రాష్ట్రాలే ఉపయోగించుకొనే సుంకాలు:

మారకం బిల్లులు [Exchange Bills], చెక్కులు, ప్రామిసరీనోట్స్, లెటర్స్ ఆఫ్ క్రెడిట్, పాలసీలు, ఇన్సూరెన్స్ షేర్స్ బదిలీలపై స్టాంప్ సుంకం [Stamp Duty], మందులు, టాయిలెట్ సామానులపై ఎక్సైజ్ సుంకాలు [268 వ నింబంధన].

4. కేంద్రమే విధించి కేంద్రమే వసూలు చేసి రాష్ట్రాలకు ఇచ్చే పన్నులు:

1. వ్యవసాయ భూములు మినహా ఇతర వారసత్వ ఆస్తులపై సుంకాలు [Duties on Succession to Property other Agricultural land], (2) వ్యవసాయ భూములు మినహా ఇతర ఆస్తులపై విధించే ఎస్టేట్ డ్యూటీ (3) రైల్వేలు, విమానాలు (Air) లేదా సముద్రాలపై జరిగే రవాణా ప్రయాణాలపై విధించే టెర్మినల్ (Terminal) పన్నులు (4) రైల్వే ఛార్జీలు, సరకులపై విధించే

DRPCU

పన్నులు. (5) వార్తాపత్రికల అమ్మకం, వార్తా పత్రికలలోని ప్రకటనలపై విధించే పన్నులు, (6) వార్తా పత్రికలు మినహా మిగిలిన వస్తువుల క్రయ విక్రయాలపై పన్నులు [ఆ అమ్మకం లేదా కొనుగోలు అంతర్ రాష్ట్ర వ్యాపార, వాణిజ్యాలకు చెందినపుడు మాత్రమే ఈ అంశం వర్తిస్తుంది.] (7) అంతర్‌రాష్ట్ర సరకుల అమ్మకంపై పన్నులు [269 నిబంధన]

5. కేంద్రం విధించి, కేంద్రం వసూలు చేసి కేంద్ర-రాష్ట్రాల మధ్య పంపిణీ చేసే పన్నులు:

1. వ్యవసాయేతర ఆదాయాలపై పన్నులు [270 వ నిబంధన]
2. కేంద్ర జాబితాలో చేర్చబడిన వాటిపై ఎక్సైజ్ డ్యూటీలు (మందులు, టాయిలెట్ ఉత్పత్తులు మినహా) పార్లమెంట్ చట్టం ద్వారా వీలు కల్పించినపుడే ఈ పంపిణీ జరుగుతుంది. [272వ నిబంధన].

6. ఆర్థిక సంఘం [Finance Commission]

కేంద్ర - రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరులను పంపిణీకి సంబంధించి రాష్ట్రపతికి తగు సిఫార్సులు చేసేందుకై మంత్రి మండలి సలహాపై 5 సంవత్సరాల కొక పర్యాయం ఆర్థిక సంఘాన్ని (Finance Commission) రాష్ట్రపతి నియమిస్తాడు. [270, 273, 275, 280 నిబంధనలు ఆర్థిక సంఘం ఏర్పాటుకు సంబంధించినవి]. సాధారణంగా సిఫారసులను కేంద్రం ఆమోదించటం జరుగుతుంది.

7. సహాయక గ్రాంట్స్ [Grants - in - Aid]

కేంద్ర రెవిన్యూల నుండి రాష్ట్రాలకు సహాయక గ్రాంటులు అందించే అంశం కూడా రాజ్యాంగంలో పొందుపరచబడింది. అవసరమున్న రాష్ట్రాలకు పార్లమెంట్ చట్టం ద్వారా సంఘటిత నిధి నుండి [Consolidated Fund] సహాయక గ్రాంట్‌లు ఇవ్వవచ్చు. ఏ రాష్ట్రానికైనా ఆర్థిక సహాయాన్ని అందించాలా? లేదా? అను విషయాన్ని పార్లమెంట్ నిర్ణయిస్తుంది.

BRAOU

షెడ్యూల్ తెగల సంక్షేమానికయ్యే ఖర్చును కేంద్రమే భరిస్తుంది. అందుకవసరమైన గ్రాంటులను రాష్ట్రాలకు కేంద్రం ఇస్తుంది. అదే విధంగా కొన్ని అభివృద్ధి కర పథకాలను చేపట్టటానికిగాను అస్సాం రాష్ట్రానికి ప్రత్యేక సహాయక గ్రాంటులను కేంద్రం ఇవ్వవచ్చు. [275 నిబంధన].

8. కంట్రోలర్ & ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా - ఆడిట్ & అకౌంట్స్ నిర్వహణ:

భారత కంట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ద్వారా కేంద్రం రాష్ట్రాలపై ఆర్థిక పరమైన నియంత్రణను కలిగి ఉంటుంది. కేంద్ర రాష్ట్రాల ఆడిట్-అకౌంట్‌ల నిర్వహణకు ఆయనే బాధ్యత వహిస్తారు. ఇతనిని కేంద్ర మంత్రి మండలి సలహాపై రాష్ట్రపతి నియమిస్తారు. రాష్ట్రాలకు సంబంధించిన లెక్కలు తయారు చేయడానికి అవసరమగు ఫారముల వివరాలను ఇతడే నిర్ణయిస్తాడు.

9. ప్రణాళికా సంఘం:

కేంద్ర-రాష్ట్రాల ఆర్థిక సంబంధాలలో ప్రణాళికా సంఘం కీలకపాత్ర వహిస్తుంది. ఇది పార్లమెంట్‌చే చట్టం ద్వారా ఏర్పడిన రాజ్యాంగేతర సంస్థ. ఈ సంఘం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ప్రధాన మంత్రియే ప్రణాళికా సంఘం చైర్మన్. వైస్ చైర్మన్‌ను, ఇతర సభ్యులను కేంద్రమే

నియమిస్తుంది. పారిశ్రామికీకరణ, ఆర్థికాభివృద్ధి ప్రణాళికాబద్ధమైన అంశాలు కనుక వీటిని చేపట్టటానికి తగిన ఆదాయ మార్గాలు ప్రణాళికల ద్వారా రాష్ట్రాలకు లభిస్తాయి. కేంద్రం నుండి రాష్ట్రాలకు ఆర్థిక సహాయం అందించే విషయంలో ప్రణాళికా సంఘం కీలక పాత్రను నిర్వహిస్తుందనవచ్చు.

10. ఆర్థిక అత్యవసర పరిస్థితి:

దేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడినపుడు 360 నిబంధననుసరించి ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటనను రాష్ట్రపతి జారీ చేయవచ్చు. అప్పుడు రాష్ట్రాల ఆర్థిక పరమైన ముసాయిదా బిల్లులను, ఆర్థిక తీర్మానాలను రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తదుపరి రాష్ట్రపతి ఆమోదానికి పంపవలసి ఉంటుంది. అదే విధంగా వ్యయంలో పొదుపును పాటించాలని రాష్ట్రపతి రాష్ట్రాలకు సూచనలు చేయవచ్చు. అంతేగాక కేంద్రం, రాష్ట్రాల మధ్య ఆదాయాల పంపిణీని రాష్ట్రపతి మార్చవచ్చు.

పై విషయాలన్నిటివల్ల రాష్ట్రాలు తమ ఆర్థిక వనరుల నిమిత్తం కేంద్రంపై ఆధారపడి ఉంటాయని స్పష్టంగా తెలుస్తోంది.

14.7 కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో నూతన ధోరణులు

గత 40 సంవత్సరాల నుండి దేశంలోని అన్ని ప్రాంతాలలోను సంభవిస్తున్న రాజకీయ, ఆర్థిక పరిణామాలను పరిశీలిస్తే-రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచే కేంద్ర-రాష్ట్రాల మధ్య ఘర్షణలు, ఉద్రిక్తతలుకొనసాగుతున్నట్లు స్పష్టం అవుతుంది. అయితే 1950-1967ల మధ్య కాలంలో ఆ ఘర్షణలు అంతగా బహిరంగం కాలేదు. కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఒకే రాజకీయ పార్టీ [భారత జాతీయ కాంగ్రెస్] అధికారంలో ఉండటమే దీనికి కారణం, ఈ కాలంలో కూడ కొన్ని రాష్ట్రాలలో ఎన్నికైన ప్రభుత్వాలను 356 వ నిబంధననుసరించి తొలగించటం జరిగింది. ఉదా: పంజాబ్ (1951), పెప్సు (1953), ఆంధ్ర (1954), ట్రావెన్కూర్ - కొచ్చిన్ (1950). తమకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాలను ఏర్పరిచే అవకాశం ఇవ్వలేదని ఆ రాష్ట్రాలలోని ప్రతిపక్ష పార్టీలు విమర్శించాయి. అదే సమయంలో పశ్చిమ బెంగాల్, బీహార్, పంజాబ్‌లలో కాంగ్రెస్ మద్దతుతో మైనారిటీ ప్రభుత్వాలు ఏర్పరచ బడినాయి. దీనివల్ల ప్రతిపక్షాల విమర్శలకు బలం చేకూరింది. రాష్ట్ర గవర్నర్లు పక్షపాతంతో వ్యవహరించారనే విమర్శ కూడా వచ్చింది. అయితే ఈ కాలంలో కేంద్ర రాష్ట్రాల మధ్య జరిగిన ఘర్షణలు బహిరంగంగా వ్యక్తం కాలేదనవచ్చు. కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉండటం, ప్రధానమంత్రి నెహ్రూనాయకత్వం, కేంద్ర రాష్ట్రాల మధ్య కలహాలు, స్పర్ధలు బహిర్గతం కాకపోవటానికి ప్రధాన కారణాలయ్యాయి.

1964 లో నెహ్రూ మరణించటం, 1967 సార్వత్రిక ఎన్నికల్లో తొమ్మిది రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడటంతో కేంద్ర ప్రభుత్వం అధికారానికి సవాళ్ళు ప్రారంభమయ్యాయి. 1969 లో కాంగ్రెస్‌పార్టీ రెండుగా చీలి పోవటంతో కేంద్రప్రభుత్వ నియంత్రణకు వ్యతిరేకంగా మద్రాస్‌లో డి. ఎ. కె, పంజాబ్‌లో అకాలీదళ్‌ల పోరాటానికి ప్రోత్సాహం లభించింది. అయితే ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగలేదు.

BRAOU

1971 లో ఇందిరాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ దేశం మొత్తంలో తన అధికారాన్ని పునఃస్థాపించుకోవటంలో విజయం సాధించింది. (తమిళనాడు, గోవాలలో తప్ప). 1975 - 77 మధ్య కాలంలో దేశంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించడంతో తిరిగి రాష్ట్రాలపై కేంద్రం ఆధిపత్యం కొనసాగింది. 1977లో అత్యవసర పరిస్థితిలోనే ఎన్నికలు జరిగాయి. కేంద్రంలోను, అనేక రాష్ట్రాలలోను కాంగ్రెస్ ఘోరంగా పరాజయం పొంది జనతాపార్టీ అధికారం చేపట్టడంతో కేంద్రరాష్ట్ర సంబంధాల్లో సహకార సమాఖ్య విధానం ఏర్పడింది. తొమ్మిది రాష్ట్రాలలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలను రద్దు చేయటం మినహాయించి రాష్ట్రాల వ్యవహారాల్లో కేంద్రం జోక్యం చేసికోలేదు.

1980 లో తిరిగి ఇందిరాగాంధీ అధికారంలోకి రావడంతో తిరిగి రాష్ట్రాలపై కేంద్రం ఆధిపత్యం మొదలయింది. 1984 వరకు ఈ విధానం కొనసాగింది. 1983 లో ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడటంతో కేంద్ర, రాష్ట్రాల సంబంధాలలో సంఘర్షణల ఘట్టం తీవ్రస్థాయికి చేరుకొంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చొరవతో విజయవాడ, శ్రీనగర్, కలకత్తా మొదలగు ప్రదేశాలలో ప్రతిషక్షాల సదస్సులు నిర్వహించబడ్డాయి. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను పునఃపరిశీలించాలని, రాష్ట్రాలకు ఎక్కువ పాలనాధికారాలు ఇవ్వాలని, రాష్ట్రాల వ్యవహారాలలో కేంద్రం జోక్యం తగ్గాలని ఆందోళన ప్రారంభమయింది.

కేంద్ర-రాష్ట్ర సంబంధాల్లో నూతన ధోరణులను తెలుసుకోడానికి కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రాల ఫిర్యాదుల [Grievances] ను ముందుగా తెలుసుకోవాల్సి ఉంటుంది. వీటిని రెండు రకాలుగా విభజించవచ్చు. (ఎ) ప్రత్యేకమైనవి, (బి) సాధారణమైనవి. ఇందులో మొదటివి ప్రత్యేకించి ఒక రాష్ట్రానికే చెందినవి, రెండవవి అన్ని రాష్ట్రాలకు చెందినవి.

BRAOU

కేరళ:

1967 మేలో తనకు రావలసిన ఆహార పదార్థాలను కేంద్రం సమృద్ధిగా అందించటం లేదని కేరళ ప్రభుత్వం ఆరోపణలు చేసింది. అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నంబూద్రిపాద్ కేంద్రం కేరళకు ఆహార పదార్థాలను సక్రమంగా, సమృద్ధిగా సరఫరా చేయనట్లైతే వాటిని తమ రాష్ట్రం చైనా నుంచి దిగుమతి చేసుకుంటుందని ప్రకటించాడు. అంతేగాక కేరళ రాష్ట్రం నుండి కేంద్రానికి లభిస్తున్న విదేశీ మారక ద్రవ్యంలో రాష్ట్రానికి వాటా ఇవ్వాలని కూడా డిమాండ్ చేశాడు.

1975 లో తమిళనాడు రాష్ట్రంలో కరువు ఏర్పడగా రాష్ట్ర ప్రభుత్వం నెలకు ఒక లక్ష టన్నుల ఆహారధాన్యాన్ని తమ రాష్ట్రానికి అందించాలని కేంద్రాన్ని కోరింది. కాని కేంద్రం నెలకు ఏడువేలటన్నుల ఆహార ధాన్యాన్ని మాత్రమే సరఫరా చేసింది. తను రాష్ట్రానికి అవసరం అయ్యేవరకు ఆహార ధాన్యాలను అందించకపోతే కేంద్రానికి వ్యతిరేకంగా తిరుగుబాటు వస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కరుణానిధి కేంద్రాన్ని హెచ్చరించారు.

1967 నుండి కేంద్రంతో పశ్చిమ బెంగాల్ సంబంధాలలో తీవ్రస్థాయిలో సంక్షోభం కొనసాగుతున్నది. 1967 లో అధికారంలో ఉన్న రాష్ట్రమంత్రి వర్గాన్ని తొలగించి రాష్ట్రపతి పాలన విధించటం జరిగింది. తదుపరి 1969 లో ఐక్య సంఘటన మంత్రిమండలి ఏర్పడినపుడు రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం అక్రమమని మంత్రి మండలి భావిస్తున్నదని గవర్నర్ ప్రసంగంలో చేర్చటం జరిగింది.

కాని గవర్నర్ అసెంబ్లీలో తన ప్రసంగాన్ని చదివేటప్పుడు ఆ భాగాన్ని వదిలిపెట్టి చదివాడు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ను వెనుకకు పిలిపించుకోవలసిందిగా కేంద్రాన్ని కోరింది. అంతేగాక గవర్నర్ నియామకంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని కూడా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. కాని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కోరికలు రెండింటిని ఆమోదించలేదు.

సాధారణ ఫిర్యాదుల విషయంలో ప్రధానంగా ఐదు సమస్యలు కేంద్ర-రాష్ట్ర సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి. అవి i) గవర్నర్ల నియామకం ii) పన్నులలో రాష్ట్రాలకు వనరులు, వాటాల కేటాయింపు iii) రాష్ట్రాలలో కేంద్రం ఆస్తుల పరిరక్షణ పేరిట కేంద్ర పోలీసు బలగాన్ని వినియోగించటం iv) రాష్ట్రాల స్వయంప్రతిపత్తి v) రాష్ట్రపతిపాలన

గవర్నర్ల నియామకం విషయంలో కేంద్రం అనుసరిస్తున్న విధానంపై రాష్ట్రాలు తీవ్రమైన అభ్యంతరాలను లేవనెత్తుచున్నాయి. ఎన్నికలలో ఓడిపోయిన వ్యక్తులను గవర్నర్లుగా నియమించటం జరుగుతోందని, గవర్నర్లు స్వతంత్ర్యంగా వ్యవహరించకుండా కేంద్రప్రభుత్వం అడుగు జాడల్లో నడుస్తున్నారని వారు నిష్పాక్షికంగా వ్యవహరించటం లేదని ఆరోపణలు గవర్నర్లపై వస్తున్నాయి. రాష్ట్రాల్లో తమకు నచ్చని పార్టీల ప్రభుత్వాన్ని పడగొట్టడంతో గవర్నర్లు కేంద్రంలో అధికారంలోన ఉన్న పార్టీకి సహాయపడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శిస్తున్నాయి. గవర్నర్లను నియమించేటప్పుడు కేంద్రం సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించాలన్న సంప్రదాయాన్ని అనేక సందర్భాలలో కేంద్రం ఉల్లంఘించింది.

పశ్చిమ బెంగాల్‌లో ధర్మవీర, హర్యానాలో చక్రవర్తి, బీహార్‌లో నిత్యానంద కనుంగోలు ఆ రాష్ట్రాల ముఖ్య మంత్రుల అభీష్టానికి వ్యతిరేకంగా గవర్నర్లుగా నియమింపబడ్డారు. 1980 లో ఉత్తరప్రదేశ్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యతిరేకించినప్పటికి సి.పి.ఎన్.సింగ్ గవర్నర్‌గా నియమింపబడ్డారు. 1990 లో జమ్ము కాశ్మీర్, గవర్నర్‌గా జగమోహన్‌ను నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం నియమించినపుడు తన సంప్రదించలేదని ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశాడు.

పై కారణాల దృష్ట్యా గవర్నర్ల నియామకం, వారు వ్యవహరించాల్సిన తీరు తెన్నులపై మార్గ దర్శక సూత్రాలను రూపొందించాల్సిన ఆవశ్యకత ఉందని రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నాయి. ముఖ్యమంత్రుల నియామకం తొలగింపు, రాష్ట్ర శాసనసభల్ని సమావేశపరచటం, వాయిదా వేయటం, రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులకు ఆమోదం తెలపటం లేదా రాష్ట్రపతి ఆమోదం కొరకు రిజర్వుచేయటం రాష్ట్రానికి చెందిన ప్రధాన ఉద్యోగుల నియామకం, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను సిఫారసు చేయటం మొదలగు అనేక విషయాల్లో గవర్నర్లు అనుసరిస్తున్న విధానం వారి నియామక పద్ధతితో ముడిపడిఉండటంవల్ల గవర్నర్ల నియామకానికి సంబంధించి మార్గదర్శక సూత్రాలు రూపొందించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వాల వాదన.

పన్నులలో రాష్ట్రాల వాటాలు, రాష్ట్రాలకు వనరుల కేటాయింపు:

రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా పన్నుల్లో వాటాను రాష్ట్రాలకు ఇవ్వటం లేదనేది రెండవ ఫిర్యాదు. విస్తృత స్థాయిలో చేపట్టవలసిన అభివృద్ధి పథకాలు మరియు సాంఘిక పథకాలను నిర్వహించటానికి రాష్ట్రాలు అధిక ధనం వ్యయం చేయవలసి వస్తున్నది. దీనికై తగు మాచింగ్ గ్రాంట్స్‌ను

BRAOU

కేంద్రం తమకు బదిలీ చేయటం లేదని రాష్ట్రాలు ఫిర్యాదు చేస్తున్నాయి. ప్రస్తుతం అమలో ఉన్న నిధుల కేటాయింపు పద్ధతివల్ల అభివృద్ధి చెందిన రాష్ట్రాలే ఎక్కువ లాభాన్ని పొందుతున్నాయి. వెనుకబడిన రాష్ట్రాలకు తగిన నిధులు లభించటం లేదు. రాజకీయాల ప్రాతిపదికగా కేంద్రం రాష్ట్రాలకు సహాయం అందిస్తుందేమో అన్న అనుమానంతో రాజ్యాంగ నిర్మాతలు స్వతంత్ర ప్రతిపత్తిగల ఆర్థిక సంఘాన్ని ఏర్పరిచారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక చైర్మన్, నల్గురు సభ్యులతో ఆర్థిక సంఘాన్ని రాష్ట్రపతి ఏర్పరుస్తుంటారు. అయితే ఈ ఆర్థిక సంఘం చట్టబద్ధమైన సహాయక గ్రాంటులను [Statutory Grants-in-Aid] ను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటుంది. కాని కేంద్రం రాష్ట్రాలకు కేటాయించే నిధులలో ఎక్కున మొత్తాలు విచక్షణాధికారాన్ని అనుసరించి ఇచ్చే సహాయక గ్రాంటులవుతాయి. అనగా కేంద్రం ఈ నిధులను రాష్ట్రాలకు కేటాయించటంలో తన అభీష్టాన్ని అనుసరించవచ్చునన్నమాట. సాధారణంగా ఇవి ప్రణాళికా సంఘం సిఫారసుల ప్రాతిపదిక మీదనే కేటాయించ బడతాయి. ఆర్థిక సంఘాన్ని రాజ్యాంగం ఏర్పరచగా, ప్రణాళికా సంఘాన్ని కేంద్రం ప్రభుత్వం సృష్టించింది. రాజ్యాంగేతర సంస్థయే ఈ ప్రణాళికా సంఘం. అంతేగాక ప్రణాళికా సంఘం చైర్మన్‌గా ప్రధానమంత్రియే ఉంటాడు. కొందరు క్యాబినెట్ హోదాకల్గిన మంత్రులు కూడా దీనిలో సభ్యులుగా ఉంటారు. ప్రణాళికా సంఘంలో పనిచేసే ఉద్యోగులు కూడా చాలామంది కేంద్ర మంత్రిత్వ శాఖల నుండి తీసుకోబడ్డవారే. ఏ రాష్ట్రానికి ఏ మాత్రం నిధులు ఇవ్వాలో నిర్ణయించేది ప్రణాళికా సంఘమే అయినా, వాస్తవంగా ఆ నిర్ణయాన్ని కేంద్రప్రభుత్వమే చేస్తుంది. దాదాపు రాష్ట్రాలకు చెందిన అభివృద్ధి పథకాలన్నీ ప్రణాళికా సంఘంతో ప్రమేయం కల్గియే ఉంటాయి. ప్రణాళికా సంఘం ఆర్థిక నియంత్రణాధికారంలో కేంద్రానికి రాష్ట్రాలు లోబడేటట్టు చేస్తున్నదన్న ఆలోచన రాష్ట్ర ప్రభుత్వాలకు ఏర్పడుతున్నది. కనుక ప్రణాళికా సంఘాన్ని కేంద్ర నియంత్రణలో ఉంచకుండా అది స్వతంత్రంగా వ్యవహరించేటట్టు చూడాలని అనేకమంది అభిప్రాయపడుతున్నారు. ఈ కారణాలన్నిటివల్ల కేంద్రం నుండి రాష్ట్రాలకు లభించే నిధుల మొత్తాన్ని పెంచాలని, అందుకు కేంద్రం, రాష్ట్రాల మధ్య ఇంతవరకు కొనసాగుచున్న ఆర్థిక సంబంధాలను పునఃపరిశీలించాల్సి ఉంటుందని రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి.

రాష్ట్రాలలోని కేంద్ర ఆస్తుల పరిరక్షణ పేరిట కేంద్రం రాష్ట్రంపై పోలీస్ బలగాన్ని వినియోగించటం:

రాష్ట్రాలలో నెలకొనియున్న కేంద్ర ప్రభుత్వ ఆస్తిపాస్తుల రక్షణ నిమిత్తం ప్రతి రాష్ట్రంలోను కేంద్ర పోలీసు బలగం [Central Reserve Police] ఉంచ బడుతుంది. రాష్ట్రాలలో సమ్మెలు, హర్తాళ్ళు మొదలైన ఆందోళనలు జరిగే సమయాల్లో కేంద్ర ప్రభుత్వ ఆస్తుల [రైల్వేలు, తంతితపాల మొదలైనవి.] రక్షణ కొరకై ఈ సి.ఆర్. పి. బలగాన్ని ఉపయోగించటం జరుగుతుంది.

రాజ్యాంగం ప్రకారం శాంతి భద్రతల నిర్వహణ రాష్ట్ర జాబితాలోని అంశం కనుక రాష్ట్రాలు కోరితేనే కేంద్రం ఈ సి.ఆర్.పి దళాన్ని ఉపయోగించాల్సి ఉంటుందని రాష్ట్రాల దృక్పథం. తమ అనుమతి లేకుండానే కేంద్రం ఈ దళాలను తమ రాష్ట్రంలో వినియోగిస్తున్నదని అనేక రాష్ట్రాలు ముఖ్యంగా కాంగ్రేసేతర పక్షాలు అధికారంలో ఉన్నవి అభియోగంను మోపుతున్నాయి. ఉదా: 1968 సెప్టెంబర్ 19న దేశమంతటా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు జరిపిన సమ్మె సందర్భంగా కేరళలో హింసాకాండ ప్రబలింది. అప్పటి హోమ్‌శాఖా మంత్రి వై.బి. చవాన్ కేంద్ర రిజర్వు పోలీస్ బలగాన్ని పంపి కేంద్రం ఆస్తులపై విధ్వంసకాండను అదుపులోకి తేగలిగారు. అయితే తమ ప్రభుత్వాన్ని

RRAOU

సంప్రదించకుండా, కనీసం తమకు ముందుగానైనా తెలియజేయకుండా కేంద్రం ఆ చర్య తీసుకొన్నదని అప్పటి కేరళ ముఖ్యమంత్రి నంబూద్రి పాద్ కేంద్రానికి నిరసన తెలియజేశారు. దౌర్జన్యం జరిగిన వ్యక్తులపై కఠిన చర్యలను తీసుకోవాల్సిందని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరగా, రాష్ట్ర మంత్రి మండలి నమ్మెతో సంబంధం లేని వారిపై రాష్ట్ర హైకోర్టు అనుమతితో నోటీసులు జారీ చేయవలెనని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న ఈ చర్య చట్ట వ్యతిరేకమని, కేంద్ర వ్యతిరేక చర్య అనీ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించింది.

1969 లో పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టుపార్టీకి విధేయులైన కొందరు ఉద్యోగులు రాష్ట్రంలో బంద్‌లు, ఘెరావ్‌లు నిర్మహిస్తున్నప్పుడు కేంద్రం రాష్ట్రానికి సి.ఆర్.పి. దళాలను పంపింది. కేంద్రం తీసుకొన్న ఈ చర్యకు రాష్ట్ర ప్రభుత్వం నిరసన తెలియజేసింది.

1968 లో మద్రాస్ (నేటితమిళనాడు) రాష్ట్రంలో విద్యార్థులు హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టి రాజ్యాంగ ప్రతిని తగలపెడ్తామని, జాతీయ జెండాను, జాతీయ గీతాన్ని వదిలి వేస్తామని బెదిరించగా కేంద్రం ఆ రాష్ట్రానికి సి.ఆర్.పి. దళాన్ని పంపింది. ఆ రాష్ట్రంలో అప్పుడు అధికారంలో ఉన్న డి. ఎం. కె. ప్రభుత్వం కేంద్రం తీసుకొన్న చర్యను తీవ్రంగా వ్యతిరేకించింది.

అదే విధంగా పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం కూడా తమ రాష్ట్రానికి సి.ఆర్.పి. దళాన్ని పంపటాన్ని వ్యతిరేకించింది.

రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి:

BRAOU

కేంద్ర-రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కల్గిస్తున్నదనేది కేంద్రంపై రాష్ట్రాల మరొక అభియోగం. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారాలలో అనేక విధాలుగ జోక్యం చేసుకుంటున్నదని, దీనివల్ల రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కల్గి సమాఖ్య ప్రభుత్వ విధాన స్వరూపమే మారి ఏక కేంద్ర ప్రభుత్వ వ్యవస్థ అవుతున్నదని అనేక విమర్శలు వస్తున్నాయి. కేంద్రీకృత ధోరణులను అరికట్టడానికి రాష్ట్రాలకు చెందిన నాయకులు అధిక అధికారాలను రాష్ట్రాలకు ఇవ్వాలని కోరడం ప్రారంభించారు.

రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన:

రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ ప్రభుత్వ వైఫల్య కారణంగా ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశ పెట్టటానికి 356 నిబంధన కేంద్రానికి అధికారం కల్పిస్తున్నది. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ తన ప్రతి పక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను పడగొడ్డటానికి ఈ అధికరణను దుర్వినియోగం చేస్తున్నదనేది రాష్ట్రాలు కేంద్రానికి వ్యతిరేకంగా చేస్తున్న విమర్శల్లో మరొకటి. కేంద్రంలోని పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావటానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించుకోవటానికి అధికరణాన్ని ఒక ఆయుధంగా ఉపయోగించుకుంటున్నదని కూడా రాష్ట్రాలు కేంద్రాన్ని విమర్శిస్తున్నాయి.

కేంద్ర - రాష్ట్రాల మధ్య శాసన, పరిపాలన, న్యాయ సంబంధమైన అధికారాల పునర్విభజన జరగాలనే డిమాండ్ ఇటీవల కొన్ని రాష్ట్రాలు లేవనెత్తాయి. దాదాపు దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలు అంటే - కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, పంజాబ్‌లో అకాలీదళ్, తమిళనాడులో డి.ఎం.కె. అన్నా డి. ఎం.కె. లు ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం - ఈ డిమాండ్‌ను బలపరిచాయి. మార్క్సిస్టు పార్టీ జాతీయస్థాయి పార్టీ అయినా పశ్చిమ బెంగాల్, త్రిపుర, కేరళ రాష్ట్రాలకే పరిమితం అయింది. ఆ పార్టీ కూడా కేంద్ర-రాష్ట్రాల మధ్య అధికారాలను తిరిగి విభజించాలనే డిమాండ్‌నే బలపరుస్తున్నది.

కేంద్రపార్టీ ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రాల పట్ల అనుసరిస్తున్న విచక్షణారహిత విధాన ఫలితంగానే కేంద్ర-రాష్ట్రాల సంబంధాలలో ఉద్రిక్తతలు ఏర్పడుతున్నాయని తెలుస్తున్నది. పంజాబ్‌లో ఖలిస్తాన్ ఆందోళన, పశ్చిమబెంగాల్‌లో గూర్ఖాలాండ్, అస్సాంలో బోడోలాండ్ ఆందోళనలు ఆ రాష్ట్రాల పట్ల కేంద్రం అనుసరించిన, అనుసరిస్తున్న వైఖరుల ఫలితాలేనన్న విమర్శలున్నాయి. ఒక్కొక్కప్పుడు కేంద్ర ప్రభుత్వం నియంత్రణ పరిధికి మించిన కారకాలు కూడా ఈ ఉద్రిక్తతలను కల్గిస్తున్నాయని కూడా చెప్పవచ్చు. ఉదాఃఅస్సాంలో విదేశీయుల సమస్య కేంద్ర-రాష్ట్రాలు రెండింటికీ క్లిష్టమైన పరిస్థితిని ఏర్పరచింది. ఈ విధంగా కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలకు కారకాలనేకం ఉన్నాయి. అవి ఒక రాష్ట్రానికి, మరొక రాష్ట్రానికి వేరు వేరుగా కూడా ఉంటాయి.

14.8 కేంద్ర-రాష్ట్ర సంబంధాలు : సంస్కరణల ప్రతిపాదనలు

BRAOU

సమాఖ్య వ్యవస్థలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలు చాలా ఆసక్తికరమైన అంశం. దేశంలో రాజకీయ పార్టీల స్వరూప స్వభావాలలో వచ్చిన మార్పులవల్ల, ఆర్థిక రంగంలో చేపట్టిన విప్లవాత్మక పథకాల వల్ల, ప్రణాళికా సంఘం లాంటి ఉన్నతస్థాయి సంస్థలు నిర్వర్తిస్తున్న విధుల వల్ల ఈ విషయం మరింత ప్రాధాన్యం సంతరించుకున్నది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఒకే పార్టీ పాలించే పరిస్థితి అంతం కావడంతో సమాఖ్య వ్యవస్థలో కేంద్రం, రాష్ట్రాల మధ్య హక్కులు, బాధ్యతలు నిర్ధారణపై సంఘర్షణలు ప్రారంభమయ్యాయి. గత 40 సంవత్సరాలలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో కల్గిన అనుభవాల దృష్ట్యా అనేక కమీషన్లు రాజకీయ నాయకులు, రాజనీతి తత్త్వవేత్తలు పలు సూచనలు చేశారు.

ఇప్పటి వరకు జాతీయ స్థాయిలో రెండు పర్యాయాలు కేంద్ర-రాష్ట్ర సంబంధాలను సమీక్షించటం జరిగింది. (1) ఎం.సి. సెతల్వాడ్ అధ్యక్షతనగల అధ్యయన బృందం (Study Team) రూపొందించిన మూలపత్రం ఆధారంగా పాలనా సంస్కరణల సంఘం చేసిన సిఫారసులు (2) జస్టిస్ సర్కారియా అధ్యక్షతన నియమించబడ్డ కమీషన్ చేసిన సిఫారసులు.

పాలనా సంస్కరణల సంఘం చేసిన సిఫారసులు:

సాధారణ పరిస్థితుల్లో కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారాల్లో జోక్యం చేసుకోరాదు. అత్యవసర పరిస్థితులలో కూడ రాష్ట్ర జాబితాలోని అంశాలపై కేంద్రానికి పరిమిత అధికారం మాత్రమే ఉండాలి.

రాష్ట్రాలు చేపట్టే ఉత్పాదక శక్తిగల ప్రణాళికా పథకాలకు మాత్రమే కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు రుణ సహాయం అందించాలి. ఒక పథకం ఉత్పాదక శక్తిని నిర్ణయించే అధికారం ప్రణాళికా సంఘానికే ఉండాలి. జాతీయ ప్రణాళికా పథకాల క్రింద రాష్ట్రాలు కేంద్రానికి చెల్లించే రుణాల విషయంలో నిపుణుల కమిటీని ఏర్పరచాలి. ఆ కమిటీ అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సిఫారసులు చేయాలి.

రాష్ట్రాల మధ్య ప్రణాళికా గ్రాంటుల విభజనను ఆర్థిక సంఘం నిర్ణయించాలి. ప్రణాళికా సంఘం లోని ఒక సభ్యున్ని ఆర్థిక సంఘంలో నియమించటం ద్వారా రెండు సంఘాల మధ్య సమన్వయం ఏర్పరచాలి.

కేంద్ర-రాష్ట్రాల మధ్యగాని, లేదా రాష్ట్రాల మధ్యగాని విభేదాలు ఏర్పడితే వాటిని పరస్పర చర్చలు, సంప్రదింపుల ద్వారానే పరిష్కరించాలి.

రాజ్యాంగంలోని 263 వ నిబంధన ప్రకారం అంతర్ రాష్ట్ర సమితి (Inter State Council) ని ఏర్పరచాలి. దీనికి ప్రధాన మంత్రి అధ్యక్షుడుగా, ఆర్థిక మంత్రి, హోమ్ మంత్రి, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు, జోనల్‌కౌన్సిల్ నుండి ఒక ప్రతినిధి సభ్యులుగా ఉండాలి.

మంత్రివర్గం మెజారిటీ శాసనసభ్యుల విశ్వాసాన్ని కోల్పోయిందని గవర్నర్ భావించినపుడు వెంటనే శాసనసభను సమావేశపరిచి మంత్రి మండలికి మెజారిటీ శాసనసభ్యుల మద్దతు ఉందా లేదా అనే విషయాన్ని పరిశీలించాలి.

రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థనపైనగాని తనంతట తానుగా కాని కేంద్ర ప్రభుత్వం పౌర ఉద్యోగుల సహాయం కొరకు సైనిక దళాలను వినియోగించవచ్చు.

BRAOU

అంతర్‌రాష్ట్ర నదీ జలాల వినియోగంలో ఏర్పడే వివాదాలను మూడు సంవత్సరాల కాలవ్యవధిలో మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించాలి. ఈ కాలపరిమితి ముగిసిన తదుపరి నిర్బంధ మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారం చేయడానికి పూనుకోవాలి.

కేంద్ర-రాష్ట్రాల మధ్యగల సంబంధాలను సమీక్షించి తగు సూచనలు చేయటానికి కేంద్రం నియమించిన సర్కారియా కమీషన్ కంటె ముందే రాష్ట్రాల స్థాయిలో కూడ కొన్ని రాష్ట్రాలు ప్రత్యేక కమీషన్లను నియమించాయి. (i) 1970 లో తమిళనాడు ప్రభుత్వం పి.వి. రాజమన్నార్ అధ్యక్షతన ముగ్గురు సభ్యులుగల ఒక కమిటీని నియమించింది. (ii) 1977 లో పశ్చిమ బెంగాల్ మంత్రి మండలి కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి మోమోరాండమని సమర్పించింది.

రాజమన్నార్ కమిటి సిఫారసులు:

(ఎ) ప్రధానమంత్రి అధ్యక్షుడుగా రాష్ట్ర ముఖ్యమంత్రులు లేదా వారి ప్రతినిధులతో కూడిన అంతర్ రాష్ట్ర మండలిని నెలకొల్పాలి. ఈ మండలి అనుమతి లేకుండా కేంద్రం రాజ్యాంగంలోని 25 6, 257, 239, (2) నిబంధనల ప్రకారం రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వకూడదు. అదే విధంగా ఈ మండలి అనుమతి పొందిన తర్వాతే జాతీయ ప్రాధాన్యం కలిగిన లేదా రాష్ట్రాల

శ్రేయస్సుని ప్రభావితం చేసే ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టాలి. సాధారణంగా ఈ మండలి చేసే సిఫారసులను కేంద్ర-రాష్ట్రాల ప్రభుత్వాలు పాటించాల్సి ఉంటుంది. ఏ కారణం చేత నయినా కేంద్ర ప్రభుత్వం ఈ మండలి సూచనలను తిరస్కరిస్తే ఆ సూచనలలోని విషయాలను, వాటిని తిరస్కరించడానికి కారణాలను పార్లమెంట్‌కు నివేదించాలి. రాష్ట్ర ప్రభుత్వాలయితే రాష్ట్ర శాసనసభకు నివేదించాలి.

(బి) రాజ్యాంగంలో పొందు పరచబడి కేంద్ర, రాష్ట్రాలకు చెందిన అధికారాల జాబితాను పునఃపరిశీలించడానికి ఒక ఉన్నతస్థాయి కమీషన్‌ను నియమించాలి.

(సి) శాసన నిర్మాణం, పన్నుల విధింపు విషయంలో అవశిష్టాధికారాన్ని రాష్ట్ర శాసనసభలకే ఇవ్వాలి.

(డి) రాష్ట్రాలలో అధికారంలో ఉన్న ప్రభుత్వాల సమ్మతి లేకుండా రాష్ట్రాలకుగాని, రాష్ట్ర సంస్థలకుగాని కేంద్రం బాధ్యతలను అప్పగిస్తూ పార్లమెంటు చట్టం చేయరాదు.

(ఇ) ప్రస్తుతం కొనసాగుతున్న ప్రణాళికా సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో శాస్త్రీయ, సాంకేతిక, వ్యవసాయ, ఆర్థిక విషయాల్లో నిపుణులతో కూడిన, చట్టబద్ధ, స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థనొక దాన్ని ఏర్పాటు చేయాలి.

(ఎఫ్) ఆర్థిక వ్యవహారాల సంఘానికి శాశ్వత ప్రాతిపదిక కల్పించాలి. ఆర్థిక సంఘం చేసిన సూచనలను కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పాటించే విధంగా రాజ్యాంగంలో నిబంధనలను పొందుపరచాలి.

(జి) రాష్ట్రాలు కేంద్రంపై ఎక్కువగా ఆధారపడకుండా ఉండేందుకుగాను, అవి విధించే పన్నులను, వాటికి సంబంధించిన ఆదాయాల పంపిణీని అధికం చేయాలి.

(హెచ్) జాతీయ ప్రాముఖ్యం కల్గిన బారీ పరిశ్రమలపైన, వందకోట్ల రూపాయలకు మించిన పెట్టుబడి ఉండే పరిశ్రమలపై మాత్రమే కేంద్ర నియంత్రణ ఉండాలి. రాష్ట్రాలలో ప్రైవేట్ మరియు సహకార రంగాలలోనూ తమ పరిశ్రమలను స్థాపించటానికి లైసెన్సులిచ్చే అధికారాన్ని రాష్ట్రాలకు ఇవ్వాలి.

(ఐ) శాసనసభలో మెజారిటీ సభ్యులు బలపరిచిన వ్యక్తినే గవర్నర్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నియమించాలి. ఏ రాజకీయ పార్టికి శాసనసభలో మెజారిటీ లేనపుడు శాసనసభను సమావేశపరచి సభ ఎన్నుకొన్న వ్యక్తినే ముఖ్యమంత్రిగా నియమించాలి.

(జె) రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర శాసనసభ విశ్వాసాన్ని కోల్పోయినట్టు గవర్నర్ భావిస్తే వెంటనే శాసన సభను సమావేశపరచి సభలో తన మెజారిటీ రుజువు చేసుకొనే అవకాశాన్ని ముఖ్యమంత్రికి ఇవ్వాలి.

(కె) రాష్ట్రాలలో రాజ్యాంగ పరమైన చిక్కులు తలెత్తినపుడు తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తున్న 356, 357 నిబంధనలను తొలగించి కేంద్ర పాలక షట్కం చర్యల నుండి రాష్ట్రప్రభుత్వాలకు తగురక్షణను కల్పించాలి.

(ఎల్) రాజ్యసభలో జనాభాతో సంబంధం లేకుండా ప్రతిరాష్ట్రానికి సమాన ప్రాతినిధ్యాన్ని కల్పించాలి. రాజ్యసభకు 12 మందిని నామినేషన్ పద్ధతిలో రాష్ట్రపతి నియమించే విధానాన్ని రద్దుచేయాలి.

BRAOU

(ఎమ్) రాష్ట్రాల మధ్య సరిహద్దుల విషయంలో వివాదం ఏర్పడప్పుడు ఆ రాష్ట్రాల అనుమతితోనే కేంద్రం జోక్యం చేసుకోవాలి. ఉన్నత స్థాయికి చెందిన న్యాయవిచారణ సంఘం మాత్రమే యిట్టి వివాదాలపై విచారణ జరిపి తీర్పు చెప్పాలి. ఆ తీర్పును ఆ రాష్ట్రాలు తప్పనిసరిగ ఆమోదించాలి.

(ఎన్) కేంద్ర మంత్రి మండలి సభ్యుల్ని నియమించేటప్పుడు ఏ ఒక్క రాష్ట్రానికి ఆ మంత్రిమండలి సభ్యుల సంఖ్యలో $\frac{1}{6}$ వ వంతుకు మించి ప్రాతినిధ్యం ఇవ్వరాదు.

పశ్చిమ బెంగాల్ మెమోరాండం:

కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మంత్రిమండలి 1977 లో ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి మెమోరాండంను సమర్పించింది. ఆ మెమోరాండంలో పొందుపరచిన ముఖ్యమైన అంశాలు ఇచ్చట వివరంగా పేర్కొంటున్నాం.

(ఎ) కేంద్ర-రాష్ట్రాల అధికారాలనూ, విధులను స్పష్టంగా నిర్వచించాలి. అందుకు రాజ్యాంగాన్ని కూడా సవరించాలి. కేంద్రం అధికారాలు రక్షణ, విదేశీ వ్యవహారాలు, విదేశీ వ్యాపారం, కరెన్సీ, కమ్యూనికేషన్లు, ఆర్థిక సమన్వయాలకే పరిమితం కావాలి. మిగిలిన అన్ని అధికారాలను రాష్ట్రాలకు ఇవ్వాలి. రాష్ట్రాల అధికారాలలో కేంద్రం జోక్యం చేసుకోరాదు.

(బి) రాష్ట్రాల అధికారాలలో జోక్యం చేసుకోవడంలో కేంద్ర ప్రభుత్వానికి ఉపయోగపడే అఖిల భారత సర్వీసులు, కేంద్ర రిజర్వు పోలీస్, సరిహద్దు రక్షకదళం మొదలగువాటిని రద్దుచేయాలి.

(సి) ఆర్థిక సమన్వయ సాధనలో కీలకపాత్ర వహించే ప్రణాళికా సంఘం, జాతీయాభివృద్ధి మండలికి రాజ్యాంగబద్ధ ప్రతిపత్తి కల్పించాలి.

(డి) కేంద్ర రెవిన్యూలలో 75% ను కేంద్రం విభజిత ఫూల్‌లోకి బదిలీ చేయాలి.

(యి) రాజ్యసభలో అన్ని రాష్ట్రాలకు సమానమైన ప్రాతినిధ్యం కల్పించాం.

(ఎఫ్) అంతర్‌రాష్ట్ర నదీ జలాల వివాదాలన్నింటినీ సుప్రీంకోర్టుకే నివేదించాలి.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కేంద్రానికి సమర్పించి ఈ నివేదికలోని అంశాలు చాలావరకు కేంద్రాన్ని బలహీన పరిచేవిగా ఉండటం వల్ల కేంద్రప్రభుత్వం దానిపై ప్రతిస్పందించలేదు.

సర్కారియా కమీషన్:

1967 లో నాల్గవ సార్వత్రిక ఎన్నికల తదుపరి అనేక రాష్ట్రాలలో కాంగ్రేసేతర ప్రతిపక్షాలతో కూడిన సంకీర్ణ మంత్రివర్గాలు ఏర్పడ్డాయి. దాంతో కేంద్ర రాష్ట్రాలమధ్య అధికారాల పంపిణీని పునఃపరిశీలించాలనే డిమాండ్ ప్రారంభం అయింది. ఆ డిమాండ్ 1983 నాటికి మరింత ఉధృతమయింది. దేశంలోని అనేక రాష్ట్రాలలో కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఏర్పడటం అధికం అయినకొద్ది కేంద్ర-రాష్ట్రాల మధ్య పరిపాలన, ఆర్థిక సంబంధాల విషయంలో వివాదాలు కూడా ఎక్కువయ్యాయి. దక్షిణాది రాష్ట్రాలయిన ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో కాంగ్రెస్ అధికారం కోల్పోయి

BRAOU

ప్రతిపక్షాలు అధికారంలోకి వచ్చాయి.1983 మార్చి 20న బెంగుళూర్‌లో దక్షిణాది రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేంద్ర పాలిత ప్రాంతమయిన పాండిచ్చేరిల ముఖ్యమంత్రులు ఆ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల మండలి ఒకటి ఏర్పరచబడింది. ఈ మండలిని ఏర్పరచటం కేంద్ర ప్రభుత్వాన్ని కలవర పెట్టింది. దీంతో కేంద్ర-రాష్ట్ర సంబంధాలను పునఃపరిశీలించాల్సిన ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. 1983 మార్చి 24న కేంద్ర ప్రభుత్వం కేంద్ర-రాష్ట్ర సంబంధాలను పునఃపరిశీలించి సమీక్షించి తగు సూచనలను చేయటానికి సుప్రీంకోర్ట్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్. ఎస్. సర్కారియా అధ్యక్షతన బి. శివరామన్, ఎస్. ఆర్. దాస్ సభ్యులుగా త్రిసభ్య సంఘం ఒక దాన్ని నియమిస్తున్నట్లు పార్లమెంట్‌లో ప్రకటించింది. రాజ్యాంగ మౌలిక స్వరూపానికి, దేశసమగ్రతకు భంగం కలగని రీతిలో కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, వాటి అధికారాలు, విధులలో చేయవలసిన మార్పులు, చేర్పులు సూచించవలసిందని కేంద్రప్రభుత్వం సర్కారియా కమీషన్‌ను కోరింది.

సర్కారియా కమీషన్ 1983, జూన్ నుండితన పని ప్రారంభించి, 5 సంవత్సరాలు కృషి చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, రాజ్యాంగ నిపుణులు మరియు ప్రముఖ వ్యక్తులతో సంప్రదింపులు జరిపి 1988 ప్రారంభంలో 1579 పేజీలతో ఒక నివేదికను సమర్పించింది. ఆ నివేదికలో కార్యనిర్వాహక, శాసన, పరిపాలన, ఆర్థిక తదితర విషయాలకు సంబంధించి 247 సిఫారసులు చేర్చబడ్డాయి.

BRAOU

సర్కారియా కమీషన్ తన నివేదికలో మౌలికంగా ప్రస్తుతం కొనసాగుతున్న వ్యవస్థనే కొన సాగించాలని అభిప్రాయపడింది. అయితే కేంద్ర-రాష్ట్ర సంబంధాలను మెరుగుపరచటానికి కమీషన్ ప్రత్యామ్నాయ సూచనలను చేసింది. దృఢమైన కేంద్రం, స్వయం పాలనాధికారాలుగల రాష్ట్రాలు అనే రెండు దృక్పథాలను సమన్వయించడానికి కమీషన్ ప్రయత్నించింది.

సర్కారియా కమీషన్ చేసిన సిఫారసులను ఈ కింది విధంగా విభజించవచ్చు.

(ఎ) సంస్థాపరమైన మార్పులు (బి) అధికారాల పంపిణీలో మార్పులు (సి) రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడం (డి) గవర్నర్ల నియామకంలో మార్గదర్శక సూత్రాలు (యి) న్యాయమూర్తుల నియామకంలో మార్గదర్శక సూత్రాలు (ఎఫ్) రాష్ట్రాలకు సాయుధ దళాలను పంపడం (జి) పరిపాలనా సంబంధమైన మార్పులు (హెచ్) ఆర్థిక సంబంధాలలో మార్పులు (ఐ) స్థానిక భాషలు (జె) ఇతరాలు.

సంస్థాపరమైన మార్పులు:

సర్కారియా కమీషన్ దేశ ఐక్యత, సమగ్రతల పరిరక్షణ కోసం దృఢమైన కేంద్రం ఉండాలనే వాదాన్ని సమర్థించి రాష్ట్రాలకు అధిక పాలనాంశములను బదిలీ చేయడాన్ని వ్యతిరేకించింది. కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని పెంపొందించడానికి వివిధ సంస్థలను పటిష్టం చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని చెబుతూనే మౌలికంగా నిర్మాణ పరమైన పునర్ పరిశీలన అవసరం లేదని కమీషన్ పేర్కొంది. సర్కారియా కమీషన్ సూచించిన సంస్థా పరమైన మార్పులు కొన్ని ఈ దిగువ పేర్కొనబడినాయి.

అంతర్ రాష్ట్ర మండలి (Inter State Council) ను ఏర్పరచటం:

కేంద్రం, రాష్ట్రాల మధ్య వైషమ్యాలను తొలగించేందుకు 253 వ నిబంధనను అనుసరించి అంతర్ రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలని కమీషన్ సిఫారస్ చేసింది. ఈ మండలి కేంద్ర-రాష్ట్రాల మధ్య తలఎత్తే వివాదాలను దర్యాప్తుచేసి తగు సలహాలు ఇస్తుంది. ఈ అంతర్ రాష్ట్ర మండలి కొన్ని లేదా అన్ని రాష్ట్రాలకు లేదా కేంద్రానికి ఆసక్తి ఉన్న విషయాలను దర్యాప్తు చేసి చర్చించవచ్చు.

జాతీయాభివృద్ధి మండలిని (National Development Council) విస్తృత పరచటం:

జాతీయాభివృద్ధి మండలికి రాజ్యాంగ బద్ధ ప్రతిపత్తి కల్పించాలని, సంవత్సరానికి రెండు పర్యాయాలు దాని సమావేశాలు ఏర్పాటు చేయాలని కమీషన్ సిఫారసు చేసింది. జాతీయాభివృద్ధి మండలి సమావేశాలను ప్రణాళికా సంఘం ఏర్పాటు చేయటం సరికాదని, దీనివల్ల ఈ మండలి ఏర్పాటు లక్ష్యం నెరవేరదని, జాతీయాభివృద్ధి మండలి పరిధిని విస్తృత పరచి దాని పేరును "జాతీయార్థికాభివృద్ధి మండలి" (National Economic Development Council) గా మార్చాలని కూడా కమీషన్ సిఫారసు చేసింది.

జోనల్ కౌన్సిళ్ళకు శాశ్వత సచివాలయం ఏర్పాటు:

1957 లో ఏర్పాటు చేయబడ్డ జోనల్ కౌన్సిళ్ళకు ప్రతి ఒక్క దానికి శాశ్వత సచివాలయం ఏర్పాటు చేయాలని కమీషన్ సూచించింది. ప్రస్తుతం అన్ని జోనల్ కౌన్సిళ్ళకు కేంద్ర హోమ్‌శాఖ మంత్రి శాశ్వత చైర్మన్‌గా ఉంటున్నాడు. ఈ విధానానికి బదులు రోటేషన్ పద్ధతిలో రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఈ కౌన్సిళ్ళ అధిపతులుగ ఉండటం మంచిదని కూడా కమీషన్ భావించింది.

BRAOU

ప్రణాళికా సంఘంలో తేవలసిన మార్పులు:

కేంద్రం రాష్ట్రాలు పరస్పరం సహకరించుకొనే విధంగా అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి అమలు చేయాలని కమీషన్ సిఫారసు చేసింది. పధకాల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా పాత్ర కల్పించాలని పేర్కొంది. అప్పుడే ప్రణాళికా రూప కల్పనలో తాము కూడ సమాన భాగస్వాములం అనే భావం రాష్ట్రాలకు ఏర్పడుతుంది. ప్రణాళికా సంఘాన్ని అర్ధవంతం చేయటానికి అది కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయ సంస్థగా వ్యవహరించేట్టు చేయడానికి ప్రముఖ ఆర్థిక నిపుణులొకరిని ఉపాధ్యక్షుడుగా నియమించే పద్ధతిని అనుసరించాలని కూడా కమీషన్ సిఫారసు చేసింది.

అధికారాల పంపిణీలో మార్పులు:

కేంద్ర ప్రభుత్వ అధికారాలను రక్షణ, విదేశీ వ్యవహారాలు, కరెన్సీ, కమ్యూనికేషన్లకు మాత్రమే పరిమితం చేయాలన్న సూచనను కమీషన్ ఆమోదించలేదు. అదే విధంగా విద్య, అడవులను తిరిగి రాష్ట్ర జాబితాకు బదిలీ చేయాలనే సూచనను కూడ కమీషన్ ఆమోదించలేదు. అయితే కేంద్రం మరియు రాష్ట్ర జాబితాలలోని అవశేషాధికారములపై కేంద్రానికిగల ఏకపక్ష అధికారానికి బదులు వాటిని గుర్తించి ఉమ్మడి జాబితాలో చేర్చి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండింటికీ వాటిపై అధికారం ఉండేట్టుగా రాజ్యాంగాన్ని సవరించాలని కమీషన్ సూచించింది. ఉమ్మడి జాబితాలోని అంశాలపై

శాసనాలు చేసేప్పుడు కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదించే విధానాన్ని ప్రారంభించాలని కూడా సూచించింది. పన్నులకు సంబంధించిన వ్యవహారాలలో అవశేషాధికారాలు కేంద్రం ఆధిపత్యంలోనే కొనసాగాలని కూడా సూచనను చేసింది.

రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడం:

రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను విధించటాన్ని కమీషన్ సమర్థించింది. అయితే దాన్ని విధించటంలో సంయమనం ఉండాలని, మరియే ఇతర పద్ధతిలోనూ రాష్ట్ర రాజ్యాంగ యంత్రాంగం పనిచేయటం సాధ్యం కాదని తేలితే తప్ప రాష్ట్రపతి పాలనకు సంబంధించిన రాజ్యాంగపు 356 నిబంధనను అమలు చేయరాదని, ఈ విషయంలో గవర్నర్ నివేదికను అధికార పత్రంగా పరిగణించాలని, రాష్ట్రపతి పాలన విధింపును సమీక్షించే అధికారం న్యాయస్థానాల కుండాలని కమీషన్ సూచించింది. 1950 నుండి తన నివేదికను రూపొందించేంత వరకు వివిధ రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించిన విధానాన్ని అధ్యయనం చేసిన కమీషన్ 1950 నుండి 1964 సంవత్సరాల మధ్య ఎనిమిది పర్యాయాలు మాత్రమే 356 నిబంధనను వినియోగించటం; 1965 నుండి నివేదికను రూపొందించిన మధ్యకాలంలో 69 పర్యాయాలు వినియోగించటం జరిగిందని విపులంగా పేర్కొంది. ఈ అధ్యయనం ఆధారంగా ఏఏ సందర్భాలలో ఈ అధికరణాన్ని ఉపయోగించటం సమంజసంగా ఉంటుందో కమీషన్ స్పష్టంగా పేర్కొంది. అవి:

i) రాజకీయ సంక్షోభం లేదా ప్రతిష్ఠంభన ఏర్పడినపుడు అంటే సుస్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పరచే అవకాశం లేకపోవటం.

ii) రాష్ట్ర ప్రభుత్వం విదేశీ శక్తులతో చేతులు కలిపిగాని, స్వయంగాకాని హింసాత్మకమైన తిరుగుబాటును ప్రోత్సహించడం అంటే విద్రోహ చర్యకు పూనుకోవటం.

iii) ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు లేదా అంటువ్యాధులు ప్రబలినపుడు ఏర్పడిన పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కోలేనపుడు.

iv) కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రాజ్యాంగ బద్ధమైన ఆదేశాలను అమలు చేయక పోయినా లేదా అమలు చేయటంలో వైఫల్యం చెందిన సందర్భాలలో

గవర్నర్ నివేదికను రహస్య పత్రంగా పరిగణించరాదని, రాష్ట్రపతి పాలన విధించటానికి ముందు సంబంధిత రాష్ట్రానికి నిర్దిష్ట రూపంలో ఒక హెచ్చరికను చేయాలని, ఆ హెచ్చరిక పనిచేయక పోయినపుడే రాష్ట్రపతి పాలనను విధించాలని కమీషన్ సూచించింది.

గవర్నర్ల నియామకం-మార్గదర్శక సూత్రాలు:

గవర్నర్ల నియామకానికి సంబంధించి సర్కారియా కమీషన్ నిర్దిష్టమైన మార్గదర్శక సూత్రాలను సిఫారసు చేసింది. కమీషన్ అభిప్రాయంలో గవర్నర్‌గా నియమితుడయ్యే వ్యక్తి

i) ప్రజా జీవనంలో ప్రముఖుడై వుండాలి

ii) ఆ రాష్ట్రానికి చెందినవాడై వుండాలి

iii) రాష్ట్రానికి చెందిన స్థానిక రాజకీయాల్తో సన్నిహిత సంబంధం లేనివాడై వుండాలి.

BRAOU

iv) రాజకీయాలలో చురుకుగా పాల్గొనని వాడై వుండాలి.

పై సూచనలకు అనుగుణంగా గవర్నర్లను నియమించే సందర్భంలో అల్పసంఖ్యాక వర్గాలకు (Minority Communities) చెందిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని కూడా కమీషన్ సిఫారసు చేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన వ్యక్తిని వేరే పార్టీ లేదా పార్టీల కూటమి అధికారంలో ఉన్న రాష్ట్రానికి నియమించరాదని కమీషన్ స్పష్టంగా పేర్కొంది.

గవర్నర్ ఎంపిక విషయంలో సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించాలని దీనికొరకు 155 వ నిబంధనను సవరించాలని కూడా కమీషన్ పేర్కొంది. గవర్నర్ ఎంపికలో ప్రధాన మంత్రి, ఉపరాష్ట్రపతి మరియు లోక్‌సభ సభాపతిని కూడా సంప్రదించవలసి ఉంటుందని కమీషన్ అభిప్రాయపడింది.

గవర్నర్ల నియామకానికి సంబంధించేగాక వారి స్వాతంత్ర్య పరిరక్షణ కోసం కూడా కొన్ని మార్గదర్శక సూత్రాలను కమీషన్ సిఫారసు చేసింది.

i) సాధారణంగా గవర్నర్‌గా నియమింపబడ్డ వ్యక్తి 5 సంవత్సరాలు పదవిలో కొనసాగించాలి.

ii) ప్రత్యేక పరిస్థితుల్లో గవర్నర్‌ను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడితే ముందుగా నోటీసుఇచ్చి, సంజాయిషీ తీసుకోవాలి. ఆ సంజాయిషీని ఉపరాష్ట్రపతి, సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభ సభాపతి సభ్యులుగా ఉన్న ఉన్నతస్థాయి కమిటీ పరిశీలించి ఇచ్చిన సిఫారసు ఆధారంగానే గవర్నర్‌ను తొలగించాల్సి ఉంటుంది.

iii) పదవీకాలం ముగియక మునుపే మధ్యలోనే గవర్నర్‌ను బదిలీ చేసినా లేదా తొలగించినా లేదా గవర్నర్ పదవిలో ఉన్న వ్యక్తి రాజీనామా చేసినా దానికి కారణాలను పార్లమెంటుకు తెలియపరచాలి.

iv) గవర్నర్‌గా పని చేసిన వ్యక్తి పదవీకాలం ముగిసిన తదుపరి తిరిగి పార్టీ రాజకీయాల్లో చురుకుగా పాల్గొనరాదు. అదే విధంగా లాభదాయకమైన మరి ఏ పదవిని కూడా చేపట్టరాదు. అయితే అతడు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి పదవులకు పోటీ చేయటానికి ఈ నిబంధన అడ్డురాదు.

v) పదవీ విరమణ చేసిన తర్వాత గవర్నర్‌గా పనిచేసిన వ్యక్తికి పెన్షన్ సౌకర్యం కల్పించాలి.

మంత్రి మండలి ఏర్పాటు, తొలగింపు విషయంలో గవర్నర్ అనుసరించ వలసిన మార్గదర్శక సూత్రాలను కూడ ఈ కమీషన్ సూచించింది.

i) రాష్ట్ర అసెంబ్లీలో స్పష్టమైన మెజారిటీ కల్గియున్న పార్టీ లేదా పార్టీల కూటమి ఎన్నుకొన్న నాయకుడినే ముఖ్యమంత్రిగా నియమించాలి.

ii) అసెంబ్లీలో మెజారిటీని కలిగియున్నంతకాలం గవర్నర్ మంత్రి మండలిని రద్దు చేయరాదు.

iii) అవిశ్వాస్యమ ప్రభుత్వం ప్రధాన విధాన నిర్ణయాలు తీసుకోకుండా ఉండే సంప్రదాయాలను నెలకొల్పాలి.

BRAOU

iv) ఏ కారణం వల్లనైనా పదవినుండి వైదొలుగుతున్న మంత్రి మండలిని అపద్ధర్మ ప్రభుత్వంగా కొనసాగించుటకు వీలులేకపోయిన యెడల గవర్నర్ అసెంబ్లీని రద్దు చేయకుండా రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేయాలి.

v) రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీకిగాని లేదా కౌన్సిల్‌కుగాని సభ్యులను నామినేట్ చేసే విషయంలో గవర్నర్‌కు విచక్షణాధికార ముండరాదు.

న్యాయమూర్తుల నియామకం-మార్గదర్శక సూత్రాలు:

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో వ్యవహర్తలను (అధికారులను Functionaries) సంప్రదించాలి. అయితే వారు తమ అభిప్రాయాలను ఒక నిర్ణీత కాల వ్యవధిలోనే తెలియజేయాలని కమీషన్ సూచించింది. ఇందుకుగాను రాజ్యాంగాన్ని సవరించాలని కూడా కమీషన్ పేర్కొంది. అదే విధంగా న్యాయ మూర్తులను ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి బదిలీ చేసే విధానాన్ని కమీషన్ వ్యతిరేకించింది.

రాష్ట్రాలకు సాయుధ దళాలను పంపటం:

ఒక రాష్ట్రంలో సాయుధ దళాలను దించే అధికారం కేంద్ర ప్రభుత్వానిదేనని కమీషన్ సూచించింది. అయితే కేంద్ర సాయుధ దళాలను రాష్ట్రానికి పంపవలసిన పరిస్థితి ఏర్పడినపుడు ఆ దళాలను పంపకముందే ఆ రాష్ట్రంతో కూడ సంప్రదించటం అవసరమని కమీషన్ పేర్కొంది.

పరిపాలనా పరమైన మార్పులు:

రాజ్యాంగంలోని 256, 257, 365 నిబంధనలు కేంద్ర శాసనాలను మరియు జాతీయ విధానాలను సమర్థంగా అమలు చేయటంలో కేంద్ర-రాష్ట్రాల మధ్య సమన్వయం సాధించే లక్ష్యంతో రూపొందించిన ఆరోగ్యకరమైన నిబంధనలు అని కమీషన్ అభిప్రాయపడింది. ఈ సందర్భంలో 365 వ నిబంధన ప్రకారం కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేయటంలో లేదా ఆనిబంధన అమలుకు అనుమతి ఇవ్వటంలోను మిగిలిన అన్ని అవకాశాలను ఉపయోగించడాన్ని పరిశీలించిన తరువాతే అత్యంత జాగరూకతతో ఆ నిబంధనను ఉపయోగించాల్సి ఉంటుందని కమీషన్ స్పష్టంగా పేర్కొంది.

ఇంత వరకు రాష్ట్రాల అధికారులూ అధికార సంస్థలు అధికారాల వికేంద్రీకరణలో 258 వ నిబంధనను ఉపయోగిస్తున్న దానికంటె మరింత విస్తారంగా, ఉదారంగా ఉపయోగించాలని కమీషన్ పేర్కొంది.

ఆర్థిక విషయాలలో మార్పులు:

కేంద్రంలో లాగే రాష్ట్రాలలో కూడా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సంఘాల్ని నియమించాలని కమీషన్ సూచించింది. ఈ ఆర్థిక సంఘం రాష్ట్రం వనరులను అధ్యయనం చేసి ఆ రాష్ట్రంలోని వివిధ జిల్లాల మధ్య ఆ వనరులను ఏ విధంగా పంపిణీ చేయాలో సూచించాల్సి ఉంటుంది.

ఆర్థిక వనరుల పంపిణీలో రాష్ట్రాలకు కార్పోరేట్ టాక్స్‌లో కూడ వాటా ఉండాలని కమీషన్ సూచించింది. రాష్ట్రాలతో లాంఛన ప్రాయంగా సంప్రదించిన అనంతరమే ఆర్థిక సంఘం పరిశీలనాంశాలను నిర్ణయించాలని కూడా కమీషన్ పేర్కొంది.

BRAOU

కేంద్రం, రాష్ట్రాల పన్నులు, వనరుల సమీకరణలో తగు సంస్కరణలను సూచించేందుకు కేంద్రం ఒక నిపుణుల సంఘాన్ని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వ సబ్సిడీలు అందించే విధానంలో ఏవైనా తారతమ్యాలున్నాయేమో తెలుసుకోవడానికి ఒక అధ్యయన కార్యక్రమాన్ని చేపట్టాలని కూడ కమీషన్ సిఫారసు చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో స్థానిక భాషలను ఉపయోగించాలని కమీషన్ సిఫారసు చేసింది.

i) కేంద్రం ఆమోదం కొరకు రాష్ట్రాలు పంపే బిల్లులకు అనుమతి ఇవ్వడంలో ఆలస్యం జరుగుతున్నదని, అలా ఆలస్యం జరగరాదని కమీషన్ స్పష్టం చేసింది.

ii) రాష్ట్రాలలో స్థానిక సంస్థలకు నిర్ణీత కాలంలో ఎన్నికలు జరగడానికి వీలుగా పార్లమెంట్ చట్టాలు చేయాలని కమీషన్ సూచించింది.

iii) ఏదైనా ఒక రాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ ఆ రాష్ట్రంలో ఎగువ సభయైన లెజిస్లే కౌన్సిల్‌ను రద్దు చేయటం లేదా ఏర్పరచటానికి సంబంధించిన తీర్మానాన్ని ఆమోదించి దాన్ని రాష్ట్రపతికి పంపినప్పుడు ఆయన దాన్ని ఒక నిర్దిష్ట కాలవ్యవధిలో కేంద్ర ప్రభుత్వం వ్యాఖ్యలతో పార్లమెంట్ ముందుంచాలని కమీషన్ పేర్కొంది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ఆ తీర్మానంలోని అభ్యర్థనను పార్లమెంట్ ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. దీని కొరకు అవసరమైతే 169 వ నిబంధనను సవరించాలని కూడా కమీషన్ సిఫారసు చేసింది.

14.9 సారాంశం

BRAOU

రాజ్యాంగ నిర్మాతలు భారతదేశంలో సమాఖ్య విధానాన్ని ఏర్పరచారు. అయితే రాష్ట్రాల కంటె కేంద్రం బలంగా ఉండేటట్లు ఈ సమాఖ్య విధానం రూపొందించ బడింది. కేంద్ర, రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేయటానికి ఈ సంబంధాలను మూడు భాగాలుగ విభజించాలి. (1) శాసన పరమైన సంబంధాలు (2) పరిపాలనా సంబంధాలు (3) ఆర్థిక పరమైన సంబంధాలు

శాసనపరమైన సంబంధాలను పరిశీలించినపుడు కేంద్ర-రాష్ట్రాల మధ్య శాసనాధికారానికి చెందిన అంశాలను కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితా అని మూడు జాబితాలుగ విభజించటం జరిగిందని తెలుస్తుంది. మిగిలిన అంశాల్ని అంటే మూడు జాబితాలలో పేర్కొనని అంశాల్ని అవశిష్ట అధికారాల జాబితా అని పేర్కొన్నారు. అన్ని జాబితాలపై శాసనాలు చేయగల అధికారం కేంద్రానికి ఇవ్వబడింది. అయితే కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రమే రాష్ట్ర జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే అధికారం కేంద్రానికి ఉంటుంది. అంతేగాక కొన్ని తరహా బిల్లులను రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడానికి ముందే రాష్ట్రపతి అనుమతి పొందాల్సి ఉంటుంది. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన కొన్ని బిల్లులను గవర్నర్ రాష్ట్రపతి ఆమోదానికి రిజర్వు చేయటం కూడా ఉన్నది. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా రాజ్యసభ ఒక తీర్మానాన్ని ఆమోదించినపుడుగాని, రెండు లేదా అంతకు ఎక్కువ రాష్ట్రాలు కోరినపుడుగాని, జాతీయ అత్యవసర పరిస్థితి కొనసాగుతున్నప్పుడుగాని, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అమలులో ఉన్నప్పుడుగాని రాష్ట్రాల జాబితాలోని అంశాలపై శాసనాలు చేసే

అధికారం కేంద్రానికి ఉంటుంది. ఉమ్మడి జాబితాపై కేంద్ర-రాష్ట్రాలు రెండింటికీ అధికారం ఉన్నా రెండు శాసనాలమధ్య ఘర్షణ ఏర్పడినపుడు కేంద్రం శాసనమే చెల్లుబాటు అవుతుంది. అవశిష్ట అంశాలు పూర్తిగా కేంద్రం అధికార పరిధిలోకే వస్తాయి.

పరిపాలనా సంబంధాలను పరిశీలించినపుడు రాష్ట్రాలకు కేంద్రం ఆదేశాలు జారీచేయవచ్చునని చెప్పవచ్చు. కేంద్ర చట్టాలను రాష్ట్రంలో అమలు పరచవలసిన బాధ్యత రాష్ట్రాలకుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం సమ్మతితో కేంద్రం రాష్ట్రాలకు కొన్ని ప్రత్యేక నిధులను అప్పగించవచ్చు. అదే విధంగా రాష్ట్రాలు కూడా కొన్ని బాధ్యతలను కేంద్రానికి అప్పగించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేయటంలోను, రాష్ట్ర గవర్నర్లను నియమించటం, తొలగించటంలోను, ముఖ్య మంత్రులకు వ్యతిరేకంగా విచారణ కమిటీలను వేయటంలోను రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్రానికి పరిపాలనా సంబంధమైన అధికారం ఇవ్వబడింది. అదే విధంగా అఖిల భారత సర్వీసులలో పనిచేసే అధికారుల ద్వారా కూడా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలపై నియంత్రణాధికారాన్ని కల్గి ఉంటుంది.

ఆర్థిక సంబంధాలలో కూడ రాష్ట్రాలపై కేంద్రం ఆధిక్యత ఉంటుంది. పూర్తిగా కేంద్రానికి, పూర్తిగా రాష్ట్రాలకు చెందిన పన్నులు వేరు వేరుగా ఉన్నప్పటికి కొన్ని పన్నులను కేంద్రమే విధించి కేంద్రమే వసూలు చేసి రాష్ట్రాలకు ఇస్తుంది. మరికొన్ని పన్నులను కేంద్రం విధించినా రాష్ట్రాలే వసూలు చేసుకొని రాష్ట్రాలే ఉపయోగించుకుంటాయి. ఇంకొన్ని పన్నులను కేంద్రం విధించి కేంద్రం వసూలు చేసి కేంద్ర-రాష్ట్రాల మధ్య పంపిణీ చేయటం జరుగుతుంది. ఆర్థిక సంఘం, ప్రణాళికా సంఘం, కంట్రోలర్ & ఆడిటర్ జనరల్ ల ద్వారా కూడా రాష్ట్రాలపై కేంద్రం ఆర్థిక నియంత్రణ కలిగరి ఉంటుంది. రాష్ట్రాలపై కేంద్రం ఆర్థిక నియంత్రణకు సహాయ గ్రాంట్స్ కూడా తోడ్పడుతాయి. ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటించినప్పుడు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థపై కేంద్ర నియంత్రణ పూర్తిగా ఉండవచ్చు.

BRAOU

గత 40 ఏండ్లుగా కేంద్రం, రాష్ట్రాల మధ్య కొనసాగుచున్న సంబంధాలను పరిశీలిస్తే రెండుచోట్ల ఒకేపార్టీ ఉన్నప్పుడు సంబంధాలు సజావుగా కొనసాగాయని చెప్పవచ్చు. కొన్ని రాష్ట్రాలలో ప్రతి పక్షాలు అధికారంలోకి రావటం ప్రారంభమయిన తర్వాత రెండింటి సంబంధాలలో ఘర్షణలు మొదలయ్యాయి. 1967 తర్వాత ఈ పరిస్థితి ప్రారంభమయిందనవచ్చు.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో కేంద్రంపై రాష్ట్రాల ఫిర్యాదులను రెండు రకాలుగ విభజించవచ్చు. అవి (i) ప్రత్యేక మయినవి. ఇవి ఆ రాష్ట్రానికే పరిమితమవుతాయి. (ii) సాధారణ మయినవి. ఇవి అన్ని రాష్ట్రాలకు సంబంధించినవవుతాయి.

సాధారణ ఫిర్యాదుల విషయంలో కేంద్ర-రాష్ట్రాల సంబంధాలను ప్రభావితం చేసే సమస్యలు ప్రధానంగా ఐదు ఉన్నాయి. అవి (i) గవర్నర్ల నియామకం (ii) పన్నులలో రాష్ట్రాల వనరులు, రాష్ట్రాలకు వాటాల కేటాయింపు (iii) రాష్ట్రాలలో కేంద్రం ఆస్తుల పరిరక్షణకు కేంద్రం పోలీసు బలగాన్ని వినియోగించటం (iv) రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి (v) రాష్ట్రపతి పాలన.

కేంద్ర-రాష్ట్రాల మధ్య ప్రస్తుతం కొనసాగుతున్న సంబంధాలను పరిశీలించి అధికారాలను పునర్వి భజించాలనే డిమాండ్ ఇటీవల వినిపిస్తోంది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటినుండి నేటి వరకు

కేంద్ర, రాష్ట్ర సంబంధాలను పరిశీలించి తగు సూచనలు చేసేందుకు అనేక కమీషన్లు ఏర్పరచ బడ్డాయి. అందులో ముఖ్యమైనవి - కేంద్రస్థా లో పాలనా సంస్కరణల సంఘం, జస్టిస్ సర్కారియా అధ్యక్షతన ఏర్పడిన సర్కారియ మీష న్ రాష్ట్రాల స్థాయిలోకి వస్తే తమిళనాడులో పి.వి. రాజమన్నార్ కమిటీ, పశ్చిమ మంత్రి మండలి కేంద్రానికి సమర్పించిన మెమోరాండం అనేక రాష్ట్రాలలో ప్రతిష్ట డిన పార్టీ లేదా పార్టీల కూటములు అధికారంలోకి వచ్చిన నేపధ్యంలోను, అనేక ప్రదేశాల్లో ప్రతి షక్షాలకు ఎక్కువ అధికారాలు కావాలని డిమాండ్ చేసిన నేపధ్యంలోను నియమించబడిన సర్కారియా కమీషన్, ఆ కమీషన్ చేసిన సిఫారసులు అధిక ప్రాధాన్యం సంతరించుకున్నాయని చెప్పవచ్చు. అనేక అంశాలపై సర్కారియా కమీషన్ సమగ్రమైన పరిశీలన జరిపి విస్తృత ప్రాతిపదికతో సిఫారసులను చేసింది.

పాలనా సంస్కరణ సంఘం నుండి సర్కారియా కమీషన్ వరకు చేసిన సూచనలు ఆధారంగా అనేక అంశాలపై మార్గ దర్శక సూత్రాలను రూపొందించి వాటికి చట్టబద్ధత కల్పిస్తే కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో ఉద్రిక్తతలు, ఘర్షణలు తగ్గే అవకాశాలు ఉన్నాయి.

--- కె. రంగారావు.

14.10 చదువదగిన పుస్తకాలు

1. D.D. Basu : Introduction to the Constitution of India

2. S.L. Maheshwari : President's Rule in India

3. J.C. Johari : Indian Government and Politics

BRAOU

1.4.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.

1. కేంద్రరాష్ట్ర సంబంధాల విషయాలలోని సంక్లిష్టతలను వేర్కొనుము.

II. ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.

1. సర్కారియా కమీషన్

2. రాజమన్నార్ కమిటీ

భాగం-15 : రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన

విషయక్రమం

15.1 లక్ష్యాలు

15.2 పరిచయం

15.3.0 జాతీయ అత్యవసర పరిస్థితి

15.3.1 జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించే సందర్భాలు, విధానాలు

15.3.2 జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటన పర్యవసానాలు

15.3.3 అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాలు

15.4 రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధ యంత్రాంగం వైఫల్యం

15.5 రాష్ట్రపతి పాలన అమలు

15.6 రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన - విశ్లేషణ

15.7 రాష్ట్రపతి పాలన ప్రకటనలు - న్యాయస్థానాల తీర్పులు

15.8 రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టే సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

15.9 ఆర్థిక అత్యవసర పరిస్థితి

15.10 రాష్ట్రపతి అత్యవసర అధికారాలు - సమీక్ష

15.11 సారాంశం

15.12 చదువదగిన పుస్తకాలు

15.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRADU

15.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- రాష్ట్రాల్లో అత్యవసర పరిస్థితి ప్రకటన
- రాష్ట్రాల్లో రాజ్యాంగబద్ధ ప్రభుత్వ వైఫల్యం
- రాష్ట్రపతి పాలన విధింపు - న్యాయస్థానాల తీర్పులు
- రాష్ట్రాల్లో ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటన - సమీక్షను బాగా వివరించగలుగుతారు

15.2 పరిచయం

భారత రాజ్యాంగం భారతదేశంలో సమాఖ్య ప్రభుత్వ విధానాన్ని ఏర్పాటు చేసింది. లార్డ్ బ్రైస్ అభిప్రాయంలో "సమాఖ్య ప్రభుత్వం అంటే బలహీనమైన ప్రభుత్వం" అని అర్థం. సమాఖ్య ప్రభుత్వ విధానంలో అధికారం విభజింపబడటమే ఇందుకు కారణం అని బ్రైస్ అభిప్రాయపడినాడు. అయితే అంతర్గతమైన లేదా బాహ్య పరిస్థితుల ప్రభావం వల్ల ఐక్య నిర్ణయం తీసుకోవల్సిన అవసరం ఏర్పడ్డప్పుడు కేంద్ర ప్రభుత్వానికి విస్తృతమైన అధికారాలు కల్పించటం ద్వారా ఆధునిక సమాఖ్యలు ఈ బలహీనతను అధిగమిస్తాయి. అమెరికా సంయుక్త రాష్ట్రాల లాంటి దేశాలలో న్యాయ వ్యాఖ్యానాల ద్వారా సమాఖ్య అధికారం విస్తృతం కాగా భారత దేశంలో రాజ్యాంగమే వివిధ అసాధారణ పరిస్థితులను ఎదుర్కొనడానికి సమాఖ్య లేదా కేంద్ర ప్రభుత్వానికి అసాధారణ అధికారాలు కల్పించింది. ఆధునిక రాజ్యాంగాలు తాత్కాలిక అసాధారణ పరిస్థితులను గుర్తించి ఆ అసాధారణ పరిస్థితులను ఎదుర్కొవడానికి తాత్కాలికంగా కేంద్రీకృత అధికారాలు కల్పించింది. ఈ అధికార కేంద్రీకరణకై దేశాధినేతకు కల్పించిన అధికారాలనే అత్యవసరాధికారాలు అంటారు. శ్రీలంక, చైనా, ఫ్రాన్స్, జర్మన్, ఫెడరల్ రిపబ్లిక్, ఇండోనేషియా, పాకిస్తాన్, సిరియా, థాయ్‌లాండ్, ఇరాక్, కొరియా, కువైట్, కంప్రూచియా, టర్కీ, వియత్నాం మొదలగు దేశాలు తమ రాజ్యాంగాలలో దేశాధినేతలకు ఈ అసాధారణ లేదా అత్యవసర అధికారాలను కల్పించాయి. భారతదేశం కూడా ఇదే విధానాన్ని అనుసరించింది.

భారత రాజ్యాంగ నిర్మాతలు భారతదేశ సార్వభౌమత్వాన్ని, స్వాతంత్ర్య, సమగ్రతలను పరిరక్షించేందుకై దేశాధినేత అయిన "భారతరాష్ట్రపతికి" కొన్ని అత్యవసరాధికారాలను కల్పించారు. రాజ్యాంగంలోని 18 (XVIII) వ భాగంలో 352 నుండి 360 వరకుగల నిబంధనల్లో రాష్ట్రపతికి ఇవ్వబడిన ఈ అత్యవసరాధికారాలు పొందుపరచబడ్డాయి. రాజ్యాంగం రాష్ట్రపతికి కల్పించిన ఈ అత్యవసరాధికారాలను మూడు విధాలుగా విభజించారు. అవి:

i) యుద్ధం లేదా బయటినుంచి దురాక్రమణ లేదా సాయుధ విప్లవం వల్ల ఉత్పన్నమయ్యే అత్యవసర స్థితి (352 నిబంధన), దీనిని జాతీయ అత్యవసరస్థితి అనవచ్చు.

ii) రాష్ట్రాలలో రాజ్యాంగబద్ధ యంత్రాంగం వైఫల్యం వల్ల ఉత్పన్నమయ్యే అత్యవసర పరిస్థితి (356 నిబంధన). ఇది రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన అని పిలువబడుతుంది.

iii) భారతదేశ ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదం ఉద్భవించటంవల్ల ఉత్పన్నం అయ్యే అత్యవసర పరిస్థితి. (360 నిబంధన) ఇది ఆర్థిక అత్యవసర పరిస్థితి అవుతుంది.

15.3.0 జాతీయ అత్యవసర పరిస్థితి

15.3.1 జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించే సందర్భాలు, విధానాలు

352 వ నిబంధనను అనుసరించి యుద్ధం లేదా బయటి దురాక్రమణ లేదా సాయుధ తిరుగుబాటు వల్ల మొత్తం దేశంలో లేదా ఏదైనా ప్రాంతంలో శాంతిభద్రతలకు ప్రమాదం ఏర్పడిందని గాని ఏర్ప

BRAOU

డుతుందని గాని రాష్ట్రపతి భావిస్తే ఆయన జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చు. వాస్తవంగా యుద్ధం లేదా సాయుధ తిరుగుబాటు జరగక పోయినప్పటికి అటువంటి పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్రపతి సంతృప్తి చెందినా ఈ జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటనను రాష్ట్రపతి జారీచేయవచ్చు. 1978 కి పూర్వం సాయుధ విప్లవం అనే పదం రాజ్యాంగంలో లేదు. 1975 లో ఆంతరంగిక అత్యవసర పరిస్థితిని ప్రకటించిన తరువాత ఏర్పడిన అవాంఛనీయ పరిణామాల దృష్ట్యా 1978 లో 44వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా అంతకు పూర్వం రాజ్యాంగంలో పేర్కొన్న "ఆంతరంగిక కల్లోలం" అనే పదం స్థానంలో "సాయుధ తిరుగుబాటు" అనేది చేర్చబడింది. 1976లో 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా "దేశంలోని ఏదైనా భాగం" అనే పదాలు చేర్చబడ్డాయి. 1975 నాటి 38 వ రాజ్యాంగ సవరణ చట్టం రాష్ట్రపతి సంతృప్తిని న్యాయస్థానాలలో సవాలు చేయటానికి వీలులేకుండా చేయగా, 1978 నాటి 44వ రాజ్యాంగ సవరణ చట్టం ఆ నిషేధాన్ని తొలగించి దురుద్దేశ్యం (Malafide) అనే కారణంగా రాష్ట్రపతి ప్రకటన రాజ్యాంగ బద్ధతను న్యాయస్థానాలలో సవాలు చేయటానికి వీలు కల్పించింది. 44 వ రాజ్యాంగ సవరణ చట్టం వరకు జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటనకు సంబంధించి తీసుకొచ్చిన మార్పులను పరిగణనలోకి తీసుకొని జాతీయ అత్యవసర పరిస్థితిని అధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఆ మార్పులన్నింటిని పరిశీలిస్తే:

(ఎ) కేంద్ర క్యాబినెట్ లిఖిత పూర్వకమైన సలహా ఇవ్వనిదే రాష్ట్రపతి 352 నిబంధనను అనుసరించి జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటనను జారీ చేయరాదు.

(బి) రాష్ట్రపతి జారీచేసే అత్యవసర పరిస్థితి ప్రకటనను పార్లమెంట్‌లోని ఉభయ సభలు 30 రోజులలోపే ఆమోదించాలి. (44 వ రాజ్యాంగ సవరణ చట్టానికి పూర్వం ఈ కాలపరిమితి 2 నెలలు) ఆ సమయంలో లోక్‌సభ రద్దయి ఉంటే నిర్ణీతకాల పరిధిలోనే రాజ్యసభ దానిని ఆమోదించియుండి లోక్‌సభకు ఎన్నికలు జరిగిన తరువాత లోక్‌సభ సమావేశం అయిననాటి నుండి 30 రోజులలోపుననే లోక్‌సభ కూడా ఆమోదించాల్సి ఉంటుంది. ఉభయ సభలు ఆమోదిస్తేనే ఈ అత్యవసర పరిస్థితి 6 నెలలు అమలులో ఉంటుంది.

(సి) ఈ అత్యవసర పరిస్థితి ప్రకటనను పార్లమెంట్ ఉభయ సభలు దేనికది $\frac{2}{3}$ వంతుల మెజారిటీతో ఆమోదించాలి. 44వ రాజ్యాంగ సవరణ చట్టానికి పూర్వం అత్యవసర పరిస్థితి ప్రకటనకు ఉభయ సభలు సాధారణ మెజారిటీతో ఆమోదిస్తే సరిపోయేది.

(డి) పార్లమెంటు ఆమోదించిన నాటి నుండి 6 నెలల వరకు ఈ అత్యవసర పరిస్థితి అమలులో ఉంటుంది. 6 నెలలకు ఒక పర్యాయం చొప్పున పార్లమెంటు అత్యవసర పరిస్థితి ప్రకటనను ప్రత్యేక మెజారిటీతో ఆమోదించటం ద్వారా "జాతీయ అత్యవసర పరిస్థితిని ఎంతకాలమైనా పొడిగిస్తూ పోవచ్చు."

(ఇ) నిర్ణీత కాల వ్యవధిలో పార్లమెంట్ ఆమోదించకపోతే అత్యవసర పరిస్థితి ప్రకటన రద్దవుతుంది. మరొక ప్రకటన ద్వారా కూడా రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ఉపసంహరించవచ్చు.

(ఎఫ్) అత్యవసర పరిస్థితి కొనసాగింపును తిరస్కరించటానికై లోక్‌సభ సభ్యులలో పదింట ఒక వంతు మంది ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయమని కోరుతూ సభ సమావేశంలో ఉన్నప్పుడు

BRAOU

సభాపతికి, సమావేశంలో లేనప్పుడు రాష్ట్రపతికి నోటీసు ఇవ్వవచ్చు. ఆ నోటీ అందిన 14 రోజుల లోపున లోక్‌సభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఆ ప్రత్యేక సమావేశంలో మూడింట రెండు వంతుల సభ్యులు రాష్ట్రపతి జారీచేసిన అత్యవసర పరిస్థితి ప్రకటనను వ్యతిరేకిస్తూ తీర్మానం చేస్తే ఆ అత్యవసర పరిస్థితి ప్రకటన రద్దవుతుంది.

15.3.2 జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటన - పర్యవసానాలు

జాతీయ అత్యవసర పరిస్థితి కొనసాగుతున్న కాలంలో కేంద్ర కార్య నిర్వాహక శాఖ, శాసన నిర్మాణ శాఖలు ఆసాధారణ అధికారాలను కల్గి ఉంటాయి. జాతీయ అత్యవసర పరిస్థితి పర్యవసానాలను కల్గిఉంటాయి. జాతీయ అత్యవసర పరిస్థితి పర్యవసానాలను 4 భాగాలుగు విభజించి అధ్యయనం చేయవచ్చు. అవి (i) కార్య నిర్వాహక అంశాలు, (ii) శాసన సంబంధితమైనవి, (iii) ఆర్థికపరమైనవి, (iv) ప్రాథమిక హక్కులకు సంబంధించినవి.

కార్యనిర్వాహక అంశాలు:

జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటనను జారీ చేసినపుడు ఆ ప్రకటన అమలులో ఉన్న కాలంలో కేంద్ర కార్య నిర్వహణాధికార పరిధిని, రాష్ట్రాల కార్య నిర్వహణాధికారాన్ని ఏ విధంగా వినియోగించాలో తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీచేయటానికి కూడా విస్తరించవచ్చు. (353 (a) నిబంధన). సాధారణ పరిస్థితుల్లో కేంద్ర కార్య నిర్వాహక వర్గం 256-257 నిబంధనలలో స్పష్టపరచబడ్డ అంశాలకు సంబంధించి మాత్రమే రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేసే అధికారం కలిగి ఉంటుంది. కాని అత్యవసర పరిస్థితి ప్రకటన కొనసాగుతున్న కాలంలో ఏ అంశం పైనైనా (On any Matter) ఆదేశాలు జారీచేసే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం పొందవచ్చు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయకుండానే, దాన్ని కేంద్ర కార్య నిర్వాహక వర్గం పూర్తి నియంత్రణలోకి తీసుకొని రావచ్చు.

శాసన సంబంధితమైనవి:

1. జాతీయ అత్యవసర పరిస్థితి కొనసాగుతున్న కాలంలో పార్లమెంట్ చట్టం ద్వారా లోక్‌సభ కాలపరిమితిని ఒక సమయంలో ఒక సంవత్సరానికి మించకుండా పొడిగించవచ్చు. అయితే ఈ పొడిగింపు ఎట్టి పరిస్థితుల్లోను అత్యవసర పరిస్థితి రద్దయిన 6 నెలలకు మించి ఉండరాదు. (Proviso to Art 83(2), ante). ఈ అంశాన్ని అనుసరించే 1976 లో లోక్‌సభ కాలపరిమితి ఒక సంవత్సరం పొడిగించారు. ఇదేవిధంగా అత్యవసర పరిస్థితి కొనసాగుతున్న కాలంలో 172 (1) నిబంధన ప్రకారం రాష్ట్ర అసెంబ్లీల కాలపరిమితిని కూడా ఒక సమయంలో ఒక సంవత్సరం చొప్పున పొడిగిస్తూ పార్లమెంట్ చట్టం చేయవచ్చు. అత్యవసర పరిస్థితి రద్దయిన 6 నెలలకు మించి ఈ పొడిగింపు కొనసాగించుటకు వీలులేదు.

2. అత్యవసర పరిస్థితి ప్రకటన జారీ అయిన వెంటనే కేంద్ర పార్లమెంట్ శాసనాధికార పరిధి విస్తరిస్తుంది. 246(3) నిబంధన ప్రకారం రాష్ట్ర జాబితా (List II) కు సంబంధించి విధించబడ్డ పరిమితులు తొలగించబడుతాయి. అంటే అత్యవసర పరిస్థితి ప్రకటన అమలులో ఉన్న కాలంలో పార్లమెంట్‌కు రాష్ట్రజాబితాలోని ఏ అంశంపైనైనా దేశం మొత్తానికి గాని లేదా దేశంలోని ఏ భాగానికైనాగాని వర్తించే విధంగా చట్టం చేసే అధికారం ఉంటుంది. (250 (1) నిబంధన)

BRAOU

3. పైన తెలిపిన విధంగా విస్తరించిన అధికార పరిధిని ఉపయోగించి కేంద్ర పార్లమెంట్ చేసిన శాసనాలను అమలు పరచటానికి కేంద్ర కార్యనిర్వాహక వర్గానికి అధికారాలు కల్పిస్తూ, విధులను ఏర్పరస్తూ పార్లమెంట్ చట్టాలు చేయవచ్చు. ఈ అధికారం సాధారణ పరిస్థితుల్లో రాష్ట్ర అధికార పరిధిలో ఉన్న ఏ అంశానికైనా కూడా విస్తరిస్తుంది. (353 (బి) నిబంధన).

4. పార్లమెంట్ సమావేశంలో లేనప్పుడు రాష్ట్రజాబితాలోని ఏ అంశానికి సంబంధించయినా ఆర్డినెన్స్ జారిచేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది.

ఆర్థిక పరమైనవి:

జాతీయ అత్యవసర పరిస్థితి కొనసాగుతున్న కాలంలో తన స్వంత ఆజ్ఞ ద్వారా (By his own order) కేంద్ర-రాష్ట్రాల మధ్య ఆర్థిక సంబంధాలను మార్పుచేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. ఈ ఏర్పాటు అత్యవసర పరిస్థితి రద్దయిన తదుపరి అప్పటి ఆర్థిక సంవత్సరాన్ని మించి కొనసాగదు. అయితే కేంద్ర-రాష్ట్రాల ఆర్థిక సంబంధాలకు సంబంధించి రాష్ట్రపతి జారీచేసే ప్రతి ఆజ్ఞను పార్లమెంట్ ఆమోదించాల్సి ఉంటుంది. (354 నిబంధన).

ప్రాథమిక హక్కులకు సంబంధించినవి:

358-359 నిబంధనలు ప్రాథమిక హక్కుల పై అత్యవసర పరిస్థితి ప్రకటన ప్రభావాన్ని తెలుపుతాయి. 1978 లో 44వ రాజ్యాంగసవరణ చట్టం వరకు వచ్చిన సవరణల దృష్ట్యా ప్రాథమిక హక్కులపై అత్యవసర పరిస్థితి ప్రభావాలు ఈ కింది విధంగా ఉంటాయి:

1. 358 నిబంధన ప్రకారం అత్యవసర పరిస్థితి కొనసాగుతున్న కాలంలో 19 వ నిబంధనలో పేర్కొన్న పరిమితుల నుండి రాజ్యానికి మినహాయింపు లభిస్తుంది. అప్పుడు రాజ్యానికి వ్యతిరేకంగా ఈ హక్కులు కొనసాగవు. 359 నిబంధన ప్రకారం రాష్ట్రపతి ఆజ్ఞ ద్వారా ప్రాథమిక హక్కుల అమలుకోసం కోర్టులు న్యాయస్థానాలకు వెళ్ళడానికి వీలుకల్పించే హక్కును తాత్కాలికంగా రద్దుచేయవచ్చు.

2. 359, 352 నిబంధనలు పేర్కొన్న అన్ని అంశాలకు అంటే యుద్ధం, బాహ్య దురాక్రమణల ఆధారంగా ప్రకటించబడ్డ అత్యవసర పరిస్థితికే వర్తిస్తుంది.

3. యుద్ధం లేదా బాహ్య దురాక్రమణ కారణాలపై అత్యవసర పరిస్థితి ప్రకటించడంతోనే 358 నిబంధన దానంతట అదే (Automatically) అమలులోకి వచ్చి 19వ నిబంధన ప్రకారం ఏ ప్రాథమిక హక్కుల అమలు తాత్కాలికంగా రద్దుచేయబడిందో స్పష్టంగా పేర్కొంటూ మరొక ఆజ్ఞను రాష్ట్రపతి జారీచేయవలసి ఉంటుంది.

4. 358 నిబంధన 19వ నిబంధనను మాత్రమే తాత్కాలికంగా రద్దు చేస్తుంది. 359 నిబంధన రాష్ట్రపతి తన ఆజ్ఞలో పేర్కొన్న ప్రాథమిక హక్కుల అమలును తాత్కాలికంగా రద్దు చేస్తుంది. అయితే 359 నిబంధన 20,21 నిబంధనలలో పేర్కొన్న ప్రాథమిక హక్కులకు వర్తించదు.

BRAOU

15.3.3 అత్యవసర పరిస్థితి ప్రకటించిన సందర్భాలు

352 నిబంధన కింద రాష్ట్రపతిచే జారీచేసే అత్యవసర పరిస్థితి ఇప్పటి వరకు మూడు పర్యాయాలు విధించబడింది.

1. 352 నిబంధన కింద మొదటి అత్యవసర పరిస్థితి ప్రకటనను భారతరాష్ట్రపతి 1962 అక్టోబర్ 26న, ఈశాన్య సరిహద్దు ప్రాంతంపై (NEFA) చైనా దాడి జరిపిన సందర్భంగా జారీ చేశారు. 359 నిబంధనను ఉపయోగిస్తూ భారత రక్షణ నిబంధనల కింద అరెస్ట్ చేసిన లేదా నిర్బంధించిన వ్యక్తికి 14, 19 లేదా 21 నిబంధనలలోకి ప్రాథమిక హక్కుల అమలుకు కోర్టులకు వెళ్ళే హక్కును నిషేధిస్తూ మరొక ఆజ్ఞను కూడా రాష్ట్రపతి జారీ చేశారు. 1968 జనవరి 10న ఈ అత్యవసర పరిస్థితి ఎత్తి వేయబడింది.

2. 352 నిబంధనను ఉపయోగించి రెండవ పర్యాయం అత్యవసర పరిస్థితి ప్రకటనను 1971లో పాకిస్తాన్ భారతదేశంపై అప్రకటిత యుద్ధం సందర్భంలో డిసెంబర్ 3వ తేదీన రాష్ట్రపతి జారీ చేశారు. స్మగ్లింగ్ కార్యకలాపాలను కొనసాగించి నందుకుగాను ఆంతరంగిక భద్రతా చట్టం 1971 ననుసరించి నిర్బంధించి కొందర్ని విడుదలచేస్తూ కొన్ని హైకోర్టులు ఇచ్చిన తీర్పుల ఫలితంగా డిసెంబర్ 25న 359 నిబంధన క్రింద రాష్ట్రపతి ఉత్తర్వు ఒకటి ప్రకటింపబడింది. ఈ ఉత్తర్వు నిర్బంధితులు (Detenues) 14, 21, 22 నిబంధనలలోని ప్రాథమిక హక్కుల అమలు కోసం న్యాయస్థానాలకు వెళ్ళే హక్కును తాత్కాలికంగా రద్దు పరిచింది. అంటే డిటెన్యూ తమను నిర్బంధించిన 6 నెలల వరకుగాని అత్యవసర పరిస్థితి కొనసాగుచున్న కాలంలోగాని ఏది ముందుగా ముగుస్తుందో అంతవరకు న్యాయస్థానాలకు వెళ్ళడానికి వీలులేకుండా అయింది.

BRAOU

యుద్ధం ఆగిపోయిన తర్వాత కూడా భారత్, పాకిస్తాన్‌ల మధ్య సిమ్లా ఒప్పందం ఏర్పడిన తర్వాత కూడా పాకిస్తాన్ అనుసరిస్తున్న వ్యతిరేక వైఖరివల్ల 1971 నాటి అత్యవసర పరిస్థితి కొనసాగింది. ఈ ప్రకటన 1975 లో జూన్ 25వ మూడవ అత్యవసరస్థితి ప్రకటన జారీ చేసిన కాలంలో కూడ అమలులోనే ఉన్నది.

3. మొదటి రెండు అత్యవసర పరిస్థితి ప్రకటనలు 352 నిబంధనలోని "బాహ్యదురాక్రమణ" ఆధారంగా జారీచేయబడగా మూడవ ప్రకటన అదే నిబంధనలోని "ఆంతరంగిక కల్లోలం" అంశం ఆధారంగా 1975 లో జూన్ 25న జారీ చేయబడింది. తమ తమ విధులను నిర్వర్తించ వద్దని కొందరు వ్యక్తులు పోలీస్ బలగాలను సాయుధ దళాలను ప్రేరేపించిన నేపథ్యంలో ఈ ప్రకటన జారీచేయబడింది. రెండవ, మూడవ ప్రకటనలు రెండునూ 1977 మార్చిలో తొలగించబడ్డాయి.

15.4 రాష్ట్రాలలో రాజ్యాంగబద్ధ యంత్రాంగం వైఫల్యం

రాష్ట్రాలలో రాజ్యాంగబద్ధ యంత్రాంగం విఫలమైనప్పుడు 356 ను అనుసరించి రాష్ట్రపతి జారీచేసే అత్యవసర పరిస్థితి ప్రకటనే రెండో విధమైన అత్యవసర పరిస్థితి. దీనినే రాష్ట్రపతి పాలన అని కూడా అంటారు.

356 నిబంధన బాహ్య దురాక్రమణ లేదా అంతరంగిక కల్లోలాల [44 వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం సాయుధ విప్లవం] నుంచి ప్రతిరాష్ట్రాన్ని పరిరక్షించవలసిన బాధ్యతను కేంద్ర ప్రభుత్వం పై ఉంచుతుంది. అంతేగాక రాజ్యాంగంలోని అంశాలననుసరించి రాష్ట్ర ప్రభుత్వం కొనసాగేటట్లు చూడవలసిన బాధ్యతను కూడా 355 నిబంధన కేంద్ర ప్రభుత్వానికే ఇస్తుంది.

356 నిబంధన -రాష్ట్ర గవర్నర్ నివేదిక ఆధారంగా కాని లేదా ఇతరత్రాగాని (Otherwise) రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా నడవలేని పరిస్థితి ఏర్పడిందని రాష్ట్రపతి సంతృప్తి పొందినట్లయితే ఆయన ఒక ప్రకటన ద్వారా ఆరాష్ట్ర పరిపాలనా బాధ్యతను తన అధీనంలోకి తీసుకోవచ్చునని తెలుపుతోంది.

కేంద్ర ప్రభుత్వం తన కార్యనిర్వహణాధికారాన్ని చెలాయించటంలో భాగంగా రాష్ట్రానికి జారీచేసిన ఆదేశాలను ఆచరించటంలో లేదా వాటిని అమలు పరచడంలో ఆ రాష్ట్రం వైఫల్యం చెందినపుడు కూడ అట్టి ప్రకటనను రాష్ట్రపతి జారీచేయవచ్చు. [356 నిబంధన].

రాష్ట్రపతి పాలనకు సంబంధించిన రాష్ట్రపతి జారీచేసిన ప్రకటనను పార్లమెంట్‌లోని ఉభయ సభలు రెండు నెలల లోపల ఆమోదించాలి. ఆ నిర్దిష్టకాల పరిమితిలోపల పార్లమెంట్‌లోని ఉభయ సభలు ఆ ప్రకటనను ఆమోదించకపోతే ఆ ప్రకటన రద్దవుతుంది. రాష్ట్రపతి వేరొక ప్రకటనద్వారా ఆ ప్రకటనను ఉపసంహరించవచ్చు. ఒకవేళ ఆ నిర్దిష్ట కాలపరిమితి లోపల లోక్‌సభ రద్దయి ఉన్నట్లయితే ఆ కాలపరిమితిలోనే రాజ్యసభ ఆమోదించియుండి లోక్‌సభకు ఎన్నికలు జరిగి ప్రథమంగా నూతన లోక్‌సభ సమావేశమయిన 30 రోజుల లోపల ఆ ప్రకటనను లోక్‌సభ ఆమోదించాలి. అలా ఆమోదించకపోతే 30 రోజుల తర్వాత ఆ ప్రకటన రద్దవుతుంది. పార్లమెంట్‌లోని ఉభయ సభలు ఆమోదిస్తే రాష్ట్రపతి పాలనకు సంబంధించి జారీ చేసిన ప్రకటన 6 నెలలు కొనసాగుతుంది. (42 వ రాజ్యాంగ సరవరణ చట్టం ప్రకారం ఒక సంవత్సరం ఉండేది) దానిని ఆరునెలలకు ఒక పర్యాయం చొప్పున పార్లమెట్ ఉభయసభల ఆమోదంతో మూడు సంవత్సరాల వరకు పొడగించవచ్చు. [356 (3) - (4)]. అయితే 1978 లో తీసుకొచ్చిన 44 వ రాజ్యాంగ సవరణ చట్టం రాష్ట్రపతి పాలనను ఒక సంవత్సరానికి మించి పొడగించవలసి వస్తే ఈ కింది రెండు నిబంధనలను పాటించాల్సి ఉంటుందని పేర్కొన్నది. అవి [356 (5) లో పేర్కొన్న షరతులు]:

రాష్ట్రపతి పాలనను పార్లమెంటు ఆమోదం ద్వారా సంవత్సరానికి మించి పొడగించే సమయంలో మొత్తం భారతదేశంలో గాని లేదా, రాష్ట్రం మొత్తం లేదా రాష్ట్రంలోని ఏ భాగంలోనైనాగాని అత్యవసర పరిస్థితి కొనసాగుతూ ఉండి ఉండాలి.

రాష్ట్రంలో విధాన సభకు ఎన్నికలు జరిపించటానికి వీలులేని పరిస్థితి కొనసాగుతున్నదని, రాష్ట్రపతి పాలన కొనసాగింపు ఆవశ్యకత ఉన్నదని ఎన్నికల కమీషన్ ధృవపరచాలి.

48 వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఒక సంవత్సరం గడువును రెండేళ్ళకు పెంచటం జరిగింది. రెండేళ్ళ నిబంధన క్లాజు 5 లో పేర్కొన్న రెండు షరతులను పాటింటి తీరాల్సిందే. అయితే ఏ పరిస్థితులలోను మూడేళ్ళకు మించి రాష్ట్రపతి పాలనను పొడిగించటానికి వీలులేదు.

BRAOU

కొన్ని కొన్ని సందర్భాలలో రాష్ట్ర విధాన సభలు తమ అధికారాలను నిర్వర్తించకుండా ఆ విధాన సభలను తాత్కాలికంగా నిలిపివేసి రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టవచ్చు. వాటిని "అసంపూర్ణ రాష్ట్రపతి పాలన"ని కొందరు రాజనీతి శాస్త్రజ్ఞులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర విధాన సభలను రద్దుచేసి రాష్ట్రపతి పాలనను ప్రవేశపెడితే వాటిని "సంపూర్ణ రాష్ట్రపతి పాలన" అవుతుందని కూడా వారు అభిప్రాయపడ్డారు.

అధికరణ 356లో వ్యక్తీకరించిన "రాజ్యాంగంలోని అంశాలను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నడవ జాలదు." (That the Government of the state cannot be carried in accordance with the provisions of the constitution.) అనే వాక్యం విస్తృతమైన అర్థాన్ని కల్గి ఉన్నది. "యుద్ధం", "బాహ్య దురాక్రమణ" లేదా "సాయుధ విప్లవం" లేదా అటువంటి ముప్పులవల్ల ఏర్పడే అత్యవసర పరిస్థితికి సంబంధించిన నిబంధనలకు, రాజ్యాంగబద్ధంగా పనిచేయటంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్ల ఏర్పడే అత్యవసర పరిస్థితికి మధ్య సంబంధం ఉండవలసిన అవసరం లేదు. యుద్ధం, బాహ్య దురాక్రమణ, లేదా సాయుధ విప్లవం సందర్భాలలో 352, 353 నిబంధనలననుసరించి జారీచేసిన అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి రాష్ట్రప్రభుత్వం తీసుకొన్న చర్యలు తగినంతగా లేవనిగాని లేదా తగినంత ఉండకపోవచ్చునని గాని రాష్ట్రపతి సంతృప్తి చెందినపుడు రాష్ట్రాలలో రాజ్యాంగబద్ధ ప్రభుత్వ యంత్రాంగం విఫలమయిందని అత్యవసర పరిస్థితి విధించే 356 నిబంధనను అనుసరించి రాష్ట్రపతి ప్రకటన జారీ చేయవచ్చు. రాష్ట్రంలో రాజకీయ మెజారిటీ శాసనసభలో ఏ పార్టీకి లేదని గాని మెజారిటీ పార్టీలోని అంతర్గత కలహాలు సుస్థిర ప్రభుత్వాన్ని కొనసాగించటానికి కావలసిన పరిస్థితులను లేకుండా చేస్తున్నాయనిగాని రాష్ట్రపతి భావించినపుడుగాని కూడా రాష్ట్రపతి 356 నిబంధన కింద రాజ్యాంగ వైఫల్యానికి సంబంధించిన ప్రకటనను జారీచేయవచ్చు. 1967 సార్వత్రిక ఎన్నికల తర్వాత అనేక రాష్ట్రాల్లో ఏర్పడ్డ సంయుక్త విధాయక్ దళ్ (S.V.D) ప్రభుత్వాలు ఇట్టి పరిస్థితినే ఎదుర్కొన్నాయి.

BRAOU

సాధారణంగా 356 నిబంధనను అనుసరించి రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన గవర్నర్ సిఫారసు ప్రకారమే ప్రవేశ పెట్టబడుతుంది. అయితే కొన్ని సందర్భాలలో గవర్నర్ నివేదిక లేకుండా లేదా వేచి చూడకుండానే 356 నిబంధనను అనుసరించి రాజ్యాంగబద్ధ యంత్రాంగం విఫలమయిందనే కారణంగా రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడం జరిగింది. 356 (1) నిబంధనలో పొందుపరచిన "Either on the report of the Governor or other wise" అనే వాక్యంలోని "Other wise" అనే పదం రాష్ట్రపతికి అటువంటి అధికారాన్ని కల్పిస్తుంది. 1977లో జనతాపార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ నివేదిక అవశ్యకత లేకుండానే తొమ్మిది రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టబడింది. 1980 లో ఇందిరాగాంధీ కాలంలో ఇదే పద్ధతిని అనుసరించడం జరిగింది. శాంతి భద్రతల పరిస్థితిపై గవర్నర్ నివేదిక లేకుండానే 1991 జనవరి లో తమిళనాడు లో డి. ఎం.కె ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించారు.

356 నిబంధనను అనుసరించి ఏరాష్ట్రంలోనైనా రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టినప్పుడు రాష్ట్రపతి:

1. రాష్ట్రానికి సంబంధించిన కార్య నిర్వాహక వర్గం, తదితర అధికారాలకు సంబంధించి అన్ని లేదా కొన్ని విధులను స్వయంగా చేపట్టవచ్చు (హైకోర్టుకు సంబంధించిన అధికారాలు తప్ప).

2. రాష్ట్ర శాసనసభ అధికారాలు పార్లమెంటుచేగాని దాని అధికారం కిందగాని నిర్వర్తించ బడుతాయి. అని ప్రకటించవచ్చు.

సంక్షిప్తంగా చెప్పాలంటే ఆ ప్రకటన ద్వారా కేంద్రం న్యాయసంబంధమైనవి తప్ప రాష్ట్ర పరిపాలనా యంత్రాంగపు అన్ని విధులపై నియంత్రణ చేపట్టవచ్చు.

356 నిబంధన ననుసరించి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టి రాష్ట్ర విధానసభను రద్దయినా చేయవచ్చు లేదా తాత్కాలికంగా నిలిపివేయవచ్చు. (Suspend) ఉదా: కేరళ (1961) రాజస్థాన్ (1967), బీహార్, (1969), ఉత్తరప్రదేశ్ (1970, 1973 మరియు 1975), ఒరిస్సా (1971 &1976); ఆంధ్రప్రదేశ్ (1973); గుజరాత్ (1976); మణిపూర్ (1977 & 1981); అస్సాం (1979, 1982); జమ్ము & కాశ్మీర్ (1986) మొదలగు (లేదా) ప్రథమంలో విధానసభను సస్పెండ్ చేసి ఆ తర్వాత రద్దు చేయవచ్చు. ఉదా: ఉత్తరప్రదేశ్ (1968); పశ్చిమ బెంగాల్ (1971) ; కర్నాటక (1971); గుజరాత్ (1974); నాగాలాండ్ (1975); పంజాబ్ (1983) మొదలగు.

రాష్ట్రపతి ప్రకటన ద్వారా రాష్ట్ర విధానసభను సస్పెండ్ చేసినప్పుడు 1) పార్లమెంట్, రాష్ట్రానికి సంబంధించి శాసనాలు చేసే అధికారాన్ని రాష్ట్రపతికిగాని ఆయన స్పష్టంగా పేర్కొన్న మరే ఇతర అధికారికిగాని దత్తం చేయవచ్చు.

(2) దిగువ సభయైన లోక్‌సభ సమావేశంలో లేనప్పుడు రాష్ట్ర సంఘటిత నిధినుండి ఖర్చుచేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది. అయితే తదుపరి పార్లమెంట్ దాన్ని ఆమోదించాల్సి ఉంటుంది.

(3) పార్లమెంట్ సమావేశంలో లేనప్పుడు రాష్ట్రపరిపాలనకు సంబంధించి ఆర్డినెన్సులను జారీచేసే అధికారం రాష్ట్రపతికి ఉంటుంది.

BRAOU

15.5 రాష్ట్రపతి పాలన అమలు

356 నిబంధన కింద మన దేశంలోని అన్ని రాష్ట్రాలలోను కలిపి రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు (12.3.93 వరకు) మొత్తం 102 పర్యాయాలు రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టబడింది. ఏఏ ప్రధాన మంత్రుల కాలంలో ఎన్ని పర్యాయాలు, ఏఏ రాష్ట్రంలో ఎన్ని పర్యాయాలు, ఏఏ సంవత్సరాలలో ఎన్ని పర్యాయాలు రాష్ట్రపతి పాలనను ఈ 356 నిబంధనను అనుసరించి ప్రవేశపెట్టడం జరిగిందో తెలిపే వివరాలు ఈ కింది మూడు పట్టికలలో వివరించబడ్డాయి.

పట్టిక - I [ప్రధాన మంత్రులవారీగా]

ప్రధాన మంత్రి	ఎన్నిపర్యాయాలు రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టబడింది
1. జవహర్‌లాల్ నెహ్రూ	07 1947 ఆగస్ట్ 15 నుండి 1964 మే 27వరకు
2. లాల్‌బహదూర్ శాస్త్రి	02 1964 జూన్ 9 - 1966 జనవరి 11
3. ఇందిరాగాంధి (ప్రథమ పర్యాయం)	33 1966 జనవరి 24 - 1977 మార్చి 24
ఇందిరాగాంధి (రెండవ పర్యాయం)	17 1980 జనవరి 11-1984 అక్టోబర్ 31
4. మొరార్జీదేశాయ్	16 1977 మార్చి 24 - 1979 జులై 28
5. చరణ్‌సింగ్	05 1979 జులై 28 - 1980 జనవరి 14
6. రాజీవ్ గాంధి	06 1984 అక్టోబర్ 31-1989 డిసెంబర్1
7. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్	03 1989 డిసెంబర్ 2- 1990 నవంబర్ 10
8. చంద్రశేఖర్	05 1990 నవంబర్ 10-1991 జూన్ 21
9. పి.వి. నరసింహారావు	08+1 1991 జూన్ 21 నుండి ఇప్పటి వరకు
మొత్తం	102 + 1 = 103

ఆధారం (Introduction to the Constitution of India)

(- D. D. Basu : 15th Ed; 1993)

BRAOU

పట్టిక - II (రాష్ట్రాలవారిగా)

రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం	సంవత్సరాలు									మొత్తం
	1	2	3	4	5	6	7	8	9	పర్యాయాలు
1. ఆంధ్రప్రదేశ్	1954	1973	--	--	--	--	--	--	--	02
2. అస్సాం	1979	1981	1982	1990	--	--	--	--	--	04
3. అరుణాచలప్రదేశ్	1979	--	--	--	--	--	--	--	--	01
4. బీహార్	1968	1969	1972	1977	1980	--	--	--	--	05
5. గుజరాత్	1971	1974	1976	1980	--	--	--	--	--	04
6. హర్యానా	1967	1977	1989	1990	--	--	--	--	--	03
7. హిమాచల్ ప్రదేశ్	1977	1992	--	--	--	--	--	--	--	02
8. జమ్మూ&కాశ్మీర్	1986	1990	--	--	--	--	--	--	--	02

9. కర్నాటక	1971	1977	1989	1990	–	–	–	–	–	04
10. కేరళతిరువాన్కూర్	1956	1959	1964	1965	1970	1979	1981	1982	1990	09
& కొచ్చిన్	1956	–	–	–	–	–	–	–	–	01
11. మధ్యప్రదేశ్	1977	1980	1992	–	–	–	–	–	–	03
12. మహారాష్ట్ర	1980	–	–	–	–	–	–	–	–	01
13. మణిపూర్	1972	1973	1977	1979	1981	1992	1993	–	–	07
14. మేఘాలయ	1991	–	–	–	–	–	–	–	–	01
15. మిజోరమ్	1977	1978	1988	–	–	–	–	–	–	03
16. నాగాలాండ్	1975	1988	1992	–	–	–	–	–	–	03
17. ఒరిస్సా	1961	1971	1973	1976	1977	1980	–	–	–	06
18. పంజాబ్	1951	1966	1968	1971	1977	1980	1983	1987	–	08
పెప్సూ *2	1953	–	–	–	–	–	–	–	–	01
19. రాజస్థాన్	1967	1977	1980	1992	–	–	–	–	–	04
20. సిక్కిం	1979	1984	–	–	–	–	–	–	–	02
21. తమిళనాడు	1976	1980	1988	1991	–	–	–	–	–	03
22. త్రిపుర	1972	1977	1993	–	–	–	–	–	–	03
23. ఉత్తరప్రదేశ్	1968	1970	1973	1975	1977	–	1980	–	1992	01
24. పశ్చిమబెంగాల్	1968	1970	1971	1977	–	–	–	–	–	04
25. గోవా	1966	1979	1990	–	–	–	–	–	–	03
26. పాండిచ్చేరి (కేం.పా.ప్రాం)	1968	1974 (3-1-74 to 6-3-74)	1974	1978 (23.3.74 to 2-7-77)	1983	1991	–	–	–	06
మొత్తం										102+1 103

*1 1956 కు పూర్వం కేరళ, తిరువాన్కూర్ & కొచ్చిన్‌లో భాగంగా ఉండేడిది.

*2 1956 లో పంజాబ్, పెప్సూ రెండు కలిపి వేయబడి పంజాబ్ రాష్ట్రం అయింది.

(Source) : Introduction to the constitution of India - D.D. Basu
15th Ed, 1993 : page 449 to 451

BRAOU

పట్టిక - III (సంవత్సరాల వారీగా)

సంవత్సరం	పర్యాయాలు	సంవత్సరం	పర్యాయాలు	సంవత్సరం	పర్యాయాలు
1950	--				
1951	1	1966	2	1981	3
1952	--	1967	2	1982	2
1953	1	1968	5	1983	2
1954	1	1969	1	1984	1
1955	--	1970	3	1985	--
1956	2	1971	5	1986	1
1957	--	1972	3	1987	1
1958	--	1973	4	1988	3
1959	1	1974	3	1989	1
1960	--	1975	2	1990	5
1961	1	1976	3	1991	4
1962	--	1977	13	1992	6
1963	--	1978	2	1993	1+1
1964	1	1979	6	Up to	
1965	1	1980	9	31-12-93	102+1 103

BRAOU

[ఆధారం : Introduction to the Constitution of India]

(- D. D. Basu : 15th Ed; 1993)

పై మూడు పట్టికలను పరిశీలిస్తే రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి నేటివరకు 31-12-93 వరకు మొత్తం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలన్నిటిలోను కలిపి 103 పర్యాయాలు 356 నిబంధన నుసరించి రాష్ట్రపతి పాలన ప్రకటనలు జారీ చేయబడ్డాయని తెలుస్తోంది. అందులో అత్యధిక భాగం ఇందిరాగాంధీ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు జారీ చేయబడినాయి. అయితే ప్రధానమంత్రులందరిలోనూ ఆమె అత్యధిక కాలం పదవిలో ఉండటమే (రెండు పర్యాయాలుగా ఆ పదవిలో కొనసాగడం వల్ల నెహ్రూ కంటె ఎక్కువ కాలం పదవిలో నున్నట్లు అయింది) అందుకు కారణమవుతుంది. మొరార్జీదేశాయ్ తక్కువ కాలమే ప్రధాన మంత్రి పదవిలో ఉన్నా ఇందిరాగాంధి తర్వాత ఆయన కాలంలోనే ఎక్కువ పర్యాయాలు రాష్ట్రపతి పాలనకు సంబంధించిన నిబంధనను ఉపయోగించటం జరిగింది.

అన్ని రాష్ట్రాలకంటె కేరళ, పంజాబ్ రాష్ట్రాలు అత్యధిక పర్యాయాలు రాష్ట్రపతి పాలనకు గురయినాయని చెప్పవచ్చు. ఆ రెండింటి తర్వాత ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వస్తుంది. ఒక రాష్ట్రపతి పాలన ప్రకటన పంజాబ్‌లో సుదీర్ఘ కాలం కొనసాగగా (4 సం. 7 నె. 14 రో *1) అతి తక్కువకాలం (అంటే కేవలం 6 రోజులు *2) మాత్రమే కేరళలో కొనసాగింది.

ఇక సంవత్సరాల వారీగా తీసుకుంటే 1977 లో అన్ని సంవత్సరాల కంటె ఎక్కువ పర్యాయాలు 356 నిబంధనను ప్రవేశపెట్టడం జరిగింది. తదుపరి 1980 వస్తుంది. ఆ రెండు సంవత్సరాలలోను, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ లోక్ సభకు జరిగిన ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోవటంతో తదుపరి వాటి స్థానంలో అధికారంలోకి వచ్చిన రాజకీయపార్టీ అంతకు పూర్వం అధికారంలో ఉన్న రాజకీయపార్టీ ఏఏ రాష్ట్రాలలో అధికారంలో కొనసాగుతున్నదో ఆ రాష్ట్రాలలో అది మెజారిటీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందనే నెపంతో ఆ రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు పరచి తిరిగి ఎన్నికలు జరిపించటానికి 356 నిబంధనను ఉపయోగించటం జరిగింది.

15.6 రాష్ట్రాలలో రాష్ట్రపతిపాలన

రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన పెట్టటానికి కేంద్రానికి అధికారం కల్పిస్తున్న 356 నిబంధన కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో కలతలకు, వివాదాలకు ముఖ్యమైన కారకాలలో ప్రధానమైనదన వచ్చు. రాజ్యాంగ యంత్రాంగం సజావుగ కొనసాగలేని విపత్కర పరిస్థితులలో రాష్ట్రాల పరిపాలన బాధ్యతను కేంద్రం చేపట్టేందుకు ఉద్దేశించిన విశేషాధికారం ఈ నిబంధన ద్వారా కేంద్రానికి సంక్రమిస్తుంది.

రాష్ట్రపతి పాలన విధించడమనే ఈ అధికారం దుర్వినియోగం చేయబడుతున్నదనే విమర్శ నేడు సర్వత్ర వినపస్తున్నది. కేంద్ర-రాష్ట్ర సంబంధాల పర్యావలోకానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ సర్కారియా కమీషన్ తన నివేదికను సమర్పిస్తూ అంతవరకు 356 నిబంధనను ఉపయోగించి రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధించిన సందర్భాలలో సమంజసమైన కారణాలున్నవి 26 మాత్రమే అని పేర్కొన్నది. రాజకీయ అస్థిరత్వం నెలకొని ఉన్నప్పుడు సుస్థిర ప్రభుత్వం ఏర్పాటుకు

.*1 1987 మే 11 నుండి 1992 ఫిబ్రవరి 24 వరకు
.*2 1990 అక్టోబర్ 10 నుండి అక్టోబర్ 16 వరకు

BRAOU

రాజ్యాంగ పరంగా ఉన్న అవకాశాలను పూర్తిగా వినియోగించకుండానే గవర్నర్లు రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేసిన సందర్భాలు చాలా ఉన్నాయని కూడా సర్కారియా కమీషన్ ధృవీకరించింది.

రాష్ట్రాలలో రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టడానికి దారి తీసిన పరిస్థితులు ఒక సందర్భానికి మరొక సందర్భానికి వేరు వేరుగా ఉన్నాయి. మొట్ట మొదటసారి 1951 లో పంజాబ్‌లో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టిన నాటినుండి ఇప్పటివరకు ప్రవేశపెట్టబడిన రాష్ట్రపతి పాలనలన్నింటినీ పరిశీలిస్తే అన్నింటికి ఒకే విధమైన నమూనాలేదని తెలుస్తోంది. ఏ కారణంవల్ల ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టబడిందో ఈ కింద వివరించబడింది.

వ. సం.	కారణం	రాష్ట్రం	సంవత్సరం
1.	శాంతిభద్రతల వైఫల్యం	కేరళ	1959
2.	రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడటం	పంజాబ్,	1987
		మణిపూర్	1993
		తమిళనాడు	1976
3.	శాంతిభద్రతల వైఫల్యం	పెప్సూ	1953
	రాష్ట్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు	సిక్కిం	1984
4.	వార్షిక బడ్జెట్‌లకు ఆమోదం లభించక పోవడం వల్ల	పంజాబ్	1971
		మణిపూర్	1973
		నాగాలాండ్	1975
		గుజరాత్	1976
5.	తమకు ఎదురైన సమస్యలను పరిష్కరించుకోలేక	ఉత్తరప్రదేశ్	1973
	ముఖ్యమంత్రులే రాష్ట్రపతి పాలనకు గవర్నర్	గుజరాత్	1974
	ద్వారా సిఫారసు చేయటంవల్ల	మణిపూర్	1979
6.	అధికారపార్టీలో ఏర్పడ్డ సంక్షోభాన్ని పురస్కరించుకొని	ఉత్తరప్రదేశ్	1975
	ఆ పార్టీ తమ రాజకీయ భవిష్యత్తును	ఒరిస్సా	1976
	పునర్‌వ్యవస్థీకరించుకోవడం	ఆంధ్రప్రదేశ్	1973
	లేదా సంక్షోభాన్ని శాశ్వతం చేయటానికి	సిక్కిం	1984
		నాగాలాండ్	1988
7.	ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వాలను	ఆంధ్ర	1954
	ఏర్పరచకుండా నిరోధించటానికి	తిరువాన్కూర్ & కొచ్చిన్	1856
		కేరళ	1965
		కేరళ	1978
		రాజస్థాన్	1967

BRAOU

		ఉత్తరప్రదేశ్	1968
		పశ్చిమబెంగాల్	1970
		ఒరిస్సా	1971
		ఒరిస్సా	1973
		మణిపూర్	1981
8.	అధికార పార్టీని అధికారంలో కొనసాగించేప్రయత్నంగా	పెప్సూ	1953
9.	పార్టీల బలాబలాలు శాసనసభలో తేల్చడానికి బదులు ముఖ్యమంత్రులను బర్తరఫ్ చేయటానికి	పశ్చిమబెంగాల్	1967
		ఉత్తరప్రదేశ్	1970
10.	మెజారిటీలేని వ్యక్తుల్ని ముఖ్యమంత్రులుగా చేయటానికి	జమ్మూ&కాశ్మీర్	1984
		సిక్కిం	1984
11.	కేంద్రంలోని అధికారపార్టీకి అనుగుణంగా అసెంబ్లీలను రద్దు చేయటానికి	కేరళ	1970
		పంజాబ్	1971
12.	ప్రజల నుండి తిరిగి అధికారం (Mandate) పొందటానికి ముఖ్యమంత్రుల చేసిన అభ్యర్థనను తిరస్కరించటంవల్ల	పంజాబ్	1968
		ఉత్తరప్రదేశ్	1968
13.	ఉగ్రవాద సంస్థల చర్యలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందటంవల్ల	తమిళనాడు (L.T.T.E.) చర్యలను అరికట్టడంలో వైఫల్యం	1991

BRAOU

14. లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో రాష్ట్రాలలో అధికారపార్టీ ఘోర పరాజయం పొందటంతో ఆపార్టీ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందనే కారణంగా:

i) జనతాపార్టీ అధికారంలో ఉన్నప్పుడు 1977: ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ఒరిస్సా, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్, పంజాబ్ & హర్యానా.

ii) ఇందిరాగాంధీకాలంలో 1980 : ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, తమిళనాడు, మహారాష్ట్ర, బీహార్, పంజాబ్

రాష్ట్రాలలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సరిపడని పార్టీలను రాష్ట్రాలలో అధికారంలోకి రాకుండా చేయటానికి అధికరణం 356 ని దుర్వినియోగ పరచటం జరుగుతున్నదనే విమర్శ నేడు సర్వత్రా వినవస్తున్నది. ఈ అంశంపై రాజ్యాంగ నిర్మాణ సభలో చర్చ జరుగుతున్నప్పుడే రాజ్యాంగ నిర్మాతల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, సంతానం, డాక్టర్ అంబేత్కర్ మొదలగు సభ్యులు 356 నిబంధనను రాజ్యాంగంలో చేర్చటాన్ని సమర్థించగా, హెచ్.వి. కామత్, పి.ఎస్. దేశ్‌ముఖ్, హెచ్. ఎన్. కుంజ్రూ మొదలైన సభ్యులు వ్యతిరేకించారు. ఈ నిబంధనలోని అంశాన్ని వ్యతిరేకిస్తూ హెచ్. వి. కామత్ దానివల్ల "Hitler like take over of the Union Government" జరుగుతుందని దీనివల్ల భారతదేశంలో ప్రజాస్వామ్యం అంతమయ్యే అవకాశముందని రాజ్యాంగ సభలో ప్రసంగించారు.

డా॥ బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ సభలో ప్రసంగిస్తూ 356 నిబంధన చాలావరకు 1935 నాటి ఇండియా ప్రభుత్వ చట్టంలోని సెక్షన్ 93 ని పోలి ఉందని పేర్కొన్నారు. 1935 చట్టంలోని ఈ సెక్షన్ 93 గురించి వివరిస్తూ అప్పటి భారత వ్యవహారాల కార్యదర్శి సర్ శ్యామ్యూల్ హోర్ (Sir Samuel Hoare) బ్రిటీష్ కామన్స్ సభలో పేర్కొన్న అభిప్రాయాన్నే అంబేద్కర్ తన సమర్థనకు ఆధారంగా తీసుకొన్నారు. మొదటిగా సంబంధిత రాష్ట్రానికి హెచ్చరిక జారీచేయాలని అది ఫలితాన్ని కలిగించలేక పోయినప్పుడు సమస్యను తమంతట తామే పరిష్కరించుకొనే అవకాశం ప్రజలకు కల్పించటం కోసం. ఎన్నికలు నిర్వహించాలని; ఈ రెండు పద్ధతులు విఫలమయినప్పుడే రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టే చర్యను తీసుకోవాలని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు. సహజంగా 356 నిబంధన మృతప్రాయంగా (Dead-Letter) మాత్రమే ఉండాలని, అంతిమ సాధనంగా మాత్రమే దాన్ని ఉపయోగించాలని కూడా అంబేద్కర్ అభిప్రాయపడ్డారు.

రాష్ట్రపతి పాలన విధించడమనేది ఫెడరల్ ప్రజాస్వామ్యానికి తగినదికాదు. విశృంఖల హింసా కాండను అదుపు చేయడానికి వలస పాలకులు వాడుకొన్న పద్ధతి ఇది. ఎంతో అరుదైన, అత్యవసర పరిస్థితులలో మాత్రమే ఈ అవకాశాన్ని వాడుకోవాలని మన రాజ్యాంగ నిర్మాతలు సూచించారు.

"The President's Rule Provisions are a thorn in the side of democratic governance" అని రాష్ట్రపతి పాలన విధింపు అంశాలను రాజీవ్‌ధావన్ విమర్శించారు. కనుక రాష్ట్రపతి విధింపు ప్రకటనను "అవసరమైన కీడు (Necessary Evil)" గా పరిగణించాలి.

15.7 రాష్ట్రపతి పాలన ప్రకటనలు-న్యాయస్థానాల తీర్పులు

356 నిబంధనను అనుసరించి రాష్ట్రపతి జారీచేసే ప్రకటన రాష్ట్రపతి సంతృప్తి (Subjective Satisfaction] పై ఆధారపడి ఉండటంవల్ల దాని ఔచిత్యాన్ని న్యాయస్థానాలు ప్రశ్నించేందుకు వీలులేదు. ఆ చర్య గైకొనటానికి కారణభూతమైన పరిస్థితులు యదార్థంగా ఉన్నాయా అనే విషయాన్ని విచారించే అధికారం న్యాయస్థానాలకు లేదని రాజస్థాన్‌కు ప్రభుత్వానికి మధ్య *1 గులాంసర్వర్‌కు భారత ప్రభుత్వానికి మధ్య *2 వివాదాల్లో సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. అయితే రాష్ట్రపతి జారీ చేసిన ప్రకటన దురుద్దేశంతో కూడినదనిగాని లేదా రాష్ట్రపతి సంతృప్తి అసంగతమైన ఆధారాలపై ఏర్పడిందనిగాని, చూపినట్లయితే న్యాయస్థానాలు ఆ ప్రకటనను కొట్టివేయవచ్చునని కూడా

BRAOU

సుప్రీంకోర్ట్ అభిప్రాయపడింది. రాజ్యాంగం 38 వ సవరణ చట్టం అత్యయిక పరిస్థితిని ప్రకటనలో రాష్ట్రపతి సంతృప్తిని న్యాయశాఖ పరిధిలోకి రాకుండా చేయగా రాజ్యాంగం 42 వ సవరణ చట్టం 356 నిబంధనను అనుసరించి రాష్ట్రపతి జారీచేసే ప్రకటనకు సంబంధించి "రాష్ట్రపతి సంతృప్తిని" న్యాయశాఖ పరిధి నుంచి మినహాయించింది. అయితే 44వ రాజ్యాంగ సవరణ చట్టం (1978) ఈ అవరోధాన్ని తొలగించి రాష్ట్రపతి జారీచేసే ప్రకటన దురుద్దేశంతో కూడి ఉన్నా లేదా ప్రకటన జారీచేయటానికి చెప్పిన కారణాలు రాష్ట్రపతి సంతృప్తికి అనుగుణంగా లేకున్నా న్యాయస్థానాలు జోక్యం చేసుకొనే అధికారాన్ని తిరిగి కల్పించింది.

1977 లో కేంద్రంలో జనతాపార్టీ అధికారంలోకి రావటంతోనే కాంగ్రెస్ (ఐ) అధికారంలో ఉన్న తొమ్మిది రాష్ట్ర ప్రభుత్వాలను 356 నిబంధనను ఉపయోగించి రద్దు చేయగా ఆ ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేయటం జరిగింది.*3 ఆ సందర్భంగా సుప్రీంకోర్టు రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన విధిస్తూ రాష్ట్రపతి జారీచేసే ప్రకటనలకు సంబంధించి పరిమిత న్యాయసమీక్షాధికారాన్ని మాత్రమే ఉపయోగించాటానికి వీలున్నదని అభిప్రాయపడింది. రాష్ట్ర ప్రభుత్వాల రద్దుపై రాష్ట్రపతి జారీ చేసిన ఉత్తర్వును ప్రశ్నించే హక్కు అధికారం పార్లమెంట్‌కు మాత్రమే ఉంటుందని, ఏ కోర్టుకు ఉండదని సుప్రీంకోర్టు ఆ కేసులో తీర్పు చెప్పింది.

నాగాలాండ్ రాష్ట్రం, భారత ప్రభుత్వాల మధ్య వివాదంలో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రఫుపీర్, న్యాయమూర్తి జస్టిస్ బి.యల్. హన్సారియాలతో కూడిన గౌహతి హైకోర్ట్ డివిజన్ బెంచ్ తీర్పు ఇస్తూ 1988 ఆగస్ట్ 6న నాగాలాండ్ రాష్ట్ర గవర్నర్ 356 అధికరణాన్ని ఉపయోగించి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని, రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయాలని రాష్ట్రపతికి సిఫారసుచేస్తూ పంపిన నివేదిక న్యాయశాస్త్ర రీత్యా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించింది. అయితే, కేంద్రమంత్రి మండలి రాష్ట్రపతికి సలహా ఇవ్వడానికి ఆధారంగా ఉపయోగించుకునే సమాచారానికి సంబంధించిన 74(2) నిబంధన న్యాయ పరిశీలన నుంచి రక్షణ కల్పిస్తుందనే అంశంపై న్యాయమూర్తుల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. 74(2) నిబంధన అలాంటి రక్షణ కల్పిస్తుందని ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయపడగా, కేంద్ర మంత్రి మండలి రాష్ట్రపతికి సలహా ఇవ్వటానికి ఆధారమైన సమాచారాన్ని కోర్టుకు సమర్పించవలసిందిగా ఆదేసించారు. వాస్తవంగా జరిగిందేమిటో పరిశీలించటానికి, బహిరంగ వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవటానికి న్యాయస్థానాలకున్న హక్కును 1974 లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, 1978 లో సుప్రీంకోర్ట్ నొక్కి చెప్పాయి. ఆ అభిప్రాయాలు న్యాయమూర్తి హన్సారియా అభిప్రాయాన్నే బలపరుస్తున్నాయి.

1989 ఏప్రిల్ కర్నాటక రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేసి ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టటాన్ని సవాలు చేస్తూ అప్పటి కర్నాటక ముఖ్యమంత్రి ఎస్.ఆర్. బొమ్మై, మరికొందరు దాఖలు చేసుకున్న రిట్ పిటీషన్‌ను కొట్టివేస్తూ కర్నాటక హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్,

.*1 (ఎ.ఐ.ఆర్, 1977, ఎస్.సి. 1361
.*2 (ఎ.ఐ.ఆర్, 1967 ఎస్.సి 1365
.*3 (రాజస్థాన్ రాష్ట్రం, యూనియన్ ఆఫ్ ఇండియా మధ్య వివాదం ఎ.ఐ.ఆర్. 1977 ఎస్ సి. 1361)

పి. సి. జైన్, న్యాయమూర్తి జస్టిన్ శ్రీనివాసన్‌లతో కూడిన ప్రత్యేక బెంచ్ ఆ రిట్ పిటీషన్‌ను విచారించే అధికార పరిధి న్యాయస్థానానికి లేదని, రాష్ట్రపతి ఒక నిర్ణయానికి రావటానికి ప్రాతిపదికగా గవర్నర్ సమకూర్చే ఇతర సమాచారాన్ని బహిరంగ పరచటానికి వీలులేదని, దానికి రాజ్యాంగ రీత్యా రక్షణ ఉన్నదని అటార్నీ జనరల్ చేసిన వాదనతో ఏకీభవిస్తూ తీర్పు చెప్పింది. రాజస్థాన్ రాష్ట్రం, భారత ప్రభుత్వాల మధ్య వివాదంలో న్యాయమూర్తి జస్టిన్ చంద్రచూడ్, న్యాయమూర్తి జస్టిన్ భగవతిల నిర్ణయాన్ని ఈ సందర్భంగా ప్రత్యేక బెంచ్ పేర్కొంది. వెల్లడైన సమాచారం ఆధారంగా న్యాయమూర్తులు నిర్ణయాన్ని గైకొనటానికి మరింత లోతుగా వెళ్ళాలనుకోవటం పరిధిని అతిక్రమించటమే అవుతుందని న్యాయమూర్తులు ఇరువురూ పేర్కొన్నారు.

1992 డిసెంబర్ 6 అయోధ్య పరిణామాల దృష్ట్యా త్వరితగతిన ఏర్పడ్డ రాజకీయ వాతావరణంలో ముందుగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆ తర్వాత రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ప్రభుత్వాలు రద్దు చేయబడి 356 నిబంధన కింద ఆ రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టబడింది. రాష్ట్రపతి ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆ రాష్ట్రాల ముఖ్య మంత్రులు తమ రాష్ట్రాలకు సంబంధించిన హైకోర్టులలో రిట్ పిటీషన్‌లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ హైకోర్ట్ జబల్‌పూర్ బెంచ్ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్‌చేసి, రాష్ట్ర శాసనసభను రద్దుపరచి, రాష్ట్రపతి పాలనను విధించటం రాజ్యాంగ విరుద్ధమంటూ తీర్పు చెప్పింది.

15.8 రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టే సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

రాజ్యాంగబద్ధ యంత్రాంగం వైఫల్య కారణంగా రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టడానికి రాష్ట్రపతికి అధికారం కల్పిస్తున్న రాజ్యాంగపు 356 నిబంధనను దుర్వినియోగం పరచటం జరుగుతున్నదనే విమర్శ నేడు తీవ్రంగా వినవస్తోంది. ఈ సందర్భంగా 44 వ రాజ్యాంగ సవరణ చట్టం (1978) ఈ నిబంధనను దుర్వినియోగ పరచకుండా కొన్ని అదనపు జాగ్రత్తలను రాజ్యాంగంలో చేర్చింది. *1 అయినా ఈ నిబంధనను ఉపయోగించటంపై వస్తున్న విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. అట్టి విమర్శలు రాకుండా చేయాలంటే మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ కింద అటువంటి జాగ్రత్తలకు సంబంధించి కొన్ని విషయాలు పేర్కొనబడినాయి.

1. రాజ్యాంగ యంత్రాంగం వైఫల్యాన్ని ఈ దిగువ పేర్కొన్న సందర్భాలలోనే ప్రకటించాలి:

(ఎ) ఎన్నికలు ముగిసిన వెంటనే ఏ పార్టీ కూడా ప్రభుత్వాన్ని ఏర్పరచటానికి సిద్ధంగా లేనపుడు,

(బి) విధానసభలో పార్టీలన్నీ సమతూకంగా వుండి ఏపార్టీ కూడా సభాపతి పదవికి అభ్యర్థిని నిలబెట్టలేని స్థితిలో వున్నప్పుడు ఉదా: మణిపూర్ (1967 లో)

(సి) సంకీర్ణ*2 లేదా మైనారిటీ*3 లేదా ఏకపార్టీ మెజారిటీ ప్రభుత్వం రాజీనామా చేయగా ప్రతిపక్షం ప్రభుత్వాన్ని ఏర్పరచటానికి సిద్ధంగా లేనపుడు.

(డి) రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘించినపుడు అంటే

.*1 44వ రాజ్యాంగ సవరణ చట్టం చేర్చిన అంశాలను వెనుకటి పేజీలలో వివరించటం **జరిగింది.**

(i) జాతీయ సమైక్యత, సమగ్రతలకు భంగం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వేర్పాటు తదితర చర్యలకు పాల్పడినపుడు

(ii) రాష్ట్రం తన కార్య నిర్వహణాధికారంతో కేంద్రకార్య నిర్వహణ అధికారం లేదా కేంద్ర శాసనాల అమలుకు ఆటంకం కల్గించినపుడు.

(iii) న్యాయ నిర్ణయాలను అమలుపరచనపుడు

2. రాష్ట్రపతి రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ యంత్రాంగ వైఫల్యాన్ని రాష్ట్రపతి సలహా మండలి సలహాపైననే ప్రకటించాలి. ఆ సలహామండలి ఈ కిందివారిలో కూడి ఉండాలి.

(ఎ) మునుపటి రాష్ట్రపతులు (The Former Presidents)
(బి) మునుపటి భారత ప్రధాన న్యాయమూర్తులు (The Former Chief Justices of India)
(సి) మునుపటి సుప్రీంకోర్టు న్యాయమూర్తులలో ఇరువురు సీనియర్ మోస్ట్ న్యాయమూర్తులు.
(డి) మునుపటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులలో ఇరువురు సీనియర్ మోస్ట్ ప్రధాన న్యాయమూర్తులు

3. ఈ విషయంలో రాష్ట్రపతి సలహామండలి సిఫారసుకు రాష్ట్రపతి బద్దుడై వుండాలి.

4. రాష్ట్రపతి సలహామండలి గవర్నర్ నివేదికను పరిశీలించాకే తన సిఫారసు చేయాలి. 356 నిబంధనలో ఉన్న 'వేరు విధంగా' (Other wise) అన్న పదాన్ని రాజ్యాంగం నుండి తొలగించాలి.

5. రాజ్యాంగ యంత్రాంగం వైఫల్య ప్రకటనను రాష్ట్రపతి సలహామండలి సిఫారసు ఆధారంగా ప్రతి ఆరునెలలకు పార్లమెంట్ ఉభయ సభలు దేనికదే వేర్వేరుగా తమ సభాసంఖ్యలో $\frac{2}{3}$ వంతుల మెజారిటీతో ఆమోదించాలి.

6. రాజ్యాంగ యంత్రాంగ వైఫల్యం ఆధారంగా జారీ చేసిన రాష్ట్రపతి ప్రకటన మూడు సంవత్సరాలకు మించి కొనసాగరాదనే అంశాన్ని తొలగించాలి. కొన్ని అసాధారణ పరిస్థితులలో మూడు సంవత్సరాలు అనంతరం కూడా ఎన్నికలు జరపడం సాధ్యపడకపోవచ్చు.

7. రాజ్యాంగ యంత్రాంగ వైఫల్యాన్ని ప్రకటించినపుడు రాష్ట్ర అసెంబ్లీని సస్పెండ్ చేయటానికి బదులు రద్దు చేయాలి.

8. 365 నిబంధనను తొలగించాలి. కేంద్రం తమ కంటూ ప్రత్యేకంగా తమ శాసనాలను అమలు పరిచే యంత్రాంగాన్ని కల్గియుండాలి.

9. 1967 నవంబర్‌లో ఢిల్లీలో జరిగిన గవర్నర్ల సమావేశంలో నిర్ణయించటానికి గవర్నర్ శాసనసభను ఉపయోగించిన తర్వాతనే రాష్ట్రపతి పాలనకు సిఫారసు చేయాలి.

.*2 ఒరిస్సా (1960 & 1972
.*3 పంజాబ్

BRAOU

10. రాజ్యాంగం డా. బి. ఆర్. అంబేద్కర్ సూచించినట్టుగా మొదట్లో హెచ్చరిక, తర్వాత ఎలా ఉపయోగించి ఫలితం లభించని చివరి దశలో మాత్రమే 356 నిబంధనను ఉపయోగించి రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలి. దీనికి తగ్గట్టుగా 356 నిబందనకు అదనపు క్లాజును చేరుస్తూ రాజ్యాంగంలో సవరణ చేయాలి.

15.9 ఆర్థిక అత్యవసర పరిస్థితి

రాజ్యాంగం రాష్ట్రపతికి కల్పించిన అత్యవసరాధికారాలలో ఆర్థిక అత్యవసర పరిస్థితి మూడవది, 360 నిబంధనలో ఈ అత్యవసర పరిస్థితికి సంబంధించిన విషయాలు పొందుపరచబడ్డాయి.

భారతదేశం మొత్తంలోగాని, దేశంలోని ఏదో ఒక భాగంలోగాని ఆర్థిక అస్థిరత్వం ఏర్పడ్డప్పుడు రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటించవచ్చు. (360 (1) నిబంధన)

ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటించిన తేదీ నుండి 2 నెలల లోపున పార్లమెంట్ ఉభయ సభలు ఆ ప్రకటనను ఆమోదించాలి. ఒకవేళ ఆ నిర్దిష్టకాల పరిమితి సమయంలో లోక్‌సభ రద్దయి ఉన్నట్లయితే ఆ కాలవ్యవధిలోనే ముందుగా రాజ్యసభ ఆమోదించాలి. ఆ తర్వాత లోక్‌సభకు ఎన్నికలు జరిగి ఆ సభ ప్రథమంగా సమావేశమైన తేదీ నుండి 30 రోజుల లోపల లోక్‌సభదాన్ని ఆమోదించాలి. నిర్దిష్ట కాలపరిమితిలో ఉభయసభలు ఆ ప్రకటనను ఆమోదించినట్లయితే ఆది ఆ కాలపరిమితి తర్వాత రద్దవుతుంది. రాష్ట్రపతి మరొక ప్రకటన ద్వారా ఈ ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటనను ఉపసంహరించవచ్చు.

BRAOU

360వ నిబంధనను అనుసరించి రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించినపుడు ఆయనకు ఈ కింది అధికారాలు లభిస్తాయి.

1. ఆర్థిక పరమైన పొదుపు సూత్రాలను పాటించాలని రాష్ట్రాలకు సూచనలు లేదా ఆదేశాలు జారీ చేయవచ్చు.

2. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులతో సహా కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలను, అలవెన్సులను తగ్గించవచ్చు.

3. రాష్ట్ర ఆర్థిక బిల్లులను రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తదుపరి తన ఆమోదానికి రిజర్వు చేయాలని రాష్ట్రాలను ఆదేశించవచ్చు.

4. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆదాయ పంపిణీలో తగుమార్పులు చేయవచ్చు. అయితే ఈ ఏర్పాటు ఆ ఆర్థిక సంవత్సరానికే పరిమితమవుతుంది.

ఇంతవరకు మనదేశంలో 360 నిబంధన కింద ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సందర్భాలేవీ లేవు.

360 నిబంధనలో ఆర్థిక అత్యవసర పరిస్థితికి సంబంధించిన అంశాలు అస్పష్టంగా ఉన్నాయని కొందరి అభిప్రాయం మొత్తం దేశం లేదా ఏదైనా భాగం ఆర్థిక సంక్షోభానికి గురైనపుడు ఆర్థిక

అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చునని ఈ నిబంధనలో పేర్కొనబడిందిగాని, ఆర్థిక అత్యవసర పరిస్థితిని దేశం అంతటికి ప్రకటించాల్సి ఉంటుందా లేక కొన్ని ప్రాంతాలకు పరిమితం చేయవచ్చా అనేది స్పష్టంగా పేర్కొనబడలేదని వీరి అభిప్రాయం

15.10 రాష్ట్రపతి అత్యవసరాధికారాలు - సమీక్ష

దేశంలో అసాధారణ పరిస్థితులు ఏర్పడినపుడు అట్టి పరిస్థితిని ఎదుర్కొనటానికై రాజ్యాంగం రాష్ట్రపతికి అత్యవసరాధికారాలు కల్పించింది. అయితే రాష్ట్రపతి మంత్రి మండలి సలహాపై వ్యవహరిస్తాడు గనుక ఈ అత్యవసర అధికారాలు రాజకీయ లక్ష్యాల సాధనకే ఉపయోగపడుతున్నాయని విమర్శ వినిపిస్తున్నది. రాష్ట్రపతికి రాజ్యాంగం కల్పించిన ఈ అత్యవసరాధికారాలపై వచ్చిన విమర్శలు ఈ దిగువ వివరించబడినాయి.

1. ఈ అత్యవసరాధికారాలు రాష్ట్రపతికి విస్తృతమైన అధికారాలను కల్పిస్తున్నాయి. దీనివల్ల "The Guardian angel of our essential Liberty" గా పరిగణింపబడుతున్న రాష్ట్రపతి "Model of some power drunken Ruler"గా మారే అవకాశం ఉన్నది.

2. అత్యవసర పరిస్థితికి చెందిన నిబంధనలలోని అంశాలు సమాఖ్య ప్రభుత్వ విధానానికి విరుద్ధమైనవి. అత్యవసర పరిస్థితి అమలులో ఉన్నప్పుడు భారతదేశం సమాఖ్య విధాన రూపం నుండి యూనిటరీ విధాన రూపానికి మారుతుంది

3. 44ది రాజ్యాంగ సవరణ చట్టం అంతకు పూర్వం రాజ్యాంగంలోని 352 నిబంధనలో ఉన్న "ఆంతరంగిక కల్లోలం" అనే పదజాలాన్ని, "సాయుధ విప్లవం" అని మార్చింది. అయితే "సాయుధ విప్లవం" అనే దాన్ని స్పష్టంగా నిర్వచించలేదు. దీనివల్ల అధికార దుర్వినియోగం జరిగే అవకాశముంది.

4. రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధ యంత్రాంగ వైఫల్యం కారణంగా 356 నిబంధన కింద ప్రవేశపెట్టబడే రాష్ట్రపతి పాలనను రాజకీయ లక్ష్యాలకోసం దుర్వినియోగ పరిచే అవకాశముంది. "రాజ్యాంగ యంత్రాంగ వైఫల్యం" అనే దాన్ని స్పష్టంగా నిర్వచించకపోవటం, గవర్నర్ నివేదిక ఆధారం గానేగాక" ఇతర విధం (Other Wise)" కూడా రాష్ట్రపతిపాలనను ప్రవేశపెట్టే అవకాశం ఉండటం రాష్ట్రపతి "స్వీయసంతృప్తి" (Subjective Satisfaction) కేంద్ర మంత్రిమండలి సలహాపై ఆధారపడి యుండుట మొదలగు అంశాలవల్ల 356 నిబంధనను దురుద్దేశ్యంతో ఉపయోగించే అవకాశముంది.

BRAOU

15.11 సారాంశం

సమాఖ్య రాజ్యాంగాలున్న రాజ్యాలలో అసాధారణ పరిస్థితులు ఏర్పడినపుడు కేంద్ర ప్రభుత్వం వాటిని దృఢంగా ఎదుర్కొనే విధంగా దేశాధినేతకు రాజ్యాంగమే అసాధారణ అధికారాలను కల్పిస్తుంది. దేశాధినేతకు అసాధారణ పరిస్థితులను ఎదుర్కోడానికి రాజ్యాంగం కల్పించిన ఆ అధికారాలనే అత్యవసర అధికారాలంటారు.

భారత రాజ్యాంగ నిర్మాతలు భారతదేశంలో సమాఖ్య ప్రభుత్వ విధానాన్ని ఏర్పరస్తూ భారత రాష్ట్రపతి ఎప్పుడైనా ఏర్పడే అసాధారణ పరిస్థితులను ఎదుర్కోడానికి వీలుగా రాజ్యాంగంలోని 18 వ భాగంలో 352 నుండి 360 వరకుగల నిబంధనలలో ఆయన అత్యవసరాధికారాలను పొందుపరిచారు. భారత రాష్ట్రపతికి రాజ్యాంగం కల్పించిన ఈ అత్యవసరాధికారాలను 3 విధాలుగ విభజించవచ్చు అవి:

1. యుద్ధం లేదా బాహ్య దురాక్రమణ లేదా సాయుధ విప్లవం (1978 కి పూర్వం అంతరంగిక కల్లోలం) వల్ల ఏర్పడే అత్యవసర పరిస్థితి (352 నిబంధన). దీన్ని జాతీయ అత్యవసర పరిస్థితి అనవచ్చు.

2. రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ యంత్రాంగ వైఫల్యం వల్ల ఉత్పన్నమయ్యే అత్యవసర పరిస్థితి (356 నిబంధన) దీన్ని రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన అని కూడా అనవచ్చు.

3. భారతదేశ ఆర్థిక స్థిరత్వానికి ప్రమాదం ఏర్పడడం వల్ల ఉత్పన్న మయ్యే అత్యవసర పరిస్థితి ఇదే ఆర్థిక అత్యవసర పరిస్థితి అవుతుంది.

BRAOU

జాతీయ అత్యవసర పరిస్థితి ఇప్పటికి యుద్ధం లేదా బాహ్య దురాక్రమణ కారణంగా రెండు పర్యాయాలు, అంతరంగిక కల్లోలం కారణంగా ఒక పర్యాయం ప్రవేశపెట్టబడింది. 42, 44 వ రాజ్యాంగ సవరణలు ఈ అత్యవసర పరిస్థితికి సంబంధించిన అంశాలలో అనేక మార్పులు చేశాయి. పార్లమెంట్ ఆమోదంతో ఈ అత్యవసర పరిస్థితిని ఆరునెలలకు ఒక పర్యాయం చొప్పున ఎంత కాలమైనా కొనసాగించవచ్చు. ఈ అత్యవ పరిస్థితిని ప్రకటించినపుడు రాష్ట్రపతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనకు సంబంధించి అనేక పత్యేకాధికారాలు లభిస్తాయి. ఈ అధికారాలను కార్యనిర్వాహక పరమైనవి, శాసనపరమైనవి, ఆర్థిక పరమైనవి, ప్రాథమిక హక్కులకు సంబంధించినవి అని నాల్గు రకాలుగ విభజించవచ్చు.

ఈ అత్యవసర పరిస్థితిని దేశం మొత్తంలోగాని, దేశంలోని ఏదో ఒక భాగంలోగాని ప్రవేశపెట్టవచ్చు.

రెండవ రకమైన అత్యవసర పరిస్థితిని రాష్ట్రంలో రాజ్యాంగబద్ధ యంత్రాంగం విఫలమైనదని గవర్నర్ నివేదిక ఆధారంగాగాని ఇతరత్రా ఆధారాలతోగాని రాష్ట్రపతి ప్రకటిస్తాడు. ఈ రకమైన అత్యవసర పరిస్థితిని ప్రవేశపెట్టినపుడు రాష్ట్ర ప్రభుత్వం రద్దవుతుంది. రాష్ట్ర శాసన సభను సస్పెన్షన్ ఉంచవచ్చు లేదా రద్దు చేయవచ్చు. రాష్ట్ర పరిపాలన అంతా రాష్ట్రపతి అధీనంలోకి వస్తుంది. రాష్ట్రపతి ప్రతినిధిగా గవర్నర్ రాష్ట్ర పాలనను నిర్వహిస్తారు. ఈ అత్యవసర పరిస్థితిని గవర్నర్ నివేదిక ఆధారంగా ప్రవేశపెట్టవచ్చు లేదా ఇతరత్రా ఆధారాలతో కూడా ప్రవేశపెట్టవచ్చు.

పార్లమెంట్ ఆమోదాలతో రాష్ట్రపతి పాలనకు సంబంధించిన ఈ అత్యవసర పరిస్థితి ప్రకటనను ఆరు నెలలకు ఒక పర్యాయం చొప్పున మూడు సంవత్సరాలకు మించకుండా పొడగించవచ్చు. అయితే ఈ పొడగింపు ఒక సంవత్సరానికి మించి కొనసాగించాల్సి వచ్చినప్పుడు కొన్ని ప్రత్యేక పరిస్థితులుండాలని 44వ రాజ్యాంగ సవరణ పేర్కొన్నది. 48 వ రాజ్యాంగ సవరణ ఒక సంవత్సర కాలపరిమితిని రెండు సంవత్సరాలకు పెంచింది.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టటానికి రాష్ట్రపతికి అధికారాన్ని కల్పిస్తున్న 356 నిబంధన దుర్వినియోగమవుతున్నదనే విమర్శనేడు అధికంగా వినవస్తున్నది. ఇప్పటి వరకు ఈ నిబంధనను వినియోగించి 102 పర్యాయాలు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలన్నింటిలోను రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టబడింది. జస్టిస్ సర్కారియా కమీషన్ తన నివేదికను సమర్పిస్తూ అప్పటి వరకు ప్రవేశపెట్టబడిన రాష్ట్రపతి పాలనలన్నీ పరిశీలిస్తే అందులో 26 సందర్భాలలోనే సమంజసమైన కారణాలున్నాయి పేర్కొన్నది. అసలు రాజ్యాంగ సభలో చర్చ జరుగుతున్నప్పుడే ఈ నిబంధనపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. డా. బి. ఆర్. అంబేత్కర్ ఈ నిబంధనను ఉపయోగించటానికి సంబంధించి కొన్ని సూచనలు చేశారు. వాటిని పాటిస్తే ఈ నిబంధనను వినియోగించటంపై విమర్శలు తొలగవచ్చు. గవర్నర్ నివేదిక లేకుండానే రాష్ట్రపతి పాలనకు సంబంధించిన అధికారాన్ని వినియోగించవచ్చు. రాష్ట్రపతి పాలనకు సంబంధించిన ప్రకటనలపై సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టులు అనేక సందర్భాలలో ఇచ్చిన తీర్పులు పరిశీలిస్తే న్యాయస్థానాలకు ఈ విషయంలో పరిమిత అధికారమే ఉన్నదని తెలుస్తోంది.

ఏ ఏ సందర్భాలలో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టవచ్చో సర్కారియా కమీషన్, గవర్నర్ల కమిటీలు మొదలైనవి సంక్షిప్తంగా కొన్ని మార్గదర్శక సూత్రాలను పేర్కొన్నాయి. వాటిని పాటిస్తే 356 నిబంధనను ఉపయోగించటం పై విమర్శలు తొలగవచ్చు. దేశంలో ఆర్థిక క్లిష్ట పరిస్థితి లేదా సంక్షోభం లాంటి పరిస్థితి ఏర్పడ్డప్పుడు దేశ ఆర్థిక పరిస్థితి చక్కబడేంతవరకు 360 నిబంధన కింద రాష్ట్రపతి జారీచేసే అత్యవసర పరిస్థితి ప్రకటనే ఆర్థిక అత్యవసర పరిస్థితి ప్రకటన అవుతుంది. అప్పుడు రాష్ట్రపతి ఆర్థిక విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీచేయవచ్చు. ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించే పరిస్థితి దేశంలో ఇంతవరకు ఎన్నడూ కలగలేదు.

రాజ్యాంగం రాష్ట్రపతికి కల్పించిన ఈ అత్యవసరాధికారాలు ప్రతి సమాఖ్య ప్రభుత్వ విధానానికి తప్పనిసరి అయితే వీటిని చాలా జాగ్రత్తగా, అరుదుగా ఉపయోగించాల్సి ఉంటుంది.

— కె. రంగారావు

15.12 చదువదగిన పుస్తకాలు

1. Introduction to the Constitution of India. : Dr. D.D. Basu

2. Dynamics of Indian Government and Politics : J.R. Siawachi

3. Politics of President's Rule in India : J.R. Siawachi

BRAOU

4. Indian Government and Politics : J.C. Johari

5. President's Rule in India : S. L. Maheswari

15.13 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు వ్యాస రూపంలో సమాధానాలు రాయండి.

1. దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటన పర్యవసానాలను రాయండి.

2. రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధింపుపై గల విమర్శలను విశ్లేషించండి.

3. రాష్ట్రపతిపాలన దుర్వినియోగంపై సవిమర్శకంగా చర్చింపుము.

BRAOU

భాగం-16 : ప్రణాళిక - అభివృద్ధి సమస్యలు

విషయక్రమం

16.1 లక్ష్యాలు

16.2 పరిచయం

16.3 రాజ్యాంగం - ప్రణాళికలు

16.4 స్వాతంత్ర్యానికి ముందు ప్రణాళికలు

16.5 అభివృద్ధి: ప్రణాళికల పాత్ర

16.6 రాష్ట్రాలు : ప్రణాళికలు

16.7 రాజకీయాలు : ప్రణాళికలు

16.8 ఆర్థికసంఘాలు : ప్రణాళికలు

16.9 రాష్ట్రాలు : స్వయం ప్రతిపత్తి : కేంద్ర ప్రణాళికీకరణ

16.10 జాతీయాభివృద్ధి మండలి

16.11 సర్కారియా కమీషన్

16.12 అభివృద్ధి : రాష్ట్ర ప్రణాళికా బోర్డులు

16.13 రాష్ట్రాలు: జిల్లాస్థాయి ప్రణాళికీకరణ

16.14 ప్రణాళికీకరణ : కేంద్రమంత్రిత్వశాఖలు

16.15 ప్రణాళికా ప్రక్రియ లోపాలు

16.16 ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా రంగం

16.17 ముగింపు

16.18 చదువదగిన పుస్తకాలు

16.19 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

16.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- భారత రాజ్యాంగం - ప్రణాళికీకరణం
- ప్రణాళికా ప్రక్రియ
- ప్రణాళికలు : రాష్ట్రాలు
- రాష్ట్రాల స్వయంప్రతిపత్తి - ప్రణాళికాభివృద్ధిని గురించి వివరించగలుగుతారు.

16.2 పరిచయం

స్వాతంత్రోదయంతో దేశంలో సమాఖ్య రాజ్యాంగాన్ని నిర్మించుకొన్నాం. దేశసత్వరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ పురోభివృద్ధి మార్గాన్ని ఎంచుకొన్నాం. ఒక విధంగా సమాఖ్య ప్రణాళికీకరణం పరస్పర విరుద్ధ భావాలు రెండింటిని సమన్వయ పరుచుకుంటూ ఇప్పటివరకు ఎనిమిది ప్రణాళికలను రూపొందించాం. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలు వృద్ధి చెందటంలో ప్రణాళికాబద్ధ ప్రగతి కొంత దోహదం చేయగల్గింది. కాని రాష్ట్రాల స్వయంప్రతిపత్తిని కోరేవారు కేంద్రీకృత ప్రణాళికీకరణను వ్యతిరేకిస్తున్నారు. గత నాల్గు దశాబ్దాల ప్రణాళికీకరణ అనుభవాలను పరిశీలించ ప్రయత్నిద్దాం.

16.3 రాజ్యాంగం - ప్రణాళికలు

BRAOU

భారత రాజకీయ వ్యవస్థలో రెండు విశిష్ట లక్షణాలున్నాయి. ఒకటి సమాఖ్య వ్యవస్థ, రెండు, కేంద్రీకృత ప్రణాళికీకరణ. ఈ రెండింటి మధ్య వైవిధ్యం ఉంది. సమాఖ్య వ్యవస్థలో కేంద్ర- రాష్ట్రాల మధ్య ప్రభుత్వాధికారాల పంపిణీ ఉంటుంది. ప్రణాళికీకరణలో ఒక పాత్రిపదిక సూత్రం ప్రకారం నిధుల పంపిణీ ఉంటుంది. అంటే ఒక కేంద్రీకృత వ్యవస్థ ద్వారా లక్ష్యాలు నిర్దేశించి వాటి సాధనకు వనరులను సమీకరించటం రాజ్యాంగం సమాఖ్య వ్యవస్థకు కేంద్రీకృత ప్రణాళికీకరణ వ్యవస్థ మధ్య వారధిలాగా ఉంది. రాష్ట్రాలు అధికార వికేంద్రీకరణకు వనరుల పంపిణీకి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెస్తాయి. కేంద్ర ప్రభుత్వం తన పరిధిలో ఉన్న వనరులను కొన్ని మౌలిక సూత్రాల ఆధారంగా పంపిణీ చేస్తుంది. ఇది రాష్ట్రాలకు సంతృప్తి కలిగించదు. అధిక వనరులను సమీకరించటంలో రాష్ట్రాలు చొరవచూపటం లేదని కేంద్ర ప్రభుత్వం భావిస్తుంది. ఈ రెండు వాదనల మధ్య సమతౌల్యం సాధించటం చాలా కష్టం. కేంద్ర రాష్ట్ర సంబంధాలలో కేంద్రీకృత ప్రణాళికీకరణ స్థానం, గత ఏడు పంచవర్ష ప్రణాళికల అనుభవాలను చర్చించటం ప్రధానాంశం.

16.4 స్వాతంత్ర్యానికి ముందు ప్రణాళికలు

చారిత్రకంగా పరిశీలిస్తే భారత జాతీయ స్వాతంత్ర్య పోరాటంలో రాష్ట్రాలకు అధిక స్వయం ప్రతిపత్తి కల్పించాలన్న లక్ష్యం అంతర్లీనంగా ఉంది. ఏక కేంద్ర రాజకీయ వ్యవస్థ భారతదేశానికి రాజకీయంగా దుర్లభమైన విషయం. బ్రిటీష్ పాలన చివరి రోజుల్లో ఏర్పరచిన కాబినెట్ మిషన్

ప్రతిపాదించిన వ్యవస్థ కూడా సమాఖ్య వ్యవస్థే. భారతదేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సమాఖ్య వ్యవస్థను ప్రతిపాదించారు. ఇంకా చెప్పాలంటే సమాఖ్య వ్యవస్థవల్ల మైనారిటీల ప్రత్యేక హక్కుల రక్షణకు గ్యారంటీ లభించింది. మైనారిటీ వర్గాలకు ప్రత్యేక హక్కులకు రక్షణ కల్పిస్తే తప్ప దేశ విభజన తప్పదన్న సమయం నాటికే దేశానికి సమాఖ్య వ్యవస్థను నిర్ణయించారు. అప్పటికి దేశంలో ప్రణాళికాబద్ధమైన ఆర్థిక వ్యవస్థ నెలకొనక పోవటం కూడా మరొక కారణం.

భారత రాజ్యాంగ అవతరణకు ముందే ఒక జాతీయ ప్రణాళికా కమిటీ ఏర్పాటైంది. భారత రాజ్యాంగ సభ సభ్యులు కూడా దేశంలో ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పై ఆసక్తి కనబరచారు. రాజ్యాంగ సభలో స్వరూప స్వభావాలపై జరిగిన చర్చలో, భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థ స్వరూప స్వభావాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని గురించిన భావన రాజ్యాంగం రూపొందాకనే బాగా బలపడింది. అందువల్లనే రాజ్యాంగంలో ప్రణాళికీకరణను గురించి ప్రస్తావనలేదు. దేశంలో శ్రేయోరాజ్య స్థాపనకు సామాజిక ఆర్థిక ప్రణాళికీకరణ కీలకమైన అంశంగా రాజ్యాంగం రూపొందాకనే పేర్కొనటం జరిగింది. వివిధ అంశాల విషయంలో భారత రాజ్యాంగం ప్రణాళికీకరణను ప్రస్తావించింది. కేంద్ర-రాష్ట్ర అధికారాల విభజనను నిశితంగా పరిశీలిస్తే సామాజిక ఆర్థిక ప్రణాళికీకరణకు సంబంధించిన అనేక అంశాలు గోచరిస్తాయి. అభివృద్ధి చెందే ఏదేశమైన ప్రణాళికీకరణకు పెద్ద పీటవేయకున్నా, నెహ్రూ నేతృత్వంలో నాటి సోవియట్ యూనియన్ అద్భుతాలను సృష్టించిన ప్రణాళికీకరణను అతి స్వల్ప మార్పు చేర్పులతో మనదేశంలో ప్రవేశపెట్టారు. ప్రధాన మంత్రి అధ్యక్షతన 1950 చివరిలో ప్రణాళికా సంఘం (Planning Commission) ఏర్పాటైంది. కొందరు కేంద్ర మంత్రులు, నిపుణులు సంఘ సభ్యులుగా ఉండేవారు. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇందులో ఎలాంటి ప్రమేయం లేదు. ప్రణాళికా సంఘం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఎజెన్సీగా ఉండేది. తర్వాత రోజుల్లో రాష్ట్రాలకు కొంత పాత్రను కల్పించారు. 1952 లో ఏర్పాటైన జాతీయాభివృద్ధి మండలిలో రాష్ట్రాల ముఖ్య మంత్రులకు ప్రాతినిధ్యం కల్పించారు. జాతీయాభివృద్ధి మండలి విధులు ఈ విధంగా ఉన్నాయి. ప్రణాళికల అమలుకు అవసరమైన వనరుల సమీకరణం, త్వరితగతిన అన్ని ప్రాంతాల సమతౌల్య అభివృద్ధికై ఉమ్మడి ఆర్థిక విధానాల రూపకల్పనం, అమలు జరుపనున్న ప్రణాళికలను జాతీయాభివృద్ధి లభాల దృష్ట్యా సమీక్షించటమేగాకుండా అది జాతీయ ప్రణాళికారచనకు ఎంతో దోహద పడుతుంది. అది జాతీయాభివృద్ధికి మార్గదర్శిని. క్రమేపి జాతీయ ప్రణాళికా రచన రాజ్యాంగ నిర్మాతలు ఊహించనంతగా ప్రాముఖ్యతను సంతరించుకొంది. ప్రముఖ రాజనీతి శాస్త్ర రచయిత జాన్ ఆస్టిన్ భారతదేశ ప్రణాళికా సంఘాన్ని ఆర్థిక వ్యవహారాల్లో "సూపర్ కాబినెట్"గా పేర్కొన్నారు. రాష్ట్రాల ఆర్థిక వ్యవహారాల్లో ఇది అతివిశిష్టమైన పాత్రను పోషిస్తున్నది. ప్రణాళికా సంఘం సిఫారసుల ప్రాతిపదికగా కేంద్రం రాష్ట్రాలకు వనరులను సమకూరుస్తున్నది.

ఈ విధమైన కేంద్రీకృత ప్రణాళికీకరణలో రాష్ట్ర ప్రభుత్వాల కంటే కేంద్ర ప్రభుత్వమే ఎక్కువ పాత్రను పోషిస్తున్నది. జాతీయాభివృద్ధి మండలి కంటే కూడా కేంద్ర ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి ఎక్కువ అధికారాలున్నాయి. ప్రణాళికా సంఘం, కేంద్ర ప్రభుత్వం రెండింటి ఆమోదంతోనే రాష్ట్రాలు ఎక్కువ నిధులను గ్రాంట్ల రూపంలో పొందగలుగుతున్నాయి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ, గృహనిర్మాణం, వెనుకబడిన తరగతుల ప్రగతి మొదలైన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వాలేకాకుండా కేంద్ర ప్రభుత్వం కూడా అనేక కార్యక్రమాలను రూపొందిస్తున్నది. ఇలాంటి కార్యక్రమాల ఖర్చులను

BRAOU

కేంద్రమే పూర్తిగా భరిస్తున్నది. రాజ్యాంగపు 282 నిబంధన ప్రకారం కేంద్రం రాష్ట్రాలకు అనేక గ్రాంట్లను ఇస్తున్నది. ఇవేకాకుండా అనేకమైన అంశాలు కార్యక్రమాల విషయంలో కేంద్ర ప్రభుత్వ పెరుగుతున్న ప్రమేయం ఇందుకు సూచిక. కేంద్ర ప్రభుత్వం తన జాబితాలోని అంశాలపైననేగాకుండా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితాలలో ఉన్న అనేక ఇతర అంశాలలో కేంద్రం ఆసక్తిని, చొరవను ప్రదర్శిస్తున్నది. దేశం మొత్తాన్ని అభివృద్ధి చేసే బాధ్యత తన భుజస్కంధాలపై ఉందన్న భావనను కేంద్రం ప్రకటిస్తున్నది. తను చేపడుతున్న కార్యక్రమాలు సమతౌల్య అభివృద్ధి సాధనాల లక్ష్యకారకేనని సమర్థించుకొంటున్నది.

రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి కోరేవారు కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లో ప్రణాళికా సంఘం ఉండటాన్ని విమర్శిస్తున్నారు. రాజ్యాంగంలో ప్రణాళికా సంఘానికి స్థానం కల్పించాలని వాదిస్తున్నారు కూడా. అయితే రాజ్యాంగంలో చేర్చినంత మాత్రాన సమస్యకు పరిష్కారం లభించదు. ప్రణాళికీకరణ ప్రధానంగా కేంద్ర జాబితాలో ఉన్న అనేక అంశాలకు సంబంధించి ఉంటున్నది. ద్రవ్య విధానం, ఎగుమతులు, దిగుమతులు, పన్నుల విధానం, విదేశీ మారక ద్రవ్యం ఇతర ఆర్థిక విధానాలు కేంద్రం పరిధిలోనే ఉన్నాయి. ఇంతేకాకుండా రైల్వేలు, ఉపరితల రవాణా, అంతర్ రాష్ట్ర రవాణా, కమ్యూనికేషన్లకు సంబంధించిన ప్రణాళికలు కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉన్నాయి. ప్రణాళికా సంఘం రూపొందించిన ప్రణాళికా కార్య క్రమాల అమలులో రాష్ట్రాలకు కేంద్రమే సహాయ మందించాల్సి ఉంది. అందువల్ల ప్రణాళికా సంఘం రాష్ట్రాలతో కాకుండా, కేంద్ర ప్రభుత్వంతోనే సన్నిహితంగా వ్యవహరిస్తున్నది. ప్రణాళికల రూప కల్పనలో ప్రణాళికా సంఘానికి రాష్ట్రాలు కూడా తోడ్పడు తుంటాయి. కాని అలాంటి తోడ్పాటు కేవలం లాంఛన ప్రాయమైనదేనని కొందరివాదన. రాష్ట్ర వార్షిక ప్రణాళికా వ్యయ నిర్ణయానికి ప్రణాళికా సంఘం రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించేనిర్ణయిస్తున్నది.

16.5 అభివృద్ధి : ప్రణాళికల పాత్ర

ప్రణాళికాబద్ధ ప్రగతిని కోరేవారు ఈనాటి దేశ పురోగతికి ప్రణాళికీకరణమే ప్రధానమని భావిస్తు న్నారు. దీనిని వ్యతిరేకించే వారు కేంద్రీకృత ప్రణాళికీకరణ వలన రాష్ట్రాల చొరవకు తిరని విఘాతం కలిగిందని భావిస్తున్నారు. స్వయం ప్రతిపత్తిని సమర్థించేవారు కూడా ప్రణాళికా బద్ధ పురోభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ పెత్తనాన్ని విమర్శిస్తున్నారు. 1950 లో కేంద్ర ప్రభుత్వ అధికార ప్రకటనం ద్వారా భారతదేశ ప్రణాళికా సంఘం ఏర్పాటైంది. ఈ సంఘపు ముఖ్య విధులు : (1) దేశంలోని మానవ, వస్తుసంపదల సంపూర్ణ అంచనా (2) ఈ వనరులను అత్యంత సమర్థవంతంగా సమతౌల్య దృష్టితో వినియోగానికి ప్రణాళికలను రూపొందించటం (3) ప్రణాళికల అమలులో ప్రతిస్థాయిని నిర్ణయించి అవసరమైన నిధుల కేటాయింపులు (4) ప్రణాళికలు సఫలీకృతంగా అమలు చేయడానికి సరైన యంత్రాంగాన్ని రూపొందించటం (5) ప్రణాళికల అమలు సరళిపై సమీక్షలు, మధ్యంతర నివేదికల ద్వారా ప్రణాళికా ప్రయోజనాలను గరిష్ఠ తరం చేయడానికి ఉద్దేశించి మార్పు చేర్పులు సూచించటం, అభివృద్ధి విధానాలలో మార్పుల యోచన, తదనుగుణంగా విధానాల మార్పులు, లభాలలో సర్దుబాట్లు మొదలైన విధులను ప్రణాళికా సంఘం నిర్వర్తిస్తున్నది.

EBRCU

16.6 రాష్ట్రాలు : ప్రణాళికలు

ప్రణాళికా రూపకల్పన, రచన, అమలు, సమీక్ష, తద్వారా విధానాలలో మార్పులు మొదలైన విషయాలలోను ఇతర విధుల నిర్వహణలోనూ రాష్ట్రాలకు ప్రాధాన్యత కన్పిస్తున్నది. కేంద్రం ప్రణాళికా రంగానికి సంబంధించిన బాధ్యతలు నిర్వహిస్తుండటంవల్ల, రాష్ట్రాల చొరవ పూర్తిగా హరించి పోతున్నదని కొందరు పరిశీలకులు భావిస్తున్నారు. ప్రణాళికా సంఘానికి, జాతీయాభివృద్ధి మండలికి రాజ్యాంగంలో స్థానం లేనప్పటికీ, ఈ రెండింటిని ఆర్థిక రంగంలో అతికీలక ఏజెన్సీలుగా పరిగణిస్తున్నారు. అభివృద్ధి - ప్రణాళికలు వీటికి సంబంధించిన విధానాల రూపకల్పనలో కేంద్రానిదే పైచేయి అందువల్ల కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో సంక్లిష్టతలు ఏర్పడుతున్నాయి. కేంద్రరాష్ట్ర సంబంధాలలో కేంద్రం చేతిలోగల ప్రణాళికీకరణ అతిపెద్ద సమస్యగా తయారైంది. వనరుల కేటాయింపులోగల రాజ్యాంగపు ఏర్పాటులు, ప్రణాళికీకరణలో కూడా అవసరమని చాలామంది మేధావులు భావిస్తున్నారు.

1952 ఆగస్టు నెలలో జాతీయాభివృదధి మండలి ఏర్పాటైంది. దీని ప్రధాన లక్ష్యాలు : (1) కాలానుగుణంగా ప్రణాళికల అమలును సమీక్షించటం, (2) జాతీయాభివృద్ధికి సంబంధించిన ఆర్థిక, సామాజిక, ఇతర ప్రధానాంశాలను కూలంకషంగా చర్చించటం, (3) జాతీయ ప్రణాళికల రూపకల్పనకు ఉద్దేశాలను, లక్ష్యాలను రూపొందించటం. ఈ మధ్య కాలంలోనే వనరులకు సంబంధించిన అంశాలను జాతీయాభివృద్ధి మండలి విధులలో చేర్చారు. జాతీయ ప్రణాళిక అమలుకు అవసరమైన నిధులను సమీకరించేదుకు చేపట్టాల్సిన చర్యలు చర్చించడాన్ని కూడా మండలి విధులలో చేర్చటం జరిగింది. మండలి అవసరమైనప్పుడల్లా సమావేశమయ్యే వీలుంది. సంవత్సరంలో కనీసం రెండుసార్లు అయినా విధిగా సమావేశాలు జరపాల్సి ఉంది. ప్రణాళికల రూపకల్పన, అమలు, సమీక్షలలో జాతీయాభివృద్ధి మండలి చట్టబద్ధమైన సంస్థకాక పోయినప్పటికీ ఒక జాతీయ స్వరూపాన్ని స్థానాన్ని సంతరించుకొంది. ప్రణాళికా ప్రక్రియలో రాష్ట్రాలకు విశిష్టపాత్ర ఉండాలని, లేని ఎడల అవి నిర్దేశనల ప్రకారం అమలు పరచే ఏజెన్సీలుగా ఉంటాయని కొందరి భావన. రాష్ట్రాలకు కూడా ప్రణాళికీకరణలో భాగస్వామ్యం అవసరమని, సమర్థవంతమైన సమాఖ్య వ్యవస్థను సమర్థించే మేధావులు అభిలషిస్తున్నారు. స్థూలంగా ప్రణాళికా ప్రక్రియ ఏడు స్థాయిలలో జరుగుతుంది. అవి (1) ప్రణాళిక పూర్వరంగ అధ్యయనాలు; (2) ప్రణాళికా పత్రం రూపకల్పన, (3) మార్గదర్శక సూత్రాలు; (4) వనరుల అంచనా; (5) వివిధ ఉప క్షేత్ర ప్రణాళికల తయారీ; (6) ముసాయిదా ప్రణాళికలపై చర్చలు; (7) జాతీయాభివృద్ధి మండలి ఆమోదం

16.7 రాజకీయాలు : ప్రణాళికలు

సైద్ధాంతికరీత్యా పైన పేర్కొన్న ప్రతి దశలోను రాష్ట్రాలు కీలకపాత్రను నిర్వహించాల్సి ఉంది. 1967 దాకా మనకు ప్రణాళికా రూపకల్పనలో ఏకత్వం కనిపిస్తున్నది. కేంద్రంలోను, రాష్ట్రాలలోను ఒకే రాజకీయ పార్టీ అధికారంలో ఉండటం ఇందుకు ప్రధాన కారణం. 1967 ఎన్నికల తరువాత చాలా రాష్ట్రాలలో ఇతర రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడంవల్ల ఇతర రంగాలలో వలె ప్రణాళికా వ్యవస్థపై కూడా వివిధ రాజకీయ పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది. చాలా రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రణాళికా ప్రక్రియలో పెద్ద ఎత్తున మార్పులు చేయడం ప్రారంభించాయి. పర్యవసానంలో

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలలో కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యాయి. విధాన రూపకల్పన, అమలు యంత్రాంగం, నిధుల సమీకరణంలో చాలా కొత్త ప్రతిపాదనలు వచ్చాయి. ఏ ప్రణాళిక అమలుకైనా వనరుల సమీకరణం అత్యంత ప్రధానమైన కీలకాంశం. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వనరులను 'ఆర్థికసంఘం' (Finance Commission) క్రమబద్ధం చేస్తుంది. భారత రాజ్యాంగపు 280 (1) నిబంధన ప్రకారం రాష్ట్రపతి ప్రతి అయిదు సంవత్సరాల కొకసారి ఆర్థిక సంఘాన్ని నియమిస్తారు. అదే నిబంధనలోని మూడవ ఉప నిబంధన ప్రకారం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించాల్సిన పన్నులను ఏ సూత్రం ప్రకారం కేటాయించాలో, రాష్ట్రాలకు కేంద్రం గ్రాంట్లు ఏవిధంగా మంజూరు చేయాలో ఆర్థిక సంఘం నిర్ణయించి సిఫారసు చేస్తుంది. ఇప్పటికి పది ఆర్థిక సంఘాలు నియమితమయ్యాయి. తొమ్మిది సంఘాలు తమనివేదికలను సమర్పించాయి. పదవ ఆర్థిక సంఘం తన నివేదికను 1994 సంవత్సరంలో నివేదించింది.

పరిమిత వనరులు, పెరుగుతున్న రాష్ట్రాల డిమాండ్లు ఆర్థిక సంఘాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు. త్వరిత గతిన అభివృద్ధిని సాధించాలని ప్రతి రాష్ట్రం కోరుకుంటుంది. రాష్ట్రాలలో కొన్ని అభివృద్ధి చెందినవి మరికొన్ని బాగా వెనుకబడినవి. ఆయా రాష్ట్రాల ప్రాధాన్యతలను నిర్ణయించటం ప్రతి ఆర్థిక సంఘం ఎదుర్కొంటున్న ప్రధానసమస్య. వీటికి తోడు కేంద్ర ప్రభుత్వ అవసరాలను ఆవశ్యకతలను కూడా ప్రతి ఆర్థిక సంఘం దృష్టి యందుంచుకోవాల్సి ఉంది. అభివృద్ధి కొరకు వనరులను నిధులను కేటాయించటం చాలా సంకిష్టమైన విషయమైనందున ప్రాధాన్యతల క్రమాన్ని ముందుగా నిర్ధారించవలసి ఉంటుంది. ఆదాయపు పన్ను, ఎక్సైజ్ సుంకం, గ్రాంట్ల మంజూరి విషయంలో ఎలాంటి ప్రాతిపదిక సూత్రాలను రాజ్యాంగంలో నిర్దేశించలేదు. అందువల్ల ప్రతి ఆర్థిక సంఘం తన నివేదికలో నిధుల విభజన కేటాయింపులకు ప్రాతిపదిక సూత్రాలను స్పష్టంగా నిర్ధారించాల్సి ఉంది. ప్రణాళికా సంఘం ఏర్పాటువల్ల ఆర్థిక సంఘ స్వాతంత్ర్యానికి కొన్ని పరిమితులు ఏర్పడ్డాయని కొంతమంది ఆర్థిక శాస్త్రవేత్తలు వాదిస్తున్నారు. అభివృద్ధి పనులకు నిధులను కేటాయించటంలో ప్రణాళికా సంఘానికే నిర్ణయాధికారాలు ఉండటంవల్ల ప్రణాళికా సంఘం ఆర్థిక సంఘం వ్యవహారాల్లో కొన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి.

మొదటి ఆర్థిక సంఘం నుండి 9వ ఆర్థిక సంఘం వరకు సమర్పితమైన నివేదికలను పరిశీలిస్తే ఆదాయపు పన్ను కేటాయింపులలో రాష్ట్రాల వాటాలు క్రమంగా పెరుగుతున్న విషయం వ్యక్తమవుతుంది. 1994-95 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్‌లో కూడా ఆదాయపుపన్ను వసూళ్ళలో 85 శాతం వరకు రాష్ట్రాలకు కేంద్ర పన్నుల వసూళ్ళ ఆధారంగా ఆయా రాష్ట్రాలకు కేంద్రం నిధులను కేటాయిస్తున్నది. ఇదే పద్ధతిని ఎక్సైజ్ సుంకం వసూళ్ళ విషయంలో కూడా అనుసరిస్తున్నారు. గ్రాంట్ల విషయంలో రాజ్యాంగం 275 వ నిబంధన ప్రకారం ఆర్థిక సంఘం ఏయే రాష్ట్రాలకు ఏయే కారణాలవల్ల గ్రాంట్ల మంజూరి విషయంలో 275 నిబంధన ప్రకారం ప్రతి ఆర్థిక సంఘం కొన్ని మార్గదర్శక సూత్రాలను పాటిస్తాయి. రాష్ట్రాలు స్వంత వనరుల ద్వారా ఎంత మొత్తాన్ని సమీకరించగలవన్నది మొదటి మార్గదర్శక సూత్రం. సమతౌల్యపు బడ్జెట్లు, బడ్జెట్ అవసరాలు, వ్యయంలో పాటిస్తున్న పొదుపులు, సామాజిక సేవలస్థాయి, ప్రత్యేక బాధ్యతలు, జాతీయ అవసరాలను కూడా ఆర్థిక సంఘం పరిగణలోనికి తీసుకొంటుంది. పైన చర్చించిన విషయాల ప్రాతిపదికగా ఆర్థిక సంఘాలు కేంద్రం ద్వారా రాష్ట్రాలకు నిధులను మంజూరి చేయిస్తాయి. పైన పేర్కొన్న అంశాలన్నింటిని

BRAOU

అన్నివేళలా పాటించటం సాధ్య పడదు. ఉదారహరణకు ఏడవ ఆర్థిక సంఘం రాష్ట్రాలకు వాటిలో బడ్జెట్‌లను భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లను మంజూరి చేయాలని పేర్కొన్నది. ఆర్థిక సంఘాల పనితీరు సంతృప్తి కరంగాఉన్నా, వాటికి సమాంతరంగా ప్రణాళికా సంఘం ఉండటంవల్ల ఆర్థిక సంఘాల పనితీరులో కొంత విఘాతం ఏర్పడుతున్నది. ఆర్థిక సంఘాలకు, ప్రణాళికా సంఘానికి మధ్య సమన్వయ లోపం ఇందుకు కొంత ప్రధాన కారణం. దీనికితోడు ఆర్థిక సంఘానికి ప్రత్యేకమైన స్వతంత్ర సచివాలయం లేకపోవడం కూడా కారణమవుతున్నది.

16.8 ఆర్థిక సంఘాలు : ప్రణాళికలు

ఆర్థిక సంఘాల పాత్ర కేవలం నిధుల కేటాయింపులకే పరిమిత మవుతున్నది. రాష్ట్రాల ఆర్థిక వ్యవహారాలపైన సమగ్ర నివేదికలు ఆర్థిక సంఘాలకు లభించకపోవటంవల్ల, వివిధ రాష్ట్రాల ఆర్థిక సమస్యలను ఒక సమగ్ర చట్టంలో పరిశీలించటం జరగటంలేదు. గరిష్ఠ వనరుల మళ్ళింపు రాష్ట్రాలకు ఏవిధంగా జరిగిందో ఈ కింది పట్టిక ద్వారా పరిశీలించవచ్చు.

పట్టిక -1

ఆర్థిక సంఘం - సంవత్సరం	రాష్ట్రాలకు నిధులు (కోట్లలో)
1952-57	284
1957-62	461
1962-66	507
1966-69	2138
1969-74	3274
1974-79	5791
1979-84	7000
1984-89	

BRAOU

వివిధ ఆర్థిక సంఘాల నివేదికల ఆధారంగా

పైన పేర్కొన్న పట్టిక ఒక్క ఆదాయపు పన్నులకే కేటాయింపులకే వర్తిస్తుంది. తొమ్మిదివ ఆర్థిక సంఘపునాటి మార్గదర్శక సూత్రాలలో పేర్కొన్న గరిష్ఠ వనరుల పంపిణీని బట్టి చూస్తే, చాలా వరకు ఆదాయం రాష్ట్రాలకే కేటాయించినట్లు వ్యక్తమౌతుంది. కాని కంపెనీలపై పన్ను, ఆదాయపు పన్నుపై సర్‌ఛార్జిలలో కేంద్రం రాష్ట్రాలకు వాటాలు ఇవ్వటంలేదు. మరి ఇప్పటి పదవ ఆర్థిక సంఘం ఈ విషయంలో ఏవిధమైన సిఫారసులు చేస్తుందో మనం ఇప్పుడిప్పుడే చెప్పలేం. గ్రాంట్లు, ఎక్సైజ్, రెవిన్యూగ్రాంట్లు, వివిధ ఆర్థిక సంఘాల నివేదికలను బట్టి ఎంత కేటాయించారో కింది పట్టికలో విశదమవుతుంది.

పట్టిక -2

ఆర్థిక సంఘం సంవత్సరం	మొత్తం కేటాయింపులు	పన్నులలో వాటా 270, 272 నిబంధనలను బట్టి	275 నిబంధనము బట్టి గ్రాంట్లు
మొదటి ఆర్థికసంఘం 1952-57	393	366	27
రెండవ ఆర్థికసంఘం 1957-62	771	586	185
మూడవ ఆర్థికసంఘం 1962-66	1070	818	252
నాల్గవ ఆర్థికసంఘం 1966-69	1558	1135	423
ఐదవ ఆర్థికసంఘం 1969-74	4701	3988	713
ఆరవ ఆర్థికసంఘం 1974-79	9662	6979	2683
ఏడవ ఆర్థికసంఘం 1979-1984	20448	18821	1627
ఎనిమిదవ ఆర్థికసంఘం 1984-89	33366	31166	2200

BRAOU

వనరుల పంపిణీల విషయంలో రాజ్యాంగంలోని వివధ అంశాలు స్పష్టంగా ఉన్నాయి. వీటిని బట్టి అంతర్ రాష్ట్ర పన్నులను కేంద్రమే విధిస్తున్నది. స్థానికమైన పన్నులను రాష్ట్రాలకు కేటాయించారు. పన్నుల విధింపులలో కేంద్రం, రాష్ట్రాలు మూడు విధాలుగా నిర్దేశించవచ్చు. (1) కేంద్రం విధించే పన్నులు వీటిలో కొంతగాని మొత్తంగాని రాష్ట్రాలకు పంపిణీ చేయవచ్చు. (2) రాష్ట్రాలు వసూలుచేసే పన్నులు ఇందులో కొన్నింటిలో కేంద్రానికి వాటాలు ఇవ్వాలి. (3) కేంద్రం విధించే పన్నులు, కేంద్రానికే చెందుతాయి. (4) రాష్ట్రాలు విధించే పన్నులు, రాష్ట్రాలకే చెందుతాయి.

సత్వర ఆర్థికాభివృద్ధి, వేదరికం నిర్మూలనం, త్వరిత గతిన పారిశ్రామికీకరణం, ఆధునికీకరణ, ప్రాంతీయములు, ఇతరములు అయిన అసమానతల నిర్మూలనం విషయాలలో కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలను ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నదని కొందరు ఆర్థిక శాస్త్రవేత్తల భావన. రాష్ట్రాల ప్రణాళికా వ్యయ అంచనాలకు, ఖర్చుకు మధ్యగల వ్యత్యాసాలను తగ్గించటానికి ప్రణాళికా సంఘం రాష్ట్రాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నది. వీటిని ప్రణాళికా మళ్ళింపులు (Plan Transfers) అని వ్యవహరిస్తున్నారు. కింది పట్టికలో కేంద్రం రాష్ట్రాలకు ఎంత మొత్తాలను మళ్ళించిందో పరిశీలిద్దాం.

పట్టిక -3

కాలపరిమితి	శాసనపరమైన బదిలీలు	ప్రణాళికా మళ్ళింపులు	వివేచనా మళ్ళింపులు	మొత్తం
1951-56	31.6	24.5	43.3	100
1956-61	32.0	36.9	31.1	100
1961-66	28.4	44.9	26.7	100
1966-69	33.3	33.0	36.6	100
1969-74	35.9	23.4	40.7	100
1974-79	43.0	30.5	26.0	100
1979-84	43.2	30.5	26.3	100
1984-90	44.0	31.0	25.0	100

పై పట్టిక ద్వారా రాష్ట్రాలకు మళ్ళించిన మొత్తాలలో అధిక శాతం చట్టబద్ధమైన మళ్ళింపులే. పన్నుల రూపంలో కేంద్రానికి లభించిన మొత్తాలలో చాలా వరకు రాష్ట్రాలకు కేటాయించటం జరుగుతున్నది. ప్రణాళికా బదలాయింపులు వివేచనాత్మక మళ్ళింపులు రెండూ కలిసి ఏభై శాతానికి మించి ఉన్నాయి. కేంద్రం చేతిలో మళ్ళింపులు రెండూ కలిసి ఏభైశాతానికి మించి ఉన్నాయి. కేంద్రం చేతిలో గల నిధుల పంపిణీ అధికారాలు సూత్రబద్ధమైనవిగా ఉండాలని రాష్ట్రాలు కోరుతున్నాయి. మొదటి పంచవర్ష ప్రణాళికనుంచి ఏడవ పంచవర్ష ప్రణాళిక వరకు కేంద్రం రాష్ట్రాలకు ఎంత మొత్తాలను బదలాయించిందో కింది పట్టిక ద్వారా తెలుసుకోవచ్చు.

BRAOU

పట్టిక - 4

ప్రణాళిక	పన్నులు	గ్రాంట్లు	అప్పులు	మొత్తం కోట్లరూ.లో
ఒకటవ	390	320	870	1580
రెండవ	670	790	1410	2870
మూడవ	1200	1300	3100	5600
నాల్గవ	4560	3830	6710	14190
అయిదవ	8340	8130	8810	25280
ఆరవ	23,730	15,470	11,250	50,450

ముందు పేర్కొన్న మూడు పట్టికల ద్వారా మనం కొన్ని వ్యాఖ్యలు చేయవచ్చు.

(1) రాష్ట్రాలకు కేంద్రం వసూలుచేసే ఎక్సైజ్, ఆదాయం పన్నులలో మొదటి పంచవర్ష ప్రణాళిక నుండి వాటా పెరుగుతూ వస్తున్నది.

(2) పంచవర్ష ప్రణాళికల అమలుకై రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే వనరులలో కూడా గణనీయమైన పెరుగుదలను గమనించవచ్చు. తమిళనాడు, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలో కాంగ్రేసేతర ప్రభుత్వాలు ఉండటంవల్లనూ, మౌలికమైన రాజకీయ విభేదాల మూలంగా ఆరాష్ట్రాలకు సహాయమందించటంలో కేంద్రం కొంత సవతి తల్లి ప్రేమ ప్రదర్శించి ఉండవచ్చు. 1974-79 తరువాత పరిస్థితులలో కొంత మార్పు వచ్చింది.

16.9 రాష్ట్రాలు : స్వయం ప్రతిపత్తి : కేంద్ర ప్రణాళికీకరణ

కేంద్రం తనకు లభిస్తున్న ఆదాయంలో 34 శాతం వరకు రాష్ట్రాలకు కేటాయిస్తున్నది. రాష్ట్రాలకు ఇంకా ఎక్కువ కేటాయింపులు జరగాలన్న విషయంపై రెండో అభిప్రాయానికి తావులేదు. ఆర్థిక విషయాలలో రాష్ట్రాలు స్వయం ప్రతిపత్తిని కోరడానికిగల సైద్ధాంతిక స్వరూపాన్ని ఈ సందర్భంలో మనం పరిశీలించాలి. కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, కేంద్ర - రాష్ట్ర ఆర్థిక సంబంధాలకు సంబంధించిన వివిధ అంశాలను అనేక సందర్భాలలో రాష్ట్రాలు లేవనెత్తాయి. కేంద్ర-రాష్ట్రాల మధ్య విభేదాలకు ఇవి ముఖ్యకారణాలవుతున్నాయి. రాష్ట్రాల జాబితాలోని 34 వ ప్రకరణ ప్రకారం రుణాలు రాజ్యాంగపు 275వ నిబంధన ప్రకారం గ్రాంట్లు, వివేచాత్మక గ్రాంట్లు, ద్వారా రాష్ట్రాలకు కేంద్రం నిధులను సమకూరుస్తున్నది. గత 45 సంవత్సరాలుగా కలిగిన అనుభవాన్ని విశ్లేషిస్తే కేంద్ర-రాష్ట్రాలమధ్యగల ఆర్థిక సంబంధాలు రుణదాతకు రుణగ్రస్తునికి మధ్యగల సంబంధాలుగా కనిపిస్తాయేగాని సమాఖ్య రాజ్యంలోని కేంద్ర - రాష్ట్ర సంబంధాలుగా కనిపిస్తాయేగాని సమాఖ్య రాజ్యంలోని కేంద్ర-రాష్ట్ర సంబంధాలుగా కనిపించవు. తమిళనాడులో డి.యం.కె. ప్రభుత్వం నియమించిన రాజమన్నార్ కమిటీ, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం నియమించిన దేవరాజ్ కమిటీ, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆర్థిక సంబంధాలపై కేంద్రానికి సమర్పించిన మెమోరాండం, ఆర్థిక విషయాలలో రాష్ట్రాలకు కేంద్రం మరికొంత స్వయం ప్రతిపత్తిని ఎందుకు కలిగించాలో వివరించాయి. ఇటీవలి కాలంలో నియమితమైన సర్కారియా కమీషన్ నివేదికను, వైన పేర్కొన్న మూడ సంఘాల నివేదికలను పరిశీలిస్తే రాష్ట్రాల డిమాండ్లను తోసిపుచ్చ వీలులేదన్న విషయాన్ని మనం గ్రహించాం. ఈనాలుగు నివేదికలలోని ప్రధానమైన అంశాలను పరిశీలిద్దాం

1. రాజ్యాంగపు 269 నిబంధన ప్రకారం కేంద్రం రాష్ట్రాలకు చెందవలసిన అన్ని పన్నులను విధించటంలో చొరవ చూపలేదు. ఇప్పుడు విధిస్తున్న పన్నులు కూడా విస్తృత పరిధిని కలిగినవికావు. అందువల్ల రాష్ట్రాలకు లభించే వాటాలలో పెద్దగా మార్పురావటంలేదు.

2. రాజ్యాంగపు 271వ నిబంధన ప్రకారం కార్పొరేట్ పన్ను, సర్‌ఛార్జిలలాంటి వాటిని కేంద్రం విధిస్తున్నదికాని వాటి ద్వారా లభించే ఆదాయాన్ని కేంద్రమే అనుభవిస్తున్నది.

3. ఇంతేకాకుండా రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో లభిస్తున్న అమ్మకం పన్నును నిషేధించటంవల్ల రాష్ట్రాల ఆదాయం గణనీయంగా తగ్గుతున్నది. రాష్ట్రాలకు ఉండే వనరులలో 55 శాతానికి మించిన ఆదాయం ఈ అమ్మకం పన్ను ద్వారా లభించేది.

BRAOU

4. ప్రణాళికీకరణ, పారిశ్రామికీకరణ, సమతౌల్య అభివృద్ధి పేరిట గత 45 సంవత్సరాల నుండి అనేక అధికారాలు కేంద్రానికి ధారాదత్తం అయ్యాయి. ఈ ప్రక్రియను అంతం చేసి పరిశ్రమలను స్థాపించడానికి అవసరమయ్యే లైసెన్సులు మంజూరు చేసే అధికారాన్ని రాష్ట్రాలకు ఇవ్వాలి.

5. కేంద్ర ప్రణాళికా సంఘానికి భారత రాజ్యాంగంలో స్థానం కల్పించి, అది జాతీయాభివృద్ధి మండలి అజమాయిషీలో ఉండేటట్లు చేయాలి.

6. ప్రస్తుతపు మొత్తం ఆదాయంలో కేంద్రం 75 శాతం ఉంచుకొని, మిగతా 25 శాతాన్ని రాష్ట్రాలకు పంచుతున్నది. అలాకాకుండా 25 శాతాన్ని కేంద్రం ఉంచుకొని 75 శాతాన్ని రాష్ట్రాలకు పంచాలి.

పైన పేర్కొన్న వాదనలకు సమాధానంగా, లభ్యమవుతున్న నివేదికల ఆధారంగా మరికొన్ని పరిశీలనాంశాలు ఉన్నాయి.

1. అవ్యాకోచిత పన్నులు రాష్ట్రాల చేతులలోను, వ్యాకోచిత పన్నులు కేంద్రం చేతుల్లో ఉన్నాయనడంలో సందేహం లేదు. కాని అభివృద్ధితోపాటు సామాజిక న్యాయం సూత్రాన్ని ప్రాతిపదికగా తీసుకొంటే ఆదాయపు పన్ను, మరి ఇతర పన్నులు విస్తృతంగా విధించటానికి కొన్ని పరిమితులున్నాయి.

2. ఆదాయం పన్ను పరిమితులను క్రమంగా సడలిస్తుండటంవల్ల, ఈ పద్ధు ద్వారా రావలసిన ఆదాయం మొత్తం తగ్గుతున్నది. కార్పొరేషన్లు, కంపెనీలపై విధిస్తునన పన్నులు కూడా రాష్ట్రాలతో పంచుకొంటేతప్ప, తరిగిపోతున్న ఆదాయాలను క్రమబద్ధీకరణ చేయలేమన్న దాంట్లో కొంత నిజం లేకపోలేదు.

3. రాజకీయ, ఇతర కారణాలవల్ల అనేక రాష్ట్రాల ప్రభుత్వాలు తాము విధించే పన్నుల ను పెంచటం లేదు. ప్రజల ఆగ్రహానికి గురి అవుతామన్న భయంతో చాలా రాష్ట్రాల ప్రభుత్వాలు తమ పన్ను వ్యవస్థను ఆధునీకీకరణం చేయటం లేదు. లోటుబడ్జెటు విధానాలనే అనుసరించిలోటును భర్తీ చేసుకోవటానికి చాలా రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రం దగ్గరికి పరిగెత్తటం అనవాయితీ అయింది. ఇటీవలి కాలంలో ఏరాష్ట్ర ప్రభుత్వం కూడా కొత్త పన్నులను ప్రవేశ పెట్టకపోవడటాన్ని మనం గమనించాల్సి ఉంది.

4. పారిశ్రామికీకరణ, ప్రణాళికీకరణ విధానాలను పరిశీలిస్తే, అనేక రకాల పరిశ్రమలను స్థాపించటానికి లైసెన్సులను మంజూరి చేసే అధికారం కేంద్రానికే ఉంది. 90 శాతం ప్రభుత్వ రంగ సంస్థలు కేంద్ర ప్రభుత్వ అజమాయిషీలోనే ఉన్నాయి. పెట్టుబడులకు, సంస్థాగత ఏర్పాట్లకు కేంద్రం స్థాపించే పరిశ్రమల పైననే రాష్ట్రాలు ఆధారపడి ఉన్నాయి. వెనుకబడిన రాష్ట్రాల అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నా, సరిగా చొరవ చూపక పోవడంతో అభివృద్ధి వేగం కుంటుపడింది. రాష్ట్రాల ఆధ్వర్యంలో కూడా కొన్ని పరిశ్రమలు ఉన్నా వాటి యాజమాన్య నిర్వహణ సత్వలితాలను ఇవ్వలేకపోతున్నది. అనేక రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు రుణాల ఊబిలో మునిగిపోయి ఉన్నాయి. సుమారు 10 ఏండ్ల క్రితం రిజర్వుబ్యాంకు రాష్ట్రాల అధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల పనితీరును పరిశీలించడానికి ఒక నివేదికను కోరగా చాలా రాష్ట్రాలు అందించలేక పోయాయి. కొన్ని రాష్ట్రాలు ఎన్ని ప్రభుత్వరంగ సంస్థలు

BRAOU

తమ యాజమాన్యంలో ఉన్నాయో కూడా చెప్పలేకపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాలకు పరిశ్రమలను మంజూరు చేసే అధికారం ఎంతవరకు సమంజసమైనదన్న ప్రశ్న ఉదయిస్తున్నది.

5. చాలా రాష్ట్రాలు వికేంద్రీకరణం పట్ల సుముఖంగాలేవు. రాష్ట్ర ప్రణాళికా సంఘాలు/ఎజెన్సీలు రాష్ట్రానికి అవసరమయ్యే ఆర్థిక వనరుల మదింపుచేసే సంస్థలుగా పనిచేస్తున్నాయే గాని ప్రణాళికా సంస్థలుగా వ్యవహరించటం లేదు. పంచాయతీరాజ్ సంస్థలను నెలకొల్పి రాష్ట్రాలను ఈ పరిస్థితులనుంచి మినహాయించాలి. మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక రాష్ట్రాలు పటిష్టమైన పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాయి.

6. పంజాబ్, అస్సాం, తమిళనాడు, జమ్ము-కాశ్మీర్ రాష్ట్రాలలో దేశ సమగ్రత సమైక్యతకు భంగం కలిగించే చర్యలను విశ్లేషిస్తే, కొన్ని విచ్ఛిన్న కర శక్తులు దేశసమైక్యతను భంగపరచ ప్రయత్నిస్తున్నట్లుగా విశదమవుతుంది. ఇందువల్ల బలమైన కేంద్ర ప్రభుత్వం ఉంటే తప్ప దేశ సమైక్యతను పరిరక్షించుకోలేమంటారు.

రాజ్యాంగపు 271, 282 నిబంధనలను మనం పునఃపరిశీలిస్తే రాష్ట్రాల ఆర్థిక పరిపుష్టికి సరియైన చర్యలు తీసుకోవచ్చు. రాజ్యాంగాన్ని ఎన్నిసార్లు సవరించినా కేంద్రరాష్ట్రాల మధ్య సహకార వాతావరణం ఉంటేనే తప్ప మనం అభివృద్ధిని సాధించలేమని కొందరి అభిప్రాయం. ప్రత్యేక ప్రతిపత్తి కలిగిన రాష్ట్రాలైన జమ్మూ-కాశ్మీర్, మిజోరం వంటి రాష్ట్రాలు కూడా తగిన వనరులు సమకూర్చుకోలేక పోవటం స్వయం ప్రతిపత్తి నేతి బీరకాయలాగా అవుతున్నది. ప్రణాళికా సంఘం, ఆర్థిక సంఘాల మధ్య మరింత సమన్వయం, ప్రణాళికీకరణలో రాష్ట్రాలకు పాత్రను కలిగించే ప్రయత్నాలను చేయాలి. ఆర్థిక జాబితాలో 38 నుండి 42, 43A, 45 నుండి 48A అంశం వరకు ప్రణాళికా సంఘ బాధ్యతలను ఇనుమడింప చేస్తున్నాయి. రాజ్యాంగంలోని మూడు జాబితాలలోను ప్రణాళికలకు సంబంధించిన అంశాలెన్నో ఉన్నాయి. ఉమ్మడి జాబితాలోని కొన్ని అంశాలపై నిర్దిష్టమైన శాసనాలు రూపొందనప్పటికీ కేంద్ర, రాష్ట్రాల కార్య నిర్వహణ పరిధిని బట్టి వాటి పరిధులను అన్వయంచేసుకోవాల్సి ఉంది.

16.10 జాతీయాభివృద్ధి మండలి

పటిష్టమైన ప్రణాళికీకరణకు కేంద్ర-రాష్ట్రాలమధ్య అవగాహన చాలా అవసరం. 1952 లో రూపం దాల్చిన జాతీయాభివృద్ధి మండలి ప్రధానంగా మూడు రకాలైన విధుల నిర్వహించుటకు ఉద్దేశించారు.

జాతీయ ప్రణాళిక అమలు, కాలక్రమమైన సమీక్ష, దేశాభివృద్ధి సాధించడానికి సామాజిక ఆర్థిక విధానాల గురించిన యోచన. జాతీయ ప్రణాళిక లక్ష్యాలను నిర్ణయించడానికి తగిన సూచనలు ఇవ్వడం, ప్రణాళిక రూపకల్పనతోపాటు ప్రణాళిక అమలుకు కావలసిన వనరుల సమీకరణకు తగు వ్యూహం నిర్ణయించటం కూడా జాతీయాభివృద్ధి మండలి విధులలో ఒకటి. గత 45 సంవత్సరాలుగా జాతీయాభివృద్ధి మండలి పనితీరును పరిశీలిస్తే, ఆశించిన రీతిలో పనిచేయడం లేదన్న విమర్శ తలఎత్తుతున్నది. కింద వివరించిన ఇబ్బందులను అది ఎదుర్కొనవలసి వస్తున్నది:

1. ప్రణాళికా సంఘం చొరవతోనే మండలి సమావేశమవుతున్నది.

BRAOU

2. ప్రణాళికా ముసాయిదాలను ఆమోదించటం తప్ప ప్రణాళికా అమలును ప్రగతిని సమీక్షించకపోవడం, ఇతర విధాన నిర్ణయాలను పరిశీలించక పోవడం,

3. సమావేశాలు తరచుగా జరగటంలేదు. 1952 నుండి మండలి సుమారు 40 పార్లు మాత్రమే సమావేశం కాలగర్గింది.

4. ప్రణాళికా సంఘం వివిధ ప్రత్యామ్నాయ ప్రణాళికలను మండలికి నివేదించటం లేదు.

5. హాజరైన ముఖ్యమంత్రుల ఉపన్యాసాలతోనే మండలి సమావేసాలు ముగుస్తాయేకాని ఫలప్రదమైన చర్చలు జరగటం లేదు.

6. చర్చించిన వివిధ అంశాలపై ఒక సమగ్రమైన ముగింపు ఉండటం లేదు.

7. రాష్ట్రాల ఉద్దేశ్యాల వివరణకు తగిన సమయం ముఖ్యమంత్రులకు లభించటంలేదు.

8. జాతీయాభివృద్ధి మండలి నియమించిన ప్రత్యేక సంఘాలు, ఉపసంఘాలు సరిగా సమావేశం కాలేకపోతున్నవి.

పైన వివరించిన కారణాలవల్ల మండలి ప్రణాళికీకరణ ప్రక్రియలో క్రియాశీల పాత్రను నిర్వహించలేక పోతున్నది. ప్రణాళికీకరణంలో రాష్ట్రాల పాత్ర నానాటికి తగ్గుతూ వస్తున్నది. ప్రణాళికా రంగంలో నిష్ణాతులైన వారి సలహాలు మండలి సభ్యులకు లభించటం లేదు. సభ్యులలో అలాంటి వారెవరూ ఉండటంలేదు. మండలికి స్వయం ప్రతిపత్తి కల్పిస్తే, కేంద్రానికి సమాంతర అధికార కేంద్రంగా తయారవుతుందన్న భయంకూడా పాలక వర్గాలలో లేకపోలేదు. దేశ ప్రణాళికను రూపుదిద్దటానికి, ప్రయోజనాలను గరిష్ఠ తరం చేయటానికి జాతీయాభివృద్ధి మండలి ఒక అంతర్‌రాష్ట్ర ఏజెన్సీగా రూపొందాల్సి ఉంది.

BRAOU

16.11 సర్కారియా కమీషన్

కేంద్ర-రాష్ట్ర సంబంధాలను సమీక్షించటానికి 1980లలో నియమించిన సర్కారియా కమీషన్ తన నివేదికలో ప్రణాళికీకరణపై రాష్ట్రాల పాత్రను ఈ విధంగా పేర్కొంది: (1) ప్రణాళికీకరణ కేంద్రం, రాష్ట్రాల మధ్య సహకారంతో మాత్రమే సాధ్యమయ్యే ప్రక్రియ (2) ప్రణాళికా సంఘానికి శాసనబద్ధత కల్పించటంవల్ల దాని పనితీరులో దృఢత్వం పెరుగుతుంది. (3) ప్రస్తుతం జాతీయాభివృద్ధి మండలికి ఉండాల్సిన గతశీలత (Dynamism) ఉండటంలేదు; (4) జాతీయాభివృద్ధి మండలిని, జాతీయ ఆర్థికాభివృద్ధి మండలిగా రాజ్యాంగపు 263 నిబంధన ప్రకారం రూపొందించాలి, (5) మండలి మరి కొన్ని ఎక్కువసార్లు, సమావేశాలు జరపాలి. (6) 1960 లలోను, 1970లలోను ముఖ్యమంత్రులతో కూడిన స్థాయి సంఘాన్ని తిరిగి పునరుద్ధరించాలి; (7) ప్రణాళికీకరణ కార్య నిర్వహణావకాశాలను వృద్ధి పరచాలి; (8) ప్రతిరాష్ట్రంలోను రాష్ట్రస్థాయి ప్రమాళికా సంఘం రూపొందాలి.

పాలనా సంస్కరణల సంఘం ప్రణాళికీకరణలో రాష్ట్రాల పాత్ర గురించి ఈ విధంగా అభిప్రాయ పడింది. (1) రాష్ట్రాల పనరుల గురించి అంచనా వేయడం, (2) ప్రణాళికా ప్రాధాన్యతలను నిర్ణయించటం; (3) జిల్లాస్థాయి ప్రణాళికలకు తగిన సలహాలు సూచనలు ఇవ్వటం, (4) అభివృద్ధి

నిరోధక కారకాలను గుర్తించటం, (5) ప్రణాళికా అమలు పర్యవేక్షణ (6) రాష్ట్ర ప్రణాళికా బోర్డులు నేరుగా ప్రణాళికా సంఘంతోనూ, జాతీయాభివృద్ధి మండలితోనూ సంప్రదింపులు సలహాలు పొందే వీలు కల్పించటం.

16.12 అభివృద్ధి : రాష్ట్ర ప్రణాళికా బోర్డులు

గత నాలుగున్నర దశాబ్దాల ప్రణాళికా అనుభవాన్ని పరిశీలిస్తే, ప్రణాళికా ప్రక్రియలో కొన్నిలోటుపాట్లను గుర్తించ గలుగుతాం. ఇటీవలి కాలంలో ప్రభుత్వాలు పార్లమెంటు, శాసనసభ "నియోజక వర్గం అభివృద్ధి నిధి"ని నమకూర్చుతున్నాయి. పరిశీలకుల అభిప్రాయంలో ఇది ప్రణాళికా ప్రక్రియలోని లోపాన్ని ఎత్తిచూపుతున్నది. స్థానిక అవసరాలకు, కొన్ని అత్యంత ప్రాధాన్యతకల పనులకు వనరులు లేక పోవటంవల్ల, అభివృద్ధి కుంటుపడుతున్నదన్న వాదానికి జవాబుగా దీన్ని వేర్కొంటున్నారు.

రాష్ట్ర ప్రణాళికా బోర్డులు నిష్ప్రయోజనంగా ఉండటానికి కొన్ని కారణాలను పరిశీలకులులు వేర్కొంటున్నారు. (1) రాష్ట్ర ప్రణాళికలపై రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక శాఖకు గుత్తాధి పత్యం ఉండటం, (2) రాష్ట్ర ప్రణాళికా బోర్డులు మంత్రులతోను ప్రభుత్వ కార్యదర్శులతోకూడి ఉన్నాయి. వాటిని ప్రత్యేక విధి నిర్వహణా వ్యవస్థలుగా రాష్ట్రాలు తీర్చి దిద్దలేదు. (3) వివిధ రాష్ట్ర ప్రభుత్వ శాఖలు ప్రణాళికా శాఖతో నేరుగా సంబంధాలు పెట్టుకుంటున్నాయేగాని రాష్ట్ర ప్రణాళికా బోర్డులలో సంబందాలను పెంచుకోవటం లేదు. (4) ప్రణాళికా సంఘం కూడా నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికా శాఖతోనే వ్యవహరిస్తున్నది. (5) ప్రజా ప్రతినిధుల సలహాలు సూచనలకు రాష్ట్ర ప్రణాళికా బోర్డులు సరిగా స్పందించటం లేదు. (6) ప్రణాళికా ప్రక్రియలో చివర వరకూ రాష్ట్ర ప్రణాళికాబోర్డుకు ప్రమేయంలేదు. (7) ఏవో కొన్ని సాంకేతిక అధ్యయనాలకు తప్ప, అసలు ప్రణాళికల అమలులో రాష్ట్రస్థాయి ప్రణాళికా బోర్డులకు సరైన స్థానం లేకపోవడం గమనించదగిన విషయం. (8) రాష్ట్రంలోని సాధారణ పరిపాలనా శాఖకు "ప్రణాళికా సంస్కృతి" కొరవడటం వల్ల, రాష్ట్ర స్థాయిలో ప్రణాళికీకరణ శాస్త్రీయ పద్ధతిలో కొనసాగలేక పోతున్నది. ఇలాంటి పరిస్థితులకు ల కారణాలను మనం పరిశీలిద్దాం. (i) రాష్ట్ర ప్రణాళికలో ఆయా రాష్ట్రాలలో నెలకొన్న ప్రభుత్వ ంగ సంస్థలు, ప్రాజెక్టులు, కార్యక్రమాలు చేరి ఉండటం, ii) రాష్ట్రస్థాయిలో ఆర్థిక ప్రణాళికీకరణ ంటే సాధారణ బడ్జెట్‌లోని మార్పులు, సర్దుబాటులు అనే అభిప్రాయం నెలకొని ఉంది. iii) ష్ట్ర మంత్రులు ప్రభుత్వాధికారుల రాజకీయ పలుకుబడినిబట్టి, సీనియారిటీని బట్టి ప్రణాళికా టాయింపులు జరుగుతుంటాయి. iv) అదనపు వనరులకేటాయింపులలో రాష్ట్రాల ఆర్థిక మంత్రిత్వ ఖలు ధృడ నిబంధనలను పాటిస్తుంటారు. v) వాస్తవ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించటానికి ిన కృషి జరగటం లేదు. vi ప్రణాళికీకరణ ఒక భావనా చట్రాన్ని (Conceptual Feame work) ట్టి జరగటం లేదు. vii) ప్రణాళికీకరణ ప్రక్రియకు అవసరమైన సమాచారం లభించకపోవడం ాడా కారణమవుతున్నది. viii) ప్రణాళికల నాణ్యత మెరుగుపరచటానికి సాంకేతిక నిపుణుల ుహా సంప్రదింపులు కొరవడుతుననాయి. పైన వేర్కొన్న కారణాలకు కొన్ని మినహాయింపులు కూడా డవచ్చు. రాష్ట్రాలలో పూర్తిస్థాయి ఉపాధ్యక్షులు, సభ్యులు లేకపోవడంవల్ల, రాష్ట్రాల ప్రణాళికా ర్డులకు, ప్రణాళికా విభాగాలకు సరైన సంబందాలు లేకపోవటంవల, రాష్ట్ర రాజకీయ నాయకుల క్యాలవల్ల రాష్ట్రస్థాయి ప్రణాళికాబోర్డులకు తగిన గౌరవం అధికారాలు కొరవడుతున్నాయి.

BRAOU

16.13 రాష్ట్రాలు, జిల్లాస్థాయి ప్రణాళికీకరణ

కేంద్రంలో ప్రణాళికా సంఘం ఏవిధంగా ప్రణాళికా రంగంలో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలిగిస్తున్నదో అదే విధంగా రాష్ట్రాలు పంచాయితీ సంస్థలకు తగినన్ని వనరులు సమకూర్చకుండా తమ ఆధిక్యతను వెల్లడించుకొంటున్నాయి. స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రణాళికీకరణ ప్రక్రియలో సముచిత స్థానం లభించటంలేదు. ప్రణాళికీకరణ సమర్థవంతంగా జరిగిన రాష్ట్రాలలో కూడా, రాష్ట్రాలు-స్థానిక సంస్థల మధ్యన పంచుకోవాల్సిన వనరులు 40 శాతం నుండి 26 శాతానికి తగ్గాయి. కేంద్రంవలె రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిల్లాలలో ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతున్నాయి. స్థానిక సంస్థలలో ప్రణాళికీకరణకు తగిన ఆర్థిక స్వయం ప్రతిపత్తిని కలిగించటం లేదు. స్థానిక సంస్థల ప్రణాళికా విభాగాలు పూర్తిగా అధికారులతో కూడుకొని ఉంటున్నాయి. కొన్ని జిల్లాలలో జిల్లా పరిషత్తులపై స్థాయిలో జిల్లా ప్రణాళికా సంస్థలు ఏర్పాటు అయ్యాయి. వికేంద్రీకరణకు మొదలు చొరవతీసుకొన్న తరువాత, పరిమిత వికేంద్రీకరణ, నిర్ణయీకరణలలో పూర్తి స్వయం ప్రతిపత్తిని కల్పించటం ద్వారా జిల్లా స్థాయి ప్రణాళికీకరణను పటిష్టం చేయవచ్చు. జిల్లా స్థాయిలో ప్రణాళికీకరణకు ఒక కార్యాచరణ బృందాన్ని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రతిజిల్లాలోను 2000 AD నాటికి పూర్తి వికేంద్రీకరణ స్థాయి ఏర్పరచాలని ఆ బృందం సిఫారసు చేసింది.

అంతేకాకుండా ప్రణాళికా వికేంద్రీకరణం సహకార సమాఖ్య పూర్తిస్థాయికి దోహదకారి అవుతుందని కూడా ఆ బృందం వేర్కొంది. పంచాయితీ సంస్థల పనితీరును పరిశీలించ నియమించిన అశోక మెహతా కమిటీ తన నివేదికలో వేద ప్రజలను, ప్రణాళికీకరణంలో భాగస్వాముల చేయాలని నివేదించింది. పంచాయతీ రాజ్, నగర పాలికకు సంబంధించిన కొత్త చట్టాలలో ప్రణాళికీకరణలో స్థానిక సంస్థలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని నిర్దేశిస్తున్నాయి. ఈ చట్టాలు ఇంకా అమలు దశకు చేరుకోలేదు. అమలు పరిస్తే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో వేచి చూడాలి.

ఇదివరకే వేర్కొన్నట్లు ప్రణాళికీకరణలో రాష్ట్రాల పాత్రను పరిమితం చేసేవి మూడు ప్రధాన కారణాలు అవి.

1. రాష్ట్రాలు ప్రతిపాదించిన ప్రణాళికలను ప్రణాళికా సంఘం కూలంకషంగా పరిశీలించాల్సి ఉంది.
2. కేంద్రం ఆధ్వర్యంలో ప్రారంభించిన అనేకములైన ప్రత్యేక కార్యక్రమాలు
3. కేంద్ర సహాయంపై ఆధారపడటంవల్ల రాష్ట్రాలు తమ అభివృద్ధి పథకాలకు ఎంత కేటాయించాలన్నది నిర్ణయించుకోలేక పోవటం.

16.14 ప్రణాళికీకరణ : కేంద్రమంత్రిత్వశాఖలు

ప్రణాళికీకరణలో రాష్ట్రాలకు సరైన పాత్ర లేక పోవటం ఒకటి. కేంద్రం ప్రణాళికీకరణంలో సంబంధిత మంత్రిత్వ శాఖలకు కూడా తగిన చొరవ ఉత్సాహం కన్పించటం లేదని పత్రికలు వేర్కొంటున్నాయి. ఈ మంత్రిత్వ శాఖల ప్రధాన కేటాయింపులలో కూడా బడ్జెట్ మద్దతులోపం ప్రధానంగా ఉంటున్నది. ప్రణాళికీకరణ కాగితాలకే పరిమితం అనేధోరణి స్పష్టంగా కన్పిస్తుంటుంది.

PRAOU

వివిధ ప్రభుత్వ రంగాల పని తీరు ఈ విమర్శకు మద్దతు పలుకుతున్నది. నష్టాల ఊబిలో కూరుకు పోయిన ప్రభుత్వ రంగ సంస్థలు వాటంతట అవే వనరులను సమకూర్చుకోలేక పోతున్నాయి. 1993-94 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో సుమారు 15 శాతం వరకు సమకూర్చుకోలేక పోయాయి. పర్యవసానంగా ప్రణాళికీకరణను అర్థం లేనిదిగా అభివర్ణిస్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వ ప్రణాళికా వ్యయంలో 10 శాతం, రాష్ట్రాల పథకాల్లో 7 శాతం కోత ఈ వాదాన్ని మరింతగా బలపరుస్తున్నది.

16.15 ప్రణాళికా ప్రక్రియ లోపాలు

ఎనిమిదవ ప్రణాళిక నుంచి (1992-97) వార్షిక ప్రణాళికల పెట్టుబడులను ఖరారు చేసే ప్రక్రియలో ఒక మార్పును ప్రవేశపెట్టారు. ఇప్పటి వరకు ప్రణాళికా సంఘం రాష్ట్రాలకు సూచనలు ఇస్తుండేది. రాష్ట్రాల ఆర్థిక వనరులపై సమర్పించిన సూచనలు ఆధారంగా ప్రణాళికలపై చర్చలు జరిగేవి. ఆ తరువాత అధికారస్థాయిలో ప్రాథమిక చర్చలు చేసేవారు. పిదప సంబంధిత రాష్ట్ర ప్రణాళిక ఖరారుకై కార్యాచరణ బృందం (Working Group) సమర్పించిన సూచనలు/నివేదికలు ఆధారంగా ఒక పత్రాన్ని తయారుచేసేవారు. దీనిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షునికి సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రిమధ్య జరిగే చర్చలలో సమర్పించేవారు. కార్యాచరణ బృందం ప్రతిపాదించిన ప్రణాళికా వ్యయం కేటాయింపులు ఉపాధ్యక్షుడు - ముఖ్యమంత్రి సమావేశంలో మార్పు చెందుతుండేవి. ఆవిధంగా కాకుండా ఇప్పుడునేరుగా సంబంధిత రాష్ట్ర ముఖ్యమంత్రి - ఉపాధ్యక్షుల సమావేశంలో వార్షిక ప్రణాళికల పెట్టుబడులు/వ్యయం నిర్ణయిస్తున్నారు. పూర్వం పెట్టుబడుల నిర్ణయాలు "అవసరాలను" బట్టి అయితే ఇప్పుడు "వనరుల"ను బట్టి నిర్ణయిస్తున్నారు. ప్రతిపాదించిన ప్రణాళిక పెట్టుబడికి ప్రణాళికా సంఘం అంగీకారం తెలిపిన వాటికి మధ్య అగాధం ఎక్కువ కావటమే ఈ మార్పులకు ప్రధానకారణం. ఉదాహరణకు 1992-93 లో బీహారు రాష్ట్ర వార్షిక ప్రణాళికా వ్యయం 2202.75 కోట్లు. ఆ తరువాత పెట్టుబడి 1100 కోట్ల రూపాయిలకు తగ్గింది. అసలు చేసిన వ్యయం ఇంకా తక్కువ ఉండవచ్చునని పరిశీలకుల భావన. ప్రణాళికా సంఘం మొదట ఆమోదించిన దానికి, పునఃపరిశీలన తరువాత తగ్గిన వ్యయం విషయంలో ఇతర రాష్ట్రాల వివరాలు ఇప్పుడు తెలుసుకొందాం. కింది పట్టికలో బ్రాకెట్లలో పేర్కొన్నవి రివైజ్‌డ్ అంచనాలు. ఈ గణాంక వివరాలను 1992-93 వార్షిక ప్రణాళికా వ్యయానికి సంబంధించినవి.

పట్టిక - 5

రాష్ట్రం పేరు	మొదట ఆమోదించిన వ్యయం కోట్ల రూపాయిలలో	సవరించిన వ్యయపు అంచనాలు కోట్ల రూపాయిలలో
అస్సాం	960	700
హర్యానా	830	804
కేరళ	913	750

BRAOU

రాష్ట్రం పేరు	మొదట ఆమోదించిన వ్యయం కోట్ల రూపాయిలలో	సవరించిన వ్యయపు అంచనాలు కోట్ల రూపాయిలలో
మధ్యప్రదేశ్	2400	1792
ఉత్తరప్రదేశ్	3853	3150
పశ్చిమ బెంగాల్	1501	703
బీహార్	2202-75	1100

1992-93 వార్షిక ప్రణాళికా వ్యయం (రాష్ట్రాలన్నీ కలిపి) సుమారు 30 వేలకోట్ల రూపాయిలు కాగా, దానిని చివరకు 25,000 కోట్ల రూపాయిలకు తగ్గించారు. వార్షిక ప్రణాళికా వ్యయం, పెట్టుబడి వంటి విషయాలలో ఆర్థికాంశాలకన్న రాజకీయాలు ఎక్కువగా కనపడతాయని పరిశీలకుల భావన.

ప్రణాళికా వ్యయం పెంచుతూ అదనపు వనరుల సమీకరణకు రాష్ట్రాలు పటిష్ఠమైన చర్యలు చేపట్టటం లేదని కేంద్రం భావిస్తే; తమకు అదనపు వనరులు సమకూర్చటంలో కేంద్రం వైఫల్యం ప్రధాన కారణమని రాష్ట్రాలు భావిస్తున్నాయి. పేర్కొన్న వనరులను సమీకరించడంలోనే రాష్ట్రాలు సఫలీకృతం కాలేక పోతున్నాయని, అదనపు వనరుల విషయం అలోచించాల్సిన ఆవశ్యకత లేదని కేంద్రం, ప్రణాళికా సంఘం భావిస్తున్నాయి. సిబ్బంది జీత భత్యాల పెంపు, సారాపై నిషేధం వంటి విధానాల నిర్ణయాలవల్ల రాష్ట్రాల ఆదాయాల తగ్గి వ్యయం పెరుగుతున్నదని రాష్ట్రాలు వాదిస్తున్నాయి. ప్రణాళికా వ్యయం అంచనాలు మటుకు గణనీయంగా పెంచుతూ రాష్ట్రాలు ప్రణాళికా సంఘానికి నివేదిస్తాయి. ఉదాహరణకు ఎనిమిదవ పంచవర్ష ప్రణాళికా వ్యయం 1,00,120 కోట్ల రూపాయిలుగా నిర్ణయించారు. కేంద్ర పాలిత ప్రాంతాల వాటా 1489 కోట్లుగా నిర్ణయించారు. ప్రాంతీయాభివృద్ధికి 1000 కోట్లకు పేర్కొన్నారు. ఎనిమిదవ పంచవర్ష ప్రణాళిక ప్రతి పాదనలలో అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్ర వ్యయాలను పెద్ద మొత్తంలో చూపెట్టాయి. కాని వాస్తవంలో వ్యయం ఎన్నో రెట్లు తక్కువగా ఉంటుంది. ప్రణాళికీకరణలో అనేక కొత్త ఒరవడులు ప్రవేశించాయి. సరళీకరణం, ప్రైవేటీకరణం వల్ల అసలు ప్రణాళికా స్వరూప స్వభావాలే మార్పు చెందుతున్నాయి. కొందరు ఆర్థిక శాస్త్రవేత్తల దృష్టిలో కొత్త ఆర్థికవిధానం ఆవిష్కరణతో ప్రణాళికీకరణ తెరమరుగయ్యే సూచనలు కన్పిస్తున్నాయి.

16.16 ఆంధ్ర ప్రదేశ్ ప్రణాళికా రంగం

ప్రణాళికా రంగంలో రాష్ట్రాల పరిస్థితి ప్రోత్సాహ కరంగా లేదు. ఉదాహరణకు పదవ ఆర్థిక సంఘం ముందు సమర్పించిన నివేదికలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం అందించే ఆర్థిక సహాయంతో రుణం, గ్రాంట్లు నిష్పత్తులను మార్చకపోతే ముందు ముందు రుణాలపై వడ్డీ చెల్లించటం కూడా కష్టమేనని పేర్కొంది. రాష్ట్ర రుణభారం 244 శాతం పెరిగిందని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం వద్ద తగుమేర వనరులు ఉన్నప్పటికీ రాష్ట్రాలకు న్యాయబద్ధంగా వనరుల పంపిణీ జరగటం లేదని

BRAOU

రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. జనాకర్షణ పథకాలపై ఖర్చు పెడుతూ ఉత్పత్తిని పెంచే పథకాలకు తిలోదకాలిచ్చారని అందువల్ల ప్రణాళికా పెట్టుబడి గరిష్టంగా పెరుగుతున్నా, తలసరి పెట్టుబడి ఇతర రాష్ట్రాలకంటే తక్కువగా ఉంటున్నదని పరిశీలకులు అభిప్రాయం. ఈ విషయం కింది పట్టిక బాగా వివరిస్తోంది.

పట్టిక - 6

ప్రణాళిక	రూపాయిలలో తలసరి ఆంధ్రప్రదేశ్	ప్రణాళికా పెట్టుబడి ఇతర రాష్ట్రాలు
మూడోప్రణాళిక 61.66	91	92
వార్షిక ప్రణాళికలు 66.69	58	61
నాల్గవ ప్రణాళిక 69-74	98	142
ఐదవ ప్రణాళిక 74-79	236	262
వార్షిక ప్రణాళిక 79-80	79	85
ఆరవ ప్రణాళిక 80-85	557	670
ఏడవ ప్రణాళిక 85-90	841	1026

పై పట్టికను బట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తలసరి ప్రణాళికా పెట్టుబడి ఎప్పుడూ జాతీయ సగటుకన్నా తక్కువగా ఉంటున్నది. అంతేకాకుండా అన్ని రాష్ట్రాల సగటులో మనరాష్ట్ర కేటాయింపు మూడో ప్రణాళికలో 98.9 శాతం ఉంటే ఏడో ప్రణాళికకు 81 శాతానికి పడిపోయింది. ప్రతి పంచవర్ష ప్రణాళికలోనూ మొత్తం కేటాయింపులు పెరుగుతునే ఉన్నాయి. ఉదాహరణకు 1993-94 సంవత్సరానికి వార్షిక కేటాయింపు పెరిగిందని ప్రభుత్వం అంటున్నది. 1992-93లో ప్రణాళికకు 1995.80 కోట్ల రూపాయలు అని పేర్కొన్నారు 1993-94 సంవత్సరపు వార్షిక ప్రణాళికకు బడ్జెట్‌లో 1851 కోట్లు మాత్రమే పెంచారు. ప్రణాళిక కేటాయింపు పెరిగిందని అంటున్నారు. ఈ విధమైన తేడాలుండటంవల్ల ప్రణాళికీకరణలో రాష్ట్రాల పాత్ర నామ మాత్రమే ననిపిస్తుంది. కేంద్ర ప్రభుత్వ పథకాల కేటాయింపులు మినహాయిస్తే మిగిలేది చాలా తక్కువే. కేటాయింపులకోసం రాష్ట్రాలు పోటీపడి అనేక పథకాలను ప్రణాళికా సంఘం పరిశీలనకు సమర్పిస్తారు. సుమారు 250 పథకాలు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ, ఆమోదంకోసం వేచి చూస్తున్నాయి. వీటిని ప్రణాళికలలో పేర్కొన్నారు. ప్రణాళికలలో మంజూరు అయినప్పటికీ కేటాయింపులు చాలక ఇతర ప్రణాళికలలోకి చొచ్చుకొని వచ్చాయి. ఇందువల్ల పాత అభివృద్ధి పథకాలపై ఖర్చు పెరుగుతునే ఉంటుంది. కొత్త పథకాలపై పెట్టే ఖర్చును, ప్రణాళిక మధ్య కాలంలో కేంద్రం మంజూరు చేయటంవల్లనూ, ఆ తరువాత, ప్రణాళిక మధ్య కాలంలో కేంద్రం మంజూరు చేయటంవల్లనూ, ఆ తరువాత ప్రణాళికా సంఘం ఆమోదించటంవల్లనూ అటుపిమ్మట అంతర్జాతీయ సంస్థల రుణాలను కోరటం గతనాలుగు దశాబ్దాల రాష్ట్రాల అభివృద్ధి అనుభవంగా మిగులుతున్నది.

BRAOU

16.17 ముగింపు

స్వాతంత్ర్యం ముందునుంచి సోవియట్ యూనియన్‌లో సఫలీకృతమైన కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థను దేశ సత్వరాభివృద్ధికై ఒక ప్రముఖ సాధనంగా భావించి అమలు చేశారు. ఫెడరల్ వ్యవస్థ, ప్రణాళికా సంఘం ఒక పరస్పర విరుద్ధ భావనలు. ఫెడరల్ వ్యవస్థలో అభివృద్ధి సాధనలో కేంద్రానికి ఎంత బాధ్యత ఉందో రాష్ట్రాలకు కూడా అంతే బాధ్యత ఉండాలి. గత ఏనిమిది పంచవర్ష ప్రణాళికలలో రాష్ట్రాలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని చెప్పవచ్చు. (1) అత్యధిక ఆర్థిక వనరులు తెచ్చిపెట్టే పన్నులు, సుంకాలు, కేంద్ర ప్రభుత్వం చేతుల్లోనే ఉంటున్నాయి. (2) ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయాల్లో రాష్ట్రాలు ప్రణాళికా వ్యయానికి కేంద్రం నుంచి నిధులు సమకూరుతున్నా యనుకొని ప్రణాళికేతర పథకాల వ్యయాలను రాష్ట్రాలే భరిస్తున్నాయి. (3) ప్రణాళికా సంఘం, ఆర్థిక సంఘాలకు సమన్వయం లేక పోవడంతో రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. (4) పెరిగే అవసరాలు పెరుగుతున్న వనరులతో రాష్ట్రాల ప్రణాళికలు అర్థంలేని పత్రాలుగా మిగిలిపోతున్నాయని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. (5) రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే జాతీయాభివృద్ధి మండలి సమావేశాలు, మొక్కుబడిగా చాలా అరుదుగా జరుగుతుండటంవల్ల రాష్ట్రాలకు దానివల్ల లాభం కలగటం లేదంటున్నారు. (6) రాష్ట్ర ప్రభుత్వాలు జనాకర్షణ పథకాలపై మొగ్గు చూపుతుండటంవల్ల దీర్ఘకాల వ్యవధితో ఉత్పత్తిని పెంచే పథకాలు తెరమరగు అవుతున్నాయని విమర్శకుల అభిప్రాయం (7) కేంద్ర రాష్ట్ర సంబంధాలలో ప్రణాళికీకరణ అతిముఖ్యమైన అంశం అని, సహకార సమాఖ్య వ్యవస్థ చట్రంలో ప్రణాళికా వ్యూహాన్ని అర్థం చేసుకోవాలని కేంద్ర- రాష్ట్ర సంబంధాలపై 1980 దశకంలో పరిశీలనలు జరిపిన సర్కారియా కమీషన్ అభిప్రాయపడింది. ఇంతేకాకుండా రాష్ట్ర, జిల్లా ప్రణాళికా బోర్డులను, వాటి పనితీరును సమీక్షించి పటిష్ఠతకు తగు చర్యలు చేపట్టాలని కూడా కోరింది. (8) అధికారాలన్నీ కేంద్రీకృత మయ్యాయన్న అపవాదు రాష్ట్ర ప్రభుత్వాలపై కూడా ఉంది. రాష్ట్రస్థాయి ప్రణాళికలలో స్థానిక సంస్థలకు తగిన పాత్రను కల్పించటం లేదు. (9) కేంద్రంలో ఒక రాజకీయ పార్టీ, రాష్ట్రంలో మరొక రాజకీయ పార్టీ అధికారంలో ఉండడటం వల్ల ప్రణాళికీకరణలో ఆర్థికాంశాలకన్న రాజకీయాలే ఎక్కువ ప్రభావాన్ని ప్రదర్శిస్తున్నాయి. (10) నూతన ఆర్థిక విధానం, సరళీ కృత విధానాల వల్ల ప్రణాళికా సంఘం ఇంతకు ముందుగల ప్రాధాన్యతను అధికార స్థానాన్ని కోల్పోతున్నది. పరిశ్రమలకు లైసెన్సులు లేకుండా చేయటంవల్ల, వాటిని సరళీకృతం చేయటంవల్ల, నూతన విధానాలవల్ల రాష్ట్రాలపై ప్రణాళికా సంఘానికి గల ఉక్కు పిడికిలి సరళీకృతమవుతున్నది. (11) కాని ఆర్థి, సామాజిక, విద్య, వైద్య రంగాలలో దేశంలో వివిధ ప్రాంతాల మధ్య తీవ్ర అసమానతలు స్థానం పొందినందువల్ల, దేశంలో సమతౌల్య అభివృద్ధి సాధనకు ప్రణాళికీకరణ ఒక్కడే శరణ్యమవుతున్నది. (12) ఆర్థిక రంగంలో అనేక మార్పులు వచ్చినప్పటికీ రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాలవల్ల ప్రణాళికా సంఘం కేంద్రానికి రాష్ట్రాలకు మధ్య వారధిగా పనిచేసే అవసరం ఎంతైనా ఉంది.

-- డా. ఐ. రామబ్రహ్మం

BRAOU

16.18 చదువ దగిన పుస్తకాలు

1. Arun Ghosh : Planning in India Challenges for the Nineties, Sage Publishers, New Delhi, 1993

2. Tony Killick : The Adoptive Economy Development Studies 1992

16.19 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. గత 45 సంవత్సరాలుగా ప్రణాళికా రంగంలో రాష్ట్రాలకు కేంద్రానికి మధ్యగల ప్రధాన సమస్యలను పేర్కొనండి?
2. ప్రణాళికా వ్యవస్థను మెరుగుపరిచేందుకు సర్కారియా కమీషన్ ఏయే సిఫారసులను చేసింది.?
3. జాతీయ అవసరాలకు ప్రాంతీయ డిమాండ్లకు మధ్య ప్రణాళికా సంఘం సమన్వయం సాధించలేక పోవడానికి గల రాజకీయ కారణాలను పేర్కొనండి.

II. ఈ క్రింది సంక్షిప్త వ్యాస ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

1. జాతీయ అభివృద్ధి మండలి
2. ప్రణాళికా సంఘం
3. రాష్ట్ర ప్రణాళికా బోర్డులు

BRAOU

భాగం-17 : రాష్ట్రాల మధ్య సంబంధాలు

విషయక్రమం

17.1 లక్ష్యాలు

17.2 పరిచయం

17.3.0 అంతర్ రాష్ట్ర సంబంధాలు - అంతర్ రాష్ట్ర సౌజన్యం

17.3.1 ప్రభుత్వ రికార్డుల గుర్తింపు

17.3.2 వివాదాల పరిష్కారం - న్యాయేతర పద్ధతులు

17.3.3 జోనల్ కౌన్సిళ్ళు

17.3.4 అంతర్‌రాష్ట్ర వివాదాలు

17.4.0 అంతర్‌రాష్ట్ర వివాదాలు

17.4.1 సరిహద్దు వివాదాలు

17.4.2 సరిహద్దు వివాదాలు - పార్లమెంట్ అధికారం

17.4.3 అంతర్ రాష్ట్రమండలి

17.4.4 అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాలు

17.5 ముగింపు

17.6 చదువదగిన పుస్తకాలు

17.7 నమూనా పరీక్షా ప్రశ్నలు

17.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- రాష్ట్రాల మధ్య సంబంధాలు
- రాష్ట్రాలమధ్య సరిహద్దుల, నదీజలాల వివాదాలు
- జోనల్ కౌన్సిళ్ళు బాగా వివరించగలుగుతారు.

BRAOU

17.2 పరిచయం

సమాఖ్య రాజ్యాంగంలో సమాఖ్య భాగాలు (Units of Federation) తమ తమ ప్రాదేశిక పరిధులలో సార్వభౌమత్వాన్ని కల్గి ఉంటాయి. అయినా అవి ఒక దానితో మరొకటి సంబంధం లేకుండా వేర్వేరుగా ఉండజాలవు. సమాఖ్యలోని ఇతర యూనిట్ల గుర్తింపుగాని, సహకారం గాని లేకుండా ఏ యూనిట్ అంతర్గత సార్వభౌమాధికారాన్ని చెలాయించ జాలదు. కనుకనే సమాఖ్య రాజ్యాంగాన్ని కల్గిఉన్న రాజ్యాలన్ని తమ యూనిట్ల మధ్య సౌజన్యం ఏర్పరచటానికి కొన్ని నిబంధనలు ఏర్పరుస్తాయి. ఈ నిబంధనలను సమాఖ్యలోని యూనిట్లన్నీ పాటించాల్సి వుంటుంది. అంతర-రాష్ట్ర సంబంధాలలో ఈ నిబంచనలు ప్రధాన పాత్రను వహిస్తాయి. సమాఖ్య స్వరూపాన్ని తెలుసుకోవటానికి అంతర్-రాష్ట్ర సంబంధాలను అధ్యయనం చేయాల్సి వుంటుంది.

17.3.0 అంతర్-రాష్ట్ర సంబంధాలు : అంతర్ - రాష్ట్ర సౌజన్యం

సమాఖ్యలోని యూనిట్ల మధ్య పరస్పరం సహకారం, గుర్తింపు అవసరం. దీనినే అంతర్-రాష్ట్ర సౌజన్యం అంటారు. ఈ సౌజన్యం ఏర్పడటానికి వీలుగా రాజ్యాంగంలో పొందు పరచిన కొన్ని నిబంధనలను సమాఖ్యలోని యూనిట్లన్నీ పాటించాల్సి ఉంటుంది. ఈ నిబంధనలు ఈ క్రింది విషయాలకు సంబంధించి ఉంటాయి.

(ఎ)ఒక రాష్ట్ర పబ్లిక్ చట్టాలు (Public Acts), రికార్డులు, వ్యవహారాలను (Proceedings) మరొక రాష్ట్రం గుర్తించటం.

(బి) న్యాయేతర (Extra Judicial) పద్ధతుల ద్వారా వివాదాలను పరిష్కరించటం

(సి) రాష్ట్రాల మధ్య సమన్వయం

(డి) అంతర్-రాష్ట్ర వాణిజ్య వ్యాపారాలు, సాంగత్యం (Inter-state trade, commeree and Inter-Course)

17.3.1 ప్రభుత్వ రికార్డుల పరస్పర గుర్తింపు

ఒక్క రాష్ట్రం అధికారం, దాని భౌగోలికమైన ప్రదేశానికే పరిమితం అవుతుంది. [162, 245(1) నిబంధనలు). కనుక ఒక రాష్ట్రానికి చెందిన చట్టాలూ, రికార్డులను మరొక రాష్ట్రం గుర్తించక పోవచ్చు. అట్లు నిరాకరించబడకుండా వుండటానికి అంతర్-రాష్ట్ర సంబంఒధాలకు సంబంధించి రాజ్యాంగంలోనే ప్రత్యేకమైన నిబంధనన లేదా నిబంధనలు ఉండాలి. భారత రాజ్యాంగంలోని 216 (1) నిబంధన ఈ విధమైనదే. ఈ నిబంధనలో కేంద్రం మరియు ప్రతిరాష్ట్రం యొక్క ప్రభుత్వ చట్టాలు, రికార్డులు, న్యాయసంబంధ వ్యవహారాలకు (Judicial proceedings) భారత భూభాగము అంతటా పూర్తిగా గౌరవం ఇవ్వబడుతుంది". అని పేర్కొన్నారు.

ఒక రాష్ట్రం చట్టాలు లేదా చట్ట సాధనాలు, తీర్పులు లేదా ఆజ్ఞలకు సంబంధించిన ప్రామాణిక (Authenticated) ప్రతులకు మరొక రాష్ట్రం తన రాష్ట్రపు చట్టాలుగానే తన రాష్ట్రంలో గుర్తించాల్సి

BRAOU

ఉంటుంది. 261 (1) నిబంధనలో తెలిపిన చట్టాలూ రికార్డుల నిర్ధారణ, దాని ప్రభావానికి సంబంధించిన పద్ధతి, నిబంధన విషయంలో చట్టంచేసే అధికారం పార్లమెంటుకు ఇవ్వబడింది. 261 (2).

17.3.2 వివాదాల పరిష్కారం - న్యాయేతర పద్ధతులు

సాధారణంగా సమాఖ్య విధానంలో రాష్ట్రాలు తమ ఆంతరంగిక స్వయం ప్రతిపత్తిని చెలాయించటంలో స్వతంత్ర యూనిట్లుగా వ్యవహరిస్తాయి. సమాఖ్యలోని యూనిట్లు అయిన రాష్ట్రాల మధ్య ప్రయోజనాలకు సంబంధించి ఘర్షణలు ఏర్పడవచ్చు. కనుక కేంద్రం ఆధిక్యతను కొనసాగించటానికి సమాఖ్యలోని యూనిట్లమధ్య వివాదాలను న్యాయబద్ధంగా నిర్ణయించటానికి మరియు న్యాయేతర సంస్థల ద్వారా వివాదాలను పరిష్కరించటానికి సంప్రదింపులూ, చర్చల ద్వారా వివాదాలను నిరోధించటానికి తగు నిబంధనలను రాజ్యాంగంలో పొందుపరచాల్సి వుంటుంది. కనుకనే భారత రాజ్యాంగ నిర్మాతలు కేంద్ర - రాష్ట్రాల మధ్యనా, రాష్ట్రాల మధ్యనా వివాదాలను న్యాయబద్ధంగా పరిష్కరించటానికి ప్రత్యేక అధికారాలనన్నిటినీ 131 వ అధికరణం ద్వారా సుప్రీంకోర్టుకు అప్పగించారు. 262 నిబంధన ఆవివాదాలలో ఒక రకాన్ని, నదీజలాలకు చెందిన వాటిని పరిష్కారం కోసం చట్టం చేయటానికి పార్లమెంటుకు అధికారం ఇచ్చింది.

ఈ విధంగా (1) పార్లమెంటు ఒక చట్టం ద్వారా నదీజలాల వినియోగం, పంపిణీ లేదా నియంత్రణకు సంబంధించిన ఏర్పాట్లు చేయవచ్చు. అలాగే, నదీలోయల వివాదాలూ, ఫిర్యాదుల పరిష్కారానికి తగిన ఏర్పాట్లు చేయవచ్చు. అంతేగాక అట్టి వివాదాలను పరిష్కరించటానికి సుప్రీంకోర్టుతో సహా అన్ని న్యాయస్థానాల అధికార పరిధిని మినహాయించవచ్చు. (262 (1) నిబంధన)

ఈ అధికారాన్ని వినియోగించే పార్లమెంట్ అంతర్-రాష్ట్ర నదీజలాలు లేదా నదీలోయల వినియోగానికి సంబంధించి రెండు లేదా అంతకన్న ఎక్కువ రాష్ట్రాల మధ్య వివాదాలను పరిష్కరించటానికి ఒక అడ్‌హాక్ ట్రిబ్యునల్‌ను ఏర్పరచటానికి అవకాశం కల్గిస్తూ అంతర్-రాష్ట్ర నదీ వివాదాల చట్టాన్ని (1956) ఆమోదించింది.

(ii) అంతర్ రాష్ట్ర వివాదాలను విచారించటానికి తత్సంబంధంగా తగు సలహాలివ్వటానికి రాష్ట్రపతి అంతర్ రాష్ట్ర మండలిని (Inter-State Council) ఏర్పరచవచ్చు (257 ఎ)

రాష్ట్రాల మధ్య సమన్వయం (Co-Ordination among States)

రాష్ట్రపతి అంతర్-రాష్ట్ర మండలులను ఏర్పరిచే విషయమై తనకున్న అధికారాన్ని వివాదాలకు సంబంధించి సలహాలివ్వటానికే గాక; కొన్ని లేదా అన్ని రాష్ట్రాలు లేదా కేంద్ర-రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాలు ఇమిడి ఉన్న విషయాలను విచారించటానికి, చర్చించటానికి కూడా విస్తరించవచ్చు. ఈ అధికారాన్ని వినియోగించే రాష్ట్రపతి సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హెల్త్, సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్, సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ మెడిసన్, సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ హోమియోపతి వంటి సంస్థలను ఏర్పరిచారు.

BRAOU

ఈ సందర్భంగా అంతర్-రాష్ట్ర వ్యవహారాలకు సంబంధించిన సలహాలివ్వటానికి చట్టబద్ధమైన అధికారాలతో సలహాసంస్థలను (Advisory Bodies) కూడా ఏర్పరచటం జరిగిందని చెప్పవచ్చు.

17.3.3 జోనల్ కౌన్సిళ్లు

ప్రస్తుత భారత భూభాగాన్నంతా మధ్య (Central), ఉత్తర (North), తూర్పు (East) పశ్చిమ (West), దక్షిణ (South) అని ఐదు జోన్లుగా విభజించారు. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం, 1956 (States Reorganisation Act 1956) ప్రతిజోన్‌లోను దాని పరిధిలో ఉన్న రాష్ట్రాల ఉమ్మడి శ్రేయానికి సంబంధించిన విషయాలలో తగు సలహాలు ఇచ్చేందుకై జోనల్ కౌన్సిల్స్‌ను ఏర్పరిచింది.

ఈ జోనల్ కౌన్సిల్స్ ఏర్పాటును 1950 లో అమలులోకి వచ్చిన రాజ్యాంగంలో పేర్కొనలేదు. 1956 రాష్ట్రాల వ్యవస్థీకరణ చట్టానికి అనుగుణంగా పార్లమెంటు ఆమోదించిన చట్టం ప్రకారం ఈ జోనల్ కౌన్సిల్స్ ఏర్పరచ బడ్డాయి. రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్రాలూ కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రానికి మధ్య ప్రధానంగా సాంఘికార్థిక అభ్యున్నతికి సంబంధించి సహకార సమన్వయాలు సాధించే లక్ష్యంతో ఈ జోనల్ కౌన్సిల్స్‌ను ఏర్పరిచారు. అంటే రాష్ట్రాలను పునర్ వ్యవస్థీకరించటం వల్లనే ఈ జోనల్ కౌన్సిల్స్ ఏర్పడ్డాయని చెప్పవచ్చు. "సహకార పద్ధతిలో పనిచేసే అలవాటును (The habit of co-operative workings) అభివృద్ధి చేయడమే ఈ కౌన్సిల్స్ లక్ష్యం" అని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అన్నారు. ఈ కౌన్సిల్స్‌లో కేంద్రం నామినేట్ చేసిన ఒక కేంద్రమంత్రి, సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఉండటంవల్ల రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి భంగం కలగకుండానే జాతీయ సమగ్రతను, సమన్వయాన్ని పెంపొందించవచ్చు. ఈ కౌన్సిల్సు సక్రమంగా పనిచేస్తే అవి భాషా, ప్రాంతీయ పరమైన వేర్పాటు భావాలను నిరోధించి దేశంలో సమాఖ్య భావనను పెంపొందించ గల్గుతాయి.

BRAOU

ప్రతి జోనల్ కౌన్సిల్ ఆజోన్‌లోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఒక్కొక్క రాష్ట్రం తరపున ఇద్దరు మంత్రులు సభ్యులుగా ఉంటారు. కేంద్రపాలిత ప్రాంతాల విషయంలో వాటికి సంబంధించిన అడ్మినిస్ట్రేటర్స్ సభ్యులుగా ఉంటారు. ఈ జోనల్ కౌన్సిళ్ళన్నింటికీ కలిపి కేంద్ర హోమ్ మంత్రిని చైర్మన్‌గా నామినేట్ చేస్తారు. రెండు లేదా అంతకన్న ఎక్కువ జోనల్ కౌన్సిల్సు కలిసి ఉమ్మడి సమావేశాలు జరుపుకోవచ్చు.

మన దేశంలోని ఐదు జోనల్ కౌన్సిల్స్‌లో ఒక్కొక్క దానిలో ఏయే రాష్ట్రాలు చేర్చబడ్డాయో ఈ క్రింద పేర్కొన బడింది.

i) మధ్యజోన్ : ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు

ii) ఉత్తర జోన్ : హర్యానా, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్, జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలయిన ఢిల్లీ, చండీఘడ్‌లు

iii) తూర్పుజోన్ : బీహార్, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, సిక్కిం రాష్ట్రాలు

iv) పడమటి జోన్ : గుజరాత్, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాలు.

v) దక్షిణ జోన్ : ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాలు, కేంద్రపాలిత పాండిచ్చేరి.

ఇదివరకే పేర్కొన్నట్లు ఈ జోనల్ కౌన్సిల్స్ తమ జోన్‌లోని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన సాంఘిక, ఆర్థిక ప్రణాళికలు, సరిహద్దు వివాదాలు, అంతర్ రాష్ట్ర రవాణా (Inter-State Transport), రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ వల్ల ఉత్పన్న మవుతున్న విషయాలలో ఉమ్మడి వ్యవహారాలను చర్చిస్తాయి. సంబంధిత రాష్ట్రాలకూ కేంద్ర ప్రభుత్వానికీ తమ సలహాలు ఇస్తాయి.

ii) జోనల్ కౌన్సిల్స్‌తో పాటు అస్సాం, మేఘాలయా, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, అరుణాచలప్రదేశ్, మిజోరమ్ రాష్ట్రాలకు సంబంధించిన వాటి ఉమ్మడి విషయాల కోసం, నార్త్ ఈస్ట్ కౌన్సిల్ చట్టం (1971) క్రింద నార్త్-ఈస్ట్ కౌన్సిల్ కూడా ఏర్పరచబడింది.

iii) ది రివర్ బోర్డ్స్ చట్టం (The river Boards Act), 1956 ప్రకారం అంతర్-రాష్ట్రనది లేదా నదీలోయల క్రమబద్ధీకరణకు అభ్యున్నతికి సంబంధించి సంబంధిత రాష్ట్రాలకు సలహాలివ్వటానికి ది రివర్‌బోర్డ్స్‌ను ఏర్పరచవచ్చు.

iv) నదీ జలాల వివాద చట్టం, 1956 ప్రకారం అంతర్-రాష్ట్ర నదులకు సంబంధించిన వివాదాలను నదీజల వివాదాలను పరిష్కరించే ట్రిబ్యునల్‌కు రెఫర్ చేయటానికి అవకాశం కల్పిస్తున్నది. రాజ్యాంగంలోని 262 (2) నిబంధన ప్రకారం ఈ ట్రిబ్యునల్ నిర్ణయమే అంతిమ నిర్ణయం

BRAOU

17.3.4 అంతర్ - రాష్ట్ర వ్యాపార, స్వేచ్ఛ

సమాఖ్య స్వరూపం కల్గియున్న రాజ్యాలలో అంతర్-రాష్ట్ర సంబంధాల నిరోధకాలను సాధ్యమైనంత వరకు తగ్గించటమే ప్రధానమైన సమస్య. దానివల్ల ప్రజలు సమాఖ్యలోని ఏరాష్ట్రానికి చెందియున్నప్పటికీ వారిలో తామంతా ఒకే జాతికి చెందినవారమనే భావన ఏర్పడుతుంది. సమాఖ్య ప్రభుత్వ విధానంలో పౌరులకు దేశమంతటా పర్యటించే స్వేచ్ఛ, దేశంలోని ఏప్రాంతంలోనైనా నివసించే స్వేచ్ఛ (Freedom of movement and Freedom of Residence) కు హామీ కల్పించటం వల్ల ఈ లక్ష్యాన్ని సాధించవచ్చు. భారత రాజ్యాంగం భారత పౌరులకు ఈ హామినీ ప్రాథమిక హక్కుల విభాగంలోని 19 వ నిబంధనలో 1వ క్లాజులోని (డి) - (యి) సబ్‌క్లాజులలో పొందుపరిచింది.

దేశంలో ఒక భాగం లేదా ప్రాంతం నుండి వేరొక భాగం లేదా ప్రాంతానికి వర్తకపు సరుకులు (Commodities) మరియు వాణిజ్యపు వ్యవహారాలు స్వేచ్ఛగా కదలటానికి సంబంధించిన స్వేచ్ఛ ముఖ్యమైన స్వేచ్ఛలలో ఒకటి. ఎటువంటి అవరోధాలు లేకుండా దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య స్వేచ్ఛగా వాణిజ్యం కొనసాగటం దేశ పురోగతికి ఎంతైనా అవసరం. రాజ్యాంగంలోని 13వ (XIII) భాగంలోని 301 నుండి 307 వరకుగ నిబంధనలో అంతర్-రాష్ట్ర స్వేచ్ఛతోపాటు రాష్ట్రాంతర స్వేచ్ఛ కూడా వర్తిస్తాయి. అంటే ఈ భాగంలో పేర్కొన్న మినహాయింపులకు లోబడి వ్యాపారం వాణిజ్యం మరియు సాంగత్య (Trade, Commerce and Inter-course) స్వేచ్ఛలపై ఎటువంటి నిర్బం

ధాలను రాష్ట్రానికి - రాష్ట్రానికి మధ్యగాని దేశంలోని మరే రెండుస్థానాల మధ్య (Between any two points within the territory of India) గాని విధించరాదని అర్థం.

301 నిబంధన ప్రకారం " ఈ భాగంలోని ఇతర అంశాలకు లోబడి వ్యాపారం, వాణిజ్యం మరియు సాంగత్యాలకు సంబంధించి భారత భూభాగం అంతటా స్వేచ్ఛ ఉండాలి. (Subject to the other provisions of this part, trade, commerce and intercourse throughout the territory of India shall be free.)" ఈ స్వేచ్ఛపై 13 వ భాగంలోని ఇతర నిబంధనలలో విధించిన పరిమితులు ఈ క్రింద పేర్కొనబడినాయి.

(i) ప్రజాశ్రేయస్సు దృష్ట్యా అవసరమైన పరిమితులు విధిస్తూ చట్టం చేయవచ్చు. (నిబంధన 302)

ఈ అధికారాన్ని వినియోగించే పార్లమెంటు 1955 లో నిత్యావసర వస్తువుల చట్టాన్ని (Essential Commodities Act)ని ఆమోదించింది. దీనివల్ల సామాన్య ప్రజాశ్రేయస్సు కొరకు బొగ్గు, ప్రత్తి, ఇనుము, ఉక్కు, పెట్రోలియం లాంటి వస్తువులు ఉత్పత్తి, పంపిణీలపై కంట్రోళ్లు విధించే అధికారం కేంద్రానికి లభించింది.

(ii) భారత భూభాగంలోని ఏ ప్రాంతంలోనైనా కొరత ఉన్న వస్తువుల విషయానికి సంబంధించి వివక్షాయుత, పాక్షిక (Preferential) నిబంధాలు విధిస్తూ చట్టం చేసే అధికారం పార్లమెంటుకు 303 (2) ఉంటుంది. అప్పుడు 303 నిబంధనలోని (1) వ క్లాజు పార్లమెంటు అధికారాన్ని పరిమితం చేయజాలదు.

(iii) ఒక రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా ఇతర రాష్ట్రాలు లేదా కేంద్రపాలిత ప్రాంతాలనుండి దిగుమతి చేసుకొన్న వస్తువులపై వివక్షత చూపకుండా పన్నును విధించవచ్చు. (304 (1) నిబంధన)

(iv) ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఒక రాష్ట్ర శాసనసభ రాష్ట్రంలో కూడా కదలికలు స్వేచ్ఛపై హేతుకమైన నిర్బంధాలు విధిస్తూ చట్టం చేయవచ్చు. (304 (2))

17.4.0 అంతర్ రాష్ట్ర వివాదాలు

సమాఖ్య రాజ్యాంగం ఎంతో నిర్దిష్టంగానూ విపులంగానూ రూపొందించ బడినప్పటికీ సమాఖ్య లోని భాగాలమధ్య అంటే అంతర్-రాష్ట్ర సంబంధాలలో వివాదాలు లేదా ఘర్షణలను సంపూర్ణంగా తొలగించటం సాధ్యం కాదని చెప్పవచ్చు. అందులోను భిన్న భాషలు, మతాలు జాతులతో కూడి విశాల్యంలో పెద్దదైన భారతదేశంలో కష్టసాధ్యమే. ఈ విషయాన్ని గమనించే రాజ్యాంగ నిర్మాతలు 3వ నిబంధనలో అంతర్-రాష్ట్ర సరిహద్దు వివాదాలను పరిష్కరించటానికి సంబంధించిన అంశాలను 262 నిబంధనలో అంతర్-రాష్ట్ర నదీజలాలు లేదా నదీలోయల వివాదాల పరిష్కారానికి సంబంధించిన అంశాలను పొందు పరచారు. అయినా రాష్ట్రాల సరిహద్దులు, నదీజలాలకు సంబంధించిన వివాదాలు అపరిష్కృతంగానే ఉంటున్నాయి. దీనివల్ల అంతర్-రాష్ట్ర ఉద్రిక్తతలు ఏర్పడుతున్నాయి.

అంతర్-రాష్ట్ర సంబంధాలలో రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలకు కారకాలలో ప్రధానమైనవి రెండు అని తేలుతున్నది. అవి (1) అంతర్-రాష్ట్ర సరిహద్దు వివాదాలు (Inter-State Boundary Disputes)

BRAOU

(2) అంతర్-రాష్ట్ర నదీజలాల వివాదాలు (Inter-State Water Disputes)

17.4.1 సరిహద్దు వివాదాలు

రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమిషన్ సిఫారసుల మేరకు 1965 లో దేశంలో 14 భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పరచబడ్డాయి. అయితే ఈ ఏర్పాటుతోనే రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలకు నాంది ప్రస్తావన జరిగాయి. అంతర్-రాష్ట్ర సరిహద్దు వివాదాలు కొన్ని ఈ దిగువ వివరించబడ్డాయి.

(1) బెల్గాం విషయంలో మహారాష్ట్ర - కర్నాటక వివాదం

(2) కస్సార్ రగడ్ (Kassargad) కు సంబంధించి కర్నాటక కేరళ వివాదం

(3) హర్యానా - పంజాబ్ రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలు

(4) అస్సాం - నాగాలాండ్ రాష్ట్రాల మధ్య వివాదం

(5) అస్సాం, మేఘాలయ రాష్ట్రాల మధ్య వివాదం

(6) అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌ల మధ్య వివాదం

1. బెల్గాం విషయంలో మహారాష్ట్ర - కర్నాటక రాష్ట్రాల మధ్య వివాదం:

బెల్గాం విషయంలో మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం చాలాకాలం నుండి సాగుతూనే యున్నది. బెల్గాంలో సుమారు 50 మందికి పైగా మరాఠీ మాట్లాడే ప్రజలు. అయితే దానికి అన్నివైపుల కన్నడం మాట్లాడే ప్రజలే ఉండటంవల్ల రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ కమీషన్ బెల్గాం ప్రాంతం కర్నాటకలోనే ఉండాలని సిఫారసు చేసింది. అప్పటినుండి అంటే 1956 నుండి బెల్గాం కర్నాటక రాష్ట్రంలోనే కొనసాగుతున్నది. 1968 లో మహారాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడినల్ల కేంద్ర ప్రభుత్వం మహాజన్ కమిషన్‌ను నియమించింది. ఆ కమిషన్ మహారాష్ట్ర ప్రభుత్వ డిమాండ్‌ను తిరస్కరిస్తూ బెల్గాం కర్నాటకలోనే ఉండాలని సిఫారసుచేసింది. మహారాష్ట్ర మహాజన్ కమిషన్ నివేదికను తిరస్కరించింది. కర్నాటక అసెంబ్లీ ఆ నివేదికను ఆమోదించటమే గాక దానిని అమలు పరచాలని కూడా తీర్మానం చేసింది.

1981 ఆగస్టులో ఈ ప్రాంతం నుంచి కర్నాటక అసెంబ్లీకి ఎన్నికైన మహారాష్ట్ర ఏకీకరణ సమితికి చెందిన అయిదుగురు శాసనసభ్యులు ఈ ప్రాంతాన్ని మహారాష్ట్రతో కలిపి వేయాలని కోరుతూ అమరణ నిరాహార దీక్ష కూడా చేశారు.

బెల్గాం సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. ఈ వివాదం రెండు రాష్ట్రాల మధ్య ఇంకా కొనసాగుతూనే యున్నది.

గతంలో మద్రాసు పట్టణం విషయమై ఆంధ్రులకు, తమిళులకు ఘర్షణలు జరిగాయి.

బళ్లారి, కోలారు పట్టణాలు విషయంలో ఆంధ్రులకు, కన్నడిగులకు మధ్య అల్లర్లు జరిగాయి.

BRAOU

2. కస్సార్‌గడ్‌కు సంబంధించి కర్నాటక-కేరళల మధ్య వివాదం:

కాసర్‌గోడ్ ప్రాంతానికి సంబంధించి కేరళ, కర్నాటక రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం 1956 నుండి కొనసాగుతున్నది. 1956 లో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడినపుడు ఆ ప్రాంతం కేరళలో చేరింది. తదుపరి మహాజన్ కమిషన్ ఆప్రాంతాన్ని కర్నాటకు బదిలీ చేయాలని సిఫారసు చేసింది. అప్పటి నుండి దాన్ని తమ రాష్ట్రానికి బదిలీ చేయాలని కర్నాటక పట్టు పడ్తుంటే మహాజన్ కమిషన్ సిఫారసులను కేరళ వ్యతిరేకించింది. అందువల్ల, ఈ సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నది.

3. పంజాబ్-హర్యానాల మధ్య సరిహద్దు వివాదం:

1966 లో భాషా ప్రాతిపదికన పంజాబ్ పునర్ వ్యవస్థీకరించ బడింది. పంజాబ్, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌ల మధ్య సరిహద్దులు గుర్తించటానికి షా కమిషన్‌ను నియమించారు. ఆ కమిషన్ చండీఘడ్‌ను హర్యానాకు కేటాయించింది. అయితే అకాలీదళ్ నుండి వచ్చిన ఒత్తిడుల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం షాకమిషన్ సిఫారసు ఆమోదించకుండ చండీఘడ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించింది.

ఆ తర్వాత హర్యానా, పంజాబ్ రెండూ చండీఘడ్ సమస్య పరిష్కారానికి అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీకి అప్పగించటానికి అంగీకరించాయి. 1970 జనవరి 30న ఆమె తన అవార్డును ప్రకటించారు. ఆ అవార్డు ప్రకారం చండీఘడ్ పంజాబుకు, ఫజిల్కా, అబోహర్‌లు హర్యానాకు చెందవలసి ఉంది. అప్పటి హర్యానా, పంజాబ్ రాష్ట్రాలు రెండూ ఇందిరాగాంధీ అవార్డుకు అంగీకరించాయి. తదుపరి పంజాబ్ ప్రభుత్వం ఆ అంగీకారానికి కట్టుబడక ఫజిల్కాను హర్యానాకు బదిలీ చేయటానికి తిరస్కరించింది. అందువల్ల ఆ అవార్డు ఇంతవరకు అమలు జరగలేదు.

1985 జూలై 24న అప్పటి భారత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధి, అకాలీనాయకుడు సంత్ హెచ్.ఎస్. లోంగో వాల్‌లు పంజాబ్‌కు సంబంధించిన ఒక ఒప్పందంపై సంతకాలు చేశారు. దీనినే పంజాబ్ ఒప్పందం (Punjab Accord) అని అన్నారు. ఈ ఒప్పందం ప్రకారం చండీఘడ్‌ను పంజాబ్‌కు ఇవ్వాలి. అయితే కేంద్రపాలిత ప్రాంతంలోని హిందీ మాట్లాడే ప్రాంతాలు హర్యానాకు, పంజాబీ మాట్లాడే ప్రాంతాలు పంజాబ్‌కు సరిహద్దు కమిషన్ నివేదిక ప్రకారం బదిలీ కావాలి. కమీషన్ 1985 డిసెంబరు 31 కల్లా తన నివేదికను ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కమీషన్‌కు బద్దులై ఉండాలి అని, 1986 జనవరి 26 (రిపబ్లిక్ డే) కల్లా ఈ ప్రాంతాల బదిలీ జరగాలనికూడా ఆ ఒప్పందంలో చేర్చబడింది.

రాజీవ్ - లోంగోవాల్ ఒప్పందాన్ని హర్యానా వ్యతిరేకించడం వల్ల ఈ ఒప్పందం కూడా ఇంతవరకు అమలుకాలేదు.

BRAOU

4. అస్సాం మరియు నాగాలాండ్‌ల మధ్య వివాదం:

నాగాలాండ్, మేఘాలయం, అరుణాచలప్రదేశ్ మరియు మిజోరమ్‌లు అస్సాం రాష్ట్రం నుండి విడిపోయి ఏర్పడినవే. అందవల్లనే ఈ రాష్ట్రాలన్నింటికీ అస్సాంతో ఏదో ఒక రూపంలో సరిహద్దు వివాదాలున్నాయి. వాటిలో భాగంగా అస్సాం, నాగాలాండ్‌ల మధ్య Rengana రిజర్వ్‌డ్ అడవిలోని రంగవాణి ప్రాంతం విషయంలో వివాదం ఏర్పడింది. ఆ నాగాలాండ్ అస్సాంకు చెందిన 497375 కి.మీ భాగాన్ని తనదేనని ప్రకటించింది. ఈ విషయంలో రెండు రాష్ట్రాల మధ్య వున్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించటానికి కేంద్ర ప్రభుత్వం నియమించిన వి.కె. సుంద్రన్ నాగాలాండ్ హక్కును తిరస్కరించారు. నాగాలాండ్ ముఖ్యమంత్రి వైజోల్ (Vizol) సుంద్రన్ నివేదికను పక్షపాతంతో కూడినదని విమర్శించారు. 1977 ఫిభ్రవరిలో నాగాలాండ్ సాయుధ పోలీస్ బలగం ఈ ప్రాంతంలోని అస్సామీయులపై దాడి చేయగా భయంతో 20,000 ల మంది వ్యక్తులు తమ గృహాలు వదిలిపోవల్సి వచ్చింది. మొత్తం మీద 13 గ్రామాలలో 489 ఇళ్లు దగ్ధం అయ్యాయి. 1982 ఫిబ్రవరి 20న మళ్లీ అదే సరిహద్దు వివాదం గురించి దేశాయ్ లోయలో (Desoi Valley) అస్సామ్ పోలీసులకు నాగాలకు మధ్య మళ్లీ ఘర్షణలు జరిగాయి. 1987 లో నాగాలాండ్ అసెంబ్లీకి ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ కమిషన్ వివాదాస్పద ప్రాంతంలో ఏడు పోలింగ్ కేంద్రాలను (Polling Booths) ఏర్పాటు చేయగా అందుకు అస్సాం ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. ఈ సందర్భంగా అఖిల అస్సాం విద్యార్థి సంఘం (AASU) ఐదు రోజుల వరకు నాగాలాండ్‌ను ఆర్థిక దిగ్బంధానికి గురిచేసింది.

BRAOU

5. అస్సాం, మేఘాలయ మధ్య వివాదం:

అస్సాం, మేఘాలయల మధ్య లాంగ్‌ఫో (Langih) హకుమారి (Hakumari) ప్రాంతాలలో గారో కొండల ప్రాంతంలో జింజిరామ్ (Jingiram) నదీ ప్రాంతం విషయంలో సరిహద్దు సమస్య కొనసాగుతున్నది. మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ అస్సాం తనకు చెందినదంటున్న వివాదస్పద ప్రాంతంలో ఏడు పోలింగ్ కేంద్రాలను ఏర్పరచినపుడు అందుకు అస్సాం ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. 1971 లోనే మేఘాలయ ఉపరాష్ట్రం (Sub-State) గా ఏర్పాటయింది. ఆ తర్వాత అది 1972 లో పూర్తి హోదాగల రాష్ట్రంగా రూపుదిద్దుకుంది. అప్పటినుండి రెండు రాష్ట్రాలమధ్య కార్బి అంగ్‌లాంగ్ (Karbi Anglong) సెక్టర్ వివాదస్పద ప్రాంతంగా మారింది. ఈ అంశంపై జస్టిస్ చంద్రచూడ్ అధ్యక్షతన ఇద్దరు సభ్యుల కమిటీ ఏర్పడింది. 1987 జూలైలో ఈ కమిటీ తన సిఫారసులను ప్రకటించిందిగాని నివేదికను ఇంత వరకు బహిరంగ పరచలేదు.

6. ఏఫ్ అస్సాం, అరుణాచలప్రదేశ్‌ల మధ్య వివాదం:

అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌ల మధ్య కూడా సరిహద్దు వివాదం ఉన్నది. 1986 కు ముందు అరుణాచల్ ప్రదేశ్ కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్నది. మొదటినుండే అస్సాం రాష్ట్రం మరియు కేంద్రపాలిత ప్రాంతం అయిన అరుణాచలప్రదేశ్‌ల మధ్య పాసిఘాట్ (Pasi Ghat) సబ్ డివిజన్ ప్రాంతంలో సరిహద్దు తగాదా కొనసాగుతున్నది. 19 మే 1979 న అరుణాచలప్రదేశ్ అసెంబ్లీ అస్సాంతో తమకు ఉన్న సరిహద్దు సమస్యను పరిష్కరించటానికి ఒక ఉన్నతాధికార కమిటీని (High Power Committee) నియమించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏక గ్రీవంగా తీర్మానం

చేసింది. 1951 లో ఈశాన్య సరిహద్దు ప్రాంతం (NEFA), అస్సాం రాష్ట్రాల మధ్య సరిహద్దులను గుర్తిస్తూ జారీచేసిన నోటిఫికేషన్ తమకు అభ్యంతర కరమైనదని కూడా ఆ తీర్మానంలో ప్రకటించారు. అరుణాచలప్రదేశ్ అస్సాంలోని 26073 చ.కి.మీ ప్రాంతానని తనదని ఆక్రమించింది.

17.4.2 సరిహద్దు వివాదాలు పార్లమెంటు అధికారం

రాజ్యాంగంలోని 3వ నిబంధన ప్రకారం ఏ రాష్ట్ర సరిహద్దునైనా మార్చుచేసే అధికారం పార్లమెంటుకు ఉన్నది. అందువల్ల అదే నిబంధన కింద సరిహద్దు వివాదాలను పరిష్కరించే అధికారం కూడా పార్లమెంటుకు ఉన్నదనవచ్చు. అయినప్పటికి చాలాకాలంగా రాష్ట్రాల మధ్య కొన్ని సరిహద్దు వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇంతవరకు పార్లమెంటు ఈ నిబంధన కింద తనకు లభించిన అధికారాన్ని ఉపయోగించలేదు. ఈ సందర్భంగా 1970 లోనే ఎన్. కె. పాటిల్ చేసిన సూచనలు గమనించగదినవి. లోక్‌సభలో మాట్లాడుతూ ఆయన "సంప్రదింపుల ద్వారా పరిష్కారం సాధ్యంకాని ఏ అంతర్-రాష్ట్ర వివాదాన్నైనా వెంటనే సుప్రీంకోర్టు నిర్ణయానకి రిఫర్ చేయాలి. సుప్రీంకోర్టు 10 లేదా 11 మంది న్యాయమూర్తులతో కూడిన ఒక ప్యానెల్‌ను తీర్పు ప్రకటించటం కోసం ఏర్పరచాలి, అందుకు తగిన విధంగా రాజ్యాంగాన్ని సవరించాలి" అని అన్నారు.

17.4.3 అంతర్ రాష్ట్ర మండలి (Inter-State Council)

సమాఖ్య రాజ్యాంగాన్ని కల్గివున్న దేశాలలో కేంద్రం, రాష్ట్రాలమధ్యగాని, లేదా రాష్ట్రాల మధ్యగాని అనేక వివాదాలు తలెత్తే అవకాశం వుంటుంది. అలాంటి వివాదాలు తలెత్తినపుడు వాటిని పరిష్కరించటానికి, భవిష్యత్తులో వివాదాలు తలెత్తకుండా మార్గదర్శక సూత్రాలను రూపొందించటానికి, రాష్ట్రాల మధ్య సమన్వయం, సహకారం ఏర్పరచటానికి రాష్ట్రపతి అంతర్- రాష్ట్ర మండలిని ఏర్పరచ వచ్చునని 263 నిబంధన సూచిస్తున్నది.

మన దేశంలో అంతర్-రాష్ట్ర మండలిని ఏర్పరచాలన్న ఆలోచన ఇప్పటిదికాదు. 1930 లోనే ప్రథమ రౌండ్‌టేబుల్ సమావేశంలోనే బారతదేశంలో సమాఖ్య వ్యవస్థను రూపొందించటానికి నియమించిన సబ్ కమిటీ అంతర్-రాష్ట్ర మండలి ఏర్పాటుకు సంబంధించి సిఫారసు చేసింది. 1933 లో 1935 చట్టం బిల్లును ఆమోదించటానికి బ్రిటీష్ పార్లమెంటు ఏర్పరచుకొన్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ కూడా అంతర్ రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలని సూచించింది. ఫలితంగా 1935 చట్టంలో అంతర్ ప్రావిన్సియల్ మండలి ఏర్పాటుకు అవకాశం ఎటువంటి చర్చ లేకుండానే అంతర్-రాష్ట్ర మండలిని ఏర్పరచటాన్ని సమర్థించారు. కేంద్ర-రాష్ట్ర సంబంధాలను పరిశీలించటానికి నియమించబడ్డ పాలనా సంస్కరణల సంఘం (1969), తమిళనాడు ప్రభుత్వంచే నియమించబడ్డ రాజమన్నార్ సంఘం (1971), జస్టిస్ సర్కారియా కమిషన్ (1983) లు కూడా అంతర్-రాష్ట్ర మండలివి ఏర్పరచానికి సంబంధించి సిఫారసులు చేశాయి.

అంతర్ రాష్ట్ర మండలిని ఏర్పాటుచేసి దాని విధులు, విధానాలు, సిబ్బంది మొదలగు విషయాలకు సంబంధించి నిర్ణయాలను తీసుకొనే బాధ్యతను రాజ్యాంగం రాష్ట్రపతికి కల్పించింది. అయితే ఆ మండలిలో ఎంతమంది సభ్యులు ఉండాలి, ఎవరెవరు సభ్యులుగా ఉండవ అనే విషయాలను

BRAOU

రాజ్యాంగంలో ప్రస్తావించలేదు. పాలనా సంస్కరణల సంఘం (1969 అంతర్ రాష్ట్ర మండలికి ప్రధానమంత్రి అధ్యక్షుడుగా ఉండాలని, కేంద్ర ఆర్థిక మంత్రి, హోమ్‌శాఖామంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు ఐదు జోనల్ కౌన్సిల్స్ నుంచి ఐదుగురు ప్రతినిధులు సభ్యులుగా ఉండాలని సిఫారసు చేసింది. ప్రధానమంత్రి అధ్యక్షుడుగా, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు లేదా వారి ప్రతినిధులు సభ్యులుగా అంతర్-రాష్ట్ర మండలిని ఏర్పరచాలని రాజమన్నార్ కమిటి సూచించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, మాజీ రాష్ట్రపతులు మాజీ ప్రధాన మంత్రులు, ఉపప్రధాన మంత్రులు, భారత అటార్నీ జనరల్ ఈ మండలిలో సభ్యులుగా ఉండాలని రాజ్యాంగ నిపుణులు అప్పాదొరై, శివరావులు అభిప్రాయ పడ్డారు.

నేషనల్ ఫ్రంట్ కేంద్రంలో అధికారంలో వున్నప్పుడు ప్రధానమంత్రి వి.పి.సింగ్ సలహాపై రాష్ట్రపతి అంతర్-రాష్ట్ర మండలిని ఏర్పరుస్తూ 1990 మే 28న ఒక ఆదేశం జారీ చేశారు. అట్లు ఏర్పరచబడ్డ అంతర్-రాష్ట్ర మండలికి ప్రధానమంత్రి అధ్యక్షుడు. ఆరుగురు కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఈ మండలిలోను ఇతర సభ్యులు. 1991లో ప్రధాన మంత్రి పి. వి. నరసింహారావు ఈ అంతర్-రాష్ట్ర మండలి అధ్యక్షులయ్యారు. ఈ మండలికి కేంద్ర హోం మంత్రి, ఆర్థిక మంత్రి సంక్షేమశాఖ మంత్రి, పెట్రోలియం మంత్రి సభ్యులుగా నామినేట్ చేయబడ్డారు.

కేంద్ర, రాష్ట్రాల మధ్య సత్సంబంధాలు నెలకొల్పటం, రాష్ట్రాల మధ్య తలెత్తే వివాదాలను సత్వరమే పరిష్కరించటం, కేంద్రం, రాష్ట్రాలకు సంబంధించి ఉమ్మడి ప్రయోజనాలు గల అంశాలపై ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవటం అంతర్-రాష్ట్ర మండలి ముఖ్యమైన విధులని అనవచ్చు.

BRAOU

17.4.4 అంతర్-రాష్ట్ర జలాల వివాదాలు (Inter-State Water Disputes)

అంతర్-రాష్ట్ర సంబంధాలలో సరిహద్దు వివాదాలే గాక నదీ జలాల పంపకం విషయంలో ఏర్పడుతున్న వివాదాలు కూడా ఉద్రిక్తతలను ఏర్పరుస్తున్నాయి. కొన్ని ప్రధాన నదీ జలాల వివాదాలు ఈ కింద పేర్కొనబడినాయి. అవి

1. రావి, బియాస్, సట్లెజ్ నదీ జలాలకు సంబంధించిన వివాదం
2. Thein Dam కు సంబంధించిన వివాదాలు
3. యమునా జలాల వివాదం
4. నర్మదా జలాల వివాదం
5. కావేరి జలాల వివాదం
6. కృష్ణా జలాల వివాదం
7. గోదావరి జలాల వివాదం.

1. రావి, బియాస్, సట్లెజ్ నదీ జలాల వివాదం

పంజాబ్, హర్యానాల మధ్య రావి, బియాస్ జలాల వాటాకు సంబంధించి వివాదం ఉంది. పంజాబ్ ప్రభుత్వం గత 16 సంవత్సరాలుగా తన భూభాగంలో సట్లెజ్ యమునా లింక్ కాలువ

నిర్మాణాన్ని కొనసాగనీయకుండా విరోధిస్తున్నది. 1976లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధి ఇందుకు సంబంధించిన ఒక అవార్డు (Award)ను ప్రకటించారు. ఈ అవార్డు ప్రకారం పూర్వపు పంజాబ్ రాష్ట్రం కల్గియున్న 7.2 మిలియన్ ఏకర్ ఫీట్ Million acre feet - (M.A.F.) వాటాలో హర్యానాకు 3.5 M.A.F ఢిల్లీకి 2 (M.A.F) కేటాయించగా మిగిలిన దంతా పంజాబ్‌కు లభిస్తుంది. ఈ అవార్డును పంజాబ్ ఆమోదించలేదు. దీంతో హర్యానా ప్రభుత్వం 1979 లో ఈ విషయంపై ఒక కేసును సుప్రీంకోర్టులో దాఖలు చేసింది. ఆ తర్వాత ఈ దరఖాస్తు ఉపసంహరించుకుంది. 1981 డిసెంబర్ ప్రధానమంత్రి మళ్లీ కొత్త అవార్డును ప్రకటించగా రెండు రాష్ట్రాలు ఈ అవార్డును అంగీకరించాయి. అయితే ఆ తర్వాత అకాళీదళ్ ఈ అవార్డును వ్యతిరేకించి "నహర్‌రోకో" (కాలువను అడ్డగించండి) ఉద్యమాన్ని ప్రారంభించింది.

రావి, బియాస్, సట్లెజ్ జలాల పంపకం గురించి రాజస్థాన్, పంజాబ్‌ల మధ్య మరో వివాదం కూడా ఉన్నది. హరికె (Harike) రోపార్ (Ropar) మరియు ఫిరోజ్‌పూర్ హెడ్ వర్క్స్‌పై నియంత్రణను భాక్రా-బియాస్ మేనేజ్ మెంట్ బోర్డుకు బదిలీ చేయాలని రాజస్థాన్ ప్రభుత్వం కోరుతుండగా (పంజాబ్ పునర్ - వ్యవస్థీకరణ చట్టాన్ననుసరించి), పంజాబ్ ప్రభుత్వం దానికి అంగీకరించటం లేదు.

2. థెయిన్ డామ్ వివాదాలు (Disputes about Thein Dam)

రావి జలాలను నీటిపారుదల, విద్యుచ్ఛక్తి కొరకు ఉపయోగించటానికి పంజాబ్-కాశ్మీర్ సరిహద్దులో బాసోలి (Basohli) వద్ద బహుళార్ధ సాధక ప్రాజెక్టుగా థెయిన్ ఆనకట్ట నిర్మాణానికి బ్రిటీష్ ఇంజనీర్లు 1927 లోనే రూపకల్పన చేశారు. అయితే ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోవటానికి 1955లో సింధు జలాల (Indus Waters) కు సంబంధించి ఇండియా పాకిస్తానుల మధ్య ఒప్పందం కుదిరేవరకు ఆగవలసి వచ్చింది. 1968 లో ప్రాజెక్టుపై నివేదిక తుది రూపాన్ని సంతరించుకొనే సమయానికి సంబంధిత రాష్ట్రాలైన పంజాబ్ మరియు జమ్మూ-కాశ్మీర్ రెండు తమ తమ భూభాగాలలో సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది. ఆ సమస్యలు ముంపుకు గురయ్యే భూములకు, నిర్వాసితులకు పునరావాసం కల్పించటానికి సంబంధించినవి. పంజాబ్‌ను పునర్ వ్యవస్థీకరించటం వల్ల ఏర్పడ్డ హర్యానా, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు కూడా ఈ ఆనకట్టవల్ల లభించే జలాలు మరియు విద్యుచ్ఛక్తిలో తమకు వాటా ఉండాలని పట్టు పట్టాయి. పంజాబ్ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు. అయితే అక్టోబర్ 3, 1977 లో జమ్ము-కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్ ఈ ఐదున్నూ ఆనకట్ట నుంచి లభించే విద్యుచ్ఛక్తి, జలాలను తమ మధ్య పంచుకోవడానికి సంబంధించి ఒక సూత్రాన్ని ఆమోదించాయి. మళ్లీ పంచుకోవడానికి సంబంధించి ఒక సూత్రాన్ని ఆమోదించాయి. మళ్లీ పంజాబ్ చెందుతుందని ప్రకటించింది.

3. యమునా జలాల వివాదం

యమునా జలాలకు సంబంధించి హర్యానా, ఉత్తరప్రదేస్‌శ్‌ల మధ్య ఒక వివాదం ఉంది. ఈ వివాదం తూర్పు, పశ్చిమ యమునా కాల్వల ద్వారా ప్రవహించే జలాల పంపిణీకి సంబంధించి తాజేవాలా (Tajewala) వద్ద హాథ్నికుండ్ (Hathrikund) ముళ్లింపు కాలవ నిర్మాణానికి సంబంధించినది. యమునాజలాల పంపకం విషయంలో ఢిల్లీ, హర్యానాల మధ్య కూడా వివాదం ఉంది.

BRAOU

4. నర్మదా జలాల వివాదం

గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్‌ల మధ్య నర్మదా జలాల పంపకం గురించిన వివాదం ఉంది. 1969 లో ఈ వివాదం పదవీ విరమణ చేసిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి. రామస్వామి చైర్మన్‌గా ఉన్న ట్రిబ్యునల్‌కు రిఫర్ చేయబడింది. జస్టిస్ అనిల్ కుమార్ సింగ్ (పదవీ విరమణచేసి కలకత్తా హైకోర్టున్యాయమూర్తి), జస్టిస్ ఎం. ఆర్ అన్సారి ఈ విరమణ చేసిన జమ్మూ-కాశ్మీర్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి) ఈ ట్రిబ్యునల్‌లోని ఇతర సభ్యులు. ఆగస్టు 1 978 లో ఈ ట్రిభ్యునల్ అంతర్ - రాష్ట్ర జలాల వివాదచట్టం, 1956 ననుసరించి తన మొదటి నివేదికను ప్రకటించింది. 1979 లో (డిసెంబర్) మరికొన్ని వివరణలను కూడా ట్రిబ్యునల్ ఇచ్చింది. అయితే ట్రిబ్యునల్ తీర్పును కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు గజిట్ (Gazette) లో ముద్రించలేదు.

5. కావేరి జలాల వివాదం

మొత్తం 802 కి.మీల పొడవైన కావేరీనది కర్నాటకలో 381 కి.మీ, తమిళనాడులో 357 కి.మీ. ప్రవహిస్తుంది. రెండు రాష్ట్రాల మధ్య 64 కి.మీ. సరిహద్దుగా కూడా ఉంటోంది. తమిళనాడు నుంచి పాండిచ్చేరి మీదుగా ప్రవహించి తంజావూరు జిల్లా పూంపుహార్ వద్ద బంగాళాఖాతంలో కలుస్తోంది. కావేరి జలాల పంపకం విషయంలో గత వందేళ్ళుగా కర్నాటక, తమిళనాడుల మధ్య వివాదం కొనసాగుతున్నది. 1892 లోను ఆ తర్వాత 1924 లోను మద్రాస్ ప్రెసిడెన్సీకి, మైసూర్ స్టేట్‌కి మధ్య కావేరీ జలాల పంపకం విషయంలో ఒక ఒప్పందం కుదిరింది. 1924 నాటి ఒప్పందం 1974 తో ముగిసి రద్దయిపోయింది. దీంతో ఉభయ రాష్ట్రాల మధ్య ఘర్షణకు తిరిగి బీజాలు పడ్డాయి. నవంబర్ 1974 లో కావేరీ లోయ అధికారమండలి ఏర్పాటుకు కర్నాటక, తమిళనాడు పాండిచ్చేరిలు కలిసి చేసిన యత్నం విఫలమయింది. ఆగస్టు 1976 లో మూడు రాష్ట్రాల ప్రతినిధులతో కూడిన కమిటీని ఏర్పరచటానికి కేంద్రం చేసిన ప్రతిపాదనను తమిళనాడు తిరస్కరించింది. 1982 లో తమిళనాడు రైతులు దాఖలు చేసినను పిటిషను పై కావేరి జలాల వివాద పరిష్కారానికి ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయ వలసిందిగా కేంద్రాన్ని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. దీంతో జూన్ 2 1990 న కేంద్ర ప్రభుత్వం బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చిత్తతోష్ ముఖర్జీ నేతృత్వంలో ట్రిబ్యునల్‌ను ఏర్పరచింది. ఏప్రిల్ 1991లో తాత్కాలిక సహాయం కోరుతూ తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన దరఖాస్తులను, పిటిషన్లను విచారణకు స్వీకరించాల్సిందిగా ట్రిబ్యునల్‌కు సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ట్రిబ్యునల్ 25 జూన్ 1991 న జారీచేసిన తాత్కాలిక ఉత్తర్వుల్లో తమిళనాడుకు ఏటా 205 వేల మిలియన్ క్యూబిక్ అడుగుల నీరు విడుదల చేయవలసిందిగా కర్నాటకను ఆదేశించింది. జూలై 1991 లో ట్రిబ్యునల్ ఉత్తర్వులను తిరస్కరించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కర్నాటక ఉభయసభలు ఏకగ్రీవతీర్మానం చేయగా, ట్రిబ్యునల్ ఉత్తర్వులను అమలు చేయాల్సిందిగా కేంద్రాన్ని కోరుతూ తమిళనాడు అసెంబ్లీ తీర్మానించింది. అదే నెలలో ట్రిబ్యునల్ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ కర్నాటక ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేయగా కర్నాటక చర్యకు తమిళనాడు ఉభయ సభలు ముక్త కంఠంతో ఖండించాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు రాష్ట్రపతి అటు ట్రిబ్యునల్ ఉత్తర్వులు, ఇటు కర్నాటక ఆర్డినెన్స్‌ల ప్రామాణికతను తెలుసుకోవటానికి సుప్రీంకోర్టు సలహాను కోరారు. నవంబర్ 22, 1991 న సుప్రీంకోర్టు కర్నాటక

BRAOU

ఆర్డినెన్స్ చెల్లదని ట్రిబ్యునల్ ఉత్తర్వులను గెజెట్‌లో ప్రకటించ వలసిందని కోరుతూ; తమిళనాడుకు చెందిన పార్లమెంటు సభ్యులు, ప్రచురించరాదని కోరుతూ కర్నాటకకు చెందిన పార్లమెంటు సభ్యులు ప్రధానికి వినేదికలు సమర్పించారు. చివరకు కేంద్రం 11 డిసెంబరున ట్రిబ్యునల్ ఉత్తర్వులను గజెట్‌లో ప్రకటించింది. దీని పర్యవసానంగా కర్నాటకలో బంద్, హింసాకాండ చెలరేగింది.

కర్నాటక, తమిళనాడుల మధ్య ఏర్పడ్డ కావేరి జలాల వివాదం ఇప్పటికీ అపరిష్కృతంగానే మిగిలిపోయింది.

6. కృష్ణాజలాల వివాదం

కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రల మధ్య చాలాకాలం వివాదం కొనసాగింది. కృష్ణా, గోదావరి జలాల పంపకానికి సంబంధించి 1951 లో ఒక ఒప్పందం కుదిరింది. ఇది 25 సంవత్సరాలు అమల్లో ఉండాలని పేర్కొన్నారు. 1953 లో మద్రాసు నుండి విడివడి ఆంధ్రరాష్ట్రం ఏర్పడటం, 1956 లో రాష్ట్రాల పునర్విభజన జరిగి ఆంధ్రప్రదేశ్, అప్పుడు మైసూర్ రాష్ట్రంగా పిలవబడే కర్నాటక, మహారాష్ట్రలు ఏర్పడిన నేపథ్యంలో 1951 ఒప్పదం ఆధారంగా ఆ జలాల పంపకంలో సర్దుబాటు చేయవలసి వచ్చింది. కాని 1951 ఒప్పందం చెల్లుబాటు కాదని మైసూర్, మహారాష్ట్ర ప్రభుత్వాలు వాదించాయి. దీంతో 1961 మే నెలలో కేంద్ర ప్రభుత్వం గుల్షాతీ కమీషన్‌ను నియమించింది. ఈ కమీషన్ 1962 ఆగస్టులో తన నివేదికను అందజేసింది. కాని ఈ నివేదిక అంచనాలు ఖచ్చితంగా లేవనే అభిప్రాయం వ్యక్తం కావడంతో 1963 మార్చి 23న నాటి కేంద్ర ఇరిగేషన్ మంత్రి పార్లమెంటులో కృష్ణా మరియు గోదావరి నదీజలాల పంపకానికి సంబంధించి తన తాత్కాలిక అవార్డును ప్రకటించాడు. ఆ అవార్డు ప్రకారం కృష్ణా జిల్లాలో ఆంధ్రప్రదేశ్‌కు 800 T.M.C., మైసూరుకు 600 T.M.C, మహారాష్ట్రకు 400 T.M.C. లు కేటాయించబడ్డాయి. ఆ అవార్డు తరువాత కూడ వివాదం సమసిపోలేదు. చివరకు 1956 నాటి అంతర్ రాష్ట్రీయ నదీజలాల వివాదం క్రింద ఈ వివాదాన్ని పరిష్కరించటానికి 1969 ఏప్రిల్ 10న సుప్రీంకోర్టు న్యాయమూర్తి బచావత్ అధ్యక్షతన ట్రిబ్యునల్ ఏర్పడింది. డి. ఎం. భండారి (రాజస్థాన్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి), డి ఎంసేన్ (గౌహతి హైకోర్టు రిటైర్డ్ జడ్జి) ఆట్రిబ్యునల్ లోని ఇతర సభ్యులు (ట్రిబ్యునల్ తుది తీర్పులో ఆంధ్రప్రదేశ్‌కు 800 T.M.C. లు కర్నాటకకు 700 T.M.C లు, మహారాష్ట్రకు 560 T.M.C లు కేటాయించారు. వీటి సంబంధించి ఏ సంవత్సరంలో కూడా మహారాష్ట్ర కర్నాటక రాష్ట్రాలు తమకు కేటాయించిన నీటికి మించి వాడుకోరాదు. ఆంధ్రప్రదేశ్ మాత్రం తమకు కేటాయించిన నీటితోపాటు ఆంధ్రప్రదేశ్ మాత్రం తమకు కేటాయించిన నీటితోపాటు నదిలో లభించే మిగిలిన నీటిని కూడ ఉపయోగించుకోవచ్చు.

బచావత్ ట్రిబ్యునల్ కృష్ణాజలాల పంపకం గురించి ఇచ్చిన తీర్పును 2000 సంవత్సరం మే 31 తరువాత ఎప్పుడైనా పునఃపరిశీలించవచ్చు.

బచావత్ ట్రిబ్యునల్ కృష్ణ జలాల వివాదం ముగిసింది.

BRAOU

7. గోదావరి జలాల వివాదం

గోదావరి నదీ జలాలకు సంబంధించి ఉమ్మడి మద్రాస్, హైదరాబాదు, బొంబాయి రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తింది. ప్రణాళికా సంఘం ఆధ్వర్యాన 1951 లో జరిగిన సమావేశంలో ఈ వివాదానికి సంబంధించి ఈ రాష్ట్రాల మధ్య ఒక ఒప్పందం కుదిరింది. ఈ ఒడంబడిక 25 ఏళ్లు అమలులో వుంటుందని పేర్కొన్నారు. దీన్ని మైసూర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, హైదరాబాదు, మద్రాసు ప్రభుత్వాలు ధృవీకరించాయి.

1956లో భాషా ప్రాతిపదికపై పునర్విభజన జరగడంవల్ల ఈ మార్పుల కనుగుణంగా నీటి పంపకాన్ని నిర్ణయించ వలసి వచ్చే సరికి వివాదాలు తలెత్తాయి. వివాదాలు పరిష్కరించటానికి చేసిన ప్రయత్నాలు ఫలించక పోవటంతో 1969 ఏప్రిల్ 10న కృష్ణా జలాల వివాదంతో పాటు గోదావరి నదీజలాల వివాదాన్ని కూడా అంతర్‌రాష్ట్ర నదీజలాల వివాద చట్టం (1956) క్రింద ట్రిబ్యునల్‌కు నివేదించటం జరిగింది. ఎన్. ఆర్. బచావత్ (పూర్వపు సుప్రీంకోర్టు న్యాయమూర్తి) చైర్మన్‌గా, డి. ఎం. భండారి (రాజస్థాన్ హైకోర్ట్ రిటైర్డ్ జడ్జి), డి. ఎం.సేన్ (గౌహతి హైకోర్టు రిటైర్డ్ జడ్జి) ఇతర సభ్యులుగా ఏర్పడిన ఈ ట్రిబ్యునల్ మహారాష్ట్ర, కర్నాటక, మధ్య ప్రదేశ్, ఒరిస్సా, ఆంధ్రప్రదేన్ రాష్ట్రాలు కుదుర్చుకొన్న పెక్కు ద్వైపాక్షిక, త్రైపాక్షిక ఒప్పందాలు ఆధారంగా 1980 జూలైలో తుది నివేదికను ఇచ్చింది. ఈ తీర్పు ఆధారంగా 1980 జూలైలో తుది నివేదికను ఇచ్చింది. ఈ తీర్పు ప్రకారం ఆంధ్రప్రదేశ్ గోదావరి పరీవాహక ప్రదేశంలో గోదావరి నదీజలాలను ఉపయోగించుకోవడం కోసం వివిధ ప్రాజెక్టులను చేపట్టవచ్చు. 1495 శతకోటి ఘనపుటడుగుల నీటిని వినియోగించుకోవచ్చు. ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మధ్యగల ఒక ఉమ్మడి ప్రాజెక్టుగా పరిగణింప బడింది.

BRAOU

తగిన చట్టాన్ని ఆమోదించడం ద్వారా అంతర్‌రాష్ట్ర నదీ జలాల వివాదాల్ని పరిష్కరించడానికి 262 నిబంధన పార్లమెంటుకు అధికారం కల్పిస్తుంది. ఈ నిబంధన క్రింద తనకు సంక్రమిస్తున్న అధికారాన్ని ఉపయోగించి పార్లమెంటు రెండు చట్టాలను ఆమోదించింది. అవి రెండు చట్టాలను ఆమోధించింది. అవి

i) అంతర్-రాష్ట్ర నదీజలాల వివాదాల చట్టం, 1956.

ii) ది రివర్ బోర్డ్ యాక్టు (The River Board Act) 1956.

అంతర్-రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం ప్రకారం ఏరాష్ట్ర ప్రభుత్వమయినా పరిష్కారం నిమిత్తం వివాదాన్ని ట్రిబ్యునల్‌కు రిఫర్ చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరవచ్చు. ఆ అభ్యర్థనపై కేంద్రం ఒక ట్రిబ్యునల్ ఏర్పరచవచ్చు. ఈ విషయంలో భారత ప్రభుత్వం గెజెట్ ద్వారా నోటిఫికేషన్ చేసిన తర్వాత ఈ ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమమైనది అవుతుంది. వివాదానికి సంబంధం ఉన్న రాష్ట్రాలన్నీ ఆ నిర్ణయానికి బద్ధమై ఉండాలి.

రెండవదైన ది రివర్ బోర్డ్ చట్టం అటువంటి సమస్యల పరిష్కారానికి వేరే పద్ధతిని అనుసరిస్తుంది. అంతర్ రాష్ట్ర నదులు లేదా నదీ లోయల అభ్యున్నతికి బోర్డులను ఏర్పరచటాన్ని ఈ చట్టం సమర్థిస్తుంది. బోర్డు చేపట్టే ఏ కార్యక్రమం వలనైనా ఉత్పన్నమయిన వివాదాలు లేదా

ఆర్థిక బాధ్యతకు సంబంధించి ఉత్పన్నమయిన వివాదాలను సంబంధిత రాష్ట్రమేదైనా ట్రిబ్యునల్‌కు నివేదించవచ్చు. ట్రిబ్యునల్ నిర్ణయానికి అన్ని పార్టీలు బద్ధమై ఉండాలి.

17.5 ముగింపు

అంతర్-రాష్ట్ర నదీజలాల వివాదాలను పరిష్కరించటానికి ప్రస్తుతం కేంద్రానికి ఉన్న అధికారాలు సరిపోవడం లేదనవచ్చు. ఇష్టంలేని రాష్ట్రాన్ని పరిష్కారాన్ని ఆచరించాల్సిందిగా కేంద్రం బలవంతం చేయలేదు. సంబంధిత రాష్ట్రాల మధ్య ట్రిబ్యునల్ అవార్డు అమలు జరిపించనూ లేదు. కనుకనే 1980 లో ఎనర్జీ (Energy) కి సంబంధించి ఏర్పడ్డ రాజ్యా ధ్యక్ష కమిటి అన్ని నదీజలాలు, సరస్సులు జలాలకు సంబంధించిన వివాదాలను కేంద్రానికి బదిలీ చేయాలని సూచించింది. దీని కొరకు రాజ్యాంగ సవరణ ఆవశ్యకత ఉంది. నదీ జలాల వివాదాలను రాష్ట్ర జాబితాలోనుండి కేంద్ర జాబితా లేదా ఉమ్మడి జాబితాలోకి బదిలీ చేస్తూ రాజ్యాంగాన్ని సవరించాలి. అయితే కేరళ రాష్ట్రం ఈ సూచనను ఆమోదించ లేదు.

రావి-బియస్ జలాల విషయంలో హర్యానా, పంజాబ్‌ల మధ్య నున్న వివాదం రెండు దశాబ్దాల పై బడి కొనసాగటంవల్ల జలాలు వృధాగా పాకిస్తాన్‌లోకి ప్రవహించటంతో హర్యానా నష్టపోతున్నది. అదే విధంగా కర్నాటకా, తమిళనాడుల మధ్య కావేరి జలాల వివాదంవల్ల కావేరిపై హోగెంకల్ (Hogenkal) ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోయింది.

దేశ శ్రేయస్సు, జాతి సమగ్రత దృష్ట్యా ఈ వివాదాల (సరిహద్దు, నదీజాలాల) పరిష్కారానికి ఒక పద్ధతి కనుగొనవలసిన ఆవశ్యకత నేడు ఎంతయినా ఉంది.

సమాఖ్య రాజ్యాంగం కల్గి ఉన్న రాజ్యాలలో అంతర్-రాష్ట్ర సంబంధాలు ప్రధానపాత్ర వహిస్తాయని చెప్పవచ్చు. అంతర్-రాష్ట్ర సంబంధాల అధ్యయనాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు.

1. అంతర్-రాష్ట్ర సౌజన్యత
2. అంతర్ రాష్ట్ర వివాదాలు

అంతర్ రాష్ట్ర వివాదాలు నాల్గు అంశాలపై ఆధారపడి ఉంటుంది.

(ఎ) ఒక రాష్ట్ర పబ్లిక్ చట్టాల, రికార్డులు, వ్యవహారాలను మరొక రాష్ట్రం గుర్తించటం.

(బి) న్యాయాధిక్య పద్ధతుల ద్వారా రాష్ట్రాలు తమ మధ్యగల వివాదాలను పరిష్కరించుకోవటం

(సి) రాష్ట్రాల మధ్య సమన్వయం

(డి) అంతర్-రాష్ట్ర వ్యాపారం, వాణిజ్యం, సాంగత్యం.

అంతర్ - రాష్ట్ర సంబంధాల సౌజన్యతకు సంబంధించిన విషయంలో జోనల్ కౌన్సిళ్లు కూడా ముఖ్యపాత్ర వహిస్తాయి.

BRAOU

ఇక అంతర్ - రాష్ట్ర వివాదాలలోకి వస్తే ఆవివాదాలు రెండు రకాలుగా ఉంటాయి. అవి

(1) అంతర్-రాష్ట్ర సరిహద్దు వివాదాలు : ఈ వివాదాలలో ముఖ్యమైనవి.

(ఎ) బెల్గాం - మహారాష్ట్ర, కర్నాటకల వివాదం

(బి) కస్సార్‌గడ్ - కర్నాటక, కేరళ వివాదం

(సి) హర్యానా, పంజాబ్‌ల మధ్య సరిహద్దు వివాదం

(డి) అస్సాం, నాగాలాండ్ మధ్య వివాదం

(ఇ) అస్సాం, మేఘాలయల మధ్య వివాదం

(ఎఫ్) అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌ల మధ్య వివాదం.

ii) అంతర్ రాష్ట్ర నదీ వివాదాలు. ఈ వివాదాలలో ముఖ్యమైనవి.

(ఎ) రావి, బియాస్, సట్లెజ్ నదీ జలాల పంపకం

(బి) ధెయిన్ డామ్

(సి) యమునా జలాల వివాదం

(డి) నర్మదా జలాల వివాదం

(ఇ) కావేరీ జలాల వివాదం

(ఎఫ్) కృష్ణా జలాల వివాదం

(జి) గోదావరి జలాల వివాదం.

BRAOU

అంతర్ రాష్ట్ర సరిహద్దు వివాదాలను పరిష్కరించటం కోసం వాటి మధ్య సత్సంబంధాలను నెలకొల్పడానికి కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంత్రి మండలి సలహానుసరించి రాష్ట్రపతి 263 నిబంధనను ఉపయోగించి అంతర్ - రాష్ట్ర మండలిని ఏర్పరచారు.

అంతర్ - రాష్ట్ర నదీ జలాల పంపకం వివాదాలకు సంబంధించి పార్లమెంటు అంతర్-రాష్ట్ర నదీ జలాల పంపకం వివాదాలకు సంబంధించి పార్లమెంటు అంతర్-రాష్ట్ర నదీ జలాల పంపకం వివాదాల చట్టం (1956), ది రివర్‌బోర్డ్స్‌యాక్ట్ (1956) అని రెండు చట్టాలను ఆమోదించి అమలులోకి తెచ్చింది.

దేశ శ్రేయం, జాతి సమగ్రత దృష్ట్యా ఈ వివాదాలు ఏర్పడకుంటా నిరోధించవలసిన అవసరం నేడు ఎంతయినా ఉంది.

-- కె.

17.6 చదువదగిన పుస్తకాలు

1. J.R. Siwachi : Dynamics of Indian Government and Politics.

2. D. D. Basu : Introduction to the Constitution of India.

3. ఆంధ్రప్రదేశ్ దర్శిని : Published by Visalandhra Publishing House.

17.7 నమూనా పరీక్ష ప్రశ్నలు

I. ఈ కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు రాయండి.

1. భారతదేశంలో రాష్ట్రాల మధ్యగల సంబంధాలను విశ్లేషింపుము?

2. అంతర్ రాష్ట్రాల వివాదాలను పరిష్కారానికి గల మార్గాలను చర్చింపుము?

3. రాష్ట్రాలమధ్య వివాదాల ఆవిర్భావానికి గల కారణాలను పరిశీలింపుము?

BRAOU

BRAOU

ఖండం - VI : స్థానిక రాజకీయాలు

BRAOU

కేంద్ర రాష్ట్రస్థాయి అధ్యయనంతోపాటుగా స్థానికమైన రాజకీయాలను గూడా మనం అవగాహన చేసుకోవాల్సి ఉంది. గ్రామీణ, పట్టణ, జిల్లాస్థాయి రాజకీయాలను ఈ ఖండంలో చర్చించాం.

BRAOU

భాగం-18 : జిల్లా రాజకీయాలు

విషయక్రమం

18.1 లక్ష్యాలు

18.2 పరిచయం

18.3 జిల్లాలు ఎలా రూపొందాయి

18.4 జిల్లా వ్యవస్థ స్వరూపం

18.5 జిల్లాల వ్యక్తిత్వాలు

18.6 జిల్లాలలో రాజకీయాలు - చారిత్రక పరిశీలన

18.7 స్వాతంత్ర్యం వచ్చాక జిల్లా రాజకీయాలు

18.8 పంచాయతీ రాజ్ వ్యవస్థ - జిల్లా రాజకీయాలు

18.9 రాష్ట్ర రాజకీయాలు - జిల్లాలలో ముఠాలు

18.10 ముగింపు

18.11 చదువదగిన పుస్తకాలు

18.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

18.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- దేశంలో జిల్లాలు ఎలా రూపొందాయి
- జిల్లాల వ్యక్తిత్వాలు
- జిల్లాలలో రాజకీయాలు పరిణామం గురించి బాగా వివరించగలుగుతారు.

18.2 పరిచయం

భారత రాజ్యాగం దేశాన్ని రాష్ట్రాల యూనియన్‌గా నిర్దేశించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్మితులు, విధులు సవివరంగా రాజ్యాంగంలో పొందు పరచారు. దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతోపాటుగా, ఆరెండింటి ఎజెన్సీలుగా జిల్లాలు ఉన్నాయి. జిల్లాలకు ప్రత్యేకమైన రాజ్యాంగ

ప్రతిపత్తిలేదు. భారత రాజ్యాంగంలో జిల్లాల ప్రసక్తి, ఒక్క జిల్లా జడ్జీల నియామకం విషయంతో తప్ప మరెక్కడా లేదు. అయినప్పటికీ భారతదేశ పాలన, రాజకీయ వ్యవహారాలలో జిల్లాలు ఒక ప్రత్యేక స్థానాన్ని సంతరించుకొని ఉన్నాయి. ప్రభుత్వ పాలన, రాజకీయ, సాంస్కృతిక విషయాలు స్థానికంగా జిల్లాలకే పరిమితమైన యూనిట్లు/ శాఖల ద్వారా ఉనికిని నెల్లడించుకొంటున్నాయి. భారతదేశ కేంద్ర రాష్ట్ర రాజకీయాల, పాలన విషయాలలో బాగా అధ్యయనాలు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎజెంటుగా రూపొందిన జిల్లాల రాజకీయాల అధ్యయనం ఇంకే మేధావులను ఆకర్షించలేదు. ఎన్నికల అధ్యయనాల్లో ఓటర్ల ప్రవర్తనను అంచనా వేయటానికి మాత్రమే పరిశోధకులు జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని అధ్యయనం చేస్తున్నారు. జాతీయ రాజకీయాల అవగాహనకు రాష్ట్రాల రాజకీయాల అధ్యయనం ఎంత ప్రాముఖ్యమో, జిల్లా రాజకీయాల అధ్యయనం కూడా అంతే. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలోగల రాజకీయాలను అవగాహన చేసుకోకుండా రాష్ట్ర రాజకీయాలను అర్థం చేసుకోలేం. స్థానికంగా రాజకీయాలను ప్రభావపరచే కులం, మతం రాష్ట్ర రాజకీయాలను పరోక్షంగా ఎలా ప్రభావ పరస్తున్నది తెలుసుకోవాల్సి ఉంది. జిల్లాలలోగల వివిధ ప్రయోజనాలు జిల్లా రాజకీయాల ద్వారా రాష్ట్రానికి, కేంద్రానికి ఎదగటంవల్ల అధ్యయన ప్రాముఖ్యత మరింతగా వృద్ధి చెందింది.

18.3 జిల్లాలు ఎలా రూపొందాయి

దేశంలోని రాష్ట్రాలకు పూర్వ చరిత్ర వైభవం ఉంది. పాలనా సౌలభ్యం కొరకు రాజ్యాధిపతులు తమ పలుకుబడి ప్రాంతాన్ని సర్కారులు, పరగణాలు, సుభాలుగా వర్గీకరించటం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. చరిత్ర గమనంలో కొన్ని ప్రాంతాలు, పరగణాలు, సర్కారులు, సుభాలు కొంత ప్రాముఖ్యతను గుర్తింపును సంతరించుకొన్నాయి. మొఘలు చక్రవర్తుల కాలంలో పరగణాలు, సర్కారులు, సుభాలుగా బాగా ప్రశస్తిని పొందాయి. బ్రిటిష్‌వారి రాకతో ప్రాదేశిక విభాగాల విషయంలో బాగా మార్పులు వచ్చాయి. బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ వివిధ కారణాల ద్వారా సంపాదించుకొన్న ప్రాదేశిక భూభాగాలను ప్రెసిడెన్సీలుగాను, జిల్లాలుగాను వ్యవస్థీ కరించింది. అనాడు బ్రిటిష్ వారు ఏర్పరచిన జిల్లా పాలనా వ్యవస్థయే మార్పు చేర్పులతో ఈనాటి వరకు కొనసాగుతూ వచ్చింది. జాతీయోద్యమ సందర్భంలో జాతీయ స్థాయిలో రూపొందిన వివిధ రాజకీయ సంస్థలు, సంఘాలు జిల్లాలలో తమ స్థానిక శాఖలను ఏర్పరచుకొన్నాయి. పర్యవసానంగా నేటి దేశ రాజకీయ వ్యవస్థలో జిల్లాలకు ఒక ప్రత్యేక వ్యక్తిత్వం లభించింది. పాలనా వ్యవహారాలతోపాటుగా అభివృద్ధి కార్యక్రమాలకు, రాజకీయాలకు జిల్లాలు ప్రాతిపదిక యూనిట్లు అయ్యాయి. జాతీయ రాజకీయాలలో రాష్ట్రాలకు భాగస్వామ్యం ఉన్నట్లే, రాష్ట్ర రాజకీయాలలో జిల్లాలు ప్రత్యేక భాగస్వామ్యాన్ని సంతరించుకొన్నాయి. జాతీయ రాజకీయాలను రాష్ట్ర రాజకీయాలు ప్రభావ పరుస్తున్నట్లే, రాష్ట్ర రాజకీయాలను జిల్లారాజకీయాలు ప్రభావ పరుస్తున్నాయి.

18వ శతాబ్దపు ఉత్తరార్ధ భాగంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తన వాణిజ్య కార్యకలాపాలతోపాటుగా, రాజకీయ లబ్ధి పొందటంతో జిల్లాల ఏర్పాటు ఆరంభం అయింది. ప్లాసీ యుద్ధ విజయం ఫలితంగా లభించిన భూమిశిస్తు వసూలు హక్కుల ప్రయోజనాల సంరక్షణకుగాను జిల్లాలను ఏర్పరచి జిల్లాలకు టాక్సు కలెక్టర్లను ఏర్పాటు చేసింది. ఈ టాక్స్ కలెక్టర్‌లే జిల్లా కలెక్టరులుగా

BRAOU

రూపాంతరం చెందారు. అప్పట్లో భూమిశిస్తు వసూలు కంపెనీ ప్రధాన లక్ష్యం. భూమిశిస్తును సక్రమంగా వసూలు చేసే నిమిత్తం జిల్లా, కలెక్టరు, యంత్రాగం రూపొందింది. పన్నుల వసూలుకు జిల్లా కలెక్టరు బాధ్యుడు. మొదటిసారిగా మనదేశంలో బ్రిటిష్ వారు ప్రెసిడెన్సీ నగరాలు మినహా, మిగతా తమ పలుకుబడి ప్రాంతాన్నంతా జిల్లాలుగా వ్యవస్థీకరించారు. జిల్లాలోని ప్రతి విషయానికి కలెక్టరును జవాబుదారుగా చేశారు. జిల్లాలో ఆయనయే ప్రభుత్వం. రాష్ట్ర ప్రభుత్వం తరపున జిల్లాలో ఆయన ప్రతినిధి. బ్రిటిష్‌వారు ప్రారంభించిన జిల్లాల ఏర్పాటును క్రమంగా దేశంలోని మిగతా సంస్థానాధీశ్వరులు కూడా తమ ప్రాంతాలలో ఏర్పాటు చేశారు. స్థూలంగా ఆనాటి నుంచి నేటి దాకా జిల్లా వ్యవస్థ కొద్ది మార్పు చేర్పులతో కొనసాగుతూ వస్తున్నది. జిల్లా వ్యవస్థలో మౌలికమైన మార్పులు ఏమీ జరుగలేదు. మధ్యవర్తులు లేకుండా ప్రజలతో ప్రభుత్వం నేరుగా సంబంధాలు ఏర్పరచుకోవాలన్న బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ లక్ష్యం జిల్లా వ్యవస్థ ఏర్పాటుకు నాంది అయింది. భూమి శిస్తు వసూళ్ళతో పాటుగా, అధీన న్యాయస్థానాలు, పోలీసు వ్యవస్థ పర్యవేక్షణ. జిల్లా పాలన ప్రధాన బాధ్యతలుగా ఉండేవి. క్రమానుగతంగా ప్రభుత్వ బాధ్యతల వృద్ధితోపాటుగా జిల్లా వ్యవస్థ బాధ్యతలు కూడ వృద్ధి చెందాయి. కేవలం శిస్తు వసూళ్ళకే పరిమితమైన జిల్లా వ్యవస్థ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించాల్సి వచ్చింది. దేశా స్వాతంత్ర్యం కరువాత అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టాల్సి వచ్చింది.

స్థూలంగా విశ్లేషిస్తే భారతదేశం ప్రధానంగా గ్రామాలుగా వ్యవస్థీకృతమైన దేశం. గ్రామాల పాలనకు, వ్యవసాయ భూముల క్రమబద్ధీకరణకు జిల్లా వ్యవస్థ రూపొందింది. జిల్లా పాలనా వ్యవస్థ ఒకవైపు ప్రజలకు గ్రామాలకు మరొకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య వారధిగా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ విధానాల అమలుకు జిల్లా ప్రధానమైన ఏజెన్సీ. ప్రజలకు చేరువగా ఉన్నది జిల్లా వ్యవస్థయే. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వం అంటే జిల్లా వ్యవస్థయే. ప్రజల విజ్ఞాపనలను అందుకనేది జిల్లా వ్యవస్థయే. ప్రజలకు ప్రభుత్వం అందించే సేవలు జిల్లా వ్యవస్థ ద్వారానే నిర్వహించబడుతాయి. అందువల్లనే కలెక్టరు జిల్లాలో ప్రభుత్వ వ్యవహారాలన్నింటికి సమన్వయకర్త. ఆయనకు తెలియకుండా జిల్లాలో ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు జరగవీలులేదు.

18.4 జిల్లా వ్యవస్థ స్వరూపం

దేశంలోని ప్రస్తుతపు జిల్లాల ఏర్పాటు హేతుబద్ధమైన ప్రాతిపదిక మీద జరుగలేదు. బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ రాజకీయ లబ్ధికి అనుగుణంగా ప్రాదేశిక పాలనా యూనిట్లుగా జిల్లాలు రూపం దాల్చాయి. రవాణా, వార్తా సౌకర్యాలు, విద్యావ్యాప్తి, భూములకు సంబంధించిన సమగ్ర సమాచారంలేని రోజుల్లో బ్రిటిష్ వారి పాలనా సౌలభ్యం ప్రకారం జిల్లాలు రూపొందాయి. కాల గమనంలో జిల్లాలలోని నైసర్గిక స్వరూపం, వనరుల విషయాలు చాలా మార్పులకు గురయ్యాయి. పర్యవసానంలో పాలనా సౌకర్యం కొరకు ఏర్పడిన జిల్లాలలో అనేకములైన సమస్యలు తలఎత్తాయి. ఆనాటి పాలకులు జిల్లాలో ఏక రూపత ఉండాలన్న విషయానికి ప్రాధాన్యం ఇవ్వలేదు. ఇందువల్ల స్వాతంత్ర్యం వచ్చాక జిల్లా యంత్రాంగం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినపుడు అనేకములైన సమస్యలు ఉత్పన్నం అయ్యాయి. జిల్లాలోని యంత్రాంగం జిల్లాలోగల వివిధ సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించవలసి వచ్చింది. అభివృద్ధిలో వైవిధ్యాలు సమస్యలుగా తయారయ్యాయి. వ్యవసాయం, శాంతి భద్రతలు, విద్యావకాశాలు,

BRAOU

పారిశ్రామికాభివృద్ధి జిల్లా అంతటా ఒకే విధంగా లేదు. వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించాల్సి వచ్చినపుడు సమస్యలు రాజకీయ రూపంగా దాలుస్తున్నాయి.

జిల్లా వ్యవస్థ ఏర్పాటువల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటుగా స్థానిక సమస్యల పరంగా జిల్లాలు ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. కేంద్ర-రాష్ట్ర, రాష్ట్ర రాజధాని నగరాలతోపాటుగా జిల్లా కేంద్రాలు సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాలు స్థానాన్ని సంతరించుకొన్నాయి. జిల్లా కోర్టుల వ్యవస్థాపనతో జిల్లా కేంద్రంలో న్యాయ వాదులు ప్రాబల్యం పొందారు. ఆంగ్ల విద్యాభ్యాసం చేసిన వారికి జిల్లా కేంద్రం స్థానిక కేంద్ర మైంది. జిల్లా కేంద్రం చుట్టూ వివిధ వ్యాపకాలు వ్యవహారాలు వృద్ధి చెందాయి. బ్రిటిష్ వారి రాకకు పూర్వం కేవలం రాజధాని నగరాలు, రేవు పట్టణాలు, యాత్రా కేంద్రాలు, మాత్రమే నగరాలుగా ఉండేవి. బ్రిటిష్‌వారి జిల్లా ఏర్పాటుతో జిల్లా కేంద్రాలుగూడా నగర ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. దేశంలో జాతీయోద్యమ వ్యాప్తితో ఉద్యమానికి జిల్లా కేంద్రాలు ఆయువు పట్టులయ్యాయి. ఆంగ్ల విద్యాభ్యాసం చేసిన వారిద్వారా జాతీయోద్యమ భావాలు జిల్లా కేంద్రంలో స్థానం పొంది వ్యాప్తి చెందాయి. రవాణా వార్తా సౌకర్యాల వృద్ధితో జిల్లా పట్టణాలు కేంద్రాలయ్యాయి. జిల్లా నలుమూలల నుండి జిల్లా కేంద్రానికి రవాణా సౌకర్యాలు పెంపొందాయి. కేంద్ర రాష్ట్ర రాజధానీ నగరాలతోపాటుగా జిల్లా కేంద్రాలు, జిల్లాలు రాజకీయ, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రాలయ్యాయి.

ఈ శతాబ్దపు ప్రథమార్ధభాగంలో బ్రిటిష్ ప్రభుత్వం స్థానిక పరిపాలనా సంస్థలను ఏర్పరచినపుడు జిల్లా అభివృద్ధి నిమిత్తం జిల్లా బోర్డులను వ్యవస్థీకరించింది. జిల్లా బోర్డుల ఏర్పాట్లు స్థానిక సమస్యల పరిష్కారానికి అందివచ్చాయి. పర్యవసానంలో స్థానికమైన నాయకత్వం ఆవిర్భవించింది.

PRAOU

మన రాష్ట్రంలో 22 జిల్లాలు ఉన్నాయి. వీటికి విస్తీర్ణంలో గాని జనాభాలో గాని అభివృద్ధిలోగాని ఏకరూపతలేదు. ఇవి రూపొందటంలో సుదీర్ఘ చరిత్ర ఉంది. దేశ స్వాతంత్ర్యానికి పూర్వం ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో గల జిల్లాల చరిత్ర ఒకే విధంగాలేదు. స్వాతంత్ర్యం తరువాత రెండు ప్రాంతాలలోను జిల్లాల స్వభావం ఒకే విధమైందిగా రూపం పొందింది. దేశంలో గల రాష్ట్రాల ఏర్పాటు విషయంలో భాషా రాష్ట్రాల ఉద్యమం తల ఎత్తింది. రాష్ట్రాల పునర్విభజన జరిగింది. కాని జిల్లాల ఏర్పాటు విషయంలో పునర్వ్యవస్థీకరణకు ఎలాంటి ఉద్యమాలు దేశంలో ఎక్కడాకూడా తలఎత్తలేదు. బ్రిటిష్ వారి పాలన కాలంలో వివిధములైన రికార్డులు - భూమి, వర్షపాతం, శీతోష్ణస్థితి, సాగునీటి వనరులు, కరువుకాటకాల సమాచారం - జిల్లా ప్రాతిపదికననే సంకలనం అయ్యాయి. జిల్లాల పునర్విభజన ఆలోచనలను ఆదినుంచి ఉద్యోగి స్వామ్యం వ్యతిరేకిస్తూ వచ్చింది. స్వాతంత్ర్యం వచ్చాక మన రాష్ట్రంలో కేవలం మూడు మారులు మాత్రమే కొత్త జిల్లా ల ఏర్పాటు జరిగింది. 1953 లో ఖమ్మం, 1969 లో ప్రకాశం, 1978లో రంగారెడ్డి, విజయనగరం జిల్లాలను ఏర్పరచారు. రాష్ట్రంలోని జిల్లాలు అన్ని ఒకే విధంగాలేవు. ప్రతి జిల్లా తనకంటూ ఒక ప్రత్యేకమైన వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకొంది. ఈ వ్యక్తిత్వాలు రాజకీయాలను ప్రభావపరుస్తున్నాయి. రాజకీయాలలో జిల్లాల ప్రాధాన్యత స్వాతంత్ర్యానంతరం బాగా పెరిగింది.

18.5 జిల్లాల వ్యక్తిత్వాలు

ఆంధ్రప్రదేశ్‌లోని జిల్లాలు ప్రాంతాల వారిగా ప్రత్యేక వ్యక్తిత్వాలను రూపొందించు కొన్నాయి. ఇందుకు చారిత్రక స్థితిగతులు కూడా కొంత కారణం. స్వాతంత్ర్యం రాకముందు గల పాలనా వ్యవస్థ కూడా కొంత కారణం. బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ మొదట కోస్తా జిల్లాలలో ప్రాదేశిక లబ్ధిని పొందింది. బ్రిటిష్ వారి మొట్టమొదటి భూమిశిస్తు వసూళ్ళ విధానంలోని అంతర్భాగంగా కోస్తా జిల్లాలలో జమీందారీలు ఏర్పాటుయ్యాయి. భూమిశిస్తు ఆదాయం పెంపుకు బ్రిటిష్ వారి ప్రయత్నాలు, వరదలు, కరువులు నివారణకు గోదావరి కృష్ణా నదులపై ఆనకట్టలు కట్టడం వల్ల ఈ ప్రాంతం బాగా అభివృద్ధి చెందింది. క్రైస్తవ మిషనరీల వల్లనేమి, ప్రభుత్వ విధానం వల్లనేమి ఆంగ్ల విద్యా సంస్థలు బాగా వృద్ధి చెందటాన ఈ జిల్లాలు ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. జాతీయోద్యమ బీజాలు మొదటగా ఈ జిల్లాలలోనే మొలకెత్తాయి. ప్రధానంగా తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలు నీటిపారుదల సౌకర్యాలవల్ల, విద్యావ్యాప్తి వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడటం వల్ల బాగా అభివృద్ధి చెందాయి. ఈ అభివృద్ధి ఆ జిల్లాల వ్యక్తిత్వాన్ని చాటుతున్నది. రెండవ వాయిదాగా సైన్యసహకార పద్ధతులు అంతర్భాగంగా ప్రస్తుతం రాయలసీమగా వ్యవహరింపబడుతున్న దత్త మండలాల బ్రిటిష్ ఏలుబడిలోకి వచ్చాయి. జమీందారీ పద్ధతికి బదులుగా బ్రిటిష్ ప్రభుత్వం ఈ జిల్లాలలో రైత్వారీ పద్ధతిని ప్రవేశ పెట్టింది. విజయ నగర సామ్రాజ్య పతనానంతరం ఈ ప్రాంతాన్ని వివిధ పాళెయగాండ్రు పాలించారు. పాళెయగాండ్ర ప్రాధాన్యాల తగ్గింపుకు చేపట్టిన చర్యలలో అంతర్భాగంగా, రైత్వారీ శిస్తు వసూలు పద్ధతి ఈ జిల్లాలలో అమలు పరచటం జరిగింది. పాళెయగాండ్ర ఆధిపత్య సంస్కృతి, రైత్వారీ పద్ధతి రాయలసీమ జిల్లాల సంస్కృతిలో ప్రతిబింబిస్తున్నాయి. మొగలాయి చక్రవర్తుల నుబేదారీ తనం నుంచి విముక్తం ప్రకటించుకొన్న నిజాం రాజుల పాలనలో తెలంగాణా ప్రాంత జిల్లాలు ఉండిపోయినవి. నిజాం నిరంకుశ పాలన, రైత్వారీ, జాగీర్దారీల వారసత్వం తెలంగాణా జిల్లాలకు లభించింది. పాలకుల నిరంకుశ వ్యవహారాలు పల్లె పల్లెకు ప్రాకటాన ఒక ప్రత్యేక సంస్కృతిని తెలంగాణా జిల్లాలు సంతరించుకొన్నాయి. ఆంగ్ల విద్యకు అవకాశాలు చాలా తక్కువగా ఉండేవి. మాతృభాషలో భోదనలు బదులు అధికార ఉర్దూభాషకు ఆదరణ ఎక్కువగా ఉండేది. విద్యావ్యాప్తి చాలా పరిమితంగా ఉండేది. ఈ కారకాలు తెలంగాణా జిల్లాల ప్రత్యేక వ్యక్తిత్వానికి దోహదపడినాయి. అంతేకాక కోస్తా జిల్లాలలో బ్రహ్మసమాజం, రాయలసీమతో దివ్యజ్ఞాన సమాజం, తెలంగాణాలో ఆర్యసమాజపు ప్రభావాలు బాగా స్థానం పొందాయి. విద్యావ్యాప్తి, నీటి పారుదల సౌకర్యాలు, రవాణా సౌకర్యాల వృద్ధివల్ల కోస్తా జిల్లాలు తక్కిన జిల్లాల కంటె ఎక్కువగా అభివృద్ధి చెందాయి. జాతీయోద్యమంలో చేరిన వారిలో కూడా కోస్తా జిల్లలవారే ప్రథములు, అధిక సంఖ్యలో ఉన్నారు. విద్యావ్యాప్తి చాల తక్కువగల రాయలసీమ జిల్లాలలో, జిల్లా న్యాయస్థానాలలో వాదించవచ్చిన తమిళ న్యాయ వాదులు అక్కడే స్థిరపడి స్థానికంగా తమ ప్రభావాన్ని నెలకొల్పుకొన్నారు. పర్యవసానంలో రాయలసీమ జిల్లాలలో తమిళ న్యాయవాద వర్గం తమ పలుకుబడిని పెంచుకొని రాజకీయాలను నిర్దేశించారు. ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి చాలా కాలం వరకు రాయలసీమలో స్థిరపడిన తమిళ న్యాయవాదవర్గం వ్యతిరేకతను ప్రదర్శిస్తూవచ్చింది. విద్యావకాశాలు చాలా తక్కువగా ఉన్నందున, చాలా మంది విద్యార్థులు ఉన్నత విద్యకై మద్రాసు నగరానికి వెళ్ళాల్సి వచ్చేది. తెలంగాణా జిల్లాలలో రాజకీయ సాంస్కృతిక చైతన్యం ఈ శతాబ్దపు

BRAOU

రెండవ దశాబ్దం నుండే ఆరంభమైంది. జిల్లాల వ్యవస్థకు ముందు హైద్రాబాదు సంస్థాన సుభాలుండేవి. తెలంగాణా జిల్లాలు వరంగల్, మెదకు సుభాలుగా వ్యవస్థీకృతమై ఉండేవి. మె సుభా కేంద్రం హైద్రాబాదు నగరానికి దగ్గరగా ఉండటంవల్ల అధికారు లందరూ హైదరాబ నగరంలోనే ఉంటూ తమ వ్యవహారాలను నిర్వహిస్తుండేవారు. స్థిరంగా కూపురముండేవారు కారు. ప్రత్యేక సంస్కృతి ఈనాటికి ఈ జిల్లాలో కొనసాగుతునే ఉంది. తెలంగాణాలో హైద్రాబాదు నగ తరువాత సుభా కేంద్రమైన వరంగల్ కొంత ప్రత్యేక వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకొన్నది. హైద్రాబా సంస్థానం విమోచనం అయ్యేదాకా హైద్రాబాదు నగరానికి వెలుపల ఒక వరంగల్ పట్టణంలో ఇంటర్మీడియేట్ కళాశాల ఉండేది. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉర్దూ బోధనా మాధ్యమం ఉండటంవల్ల తెలంగాణా జిల్లాలవారు ఉన్నత విద్యను ఉర్దూలోనే కొనసాగించాల్సి వచ్చింది. ఈ విషయం ఆతరువాత కాలపు శిష్ట వర్గాన్ని, వారి రాజకీయాలను బాగా ప్రభావపరచింది. మొత్త తెలంగాణాలోని జాతీయోద్యమానికి హైద్రాబాదునగరం, వరంగల్ పట్టణం కేంద్రాలుగా విలసిల్లాయి.

అభివృద్ధి, విద్యావ్యాప్తి, సంపద, సంస్కృతి విషయాలలో రాష్ట్రానికి చెందిన మూడు ప్రాంతాల సమానంగా లేవు. ఈ ప్రాంతాలలోని జిల్లా లన్నింటా ఒకే విధంగా అభివృద్ధి జరుగలేదు. ఒక్కొక్క జిల్ ఒక్కొక్క విధంగా విద్య, పరిశ్రమలు, నీటిపారుదల వసతులు, రోడ్లు విషయాలలో అభివృద్ధి చెందాయి అందువల్ల రాష్ట్ర రాజకీయాల అధ్యయనానికి జిల్లాల అధ్యయనం చాలా అవసరం. సమకాలీ పరిస్థితులతోపాటుగా ఆయా జిల్లాలలో అభివృద్ధిస్థాయి చారిత్రక సమాచారం, జాతీయోద్యమంలో పాత్ర మున్నగు విషయాలన్నింటిని మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది.

18.6 జిల్లాలలో రాజకీయాలు - చారిత్రక పరిశీలన

BRAOU

భారతదేశంలో ఆధునిక జిల్లాల ప్రస్తావన బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ రాజకీయ లబ్ధిత ప్రారంభమైంది. అంతకు పూర్వం రాజులు గ్రామాల మీద ఆధిపత్యానికి పోరాడారేకాని గ్రామా ఆంతరంగిక విషయాలలో జోక్యం చేసుకోలేదు. ఒక రకంగా గ్రామాలు స్వతంత్రగణ రాజ్యాలుగ కొనసాగాయని చెప్పవచ్చు. తమ ఆదాయానికి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొన్నారు ఆనాట పాలకులు. ఆధిపత్య నిర్వహణకు పన్నుల సక్రమ వసూళ్ళకు, రక్షణకు ప్రాంతీయ సైనికాధికారులపై పాలకులు ఆధారపడ్డారు. ప్రాంతీయ సైనికాధికారులు కేంద్ర ప్రభుత్వం బలహీనమైనప్పుడు స్వతంత్రత ప్రకటించుకొన్న సందర్భాలు గూడా ఉన్నాయి. బ్రిటిష్‌వారి జిల్లా పాలనా వ్యవస్థ ఏర్పాటయ్యే దాకా రాజ్యంలోని గ్రామాలన్నింటిని పాలనా పరంగా బంధించే పాలనా వ్యవస్థ రూపొందలేదు. అందువల్ల ప్రాంతాలు, పరగణాలు, సుభాలు, ఇలాకాలు, గ్రామాలు మాత్రమే వ్యక్తిత్వాన్ని ఏర్పరచుకొన్నాయి. ప్రాంతీయ తాబేదార్ల మీద రాజు ఆధారపడేవాడు. ఆనాటి రాజకీయాల స్వభావం అంతా పుర రాజకీయులుగా రూపొందాయి. రాజులు బలవంతుడైనప్పుడు తాబేదార్లందరు లొంగి ఉండేవారు. రాజు బలహీనుడైనప్పుడు తాబేదార్లు స్వతంత్రంగా వ్యవహరించేవారు.

బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ దేశంలో జిల్లా వ్యవస్థను నెలకొల్పినప్పుడు దాని అధికారాలు, విధులు చాలా పరిమితంగా ఉండేవి. జమిందారీలుగల జిల్లాలలో జమీందారులు స్వలాభాపేక్షతో బ్రిటి ష్ అధికారుల ప్రాపకానికి వెంపర్లాడుతుండేవారు. జిల్లా కలెక్టరు జిల్లాలో ప్రభుత్వ ఏజెంట్ కావడం వల్లనూ, శిస్తు వసూలుకు బాధ్యుడు అవటంవల్ల జమీందార్ల రాజకీయాలు జిల్లా అధికార

యంత్రాంగాన్ని సుముఖం చేసుకోవడానికే పరిమితమయ్యాయి. రైత్వారీ గ్రామాల్లోని వ్యవహారాలకు కూడా జిల్లాయే కేంద్రమైనందువల్ల గ్రామ రైతులు తమ గ్రామాధికార్ల ద్వారా జిల్లా పాలనా యంత్రాంగాన్ని చేరుకోవటానికి, ప్రయత్నించేవారు. క్రమంగా గ్రామంలోని గ్రామాధికారులు రైతులకు జిల్లా పాలనా యంత్రాంగానికి మధ్య "మధ్యవర్తులు"గా వ్యవహరించసాగారు. న్యాయస్థానాల ఏర్పాటుతో న్యాయవాదులు ప్రాబల్యం పెరిగింది. న్యాయవాదవృత్తి పాలనా వ్యవహారాలతో దైనందిన వ్యవహార శైలి కలిగి ఉన్నా స్వతంత్రమైన ప్రతిపత్తిగలది. పర్యవసానంలో న్యాయవాదులు జిల్లాలో జమీందార్ల, గ్రామాధికారుల ద్వారా రైతుల ప్రాపకం సంపాదించారు. వారే విద్యావంతులైనందున, ప్రభుత్వాధికారులతో స్వతంత్రంగా వ్యవహరించగలవారైనందున జిల్లాలో, ఒక విశిష్ట వర్గంగా రూపాంతరం చెందారు. ఈ శిష్ట వర్గమే జిల్లాలో రాజకీయ చైతన్యానికీ, జాతీయోద్యమ వ్యాప్తికి ఆలవాలమైంది. గత శతాబ్దపు చివరి రోజుల్లో భారత జాతీయ కాంగ్రెసు స్థాపనలో న్యాయవాద వృత్తికి చెందిన వారే ఎక్కువగా పాల్గొనటాన్ని మనం గమనింప వచ్చు.

మాంటేగు చేమ్స్‌ఫోర్డ్ సంస్కరణలు అమలు జరిగే వరకు జిల్లాలలో రాజకీయ భాగస్వామ్యానికి అవకాశాలు లేవు. సంస్కరణల ద్వారా కొద్ది మందికే ఓటు హక్కు లభించింది. స్థానిక స్వపరిపాలనా సంస్థల ఏర్పాటు జిల్లా రాజకీయాల వృద్ధికి కొంత ప్రోత్సాహాన్ని ఇచ్చింది. స్థానికంగా రాజకీయ భాగస్వామ్యానికి అవకాశం దొరకింది. దేశంలో రాజకీయ పార్టీలు జాతీయ, ఉద్యమంలో అంతర్భాగంగా వృద్ధి చెందటం వల్ల స్థానిక రాజకీయాలు బాగా ప్రాధాన్యత పొందక ఆయా ప్రాంతాలకే పరిమితమయ్యాయి. పర్యవసానంలో జాతీయ, రాష్ట్ర రాజకీయాలలో పాల్గొనే వారితోపాటు, స్థానిక స్వపరిపాలనా సంస్థలలో పాల్గొనే నాయకుల సంఖ్య పెరిగింది. స్థానికమైన విషయాలు నాయకుల మధ్య విభేదాలను పెంచాయి. ఇదే సమయంలో జాతీయ కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో ఏర్పాటైన జస్టిస్ పార్టీ జిల్లా రాజకీయాలలో విభేదాలను సృష్టించింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం నడుపుతున్న కాంగ్రెసు నాయకులకు లభించని ఆదరణ రాయలసీమ ప్రాంతాలలో జస్టిస్ పార్టీ నాయకులకు లభించింది. ఆంధ్ర రాయలసీమ ప్రాంతాలలో జస్టిస్ పార్టీ బాగా ఆదరణ పొందలేక పోయినప్పటికి స్థానికంగా నాయకులమధ్య విభేదాలకు కొత్త నాయకత్వం ఆవిర్భావానికి బాగా తోడ్పడింది.

BRAOU

దేశ స్వాతంత్ర్యానికి పూర్వం జిల్లాలో రాజకీయాలు పరిమితమైన సమస్యలకే అంకితమయి ఉండేవి. నిజాం నిరంకుశ పాలనలోగల తెలంగాణా జిల్లాలలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ప్రజాస్వామ్యీకరణం చేయనందున స్థానిక రాజకీయాల ప్రవక్తి రాలేదు. జాతీయోద్యమ శాఖలుగా జిల్లాలో ఆయా రాజకీయ సంస్థల శాఖలు ఏర్పాటయ్యాయి. అందువల్ల తెలంగాణా జిల్లాలలో జిల్లాలకు పరిమితమైన నాయకత్వం జిల్లాలో జిల్లాకు పరిమితమైన నాయకత్వం జిల్లాలో రాజకీయాలు బాగా వృద్ధిచెందలేదు. ఇది తరువాత కాలంలో చాలా ప్రభావాన్ని కనబరిచింది. దేశ స్వాతంత్ర్యం నాటికి జిల్లాలలో నాయకత్వం వృద్ధి చెందటానికి అవకాశాలు చాలా స్వల్పంగా ఉండేవి. జిల్లాలలో నాయకులు వృద్ధి చెందారు. కాని జిల్లాకే పరిమితమైన రాజకీయాలు నాయకత్వపు పోటీలు ఆరంభం కాలేదు. దేశ విమోచనం తరువాత జిల్లాలలో వృద్ధి చెందిన నాయకుల అభిలాషలు జిల్లా రాజకీయాల పోటీలకు స్పర్ధలకు ప్రధాన కారణమయ్యాయి.

18.7 స్వాతంత్ర్యం వచ్చాక జిల్లా రాజకీయాలు

స్వాతంత్ర్యం రావటంతో దేశంలో ప్రజాస్వామ్యీకరణ ప్రక్రియ ఆరంభమైంది. అప్పటి దాకా ప్రజాస్వామ్య సంస్థలున్నప్పటికి ప్రజాభాగస్వామ్యం విషయం చాలా పరిమితంగా ఉండేది. అధికార లబ్ధికి వివిధ రాజకీయ పార్టీలు రాజకీయ రంగంలోకి దిగాయి. తమ పార్టీ వ్యాప్తికి దోహదం పడే విధంగా జిల్లాలలో జిల్లాస్థాయి పార్టీ వ్యవస్థలను ఏర్పరచాయి. మొదటి సార్వత్రిక ఎన్నికలు స్వార్వ జనీన వయోజన ఓటింగ్ హక్కు వినియోగానికి లభించిన ప్రప్రథమ అవకాశం. నూతన రాజ్యాంగం ప్రాతిపదికన ప్రాదేశిక నియోజక వర్గాల ఏర్పాటుకు ప్రభుత్వం జిల్లా భూభాగాన్ని ప్రాతిపదికగా చేసింది. పర్యవసానంలో ఆయా రాష్ట్రాల శాసన సభల నియోజక వర్గాలను జిల్లా ప్రాతిపదికగా ఏర్పరచారు. లోక్‌సభ నియోజక వర్గానికి శాసనసభ నియోజక వర్గాలను సమీకరించారు. ఈ విధంగా ప్రజాస్వామ్యీకరణ ప్రక్రియలో జిల్లాకు ఒక ప్రత్యేకమైన ఉనికి లభించింది. ఇందుకు అనుగుణంగానే ఆయా రాజకీయ పార్టీలు జిల్లా ప్రాతిపదికన తమ ప్రాంతీయ శాఖలను వ్యవస్థీకరించుకొన్నాయి. పార్టీల జిల్లా శాఖలు ఆజిల్లాలలోని రాజకీయ కార్యకలపాలను నియంత్రించ సాగాయి. జిల్లా శాఖల ద్వారానే జాతీయ స్థాయి పార్టీ కార్యనిర్వాహక వర్గానికి ప్రాతిపదికను ఏర్పరచారు. ఉదాహరణకు జిల్లా కాంగ్రెసు కమిటీల ద్వారా ఎన్నికైన ప్రతినిధులు కేంద్ర కాంగ్రెసు కమిటీ సభ్యులుగా ఉంటున్నారు. రాష్ట్రస్థాయి ప్రజా స్వామ్య సంస్థలు రూపొందటంతో జిల్లాలకు చెందిన నాయకులలో పరస్పర పోటీలు ఆరంభమయ్యాయి. జిల్లా స్థాయిలో జాతీయోద్యమ కాలంలో లేని నాయకుల మధ్య పోటీ స్వాతంత్ర్యం వచ్చాక బాగావృద్ధి చెందింది.

స్వాతంత్ర్యం రావటంతో జిల్లాలో స్థానిక సంస్థల ఏర్పాటుకు అంకురార్పణ జరిగి మున్సిపాలిటీలు ఏర్పాటయ్యాయి. మున్సిపాలిటీలలో రాజకీయ నాయకుల మధ్య పోటీలు స్థానిక సమస్యల పరంగా ఉండేవి. గ్రామస్థాయిలో పాలనా సంస్థలు రూపొందక పోవటంవల్ల అధికార ప్రాప్తికి పోటీలు ఆరంభం కాలేదు. గ్రామ పంచాయితీల స్థాపనతో స్థానికమైన రాజకీయాలకు స్థానం లభించింది. జిల్లాలోని నాయకులు రాష్ట్ర స్థాయి పదవుల గురించే ఆలోచించసాగారు. స్థానిక నాయకుల ఆకాంక్షలు సఫలం కావటానికి ప్రజాస్వామ్య పదవులు విస్తరణ జరగలేదు. మన రాష్ట్రంలో రెండు ప్రాంతాల విలీనం వల్ల స్థానిక రాజకీయాల ఒత్తిడి కొంత వరకు వాయిదా పడింది. కాని ఇదే కాలంలో రాష్ట్ర నాయకులలోని విభేదాలు జిల్లాలకు పాకి జిల్లా స్థాయి పార్టీ నాయకత్వంలో ముఠాలు స్థానం పొందనారంభించాయి. 1956 లో రాష్ట్రం అవతరించిననప్పుడు జరిగిన కాంగ్రెసు శాసనసభా పక్షనాయకుని ఎన్నిక పర్యవసానం జిల్లా లకు పాకింది. అసమ్మతి వర్గాలు బలం పుంజుకో నారంభించాయి. రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీకి మెజారిటీ ఉండి, దానిని స్థాన భ్రంశం కావించే బలం మరే ఇతర పార్టీలకు లేక పోవటం వలన జిల్లాస్థాయిలో ముఠాలు ఏర్పడటం కాంగ్రెసుకే పరిమిత అయింది. కాంగ్రెసుమండి కొందరు రాజీనామా చేసి ఒక ప్రత్యేక పార్టీని స్థాపించటం కూడా ఇదే కాలంలో జరిగింది. అసంతృప్తి వర్గాలకు అధికార పదవులు కట్ట బెట్టడానికి తగిన అవకాశాలు లేకుండటం కూడా ఒక ప్రబల కారణంగా పేర్కొనవచ్చు. ప్రజాస్వామ్యీకరణ ప్రక్రియను జిల్లాలకును విస్తరింపచేయటంవల్ల స్థానిక నాయకులను కొంత వరకు సంతృప్తి పరచగలమన్న భావనకు మద్దతు లభించింది. 1959లో రాష్ట్రంలో ప్రారంభించిన "ప్రజాస్వామ్య వికేంద్రీకరణ" తో జిల్లా స్థాయిలో రాజకీయాలకు ఒక కొత్త రూపం లభించింది.

BRAOU

18.8 పంచాయతీరాజ్ వ్యవస్థ - జిల్లా రాజకీయాలు

బల్వంతరాయ్ మెహతా కమిటీ సిఫారసులను అమలు చేసిన రాష్ట్రాలలో రాజస్థాన్ తరువాత రెండవది ఆంధ్రప్రదేశ్. మూడంచెల ప్రజాస్వామ్య స్వంస్థలు రాష్ట్రంలో ఏర్పాటయ్యాయి. గ్రామ స్థాయిలో పంచాయతీ అభివృద్ధి బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లాకు జిల్లా పరిషత్ ఏర్పడటం ప్రజాస్వామ్య వికేంద్రకరణ ప్రధాన లక్షణం. దీనినే పంచాయతీరాజ్ వ్యవస్థగా వ్యవహరిస్తున్నారు.

స్థాయిలో పంచాయతీ అభివృద్ధి బ్లాకు స్థాయిలో పంచాయతీ సమితి, జిల్లాకు జిల్లా పరిషత్ ఏర్పడటం ప్రజాస్వామ్య వికేంద్రకరణ ప్రధాన లక్షణం. దీనినే పంచాయతీరాజ్ వ్యవస్థగా వ్యవహరిస్తున్నారు.

పంచాయతీ రాజ్య వ్యవస్థతో జిల్లాస్థాయిలో రాజకీయ పదవులు అవతరించాయి. గ్రామ పంచాయతీలు పంచాయతి సమితికి ప్రాతిపదిక. పంచాయతీ సమితులు జిల్లా పరిషత్‌కు ప్రాతిపదిక. పర్యవసానంలో జిల్లా నాయకత్వానికి పోటీపడే వారు తమకంటూ మద్దతు వర్గాన్ని గ్రామం, సమితి స్థాయిలో ఏర్పరచుకోవాల్సి వచ్చింది. శాసనసభ ఎన్నికలలో విజయం పొందటానికి రాష్ట్రస్థాయిలోని ప్రతి రాజకీయ నాయకుడు జిల్లాలో తన మద్దతు వర్గం గురించి ఆరాట పడటం ఆరంభమైంది. పర్యవసానంలో రాష్ట్రస్థాయి పార్టీ నాయకత్వం జిల్లా ఆంతరంగిక రాజకీయాలలో జోక్యం చేసుకోవటం, జిల్లాలోని మద్దతు వర్గాలు రాష్ట్రస్థాయి పార్టీ నాయకునికి విధేయత కలిగి ఉండటం ఆరంభమైంది. 1959 లో పంచాయతీ రాజ్ సంస్థల ఏర్పాటులో రాజకీయ రంగంలో జిల్లాస్థాయి రాజకీయాలకు ప్రాధాన్యత లభించింది. శాసనసభ్యునిగా పోటీ చేయాలనుకొనే వారు తమ జిల్లాలో కనీసం పంచాయతీ సమితి స్థాయి నాయకుడుగా ఎదగటం ముఖ్యమైన అర్హతగా ప్రాచుర్యం పొందింది.

BRAOU

పంచాయతీ సమితి అధ్యక్షులుగా ఎన్నిక కావటానికి సమితి ప్రాంతంలోని గ్రామ పంచాయతీ సర్పంచుల మద్దతు అవసరం కావటంతో గ్రామ రాజకీయాలలో జిల్లా, తాలూకాస్థాయి నాయకుల జోక్యం ప్రారంభమైంది. గ్రామపంచాయతీల మద్దతుతోపాటుగా రాష్ట్రస్థాయి నాయకుల అండ సమితి స్థాయి నాయకులకు కావలసి వచ్చింది. రాష్ట్ర స్థాయిలో తమ నాయకత్వం పదిల పరచుకోవటానికి జిల్లాస్థాయిలో నాయకులు కింది స్థాయి వారితో గ్రూపులుగా ఏర్పడటం ఆరంభమైంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1957 సార్వత్రిక ఎన్నికల తరువాత తిరిగి 1983 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలిచేదాకా రాష్ట్రంలో కాంగ్రెసుపార్టీని ఎదిరించగల సత్తా, బలం ఏ పార్టీకి గాని పార్టీల కలియకకుగాని లేకపోయింది. కాంగ్రెసుపార్టీ సర్వజన సమ్మతిని (Consensus) అనుసరించే బహిరంగ పార్టీ. అది ఒక పెద్ద జాతీయ పార్టీ. అందులో అన్ని రకాలైన అభిప్రాయాలు స్థానం సంతరించుకొన్నాయి. అది క్రమ శిక్షణతో చిత్రశుద్ధి గల కాడర్లపై ఆధారపడిన పార్టీకాదు. స్థానికమైన రాజకీయ శక్తులను సానుకూల పరచుకొనే ప్రాతిపదికపైననే కాంగ్రెసు పార్టీ మనుగడ ఆధారపడి ఉందనటం సత్యదూరమైన విషయం కాదు. ఒక రకంగా కాంగ్రెసు పార్టీ బహువర్గ లక్షణాలు కల సమ్మేళనం. అంతర్గత బేర సారాలు, చలనం కొనసాగుతునే ఉన్నాయి. కాంగ్రెసుపార్టీకిగల సరళత్వం మురాలు రూపొందటానికి ప్రధాన కారణమైంది. ముఖ్యమంత్రి ఎంపిక విధానం, మంత్రివర్గపు నిర్మాణం తీరు మురాలు ఏర్పడటానికి దారితీసి ఆ తరువాత కూడా కొనసాగటం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహార సరళిలో

ఆనవాయితీ అయింది. 1956 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రావతరణ జరిగినపుడు ముఖ్యమంత్రి పదవికి పార్టీలో జరిగిన ఎన్నికతో ముఖ్యమంత్రి తన అనుచర మద్దతు వర్గాన్ని ఏర్పరచుకొనే సాంప్రదాయానికి నాంది ప్రస్తావన జరిగింది. మొట్ట మొదటి ముఖ్యమంత్రి అయిన నీలం సంజీవరెడ్డి తన మద్దతు వర్గాన్ని బలపరచుకో ప్రయత్నించారు. ఇందుకు 1957 సార్వత్రిక ఎన్నికలు, 1959 పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పాటు ఆయనకు అంది వచ్చాయి. పర్యవసానంలో జిల్లా రాజకీయాల్లో ముఖ్యమంత్రి అనుచర వర్గానికి ప్రాధాన్యత పెరిగింది. ముఖ్యమంత్రి అనుచర వర్గం జిల్లాలోని సమితి అధ్యక్షుల; సమితి అధ్యక్షులు గ్రామ సర్పంచుల ఎంపికలో జోక్యం కలుగచేసుకోవటం మొదలైంది. స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికలకు పార్టీ ప్రాతిపదిక కారాదాన్న నిర్ణయం జిల్లా రాజకీయాలను బాగా ప్రభావ పరచింది. కాంగ్రెసు అధిపత్యాన్ని ఎదిరించే నత్తా గల ప్రతిపక్షపార్టీలు ఏవీ లేనందువల్ల కాంగ్రెసులో గల వివిధ ముఠాలు తమ ప్రాబల్యాన్ని పెంచుకొన్నాయి. జిల్లా పరిషత్తు అధ్యక్షులందరూ ముఖ్యమంత్రి నిర్ణయించినవారే కావటం సాంప్రదాయకతను సంతరించుకొంది. పంచాయతీరాజ్ వ్యవస్థ స్థాపనతో అప్పటికే జిల్లాస్థాయిలోగల నాయకులకు పోటీలు ఎదురయ్యాయి. రాష్ట్ర కాంగ్రెసులోని ముఠా తగాదాలు జిల్లా రాజకీయాలలో ప్రతిబింబించ సాగాయి. ముఖ్యమంత్రి వర్గం మంత్రివర్గీయులుగాను వ్యతిరేకులు అసమ్మతి వర్గంగాను జిల్లాలలో ప్రాచుర్యం పొందసాగారు. ఈ రెండు ముఠాలు కూడా చిన్న చిన్న ముఠాల కలియకతోను, రాష్ట్రస్థాయిలో అధికారం పొందాలన్న లక్ష్యం కలిగిన జిల్లాల లోని ముఠా నాయకులతో ఏర్పడసాగాయి. జిల్లా పరిషత్తు అధ్యక్షునికి జిల్లాలో అధికార హోదా ప్రాప్తించటంతో జిల్లాస్థాయిలో నాయకుల మధ్య అధ్యక్ష పదవికి పోటీలు మొదలయ్యాయి. పోటీలో నెగ్గటానికి జిల్లాస్థాయినాయకుడు ఒకవైపు జిల్లాలోగల సమితులు, గ్రామపంచాయతీల ప్రాబల్యం కోసం మరొకవైపు రాష్ట్ర స్థాయి నాయకత్వం ప్రాపకం సంపాదించటానికి ప్రయత్నం చేయాల్సిన అగత్యం ఏర్పడింది. పర్యవసానంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వర్గం తన మద్దతు కొరకు అనుయాయులకు జిల్లాస్థాయిలో పంచాయతీరాజ్ వ్యవస్థ పదవులు పంపకం చేయాల్సివచ్చింది. దీంతో జిల్లా రాజకీయాలలో రాష్ట్రస్థాయి నాయకత్వపు జోక్యం అధికమైంది.

ముఖ్యమంత్రి మారిన ప్రతి సందర్భంలోనూ కాంగ్రెసులోని ముఠాల ఏర్పాటులో చలనం కని పిస్తున్నది. ప్రతి కాంగ్రెసు ముఖ్యమంత్రి తన మద్దతుదార్లను సంతృప్తి పరచటానికి, వ్యతిరేక వర్గపు ప్రాబల్యం తగ్గించటానికి పంచాయతీరాజ్ వ్యవస్థలను పావులుగా వాడుకోనే సాంప్రదాయం నెల కొంది. పంచాయతీరాజ్ వ్యవస్థల పదవీకాలం పూర్తికాగానే ఎన్నికలు జరపాలన్న సత్ సాంప్రదాయం రాష్ట్రంలో నెలకొనలేదు. పంచాయతీరాజ్ వ్యవస్థల పదవీకాలం పూర్తవగానే స్పెషల్ ఆఫీసర్లను నియమించటం, చట్టానికి సవరణలు తేవటం, అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే ఎన్నికలు జరి పించటం రాష్ట్ర రాజకీయ సాంప్రదాయమైంది. ఇది జిల్లారాజకీయాలను బాగా ప్రభావ పరచింది. రాష్ట్రంలో కాంగ్రెసు ఆధిపత్యాన్ని ప్రశ్నించి గెలిచి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ కూడా పంచాయతీరాజ్ వ్యవస్థల ఏర్పాటు విషయంలోను, జిల్లా రాజకీయాలలో జోక్యం విషయంలోనూ కాంగ్రెసు సాంప్రదాయాన్నే చాలా వరకు అనుసరిస్తున్నది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ సంస్థలకు జరిగే ఎన్నికలలో పైస్థాయి నాయకత్వం నుంచి "సీలుకవర్లు" లో వచ్చే పేరుగల వానినే ఎన్నుకోవటమన్న సాంప్రదాయానికి బలం సిద్ధించింది. స్థానికంగా ప్రజల మద్దతు పొందిన నాయకులతో ఎగువ స్థాయినాయకత్వం బలపడాలన్న సూత్రాన్ని పదలి, పైస్థాయి నాయకుల నుండి వచ్చే అదేశాలకు అను గుణంగా స్థానిక నాయకులు ప్రవర్తించట మన్న అనవాయితీ రాష్ట్రంలో నెలకొంది. రాష్ట్ర స్థాయిలో

BRAOU

నాయకుల మధ్య మంత్రుల మధ్య ఏర్పడిన పోటీ తగాదాలు జిల్లా రాజకీయాలలోకి ప్రవేశించాయి. ఈ విధమైన జిల్లా రాజకీయాలలో ఎగువస్థాయి నాయకత్వపు జోక్యం రాష్ట్రంలోని పాలక పార్టీలకే పరిమితం అయ్యాయి. మిగతాపార్టీలలో ఇలాంటి జోక్యాలు చాలా అరుదుగా కన్పిస్తాయి. 1956 నుండి 1982 వరకు కాంగ్రెసు పార్టీకి చెందిన వారే ముఖ్యమంత్రులుగా ఉన్నప్పటికీ, ప్రతిముఖ్యమంత్రి హయంలో జిల్లాలోని రాజకీయాలు భిన్నమైన స్వరూపాలను సంతరించుకోసాగాయి.

18.9 రాష్ట్రంలో రాజకీయాలు - జిల్లాలలో ముఠాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రావతరణం తరువాత రాష్ట్రస్థాయి నాయకత్వం జిల్లాలలో తమ వర్గాన్ని రూపొందించుకొనే సాంప్రదాయం ఆరంభమైంది. 1956 నుండి నేటివరకు ముఖ్యమంత్రి పదవిని అధిష్టించిన ప్రతి కాంగ్రెసు నాయకుడు ప్రతి జిల్లాలోను తన వర్గాన్ని ప్రోత్సహిస్తూ, వ్యతిరేక వర్గాన్ని బలహీన పరచటకు పరోక్షమైన చర్యలు చేపట్టారు. రాష్ట్రస్థాయి కాంగ్రెసు నాయకత్వపు విభేదాలు జిల్లాలో ప్రతిబింబించటం అనవాయితీ అయింది. కాంగ్రెసుపార్టీ తమ పార్టీలోని వ్యతిరేకులను ఓడించటానికి తగిన ప్రోత్సాహక చర్యలను చేపట్టటం గమనించ దగిన విషయం. కాంగ్రెసును అధికార పీఠాన్నుంచి తప్పించే మరో పార్టీ లేక పోవటం వల్ల పార్టీలోనే కీచులాటలు అంతర్గతమయ్యాయి. పార్టీలో నాయకుల విభేదాలకు వ్యక్తిగత కాంక్షలు తప్ప సైద్ధాంతిక ప్రాతిపదికలు ఏనాడు లేవు. అవసరం కొద్ది సైద్ధాంతిక ప్రాతిపదికలను ఆయా ముఠాలు ఎరువు తెచ్చుకున్నాయి. సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1957 సార్వత్రిక ఎన్నికలను 1959 జిల్లా పరిషత్తు పంచాయతీ సమితి ఎన్నికలను తన మద్దతు వర్గం బలపడేట్లుగా వినియోగించుకొన్నారు. సంజీవరెడ్డి వ్యతిరేకులు చివరకు కాంగ్రెసు పార్టినే వదలి వెళ్ళాల్సిన అగత్యం ఏర్పడింది. సంజీవయ్య ముఖ్యమంత్రి కాలంలో మంత్రులే ముఠాలుగా చేరారు. 1962 ఎన్నికల్లో ప్రత్యర్థి కాంగ్రెసు అభ్యర్థులను ఓడించటానికి చాలాచోట్ల పరోక్షంగా పోటీ అభ్యర్థులకు అన్నిరకాలైన సహాయాలందించారు. బ్రహ్మానందరెడ్డి సంజీవరెడ్డి విభేదాలు 1967 ఎన్నికల దాకా జిల్లా రాజకీయాలను బాగా ప్రభావ పరచాయి. బ్రహ్మానందరెడ్డి చెన్నారెడ్డి విభేదాలే ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి ఆజ్యంపోసి రాజకీయ విభేదాలను జిల్లాలకు, గ్రామాలకు వ్యాప్తిచెందించాయి. తెలంగాణా శాసన సభ్యులు ప్రత్యేకరాష్ట్రానికి సుముఖులుగా ఉన్నందున అధికారంలో ఉన్న బ్రహ్మానంద రెడ్డి రాష్ట్ర సమైక్యత రక్షణ పాకుగా నేరుగా జిల్లాలో నాయకులతో ప్రత్యక్ష సంబంధాలు వృద్ధి చేసుకొన్నాడు. కొత్త నాయకులు తనతో ప్రత్యక్ష్యంగా సంబంధం ఏర్పరచుకోవటాన్ని ప్రోత్సహించారు. రాజకీయంగా ప్రత్యేక తెలంగాణా సమస్యకు పరిష్కారం ఏర్పడటంతో కొత్త రాజకీయ వాతావరణం జిల్లాలలో వృద్ధి చెందింది. గతంలో జిల్లాలోని ప్రముఖ నాయకుల ద్వారా కిందిస్థాయి నాయకులు రాష్ట్రనాయకత్వంతో సంబంధాలు పెట్టుకొనేవారు. కాని 1971 తరువాత జిల్లాలోని ప్రతి నాయకుడు నేరుగా ముఖ్యమంత్రితో సంబంధం పెట్టుకోవటమన్న సాంప్రదాయానికి ప్రోత్సాహం లభించింది. పర్యవసానంలో గతంలో కంటే జిల్లాలలో కాంగ్రెసు పార్టీకి చెందిన నాయకులలో విభేదాలు అధికమయ్యాయి. ఎవరికి వారే స్వంత మద్దతు వర్గాన్ని ఏర్పరచుకొన ప్రారంభించారు.

1972 లో రాష్ట్ర శాసనసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రాధాన్య వర్గాల, కులాల ప్రాముఖ్యతను తగ్గించుటకు బడుగు వర్గాల వారికి ఎక్కువసీట్లు కాంగ్రెసు పార్టీ కేటాయించింది. మొదటి సారిగా బడుగువర్గాల వారి ప్రాతినిధ్యం పెరిగి, ప్రాముఖ్యతను సంతరించుకొన్నారు. 1969

BRAOU

నుంచి రాష్ట్ర మంత్రివర్గ సభ్యుల సంఖ్య పెరుగుతూ వస్తున్నది. పెరిగిన సంఖ్యతోపాటుగా జిల్లాలకు, ప్రాంతాలకు, కులాల మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించటం ప్రధాన మైన విషయంగా మారింది. ప్రతి జిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం ఏర్పరచాలన్న విషయం ప్రాధాన్యతను సంతరించుకొంది. పర్యవసానంలో ప్రతిజిల్లాలోను మంత్రి పదవిని ఆశించే వారి సంఖ్య వృద్ధి చెందుతున్నది. శాసన సభ్యుడుగా ఎన్నికకాక పూర్వమే కాబోయే మంత్రి అనే ప్రచారం ప్రారంభమైంది. జిల్లాలో అంతో ఇంతో ప్రాముఖ్యతను పొందిన ప్రతినాయకుడు మంత్రి పదవికొరకు తన అనుచరులను -- ఎన్నికైన శాసనసభ్యుల, సమితి అధ్యక్షుల, సహకార సంఘాల అధ్యక్షుల, సర్పంచ్‌ల -- బేరీజువేసి ప్రదర్శించ ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. ప్రతి జిల్లాలోను ఒక్కొక్క కులం మొదటి నుండి ప్రాధాన్యం పొందుతూ వచ్చింది. గోదావరి జిల్లాలలో కాపులు, కృష్ణాలో కమ్మవారు, నెల్లూరులోరెడ్లు ప్రభావవం తంగా ఉండటం గమనిస్తున్న విషయమే. జిల్లాలకు మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం మరొక దృక్కోణాన్ని కూడా సంతరించుకొంది. కులాలకు ప్రాతినిధ్యం ఇచ్చేటప్పుడు ఆయా జిల్లాలలో అప్పటికే ప్రాధాన్యం పొందినకులాల వారికి మంత్రి పదవులు ఇవ్వాలన్న వాదన బలం పుంజుకుంది. సాంప్రదాయంగా ప్రాధాన్య స్థానాన్ని కలిగిఉన్న గ్రామోద్యోగులు పంచాయతీరాజ్ వ్యవస్థ ఆరంభంలో ప్రాధాన్యతను కోల్పోవాల్సి వచ్చింది. గ్రామపంచాయతీతోపాటూ గ్రామంలోని సహకార సంస్థ కూడా ప్రాధాన్యం పొందనారంభించింది. ప్రజలకు లభించే అన్ని రకాలైన గ్రామీణ రుణాలు సహకార సంస్థల ద్వారా అందు తుండటం వలన జిల్లాలో సహకార సంస్థల అనధికార ప్రతినిధులు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకొన్నారు. జిల్లా నాయకుల మద్దతు వర్గంలో సహకార సంస్థల అనధికారప్రతినిధులు కూడా అంతర్భాగ మయ్యారు. 1972 తరువాత నుండి జిల్లాలలోని రాజకీయాల స్వరూపం కొత్త పుంతలను తొక్కింది. జిల్లాలో నాయకత్వం కోసం నాయకుల మధ్య పోటీలు తీవ్రతరమయ్యాయి. పోటీల తీవ్రతవల్ల ముఠాను కొనసాగించటానికి రాజకీయ లబ్ధి పొందటానికి ధనం అవసరం కాగా ంతో ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలు విషయం నాయకుల మధ్య విభేదాలకు దారితీసింది. ఏ నాయకుడు తన పరిధిలోని మద్దతు దార్లకు ఎంత సహాయం చేసాడన్నది ప్రధాన చర్చనీయాంశమైంది. తన నాయకత్వంలో ఎక్కువ సంక్షేమ కార్యక్రమాలు, రుణాలు పథకాల మంజూరికి రాజకీయపైరవీలు ఆరంభమయ్యాయి. రాష్ట్రస్థాయి నాయకులకు తమ మద్దతు వర్గపు బల ప్రదర్శన నిమిత్తం ఊరే గింపులు, ధర్నాలు, సన్నాహాలు, భారీ ఎత్తున పూలదండలు ప్రదర్శనలు స్థానం పొందాయి. వల్ల ధనం సంపాదించే మార్గాలు అధికమయ్యాయి. జాతీయోద్యమకాలంలో సంఘర్షణలతో లేని సంబంధ బాంధవ్యాలు 1970 దశకం నుంచి జిల్లా రాజకీయ ప్రభావాలకు దగ్గరయ్యాయి. పర్యవసానంలో రాష్ట్రస్థాయి నాయకత్వానికి అనుబంధంగా జిల్లాస్థాయిలో నాయకవర్గం రూపొందసాగింది. తెలుగు దేశంపార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూడా జిల్లాలోని నాయకుల మధ్యపోటీలు, విధేయతలు, మద్ద తులు ప్రముఖమైన స్థానాన్ని ఆక్రమించాయి. తెలుగుదేశం పార్టీలో నాయకుడు ఒక్కరే అయినందున ప్రాబల్య ప్రాప్తికి ముఠాలు ఏర్పడటం కాంగ్రెసు పార్టీతో పోల్చినప్పుడు తక్కువే అని చెప్పుకోవాలరి. జిల్లా స్థాయిలో విధేయతల ముఠాల ఏర్పాటు ప్రాధాన్యతను గడించలేదు. పార్టీ నాయకుడైన ఎన్.టి.రామారావు సమ్మోహనాత్మక నాయకత్వం వల్ల జిల్లాలలో పోటీ ముఠాలు రూపొందలేదు. కాని ఆయా జిల్లాలకు చెందిన మంత్రులు తమకంటూ జిల్లాలో విధేయ వర్గాన్ని ఏర్పరచుకోవటానికి ప్రయత్నాలు చేశారు. 1984 లో తెలుగుదేశం పార్టీలో వచ్చిన చీలిక జిల్లాలకు కూడా పాకింది. కాని సమ్మోహక నాయకత్వంగల తెలుగుదేశం పార్టీకి ధీటుగా పోటీ ప్రజాస్వామ్య తెలుగుదేశం బలం

BRAOU

పుంజుకోలేకపోయింది. 1964 లో భారత కమ్యూనిస్టుపార్టీ చీలినప్పుడు జిల్లాలలో కూడా చీలికలు వచ్చాయి. పార్టీ ప్రాబల్యతను చీలిక ప్రభావితం చేసింది. 1977లో జనతాపార్టీ రూపొందినప్పుడు దానికి ప్రతిజిల్లాలోను శాఖలు ఏర్పరచాయి. కాని 1978 రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తన ఆధిక్యతను నిరూపించుకోలేక పోవటం వల్ల జిల్లాలలో పార్టీ ప్రభావ వంతంగా పనిచేయలేక పోయింది.

ముఠా పోటీలవల్ల ప్రతి సార్వత్రిక ఎన్నికల సందర్భంలో పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా స్థానికంగా బలం ఉన్నదనుకొన్న వారు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయటం రివాజు అయింది. ఎన్నికలలో గెలుపొందినాక శాసనసభలో స్వతంత్ర అభ్యర్థు లందరూ కలసి ఫ్రంట్ కట్టటం చివరకు అధికార పార్టీలో చేరటం సాంప్రదాయ మెంది. ఈ విధమైన పోటీలు జిల్లాలోని రాజకీయాలను బాగా ప్రభావ పరుస్తున్నాయి. 1980 దశకం తరువాత ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థులు పోటీచేసి గెలవటం అరుదైన విషయంగా మారింది. ఇలాంటి పోటీల సందర్భంలో స్వతంత్ర అభ్యర్థులకు జిల్లాస్థాయిలోని పార్టీ నాయకుల పరోక్ష మద్దతు లభించటం గమనించదగిన విషయం.

జిల్లాలోని రాజకీయాలలో పట్టణ ప్రాంతపు రాజకీయాలు కొత్త రూపాన్ని సంతరించుకొంటున్నాయి. స్థానికంగా ప్రాబల్యం పొందేటందుకు పార్టీ విధేయతల కన్నా వ్యక్తిగత విధేయతలకే ప్రాధాన్యం లభిస్తుండటం గమనించదగిన విషయం. ఈ విషయంలో రాష్ట్రంలోని ప్రతిపట్టణం ఒక ప్రత్యేక వ్యక్తిత్వాన్ని సంతరించుకొంది. అంటే జిల్లా, రాష్ట్ర రాజకీయాలకు భిన్నంగా పట్టణ ప్రాంతనాయకత్వం ఉంటున్నది. జిల్లా నాయకుల ప్రాబల్యం పెరగటానికి జిల్లాకేంద్ర పట్టణపు స్థానిక సంస్థ తమకు అండదండగా ఉండాలని కోరుకొని అందుకుపని చేయటం సాంప్రదాయకతను ఏర్పరచుకొంది. ఆయాజిల్లాల వ్యక్తిత్వాలను బట్టి జిల్లా రాజకీయాలు రూపొందుతున్నాయి

BRAOU

18.10 ముగింపు

రాజ్యాంగంలో జిల్లాలకు ప్రత్యేక గుర్తింపు లేకపోయినా పాలన, రాజకీయ పరమైన ప్రాధాన్యతను సంతరించుకొన్నాయి. జిల్లాల పునర్విభజనకు ఎలాంటి ఉద్యమాలు లేకపోవటంవల్ల, జిల్లాలను ఒక విధంగా దేశంలో విస్మరించ వీలులేని ప్రాదేశిక యూనిట్లుగా ప్రత్యేక వ్యక్తిత్వాలను సంతరించుకొన్నాయి. స్వాతంత్ర్యం వచ్చాక ప్రాదేశిక నియోజక వర్గాల ఏర్పాటుకు జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకోవటం వల్ల ప్రతి జిల్లాలోను ప్రత్యేకమైన రాజకీయ వ్యక్తిత్వం రూపొందింది. ఇలాంటి వ్యక్తిత్వం రాజకీయాలను ప్రభావపరచసాగింది. అభివృద్ధికి, శాంతి భద్రతలకు, రాష్ట్ర, జాతీయ రాజకీయాలకు జిల్లా కేంద్ర బందువైంది. జిల్లా ద్వారానే రాజకీయ పార్టీలు ప్రజలకు చేరువ అయినాయి. అలాగే ప్రజలు తమ అవసరాలకు జిల్లానే కేంద్ర బిందువుగా నిర్దేశించుకొన్నారు. పర్యవసానంలో దేశరాజకీయాలలో జిల్లా రాజకీయాలకు ఒక ప్రత్యేక గుర్తింపు లభించింది. జిల్లాలలో పార్టీ శాఖను ఏర్పరచటం, అలాంటి శాఖల పటిష్టత ద్వారానే ప్రజా సహకారం పొందటం గుర్తించదగిన విషయమైంది. రాష్ట్ర నాయకులు జిల్లాలోని రాజకీయాలను ప్రభావపరస్తూ తమ మద్దతు వర్గాన్ని ఏర్పరచుకొన్న తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లా రాజకీయాల అధ్యయనం చాలా ఆసక్తికరమైన విషయం. జిల్లాల రాజకీయుల పోకడలను అవగాహన చేసుకోవడం ద్వారా ఆయా రాజకీయ పార్టీల మనుగడను అంచనా వేయ వీలుంటుంది.

-- ఎస్. బుచ్చయ్య

18.11 చదువదగిన పుస్తకాలు

1. Shukla : State and District Administration in India.
2. Maheshawari : State Governments in India.
3. Y. V. Krishnarao : Andhra Pradesh Darshini
4. Satyanarayan Rao M. : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు

18.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు వ్యాస రూపంలో సమాధానాలు రాయండి.

1. భారత దేశంలో జిల్లాలు రూపొందిన పరిణామ క్రమాన్ని విశ్లేషించండి.
2. స్వాతంత్ర్యం వచ్చాక రూపొందిన జిల్లా రాజకీయాల స్వరూపాన్ని అంచనా వేయండి.
3. జిల్లాలో రాజకీయ ముఠా వర్గాలు ఏర్పడే క్రమాన్ని వివరించండి.
4. జిల్లా రాజకీయాల అధ్యయన ప్రాముఖ్యతను విశ్లేషించండి.

BRAOU

భాగం - 3 : పట్టణ స్థానిక సంస్థలు

విషయక్రమం

19.1 లక్ష్యాలు

19.2 పరిచయం

19.3 ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థలు

19.4.0 మునిసిపాలిటీలు

19.4.1 మునిసిపాలిటీల నిర్మాణం

19.4.2 మునిసిపల్ కౌన్సిల్

19.4.3 మునిసిపల్ కౌన్సిల్ సమావేశాలు

19.4.4 అధికారాలు

19.4.5 మునిసిపల్ కౌన్సిల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్

19.4.6 మునిసిపల్ కమిటీలు

19.4.7 మునిసిపల్ కమిషనర్

19.4.8 మునిసిపాలిటీ ఆదాయ వనరులు

19.5.0 నగర పాలక సంస్థలు

19.5.1 హైదరాబాద్ నగరపాలక సంస్థ

19.5.2 నగర పాలక సంస్థ అధికారాలు, విధులు

19.5.3 మేయర్ డిప్యూటీ మేయర్

19.5.4 నగర పాలక సంస్థ స్థాయీ కమిటీ పద్ధతి

19.5.5 నగర పాలక సంస్థ కమిషనర్

19.5.6 నగర పాలకసంస్థ ఆదాయ వర్గాలు

19.6 రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ

19.7 మునిసిపాలిటీలు - 74 వ భారత రాజ్యాంగ సవరణ

19.8 సారాంశం

19.9 చదువదగిన పుస్తకాలు

19.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

19.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థలు
- మునిసిపాలిటీల వర్గీకరణం, అధికారాలు, విధులు
- నగర పాలక సంస్థలు, ఆదాయ మార్గాలు బాగా వివరించ గలుగుతారు

19.2 పరిచయం

స్థానిక సంస్థల నిర్మాణం, విధులు, బాధ్యతలను గూర్చి ప్రతి పౌరుడు తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. భారతదేశ చరిత్రలో స్థానిక సంస్థలు పురాతన కాలం నుండి ఉన్నాయి. పౌరులు తమ అవసరాలను స్థానిక సంస్థల ద్వారా తీర్చుకునేవారు. స్థానిక సంస్థలు గ్రామ ప్రజల దైనందిన జీవితంలో ఎంత ముఖ్యపాత్ర వహించాయో చరిత్ర చెపుతుంది. ప్రతి కాలంలోనూ ఏదో ఒక రూపంలో స్థానిక సంస్థలు ఉపయోగపడేవి. అందుకే మామిడిపూడి వెంకట రంగయ్యగారు వాటి పాత్రను గూర్చి ఈ విధంగా చెప్పారు. "ప్రాచీన కాలంలో ఇండియాలో ఉన్న స్థానిక ప్రభుత్వ వ్యవస్థ బ్రిటిష్ పాలనలోగాని, నేడుగాని ఉన్న కంటే ఎంతో విస్తృతంగా, చాలా వాస్తవికంగా, ఎక్కువ విజయవంతంగా ఉండేది. స్థానిక సంస్థలను రెండు విధాలుగా విభజించవచ్చు. 1. పట్టణ స్థానిక సంస్థలు, 2. గ్రామీణ స్థానిక సంస్థలు. పట్టణ స్థానిక సంస్థల్ని మళ్ళీ రెండు విధాలుగా విభజించవచ్చు. (1) నగర కార్పొరేషన్లు (2) మునిసిపాలిటీలు. ఈ అధ్యాయంలో పట్టణ స్థానిక సంస్థని గూర్చి తెలుసుకుందాం.

BRAOU

19.3 ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థలు

అంధ్రప్రదేశ్ ఏర్పడే నాటికి మునిసిపాలిటీలకు సంబంధించి రెండు విభిన్న చట్టాలు అమల్లో ఉండేవి. (1) 1920 మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టం (2) 1956 హైదరాబాదు మునిసిపాలిటీల చట్టం. మద్రాసు జిల్లా మునిసిపాలిటీల చట్టం ఆంధ్రప్రాంతంలోనూ, హైదరాబాదు జిల్లా మునిసిపాలిటీల చట్టం తెలంగాణా ప్రాంతంలోనూ అమలులో ఉండేవి. మద్రాసు జిల్లా మునిసిపాలిటీ చట్టం ప్రకారం మునిసిపాలిటీల్లో 'ఛైర్మన్‌ప్లాన్' ప్రవేశపెట్టారు. దీని ప్రకారం అధికారి కాని ఛైర్మన్ ముఖ్య కార్యనిర్వహాధికారిగా ఉంటారు. పరిపాలన అంత సమగ్రంగా లేక పోవటంతో ఈ చట్టానికి 1933లో కొన్ని సవరణలు చేశారు. వాటి ప్రకారం ప్రభుత్వం నియమించిన మునిసిపల్ కమీషనర్ ముఖ్య కార్యనిర్వహణాధికారి అయ్యాడు. కౌన్సిల్‌కు ఛైర్మన్ అధ్యక్షత వహించేవాడు. పాలనా విషయాలపై సమాచారాన్ని అడిగి తెలుసుకోవడం వంటి అధికారాలు ఉన్నాయి. అధికారులు కాని వారే ఎక్కువ సంఖ్యలో ఉండే ఉద్యోగ నియామకాం కమిటీ, కాంట్రాక్టుల కమిటీ, అప్పీళ్ళ కమిటీ, వంటి కమిటీలు అవతరించాయి. వీటన్నింటిలో తన పదవిరీత్యా ఛైర్మన్ సభ్యుడుగా ఉండేవాడు. 1950లో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం మునిసిపాలిటీల చట్టాన్ని ప్రవేశపెట్టడంతో ఆంధ్రప్రాంతంలో మునిసిపాలిటీలు ప్రజాస్వామ్య వ్యవస్థలుగా నెలకొల్ప బడ్డాయి.

పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో పట్టణ ప్రాంతాలు పూర్తిగా ప్రభుత్వోద్యోగుల అధీనంలో ఉండేవి. 1956 హైదరాబాద్ జిల్లా మునిసిపాలిటీల చట్టం అమలులోకి వచ్చిన తర్వాత పట్టణ ప్రాంతాలు ప్రజా ప్రతినిధుల చేతులలోకి వచ్చాయి. ఈ చట్టం ప్రకారం 'ప్రెసిడెంట్-ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్లాన్' ను ప్రవేశపెట్టారు. ఈ ప్లాన్ ప్రకారం మున్సిపల్ ప్రెసిడెంట్‌కు కార్యనిర్వహణాధికారం సంక్రమించింది. ప్రెసిడెంట్‌కు సలహాలివ్వడానికి, సహాయ పడడానికి, మాత్రమే కార్యనిర్వహణాధికారి అధికారాలు పరిమితమై ఉండేవి. కానీ మునిసిపల్ ఉద్యోగులపై పర్యవేక్షణ చేయడానికి, నియంత్రణ చేయడానికి ఏ విధమైన అధికారాలుండేవి కావు. పన్నుల నిర్ధారణ, వ్యయం వివిధ అంశాలకు ఇవ్వవలసిన ప్రాధాన్యం మొదలైన అంశాలను కౌన్సిల్ కమిటిలే చూసేవి. పై రెండు చట్టాల్లో మునిసిపాలిటీల నిర్మాణంలోను, అధికారాల్లోనూ ఎంతో తేడాలుండడంవల్ల రాష్ట్రమంతటికి ఒకే విధంగా వర్తించే మునిసిపాలిటీ చట్టాన్ని ఏప్రిల్ 2, 1965 న ప్రవేశ పెట్టారు.

సమగ్ర మునిసిపాలిటీ చట్టం (1965): సమగ్ర మునిసిపాలిటీల చట్టంలో 7 విభాగాలు, 39 సెక్షనులు ఉన్నాయి. ఈ చట్టంలోని ముఖ్యాంశాలు (1) కౌన్సిల్ అధికారాలను పటిష్ఠం చేయడం (2) మునిసిపల్ ఛైర్మన్ హోదాను, అధికారాలను పెంచడం, (3) కమీషనర్ హోదాను, అధికారాలను తగ్గించడం, (4) ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సభ్యులుగా ఉండే ఎగ్జిక్యూటివ్ కమిటిని ఏర్పాటు చేయడం, (5) కమీషనర్ హోదాను సెక్రటరీగా మార్చడం (6) సెక్రటరీకి పన్నుల వసూలు, ఆక్రమణల తొలగింపు, మునిసిపల్ కార్యాలయ నిర్వహణ వంటి అధికారాలివ్వడం (7) ఎగ్జిక్యూటివ్ కమిటీకి కార్యనిర్వహణాధికారాలను సంక్రమింపజేయడమే గాకుండా ఆస్థిపన్నును, గ్రేడెడ్ పద్ధతిలో ఆస్తి మూలధనపు విలువపై, మార్కెట్ విలువ ప్రకారం విధించటం, పన్నులను అర్ధ సంవత్సరానికి కాకుండా సంవత్సరాని కొకసారి విధించడం మొదలైనవి.

ఈ చట్టం ద్వారా మునిసిపాలిటీలో కొన్ని మార్పులు జరిగాయి. అల్టర్ మెక్ పద్ధతిని ప్రవేశపెట్టి కౌన్సిలర్‌ల పదవీకాలాన్ని అయిదేండ్లకు పెంచడంతోపాటు ఛైర్మన్‌కు గౌరవ భృతిని, కౌన్సిలర్‌లకు వాహన భత్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మార్పులతోపాటు కొన్ని లోపాలు కూడా ఈ చట్టంలో చోటు చేసుకున్నాయి. బహుపాలక వర్గ పద్ధతిని ప్రవేశపెట్టడం వల్ల మునిసిపల్ పరిపాలనా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. ఛైర్మన్ సెక్రటరీలు ఇరువురూ పరిపాలనపై తమ పట్టుసడలిందని భావించారు. ఛైర్మన్‌కు ఉద్యోగులపై పర్యవేక్షణాధికారాలు, నియంత్రణాధికారాలు కట్టబెట్టడంలో మునిసిపల్ అధికారులకు పాలనలో ఉత్సాహం తగ్గింది. ఈ లోపాలను సరిదిద్దడానికి 1971 లో చట్టాన్ని సవరించాయి.

1971 లో సవరించిన చట్టంలో కొన్ని ముఖ్యాంశాలు (1) ఎగ్జిక్యూటివ్ కమిటీని రద్దుచేసి దాని అధికారాలను కమీషనర్‌కు సంక్రమింప జేయడం (2) సెక్రటరీని కమీషనర్‌గా ఉపలక్షించడం (3) కమీషనర్‌ను మునిసిపాలిటీ కార్య నిర్వహణాధికారిగా చేయడం (4) అల్టర్‌మెన్ పద్ధతిని రద్దు చేయడం (5) కాంట్రాక్టులను ఇచ్చేందుకు కాంట్రాక్టుల కమిటీని ఏర్పాటు చేయడం (ఆ కమిటీలలో ఛైర్మన్, కమీషనర్, కౌన్సిల్ ఎంపిక చేసిన ఒక కౌన్సిలర్ ఉంటారు) (6) రూ 100/- లోపు జీతం ఉండే ఉద్యోగులను ఛైర్మన్, కమీషనర్, కౌన్సిల్ ఎన్నుకున్న మరో కౌన్సిలర్ ఉండా కమిటీ ద్వారా నియమించడం (7) మునిసిపల్ ఉద్యోగులు, అధికారులు అంతా కమీషనర్ నియంత్రణకు లోబడి

BRAOU

పనిచేయడం (8) ఉద్యోగులను తొలగించడానికి, బర్తరఫ్ చేయడానికి ఛైర్మన్ కు అధికారాలీయడం (9) కమీషనర్ ఛైర్మన్ ఆధిపత్యంలో ఆయన నియంత్రణకు లోబడి పనిచేయడం.

19.4.0 మునిసి పాలిటీలు

రాష్ట్ర ప్రభుత్వం 25,000 జనాభాగల పట్టణ ప్రాంతాన్ని మునిసిపాలిటీగా నిర్ధారణ చేయాలి. జనాభాతో నిమిత్తం లేకుండా కూడా ఏ స్థానిక ప్రాంతాన్నైనా మునిసిపాలిటీగా ప్రకటించే హక్కు ప్రభుత్వానికి ఉంది. ఏ స్థానిక ప్రాంతాన్నైనా మునిసిపాలిటీగా నిర్ధారణ చేసేముందు దానికి సంబంధించిన వివరాలతో ఒక నోటీస్‌ను ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించాలి. ప్రకటించిన ఆరువారాల లోపు దానిపైన అభ్యంతరాన్ని ఏ పౌరుడైనా తెలియజేస్తే దాన్ని పరిశీలించి ప్రభుత్వం తుది నిర్ణయం చెయ్యాలి.

19.4.1 మునిసిపాలిటీల వర్గీకరణ

మన రాష్ట్రంలో ఒకే చట్టంతో మునిసిపాలిటీలున్నప్పటికీ వాటి జనాభా, ఆర్థిక, పరిస్థితులలో చాలా తేడాలున్నాయి. కాబట్టి పరిపాలనా సర్వీసులు పౌర సదుపాయాలు, ఆర్థిక వనరులు, గ్రాంట్లు వంటి విషయాలలో ఏకరూపత సాధించాలంటే మునిసిపాలిటీలను వర్గీకరించటం అవసరం. ఆంధ్రప్రదేశ్‌లోని మునిసిపాలిటీలను ఐదు వర్గాలుగా సెలెక్షన్ గ్రేడ్, స్పెషల్ గ్రాడ్, ఫస్ట్ గ్రేడ్, సెకండ్ గ్రేడ్ థర్డు గ్రేడ్ అని విభజించారు. ఈ వర్గీకరణలో ఆదాయాన్ని, ప్రాతిపదికగా తీసుకున్నారు. వార్షిక ఆదాయం 80 లక్షలకు మించిన వాటిని సెలక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీగానూ, వార్షిక ఆదాయం రూ. 50 లక్షలకు మించి రూ. 50 లక్షలకు లోపు గల దానిని స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీగాను, వార్షిక ఆదాయం రూ. 30 లక్షలకు మించి రూ. 50 లక్షలకు లోపు ఉన్న మునిసిపాలిటీని మొదటి గ్రేడ్ మునిసిపాలిటీగానూ, వార్షిక ఆదాయం 15 లక్షలకు మించి 30 లక్షలకు లోపుగల దానిని రెండవ గ్రేడ్ మునిసిపాలిటీగానూ, వార్షిక ఆదాయం 15 లక్షలకు లోపు ఉన్న మునిసిపాలిటీని మూడో గ్రేడ్ మునిసిపాలిటీ గానూ వర్గీకరించారు.

మన రాష్ట్రంలో సెలక్షన్ గ్రేడ్ మునిసిపాలిటీలు 8, స్పెషల్ గ్రేడ్ మునిసిపాలిటీలు 11, మొదటి గ్రేడ్ మునిసిపాలిటీలు 15, రెండవగ్రేడ్ మునిసిపాలిటీలు 35, మూడో గ్రేడ్ మునిసిపాలిటీలు 42 ఉన్నాయి. మొత్తం మునిసిపాలిటీలు 111.

19.4.2 మునిసిపల్ కౌన్సిల్

ప్రతి మునిసిపాలిటీకి దాని అధికారం ఉండే ఒక మునిసిపల్ కౌన్సిల్ ఉంటుంది. ఈ కౌన్సిల్‌లో ఎన్నిక ద్వారా వచ్చిన కౌన్సిలర్స్, పదవిని బట్టి వచ్చిన కౌన్సిలర్లు ఉంటారు. ఎన్నికైన కౌన్సిలర్ల కౌన్సిలర్ల సంఖ్యను నిర్ణయిస్తారు. ఎన్నికైన కౌన్సిలర్ల సంఖ్య 20 నుంచి 50 వరకు ఉంటుంది. జనాభా 30 వేలుకు మించకుండా అంటే 20 మంది కౌన్సిలర్లు, 3 లక్షలకు మించితే 50 మంది కౌన్సిలర్లు ఉంటారు. కౌన్సిలర్ల ఎన్నిక కోసం మునిసిపాలిటీని వార్డులుగా విభజిస్తారు. ప్రతి వార్డు నుండి ఒక్కొక్క సభ్యుని ఎన్నుకుంటారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం (1965) లోని 8వ

BRAOU

నిబంధన ప్రకారం, షెడ్యూల్ కులాలకు, షెడ్యూల్ తెగలకు స్త్రీలకు కొన్ని సీట్లు కేటాయిస్తారు. మొత్తం కౌన్సిల్ సభ్యుల్లో 15 శాతం షెడ్యూల్ కులాలవారికి, 7 శాతం షెడ్యూల్ తెగల వారికి, 9 శాతం స్త్రీలకు, 20 శాతం వెనుకబడిన తరగతుల వారికి సీట్లు కేటాయిస్తారు. ఈ ఎన్నికలలో పాల్గొనడానికి కొన్ని నిబంధనలు ప్రవేశ పెట్టారు. పురపాలక సంఘ ప్రాంతంలో నివసిస్తూ ఓటర్ల జాబితాలో నమోదైన వారందరూ మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటర్లుగా ఉంటారు. మునిసిపాలిటీ ఓటరుగా ఉండే ప్రతి వ్యక్తి కౌన్సిల్ ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హుడు. మరి కొన్ని అర్హత అనర్హతలను కూడా చట్టంలో పొందు పరిచారు. దివాళా తీసినవాడు, కుష్ఠురోగి, న్యాయస్థానాల ద్వారా కొన్ని రకాలైన నేరాలకు శిక్ష అనుభవించినవాడు, మతిభ్రమించినవాడు, ఇటువంటి వ్యక్తులు ఈ కౌన్సిల్ పోటీకి అనర్హులు. మునిసిపాలిటీకి చెల్లించవలసిన బకాయిలు నోటీసు ముట్టిన మూడు నెలలలోపుగా చెల్లించక పోవడాన్ని కూడా అనర్హతగా పరిగణిస్తారు. కౌన్సిల్ సభా కార్యక్రమాలలో వరుసగా మూడు సమావేశాలకు హాజరు కాకపోతే కౌన్సిలర్‌ను అనర్హుడుగా ప్రకటిస్తారు. కౌన్సిలర్ పదవీ కాలం 5 సంవత్సరాలు. పరిస్థితుల ప్రభావాన్ని బట్టి ఈ కాలాన్ని అనివార్య పరిస్థితుల్లో మూడునెలల వరకు లేదా ఎన్నికలు జరిపేవరకు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది.

19.4.3 మునిసిపల్ కౌన్సిల్ సమావేశాలు

మునిసిపల్ ఛైర్మన్ సమావేశాన్ని కనీసం నెలకొకసారైనా ఏర్పాటు చెయ్యాలి. మునిసిపల్ కమీషనర్ ఛైర్మన్‌తో సంప్రదించి సమావేశ కార్య క్రమ పట్టికను తయారు చేస్తారు. కౌన్సిల్‌లోని మూడోవంతు సభ్యులు కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలని కోరితే ఛైర్మన్ ఏర్పాటు చెయ్యాల్సి ఉంటుంది. సాధారణంగా కౌన్సిల్ సమావేశాలు బహిరంగంగానే జరుగుతాయి. మునిసిపల్ పరిపాలనా విషయాలను అధిక సంఖ్యాకులైన కౌన్సిలర్‌ల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయిస్తారు. ఏ తీర్మానంపైనయినా సరి సమానంగా ఓట్లు వస్తే అధ్యక్ష స్థానంలో ఉండే వ్యక్తికి రెండవ ఓటు లేదా కాస్టింగ్ ఓటు ఉంటుంది. కౌన్సిలర్లలో మూడోవంతుమంది సమావేశ పూరక సంఖ్యగా భావిస్తారు. కమీషనర్ మినిట్స్ కాపీని సమావేశం జరిగిన మూడు రోజుల లోపల జిల్లా కలెక్టర్‌కు, మునిసిపల్ పరిపాలనా ప్రాంతీయ డైరెక్టరుకు పంపించాలి. కమీషనర్ అధీనంలో మునిసిపాలిటీకి సంబంధించిన వివరాలన్ని ఉంటాయి. కౌన్సిలర్లు తీర్మానాలను ప్రతిపాదించడం, పరిపాలనా నిర్వహణలోని దుబారా, అశ్రద్ధలను ఛైర్మన్ దృష్టికి తీసుకొని రావడం, సలహాలు ఇవ్వడం మొదలైన పనులు చేస్తారు. ఏ కౌన్సిల్ అయినా తీర్మానాలు చట్ట బద్ధంగా జరపకపోతే, విధులను సక్రమంగా నిర్వహించకపోతే, విధుల నిర్వహణలో తప్పిదాలు దొర్లితే, అధికారాలను దుర్వినియోగం చేస్తే దాన్ని ప్రభుత్వం రెండు సంవత్సరాలకు మించకుండా రద్దుచేయవచ్చు.

19.4.4 అధికారాలు, విధులు

ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1965 లోని 30,31 సెక్షన్‌లో మునిసిపాలిటీలపై అధికారం కౌన్సిల్‌కు ఇవ్వబడింది. మునిసిపాలిటీల కిచ్చిన విధులను అమలు చేసే బాధ్యతను మునిసిపల్ కౌన్సిల్‌కు అప్పగించడం జరిగింది. (1) మునిసిపాలిటీల కార్య క్రమాలన్నింటినీ కౌన్సిల్ రూపొందిస్తుంది. (2) కమీషనర్ నివేదించిన ప్రతిపాదనలను, ప్రాజెక్టులను ఇతర పథకాలను ఆమోదించే అధికారం కౌన్సిల్‌కు ఉంటుంది. (3) ఛైర్మన్ స్వాధీనంలో ఉండే ఏ ప్రత్యాన్నైనా తమ ఎదుట

BRAOU

ప్రవేశపెట్టాల్సిందిగా కౌన్సిల్ కోరవచ్చు. దాన్ని ఛైర్మన్ తప్పక మన్నించాలి. ప్రజా క్షేమం దృష్ట్యా లేదా కౌన్సిల్ దృష్ట్యా ఆ విధంగా చూపించడం భంగకరమని భావిస్తే ఛైర్మన్ ఆ పత్రాన్ని చూపించనవసరం లేదు. (4) వార్షిక పరిపాలనా నివేదికను కౌన్సిల్ జిల్లా కలెక్టరు ద్వారా ప్రభుత్వానికి సమర్పించాలి. కమీషనర్ తయారుచేసిన నివేదికను పరిశీలించి ఆమోదిస్తుంది. నివేదికపై జిల్లా కలెక్టర్ ఏమైనా రిమార్కులు చేస్తే కౌన్సిల్ సమాధానాలిస్తుంది. (5) జిల్లా ప్రజాపరిషత్తు కోరిన మేరకు మునిసిపాలిటీకి సంబంధించిన ప్రణాళికా పథకాలను కౌన్సిల్ పంపిస్తుంది. (6) కౌన్సిల్ మునిసిపల్ ఛైర్మన్‌ను వైస్-ఛైర్మన్‌ను ఉద్యోగ నియామకాల కమిటీ, కంట్రాక్టుల కమిటీలలో ఒక్కొక్క సభ్యుణ్ణి కౌన్సిలర్‌ల నుంచి ఎన్నుకుంటుంది. (7) విధుల నిర్వహణలో ఏమైనా అవకతవకలు సంభవించినపుడు ఆ విషయంపై విచారణ జరిపించుటకు కౌన్సిల్ ఒక కమిటీని నిర్ణయించవచ్చు. (8) మునిసిపాలిటీ ఉపాధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానాన్ని ఆమోదించే అధికారం కౌన్సిల్‌కు ఉంటుంది. ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన అధ్యక్షునిపై ఆ విధమైన తీర్మానాన్ని పెట్టి ఆయనను తొలగించలేరు. (9) ఆస్తిపన్ను, వృత్తిపన్నువంటి కొన్ని పన్నులను కౌన్సిల్ తప్పక విధించాలి. (10) బడ్జెట్‌ను రూపొందించాలి. (11) రుణాలను సేకరిస్తుంది. (12) మునిసిపాలిటీలకు పన్నులు, ఫీజుల ద్వారా రావలసిన బకాయిలను వసూలు చేయడం సాధ్య కాదని భావిస్తే వాటిని కౌన్సిల్ రద్దు చేయవచ్చు. (13) మునిసిపాలిటీ పరిధిలో ఉండే ప్రభుత్వ ఖాళీ స్థలాలలన్నిటిపై ఆక్రమణలు లేకుండా చూడడం (14) వివిధ గ్రేడుల మునిసిపాలిటీల పనులను కాంట్రాక్టుకు ఇచ్చే అధికారం (15) మునిసిపాలిటీ అధికారులకు, ఉద్యోగులకు సంబంధించిన అర్హతలు, సెలవులు, పింఛెన్‌లు, ప్రావిడెంట్ ఫండ్, ప్రవర్తనా నియమావళికి సంబంధించిన నిబంధనలను కౌన్సిల్ రూపొందిస్తుంది. ఇవి చట్ట బద్ధంగా ఉండాలి. (16) మునిసిపాలిటీ ఉద్యోగులపై కమీషనర్ తీసుకొన్న చర్యలపై కౌన్సిల్‌కు అప్పీల్ చేసుకొనే అవకాశం ఉంది.

BRAOU

కౌన్సిల్ విధులు: మునిసిపల్ కౌన్సిల్ విధులు రెండు రకాలు (1) కరణీయ విధులు (2) వైకల్పిక విధులు. కరణీయ విధులనగా తప్పని సరిగా నిర్వహించవలసిన విధులు. త్రాగే నీటి సరఫరా, వీధి దీపాలను అమర్చడం, మురుగునీటి పారుదల సౌకర్యాలు ఏర్పాటు చేయడం, వీధులకు శుభ్రంగా ఉంచడం, చెత్తా చెదారాలను తీసి వేయడం, వీధులను పేర్లు పెట్టడం, పబ్లిక్ భావులను, చెరువులను శుభ్రంగా ఉంచడం, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించడం, ఆసుపత్రులను కట్టించడం, శ్మశాన వాటికలను ఏర్పాటుచేయడం వంటివి కరణీయ విధులు. వైకల్పిక విధులనగా విధులను బట్టి నిర్వహించవలసినవి. పబ్లిక్ ఉద్యాన వనాల నిర్మాణం, గ్రంథాలయాలు, చిత్ర ప్రదర్శన శాలలు, విశ్రాంతి గృహాలు, కుష్టురోగులకు అనాథలకు నివాస సౌకర్యాలు కల్పించడం మొదలయినవి. వైకల్పిక విధుల లోనికి వస్తాయి. కేంద్ర ప్రభుత్వం చిన్న తరహా, మధ్య తరహా పట్టణాలలో పారిశుద్ధ్య కార్యక్రమాల కోసం ఒక పథకం చేపట్టింది. మన రాష్ట్రంలోని 24 పట్టణాలకు ఈ పథకం క్రింద ఆర్థిక సహాయం అందజేస్తుంది.

19.4.5 మునిసిపల్ ఛైర్మన్, వైస్-ఛైర్మన్

మునిసిపాలిటీ ఛైర్మన్ ఎన్నిక విధానం రెండు విధాలు. 1. ప్రత్యక్ష పద్ధతి (2) పరోక్ష పద్ధతి. ప్రజలే అభ్యర్థిని ప్రత్యక్షంగా ఎన్నుకునే విధానాన్ని ప్రత్యక్ష పద్ధతి అంటారు. కౌన్సిలర్స్

ద్వారా జరిగేదాన్ని పరోక్ష పద్ధతి అంటారు. పూర్వం 1964 సమగ్ర చట్టం ద్వారా జిల్లా కలెక్టరు కార్యాలయానికి సంబంధించిన ప్రత్యేక అధికారి ఏర్పాటు చేసిన సమావేశంలో కౌన్సిలర్లు ఛైర్మన్‌ను ఎన్నుకునేవారు. తన ఎన్నిక తర్వాత ఛైర్మన్ కౌన్సిల్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటుచేసి వైస్-ఛైర్మన్ ఎన్నికను జరిపించేవాడు. ఈ ఎన్నిక విధానంలో కొన్ని లోటుపాట్లుండడంవల్ల ఈ చట్టాన్ని సవరించి ప్రత్యక్ష పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. దీనితో ప్రజలు ప్రత్యక్షంగా ఛైర్మన్‌ను ఎన్నుకుంటారు. ఛైర్మన్ పదవికి 1981 నుంచి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. సవరణ చట్టం ప్రకారం మొత్తం రాష్ట్రంలో ఛైర్మన్ పదవుల సంఖ్యలో 6 శాతం షెడ్యూల్డ్ తెగలకు, 15 శాతం షెడ్యూల్డ్ కులాల వారికి, 9 శాతం స్త్రీలకు, 20 శాతం వెనుకబడ్డ తరగతులకు కేటాయించడం అయ్యింది. అయితే అన్ని రకాలకు సంబంధించి ప్రతి జిల్లాలోని ఛైర్మన్ పదవులలో ఇవి 50 శాతం. మునిసిపాలిటీల చట్టం 1965లో ని 47వ సెక్షన్ ప్రకారం ఛైర్మన్‌కు కొన్ని అధికారాలుంటాయి. వాటిని శాసనాధికారాలు, కార్య నిర్వహణాధికారాలు, ఆర్థికాధికారాలు, అత్యవసర అధికారాలుగా విభజించవచ్చు. కార్య నిర్వహణాధికారాల ద్వారా ఛైర్మన్ మునిసిపాలిటీలలో రాజకీయా అధిపతిగా వ్యవహరిస్తాడు. కౌన్సిల్ సమావేశాలను చట్ట బద్ధంగా నిర్వహిస్తాడు. ఉపాధ్యక్షుని ఎన్నిక జరిపిస్తాడు. ఆయనకు శాసనాధికారాలుంటాయి. మునిసిపాలిటీకి సంబంధించిన కార్యకలాపాలను ఛైర్మన్ పేరిటనే నిర్వహిస్తాడు. చట్ట పరంగా కౌన్సిల్‌కు, ప్రభుత్వానికి మధ్య లేక కౌన్సిల్‌కు శాఖాధిపతులకు మధ్య జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలన్ని ఛైర్మన్ పేరుతోనే జరుగుతాయి. ఆయనే నియామకాలు జరుపుతారు. ఛైర్మన్‌కు ఆర్థిక అధికారాలుంటాయి. ఉదాహరణకు మూడో, రెండో గ్రేడు మునిసిపాలిటీల ఛైర్మనులకు రూ. 3000/- లకు మించని కాంట్రాక్టులను ఇచ్చే అధికారం ఉంది. మునిసిపాలిటీ ఛైర్మన్ తన అధికారాల దృష్ట్యా, ప్రజల దృష్ట్యా కొన్ని అత్యవసరాధికారాలు చెలాయిస్తారు. ఏ నిర్మాణపు పనినైనా అత్యవసర పరిస్థితులలో ఖర్చు పెట్టడానికి, ఉత్తర్వులు జారీ చేయడానికి అధికారం ఉంటుంది. వాటిని కౌన్సిల్ ఆమోదించాలి.

BRAOU

19.4.6 మునిసిపాలిటీ కమిటీలు

పరిపాలనా వ్యవహారాలను చక్క బెట్టడానికి ప్రతి మునిసిపాలిటీ లోనూ కమిటీలు ఉంటాయి. 1965 మునిసిపాలిటీల చట్టానికి పూర్వం వివిధ రకాల కమిటీలుండేవి. అందులో నియామకాల కమిటీ, కాంట్రాక్టుల కమిటీ, పన్నులపై అప్పీళ్ళ కమిటీ ముఖ్యమైనవి. 1965 సమగ్ర మునిసిపాలిటీల చట్టం ప్రకారం వివిధ కమిటీల పద్ధతిని తొలగించి వాటి స్థానంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ అనే అధికారయుతమైన ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కమిటీలో సభ్యులుగా ఎన్నికైన ప్రతినిధులుంటారు. మునిసిపాలిటీ కార్యనిర్వాహక అధికారాలను ఈ కమిటీకి సంక్రమింప జేశారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ కమీషనర్‌కు కౌన్సిల్‌కు మధ్య వారధిగా పని చేస్తుంది. ఈ కమిటీలోని సభ్యుల సంఖ్య మునిసిపాలిటీ గ్రేడులను బట్టి ఉంటుంది. ఉదాహరణకు మూడో గ్రేడు మునిసిపాలిటీలోని ఎగ్జిక్యూటివ్ కమిటీలో ముగ్గురు సభ్యులుంటే, ప్రత్యేక సెలక్షను గ్రేడు మునిసిపాలిటీలో 7 గురు సభ్యులుంటారు. వీరి పదవీకాలం ఒక సంవత్సరం. వీరితోపాటు మునిసిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీకి కౌన్సిల్ తీర్మానాలను అమలు జేయడం, నియామకాలు జేయడం, భవనాలు కట్టడానికి అనుమతి నివ్వడం, అధికారుల పనిని అజమాయిషీ చెయ్యడం మొదలయిన బాధ్యతలు, అధికారాలూ ఉంటాయి.

ఎగ్జిక్యూటివ్ కమిటీలో నిర్ణయాలు తీసుకోవడంలో జాప్యం జరగడం, ముఠాతత్వం పెరగడం, లంచగొండి తనం పెరగడం, భవనాలు కట్టడాల లైసెన్సులను మంజూరు చేసే విధానాలలో నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తించడం వంటి అవకతవకలు జరగడం వల్ల వాటిని నివారించుటకు 1971 లో మునిసిపాలిటీల చట్టాన్ని సవరించారు. ఈ సవరణ ద్వారా ఎగ్జిక్యూటివ్ కమిటీని రద్దుచేసి దాని స్థానంలో రెండు రకాల కమిటీలను ఏర్పాటు చేశారు. అవి (1) కాంట్రాక్టుల కమిటీ (2) పేనల్ కమిటీ. కాంట్రాక్టుల కమిటీ పనులకు నిర్వహించడానికి కాంట్రాక్టులు మంజూరు చేస్తుంది. పేనల్ కమిటీకి 100.00 లకు మించిన జీతభత్యాలు కల్గిన మునిసిపల్ సిబ్బందిని నియమించే అధికారం ఉంటుంది.

19.4.7 మునిసిపల్ కమీషనర్

1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టంలోని 56వ సెక్షన్‌లో కమిషనర్ అధికారాలు, విధులు పొందు పరిచారు. 1971 సవరణ చట్టం ద్వారా వీటిని పెంచారు. ఈ అధికారులను, విధులను శాసన పరమైనవిగా, కౌన్సిల్ దత్తత చేసినవిగాన విభజింపవచ్చు. (1) కమీషనర్ ఛైర్మన్‌తో సంప్రదించి కౌన్సిల్ సమావేశాలలో చర్చనీయాంశాలను లేదా ఎజెండాను తయారు చేస్తారు. (2) కౌన్సిల్ సమావేశాలకు హాజరై చర్చలలో పాల్గొంటారు. కౌన్సిలర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తారు. (3) మునిసిపాలిటీ అధికారులపై అజమాయిషీ చేస్తారు. (4) మునిసిపాలిటీ బడ్జెట్‌ను తయారు చేస్తారు. ఆర్థిక వనరులను సమీకరించడానికి బాధ్యత వహిస్తారు. (5) పన్నులు కట్టవలసిన వ్యక్తుల, ఆస్తుల వివరాలు తెలిపే అసెస్‌మెంట్ పుస్తకాలు తయారు చేస్తారు. (6) ఏ వ్యక్తి ఎంతెంత పన్ను చెల్లించాలో నిర్ణయించి నోటీసులు ఇస్తారు. (7) పన్ను విధించటానికి భూమి లేదా బిల్డింగ్ విలువను నిర్ణయిస్తారు. (8) ఆడిట్ పార్టీ వారికి కావలసిన సమాచారాన్ని రికార్డులను అందిస్తారు. (9) తీర్మానాలను అమలు పరచడంలో జరిగిన పురోగతి గురించి కౌన్సిల్‌కు నియమిత కాలిక నివేదికలు అందజేస్తారు. (10) మునిసిపాలిటీకి సంబంధించిన రికార్డులన్నీ తన అధీనంలో ఉంచుకుంటారు. (11) టికెట్ల అమ్మకాన్ని సరిచూడడం కోసం, వినోద స్థలాన్ని తనిఖీ చేయడానికి అధికారం ఉంటుంది. (12) పన్నులు ఫీజులు వసూలు చేయడానికి ఆక్రమణలు తొలగించడానికి అధికారాలుంటాయి. (13) ఛైర్మన్‌కు కావలసిన సలహాలు, సహాయం అందజేస్తారు. (14) మునిసిపల్ ఎన్నికలకు కావలసిన నిర్వహణ, ఓటర్ల జాబితా తయారు చేస్తారు. (15) జనాభా లెక్కల సేకరణలో పనిచేసే ఉద్యోగులకు సాయం చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి జిల్లా అధికారులు ఏర్పాటుచేసే సమావేశాలకు అవసరమైన సాయం చేస్తారు. (16) మునిసిపాలిటీ పరిధిలోని మార్కెట్లను, సినిమా హాళ్ళను తనిఖీ చేస్తారు. (17) నీటి సరఫరా, వీధి దీపాలు అమర్చడం మురుగునీటి పారుదల విషయాలలో పర్యవేక్షణ చేస్తారు. (18) కౌన్సిల్ సమావేశం జరిగిన రెండు, మూడు రోజులలో మినిట్స్ కాపీని జిల్లా కలెక్టరుకు, మునిసిపల్ పరిపాలనా ప్రాంతీయ డైరెక్టర్‌కు పంపిస్తారు. (19) పాఠశాలలను తనిఖీ చేస్తారు. ఇతర అధికారులు మునిసిపాలిటీలో సమర్థవంతమైన పరిపాలనను నిర్వహించుటకు కమీషనర్‌తోపాటు ఇతర అధికారులుంటారు. ఈ అధికారులను రెండు తరగతులుగా విభజింపవచ్చు. 1. రాష్ట్ర ప్రభుత్వం ఉప నియామకం చేయడం ద్వారా నియమితుడైన అధికారులు 2. మునిసిపాలిటీ నియామకం చేసిన అధికారులు. ఉప నియామకం ద్వారా నియమించబడిన వారు

BRAOU

మున్సిపల్ ఇంజనీరు, ఆరోగ్యాధికారి, టౌన్‌ప్లానింగ్ అధికారి. మునిసిపాలిటీచే నియమించబడిన వారు బిల్ కలెక్టరు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, పన్ను వసూలు చేసే అధికారులు, గుమాస్తాలు, ఉపాధ్యాయులు మొదలైనవారు. ఈ అధికారులందరూ మునిసిపాలిటీ పాలనా వ్యవహారాలు అన్ని విధాలా సక్రమంగా జరిగేట్లు చూస్తారు.

19.4.8 మునిసిపాలిటీ ఆదాయ మార్గాలు

1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టంలోని 81,82,83,84 సెక్షన్లలో పన్నులను వసూలు చేయు మార్గాలను గూర్చి వివరంగా పేర్కొన బడింది. ఈ ఆదాయ మార్గాలు నాలుగు విధాలుగా ఉండును. 1. పన్నులు, ఫీజులు, సుంకాలు (2) మార్కెట్లు, అద్దెల ద్వారా వచ్చే ఆదాయం 3. రుణాలు 4. ప్రభుత్వ గ్రాంట్లు. 1. పన్నులు, ఫీజులు, సుంకాలు. ప్రతి మునిసిపాలిటి ఆస్తిపన్ను, వృత్తిపన్ను, వాహనాలపన్ను జంతువులపై పన్నులను విధిస్తుంది. ఈ పన్నులను విధించడానికి పన్నురేటు, దాన్ని ఏ తేదీ నుంచి విధిస్తోంది. మొదలైన వివరాలు పేర్కొంటూ కౌన్సిల్ తీర్మానాన్ని ఆమోదించాలి. మొదటిసారిగా పన్ను విధించేప్పుడు, పన్నురేటు పెంచేటప్పుడు దానికి సంబంధించిన నోటీసును స్థానికంగా సర్కులేషన్‌లో ఉన్న వార్తా పత్రికలలో ప్రకటించాలి.

ఆస్తి పన్నును మునిసిపల్ పరిధిలోగల అన్ని స్థలాల భవనాలపై విధిస్తారు. పబ్లిక్ ప్రార్థనా స్థలాలు, ధర్మ సత్రాలు, పాఠశాలల భవనాలపై ఈ విధమైన ఆస్తిపన్ను విధించరాదు. ఆస్తి కామందు ఉపయోగించే భవనాలు, స్థలాలపై మూలధనం విలువ కోసం కొంత శాతాన్ని గ్రేడెడ్ పద్ధతిపై పన్నుగా విధిస్తారు. బిల్డింగును అద్దెకు ఇచ్చిన స్థలాలపై వార్షిక అద్దె విలువలో కొంత శాతాన్ని గ్రేడెట్ పద్ధతిలో పన్నుగా విధించాలి. వ్యవసాయ ప్రయోజనాలు ఉపయోగించే భూములపై భూమిశిస్తులో కొంత నిష్పత్తిని ఆస్తి పన్నుగా విధిస్తారు. ఆస్తిపన్ను నాలుగు రకాలు (1) సాధారణ లక్ష్యాల కోసం విధించే పన్ను (2) నీటి-మురుగునీటి పారుదల పన్ను (3) దీపాలపన్ను (4) పాకీపన్ను (ప్రయివేట్ స్థలాలలో పాకీ పనులు చేయుటకు విధించు పన్ను) ఈ పన్నులను ఆస్తి యజమాని చెల్లించాలి. ఏ భవనం అయినా 90 రోజులకు తక్కువ కాకుండా ఖాళీగా ఉంటే ఆస్తిపన్నును తిరిగి చెల్లించాలని కోరవచ్చు. వృత్తిపన్నును వ్యక్తులపైనా, కంపెనీలపైనా విధిస్తారు. మునిసిపల్ పరిధిలో 120 రోజులకు తక్కువ లేకుండా ఎవరైనా ఏదైనా వృత్తి లేదా వ్యాపారం చేసి ఉంటే ఈ పన్ను చెల్లించాలి. ఈ రకమైన వృత్తిపన్ను విధించేటప్పుడు వివిధ ఆదాయ మార్గాలనుఉ వర్గీకరణ చేసి గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తారు. ఈ పన్నును సంవత్సరానికి రూ. 250/- లకు మించరాదు.

మునిసిపల్ పరిధిలో తిరిగే వాహనాలు బండ్లపై పన్నును విధిస్తారు. ఈ పన్నురేటు సాధారణంగా షెడ్యూల్‌లో కనబరచిన గరిష్ఠ పరిమితికి మించరాదు. వీటి యజమానులు సంవత్సరానికి ఒకసారి మునిసిపాలిటీలో రిజిష్టర్ చేయించుకోవాలి.

మునిసిపల్ పరిధిలో గల ఏనుగులు, ఒంటెలు, కుక్కలు, గాడిదలు, పందులు మొదలైన జంతువులపై ఈ పన్ను విధిస్తారు. షెడ్యూల్‌లో చూపిన గరిష్ఠ పరిమితికి మించి ఈ పన్ను విధించరాదు.

BRAOU

(5) అడ్వర్టయిజ్ మెంటు పన్ను: ఈ పన్నును మునిసిపల్ కౌన్సిల్ ఇష్టపడితే విధించవచ్చు. విధించేముందు సాధారణంగా ప్రభుత్వం నుండి అనుమతి పొందాలి.

(6) ఆస్తి మార్పిడిపై పన్ను: ఈ పన్నును ఆస్తి మార్పిడి సుంకంపై సర్ ఛార్జ్ రూపంలో విధిస్తారు.

(7) ఫీజులు: మునిసిపాలిటీకి ఫీజులు వసూలు చేయడం ద్వారాను, లైసెన్స్ ఫీజుల ద్వారా కూడా ఆదాయం వస్తుంది.

2. మార్కెట్లు, అద్దెల ద్వారా వచ్చే ఆదాయం: మునిసిపాలిటీ పరిధిలో నిర్వహించే మార్కెట్‌లో నిత్యావసర వస్తువులు అమ్మడానికి ఫీజులు వసూలు చేస్తారు. దూకాణాలను ఉపయోగించుకొనేందుకు అద్దెను నిర్ణయిస్తారు. మార్కెట్లలోని దళారులపై లైసెన్స్ ఫీజును విధిస్తారు. మునిసిపల్ స్థలాలనుగాని, షాపులను గాని అద్దెకు ఇస్తారు. ఈ విధంగా మునిసిపాలిటీకి ఆదాయం వస్తుంది.

3. రుణాలు: మునిసిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించుటకు రుణాలను సేకరిస్తారు. ఈ విధంగా సేకరించే రుణాలకు ప్రభుత్వం హామీ ఉండాలి. ప్రభుత్వం గరిష్ట పరిమితిని, ఇతర షరతులను నిర్ణయిస్తుంది. జీవిత భీమా, బాంకులు మొదలగు వాటి ద్వారా మునిసిపాలిటీలకు రుణాలను మంజూరు అవుతాయి. ఈ విధంగా సేకరించిన రుణాలను సాధారణంగా నీటి సరఫరా పథకాలు, మురుగునీటి పారుదల పథకాలు మొదలైన వాటిని ఉపయోగిస్తారు.

4. గ్రాంటులు: మునిసిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం, ఉద్యోగుల జీత భత్యములు చెల్లించడం మొదలైన విషయాల్లో ప్రభుత్వం గ్రాంటులను మంజూరు చేస్తుంది. ఆంధ్ర ప్రాంతంలోని మునిసిపాలిటీలను పాఠశాలల నిర్వహణకోసం, విద్యా గ్రాంటును మంజూరు చేస్తున్నారు. ప్రజారోగ్యానికి సంబంధించి కూడా గ్రాంట్లు ఇస్తున్నారు. మునిసిపల్ ఉద్యోగుల కరువు బత్తెం పెంచడానికయ్యే ఖర్చుల కోసం ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేస్తుంది.

మునిసిపల్ నిధి: పైన వివరించిన ఆదాయ మార్గాల ద్వారా వచ్చే ద్రవ్యమంతా మునిసిపల్ నిధిగా ఏర్పడుతుంది. ఈ ద్రవ్యాన్ని శాసనాను సారంగా మునిసిపల్ పరిపాలనా వ్యవహారాలను చక్కబెట్టటకు, లక్ష్యాల సాధనం కోసం ఖర్చు చేస్తారు.

మన రాష్ట్రంలో మునిసిపాలిటీని పెరుగుతున్న వ్యయానికి తగినంతగా ఆర్థిక వనరులు లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. మానిసిపాలిటీలకు వచ్చే ఆదాయంలో 60 శాతం ఉద్యోగుల జీత భత్యాలకు ఉపయోగిస్తున్నారు. 5 నుంచి 10 శాతం ఆదాయాన్ని రుణాలు తిరిగి చెల్లించడానికి, చెల్లింపులకు వినియోగిస్తున్నారు. మిగిలిన మొత్తాన్ని పౌర సేవలనుగాను ఉపయోగిస్తున్నారు. 5 మునిసిపాలిటీలు పౌర సేవలకు గాను ఉపయోగించే నిధులు తక్కువగా ఉండడంవల్ల, సేవలను పూర్తిగా అందించలేక పోతున్నాయి. మునిసిపాలిటీల భవిష్యత్తు సురక్షితంగా ఉండడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత సాయం చేయాలి. అప్పుడే స్థానిక సంస్థలు నిజమైన ప్రజాస్వామ్య సంస్థలుగా వ్యవహరించ గలుగుతాయి.

BRAOU

19.5.0 నగర పాలక సంస్థలు

భారత దేశంలో నగర పాలక సంస్థను (కార్పొరేషన్) మొట్ట మొదటి సారిగా మద్రాసు నగరంలో 1688 లో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత 1726 లో బొంబాయి, కలకత్తా నగరాలలో కూడా ప్రవేశపెట్టారు. ప్రస్తుతం దేశంలో 73 నగరాలలో నగర పాలక సంస్థలు ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం మూడు కార్పొరేషన్లున్నాయి. 1. హైదరాబాదు 2. విజయవాడ 3. విశాఖపట్టణం. విశాఖపట్టణం 1979 లోనూ, విజయవాడ నగర పాలక సంస్థ 1981 లోనూ స్థాపించబడినాయి. హైదరాబాద్ నగర పాలక సంస్థ పాలనా పద్ధతిని క్షుణ్ణంగా తెలుసుకుంటే మిగిలిన రెండు నగర పాలక సంస్థల పాలనను అర్థం చేసుకోవచ్చు. హైదరాబాదు నగరపాలక సంస్థ భారతదేశంలో 5వ స్థానంలో ఉంది. మన రాష్ట్రానికి హైదరాబాదు రాజధాని నగరం కావడంవల్ల దీనికి ఒక విధమైన ప్రత్యేక స్థానం చరిత్రలో ఉంది. కనుక హైదరాబాద్ నగర పాలన సంస్థ చారిత్రక పరిణామాన్ని కూడా తెలుసుకోవలసిన అవసరం ఉంది.

హైదరాబాద్ ఆచార వ్యవహారాలలోనూ, వేషభాషలలోనూ ఉత్తర దక్షిణ భారతాలకు వంతెన లాంటిదని చెప్పవచ్చు. శతాబ్దాలుగా వివిధ మతాలను అవలంబించే, విభిన్న భాషలకు మాట్లాడే ఈ నగర ప్రజలలో ఒక విధమైన జాతి విభేద రహితమైన వైఖరి నెలకొంది. చాలామంది ప్రజలకు తమ మాతృభాషతోపాటు ఒకటి రెండు, భాషలు కూడా వచ్చి ఉంటాయి. ప్రజలు తెలుగు, ఉర్దూ, హిందీ, మరాఠీ, కన్నడ భాషలు మాట్లాడే వారు కనుక ఈ నగరాన్ని పంచవేణీ సంగమం, అన్నారు. 'సంస్కృతుల సమ్మేళనం' కలిగిన నగరంగా స్వర్గీయ బూర్గుల రామకృష్ణారావు వర్ణించారు. అనేక విధాలైన చారిత్రక స్థలాలు ఈ నగరంలో ఉన్నాయి. సరస్సులు, పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, జాతీయ పరిశోధనాగారాలు, బోధనా సంస్థలు, రాష్ట్రపతి దక్షిణాది నివాస స్థానం, దక్షిణ మధ్య రైల్వే కేంద్ర కార్యాలయం మొదలైనవి ఎన్నో ఉన్నాయి. హైదరాబాద్ నగరం అన్నివైపులా విస్తరించి ఉన్నది. ఈ విధంగా అభివృద్ధి చెందుతున్న నగర చారిత్రక ఘట్టాలను గూర్చి తెలుసుకుందాం.

BRAOU

గోల్కొండ సామ్రాజ్యానికి చెందిన బదవ రాజయిన కులీ కుతుబ్‌షా 1589 లో గోల్కొండ కోటకు ఆరుమైళ్ళ దూరంలో మూసీనదికి దక్షిణపు ఒడ్డున హైదరాబాద్ నగరాన్ని స్థాపించారు. ఆనగరాన్ని తన ప్రియురాలైన హైదర్‌మహల్ (భాగమతి) పేరున భాగ్‌నగర్ అని వ్యవహరించారు.

ఈ నగరానికి 1869 వరకు స్థానిక సంస్థ లేదు. 1869 లో 22 చదరపు మైళ్ళు సరిహద్దులతో మొట్ట మొదటిసారిగా హైదరాబాద్ మునిసిపల్ బోర్డును స్థాపించారు. ఆ బోర్డులో ప్రభుత్వం నామినేట్ చేసిన ఒక ప్రెసిడెంట్, రాజవంశీయులు, జమిందార్లు, జాగీరుదార్లు నియమించిన ఆరుగురు సభ్యులుండేవారు. 1890 లో చాదర్‌ఘాట్ మునిసిపల్ బోర్డు అనే అదనపు మునిసిపల్ బోర్డు స్థాపించారు. ఈ రెండు బోర్డులను 1933 లో విలీనం చేసి హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు చట్టబద్ద ప్రతిపత్తి కల్పించడం జరిగింది. ఆ ప్రతిపత్తి నేటి నగర పాలన సంస్థకు ప్రాతిపదిక. అప్పటి నగర పాలక సంస్థ పరిధి 32 చ.మై. కాగా సభ్యుల సంఖ్య 38. సభ్యులలో 13 మంది మాత్రమే

ఎన్నికైనవారు. 1942 సంవత్సరంలో కార్పొరేషన్‌కు, ప్రభుత్వాది కారులకు మధ్య బేధాభిప్రాయాలు రావడంవల్ల నగర పాలక సంస్థ ఎన్నో ఇబ్బందులకు గురికావలసి వచ్చింది. ఆకారణం చేత నగర పాలక సంస్థను రద్దుచేసి మునిసిపల్ పరిపాలనకు సంబంధించిన అధికారాలన్నీ నియమించబడిన ఒక అధికారికి అప్పగించారు. పోలీసు చర్య అనంతరం 1950 లో హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టాన్ని ఆమోదించడం జరిగింది. దాని ఆధారంగా 1951 లో హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలలో రెండు వేరు వేరు నగర పాలక సంస్థలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర పాలక సంస్థలో 66 మంది కౌన్సిలర్‌లు ఉండేవారు. అందులో 60 మంది ఎన్నుకోబడినవారు 6 గురు ప్రభుత్వం చేత నామినేట్ చేయబడినవారు. దాని అధికారాలు 62 చ. మై. పరిధికి విస్తరించాయి. ఈ చట్టంలోని లోపాలను సవరించి 1955లో హైదరాబాద్ నగర పాలక సంస్థ చట్టాన్ని ఆమోదించారు. ఈ చట్టం ఈ రెండు నగరాలకు విస్తృత ప్రాతిపదికపై శాసన పరమైన పునాదిని కల్పించింది. విధాన నిర్ణయానికి, విధానాన్ని అమలు పరచడానికి మధ్య భేదాన్ని కూడా గుర్తించింది. ఈ చట్టం నగర పాలక సంస్థకు తగు అధికారాలను సంక్రమింపజేసింది. 66 మంది కౌన్సిలర్లు ఎన్నికయ్యే టందుకు వీలు కల్పించడమైంది. 1955 చట్టం ప్రకారం ఈ రెండు నగర పాలక సంస్థలు నాలుగింట మూడు వంతుల మెజారిటీతో తీర్మానాన్ని ఆమోదిస్తే వాటిని విలీనం చేయడానికి వీలుంది. ఆచరణలో పెట్టుటకు సాధ్యపడనందువల్ల ఆచట్టాన్ని సవరించి 1960 ఆగష్టు 3వ తేదీన ఈ రెండు మగర పాలక సంస్థలను విలీనం చేసి, హైదరాబాద్ నగర పాలక సంస్థ ను ఏర్పాటు చేశారు. ఇది 1970 వరకు కొనసాగింది. అయితే ఈ చట్టంతో ఒక ప్రత్యేక అధికారిని నియమించారు. ఈ ఏర్పాటు 1986 వరకు కొనసాగింది. 1986 లో అంటే దాదాపు 15 సంవత్సరాల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నగర పాలక సంస్థకు ఎన్నికలు జరిపించి ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పింది.

BRAOU

19.5.1 హైదరాబాద్ నగర పాలక సంస్థ

హైదరాబాద్ నగర పాలక సంస్థ వ్యవస్థలో కౌన్సిల్, స్థాయి సంఘం, కమీషనర్ అనే మూడు ముఖ్యమైన అంగాలున్నాయి. కౌన్సిల్ పర్యాలోచన సంస్థగా, విధానానికి సంభందించిన ముఖ్య నిర్ణయాలు చేస్తుంది. స్థాయి సంఘానికి నగర పాలక సంస్థ పరిపాలనతో ఎంతో సన్నిహిత సంబంధం ఉంది. కమీషనర్ తీర్మానాలను అమలు పరుస్తారు. ఆ ముడు అంగాల గూర్చి విపులంగా తెలుసుకుందాం.

నగర పాలక సంస్థ కౌన్సిల్: హైదరాబాద్ నగరపాలక సంస్థ చట్టం (1955) ప్రకారం కౌన్సిల్‌లో 94 మంది సభ్యులుండాలి. అందులో 66 మందిని హైదరాబాద్ నుంచి, 28 మందిని సికింద్రాబాద్ నుంచి ఎన్నుకుంటారు. హైదరాబాద్, సికింద్రాబాద్ నియోజక వర్గాల నుంచి ఎన్నుకోబడిన అసెంబ్లీ, పార్లమెంట్ సభ్యులు పదవీరీత్యా కౌన్సిల్‌లో సభ్యులుగా ఉంటారు. మొత్తం కౌన్సిలర్‌ల సంఖ్యలో షెడ్యూల్డ్ కులాలవారికి 15 శాతం, షెడ్యూల్డ్ తెగలవారికి 6శాతం, స్త్రీలకు 9 శాతం, వెనుకబడిన తరగతుల వారికి 20 శాతం సీట్లు కేటాయించబడ్డాయి. కౌన్సిలర్‌ల నిమిత్తం నగరాన్ని కొన్ని వార్డులుగా విభజించారు. ప్రతి వార్డు నుండి ఒక కౌన్సిలర్ ఎన్నుకోబడతాడు. కౌన్సిల్ కాలపరిమితి ఐదు సంవత్సరాలు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కాలపరిమితిని మరొక సంవత్సరం పొడిగించవచ్చు.

1986 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థ ఆవరణ చట్టాన్ననుసరించి నగర పాలక సంస్థ ఎన్నికలను పార్టీ ప్రతిపదికపై జరపాలని నిర్ణయించారు. ఈ సవరణ చట్టం ద్వారా ఓటర్లకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఓటు హక్కును కల్పించడమైనది. ఈ సవరణ చట్టం ప్రకారం కొన్ని అర్హతలు ప్రవేశపెట్టబడినవి (1) 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు చేసే హక్కు ఉంది. (2) ఒక నియోజక వర్గపు ఓటర్ల జాబితాలో నమోదైన వ్యక్తి ఇతర నియోజక వర్గం నుండి కౌన్సిలర్‌గా పోటీ చేయవచ్చు. (3) కౌన్సిలర్‌గా పోటీ చెయ్యడానికి వయస్సు 21 సంవత్సరాలకు తక్కువ ఉండకూడదు. చట్టం కొన్ని అనర్హతలను కూడా ప్రవేశ పెట్టింది. 1. న్యాయస్థానాలలో నేరానికి సంబంధించిన శిక్ష పొందిన వ్యక్తులు కౌన్సిలర్‌గా పోటీచేయుటకు అనర్హులు. 2. అలాగే దివాలా తీసిన వ్యక్తులు 3. మతి భ్రమించిన వ్యక్తులు పోటీకి అనర్హులు. కౌన్సిలర్‌గా ఎన్నికైన తర్వాత పైన పేర్కొనబడిన అనర్హతలను పొందినా, నగరంలో నివసించక పోయినా, కౌన్సిల్ సమావేశాలకు వరుసగా మూడుసార్లు, హాజరు కాకపోయినా కౌన్సిలర్‌లు తమ సభ్యత్వాన్ని కోల్పోతారు. నగర పాలక సంస్థకు బాకీ వడిన పైకాన్ని నోటీసు అందిన మూడు నెలల లోపల కట్టకపోయినా కౌన్సిలర్ తన సభ్యత్వాన్నీ కోల్పోతాడు.

కౌన్సిల్ సమావేశ ప్రక్రియలు: ఆంధ్రప్రదేశ్ నగర పాలక సంస్థల చట్టం - 1955 - 88 సెక్షన్‌లో సమావేశ ప్రక్రియలను గూర్చి వివరాలు పొందుపరిచారు. సాధారణ ఎన్నికలు ప్రకటించిన నెల రోజుల లోల నగర పాలక సంస్థ కౌన్సిల్ ప్రథమ సమావేశాన్ని కమీషనర్ ఏర్పాటు చేయ్యాలి. కౌన్సిల్ సభ్యులలో ఒకరిని మేయర్‌గానూ, మరొకరిని డిప్యూటీ మేయర్‌గానూ ఎన్నుకుంటారు. మేయర్ సూచన ప్రకారం కౌన్సిల్ రెండుసార్లు సమావేశ మవుతుంది. మొత్తం కౌన్సిలర్‌లలో $\frac{1}{6}$ వంతుగానీ, స్థాయి సంఘ సభ్యులలో నలుగురికి తక్కువ కాకుండా గానీ వ్రాత మూలకంగా కోరితే నగరపాలక సంస్థ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయ్యాల్సి ఉంటుంది. కౌన్సిల్ సమావేశాలకు మేయర్ అధ్యక్షత వహిస్తారు. మేయర్ హాజరు లేకపోతే డిప్యూటీ మేయర్ అధ్యక్షత వహిస్తారు. ఈ ఇద్దరూ హాజరు కానపుడు స్థాయి సంఘం ఛైర్మన్ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. సమావేశాలు జరపడానికి మొత్తం సభ్యుల్లో $\frac{1}{3}$ వంతు మందిని సమావేశ పూరక సంఖ్యగా పరిగణిస్తారు. సమావేశాలు బహిరంగంగానే జరుగుతాయి. కమీషనర్ సమావేశాలకు హాజరవుతాడు. కానీ ఓటు చేసే హక్కు ఉండదు. నగర పాలక సంస్థకు చెందిన ఏ అధికారినైనా సమావేశానికి హాజరు కావల్సిందిగా కౌన్సిల్ కోరవచ్చు. సమావేశ కార్యక్రమాన్ని కౌన్సిలర్‌లకు ముందుగా మునిసిపల్ సెక్రటరీ తెలుపుతాడు. దానిని సాధారణంగా స్థానిక దిన పత్రికలలో కూడా ప్రకటిస్తారు.

19.5.2 కౌన్సిల్ అధికారాలు - విధులు

ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల చట్టం 1955 లో ని 1112, 145, 149, 155, 156, 203, 585, 586 సెక్షన్ల ప్రకారం చట్ట పరంగా కౌన్సిల్ అధికారాలు, విధులు పేర్కొన బడినాయి.

1. కమీషనర్ స్వాధీనంలోగానీ, అతని క్రింద పనిచేసే ఏ ఇతర అధికారిచర్దగాని ఉన్న ఏ పత్రాన్నైనా, రికార్డునైనా తమకు చూపెట్టాల్సిందిగా కౌన్సిల్ కమీషనర్‌ను కోరవచ్చు. ఆ విధంగా చూపెట్టడం కార్పొరేషన్ లేదా ప్రజల క్షేమం దృష్ట్యా భంగ కరమని కమీషనర్ భావిస్తే, ఆ విషయాన్ని మేయర్ తుది నిర్ణయానికి వదలాలి.

BRAOU

2. నగర పాలనకు సంబంధించి అవసరమైన తీర్మానాలను రూపొందించి ఆమోదించే అధికారం కౌన్సిల్‌కు ఉంటుంది. తీర్మానాల రూపకల్పన విషయంలో కమీషనర్ అన్ని విధాలుగా తోడ్పడుతాడు. అంతేకాకుండా నగర పాలనకు అవసరమైన ఉప శాసనాలను ఇతర నియమ నిబంధనలను ఆమోదించే అధికారం కూడా కౌన్సిల్‌కు ఉంటుంది. కౌన్సిల్ లోని అధిక సంఖ్యాకుల ఆమోదం పొందిన తర్వాతనే కౌన్సిల్ విధాన ప్రతిపాదనలను ఆమోదిస్తుంది.

3. నగర పాలక సంస్థ కమిటీ లేదా ఉప కమిటీల సమావేశాలకు సంబంధించిన సంగ్రహాన్ని లేదా వాటికి అధికారం ఉన్న విషయాలకు సంబంధించిన నివేదికను చూపెట్టాల్సిందిగా నగరపాలక సంస్థ కోరితే దానిని చూపించాలి.

4. ప్రజాక్షేమం దృష్ట్యా ఏనమస్యనైనా చర్చించేందుకు కౌన్సిల్‌కు అధికారం ఉంటుంది.

5. మేయర్‌ను, డిప్యూటీ మేయర్‌ను, స్థాయి సంస్థ సభ్యులను కౌన్సిల్ ఎన్నుకుంటుంది.

6. నగర పాలక సంస్థలోని కొన్ని తరగతుల అధికారులను, సిబ్బందిని నియమించే అధికారం కౌన్సిల్‌కు ఉంటుంది. వారి జీత భత్యాలను నిర్ణయించడం, నియమనిబంధనలు, క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన ప్రవర్తనా నియమాళిని రూపొందించే అధికారం కౌన్సిల్‌దే.

7. నగర పాలక సంస్థలో గల వివిధ శాఖలు చేపట్టిన పనులను తనిఖీ చేసే అధికారం కౌన్సిల్‌కు ఉంటుంది.

8. నగర పాలక సంస్థ పరిధిలో అభివృద్ధి కార్య కలాపాలు నిర్వహించే ప్రభుత్వం నుంచిగాని ఆర్థిక సంస్థల నుంచిగాని వడ్డీకి రుణాలను సేకరించే అధికారం కౌన్సిల్‌కు ఉంటుంది.

9. నగర పాలక సంస్థ విధించే పన్నులు, సుంకాలు మొదలైన వాటికి సంబంధించిన నియమ నిబంధనలను కౌన్సిల్ నిర్ణయిస్తుంది.

10. తయారుచేసిన బడ్జెట్ కౌన్సిల్ ఆమోదం పొందాలి.

11. నగర పాలక సంస్థ చట్టాలను అతిక్రమించిన వారిపైన అపరాధులపైన సుంకాలు, విధించే అధికారం కౌన్సిల్‌కు ఉంటుంది. చట్టం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన కట్టడాలను కూలదోసే అధికారం కూడా కౌన్సిల్‌కు ఉంది.

12. కౌన్సిల్‌కు ఆస్తులు సేకరించడం, విక్రయించడం మొదలయిన విషయాలలో అధికారం ఉంది.

కౌన్సిల్ విధులు: నగర పాలక సంస్థ రెండు రకాల విధులను నిర్వహిస్తుంటుంది. 1 కరణీయవిధులు. 2. వైకల్పిక విధులు. నగర పాలక సంస్థ తప్పక నిర్వర్తించవలసిన వాటిని కరణీయ విధులని అంటారు. అవసరాన్ని బట్టి బడ్జెట్‌ను బట్టి నిర్వర్తించే వాటిని వైకల్పిక విధులంటారు.

కరణీయ విధులు ఏమనగా 1. నగర పరిమితులను నిర్ణచించే సరిహద్దు గుర్తులను ఏర్పాటు చేయడం. 2. వీధులను శుభ్రపరచడం 3. వీధి దీపాలను అమర్చడం 4. వీధులకు పేర్లు పెట్టడం ఇండ్లకు నెంబర్లు వేయడం. 5. మురుగు నీటి పారుదల సౌకర్యం కల్పించుట. 6. అప్రియ,

BRAOU

అపాయకర వ్యాపారాలను, అలవాట్లను నియంత్రించడం 7. శ్మశాన వాటికలు ఏర్పాటు చేయడం. 8. పబ్లిక్ మార్కెట్‌లను, పశువధ శాలలను కట్టించి నిర్వహించడం. 9. బండెల దొడ్లను నిర్వహించడం 10. జనన మరణాల రిజిస్ట్రేషన్ 11. అంటురోగాలు ప్రబలకుండా నివారణా చర్యలను తీసుకోడం. 12. అపాయకరమైన కట్టడాలను, స్థలాలను తొలగించడం 13. వీధులకు ఆటంకాలను తొలగించడం మొదలైనవి.

వైకల్పిక విధులు 1. పబ్లిక్ ఉద్యాన వనాలను నిర్మించడం 2. గ్రంధాలయాలను నిర్మించడం 3. వస్తు ప్రదర్శన శాలలను నిర్మించడం 4. అనాధ శరణాలయాలను నిర్మించడం 5. వికలాంగులకు, అనాధలకు పునరావాస చర్యలను చేపట్టడం 6. ఆహారం, నీరు, మందులను పరీక్షించడానికి ప్రయోగ శాలలను ఏర్పాటు చేయడం 7. ఈత కొలనులను ఏర్పాటు చేయడం మొదలగునవి.

19.5.3 మేయర్, డిప్యూటీ మేయర్

మేయర్: ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటి చట్టం - 1955లోని 90A సెక్షన్ ప్రకారం ఎన్నికల తర్వాత జరిగే ప్రథమ సమావేశంలో కౌన్సిలర్లందరూ కలిసి తమలో ఒకరిని మేయర్‌గా ఎన్నుకుంటారు. ఆయన పదవీ కాలం ఒక సంవత్సరం. మేయర్‌ను పదవినుండి తొలగించే విషయమై చట్టంలో ఏ విధంగా పేర్కొనబడలేదు. కానీ ఆయన నగర పాలక సంస్థ కౌన్సిల్‌కు వ్రాత మూలకంగా నోటీసు ఇచ్చి తన పదవికి రాజీనామా చేయవచ్చు. కౌన్సిల్ ఆమోదించిన తేదీ నుంచి రాజీనామా అమలులోకి వస్తుంది. చట్టపరంగా మేయర్‌కు కొన్ని అధికారాలు, విధులు ఉన్నాయి. 1. కౌన్సిల్ సమావేశాలకు మేయర్ అధ్యక్షత వహిస్తారు. సమావేశాలను సక్రమంగా నిర్వహిస్తారు. 2. మేయర్ నగరానికి ప్రథమ పౌరుడు. నగర ప్రథమ పౌరుడుగా నగరాన్ని దర్శించడానికి వచ్చే ప్రముఖులకు చేసే పౌరసన్మాన కార్య క్రమాలకు అధ్యక్షత వహిస్తారు. 3. నగరంలో జరిగే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల వంటి కార్యక్రమాలలో పాల్గొంటారు. 4. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి తగిన చర్యలు తీసుకుంటారు.

BRAOU

మేయర్‌కు కార్య నిర్వహణాధి కారాలుండాలని కోరుతున్నారు. అవి లేకనే ఆయన పౌరులకు పెద్దగా సేవ చేయలేక పోతున్నారని అంటున్నారు. అఖిల భారత మేయర్‌ల సమ్మేళనాలల్లో మేయర్ పదవికి ఎన్నో అధికారాలివ్వాలని తీర్మానాల్ని ఆమోదించారు. 1990లో బరోడాలో జరిగిన మేయర్ సమావేశాలల్లో కూడా ఈ అధికారాల విషయమై తీర్మానాన్ని ఆమోదిస్తున్నారు. 1990 లో జరిగిన మేయర్ సమావేశాలల్లో కూడా ఈ అధికారాల విషయమై తీర్మానాల్ని ఆమోదించారు. నగరానికి ప్రథమ పౌరుడు గావున చట్ట పరంగా ఎన్నో అదికారాలు కల్పించాలి.

డిప్యూటీ మేయర్: డిప్యూటీ మేయర్ ఎన్నికకోసం ఏర్పరచిన సమావేశానికి మేయర్ అధ్యక్షతన వహిస్తారు. ఆ సమావేశాలలో కౌన్సిలర్‌లు తమలో ఒకరిని డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకుంటారు. ఆయన పదవీకాలం ఒక సంవత్సరం. మేయర్ పదవికి ఖాళీ ఏర్పడినపుడు తిరిగి క్రొత్త మేయర్ ఎన్నికయ్యేంత వరకు ఆ పదవీ బాధ్యతలు డిప్యూటీ మేయర్‌కు సంక్రమిస్తాయి. మేయర్ వరసగా 15 రోజులు నగరంలో లేక పోయినా లేదా అస్వస్థతగా ఉన్నా సభా సమావేశాలకు డిప్యూటీ

మేయర్ అధ్యక్షత వహిస్తారు. డిప్యూటీ మేయర్ తన పదవికి రాజీనామా చేయదలిస్తే మేయర్‌కు ఆ పత్రాన్ని సమర్పిస్తారు.

19.5.4 నగర పాలక సంస్థ కమిటీ పద్ధతి

హైదరాబాద్ నగర పాలక సంస్థలో కౌన్సిలర్ల సంఖ్య ఎక్కువగా ఉండడంవల్ల కూలంకషంగా చర్చించి నిర్ణయం తీసుకోవడం చాలా కష్టమైంది. అంతేకాకుండా సభ్యులందరి అన్ని రంగాలలో ఆసక్తి లేకపోవచ్చు. నిజానికి అన్ని విషయాలను పరిశీలించాలంటే కౌన్సిల్ తరచు సమావేశాలను ఏర్పాటుచేసి ఎక్కువ కాలాన్ని వినియోగించాల్సి ఉంటుంది. కాబట్టి కమిటీ పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. హైదరాబాద్ నగర పాలక సంస్థలో మూడు రకాల సంఘాలున్నాయి. 1. స్థాయీ సంఘం 2. ప్రత్యేక సంఘాలు 3. తాత్కాలిక సంఘాలు. ఈ మూడు విధాల సంఘాలలో స్థాయీ సంఘం చట్ట పరమైంది. ఈ సంఘానికి నగరపాలక వ్యవహారాలను చూసే ప్రత్యేక బాధ్యతను అప్పగించడం జరిగింది. పైగా హైదరాబాద్ నగరపాలిక యొక్క చట్టబద్ధమైన అధికార వ్యవస్థలో స్థాయీ సంఘం ఒకటి. స్థాయి సంఘం నిర్మాణం, అధికారాలు, విధులను గూర్చి తెలుసుకుందాం.

స్థాయి సంఘం: చట్ట పరంగా స్థాయీ సంఘంలో 20 మంది సభ్యులుంటారు. అందులో 12 మంది హైదరాబాద్ నగరానికి 8 మంది సికింద్రాబాద్ నగరానికి చెందినవారై ఉండాలి. నగర పాలక సంస్థకు ఎన్నికల తర్వాత ఏర్పాటు చేసే మొదటి సమావేశంలో కౌన్సిలర్లు స్థాయి సంఘం సభ్యులను ఎన్నుకుంటారు. వారిలో నగం మంది ప్రతి రెండు సంవత్సరాలకు పదవీ విరమణ చేస్తారు. కాబట్టి స్థాయి సంఘపు సభ్యుల పదవీకాలం రెండు సంవత్సరాలు. అయితే మొట్టమొదటిసారి ఎన్నికయ్యే 20 మందిలో 10 మంది పదవీకాలం ఒక సంవత్సరం మాత్రమే ఉంటుంది. ఏ పదిమంది సభ్యులు పదవీ విరమణ చేయవలసి ఉంది లాటరీ ద్వారా నిర్ణయిస్తారు. ప్రతి సంవత్సరం స్థాయి సంఘం తన సభ్యుల్లో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకుంటుంది. మరల చైర్మన్ నియామకం జరిగే వరకు ఆయనే స్థాయి సంఘం చైర్మన్‌గా ఉంటారు. స్థాయి సంఘం సభ్యత్వాన్ని కోల్పోతే చైర్మన్ పదవీ విరమణ చెయ్యాలి.

స్థాయి సంఘం సమావేశాలు: స్థాయి సంఘం సమావేశాలు నగర పాలక వ్యవస్థ ప్రధాన కార్యాలయంలో వారానికొకసారి తప్పకుండా జరగాలి. ఎన్నికల తర్వాత జరిగే మొదటి సమావేశాన్ని కమీషనర్ ఏర్పాటు చేస్తాడు. ఏదైనా ముఖ్యమైన విషయాన్ని పరిశీలించడానికి కమీషనర్ అభ్యర్థనపై చైర్మన్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయవచ్చు. ఈ ప్రత్యేక సమావేశం సుమారు 24 గంటల లోపున ఏర్పాటు జరగాలి. సభ్యులలో నగం మందిని పూరక సంఖ్యగా పరిగణిస్తారు. సమావేశంలో చర్చనీయాంశాలను మెజారిటీ ఓటుతో నిర్ణయించడం జరుగుతుంది. ఓట్లు సమానంగా వస్తే చైర్మన్‌కు నిర్ణయాక ఓటు వేసే అధికారం ఉంటుంది. ఏ విషయాన్నైనా చర్చించడానికి ఉప సంఘాలను ఏర్పాటు చేసే అధికారాన్ని స్థాయి సంఘానికి దత్తత చేయవచ్చు. స్థాయి సంఘం సమావేశాలకు కమీషనర్ హాజరై చర్చల్లో పాల్గొనవచ్చు. కాని ఓటువేసే హక్కుమాత్రం లేదు. స్థాయి సంఘం నగర పాలక సంస్థలో పనిచేసే ఏ అధికారినైనా సమావేశాలకు హాజరు కావల్సిందని కోరవచ్చు.

BRAOU

స్థాయి సంఘం అధికారాలు, విధులు: ఆంధ్ర మునిసిపాలిటీ చట్టం 1955లో 184, 187 ల సెక్షన్‌లో స్థాయి సంఘం అధికారాలు, విధులు పేర్కొన బడినవి.

1. నగర పాలక సంస్థ పరిపాలన సమర్థవంతంగా జరగడానికి అవసరమైన నిబంధనలను తయారు చేసే అధికారం స్థాయి సంఘానికి ఉంటుంది.

2. నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న పనుల తీరు తెన్నులపై పర్యవేక్షణ చెయ్యడం, దాని కోసం అధికారుల నుంచి తగిన సమాచారాన్ని పొందడం.

3. నగర పాలక సంస్థ జమా ఖర్చులు పరిశీలించాలి.

4. నగర పాలక సంస్థ పరిపాలనను సంబంధించిన విషయాలపై పర్యవేక్షణ విధులను నిర్వహిస్తుంది. ఉదాహరణకు కమీషనర్ స్థాయి సంఘపు ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేస్తాడు. నగర పాలక సంస్థ తీరు తెన్నులపైన స్థాయి సంఘం పర్యవేక్షిస్తుంది.

5. కొన్ని రకాల నగర పాలక సంస్థ ఉద్యోగులను తాత్కాలికంగా మరికొందరిని శాశ్వత ప్రాతిపదిక మీద నియమించే అధికారం స్థాయి సంఘానికి ఉంటుంది. వీరిపై క్రమశిక్షణ చర్యలు విధించే అధికారం కూడా ఉంటుంది.

6. వార్షిక పరిపాలన నివేదికను కౌన్సిల్‌లో ప్రవేశపెట్టడానికి ముందు స్థాయి సంఘం క్షుణ్ణంగా పరిశీలిస్తుంది.

7. స్థాయీ సంఘానికి ఆర్థిక సంబంధమైన అధికారాలు ఉన్నాయి. వార్షిక బడ్జెట్‌ను పరిశీలి కౌన్సిల్ ఆమోదం కోసం పంపుతుంది.

8. స్థాయి సంఘానికి ఉద్యోగులు చేసే అప్పీళ్ళను పరిశీలించే అధికారాలుంటాయి. ఉదాహరణకు కమీషనర్ వల్ల శిక్షకు గురైన ఉద్యోగులు స్థాయి సంఘానికి అప్పీలు చేసుకోవచ్చు.

9. స్థాయీ సంఘం తాను చర్చిస్తున్న విషయాలకు సంబంధించి ఏ అధికారినైనా సంఘ సమావేశాలకు హాజరుకావాలని కోరవచ్చు. వారినుంచి సమాచారాన్ని నివేదికలను కోరవచ్చు. వాస్తవాలను వివరించమని కోరవచ్చు.

2. ప్రత్యేక సంఘాలు:

నగర పాలక సంస్థ కౌన్సిల్ తీర్మానాల ద్వారా ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ ఆ తీర్మానాన్ని మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించాలి. ఇవి నియత శాసనాత్మక కమిటీలు కావు. ఇవి అనుమతి పూర్వక కమిటీలు. ఈ సంఘాల్లో కౌన్సిలర్‌లే సభ్యులుగా ఉంటారు. ప్రత్యేక సంఘాల్లో సభ్యుల సంఖ్య 16. ప్రతి ప్రత్యేక సంఘం తమలో ఒకరిని అధ్యక్షునిగాని, మరొకరిని ఉపాధ్యక్షునిగాను ఎన్నుకుంటుంది. కౌన్సిల్ తన అధికారాలు కొన్నిటిని ప్రత్యేక సంఘాలకు దత్తం చేసుకోవచ్చు. ప్రత్యేక సంఘాల నిర్ణయాలను సాధారణంగా

BRAOU

కౌన్సిల్ ధృవ పరచవలసి ఉంటుంది. స్థాయీ సంఘం కూడా తీర్మానం ద్వారా తన విధులను, అధికారాలను ప్రత్యేక సంఘాలను దత్తం చేయవచ్చు. సభ్యుల పదవీకాలం ఒక సంవత్సరమే. ప్రత్యేక ఉపశాసనాల ద్వారా నియామకం చేయడం జరుగుతుంది. 1966 లో ఏర్పాటై ఈ నాటిదాకా అమల్లో ఉన్న ప్రత్యేక సంఘాలు నాలుగు ఉన్నాయి. 1. నిర్మాణాల సంఘం 2. ఆరోగ్య సంఘం 3. లైసెన్సుల మార్కెట్టు రెవిన్యూ సంఘం 4. శ్రామికులు, విద్యా సంఘాల సంఘం.

3. తాత్కాలిక సంఘాలు:

కౌన్సిల్ నగర పాలనకు సంబంధించిన ఏ విషయాన్నైనా అధ్యయనం చేయడానికి తాత్కాలిక సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చు. ఏర్పాటైన తాత్కాలిక సంఘం అధ్యయనం చేసిన తర్వాత స్థాయి సంఘం ద్వారా కౌన్సిల్‌కు నివేదిక సమర్పించాలి. కౌన్సిల్ అనుమతి పొంది కౌన్సిలర్లుగాని లేక ఏ ఇద్దరినైనా ఈ తాత్కాలిక సంఘాలు కో ఆప్ట్ చేసుకోవడం ద్వారా తమ సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశం సంఘాలకు ఉంటుంది.

19.5.5 నగర పాలక సంస్థ కమీషనర్

హైదరాబాద్ నగర పాలక సంస్థ చట్టం 1955 లోని 104, 180, 182, 124, 148 సెక్షన్లలో కమీషనర్ నియామకం, తొలగింపు, అధికారాలు, విధులు పొందు పరచబడి ఉన్నాయి. నగర పాలక సంస్థలోని అధికారులలో కమీషనర్ అగ్రగణ్యుడు. ముఖ్య కార్య నిర్వహణాధికారి. ప్రభుత్వ ఏజెంట్. నగర పాలక సంస్థ అధినోద్యోగి. కమీషనర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తుంది. ప్రభుత్వం ఒక ఐ.ఎ.ఎస్. అధికారిని కమీషనరుగా నియమిస్తుంది. ఈ పదవిలో కాలపరిమితి మూడు సంవత్సరాలే. అతను నగర పాలక సంస్థ పూర్తి కాలం అధికారి. ప్రభుత్వం నిర్ణయించిన జీత భత్యాలు కమీషనర్‌కు లభిస్తాయి. ప్రభుత్వం కమీషనర్‌ను పదవి నుంచి మూడు సందర్భాల్లో తొలగించవచ్చు. 1. ఆయన తన కర్తవ్య నిర్వహణలో తప్పిదం చేయడం లేదా అధికారాలను అతిక్రమించడం. 2. కౌన్సిల్ తీర్మానాలను లేదా స్థాయి సంఘం నిర్ణయాలను అమలులో పెట్టడంలో అశ్రద్ధ వహించడం. 3. నగర పాలక సంస్థ క్షేమానికి భంగం కల్గించే ఏదైనా చర్య తీసుకున్నాడనే కారణాల పై కౌన్సిల్ మూడింట రెండు వంతుల మెజారిటీతో తీర్మానం ఆమోదించడం.

కమీషనర్ అధికారాలు, విధులు: చట్ట ప్రకారం కమీషనర్‌కు పరిపాలనాధికారాల, అర్ధికాధికారాలు, ఎన్నికల అధికారాలు ఉంటాయి. వీటిని గూర్చి విపులంగా తెలుసుకుందాం.

పరిపాలనాధి కారాలు: కమీషనర్ చట్ట రీత్యా సంస్థ పాలనా వ్యవహారాలను జాగ్రత్తగా చక్కబెట్ట గలుగుతారు. కౌన్సిల్ ఆమోదించిన విధానాలను అమలు చేస్తారు. నగర పాలక సిబ్బంది అయిన నియంత్రణలో పనిచేస్తుంది. వార్షిక పాలనా నివేదికను సిద్ధం చేసి కౌన్సిల్ ఎదుట ప్రవేశ పెడతారు. వారిపై క్రమశిక్షణ చర్యగా జరినామా విధించవచ్చు. నగర పౌరులకు సరైన పౌర సదుపాయాలను కల్గించడం కమీషనర్ బాధ్యత. వాటి సక్రమ నిర్వహణ, సమర్థమైన పరిపాలన, కమీషనర్ పర్యవేక్షణ, నియంత్రణల మీద ఆధారపడి ఉంటాయి. నగరాన్ని తీర్చిదిద్దడాని కవసరమైన పురోభివృద్ధి పథకాలను ఆయన రూపొందిస్తారు. సంస్థ చట్టం లక్ష్యాలను సాధించేందుకు ఏదైనా ఉప శాసనాలు అవసరమని

BRAOU

కమీషనర్ భావిస్తే వాటిని రూపొందించి కార్పొరేషన్ పరిశీలనకు సమర్పిస్తారు. వివిధ రకాల పనులను చేపట్టడానికి కాంట్రాక్టులను ఆమోదిస్తారు. అనేక విషయాలపై కమీషనర్ స్థాయి ఉత్తర్వులను జారీ చేస్తారు. నగర పాలక సంస్థ పరిధిలో జరిగే పనులను తనిఖీ చేస్తూ బాధ్యత వహిస్తారు. సంస్థ పరిధిలో జరిగే పండుగలు లేదా ఉత్సవాల సందర్భాల్లో వీధుల్లో తాత్కాలిక దుకాణాలు నిర్మించడానికి ఆయన వద్ద నుండి అనుమతి పొందాల్సి ఉంటుంది. ప్రజలు వ్యాపారం చేపట్టడానికి లైసెన్స్‌లు మంజూరు చేస్తారు. నగర పాలక సంస్థ పరిధిలో అంటురోగాలు వ్యాపించకుండా నివారణ చర్యలు తీసుకోవడానికి ఆయనకు ప్రత్యేక అధికారాలుంటాయి.

ఆర్థికాధికారాలు: వివిధ రకాల పన్నులను నిర్ధారణ చేసే బాధ్యత కమిషనర్‌కు అప్పగించబడింది. నగర పాలక సంస్థ ఆదాయ వనరులను సమీకరించడంలో కృషి చేస్తారు. సంస్థ బడ్జెట్ అంచనాలు తయారుచేసి స్థాయి సంఘం ఆమోదం పొంది కౌన్సిల్‌కు సమర్పించే బాధ్యత కూడా కమీషనర్‌దే. ప్రతి సంవత్సరాంతంలో నగర పాలక సంస్థ అంతకుముందు సంవత్సరం చేసిన రుణాల వివరాలకు సంబంధించి ప్రకటన చేస్తారు. వివిధ రకాల పన్నులను సూచించే రిజిష్టర్‌లను ఆయనే నిర్వహించాలి. వార్డ్‌వారీ నిర్ధారణ పుస్తకాలు తయారు చేయడం ఆయన విధి.

ఎన్నికల అధికారాలు: కమీషనర్‌కు ఎన్నికల విషయంలో కూడా అధికారాలుంటాయి. సాధారణ ఎన్నికలు నిర్వహించడానికి ఓటర్ల జాబితాను తయారు చేస్తారు. ఎన్నికల తర్వాత కౌన్సిల్ మొదటి సమావేశాన్ని ఏర్పాటుచేసి మేయర్‌ను, డిప్యూటీ మేయర్‌ను ఎన్నుకోడానికి తగు ఏర్పాట్లు చేస్తారు. కౌన్సిల్‌కూ దానికి చెందిన వివిధ సంఘాలకు ముఖ్య రూప కల్పనలో కౌన్సిల్‌కు తగు రీతిలో కమీషనర్ సలహాలు ఇస్తారు. అవసరమైనప్పుడు కౌన్సిల్, స్థాయి సంఘం సమావేశాలల్లో పాల్గొని నిర్ణయీకరణలో సభ్యులకు తగు విధంగా తోడ్పడుతారు. సమావేశాల్లో కావలసిన సమాచారాన్ని అందజేస్తాడు. నగర పాలక సంస్థకు చెందిన పాలనా వ్యవహారాలను సక్రమంగా నెవేర్చడానికి కమీషనర్‌కు, సాంకేతిక సిబ్బంది ఇతర సిబ్బంది కూడా తోడ్పడతారు.

BRAOU

నగర పాలక సంస్థ అధికారులు:

హైదరాబాద్ నగర పాలక సంస్థలో పనిచేసే అధికారులను రెండు వర్గాలుగా విభజింపవచ్చు. 1. రాష్ట్ర ప్రభుత్వం ఉపనియుక్తం చేసిన అధికారులు. 2. నగర పాలక సంస్థచే నియమింపబడిన అధికారులు. రాష్ట్ర ప్రభుత్వం ఉపనియుక్తం చేసిన అధికారులు కమిషనర్, డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, అసెసర్ అండ్ కలెక్టర్, సిటీ ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, మునిసిపల్ ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్, మునిసిపల్ సెక్రటరీ, ప్రజా సంబంధాల అధికారి మొదలైన వారు. అసెసర్ అండ్ కలక్టర్ పన్నుల విభాగానికి అధిపతి. పన్నులను నిర్ధారణ చేసి వసూలు చేయడం ఆయన ముఖ్యవిధి. ఆయనకు సహాయకులుగా నలుగురు అసిస్టెంట్ - అసెసర్ - కలక్టర్‌లు ఒక్కొక్క సర్కిల్‌కు ఒక్కొక్కరు చొప్పున ఉంటారు. సిటీ ఇంజనీర్ నగర బాగోగుల కార్య క్రమాలను చేపట్టుటలో ముఖ్యపాత్ర వహిస్తారు. ఇతనికి సహాయంగా నలుగురు అసిస్టెంటు ఇంజనీర్లు ఉంటారు. అందులో ఇద్దరు అసిస్టెంట్ ఇంజినీర్లు రోడ్లు, పార్కులు, ఆటస్థలాల నిర్మాణానికి, నిర్వహణకు సంబంధించిన పనులను చూస్తారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురుగునీటి పారుదల

విభాగానికి అధిపతి. ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ నగర పాలక సంస్థ లెక్కలను ఆడిట్ చేయడంలో - నగర పాలక సంస్థ, స్థాయి సంఘాలు కోరినట్లుగా తన విధులను నిర్వహిస్తాడు. మునిసిపల్ సెక్రటరీ నగర పాలక సంస్థకు, స్థాయి సంఘాలకు, ఇతర సంస్థలను సెక్రటరీగా వ్యవహరిస్తాడు. సమావేశాలకు సంబంధించిన రికార్డులు, పత్రాలు ఈయన ఆధీనంలో ఉంటాయి. ప్రజా సంబంధాల అధికారి ప్రజల నగర పాలక సంస్థకు మధ్యవర్తిగా పని చేస్తారు. ఈ అధికారులందరూ చట్టబద్ధమైన విధుల నిర్వహణలో కమీషనర్‌కు తోడ్పడతారు. వారి సర్వీసు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తుంది. కమీషనర్‌కు ఈ అధికారులందరిపై నియంత్రణ అధికారం ఉంటుంది.

నగర పాలక సంస్థచే నియమించబడే వారు గుమస్తాలు, అకౌండర్లు, నగర పారిశుధ్యం సిబ్బంది మొదలగువారు. వీరందరు నగర పాలక కార్యక్రమాలను అమలు చేస్తారు. తక్కువ వేతనం అంటే నెలకు మూల వేతనం రూ 190.00 లోపు రూ 170.00 పైన ఉన్నా ఉద్యోగులను నగర పాలక సస్థ కౌన్సిల్ నియమిస్తుంది. నెలకు మూలవేతనం రూ. 100.00 నుంచి రూ. 169.00 వరకు గల ఉద్యోగులను నియమించే అధికారం స్థాయి సంఘానికి ఉంటుంది. రూ. 100.00 లోపు జీతం గల ఉద్యోగులను కమిషనర్ నియనిస్తారు. ఈ సంస్థ నియమించిన వారందరికి ప్రవర్తన, క్రమశిక్షణలకు సంబంధించిన నియమాలను కౌన్సిల్ తయారు చేస్తుంది.

19.5.6 నగర పాలక సంస్థ ఆదాయ మార్గాలు

నగర పాలక సంస్థ ఆదాయ మార్గాలు నాలుగు రకాలు (1) పన్నులు, ఫీజులు (2) మార్కెట్లు, ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయం (3) ప్రభుత్వ గ్రాంట్లు (4) రుణాలు. వివిధ పన్నుల గూర్చి తెలుసుకుందాం.

BRAOU

(1) ఆస్తిపన్ను: ఆస్తి పన్నును ఖాళీ స్థలాపైన, బిల్డింగ్‌లపైన విధిస్తారు. ఈ విధమైన పన్నుద్వారా నగరపాలక సంస్థకు ఎక్కువ ఆదాయం వస్తుంది. ఈ పన్నును కట్టవలసిన బాధ్యత మౌలికంగా ఆస్తి సొంతదార్లపై ఉంటుంది. ఆస్తి యజమాని పన్ను కట్టకపోతే అద్దెకుండే వ్యక్తి నుంచి ఈ పన్నును వసూలు చేస్తారు. సంవత్సరానికి వచ్చే ఆదాయపు విలువలను బట్టి బిల్డింగ్‌పై పన్ను విధిస్తారు. ఆస్తి పన్నులో భాగాలుగా నీటిపన్ను, పాకీ పన్నులను విధిస్తారు.

(2) వృత్తి పన్ను: వృత్తి పన్నును వ్యక్తులపైన, కంపెనీలపైన విధిస్తారు. నగర పాలక సంస్థ పరిధిలో ఏదైనా వ్యాపారాన్ని చేపట్టిన వ్యక్తులపైన, కంపెనీలపైన ఈ పన్నును విధిస్తారు. ఈ పన్ను విధించేందుకు వివిధ ఆదాయ మార్గాలను వర్గీకరించి గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తారు.

వాహనాలపైనను, జంతువులపైన విధించే పన్ను:

యంత్ర సాయంతో నడిచే వాహనాలపై పన్ను విధిస్తారు. సైకిల్ రిక్షాలు, ఎద్దుల బండ్లు, వాహనాల క్రిందకి వస్తాయి. సాధారణంగా వాహనాల పన్నును రెండు రూపాలలో అనగా వాహనాల రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్‌ల రూపాల్లో వసూలు చేస్తారు. మనుషులను, సరుకులను చేరవేయడానికి ఉపయోగించే జంతువులపైన, పందెపు గుర్రాలపైన, కుక్కలు, ఏనుగులపై కూడా ఈ పన్ను విధిస్తారు.

మార్కెట్‌లు, అస్థుల ద్వారా వచ్చే ఆదాయం:

పబ్లిక్ స్థలాల పైన, అద్దె రూపంలో వచ్చే ఆదాయం, బెటర్‌మెంట్ చార్జీలు, మార్కెట్‌ల ద్వారా వచ్చే ఫీజులు, ఆస్తి మార్పిడిపై వచ్చే పన్ను (సర్ చార్జి రూపంలో) వినోదం పన్ను (ఈ పన్నును రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేస్తుంది.) అడ్వర్టయిజ్‌మెంట్లపై విధించే పన్ను, స్థలం అమ్మడం వల్ల వచ్చే రాబడి మొదలగువాటి రూపంలో కూడా నగరపాలక సంస్థకు ఆదాయం వస్తుంది.

3. ప్రభుత్వపు గ్రాంటులు:

నగర పాలక సంస్థ అభివృద్ధి కార్య క్రమాలను ప్రభుత్వం గ్రాంటు రూపంలో ఆదాయాలను ఇస్తుంది. ఆ ఆదాయంతో పాలన వ్యవహారాలను చక్క బెట్ట కుంటారు. నగరాభివృద్ధి, కార్యక్రమాలను చేపడతారు.

రుణాలు: రుణాలను ప్రభుత్వం నుండిగాని ఇతర సంస్థల నుండిగాని పొందవచ్చు. ఈ రూపంలోనూ ఆదాయం సమకూరుతుంది. అన్ని రంగాలకు వీటిని ఉపయోగించవచ్చు.

హైదరాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంలో ఆర్థిక సంక్షోభ స్థితి ఏర్పడుతుంది. పరిస్థితిని మెరుగుపరచడం కోసం 1971 వ సంవత్సరంలో సి. నరసింహం కమిటీ కొన్ని సిఫారసులు చేసింది. అవేమనగా 1. మార్కెట్‌లు లేనిచోట్ల ఆరోగ్యకర పద్ధతిలో మార్కెట్ల నిర్మించాలి. అందువలన నగర పాలక సంస్థకు ఆదాయం చేకూరుతుంది. 2. పరిపాలనా వ్యవస్థీ కరణను సక్రమం చేసి ప్రతి స్థాపన వ్యయాల్ని తగ్గించాలి. 3. ఆస్తిపన్ను వసూలులో లోపాలు (loop holes) లేకుండా చర్యలు తీసుకోవాలి. 4. గుర్రం పందాలకై విధించే బెట్టింగ్ టాక్స్‌లో కొంత భాగాన్ని నగర పాలక సంస్థకు ఇవ్వాలి.

నగర పాలక సంస్థ ఈ సూచనలను కొంత వరకు అమలు చేసింది. అయినా ఇంకా లోటుగానే ఉంది. ఈ నగర సంస్థల ఆర్థిక పరిస్థితి కేంద్ర ప్రభుత్వం చేసిన నగర పాలక శాసనం వల్ల మెరుగుపడవచ్చు. పౌర సేవలు సమర్థవంతంగా అంద జెయ్యాలంటే స్థానిక ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చెయ్యాల్సి ఉంది. దాని ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని రాష్ట్ర స్థానిక ప్రభుత్వాల మధ్య పంచిపెట్టడం జరుగుతుంది. ఆవిధంగానైనా కొంతవరకు నగరపాలక సంస్థ బాగుపడుతుందని అశిద్దాం.

19.6 రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ

నగర పాలక సంస్థ మొదటి ఉద్దేశం పౌరులకు సేవలను అందజేయడమే. ఆవిధమైన సేవలు నిర్దిష్టమైన ప్రమాణాలతో ఉండాలి. నగర పాలక సంస్థ ఈ ప్రమాణాలను సరైన విధంగా పాటిస్తున్నదీ లేనిది చూడవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అంతే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలైన గ్రాంటులను రుణాలను నగర పాలక సంస్థకు మంజూరు చేస్తుంది. మంజూరు చేసిన డబ్బును నగర పాలక సంస్థ వృధా చేయకుండా, కేటాయించిన పనులకు చేస్తున్నది లేనిది చూడవలసిన

బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. దీనికి తోడు ఎన్నికైన కౌన్సిలర్‌లు తమకు అప్పగించిన అధికారాలను దుర్వినియోగం చేయకుండా చూసుకోవాలి. ఈ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడం వల్ల నగరపాలక సంస్థలపై నియంత్రణ చేయడం కష్ట తరమైంది. రాష్ట్ర ప్రభుత్వం నగర పాలక సంస్థపై నియంత్రణ చేసే పద్ధతులను గూర్చి తెలుసుకుందాం.

రాష్ట్ర ప్రభుత్వం పాలనా పద్ధతులూ ప్రక్రియల్లో ఏక రూపత పాటించుటకు అవసరమైన నియమ నిబంధనలను రూపొందించి నగర పాలక సంస్థలకు అందజేస్తుంది. ఉదాహరణకు భవనాల నిర్మాణం, పన్నుల విధింపు, అధికారుల బాధ్యతలు, స్థాయి సంఘాల పనులు మొదలైన విషయాలపై నిబంధనలు రూపొందించవచ్చు. 676 సెక్షన్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం నగర పాలక సంస్థకు తనిఖీ చేయడానికి ఒక ప్రత్యేక బృందాన్ని పంపవచ్చు. ఏ విషయమైనా సూత్రాలకు విరుద్ధంగా కనిపిస్తే సూత్రాలకు అనుగుణంగా నడుచుకోవాలని నగర పాలక సంస్థకు ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం పునర్వీక్షణ చేస్తుంది. కౌన్సిల్ ఆమోదించిన తీర్మానాలు చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్నాయని కౌన్సిలర్, మేయర్ లేదా కమిషనర్ చేసే అభ్యర్థనను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆ తీర్మానాల్ని రద్దుచేయవచ్చు. చట్టంలోని నియమ నిబంధనలను మేయర్ డిప్యూటీ మేయర్‌లు ఉల్లంఘిస్తే వారు సంజాయిషీ ఇచ్చుకోడానికి అవకాశం కల్పించి ఆ తర్వాత వారిని పదవుల నుంచి తొలగించవచ్చు. నిర్వహించవలసిన విధుల్లో ఏ విధమైన తప్పిదాలున్న లేదా అధికారాలను అతిక్రమించినా మూడింట రెండు వంతుల మంది కౌన్సిల్ సభ్యులు ఒక తీర్మానాన్ని ఆమోదిస్తే స్థాయి సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వానికి కౌన్సిల్‌ను రద్దుచేసే అధికారం ఉంది. చట్టంలోని నిబంధనలను తరచుగా ఉల్లంఘిస్తే. ఆర్థిక భద్రతకు ముప్పు వాటిల్లిన పక్షంలో 16 సాధారణంగా ఈ చర్య తీసుకుంటారు.

BRAOU

పై విధంగా రాష్ట్ర ప్రభుత్వం నగర పాలక సంస్థల (కార్పొరేషన్లు) లో 36 నగర పాలక సంస్థలను రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసాయి. ఈ విధంగా రద్దు కావించడం వల్ల ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు చాలావరకు ముప్పు వాటిల్లింది. ప్రస్తుతం నగర పాలక సంస్థలకు ఎంతవరకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలన్నది. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సంస్థలను ఎంతవరకు అదుపులో ఉంచాలన్నది ఒక పెద్ద సమస్యగా తయారయింది. దీనిపై అనేక స్థాయిలలో నిరంతరం చర్చలు జరుపుతునే ఉన్నారు. ఏది ఏ మైనప్పటికి రాష్ట్ర ప్రభుత్వంకు గల అధికారాలను, నగర పాలక సంస్థల స్వతంత్ర ప్రతిపత్తికి మధ్య సంతులిత పరిస్థితిని ఏర్పరచడం అత్యవసరం.

19.7 మునిసిపాలిటీలు - 74 వ భారత రాజ్యాంగ సవరణ

లోక్ సభలో 1991 న ఒక రాజ్యాంగ బిల్లు ప్రవేశపెట్టబడింది. అది సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పరిశీలన కోసం పంపబడింది. వారి నివేదిక ఆధారంగా బిల్లును లోక్‌సభ డిసెంబర్ 22, 1992 న ఆమోదించింది. రాజ్యసభ డిసెంబర్ 23, 1992న ఆబిల్లును ఆమోదించింది. రాష్ట్రపతి ఆమోదం ఏప్రిల్ 20, 1993న లభించింది. చట్ట రూపం ఏప్రిల్ 24, 1993 న ధరించింది. అలా రూపొందించిన 74 వ రాజ్యాంగ సవరణ బిల్లులోని ముఖ్యాంశాలు.

1. మునిసిపాలిటీలను మూడు రకాలుగా విభజింపవచ్చు. (ఎ) నగర పంచాయతీ (బి) మునిసిపల్ కౌన్సిల్ (సి) మునిసిపల్ కార్పొరేషన్. గ్రామీణ ప్రాంతం నుండి పట్టణ ప్రాంతంలో కలిసిన ప్రాంతాన్ని నగర పంచాయత్‌గాను, చిన్న పట్టణ ప్రాంతాన్ని మునిసిపల్ కౌన్సిల్‌గాను పెద్ద పట్టణ ప్రాంతాన్ని మునిసిపల్ కార్పొరేషన్‌గాను వ్యవహరించాలి.

2. మునిసిపాలిటీ సీట్లకు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకుంటూ మునిసిపలిటీలో సభ్యులుగా (1) మునిసిపల్ పాలనలో అనుభవం కల్గినవారు (2) లోక్‌సభ రాజ్యసభ శాసన సభ్యులు (3) వార్డు కమిటీల అధ్యక్షులు ఉంటారు.

3. మూడు లక్షల జనాభా లేదా అంతకంటే ఎక్కువ జనాభా గల మునిసిపాలిటీలో వార్డు కమిటీలను ఏర్పాటు చేయవచ్చు. వార్డు కమిటీల నిర్మాణం, ప్రాంతం, సీట్లను రాష్ట్ర శాసనసభ నిర్ణయిస్తుంది. వార్డ్ కమిటీలతోపాటు ఇతర కమిటీలను కూడా రాష్ట్ర శాసనసభ ఏర్పాటు చేయవచ్చు.

4. వారి జనాభా నిష్పత్తికి తగినట్లుగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు మునిసిపాలిటీలో అనగా నగర పంచాయత్, మునిసిపల్ కౌన్సిల్, మునిసిపల్ కార్పొరేషన్‌లలో సీట్లు కేటాయించ బడతాయి. మొత్తం సీట్లలో మూడింట ఒక వంతు స్త్రీలకు కేటాయించ బడతాయి.

5. రాష్ట్ర శాసనసభ నిర్ణయం ప్రకారంగా మునిసిపాలిటీలలో అధ్యక్ష పదవులను రిజర్వేషన్లు ఏర్పాటవుతాయి. షెడ్యూల్డ్ కులాలు, జాతులకు రిజర్వేషన్‌లు 2000 సంవత్సరం నాటికి అంతమవుతాయి.

6. వెనుకబడిన వర్గాల వారికి మునిసిపాలిటీలో సీట్లు, అధ్యక్షపదవులను కేటాయించడంలో రాష్ట్ర శాసనసభలకు స్వేచ్ఛ ఉంటుంది.

7. మునిసిపాలిటీలకు మొదటి సమావేశాలు జరిగిన తేదీ లగాయితు 5 సంవత్సరాల కాల పరిమితి ఉంటుంది. 5 సంవత్సరాల కాలం ముగియక పూర్వమే కొత్త సంస్థకు ఏర్పరచడం కోసం ఎన్నికలు నిర్వహించాలి. రద్దు పరిచిన సందర్భంలో ఆరు నెలలలోగా ఎన్నికలు తప్పని సరిగా నిర్వర్తించాలి. ఐదు సంవత్సరాలలోని మిగిలిన కాలంలో కొత్తగా ఏర్పరచిన మునిసిపాలిటీ పని చెయ్యాలి.

8. పనిచేస్తున్న మునిసిపాలిటీని దాని కాలం పూర్తి కాకమునుపే ఏదైనా చట్టాన్ని సవరించడం ద్వారా రద్దు చేయడం సాధ్యం కాదు.

9. రాష్ట్ర శాసన సభలకు అర్హులైన వారందరూ మునిసిపాలిటీలో ఎన్నిక కావడానికి అర్హులే. మునిసిపాలిటీలో సభ్యుడుగా ఎన్నుకో బడడానికి 21 సంవత్సరాలు వయస్సు ఉండాలి.

10. మునిసిపాలిటీల అధికారాలు.

1. ఆర్థికాభివృద్ధి కొరకు, సాంఘిక న్యాయం కొరకు ప్రణాళికను తయారు చేయడం 2. అభివృద్ధి కార్య క్రమాలను అమలు పరచడం 3. 12వ షెడ్యూల్‌లో పొందుపరచిన 18 అంశాలపై

BRAOU

కార్యక్రమాలను అమలు చేయడం (పట్టణ ప్రణాళిక, రోడ్లు, బ్రిడ్జిలు, నీటిసప్లై, ప్రజా ఆరోగ్యం, అగ్నిమాపక కేంద్రాలు, మురికివాడలు, మొదలగునవి.)

11. మునిసిపాలిటీలకు ఆదాయాల వన్నులు, డ్యూటీలు, సుంకాలు, రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్లు మొదలైన వాటి ద్వారా లభిస్తుంది.

12. మునిసిపాలిటీల ఆర్థిక పరిస్థితిని సమీక్షించి సిఫారసులు చేయుటకు ఆర్థిక కమీషన్ ఏర్పాటు చేయు బడింది.

13. రాష్ట్ర ఎలక్షన్ కమిషన్‌కి ఎలక్టోరోల్ జాబితా పైన, మునిసిపాలిటీలను ఎలక్షన్ జరపడంలో పర్యవేక్షణ, డైరెక్షన్, నియంత్రణ అధికారాలు ఉంటాయి.

14. కోర్టులకు Validity of law పైనను, నియోజక వర్గాలను కుదించడంలోను, సీట్ల సంఖ్యకు Allotment చేయుటలోను ఏ విధమైన Jurisdiction లేదు.

19.8 సారాంశం

పైన వివరణలను బట్టి నగర పౌరుల సౌకర్యార్థం మునిసిపాలిటీలు, నగర పాలక సంస్థలు ఆవిర్భవించాయి. మునిసిపాలిటీలను వాటి యొక్క పరిధిలను బట్టి గ్రేడ్‌లుగా విభజించడం జరిగింది. వీటి కార్యక్రమాల అమలులో అధికారుల అనధికారుల పాత్ర గణనీయంగా ఉంది. అధికారులు అనధికారుల ప్రోత్సాహంతో కార్యక్రమాలను చేపట్టే పౌరులకు సౌకర్యాల్ని అందిస్తున్నారు. ఈ పట్టణ సంస్థలలో ఆర్థిక వనరుల లోటుబాగా ఉంటున్నది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణలో జాప్యం మరో సమస్య అటు ప్రభుత్వం ఇటు నగర పౌరులు ఈ సంస్థలలో కార్యక్రమాలను సమిష్టిగా చేపట్టినప్పుడే ప్రజల అవసరాలు తీరాయి. సంస్థల ఉద్దేశ్యాలు నెరవేరతాయి.

-- డా. బి. ప్రేమానందం

19.9 చదువదగిన పుస్తకాలు

1. M. Venkata Rangaiah and M. Pattabhiram : Local Govt. in India Select Readings
2. S.R. Maheswari : Local Govt. in India.
3. T. Appa Rao : Municipal Corporations in South India.
4. P. Rama Reddi : Municipal Corporation in Andhra Pradesh.
5. Y. V. Krishna Rao & A. Balarama Murty (ed). : ఆంధ్రప్రదేశ్ దర్శిని
6. V. Venkata Rao : Evolution of Local Self Govt. in India.
7. P. Ram Reddi : Andhra Pradesh Muncipalities Act, 1965

BRAOU

19.10 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రతి ప్రశ్నకు సుమారు 30 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. ఆంధ్రప్రదేశ్‌లోని మునిసిపాలిటీల నిర్మాణం, విధులను వివరించండి.

2. మునిసిపల్ కమీషనర్, అధికారాలు, విధులు వివరించండి.

3. హైదరాబాద్ నగర పాలక సంస్థ చరిత్ర ఘట్టాలను పేర్కొనండి.

4. హైదరాబాద్ నగర పాలక సంస్థ కౌన్సిల్ అధికారాలను, విధులను వివరించండి.

5. హైదరాబాద్ నగరపాలక సంస్థ కమీషనర్ అధికారాలను పేర్కొనండి.

II. ఈ క్రింది ప్రతి ప్రశ్నకు సుమారు 15 పంక్తులలో సమాధానాలు రాయండి.

1. మునిసిపల్ ఛైర్మన్ అధికారాలు వివరించండి.

2. మునిసిపల్ కమిటీల విధులు పేర్కొనండి.

3. నగర పాలక సంస్థ మేయర్ అధికారాలు, విధులను వివరించండి.

4. నగర పాలక సంస్థ కమిటీల పద్ధతిని వివరించండి.

5. నగర పాలక సంస్థ ఆదాయ మార్గాలను వివరించండి.

6. రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణను వివరించండి.

BRAOU

భాగం-20 : గ్రామీణ స్థానిక సంస్థలు

విషయక్రమం

20.1 లక్ష్యాలు

20.2 పరిచయం

20.3 గ్రామీణ స్థానిక సంస్థల చరిత్ర

20.4.0 ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలు

20.4.1 గ్రామ పంచాయతీ

20.4.2 మండల ప్రజా పరిషత్

20.4.3 జిల్లా ప్రజా పరిషత్

20.4.4 జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి

20.5 ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ వ్యవస్థలో కమిటీలు

20.6 ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ వ్యవస్థలో జిల్లా కలెక్టరు పాత్ర

20.7 పంచాయితీరాజ్ 73వ సవరణ బిల్లులోని ముఖ్యాంశాలు

20.8 పంచాయతీరాజ్ - బి. పి. ఆర్ విఠల్ కమిటీ సిఫార్సులు

20.9 సారాంశం

20.10 చదువదగిన పుస్తకాలు

20.11 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

20.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన మీరు

- గ్రామీణ స్థానిక సంస్థల అభివృద్ధి
- ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థలు - గ్రామ పంచాయితీలు, మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తులు
- ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ వ్యవస్థలో కమిటీలు
- పంచాయతీరాజ్ వ్యవస్థలో జిల్లా కలెక్టరు పాత్ర బాగా వివరించ గలుగుతారు.

20.2 పరిచయం

గ్రామీణ స్థానిక సంస్థలు వేదకాలం నుంచి ఉన్నాయి. ఇవి గ్రామ ప్రజల దైనందిన జీవితంలో ముఖ్యపాత్ర వహించి గ్రామ ప్రజల అవసరాలను తీర్చిదిద్దేవి. ఆకాలపు వ్యవస్థను పరిశీలిస్తే ప్రజలు ఎక్కువగా గ్రామాలలోనే నివసించేవారు. రామాయణ మహాభారత కాలాల్లో గ్రామాలు రెండు రకాలుగా ఉండేవి. ఒకటి గ్రామం. రెండోది ఘోష. ఘోష గ్రామం కంటె చిన్నది. అడవులకు దగ్గరలో ఉండేది. ఆ కాలంలో గ్రామాధికారిని 'గ్రామణి' అనేవారు. పది గ్రామాల అధికారిని 'దశగ్రామణి' అని పిలిచేవారు. గ్రామణి రాజుచే నియమింపబడేవాడు. గ్రామణి ముఖ్యంగా గ్రామాన్ని సరియైన పద్ధతిలో నడిపించుట, పన్నులను వసూలుచేసి రాజుకు సమర్పించుట, గ్రామాన్ని శత్రువుల నుండి రక్షించుట విధులను నెరవేర్చేటప్పుడు గ్రామ పెద్దలను సంప్రదించేవాడు. ఏ సందర్భంలోనైన గ్రామణి గ్రామ పెద్దలకు వ్యతిరేకంగా నడుచుకుంటే వారతనిని సరిదిద్దేవారు. బుద్ధుని కాలంలోని జనావాసాలను గ్రామాలు, పురాలు, అడవులుగా విభజించవచ్చు. మౌర్యుల కాలంలో పన్నుల వసూళ్ళను బట్టి గ్రామాలు విభజింపబడేవి. కౌటిల్యుని అర్థ శాస్త్రంలో గ్రామ పెద్దలను గూర్చి వివరించబడింది. వీరు కులాల పెద్దలు. వీరిని ఎన్నుకొనేవారు. అర్థశాస్త్రం ప్రకారం గ్రామ సంఘాలకు ఐహిక, ఆముష్మిక విషయాలకు నివసించే ప్రజల ప్రాణాలను, ఆస్తులను దొంగల నుండి, దండయాత్రల నుండి రక్షించడం, గ్రామాలలో దేవాలయాలను నిర్మించడం, ధర్మశాలలను నిర్మించడం, బావులను, చెరువులను త్రవ్వించడం, పన్నుల వసూలు చేయడం, గ్రామాలలో ఉత్పన్నమయ్యే కొట్లాటలను, వ్యాజ్యాలను పరిష్కరించడం, గ్రామాలలో ఉత్పన్నమయ్యే కేసులను బహిరంగంగా విచారణ జరిపి తగిన న్యాయాన్ని చేకూర్చడం మొదలయినవి వారి విధులగా ఉండేవి. గుప్తుల కాలంలో పన్నులను బట్టి కూడ గ్రామాలు విభజింపబడేవి. ఆ కాలంలో గ్రామాధికారిని గ్రామాధిపతి అనేవారు. స్మృతి కాలంలోనైతే ఆరువిధాలైన గ్రామాధికారులుండేవారు. విజయనగర కాలంలో గ్రామీణ వ్యవస్థ అంతగా అభివృద్ధి చెందలేదు. పై వివరాలను బట్టి గ్రామ వ్యవస్థలో గ్రామస్థులు పరస్పర సహకారంతో తమ అవసరాలను తీర్చుకొనేవారని తెలుస్తుంది. చోళుల గ్రామ పరిపాలనకు ఆకాలంలో ఒక విశిష్టత ఉండేది. చెంగల్‌పట్ జిల్లాలోని ఉత్తర మేరూర్ అనే బ్రాహ్మణ అగ్రహారంలో బయటపడిన రెండు రాగి శాసనాల ద్వారా ఆనాటి గ్రామ పరిపాలన విధానం తెలిసింది. గ్రామ పరిపాలనలో ఒక మహాసభతోపాటు కొన్ని సంఘాలుండేవి. మహాసభలో వయోజనులైన పురుషులుండేవారు. సంఘాల సభ్యులను ఎన్నుకొనుటకు గ్రామంలో అర్హత గల వారి పేర్లను ఆ చీటీలపై వ్రాసి కుండలో ఉంచి ఒక పిల్లవానితో ఐదు చీట్లను తీయించేవారు. ఆ విధంగ ఐదుగురిచే పరిపాలన జరిగేది. దానినే పంచాయతీ అనేవారు.

గ్రామపాలనతో పాటు పట్టణాల్లో, నగరాల్లో స్థానిక స్వపరిపాలన వ్యవస్థ ఉండేది. సభలు, సమితులు లేదా బోర్డ్‌ల వంటి స్థానిక వ్యవస్థలుండేవి. వాటి అధికారిని 'నాగరిక' అనేవారు. మౌర్యుల కాలంలో రాజధాని నగరమైన పాటలీపుత్రంలో నగరపాలన వ్యవస్థను ఒక్కొక్కదానిలో 5 గురు సభ్యులుండే 6 బోర్డ్‌లకు అప్పజెప్పారు. మొత్తం 30 మంది సభ్యులతో కూడిన వ్యవస్థ ప్రజల అవసరాలను తీర్చడం జరిగేది.

BRAOU

మధ్యయుగ కాలంలో గ్రామ సంస్థలు అంతగా అభివృద్ధి చెందలేదు. గాని మొగలు సామ్రాజ్య కాలంలో కొంతవరకు పట్టణ పరిపాలనకు సంబంధించిన వ్యవహారాలను ప్రభుత్వ అధికారి అయిన కొత్వాలు చక్కబెట్టేవాడు. అతనికి న్యాయ సంబంధమైన వ్యవహారాలు, శాంతి భద్రతలు, విత్త వ్యవహారాలు, పురపాలనకు సంబంధించిన విధులు ఉండేవి. ఈ విధులను నెరవేర్చడానికి కొత్వాలుకు సహాయంగా తగినంత సిబ్బంది ఉండేది. తర్వాత ముస్సబ్ అనే అధికారి కొత్వాల్ అధికార విధుల్లో సహాయకారిగా ఉండేవాడు. గ్రామ పాలనా వ్యవస్థకు ఆకాలంలో కొంత ముద్ర వాటిల్లినా పూర్తిగా విచ్ఛిత్తి చెందలేదు. ఆ తరువాత గ్రామ పాలనా వ్యవస్థ ఆధునిక కాలంలో మెరుగుపడింది.

20.3 గ్రామీణ స్థానిక సంస్థల చరిత్ర

ఆధునిక కాలంలో బ్రిటిష్ వారు మొదట్లో ప్రజలకు తగిన సౌకర్యాలు కలిగించేటందుకు అంటురోగాలు ప్రబలకుండా చూడడానికి ఆరోగ్య రక్షణకోసం స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేశారు. తర్వాత ఆర్థిక వికేంద్రీకరణ కోసం అంటే కేంద్ర ప్రభుత్వ వ్యయభారాన్ని తగ్గించే లక్ష్యంతో స్థానిక ప్రభుత్వం తలపెట్టబడింది. బ్రిటిష్ కాలంలో మొదట 1688 లో మద్రాసులో మునిసిపల్ కార్పోరేషన్ ప్రారంభించబడింది. కార్పోరేషన్‌కు రోడ్లను మరమ్మతు చేయడం, వీధి దీపాలను అమర్చడం, టౌనుహాలు, పాఠశాల భవనాలు కట్టించటం మొదలయిన అధికారాలివ్వబడినవి. 1726లో బొంబాయి, కలకత్తాలలో మేయర్ బోర్డ్‌లను స్థాపించారు. మునిసిపాలిటీ చట్టం బెంగాల్‌లో 1842 లో మొదట ప్రవేశ పెట్టబడింది. పంజాబ్‌లో 1862 సం.లో లెఫ్టినెంట్ గవర్నర్ సర్ రాబర్ట్ మాంట్ గ్రామరీ తీర్మానం ప్రకారం న్యాయబద్ధమైన వారంట్ లేకుండా మునిసిపాలిటీలను ఏర్పాటు చేశారు. 1863 లో రాయల్ సైనిక ఆరోగ్య రక్షణ కమీషన్ పట్టణాలలో ఉండే మురికి, అనారోగ్య పరిస్థితులను వెల్లడిచేసి తగు సూచనలు సూచించింది. మునిసిపాలిటీల ఏర్పాటు, ఆరోగ్యరక్షణ కమీషన్ నివేదికలు అప్పటి గవర్నర్ జనరల్ అయిన లార్డ్ లారెన్స్ 1864 లో స్థానిక ప్రభుత్వంపై 'ఆర్థిక వికేంద్రీకరణ' ఉండాలనే తీర్మానంను ప్రవేశపెట్టారు. 1870 నాటికి రాష్ట్రాలలోని ముఖ్యమైన ప్రతి పట్టణంలోను ఒక మునిసిపాలిటీని ఏర్పాటు చేశారు.

1869 - 1872 కాలంలో మేయో ప్రభువు వైస్రాయిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వ వ్యయభారాన్ని తగ్గించడానికి తీర్మానం ప్రవేశ పెట్టాడు. ఆ తీర్మానంలోని కొన్ని ముఖ్యాంశాలు: 1) సామ్రాజ్యపు ఆదాయ వ్యయాలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభజించాలి. 2) విద్య, వైద్యం, జైళ్లు, రిజస్ట్రేషన్, పోలీస్, రోడ్ల వంటి పరిపాలన శాఖలను కేంద్రప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు బదిలీ చేయాలి. 3) ప్రతి సంవత్సరం ఈ శాఖల నిర్వహణకయ్యే ఖర్చుకు కొంత తక్కువగా నిర్ణీత మొత్తాన్ని కేంద్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకు గ్రాంటు రూపంలో ఇవ్వాలి. మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల ద్వారా సేకరించుకోవాలి. ఈ పద్ధతి ద్వారా ఆర్థిక వ్యవస్థలో ఒడిదుడుకులు లేకుండా చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్దేశాలలోను, చర్యలలోను సమైక్య సాధించటానికి వీలవుతుంది. "అంతేగాకుండ ఒక గొప్ప లక్ష్య సాధనకు సంబంధించిన ఉద్దేశం కూడ దీనిలో ఉంది. విద్య, ఆరోగ్య రక్షణ, వైద్య సహాయం, స్థానిక పబ్లిక్ వర్క్స్‌కు సంబంధించిన విధుల నిర్వహణలో స్థానిక ప్రజల శ్రద్ధ, పర్యవేక్షణ, జాగరూకత ఎంతయినా అవసరం. ఈ తీర్మానాన్ని

BRAOU

పూర్తిగా సమైక్య దృష్టితో అమలుపరిస్తే స్వపరిపాలనను పెంపొందించడానికి, మునిసిపల్ సంస్థలను పటిష్టం చేయడానికి ప్రజలకు సంబంధించిన విషయాలను పరిశీలించడానికి, యూరోపియన్‌లకు, స్వదేశీయులకు మధ్య సాన్నిహిత్యం పెంపొందించడానికి అవకాశాలు కలుగుతాయి." ఈ తీర్మానం ప్రకారం ఆర్థిక వికేంద్రీకరణ జరిగి రాష్ట్ర ప్రభుత్వాలకు విద్య, వైద్యం వంటి విషయాలలో తగినన్ని అధికారాలు లభిస్తే అవి స్థానిక సంస్థలను ఏర్పాటుచేసి వాటికి ఈ విషయాలను అప్పగిస్తాయని, ఆ విధంగా స్థానిక ప్రభుత్వాల ప్రగతి సరైన పంథాలో సాగుతుందని మేయో ప్రభువు ఆశించారు. 4) ఈ సూత్రాలను అమలు పరచే విధానంలో చిక్కులు ప్రభుత్వానికి తెలుసు. అవి పరిష్కారం కాలేనటువంటిని కావు. నిరాశ, నిస్పృహలు ఉండవచ్చు. కొద్దిపాటి వైఫల్యం కలగవచ్చు. అయితే ఎంతోమందికి, ఎన్నో జాతులకు మంచి పరిపాలనా పద్ధతి బోధించడమనే లక్ష్యసాధన దీనిలో ఉంది. కాబట్టి సాంఘిక పురోగతిలో ఇంతవరకు ఎటువంటి పాత్రలేనటువంటి ఎన్నో వర్గాల సహాయాన్ని, అనురాగాన్ని పొందడానికి రాష్ట్ర ప్రభుత్వాలు, యితర అధికారులు కృషిచేయడానికి ప్రయత్నించాలని అభ్యర్థించారు. ఈ తీర్మానం తర్వాత పలువిధాలైన చట్టాలను ప్రవేశ పెట్టారు. అనేక రాష్ట్రాలలో మునిసిపల్ సభ్యుల ఎన్నికకు అవకాశం ఏర్పడింది. మునిసిపాలిటీలకు ఆదాయం ఎక్కువగా octroi ఒక గ్రామం లేదా నగరంలోకి ప్రవేశించే వస్తువుల మీద పన్ను ద్వారా వచ్చేది. బొంబాయి లోకల్ ఫండ్ చట్టం గ్రామీణ జీవనంలో ప్రాతినిధ్య సూత్రాన్ని ప్రవేశ పెట్టింది. సలహా సంఘాలుగా జిల్లా, తాలూకా, లోకల్ ఫండ్ కమిటీలను ఏర్పరచారు. ఈ తీర్మానంలో స్థానికంగా పన్నులు విధించడం అతిముఖ్యమైనది.

రిప్పన్ ప్రభువు గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు స్థానిక స్వపరిపాలన సత్వర ప్రగతి సాధించాలని, ప్రజలకు రాజకీయ పరిజ్ఞానం కల్గించడానికి స్థానిక ప్రభుత్వం అవసరమని భావించి 1882లో ఒక తీర్మానాన్ని జారీచేశారు. ఆ తీర్మానంలోని కొన్ని ముఖ్యాంశాలు : (1) ఒక స్థానిక బోర్డ్ పరిధిలో ఉండవలసిన ప్రదేశం - గరిష్ట స్థాయిలో సాధారణంగ అతిచిన్న పరిపాలనా యూనిట్ అయిన సబ్ డివిజన్, తాలూకా లేదా తహసిల్ అయివుండాలి. కొన్ని రాష్ట్రాలలో యీ సబ్ డివిజన్ బోర్డులను ఏర్పాటుచేసి వాటికి సబ్-డివిజన్‌లపై నియంత్రణ చేసే అధికారం కలిగించవచ్చు. 2. స్థానిక పరిపాలసలో అనధికార సభ్యులే ఎక్కువ సంఖ్యలో ఉండాలి. మూడవ వంతు అనధికార సభ్యులు మించరాదు. 3. ఆచరణ యోగ్యమైన అన్నిచోట్ల కౌన్సిల్ సభ్యులను ఎన్నుకొనే పద్ధతిని ప్రవేశ పెట్టాలి. 4. స్థానిక స్వపరిపాలన పద్ధతిన ప్రజల కనుగుణంగా తీర్చిదిద్ది శ్రద్ధగా అమలుపరిస్తే సత్ఫలితాలను సాధించవచ్చు. (5) విదేశీయ సమాజంలో బాధ్యతాయుత వ్యక్తులను ఉత్తేజితులను చేసేందుకు, స్థానిక బోర్డ్‌ల కార్యకలాపాల ప్రాముఖ్యాన్ని ప్రభుత్వం దృష్టికి తీసికొని వచ్చేటందుకు స్థానిక ప్రభుత్వాలలో సభ్యత్వముండే దేశీయులంచరికి రావుబహదూర్ లేక ఖాన్ బహదూర్ వంటి గౌరవ బిరుదులను ఇవ్వాలి. (6) స్థానిక ప్రభుత్వాలపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ బహిర్గతంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. స్థానిక ప్రభుత్వాల చర్యలను రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించవచ్చు, పరిశీలించవచ్చు. (7) స్థానిక సంస్థల వ్యవహారాల నిర్వహణలో కౌన్సిల్‌కు అధికారి కాని సభ్యుడు అధ్యక్షుడుగా ఉండాలి. (8) స్థానిక ప్రభుత్వాలలో పనిచేసే ఉద్యోగులు వాటి అధీనంలో పనిచేయాలి. (9) స్థానిక ప్రభుత్వాలకు తగినన్ని సదృఢమైన ఆర్థిక వనరులు ఉండాలి. వాటికి తమ బడ్జెట్‌లను రూపొందించుకోడానికి పూర్తి స్వేచ్ఛ ఉండాలి. స్థానికపు రేట్లు, సెస్సుల మూలంగా వచ్చే మొత్తాల మీద స్థానిక ప్రభుత్వాలకు పూర్తిగా నియంత్రణాధికారం ఉండాలి.

BRAOU

ఈ తీర్మానం ఫలితంగా వ్యవస్థకు సంబంధించి విధులు, అధికారాలలో అనేక మార్పులు చేయడం జరిగింది. స్థానిక కౌన్సిల్‌లోని అధికారులు కాని ఎన్నికైన సభ్యుల సంఖ్య పెరిగింది. మద్రాస్ రాష్ట్రంలో 1884లో జిల్లా మునిసిపాలిటీల చట్టాన్ని ఆమోదించారు. మునిసిపాలిటీతో కలెక్టరుకున్న సంబంధాన్ని తీసివేశారు. బెంగాల్, మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో ఎన్నికల సభ్యత్వాన్ని పెంచారు.

భారత ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు వాటి అధీనంలో ఉండే అధికార సంస్థలకు మధ్యవుండే ఆర్థిక, పాలనా విషయాల సంబంధాలను పరిశీలించడం కోసం, వికేంద్రీకరణ ద్వారా కానీ లేదా ఇంకే మార్గం ద్వారా గాని ప్రభుత్వ వ్యవస్థను సులభతరం చేసి, మెరుగుపరచడానికి వీలుందేమో సూచించడానికి సర్ చార్లెస్ హాబ్ హౌస్ అధ్యక్షతన 1907లో 'వికేంద్రీకరణ సంఘం' ఏర్పడింది. ఆ సంఘం 1909 లో నివేదికను సమర్పించింది. దానిలోని ముఖ్య సిఫారసులు ఏమనగా (1) గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయాలి. (2) గ్రామ పంచాయితీకి గ్రామాధికారి చైర్మన్‌గా ఉండాలి. 3. సభ్యులను గ్రామస్థులు ఎన్నుకోవాలి. 4. గ్రామ పంచాయితీలు కొన్ని విధులను, అధికారాలను కలిగి ఉండాలి. బావులను త్రవ్వించడం, పారిశుధ్యం, రోడ్లకు మరమ్మతులు చేయించడం, రోడ్లను నిర్మించడం వంటి పనులతోపాటు గ్రామంలోని చిన్న చిన్న సివిల్, క్రిమినల్ కేసులను విచారించే అధికారాలూ వాటికి ఇవ్వబడ్డాయి. (5) భూమి శిస్సులో కొంత భాగం, ప్రత్యేక గ్రాంట్లు బండెల దొడ్డి ద్వారా వసూలైన పన్ను వీటికి ఆదాయ మార్గాలుగా ఉండాలి. (6) జిల్లా బోర్డ్‌లు సబ్ డిస్ట్రిక్ట్ బోర్డ్‌ల పర్యవేక్షణ, నియంత్రణ చేసే అధికారం జిల్లా అధికారులకు మాత్రమే ఉండాలి. (7) ఒక్కొక్క తహసిల్‌కు సబ్-డిస్ట్రిక్ట్ బోర్డ్‌లను నియమించి గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ ప్రాంతాలలో వీటిని ముఖ్యమైన ఏజెన్సీలుగా చేయాలి. వాటికి ప్రాథమిక విద్య, చిన్నరోడ్లు, వాక్సినేషన్ ఆరోగ్య రక్షణ వంటి కార్యకలాపాలను అప్పగించాలి. (8) జనాభా ప్రాతిపదిక మీద మునిసిపాలిటీలను వర్గీకరించి పెద్ద మునిసిపాలిటీలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలి. (9) గ్రామీణ, పట్టణ ప్రదేశ్ స్థానిక సంస్థలలో సభ్యులు మెజారిటీలో ఉండవలె. (10) అల్ప సంఖ్యాక వర్గాలకు ప్రాతినిధ్యాన్ని కల్పించడం కోసం నామ నిర్దేశ పద్ధతిని (Nomination) కొనసాగించాలి. ఈ వికేంద్రీకరణ సిఫారసులను బట్టి గ్రామ పంచాయితీలను ఏర్పాటు చేయడం జరిగింది.

స్థానిక స్వపరిపాలనను విస్తృత పరచాలని, పరిపాలనలో శిక్షణనిచ్చే సంస్థగా స్థానిక స్వపరిపాలనను రూపొందించాలనే ఉద్దేశంతో 1918 లో భారత ప్రభుత్వం ఒక తీర్మానాన్ని జారీ చేసింది. దానినే చెమ్స్‌ఫర్డ్ తీర్మానం అని అంటారు. ఆ తీర్మానంలోని ముఖ్యాంశాలు. (1) స్థానిక సంస్థలలో ఓటు చేసే హక్కును ఎక్కువ మందికి కల్పించాలి. (2) ప్రజలకు రాజకీయ, లౌకిక విజ్ఞానాన్ని నేర్పించే సూత్రం మీద స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలి. (3) గ్రామ స్థాయిలో చిన్న యూనిట్లు ఏర్పాటుచేసి గ్రామీణులను చైతన్యవంతులుగా చేయాలి. (4) ఒక్కొక్క పంచాయితీ ఆధ్వర్యంలో ఉండే ప్రదేశం తప్పనిసరిగా ఒక గ్రామమై ఉండాలి. (5) స్థానిక స్వపరిపాలనకు సంబంధించిన శాసనాలను రాష్ట్ర ప్రభుత్వాలు సరళంగాను, సుధృడంగాను రూపొందించాలి. (6) అల్ప సంఖ్యాక వర్గాలకు నామనిర్దేశం ద్వారా ప్రాతినిధ్యం చేకూర్చాలి. (7) స్థానిక సంస్థలకు నిర్దిష్టమైన అధికారాలు ఇవ్వాలి. (8) అధికారులు కాకుండా ఎన్నికైన వారే మునిసిపల్ చైర్మన్‌లుగా ఉండాలి. (9) ముఖ్యకార్య నిర్వహణాధికారికి ఇతర ఉద్యోగులను నియమించడానికి, తొలగించడానికి

BRAOU

అధికారాలివ్వాలి. ఈ తీర్మానం ప్రకారం అన్ని రాష్ట్రాలు స్థానిక సంస్థలలో మార్పులు తీసుకొచ్చాయి. ఓటింగ్ విధానాన్ని అమలుచేశాయి.

బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి తగిన చర్యలను సిఫారసు చేయడం కోసం 1927 లో సైమన్ కమీషన్ నియమించ బడింది. 1920 నుంచి సాధించిన ప్రగతిని ఈ కమిషన్ పరిశీలించింది. స్థానిక సంస్థ నిస్సందేహంగా విజయాన్ని సాధించినా కొన్ని లోటుపాటులున్నవని పరిశీలనలో తేట తెల్లమైంది.

స్థానిక స్వపరిపాలనలోని లోపాలను సరిదిద్ది బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని 1935 చట్టంలోని కొన్ని అంశాలలో పేర్కొనబడింది. ద్వంద్వ ప్రభుత్వానికి స్వస్తి చెప్పి పూర్తి బాధ్యతాయుత ప్రభుత్వాలను నెలకొల్పడం జరిగింది. ఎన్నికైన మంత్రులు స్థానిక స్వపరిపాలన వ్యవస్థలో సంస్కరణలు తెచ్చే విషయంలో ఎంతో ఉత్సాహం, శ్రద్ధ కనబరిచారు. బొంబాయి రాష్ట్ర ప్రభుత్వంలో తేవలసిన సంస్కరణలను గూర్చి పరిశీలించడానికి కాలే సంఘం నియమించబడింది. C.P. రాష్ట్రపు స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి పండిట్ ద్వారక ప్రసాద్ మిశ్రా 1933 లో స్థానిక స్వపరిపాలన పునర్నిర్మాణం అనే పేరుతో ఒక పత్రాన్ని తయారు చేశారు. దీనిలో విప్లవాత్మకమైన మార్పులను సూచించడం జరిగింది. ఒక ప్రదేశంలో ప్రభుత్వం చేసే పనినంతా ఒకే ఒక ఏజెన్సీకి అప్పగించాలని ఆ పత్రంలో పేర్కొనబడింది. రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం అవడమూ కాంగ్రెసు ప్రభుత్వాలు రాజీనామా చేయడము జరగడంతో ఈ సంస్కరణలు ప్రవేశ పెట్టడానికి ఆస్కారం లేకుండా పోయింది.

BRAOU

2. స్వాతంత్ర్యం తర్వాత స్థానిక సంస్థలు

రాజ్యాంగం ముసాయిదాను తయారుచేసేటప్పుడు రాజ్యాంగ సభలో గ్రామపాలన వ్యవస్థపై రెండు విధాలైన అభిప్రాయాలు ప్రస్ఫుటమయ్యాయి. అనేకులకు గాంధీజీ గ్రామ స్వరాజ్య సిద్ధాంతం మీద విశ్వాసముండేది గాని, కొందరు గ్రామ స్వరాజ్య పద్ధతిని వ్యతిరేకించారు. రాజ్యాంగ నిర్మాణ సంఘం అధ్యక్షుడైన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గ్రామ స్వరాజ్య పద్ధతి మన దేశం వినాశానికి ముఖ్యకారణమని భావించారు. గ్రామ సమాజాలు శతాబ్దాల తరబడి ఎన్నో దండయాత్రలను, యుద్ధాలను తట్టుకోగలిగినా, అవి చాలా హీనస్థాయికి దిగజారాయనీ దరిమిలా గ్రామాలు అజ్ఞానానికి, సంకుచిత తత్వానికి, మతతత్వానికి నిలయాలయ్యాయని ఆయన అభిప్రాయం. అందువల్ల ముసాయిదా రాజ్యాంగంలో గ్రామాన్ని అలక్ష్యం చేసి వ్యక్తినే యూనిట్‌గా చేయడం పట్ల ఆయన మొగ్గు చూపారు. ఆయన అభిప్రాయాన్ని చాలామంది త్రోసి పుచ్చారు. టంగుటూరి ప్రకాశం పంతులుగారు గ్రామపంచాయితీ అత్యాధునికంగా ఉండాలని, పాలించడానికి వాస్తవమైన అధికారాన్ని దానికయ్యే ఖర్చును స్వీకరించడాన్ని గ్రామస్థులకు హస్తగతం చేయాలనీ చెప్పారు. ఈ రెండవ అభిప్రాయమే చివరికి నెగ్గింది. దాని ఫలితమే రాజ్యాంగంలోని ఆదేశసూత్రంలో 40వ నిబంధన ఏర్పాటు. ఆ నిబంధన ప్రకారం గ్రామపంచాయితీలను స్వయం పాలన యూనిట్లుగా ఏర్పరచాలని, వాటికి తగు అధికారాలు, హక్కులను ఇవ్వాలని రాష్ట్రాలను ఆదేశించారు.

భారత ప్రభుత్వం ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు ఎక్కువ ఆహారాన్ని పండించే ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించింది. ఆ ప్రచారాన్ని సమీక్షించేందుకు భారత ప్రభుత్వం నియమించిన అధికాహారోత్పత్తి విచారణ సంఘం సిఫారసులు ఆధారంగా దేశంలో 1952 లో గాంధీ జయంతి రోజున 55 సమాజాభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 1953 లో జాతీయ విస్తరణ సేవ అనే మరొక పథకాన్ని ప్రవేశ పెట్టారు. బ్లాకు స్థాయిలో సలహాసంఘాలను ఏర్పరచడం వాటిలో స్థానిక సంస్థల సభ్యులకు ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. కాని స్థానిక స్వపరిపాలన పెద్దగా అభివృద్ధి చెందలేదు. ఈ పథకాల ప్రగతిని పరిశీలించి, లోపాలను సరిదిద్ది ప్రజలను భాగస్వాములుగా చేసేందుకు తగిన సిఫారసులు చేయడానికి ప్రణాళికా సంఘంలోని ప్లాన్ ప్రాజెక్ట్‌ల సంఘం 1957 జనవరిలో బల్వంత్ రాయ్ మెహతా అధ్యక్షతన ఒక అధ్యయన బృందాన్ని స్టడీ టీమ్‌ను నియమించింది. ఆ కమిటీ 1957 డిసెంబరులో కొన్ని సిఫారసులు చేసింది. దాని ఫలితమే మూడంచెల ప్రజాస్వామిక వికేంద్రీకరణ పద్ధతి. గ్రామీణ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన ఆ సిఫారసులలో కొన్ని ముఖ్యాంశాలు: (1) గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్యభారాన్ని వహించేటందుకు ప్రాతినిధ్యం వహించే చురుకైన ఒకే ప్రజాస్వామిక సంస్థను ఏర్పాటు చేయాలి. ఆ సంస్థ శాసనరీత్యా అధికారం కలిగిందీ, ఎన్నికైనదీ, అనేక విధులు, కార్యకలాపాలు నిర్వహించేదీ అయి ఉండాలి. దానికి సరయిన కార్యనిర్వహణ యంత్రాంగాన్ని, తగిన వనరులను సమకూర్చాలి. (2) కార్య కలాపాలు నిర్వర్తించేందుకు గ్రామ పంచాయతీ- వైశాల్యం, జనాభా, ఆర్థిక వనరులలో చాలా చిన్నదిగా ఉంటుంది. బ్లాకు అట్లాగాక గ్రామ పంచాయతీ నిర్వహించలేని కార్య కలాపాలను నిర్వర్తించడానికి తగినంతగానూ, చిన్నదిగానూ ఉంటుంది. గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధి కార్య కలాపాల నిర్వహణ కోసమే బ్లాకును యూనిట్‌గా ఎంచుకున్నారు. కాబట్టి ఈ అభివృద్ధి బ్లాకు అధికార పరిధిలో ఒక ఎన్నికైన స్వయం పాలన సంస్థను ఏర్పాటు చేయాలి. దాన్ని 'పంచాయితీ సమితి' అని వ్యవహరించవచ్చు. పంచాయితీ సమితికి అభివృద్ధి కార్యకలాపాల బాధ్యత అప్పగించాలి. వ్యవసాయాభివృద్ధికి సంబంధించిన అన్ని విషయాలు, చిన్న తరహా నీటి వనరులు, పశుపోషణ, కుటీర పరిశ్రమలు, త్రాగే నీటి సరఫరా, ఆరోగ్య రక్షణ, ప్రాథమిక పాఠశాలల నిర్వహణ, మెనుకబడిన తరగతుల సంక్షేమం, తిరునాళ్లకు సంబంధించి ఏర్పాట్లు - సమితి బాధ్యతలు. (3) పంచాయతీ సమితికి ఆదాయమార్గాలు ఈ క్రింది విధంగా ఉండాలి. (i) భూమిశిస్తులో కొంత భాగం, (ii) భూమిశిస్తు, నీటితీరువా సెస్, (iii) వృత్తులపైన, వ్యాపారస్తులపైన, ఉద్యోగాలపైన పన్ను, (iv) స్థిరాస్తి బూర్పిడిపై పన్ను, (v) ఆస్తుల మీద వచ్చే అద్దెలు, ఆదాయాలు, (vi) యాత్రికులపై విధించే పన్ను, (vii) వినోదాలపై పన్ను, (viii) ప్రాథమిక విద్యపై సెస్, (ix) మార్కెట్‌లు, సంతల ద్వారా వచ్చే ఆదాయం, (x) ప్రజా విరాళాలు, (xi) మోటారు వాహనాల పన్నులో కొంత భాగం, (xii) ప్రభుత్వ గ్రాంట్లు మొదలయినవి. (4) పంచాయితీ సమితిలో బ్లాక్ స్థాయిలో, గ్రామాల స్థాయిలో పనిచేసే రెండు రకాల అధికారులు ఉండాలి. (5) సమితి సాంకేతిక అధికారులు జిల్లా స్థాయిలోని తత్సంబంధ అధికారుల సాంకేతిక నియంత్రణకు లోబడి పనిచేయాలి. (6) గ్రామ పంచాయితీల నిర్మాణం ఎన్నిక పద్ధతిపై జరగవలె. ఇద్దరు స్త్రీ సభ్యులను, ఒక షెడ్యూల్డ్ కులాల సభ్యున్ని, ఒక షెడ్యూల్డ్ తెగల సభ్యున్ని కో- ఆప్ట్ చేసుకోవాలి. (7) నీటి సరఫరా, రోడ్లు నిర్వహణ, ఆరోగ్య రక్షణ, వీధి దీపాలను అమర్చడం మొదలయిన విధులు ఉండాలి. (8) జిల్లా పరిషత్‌లో జిల్లాలోని పంచాయితీ

BRAOU

సమితి అధ్యక్షులు, రా,ట్ర శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, ఇంకా జిల్లా అధికారులు సభ్యులుగా ఉండాలి. (9) జిల్లా కలెక్టర్ జిల్లా పరిషత్తు అధ్యక్షుడుగా ఒక అధికారి దాని కార్యదర్శిగా ఉండాలి. (10) ఈ పథకంలోని మూడు అంచెలలోని సంస్థలను, గ్రామ పంచాయితీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తును ఒకేసారి ఏర్పాటుచేస్తే ఎక్కువ ఫలితాలను ఆశించవచ్చు. (11) సమాజాభివృద్ధి ఆశయం నెరవేరాలంటే సమాజం తన సమస్యలను అర్థం చేసుకోవాలి. బాధ్యతలను స్వీకరించాలి.

బల్వంతరాయ్ మెహతా సూచించిన మూడంచెల పద్ధతిని మనదేశంలో మొదట 1959 అక్టోబర్ 2న రాజస్థాన్ రాష్ట్రం ప్రవేశ పెట్టింది. తర్వాత ఆంధ్రప్రదేశ్ నవంబర్ 1, 1959 న ప్రారంభించింది.

జనతా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1977 సంవత్సరంలో పంచాయితీ వ్యవస్థల తీరుతెన్నులను పరిశీలించడానికి అశోక మెహతా అధ్యక్షతన ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది. వాటి సిఫారసులలో కొన్ని ముఖ్యాంశాలు: (1) పంచాయతీ రాజ్ వ్యవస్థ రెండంతస్తుల పరోక్షంగా ఎన్నిక కావాలి. మండల పంచాయితీ అధ్యక్షుడు పరోక్షంగా ఎన్నిక కావాలి. మండల పంచాయతీ అధ్యక్షుడిని రాష్ట్రాల ఇష్టానుసారం ప్రత్యక్షంగగా గాని, పరోక్షంగాగాని, ఎన్నుకోవచ్చు. (3) జిల్లా స్థాయి కింద 15 నుంచి 20 వేలమంది జనాభాతో కూడిన కొన్ని గ్రామాల సముదాయాన్ని మండల్ పంచాయత్‌గా ఏర్పరచాలి. (4) ప్రతి గ్రామంలో ఏర్పరచనున్న గ్రామీణ సంఘాలు మున్సిపల్ విధులను సాంఘిక కార్యకలాపాలను నిర్వహించడంలో మండల్ పంచాయితీలకు లోబడి వ్యవహరించాలి. (5) పంచాయతీ రాజ్ వ్యవస్థల నిర్మాణంలో ఎన్నిక ప్రధానాంశంగా ఉండాలి. షెడ్యూలు జాతులు, షెడ్యూలు తెగల వారికి జనాభాను బట్టి ప్రాతినిధ్యం ఉండాలి (6) ప్రతి జిల్లా పరిషత్తు ఐదు కమిటీలను ఏర్పరచుకోవాలి. వాటితోపాటు ప్రతి జిల్లా ప్రజా పరిషత్తు సాంఘిక న్యాయం కోసం ఒక కమిటీని ఏర్పరచాలి. (7) జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తులోని సభ్యులందరు జిల్లా నుంచి ఎన్నికైన రాష్ట్ర విధానసభ, విధాన మండలి, పార్లమెంటు సభ్యులతో ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేయాలి. (8) ప్రత్యక్షంగా ఎన్నికయిన సభ్యులలో ఒకరిని మండల పంచాయిత్ అధ్యక్షునిగా ఎన్నుకోవాలి. కాగా రాష్ట్రాలు తమ ఇష్టానుసారం అధ్యక్షుడిని నేరుగా ఎన్నుకోవచ్చు. (9) మండల పంచాయతీ కమిటీలకు సంబంధించి సభ్యుల్లోని స్త్రీలందరితోను కూడుకున్న ఒక సంఘం స్త్రీలు, పిల్ల అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించే నిమిత్తం ఏర్పాటు చేయాలి. (10) ప్రతి గ్రామానికి గ్రామ సంఘాలు ఎన్నిక కావాలి. (11) గ్రామ సభలను ప్రోత్సహించాలి. ప్రతి సంవత్సరం గ్రామ సంఘాలు రెండు సార్లు గ్రామ సభలను ఏర్పాటుచేసి, అందులో మండల కార్యక్రమాలను వివరించి మండల పంచాయత్‌కు నివేదించాలి. (12) న్యాయ పంచాయతీలను కూడ ఏర్పాటు చేయాలి. (13) రెవెన్యూ, శాంతి భద్రతల విధులు మాత్రమే కలెక్టరు వద్దనే ఉండాలని, అభివృద్ధి పనులకు అవసరమైనంత వరకు మాత్రమే అవి పంచాయతీ రాజ్ వ్యవస్థలకు ఇవ్వాలి. (14) జిల్లా ఆర్థిక ప్రణాళికకు సంబంధించిన పనులను మొత్తం జిల్లా పరిషత్తుకే అప్పగించాలి. (15) జిల్లా పరిషత్తుకు చెందిన ప్రధాన కార్యనిర్వహణాధికారి అధీనంలో ఉండాలి. (16) మండల పంచాయిత్‌లో వ్యవసాయ విస్తరణాధికారి, పశుపోషణ, చేపల పెంపకం, చిన్న తరహా పరిశ్రమలు, ఆరోగ్య శాఖలకు సంబంధించిన ఉద్యోగులందరిని మండల కార్య నిర్వహణాధికారి అధీనంలో ఉంచాలి.

BRAOU

(17) పంచాయతీ రాజ్ సంస్థలకు ఇంటిపన్ను, వృత్తి పన్ను, వినోదపు పన్ను మొదలయినవి విధించే అధికారాలుండాలి. వీధి దీపాలు, పరిశుభ్రత, నీటి సరఫరా మొదలయిన వాటిపై ఫీజు విధించాలి. స్టాంపు డ్యూటీలను కూడ కొన్నింటిపై విధించాలి. (18) తలసరి కనీసం రూ. 2.50 చొప్పున మండల పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటు మంజూరు చేయాలి.

పై విధంగా మన దేశంలో గ్రామీణ స్థానిక సంస్థలు అభివృద్ధి చెందాయి. ఆంధ్రరాష్ట్ర స్థానిక సంస్థల పుట్టు పూర్వోత్తరాలను గూర్చి తెలుసుకొందాం.

20.4.0 ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలు

ఆంధ్రరాష్ట్రపు 1950 చట్టాన్ని అనుసరించి, హైదరాబాద్ చట్టాన్ని అనుసరించి స్థానిక సంస్థలు మన రాష్ట్రంలో నడుపబడేవి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత యీ రెండు చట్టాలను కలిపి వేశారు. బల్వంత్ రాయ్ పిఫారస్‌ను అనుసరించి మనదేశంలో మూడంచెల స్థానిక సంస్థలు నెలకొల్పబడ్డాయి. మొదటి రాజస్థాన్ లోను తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మూడంచెల పద్ధతిని ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయితీల చట్టం 1964 లో అమలులోనికి వచ్చింది. 1956 హైదరాబాద్ గ్రామ పంచాయతీ చట్టం, 1959 మద్రాస్ గ్రామ పంచాయతీల చట్టాలను కలిపి ఒకే సమగ్ర గ్రామ పంచాయితీ చట్టాన్ని 1964 లో రూపొందించారు. ఈ చట్టంలోని ముఖ్యాంశాలు: (1) ఈ చట్టంలో గ్రామ పంచాయతీ వ్యవస్థకు తగిన పద్ధతులకు రూపకల్పన చేశారు. దీనిలో టౌన్‌షిప్‌లు, పంచాయత్ బోర్డ్‌లు, న్యాయ పంచాయతీల గూర్చి వివరించబడింది. పంచాయతీలకు రహస్య బ్యాలెట్ ఎన్నిక పద్ధతిని ప్రవేశ పెట్టబడింది. (2) గ్రామస్థులందరితో కలిపి గ్రామసభ ఏర్పాటు చేశారు. (3) గ్రామ పంచాయతీ అన్నిటికి కలిపి ఒకరిని గాని, కొన్ని పంచాయితీలను కలిపి ఒక్కో బృందానికి ఒక్కరిని గాని కార్యనిర్వహణాధికారులను పరిష్కారానికి న్యాయపంచాయితీలు ఏర్పాటు చేయబడినవి. (5) ఆర్థిక వనరులను గూర్చి కూడ ఇందులో వివరించబడింది.

BRAOU

గ్రామ వ్యవస్థను పటిష్టం చేయడానికి 1964 చట్టానికి కొన్ని మార్పులు చేస్తూ దాన్ని సవరించారు. ఆ సవరణలు ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌లో 1976 సంవత్సరంలో కొత్త చట్టాన్ని రూపొందించారు. ఆచట్టంలోని ముఖ్యాంశాలు. (1) ఒక రెవెన్యూ గ్రామం లేదా దానిలోని భాగం లేదా రెవెన్యూ తాలూకాలోని ఒక భాగం 500 ల జనాభా కలిగి ఉండేదాన్ని గ్రామంగా పరిగణించ వచ్చు. అప్పుడు దానికి ఒక గ్రామ పంచాయితిని ఏర్పాటు చేయటానికి పంచాయతీ రాజ్ కమీషనర్‌కి అధికారం ఉంటుంది. ఏదైన రెవెన్యూ గ్రామం జనాభా 500కు తక్కువగా ఉంటే, ఆ గ్రామాన్ని దానికి అనుకొని అదే తాలూకాలోఉన్న మరొక రెవెన్యూ గ్రామం లేదా దానిలోని భాగంతో కలిపి గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయవచ్చు. (3) ప్రధమంగా కమీషనర్ ఒక ప్రత్యేకాధికారిని నియమించి ఆ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిపించవచ్చు. (4) ప్రతి గ్రామపంచాయతీ అధ్యక్షుడికి కార్పోరేటర్ హోదా ఉంటుంది. (5) గ్రామ పంచాయతీ వ్యవస్థీకరణలో నాలుగు ముఖ్యాంశాలు: గ్రామసభ, గ్రామోటర్లు, సర్‌పంచ్, కార్యనిర్వహణాధికారి. వీటిలో ఒక్కొక్క అంశం గురించి తెలుసుకొందాం.

గ్రామ సభ: గ్రామంలోని వయోజనులందరు గ్రామసభలో సభ్యులుగా ఉంటారు. గ్రామసభ సంవత్సరానికి రెండుమార్లు సమావేశమవుతుంది. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 20, డిశంబర్ 1వ తేదీలకు ముందుగా గ్రామసభ సమావేశం జరపాలి. దానికి ఏవిధమైన కోరమ్ అవసరం లేదు. ఈ క్రింది విషయాలను పరిశీలించడానికి గ్రామసభ రెండుమారులు సమావేశం జరగాలి. (1) వార్షిక ఆర్థిక నివేదిక, ఆడిట్ నివేదిక, (2) వార్షిక పరిపాలన నివేదిక, (3) ఆ సంవత్సరపు నిర్మాణ కార్యక్రమాలు. (4) కొత్తగా పన్నులను విధించడానికి లేక ఉన్న పన్నులను పెంచించడానికి తగు ప్రతిపాదనలు (5) ఇతర విషయాలు ఈ విషయాలలో గ్రామసభ సలహాలను గ్రామపంచాయతీ తగిన విధంగ పరిశీలించాలి. ఈ గ్రామసభ సమావేశాలకు సర్పంచ్, ఆయన లేనిచో ఉప సర్పంచ్ అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. గ్రామసభ చర్చించిన అనంతరం అభిప్రాయాలను సర్పంచ్ గ్రామ సభ్యులందరికి చదివి వినిపించి వారి ఆమోదాన్ని కోరుతారు. వారు సాధారణంగా చేతలెత్తి ఆమోదం తెలియజేస్తారు.

20.4.1 గ్రామ పంచాయితీ

గ్రామపంచాయతి నిర్మాణం : గ్రామ పంచాయతీలో జనాభా ప్రాతిపదికపై గ్రామ సభ్యులను ఈ క్రింది విధంగా నియమిస్తారు.

500 లకు తక్కువ జనాభాకు	7 సభ్యులు
500 లు అంతకు మించి, 1500లకు మించకుండా	8 సభ్యులు
1500 మించి, 3000లకు మించకుండా	11 సభ్యులు
3,000 మించి, 5000లకు మించకుండా	13 సభ్యులు
5,000 మించి, 10,000 లకు మించకుండా	15 సభ్యులు
10,000 మించి, 15,000 లకు మించకుండా	17 సభ్యులు
15,000 లకు మించినచో	19 సభ్యులు

BRAOU

సభ్యుల ఎన్నిక కోసం పంచాయితి సభ్యుల స్థానాలు ఎన్ని ఉంటే అన్ని నియోజక వర్గాలుగా గ్రామాన్ని విభజించాలి. ప్రతి నియోజక వర్గంలో ఓటర్ల సంఖ్య సమానంగా ఉండాలి. షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు జాతుల వారి సంఖ్య ఏ నియోజక వర్గంలో ఎక్కువగా ఉంటే వాటిని వారికే ప్రత్యేకించాలి. మిగిలిన నియోజక వర్గాలలో స్త్రీల సంఖ్య ఎక్కువగా ఎక్కడుంటే వాటిని వారికి ప్రత్యేకించాలి.

1964వ గ్రామ పంచాయతీ చట్టంలో కొన్ని యోగ్యతలు నిర్ణయించబడ్డాయి. అసెంబ్లీ జాబితాలో పేర్లు నమోదైన గ్రామస్థులందరు గ్రామ పంచాయితీ ఎన్నికలలో ఓటు చేయవచ్చు. ఎన్నికకు పోటీ చేసే అభ్యర్థి ఆ గ్రామంలో ఓటరై ఉండాలి. 18 సంవత్సరాలు వయస్సు కలిగిన వారందరికి ఎన్నికలలో ఓటు చేసే అర్హత ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర, స్థానిక అధికారులు ఎన్నికలలో పోటీ చేయుటకు అనర్హులు. అంతే గాకుండ ఎన్నికల నేరాలకుగాను శిక్ష అనుభవించిన వారు, మతిభ్రమంచిన వారు, కుష్ఠు రోగులు, చెవిటి, మూగవారు అనర్హులు.

సభ్యుల పదవీకాలం 5 సంవత్సరాలు. 1976 వ సంవత్సరపు సవరణ చట్టాన్ననుసరించి ఈ పదవీ కాలం ఆ సంవత్సరం జూలై మొదటి తేదీ మధ్యాహ్నం నుంచి ప్రారంభమై మరల ఐదేండ్ల వరకు జూలై మొదటి తేదీ మధ్యాహ్నానికి అంతమవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ముఖ్యమైన కారణాలను బట్టి పదవీకాలాన్ని ఒక సంవత్సరానికి మించకుండా పొడగించవచ్చు.

సభ్యులను కొన్ని సందర్భాలలో పదవి నుండి తొలగిస్తుంటారు. పంచాయతీ సభ్యుడు ఎన్నికైన తర్వాత ఆ గ్రామంలో ఉండకుంటే అనర్హుడవుతాడు. పంచాయతీ తరపున గాని దానికి వ్యతిరేకంగా గాని ఫీజు తీసుకొనే న్యాయవాదిగా పనిచేస్తే అనర్హుడవుతాడు. గ్రామ పంచాయతీ సమావేశాలకు వరుసగా హాజరు కాకపోతే తన సభ్యత్వాన్ని కోల్పోతాడు. ఆకస్మికంగా ఏర్పడిన ఖాళీలో ఎన్నికలు జరిపినప్పుడు అలా ఎన్నికయిన సభ్యుడు మిగిలిన సభ్యుల ఎన్నిక రహస్య బ్యాలెట్ పద్ధతిలో జరుగుతుంది. ప్రతి నామినేషన్ పత్రాన్ని ఒక నియోజకుడు ప్రతిపాదించాలి. దానికి అభ్యర్థి తన సమ్మతి తెలియజేయాలి. ఓట్లు ఎక్కువ వచ్చిన వారిని ఎన్నికైనట్లు ప్రకటిస్తారు. ఎన్నిక విషయాలలో ఏర్పడే వివాదాలను ఆ జిల్లా మున్సిఫ్ పరిష్కరించాలి.

సర్పంచ్: ప్రతి గ్రామపంచాయతీకి ఒక సర్పంచ్, ఒక ఉపసర్పంచ్ ఉంటారు. గ్రామ పంచాయితీ వ్యవస్థీకరణలో సర్పంచ్ ప్రముఖ పాత్ర వహిస్తారు. 1964 చట్టానికి ముందు సర్పంచ్‌ను ప్రెసిడెంట్ అనేవారు. ఈ చట్టం ప్రకారం పంచాయితీ సభ్యులే ప్రసిడెంట్‌ను ఎన్నుకుంటారు. 1976 లో పంచాయతీ చట్టానికి తెచ్చిన సవరణ ప్రకారం సర్పంచ్‌ను ఓటర్లు ప్రత్యక్షంగా ఎన్నుకునే పద్ధతి ప్రారంభమయింది.

సర్పంచ్ పదవీ కాలం ఐదు సంవత్సరాలు. ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌కి గ్రామ పంచాయితీలో సభ్యత్వం లభిస్తుంది. ఓటు హక్కును కలి ఉంటారు. ఏ కారణం చేతనైన సర్పంచ్ పదవి ఖాళీ అయితే గ్రామంలోని ఓటర్లందరు కలిసి సర్పంచ్‌ను ఎన్నుకుంటారు. పార్లమెంటు సభ్యుడుగాని శాసన సభ్యుడుగాని సర్పంచ్‌గా ఎన్నికైతే ఏదో ఒక పదవికి 15 రోజులలో రాజీనామా చేయాలి. గ్రామంలోగాని అదే సమితిలోని మరే గ్రామ పంచాయితీలోనైనా కంట్రాక్టు పనులు చేసేవారు. సర్పంచ్‌గా ఎన్నిక కావడానికి అనర్హులు.

సర్పంచ్‌ను పదవినుండి పంచాయతీరాజ్ కమీషనర్ తొలగించవచ్చు. ఏ సర్పంచ్ అయినా ఉద్దేశ పూర్వకంగా ఈ చట్ట నిబంధనలను అమలు పరచలేక పోయినా లేక అమలు పరచడానికి నిరాకరించినా లేక ఉల్లంఘించినా లేదా అతడు అధికారాలను దుర్వినియోగ పరచాడని కమీషనర్ అభిప్రాయ పడినా ఆసర్పంచ్‌ను పదవినుండి తొలగించడానికి కమీషనర్‌కు అధికారముంది. 1976 సవరణ చట్టం ప్రకారం అవిశ్వాస తీర్మానం ద్వారా సర్పంచ్‌ను తొలగించే పద్ధతి లేదు అందువల్ల కమీషనర్ అధికారాలకు ప్రాధాన్యం ఏర్పడింది. సర్పంచ్‌ను, ఉపసర్పంచ్‌ను తాత్కాలికంగా మూడునెలల వరకు సస్పెండ్ చేసే అధికారం కమీషనర్‌కు ఉంది. సర్పంచ్ వ్యక్తి గతంగా గ్రామపంచాయతీకి నోటీసు ఇవ్వడం ద్వారా తన రాజకీనామాను సమర్పించ వచ్చు.

ప్రతి గ్రామపంచాయతీకి సర్పంచ్‌తోపాటు ఉపసర్పంచ్ కూడ ఉంటారు. పంచాయతీ సభ్యులు ఉపసర్పంచ్‌ను ఎన్నుకుంటారు. ఈ ఎన్నిక అధ్యక్షుడు -సర్పంచ్-సమక్షంలో జరుగుతుంది. ఉపస

BRAOU

ర్పంచ్ తన పదవిని మూడు విధాలుగా కోల్పోతాడు. మొదటిది గ్రామపంచాయితీ సభ్యత్వం గడువు ముగియడం, రెండవది ఆయన సభ్యత్వం ముగియడం, మూడవది సర్పంచ్‌గా ఎన్నిక కావడం. సర్పంచ్ పదవి ఖాళీ అయితే కొత్త సర్పంచ్ ఎన్నిక జరిగే వరకు సర్పంచ్ అధికారాలను, విధులను ఉప సర్పంచ్ నిర్వహిస్తారు. 15 రోజులు వరుసగా సర్పంచ్ పంచాయితీలో లేనప్పుడు లేదా కోర్టు ఉత్తర్వు ద్వారా నిరోధించబడినప్పుడు సర్పంచ్ అధికారాలను ఉపసర్పంచ్ నిర్వహిస్తారు. సర్పంచ్ కొన్ని అధికారాలను వ్రాత మూలకంగా ఉపసర్పంచ్‌కు కేటాయించవచ్చు.

సర్పంచ్ అధికారులు: గ్రామ పంచాయితీ 1964 చట్టంలోని 25వ సెక్షన్‌లో సర్పంచ్ అధికారాలు, విధులు, వివరించబడ్డాయి. (1) ఉపసర్పంచ్ పదవి అంటే ఒక నెలలోపు ఎన్నిక జరపడానికి ఆయనే తగిన ఏర్పాట్లు చేస్తారు. (2) గ్రామ పంచాయితీ సమావేశాలను, గ్రామసభలలో ఏర్పాట్లు చేసి అధ్యక్షత వహించి సక్రమంగా నిర్వహించడానికి తగిన అధికారం ఆయనకు ఉంటుంది. (3) గ్రామ పంచాయితీ రికార్డులన్నింటిని పరిశీలించడానికి హక్కు కలిగి ఉంటాడు. గ్రామ పంచాయితీలలో ప్రత్యేక కార్యనిర్వహణాధికారి లేకపోతే ఆ అధికార్లులన్నీ సర్పంచ్ స్వాధీనంలో ఉంటాయి. (4) పంచాయితీలో ప్రవేశపెట్టిన తీర్మానాలను అమలు పరచడంలో కార్యనిర్వహణాధికారిపై పెత్తనాత్మక నియంత్రణ చేస్తారు. ఈ చట్టం ద్వారా గాని దానికి సంబంధించిన నియమనిబంధనల ననుసరించి గాని సర్పంచ్‌కు సంక్రమించిన అధికారాలను నిర్వహిస్తారు. (5) నెలకొకసారి గ్రామ పంచాయితీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. (6) గ్రామ పంచాయితీ ఉద్యోగులను, సేవకులను నియమించడానికి వారిమీద క్రమశిక్షణా చర్య తీసికోనుటకూ అధికారం కలిగి ఉంటారు. (7) గ్రామానికి సంబంధించిన సమాచారం తెలియజేయాలని గ్రామాధికారులను కోరే హక్కు ఉంటుంది. (8) సభ్యులు అర్హతను కోల్పోయినప్పుడు జిల్లా పంచాయితీ అధికారికి తెలియజేస్తారు. (9) పంచాయితీ తీర్మానాల ప్రకారం పనిచేసే అధికారం కలిగి ఉంటారు. (10) చట్టం ప్రకారం పనిచేసే అధికారం కలిగి ఉంటారు. (10) చట్టం ప్రకారం గ్రామసభ సమావేశాల్ని జరిపిస్తారు. ప్రజా క్షేమ, భద్రతల దృష్ట్యా అవసరమని భావించినట్లయితే కార్యనిర్వహణాధికారితో సంప్రదించి ఏ పనినైనా అమలు పరచడానికి 33వ సెక్షన్ క్రింద అత్యవసర అధికారం ఉంటుంది. ఆ తర్వాత గ్రామపంచాయితీకి సమితికి మధ్య సంధాన కర్తగా వ్యవహరిస్తారు.

కార్యనిర్వహణాధికారి విధులు: 30వ సెక్షన్ ప్రకారం ఒక గ్రామపంచాయితీకిగాని కొన్ని గ్రామపంచాయితీలకు గాని పంచాయితీ కమీషనర్ కార్యనిర్వహణాధికారిని నియమిస్తాడు. రూ. 10,000/- వార్షిక ఆదాయం ఉన్న గ్రామ పంచాయితీకి ఒక కార్యనిర్వహణాధికారిని నియమించవచ్చు. 31వ సెక్షన్‌లో కార్యనిర్వహణాధికారి విధులు, అధికారాలను పొందుపరిచారు. అవి: (1) గ్రామ పంచాయితీ, దాని కమిటీల సమావేశాలకు హాజరై చర్చలలో పాల్గొనడం, (2) పంచాయితీ తీర్మానాలను, కమిటీ తీర్మానాలను అమలు పరచడానికి బాధ్యత వహించడం. తీర్మానాన్ని చట్టరీత్యా ఆమోదించలేదనో లేదా అది అధికార పరిధికి మించి ఉన్నదనో లేదా దానిని అమలు పరిచే శాంతి భద్రతలకు, ప్రజల ఆరోగ్యానికి, జీవనానికి, భంగకరమనో భావిస్తే ఆ విషయాన్ని సర్పంచ్ ద్వారా పంచాయితీ కమీషనర్‌ను తెలియజేయవచ్చు. (3) పంచాయితీ ఉద్యోగులపై, సేవకులపై నియంత్రణ చేయడం, (4) ఈ చట్టం ద్వారా కార్యనిర్వహణాధికారికి సంక్రమించిన అధికారాలన్నింటిని నిర్వహించడం ఉదా: ప్రజలు తాత్కాలికంగా డేరాలు వేసుకోడానికి అనుమతి

ఇవ్వడం, బిల్డింగ్‌లు కట్టుకోడానికి అనుమతి యివ్వడం, గ్రామాధికారుల నుండి గ్రామ సమాచారాన్ని పొందేహక్కు కలిగి ఉండుట, ఆరోగ్య దృష్ట్యా మురికి కుంటలను పూడ్పించడం మొదలయినవి. కార్య నిర్వహణాధికారికి ఈ చట్టం ద్వారా లభించే హక్కులు, బాధ్యతలు. ఇంకా ఆయనే (5) గ్రామ పంచాయతీకి బడ్జెట్ తయారు చేస్తారు. పన్నులు వసూలు చేస్తారు.

గ్రామ పంచాయతీ సమావేశాలు: సర్పంచ్ నెలకొకసారి గ్రామపంచాయతీ సమావేశం ఏర్పాటు చేయాలి. అపంచాయితీలో మూడువంతు సభ్యులు వ్రాతమూలకంగా కోరితే పంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. సమావేశాలకు సర్పంచ్ అధ్యక్షత వహించాలి. సర్పంచ్ లేకుంటే ఉప సర్పంచ్, వారిద్దరు లేకుంటే సభ్యులు ఎంచుకున్న మరో సభ్యుడు సమావేశాలకు అధ్యక్షత వహించాలి. సమావేశాలు జరపడానికి కోరమ్‌గా $\frac{1}{3}$ వంతు సభ్యులు వుండాలి. సమావేశాలను సక్రమంగా జరపడానికి తగిన అధికారాలు సర్పంచ్‌కు ఉంటాయి. సమావేశాల మినిట్స్ కాపీలను మూడు రోజుల లోపల పంచాయతీ సమితికి, జిల్లా పంచాయితీకి (మండల ప్రజాపరిషత్‌కి, జిల్లా ప్రజా పరిషత్‌కి) పంపించాలి.

గ్రామ పంచాయతీ అధికారాలు - విధులు: గ్రామ పంచాయతీ అధికారాలు ముఖ్యంగా పరిపాలన, ఎన్నికలు, ఆర్థిక విషయాలకు సంబంధించినవి. (1) 4వ షెడ్యూల్ 2వ సబ్-షెడ్యూల్ ననుసరించి గ్రామ పాలనను యావత్తు గ్రామ పంచాయతీకే అప్పగించారు. అయితే కార్య నిర్వహణాధికారికి గాని సర్పంచ్‌కి గాని ప్రత్యేకంగా సంక్రమింపజేసిన అధికారాలను పంచాయతీ చేపట్టరాదు. కార్యనిర్వహణాధికారి ఆధీనంలోని గల ఏ పత్రాన్నైనా అది ఆ సమావేశ కార్యక్రమాల విషయానికి సంబంధించినదైతే గ్రామ పంచాయితీ ఎదుట పెట్టమని కోరవచ్చు. కార్య నిర్వహణాధికారి తయారుచేసిన గ్రామపంచాయతీ వార్షిక పరిపాలన నివేదికను గ్రామ పంచాయతీ పరిశీలించి మండల ప్రజాపరిషత్తుకు పంపుతుంది. (2) ఉపసర్పంచ్‌ను ఎన్నుకోడానికి, అవిశ్వాస తీర్మానం ద్వారా తొలగించడానికి గ్రామ పంచాయితీకి అధికారం ఉంది. గ్రామ పంచాయితీ సబ్యులు కాని బయట వారిని కమిటీలలో కో-ఆప్ట్ చేసుకోవడానికి గ్రామ పంచాయితీకి అధికారం ఉంది. (3) గ్రామ పంచాయితీ ఇతర స్థానిక సంస్థలతో కలిసి సంయుక్త కమిటీలను ఏర్పాటు చేయవచ్చు. సంయుక్తంగా ఆసక్తి ఉన్న విషయాల మీదగాని, సంయుక్త బాధ్యత ఉన్న విషయాలమీద గాని ఈ కమిటీలను విధిగా ఏర్పాటు చేయవచ్చు. (4) కార్య నిర్వహణాధికారి తయారు చేసిన బడ్జెట్‌ను గ్రామ పంచాయతీ ఆమోదించాలి. చట్ట బద్ధంగా పంచాయితీకి పన్నులను విధించే అధికారం ఉంది. (5) బందెల దొడ్డిని నిర్వహించడంలో గ్రామ పంచాయతీకి అధికారం ఉంటుంది. (6) పశువుల బీళ్లు, బండ్ల స్టాండులు, పోరంబోకు భూములపై పంచాయతీదే అధికారం. ఇవిగాక ప్రజా భద్రత, ప్రజారోగ్యం, వీధులకు పేర్లు పెట్టడం మొదలయిన విషయాలలోను అధికారం ఉంటుంది. (7) రెండుగాని అంతకంటె ఎక్కువగాని గ్రామ పంచాయితీలు కలిసి శిశు సంక్షేమ కేంద్రాలు వైద్య శాలలను ఏర్పాటు చేసుకోవచ్చు.

గ్రామ పంచాయతీ నిర్వర్తించవలసిన విధులను రెండు భాగాలుగా విభజించవచ్చు. అవి: (1) కరణీయ విధులు, (2) వైకల్పిక విధులు. కరణీయ విధులను గ్రామ పంచాయతీ తప్పని సరిగ నిర్వర్తించాలి. వీటినే పౌరసంబంధ వినియామక విధులని అంటారు. వైకల్పిక విధులను పంచాయితీకి యిష్టమయితే చేయవచ్చు. ఇవి వనరులను బట్టి నిర్వర్తించే పనులు.

BRAOU

కరణీయ విధులు: సెక్షన్ ప్రకారం గ్రామ పంచాయతీ కరణీయ విధులు. పదికొండు రకాలు. (1) గ్రామ పంచాయితీకి చెందిన అన్ని భవనాలను, రోడ్లనూ, వంతెనలూ, డామ్‌లను నిర్మించి వాటికి తగు విధంగా మరమ్మతులు చేయించడం (2) వీధి దీపాలను, పబ్లిక్ స్థలం వద్ద దీపాలను అమర్చడం, (3) మురుగునీటిపారుదల సౌకర్యాలను ఏర్పాటు చేయడం, వాటిని తగు జాగ్రత్తతో కాపాడడం, (4) వీధులు ఊడ్పించి చెత్త చెదారాలు తీసివేయించడం, ఉపయోగించని నూతులను పూడ్పించడం, మురికి గుంటలను శుభపరచడం, (5) పాయిఖానాలను నిర్మించడం, ప్రభుత్వ, ప్రభుత్వేతర పాయిఖానాలను నిర్మించి శుభపరచడం, (6) శ్మశాన వాటికలను ఏర్పాటుచేసి నిర్వహించడం, ఎవరికి చెందని శవాలను ఎత్తివేయించడం, (7) మలేరియా వంటి వ్యాధుల నివారణ, అవి రాకుండా అరికట్టడం, (8) నీటి సౌకర్యం కల్పించడం, బావులను తవ్వించడం, మరమ్మతులు చేయించడం, నీటి పనుల నిర్వహణ, (9) కన్సర్వేషన్ ఆఫ్ మాన్యురియల్ రిసోర్సిస్, కంపోస్టును తయారుచేయడం, అమ్మడం, (10) జనన మరణాల రిజిస్ట్రేషన్ నిర్వహణ, (11) బందెల దొడ్డి ఏర్పాటు చేయటం, నిర్వహించడం.

వైకల్పిక విధులు: 55వ సెక్షన్ ప్రకారం గ్రామ పంచాయితీ ఈ క్రింది వైకల్పిక విధులను కల్గి ఉంటుంది. (1) ధర్మ శాలలను, ప్రయాణికుల విశ్రాంతి గృహాలను నిర్మించడం, నిర్వహించడం, (2) రోడ్లకు ఇరువైపుల ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటడం, నిర్వహించడం, (3) ప్రాథమిక విద్యను సామాజిక ఆరోగ్య విద్యను, కుటీర పరిశ్రమలను, వాణిజ్యం మొదలయిన వాటిని అభివృద్ధి చేయడం, (4) ఆరోగ్య కేంద్రాలను నిర్మించడం, నిర్వహించడం, గ్రామ వైద్యులకు సబ్సిడీని చెల్లించడం, (5) వైర్‌లెస్ సెట్‌లను నిర్మించడం, నిర్వహించడం, ఆటస్థలాలను, క్లబ్‌లను, రిక్రియేషన్, Physical Culture కేంద్రాలను నిర్మించడం, నిర్వహించడం, (6) ఉద్యాన వనాలను నిర్వహించడం, (7) గ్రంథాలయాలను, రీడింగ్ రూమ్‌లను నిర్వహించడం (8) వికలాంగులకు, నిరాశ్రయులకు, జబ్బు పడినవారికి ఉపశమన సౌకర్యాలను కల్గించడం, (9) భూములను బాగా సేద్యం చేసే ఆధునిక పద్ధతులను బహుధా ప్రచారం చేయడం, (10) నర్సరీల నిర్మాణం, నిర్వహణ, విత్తనాల విల్వల కొరకు గాదెలను నిర్మించడం, విత్తనములను నిల్వచేయడం, (11) సహకార సేద్యపు సంస్థలను ఏర్పాటు చేయడం (12) గోదాములను, గ్రేవీరాలను నిర్మించడం, నిర్వహించడం (13) పశుబలాన్ని పెంపొందించడం, (14) గ్రామంలో భూసంస్కరణలను అమలుపరచడం, (15) గ్రామ స్థలాలను పెంపొందించడం, (16) సంతలు, జాతరలు, పండుగలలో నియంత్రణ, (17) మాతా, శిశు సంక్షేమ కేంద్రాల ఏర్పాటు, (18) శ్రమ దానాల ఏర్పాటు, (19) కాపలా దారుల ఏర్పాటు, (20) కరువు కాటకాలలో ఉపశమన కార్యక్రమాల నిర్వహణ (21) చెత్త చెదారాలను, యజమానులు లేని కుక్కలను తొలగించి, నాశనం చేయడం, (22) నిరుద్యోగుల పట్టికను తయారుచేయడం, (23) ప్రభుత్వ మార్కెట్‌లను ప్రోత్సహించడం, (24) జంతునిషేధపు స్థలాలను ప్రోత్సహించి కాపాడడం, (25) భూ సంస్కరణలను అమలు పరచడం, (26) గ్రామ సమాజంలో వివిధ వర్గాల మధ్య సామాజిక సామరస్యాన్ని, సద్భావాన్ని పెంపొందించడానికి, అస్పృశ్యతను నివారించడానికి కృషిచేయడం, (27) గ్రామ సంక్షేమం కొరకు తగిన అన్ని జాగ్రత్తలూ తీసికొనడం.

BRAOU

ఆదాయపు మార్గాలు: 4వ అధ్యాయంలో 69వ సెక్షన్ ప్రకారం గ్రామ పంచాయతీకి క్రింది విధంగా ఆదాయ మార్గాలున్నాయి. (1) ఇంటిపై పన్నులు, వృత్తిపీద, వస్తకం మీద పన్నులు, సెస్‌లు, ఫీజులు, (2) ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయం, (3) గ్రామంలోని సరకులను బయటి వారికమ్మినప్పుడు కొలతమీదకాని (కోలగారము) బరువుమీదకాని (కాటారునుం) విధించే పన్నులు, వాహనాలపై పన్నులు, వ్యవసాయ భూములపై పన్ను, అక్రమ స్థలాలపై విధించే పన్నులు, పోరంబోకు భూములపై విధించేపన్నులు, (4) గ్రామ పంచాయతీ విధుల రీత్యా పెట్టిన పెట్టుబడి ద్వారా వచ్చే ఆదాయం, (5) ప్రభుత్వపు గ్రాంట్లు, (6) అభివృద్ధి పనులకు ప్రజలద్వారా వచ్చే విరాళాలు మొదలయినవి.

గ్రామ పంచాయితి నిధి: 79 వ సెక్షన్ ప్రకారం గ్రామ పంచాయితీకి పైన వివరించిన మార్గాల ద్వారా వచ్చే ఆదాయం నుంచి గ్రామ పంచాయతీ నిధి ఏర్పడుతుంది. ఈ ద్రవ్యాన్ని గ్రామ పంచాయితీ పనుల కొరకు వినియోగిస్తారు.

గ్రామ పంచాయితీ బడ్జెట్: 81 వ సెక్షన్ ప్రకారం గ్రామ పంచాయితీ కార్యనిర్వహణాధికారి పంచాయితీ బడ్జెట్‌ను ఏటా నవంబరు 15వ తేదీలోపల తయారు చేసి పంచాయతీకి సమర్పించాలి. అలా తయారు చేసిన దానిని పంచాయతీ ఒకనెల లోపల పరిశీలించి అవసరమైన మార్పులతో మంజూరు చేయాలి. తర్వాత దీనిని మండల ప్రజాపరిషత్‌కు నివేదించాలి. మండల ప్రజాపరిషత్ నెలరోజుల లోపల అవసరమనుకుంటే ఏమైన మార్పులు చేయవచ్చు. మండల్ చేసిన మార్పులు గ్రామ పంచాయితీకి అనుకూలంగా లేకుండే జిల్లా ప్రజాపరిషత్ ఆర్థిక స్థాయి సంఘానికి నివేదించవచ్చు. ఈ స్థాయి సంఘానిదే తుది నిర్ణయమువుతుంది.

సంధాయక్ బోర్డులు - న్యాయపంచాయితీలు: మన దేశంలో ప్రాచీన కాలం నుండి గ్రామాల్లో తలెత్తిన వివాదాలను గ్రామ సంఘాలు లేదా గ్రామ పంచాయితీలు పరిష్కరించేవి. ఈ పద్ధతి ద్వారా గ్రామస్థులకు న్యాయ విచారణ అందుబాటులో ఉండేవి. బ్రిటిష్ పాలనలో కేంద్రీయ న్యాయ నిర్వహణ వ్యవస్థను నెలకొల్పడం జరిగింది. ఈ విధానం వల్ల గ్రామంలో ఉత్పన్నమయ్యే చిన్న, చిన్న సివిల్ క్రిమినల్ కేసులను పరిష్కరించడంలో జాప్యం జరిగేది. ఈ కేసులలో కక్షిదారులు దూరాన ఉన్న కోర్టులకు హాజరు కావడం వల్ల, విస్తృతంగా డబ్బు ఖర్చు చోటుచేసుకోవడమేగాక విశేష ప్రయాసలకు లోనయ్యేవారు. ప్రతి గ్రామం నుండి కోర్టు వ్యాజ్యాలకు కొంత ధనం ఖర్చు పెడుతుండే వారు. ఖర్చేకాకుండా జాప్యం కూడ జరిగేది. అనేక సందర్భాలలో న్యాయం సరిగ్గా జరిగేది కాదు. స్వాతంత్ర్యానంతరం న్యాయ నిర్వహణలో లోటుపాట్లను సరిదిద్ది న్యాయ పంచాయితీలను పునరుద్ధరించి గ్రామీణులకు న్యాయ నిర్వహణ అందుబాటులో ఉంచాలనే ఆలోచనలు ప్రారంభమయ్యాయి. 1950 మద్రాస్ గ్రామ పంచాయితీ చట్టం క్రింద గ్రామ పంచాయితీలు పంచాయతీ కోర్టులుగా వ్యవహరించేవి. 1955 హైదరాబాద్ గ్రామ పంచాయితీ చట్టం కింద ప్రతి గ్రామానికి సివిల్, క్రిమినల్ న్యాయ నిర్వహణ కోసం ఐదుగురు సభ్యులతొడి న్యాయపంచాయితీని ఏర్పాటు చేయడం జరిగింది. 1964 గ్రామ పంచాయితీ చట్టంలో గ్రామస్థుల వివాదాలను పరిష్కరించే నిమిత్తం సంధాయక్ బోర్డుల స్థాపన, న్యాయ పంచాయితీల నిర్మాణం వాటి అధికారాలు వివరంగా పేర్కొనబడ్డాయి. సంధాయక్ బోర్డు వివాదాలను పరిష్కరించడం విఫలమైతేనే న్యాయపంచాయితీలు ఆ కేసులలో జోక్యం చేసుకునేవి.

BRAOU

సంధాయక బోర్డ్‌లు: 153-163 వ సెక్షన్‌లో సంధాయక బోర్డ్‌లు నిర్మాణం, పనిచేసే విధానం, విధులను గూర్చి పేర్కొనబడింది. వివిధ కేసులను పరిష్కారం కోసం న్యాయ పంచాయితీలో దాఖలు చేసేవారు. న్యాయపంచాయితీ మొదట సంధానం ద్వారా వాటిని పరిష్కరించడానికి ప్రయత్నిస్తుంది. దావా దాఖలు అయిన వెంటనే ప్రతివాది నివసించే లేదా దావాకు కారణం ఏర్పడిన ప్రదేశపు గ్రామ పంచాయితీ సర్పంచ్‌కు కేసును రాజీ చేసేటందుకు నివేదించాలి.

ఆ నివేదిక అందిన 14 రోజుల లోపల ఆ గ్రామ సర్పంచ్‌వాద, ప్రతివాదులిద్దరిని తమ తరపున ఒక్కొక్కరు ఒక్కరిని లేదా ఇద్దరిని సంధాయక బోర్డ్ సభ్యులుగా ఉండుటకు సూచించమని అడగాలి. ఆ సభ్యులు గ్రామపంచాయితీ సభ్యులు అయి ఉండకూడదు. అలా ప్రతిపాదించబడిన సభ్యులు ఏకగ్రీవంగా ఒక అధ్యక్షున్ని ఎన్నుకోవాలి. వాది, ప్రతివాదులు తమ తమ ప్రతినిధులను సంధాయక బోర్డ్ సభ్యులుగా నామ నిర్దేశం చేయకున్నా వారు ఏకగ్రీవంగా అధ్యక్షుని ఎన్నుకోకున్నా సంధాయక బోర్డ్ విఫలమైనట్లుగా భావించబడుతుంది. సంధాయక బోర్డ్‌లో చేసిన తీర్మానాలను బహిరంగం చేయరు. బోర్డ్ తీర్మానాలు మౌఖికంగా ఉంటాయి. సంధానపు తీర్మానంలో తేది, కాలం, స్థలం వాద ప్రతివాదుల పేర్లు సంక్షిప్త రికార్డు, సౌకర్యాలు మొదలయినవి ఉంటాయి. ప్రభుత్వానికి సంధాయక బోర్డ్ కార్య కలాపాలమీద నియంత్రణ మొదలయిన అధికారాలు ఉంటాయి. ఈ బోర్డు వాది, ప్రతివాదుల వాదనలు విన్న తర్వాత 90 రోజులలో సంధానం చేయకపోతే బోర్డ్ ద్వారా సంధానం విఫలమైతే న్యాయ పంచాయతీ ఆ దావాలో జోక్యం చేసుకొని పరిష్కరిస్తుంది.

న్యాయ పంచాయితీలు: 164-203 సెక్షన్‌లో న్యాయ పంచాయతీ, నిర్మాణం, విధులు పేర్కొనబడ్డాయి. గ్రామంలోని సివిల్, క్రిమినల్ వివాదాలను పరిష్కరించడానికి మూడు గ్రామాలకు తక్కువ గాకుండ ఐదింటికి ఎక్కువ కాకుండ ఉండే గ్రామాల సముదాయానికి న్యాయ పంచాయితీని జిల్లా కలక్టరు ఏర్పరచాలి. ఈ గ్రామాల సముదాయంలో ప్రతి గ్రామానికి ఒక్కొక్క సభ్యుడు చొప్పున ఆయా గ్రామ పంచాయితీలు ఎన్నుకోవాలి. గ్రామ పంచాయితీ సభ్యులు నుంచి (గ్రామ సర్పంచ్ మినహా) గాని ఇతర గ్రామస్థుల నుంచిగాని వారిని ఎన్నుకోవచ్చు. వారితోపాటు షెడ్యూల్డ్ కులాలకు లేదా తెగలకు చెందిన సభ్యుడొకరు, స్త్రీ సభ్యురాలు ఒకరు సభ్యులుగా ఉంటాలి. వీరందరిని ఆ గ్రామాల సముదాయంలోని గ్రామపంచాయితీల సభ్యులందరు కలిపి ఎన్నుకుంటారు. ఆయా గ్రామ పంచాయితీల షెడ్యూల్డ్ కులాల లేదా తెగల సభ్యులు. స్త్రీ సభ్యురాండ్రలో నుంచిగాని లేదా ఈ గ్రామాలలో నివసించే షెడ్యూల్డ్ కులాలు లేదా వర్గాలు స్త్రీలలో నుంచిగాని ఎన్నుకోవచ్చు. ఈ సభ్యులందరు కలిసి వారిలో నొకరిని న్యాయ అధ్యక్షునిగా, న్యాయ ఉపాధ్యక్షునిగాను ఎన్నుకొంటారు. సభ్యుల పదవీకాలం మూడు సంవత్సరాలు. న్యాయ పంచాయితీ సమావేశాలకు న్యాయ అధ్యక్షుడు అధ్యక్షత వహిస్తారు. ఆయన లేకుంటే ఉపాధ్యక్షుడు అధ్యక్ష పదవిని అలంకరిస్తారు. సమావేశాలకు ముగ్గురు సభ్యులను పూరక సంఖ్యగా భావిస్తారు. మెజారిటీ సభ్యుల నిర్ణయాన్ని పాటిస్తారు. న్యాయపంచాయతీకి సివిల్, క్రిమినల్ అధికారాలు కల్గి ఉంటుంది.

సివిల్ అధికారాలు: దర్యాప్తు కేసుల విలువ సుమారు రూ. 250 కు మించకుండా ఉంటే ఈ కింది దావాలు నిర్ణయించడానికి న్యాయపంచాయితీకి ప్రభుత్వ అధికారం ఇవ్వవచ్చు. (1) ఒడంబడికల బాపతు పై కొన్ని రాబట్టుకోవడం, (2) స్థిరాస్థి బాపతు అద్దె రాబట్టుకోవడం, (3)

BRAOU

పశువుల అక్రమ ప్రవేశానికి నష్టపరిహారాన్ని కోరడం వంటివి. సంధాయక బోర్డ్‌లో ప్రవేశపెట్టిన ప్రతిపాదన విఫలమైతేనే కేసు న్యాయ పంచాయతీలో ప్రవేశ పెట్టబడుతుంది. వివాదాలకు సంబంధించి ప్రతివాదులు లేక ప్రతివాదులలో ఎక్కువమంది నివసించే చోటుకు లేదా దావాకు కారణమైన సంఘటన ఏ ప్రాంతంలో జరిగితే ఆ ప్రాంతానికి సంబంధించిన న్యాయ పంచాయితీలో దావా వేయవచ్చు. ఈ కేసు విచారించుటకు వివాదాలను పరిష్కరించరాదు. విచారణ చేసే సందర్భంలో క్లిష్టమైన సమస్యలలో నిర్ణయాలు తీసుకోవలసి వస్తే న్యాయ అధ్యక్షుడు అధ్యక్షత వహిస్తారు. ఆయన లేకుంటే ఉపాధ్యక్షుడు అధ్యక్ష పదవిని అలంకరిస్తారు. సమావేశాలకు ముగ్గురు సభ్యులను పూరక సంఖ్యగా భావిస్తారు. మెజారిటీ సభ్యుల నిర్ణయాన్ని పాటిస్తారు. న్యాయ పంచాయతీ సివిల్, క్రిమినల్ అధికారాలు కల్గి ఉంటుంది.

సివిల్ అధికారాలు: దర్యాప్తు కేసుల విలువ సుమారు రూ. 250 కు మించకుండా ఉంటే ఈ కింది దావాల నిర్ణయించడానికి న్యాయపంచాయితీకి ప్రభుత్వ అధికారం ఇవ్వవచ్చు. (1) ఒడంబడికల బాపతుపై కొన్ని రాబట్టుకోవడం, (2) స్థిరాస్థి బాపతు అద్దె రాబట్టుకోవడం, (3) పశువుల అక్రమ ప్రవేశానికి నష్టపరిహారాన్ని కోరడం వంటివి. సంధాయక బోర్డ్‌లో ప్రవేశ పెట్టిన ప్రతిపాదన విఫలమైతే కేసు న్యాయపంచాయతీలో ప్రవేశ పెట్టబడుతుంది. వివాదాలకు సంబంధించి ప్రతివాదులు లేక ప్రతివాదులలో ఎక్కువమంది నివసించే చోటుకు లేదా దావాకు కారణమైన సంఘటన ఏ ప్రాంతంలో జరిగితే ఆ ప్రాంతానికి సంబంధించిన న్యాయ పంచాయితీలో దావా వేయవచ్చు. ఈ కేసు విచారించుటకు వివాదాలను పరిష్కరించరాదు. విచారణ చేసే సందర్భంలో క్లిష్టమైన సమస్యలలో నిర్ణయాలు తీసుకోవలసి వస్తే ఆ దావాను డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టుకు బదిలీ చేయవచ్చు. న్యాయ నిర్వహణ లక్ష్యాల దృష్ట్యా ఏ దావానైన డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టును ఒక న్యాయ పంచాయతీనుండి మరియొక న్యాయ పంచాయితీకి గాని వేరుగా తన కోర్టుకు గాని బదిలీ చేయవచ్చు. కక్షిదారులు ఒక వేళ రాజీకి వస్తే ఆ ప్రకారం న్యాయపంచాయతీ దానిని రికార్డుచేసి డిక్రీ ఇవ్వవచ్చు. రాజీకి దారితీసిన వాదనలను న్యాయపంచాయతీ ఒప్పుకోక పోతే దానికి కారణాలు వివరించాలి. కక్షిదారుల వాదనలను విని సాక్ష్యం తీసుకొన్న తర్వాత న్యాయపంచయితీకి ధర్మం, న్యాయం అని తోచిన రీతిలో డిక్రీ ఇవ్వవచ్చు. ఆ డిక్రీలో దావా నెంబరు, కక్షిదారుల పేర్లు, ప్రతివాదన వివరాలు, సాక్షుల పేర్లు, సాక్ష్యాధారాలు, న్యాయ సంచాయతీ నిర్ణయం దానికి గల కారణాలు మొదలయిన విషయాలు ఉండాలి. ఈ డిక్రీపై 80 రోజులలో డిస్ట్రిక్ట్ మున్సిఫ్ కోర్టుకు అప్పీలు చేసుకోవచ్చు.

క్రిమినల్ అధికారాలు: సెక్షన్‌లో గ్రామపంచాయతీకి కొన్ని క్రిమినల్ అధికారాలు పొందుపరచబడ్డాయి. స్థానిక అధికార పరిధిలో చేసిన నేరాలలో ఈ క్రింది వాటి విషయంలో వాటిని విచారించి శిక్షించేందుకు న్యాయ పంచాయతీకి అధికారం ఉంది. ఇండియన్ పీనల్ కోడ్ 180, 277, 283, 290, 323, 334, 352, 358, 504 516 సెక్షన్‌లకు సంబంధించిన నేరాలు, (బి) పశువులను చట్ట వ్యతిరేకంగా పట్టుకొని పోవడానికి సంబంధించిన నేరాలు, (సి) ఇండియన్ పీనల్ కోడ్ 379 సెక్షన్‌లోని ఆస్తులకు సంబంధించి నేరాలు (ఆస్తి విలువ రూ. 10/- ల మించిన సందర్భాలు, నిందితుడిపై నేరాలకు సంబంధించిన వాడై నేరస్థుడని భావిస్తే ఆతనికి జరిమానా రూ. 10/- లేదా రూ. 15/- ల మించకుండా విధించవచ్చు. న్యాయ పంచాయతీకి జైలు శిక్ష విధించే

BRAOU

హక్కు లేదు. క్రిమినల్ కేసులకు సంబంధించిన వివాదలను రిజిస్టర్‌లో వ్రాయాలి. న్యాయపంచాయితీ కేసు నిర్ణయించే లోపల అది మేజిస్ట్రేట్ విచారించవలసిన కేసు అని భావిస్తే దానిని ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్‌కే నివేదించాలి. న్యాయ నిర్వహణ లక్ష్యాల దృష్ట్యా అవసరమని కోరిన సందర్భాలలో సెషన్స్ జడ్జీగాని, ఫస్ట్‌క్లాస్ మేజస్ట్రేట్‌గాని న్యాయ పంచాయతీ వద్దనున్న కేసులను తమ కోర్టులకు గాని లేదా న్యాయపంచాయితీకి గాని బదిలీ చేయవచ్చు.

న్యాయ పంచాయతీ అధ్యక్షున్ని లేదా ఉపాధ్యక్షున్ని లేదా సభ్యున్ని అసమర్థత, విధి నిర్వహణలో అశ్రద్ధ, దుష్ప్రవర్తనల కారణాల మీద డిస్ట్రిక్ట్ మున్సిఫ్ సస్పెండ్ చేయవచ్చు. లేదా తొలగించవచ్చు. ఆ విధంగా చేసేముందు సంజాయిషీ ఇచ్చుకొనేటందుకు ఆ వ్యక్తికి అవకాశం ఇవ్వాలి. దానిమీద ఆ వ్యక్తి నెలరోజుల లోపల జిల్లా జడ్జీకి అప్పీలు చేసుకోవచ్చు. ఏ న్యాయపంచాయితీ అయినా తన విధానాలను శక్తిమంతంగా నిర్వర్తించలేక పోయినా, విధుల నిర్వహణలో లోపాలు కనిపించినా అధికార దుర్వినియోగం చేసినా ప్రభుత్వం దాన్ని రద్దు చేయవచ్చు. ఆ విధంగా చేసే ముందు సంజాయిషీ ఇచ్చుకొనేందుకు అవకాశం ఇవ్వాలి. దాని స్థానంలో కొత్త న్యాయపంచాయితీని ఆరునెలల లోపల ఏర్పాటు చేయాలి.

20.4.2 మండల ప్రజా పరిషత్తు

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ సమితులు - జిల్లా పరిషత్తుల చట్టం 1959 ని రద్దుచేసి, 1986 లో ఆంధ్రప్రదేశ్ మండల ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రణాళికా అభివృద్ధి మండలుల చట్టం రూపొందింది. ఆ చట్టం 1987 లో ఆమోదించబడి అమలులోకి వచ్చింది. 305 తాలూకాలను రద్దుచేసి వాటి స్థానంలో 1104 మండలాలకు ఏర్పరచారు. మండల ప్రజాపరిషత్తు కీలకమైన వ్యవస్థ అధికారం ప్రజలకు చేరువలో వుండాలనే ఉద్దేశంతో తెలుగుదేశం హయాంలో యీ వ్యవస్థను నెలకొల్పారు.

మండల ప్రజా పరిషత్తు - నిర్మాణం:

ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తుల 1986 చట్టంలోని 4వ భాగం ప్రకారం మండల ప్రజాపరిషత్తులో ఈ క్రింద పేర్కొన్న వారు సభ్యులుగా ఉంటారు. (1) ఆ మండలంలోని గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, (2) ఆ ప్రాంతం నుంచి ఎన్నుకోబడిన రాష్ట్ర శాసన సభ్యులు, (3) ఆ ప్రాంతానికి సంబంధించిన పార్లమెంట్ సభ్యులు, (4) ప్రభుత్వంచే జారీ కాబడిన కౌన్సిల్ సభ్యులు, (5) కో ఆప్షన్ సభ్యుడు, (భాషా మతాల రీత్యా అల్ప సంఖ్యాక వర్గానికి చెందినవారు).

ప్రతి మండల ప్రజా పరిషత్తుకు అధ్యక్షుడు ఉంటాడు. గ్రామంలో ఓటరుగా నమెదు అయిన 21 సంవత్సరములూ ఆపై వయోజనుడు ఈ పదవికి అర్హుడు. ఆ మండలంలో ఓటుహక్కు ఉన్న వారంతా ప్రత్యక్షంగా అధ్యక్షున్ని ఎన్నుకుంటారు. మొత్తం మండలాల్లో 15% షెడ్యూల్డ్ కులాల వారికి, 6% గిరిజనులకు, 5% మహిళలకు, 30% వెనుకబడిన కులాల వారికి కేటాయించబడ్డాయి.

BRAOU

అధ్యక్షున్ని ఎన్నుకోడానికి ప్రభుత్వ ఉత్తర్వును బట్టి జిల్లా కలెక్టరు నోటిఫికేషన్‌ను జారీ చేస్తారు. పార్టీ గుర్తులను కేటాయిస్తాడు. పద్ధతి ప్రకారం ఎన్నిక జరిపించును. ఉపాధ్యక్షున్ని పరోక్ష పద్ధతిలో మండల సభ్యులు ఎన్నుకుంటారు. సభ్యులుగా ఎన్నిక కావడానికి అర్హతలు, అనర్హతలను 9వ భాగంలో విశదీకరించారు. దీని ప్రకారం సభ్యులుకాగోరే వారు: (1) 21 సంవత్సరముల వయస్సు నిండిన వారై ఉండాలి. (2) కోర్టులో శిక్ష పడినవారు, (3) ఏ నేరం క్రిందా జైలు శిక్ష అనుభవించిన వారు కాగూడదు. (4) మతి భ్రమించినవారు కాగూడదు, (5) లీగల్ ప్రాక్టీసు చేయని వారు, (6) ఉద్యోగంచేయని వారు. (7) బకాయిలు లేని వాడయి ఉండాలి.

మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుని అధికారాలు - విధులు:

26 వ భాగంలో ప్రకారం అధ్యక్షునికి కొన్ని అధికారాలు, విధులను పేర్కొన్నారు. అవి : (1) మండల ప్రజాపరిషత్తు సభలను సమావేశ పరచి, కార్యక్రమాలను నిర్వర్తించడం, (3) మండల ప్రజాపరిషత్తు అధికారిపై పాలన పరంగా నియంత్రణాధికారం (3) మండల రికార్డులను చూసే హక్కు, అత్యవసర పరిస్థితులలో ప్రజాపరిషత్తు తరపున వ్యవహరించే అధికారం.

అధ్యక్షుడు పదవిలో లేనప్పుడు, 15 రోజులు వరుసగా అధ్యక్షుడు లేనప్పుడు ఆబాధ్యతలను ఉపాధ్యక్షుడు నెరవేరుస్తారు. వరుసగా 60 రోజులలో ఒక్క మీటింగ్ నూ ఏర్పాటు చేయలేక పోతే అధ్యక్షుడు పదవి కోల్పోతాడు. అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఎవరు లేనప్పుడు సభ్యుడు ఆ బాధ్యతలను నెరవేర్చును.

BRAOU

మండల ప్రజాపరిషత్తు అధికారాలు - విధులు:

22వ భాగం ప్రకారం మండల ప్రజాపరిషత్తుకు అధికారాలు, విధులు ఈ విధంగా ఉంటాయి. (1) చట్ట రీత్యా తన పరిధిలో ఉన్న ప్రజలందరిలోను, స్వయంకృషి, చొరవ భావనలను సృష్టించి, అట్లాంటి ఉత్సాహాన్ని రగిలించి జీవన ప్రామాణాన్ని పెంచేదిశగా పని చేయాలి. (2) షెడ్యూల్‌లో పేర్కొన్న 15 శీర్షికల క్రింద విధులను చేపట్టాలి. అవి: వ్యవసాయం, పశుపోషణ, చేపల పంపకం, ఆరోగ్యం, గ్రామీణ పరిశుభ్రత, విద్య, సాంఘిక విద్య, రవాణా సౌకర్యం, సహకారం, కుటీర పరిశ్రమలు, స్త్రీ సంక్షేమము, సాంఘిక సంక్షేమం, అత్యవసర పరిస్థితులలో సహాయ కార్యక్రమాలు, గణాంకాల సేకరణ, స్వయం సహకార కార్యక్రమాలు, ట్రస్టులు మొదలయినవి. ఈ విధులను సక్రమంగా నిర్వహించడానికి వీటికి జిల్లా ప్రజాపరిషత్తులు నిధులనుగాని, పాలనా యంత్రాంగాన్ని సమకూర్చలేదు. అంతేగాక కర్షక పరిషత్తును ప్రారంభించి దాని పరం చేశారు. స్థానిక ప్రభుత్వాల అధీనంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలనూ రాష్ట్ర ప్రభుత్వం తీసికోవడం జరిగింది.

అవే కాకుండ తెలుగు గ్రామీణ క్రాంతి పథకం అనే కార్యక్రమాన్ని కూడ మండల ప్రజాపరిషత్తుకు 1985 నుండి అప్పగించారు. ఈ పథకంలో 50 శాతం నిధులను ప్రజలు భరించాలి. మిగతా 50 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. ఈ పథకం కార్యక్రమంలో ముఖ్యంగా చిన్నతరహా సీటివనరులు, మురుగునీటి పారుదల పనులు, భూమిని చదును చేయడం, పాఠశాల, ఆటస్థలాలు, గ్రామంలోని రోడ్లు, చెట్ల పెంపకం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాల భవనాల నిర్మాణం మొదలయిన

పనులు చేపడతారు. నెహ్రూ రోజ్‌గార్ యోజన అమల్లోకి వచ్చేటప్పటి వరకు మండల ప్రజాపరిషత్తులు జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన, భూమిలేని పేదల ఉపాధి గ్యారంటీ జాతీయ పథకాలను నిర్వహిస్తూ ఉండేవి.

మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు:

మండల ప్రజాపరిషత్ పరిపాలన వ్యవహారాలను నిర్వహించడంలో మండల అభివృద్ధి అధికారి ముఖ్యుడు. మండల అభివృద్ధి అధికారిని రాష్ట్రప్రభుత్వం నియమిస్తుంది. ఈ నియామకం రెండు విధాలుగా జరుగుతుంది. మొదటిది ప్రత్యక్ష నియామకం, రెండోది ప్రమేషన్ నియామకం. ఈ అధికారికి అన్ని విధములుగ సహకరించడానికి తగిన సిబ్బంది ఉంటారు. 29న సెక్షన్ ప్రకారం ఈయనకు సహకరించడానికి (1) మండల సహకార అభివృద్ధి అధికారి, 2) మండల విద్యా, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి, 3) మండల ఇంజనీరింగ్ అధికారి, 4) మండల పశు గణాభివృద్ధి అధికారి, 5) ఇద్దరు గ్రామీణాభివృద్ధి అధికారులు, 6) ఒక సీనియర్, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు, (7) ఒకటైపిస్టు, ముగ్గురు అటెండర్లు ఉంటారు.

28వ సెక్షన్ ప్రకారం మండల అభివృద్ధి అధికారి అధికారాలు, విధులు 1) మండల ప్రజాపరిషత్తు జారీచేసిన తీర్మానాలను అమలు చేయడం, 2) నిబంధనల ప్రకారం జరిగే సమావేశాలలో చర్చలలో పాల్గొని అవసరమయిన చోట్ల తగిన విధంగ సలహాలు ఇస్తారు. 3) మండల ప్రాంతంలో ప్రజలపై పర్యవేక్షణ జరుపుతారు. 4) వివిధ సంబంధిత కార్య క్రమాలలో పాల్గొంటారు. 5) సమావేశాలలో జరిగే సమీక్షలను జిల్లా ప్రజాపరిషత్‌కు పంపుతారు. 6) మండలంలో జరిపే వివిధ కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. 7) పాఠశాలలను తనిఖీ చేస్తారు. 8) వివిధ ఉద్యోగుల పనులను పర్యవేక్షిస్తారు.

BRAOU

మండల ప్రజాపరిషత్ ఆర్థిక వనరులు:

33వ సెక్షన్ ప్రకారం మండల ప్రజాపరిషత్‌కు ఆర్థిక వనరులు ఈ క్రింది విధంగా చేకూరతాయి. 1) ప్రభుత్వం అప్పగించే సంస్థలతోపాటు వాటికి కేటాయించే వనరులు, 2) సమాజ వికాసాభివృద్ధికార్య క్రమాలు (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు) సమకూర్చే వనరులు, 3) కుటీర పరిశ్రమలకు, గ్రామీణ పరిశ్రమలు, ఖాదీ, సిల్కు, నార, చేతిపనులు మొదలగు వాటిని అఖిల భారత సంస్థలు, కేంద్ర రాష్ట్రాలు ఇచ్చే ఆర్థిక వనరులు, 4) గ్రామపంచాయితీలు గాని, ప్రజలుగాని ఇచ్చే విరాళాలు, ఆర్థిక సహాయాలు, 5) జిల్లా బోర్డుల వనరులను రాష్ట్ర ప్రభుత్వం పంచే ఆర్థిక వనరులు, 6) భూమిశిస్తు, వినోదం పన్ను వంటి రాష్ట్ర పన్నులోంచి పరిషత్తులకు ప్రభుత్వం పంచి ఇచ్చే భాగాలు, 7) ప్రజా పరిషత్తుకు చెందిన ఆస్తులనుంచి, ఆదాయ వ్యాపార సంబంధ కార్యక్రమాలనుంచి వచ్చే ఆదాయం, 8) పన్నుల ద్వారా ఫీజుల ద్వారా వచ్చే ఆదాయం, 9) గ్రామ పంచాయితీల ద్వారా విధించే ఫీజులు మొదలయినవి. మండలాలకు అయ్యే ఖర్చులు సాధారణంగా అధికారుల, ఉద్యోగుల జీత భత్యాలు మండల అభివృద్ధి అధికారి వార్షిక బడ్జెట్‌ను తయారు చేసి పరిషత్ ముందుంచుతారు. పరిషత్ ఆమోదం లభించిన తర్వాత దాన్ని జిల్లా ఆబడ్జెట్‌లో నిధులు కేటాయించబడలేదని భావిస్తే తగు మార్పులతో బడ్జెట్‌ను ఆమోదించి జిల్లా ప్రజాపరిషత్ తిరిగి దాన్ని పరిషత్తుకు పంపిస్తుంది.

20.4.3 జిల్లా ప్రజాపరిషత్తు

జిల్లా ప్రజా పరిషత్తుల నిర్మాణం: ఆంధ్రప్రదేశ్ మండల ప్రజాపరిషత్తులు, జిల్లా ప్రజా పరిషత్తులు, జిల్లా ప్రణాళిక అభివృద్ధి మండలుల చట్టం, 1986 లోని 43 వ సెక్షన్ ప్రకారం రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రజా పరిషత్తు ఉండాలి. జంట నగరాలతో కూడిన ఒక్క హైదరాబాదు జిల్లా మినహా, మిగిలిన జిల్లాలలో ప్రజాపరిషత్తులు ఉన్నాయి. జిల్లా ప్రజా పరిషత్తులో (1) ప్రజలచే నేరుగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు, (2) జిల్లాలోని మండల ప్రజాపరిషత్తుల అధ్యక్షులు, (3) జిల్లాకు చెందిన రాష్ట్ర శాసనసభ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, (4) జిల్లా కలెక్టరు, (5) భాషరీత్యాగాని, మతం రీత్యాగాని, అల్పసంఖ్యాక వర్గానికి చెంది కో-ఆప్ట్ చేయబడిన వ్యక్తి సభ్యులుగా నుందురు. ఒక జిల్లా ప్రజా పరిషత్తు సభ్యుడు వేరొక జిల్లా ప్రజాపరిషత్తు సభ్యుడుగా ఉండకూడదు.

జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు: 44 వ సెక్షన్ ప్రకారం జిల్లాలో ఓటరుగా నమోదయిన ఓటర్లందరూ ప్రత్యక్షంగా జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షున్ని ఎన్నుకుంటారు. జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్ష పదవులకూ రిజర్వేషన్ వర్తిస్తుంది. రాష్ట్రంలో ఈ పదవులలో 15 శాతం షెడ్యూల్డ్ కులాల వారికి, 6 శాతం షెడ్యూల్డు తరగతుల వారికి, 20 శాతం వెనుకబడ్డ జాతులవారికి, 9 శాతం స్త్రీలకు కేటాయించారు. జిల్లాల వారీగ చూస్తే తూర్పుగోదావరి జిల్లా, కర్నూల్, కరీంనగర్ జిల్లా ప్రజా పరిషత్తులు షెడ్యూల్డ్ కులాల వారికి కేటాయించారు. అలాగే విశాఖ పట్టణం జిల్లాపరిషత్ షెడ్యూల్డ్ తెగల వారికి అధ్యక్షపదవిని, శ్రీకాకుళం, నిజామాబాద్ జిల్లాల్లో పదవులను మహిళలను, మహబూబ్‌నగర్, విజయనగరం, అనంతపురం, నల్గొండ జిల్లా ప్రజా పరిషత్తులలో అధ్యక్ష పదవులను వెనుకబడిన కులాలవారికి కేటాయించారు. అధ్యక్షుడు, సభ్యులకు పదవీ కాలపరిమితి 5 సంవత్సరాలు.

BRAOU

జిల్లా ప్రజా పరిషత్‌లో జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు ముఖ్యుడు. అధ్యక్షుడు లేకుంటే ఉపాధ్యక్షుడు కార్యకలాపాలను నడిస్తారు. అధ్యక్షుడు వరుసగా 90 రోజులు పరిషత్ సమావేశాలను ఏర్పాటు చేయలేకపోతే తన పదవిని కోల్పోతాడు. 57 వ సెక్షన్‌లో పొందుపరచబడినట్లుగా అధ్యక్షునికి అధికారాలు ఈ విధంగా ఉంటాయి. (1) జిల్లా అభివృద్ధి అధికారిపై నియంత్రణ, (2) జిల్లా ప్రజాపరిషత్తు సమావేశాలను ఏర్పాటు చేసి, అధ్యక్షత వహించి కార్యక్రమాలను నిర్వహించడం, (3) చట్టరీత్యా చెందిన రికార్డులన్నీ చూసే హక్కు ఉంటుంది. 94) జిల్లా సెలక్షన్ కమిటీలో సభ్యుడుగా ఉంటారు, (5) జిల్లా ప్రణాళికాభివృద్ధి, సమీక్షామండలిలో సభ్యుడుగాను, ఉపాధ్యక్షుడు గాను ఉండి కార్యక్రమాలను తగు రీతిలో నడిపించే బాధ్యత కలిగి ఉంటారు. (6) జిల్లా ప్రజాపరిషత్తులో జరిగే కార్యకలాపాలన్నిటిలో పాల్గొంటారు. (7) జిల్లా ప్రజాపరిషత్తులో పనిచేసే ఉద్యోగులపై నియంత్రణ, (8) అభివృద్ధి కార్యక్రమాలపై పర్యవేక్షణ, (9) పాఠశాలలపై తనిఖీ, (10) జిల్లా ప్రజాపరిషత్తు కిందికి వచ్చే సంస్థల పైను పర్యవేక్షణ.

అధ్యక్షుడు లేనప్పుడు పైన ఉదహరించిన విధులూ, అధికారాల్ని ఉపాధ్యక్షుడు చేపడతారు. అధ్యక్షుడు 15 రోజులు వరుసగా జిల్లాలో లేని పక్షంలో లేక 15 రోజుల కంటె ఎక్కువగా అనుభవం లేకపోయినా, తను చేయవలసిన విధులను ఉపాధ్యక్షుడు నెరవేర్చుతారు. అధ్యక్షుడు 90 రోజులలోగరా ఒక సమావేశం ఏర్పాటు చేయాలి. అలా ఏర్పాటు చేయలేని పక్షంలో ఆ పదవినుండి

వైదొలగుతారు. జిల్లా ప్రజాపరిషత్తుకు అధ్యక్షున్ని తొలగించే హక్కు లేదు. సభ్యులచే ఎన్నుకోబడిన ఉపాధ్యక్షుడిని విశ్వాసరాహిత్య తీర్మానం ద్వారా తొలగించవచ్చు. అధ్యక్షునికు గౌరవ వేతనంతోపాటు రాష్ట్ర డిప్యూటీ మంత్రి హోదా ఇవ్వడం జరిగింది.

జిల్లా ప్రజాపరిషత్‌లో స్థాయి సంఘాలు: 51 వ సెక్షన్ ప్రకారం ప్రతి జిల్లా పరిషత్తులో 6 స్థాయి సంఘాలు ఉండాలి. మొదటి స్థాయి సంఘం అభివృద్ధికి సంబంధించినది. ఇది ప్లానింగ్, ఆహారం, వ్యవసాయం, పరిశ్రమలు మొదలయిన అంశాల్ని చూస్తుంది. రెండవది విద్యా విషయకం, మూడవస్థాయి సంఘం సాంఘిక సంక్షేమానికి సంబంధించినది. (ఇది సాంఘిక సంక్షేమం, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల వెనుకబడిన తరగతులు, సాంస్కృతిక విషయాలు చూసుకుంటుంది.) నాల్గవది స్త్రీ సంక్షేమానికి సంబంధించినది. (ఇది స్త్రీ, శిశు సంక్షేమాలు మొదలయినవి చూసుకుంటుంది). ఐదవ స్థాయి సంఘం పనులు : రహదారులు, గ్రామీణ నీటిసరఫరా, ఇంధనం, నీటి పారుదల మొదలయినవి, ఆరవ స్థాయి సంఘం ఆర్థిక విషయానికి సంబంధించినది. (ఇది పన్నులు తదితర వ్యవహారాల్ని పర్యవేక్షిస్తుంది). అలాగే ఇది ఇతర స్థాయి సంఘాల పనిని సమన్వయ పరుస్తుంది.

ప్రతిస్థాయి సంఘంలో జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు, జిల్లా కలెక్టరు, ఇంకా పరిషత్ మొత్తం సభ్యులతో ఆరవవంతు మంది సభ్యులుగా ఉంటారు. స్థాయి సంఘాలకు అధ్యక్షుడుగా పరిషత్ అధ్యక్షుడు ఉంటారు. సాంఘిక సంక్షేమం, స్త్రీ సంక్షేమం స్థాయి సంఘాలలో తప్ప మిగిలిన స్థాయి సంఘాలలో కనీసం షెడ్యూల్డు కూలాలు, షెడ్యూల్డ్ తరగతులు, వెనుకబడిన తరగతులు, అల్పసంఖ్యాక వర్గాలు, స్త్రీలకు చెందిన వారిలో ఒకరు సభ్యులుగా ఉండాలి.

BRAOU

స్థాయి సంఘాల సమావేశంలో అధికారులు, అనధికారులుందురు. అనధికారులు అడిగిన ప్రశ్నలకు అధికారులు తగిన విధంగా సమాచారం అందిస్తారు. సమావేశంలో చర్చించి తగు నిర్ణయాలను తీసికుంటారు. పరిష్కార మార్గాలను కూడ సూచిస్తారు. స్థాయి సంఘాలు కొన్ని విషయాలలో నిర్ణయాలను నేరుగా అమలు జరుపుతాయి. స్థాయి సంఘాలు తీసుకొనన నిర్ణయాలను అవి జరిపిన చర్చలను జిల్లా ప్రజా పరిషత్తులకు నివేదించడం జరుగుతుంది. ప్రతి రెండు నెలలకొకమారు స్థాయి సంఘం సమావేశమవుతుంది.

జిల్లా ప్రజాపరిషత్తుల అధికారాలు, విధులు: 56 వ సెక్షన్ ప్రకారం జిల్లా ప్రజా పరిషత్ అధికారాలు, విధులు: (1) మండల ప్రజా పరిషత్తుల బడ్జెట్‌లను పర్యవేక్షణ చేసి ఆమోదం తెలుపటం, (2) జిల్లాలోని మండలాలకు కేంద్ర రాష్ట్ర నిధులను పంపిణీ చేయడం, (3) మండలాలు తయారుచేసిన ప్రణాళికలను సమన్వయ పరచటం, (4) మండలాలలోని పథకాలు అమలు జరిగేటట్లు చూడటం. అంతేకాకుండ రెండు మూడు మండలాలు కలిసి చేయవలసిన ఉమ్మడి పనులను ఇది చేయిస్తుంది. (5) జిల్లాలోని మండల ప్రజా పరిషత్ కార్య కలాపాలను పర్యవేక్షిస్తుంది. (6) జిల్లా బోర్డులు విధించిన పన్నులను, ఫీజులను వసూలు చేయడం, (7) జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో నడిపిస్తుంది. (8) జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వానికి సలహాలిస్తుంది. అవసరమైన సమాచారాన్ని సేకరించి ప్రభుత్వానికి అందిస్తుంది. (9) గ్రామ పంచాయితీలు,

మండలాల మధ్య పనుల జారీ విషయంలో ప్రభుత్వానికి సలహాలిస్తుంది. (10) ప్రభుత్వం సూచిన మేరకు పనులను అమలు చేయడంలోను, నడపించడంలోను సూచనలు ఇస్తుంది. (11) కావలసిన పట్టికలను తయారుచేస్తుంది. (12) ట్రస్ట్‌లను ఆమోదిస్తుంది. (13) సెకండరీ వృత్తి, పారిశ్రామిక పాఠశాలలను స్థాపించడం, నిర్వహించడం, అభివృద్ధి చేయడం, (14) ఖర్చుల నిమిత్తం రుణాలను పోగుచేయడం, (15) పంచాయితీ రోడ్లను నిర్మించడం, (16) 100 ఎకరాల వరకు చిన్న తరహా నీటిపారుదల, గ్రామీణ మంచినీటి పథకాలను నిర్వహించును. (17) నగర ప్రాంతాలలో జిల్లాకు సమగ్ర ప్రణాళికా రచనను రూపొందించడం, (18) జిల్లా ప్రజాపరిషత్‌కు 10 లక్షల రూపాయిల మేరకు పథకాలను ఆమోదించే అధికారం ఉంటుంది.

20.4.4 జిల్లా అభివృద్ధి సమీక్షా మండలి

జిల్లా అభివృద్ధి అధికారి - విధులు: 57 వ సెక్షన్ ప్రకారం జిల్లా అభివృద్ధి అధికారికి అధికారాలు, విధులు ఇలా ఉంటాయి: (1) జిల్లా ప్రజాపరిషత్ శాఖలకు చెందిన ఇతర అధికారులందరిపై పాలన నియంత్రణ, (2) ప్రజాపరిషత్తు సమావేశాలు నిర్వహణ, వాటికి అధ్యక్షుడుగా ఉండి, వాటిని నడిపించడం, (3) జిలా సంఘాల తీర్మానాలను అమలు జరపడం, (5) జిల్లా అభివృద్ధి అధికారితో సహా అతని ఆధీనులందరి జీత భత్యాలను రాష్ట్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తారు. (6) ప్రజా పరిషత్ పాలన సమర్థవంతంగా నిర్వహించడం కోసం ఈయన అధ్యక్షునితోను, జిల్లా కలెక్టరుతోను సత్సంబంధాలు కలిగి ఉండాలి. (7) రాష్ట్ర ప్రభుత్వం జారీచేసే ఉత్తర్వులను వెంటనే అమలు చేసి జిల్లా ప్రజాపరిషత్తుకు తెలియజేయడం, (8) అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించడం, సమీక్షించడం, (9) పరిషత్తులో పనిచేసే ఉద్యోగుల పని తీరులను సమీక్షించడం.

BRAOU

జిల్లా అభివృద్ధి అధికారితోపాటు ప్రతి జిల్లా పరిషత్తులోను ఒక పరిషత్ విద్యాధికారి, ఎక్జక్యూటివ్ ఇంజనీర్, ఒక సాంఘిక సంక్షేమ అధికారి, ఒక ప్రధాన ఖాతాల అధికారి, ఒక ఉప అభివృద్ధి అధికారి మొదలయిన వారుంటారు. వీరందరు తగిన విధంగా అధీన ఉద్యోగులతో సహనియమితులవుతారు. అధీన ఉద్యోగులు జిల్లా ప్రజాపరిషత్ సెలక్షన్ కమిటీ ద్వారా నియమితులవుతారు. అధికారులను ప్రభుత్వం నియమిస్తుంది. వీరందరు కలిసి పరిషత్తు కార్యక్రమాలను నిర్వహిస్తారు.

జిల్లా ప్రజాపరిషత్ ఆర్థిక వనరులు: 63వ సెక్షన్ ప్రకారం జిల్లా ప్రజాపరిషత్తుకు ఆర్థిక వనరులు యీ క్రింది విధంగా చేకూరుతాయి: (1) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే గ్రాంటులు, (2) కుటీర, గ్రామీణ సంస్థలు, సంఘాలు ఇచ్చే గ్రాంటులు, (3) భూమి శిస్తు, గ్రామీణ శిస్తులు, రాష్ట్రర వన్నులు మొదలయిన వాటిలో నుంచి వచ్చే వాటాలు, (4) పన్నుల ద్వారా లభించే ఆర్థిక వనరులు, (5) ధర్మదాయ, ట్రస్టుల ద్వారా లభించే ఆర్థిక వనరులు, (6) ప్రజల నుంచి, మండల ప్రజాపరిషత్‌ల నుంచి వచ్చే విరాళాలు, (7) వ్యాపార సంబంధ కార్యక్రమాల నుంచి వచ్చే ఆదాయం మొదలయినవి.

జిల్లా ప్రజాపరిషత్తుకు నూటికి 90 వంతులు ప్రభుత్వమిచ్చే గ్రాంట్ల ద్వారానే ఆర్థిక వనరులు సమకూరుతాయి. ప్రభుత్వ గ్రాంట్లలో తలసరి 2 లక్షల రూపాయిల సాధారణ ప్రయోజన గ్రాంటు

ముఖ్యమైనది. మన రాష్ట్రంలోని జిల్లా ప్రజాపరిషత్తులకు సాలీనా సగటున 15 నుంచి 20 కోట్ల రూపాయల బడ్జెట్‌లు ఉన్నాయి. ఈ బడ్జెట్‌లను తయారుచేసే బాధ్యత జిల్లా అభివృద్ధి అధికారులది. జిల్లా ప్రజాపరిషత్‌ల ఆమోదం పొందిన తర్వాత వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు. అవసరమని భావిస్తే మార్పులు చేసి బడ్జెట్‌ను ఆమోదించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది. జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్తుల ఖాతాలను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులైన లోకల్ ఫండ్ ఖాతాల పరిశాలకులు ఆడిట్ చేస్తారు.

జిల్లా ప్రణాళికా అభివృద్ధి సమీక్షా మండలి:

69వ సెక్షన్ ప్రకారం ప్రతి జిల్లాకు ఒక జిల్లా ప్రణాళిక అభివృద్ధి సమీక్షా మండలి ఏర్పాటవుతుంది. ఈ మండలిలో (1) జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు, (2) ఆ జిల్లాకు చెందిన శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు, (3) జిల్లా కలెక్టరు, (4) ప్రభుత్వం నామినేటెడ్ చేసిన ఐదుగురు నిపుణులు, (5) రాష్ట్ర ప్రభుత్వంచే చైర్మన్‌గా నామినేటెడ్ చేయబడిన మంత్రిమండలి సభ్యుడు ఉంటారు.

ఈ మండలికి మంత్రి మండలి సభ్యుడు అధ్యక్షుడు గాను, జిల్లా ప్రజాపరిషత్ అధ్యక్షుడు వైస్ చైర్మన్ ఉపాధ్యక్షుడు గాను, జిల్లా కలెక్టరు కార్యదర్శిగాను ఉంటారు. ప్రతి మూడునెలల కొకమారు మండలి సమావేశమవుతూ ఉంటుంది.

ఈ అభివృద్ధి మండలి విధులు ఈ విధంగా ఉంటాయి. (1) జిల్లా ప్రణాళికల రూపకల్పన (2) జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాల అమలును సమీక్షించడం, (3) జిల్లాలోని అభివృద్ధి శాఖల న్నిటి కార్యక్రమాలను పరిశీలించడం, (4) అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రభుత్వానికి, జిల్లా ప్రజాపరిషత్తుకు సలహాలివ్వడం.

BRAOU

విధులను బట్టి కొంతమంది యీ జిల్లా ప్రణాళికాభివృద్ధి సమీక్ష మండలిని పంచాయితీ రాజ్ వ్యవస్థలో నాలుగవ అంతస్తుగా అభివర్ణిస్తుంటారు. మరికొందరు దీనివల్ల జిల్లా ప్రజా పరిషత్ ప్రాముఖ్యం తగ్గిందని, ప్రజాస్వామ్య సూత్రాలకు ఇది విరుద్ధమని అభిప్రాయ పడుతున్నారు.

20.5 ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ వ్యవస్థలో కమిటీలు

మన రాష్ట్రంలో స్వాతంత్ర్యానంతరం పంచాయితీ రాజ్ వ్యవస్థ పనిచేసే తీరుతెన్నులను పరిశీలించి పరిపుష్టం చేయటానికి సూచనలివ్వడానికి అప్పుడప్పుడూ కమిటీలు ఏర్పరచ బడుతున్నాయి. ఇంతవరకు ఆరు కమిటీలు ఏర్పడ్డాయి. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏడు కమిటీలను నియమించింది. ఆరవది ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచరు పార్టీ నియమించింది. ఆ కమిటీల సిఫారసులను పరిశీలిద్దాం.

1. యమ్. పి. పాయ్ కమిటీ (1963) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ్లాకులను పునర్ వ్యవస్థీకరించే విషయంలో పరిశీలన కోసం 1963 లో పాయ్ కమిటిని నియమించింది. ఆ కమిటీ సిఫారసులలో కొన్ని ముఖ్యాంశాలు: (1) సమితి బ్లాకులు ప్లానింగ్, అభివృద్ధి పనులకు యూనిట్లు గాను, పంచాయితీలు ఆర్థిక అభివృద్ధి సాధనాలుగాను ఉండాలి. (2) బ్లాకు పరిమాణం ఎక్స్‌టెన్షన్

ఆఫీసర్లకు, ప్రజలకు మధ్య కమ్యూనికేషన్ సులువుగా ఏర్పడేలా ఉండాలి. (3) బ్లాకు గరిష్ఠ పరిమితి జనసాంద్రత ఎక్కువున్నచోట - సుమారు 300 చ.మై. కల్గియుండాలి. జనసాంద్రత తక్కువ ఉన్న ప్రాంతాలలో సుమారు 500 చ. మై. విస్తీర్ణం కల్గి ఉండాలి. (4) ఆర్థిక విషయాలను బట్టి బ్లాకులను నాలుగు తరగతులుగా విభజించాలి. (i) అడ్వాన్స్‌డు బ్లాకులు, (ii) ఆర్డినరీ బ్లాకులు, (iii) వెనుకబడినవి, (iv) ట్రైబల్ బ్లాకులు. బ్లాకు స్థాయిని బట్టి నిధులను పంచాలి. (5) పంచాయితీ సమితికి బ్లాకు ప్రయోజనార్థం ఫండ్సు విషయంలో నిర్ణయాధికారం యివ్వాలి. (6) బ్లాక్ అభివృద్ధి అధికారి 10- 20 గ్రామాల విస్తరణ (ఎక్స్‌టెన్షన్) అధికారుల పనిని పర్యవేక్షించాలి. (7) అభివృద్ధి పరిపాలన విషయంలో 1964 ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చట్టంలోని 50 వ సెక్షన్ ప్రకారం ఉన్న సర్పంచ్‌ను తొలగించే అధికారం జిల్లా అధికారికి ఉంటుంది. (8) ప్రభుత్వం కలిగియున్న పంచాయితీ సమితిని సస్పెండ్ చేసే అధికారాన్ని జిల్లా అధికారి కప్పగించాలి. (9) స్టాండింగ్ కమిటీల ప్రొసీడింగ్స్‌ను రెవెన్యూ అధికారికి పంపాలని, సమితిని ఆదేశించాలి. (10) సంవత్సరానికి రెండుమార్లు సమితి అప్పులను రెవెన్యూ అధికారి తనిఖి చేసేటట్లు ఆదేశించాలి.

2. యన్. రామచంద్రారెడ్డి కమిటీ (1965): ఆంధ్రప్రదేశ్ పరిపాలనా సంస్కరణల కమిటి 1965 లో రెవిన్యూ మంత్రిగా ఉన్న యన్. రామచంద్రారెడ్డిని రాష్ట్రాలను, జిల్లాలకు, స్థానిక ప్రభుత్వాలకు మధ్య సమన్వయ పద్ధతులను పెంచే మార్గాల కొరకు నియమించాడు. కమిటీ ప్రత్యేకపు డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడును, జిల్లా పనుల విషయంలో ఇన్‌చార్జిగ నియమించాలి. సీనియర్ అధికారిని ఆ ఉద్యోగానికి నియమించాలి.

BRAOU

జిల్లాలో వివిధ శాఖల మధ్య మంచి సమన్వయంను పెంపొందించే మార్గాలను సూచించుట కొరకు రెడ్డి కమిటీ ఆంధ్రప్రదేశ్ పరిపాలనా సంస్కరణల కమిటీ నియమించింది. రాష్ట్రాల స్థానిక ప్రభుత్వాల మధ్య సమన్వయంను ఏర్పరచాలి. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్‌ల పనులను చూచుటకు ఇన్‌చార్జిగా హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్‌ను నియమించాలి. ఆఫోస్టుకు సీనియర్ ఆఫీసరును నియమించాలి.

3. యమ్. టి. రాజు కమిటీ (1965): 1965 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బోర్డ్ ఆఫ్ రెవెన్యూ మొదటి సభ్యుడైన యమ్. టి. రాజు అధ్యక్షతన జిల్లాస్థాయి పరిపాలనను పునర్‌వ్యవస్థీకరించడం కోసం ఓ కమిటీని ఏర్పాటు చేసింది.

ఆ కమిటీ సూచనలు ఇవి: 1) జిల్లా డెవలప్ మెంట్ బోర్డ్‌ను నియమించాలి. 2) జిల్లా కలెక్టరు జిల్లా పరిషత్ మీటింగ్స్‌కు అధ్యక్షత వహించాలి. 3) జిల్లా డెవలప్‌మెంట్ బోర్డ్‌లో జిల్లా కలెక్టరుతోపాటు జిల్లా పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు సభ్యులుగా ఉండాలి. జిల్లా పరిషత్ సెక్రటరీ బోర్డ్ సెక్రటరీగా ఉండాలి. 4) జిల్లా కలెక్టరు ముఖ్యమైన ప్రతి డిపార్ట్‌మెంట్‌కు (వ్యవసాయం, సహకారం, పంచాయితీరాజ్, పరిశ్రమలు) అధిపతిగా ఉండాలి. 5) రెవిన్యూ అధికారిని రెవెన్యూ, సివిల్ సప్లస్ పనుల విషయంలో నియమించాలి. 6) జిల్లా అభివృద్ధి ఈ బోర్డ్ పథకాలను అమలు పరచేదిగా ఉండాలి. 7) రెవెన్యూ అధికారి జిల్లా స్థాయిలో బ్లాకు-స్థాయి ప్రణాళికలను అమలు చేయడానికి పర్యవేక్షించడానికి బాధ్యత వహించాలి.

4. **జలగం వెంగళరావు కమిటీ (1968):** ఇది ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ చే నియుక్తమైన కమిటీ. ఈ కమిటీ గ్రామ పంచాయితీ, పంచాయితీ సమితి, జిల్లా పరిషత్‌లకు ఈ క్రింది విధంగా సూచనలు, సిఫారసులు, చేసింది. 1) గ్రామ పంచాయితీ సర్పంచ్‌ని లేదా అధ్యక్షున్ని ఆ పంచాయితీ ప్రాంతంలోని ఓటర్లు ఎన్నుకోవాలి. పంచాయితీ ప్రాంతంలోని ఏ సాధారణ ఓటర్‌కైనా ఈ పదవికి పోటీ చేసే హక్కు ఉండాలి. 2) సర్పంచ్‌కి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు సంబంధించిన నిబంధనను చట్టం నుండి తొలగించాలి. 3) సర్పంచ్‌కి స్వతంత్ర అధికారాలుండరాదు. అతడు నిర్వాహక కమిటీల నిర్ణయం ప్రకారం నడచుకోవాలి. 4) పంచాయితీలో కో ఆప్టెడ్ సభ్యులుండరాదు. అయితే నిర్వాహక కమిటీలలో కో - ఆప్షన్ ద్వారా మహిళలకు, హరిజనులకు, గిరిజనులకు అనర్హత కల్పించవచ్చు. 5) పంచాయితీ సభ్యులకు అనర్హత ప్రాప్తించినట్లుగా ప్రకటించే హక్కు సర్పంచ్‌కు ఉండరాదు. ఎవరికైన అనర్హత ప్రాప్తించినదనుకుంటే ఆ విషయాన్ని జిల్లా పంచాయితీ ఆఫీసరుకు నివేదించాలి. 6) ఏ ప్రాంతాలలో వేర్లు నమోదయ్యాయో ఆ ప్రాంతాలలోని పంచాయితీ సమితులలోనే అసెంబ్లీ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు ఓటింగ్ హక్కుతో సభ్యత్వముండాలి. పంచాయతీ సమితి పదవులను నిర్వహించడానికి పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ సభ్యులకు హక్కు ఉండాలి. 8) పంచాయితి సమితి అధ్యక్షుడిని ఆ సమితిలోని గ్రామ పంచాయితీల సభ్యులు ఎన్నుకోవాలి 9) సమితి స్థాయి సంఘాలలో కో ఆప్షన్ ద్వారా హరిజనులకు, గిరిజనులకు, మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలి. 10) సమితి అధ్యక్షుడు ఆర్డిక స్థాయి సంఘ సమావేశాలకు అధ్యక్షత వహించాలి. 11) జిల్లా పరిషత్ జనరల్ బాడీ ఆ జిల్లాలోని పంచాయతీ సమితి అధ్యక్షులతో ఏర్పడాలి. 12) జిల్లా పరిషత్ అధ్యక్షుడిని ఆ జిల్లాలోని గ్రామ పంచాయితీల అధ్యక్షులు ఎన్నుకోవాలి. 13) జిల్లా పరిషత్తులో పదవులు నిర్వహించే విషయంలో పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులపై ఏ విధమైన నిషేధం ఉండరాదు. 14) జిల్లా పరిషత్ స్థాయీ సంఘాలలో కో ఆప్షన్ ద్వారా హరిజనులకు, గిరిజనులకు, మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలి. 15) జిల్లా పరిషత్ అధ్యక్షుడు ఆర్డిక సంఘ సమావేసాలకు అధ్యక్షత వహించాలి. ఉపాధ్యక్షుడు మరొక స్థాయి సంఘం సమావేసాలకు అధ్యక్షత వహించాలి. తక్కిన స్థాయి సంఘాలకు వేరు వేరు అధ్యక్షులుండాలి. 16) కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు పదవి రీత్యా జిల్లా పరిషత్ సభ్యులుగా ఉండాలి గాని ఓటింగ్ హక్కు ఉండరాదు. 17) జిల్లా పరిషత్‌లకు, సమితులకు సంబంధించి ఒక కమిటీ ద్వారా ఎన్నిక చేయాలి. 18) గ్రామ పంచాయితి ప్రాంతంలోని కాలవగట్లు, రోడ్లు వారలు, పోరంబోకులు తదితర ప్రభుత్వ భూములపై మొక్కులను పెంచి ఆదాయాన్ని పెంచాలి. 19) సెస్సులు, రిజిస్ట్రేషన్ ఫీజుల వాటాలను పంచాయితీకి ఎప్పటికప్పుడు జమచేయాలి. 20) గ్రాంటు 25 పైసల నుండి ఒక రూపాయికి పెంచాలి. మోటారు వాహనం పన్ను రేటు 30 పైసలనుండి 60 పైసలకు పెంచాలి. 21) సెస్సులను ఆంధ్రప్రాంతాలలో 6 అణాల నుండి, 8 అణాలకు, తెలంగాణా ప్రాంతాలలో 4 అణాలనుండి 6 అణాల వరకు పెంచాలి. 22) ఉపాధ్యాయుల బదిలీ విషయంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు, జిల్లా విద్యాధికారులతో కూడిన కమిటీని సంప్రదించి బదిలీ చేయాలి. ఏ ఉపాధ్యాయుడినీ స్వగ్రామంలోగాని, స్వగ్రామానికి 20 మైళ్ల లోపున గాని నియమించరాదు.

BRAOU

5. పి. వరసింహం కమిటి (1972): రాష్ట్ర ప్రభుత్వం నియమించిన నరసింహం కమిటీ సిఫారసులు 1) సుమారు పెయ్యి రూపాయిలు వైబడి సాలుసరి ఆదాయం కల్గిన రెవెన్యూ గ్రామానికి ప్రత్యేక పంచాయితీని ఏర్పాటు చేయువచ్చు. 2) గ్రామ పంచాయితి సభ్యుల సంఖ్య నేరుగా ఎన్నుకోబడే సర్పంచ్‌తో సహా 7 నుండి19 వరకు ఉండాలి. 3) గ్రామ పంచాయితీలలో 7 గురుకంటె ఎక్కువ సభ్యత్వం ఉన్నచో ఒక మహిళకు, ఎనిమిది నుండి 12 మంది సభ్యులుండే మహిళలకు స్థానాలు కల్పించాలి. 4) ఏ గ్రామ పంచాయితీ ప్రాంతంలో నైన కనీసం 10 మంది హరిజన, గిరిజన ఓటర్లుంటే ఆ పంచాయితీలో ఒక స్థానాన్ని హరిజనులకైనా, గిరిజనులకైనా ప్రత్యేకించాలి. 5) సర్పంచ్‌ని పంచాయితీ ప్రాంతంలోని ఓటర్లందరూ ఎన్నుకోవాలి. ఉపసర్పంచ్‌ని పంచాయితీ సభ్యులు ఎన్నుకోవాలి. 6 సర్పంచ్‌గాని, ఉప సర్పంచ్‌గాని ఆ పదవిని వరుసగా రెండు మూడు మారులు నిర్వహించినట్లయితే తిరిగి ఆ పదవికి పోటీ చేయరాదు. 7) గ్రామసభ సమావేశాలను ఆరునెలలకొకమారు జరపాలి. 8) పంచాయితీ సమితిలో కూడిన ఎలక్టోరల్ కాలేజీచే పరోక్షంగా సభ్యులుగా ఎన్నుకోబడినవారు ఉండాలి 9) సమితులలో మహిళలకు సీట్లను ప్రత్యేకించవలసిన అవసరం లేదు. 10) సమితి యొక్క మొదటి సబ్జెక్టు కమిటీకి సమితి ఉపాధ్యక్షుడు అధ్యక్షుడుగా ఉండాలి. సాంఘిక, సంక్షేమ వ్యవహారాలను చూసే మూడవ సబ్జెక్టు కమిటీకి గిరిజనుడుగాని, హరిజనుడుగాని అధ్యక్షుడుగా నుండాలి. 11) పంచాయితీ సమితి సర్వసభ్య సమావేశం మూడు నెలల కొకమారు జరగాలి. 12) జిల్లా పరిషత్‌లో పంచాయితీ సమితుల ఎలక్టోరల్ కర్కిల్ నుండి ప్రత్యక్షంగా ఎన్నికైన సభ్యులేగాక, పంచాయితీ సమితుల అధ్యక్షులు, పంచాయితీ సమితి నుండి ఎన్నుకోబడిన వారు (ఇద్దరికి తక్కువ కాకుండ నలుగురికి మించకుండా) ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా ఉంటారు. 13) జిల్లా పరిషత్తులో గిరిజనులకు, హరిజనులకు వారి జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించబడాలి. 14) ప్రతి జిల్లా పరిషత్తుకు ఒక స్థాయి సంఘం ఉండాలి. ఈ స్థాయి సంఘానికి జిల్లా పరిషత్తు అధ్యక్షుడు చైర్మన్‌గాను, సబ్జెక్ట్ కమిటీల అధ్యక్షులు సభ్యులుగాను ఉండాలి. 15) జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశం జీవితం మూడు నెలల కొకసారి జరగాలి. 16) జిల్లా పరిషత్తులో ఒక ప్లానింగ్ విభాగం ఉండాలి. 17) జిల్లాఅభివృద్ధి నిధికి సంబంధించిన మొత్తాలను ప్రభుత్వ ఖజానాలోనే ఉంచాలి. 18) పంచాయితీ రాజ్ సంస్థలకు తగు పరిమాణంలో రుణసహాయం అందించటానికి రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను నెలకొల్పాలి. 19) ప్రభుత్వం ఎప్పటికప్పుడు గ్రాంట్ల విడుదల చేయాలి. 20) రాష్ట్రం అంతటా భూమి లేదా స్థాపక శిస్తును రెట్టింపు చేసి తద్వారా వచ్చే సొమ్మును పంచాయితీ రాజ్ సంస్థలకు ఇవ్వాలి. 21) 1964 ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీల చట్టంలోని నిబంధనలను అమలుపరిచి చెరువులలో చేపల పెంపకం హక్కును గ్రామ పంచాయితీల పరం చెయ్యాలి. 22) సాధ్యమైనంత త్వరలో ఇద్దరు వైద్యాధికారులతోను, సబార్డినేట్ సిబ్బందితోను విడివిడి ఉపకేంద్రాలతోను ప్రతి బ్లాకులోను రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పాలి. 23) ప్రతి గ్రామపంచాయితీకి పూర్తికాలపు కార్యదర్శిగాని, పార్ట్‌టైమ్ కార్యదర్శిగాని ఉండాలి. పంచాయితీ ఎగ్జిక్యూటివ్ బాధ్యతలన్నింటిని కార్యదర్శికే అప్పగించాలి. 24) పరిపాలనా వ్యవహారంలో ప్రాంతీయ అధికారికిగాని, శాఖాధిపతికిగాని ఉండే అజమాయిషీ అధికారాలే ఆ అధికారికై చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్‌కు కూడ మూడు సంవత్సరాలలోపు బదిలీ చేయరాదు. మూడు సంవత్సరాలలోగా బదిలీ చేయాలని శాఖాధిపతి భావిస్తే అందుకు పంచాయితీ

BRAOU

రాజ్ కమీషనర్ అనుమతి పొందాలి. పాఠశాలలోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర ఉద్యోగాలను జిల్లా కేడర్‌లోని వివిధ తరగతులకు చెందేటట్లు చేయాలి. 26) బదిలీలు సాధారణంగగా విద్యాసంవత్సరం ఆరంభంలో జరగవలసిన ఉంటుంది. 27) ఎన్నికల ద్వారా పదవులలోకి వచ్చినవారు కాన్ఫిడెన్షియల్ రికార్డులలో తమ అభిప్రాయాలను వ్రాయవలసిన అవసరం లేదు. 28) పంచాయిత్ రాజ్ సంస్థలకు మార్గదర్శకత్వం వహిస్తూ కాపాడటానికి, ఏవైనా తప్పులు చేస్తే సకాలంలో వాటిని సరిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు తగిన అధికారాలుండాలి. 29) పంచాయితీ రాజ్ సంస్థల నుంచి సాంఘిక సంక్షేమాన్ని తోసివెయ్యాలని డైరెక్టరు, మరికొందరు చేసిన సూచన తిరోగమన చర్యే అవుతుంది. ఇలా చేయడం బలహీన వర్గాల శ్రేయానికి తోడ్పడదు. 30. ప్రతి జిల్లా పరిషత్‌తోను, పంచాయితీ సమితిలరోను, సాంఘిక సంక్షేమానికి ప్రత్యేకం నిధి, జమా ఖర్చుల లెక్కలు ఉండాలి. ప్రస్తుతం ఇందుకోసం ఇచ్చే గ్రాంటును, రుణాలను బలహీన వర్గాల సంక్షేమం కోసం ఇచ్చే గ్రాంటులను రుణాలను బలహీన వర్గాల సంక్షేమం కోసం బడ్జెటులో కేటాయించే మొత్తాలను ఈ ప్రత్యేక నిధిలో చేర్చాలి.

6. పి. నర్సింహం కమిటి (1981) : 1981 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నర్సింహం కమిటీని నియమించింది. ఆ కమిటీకి అధ్యక్షుడు పి. నర్సింహంగారు. ఆ కమిటి చేసిన సిఫారసులు 1) ఆదాయంతో నిమిత్తం లేకుండా న300 మందికి పైన జనాభా ఉండేచోట గ్రామపంచాయతీని నెలకొల్పవచ్చు. రూ. 4,000/- లు ఆదాయం ఉన్నట్లయితే, జనాభా 500 కంటె తక్కువగా ఉన్నా గ్రామపంచాయితీని ఏర్పాటు చేయవచ్చు. 2) జిల్లా పరిషత్ అధ్యక్షుడు సర్పంచ్‌లచే ఎన్నుకోబడాలి. 3) జిల్లా పరిషత్, పంచాయితీ సమితులు 7 కమిటీలను కల్గియుండాలి. i) వ్యవసాయం, ii) పరిశ్రమలు iii) విద్య, iv) వెనుకబడిన తరగతుల సంక్షేమం, v) పనులు - ప్రసారాలు, vi) స్త్రీ శిశు సంక్షేమం, vii) సాంఘిక న్యాయం, విత్తం, ప్లానింగగ్ అభివృద్ధి. 4) జిల్లా పరిషత్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జిల్లా స్థాయి సంఘాలైన గ్రామీణ బ్యాంకు, జిల్లా మార్కెటింగ్ సొసైటీ, జిల్లా సహకార బ్యాంక్, జిల్లా లాండ్ డెవలప్‌మెంట్ బ్యాంకులకు సభ్యుడుగా ఉండాలి. 5) పంచాయితీ రాజ్ పలహా సంఘాన్ని ఏర్పాటు చేయాలి. దానికి చైర్మన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ చైర్మన్‌గా పంచాయితీ రాజ్ మంత్రి ఉండాలి. 6) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ యస్. ఎఫ్. డి. ఏ: బి.టి. డి.ఎ, డి.పి.ఎ.ఎ మొదలగు వాటికి అధ్యక్షుడుగా నుండాలి. 7) జిల్లా పరిషత్ చైర్మన్‌కు గౌరవ భృతిగా రూ. 1,000/- చెల్లించాలి. సమితి ప్రెసిడెంట్‌కు రూ. 500/- లు చెల్లించాలి. 8) సమావేశాలకు హాజరయినప్పుడు జిల్లా పరిషత్ సభ్యులకు రూ. 25/- సమితి సభ్యులకు రూ. 15/-, గ్రామ పంచాయితీ సభ్యులకు రూ. 5/- సిట్టింగ్ అలవెన్స్‌గా చెల్లించాలి. 9) ఇండ్ల పన్నును చెల్లించాలి. 10) వృత్తి పన్నును రూ. 5/-లకు పెంచాలి. 11) పంచాయితీలలో జరిగే సంతలను గ్రామపంచాయితీకి అప్పగించాలి. 12) గిరిజన కార్పోరేషన్‌కు వచ్చే లాభంలో 5 శాతాన్ని గిరిజన పంచాయితీల కప్పగించాలి. 13) రోడ్ల నిర్మాణంలో ప్లాన్‌ను తయారుచేయుటలో ప్రభుత్వం తగిన పద్ధతుల నవలంభించాలి. 14) మహిళామండలులను తగిన విధంగా ప్రోత్సహించాలి. 15) పంచాయితీ రాజ్ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలి. 16) పంచాయితీ రాజ్ వ్యవస్థల ఆడిట్‌లను తనిఖీ చేయడానికి ప్రత్యేక ఆడిట్ ఆఫీసర్ పోస్టును ఏర్పాటు చేయుట, 17) కొన్ని ప్రత్యేక బ్లాకులలో డిప్యూటీ డెవలప్ మెంట్ ఆఫీసర్స్ ఉద్యోగాలను కల్పించాలి. 18)

BRAOU

బ్లాకు స్థాయిలో వ్యవసాయం, పశుగణాభివృద్ధి, విద్య, పంచాయితి, పరపతి పాడుపు, సాంఘిక విద్య ఆర్గనైజర్, స్త్రీ శిశుసంక్షేమ, పోషకాహారం, సెరికల్చర్ ప్రోగ్రెస్ అసిస్టెంట్ మొదలయిన వాటికి విస్తరణాధికారాలు ఉండాలి. 19) ఒక్కొక్క బ్లాకుకు 5 గురు గ్రామ సేవకులుండాలి. 20) 50 శాతం ముఖ్య కార్యనిర్వహణ అధికారులు ఉద్యోగాలు నాన్ కేడర్ పోస్టులకు ఇవ్వాలి. 21) 30 శాతం డైరెక్ట్ రిక్రూట్ మెంట్ బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్లకు ఇవ్వాలి. 22) ఒక్కొక్క బ్లాకులో 5 శాతం సర్పంచుల పోస్టులను స్త్రీలకు కేటాయించాలి. 23) 60,000/- రూ. ల కంటె ఎక్కువ 1 లక్ష లోపు ఆదాయం వచ్చే గ్రామ పంచాయితీకి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గ్రేడ్ - II ను నియమించాలి.

20.6 పంచాయితీరాజ్ వ్యవస్థలో జిల్లా కలెక్టరు పాత్ర

బ్రిటిష్ కాలం నుంచి జిల్లా కలెక్టరు పాత్ర గ్రామీణ స్థానిక సంస్థలలో ముడివడి ఉంది. ఎన్ని మార్పులు వస్తున్నప్పటికి పరిపాలనలో ముఖ్యంగా జిల్లాకు సంబంధించిన క్షేత్ర పరిపాలనలో జిల్లా కలెక్టరుకు ప్రముఖ స్థానం, బహుముఖ పాత్ర తప్పదని చెప్పడం అతిశయోక్తిగాదు. మన రాష్ట్రంలో ఆయనను జిల్లా కలెక్టరు, జిల్లా మెజిస్ట్రేటు అని అంటారు. ఆయన అధికారాలు, విధులు కేవలం రెవెన్యూ పరిపాలనకు శాంతి భద్రతలు కాపాడేటందుకే పరిమితంకాలేదు. చారిత్రకంగా ఆయన విధులను పరిశీలిస్తే కలెక్టరు, ముఖ్యంగా జిల్లాలో ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహిస్తాడని అవగతమవుతుంది. రెవెన్యూ, శాంతి భద్రతలకు సంబంధించినవే కాక, పౌరసరఫరాలు, అత్యవసర పరిస్థితిలో తగిన నివారణ చర్యలను చేపట్టడం వంటి అతని బాధ్యతలూ ఆయనకు ఉంటాయి. ప్రభుత్వంలో ప్రత్యక్షంగా సంబంధం ఉన్న జిల్లా అధికారి కలెక్టరు ఒక్కడే. ప్రభుత్వానికి ఈయన మీద గట్టి విశ్వాసం ఉంటుంది. ప్రజలకు కూడ ఆయన సమదృష్టి, న్యాయనిబద్ధతలపై గట్టి నమ్మకం ఉంటుంది. జిల్లాలోని యితర అధికారులు ఈయన పట్ల మంచి భావాన్ని వ్యక్తం జేస్తారు. స్వాతంత్ర్యం తర్వాత జిల్లాలో ప్లానింగ్, సమాజాభివృద్ధి కార్యక్రమాలలో సమన్వయం సాధించడంలో, పర్యవేక్షణ చేయడంలో కలెక్టరుకు మంచి పాత్ర కల్పించినారు. ప్రస్తుతం కలక్టర్ చేస్తున్న పనుల్లో 50 శాతంపైనే అభివృద్ధికి సంబంధించినవి ఉంటాయి.

BRAOU

జిల్లా పరిషత్తుకు జిల్లా కలెక్టరు అధ్యక్షుడుగా ఉండాలని బల్వంతరాయ్ కమిటీ సూచించింది. ఆ కమిటీ సిఫారసులు ఆధారంగ మనరాష్ట్రంలో చర్యలు తీసుకున్నప్పుడు కలెక్టరుకు మంచి పాత్ర కల్పించారు. ఎన్నో విధులను కూడ కల్పించారు. కాని, చివరికి రాజకీయ నాయకుల వత్తిడివల్ల చివరకు ఆ ప్రతిపాదనలను ఉపసంహరించుకుని జిల్లా పరిషత్తులో సభ్యుడుగాను, స్థాయి సంఘాలకు అధ్యక్షుడుగాను కలెక్టరు మిగిలిపోయారు. గ్రామ పంచాయితీ, మండల ప్రజాపరిషత్, జిల్లా ప్రజాపరిషత్‌లతో జిల్లా కలెక్టరుకు ఉండే సంబంధాన్ని, వాటి విషయంలో కలెక్టరు నిర్వహించే పాత్రను పరిశీలిద్దాం.

గ్రామ పంచాయితీ చట్టాన్ని పరిశీలిస్తే జిల్లా కలెక్టరు గ్రామపంచాయితీలతో అనేక విధాలుగ సంబంధాలున్నాయని తెలుస్తుంది. గ్రామ పంచాయితీ పరిపాలనను, కార్యకలాపాలను నిర్దేశించడానికి పర్యవేక్షించడానికి ప్రత్యేకమైన పరిపాలన శాఖ లేదు. సెక్రటేరియట్‌లో పంచాయితీ రాజ్ శాఖ

గ్రామ పంచాయితీలకు సంబంధించిన విధానాలను చూస్తుందేగాని, వాటి పరిపాలనా వ్యవహారాలను చూడదు. చట్టం ద్వారా పంచాయితీ రాజ్ కమీషనర్‌కు సంక్రమించిన అధికారాలను చాలా మట్టుకు జిల్లా కలెక్టరుకు అప్పగించారు. ప్రతి జిల్లాలో గ్రామపంచాయితీలు పనిచేస్తున్న తీరు తెన్నులను పరిశీలించడానికి, సలహాలు ఇవ్వడానికి, తనిఖీ చేయడానికి ఒక జిల్లా పంచాయితీ ఆఫీసర్ ఉంటాడు. అంతే గాకుండ డివిజనల్ పంచాయితీ ఆఫీసర్, మండల పంచాయితీ అధికారి అనే ఇద్దరు అధికారులుంటారు. జిల్లా పంచాయితీ ఆఫీసర్ గ్రామ పంచాయితీ కార్యక్రమాలలో జిల్లా కలెక్టరుకు పర్సనల్ అసిస్టెంటుగా వ్యవహరిస్తాడు. ఈ విధంగా గ్రామ పంచాయితీలకు జిల్లా కలెక్టర్‌తో ప్రత్యక్ష సంబంధం ఏర్పడింది. ఈ విధంగా వాటికి ప్రత్యేకమైన ఒక విధమైన హోదా, లక్ష్యం ఏర్పడ్డాయి. గ్రామ పంచాయితీల చట్టాన్ని (1964) అనుసరించి కలెక్టరుకు పంచాయితీలమీద, పర్యవేక్షణ నియంత్రణాధికారాలను అప్పగించడం జరిగింది. గ్రామ పంచాయితీని స్థాపించడానికి సంబంధించిన ఆదేశాన్ని కలక్టర్ జారీ చేస్తాడు. దానికోసం గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించడానికి శివారులను గ్రామంలో కలపడానికి లేదా వదలివేయడానికి, గ్రామం పేరు మార్చడానికి అధికారం కలక్టరుకే ఉంటుంది. గ్రామ పంచాయితీ తీర్మానాలను లేదా ఉత్తర్వులను - శాంతి భద్రతలకు భంగం లేదా అధికారం అతిక్రమణ అనే కారణాల మీద జిల్లా కలెక్టరు రద్దు చేయవచ్చు. గ్రామ పంచాయితీ సర్పంచ్ లేదా కార్యనిర్వహణాధికారి ఏ విధమైన తప్పిదాలనయినా చేస్తే చర్య తీసికోవడానికి, గ్రామ పంచాయితీలను రద్దు చేయడానికి, జిల్లా కలెక్టరుకు అధికారాలుంటాయి. ఈ సందర్భంలో గ్రామపంచాయితీ సర్పంచ్‌లకు ఉండే అధికారాలను నిర్వహించడం కోసం ఒక వ్యక్తిని జిల్లా కలక్టరు నియమించే అధికారం కూడ ఉంటుంది. పంచాయితీలను కలెక్టర్ తనిఖీ చేయనప్పటికిని గ్రామాలలో పర్యటించేటప్పుడు పంచాయితీల స్థితి గతులను, వాటి కార్యకలాపాలను ప్రత్యక్షంగా చూస్తాడు. సర్పంచ్ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించే అధికారం ఆయనకు ఉంటుంది. అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించి ఎక్కువ శ్రద్ధ తీసుకొని, తగు సహాయాన్ని, సలహాలను జిల్లా కలెక్టరు అందజేయాలి.

BRAOU

12. గ్రామ పంచాయితీ సర్పంచులపై, సమితి అధ్యక్షులపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించడానికి వీలుండరాదు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను వెనుకకు పిలిచేందుకు (రికాల్) వీలుండాలి. ఎన్నిక వర్గంలో మూడింట ఒకవంతు ఓటర్లు 'రికాల్' పోలింగ్ కోసం పిటీషన్ పెట్టవచ్చు. ఎన్నిక వర్గం మెజారిటీ ఓటుతో ఛైర్మన్‌ను పదవినుంచి తొలగించవచ్చు.

13. ప్రతిపాదిత పంచాయితీ రాజ్ చట్టంలో ఫిరాయింపు వ్యతిరేక నిబంధనలు అవసరం లేదు.

14. తాలూకా పంచాయితీ సమితుకు, జిల్లా పరిషత్తులకు స్థాయీ సంఘాలుండాలి. సంక్షేమం స్థాయీ సంఘానికి షెడ్యూల్డు కులానికి లేదా షెడ్యూల్డ్ తెగకు చెందిన వ్యక్తి అధ్యక్షుడిగా ఉండాలి. మహిళా సంక్షేమం శిశు భివృద్ధి స్థాయీ సంఘానికి మహిళే అధ్యక్షత వహించాలి.

15. జిల్లా ప్రణాళిక, అభివృద్ధి సమీక్షా మండలిని రద్దు చేయాలి. దాని స్థానంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ అధ్యక్షతన ఒక స్థాయీ సంఘాన్ని ఏర్పాటుచేసి , దానికి ప్రణాళికా విధులను అప్పగించాలి. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థను రద్దుచేసి అది నిర్వహించే సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం,

కరువు పీడిత ప్రాంతాల కార్యక్రమం వంటి అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా పరిషత్‌కు అప్పగించాలి. దారిద్ర్య నిర్మూలనతో సహా ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించే గ్రామీణాభివృద్ధి స్థాయీ సంఘం నిర్వహించాలి.

16. గ్రామ పంచాయితీలు కొన్న స్వయం పోషకత్వానికి చాలనంత చిన్నవిగా వున్నాయి. అయినప్పటికిని సాంప్రదాయక, ఆచరణాత్మక కారణాలవల్ల వాటిని ఏమాత్రం మార్చరాదు. ఎంతో అరుదుగా తప్ప గ్రామపంచాయతీలను విభజించరాదు. స్వయం పోషకత్వం, కార్యనిర్వాహక అధికారి, జిల్లా కలక్టర్, తదితరుల సేవలను కల్పించడానికి, మైదానపు ప్రాంతాలలో మూడు నాలుగు వేల జనాభా వున్న కొన్ని చిన్న గ్రామ పంచాయితీలను, ఏజెన్సీ ప్రాంతాలలో 1000-15000 జనాభా వున్న వాటిని గ్రామ పంచాయితీ సంఘాలుగా ఏర్పాటు చేయాలని కమిటీ సిఫారసు చేసింది. ఈ సంఘాలలో భాగస్వాములుగా వున్న గ్రామ పంచాయితీల సర్పంచులు ఏడాదికి ఒకరు చొప్పున రొటేషన్ పద్ధతిలో వాటికి అధ్యక్షత వహించాలి. పెద్ద పెద్ద పనులను, జవహర్ రోజ్‌గార్ యోజన క్రింద అంతర పంచాయితీ పనులను చేపట్టడానికి ఈ ఏర్పాటు దోహదం చేస్తుంది.

17. తాలూకా పంచాయితీ సమితులకు పశుసంవర్ధన, సహకారం, వ్యవసాయం, పంచాయితీలు, మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధికి విస్తరణ అధికారులను నియమించాలి.

18. జిల్లా స్థాయీ పథకాలన్నిటినీ రాష్ట్ర పథకాలకు భిన్నంగా జిల్లారంగ పథకాలుగా వర్గీకరించాలి. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలను, జిల్లా రంగ పథకాలన్నిటికి ప్రణాళికా స్థాయీ సంఘం ద్వారా జిల్లా పరిషత్ ప్రణాళికను రూపొందించాలి. ఈ జిల్లా ప్రణాళికలను రాష్ట్ర ప్రణాళికలలో పొందుపరచాలి. జిల్లా ప్రణాళికల ఆధారంగా పంచాయితీ రాజ్ వ్యవస్థ ద్వారా ఖర్చు చేసేందుకు జిల్లాలకు నిధులను కేటాయించాలి. 10 శాతం మేరకు ఒక రంగపు నిధులను మరొక రంగానికి వినియోగించడానికి అనుమతి ఉండాలి.

19. జిల్లా పరిషత్ క్రింద సుమారు 27 శాఖల జిల్లా అధికారులు పనిచేయాలి. అవి ఏవనగా : (1) వ్యవసాయ విస్తరణతో సహా వ్యవసాయం 2) భూమి బాగుచేత, భూసార పరిరక్షణ, 3) చిన్న తరహా నీటి పారుదల, జల నిర్వహణ, వాటర్ షెడ్ అభివృద్ధి, 4) పశు సంవర్ధన, పాడిపరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, 5) మత్స్య పరిశ్రమ, 6) సామాజిక అడవుల పెంపకం, వ్యావసాయిక అటవీ పెంపకం, 7) ఆహార పదార్థాల తయారీ పరిశ్రమలతో సహా చిన్న తరహా పరిశ్రమలు, 8) ఖాదీ, గ్రామీణ కుటీర పరిశ్రమలు, 9) గ్రామీణ గృహనిర్మాణం, 10) మంచినీరు, 11) ఇంధనం, పశుగ్రాసం, 12) రహదారులు, కల్వర్టులు, వంతెనలు, 13) ఫెర్రీలు, జలమార్గాలు, ఇతర మార్గాలు, 14) గ్రామీణ విద్యుదీకరణ, విద్యుత్ పంపిణీ, 15) సంప్రదాయేతర ఇంధన వనరులు, 16) ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలతో సహా విద్య, 17) సాంకేతిక శిక్షణ, వృత్తి విద్య, 18) వయోజన, అనియత విద్య, 19) గ్రంథాలయాలు, 20) సాంస్కృతిక వ్యవహారాలు, 21) మార్కెట్లు, ప్రదర్శనలు, 22) ఆరోగ్యం, పారిశుద్యం, ఆస్పత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డిస్పెన్సరీలు, 23) కుటుంబ సంక్షేమం, 24) మహిళా సంక్షేమం, శిశు అభివృద్ధి, 25) షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు, వెనుకబడిన తరగతులు, వికలాంగులు, మానసిక

BRAOU

వికలాంగుల సంక్షేమంతో సహా సామాజిక సంక్షేమం, 26) బలహీన వర్గాలు, ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల సంక్షేమం, 27) సామాజిక ఆస్తుల నిర్వహణలు వీటన్నిటిని జిల్లా పరిషత్‌ల పరిధిలోకి తీసుకురావాలి.

20. జిల్లా అభివృద్ధి అధికారిగా తప్పని సరిగా ఐ.ఏ.ఎస్. అధికారి వుండాలి. ప్రస్తుతమున్న ఐ.ఏ.ఎస్ కాని జిల్లా అభివృద్ధి కారులను జిల్లా ప్రణాళికా అధికారులుగా నియమించాలి. డివిజన్ స్థాయిలో ఉపజిల్లా ఆభివృద్ధి అధికారి వుండాలి. ప్రస్తుతం వున్న విధంగా జిల్లా ప్రణాళికా అధికారుల వ్యవస్థ కలెక్టరు అధికార పరిధి క్రింద కొనసాగాలి.

21. పంచాయితీ రాజ్ వ్యవస్థకు అప్పగించే 27 శాఖలలో జిల్లా పధకాలను గుర్తించేందుకు ప్రతి పంచా[illegible] ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలి. ఈ సంఘానికి ముఖ్యకార్యదర్శి (పంచాయి[illegible], గ్రామీణాభివృద్ధి) కన్వీనర్‌గా వుంటారు. మరికొంత మంది ఉన్నతాధికారులు కూడ [illegible]లో ఉంటారు.

22. పంచాయితీరాజ్ [illegible]లకు నిధుల కేటాయింపు ప్రాతిపదికను, అప్పగించే పన్నుల రంగాలను నిర్ణయించేందుకు [illegible] ఏళ్లకొకసారి ఒక ఆర్థిక సంఘాన్ని నియమించాలి.

23. జిల్లా కలెక్టరు అధ్యక్షతన జాయింట్ కలెక్టరు, అభివృద్ధి అధికారి సభ్యులుగా ప్రతి జిల్లాలో జిల్లా సివిల్ సర్వీసుల మండలిని ఏర్పాటు చేయాలి. అన్యాయమైన బదిలీలతో సహా జిల్లా స్థాయిలో అధికారుల ఫిర్యాదులను ఈ మండలి పరిశీలించాలి.

24. పంచాయితీ కేడర్‌ను ఏర్పాటు చేయాలని, మండల అభివృద్ధి అధికారుల హోదాను తాలూకా అభివృద్ధి అధికారులుగా మార్చి, ప్రమోషన్ వంటి అవకాశాలు కల్పించాలి. కార్య నిర్వాహక అధికారులను, జిల్లా అభివృద్ధి అధికారులను ఒకే కేడర్‌లో ఉంచాలి. ఉపాధ్యాయులపై పంచాయితీరాజ్ శాఖకు పూర్తి నియంత్రణ ఉండాలి. బలహీన వర్గాలు, మహిళలు, బాలలకు ఎక్కువ కేటాయింపులు చేయాలి. ప్రత్యేక నిర్వహణ గ్రాంటు వుంటాలి. నిర్దిష్ట ప్రయోజనాలతో సాధారణ నిధులను ముడిపెట్టరాదు. సరైన బోధనాంశాలతో సిబ్బందికి, అధికారులకు శిక్షణ నిచ్చేందుకు శిక్షణా సంస్థలను ఉన్నత స్థాయి పాలక మండలి ద్వారా పూర్తిగా మెరుగు పరచాలి.

25. ప్రతి జిల్లాలో జిల్లా పరిషత్ ఛైర్మన్ అధ్యక్షతన పంచాయితి రాజ్‌కు ప్రత్యేకంగా జిల్లా ఎంపిక కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రభుత్వాలకు జిల్లా కలక్టరు అధ్యక్షతన మరొక జిల్లా ఎంపిక కమిటీని నియమించాలి.

20.9 సారాంశం

స్థానిక సంస్థలు ప్రజలకు ఉపయోగ కరం. ఈ వ్యవస్థలను పరిష్కం చేయడానికి బలవంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించిన మేరకు కొన్ని మార్పులు చేర్పులు చేపట్టడం జరిగింది. దానితో అధికారులు, అనధికారుల పాత్ర మరింత పెరిగింది. మన రాష్ట్రంలో ప్రజలకు చేరువగా ఉండి అన్ని విధాలుగా సాయపడే విధంగా పంచాయిత్‌రాజ్‌ను తీర్చి దిద్దడం కోసం యమ్. పి. సాయ్

కమిటీ, రామచంద్రారెడ్డి కమిటీ, యమ్. టి. రాజ కమిటీ, వెంగళరావు కమిటీ, నర్సింహా కమిటీలు కొన్ని సూచనలు చేశాయి. ఆ తర్వాత మండల ప్రజాపరిషత్తు, జిల్లా ప్రజా పరిషత్తుల స్థానిక కార్యక్రమాలను చేపట్టడానికి ప్రవేశ పెట్ట బడ్డాయి. కార్యక్రమాలను సమన్వయంతో చేపడితే ప్రజలకుపయోగపడతాయి. ప్రభుత్వం ఎన్నికలను జాప్యం లేకుండ తగిన కాలంలో నిర్వహిస్తే స్థానిక సంస్థలలో అనధికారులకు ప్రాతినిధ్యం కల్గి, అవసరాలను గుర్తెరిగి ప్రజలకు అన్ని విధాలుగ సహకరించడానికి అవకాశం కలుగుతుంది. ఆర్థిక వనరులను కూడ తగు విధంగ చేకూర్చితే వ్యవస్థ బాగుపడుతుంది. ఈ విధంగా అందరు అన్ని విధాలుగ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల వ్యవస్థను మెరుగుపరచగలిగితే బాపూజీ కలలు కన్న గ్రామ రాజ్యం వాస్తవమవుతుందని ఆశించవచ్చు.

డా. బి. ప్రేమానందం

20.10 చదువ దగిన పుస్తకాలు

1. M. Venkata Rangaiya & G. Ram Reddi : Panchayati Raj in Andhra Pradesh.
2. S.P. Jain : Community Development & Panchayati Raj
3. Y.V. Krishna Rao and A. Balarama Murthi : Andhra Pradesh Darsini
4. Govt. of Andhra Pradesh : A.P. Mandal Praja Parishad & Zilla Praja Parishad and Zilla Abhivrudhi
5. A. Prasannakumar & others : Govt. and Politics in Andhra Pradesh
6. G. Ram Reddi and B.A.S. Sharma (Ed) : State Politics in Andhra Pradesh
7. G. Ram Reddi : Patterns of Panchayati Raj in India
8. M. Shivaiah and others : Panchayati Raj an Analytical Study

BRAOU

20.11 నమూనా ప్రశ్నలు

I. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు **30** పంక్తులలో సమాధానాలు రాయండి.

1. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థల చరిత్ర వివరించండి.

2. గ్రామ పంచాయితీల నిర్మాణం, విధులను పేర్కొనండి.

3. మండల ప్రజా పరిషత్తును గూర్చి వివరంగా వ్రాయండి.

4. జిల్లా పరిషత్తును గూర్చి వివరించండి.

II. ఈ క్రింది ప్రశ్నలకు సుమారు 15 వాక్యములలో జవాబు రాయండి.

1. గ్రామసభ విధులను వ్రాయండి.

2. గ్రామ సర్పంచ్ అధికారాలను వివరించండి.

3. ప్రెసిడెంట్ విధులను వివరించండి.

4. జిల్లా అభివృద్ధి అధికారి అధికారాలను వ్రాయండి.

5. జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ విధులను వివరించండి.

6. జిల్లా ప్రణాళికాభివృద్ధి, సమీక్షామండలి గురించి వివరించండి.

7. పంచాయితీ రాజ్‌లో జిల్లా కలెక్టరు పాత్రను వివరించండి.

8. జలగం వెంగళరావు కమిటీ సిఫార్సులను వివరించండి.

9. నరసింహం కమిటీ సిఫార్సులను వివరించండి.

10. విఠల్ కమిటీ సిఫార్సులను వివరించండి.

11. 73 వ రాజ్యాంగ సవరణ బిల్లులోని ముఖ్య విషయాలను వివరించండి.

BRAOU

BRAOU

ఖండం - VII : ధోరణులు

దేశంలోని రాష్ట్ర రాజకీయాలలో కొత్తకొత్త ధోరణులు అవతరిస్తున్నాయి. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి ఒకవైపు, దేశసమైక్యత మరొకవైపు సవాళ్ళుగా ఏర్పడ్డాయి. వీటిని ఖండంలో పరిశీలిద్దాం.

BRAOU

BRAOU

భాగం-21 : ఉప ప్రాంతీయవాదం

విషయక్రమం

21.1 లక్ష్యాలు

21.2 పరిచయం

21.3 ముల్కీ ఉద్యమం

21.4.0 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం

21.4.1 తెలంగాణా సమస్యలు

24.4.2 అఖిల పక్ష ఒప్పందం

24.4.3 ఉద్యోగాలు

24.4.4 తెలంగాణా మిగులు నిధులు

24.4.5 తెలంగాణా ప్రజాసమితి

24.4.6 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం

24.4.7 వాంఛూ సిఫారసులు

21.5.0 ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం

21.5.1 జై ఆంధ్ర నినాదం

21.5.2 ఆరు సూత్రాల పథకం

21.6 తెలంగాణా లెజిస్లేటర్ల ఫోరం

21.7 ప్రాంతీయ అసమానతలు

21.8 పారిశ్రామికీకరణ

21.9 రాయలసీమ

21.10 ముగింపు

2.11 చదువదగిన పుస్తకాలు

21.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

BRAOU

21.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివాక మీరు

- ప్రాంతీయ వాదం అంటే ఏమిటి
- ఉప ప్రాంతీయ వాదం
- తెలంగాణా ఉద్యమం
- ఆంధ్ర ఉద్యమం బాగా వివరించ గలుగుతారు

21.2 పరిచయం

రాష్ట్ర రాజకీయాలను అధ్యయనం చేయడానికి ప్రోత్సహించే వాదుల్లో ప్రాంతీయ వాదం ముఖ్యమైనదని చెప్పవచ్చు. ప్రజాస్వామ్యం, సమాఖ్య, వికేంద్రీకరణ, ఆంతరంగిక పాలన స్వేచ్ఛ మొదలైన భావనల వలెనే ప్రాంతీయవాదం కూడా రాజనీతి పారిభాషిక పదకోశంలో ప్రాముఖ్యాన్ని సంతరించుకుంది.

ప్రాంతీయ వాదం మౌలికంగా రెండు దృక్పథాల్లో వ్యక్తమవుతుంది. ఒకటి మొత్తం రాష్ట్రానికి వర్తించే విధంగా ఉంటుంది. అప్పుడు రాష్ట్రంలోని మొత్తం ప్రజలు భావపరంగా ఒకటై ఏదైన ఒక అంశం మీద ఉద్యమిస్తారు. ఫలితంగా ప్రాంతీయ రాజకీయ పార్టీలు ఆవిర్భవిస్తాయి. తమిళనాడు, అస్సాం, ఆంధ్రప్రదేశ్ (ఆత్మగౌరవం నినాదం)లను ఈ సందర్భంలో ఉదాహరణగా పేర్కొనవచ్చు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రజలు లేక ఒక రాష్ట్రంలోని ప్రాంతంలో ఉన్న ప్రజలు మరో రాష్ట్రంలోని మరొక ప్రాంతంలో గుర్తింపు పొందటానికి చేసే ప్రయత్నం నుంచి కూడా ప్రాంతీయ, ఉప ప్రాంతీయ వాదాలు ఉద్భవిస్తాయి. జార్ఖండ్ ఉద్యమం దీనికి ఉదాహరణ.

ప్రాంతీయ వాదం ఒక్కో రాష్ట్రంలోనే కాకుండా అంటే ఒక రాష్ట్రంలోని ఒక ప్రాంతం మరొక ప్రాంతానికి వ్యతిరేకంగానే కాకుండా (తెలంగాణా, ఆంధ్ర ఉద్యమాలు) పలు సందర్భాల్లో అన్య రాష్ట్రాలకు వ్యతిరేకంగా కూడా ముందుకురావచ్చు. ఉదాహరణకు పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలు తమను దోచుకుంటున్నారన్న భావన అస్సాంలో రూపొందడంతో బీహారాయులకు బెంగాలీయులకు వ్యతిరేకత ఏర్పడింది. కులపరంగా, మతపరంగా ఏ రాష్ట్రంలోనయినా ఏర్పడవచ్చు. జమ్ము కాశ్మీర్, హర్యానాలో జాట్ కులస్థులు మొదలైన వారి ఉద్యమాలను ఈ సందర్భంలో ఉదహరించవచ్చు.

అయితే అనేక సందర్భాల్లో ప్రాంతీయ, ఉపప్రాంతీయ వాదాలు, ఆందోళనలు, ఉద్యమాలు ఆర్థిక పరమైన కారణాలవల్ల- అసంతులిత అభివృద్ధి ప్రాంతాల మధ్య అభివృద్ధి పరంగా, వ్యత్యాసాలు మొద లైన కారణాలవల్ల, సంభవిస్తాయి. ప్రస్తుత ప్రకరణంలో ఆంధ్రప్రదేశ్‌లో సంభవించిన ఆందోళనలు, ఉద్యమాలను చర్చిద్దాం.

BRAOU

భారత రాజకీయాల్లో ముఖ్యంగా రాష్ట్ర రాజకీయాలలో ప్రాంతీయ తత్వం ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నది. స్వాతంత్ర్యానంతరం ఏర్పాటైన ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రక్రియలో ప్రాంతీయవాదం దేశంలోని అనేక రాష్ట్రాలకు విస్తరించింది. ప్రాంతీయాభిమానం విపరీతంగా పెరిగి జాతి సమైక్యతపై ప్రభావాన్ని చూపుతున్నది. భారత రాష్ట్రాల చరిత్రపై ప్రాంతీయ తత్వం ఫలితంగా అనేక ఉద్యమాలు తలెత్తాయి. కొన్ని రాష్ట్రాల్లో అవి ఇంకా ఈ నాటికీ కొనసాగుతున్నాయి. అస్సాంలో బోడోలాండ్, పశ్చిమబెంగాల్‌లో గుర్ఖాలాండ్, బీహార్‌లో జార్‌ఖండ్, మహారాష్ట్రలో విదర్భ, గుజరాత్‌లో సౌరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక తెలంగాణా, ప్రత్యేకాంధ్ర ఉద్యమాలు ప్రాంతీయ తత్వం ఫలితంగా ఏర్పడ్డవే.

ప్రాంతీయ తత్వం మూడు రకాలుగా ఆవిర్భవించి వ్యాప్తి చెందుతుంది. అవి:

1. కొన్ని ప్రాంతాలు భారతదేశం నుంచి విడిపోయి ప్రత్యేక రాజ్యాలుగా ఏర్పడాలన్న వేర్పాటు వాదం. ఉదా: ఖలిస్థాన్ ఉద్యమం

2. కొన్ని రాష్ట్రాల్లో కొన్ని ప్రాంతాలు ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడటం, ఉదా: అస్సాంలోని బోడోలాండ్, బీహార్‌లో జార్‌ఖండ్ మొదలైనవి.

3. అంతర్‌రాష్ట్ర వివాదాలు, ప్రాంతీయ తత్వం నుంచి ఉద్భవించినవే, కావేరీ నది జలాల పంపిణీ వివాదాన్ని తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య తలెత్తిన వివాదాన్ని ఈ సందర్భంగా ఉదహరించవచ్చు.

ప్రాంతీయ వాదం అంటే ఒక రాష్ట్రంలోని లేదా ఒక ప్రాంతంలోని ప్రజలు మొత్తం భారతదేశం మీద కాకుండా ఆ రాష్ట్రం లేదా ప్రాంతం మీదనే మమకారం కనబర్చడమని చెప్పవచ్చు. ఒక ప్రాంతానికి రాజకీయంగా, ఆర్థికంగా తగిన న్యాయం లభించనందువల్ల ఆ ప్రాంత ప్రజలు రాజకీయ చైతన్యం పొంది ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం జరుగుతుంది. ప్రభుత్వం ఒక ప్రాంత అభివృద్ధిని విస్మరించడం వల్ల కూడా ప్రాంతీయ దురభిమానానికి అవకాశం ఏర్పడుతుంది. దీనితోపాటు రాజకీయ నాయకులు తమస్వార్థ ప్రయోజనాల కోసం ఒక ప్రాంత ప్రజల్లో ప్రాంతీయ అసమానత భావాలను రెచ్చగొట్టి వేర్పాటు ఆందోళనలను నిర్వహిస్తారు.

BRAOU

భారత దేశం నుంచి కొన్ని ప్రాంతాలు విడిపోయి స్వతంత్ర్య రాజ్యాలుగా ఏర్పడే ఉద్యమాలు, ప్రాంతీయ తత్వం నుంచి అవతరించినవే. గతంలో తమిళనాడులో ద్రవిడస్థాన్ ఉద్యమం, నాగాలాండ్, ప్రస్తుతం పంజాబ్‌లో ఖలిస్థాన్ ఉద్యమాలు విడిపోయే ధోరణులను కలిగియున్నాయి.

భారత రాజ్యాంగం రాష్ట్రాలకే కాకుండా కేంద్ర పాలిత ప్రాంతాలను [Union Territories] కూడా ప్రస్తావించింది. అందులో హిమాచల్‌ప్రదేశ్, మణిపూర్, త్రిపుర, గోవా, డామన్, డయ్యూ, అండమాన్, నికోబార్, లక్షద్వీప్, మిజోరమ్ మొదలైన వాటిని ఉదాహరించవచ్చు. పార్లమెంట్ కొన్ని ప్రాంతాల్లో విధానసభలను ఏర్పాటుచేసింది. అయితే క్రమేపి ఇతర కేంద్ర పాలిత ప్రాంతాలు కూడా చట్ట సభలు, ప్రజా ప్రభుత్వం కావాలనడం మొదలు పెట్టాయి. కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాల్లో స్వతంత్ర ప్రతిపత్తి కోసం ఆందోళనలు ప్రారంభమయ్యాయి. ఫలితంగా అవి - హిమాచల్‌ప్రదేశ్, గోవా, త్రిపుర, మణిపూర్, నాగాలాండ్, మిజోరమ్ ప్రాంతాలు పూర్తి ప్రతిపత్తిగల రాష్ట్రాలుగా ఆవిర్భవించాయి.

ప్రాంతీయ తత్వం అంతర్‌రాష్ట్ర వివాదాలుగా దారితీసిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఈ వివాదాలు ఎక్కువగా భాషాప్రయుక్త రాష్ట్రాల నిర్మాణానంతరమే తలెత్తాయి. కర్నాటక, మహారాష్ట్రల మధ్య సరిహద్దు వివాదం అనేక సందర్భాల్లో దౌర్జన్యం, హింసాకాండలతో కూడిన ఆందోళనలకు దారి తీసింది. బెల్గాం గురించి ఉభయ రాష్ట్రాల మధ్య ఏర్పడిన వివాదం చిరకాల పీఠభూమికే దారి తీసింది. అలాగే చండీఘర్ విషయంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాల మధ్య ఏర్పడ్డ వివాదాన్ని పరిష్కరించలేక కేంద్రప్రభుత్వం చండీఘర్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా కొనసాగిస్తున్నది. అదే విధంగా నదీజలాల వాటా విషయమై ఏర్పడే వివాదాలు ఆందోళనా రాజకీయాలకు అవకాశం కల్పిస్తాయి. కావేరి నదీ జలాల పంపిణీ విషయమై కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పైన ప్రస్తావించిన వివాదాలు, ప్రాంతీయాభిమానాన్ని రేకెత్తించగా కొన్ని సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ నాయకులు, మత రాజకీయ స్వార్థం కోసం ప్రజల్లో ప్రాంతీయ తత్వాన్ని ప్రేరేపించడానికి ప్రయత్నిస్తారు.

21.3 ముల్కీ ఉద్యమం

ఆసఫ్ జాహీల పాలన కాలంలో హైద్రాబాద్ సంస్థానానికి బయట ఉన్న ముస్లింలు, నిజాంను మొఘలు చక్రవర్తి వారసునిగా భావించి చాలా మంది ఇక్కడికి వలసవచ్చారు. వారిలో అనేకమంది వర్తక వ్యాపారాల్లో స్థిరపడగా కొద్దిమంది ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకున్నారు.

హైద్రాబాద్ సంస్థానంలో జాగిర్దారీ వ్యవస్థ అమలులో ఉండటం వల్ల తగినంత ఆర్థికాభివృద్ధి జరగలేదు. విద్యావకాశాలు కూడా అంతంత మాత్రంగానే ఉండేవి. అందువల్ల సంస్థానం వెలుపలినుంచి వలస వచ్చిన వారికే విద్యావంతులకు ఉద్యోగాలు ఎక్కువగా లభించేవి.

మొదటి సాలార్ జంగ్ ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలో అయన ప్రభుత్వ వ్యవస్థను పటిష్టం చేయడం కోసం ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన సమర్థులైన వారిని ప్రభుత్వోద్యోగులుగా నియమించారు. అందువల్ల వలస వచ్చిన వారి నియామకాలకు వ్యతిరేకంగా స్థానికులు నైజామ్ ప్రభువుకు మహజర్‌ను సమర్పించుకున్నారు. ఆ విధంగా హైద్రాబాద్ సంస్థానంలో ముల్కీ ఉద్యమం అవతరించింది. "ముల్కీ" అనగా ఉర్దూ భాషలో "దేశం" అని అర్థం. "ముల్కీ" అనగా దేశీయుడు.

1888లో మొదటిసారిగా ఉద్యోగ నియామమకాలకు సంబంధించి ముల్కీ ప్రస్తావన వచ్చింది. దాని ప్రకారం సంస్థానంలోని ఉద్యోగాలన్ని అర్హత మేరకు దేశీయులకే (ముల్కీలకే) ఇవ్వాలని విదేశీయులు ప్రభుత్వోద్యోగాలు పొందాలంటే ప్రధాన మంత్రి ప్రత్యేక అనుమతి అవసరమని ప్రకటించారు. స్థానికులకు ఉద్యోగాలు కరువైనందువల్ల 1919 లోనే ముల్కీ ఉద్యమం బలపడింది. నైజాం రాష్ట్రంలో ఉద్యోగం చేయాలంటే, ఇక్కడ 15 సంవత్సరాలు నివసించి ఉండాలనేది ముల్కీ నిబంధన. స్వాతంత్ర్యానంతరం కూడా ఈ నిబంధన అమల్లో ఉండింది. కాని అది సరిగ్గా అమలుకావడం లేదని, అందువల్ల ఉద్యోగాలు ఇక్కడ వారికే దొరకాలని, బయటవారికి ప్రాధాన్యం ఉండకూడదని కోరుతూ 1952 లో తిరిగి ముల్కీ ఉద్యమం తలెత్తింది. తీవ్రమైన ఆ ఆందోళనలో పోలీస్ కాల్పుల్లో కొందరు మరణించిన తరువాత ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకొంది. బయటినుంచి వచ్చిన

BRAOU

అధికారులు దురుసుగా ప్రవర్తించడం, అక్రమంగా ప్రమోషన్‌లు పొందటం ఈ ముల్కీ ఉద్యమానికి మరో కారణం.

ఈ ముల్కీ ఉద్యమం ఫజల్ ఆలీ కమీషన్ ముందు ప్రత్యేక తెలంగాణా రూపం దాల్చింది. మెనుకటి హైద్రాబాద్ రాష్ట్రంలోని మహారాష్ట్రులు, కన్నడిగులు తాము కొత్త రాష్ట్రంలో చేరుతూ తమకు రక్షణలు కావాలని కోరలేదు. భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాక మహారాష్ట్రులు, కన్నడిగులు వలసపోతూ ఈ ముల్కీ నియమాన్ని వదిలేయగా దానిని తెలంగాణా వారు తమ ప్రయోజనాలకు ఉపయోగించుకున్నారు.

మహారాష్ట్రులకు పూణె సాంస్కృతిక కేంద్రం. అలాగే కన్నడిగులకు బెంగుళూరు, తెలుగువారు చాలాకాలం నైజాంలోనూ, మద్రాసులోనూ ప్రభుత్వాధికారం లేకుండా ఉండిపోవటంవల్ల వారి సంస్కృతిక కేంద్రాలైన వరంగల్, విజయవాడ, గుంటూరు ఆస్థానాన్ని కోల్పోయాయి. అవసరమైనప్పుడు గురుత్వాకర్షణ శక్తినిచ్చే బలమైన కేంద్రం లేకపోవటం వల్ల తెలుగువారి మధ్య భావసమైక్యత కొర పడింది. రెండు తెలుగు రాష్ట్రాల ఏర్పాటు ఆమోదయోగ్యం అని భావించి ఫజల్ ఆలీ కమీషన్ 1962 సాధారణ ఎన్నికల తరవాత అప్పటి శాసన సభ్యుల్లో $\frac{2}{3}$ వంతు అంగీకరించినట్లైతే హైద్రాబాద్, ఆంధ్రరాష్ట్రాలను విలీనం చేయవచ్చని సూచించింది. అయితే "పెద్ద మనుషుల ఒప్పందం" దీనికి పరిష్కార మార్గం చూపించింది. తెలుగువారికి ఒకే రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం సుగమం చేసింది.

21.4.0 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం

BRAOU

ముల్కీ నిబంధనలు, ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థుల ఆందోళన - ఆ తరువాత కాలంలో ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి నాంది పలికాయి. ప్రభుత్వ ఉద్యోగాల గురించి పార్లమెంట్ 1957 లో చేసిన చట్టం ప్రకారం 15 సంవత్సరాల నివాసార్హతను బట్టి తెలంగాణా ప్రాంతీయులకే. తెలంగాణాలో తహసిల్దార్ హోదా వరకూ అన్ని ఉద్యోగాలు ఇవ్వాలనే శాసనం చెల్లనేరదని 1969 లో సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది. అలాంటి నిబంధన 16వ రాజ్యాంగ నిబంధన ప్రకారం రాష్ట్రం విధించవచ్చునని రాష్ట్రంలో ఏ ఒక్క భాగానికి వర్తింపచేయరాదు అందువల్ల సదరు ముల్కీ చట్టం రాజ్యాంగ విరుద్ధమైనది. ప్రత్యేక రాష్ట్ర సాధన ద్వారానే ఉద్యోగులకు రక్షణ కల్పించాలని తెలంగాణా నారు ఉద్యమించటం ప్రారంభించారు. సమైక్యాంధ్ర వ్యవస్థలో ఇమడలేని తెలుగేతర వ్యక్తులకు ప్రత్యేక తెలంగాణా నినాదం ఒక కొత్త తెలుగరుబాటుగా పరిణమించింది.

21.4.1 తెలంగాణా సమస్యలు

తెలంగాణా సమస్య ప్రధానంగా ఆర్థికమైనది. ఆంధ్రప్రదేశ్ అవతరణకు పూర్వం, తరువాత కూడా ఆంధ్ర తెలంగాణా సమైక్యతను చిత్త శుద్ధితో అంగీకరించని వర్గాలు కొన్ని తెలంగాణాలో ఉన్నాయి. కాని అవి 1969 నాటికి కాని బలం పుంజుకోలేక పోయాయి.

21.4.2 అఖిలపక్ష ఒప్పందం

తెలంగాణా రక్షణలు అమలు పరచడానికి తీసుకోవలసిన చర్యల గురించి చర్చించటానికి ముఖ్యమంత్రి అన్ని రాజకీయ పార్టీల నాయకులతో 1969 జనవరి 19న ఒక అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఉద్యోగాలు, ఉద్యోగుల సీనియారిటీ జాబితాలు, తెలంగాణా మిగులు నిధులు, అభివృద్ధి సౌకర్యాలు మొదలైన అంశాల గురించి చర్చలు జరిగాయి. ఈ సమావేశం కింది విధంగా నిర్ణయాలు తీసుకొంది.

21.4.3 ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల నియామకం నిబంధనల కింద తెలంగాణా ప్రాంతానికి కేటాయించిన ఉద్యోగాల్లో నేరుగా లేదా ప్రమోషన్ ద్వారా లేదా బదిలీ ద్వారా నియమించిన ఇతర ప్రాంతాలవారందరినీ వెంటనే తొలగించటం జరుగుతుంది. ఆ విధంగా ఏర్పడిన ఖాళీలను అర్హులైన తెలంగాణా అభ్యర్థులచే పూరించాలి. అర్హులైన అభ్యర్థులు లభించనపుడు సదరు ఖాళీలను భర్తీ చేయకుండా అట్టిపెట్టాలి.

ఆ విధంగా ఉద్యోగాల నుండి తొలగించబడి అన్య ప్రాంతీయులగు సర్వీస్ విచ్ఛిత్తి కాకుండా ఆంధ్రప్రాంతంలో ఉద్యోగాలు చూపించాలి. అవసరమైతే తాత్కాలికంగా అదనపు ఉద్యోగాలను కల్పించాలి. ఈ నిర్ణయాలను వెనువెంటనే అమలు జరపటానికి ఇద్దరు ఉన్నతాధికారులను నియమించాలి. అలాగే కొందరు దొంగ ముల్కీ పత్రాల ఆధారంగా ఉద్యోగాలు సంపాదించుకున్నారనే ఫిర్యాదులను విచారించడం జరుగుతుంది.

BRAOU

ఆంధ్ర తెలంగాణా ఉద్యోగులకు వారి హోదాలు నిర్ణయిస్తూ ఒక జాబితాను కేంద్రప్రభుత్వం ఆమోదించిన అన్ని సందర్భాల్లోను లేదా అటువంటి జాబిత తయారీ లేదా వాటి సవరణ పై ఆదేశాలు జారీచేసిన సందర్భాల్లోను అటువంటి ఆమోదం పొందిన జాబితాలనే వారి ఉద్యోగ నిబంధనలను క్రమబద్ధంచేసే విషయంలో అనుసరించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన అటువంటి జాబితాలు లేని సందర్భాల్లో లేదా అటువంటి జాబితా తయారీకి, సవరణకు ఆదేశాలు లేని సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించేంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తాత్కాలిక జాబితాను పరిగణనలోకి తీసుకోవాలి. పదవులలో, సమస్థాయి ఉండేటట్లు చేసే విషయంలో లేదా హోదాలు నిర్ణయించటానికి ఉమ్మడి జాబితాను తయారుచేసే విషయంలో కేంద్రప్రభుత్వం ఏదైనా ఆదేశం జారిచేస్తే ఇక ఆ విషయంపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపకుండా ఆ ఆదేశాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచాలి.

21.4.4 తెలంగాణా మిగులు నిధులు

తెలంగాణా మిగులు నిధుల గురించి ఉన్న అపోహలను తొలగించటానికి కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ద్వారా నిధుల మొత్తాన్ని నిర్ధారించాలి. ఆయన నివేదిక ప్రకారం తెలంగాణా మిగులు నిధులు రూ. 34.10 కోట్లు. అయితే భార్గవ కమిటీ అంచనా ప్రకారం సదరు నిధులు రూ. 28.34 కోట్లు

మాత్రమే. తెలంగాణాలో 4500 మంది గైర్ ముల్కీలు పనిచేస్తున్నట్లు తేలింది. వారిని ఆంధ్ర ప్రాంతానికి తరలించటానికి సుప్రీంకోర్టు తీర్పు అడ్డం వచ్చింది. అందువల్ల తెలంగాణాలో 2000 నూతన ఉద్యోగాలను కల్పించి వాటితో స్థానిక అభ్యర్థులను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

21.4.5 తెలంగాణా ప్రజాసమితి

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం ముమ్మరమై 1969లో జరిగిన హైద్రాబాద్ కార్పోరేషన్ ఎన్ని కల్లో ప్రత్యేక తెలంగాణా వాదులు మేయర్‌గాను, ఉపమేయర్‌గాను ఎన్నికయ్యారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంతో సహా తెలంగాణాలోని అన్ని విద్యా సంస్థలు 9 నెలలు మూతపడ్డాయి. డా. చెన్నారెడ్డి తెలంగాణా ప్రజాసమితికి అధ్యక్షునిగా ఎన్నికైన వెంటనే తెలంగాణా ఆందోళనకు ప్రాముఖ్యం లభించింది.

1971 లో లోక్‌సభకు జరిగిన మధ్యంతర ఎన్నికల వెల్లువలో విజృంభించిన తెలంగాణా ప్రజాసమితి తెలంగాణాలోని 14 లోక్ సభా స్థానాల్లో 10 గెల్చుకొని, 9 వ లోక్ సభలో పెద్దపార్టీ అయింది. ప్రధాన మంత్రి ప్రతిపాదించిన అష్టసూత్రపథకాన్ని అంగీకరించి తెలంగాణా ప్రజాసమితి కాంగ్రెస్‌లో విలీనమైంది. నాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందారెడ్డి అధికారం నుంచి తప్పుకొనటంతో ప్రత్యే తెలంగాణా ఆందోళనకు రాజకీయంగా తెలపడింది.

కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రారంభం కావలసిన ఉద్యమం (ప్రత్యేక తెలంగాణా కావాలంటే కేంద్రం అంగీకరించాలి) దురదృష్టవశాత్తు, నాటి తెలుగువారిపై మళ్లింపబడి వెర్రితలలు వేసింది. ఆంధ్ర ప్రాంతపు స్త్రీలకు అవమానకరమైన గోడరాతలు తెలంగాణా అంతటా కనిపించాయి. నిరసన పత్రాలు, సత్యాగ్రహాలతో ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణా ఆందోళన ఆ దశను దాటి హింసాపూరిత విధ్వంసకాండకు దిగింది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని సంఘ వ్యతిరేక శక్తులు విజృంభించాయి. తెలంగాణాలోని ఆంధ్రప్రాంతపు వారు ఇల్లు, వాకిలి వదిలి వెళ్ళిపోవలసి వచ్చింది ఈ ఉద్యమంలో గమనించవలసిన విషయమేమిటంటే ఇది ఒక ఆంధ్రప్రాంతానికి చెందినవారికి వ్యతిరేకంగా కొనసాగిన ఆందోళన. తెలుగేతరులు అందరు ఆనాడు రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణాలో క్షేమంగా ఉన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఆందోళన కాలంలో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు రావి నారాయణ రెడ్డి ప్రచురించిన కరపత్రం, ఆయన నిర్వహించిన పాత్ర అత్యంత శ్లాఘనీయమైనది. అందులో నారాయణరెడ్డి ఇలా వ్యాఖ్యానించారు.

"ఆంధ్ర ప్రాంతంలోని 70 శాతం నుంచి 80 శాతం తాలుకాల్లో కృష్ణా, గుంటూరు, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాలోని 20 శాతం తాలుకాలు మాత్రమే వ్యావసాయికంగా అభివృద్ధి చెంది ఉన్నాయి. ఈ ఇరవైతాలుకాల్లో వీర్పడిన అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ వీర్పడిన తరువాత వచ్చిందికాదు. అక్కడ ప్రకృతి సిద్ధమైన భౌగోళిక పరిస్థితి సారవంతమైన భూమి, సర్ ఆర్థర్ కాటన్ కృష్ణా, గోదావరి ఆనకట్టలకు శతాబ్దం క్రితమే నిర్మించిన కాల్వల ద్వారా చేసిన నీటి సరఫరా కారణం. ఈ 20 తాలుకాలు మినహా మిగిలిన ఆంధ్రప్రాంతమంతా తెలంగాణా జిల్లాల వలెనే వెనుకబడి ఉంది.

BRAOU

కొన్ని ప్రాంతాలు ఇంకా వెనుకబడి ఉన్నాయి. రాయలసీమ నిరంతరం కరువుకు ఆటపట్టు. ఈ కరువు నివారణకు గత 12 సంవత్సరాలుగా ప్రభుత్వం ఇంచుమించుగా ఏమి చేయలేదనే చెప్పవచ్చు. అభివృద్ధికై అంతకలసి ఉంటాలి" అని రావి నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టుపార్టీ జాతీయ దృక్పథంతో సమైక్యతకై అపారంగా కృషి చేసింది.

రాష్ట్ర విభజనను జాతీయ స్థాయిలో స్వతంత్రపార్టీ మాత్రమే బలపరిచింది. రిపబ్లికన్ పార్టీ, ప్రజాసోషలిస్ట్ పార్టీ, సంయుక్త సోషలిస్ట్ పార్టీలు బలపరచలేదు. అయితేవై పార్టీల రాష్ట్రస్థాయి నాయకులు - ఈశ్వరీబాయ్, ఎస్. బి. గిరి, బద్రీవిషాల్ పిట్టీ ప్రత్యేక తెలంగాణా వాదాన్ని సమర్థించారు. ఇత్తేహాదుల్ ముస్లిమీన్ పార్టీ తటస్థంగా ఉండిపోయింది.

ప్రత్యేక తెలంగాణా ఆందోళనలో 96 సార్లు కాల్పులు జరిగాయి. 57 మంది మరణించారు. 188 మంది గాయపడ్డారు. ప్రభుత్వ ఆస్తుల నష్టం రూ. 47,54,000 కాగా, ప్రయివేట్ ఆస్తులు నష్టం రూ. 19,08,000 అని 1969-70 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలన నివేదిక నిర్ధారించింది.

21.4.6 ప్రత్యేక తెలంగాణా ఉద్యమం

ప్రత్యేక తెలంగాణా ఆందోళన రాష్ట్ర కాంగ్రెస్‌లోని ముఠా కలహాలను రచ్చకీడ్చింది. కేంద్రంలో ఉన్న దామోదరం సంజీవయ్య కొత్త రఘురామయ్యలు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిపై విరుచుకు పడ్డారు. నీలం సంజీవరెడ్డి తటస్థంగా ఉండిపోయారు.

పోలీసుల చర్య జరిగేనాటికి తెలంగాణాలో చదువుకున్నవారి సంఖ్య నూటికి 10 మాత్రమే. జాగీరు ఇలాకాలో 50 చదరపు మైళ్లకొక పాఠశాల ఉండగా ప్రభుత్వం ఇలాకాలో ప్రతి 10.5 చదరపు మైళ్ళకొక పాఠశాల ఉంది. తెలంగాణా ప్రాంతం ఒక్కటే రాష్ట్రంలో బాగా వెనుకబడ్డ ప్రాంతంగా, నిర్లక్ష్యం చేయబడ్డ ప్రాంతంగా చిత్రించడం వల్ల జరిగిన పొరపాటుకు ఆందోళన కాలంలో చాలా పెద్ద స్థాయిలో - ఆస్తి, ప్రాణ నష్టం ద్వారా మూల్యం చెల్లించవలసి వచ్చింది. తెలంగాణా, ఆంధ్రప్రాంతాల ఉద్యోగుల మధ్య మానసికంగా పొత్తుకుదరలేదు. సోదర తెలంగాణా ఉద్యోగులకంటే తాము ఎక్కువ తెలివైన వారమనే భావం వారిలో ఉండింది. ఒకరి పట్ల మరొకరికి ఈర్ష్య, ద్వేషాలు ప్రబలాయి. వ్యవసాయంలోని మెలుకువలను భూములు చౌకధరలకు కొని అధిక పంటలు పండించడం మొదలు పెట్టారు. పాలం అమ్ముకున్న రైతులు వారి దగ్గర వ్యవసాయ కూలీలుగా మారటం సంభవించింది. తెలంగాణా దేశ్‌ముఖ్ కంటే ఆంధ్రప్రాంతం నుంచి వచ్చినరైతు ఎక్కువ కూలీ ఇచ్చినా, తన పాలంలోనే కూలీ చేయడం, తెలంగాణా వారికి మానసికంగా కష్టం అనిపించింది. ఈ భూముల లావాదేవీలు వ్యత్యాసాలను సృష్టించాయి.

తెలంగాణా వ్యవసాయ దారునికి వెన్నుముకయిన పోచంపాడు మొదలైన భారీ ప్రాజక్టుల పని చాలా మందకొడిగా జరిగింది. పూర్వపు హైద్రాబాద్ ప్రభుత్వం హయాంలో రూపొందిన అంచనాల ప్రకారం రు. 117 కోట్లతో నిర్మించవలసిన పోచం పాడు ప్రాజెక్టు కింద 24 లక్షల ఎకరాలను సాగుచేయాలి. కాని ఆర్థిక వనరుల లోపం వల్ల వ్యయాన్ని రూ. 33 కోట్లకు కుదించారు. కేవలం 5 లక్షల 20 వేల ఎకరాలు మాత్రమే సాగుబడి కిందకు తీసుకురావటం జరిగింది.

BRAOU

నాగార్జున సాగర్-ప్రాజెక్టు నిర్మాణం రూపకల్పన చేసినపుడు సాగర్ కుడికాల్వతో గుంటూరు మొదలైన ఆంధ్రప్రాంతపు జిల్లాలకు, ఎడమ కాల్వతో తెలంగాణా లోని నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలోనే కాకుండా కృష్ణా, గోదావరి జిల్లాలలోని కొన్ని ప్రాంతాలకు కూడా నీటి పారుదల సౌకర్యం విస్తరింపజేయాలని ఉద్దేశించారు. ఈ పథకం ప్రకారం 19వ డిస్టిబ్యూటర్ నుంచి నందిగామ ప్రాంతానికి నీరు వెళ్లవలసి ఉండగా ఇంకా కాలువ నిర్మాణం పూర్తి కాకమునుపే - 16వ డిస్టిబ్యూటర్ నుంచి అడ్డంగా కాలువ త్రవ్వించి నందిగామకు నీరు అందించే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.

21.4.7 వాంఛూ సిఫార్సులు

తెలంగాణాలో ముల్కీలకు రాజ్యాంగ బద్ధంగా ఉద్యోగ సంరక్షణ కల్పించేందుకు మార్గాలను అన్వేషించటానికి సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వై. ఎన్. వాంఛూ అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించారు. దేశంలో ఏ పౌరుడైనా, ఎక్కడైనా వెళ్లి ఉద్యోగం చేసుకోడానికి రాజ్యాంగం హక్కు ఇచ్చినందున ముల్కీ నిబంధనలు విధించడానికి వీల్లేదని ఒక రాష్ట్రంలోని ఉద్యోగాల్లో నియామకానికి ఆ రాష్ట్రం వారికి ప్రాధాన్యం లభించేటట్లు చట్టాన్ని రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉన్నప్పటికిసీ ఆ రాష్ట్రంలోని ఒక ప్రాంతంలోని ఉద్యోగాలను ఆ ప్రాంతం వారికే పరిమితం చేసే అధికారం పార్లమెంట్‌కు లేదని వాంఛూ సంఘం అభిప్రాయ పడింది.

ఒక ప్రాంతం వారికి కూడా సదరు సౌకర్యం లభించే విధంగా రాజ్యాంగాన్ని సవరిస్తే భవిష్యత్తులో ఒక గ్రామం వారు తమ ప్రాంతంలోని ఉద్యోగాలకు తమనే నియమించాలని ఆందోళన లేవదీసే ప్రమాదం ఉంటుందని వాంఛూ సంఘం హెచ్చరించింది. రాజ్యాంగాన్ని సవరించ కుండానే స్థానికులకు ఉపయోగపడాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంటే ఆయా తాలూకాల్లోని ఉన్నతాధికారులకు ఆయా శాఖలకు సంబంధించిన నియామకాలు చేసే అధికారం ఇవ్వాలని రాష్ట్రం మొత్తంలోని కొన్ని తరగతుల ఉద్యోగాల్లో అభ్యర్థులను ఎంపికచేసే అధికారం పబ్లిక్ సర్వీస్ కమీషన్ పరిధి నుంచి తొలగించాలని కూడా వాంఛూ సంఘం సూచించింది.

పైగా రెండు ప్రాంతాల ఉద్యోగస్థులను ఒక్క త్రాటిపై తెచ్చేందుకూ వారి హోదా, వేతనస్కేలు, ఉద్యోగ ధర్మాలు, నిర్దేశించిన విద్యార్హతలు సంబంధిత పదవీ బాధ్యతలు మొదలైన వాటిని పరిగణ లోనికి తీసుకోవలసి ఉన్నప్పటికీ ఏ ప్రభుత్వ శాఖలో కూడా వెనువెంటనే వాటన్నింటిని సమిష్టిగా పరిగణనకు తీసుకోలేదు. ఆ మేరకు తెలంగాణా ఉద్యోగస్థులకు నష్టం కలిగింది. ఫలితంగా ప్రత్యేక తెలంగాణా ఆందోళనకు వారు మద్దతు నిచ్చారు.

హైద్రాబాద్ నుంచి తెలంగాణా విడిపోతే మహారాష్ట్ర, కర్నాటక, రాష్ట్రాల పునాదులు కదిలిపో తాయి. వెనుకటి హైద్రాబాద్ సంస్థానంలోని ఒక ప్రాంతం ఇలారాష్ట్రం నుంచిదాని ఇతర పూర్వ భాగాలైన కర్నాటక, మరట్వాడా ప్రాంతాలూ ఆ మార్గాన్నే అనుసరించవచ్చు. ఆ రాష్ట్రాలకూ అటువంటి పరిస్థితి ఏర్పరడవచ్చునన్న దృష్టితో కేంద్రప్రభుత్వం ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని సమర్థించలేదు.

BRAOU

ఢిల్లీలో పెద్ద మనుషుల ముందు చేసిన వాగ్దానం ప్రకారం రాష్ట్ర సుస్థిరత్వానికి భంగం వాటిల్లని పరిస్థితులు ఏర్పడగానే ముఖ్యమంత్రి కాసుబ్రహ్మానందరెడ్డి 1971 సెప్టెంబర్ 24 న తమ పదవికి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి రాజీనామాతో ప్రత్యేక తెలంగాణా ఆందోళనకు తెరపడింది.

21.5.0 ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం

పి. వి. నరసింహారావు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ మరో ఉద్యమం తలెత్తింది. అయితే ఈ సారి ఉద్యమం ఆంధ్రప్రాంతంలో తలెత్తడం విశేషం. ముల్కీ సమస్యపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఆంధ్రప్రాంతంలో ఉద్యమం ప్రారంభమైనది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత కూడా తెలంగాణా ప్రాంతంలో ముల్కీ నియమాలు అమలులో ఉన్నాయి. దీని ఫలితంగా ఆంధ్ర ప్రాంతం ప్రజలు తెలంగాణా ప్రాంతంలోని ప్రభుత్వోద్యోగాలలో చేరేందుకు వీలుపడేది కాదు. కొంతమంది ఆంధ్రప్రాంత ఉద్యోగులు ముల్కీ నియమాల్ని సవాలుచేస్తూ హైకోర్టులో కేసు దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆవతరణ తరవాత ముల్కీ నియమాలు చెల్లవని అయిదుగురు న్యాయమూర్తులతో కూడిన న్యాయపీఠం 4-1 మెజారిటీతో తీర్పునిచ్చింది.

ముల్కీ నియమాలను అమలు చేయాలని అది వరకే వత్తిడి చేస్తున్న తెలంగాణా ప్రజలకు హైకోర్టు తీర్పు దిగ్భ్రాంతిని కల్పించింది. తెలంగాణా ప్రజల్ని సంతృప్తి పరచేందుకు హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేస్తామని ముఖ్యమంత్రి పి.వి. నరసింహారావు ప్రకటించారు. అంతేగాక ప్రభుత్వ ఉద్యోగాల్ని ప్రాంతాల వారీగా పంపిణీ చేయగలమని ఉద్యోగ అవకాశాల విషయంలో తెలంగాణా ప్రజల న్యాయబద్ధమైన ప్రయోజనాల్ని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోగలమని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

1972 అక్టోబర్ 3న సుప్రీంకోర్టు ముల్కీ నియమాలకు కాలం చెల్లలేదని, అవి అమలులో ఉంటాయని తీర్పునిచ్చింది. ఈ తీర్పు రాష్ట్రంలో పెద్ద సంక్షోభాన్ని సృష్టించింది. తమ స్వంత రాజధాని లోనే తమను రెండో తరగతి పౌరులుగా పరిగణిస్తున్నారు అని ఆంధ్ర ప్రాంత ప్రజలు భావించారు. తెలంగాణాలో తెగతెంపులు చేసుకుంటేనే తమ గౌరవ ప్రతిష్ఠలు నిలుస్తాయని వారు భావించారు.

ముల్కీ నియమాల విషయమై ఆంధ్ర తెలంగాణా ప్రాంత ప్రజల్లో నెలకొన్న భావోద్రేకాలను గమనించిన భారత ప్రభుత్వం ఒక రాజీమార్గాన్ని అనుసరించాలని ప్రయత్నించింది. ఈ ప్రయత్నంలో భాగంగానే హైద్రాబాద్, సికింద్రాబాద్‌లలో 1977 చివరి వరకు మిగిలిన తెలంగాణా ప్రాంతంలో 1980 చివరి వరకు ముల్కీ నియమాల్ని అమలు చేయాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగానే 1972 డిసెంబర్ 28న పార్లమెంట్ ఒక బిల్లును ఆమోదించింది. తక్షణమే ముల్కీ నియమాల్ని రద్దుచేయాలని కోరుతున్న ఆంధ్రప్రాంత ప్రజలకు పై చర్య దిగ్భ్రాంతి కల్గించింది. తమకంటూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయితేనే తమ ప్రతిష్ఠ, గౌరవం నిలుస్తాయని ఆంధ్ర ప్రజలు భావించారు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కోసం "జైఆంధ్ర" ఉద్యమాన్ని ప్రారంభించారు.

BRAOU

ఆంధ్ర ప్రాంత కాంగ్రెస్ సభ్యులు 1972 డిసెంబర్ 31న తిరుపతిలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి చాలామంది ఆంధ్రకాంగ్రెస్ శాసనసభ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు హాజరయ్యారు. అంతకుముందే డిప్యూటి ముఖ్యమంత్రి పదవికి రాజినామా చేసిన బి. వి. సుబ్బారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ప్రభుత్వానికి పన్నులు కట్టకుండా నిషేధాజ్ఞల్ని ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనను స్తంభింపచేయాలని ఈ సమావేశం ప్రజలకు పిలుపునిచ్చింది. సమావేశపు నిర్ణయాల్ని అమలు చేసేందుకు సుబ్బారెడ్డి అధ్యక్షతన ఒక కార్యాచరణ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది.

21.5.1 జై ఆంధ్ర నినాదం

జై ఆంధ్ర ఉద్యమం వ్యాపించడంతో ప్రభుత్వ పరిపాలన పూర్తిగా స్తంభించిపోయింది. దీని ఫలితంగా 1973 జనవరి 18న రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు. రాష్ట్ర అసెంబ్లీని తాత్కాలికంగా స్తంభింపచేయడం జరిగింది. ఈ మధ్యలో డా. మర్రి చెన్నారెడ్డి అధ్యక్షతన తెలంగాణా కాంగ్రెస్ సభ్యుల సమావేశం హైద్రాబాద్‌లో 1973 జనవరి 21 న జరిగింది. ఈ సమావేశం ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడాలని తీర్మానించడమేకాక "తెలంగాణా కాంగ్రెస్ ఫోరం" గా రూపు దిద్దుకొంది

జై ఆంధ్ర ఉద్యమానికి విశేషమైన ప్రజాదరణ ఉన్నా సరియైన నాయకత్వం లేకపోవటంతో తగినంత పురోభివృద్ధిని సాధించలేకపోయింది. సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించిన ఒకే ఒక నాయకుడు కాకాని వెంకటరత్నం 1972 డిసెంబర్ 25న గుండెపోటుతో మరణించాడు. చివరకు ఈ ఉద్యమం ప్రజలు అసహ్యించుకునే స్థాయికి దిగజారిపోయింది. రాష్ట్రాన్ని చీల్చడం ఇష్టంలేని కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల వేర్పాటు ఉద్యమాలకు వ్యతిరేకంగా ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించడం ప్రారంభించింది. ఈ మధ్యలోనే తెలంగాణాలో పుట్టి పెరిగినవారు ముల్కీలుకారని తెలంగాణాకు వలసవచ్చి అక్కడ స్థిరపడ్డవారే ముల్కీలు అని ఆంధ్రప్రదేస్ హైకోర్టు 1973 ఫిబ్రవరి 16న ఒక తీర్పు నివ్వటంతో ఉద్యమం కొంత వరకూ మెలిక తిరిగింది. ఈ తీర్పువల్ల 1972 డిసెంబర్‌లో పార్లమెంట్ చేసిన ముల్కీ చట్టం ద్వారా సంక్రమించిన కొద్దిపాటి ప్రయోజనాలు కూడా తెలంగాణా ప్రజలకు దక్కకుండా పోయాయి. 1973 జులై 11న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునిస్తూ ముల్కీ నియమాలు (పాతవి, కొత్తవికలిపి) ఉద్యోగ నియమకాల ప్రారంభంలో వర్తిస్తాయేగాని తరువాత ప్రమోషన్ సీనియారిటీ, వెనుకటి ఉద్యోగానికి తిప్పి పంపడం, ఉద్యోగం నుంచి తీసివేయటం వంటి విషయాల్లో తాత్కాలిక ఉద్యోగికేగాని, పర్మనెంట్ ఉద్యోగికికాని వర్తించవని స్పష్టం చేసింది.

21.5.2 ఆరు సూత్రాల పథకం

పై పరిణామాలతో పాటు ప్రజల మద్దతు కూడా క్రమంగా తగ్గిపోవటంతో ప్రత్యేక రాష్ట్రాలు ఏర్పాటు చేయాలన్న తమ కోర్కె వ్యర్థమని, ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కాంగ్రెస్ సభ్యులు గ్రహించగలిగారు. ప్రజల్లో వచ్చిన మార్పును గమనించిన కేంద్రప్రభుత్వం రెండు ప్రాంతాల నాయకులతో చర్చలు జరిపి ఆరు సూత్రాల పథకం ఒక దాన్ని రూపొందించింది. ఈ ఆరు సూత్రాలు ఇలా ఉన్నాయి.

BRAOU

1. ముల్కీ నిబంధనల్ని, తెలంగాణా ప్రాంతీయ కమిటీని రద్దు చేయాలి.

2. నాన్-గెజిటెడ్ ఉద్యోగాలకు, అసిస్టెంట్ సర్జన్ ఉద్యోగాలకు స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యతను ఇవ్వాలి.

3. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించేందుకూ ఒక ఉన్నతాధికార న్యాయ సంఘాన్ని నియమించాలి.

4. రాష్ట్రస్థాయి ప్రణాళిక బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు వివిధ వెనుకబడిన ప్రాంతాలకు ఉప సంఘాల్ని నియమించటం.

5. విద్యా సౌకర్యాలను కల్గించేందుకు హైద్రాబాద్‌లో ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలి.

6. పైన చెప్పిన అయిదు సూత్రాల్ని అమలు చేసేందుకు రాజ్యాంగాన్ని సవరించాలి.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ కమిటీ 1973 అక్టోబర్ 1న ఆరు సూత్రాల పథకాన్ని ఆమోదిస్తూ 10 నెలలుగా సాగుతున్న "జైఆంధ్ర" ఉద్యమాన్ని విరమించింది. ఈ ఆరు సూత్రాల పథకాన్ని చట్టబద్ధం చేసూ 1973 డిసెంబర్ 18న 38వ రాజ్యాంగ సవరణ బిల్లును కేంద్రం ఆమోదించింది. ఆరు సూత్రాల పథకాన్ని అంగీకరించటంతో నిరుపయోగమైన ముల్కీ నిబంధనల్ని రద్దు చేయటం జరిగింది. 1958 లో ఏర్పాటు గావించబడ్డ తెలంగాణా ప్రాంతీయ కమిటీని 1974 జనవరి 1 నుండి రాష్ట్రపతి ఉత్తర్వు మేరకు రద్దు చేయడం జరిగింది. 1973 డిసెంబర్ 10న రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ఎత్తివేసారు. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా 15 మందిగల మంత్రివర్గం ఏర్పాటయింది. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు కావడంతో రాష్ట్రంలో మామూలు పరిస్థితులు నెలకొనటమేగాక రాజకీయ సుస్థిరత కూడా చోటుచేసుకుంది.

ప్రత్యేకాంధ్ర ఉద్యమం కూడా చాలావరకు రాజకీయ శక్తుల పరంగానే నిర్వహించబడింది. ఆంధ్ర ప్రాంతానికి చెందిన అనేక మంత్రులు ఈ ఉద్యమాన్ని బలపరిచారు. ఆ ప్రాంతానికి చెందిన 15 మంత్రుల్లో 10 మంది తమ పదవులకు రాజీనామా చేశారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయడం సాధ్యం కాదు, అని వారికి తెలిసినప్పటికే అప్పటి ముఖ్యమంత్రి వ్యవహార సరళిపట్ల అసంతృప్తి చెంది పై ఉద్యమాన్ని ఒక సాకుగా ఉపయోగించుకున్నారు. నరసింహారావు రాజీనామాతో రాష్ట్రంలో రాష్ట్రపతిపాలన విధించటం జరిగింది.

ఉద్యమం ప్రారంభంలో కాంగ్రేసేతర పార్టీల ప్రచారాలు ఉన్నప్పటికీ చివరికి అది కాంగ్రెస్ లోని అసమ్మతి వాదుల చేతుల్లోకి వెళ్ళిపోయింది.

స్వతంత్రపార్టీ, భారతీయ జనసంఘ్ (రాష్ట్రశాఖ) సోషలిస్టులు ప్రత్యేకాంధ్ర ఉద్యమాన్ని బలపరిచారు. అయితే ఉభయ కమ్యూనిస్టు పార్టీలు ఈ ఉద్యమాన్ని తీవ్రంగా వ్యతిరేకించాయి. అవి రాష్ట్ర సమగ్రతకోసం గట్టిగా కృషి చేశాయి. దానికిగాను రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు, ఊరేగింపులు నిర్వహించాయి. రావి నారాయణరెడ్డి ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడిగా ఈ సందర్భంలో అవిరళ

BRAOU

కృషి చేశారు. తెలంగాణా ప్రాంతం ఎంత వెనుకబడి ఉన్నప్పటికి ఆంధ్రప్రాంతంపై ఎంత అసంతృప్తి ఉన్నప్పటికీ విడిపోతే వనరులు మరింత కరువవుతాయని అందువల్ల కలిసి ఉండి అభివృద్ధిని సాధించాలని ఆయన అనేక ఉపన్యాసాలు, కరపత్రాల ద్వారా తెలుగు ప్రజానీకాన్ని కోరారు.

ప్రాంతీయ తత్వం మరొక రూపంలో కూడా వ్యక్తం అయింది. అది విశాఖ పట్టణంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన ఉద్యమం ఒక విధంగా చెప్పాలంటే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ఆందోళన కేంద్ర ప్రభుత్వం వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేసే ఉద్యమం. రాష్ట్ర ప్రయోజనాల పట్ల శ్రద్ధ చూపిస్తున్న తెలుగు ప్రజానీకం చైతన్యానికి ఈ ఆందోళన ఒక ఉదాహరణ (దీనిని గురించి వివరంగా నిరసన ఉద్యమాలు పాఠంలో చర్చించటం జరిగింది) రాష్ట్రం మొత్తంలో పై ఉద్యమంలో ప్రజానీకం రాష్ట్ర ప్రయోజనాల నిమిత్తం పాల్గొంది.

అయితే ఆర్థికాభివృద్ధిని ఆక్ష్యంగా పెట్టుకున్నా ఉక్కు ఉద్యమం అనతికాలంలో రాజకీయం రంగుపులుముకుంది. ఉద్యమంలో అనేక అంశాలు చోటు చేసుకున్నాయి. ఎవరికివారే వారి వారి స్వీయ ప్రయోజనాల సాధనకోసం ప్రయత్నించారు. తీరా ఎన్నికలు దగ్గర పడటంతో ఉద్యమం చల్లారిపోయింది.

ఆర్థిక, విద్యావరమైన అసమానతలు ప్రాంతీయ తత్వం అభివృద్ధికి దోహదం చేస్తాయి. దీనితోపాటు అధికారానికి దూరమయిన రాజకీయవేత్తలు తిరిగి ప్రజల్లోకి వచ్చి తమ ఉనికిని కాపాడుకోటానికి, అధికార పక్షంలో సముచిత స్థానం పొందటానికి ప్రాంతీయ ఉద్యమాలు కూడా ఉపకరిస్తున్నాయి.

21.6 తెలంగాణా లెజిస్లేటర్ల ఫోరం

BRAOU

తెలంగాణా ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి తెలంగాణాకు సీటిపారుదల, విద్యుచ్ఛక్తి, విద్య, పరిశ్రమలు తదితర రంగాలలో జరిగే అన్యాయాలను నివారించటానికి తెలంగాణా ప్రజల న్యాయ సమ్మతమైన కోర్కెల సాధనకు "తెలంగాణా లెజిస్లేటర్ ఫోరమ్" పేరిట తెలంగాణా శాసనసభ్యుల వేదిక ఏర్పడింది. ఈ ఫోరమ్ అంచనా ప్రకారం ఆంధ్రప్రాంతంలో 44,599 ప్రాథమిక పాఠశాలలు ఉండగా, తెలంగాణాలో కేవలం 12,882 ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉండగా తెలంగాణాలో 23,756 మంది మాత్రమే ఉన్నారు. జూనియర్ కళాశాలలు ఆంధ్రప్రాంతంలో 400 ఉండగా, తెలంగాణాలో 174 ఉన్నాయనీ అక్కడ 232 డిగ్రీ కళాశాలలు ఉండగా, ఇక్కడ కేవలం 66 మాత్రమే ఉన్నాయని తెలంగాణా శాసనసభ్యుల వేదిక పేర్కొంది.

ఆంధ్రప్రాంతంలో 8 విశ్వవిద్యాలయాలు ఉండగా తెలంగాణా గ్రామీణ ప్రాంతంలో కేవలం ఒక్క కాకతీయ విశ్వ విద్యాలయమే ఉందని ఫోరమ్ వాదిస్తుంది.

ఇక ఆరోగ్య వైద్య విషయాలకు వస్తే ఆంధ్రాలో 23, 722 ఆసుపత్రులు ఉండగా, తెలంగాణాలో కేవలం 7,747 ఆసుపత్రులు ఉన్నాయని లెజిస్లేటర్ల ఫోరమ్ అంచనా. విద్యుత్ రంగంలో కూడా తెలంగాణాకు అన్యాయం జరుగుతుందని ఫోరమ్ భావిస్తున్నది. 33 కె.వి. సబ్ స్టేషన్లు లేకపోవటం వల్ల 22 కె.వి. సబ్ లైన్లు లేనందువల్ల తెలంగాణా రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు,

ఏడవ ప్రణాళికలో కేటాయించిన నిధుల్లో 52 శాతం నిధులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణాలో ఖర్చు చేసిందని ఫోరమ్ వాదిస్తున్నది. 8వ ప్రణాళికలో మొత్తం రాష్ట్రానికి నీటి పారుదల పధకాల కింద (ప్రాజెక్టులను సం.) రూ. 2919 కోట్లు కేటాయించగా ఇందులో తెలంగాణా ప్రాంతానికి రూ. 400 కోట్లు కూడా కేటాయించలేదు. 8వ ప్రణాళికలో కూడా 33 మధ్య తరహా ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టారని పనులు కొనసాగుతున్న మరో 13 ప్రాజెక్టులకు అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయలేదని ఫోరమ్ విమర్శించింది. ఈ ప్రాజెక్టుకు రూ. 156 కోట్ల వ్యయం చేయవలసి ఉండగా 1972 నుంచి ఇంతవరకు కేవలం రూ. 75 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అందువల్ల 20. టి.ఎం.సి. నీరు రావలసి ఉండగా తెలంగాణాకు కేవలం 4 టి.ఎం.సి. నీరు మాత్రమే పంపిణీ అవుతోందని తెలంగాణా శాసనసభ్యుల నివేదిక ఆరోపించింది. 9 మేజర్ ప్రాజెక్టులను ప్రతిసారి ప్రణాళికల్లో చూపించినప్పటికీ నిధులు మాత్రం కేటాయించడం లేదని విమర్శించింది.

శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టుకు ప్రపంచబ్యాంక్ రూ. 330 కోట్ల రుణ సహాయంచేస్తే, రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ. 30 కోట్లు మాత్రమే వ్యయం చేసిందని ఫోరమ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని దుయ్యబట్టింది.

తెలంగాణాలోని నీటి పారుదల ప్రాజెక్టులను కుంటుపరిస్తున్నందువల్ల ప్రజల్లో ఆందోళన పెరిగి వారు ఉద్యమించే ప్రమాదం ఉందని తెలంగాణా లెజిస్లేటర్ల ఫోరమ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ ఫోరమ్‌లో అన్ని పార్టీలకు చెందిన తెలంగాణా శాసనసభ, పార్లమెంట్ సభ్యులుండగా కాంగ్రెస్ సభ్యులు దీనికి నాయకత్వం వహించడం విశేషం.

BRAOU

తెలంగాణా ప్రాంతం అభివృద్ధికి కేటాయించిన నిధులు సగభాగం హైద్రాబాద్ అభివృద్ధికి వెచ్చించడం అన్యాయమని ఫోరం భావిస్తున్నది. మొత్తం రాష్ట్రానికి రాజధాని అయిన హైద్రాబాద్ నగరంలో అన్ని ప్రాంతాల వారు నివసిస్తున్నారు కాబట్టి - అన్ని ప్రాంతాల ఉమ్మడి నిధుల నుంచి నగర అభివృద్ధి పనులు చేపడితే బాగుంటుందని ఫోరమ్ అభిప్రాయం.

కేంద్రం నుంచి నేరుగా గ్రామీణాభివృద్ధికి జవహర్ రోజ్‌గార్ నిధులను జనాభా ప్రాతిపదికగా ఏవిధంగా అయితే మంజూరు చేస్తున్నారో అదే విధంగా తెలంగాణాకు కూడా నిధులు కేటాయించాలని ఫోరమ్ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. చాలాకాలం క్రితం ఏర్పడిన తెలంగాణా శాసనసభ్యుల ఫోరమ్ ప్రభుత్వాలు యిచ్చే తాత్కాలిక ఉపశమనపు వాగ్దానాలను నమ్మి పోరాటాన్ని నిర్వహించలేక పోయిందని అందువల్ల తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాలను అరికట్టడానికి ఫోరమ్ ఉద్యమాన్ని తీవ్రం చేస్తుందని ఫోరమ్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు.

తెలంగాణా అభివృద్ధికోసం మాత్రమే ఫోరమ్ పోరాటాన్ని సాగిస్తుంది తప్ప ప్రజలలో ప్రాంతీయ భావాన్ని రెచ్చగొట్టటం తమ ధ్యేయం కాదని తెలంగాణా శాసన సభ్యులు స్పష్టం చేస్తున్నారు.

21.7 ప్రాంతీయ అసమానతలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిన (1956) తరవాత రాజకీయంగా (1) కోస్తా ఆంధ్ర, (2) తెలంగాణా, ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది. ఈ రెండు ప్రాంతాలలో కోస్తా ఆంధ్ర అధికంగా ఆర్థికాభివృద్ధి సాధించిన ప్రాంతం. ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. కృష్ణ, గోదావరి, పెన్న నదులు డెల్టా ప్రాంతాల భూములు సారవంతంగా ఉండటంవల్ల ఆ ప్రాంతీయుల సంపన్నులయ్యే అవకాశం ఏర్పడింది. ఈ ప్రాంతంలో ఓడ రేవులు ఉండటంతో వర్తక వాణిజ్యాలు ముమ్మరంగా కొనసాగాయి. పారిశ్రామికీకరణ, మాచ్‌ఖండ్ జల విద్యుత్ కేంద్రం తుంగభద్ర జల విద్యుత్‌స్కీమ్, ఇతర థర్మల్ స్టేషన్లు సత్వర పారిశ్రామికాభివృద్ధికి నాంది పలికాయి.

తెలంగాణా ప్రాంతం సారవంతంకాని భూములతో, బంజరు భూములతో నిండి ఉంది. ఇర్రిగేషన్ సౌకర్యాలు లేక పోవడంవల్ల ఎత్తిపోతల పథకాలను సక్రమంగా నిర్వహించ లేకపోవడం వల్ల, ఆధునిక ఉత్పాదకాలను వాడకపోవడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదు. నాయకుల ఉదాసీన, ఉపేక్షవైఖరులవల్ల తరతరాలుగా తెలంగాణా ప్రాంతం తీవ్ర అసమానతలకు గురై అభివృద్ధి నత్తనడక సాగింది. ఫలితంగా చివరకు విద్యా, ఉద్యోగ, వైద్య సౌకర్యాల స్థాయికూడా అనంతంగానే ఉంది.

దీనికితోడు వేదరికం, నిరుద్యోగం మొదలైన సామాజిక రుగ్మతలు తెలంగాణా ప్రాంతంలో అధికమయ్యాయి. ఈ ప్రాంతంలో ప్రాంతీయ అసమాన ధోరణులు అరికట్టడానికి ప్రజలు పెద్ద ఎత్తున 1968-69 లో ఆందోళన చేశారు. (ఈ ఉద్యమం పక్కదారులు పట్టింది. అది వేరు విషయం) ఈ ఉద్యమాన్ని అదుపుచేయడానికి అప్పటి ప్రభుత్వం 1969 లో ఎనిమిది సూత్రాల పథకానని రూపొందించింది. అయితే ఈ పథకం తెలంగాణా అభివృద్ధిపై ఎలాంటి ప్రభావాన్ని చూపించలేదు. మళ్ళీ 1972 లో సమగ్ర సాంతీయాభివృద్ధికి ఆరు సూత్రాల పథకాన్ని ప్రవేశపెట్టారు.

కోస్తా ఆంధ్ర ప్రాంతంలో చెలరేగిన ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంవల్ల పరిస్థితులు ఇంకా విషమించాయి. వివిధ దశలలో ప్రభుత్వం రూపొందించిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు విధాన నిర్ణయాలకే పరిమితమయ్యాయి. వాటిలో కొన్ని ఆచరణకు నోచుకోలేదు. మరికొన్నిటిని అమలు పరచడంలో నిజాయితీయే లోపించడంవల్ల, తప్పడు అమలు విధానంవల్ల బూడిదలో పోసిన పన్నీరుగా తయారయ్యారు.

21.8 పారిశ్రామికీకరణ

భౌగోళిక విస్తీర్ణంలో ఎక్కువ వైశాల్యం కలిగి ఉన్నా తెలంగాణా ప్రాంతంలో పరిశ్రమల పరిస్థితి కడు దయనీయంగా ఉంది. రాష్ట్రంలో 1985 నాటికి వివిధ ప్రాంతాలలో ఉన్న 462 భారీ, మధ్య తరహా పరిశ్రమలు నెలకొల్పారు. రాయలసీమ ప్రాంతం భౌగోళికంగా 25% ని ఆక్రమిస్తున్నప్పటికీ భారీ, మధ్య తరహా పరిశ్రమల్లో పెట్టుబడి 9% పరిశ్రమల సంఖ్యలో 14.7 %, ఉద్యోగావకాశాలలో 7.5% మాత్రమే ఆప్రాంతానికి లభించాయి. 42% ఉన్న తెలంగాణా ప్రాంతంలో 235 భారీ మధ్య

BRAOU

తరహా పరిశ్రమలున్నాయి. ఇందులో హైద్రాబాద్‌లోని పరిశ్రమలను కూడా లెక్కలోకి తీసుకోవడం జరిగింది. తెలంగాణా ప్రాంతం నుంచి రాజధానిని మినహాయిస్తే ఈ జిల్లాలు ఎంత వెనకబడి ఉన్నాయో స్పష్టమవుతుంది. వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాలో పరిశ్రమలు నామమాత్రంగానే ఉన్నాయి. ఇందులో కొన్ని నిజాం హయంలో నెలకొల్పినది. తెలంగాణా ప్రాంతంలో స్థాపించిన పరిశ్రమల్లో సుమారు మూడువంతులు హైదరాబాద్‌లో ఉండగా మిగతా 85 పరిశ్రమలు మిగిలిన 7 జిల్లాల్లో ఉన్నాయంటే అసమానతలు ఎంతగా చోటు చేసుకొన్నాయో మనం ఊహించవచ్చు.

తెలంగాణా ప్రాంతంలోని 22, 96, 925 చ. కి.మీ. వైశాల్యంలో సాగుకు పనికిరాని భూమి ఉండగా కోస్తా ఆంధ్రలోదాని వైశాల్యం 9,31,439 చ.కి.మీ. మాత్రమే. సాగుకు పనికిరరాని భూమి ఎక్కువగా ఉండడంతో వ్యవసాయాభివృద్ధి కుంటు పడుతుంది. తత్ఫారా ఉత్పత్తులు తగ్గడం, నిరుద్యోగం, పేదరికం మొదలైన సామాజిక సమస్యలు ఉత్పన్నమవుతాయి. దీనివల్ల ప్రాంతీయ అసమానతలు పెరుగుతాయి.

గోదావరిలో 1847 లోనే సర్ ఆర్థర్‌కాటన్ మహాశయుని నాయకత్వాన ధవళేశ్వరం వద్ద ఆనకట్ట కట్టారు. సాంస్కృతిక జీవన శైలిలో గొప్ప మార్పు సంభవించింది. కృష్ణా, పెన్నా నదులకు ఆనకట్టలు కట్టడంతో స్థిర ఆర్థిక ఆదాయాలు అనుభవించే మధ్య తరగతి రైతుకుటుంబాల పిల్లలు 19వ శతాబ్దం రెండో అర్ధ భాగంలో వివిధ రంగాలలో పోటీకి వచ్చారు. ఆర్థికాభివృద్ధి, విద్యా వ్యాసంగాలకు తగిన ప్రోత్సాహాన్ని అందిస్తుంది. అందుకు తగ్గట్లు 1855లో బందరులో నోబుల్ కళాశాల, 1873 లో రాజమండ్రిలో ప్రభుత్వ కళాశాల, 1879లో విశాఖపట్టణంలో మిసెస్ ఎ.వి.యస్ కళాశాల, 1879 లో విజయనగరంలో మహారాజా కళాశాల, 1854 లో కాకినాడలో పిఠాపురం రాజా కళాశాల, 1894లో ప్రభుత్వం రాజమండ్రిలో వట్టభద్ర ఉపాధ్యాయ శిక్షణ కళాశాలను స్థాపించింది.

కళాశాలల సంఖ్య పెరగటంతో విద్యావకాశాలు పెరిగాయి. దీనితో వారు అనేక రంగాలలో అభివృద్ధి సాధించగలిగారు. వివిధ ప్రాంతాలకు వలస వెళ్ళారు. ఈ అభివృద్ధి ఫలితంగానే వారుర హైదరాబాద్ నగరంలోని వివిధ రంగాలలో ప్రాబల్యాన్ని, పలుకుబడిని సంపాదించుకో గలిగారు.

తెలంగాణా ప్రాంతం కోస్తా ఆంధ్ర ప్రాంతం పరిస్థితులకు భిన్నమైంది. ఈ ప్రాంతం చరిత్రాత్మకంగా వెనకబడిన ప్రాంతంగానే మిగిలిపోయింది. నిజాంనవాబులు ఉర్దూ, ఫార్సీ, అరబ్బీ పాఠశాలలను గాని, కళాశాలలనుగాని స్థాపించలేదు. చివరకు ఉస్మానియా విద్యాలయం వంటి ప్రముఖ విద్యా కేంద్రంలో కూడ ఉర్దూ భాషలోనే బోధన జరిగేది. ఈ పరిస్థితి 1948 వరకు సాగింది.

చాదర్‌ఘాట్ పాఠశాల (1880) రెండో తరగతి కళాశాలగామారి 1887 లో నిజాం కళాశాలలగా నామాంతరం చెందింది. సంస్థానంలో 1901 నాటికి సుమారు 10 ఉన్నత పాఠశాలలు, 80 మాధ్యమిక పాఠశాలలు ఉన్నాయని తేలింది. మొట్టమొదటి ఆర్ట్స్ కళాశాల ఉస్మానియా విశ్వవిద్యాలయం శాశ్వత భవనాల నిర్మాణం అయిన తరవాత 1939 లో ఆరంభమై పనిచేయటం మొదలుపెట్టింది. కోస్తా ఆంధ్ర ప్రాంతానికి, తెలంగాణా ప్రాంతానికి మధ్య ఉన్న అసమానతలు ఎంత ప్రబలంగా ఉన్నాయో దీనివల్ల మనకు అవగతమవుతుంది.

BRAOU

హైదరాబాద్ నగరం తెలంగాణా ప్రాంతాలలో ఉన్నప్పటికీ ఇక్కడ ఉన్న వ్యవసాయ విశ్వవిద్యాలయం, నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం, ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, తెలుగు విశ్వవిద్యాలయాల్లో ప్రవేశార్హతలు రాష్ట్రంలోని విద్యార్థులందరికీ సమానంగా వర్తిస్తాయి. దీనివల్ల తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేకమైన లాభం ఏమీ చేకూరటం లేదని ఒక విమర్శ ఉంది.

తెలంగాణా ప్రాంతం మొదటి నుంచి రాజకీయ నాయకుల నిర్లక్ష్యానికి, ఉపేక్షకు గురి అవుతోంది. వైద్య విశ్వ విద్యాలయాన్ని సైతం తెలంగాణేతర జిల్లాలకు కేటాయించారు.

ప్రాంతీయ అసమానతలు సామాజికాభివృద్ధిని నిరోధిస్తాయి. వివిధ ప్రాంతాలు సన్యశ్యామలంగా ఉన్నప్పుడే సమగ్రమైన అభివృద్ధి జరిగి జాతీయ సమైక్యత పరిపుష్టమవుతుంది. తెలంగాణా ప్రాంతం కోస్తా ఆంధ్ర ప్రాంతంకంటే ఎక్కువగా తెలంగాణా ప్రాంతం కోస్తా ఆంధ్ర ప్రాంతం కంటే ఎక్కువగా అసమానతలకు గురి అయింది. ఈ సమస్యను నివారించాలంటే ప్రాంతీయ ప్రణాళికల ప్రాధాన్యాన్ని గుర్తించి రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించాలి.

వెనుక బడిన ప్రాంతాలలో పేదరికం, నిరుద్యోగం, ఆకలిచావులు మొదలైన సామాజిక సమస్యల వల్ల, ముఖ్యంగా విద్యార్థులు, యువకులు తీవ్రవాదులుగాను, వేర్పాటువాదులుగాను మారుతున్నారు. గత అనుభవాలను గుర్తుచేసుకుంటే జై ఆంధ్ర, జై తెలంగాణా ఉద్యమాలు ప్రాంతీయ వేర్పాటు వాదాన్ని రెచ్చగొట్టాయి. భవిష్యత్తులో తెలంగాణా శాసన సభ్యులు అలాంటి ఉద్యమాలు చేపట్టకుండా అప్రమత్తంగా వ్యవహరించవలసి ఉన్నది.

BRAOU

21.9 రాయలసీమ

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ ఉద్యమాలు కోస్తా, తెలంగాణా ప్రాంతాలకే పరిమిత మయ్యాయి. నిజానికి రెండు ప్రాంతాలతోపోలిస్తే రాయలసీమ చాలా వెనకబడి ఉంది అయినప్పటికీ ప్రత్యేక రాయలసీమ కావాలంటూ పెద్ద స్థాయిలో ఇంతవరకు ఎటువంటి ఆందోళన జరగలేదు. రాయసీమకు ప్రత్యేక రక్షణ కావాలని ఆరాష్ట్రం ఏర్పడకముందే రాయలసీమ నాయకులు నాటి కోస్తా జిల్లాల నాయకులతో శ్రీబాగ్ ఒప్పందం 1937 లో చేసుకొన్నారు. అందులో

(1) ఆంధ్రరాష్ట్రం రాయలసీమ ప్రాంతంలో ఒక విశ్వవిద్యాలయం ఏర్పాటు చెయ్యాలని

(2) పది సంవత్సరాలవరకు రాయలసీమకు మేజర్ ప్రాజెక్టుల విషయంలో ప్రాధాన్యం ఇవ్వాలి.

(3) రాజధానినిగాని, హైకోర్టునుగాని రాయలసీమ వారుసమ్మతించిన చోట ఏర్పాటు చెయ్యాలి.

(4) శాసన సభ్యుల సంఖ్య జనాభా ప్రాతిపదికపై కాకుండా జిల్లాలన్నింటికి సమానంగా ఉండాలి.

సర్కారు జిల్లాల తరపున డా. పట్టాభిసీతారామయ్య, కాశీనాధుని నాగేశ్వరరావు, దేశిరాజు హనుమంతరావు, ముళ్ళపూడి పళ్ళంరాజు, రాయలసీమ తరపున పప్పూరి రామాచార్యులు, జి. యన్. రామకృష్ణారెడ్డి, కల్లూరి సుబ్బారావు, డి. సుబ్బరామిరెడ్డి, పెచ్. సీతారామరెడ్డి, కడప కోటిరెడ్డి, వరదాచారి పై ఒడం బడిక మీద సంతకం చేశారు.

ఆంధ్రరాష్ట్రం ఏర్పడప్పుడు కర్నూలు రాజధాని అయింది. గుంటూరులో హైకోర్టు ఏర్పాటు చేశాడు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక మొదటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి రాయలసీమకు చెందినవారే. సంజీవరెడ్డి అనంతరం పదవిలోకి వచ్చిన దామోదరం సంజీవయ్య కూడా రాయలసీమకు చెందినవారే. రాష్ట్రంలో మొదటి హరిజన మంత్రి కూడా.

రాయలసీమ ప్రారంభం నుంచి ఇతర రెండు ప్రాంతాలతో పోలిస్తే వెనకబడి ఉన్నప్పటికీ అక్కడి సమస్యలను ఒక ప్రాంతీయ సమస్యలుగా గుర్తించి వాటి పరిష్కారానికి సరి అయిన నాయకత్వంలో ఎటువంటి చెప్పుకోదగ్గ కృషి జరగలేదు. పైగా రాయలసీమ రాజకీయాలు, పార్టీ ప్రాంతీయంగా కాకుండా ఎక్కువగా వ్యక్తిగత ముఠాకారణాలతో ప్రభావితమవుతూ వచ్చాయి. అందువల్ల తెలంగాణా, కోస్తా ప్రాంతాలతో పోలిస్తే రాయలసీమలో ప్రాంతీయ తత్వం రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపించలేక పోయింది. ప్రాంతీయ తత్వం ఆర్థిక, భాషా రాజకీయ, సంస్కృతి, జాతి పరమైన కారణాల వల్ల పుడుతుంది. ఈ దృక్కోణంలో కేంద్రీకరణకు, జాతీయతకు వ్యతిరేకంగా పనిచేసే దృఢ, అపకేంద్ర దృవాభిముఖ అల్లికయే ప్రాంతీయ తత్వమని చెప్పవచ్చు. కనుక ప్రాంతీయ తత్వం సమాఖ్యలోని అభికేంద్రశక్తిని ఆటంకకరమైన శక్తి, ప్రాంతీయ తత్వాన్ని ఒకరకంగా అనుకూల శక్తిగాను, మరొక రకంగా వ్యతిరేక శక్తిగాను భావించవచ్చు. వ్యతిరేకార్థంలో ప్రాంతీయ తత్వం జాతీయ తత్వానికి విరుద్ధమైంది. ప్రాంతాలకు, ఉపప్రాంతాలకు అది ఎక్కువ ప్రాధాన్యమిచ్చి భాషా, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాలలో ప్రత్యేక గుర్తింపును ప్రాంతీయ తత్వం కోరుతుంది. అనుకూల అర్థంలో ప్రాంతీయ తత్వం జాతీయ అనుకూల తత్వానికి ప్రాంతీయ వాదానికి మధ్య రాజీని బలపరుస్తుంది.

భారతీయ సమాజం సమాఖ్య లక్షణాలున్న సమాజం. కనుక రాజ్యవ్యవస్థకూడా సమాఖ్య వ్యవస్థ గానే ఉండాల్సి వచ్చింది. కనుక ఈ అర్థంలో జాతీయత, ప్రాంతీయత అనేవి పరస్పర విరుద్ధం కావు సరికదా అవి పరస్పర పోషకాలు అవుతాయి. ఏమయినా రెండింటిలో ఏది తమ పరిధిని అధిగమించి పనిచేసినా రెండింటికి ఉన్న సున్నితమైన సమతౌల్యం భంగమయి సమాఖ్య చెల్లా చెదరవుతుంది.

ప్రాంతీయ తత్వం స్థూలంగా నాలుగు రకాలుగా ఉంటుంది. అవి:

(1) భాషా ప్రాంతీయతత్వం

(2) ఆర్థిక ప్రాంతీయ తత్వం

(3) సాంస్కృతిక ప్రాంతీయ తత్వం

(4) రాజకీయ ప్రాంతీయ తత్వం

భాషా ప్రయుక్త రాష్ట్రాలనే భావం స్వాతంత్ర్యానికి పూర్వమే ఏర్పడింది. భారత జాతీయత అనే స్థూల చట్రంలో భాషాజాతీయతను ఇమిడ్చే ఉద్దేశ్యంతో దేశాన్ని భాష ప్రాతిపదిక మీద పునర్వ్యవస్థీకరించాలనే తీర్మానాన్ని 1917 ఎ.ఐ.సి.సి. సమావేశం ఆమోదించింది. తరవాత 1938 లో హరిపూర్ సమావేశంలో ఎ.పి.సి.సి. సాంఘిక, ఆర్థిక, రాజకీయ భిన్నత్వాన్ని గుర్తించి "పూర్ణస్వరాజ్" సాధనలో భాగంగా రాష్ట్రాలకు రాజకీయ స్వాతంత్ర్య నినాదాన్ని పునరుద్ఘాటించింది.

BRAOU

కాంగ్రెస్ తమ 1945-46 ఎన్నికల వాగ్దాన పత్రంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును బలపరిచింది. దరిమిలా స్వాతంత్ర్యానంతరం ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్న ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఉద్యమంతో భాషాప్రయుక్త రాష్ట్రాల సమస్య మొదలైంది. అంగీకరించకపోయినా హింసాత్మక ధోరణులు ప్రబలడంతో ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు తలవంచాల్సి వచ్చింది. ఇది 1953లో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం ఏర్పాటుకు దారితీసింది.

1956లో భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయి. 1960 లో బొంబాయి రాష్ట్రం మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలుగాను, 1966లో పంజాబ్ రాష్ట్రం పంజాబ్, హరియానాలుగాను ఏర్పాటయ్యాయి. భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు 1970 నం. రానికి పూర్తి అయింది. దీన్ని బట్టి భాషా ప్రాంతీయతత్వం భారతరాజకీయ పటాన్ని మళ్ళాచిత్రించడంలో ఎంత నిర్ణయాత్మక పాత్ర వహించిందో స్పష్టమవుతుంది. దేశంలోని ప్రాంతాలమధ్య ఆర్థిక స్థితిగతులలో తేడాలు, ఉద్యోగ అవకాశాలలో తేడాలు, భూమి పుత్రులు, (Sons of the Soil) అనే సిద్ధాంతం, అంతర్ రాష్ట్ర నదీజలాల తగాదాలు, సరిహద్దు తగాదాలు, వంటి అనేక సమస్యలవల్ల ప్రాంతీయ తత్వం రూపొందుతుంది. భారత దేశంలో బ్రిటిష్ పాలన వారసత్వమే ప్రాంతీయ అసమానతలకు కారణం. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా వ్యవసాయం, పరిశ్రమలు, తలసరి ఆదాయం విషయాలలో ప్రాంతాల అభివృద్ధి అవకతవకలుగా అసమానంగానే ఉంది. ప్రణాళికా సంఘం దేశంలో వనరులకు నిస్సందేహంగా ప్రాధాన్య మిచ్చింది. కానీ అభివృద్ధి కోసం వనరుల కేటాయింపులో రాజకీయ ఒత్తిడులే నిర్ణయాత్మక పాత్ర వహించాయి. రాజకీయ నాయకులు పారిశ్రామికీకరణ కోసం, వ్యవసాయ ఆధునికీకరణ కోసం ప్రాంతీయ ఉద్యమాలను ప్రేరేపించారు. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్‌లో, తమిళనాడులో కర్నాటకలో ఉక్కు కర్మాగారాలకోసం ఆందోళనలు జరిగాయి. అట్లాగే ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే వాగన్ల మరమతు కేంద్రానికి ఉత్తర భారతదేశంలో ఆయిల్ రిఫైనరీల స్థాపన కోసం జరిగిన ఉద్యమాలు ప్రాంతీయ తత్వంలోని ఆర్థిక రూపానికి ఉదాహరణలుగా చెప్పకోవచ్చు. అనేక రాష్ట్రాలలో తలసరి ఆదాయం పెరుగుదల రీతులు ఆర్థికాభివృద్ధిలోసాగిన అసమాన క్రమాన్ని ప్రతిబింబిస్తాయి. పంజాబ్‌లో తలసరి ఆదాయం పెరుగుదల 25-60 శాతం కంటె తక్కువ. ఇలాంచటి తేడాలు తక్కువ అభివృద్ధిచెందిన రాష్ట్రాలలో ఆందోళనలకు దారి తీస్తాయి. ఇవి చివరకు ప్రాంతీయ, రాష్ట్రాలతో సమానంగా పెరగడానికి, జాతీయ వనరులో ఎక్కువ భాగాన్ని కోరతాయి. ఉదాహరణకు తమిళనాడులో డి. ఎం. కే ఈ కారణాలవల్ల ఆర్థిక వనరులను రాష్ట్రాలకు అధికంగా ఇవ్వాలని, రాష్ట్రాలకు ఎక్కువ స్వతంత్ర ప్రతిపత్తి నివ్వాలని ఆందోళన చేపట్టింది. అట్లాగే ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని కూడా దీనికి ఇంకొక ఉదాహరణ పేర్కొనవచ్చు. రాష్ట్రాల మధ్య రాష్ట్రాలలోని ఉప ప్రాంతాల మధ్య ఉన్న ఆర్థిక అసమానతలు అనేక ఒత్తిళ్ళకు సమస్యలకు దారితీసి చివరికి ప్రాంతీయ, ఉపప్రాంతీయ తత్వాలుగా మారాయి. అందువల్ల ప్రాంతీయ అసమానతలు రూపుమాపి ఆర్థిక స్వావలంబన సామర్థ్యం దృష్ట్యా రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలలోని ఉప ప్రాంతాల మధ్య సమానత్వాన్ని సాధించడం చాలా అవసరం. వివిధ రాష్ట్రాలమధ్య విభేదాలను నిరోధించడానికి ఆర్థిక స్వావలంబన సామర్థ్యంలో సమానత్వం సాధించడం తప్ప వేరే మార్గంలేదు. ఆర్థిక ఆధునీకరీకరణ జరిగే కొద్దీ ఆర్థికాభివృదధి చెందాలనే కోరిక బలమవుతూనే ఉంటుంది. కనక జాతీయ ప్రణాళికా రచయితలు రాజకీయ పాక్షిక దృష్టి లేకుండ సమగ్ర ఆర్థిక విధానాలను రూపొందించాలి. భూమి పుత్రుల

BRAOU

సిద్ధాంతం కుడా ఆర్థిక ప్రాంతీయ తత్వాన్ని పెంచుతుంది. స్థానికులకు ఉద్యోగం పేరిట, విద్య పేరిట మహారాష్ట్రులుకాని వారిని బొంబాయి నుంచి తరిమివేసేదాకా శివసేన తన ఉద్యమం ఆపదలచలేదు. అట్లాగే కేరళలో గోపాల్ సేన, అస్సాంలో లచిత్ సేన, ముస్లింల అల్ప సంఖ్యాకుల ఢిల్లీ సేన అనేవి ఉద్భవించడానికి "భూమి పుత్రుల" సిద్ధాంతమే కారణం. ఈ సంస్థలు ఉప జాతీయ స్థానిక తత్వాన్ని ప్రబోధిస్తాయి. స్థానిక తత్వం జాతీయతకు ముప్పు కలిగిస్తుంది. నదీ జలాల వినియోగం గురించి కూడా ప్రాంతీయ భావంతో రాష్ట్రాల మధ్య వివాదాలున్నాయి. కృష్ణా నదీ జలాల విషయంలో మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య ఇట్లాంటి వివాదమే ఉంది. ఈ విషయమై భిన్న అభిప్రాయాలు, భిన్నమైన కోరికలు ఉండటంవల్ల ఈ వివాదాన్ని న్యాయమూర్తి ఆర్. ఎస్. బచావత్ ఆధ్వర్యంలోని ట్రిబ్యునల్‌కు అప్పగించడం జరిగింది. ఆ ట్రిబ్యునల్ ఈ సమస్య పరిష్కారానికి సిఫారసులు చేసింది. మహారాష్ట్ర వాటిని హర్షించినా కర్నాటక ఆసిఫారసులు పట్ల విచారం వ్యక్తం చేసింది. 1980 దశకం మూడో భాగంలో తెలుగుగంగ వివాదం కూడా బచావత్ అవార్డుకు సంబంధించినదే. ఈ వివాదం రాజకీయ కారణాలతో ముడిమీద ముడిగా మారిపోయింది. బచావత్ అవార్డు ప్రకారం 2000 సం. వరకు నదీ తీరాల్లో ఉన్న రాష్ట్రాలు నిర్ణీత పరిమాణంలో నీటిని ఉపయోగించుకోవచ్చని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వాదించారు. అయితే కర్నాటక మహారాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరించాయి. ఈ విషయం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉంది. కావేరీనదీజలాల వినియోగం మీద తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల మధ్య ఇంకొక వివాదముంది. 1991 జూన్‌లో కర్నాటక, తమిళనాడులకు నిర్దిష్టపరిమాణంలో నీరు వదలాలని ట్రిబ్యూనల్ తాత్కాలిక తీర్పు నిచ్చింది. 1991 జూలైలో కర్నాటక ప్రభుత్వం కావేరీ ఆయకట్టు ప్రాంతపు రైతుల సేద్యపు ప్రయోజనాలను కాపాడే మిషతో ఈ తీర్పు చెల్లదని గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. దీనితో తమిళనాడు ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసి కేంద్రం జోక్యాన్ని కోరింది. కేంద్ర ప్రభుత్వం ఏమి చేయాలో తోచని స్థితిలో ఈ వివాదాన్ని సుప్రీంకోర్టుకు నివేదించింది. ప్రాంతీయ తత్వం వ్యక్తీకరణలకు సాంస్కృతిక, జాతిపరమైన అంశాలుకూడా దోహదం చేశాయి. తమిళ నాడులో డి.కె. డి. ఎం. కెల ఆవిర్భావానికి తమిభాష, ద్రావిడ సంస్కృతి కారకాలయ్యాయి. ద్రావిడులే నిజమైన భారతీయులనీ, ఆర్యులు ఎక్కడనుంచో వచ్చిన వారనే భావన ప్రాంతీయ తత్వానికి కారణ భూతమైంది. డి.కె.డి.ఎం.కె.లు ఉత్తరాది వ్యతిరేక, ఆర్యవ్యతిరేకవైఖరిని ప్రకటించాయి. రాజ్యాంగాన్ని కూడా ధిక్కరించి హింసాత్మక ఆందోళనలకు దిగి, ఈ సంస్థలు భాష, జాతి ఉన్మాదాన్ని ప్రదర్శించాయి. భాషకు సంబంధించిన నిబంధనలున్న రాజ్యాంగ ప్రతులను తగలబెట్టి హిందీ సినిమాలను రాష్ట్రంలో ప్రదర్శించకుండా బహిష్కరించాయి. ప్రాంతీయ తత్వాన్ని రాజకీయ దృక్పథం నుంచి కూడ అనగా పనిచేసుకోవచ్చు. భాష, ఆర్థిక, జాతీయ సంస్కృతి పరమాన ప్రాంతీయతకు తుదిరూపం రాజకీయ ప్రాంతీయ తత్వమని చెప్పవచ్చు. రాజకీయ నాయకత్వం లేదా శిష్టుల ప్రజలను సమీకరించి భాష, మత, సాంస్కృతిక ఆర్థికాది సమస్యలను పైకి తీసివారి సున్నితభావాలను, ఆవేశాలను రెచ్చగొట్టి తమ రాజకీయ పెత్తనానికి న్యాయసమ్మతిని పొందడానికి ప్రత్యేక ప్రాంతీయ వర్గ సమస్యను లేవనెత్తడం జరుగుతుంటుంది. దాని కోసమే ప్రాంతీయ పార్టీలు పుట్టి ఈ సమస్యలను రాజకీయ కారణాల కోసం - అంటే ప్రజా సమీకరణ, సభ్యుల భర్తీ, అధికార సంపాదనల కోసం వినియోగించుకొంటూంటాయి.

BRAOU

21.10 ముగింపు

ప్రాంతీయవాదం, ప్రాంతీయ ఉద్యమాలు కేవలం వెనకబడిన ప్రాంతాలకే పరిమితం అనుకోవటం సరైందికాదు. ఎందుకంటే అభివృద్ధి చెందిన పంజాబ్, తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో కూడా ప్రాంతీయ ధోరణులు బలపడుతున్నాయి. నిజానికి భారతదేశంలో బాగా వెనకబడ్డ రాష్ట్రాల్లో ప్రాంతీయ ఉద్యమాలు ఇంకా పుంజుకోలేదు. బహుశా ఆ రాష్ట్రాల్లో వెనకబాటు తనం గురించి అవగాహన ఏర్పడక పోవటం అక్కడ ప్రాంతీయ ఉద్యమాలు, ఆందోళనలు బలపడక పోవటానికి కారణమని చెప్పవచ్చు.

మతం, తెగల పరంగా ప్రజలను సమీకరించ గలిగినప్పుడు కూడా ప్రాంతీయ లేదా వేర్పాటు ఉద్యమాలు బలపడకపోవచ్చు. జమ్ము-కాశ్మీర్‌లో జమ్ము-కాశ్మీర్ విమోచన సంఘటన (Jammu-Kashmir Liberation Fromt) అస్సాంలో బోడో లాండ్ ఉద్యమాలను ఈ సందర్భంలో ఉదాహరణలుగా పేర్కొనవచ్చు.

రాష్ట్ర రాజకీయాల్లో కొన్ని కులాలకు తగినంత ప్రాధాన్యం లభ్యం కానప్పుడు వాటిని సంఘటితం చేసే ఉద్యమాలు ప్రాంతీయ శక్తులుగా కూడా అవతరించవచ్చు, ఉదాహరణకు తెలుగుదేశం అవతరించేంవరకు రాష్ట్ర రాజకీయాల్లో కమ్మవారు రాజకీయంగా రెడ్లతో పోలిస్తే అధికారం చెలాయించలేదు. జమీందారీ వ్యవస్థరద్దు, ఓటు హక్కు విస్తరణ, ప్రజాస్వామ్య ప్రక్రియ, రాష్ట్ర రాజకీయాల్లో ప్రాంతీయ పరంగా, కులపరంగా నూతన శక్తులను ముందుకు తీసుకొచ్చాయి. అనేక సందర్భాలలో రాష్ట్రంలోని కాపుకులస్థులు "కాపునాడు" నిశ్చయించడమేకాకుండా సినిమా రంగానికి చెందిన ఆకులం ప్రముఖులు ఒకరిద్దరు ప్రాంతీయ పార్టీ పెడతారని ప్రచారం కూడా జరిగింది. అయితే వారు ఈ పరిణామాలన్ని కాంగ్రెసేతర ప్రత్యామ్నాయాలుగా ఏర్పడాలను కొన్నారు.

డా. వి. కృష్ణారావు

21.11 చదువదగినన పుస్తకాలు

1) Bhambhri, C.P. : The Indian State Conflicts and Contradictions in Zoya Hassan The State Political Process and Indentity. (Sage Publications, New Delhi, 1989.

2) Kochanek, Stanley A : The Congress Party of India. The Dynamics of one Party Democracy Princeton University, 1968

3) Paul Brass : Caste Faction and Party Indian Politics, Chankya, Delhi, 1984

4) Pradeep Kumar : Regionalism and Regional Parties of State Politics in Indian Journal of Political Science Vol. LII No. 4 Oct. 1991

BRAOU

5) Ajeya Sarkar : Regionalism, State and the Emerging Political Pattern in India in Indian Journal of Political Science Vol .L1. No. 4 Oct. Dec. 1990

21.12 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. కింది ప్రశ్నలకు వ్యాస రూపంలో జవాబులు రాయండి.

1. "ప్రాంతీయ అసమానతలు తెలంగాణా ఉద్యమానికి కారణం" చర్చింపుము.

2. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని విశ్లేషింపుము.

3. రాయలసీమ ప్రాంత సమస్యలను వివరింపుము.

II. కింది ప్రశ్నలకు లఘువ్యాఖ్యలను రాయుము.

1. ముల్కీ నిబంధనలు

2. శ్రీబాగ్ ఒప్పందం

3. ఆరు సూత్రాల పథకం

4. తెలంగాణా మిగులు నిధులు

BRAOU

భాగం-22 : జాతీయ సమైక్యత

విషయక్రమం

22.1 లక్ష్యాలు

22.2 పరిచయం

22.3 జాతీయ సమైక్యత - ప్రాదేశిక సమగ్రత

22.4 లౌకిక వాదం

22.5 మతతత్వం

22.6 మతపరమైన రాజకీయాలు

22.7 కేంద్ర రాష్ట్రసంబంధాలు - జాతీయ సమైక్యత

22.8.0 వేర్పాటు ఉద్యమాలు

22.8.1 అస్సాం ఆందోళన

22.8.2 యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం

22.8.3 ఖలిస్తాన్ వేర్పాటు ఉద్యమం

22.8.4 సిక్కు మతతత్వం

22.8.5 కాశ్మీర్ వేర్పాటు వాదం

22.8.6 ఉగ్రవాదం జననం

22.8.7 ఉగ్రవాదం విస్తరణ

22.8.8 మతమౌఢ్యవాదం

22.9.0 ఈశాన్య రాష్ట్రాలలో వేర్పాటు ఉద్యమాలు

22.9.1 తెగల ఉద్యమాలు

22.9.2 విస్తరిస్తున్న తీవ్రవాదం

22.10 సామాజిక సమస్యలు మూలకారణం

22.11 భాషా వాదం

BRAOU

22.12 ముగింపు

22.13 చదువదగిన పుస్తకాలు

22.14 నమూనా పరీక్షా ప్రశ్నలు

21.1 లక్ష్యాలు

ఈ భాగాన్ని చదివిన మీరు

- జాతీయ సమైక్యత ఎదుర్కొంటున్న సమస్యలు
- మతవాదం
- వేర్పాటు ఉద్యమాలు
- భాషా వాదం బాగా వివరించగలుగుతారు

22.2 పరిచయం

ఒక దేశంలో ప్రజలు తాము ఒకే రాజకీయ వ్యవస్థకు చెందినవారమనే అభిప్రాయం కలిగి ఉండి పరస్పర సహకారంతో జాతీయ ప్రయోజనాలపట్ల వ్యతిరేకత లేకుండా ఐకమత్యంతో జీవించటమే జాతీయ సమగ్రత లేదా జాతీయ సమైక్యత అంటారు. ఒక రాష్ట్రంలోని ప్రజలు వివిధమతాలకు, వర్గాలకు, ప్రాంతాలకు, జాతులకు చెందిన వారైనప్పటికీ వారంతా దేశభక్తితో తమందరూ ఒకే దేశానికి చెందిన వారమనే భావించడం మీద జాతీయ సమైక్యత ఆధారపడి ఉంటుంది. జాతీయ సమైక్యతలేని దేశం ఆంతరంగిక స్థిరత్వాన్నిగాని, విదేశీ, అంతర్జాతీయ వ్యవహారాల్లో విజయాన్ని గాని సాధించలేదు. ఒకదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సమగ్రాభివృద్ధికి జాతీయ సమైక్యత చాల అవసరం.

పశ్చిమ యూరప్ దేశాలు భూస్వామ్య వ్యవస్థ నుంచి రాజరిక వ్యవస్థకూ, రాజరిక వ్యవస్థనుంచి ఆధునిక పారిశ్రామిక ప్రజాస్వామ్యపాలనకు పరిణామం చెందిన అనేక దేశాల్లో ఎన్నో భిన్నత్వాలను అధిగమించి జాతీయ సమైక్యతను సాధించుకున్నాయి. 17, 18, 19 శతాబ్దాలలో ఆదేశాలు సమైక్యతను సాధించడంలో ఎదుర్కొన్న సమస్యలు ఈనాడు మూడో ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలు ఒకే రకమైనవికావు.

ఆధునిక జాతీయోద్యమ విస్తరణ రెండో ప్రపంచయుద్ధానంతరం ప్రారంభమైంది. అభివృద్ధి చెందుతున్న అనేక రాజ్యాల్లో ఈనాడు వివిధ కారణాలవల్ల జాతీయ సమైక్యత బలహీన పడింది. అనేక ప్రత్యేక కారణాలవల్ల ప్రజలు విశాల దృక్పథంతో ఆలోచించడం మానేసి జాతీయ దృక్పథానికి స్వస్తి చెప్పి తమకుటుంబం, తమ నివాసస్థలం లేదా ప్రాంతం, తమ వర్గం, తాము మాట్లాడేభాష, తమ మతం, తమ తెగ లేదా ఉపజాతి పరంగా ఆలోచించి తత్సంబంధ ప్రయోజనాలకోసం ఉద్యమిస్తున్నారు. ఆందోళనచేస్తున్నారు, ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు.

BRAOU

జాతీయ సమైక్యత సమస్య ఒక్క అభివృద్ధి చెందుతున్న దేశాల సమస్యేకాదు. ఇటీవలి కాలంలో యూరప్ దేశాలు కూడా ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. రద్దయి పోయిన సోవియట్ యూనియన్ స్థానంలో నేడు అవతరించిన స్వతంత్ర రాజ్యాలు తమ తమ ప్రాంతాల్లో ఉన్న తెగలు, ఉపతెగల నుంచి, ఉపజాతులనుంచి వేర్పాటు వాదాన్ని ఎదుర్కొంటున్నాయి. మాజీ సోవియట్ యూనియన్‌లోనే కాకుండా మాజీ యుగోస్లానియా తదితర తూర్పు యూరప్ దేశాల్లో సైతం వేర్పాటు వాదం వేయిపడగల నాగులా బుసకొడుతున్నది. నిన్నటివరకూ అవి నియంతృత్వం పద ఘట్టం క్రింద వేర్పాటు వాదాన్ని అణిచివేయగలిగాయి. నేడు ప్రజాస్వామ్య వెల్లువలో జాతీయ సమైక్యతకు విచ్ఛిన్న ధోరణులు పిలకలు వేశాయి.

ప్రపంచ వ్యాప్తంగా ప్రతిరాజ్యం ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నది. ఎప్పుడూ అశాంతితో నివురుగప్పిన నిప్పతో కుతకుతలాడు తున్నది. ఎవ్వరూ ఊహించని విధంగా సోవియట్ యూనియన్ ముక్కలు చెక్కలయింది. ప్రపంచమంతటా వేర్పాటు వాద, తీవ్రవాద కార్యకలాపాలు ఎక్కువయ్యాయి.

పంజాబ్, సింధు, గుజరాత్, మరాఠ, ద్రావిడ ఉత్కళ, వంగ మొదలైన రాష్ట్రాలన్నీ కలసిన అఖండ భూమండలం భారతదేశం. వింధ్య, హిమాచల ప్రర్వత శ్రేణులతో ఉజ్వల జలతరంగిణులతో శోభిల్లే ఆధునిక భారతదేశం నేపధ్యంలో నేడు సమైక్యత పరంగా అనేక సమస్యలను ఎదుర్కొంటున్నది. భారతదేశం తన అఖండత్వాన్ని నిలుపుకోగలుగుతుందా అన్న ప్రశ్న నిన్నటి కంటే నేడు ఎక్కువ మందిని తీవ్రంగా బాధిస్తున్నది. దేశ సమగ్రతను పరిరక్షించడానికి సమైక్యత భావాన్ని పెంపొందించడానికి వివిధ పార్టీలు తీసుకోదలచిన చర్యలు ఏ మేరకు సత్ఫలితాలివ్వగలవనేది చర్చనీయాంశం.

BRAOU

భారతీయ జనతా పార్టీ నిర్వహించిన "ఏకతాయాత్ర" జాతీయ సమైక్యత మండలి నిర్మాణం లేదా కొందరు ప్రతిపాదించినట్లు 1992 సంవత్సరాన్ని "ఐక్యతా సంవత్సరం" గా ప్రకటించటంవల్ల కాని జాతీయ సమైక్యత సాధించడం సాధ్యం అవుతుందా?

మత పరమైన, భాషాపరమైన వేర్పాటు వాద ధోరణులు తీవ్రవాద కార్యకలాపాలు భారతదేశాన్ని కుదిపివేస్తున్నాయి. పంజాబ్‌లో, జమ్మూకాశ్మీర్‌లు, అస్సాంలో వేర్పాటు ఉద్యమాలు, ఆందోళనలు, హింసాయుత చర్యలు తారాస్థాయిని అందుకొన్నాయి. కొన్ని రాష్ట్రాలు స్వతంత్ర ప్రవృత్తిని కోరుతుంటే మరికొన్ని రాష్ట్రాలలో కొన్ని ప్రాంతాలు మిగతా రాష్ట్రాలతో సంబంధం లేకుండా తమకు ప్రత్యేక సదుపాయాలు, హక్కులు (తెలంగాణా శాసనసభ్యుల ఫోరం) కావాలని గట్టిగా కోరుతున్నాయి. ఆ మేరకు ఆందోళన చేస్తామని బెదిరిస్తున్నాయి. నదీజలాల పంపిణీ గురించి కొన్ని రాష్ట్రాలు తగాదా పడుతుండగా, సరిహద్దుల విషయంలో మరికొన్ని రాష్ట్రాలు శిగపట్లు పడుతున్నాయి. ఈ వాదాలన్నీ తరచు హింసాపూరిత ఆందోళనల రూపం ధరించి సామాన్యుని ధన, మాన, ప్రాణాలకు హానికలిగిస్తున్నాయి.

విముక్తి - సైన్యం పేరుతో కొందరు యువకులు, తీవ్ర వాదులతో చేతులు కలిపి, సంఘటితమై విధ్వంసానికి, హింసకు పాల్పడటం జరుగుతుంది. వీరి చేతులలో ప్రయివేట్, ప్రభుత్వ

ఆస్తులు ధ్వంసం అవుతున్నాయి. అమాయకులు ప్రాణాలు పోగొట్టుకొంటున్నారు. తీవ్రవాదులు తమ సహచరులను విడిపించుకోవటానికి అమాయకులను కిడ్నాప్‌చేయడం కూడా సర్వసాధారణమైంది.

మరొక వైపు మతతత్వం, మతమౌఢ్యవాదం భారత ప్రజానీకాన్ని భిన్న వర్గాలుగా చీల్చివేస్తున్నాయి. దేశం అంతటా రామజన్మ భూమి, బాబ్రీమసీదు వివాదం మతపరంగా కక్షలను పెంచుతున్నది. రాజ్యాంగ బద్ధంగా లౌకికరాజ్యమని చెప్పినప్పటికీ పాలకులు-ముఖ్యంగా ఎన్నికల సమయంలో మతతత్వాన్ని ఉపయోగించుకోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఒక ముస్లిం మత మౌఢ్య వాదమే కాకుండ నేడు పంజాబ్‌లో సిఖ్ మతతత్వం మిగతా భారత్‌లో హిందూ మతతత్వవాదులు-జాతీయ సమగ్రతకు తమ వంతు కర్తవ్యంగా సమస్యలను పెంచుతూనే ఉన్నారు. మరోవైపు కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో కేంద్ర పెత్తందారీ సరళిని నిరసిస్తూ అనేక రాష్ట్రాలు పాలనా స్వేచ్ఛ, ఆర్థిక వనరులు మరింతగా కావాలని ఆందోళన చేస్తున్నాయి. ఈనేపథ్యంలో నేడు జాతీయ సమగ్రత పరంగా భారతదేశం ఎదుర్కొంటున్న కొన్ని ప్రధాన సమస్యలను ప్రస్తుత పాఠంలో చర్చిద్దాం.

22.3 జాతీయ సమైక్యత - ప్రాదేశిక సమగ్రత

ప్రస్తుత కాలంలో అంటే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మొదటి రెండు దశాబ్దాలను మినహాయించినట్లయితే - జాతీయ సమైక్యత, ప్రాదేశిక సమగ్రతలను సవాలు చేస్తూ అనేక ధోరణులు ప్రబలు తున్నాయి. జమ్మూ-కాశ్మీర్, అస్సాం, పంజాబ్ రాష్ట్రాలలో వేర్పాటు ఉద్యమాలు, విభజన శక్తులు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. కులం, మత సంఘర్షణలు అన్ని ప్రాంతాల లోను సర్వసాధారణ మయ్యాయి. ఇవి చాలవన్నట్లు పొరుగు దేశం పరోక్ష సహకారంతో సరిహద్దు ప్రాంతాలలో సైనిక విద్రోహచర్యలు, సాయుధ అజ్ఞాత ఉద్యమాలు, పోరాటాలు పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో జాతీయ సమైక్యత ప్రశ్నార్థక మవుతుందా అనే భావం చాలా మందిలో కలగడం సహజం.

ఆధునిక రాజ్యాలలో - ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న రాజ్యాలలో - రాజ్య నిర్మాణం (State Building) జాతీయ నిర్మాణం (National Building) జటిలమైంది. భారతదేశంతో సహా పలు మూడో ప్రపంచ దేశాలు పశ్చిమ దేశాల ఉదారవాద ప్రజాస్వామ్య సంస్థలను తత్ సంబంధిత రాజ్యాంగాలను ఏర్పాటుచేసుకొన్నాయి. అయితే వాటిలో అనేకం అనతికాలంలో స్థానిక అంతర్గత శక్తులమధ్య పరస్పర ఘర్షణపల్ల కుప్పకూలిపోయ్యాయి. రాజ్య నిర్మాణానికి - ప్రభుత్వం, చట్టం, సభ, న్యాయస్థానం, సమర్థమైన ఉద్యోగిబృందం, నిష్పాక్షికమైన, రాజకీయంగా తటస్థమైన సైనిక వ్యవస్థ అనేవి అత్యంత అవసరమైనది. వీటిని ఏర్పాటు చేసుకోవటంలో విఫలమయినప్పుడు జాతీయ సమైక్యత కూడా దెబ్బ తింటుంది. విభజన శక్తులు సంకుచిత ప్రయోజనాలు, జాతీయ దృక్పథాన్ని దెబ్బ తీస్తాయి.

22.5 లౌకిక వాదం

భారత రాజ్యాంగం లౌకిక వాదాన్ని బలపరచటం వల్ల అధిక సంఖ్యాకులను, అల్పసంఖ్యాకులను - ముఖ్యంగా మత పరమైన అల్ప సంఖ్యాకులను సమానంగా చూడటం జరుగుతుంది. రాజ్యాంగం మతపరమైన అల్పసంఖ్యాక వర్గాలకు ప్రత్యేక హక్కులను కల్పించింది. మత సామరస్యం కోసం

BRAOU

భారతదేశాన్ని రాజ్యాంగం లౌకిక రాజ్యంగా ప్రకటించినప్పటికీ వివిధ మతాలవారిమధ్య సామరస్యం ఈనాటికీ ఒక ప్రధాన సమస్యగా మిగిలిపోయింది. పంజాబ్‌లో ఖలిస్తాన్ ఉద్యమం, జమ్మూ-కాశ్మీర్‌లో ఆందోళన, ఉగ్రవాదుల ఆగడాలు చూస్తే మతం ఎంత సన్నిహితమైనదో, దాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం నిర్మొహమాటంగా ఎలా ఉపయోగించుకొంటున్నారో అర్థమవుతుంది. ఒకవైపు హిందూమత తీవ్రవాదులు, మరొకవైపు ఇస్లాం మతతీవ్రవాదులు మతతత్వాన్ని రెచ్చగొడుతున్నారు. ఇది ఎంత తీవ్రస్థాయికి చేరుకుందంటే, ఎంత ప్రమాదస్థాయికి ఎదిగిందంటే మత వైషమ్యాలంటే ఏమిటో తెలియని మారు మూల ప్రాంతాలలో కూడా మతపరమైన కొట్లాటలు జరిగి ఆస్తి నష్టం, ప్రాణనష్టం తరుచు సంభవిస్తున్నాయి.

రాజ్యాంగం పీఠికలో భారతదేశం మత ప్రమేయంలేని లౌకిక రాజ్యమని చెప్పుకున్నప్పటికి, ఆచరణలో మాత్రం లౌకిక రాజ్యఛాయలు ఎక్కడా కనిపించడంలేదు. రాజకీయ, సామాజిక, విద్యా రంగాలలో సైతం మత తత్వ ధోరణులు ప్రబలుతున్నాయి. రాజకీయ రంగంలో మతపరంగా ప్రజల మద్దతును సమకూర్చుకోటానికి, "ఓటుబ్యాంక్" ల విస్తరణకోసం రాజకీయ పక్షాలు నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికలలో, శాసనసభ, స్థానిక స్వపరిపాలన సంస్థలలో, చివరికి మునిసిపల్ ఎన్నికలలో కూడా మతం, కులం, అగ్రస్థానంలో ఉంటున్నాయి. చివరికి విద్యాలయాల్లో బోధించే పాఠ్యాంశాలలో రచయితలు, నాయకులు, కవులు, కళాకారులు ఏ కులానికి చెందినవారు, ఏ మతానికి చెందిన వారు మొదలైన వివరాలకు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వటం జరుగుతున్నది. ఈనాటికి భారతప్రభుత్వం మతం పేరుముందున రెండు కేంద్రీయ విశ్వవిద్యాలయాలను అలిఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయం, బనారస్ హిందూ యూనివర్సిటిని పోషిస్తున్నది. లౌకిక భారత దేశంలో సదరు హిందు, ముస్లిం విశ్వవిద్యాలయాలను ఆర్థిక వనరులతో నిర్వహించడం ఏమాత్రం సబబుగా ఉండదు. హిందూ, ముస్లిం పదాలను తొలగించి అలిఘడ్ విశ్వవిద్యాలయం, బానారస్ విశ్వవిద్యాలయం అనవచ్చుకదా? అలా చేసినట్లయితే సదరు మతాల వారితో పలుకుబడి పొందమన్న భయం పాలకులను లౌకిక పద్ధతులకు స్వస్తి చెప్పేలా చేస్తున్నది.

BRAOU

లౌకిక వాదం ఒక మతాన్ని అవలంభించటాన్ని ఆచరించటాన్ని నిషేధించదు. ఈ రాజ్యంలో అన్ని మతాలకు చెందిన ప్రజలు వుంటారు. ఒక మతానికి చెందినవారు అధిక సంఖ్యాకులైతే మిగిలిన అన్ని మతాలవారు అల్పసంఖ్యాకులుగా ఉండవచ్చు. అల్ప సంఖ్యాకుల హక్కులను పరిరక్షించాలన్న ఆలోచనతో అధిక సంఖ్యాక మతస్థులను నిర్లక్ష్యం చేయటంలేదు. అధిక సంఖ్యాకుల ప్రయోజనాల పేరిట, అల్ప సంఖ్యాక వర్గాలలో భద్రతా రాహిత్య ధోరణులను రేకెత్తించటం మతప్రమేయం లేని రాజ్యం విధానం అనిపించుకోదు. ఈ నేపథ్యంలోనే రామజన్మభూమి, బాబ్రిమసీదు వివాదాన్ని పరిశీలించవలసి ఉంటుంది.

మతం మౌలికంగా వ్యక్తిగతమైనది. దాన్ని రాజకీయరంగం నుంచి ఎంత దూరంగా ఉంచితే అంత మంచిది. లౌకిక రాజ్యంలో మత పరంగా ప్రజలమధ్య ఎటువంటి విచక్షణ చూపించటం జరగదు. చట్టం దృష్టిలో అన్ని మతాలవారు సమానమే. అయితే ఒక మతానికి చెందినవారి ప్రాపకం ఎక్కడ లభ్యంకాకుండా పోతుందో అన్న భయంతో ఏకోన్ముఖ పౌర సంహితాన్ని (Common Civil Code) అమలు పరచకపోవడం సరైనదికాదు. ఉదాహరణకు, కోర్టు తీర్పును ఖాతరు చేయకుండా ముస్లిం

వ్యక్తిగత న్యాయాన్ని (Muslim Personal Law) ఆ మతపరంగా అమలు జరపటానికి పార్లమెంట్ ఆమోదించిన చట్టం ఏ విధంగాను లౌకిక రాజ్య భావనకు దగ్గరగా లేదు.

అలాగే రామజన్మ భూమి సమస్య హిందువులకు భారతదేశంలో ఎక్కడైన దేవాలయాలను ఏర్పాటు చేసుకొనేహక్కు ఉంది, ఉండాలి. అయితే వారు మసీదులు ఉన్నచోట్ల వాటిని కూలగొట్టి దేవాలయాలను నిర్మించాలనుకోవటం అధిక సంఖ్యాక మతస్థులు, అల్ప సంఖ్యాక వర్గాల పట్ల అనుసరించాల్సిన సమంజసమైన వైఖరి కాదు. ఒక మతానికి చెందినవారు మత పరంగా అల్పసంఖ్యాక మతస్థులను దూరంచేసినపుడు మరి జాతీయ సమగ్రత ఎలా మనగలుగుతుంది? మతం ప్రాతిపదికగా భారత ఉపఖండాన్ని విభజించిన తరవాత మతం ఆధారంగా జమ్మూ-కాశ్మీర్‌లో, పంజాబ్‌లో జరుగుతున్న వేర్పాటు ఉద్యమాలను నైతికంగా ఎలాకాదనగలం?

22.5 మతతత్వం

మతతత్వం మనదేశంలో ఇంతకు ముందైన్నడూ లేనంతగా పెరిగిపోయింది. అందులోనూ హిందూమతతత్వాన్ని అతిత్వరితంగా దేశమంతటా - ముఖ్యంగా ఉత్తర భారత రాష్ట్రాలలో విస్తరింపచేయటానికి భారతీయ జనతాపార్టీ, విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్ మొదలైన సంస్థలు అత్యధికంగా కృషి చేశాయి. షాబాను వివాదంలో సుప్రీంకోర్టు తీర్పును వమ్ముచేస్తూ రాజీవ్‌గాంధీ ప్రభుత్వం చేసినచట్టం, మందిర్, మసీద్ వివాదంలో కేంద్ర ప్రభుత్వం కాలయాపన - వీటిని ఆధారం చేసుకొని హిందువులను మత పరంగా జాగృతం చేయడానికి అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీమతి ఇందిరా గాంధీ దారుణహత్యానంతరం ఉత్తరాది రాష్ట్రాల్లో - ముఖ్యంగా ఢిల్లీ నగరంలో - సంభవించిన పరిణామాలు మతం ప్రాతిపదికగా రాజకీయంగా లబ్ధి పొందాలనుకొన్న వారికి విపరీతమైన బలాన్ని సంపాదించి పెట్టాయి.

BRAOU

22.6 మతపర రాజకీయాలు

భారతదేశం ఇతర ఆధునిక రాజ్యాలవలె బహుమతాల నిలయం. కాంగ్రెస్ భారత స్వాతంత్ర్యం కోసం ఒకవైపు ప్రయత్నిస్తుంటే జిన్నావంటివారు ముస్లిం లీగ్‌ను ఏర్పాటుచేసుకొని మతపరమైన రాజకీయాలకు, తదనంతరం మతం ప్రాతిపదికగా ప్రత్యేక రాజ్యస్థాపనకు (పాకిస్తాన్) పునాదులు వేశారు.

మన దేశంలో హిందువులు, ముస్లింలు, సిక్కులు, క్రైస్తవులు, జొరాష్ట్రియన్లు, జైనులు, బౌద్ధులు మొదలైన పలుమతాలవారు ఉన్నారు. వీరిమతం, భాష, సంస్కృతి, ఆచార్యవ్యవహారాలు, సామాజిక సర్దుబాట్లు మొదలైన వాటిలో వ్యత్యాసాలున్నాయి. "విభజించు పాలించు" సూత్రాన్ని అనుసరించి బ్రిటిష్ వారు పైమతాల వారిని విభజించారు. మతం ప్రాతిపదికగా ప్రత్యేక నియోజక వర్గాలను (Communal Electorates) ఏర్పాటుచేశారు. ఫలితంగా 1947 లో పాకిస్తాన్ ఏర్పడింది. ముస్లింలు మతం ప్రాతిపదికగా ఒక అల్ప సంఖ్యాక వర్గంగా నాటినుంచి నేటివరకూ భారతరాజకీయాల్లో కీలకపాత్ర నిర్వహిస్తున్నారు. కాగా మనదేశంలో "సెక్యూలరిజమ్" భావన ఆచరణలో కంటే ఉపన్యా

సాలకీ, ఉద్ఘాటనలకే పరిమితమయింది. మరి అన్ని రాజకీయ పక్షాలు "సెక్యూలరిజమ్" ను అమలు పరిస్తే మతకలహాలు, మందిర్ - మసీదు వివాదాలు ఎందుకు ఏర్పడతాయి? అందువల్ల రాజకీయ పక్షాలు చెప్పేమాటలకు చేసే పనులకుమధ్య అతిపెద్ద అగాధం ఉందని తెలుసుకోవడం కష్టం కాదు.

హిందూ, ముస్లిం మతాలు రెండింటిలోనూ మత తత్వం చోటు చేసుకుంది. షాబాను వివాదంలో సుప్రీంకోర్టు తీర్పును విమర్శించటం మతతత్వానికి ఉదాహరణ. అదే విధంగా రామజన్మ భూమి వివాదం కోర్టు తీర్పులను మేము ఖాతరు చేయం అనటంకూడా మతతత్వానికి అద్దం పడుతుంది. ఈ వివాదంలో అయా మతస్థులు పరస్పరం రెచ్చగొట్టుకుంటున్నారు. గాని సామరస్యంగా సమస్యను పరిష్కరించుకోవటానికి ముందుకు రావటం లేదు. ఒకవేళ ఏవైనా అభ్యుదయ శక్తులు ఆమేరకు ప్రయత్నించినా రాజకీయ లబ్ధి ఆశించేవారు. తప్పపడుతున్నారు.

కాగా లౌకిక రాజ్యం అని నిరంతరం ఘోషించే రాజకీయ నాయకులు దానికి అనుగుణంగా వ్యవహరించటంలేదు. ఎన్నికల్లో ఒక మతానికి చెందినవారు ఒక నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో ఉంటే వారు మతానికి చెందిన అభ్యర్థులను నిలబెట్టడం, ఓట్లకోసం మందిరాలు, మసీదులు దర్శించడం, మతాచార్యులతో, ఇమాములతో మద్దతు ప్రకటనలు చేయించడం మతతత్వాన్ని తగ్గించటానికి ఏమాత్రం ఉపయోగపడదు.

అంతేకాకుండా ఇంతవరకూ జరిగిన మత కల్లోలాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచారణ సంఘాలను నియమించటం మినహాయిస్తే అలజడులను సృష్టించివారినీ, సాంఘిక వ్యతిరేకశక్తులనూ, న్యాయస్థానాలలో శిక్షించిన సందర్భాలు మనకు కనిపించవు.

అందువల్ల మత తత్వాన్ని తొలగించి జాతీయ సమైక్యతను పరిరక్షించాలంటే లౌకిక వాదాన్ని బలపరచడానికి ప్రజల్లో హేతుబద్ధమైన చైతన్యాన్ని ప్రోత్సహించాలి. అన్ని రకాలైన మత ప్రదర్శనలను నిషేధించాలి. రాజకీయాల్లో మత సంస్థలు పాల్గొనకుండా చట్టాలను రూపొందించాలి. మతపరమైన విజ్ఞప్తులను ఎన్నికల సమయంలో నిషేధించాలి. మతకల్లోలాలను శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలుగా గుర్తించి వాటి విచారణకు ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయాలి. అధికారికహోదాలో రాజకీయ వేత్తలు, రాష్ట్రపతి, ప్రధాన మంత్రివంటివారు. మంత్రులు, ముఖ్యమంత్రులు పుణ్యస్థలాలను సందర్శించటం తగ్గించుకోవాలి. వీటిని చిత్త శుద్ధితో అమలు పరిస్తే మతతత్వాన్ని చాలవరకు అరికట్టడం సాధ్యమవుతుంది.

22.7 కేంద్ర, రాష్ట్ర సంబంధాలు - జాతీయ సమైక్యత

నేడు భారతజాతి సంక్షోభంలో ఉంది. దేశభవిష్యత్తుకు ప్రమాదం ఏర్పడింది. అధికార కేంద్రీకరణ ధోరణి పెరుగుతున్నది. ఫలితంగా దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఆందోళనకరమైన వేర్పాటు ఉద్యమాలు తలెత్తుతున్నాయి. దేశ రాజకీయ వ్యవస్థ ఎన్నో సవాళ్ళను ఎదుర్కొంటున్నది. ఒకవైపు కుల, మత విద్వేషం, మరొకవైపు ఫెడరల్ వ్యవస్థను బలహీనపరిచే ధోరణులు పెరిగి జాతీయ సమైక్యతకు, సమగ్రతకు ముప్పు ఏర్పడింది.

బహుజాతులు, బహుభాషలు, బహుతెగలు, బహు సాంస్కృతిక రూపాలు కలిగిన భారత ఉపఖండం మతకలహాల ద్వారా మారణహోమాన్ని, దేశవిభజననూ అనుభవించింది. భారత రాజ్యాంగ నిర్మాతలు భారతదేశాన్ని లౌకిక ప్రజాతంత్ర సార్వభౌమ రిపబ్లిక్‌గా వివిధ రాష్ట్రాల యూనియన్‌గా రూపొందించారు. మన రాజ్యాంగం సూత్రప్రాయంగా ఫెడరల్ స్వభావం కలిగి ఉంది. బహుపట్టికే రాజ్యాంగ పరంగాను, రాజకీయ ప్రక్రియ పరంగాను కేంద్రీకరణ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కేంద్రం, రాష్ట్రాల మధ్య అధికారాల పంపిణీ, రాష్ట్రపతికే గవర్నర్లకు ప్రత్యేకాధికారాలు, రాష్ట్రాల అధికారాలను కేంద్రం హస్తగతం చేసుకొని రాష్ట్ర వ్యవహారాల్లో తరచు జోక్యం చేసుకోవటానికి వీలుకల్పించే ప్రత్యేక నిబంధనలు, అత్యవసర పరిస్థితికి సంబంధించి రాష్ట్రపతి అధికారాలు, కేంద్రానికే అర్థిక పరమైన వనరులూ, అధికారాలు ఎక్కువగా ఉండటం, రాష్ట్రాల స్వయం పాలన స్థితిపట్ల తక్కువ ఆసక్తి, బలమైన కేంద్రంపట్ల ఎక్కువ శ్రద్ధ వివిధ రాష్ట్రాల్లో అసంతృప్తిని కలగచేస్తున్నాయి.

రాష్ట్రాలు కేవలం గౌరవ ప్రదమైన మున్సిపాలిటీలు అనేవ్యాఖ్యను తరచూ వింటున్నాము. ఫలితంగా విస్తృతంగా అసంతృప్తి, నిరాశ, ఆగ్రహం, వేర్పాటు ధోరణులు తలెత్తుతున్నాయి. రాజకీయ ఆర్థిక రంగాల్లో కొత్త వర్గాలు ఏర్పడ్డాయి. అవి కేంద్రం నుంచి రాష్ట్రాలకు ఎక్కువ చొరవ, అధికారాలు కోరుకుంటున్నాయి. తెగ, జాతి, ఉపజాతి ఉద్యమాలు సమాన హక్కుల కోసం ఉద్యమిస్తున్నాయి. ఈ విధంగా రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో పరస్పర విరుద్ధమైన తీవ్ర వాద ధోరణులు బలపడుతున్నాయి. ఈ ధోరణులు ఫెడరల్ పరంగా, ప్రాంతీయ పరంగా, తెగలు, ఉపజాతుల పరంగా చిన్న చిన్న రాష్ట్రాలు కావాలని కోరుతున్నాయి. మరో తీవ్రవాద ధోరణి విచ్ఛిన్న వాదవైఖరి 50వ దశకంలో వచ్చిన ద్రవిడస్థాన్ నినాదం, 80 వ దశకం నుంచి ఇప్పటివరకు స్వతంత్ర ఖలిస్థాన్, నాగాలాండ్, గోర్ఖాలాండ్‌ల రూపంలో వ్యక్తమవుతూ వస్తోంది. తెగల ప్రాతిపదిక, మతం ప్రాతిపదిక, లేదా తెగల ప్రత్యేకత - ఇలా ఏదో ఒక ప్రాతిపదికపై స్వయం నిర్ణయ అధికారాన్ని కోరుతున్నారు.

ఈ ధోరణిని వేర్పాటు ధోరణి అని విమర్శిస్తే సరిపోదు. మాజీ సోవియట్ యూనియన్ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రాలకు రాజ్యాంగ పరమైన ఉనికి, అభివృద్ధికి అవసరమైన అధికారాలను కల్పించవలసిన అవసరం ఉంది. అలాకానప్పుడు కొన్ని ప్రాంతాలు వైమనస్య ధోరణికి (Alienation) గురి అయి జాతీయ స్రవంతి నుంచి వేరుపడే ప్రమాదముంది.

బలమైన కేంద్రానికి నిజమైన పునాది దృఢమైన రాష్ట్రాలు. వాటికి వాటి స్వయం ప్రతిపత్తిని పునరుద్ధరించాలి. బాధ్యతలకు అనుగుణంగా వాటికి అధికారాలు, వనరులు కల్పించాలి.

మొదట, జాతీయ సమైక్యతకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర అధికారాలను తిరిగి సమగ్రంగా పరిశీలించి కేటాయించాలి. కేంద్ర జాబితాను చాలావరకూ కుదించాలి. రాష్ట్రాల జాబితాలు విస్తరించాలి. గవర్నర్ పదవిని దుర్వినియోగం చేసే అవకాశాలను బాగా తగ్గించాలి. రాష్ట్ర ముఖ్య మంత్రులతో సంప్రదించి ఆయన ఆమోదంతో గవర్నర్ నియామకం జరగాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న పాలనా పక్షం పదవీ బాధ్యతలను నిర్వహించే వారికి గవర్నర్ పదవి లభించాలి. కేంద్రం నుంచి ఆదేశాలులేదా ఉద్దర్వులు లేకుండా- ప్రత్యేకించి ముఖ్యమంత్రి నియమకానికి సంబంధించి స్వేచ్ఛగా తన విధులను నిర్వహించే పరిస్థితులను గవర్నర్‌కు కల్పించాలి.

BRAOU

కేంద్ర రాష్ట్ర సంబంధాలలో అత్యంత కీలకమైన అంశం రాష్ట్రాలకు సంబంధించిన ఆర్థికవనరులు. అనేక రాష్ట్రాలు ఆర్థికంగా, పారిశ్రామికంగా తగిన వనరులు లేక వెనకబడి ఉన్నాయి. రాష్ట్రాలకు లభించే కేంద్ర ప్రణాళిక సహాయంతో 70% రుణాల రూపంలో లభిస్తుండటంవల్ల రాష్ట్రాలకు రుణ భారం భారీగా పెరగమన్నది. అంతేకాకుండా ఖనిజవనరులు, ఆయిల్, గ్యాస్ మొదలైనవాటికి రాష్ట్రాలకు ఇచ్చే రాయితీల శాతం పెంచాలి. అలా కానప్పుడు అస్సాం వలె ప్రాంతీయ వేర్పాటు ఉద్యమాలు బలపడతాయి. అప్పుడే కేంద్ర రాష్ట్ర సంబంధాలలో ప్రజాస్వామ్య ధోరణులు బలపడి విభజనశక్తులు బలహీనమై జాతీయ సమైక్యత సమగ్రతలు బలోపేతమవుతాయి. కేంద్రరాష్ట్రాల సంబంధాలలో ఉద్రిక్తతలు ఏర్పడటానికి, విచ్ఛిన్న ధోరణులు వ్యాప్తి చెందడానికి రాజకీయ పక్షాల పాత్ర కూడా చాలా ఉంది. కేంద్ర రాష్ట్రాలలో ముఖ్యంగా 1967 అనంతరం విభిన్న రాజకీయ పక్షాలు అధికారంలోకి రావడంతో కేంద్రరాష్ట్ర సంబంధాలు సరియైన సమాఖ్య భావన సూచించిన మేరకు ఉండటం అటుంచి విభిన్న రాజకీయ పక్షాలమధ్య పోటీ రాజకీయాలు ప్రారంభమయ్యాయి. 356వ రాజ్యాంగ నిబంధనను తరచు అవసరమైన దానికంటే అధికంగా ఉపయోగించుకొని రాజ్యాంగేతర కారణాలవల్ల రాష్ట్ర ప్రభుత్వాలను చిటికి మాటికి బర్తరఫ్ చేయడం (1978, 1980, 1993) వల్ల కేంద్రరాష్ట్ర సంబంధాలు సంక్షోభంలో పడ్డాయి. 1992 అయోధ్య సంఘటనల అనంతరం దేశ వ్యాప్త పరిణామాలలో భాగంగా ఉత్తరప్రదేశ్, హిమాచల్ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలోని భారతీయ జనతాపార్టీ ప్రభుత్వాలను ఆయా రాష్ట్రాల శాసనసభలను కేంద్రం రద్దుచేసి రాష్ట్రపతి పాలన విధించింది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం శాసనసభరద్దు సరియైన చర్యకాదని మధ్యప్రదేశ్ హైకోర్టుతీర్పు నిచ్చింది. ఈ విధంగా మొదటిసారిగా 356 నిబంధనపై ఒక న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

BRAOU

22.8.0 వేర్పాటు ఉద్యమాలు

అస్సాంలో వలస వాదానికి వ్యతిరేకంగా వచ్చిన ఉద్యమాలు కేవలం తమప్రాంత సమగ్ర స్వరూపాన్ని నిలబెట్టుకోవటానికి ఉద్దేశించ బడలేదు. ఇతర ప్రాంతీయులను పారదోలటం వల్లకానీ, ఇంకొక సరిహద్దును రూపొందించడం ద్వారా కానీ ఇది సాధ్యంకాదు. వలస వాదుల నుంచి ఒక నూతన శక్తి రూపొందటంతో అస్సాం ప్రజలు 1991 ప్రాతిపదికగా విదేశీయులను బహిష్కరించాలని డిమాండ్‌చేశారు. మధ్య తరగతి వర్గం కోరుకుంటున్న స్థానాన్ని కాంది‌శీకులకు, వారి బంధువులు ఆక్రమించటంతో మధ్యతరగతి ప్రజల్లో ఆర్థికంగా తాము వెనకబడి ఉన్నామని, దోపిడీకి గురిఅవుతున్నాం అనే భావం, భయం చోటు చేసుకున్నాయి. దానితో మధ్య తరగతి ప్రజలు వలసవచ్చిన వారివల్ల వ్యతిరేకతను, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వలసవచ్చిన వారిమీద నిబంధనలు విధించడంవల్ల మధ్యతరగతి ప్రజలు తమను కాపాడే హక్కులను కోరుకొంటున్నారు. రాష్ట్రంలోని వనరులను పునర్వ్యవస్థీకరించి తమకు పంపిణీ చేయవలసిందిగా వీరు కోరుకొంటున్నారు.

22.8.1 అస్సాం ఆందోళన

అస్సాంలో విదేశీయుల ఏరివేతకు ప్రారంభమైన అస్సాం విద్యార్థి సంఘం (All Assam Students Union) అనూ ఉద్యమం 1970 దశకంలో అస్సాంలో ఉధృతంగా కొనసాగింది. "భూమి పుత్రుల

సిద్ధాంతం" (Sons of the Soil Theory) ని లేవదీసి అస్సాంలో నివశిస్తున్న బెంగాలీయులు, మార్వాడీలు, బీహారీయులతోపాటు బంగ్లాదేశ్ నుంచి తరలివచ్చిన ముస్లిం కొందిశీకులకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కొనసాగింది. ఈ ఉద్యమం 1960 దశకంలో అస్సాంలో మొట్ట మొదట ప్రారంభమైంది. లచితసేన, తూర్పు బెంగాల్ నుంచి వచ్చిన వారికంటే పశ్చిమ బెంగాల్ నుంచి తరలివచ్చిన వారికి వ్యతిరేకంగా ఉద్యమించింది. 1960, 61, 63, 68, 1970, 1972 సంవత్సరాల్లో అస్సాంలో లచిత్ సేన అనేక రకాల హింసాకాండను, అలజడులను సృష్టించింది. రాష్ట్ర సిబ్బంది చాలా వరకూ ఉద్యమాన్ని పరోక్షంగా సమర్థించి సానుభూతి చూపడంవల్ల ఈ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించలేకపోయింది.

రాష్ట్రంలో ఉన్న తెగల జనాభా ప్రాంతంగా జరగటంలో ఏర్పడిన అసమానతలు, అస్సామేతరుల ఆర్థిక ప్రాబల్యం అస్సామీయులను ఉద్యమించేటట్లు చేశాయి. అస్సామేతరులు మొత్తం, అస్సాం జనాభాలో 25% ఉండటం వారిని అమితంగా ఆగ్రహాపరిచింది. ఒక్క లఖింపూర్ జిల్లాలోనే అస్సాం మాతృభాషగా ఉన్న వారు కేవలం 39% నికి పడిపోయారని 1980 లో అస్సాం పరిస్థితిని పరిశీలించిన గాంధీ పీస్ ఫౌండేషన్ పేర్కొంది. అస్సాంలోని తేయాకు, ఇతర తోటల్లో కార్మికులుగా పనిచేయటానికి ఆంధ్రప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, చత్తీఘడ్ మొదలైన ప్రాంతాలనుంచి అనేక మంది వెళ్ళి అస్సాంలో స్థిరపడ్డారు. మార్వాడీలు వ్యాపారం, సిక్కులు రవాణ పరిశ్రమల్లో చొచ్చుకుపోగా, నేపాలీయులు, తూర్పు బెంగాల్ నుంచి తరలివచ్చినవారు బ్రహ్మపుత్రమైదానాల్లో వ్యవసాయంలో స్థిరపడ్డారు.

BRAOU

22.8.2 యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం

1983 అనంతరం రాష్ట్రం జరిగిన ఎన్నికల్లో అస్సాం గణ పరిషత్ విజయం కొంతవరకూ ప్రాంతీయ వేర్పాటు ఉద్యమాలను కొంతకాలం అరికట్టకలిగింది. అయితే అనతి కాలంలో అస్సాంలో యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సాం (ULFA) అనే తీవ్రవాద సంస్థ అవతరించి సిక్కిం తీవ్రవాదులతో, నాగాలాండ్ తీవ్రవాదులతో సంబంధాలు ఏర్పరుచుకొని అటు బంగ్లాదేశ్ నుంచి తరలి వచ్చిన ముస్లిం అల్ప సంఖ్యాక వర్గాల వారితో చెలిమిచేసి మహత్తర అస్సాం (Greater Assam) ఏర్పాటుకైగత ఐదారు సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నది. అస్సాంలో సైకియా నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ సదరు ప్రజాప్రభుత్వం "ఉల్ఫా" తీవ్రవాదుల చర్యలను అరికట్టడంలో చెప్పుకోదగ్గ ఫలితాలను సాధించటం లేదు. చివరికి సైన్యం సహాయంతో ఉల్ఫా తీవ్రవాదుల ఏరివేతకు ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. అయితే తీవ్రవాదుల చర్యలను, వారి కార్యక్రమాల వ్యాప్తిని కేవలం శాంతి భద్రతల సమస్యగా పరిగణిస్తే అసలు సమస్య పరిష్కారంకాదు. అన్ని రకాలైన ఉద్యమవాదుల అండదండలతో ఉల్ఫా ఢిల్లీ పాలకుల వలసవాదాన్ని, దోపిడీ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లుగా సిద్ధాంత పరంగా ప్రచారం చేసు కొంటున్నది. ఇటువంటి తీవ్రవాద ఉద్యమం సరిహద్దు రాష్ట్రంలో చెలరేగటం, దానికి చైనా, బర్మా దేశాల అండదండలుండటం భారతదేశ ప్రాదేశిక సమగ్రతకు ప్రమాదం. దీనిని ఢిల్లీ పాలకులు ఇంకా గుర్తించినట్లులేదు. 1979 లో అవతరించిన ఉల్ఫా సర్వస్వతంత్ర అస్సాంరాజ్యం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నది.

22.8.3 ఖలిస్థాన్ వేర్పాటు ఉద్యమం

పంజాబ్‌లో సిక్కులు 1947 కు ముందు అల్పసంఖ్యాకులు. అప్పటి సిక్కుల పరిస్థితిని పరిరక్షించేందుకు మైనారిటీల శాసనసభ ఉపసంఘానికి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. దాని ప్రకారం

1. పంజాబ్ అసెంబ్లీలో 50% స్థానాలను సిక్కులకు కేటాయించాలి.
2. పార్లమెంట్‌లో 5% స్థానాలు సిక్కులకు కేటాయించాలి.

అటు తరవాత అకాలీలు తమ రాజకీయ అందోళనలో భాగంగా "పంజాబ్ సుబా" డిమాండ్‌ను లేవదీశారు. అయితే మొదటి సాధారణ ఎన్నికల్లో (1952) అకాలీలు పరాజయం పొందటంతో ఆ ఉద్యమానికి తాత్కాలికంగా తెరపడింది.

1956 లో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ప్రారంభమైంది. పెప్సూ (Pepsu), పంజాబ్‌ను కలిపి మహా పంజాబ్‌ను ఏర్పాటు చేయాలన్న ఆందోళన 1956 నుంచే మొదలైంది. అయితే పంజాబ్ రాష్ట్రం పునర్నిర్మాణం 1966 లో సాధ్యమైంది. పంజాబ్ రాష్ట్రం ఏర్పడిన తరవాత కూడా సిక్కులకు సంతృప్తి కలగలేదు. ఎందుకంటే రాష్ట్ర జనాభాలో వారు ఇతర పంజాబీయులకంటే అధిక శాతంలో ఉన్నప్పటికీ (52%) అధికారం సిక్కేతరుల చేతుల్లోకి పోవటం జరుగుతూ వచ్చింది.

అయితే పంజాబ్ విభజన అనంతరం (హర్యానా రాష్ట్రం ఏర్పడిన తర్వాత) - ముఖ్యంగా 1967 నుంచి - పంజాబ్ రాష్ట్ర రాజకీయాల్లో అకాలీలు ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నారు. తీవ్ర వాదుల దాడిలో నాటి పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాప్‌సింగ్ కైరాన్ మరణించడంతో పంజాబ్ రాజకీయాలు కొత్త మలుపు తిరిగాయి. కొత్త ఒరవడి బలపడటానికి రెండు కారణాలు తోడ్పడ్డాయి. ఒకటి హరిత విప్లవం ద్వారా ధనిక రైతులు ఉద్భవించారు. వ్యాపార పరమైన ఉత్పత్తులు వీరి గుప్పెట్లోకి వచ్చాయి. రెండు - పంజాబ్‌లో హిందువులు చాలా వరకు వ్యాపారస్థులు కావటంతో వర్తక వ్యాపారాల్లో సిక్కులు ఎక్కువ శ్రద్ధ చూపటం మొదలుపెట్టారు.

అయితే ఆర్థిక రంగంలో గణనీయమైన అభివృద్ధి సాధించినప్పటికీ సైన్యంలో వారి సంఖ్య తక్కువ కావటంతో సన్నకారు రైతు వర్గాలలో నిరుద్యోగం ప్రబలింది. సిక్కు మనస్తత్వంలో మతం పట్ల ఉండే ప్రగాఢ ఆసక్తికూడా పంజాబ్‌లో వేర్పాటు వాదం వేళ్ళూనటానికి ఇతర కారణాలతోపాటు కొంతమేరకు దోహదం చేసింది.

సిక్కులే రాజ్యం చేస్తారనే - రాజ్‌కరేగా ఖల్సా రాజకీయ నినాదం చుట్టూరా గురుద్వారాలు సిక్కు మతస్థులను కూడ గట్టడం మొదలు పెట్టాయి. కొన్ని విచ్ఛిన్న కరశక్తులు గ్రామాల్లో నిరుద్యోగ యువకులను, కొంతమేరకు విద్య నభ్యసించినవారిని ప్రభావితం చేయసాగాయి. ఈ కాలంలోనే "ఓటుబ్యాంక్" రాజకీయాలు నడపడానికి రాజకీయ పక్షాలు - కాంగ్రెస్, జనసంఘ్ (తరవాత భారతీయ జనతాపార్టీ) సిద్ధమయ్యాయి. మతం ప్రాతిపదికగా రాజకీయ పక్షాలు లబ్ధిపొందిటానికి ప్రయత్నించాయి.

BRAOU

ఆర్థికంగా ఎటువంటి లోటులేని సిక్కు రైతాంగం కాంగ్రెస్, అకాలీదళ్‌లను సమానంగా బలపరుస్తున్నపరిస్థితుల్లో సంప్రదాయవాది, పురాతన వైభవాన్ని అభిలషించే సంత్ జర్నైల్ సింగ్ బింద్రన్ వాలే ముందుకు రావడంతో "ఖలిస్థాన్" నినాదం పంజాబ్‌లో వ్యాపించసాగింది.

22.8.4 సిక్కుమతతత్వం

కుల మత భేదాలను నిరసించి కొత్తదారి చూపిన గురనానక్ నేతృత్వంలో మత సామరస్యం పునాదిగా తయారైన జీవనమార్గం సిక్కుమతం. అఖండమైన భారతీయ సంస్కృతిలో అది ఒక విశిష్టభాగం. పరం పరానుగతంగా అంతటి అద్భుత విశ్వాసాలను ప్రచారంచేసిన సిక్కు మతం పేరిటనే అమాయక ప్రజల ప్రాణాలను బలిగొనే బీభత్సవాదం తలెత్తటం నిజంగానే చారిత్రక వైపరీత్యం

రెండవ సిక్కు గురువు గురు అంగద్ మట్టి గుడిసెగా ప్రారంభించిన సిక్కు మందిరం రానురాను విస్తృత ప్రజానీకాన్ని ఆకర్షించి విదేశీ దండయాత్రీకులకు బుద్ధిచెప్పగల వీరపుత్రులకు పూజానిలయము యింది.

అటువంటి త్యాగ పురుషుల పేరు చెప్పకొని తమ విశ్వాసాలను కాదన్న వారిపై కత్తు లెత్తిన బీభత్స వాదం సిక్కు సంప్రదాయాన్ని వక్రీకరించింది.

ఖలిస్థాన్ పేరుతో స్వతంత్ర రాజ్యస్థాపనకు పంజాబ్ తీవ్రవాదులు కంకణం కట్టుకున్నారు. అసలు 1946 లోనే అకాలీదళ్ స్వతంత్ర సిక్కిస్థాన్ కావాలంటూ డిమాండ్ చేసింది. 1980ల ప్రాంతంలో ఖలిస్థాన్ వాదం తీవ్రరూపం దాల్చింది. పంజాబ్ ఉగ్రవాదులకు పాకిస్తాన్ ఎన్నో విధాలుగా సహాయపడుతూ ఉండటంవల్ల వీరి ఆందోళన రావణకాష్ఠంగా రగులుతూ ఉంది.

పంజాబ్ రాష్ట్రం 1987 నుంచి 1992 పూర్వార్ధం వరకూ రాష్ట్రపతిపాలన కింద ఉంది. ఎనిమిది సంవత్సరాల రాష్ట్రపతి పాలనకు స్వస్తిచెప్పి ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రాణం పోయటం జరిగింది. కేవలం 15 నుండి 20 శాతం ప్రజానీకం పోలింగులో పాల్గొన్న ఎన్నికలు నుంచి ఉద్భవించిన నేటి బియాంత్‌సింగ్ ప్రభుత్వం ప్రధాన సమస్యల పరిష్కారంలో ముందడుగు వేయలేక పోతున్నది. ఆనాడు అకాలీలు, వివిధ మిలిటెంట్ వర్గాలు ఎన్నికల బహిష్కరణకు పిలుపు ఇచ్చి నందువల్ల మెజారిటీ ప్రజానీకం ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండిపోయింది. పరిష్కారాలేవేనా ఇచ్చి పుచ్చుకొనే ప్రాతిపదికపై ఆధారపడి ఉంటాయి. ప్రజా బాహుళ్యం మద్దతు విస్తృతంగా ఉన్న ప్రభుత్వాలు మాత్రమే సమస్య పరిష్కారానికి తగిన చొరవచూపగలుగుతాయి.

పంజాబ్ ప్రజానీకంలో ప్రాంతీయ ధోరణులు బలీయంగా ఉన్న దృష్ట్యా అక్కడి సమస్యల పరిష్కారం అనుకొన్నంత సులభంకాదు. ఉదాహరణకు, చండీఘర్‌ను పంజాబ్‌కు బదలాయిస్తే హర్యానాకు బదలాయించవలసిన ప్రాంతాలపై ఏర్పడిన ప్రతిష్టంభన ఎన్ని పర్యాయాలు చర్చలు జరిపినప్పటికీ తొలిగిపోలేదు.

దేశ సమైక్యతకు, సమగ్రతకు ముప్పు కలిగించే విధంగా అనేక వేర్పాటు వాద సంస్థలు పనిచేస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని రాష్ట్రాల్లో వీటి కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయి.

BRAOU

పంజాబ్‌లో 1992లో ఎన్నికలు జరిగాయి. బియాంత్ సింగ్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఉగ్రవాద చర్యలు చాలావరకు అదుపులోకి వచ్చాయి. అయితే శాంతి భద్రతల సమస్యగా ఉగ్రవాదాన్ని భావించేవరకు ఉగ్రవాదులు ఏదో రకంగా సమస్యలను సృష్టిస్తూనే ఉంటారు.

22.8.5 కాశ్మీరు వేర్పాటు వాదం

నేడు కాశ్మీర్ యువతను ప్రభావితం చేస్తున్న ఉద్యమం అత్యంత సున్నితమైన నిరసనోద్యమం. మిలిటెంట్ల కార్యకలాపాలతో కాశ్మీరులోయ మారు మ్రోగుతున్నది. నేటి కాశ్మీర్ పరిస్థితికి కారకులెవ్వరు? ఏ సంఘటనలు కాశ్మీర్ కల్లోలానికి కారణమయ్యాయి? అనే విషయాలను విశ్లేషించడం చాలా అవసరం.

కాశ్మీర్ పరిస్థితిని అర్థం చేసుకోవాలంటే కొంత చారిత్రక నేపథ్యం అధ్యయనం చేయాలి. మతపరమైన కోణం నుంచిగాని, పాకిస్తాన్ వ్యతిరేకతతోగాని, రాజకీయపక్షాల ప్రభావంతోగాని, జాతీయ దురభిమానంతోగాని ముందుగానే ఏర్పరచుకొన్న అభిప్రాయాలతోగాని (Pre- Conceived nations) కాశ్మీర్ సమస్యను అర్థం చేసుకోవడం సాధ్యం.

1982 సెప్టెంబర్ 2న "కాశ్మీరు సింహం" (షేర్‌కాశ్మీర్) షేక్ అబ్దుల్లా మరణించాడు. ప్రారంభంలో కాశ్మీరును స్వతంత్ర రాజ్యంగా మార్చటానికి పోరాడిన షేక్ అబ్దుల్లా తర్వాత కాలంలో కాశ్మీర్‌కు కొన్ని ప్రత్యేక అధికారాలను సంపాదించటానికి పోరాటాన్ని పరిమితం చేశారు. అబ్దుల్లా మరణం తర్వాత ఆయన కుమారుడు ఫరూఖ్ అబ్దుల్లా కాశ్మీర్‌లోయ ముఖ్యమంత్రి అయ్యారు. 1983 ఎన్నికల్లో ఫరూఖ్ అబ్దుల్లా గెలిచి అధికారంలోకి వచ్చారు కానీ అనతికాలంలో శ్రీమతి ఇందిరాగాంధీకీ యనకు మధ్య విబేధాలు తలెత్తాయి. ఫరూఖ్‌ను అధికారం నుంచి తొలగించటానికి నాటి కాశ్మీర్ గవర్నర్‌ను గుజరాత్‌కు బదిలీచేసి ఆయన స్థానంలో జగ్‌మోహన్‌ను నియమించారు. జగ్‌మోహన్ 1984 జూలై 2న ఫరూఖ్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని రద్దుచేసి గులాంభీమహమ్మద్‌షాను కాశ్మీర్ ముఖ్యమంత్రిగా నియమించారు. తిరిగి షా ప్రభుత్వాన్ని కూడా రద్దుచేసి 1986 మార్చిలో రాష్ట్రపతిపాలన విధించారు.

ఆ తర్వాత ఫరూఖ్ అబ్దుల్లాకు, రాజీవ్‌గాంధీకి మధ్య కుదిరిన ఒప్పందం కారణంగా కాంగ్రెస్ - నేషనల్ కాన్ఫరెన్స్‌ల మిశ్రమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది.

తిరిగి 1987లో ఎన్నికలు జరిగాయి. ఇందులో కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్‌లు ఐక్య సంఘటనగా పోటీచేశాయి. ఈ ఐక్య సంఘటనకు వ్యతిరేకంగా ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ పోటీ చేసింది. ప్రజల్లో విస్తృతమైన ప్రాముఖ్యం ఉన్న ముస్లిం ఫ్రంట్ గెలుస్తుందని అందరూ భావించారు. అయితే ఈ ఎన్నికల్లో భారీ స్థాయిలో రిగ్గింగ్ జరిగి, ఓట్ల లెక్కింపులో తీవ్ర అవకతవకల మధ్య ఫరూఖ్ అబ్దుల్లా-కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చింది. రిగ్గింగ్ విషయాన్ని గవర్నర్ సక్సేనాకూడా అంగీకరించారు.

BRAOU

పై ఎన్నికలు కాశ్మీర్ ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. షేక్ అబ్దుల్లాను మొదట ప్రధాని చేయటం, అటు తరవాత ఆయనకు గృహ నిర్బంధంలో ఉంచటం, తిరిగి ఆయనను ముఖ్యమంత్రి చేయడం, ఫరూఖ్‌ను గద్దెదింపి ఆయ బావమరిది గులాంషాకు అధికారం కట్టబెట్టడం, మళ్ళీ షాను బర్తరఫ్ చేయటం మొదలైన భారత ప్రభుత్వ చర్యలు కాశ్మీర్ ప్రజల్లో సదభిప్రాయం కలిగించలేదు. కాశ్మీర్ ప్రజలకు భారతదేశం పట్ల మొదటినుంచి అనుమానం ఉండటంవల్లవారు ఎన్నికల ప్రక్రియలో విశ్వాసాన్ని కోల్పోయారు. ఫలితంగా 1989 లోక్‌సభ ఎన్నికల్లో కాశ్మీర్‌లో 5% కంటె తక్కువ ఓట్లు పోలయ్యాయి.

రక్షణ పరంగా, మతపరంగా అతిసున్నితమైన జమ్మూ-కాశ్మీర్‌లో అధికారం కోసం కాంగ్రెస్ అనుసరించిన వైఖరి, ఉపయోగించిన పద్ధతులు కాశ్మీర్ ప్రజల్లో భారత దేశం పట్ల - ముఖ్యంగా కాంగ్రెస్ పట్ల వైమనస్య వైఖరిని అవలంబించేటట్లు చేశాయి. సమగ్రత కంటే అధికార రాజకీయాలకు అధిక ప్రాముఖ్యం ఇవ్వటంవల్ల నేడు భారత ప్రభుత్వం ఎక్కువ మూల్యమే చెల్లించాల్సి వస్తున్నది.

22.8.6 ఉగ్రవాదం జననం

షేక్ అబ్దుల్లా నేతృత్వంలో 'నేషనల్ కాన్ఫరెన్స్' పార్టీ కాశ్మీరులోయలో అనేక అభివృద్ధి పథ కాలను అమలు పరచింది. కాశ్మీర్‌లో భూసంస్కరణలు 1951 లో అమలు జరిగాయి. ఎవ్వరికీ 25 ఎకరాల కంటే ఎక్కువ ఉండకూడదని, మిగులు భూమిని నిరుపేదలకు పంపిణీ చేయటం జరిగింది. ఈ చర్యవల్ల గ్రామీణ వైతు కూలీల స్థితిగతులు మెరుగుపడ్డాయి. అప్పటి వరకు ప్యూడల్ వ్యవస్థ ప్రాబల్యంవల్ల నిరక్షరాల్యులుగా ఉన్న అత్యధిక కాశ్మీర్ ప్రజలకు నేషనల్ కాన్ఫరెన్స్ ప్రభుత్వం చదువు చెప్పించ గలిగింది. అత్యధిక కాశ్మీరీయులు చైతన్యవంతులైనారు. ఈ విధంగా చైతన్య వంతులైన కాశ్మీరీయులకు తను స్వాతంత్ర్యాభివృద్ధికోసం అప్పటి వరకూ పోరాడుతున్న షేక్ అబ్దుల్లా ఇందిరాగాంధీతో రాజీ పడటం, తదనంతరం ముఖ్యమంత్రి కావటం వారికి ఖింగుడు పడలేదు. అలాగే కాశ్మీర్ సింహం తన వారసుడిగా తన కుమారుడిని ప్రకటించడం కూడా నిరసనకు ఆజ్యం పోసింది. దినికి తోడు ఫరూఖ్ అబ్దుల్లా కాంగ్రెస్‌తో మిలాఖత్ అయి రిగ్గింగ్ జరపడంతో కాశ్మీర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వంపై విశ్వాసం పూర్తిగా పోయింది.

భారతదేశం కాశ్మీరును తన వలస ప్రాంతంగా చూస్తున్నదన్న భావం వారిలో బలంగా నాటుకొని పోయింది. ఈ నేపథ్యంలో ఎన్నికల్లో ఓడిపోయిన ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ నాయకులు ఎన్నికలను, ప్రజాస్వామ్య ప్రక్రియలను వదిలి వెట్టే సాయుధ పోరాటం ద్వారా కాశ్మీర్‌కు స్వాతంత్ర్యం సంపాదించే ప్రయత్నంలో పడ్డారు.

22.8.7 ఉగ్రవాదం విస్తరణ

భారత ప్రభుత్వం షేక్ అబ్దుల్లాను నిర్బంధంలోకి తీసుకొన్న తరవాత నేషనల్ కాన్ఫరెన్స్ "ప్లెబిసైట్ ఫ్రంట్" గా మారింది. పాక్ అక్రమిత కాశ్మీర్‌లో ప్లెబిసైట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో జమ్మూ- కాశ్మీర్ నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ అనే సంస్థ కాశ్మీర్ స్వాతంత్ర్య సముపార్జన లక్ష్యంగా ఏర్పడింది. ఈ సంస్థ క్రమంగా వాస్తవాదీన రేఖకు ఇరువైపులా బలపడింది. ఈ సంస్థకార్యకర్తలు

BRAOU

అనేక సార్లు భారత, పాకిస్తాన్ దేశాల్లో నిర్బంధానికి గురి అయ్యారు. ఈ విధంగా అరెస్టు అయిన వారిని భారతదేశం పాకిస్తాన్ గూఢచారులుగా పేర్కొనగా, వారిని భారత దేశ గూఢచారులుగా పాకిస్తాన్ పేర్కొంది.

197లో జె.కె.ఎల్. ఎఫ్ కార్యకర్తలు ఒక భారత విమానాన్ని హైజాక్‌చేసి పాకిస్తాన్‌కు తీసుకొని వెళ్ళారు. అదే సంవత్సరం పాకిస్తాన్ జె.కె.ఎల్.ఎఫ్ కార్యకర్తలు 500 మందిని నిర్బంధంలోకి తీసుకుంది. వీరందరికీ భారత ఏజెంట్లుగా ముద్రవేసింది. అదే సమయంలో నిర్బంధంలో ఉన్న ఉగ్రవాద నాయకుడు మక్బూల్‌భట్ జైలునుంచి తప్పించుకున్నాడు. గతంలో ఒకసారి భారతజైలునుంచి కూడా తప్పించుకున్న భట్ తిరిగి 1976 లో భారతదేశంలోకి ప్రవేశించగానే అరెస్టు అయ్యారు. భారతదేశం భట్‌ను పాకిస్తాన్ ఏజెంటుగా పేర్కొంది. 13 సంవత్సరాల జైలు శిక్ష అనంతరం మక్బూల్ భట్‌ను 1984 ఫిబ్రవరిలో తీహార్ జైలు (ఢిల్లీ) లో ఉరితీశారు. అప్పటినుంచి భట్ కాశ్మీర్ స్వాతంత్ర్యాన్ని కాంక్షించేవారికి ఆరాధ్యుడైనాడు. భట్ భావాలు స్వతంత్ర కాశ్మీర్ పోరాటానికి ఊపిరి పోశాయి.

మక్బూల్ భట్ మరణానంతరం జె.కె.ఎల్.ఎఫ్ నాయకత్వాన్ని అమానుల్లాఖాన్ చేపట్టాడు. భారత్ అధీనంలో ఉన్న జమ్మూ-కాశ్మీర్‌ను, పాకిస్తాన్ అధీనంలో ఉన్న అజాద్‌కాశ్మీర్, గిల్‌గిత్, బల్టిస్తాన్‌లను, చైనా అధీనంలో ఉన్న భూభాగంతో కలిపి ఒక స్వతంత్ర కాశ్మీర్ రాజ్యాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో జి.కె.ఎల్.ఎఫ్ పనిచేస్తున్నది. ఈ సంస్థ 1980 దశకంలో కాశ్మీర్‌లోయలో విస్తృత బలం పుంజుకొన్నది.

BRAOU

22.8.8 మతమౌఢ్యవాదం

కాశ్మీరీలు మొదటినుంచి మత మౌఢ్యవాదానికి దూరంగానే ఉంటూవచ్చారు. ప్రారంభం నుంచి నేషన్ కాన్ఫరెన్స్ మొదలైన సెక్యూలర్ రాజకీయ పక్షాలే కాశ్మీర్‌లో నిలద్రొక్కుకున్నాయి. లోయలో ముస్లింలు ఎవ్వరూ మతానికి సంబంధించిన చిహ్నాలను వాడరు. గడ్డాలు పెంచుకోవడం, బురఖాలు వేసుకోవడం అక్కడ ఎక్కువగా కనిపించవు. కొన్ని తీవ్రవాద సంస్థలు మహిళలను బురఖాలను ధరించాల్సిందిగా హెచ్చరించినప్పటికీ లోయలో ప్రతిస్పందన అంతగా లేదు.

కాశ్మీరీయుల సంస్కృతి ఎంతో విలక్షణమైనది. వారు తమ సంస్కృతికి ఇచ్చే విలువ మత సంప్రదాయాలకు ఇవ్వరు. హిందువులు అల్ప సంఖ్యలో ఉన్నప్పటికీ జమ్ము-కాశ్మీర్‌లో మత కలహాలు సంభవించిన సందర్భాలు చాలా అరుదు. జి.కె.ఎల్. ఎఫ్ కూడా సెక్యూలర్ పంథానే అనుసరించింది. ముస్లిమేతరులమద్దతునుకూడా కొంతవరకు కూడ గట్టుకోగలిగింది. ఈ సంస్థ కాశ్మీర్‌లో ప్రస్తుతం అధిక సంఖ్యాకుల మద్దతు కలిగియున్న అత్యంత బలమైన ఉగ్రవాద సంస్థ. అందువల్ల దాని పట్ల పాకిస్తాన్ కూడా వ్యతిరేకత ప్రదర్శిస్తున్నది.

జె.కె.ఎల్.ఎఫ్ ఆధిపత్యాన్ని దెబ్బ తీయటానికి మత మౌఢ్య సంస్థలకు పాకిస్తాన్ ప్రోత్సహించింది. కాని పెరిగిన ప్రజానిరసన వల్ల సదరు సంస్థలు వెనక్కుతగ్గాయి. జె.కె.ఎల్.ఎఫ్ తర్వాత కాశ్మీర్‌లో బలమైన సంస్థలు హిజిబుల్ ముజాహీదిన్, ఆల్-ఉమర్ ముజాహిజన్, ఈ రెండు సంస్థలకు పాకిస్తాన్

మద్దతు, సహాయ సహకారాలున్నాయి. ఈ సంస్థలు కాశ్మీర్ ప్రజలను మతం ప్రకారం గడ్డాలను పెంచుకోమని, బురఖాలు ధరించమని ఆదేశిస్తున్నాయి. ఈ మూడు సంస్థలతోపాటు కాశ్మీర్ లోయలో అనేక ఇతర చిల్లర మల్లర సంస్థలూ పనిచేస్తున్నాయి.

1988 నుంచి కాశ్మీర్ ప్రజలు లక్షలాది సంఖ్యలో జె.కె.ఎల్.ఎఫ్ నేతృత్వంలో శ్రీనగర్ వీధుల్లో స్వాతంత్ర్యంకోసం ప్రదర్శనలు జరుపుతున్నారు. భారతస్వాతంత్ర్యం కోసం ప్రదర్శనలు జరుపుతున్నారు. భారత స్వతంత్ర్య దినోత్సవాన్ని, రిపబ్లికన్ దినాన్ని "శోకదినం" గా ప్రకటించి భారత జాతీయ పతాకాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంలో అరెస్టు అయిన కార్యకర్తలను విడిపించుకోటానికి జె.కె.ఎల్. ఎఫ్ కిడ్నాపులకు పాల్పడింది. నాటి కేంద్ర ఆంతరంగిక వ్యవహారాల మంత్రికుమార్తె రుబియాసయాద్‌ను కిడ్నాప్ చేసి దేశంమొత్తంలో సంచలనాన్ని సృష్టించింది. కిడ్నాప్ చేసిన వారిలో కొందరిని ఉగ్రవాదులు హత్య చేశారు. కిడ్నాపుల ద్వారా తమ సహచరులను నిర్బంధం నుంచి విడిపించుకోగలిగారు.

కాశ్మీరు లోయలో గత దశాబ్దంగా పరిస్థితిలో మార్పులేదు. కేంద్ర ప్రభుత్వం అటు శాంతి భద్రతల విషయంలోను, ఇటు మిలిటెంట్లను అదుపులో పెట్టడంలోను విఫలమైంది. కాశ్మీరులోయలో ప్రజాస్వామ్య ప్రక్రియకు గండిపడింది. కిడ్నాపులు, కాల్పులు, నిర్బంధాలు సర్వసాధారణమయ్యాయి. నేడు కాశ్మీర్ లోయలో ప్రతిరోజు వందలాది మంది ప్రజలను రానిస్తున్నారు. వేల సంఖ్యలో తూటాలు ఇరుపక్షాల నుంచి దూసుకుపోతున్నాయి.

కాశ్మీరును తమ చెప్పు చేతల్లో ఉంచుకోటానికి, భారత్, పాకిస్తాన్ రెండు యుద్ధాలు చేశాయి. భద్రతా దళాలపై కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నాయి. కానీ కాశ్మీర్ ప్రజల మనస్సును ఈ రెండు దేశాలు గెలువ లేక పోయ్యాయి. కాశ్మీరు సమస్య కోరకరాని కొయ్యగా పరిణమించింది.

కాశ్మీరు సమస్య నేడు అతిక్లిష్టదశకు చేరుకుంది. మొత్తం లోయలో ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షలు ఉన్నప్పుడు నిర్బంధ విధానాలతో కేంద్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించలేదు. కేంద్రానికి అనుకూలవర్గాన్ని అధికారంలోకి తీసుకొచ్చినా పెద్దగా ప్రయోజనం ఉండదు. ఎందుకంటే కాశ్మీరీయుల ఏకైకలక్ష్యం స్వతంత్ర కాశ్మీర్ అవతరణ.

22.9 ఈశాన్య రాష్ట్రాలలో వేర్పాటు ఉద్యమాలు

ఇక సరిహద్దు రాష్ట్రాల్లో చెలరేగుతున్న ఆందోళనలకు పొరుగు దేశాలవారు మద్దతు ఇస్తున్నారు. నాగాలాండ్‌కు మియన్మార్ (బర్మా) కు ఉమ్మడి సరిహద్దు ఉంది. అస్సాంలో ఉల్ఫా తీవ్రవాదులకు బంగ్లాదేశ్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి. నాగాతీవ్రవాదులకు అప్పటి తూర్పు పాకిస్తాన్‌నుంచి, బర్మా నుంచి ఆయుధాలు అందు తుండేవి. అంతేకాకుండా 'ఉల్ఫా' తీవ్రవాదులు నాగాలాండ్‌లోని నేషనల్ సోషలిస్టు కౌన్సిల్ ద్వారా బర్మాతో కూడా సంబంధాలు ఏర్పరుచుకున్నారు.

ఇలా పొరుగు దేశాలనుంచి నాగాలాండ్, అస్సాం తీవ్రవాదులకు విదేశీయుల సాయుధ సహకారం అందుతుండటంవల్ల వారిని అదుపులోకి తేవడం తలకు మించిన పని అవుతున్నది. అదే విధంగా

జమ్ము-కాశ్మీర్, పంజాబ్‌లలోని వేర్పాటు వాదులకు పాకిస్తాన్ బహిరంగంగానే మద్దతు ఇస్తుండటం ఈశాన్యరాష్ట్రాల్లోని ఆందోలనకారులకు చైనానుంచి మద్దతు లభించటంవల్ల ఈ ఉగ్రవాదులను, వేర్పాటు ఉద్యమాలను అదుపులోకి తేవడం కష్టంగానే ఉంది.

22.9.1 తెగల ఉద్యమాలు

పంజాబ్, కాశ్మీర్‌లలో రగుతు తున్న వేర్పాటు ఉద్యమాలకు నాగాలాండ్, మిజోరామ్‌లలో వేర్పాటు ఆందోళనలకూ మధ్య కొంత వ్యత్యాసం ఉంది. నాగాలాండ్, మిజోరామ్‌లకు చెందిన తెగల ప్రజల ఆచారవ్యవహారాలు మామూలు భారతీయుల కంటె భిన్నంగా ఉంటాయి. వీరిలో సమైక్యత భావాలను పెంపొందించాలనుకోవటం, కాస్త కష్టసాధ్యమైన విషయం. ఈ పని బలవంతంగా సాధించలేం. చిరకాలంగా నిర్లక్ష్యానికి గురియయి అభివృద్ధికి నోచుకోని ఈ తెగలలో సహజంగానే కేంద్రప్రభుత్వం పట్ల, మిగతా భారతదేశం పట్ల వైమనస్యం ఉంది.

నాగానేషనల్ కౌన్సిల్ 1946 లోనే స్వాతంత్ర్యేచ్ఛను ప్రకటించింది. కానీ అనేక చర్చల అనంతరం 1 975 లో షిల్లాంగ్ ఒప్పందం ప్రకారం ఈ సమస్య కొంత చల్లబడింది. ఈ లోపలనాగా నేషనల్ కౌన్సిల్ కూడా చీలిపోయింది.

1960 ప్రాంతాల్లో మిజోనేషనల్ ఫ్రంట్ పుంజుకొని మిజోరామ్ వేర్పాటువాద ఆందోళన తారాస్థాయికి చేరుకుంది. 1986 మిజో నాయకుడు లాల్ డెంగాతో కుదిరిన ఒప్పందంతోగాని ఈ ఉద్యమం కొంత సద్దుమణగలేదు. త్రిపురలో కూడా వేర్పాటు ఉద్యమం బయలు దేరింది. ఎ.టి.టి. ఎఫ్ అని వ్యవహరించే ఆల్ త్రిపుర ట్రైబల్ ఫోర్స్‌వారు త్రిపురకు స్వతంత్ర ప్రతిపత్తిని కోరుతూ ఉద్యమించారు. అయితే త్రిపురలోను, అస్సాంలోను బయలుదేరిన ఆందోళనలకు మిగతా ప్రాంతాల్లోని ఆందోళనలకు ఒక వ్యత్యాసం ఉంది. ఈ రెండు రాష్ట్రాల్లో శరణార్థుల బెడద ఎక్కువై పోయింది. అప్పట్లో తూర్పు పాకిస్తాన్ నుంచి వరదలా బెంగాలీ శరణార్థులు అస్సాంలోకి చొచ్చుకొని వచ్చారు. వారివల్ల స్థానికుల ప్రయోజనాలకు, సంస్కృతి, సంప్రదాయాలకు ముప్పువీర్పడి అసంతృప్తి జ్వాలలు రగుల్కొని అవి ఆందోళనకు, వేర్పాటు ఉద్యమాలకు దోహదం చేశాయి.

కాశ్మీర్ ముస్లింలలోనూ, కొంత మంది సిక్కు నాయకులలోనూ తమకు ప్రత్యేక స్థానం కావాలన్న భావం స్వాతంత్ర్యం రాక మునుపు నుంచే ఉంది. కానీ 1947 లో భారత యూనియన్‌లో అంత ర్భాగమైనప్పటికీ రాజకీయ నాయకుల చలువవల్ల సమైక్యతా భావం వేళ్ళూను కోలేదు. పోగా వేర్పాటు వాదులే బలం పుంజుకొన్నాయి. అంతేగాకుండా స్థానిక సమస్యలపట్ల తగినంత శ్రద్ధ చూపించి వాటిని పరిష్కరించడానికి చిత్త శుద్ధితో కృషి చేయకపోవటం వల్లకూడా సమస్యలు జటిలమై వికృత రూపం దాల్చాయి. దానికితోడు రాజ్యాంగంలో పొందు పరచిన విధంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలు పటుతరం కాకపోవటంవల్ల రాష్ట్రాల అవసరాలను తీర్చటంలో కేంద్రం తగినంత శ్రద్ధ చూపించకపోవటంవల్ల కూడా అసంతృప్తి పెరుగుతూ వచ్చింది.

కొన్ని రాష్ట్రాలు ప్రాంతాల పట్ల కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపడం జరుగుతున్నదని కొందరు ఉద్యమకారులు ఆరోపిస్తారు. ఈ ధోరణికూడా ప్రత్యేక రాష్ట్రం ఆందోళనలకు దోహదమవుతున్నది.

BRAOU

బోడోలాండ్, ప్రత్యేక విదర్భ, గూర్ఖాలాండ్, జార్ఖండ్, ఉత్తరకాసి (ఉత్తరఖండ్), ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాల ఆందోళనలు ఇటువంటి అసంతృప్తి నుంచే ఉద్భవించినవే. రాష్ట్రాల పునర్విభజన తర్వాత అసంతృప్తి నుంచే ఉద్భవించినవే. రాష్ట్రాల పునర్విభజన తర్వాత కూడ ఈ సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోయాయి. దాంతో ప్రభుత్వాలకు, ప్రజలకు మధ్య వైరుధ్యాలు అనివార్యమై వేర్పాటువాద ఆందోళనలు అధికమయ్యాయి.

ఇటువంటి సమస్యల సుడిగుండంలో చిక్కుకొని సతమతమవుతున్న భారతదేశం జాతీయ సమైక్యత, సమగ్రతలు ప్రమాదంలో చిక్కుకున్నాయి. రాష్ట్రాల్లో అల్ప సంఖ్యాకుల అవసరాలను వారి ఆకాంక్షలను అధిక సంఖ్యాకులు నిర్లక్ష్యంచేసినప్పుడు వేర్పాటు, ప్రాంతీయ వాదాలు ఉద్భవిస్తాయి. పెరుగుతున్న అసంతృప్తిని రాజకీయనాయకులు తమ స్వప్రయోజనాలకు వాడుకోవటం కూడా సమస్యలను మరింత జటిలం చేస్తున్నది. తమ స్వార్థం కోసం మొదట్లో ఉద్యమాలను ప్రారంభిస్తారు. అనతి కాలంలోనే పరిస్థితులు వారి చేతులుదాటి పోయి ఉద్యమాలు సంఘవ్యతిరేక శక్తుల చేతుల్లోకి వెళ్ళిపోయి అంతులేని విధ్వంసానికి, అశాంతికి కారణమవుతాయి.

22.9.2 విస్తరిస్తున్న తీవ్రవాదం

ఈనాడు భారతదేశం నలుమూలలా హత్యలు, అపహరింతలు (కిడ్నాపులు), బాంబు పేలుళ్ళు సర్వసాధారణమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ "అన్నలు" గా చలామణి అవుతున్న నక్సలైట్లు కసితో పోలీసులను, రాజకీయ వాదులను హత్యలకు అపహరింతలకు గురిచేస్తున్నారు. అస్సాంలో అల్ఫావాదులు మైదాన ప్రాంతాల అమాయకులను ఎడతెగ కుండా వధిస్తున్నారు. ఖలిస్థాన్ టెర్రరిస్టులు పంజాబ్‌లో ముక్కు మొఖం తెలియని అమాయకులను మూకుమ్మడిగా హతమారుస్తున్నారు. అత్యధిక సంఖ్యాకులైన వారు తమ అసమంజసమైన కోర్కెలను నెరవేర్చుకోటానికి రాజకీయ సాధనాలుగా దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉగ్రవాద చర్యలను ఉపయోగిస్తున్నారు. పాలకులను బెదిరించటానికి, ప్రజలను భయాందోళనలకు గురిచేయటానికి తీవ్రవాదులు బీభత్స వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. అనేక రాష్ట్రాలలో సాయుధబలాలకు, టెర్రరిస్టులకు మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. కానీ సాయుధ బలగాలు టెర్రరిస్టుల కార్యకలాపాలను పూర్తిగా అదుపులోకి తీసుకొని రావటంలో సఫలం కావడంలేదు. ఇందుకు అనేక కారణాలున్నాయి.

సరిహద్దు భద్రతా దళం మాజీ అధిపతి రుస్తుంజీ మాటల్లో "గడచిన వంద సంవత్సరాల కాలంలో భారతరాజకీయాలు శాసనోల్లంఘన, నిరసన ప్రదర్శనల నిర్వహణ తదితర పద్ధతుల ద్వారా రూపొందాయి. ఈ రాజకీయాల సహజ పరిణామమే టెర్రరిజమ్. తమ నిరసనను ప్రభుత్వం పట్టించుకోకుంటే ప్రజలు తుపాకులు పట్టాలనుకొంటారు. ప్రజలు సమాజంలో మౌలిక మార్పులు కోరుతున్నారు. సమస్య పరిష్కారం కావాలంటే ప్రస్తుత పరిస్థితి మారాలన్నమాట.

మన పాలకుల దోపిడి కారణంగా భారతదేశం చాలా నష్టపోతుంది. భూస్వామ్య వ్యవస్థ అవశేషాలను, ప్రజల్లోని వైరుధ్యాలను, భిన్నత్వాన్ని అధిగమించి ప్రజాతంత్ర పద్ధతుల ద్వారా స్వతంత్ర జాతులుగా రూపొందటం కోసం భారత్ మొదలైన దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ప్రజాస్వామ్య

BRAOU

వ్యవస్థలోని కొన్ని లోపాలవల్ల జాతి నిర్మాణ కార్యక్రమం దెబ్బ తిన్నది. వేర్పాటువాద, తీవ్రవాద ఉద్యమాలు ఏర్పడుతున్నాయి. పేదలకు న్యాయంచేకూరుస్తామని వేర్పాటువాదులు, తీవ్రవాదులు వాగ్దానం చేస్తున్నారు. అల్పసంఖ్యాక వర్గాలకు అన్యాయం జరుగుతున్నదన్న మానసిక భావన అస్సాం, పంజాబ్, కాశ్మీర్, నాగాలాండ్, త్రిపుర, గూర్ఖాలాండ్, జార్ఖండ్ ప్రాంతాల్లో వేర్పాటు ఉద్యమాలు బలపడటానికి దోహదం చేసింది.

జాతీయవాద, ప్రజాస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా అల్పసంఖ్యాక వర్గాలను సమీకరించుకొని తమ లక్ష్యం సాధించుకోడానికి వేర్పాటు వాదులు ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వాన్ని ధిక్కరించటం అసాధ్యం కాదని ప్రజలకు తెలియజేయటానికి టెర్రరిస్టులు అతిహింసాత్మక, ప్రాణత్యాగ చర్యలు చేపడుతున్నారు. తమ ఆశయాలను ప్రచారం చేసుకోవటానికి వారు దేనికైనా సాహసిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అడవుల్లోని ఆదివాసుల అండ సంపాదించడానికి నక్సలైట్లు తీవ్రకృషిచేస్తున్నారు. ఈ అడవుల్లోకి, ఆదివాసుల హృదయాల్లోకి ఉద్యమాన్ని పట్టుదలతో తీసుకొని వెళ్ళి "దండకారణ్యరాజ్య" స్థాపన తమ తుది ధ్యేయమని పీపుల్స్ వార్ గ్రూప్ చెప్పకొంటున్నది.

టెర్రరిస్టుల సంఖ్య బహు స్వల్పమే. పాలకులను భయపెట్టి, ప్రజలను భయభ్రాంతులను చేసి ప్రభుత్వ మనోధైర్యాన్ని దెబ్బతీయటం వారి మొదటి ధ్యేయం. టెర్రరిజాన్ని ఎదుర్కోటానికి పాలకులు అమానుష దమనకాండకు దిగజారే పరిస్థితిని సృష్టిస్తున్నారు. శాంతి భద్రతలు మృగ్యమైతే ప్రజలు భీతిల్లుతారు. రాజ్యాంగబద్ధ ప్రభుత్వాలు మనకు రక్షణ ఇవ్వలేవు అనే అభిప్రాయం ప్రజల్లో బాగా నాటు కొంటుంది. ప్రజల్లో భద్రతారాహిత్య భావన పెరిగితే ప్రభుత్వ వ్యవస్థ కుప్పకూలి పోతుంది. ఇదే టెర్రరిస్టుల ఆశయం. ఇందులో కష్టపడేదీ, నష్టపోయేదీ సామాన్య ప్రజలే. పాలకులు పూర్తి రక్షణతో, సాయుధ అంగరక్షకులతో తిరుగుతారు. చట్టసభలు పూర్తి రక్షణ వలయంతో కొనసాగుతాయి. ప్రజలు మాత్రం ప్రజాస్వామ్యంలో అటు స్వామ్యానికి ఇటు రక్షణకు రోజురోజుకూ మరింత దూరమవుతున్నారు.

1960 దశాబ్దం నుంచి నేటి వరకు నిజంగా టెర్రరిస్టులు హతమైన సందర్భాలు 14% మించవని ఒక విశ్లేషణ పేర్కొన్నది. అపహరణకు పాల్పడ్డ టెర్రరిస్టులు చనిపోకుండా లేదా పట్టుబడకుండా తప్పించుకోటానికి 80% అవకాశముందని మరో అధ్యయనం తెలుపుతున్నది. టెర్రరిస్టుల్లోచాలా కొద్ది మంది మాత్రమే పట్టుబడుతున్నారు. పట్టుబడిన టెర్రరిస్టులు ఎటువంటి హింసాకాండకు పాల్పడిన వారైనా - సగటున 18 మాసాల కారాగారం కన్న ఎక్కువ శిక్షను అనుభవించటంలేదు. కేసుల్లో ఇరుక్కొన్న తమ అనుచరులను విడిపించుకోవడానికి వారు ప్రముఖులను అపహరిస్తున్నారు. అపహరణ ఒక ప్రధాన ఎత్తుగడగా మారింది. దీనివల్ల కేసులు ఎత్తివేసే అవకాశాలు ఎక్కువవుతున్నాయి. న్యాయస్థానాల్లో విచారణ, శిక్షలను తప్పించుకొవటానికి ఈ మార్గాలను అనుసరిస్తూ టెర్రరిస్టు కార్యకలాపాలు నానాటికి విస్తరిస్తున్నాయి.

22.10 సామాజిక సమస్యలు మూలకారణాలు

ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొంటే నక్సలైట్లు దెబ్బతినడం ఖాయమని ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం పోరాటాన్ని అణచివేసిన తీరు స్పష్టం చేస్తున్నది. దీర్ఘకాల పోరాటంలో టెర్రరిస్టులు జయించలేరు.

DRAOU

వారి ఆశయాలు నెరవేరవు. నాగాలాండ్, మిజోరాం, త్రిపుర రాష్ట్రాల్లో డార్జిలింగ్‌లో టెర్రరిజం విజయం సాధించలేకపోయింది. ఈ ప్రాంతాల్లో టెర్రరిస్టు కార్య కలాపాలు కొనసాగించిన వారు తమజాతి వ్యతిరేక కార్యకలాపాలకు స్వస్తిచెప్పవలసి వచ్చింది. మిజోరామ్‌లో లాల్ డెంగా టెర్రరిజాన్ని వదలిపెట్టి చట్ట బద్ధ ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా అధికారాన్ని చేపట్టగలిగారు. ఈశాన్య భారతంలో రాష్ట్రాల పునర్విభజనను మాత్రం తీవ్రవాద కార్యకాపాలు సాధించ గలిగాయి.

ఇప్పటి వరకు వివిధ టెర్రరిస్టు ఉద్యమాలను కేంద్రర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాల ద్వారా, సైనిక చర్యల ద్వారా కొంతమేరకు సదరు అణచివేతకు తోడ్పడ్డాయి. పంజాబ్‌లో 1984 లో "ఆపరేషన్ బ్లూస్టార్" సందర్భాన ప్రభుత్వం 10 వేల మంది టెర్రరిస్టులను నిర్బంధించింది. దీనితోవారి కార్యక లాపాలు కొంత మేరకు తగ్గాయి. ఆ తర్వాత బర్నాలా ప్రభుత్వంలో, తదనంతర రాష్ట్రపతిపాలనలో తీసుకొన్న రాజకీయ చర్యలలో భాగంగ కొంత రాష్ట్రపతి పాలనలో తీసుకొన్న రాజకీయ చర్యలలో భాగంగ కొంత మంది టెర్రరిస్టులను విడుదల చేశారు. తదనంతరం కొనసాగింపు చర్యలు సరిగ్గా లేక పోవటంవల్ల, నక్సలైట్లు కొత్త బలాన్ని పుంజుకొని విజృంభిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌ల్ పీపుల్స్‌వార్ గ్రూప్ నిషేధానికి గురైనప్పటికీ వారి కార్యకలాపాలు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. వారి హింసాకృత్యాలను నిరోధించటం, అవసరమైన రాజకీయ చర్యలను తీసుకోవటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందున్న తక్షణ సమస్య. దేశంలోని వివిధ రాష్ట్రాలలో టెర్రరిస్టు కార్యకలాపాలను నిరోధించడానికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక చర్యలు అవసరమవుతాయి. ఎదురుదాడుల (ఎన్‌కౌంటర్లు) పేరిట విచక్షణా రహితంగా తీవ్రవాదులను హతమార్చటం వల్ల ప్రయోజనం ఉండదు.

ప్రివెంటివ్ చట్టాలను ఉపయోగించి టెర్రరిస్టులను నిర్బంధించటం, వారి రహస్య స్థావరాలపై దాడి చేయటం, ఆయుధాలను స్వాధీనం చేసుకోవటం మొదలైన చర్యలు కొంతమేరకు ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడానికి ఉపయోగపడతాయి. అయితే అమాయక ప్రజలపై అనుమానంతో వేధింపు చర్యలు తీసుకొంటే సామాన్య ప్రజల్లో ప్రభుత్వంపట్ల నిరసన ప్రబలుతుంది.

టెర్రరిస్టుల పథకాలను, వ్యూహాలను, వనరులను, వారికి ఉన్న అంతర్జాతీయ సంబంధాలను తెలుసుకోవటం, అంచనావేయటం అంత సులభంకాదు. కేవలం ఒక గంధపుచెక్క దొంగ రవాణా దారుడిని రెండు రాష్ట్రాలు నిర్బంధించలేక సతమవుతుంటే దేశవ్యాప్తంగా విజృంభిస్తున్న ఉగ్రవాదుల కార్యకలాపాలను నిరోధించటం ఎంత కష్టమో ఊహించవచ్చు. సాయుధ బలగాలు దాడిచేసి టెర్రరిస్టులను హతమార్చినప్పుడు వారిస్థానంలో కొత్త టెర్రరిస్టులు ముందుకు వస్తున్నారు.

టెర్రరిస్టుల చర్యలను నిర్బంధించటానికి వారికి సంబంధించిన సమాచారాన్ని క్షుణ్ణంగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ విభాగాల ద్వారా అప్రమత్తంగా వ్యవహరిస్తూ సేకరించాలి. కాశ్మీర్‌లో, పంజాబ్‌లో టెర్రరిస్టులకు, ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్లకు ఆయుధాల సరఫరాలను నిరోధించగలగాలి. టెర్రరిస్టుల మనోబలాన్ని దెబ్బతీయటానికి కఠిన చర్యలు అవసరం. టెర్రరిజానికి పునాదులు ప్రభుత్వ శాఖల్లో అవినీతి, అలక్ష్యం మొదలైన వాటిని - తొలగించటానికి యుద్ధ ప్రాతిపదికపై ప్రభుత్వం కృషి చెయ్యాలి. మురుగు ఉన్నచోట దోమలు చేరినట్లు సామాజిక రుగ్మతలు కొనసాగినంత కాలం టెర్ర రిస్టు కార్యకలాపాలు కొనసాగుతూనే ఉంటాయి. ప్రభుత్వంలో పాలకుల్లో నైతిక విలువలు, నిబద్ధత,

BRAOU

చిత్తశుద్ధిలో పెంచినంతకాలం ఔద్ధరిజం కొనసాగుతూనే ఉంటుంది. దేశాభివృద్ధికి మూలకందమైన ప్రజాస్వామ్య పరివర్తన క్రమమే వికృత మవుతుంది.

22.11 భాషావాదం

కేంద్రం నుంచి తమిళనాడు ప్రభుత్వానికి ఏ సమాచారమైన హిందీ భాషలో అందితే ఆ కాగితాలను చింపి పారవేయటం జరుగుతుంది. ఈ మాటలన్నది హిందీ వ్యతిరేక ఉద్యమం నడిపిన డి. ఎమ్. కె. నాయకులు కాదు. ఇవి 1965 లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఉన్న కామరాజ్ అన్నమాటలు. ఉత్తర భారత దేశానికి చెందిన కొందరు నాయకులు హిందీని అధికారభాష చేయాలని కోరినప్పుడు ఆయన ఇలా వ్యాఖ్యానించారు. అప్పట్లో నెలకొన్న పరిణామాల ఫలితంగా తమిళనాడులో పెద్ద ఎత్తున హిందీవ్యతిరేకోద్యమం ఏర్పడింది.

రాజ్యాంగాన్ని ఆమోదించిన 15 సంవత్సరాలు అనంతరం ఆంగ్ల భాషావాడకాన్ని నిరోధించాలన్న అభిప్రాయం బలంగా ప్రచారంలోకి వచ్చింది. వాస్తవానికి దక్షిణ భారత ప్రజలు మనోభిప్రాయం అర్థంచేసుకొన్న పండిత జవహర్‌లాల్ నెహ్రూ హిందీ యేతర భాషలకు చెందిన ప్రజానీకం కోరు కొన్నంత కాలం కేంద్రంలో హిందీకి సహభాషగా ఆంగ్లభాష ఉంటుందని దక్షిణ భారత ప్రజలకు - ముఖ్యంగా తమిళనాడు ప్రజానీకానికి హామీ ఇచ్చారు.

1960 దశకం వరకూ భాషాప్రయుక్త, రాష్ట్రాల స్థాపనకై కొనసాగిన ఉద్యమాలు విజయవంతం కావడంతో అనేక రాష్ట్రాలు ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు అధికార భాషగా హిందీని వ్యతిరేకించడంతో కేంద్రానికి సమస్యలు ఎదురయ్యాయి. భారత రాజ్యాంగం నిర్దేశించిన 15 సంవత్సరాల గడువు తీరిన తర్వాత హిందీయేతర రాష్ట్రాలు నిరసన వ్యక్తం చేశాయి. పశ్చిమ బెంగాల్ శాసనసభ అధికార భాషగా హిందీని వ్యతిరేకిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. పంజాబ్‌లో అకాలీదళ్ దాన్ని అనుసరించింది. అటుతర్వాత అస్సాం హిందీనే కాకుండా ఆంగ్ల భాషను కూడా వ్యతిరేకించింది.

ఈ విధంగా అన్ని మూలలనుంచి ఏర్పడిన వ్యతిరేకతవల్ల ప్రజలు ఒక ప్రత్యామ్నాయం కావాలని కోరుకొనేంతవరకు ఆంగ్లభాష అధికార భాషగా ఉంటుందని నాటి ప్రధాని నెహ్రూ హామీ ఇచ్చారు.

1961 లో జరిగిన జాతీయ సమైక్యతా మండలి సమావేశం జాతిని చికాకు పరుస్తున్న భాషా సమస్యను చర్చించి సెకండరీ విద్యకు మూడు భాషలు తప్పని సరిగా విద్యార్థులు నేర్చుకోవాలి. హిందీయేతర రాష్ట్రాల్లో ఇంగ్లీషు, హిందీ, ప్రాంతీయభాష మూడింటినీ విద్యార్థులు అభ్యసించాలి. అయితే హిందీ మాట్లాడేవారు అది మాతృభాషగా ఉన్నవారు ఇంగ్లీషు, హిందీ కాకుండా వారికి ఇష్టమైన ఒక ప్రాంతీయ బాషను కూడా అభ్యసించాలి. అంతేకాకుండా విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రాంతీయ భాషను బోధన మాధ్యం (Medium of Instruction)గా చేయాలని సమైక్యతా మండలి సూచించింది. అయితే అన్ని రాష్ట్రాల మధ్య అనుసంధాన భాష అభివృద్ధి అయ్యేంతవరకు ఇంగ్లీషును కొనసాగించి అటుతరవాత దాని స్థానంలో హిందీని తీసుకొనిరావాలని సదరు సమితి అభిప్రాయ పడింది.

BRAOU

1965 లో హిందీ వ్యతిరేకోద్యమం తమిళనాడులో ప్రబలేనాటికి నెహ్రూ మరణించారు. లాల్ బహదూర్ శాస్త్రి ప్రధానిగా ఉన్నారు. 1965 జనవరి 26 అప్పటి ఆంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి గుల్జారీలాల్ నందా ఒక సర్కులర్ జారీచేస్తూ ఇక మీదట అన్ని శాఖల మధ్య అందించుకొనే సమాచారం, ఫైళ్ళపై నోటింగ్స్ హిందీలోనే ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్కులర్ ఆహార మంత్రిత్వ శాఖనుంచి పత్రికలవారికి అందింది. హిందీ భాషవాడటానికి నిరసనగా సదరు సర్కులర్‌కు వ్యతిరేకంగా నాటి కేంద్రమంత్రులు సి. సుబ్రమణ్యం, అలగేషన్‌లు రాజీనామా చేశారు. ఆ తర్వాత గతంలో నెహ్రూ ఇచ్చిన హామీ అమలుకు అంగీకరించటంతో వారు రాజీనామాలను ఉపసంహరించుకొన్నారు. కాలపరిమితి లేకుండా పార్లమెంట్‌తో సహా కేంద్రంలో ఆంగ్లభాష వాడకాన్ని కొనసాగించాలంటూ ఒక చట్టాన్ని పార్లమెంట్ ఆమోదించాక తమిళనాడులో హిందీ వ్యతిరేకోద్యమం తగ్గింది.

హిందీ భాషా విధానానికి సంబంధించినంత వరకు ఆనాడు కేంద్ర ప్రభుత్వం వేసిన తప్పటడుగు 1967 ఎన్నికల్లో తమిళనాడులో ప్రాంతీయ భాషా రాజకీయ పక్షం - డి. ఎం. కె అధికారంలోకి రావడానికి దోహదం చేసింది. ఆ ఎన్నికల్లో హిందీ భాషే ప్రధాన సమస్య అయికూర్చుంది. అప్పుడు తమిళనాడులో ఓటమి పాలైన కాంగ్రెస్ ఈ నాటికీ ఆ రాష్ట్రంలోని ఉభయ డి. ఎం. కెలకు పక్కవాయిద్యం గానే కాలక్షేపం చేస్తున్నది.

హిందీ యేతర ప్రాంతాలవారి చట్టబద్ధమైన హక్కులను కాలరాయటానికి హిందీ అనుకూల వాదులు "అంగ్రేజీ హఠావో" పేరిట ప్రయత్నిస్తున్నారు. ఉదాహరణకు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే పరీక్షలో ఆంగ్లంలోనే కాకుండా హిందీలో కూడా రాయవచ్చునన్నారు. దానిని అప్పట్లో చాలా మంది కాంగ్రెస్‌లోనే వ్యతిరేకించారు. హిందీని అంగీకరిస్తే ప్రాంతీయ భాషల్లోకూడా పోటీ పరీక్షలు రాయటానికి అంగీకరించాలి. అప్పుడు అన్ని ప్రాంతాలవారికి తగిన న్యాయం చేకూరుతుంది.

భాషాపరమైన వివాదాలు అనేక క్లిష్ట సమస్యలను సృష్టిస్తున్నాయి. జాతీయ సమైక్యత, సమగ్రతలకు భంగం కలుగకుండా జాతి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించాలి.

22.12 ముగింపు

కుల, మత సంకుచిత భావాలపై ఆధారపడి నెలకొన్న ప్రాంతీయ ఉద్రిక్తతలు అన్నింటినీ అధిగమించి జాతీయ సమైక్యతను కాపాడాలంటే ఆర్థిక ప్రగతి చాలా అవసరం. ప్రజల్లో విభిన్న వర్గాల మధ్య జాతీయాదాయం పంపిణీలో సమతౌల్యం ఏర్పడాలి. సమానత్వం ప్రాతిపదికపై ఆర్థికాభివృద్ధి జరగాలి. విద్యా విధానం జాతీయ దృక్పథాన్ని ప్రతిబింబించాలి. కేంద్ర రాష్ట్రాల్లో రిజర్వేషన్ పద్ధతి ఏకోన్ముఖంగా అమలు పరచాలి.

మత సంబంధమైన వ్యవహారాల్లో ప్రభుత్వం తలదూర్చి సదరు వివాదాలను న్యాయస్థానం తీర్పులకు వదలివెయ్యాలి. అప్పుడు రాజకీయాల్లో మతం ప్రాముఖ్యం తగ్గుతుంది. మతపరంగా సమైక్యత దెబ్బతినదు. అటువంటి పరిస్థితులు నెలకొన్నప్పుడు భారత ప్రజాస్వామ్య వ్యవస్థ సుస్థిరంగా మనగలుగుతుంది.

-- డా. బి. ప్రేమానందం

BRAOU

22.13 చదువ దగిన పుస్తకాలు

Rajani Kothari : Politics in India

Rajani Kothari : Caste in Indian Politics

ఆచార్య కె. రామచంద్రాచార్య : సమకాలీన రాజకీయాలు

22.14 నమూనా పరీక్షా ప్రశ్నలు

I. కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో సమాధానాలు రాయుండి

1. కేంద్ర-రాష్ట్ర సంబంధాలు జాతీయ సమైక్యతను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయి.
2. దేశంలో వేర్పాటు ఉద్యమాలు తలెత్తటానికి దారితీసిన కారణాలను విశ్లేషింపుము?
3. మతమౌఢ్యవాదం వ్యాప్తి జాతీయ సమైక్యతను ఏవిధంగా బలహీనపరుస్తున్నది?
4. తీవ్రవాదం విస్తరణకు గల కారణాలను విశ్లేషింపుము.
5. అధికార బాష విషయంలో ఏర్పడిన వివాదాలను విశ్లేషింపుము?

BRAOU

BRAOU

పాఠ్య ప్రణాళిక

నమూనా పరీక్షా పత్రం

BRAOU

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

రాజనీతి శాస్త్రంలో స్నాతకోత్తర అధ్యయన కార్యక్రమం

రెండవ సంవత్సరం

పాఠ్యాంశం 4 (a) భారతదేశ రాష్ట్ర రాజకీయాలు

ఖండం - I : రాష్ట్రాల ఏర్పాటు

భాగం - 1 : రాష్ట్రరాజకీయాల అధ్యయన దృక్పథాలు

భాగం - 2 : రాష్ట్రాల యూనియన్ ఏర్పాటు

భాగం - 3 : ఆంధ్రప్రదేశ్ అవతరణ

ఖండం - II : నిర్మితులు

భాగం - 4 : గవర్నరు

భాగం - 5 : కార్యనిర్వాహక వర్గం

భాగం - 6 : శాసనవర్గం

భాగం - 7 : న్యాయవర్గం

భాగం - 8 : రాష్ట్రపాలనా యంత్రాంగం

ఖండం - III : పార్టీలు

భాగం - 9 : రాష్ట్రంలో జాతీయ రాజకీయపార్టీలు

భాగం - 10 : ప్రాంతీయరాజకీయ పార్టీలు

భాగం - 11 : ప్రభావ వర్గాలు

ఖండం - IV : ఉద్యమాలు

భాగం - 12 : నిరసనోద్యమాలు

భాగం - 13 : రైతుల ఉద్యమాలు గిరిజనుల ఉద్యమాలు

ఖండం - V : సంబంధాలు

భాగం - 14 : కేంద్ర రాష్ట్ర సంబంధాలు

BRAOU

భాగం - 15 : రాష్ట్రాల్లో రాష్ట్రపతిపాలన

భాగం - 16 : ప్రణాళిక - అభివృద్ధి సమస్యలు

భాగం - 17 : రాష్ట్రాల మధ్య సంబంధాలు

ఖండం - VI : స్థానిక రాజకీయాలు

భాగం - 18 : జిల్లా రాజకీయాలు

భాగం - 19 : పట్టణ స్థానిక రాజకీయాలు

భాగం - 20 : గ్రామీణ స్థానిక సంస్థలు

ఖండం - VII: ధోరణులు

భాగం - 21 : ఉప ప్రాంతీయ వాదం

భాగం - 22 : జాతీయ సమైక్యత-భాషావాదం, మత పరమైన అల్పసంఖ్యాకవర్గాలు

BRAOU

6. ఎన్నికల సంస్కరణలు

లేదా

పార్టీ ఫిరాయింపులు

7. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

లేదా

హైకోర్టు బెంచీల ఏర్పాటు అవసరమా?

8. శాసన సభలో కమిటీల పద్ధతి

లేదా

రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారాలు

9. రాష్ట్ర గవర్నరు నియామకం

లేదా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణం

BRAOU

డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం

సామాజిక శాస్త్రాల విభాగం

రాజనీతి శాస్త్రంలో స్నాతకోత్తర అధ్యయన కార్యక్రమం

రెండవ సంవత్సరం

పాఠ్యాంశం 4 (a) భారతదేశ రాష్ట్ర రాజకీయాలు

నమూనా ప్రశ్నా పత్రం

కాలం : 3 గంటలు మార్కులు 100

భాగం - "A"

4 x 15= 60

కింది ప్రశ్నలకు వ్యాసరూపంలో జవాబులు రాయుము.

1. రాష్ట్ర రాజకీయాల అధ్యయన దృక్పథాలను చర్చించండి.

   లేదా

   భారతదేశంలో రాష్ట్రాలు రూపొందిన క్రమాన్ని చర్చించండి.

2. "భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమం దేశంలో రాష్ట్రాల పునర్విభజనకు కారణమైంది" చర్చింపుము?

   లేదా

   గవర్నర్ వ్యవస్థను వివాదాస్పదం చేస్తున్న వివిధ కారకాలను పరిశీలించండి.

3. బడ్జెటు తయారుచేసే పద్ధతిని వివరించండి.

   లేదా

   శాసన సభల కమిటీల పద్ధతిని పేర్కొనండి

4. భారత దేశంలో రాజకీయపార్టీల ప్రత్యేక లక్షణాలను పేర్కొనుము.

   లేదా

   రాష్ట్రాలలో ప్రభావ వర్గాల లక్షణాలను వివరింపుము.

భాగం - "B"

కింది ప్రశ్నలకు సంక్షిప్తంగా జవాబులు రాయుము.

5. ప్రభావ వర్గాల ప్రాధాన్యత

   లేదా

   ప్రాంతీయ పార్టీల వృద్ధి

BRAOU